సాహిత్య ప్రచారిణి ౩౨.

ప్రొద్దుటూరు, Y.S.R. జిల్లా

శ్రీరామ.

కంబరామాయణము

(ఆంధ్రానువాదము.)

ప్రథమ సంపుటము

(బాలకాండమునుండి కిష్కింధాకాండమువఱకు)

గ్రంథకర్త:

పూతలపట్టు శ్రీరాములురెడ్డి

చిత్తూరు

శ్రీ వేదవ్యాస ముద్రాక్షరశాలయందు ముద్రితము.

1950.

మూల్యము 12-8-0.

GSMB02B350

శ్రీరస్తు.

విజ్ఞప్తి.

కంబకవి చరిత్రాదికము.

కంబకవి రాజనరేంద్రుని మునిమనుమఁడగు మూఁడవ కులోత్తుంగుని యాస్థానమున నుండినతఁడు. (ఈ కులోత్తుంగుఁడు విక్రమచోళునికొడుకు. విక్రమచోళుఁడు రాజనరేంద్రుని కొడుకగు రెండవ కులోత్తుంగుని కుమారుఁడు.) కులోత్తుంగుఁడు కంబకవి పాండిత్యమును కవితాచాతుర్యమునువిని యతనిం దనయాస్థానమునకుఁ బిలిపించి కవిచక్రవర్తి బిరుద మొసంగి గౌరవించి విద్యాధికారిగా నుంచుకొనియెను. వీరిది క్రీ. పండ్రెండవ శతాబ్ది నపరభాగము. మొదటి కులోత్తుంగుని కాలమున — అనగా ౯ శతాబ్ది తుదిని ౧౦ శతాబ్ది మొదటను ఉండెనని కొందఱందురు. రాజునుగూర్చి కవి గ్రంథములందెచ్చటను ఒకవాక్యమైన కానరాకుండుట మిక్కిలి చిత్రము.

కంబకవి తిరువళుందూరున పూజారి (ఉవచ్చ) పనిచేయుచుండిన అనంతుఁడను పుణ్యపురుషునకు జనించెను. వీరిది వేలాళ (కృషికజీవి) కులము. కాళిదాసాది మహాకవుల చరిత్రముల వలెనే కంబకవి చరిత్రమును విస్పష్టముగాఁ దెలియరాదు. చిన్ననాఁడే తలిదండ్రులు గతించుటచే తిరువెణ్ణెయ్‌నల్లూర నుండిన శడైయప్పర్ (జటప్ప) అను నతఁడితనిం బెంచి పెద్దఁజేసి విద్యాబుద్ధులునేర్పి గొప్పపండితునిగా కవిగా నొనరించెను కావునఁ దనపోషకుని నామము చిరస్థాయియగునట్లితఁడు తనరామాయణ మహాకావ్యము నందచ్చటచ్చటఁ జొప్పించెను. ఇతనికుమారుఁడగు అంబికాపతియు మహాకవి.

కంబకవి వాల్మీకి ననుసరించి తనరామాయణమును వ్రాసెను. అది కథానుసరణము మాత్రమేకాని భాషాంతరీకరణము కాదు. వర్ణనలు సంభాషణములు కతపోకడలు సొంతములు. ఇతఁ డుపమలలోను వర్ణనా పద్ధతియందును కాళిదాసుని, శైలిని భక్తిని పోతనను తలఁపించును. సంస్కృతాంధ్రములందు వాడుకలోలేని యత్యద్భుతోపమలు ప్రాపంచిక నిత్యవ్యవహారమున కానవచ్చునవి యిందు లెక్కకు మీఱి కలవు. ద్వాత్రిచతుప్ప్రాసము లితనికి మిక్కిలి యిష్టములు. దశరథుని మిథిలాప్రయాణమును మూఁడు వందల వృత్తములతోఁ బెంచి నాయికా నాయకుల విహారలీలలు పుష్పాపచయము జలక్రీడ మధుపానము మున్నగు విషయముల కవకాశము గల్పించికొని వర్ణించెను. దీనింబట్టియే కాఁబోలు! కంబరామాయణమన నెడతెగని వర్ణనములతో దీర్ఘాతిదీర్ఘమైనదను లోకవ్యవహారము సిద్ధించి యుండనోపు.

ఇందెక్కువ భాగమితఁడు తిరువెణ్ణెయ్‌నల్లూరను కొంతభాగము తిరువట్రి యూరను వ్రాసెను. కంబకవివ్రాసిన దాఁకు కాండములే. ఉత్తరకాండమును సాలె కులమునఁ బుట్టిన వాణిదాసుఁడను కవి రచించెను. కంబకవి రామాయణమును పూర్తి గావించిన పిదప శ్రీరంగమునకేగి ఓంకారవిమానమున యోగనిద్రవహించు శ్రీరంగ నాథస్వామిని దర్శించి నమ్మాళ్వారులపై నొకగ్రంథమువ్రాసి యటఁగల మహాపండిత సభలోఁ దన రామాయణమును వినిపించి సభవారి మెప్పువడసెను. అందలి పండిత సభకు రంగమనిపేరు. దానింబట్టియే లోకమున 'రంగమున కెక్కునా?' అను సామెత రూఢియైనది. సరస్వతి అంతాది (ముక్తపదగ్రస్తము) ఏరెల్ల పదము (కృషిపై డెబ్బది) అనుగ్రంథములు కూడ నితనివే యందురు.

ఇతని కవిత్వము సరసము లలితపదాలంకార యుక్తము అర్థగంభీరము పండిత పామరరంజకము భక్తిప్రబోధకము నైనది. శైలి గంగాప్రవాహము ననుకరించును. రసస్ఫోరకముగా వర్ణించుటలో నీతఁ డద్వితీయుఁడు. అందులకుం దగిన ఘట్టములు కొన్నింటి నితఁడు కథ పోకడకు ననువుగా క్రమవిరుద్ధము విసుగులేకుండు తీరునఁ గల్పించుకొని యున్నాఁడు. చూడుఁడు. రామలక్ష్మణులు కౌశికుని వెంబడించిపోవుచుఁ గాంచినట్లు మిథిలాపురము వర్ణింపఁబడినది. అరణ్యగమనశ్రమము సీతకుఁ దోఁపకుండు నట్లుగా వృక్షపక్షిమృగ నదీనదములు మనోహరముగా రామునిచే వర్ణింపఁబడినవి. హనుమంతుని సీతాన్వేషణ నెపమునను రాముఁడు లక్ష్మణునకుఁ జూపు నెపమునను లంక వర్ణింపఁబడినది. ఇట్టివే అటనట గొన్నికొన్నికలవు.

ముఖ్యములగు మార్పులు.

శ్రీరాముఁడు మిథిలా రాజవీథిలో తమ్మునితో మునితో నేగుచు మేడ మీఁద నుండిన సీతంగాంచుట, సీతయు రాముంగాంచుట, అందుపై వారి యనంగ దశావర్ణనము, దశరథుఁడు దుఃఖావస్థయందు తనకౌర్ధ్వదాహికములు భరతుఁడు చేయ రాదనుటచేఁ బదపడి వసిష్ఠుఁడు శత్రుఘ్నుచే జేయించుట, సీతారామలక్ష్మణు లగస్త్యాశ్రమమునుండి పంచవటికేగుచు మార్గమధ్యమున జటాయువుంగాంచి సంభాషించుట, రావణుఁడు సీతను పర్ణశాలతోడ భూమిని కెల్లగించుకొని పోవుట, సుగ్రీవుఁడు తారను తల్లిగా భావించి గౌరవించుట, విభీషణుఁడు రావణునకు హిరణ్యకశిపు వధముఁదెలుపుట, యుద్ధరంగమున విభీషణ కుంభకర్ణుల సంభాషణము, రావణుఁడు రామ లక్ష్మణ విరోధనుపులు గల్పించి చూపి సీతను బెదరించి లోఁగొన యత్నించుటకు మాఱుగా మాయజనకుని గల్పించి వానిచే భూజాతకు దుర్నీతులుచెప్పించుట లోనగునవి. ఈ కవి సుగ్రీవ విభీషణులకంటె వాలిని రావణుని కుంభకర్ణుని ఎక్కువగా గౌరవించెను.

తెనిఁగింపు.

సంస్కృతకావ్యముల నాంధ్రీకరించుట సులభకార్యము. అందలి పదములు సమానమఁలు అట్లుకే తుదిప్రత్యయములు చేర్చి యుపయోగించుకొనవచ్చును. అటివ మునుండి యట్లుచేయుటకు వీలులేదు. తెనుఁగు సంస్కృతానుసారిణియైనది. అటివ మట్లుగాక స్వతంత్రించియే యున్నది. రెండును ఒక మాతృకగల ద్రవిడభాషలేయైనను నిత్యవ్యవహారమందుగల పెక్కుపదము లర్థరూప భేదములులేక యున్నను ప్రకృతి ప్రత్యయ సంబంధమం దటివమున స్వాతంత్ర్యమున్నది. మటియు భాషాభివృద్ధి కవకాశ మెక్కువగానున్నది. పదముల నిచ్చవచ్చినట్లనుకూలముగా సృష్టించుకొనవచ్చును. తెనుఁగున నట్టి పద్ధతులు విరివిగాలేవు. అటినమందలి విశేషణ పద్ధతి వింతగాఁ గాన వచ్చును. ఆపద్ధతి నా సహజశైలినిగూడఁ జాలచోట్ల మార్చివైచినది.

'కంబకవియే పండితుఁడు; కంబకవి యింటి కట్టుకంబముగూడ కవిత్వము చెప్పును; అను నా నుడులకుఁ గారకుఁడైన యిమ్మహాకవి కవిత్వమందలి గొప్పతనమును కొంతవటకైన నాంధ్రులు గ్రహింపఁగలిగినచో నాపరిశ్రమము సఫలము కాఁగలదు. గ్రంథము గొప్పదిగావునఁ దెలిసియుఁ దెలియకయు దొసఁగులు దొరలియుండవచ్చు. అట్టివి తెలిసి తెలిపినవారికి వినయపూర్వక వందనము లర్పింతును.

ఒక క్రొత్త మార్పు.

ద్రుతము స్వత్వరూపము వహించినపుడు దానిపై వచ్చు పరుషము సరళము కారాదు. ఏలయన స్వత్వమజంతము. దానికి ద్రుతకార్యముంచుట యెట్లు పొసఁగును? కావున నట్టిచోటులను సముచ్చయమగు నువర్ణము మీఁదను నరళాదేశము మానితి.

సహాయులు.

తెనిఁగించునపు డారణ్యకాండమున ఉభయభాషాప్రవీణ శ్రీ అయ్యాదోరాచార్యకవిగారును కిష్కింధాకాండమున విద్వాన్ శ్రీ మునిరత్నపిళ్లగారును నాకెక్కుడుగఁ దోడ్పడిరి. శ్రీ. జి. వెంకటస్వామి నాయఁడుగారును విద్వాన్ శ్రీ సాంబశివపిళ్లగారును శుద్ధప్రతి వ్రాసియిచ్చిరి. మిత్రుల ప్రేరణముచే 'దక్షిణ' యనుపేర కృతికర్తృ (నా) జన్మాదికమును శ్రీ నాగనరసింహులు నాఁటునింపారు వ్రాసిరి. మైసూరు యూనివర్సిటీ ప్రోచాన్సలరుగానున్న డాక్టరు కట్టమంచి రామలింగారెడ్డిగారు నాయందు గల యధిక వాత్సల్యముచే దీనికి అమూల్యమగు పీఠిక వ్రాయుచున్నారు. అది రెండవసంపుటముతోఁజేర్చి పాఠకులకు సమర్పింతును. ఇట్లు నాకన్నివిధముల ప్రోత్సాహమొసంగిన వీరిమేలు నా జీవితాంతమువఱకు మఱువఁజాలను.

ముద్రణము.

ముద్రణకార్యము పెక్కు-చిక్కులకు లోనై ఆజేండ్లు కడచినవి. కాగిత ములు దొరకక కొంతకాలము. మితిమీఱిన వెలలై కొంతకాలము. అనుకూలసూచనలు తోఁచినపు డార్థిక దుస్థితి. ఇట్లుకాలము కడచిపోవుచుంట గాంచి నాబాల్య మిత్రులు భాషాప్రియులునగు శ్రీ బొమ్మయపల్లి అప్పాసామిపిళ్ళగారు నాకంకెనధిక శ్రద్ధగై కొని శ్రమకోర్చి తిరిగి తమ పలుకుబడిని పూర్తిగా నుపయోగించి రాజపోషకులను పోషకులను ప్రోత్సాహకులను చందాదారులను చేర్చి ధనము ప్రోవుచేసి ముద్రణ వ్యయమునకొసఁగి ముద్రితగ్రంథమును కన్నులఁగాంచ దీఱిగొని ప్రథమ సంపుటము పూర్తిగావించి యొక మహాయజ్ఞము నెఱవేర్చిన ట్లానందమందినారు. అట్టి సుహృ ద్రత్నమగు శ్రీఅప్పాసామిపిళ్ళగారికిని వారికితోడుపాటుగా కార్యక్లేశమునసహించి ముద్రిత గ్రంథమును కనులఁజూడఁగోరిన భారతపౌరాణికులు శ్రీ తిరువేంగడ పిళ్ళగారికిని ఆనందా శ్రమస్థాపకులగు శ్రీ శాంతానంద స్వాములవారికిని గాండ్లపల్లి రామకృష్ణారెడ్డిగారికిని ఎట్లేపల్లి గ్రామస్థులు శ్రీపుల్లూరి నారాయణసామిరెడ్డిగారికిని కాణిపాకుపట్నం శ్రీ లోకనాథపిళ్ళ B. A. గారికిని తక్కినమిత్రులకును రాజపోషకులకు, పోషకులకు, పోత్సా హకులకు నేతత్కథానాయకుఁడు నిష్టదైవమునగు శ్రీ కోదండరామచంద్రుం డితోధి కాయు రారోగ్య భోగభాగ్యము లొసంగుఁగాక.

ముద్రణభారము నాకొలఁదికి మీఱినదని యెఱిఁగి తమ యౌదార్యము ప్రేమతోఁజూపి ధనసాహాయ్యము చేసిన గణ్యులు.

మ హా రా జ పో ష కు లు.

శ్రీ శ్రీ ముద్దుబంగారి శేషాచలపతిరాజులుంగారు, జమీందారు, బంగారిపాళెం. ... 216_0_0

శ్రీ శ్రీ రాజా సుగుటూరు ఇమ్మడి వీరబసవ చిక్క-రాయ యశోవంత బహద్దరు జమీందారువారు, పుంగనూరు ... 250_0_0

116 రూ. ఒసఁగిన రాజపోషకులు.

శ్రీ T. మునిస్వామినాయఁడుగారు, మోటకాంపల్లి, కొత్తకోట.
,, N. చెంగల్ రెడ్డిగారు, మండీ, పాకాల.
,, P. వెంకటరెడ్డిగారు, తుంబకుప్పం.
,, G. వెంగమనాయఁడుగారు, నలవెంగనపల్లి.
,, ముద్దూరి వెంకటరామయ్యగారు, పురోహితులు, పుల్లూరు.
,, రామస్వామిరెడ్డిగారు, కొత్తకోట.

శ్రీ N. P. వెంకటకృష్ణయ్యనాయఁడుగారు, చిత్తూరు.
,, N. P. చెంగల్రాయనాయఁడుగారు, డిస్ట్రిక్టుబోర్డుప్రెసిడెంటు, చిత్తూరు.
,, మణియం శ్రీనివాసులు నాయఁడుగారు, నలగాంపల్లి.
,, మునిస్వామిరెడ్డిగారు, మొట్టుకూరు.
,, K. గోవిందరెడ్డిగారు, కల్లూరుపల్లి.
,, మణియం గోవిందరెడ్డిగారు, నల్లంగాడు.
,, V. శేషాచలమునాయఁడుగారు, కొండ్రాజుకాల్వ.
,, మణియం చెంగల్‌రెడ్డిగారు, గుండ్లకట్టమంచి.

ఏఁబది రూపిక లొసఁగిన పోషకులు.

శ్రీ B. L. నరసింహులు నాయఁడుగారు, బొమ్మయపల్లి.
,, Y, మొగిలిరెడ్డిగారు, దండువారిపల్లి.
,, మునిమాదిరెడ్డిగారు, నల్లంగాడు.
,, B. గోవిందరెడ్డిగారు, బుడితిరెడ్డిపల్లి.
,, B. వరదారెడ్డిగారు, మత్యం.
,, B. C. మునిసామిరెడ్డిగారు, మత్యం.
,, K. వెంకటమునిసామినాయఁడుగారు, మండీ, చిత్తూరు.
,, P. చిన్నమరెడ్డిగారు, పెరియంబాడి.
,, P. రామకృష్ణారెడ్డిగారు, గాండ్లపల్లి.
,, P. మునిరెడ్డిగారు, కాళేపల్లి.
,, T. మునిరత్నంరెడ్డిగారు, తుంబలవారిపల్లి.
,, T. చిన్నికృష్ణారెడ్డిగారు, తుంబలవారిపల్లి.
,, M. గురుమూర్తిరెడ్డిగారు, ఎట్లేపల్లి.
,, P. రామారెడ్డిగారు, ఎట్లేపల్లి.
,, P. వెంకటరెడ్డిగారు, ఎట్లేపల్లి.
,, P. రాఘవరెడ్డిగారు, ఎట్లేపల్లి.
శ్రీ ఆనందాశ్రమ భక్తులు, ఎట్లేపల్లి.
,, V. సుబ్బానాయఁడుగారు, కొండ్రాజుకాల్వ.
,, చ. సుబ్బానాయఁడుగారు, కొండ్రాజుకాల్వ.
,, P. నారాయణరెడ్డిగారు, పల్లెచెఱువు.
,, P. శంకరరెడ్డిగారు, పల్లెచెఱువు.

ఇరువదియైదు రూపికల మున్నుగ నొసఁగిన ప్రోత్సాహకులు.

శ్రీ J. మునసామిరెడ్డిగారు, కల్లూరుపల్లి.
,, K. సుబ్బారెడ్డిగారు. కల్లూరుపల్లి.
,, P. సుబ్బారెడ్డిగారు, మహాసముద్రం.
,, మణియం. కుప్పిరెడ్డిగారు, మహాసముద్రం.
,, B. పాపానాయఁడుగారు, బొమ్మయపల్లి.
,, B. కస్తూరినాయఁడుగారు, బొమ్మయపల్లి.
,, M. K. రామిరెడ్డిగారు, తుంబకుప్పం.
,, K. బాలకృష్ణపిళ్ళగారు, గాజులపల్లి.
,, V. నాగమనాయఁడుగారు, కొండ్రాజుకాల్వ.
,, V. చిన్న బోడయ్యనాయఁడుగారు, కొండ్రాజుకాల్వ.
,, V. సీనయ్యనాయఁడుగారు, కొండ్రాజుకాల్వ.
,, K. నల్లయ్యనాయఁడుగారు, కొండ్రాజుకాల్వ.
,, మణియం. గోవిందరెడ్డిగారు, అరగొండ.
,, B. మునిరత్నంరెడ్డిగారు, ఎగువమత్యం.
,, కొ. వెంకటపెరుమాళ్లురెడ్డిగారు, ఎగువమత్యం
,, K. దొరసామిరెడ్డిగారు, ఎగువమత్యం.
,, భాస్కరరెడ్డిగారు, ఎగువమత్యం.
,, గ. దొరసామిరెడ్డిగారు, ఎగువమత్యం.
,, వ. లింగమనాయఁడుగారు, ముట్టుకూరు.
,, B. చెంగల్‌రెడ్డిగారు, మత్యం
,, M. సుబ్బారెడ్డిగారు, మత్యం.
,, B. చిన్నవరదారెడ్డిగారు, మత్యం.
,, A. రామచంద్రారెడ్డిగారు, మత్యం
,, K. మురుగేశముదలిగారు, మురుకంబట్టు.
,, మునిరెడ్డిగారు, వావిల్‌తోట.
,, V. బాలకృష్ణారెడ్డిగారు, V. M. వావిల్‌తోట.
,, P. శ్రీరాములురెడ్డిగారు, వావిల్‌తోట.
,, T. రామకృష్ణారెడ్డిగారు, తలుపులపల్లి.
,, T. రామచంద్రారెడ్డిగారు, తలుపులపల్లి.
,, P. రామలింగారెడ్డిగారు, కాళ్ళేపల్లి.
,, K. S. అణ్ణామలైపిళ్ళగారు, గాండ్లపల్లి.

శ్రీ P. విశ్వనాథరెడ్డిగారు, ఎట్లేపల్లి.
,, మారం. చిన్నమునసామిరెడ్డిగారు, పుల్లూరు.
,, ముప్పూరి మునసామిగారు, పుల్లూరు.
,, సుబ్బరాజుగారు, డ్రిల్‌మాస్టరు, అరగొండ.
,, K. సత్యనారాయణమూర్తిగారు, B.A., B.Ed., హెడ్మాస్టరు, B. H. School, Puttur.
,, S. రాజగోపాలనాయఁడుగారు, పాకాల.
,, M. లక్ష్మయ్యనాయఁడుగారు, పాకాల.
,, N. రంగయ్యనాయఁడుగారు, పాకాల.
,, R. కృష్ణయ్యనాయఁడుగారు, పాకాల.
,, M. రంగయ్యనాయఁడుగారు, పాకాల
,, కరణం మునిరత్నపిళ్ళగారు, మొగిలివెంకటగిరి.
,, అరుణామలై రెడ్డిగారు, చెర్లోపల్లి.
,, మణియం మునిరెడ్డిగారు, తొండతర.
,, మణియం వెంకటరామారెడ్డిగారు, మల్లకుంట.
,, K. మునసామిరెడ్డిగారు, కట్టకిందపల్లి.
,, రంగారెడ్డిగారు, కట్టకిందపల్లి.
,, కరణం సుబ్రహ్మణ్యపిళ్ళగారు, పట్రపల్లి.
,, కరణం నాగరత్నపిళ్ళగారు, పట్రపల్లి.
,, కరణం నాగరత్నపిళ్ళగారు, పుత్తూరు.
,, పెద్దబ్బనాయఁడుగారు, మోదుగులపల్లి.
,, మణియం రామలింగారెడ్డిగారు, పాటూరు.
,, డాక్టరు రామస్వామిరెడ్డిగారు, చిత్తూరు.

మఱియు వాగ్దానముచేసినవారు కొందఱు గలరు. వారిపేరులు రెండవసంపుటమున ప్రకటింతును. వీరికెల్లరకును కృతజ్ఞతాపూర్వక వందనములతో నీప్రథమ సంపుటము సమర్పించుచు త్వరలోనే తక్కిన రెండవసంపుటమును అందఁజేయుదు నని విన్నవించుచున్నాఁడను.


ఇట్లు,
సుజన విధేయుడు,
శ్రీ రా ము లు రె డ్డి.

క్రింది సవరణలను మున్ముగ గ్రంథమందు గావించుకొని మఱి చదువఁ జదువరులు ప్రార్థితులు.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
౧౭	౭౯	వచించు	వసించు
౨౮	౨౩	గ్రవాద్య	గ్రవ్యాద
౨౫	౧౫	రాజ్యబు	రాజ్యంబు
౨౭	౨౨	పజలంబు	పజ్జలజాబు
౩౦	౧	పోన	పోవ
౩౮	౧౫	౨౬	౭౬
౪౦	౩౦	సత్పురుష!	సత్పురుష
౪౯	౧౪	డయ్యెఁ	డయ్యె
౬౩	౯	యవ్యాల	యహాల్య
౬౬	౩	వస్త్రములో	వస్త్రములుఁ
౭౮	౨౮	సిత	సీత
౭౯	౨౧	క్రొంవిరి	క్రొవ్విరి
౮౯	౨౩	మొగమ్మును	మొగమ్ములు
౮౭	౫	బొండె	బొంద
౯౩	౧౯	ఝుగ	ఝుర
౯౮	౬	యొద	యొద
౯౬	౨౭	సిర్ఝర	నిర్ఝర
౧౧౨	౧౨	నిర్ఝరిణి	నిర్ఝరిణి
౧౧౩	౨౯	గడలిఁ	గడ్డలిం
౧౧౭	౧౬	నోడె	నొండె
౧౧౯	౧౪	బెనవె చి	బెనవె చి
,,	౨౨	త్రోవలలో	త్రోవల
౧౨౭	౨	రామునందు	యశమునందు
౧౩౦	౪	నజ్జ	నబ్జ
,,	౨౨	పూ ర్తిగ	పూ ర్తిగా
౧౩౬	౨౭	నరుణు	అరుణు
౧౪౨	౧౩	ఇరువులు	ఇరువుర
౧౪౬	౨౬	జునితో	జునితో
౧౫౭	౨౫	మణులతో	మణులతో
౧౫౬	౨౭	మేలల్సుపు	మేల్సలుపు
౧౬౨	౨౭	గోరెద	గోరెద

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
౧౯౪	౩	తమకు'	దండి
౨౧౬	౧	ఎ	ఒ
౨౪౨	౧౬	ణవి	ణోవి
౨౪౫	ఎ	నొసగఁ	నొసఁగ
౨౬౪	౨౫	మంజిలి	మంజలి
౩౦౨	౧౩	నీయగ	నీఱుగ
౩౦౩	ా	రండనును	రండనుచు
౩౦౭	్	బందువఁ	బందునఁ
౩౧౬	౧౪	కుఁడునే	కుండునే
౩౨౬	౨౨	హృష్ట	దార్ఢ్య
౩౨౭	౫	దోర్మల	దోర్బల
౩౩౦	౨౭	హామ	హేమ
౩౩౭	ఎ	వాతెఁడు	నాతఁడు
౩౩౯	౧౨	మదంబుస	మదంబున
౩౪౫	౫	యెని	యేని
౩౪౬	౩	పండము	దండము
,,	౧౯	ప్రతివ్రతా	పతివ్రతా
౩౫౮	౨౭	రమ్మ	రమ్మ
౩౫౭	౧౯	కోఅలు	కోఅల
౩౬౪	ఎ	లక్ష్మణు	లక్ష్మణు
౩౯౯	౨౯	దెల్ఫుఁడు	దెల్పుఁడు
౪౦౦	౯	నవధామతిని	నవధానమతిని
౪౧౯	౧౧	ఁబట్టుమఁ బట్టు వీడుమఁట్టు	దూఁటుచుము షిపోటులం
౪౩౭	౩౦	కగి	కోగి
౪౩౪	ా	ధరజూఁప	ధరఁజూప
౪౩౯	౩౦	వసుధ	వసుధ
౪౫౧	ా	జాకురి	జాంకురి
౪౭౯	౧౩	వెన్మ	వెన్న
౪౯౧	౨౬	నిర్ఝరంబు	నిర్ఝరంబు
౪౯౭	౩౦	మేతు	మేరు





క. అప్పాసామి పిల్లై,
బొమ్మయపల్లి.

దక్షిణ.

౧

ఉ॥ శ్రీమ దనంత కోటి గుణ ♦ సేవితుఁ డర్యమ వంశ సింధు పూ
ర్ణామృత ధాముఁ డుజ్జ్వల శ ♦ రాసన ధారుఁడు ప్రావృ డంబుద
శ్యాముఁడు జానకీ రమణుఁ ♦ డౌ రఘురామ నృపుండు మద్గురు
స్వామి కభీష్ట సంపద లొ ♦ సంగి కృపామతిఁ బ్రోచుఁ గావుతన్.

౨

తే॥ ప్రకృతి కల్యాణ మంటప ♦ ప్రాక్కవాట, మందు పవడాలు పండు పు ♦ ణ్యంపువేళఁ
జిలిసిచిలుకలుగానము ♦ల్సేయునాదు, తెలుఁగువనమునఁగ్రొంగ్రొత్త♦ వెలుఁగులేమొ?

౩

చం॥ మలయ సమీర డింభములు ♦ మాటికి మాటికి రాలు మంచు చు
క్కలు సుర పొన్న పూ లరుణ ♦ కాంతుల సానలు దీరి నెత్తిపై
జలజల రాలుచుండ నటఁ ♦ జంద్ర శిలోపరిభాగ నిష్ఠయై
కలుముల కన్నె చందమునఁ ♦ గన్పడు నాయమ యెవ్వరో కదా!

౪

ఉ॥ నీలమణి ప్రభల్ విరియు ♦ నిర్మల నేత్ర సరోజముల్ జరీ
మేలు ముసుంగు నీడల ని ♦ మీలనముం బొనరించి భావ సౌ
ధాలఁ జరించు నో సుచరి ♦ తా! ఎవరమ్మ! సమస్త విశ్వమున్
బాలన సల్పు తీవి కను ♦ పట్టు భవన్ముఖ మండలంబునన్.

౫

తే॥ ఓ యపూర్వ వర్చస్వినీ! ♦ ఒక్క మాట, చెప్పు మెవరవో నిన్ను చూ♦చినది మొదలు
నీదు చరణాలకడఁ జిన్ని ♦ నిసుఁగు పోల్కి, నాటలాడఁగ భ్రమ పుట్టె ♦ నాత్మలోన

౬

తే. ఓసి! అమృత శకుంతమా! - ఒక్క ఋణము, నీమనోహరగానమ్ము♦నిలుపు మింక
జాలు జాలుగఁ బుండరీ♦ కాలు విరియ, నాణి ముత్యాలు పండించు ♦ నమ్మ యిపుడు

౭

తే॥ ఏమికే తల్లి! ఎచ్చటి ♦ దీ యపూర్వ, కాంతి వికసిల్లె విద్యుత్పొ♦ కాశమట్లు
తెలుఁగుఁదల్లివా! ధన్యోస్మి!♦ తెలియ నైతి, సైఁపుమపచారములు నమ♦స్కారశత ము

౯

తే॥ అస్మ దాంధ్ర భాషా ప్రపం ♦ చాధినేత్రి, మంచు టిరు లిన కరముల ♦ మాయు వేళ
నాడఁబోవు తీర్థం బెము ♦ రయిన యట్లు, కానఁబడితివి కన్నుల ♦ కఱవు దీఱ

౯

ఉ॥ భావ పథాంబర స్థలికిఁ ♦ బందిరు లొడ్డిన సన్న జాజి పూఁ
దీవెల నీడలం దరుగు ♦ దెంచి భవ త్సముఖమ్మునఁ జేరితిఁ
బోవుద మస్మదీయ గురు ♦ మూర్తి గృహంబున కింక రమ్ము నీ
కా విమలాత్మఁ డీయఁగలఁ ♦ డచ్చపుఁ గప్రపు మంగళారతుల్

౧౦

చ॥ తెలియఁదె నీకు నాదు గురు ♦ దేవుఁ డనంగ నలంతివాఁడె లాం
గలమున నుర్విఁ జల్చి కన ♦ కంపుఁ గరుళ్లను పెల్లగించు కాఁ
పుల యెకిమ్మాఁడు కాఁడి పలు ♦ పుల్ ననలెత్తి సుమింప విశ్వమం
గళముగఁ బాడు సత్కవి పి ♦ క ప్రవరుండు త్రిలిఙ్గ భారతీ!

౧౧

ఉ॥ మామిడి పూల చెల్వాలకు ♦ మూకీక సంతతు లిచ్చు కౌముదీ
కామిని పాదమాన మృష ♦ గాదిది పూతలపట్టు రెడ్డి శ్రీ
రాములనంగ నొక్క కవి ♦ రాజు సుమా! విరియించె నెన్ని యో
కోమల నవ్య కావ్య సుమ ♦ గుచ్ఛములఁ భవ దంఘ్రి పూజకై.

౧౨

తే॥ అతఁడు కమ్మని కైతల ♦ నల్లుకొనుచు, నభ్ర సంచర దమృత వి ♦ హంగమట్లు
పరమ పావన కవితా ప్ర ♦ పంచమందు, స్వేచ్ఛగా విహరించు వి ♦ శృంఖలుండు.

౧౩

తే॥ పతిత సంఘము నుద్ధరిం ♦ పఁగ నతండు, మహిష శతక మిప్పటికలి ♦ మందలింపు
వ్రాసి సంస్కర్త యని పేరు ♦ వడసె నంత, నార్యు లభినవ వేమన ♦ యని పిలిచిరి.

౧౪

తే॥ లాక్షణిక లోకమునకుఁ బ ♦ రీక్ష పెట్టి, వెట్టి మొట్టి వ్రాఁతల వెలి ♦ వేసి యతఁడు
తెనుఁగునకు రూపు రేకలు ♦ దిద్ది తీర్చి, ఆంధ్ర పాణిని యను బిరు ♦ దందినాఁడు.

౧౫

తే॥ కవిత కొకనాఁడు కల్యాణ ♦ భవన మయిన, చంద్రగిరిలో నిటీవల ♦ జరిగినట్టి
పండితుల సభలోన "ని ♦ ద్వత్కవికుల, తిలక" మను బిరు దీతండు ♦ తీసినాఁడు.

౧౬

మ॥ కవియై పండితుఁడై విమర్శకుఁడునై ♦ గాంధర్వ విద్యా రహ
స్యవిదుండై మఱి గొప్ప లాక్షణికుఁడై ♦ సంస్కర్తయై మైథిలీ

ధవ భక్తుండయి తెల్గునాఁటఁ గల పె ♦ ద్దల్ తన్ను మన్నించి గౌ
రవ భావంబునఁ జూడఁ గర్ణక కవీం ♦ ద్ర బ్రహ్మ రాణించెడిన్.

౧౭

తే॥ కవులు పండితు లెందఱో♦గలరు కాని, తెలుఁగు మిన్నున వెలుఁగు రి♦క్కలకు నడుమఁ
బాల్కడలిబిడ్డ పూతల ♦ పట్టు రెడ్డి, అతని చరితము శ్రవణీయ ♦ మద్భుతంబు.

౧౮

తే॥ శిష్య వత్సలుఁ డాతఁ డా ♦ శీస్సు లిడఁగ, నతని శిష్యు లనేకు ల ♦ హర్నిశములు
తెలుఁగుఁ దోఁటలో వలపుల ♦ చిలుకలట్లు, పాడుచున్నారు ప్రమోదులు ♦ పల్లవింప.

౧౯

తే॥ కమలినీస్వామి కరుణ న ♦ క్షత్ర సమితి, నీల వియ దంగణంబునఁ ♦ బూల తోఁట
నాటునట్లులఁ దచ్ఛిష్య ♦ కోటి యతని, కీర్తి కౌముదులను వెలిఁ ♦ గించుచుండు.

౨౦

తే॥ వారి నడుమను చిన్నారి ♦ తార నేను, ద్రోణుఁ డర్జునునట్లు మ ♦ ద్గురుఁడు నన్ను
ప్రేమ దై వాఱఁ జూచి దీ♦వించుచుండు, నాగనరసింహు లనియం ♦ద్రు♦నన్ను జనులు.

౨౧

తే॥ నాదు గురుదేవుఁ డిచటికి ♦ నన్ను పంపెఁ, బోవుదము రమ్మ తద్దేహ ♦ మునకు, దారి
నడుమ నాతని చరితము ♦ నుడువువాఁడ, నాలకింపు మధ్వశ్రమ ♦ మడఁగునమ్మ.

౨౨

తే॥ చిలిపి చిలిపివి వన్నెల ♦ చిన్నెలవియుఁ, జిత్రమయినవి క్రొత్తని ♦ చెడనివియును
కావ్య భూషణముల ననే ♦ కముల నీకుఁ, గాన్కలిడె నిడుచున్నాఁడు ♦ కదలిరమ్మ.

౨౩

తే॥ కోహినూరును దలదన్ను ♦ క్రొత్త క్రొత్త, మణులు పొదిఁగిన సౌవర్ణ ♦ మకుట మొండు
కంబరామాయణంబనఁ గ్రాలు దానిఁ, గడఁక నిర్మించియున్నాఁడు ♦ కాఁతు రమ్మ

౨౪

ఉ॥ కంబముతే కవిత్వమును ♦ గానము సేయఁ బొనర్చినట్టి శ్రీ
కంబుని కబ్బముల్ దెలుఁగు ♦ గా నొనరించుట నోటిమాటలే!
అంబరవీథిఁ దారకలు ♦ నర్వముఁడుల్ శశి వెల్గు దాఁక ని
త్యంబయి తెల్గు నాఁటి చరి ♦ తంబున నాతని కీర్తి వెల్గదే!

౨౫

తే॥ లలితములుఁగోమలములునౌ♦తలఁపులలఁ,బూలపడవెక్కి రావమ్మ!♦ పోవుదమిఁకఁ
దెడ్డు వేయుచు మద్గురు ♦ దేవు చరిత, క్రమగతిఁ బాడుచుఁగలంబుఁ ♦ గడపువాఁడ

౨౬

తే॥ చూత వనంబుల్ శకున ♦ సూక్తులు శ్యామల సస్యముల్ సరో
జాత లస త్తటాకములు ♦ శాద్వల సీమలు మింటిఁ జూచు నాఁ

బోతుల అంకెలుక గలిగి ♦ ముచ్చటఁ గొల్పుచునుండు నెంతయుక
బూతలప ట్టనంగ నొక ♦ ప్రో లల చిత్తర మండలంబునక.

౨౭

సీ॥ హాలముచే వసుమతీ ♦ తలము ప్రయ్యలు సల్పి, పేదల కన్నంబు ♦ పెట్టువారు
గలముచేఁ గమ్మని ♦ కావ్యముల్ రచియించి, కవితకుఁ గంకణా ♦ లట్టువారు
కత్తిచేఁ బగవారి ♦ కంఠమ్ములను ద్రుంచి, మాతృదేశము కీర్తి ♦ మనుచువారు
కలిమిచేఁ బెద్దమ్మ ♦ కథఁ గట్టువడఁ జేసి, శిబి కర్ణులను దీలు ♦ సేయువారు

తే॥ రెడ్డి బిరుదాంకితులు గడు ♦ దొడ్డవారు, సదమల చరిత్రు లసములు♦సదయమతులు
మేటి కాఁపులు నగు పాకనాటివారు, ప్రథమ గణ్యులు పూతల ♦ పట్టునందు.

౨౮

తే॥ చదల రిక్కలఁ గైరవ ♦ స్వామివోలెఁ, బాకనాఁటి జోడులలోనఁ ♦ బ్రణుతి కెక్కె
శ్రీనివాస పదాంబుజ ♦ ధ్యాన రతుఁడు, పూత చరితుఁడు శ్రీ పెద్ద ♦ బుచ్చిరెడ్డి.

౨౯

తే॥ అతని సహధర్మచారిణి ♦ యనుపమాంగి, భర్త సేవానుర క్తయూ ♦ పరమ సాధ్వి
దీన జన హిత చింతనా ♦ ధీన హృదయ, అమలిన గుణాలవాల ల ♦ క్ష్మమ్మ యనఁగ

౩౦

తే॥ ఆయమకు నాతఁ డాతని ♦ కాయమయును, దగుదురని పిన్న పెద్దలు ♦ పొగడుచుండఁ
బరిమళ ప్రసవంబుల ♦ పగిది వారు, హాయిగాఁ గాఁపురమ్మును ♦ చేయుచుండ్రి.

౩౧

తే॥ కూటికిం గుడ్డ కింతయుఁ ♦ గొదువలేదు, కాని వారిని బిడ్డలు ♦ లేని కొఱఁత
యొకటి మాత్రము వేధించు ♦ చుండె నకట, నోచరాని నోముల నెల్ల ♦ నోచినారు.

౩౨

తే॥ అతఁడు పెదబుచ్చిరెడ్డి మ ♦ హాతపస్వి, పుడమి తల్లిని పూజించు ♦ పుణ్యమూర్తి
సంతు లేదని దుఃఖిత ♦ స్వాంతుఁ డయ్యె, సుతులు లేనట్టి వారికి ♦ గతులు గలవె?

౩౩

చ॥ కలిగిరి మీఁద మేటికన ♦ కంపుఁ గిరీటము నుంచినట్లు దే
వళము నొకండు గట్టి కడు ♦ భక్తిని వేంకట శైల నాయకుక
నిలిపి తదాలయంబుననె ♦ నిష్ఠమెయిక దప మాచరించె న
య్యలఘుఁడు రెడ్డి వంశ కల ♦ శాంబుధి చంద్రుఁడు సంతుకోసమై

౩౪

తే॥ బుచ్చిరెడ్డిసల్పిన తపం - బునకు మెచ్చి, మంగళప్రదుఁ డలమేలు - మంగభర్త
దయ నొనంగిన యట్టి పొం - దమ్మ లనఁగ, నతనికి జనించి రంతట - సుత లిరువురు.

3౫

తే॥ కొమరితలు పుట్టిరే కాని-క్రొడు కొకండు, కలుగఁగారాదె యనుచువ్యా♦కులతనొంది
రామచంద్రున కంత స్వ♦ గ్రామమునఁ, యతఁడు గట్టించె నొక్క-దే♦వాలయంబు

3౬

శా॥ ఆ దేవాలయమందు బుచ్చినృపుఁ డా - హా! రామదాసట్లు సీ
తాదేవీప్రభు పాద పంకజ యుగ ♦ ధ్యానామృతాస్వాదనో
న్మాదుండై మఱచెఁ బ్రపంచమును రా ♦ మస్వామి యాబొమ్మ కా
పాదిల్లెఁ నవ జీవన ప్రభలు త ♦ ద్భక్తి ప్రభావంబునఁ.

3౭

మ॥ కడలిం బుట్టిన వన్నెలాఁ డిరులలోఁ ♦ గాల్దప్పి చేనున్న పా
ల్కడవఁ బ్రద్దలు గొట్ట వెల్వడు సుధా ♦ కాంతుల్ వడిఁ గల్వలఁ
విడుగఁ జేసిన యట్లు రామ భజనా ♦ వేశమ్ము తేనెల్ స్రవిం
చెడు కావ్య ప్రసవాల విక్కవిరియిం ♦ చెఁ బుచ్చిరాట్ హ్యల్లతఁ.

3౮

మ॥ శరదిందూదయ నిర్మల స్మితముతో ♦ సర్వంసహా మంగళం
కర దృఙ్నీలమణి ప్రకాశములతో ♦ గైరేయ హారాళితో
ధరణీనందనతో రఘూత్తముఁ డెడం ♦ దఁ నిల్చి కేల్సాఁచఁ ద
త్పరుఁడై కావ్యము లిచ్చె రెండుపదు లా ♦ తం డెంత ధన్యాత్ముఁడో!

3౯

తే॥ తమస యొడ్డునఁ దృణ కుటీ ♦ రమున మున్న, రామకథలు పాడిన కవి ♦ రాజు లీల
రామ మందిర ప్రాంగణ ♦ సీమ నితఁడు, గాన మొనరించెఁ దన హరి ♦ కథల నెల్ల

౪౦

తే॥ అనుదినం బాతఁడు వచించు ♦ హరికథలను, వినుటకై వచ్చుచుండిన ♦ వేలకొలఁది
జనులు భాగవత శ్రేష్ఠుఁ ♦ డనుచు నతనిఁ, బిలుచుచుండిరి గౌరవ ♦ విలననముగ.

౪౧

తే॥ గాజు బలుబుల విద్యు త్ప్ర ♦ కాశమట్లు, నలపు రసగుండ్లలో దీప ♦ కళిక లీల
జానపదుల నిర్మల మాన ♦ సముల జ్ఞాన, కళలు విరియించె బుచ్చయ్య ♦ కలితకీ ర్తి

౪౨

ఉ॥ అన్యములఁ స్మరించక య - హర్నిశ మిట్టులు పెద్దబుచ్చిరా
జన్యుఁడు జానకీ హృదయ - సారస బాల వికస్తనున్ జగ
న్మాన్యుని రావణాద్యసుర - మర్దను మాననమందు నిల్పి సా
జన్యసుతో భజించె దివ - సంబులు కొన్ని గతింప నయ్యెడఁ.

౪౩

ఉ॥ ఓ విమలామృతాకర మ ♦ హోజ్జ్వల మూర్తి! త్రిలిజ్గ లోక మా
తా! వినవమ్మ! ఇట్లు నిర ♦ తమ్ముగను తన్ను భజించు భక్తునిఁ
బ్రోవఁగ నెంచెనో రఘువ ♦ రుం డన బుచ్చయ ధర్మపత్ని సం
భావిత పుణ్యశీల శ్రిత ♦ వత్సల యంతటఁ దాల్చె గర్భముఁ.

౪౪

తే॥ పాదుశాహికి సొమ్ముగను ♦ పాలవై చి, దాసు చెలి విడిపించిన ♦ ధర్మమూర్తి
బుచ్చిరెడ్డి కాంక్షలు దీర్చి - ప్రోవలేఁడె? నిమ్మళముగ లక్ష్మమ్మకు ♦ నెలలు నిండె.

౪౫

మ॥ పరఁగఁ వేయియు నూఱు లెన్మిదియుఁ దొం ♦ బై రెంట నేప్రేలుకుఁ
సరియూ నందన చైత్ర శుద్ధ నవమిఁ ♦ సర్వంసహా పుత్త్రి వా
సరమం దద్దమరేయిఁ బుష్యమిని ప్రాం ♦ చ చ్చాప లగ్నంబునం
దు రఘూత్తంసు దయఁ జనించెను సుపు ♦ త్త్రిం డంత లక్ష్మమ్మకుఁ.

౪౬

తే॥ పెన్నిధిని హితాత్తుగఁ జూచు ♦ వేదలీల, బుచ్చిరెడ్డి మహానంద ♦ మున మునింగి
సహజగుణమగు తన కృత ♦ జ్ఞత రహింపఁ, బరవశుండయ్యె రఘురామ ♦ భజనవలన.

౪౭

ఉ॥ రాము వరప్రసాదమున ♦ రాముఁడు పుట్టిన పుణ్యవేళ నా
రాముని దేవళాలఁ గపు ♦ రంపుఁ బ్రభల్ వికసించునప్పు డా
రాముని భక్తుఁ డుల్లమున ♦ రంజిలఁ బుట్టిన కారణాన శ్రీ
రాములురెడ్డి యంచు నను ♦ రాగపుఁ బేరిడె నంత బిడ్డకుఁ.

౪౮

క॥ తదనంతర మిరువురు సుతు, లుదయించిరి వారి వెనుక ♦ నొక సుత కలిగెఁ
ముదితాశ్రుకణము లొల్కఁగఁ, బెదబుచ్చయ రామచంద్ర ♦ విభుని నుతింపఁ.

౪౯

ఆ॥ వారలందు దొలి కు ♦ మారుండు మన్మథా, బ్దమున శ్రావణమున ♦ బహుళమందు
అష్టమిని జనింప ♦ నతనిఁ గృష్ణారెడ్డి, యనిరి తల్లిదండ్రు ♦ లతి ముదమున.

౫౦

సీ॥ బాలకృష్ణుం డాంధ్ర ♦ భాషలోనని కాదు, సంస్కృతాంగ్లంబులఁ ♦ జదువులయ్య
అరయ నుద్యోగమే ♦ పురుష లక్షణ మమ, నార్యోక్తిఁ బాటించి ♦ యన్న యట్లు
తానును చిత్వర ♦ స్థానికోన్నత పాఠ, శాలాంధ్రపండిత ♦ స్థాన మందె
విద్వాంసుఁడయ్యును ♦ విద్వాత్ పరీక్షలో, ను త్తీర్ణుఁ డయ్యె ను ♦ ద్యోగమునకు
తే॥ అతఁడు కవితా ప్రపంచ వి ♦ హాయసమున, రంగురంగుల భావ తు ♦ రంగమెక్కి
చివురు మోడాల మేడల ♦ చెఱఁగులందు, కదము ద్రొక్కించు నేరుపు ♦ గలుగుదిట్ట.

౫౧

తే॥ అతని తమ్ముఁడు మునిరత్న ♦ మకలుషితుఁడు, కల్ల కపటము లెఱుఁగని ♦ కర్మయోగి
పుడమి తల్లికి ముద్దుల ♦ పుత్త్రుఁ డగుచు, నాత్మ కర్పూర మంటించి ♦ హారతెత్తు.

౫౨

తే॥ పుణ్యపురుషుఁడు శ్రీపెద ♦ బుచ్చిరెడ్డి, కడుపుచల్లఁగ బిడ్డలఁ ♦ గాంచియటుల
వారిఁ జదివింపవలయు నే ♦ ర్పాటు చేసె, విద్యయే కద యుత్తమ ♦ విత్త మరయ.

౫౩

ఉ॥ వారలలోన జ్యేష్ఠుఁ డన ♦ వద్య చరిత్రుఁడు నీతిమార్గ సం
చారుఁడు శేషయార్య గురు ♦ సన్నిధి నొచ్చెములేని శిష్యుఁడై
నేరిచెఁ దేనె తెల్గు రవ ♦ ణింపుల నింపుగఁ బుట్టినంతనే
సౌరభ సంపదల్ నెరయఁ ♦ జల్లవె కొన్ని రకాల కోరకాల్.

౫౪

తే॥ అతఁ డెద్దనపూడి వం ♦ శామృతాబ్ధి, హాల్లశపతి శేషాచార్యుఁ ♦ డలఁతివాఁడై
పరమ వేదాంతవేత్త స ♦ త్పండితుండు, శిష్యుని దనంత వానిగఁ ♦ జేయఁ గలిగె.

౫౫

తే॥ పూవువలన నెత్తావి నె ♦ త్తావివలనఁ, బూవునుం గౌరవంబును ♦ పొందునటుల
శిష్యవలన దేశికుఁడు దే ♦ శికునివలన, శిష్యుఁడును కీర్తిచేఁ బ్రకా ♦ శించినారు.

౫౬

తే॥ ఎన్న వయసునఁ బిన్నలఁ ♦ బిన్నవాఁడు, విజ్ఞ తం జూడఁ బెద్దలఁ ♦ బెద్దవాఁడు
తండ్రి హరికథలెల్ల శు ♦ ద్ధ ప్రతులుగ, వ్రాయునంత రాములమదిఁ ♦ బాయవవియు

౫౭

క॥ మంగళకరుఁ డగు రాముని, సంగీతముచే నుతింపఁ ♦ జను నని కొడుకుఁ
జెంగయయను గురునికడఁ, సంగీతము నభ్యసింప ♦ జనకుఁడు పనిచెఁ.

౫౮

తే॥ గానకళవిూఁద ననురక్తుఁ ♦ డైన బుచ్చి, రాట్సుతుండును నాల్గు వ ♦ ర్షముల కాల
మభ్యసించిన సంగీత మట్లు నిలువ, గురుఁడు చెంగయ్య చేరెను ♦ పరమపదము.

౫౯

తే॥ పట్టుఁగొమ్మ తప్పిన తీవె ♦ పగిది సుండు, కొడుకుఁ గని బుచ్చిరెడ్డి వ్యా ♦కులతనొంది
విమల గాంధర్వ విజ్ఞాన ♦ విదుఁడగు మఱి, యొక్క గురువ్రు నన్వేషించు ♦ చుండునంత

౬౦

క॥ శ్రీరఘురాముఁడు పిలిచిన, కారణమున బుచ్చిరెడ్డి ♦ కైవల్యంబుఁ
జేరెను భగవంతుఁడె తా, నై రమ్మనఁ బోక తప్పు ♦ నా యెవ్వరికేఁ?

౬౧

తే॥ పితృ వియోగ దుఃఖము పీల్చి ♦ పిప్పిఁ జేసె, మేటి సంసార భారము ♦ మోఁద వ్రాలె
సరవి సంగీత విద్యకు ♦ స్వస్తి గలిగెఁ, గ్లిశిత మయ్యెను రాముల ♦ లేత యెడఁద.

౬౨

మ॥ పదునేడేఁడులు పూర్తిగాక మునుపే ♦ ప్రాప్తించునే యిట్టి యా
పద లాహా! యిది దైవ చిత్ర మయిన ♦ బంగార మంగారిణిం
బదునా ర్వన్నెలతోడ వెల్వడు క్రియ ♦ బాలుండు శ్రీరాము లా
పదలన్ గ్రుంగియు రామ మంత్ర మహిమ ♦ భాసిల్లెఁ దేజస్వియై.

౬౩

తే॥ ప్రకృతి శక్తులకెదురొడ్డు ♦ ప్రాయముండె, నుతియుఁబిత్రుదత్తరామ ♦ మంత్రముండె
కొంచెమో నంచెమో భూమి ♦ కూడనుండె, గళవళము పడ నేటికే ♦ కాఁపుబిడ్డ.

౬౪

మ॥ సురలోకేంద్ర హరిన్నగాగ్ర తటినిన్ ♦ కోణాబ్జము ల్వీచ్చు బం
గరు వేళన్ వడి నెడ్లు మున్నుచనఁ బ ♦ గ్గాల్ సీరమున్ దోత్రమున్
బరమానందమునన్ ధరించి వెనుకన్ ♦ బర్వెత్తి ధాత్రీ శుభ గ
కరమా కర్షక సార్వభౌమ పదవిన్ ♦ గైసేసె నెంతేనియున్.

౬౫

మ॥ లతికా ముగ్ధ సువాసినీ మణులు మొ ♦ లక్కన్నవ్వులన్ మంగళా
రతు లీయన్ దరుశౌఖలన్ బులుఁగుఁ బే ♦ రంటాండ్రు మేల్కొల్పు ల
ప్రతిమానంబుగఁ బాడఁగాఁ బ్రకృతి నా ♦ రాధించెఁ దత్పావనా
మృతమూర్తిన్ హృదయాన నిల్పుకొని నె ♦ మ్మిన్ గర్షకోత్తంసుఁడై.

౬౬

ఉ॥ వెన్నెల వెల్లులన్ సగము ♦ విచ్చిన గడ్డి సుమాల నీడలన్
గన్నులు మూసి ఝిల్లికలు ♦ కంఠము లెత్తి మనోహర శ్రుతుల్
పన్నఁగ నెడ్ల నీడ్చుకొని ♦ పాన గుభిల్లున మున్కవేసి రా
మన్న పదాలతోఁ గపిలె ♦ నాతఁడు తోలె నిశీథ వేళలన్.

౬౭

తే॥ ఎండ కొండీ గాలికి సహి ♦ యించినాఁడు, వానలకుఁ దడిసి చలికి ♦ వణఁకినాఁడు
మటియు రాత్రుల నిద్దుర ♦ మఱచినాఁడు, కర్షకునకు విరామంబు ♦ కలదె చూడ?

౬౮

సీ॥ ముంగారు ముత్యాల ♦ మురువు చిన్నులు గాలెఁ, బుడమి పచ్చిక చేల ♦ మును ధరించెఁ
బసుపు పూసికొనిన ♦ పగిది తేలలు పూచెఁ, జింతమ్మ బంగారు ♦ చివురు లెత్తె

వాఁగుల నిరి తలఁ ♦ బ్రాలు కాన్గలు వోసె, మజ్జికాయలఁ గుంకు ♦ మను రహించె
శుక ము లేడాకుల ♦ జొన్నపై దండెత్తె, జీంఁడ్రపుల్గులు గొంతు ♦ చించుకొనియెఁ

౬౬

తే॥ జంద్రికల నాటలాడిరి ♦ జానపదులు, మొలక వోసిరి కుంపట్ల ♦ ముద్దరాండ్రు
మాధవమున ద్వితీయార్ధ ♦ మధ్యమంచు, పూజ్యమయి వచ్చె మొలకల ♦పున్నమంత

౬౭

క॥ ఆ మొలకల పున్నమ నెల, రాము లొకానొక దినంబు ♦ రాముని మదిలో
నేమఱక స్మరించుచుఁ దన, భూమికడక్ బను లొనర్పఁ ♦ బోయిన వేళన్.

౬౮

తే॥ కలకలారవములు సల్పు ♦ ఖగ కులంబు, జొన్నచేల గువ్వలఁ దోలు ♦ కన్నియలును
లేత యెద నెట్టి యూహల ♦ కూఁత లిడిరో, గనిమపైఁ గూరుచుండె నా♦కాఁపుబిడ్డ

౬౯

తే॥ అపరదిక్కాంత యలఁదిన ♦ యట్టి పసుపు, డాలుచే సితమేఘ ఖం ♦ డాలు విమల
కాంచన సుమాల నిరిసె వృ ♦ క్షములు సీడ, లంతకంతకు దీర్ఘంబు ♦ లగుచునుండె.

౭౦

తే॥ అంబరంకషమగు నశో ♦ కంబుమీఁదఁ, గూరుచుండి బూడిద బెళ ♦ గువ్వ యొకటి
రుచిర కంఠ విపంచి తం♦త్రుల బిగించి, యపుడు 'శ్రీకృష్ణ! శ్రీకృష్ణ!'♦యనుచుఁ బాడె

౭౧

తే॥ అటకు దూరాన నెచటనో♦హలికుఁ డొకడు,కసవుమోపెత్తుకొని యింటి♦దెసకుమరలి
పోవుచుండెను దేహము ♦ పులకరింపఁ 'బదవె భద్రాద్రి' కనుపాట ♦ పాడుకొనుచు

౭౨

తే॥ గాలి కల్లాడు కానుఁగు ♦ పూలగొమ్మ, పైని వ్రాలి పూసల బెళ ♦ వాయి యొకటి
కొసరి ముత్యాల నెట్టిని ♦ కొట్ర లడిగె, నెచట విత్తుటకో యేమొ ♦ యెఱుఁగరాదు

౭౩

సీ॥ బంగారు పిచ్చిక ♦ మంగళాచరణాన, బులుబులు తారలు ♦ పొదలి వ్రేసె
కొండకోడి సిపాయి ♦ కూజితంబులలోన, వీణానినాదంబు ♦ ప్రిదిలి చిందె
పికిలిపిట్ట నెలంత ♦ పిక్కళిక్కలలోనఁ. గంచు పిల్లనఁగ్రోవి ♦ కదలి పలికె
కోఁజు కన్నియ♦మిన్న ♦ క్రమ కంఠములోనఁ, గిన్నెర రవములు ♦ మిన్ను ముట్టె

తే॥ పసుల పోలయ్య రివ్వునఁ ♦ బయికి లేచి, పల్లటీల్గొట్టి యొక యూల ♦ వై చినాఁడు
తరణి యస్తాద్రి కేగు నా ♦ తరుణమందు, రాగ రంజిత మధ్యాఁగ ♦ ర్షకుని మనసు.

౭౬

తే॥ చివురు టాకుల మెసఁగిన ♦ చెలువయొకతె, ప్రకృతి పులకింప నొక చిన్ని ♦ పాటపాడె
పరిమళము లూరు బంగారు ♦ పిరులవేళఁ, గర్షక కుమారు నెద నెవో ♦ కళలు విరిసె

౭౭

తే॥ శ్యామలములగు నమృత స♦స్యముల నడుమ, వికసిత ఫలగు గోరంట♦విరులనడుమ
నళి కుమారుని సంగీత ♦ మూలకించి, హాలికుని కంఠమునఁ బుట్టె ♦ నేలపాట.

౭౮

తే॥ క్రౌంచ మిథునము దుర్గతిం♦గాంచి నాఁడు, పుట్టఁబుట్టువు హృదయూనఁ♦బుట్టెఁగవిత
కరము ప్రకృతి సౌందర్యమ్ము ♦ గాంచి నేఁడు, కర్షకు సుమనఃక్షేత్రానఁ♦గలిగెఁగవిత

౭౯

తే॥ రార! రామన్న! యనుట నా♦రంభమయ్యె, రామ!రఘురామ! యనుటతో♦ర క్తిగట్టె
చిలుక విరిఁబోణి యొక కొంత♦చేయొసంగ, రామ!రాఘవ!రఘువీర♦రామ!యనియె.

౮౦

సీ॥ గొరవంక దొరసాని ♦ గొనబు పల్కులనుండి, సీసంపు గుంఫనల్ ♦ చెంగలింప
నెమ్మి వేలుపు చాన ♦ నీటు పాటలనుండి, యాట వెలఁది సొంపు ♦ లతిశయింప
తేనె దొంగల జేని ♦ కూని రాగమునుండి, యుత్పలంబుల మధు ♦ వుత్సవింప
మలయానిల కుమారు ♦ మందగతులనుండి, మత్తేభ గమనంబు ♦ మల్లడింప
తే॥ మంజరులు నవ్వు వలపుల ♦ సంజవేళఁ, జంపకంబుల నెత్తావి ♦ చొక్కళింప
భావ సుమ హారమును కవి ♦ తా వధూటి, బాల హాలికు మెడలోనఁ ♦ గీలుకొల్పె.

౮౧

తే॥ ప్రవిమలంబగు రామమం♦త్రము జపించి, హాలికుఁడు పోతన కవీంద్రుఁ♦డయ్యె నాఁడు
హాలికుఁడురాములుఁగవీంద్రుఁ♦డయ్యెనేఁడు, మ యుకే!రామమంత్రము♦మహిమయెంతొ!

౮౨

ఉ॥ ఓ మధురాంధ్ర వాఙ్మయ మ ♦ హోజ్జ్వల సుందర దివ్య రూపిణీ!
ఏమని పల్కుదున్ రఘుకు ♦ లేంద్రుదయన్ గవితా లతాంగి శ్రీ
రాములు రెడ్డి నట్టు లను ♦ రాగమునన్ వరియింప నాతఁ డెం
తో ముదమంది మైమఱపు ♦ తోఁ గయితన్ వినుతించె రాఘవున్.

౮౩

శా॥ ఆడెన్ గజ్జెలు గట్టి తైయనుచు నా ♦ హ్లాదంబు నిండారఁగన్
బాడెన్ దంబుర గోట మీటుచు శ్రుతు ♦ ల్పాటించి శ్రావ్యంబుగన్
వేఁడెన్ గండశిల ల్ద్రవించునటులన్ ♦ వెన్నన్ ప్రభున్ రాఘవున్
వీఁడే బాల కవీంద్ర చంద్రుఁ డనఁ గ ♦ ల్పించెన్ ప్రబంధంబులన్.

౮౪

తే॥ అమ్మ ముచ్చటపడి కోరి ♦ నందువలన, బుచ్చిరెడ్డి గతించిన ♦ మూఁడు వర్ష
ములకె పెండ్లియెయుండె రా♦ములకుఁగాన, వ్యయమురాబడికన్న హె♦చ్చగుచువచ్చె

౮౫

తే॥ అతని యర్ధాంగి నారాయ ♦ ణమ్మ సాధ్వి, సంప్రదాయ కుటుంబ సం♦జాత మతియు
నత్త కుపచారములు సేయు♦ననుల శీల, మఱిఁదులను చాల మన్నించు♦మధుర వాణి

౮౬

తే॥ రాము లాయమతో నను ♦ రాగ మొదవఁ, జిల్లఁగాఁ గాపురంబును ♦ సల్పుచుండ
దినము లొకకొన్ని యిటుల గ♦ఠించె నంత, గ్రహగతులు మాఱి రోజులు♦గడ్డులయె న్

౨౭

తే॥ కవిత వరియించినట్టి ల ♦ గ్నం బదేమొ, కష్టములమీఁదఁ గష్టాలు ♦ గలుగసాగె
ద్వంద్వాముల కిక్కఁ యైన ప్ర ♦ పంచమందు, వెన్నెలలె యెల్ల కాలము ♦ వెలుఁగఁగలవె?

౨౮

తే॥ చెల్లెలికిఁ బెండ్లి యొక్కఁటి ♦ చేయవలసెఁ, దమ్ములకును వివాహాము ♦ ల్దప్పవయ్యె
నడిమి రకపుఁ గుటుంబాలు ♦ నడపువారి, సిలుఁగు లవి శత్రులకునై న ♦ వలదువలదు.

౨౯

తే॥ తాను కవిచంద్రుఁ డయ్యనే ♦ కాని యాంధ్ర, భారతికి భార్గవికి పొత్తు ♦ పడఁగలేదు
పంటవలఁతి సౌభాగ్యమ్ము ♦ కుంటువడియెఁ, బెద్దతల్లి కవీంద్రుని ♦ ముద్దులాడె.

౩౦

తే॥ ఆంధ్రకవుల చరిత్రమ్ము ♦ నందుఁ గంచు, కాగడా వేసి వెదకినఁ ♦ గానఁబడఁడు
కఠిన దారిద్ర్య పతితుఁడు ♦ కాని సుకవి, కవితకును లచ్చి కెందుకో ♦ కానితనము?

౩౧

సీ॥ తిక్కన్న మెడఁబట్టి ♦ తిండికై మనుమ సి, ద్ధి హజారమందు మం - త్రిగ నొనర్చె
శ్రీనాథు నింటిలోఁ ♦ జేరి యిల్లాలుగా, నల్లగుం డెత్తుకో ♦ నంగఁ జేసె
సూరన్న దాపునఁ ♦ జొచ్చి నండ్యాల కృ, ష్ణునకు విద్దియ నమ్మ్ము ♦ కొనఁగఁజేసెఁ
కవిరాజ రాజశే ♦ ఖరుఁడైన వేంకట, కవి రఘునాథు చెం ♦ గటికిఁ దార్చె.

౩౨

తే॥ చతురు లగువారికే యిట్టి ♦ గతులు గూర్చు, పెద్దతల్లి రాముల నెట్లు విడువఁగలదు?
గుడులనే ప్రింగుదానికి ♦ గోపురములు, లక్ష్యమే యెంచిచూడ ని ♦ లాతలమున?

౩౩

తే॥ పేదతిక మెంత యోర్పు నే ♦ ర్పినదొ కాని, కలఁతఁ జెందఁడు సుంతయు ♦ నులికిపడఁడు
మహితమగురామమంత్రము ♦ మఱువఁబోఁడు, మఱియుఁగవితాకళాసేవ ♦ మానఁబోఁడు

౩౪

తే॥ పదియుఁ బొమ్మిది వందల ♦ పైఁ బదియును, తొమ్మిదగు క్రైస్తవశకవ ♦ ర్షమ్మునందు
పరఁగఁ బాఱుల మధ్యమ ♦ పాఠశాల, నాంధ్ర పండితుఁడుగఁ జేరె ♦ నాతఁ డంత.

౩౫

ఉ॥ మేలును గోరి చెప్పు తన ♦ మిత్రులతో బదు లాడలేక నా
గేలిని మూలవై చి యరి ♦ గెఱ బొరుగూరికిఁగాని యక్కటా!
కాలము చాలిరానపుడు ♦ గాజుల బేరము భోజనానికే
చాల దటన్న సామెత ని ♦ జంబయి తోఁచెఁ గవీంద్ర మూళికిన్.

౩౬

ఉ॥ ఏనుఁగు నెక్కలేదు ధర ♦ ణీశులు మ్రొక్కఁగ నిక్కలేదు స
న్మానము లందలేదు గరి ♦ మన్ సభలన్ గనకాభిషేకముల్
గానఁడు కాని. యేమిటికిఁ ♦ గాఁ గవితా లలితాంగి యీతనిన్
బూని వరించెనో నిమిస ♦ మున్ బెడఁబాయ దడెట్టి సాధ్వియో!

౯౬

ఉ॥ ప్రేమముమీఱఁగా హృదయ ♦ పీఠమునం దిలువేల్పు శ్రీరఘు
స్వామి పదంబులఁ నిలిపి ♦ సల్పఁదొడంగెఁ ద్రిలిఙ్గ వాఙ్మయా
రామములోని ప్రౌఢు లఘు ♦ రా! ననలెత్తి సుమించునట్లు శ్రీ
రాములురెడ్డి కోకిల తె ♦ అంగునఁ గ్రమ కవిత్వ గానమున్

౯౭

క॥ జనకస్మృతి యనుకావ్యం, బును మఱి విజయాపజయము ♦ బుచ్చయ కర్పిం
చెను తదనంతరము రచిం, చిన కబ్బంబుల నొసంగె ♦ శ్రీరామునకున్

౯౮

తే॥ తేనె లొలుకు పల్కులచే సు ♦ ధీమణి యను,నవలయును కీరవాణి యు♦ నంగఁ బద్య
కావ్యము నొకండు మఱి వన ♦ కన్య నాఁగ,నాటకంబును రచియించి ♦ నాఁడతండు

౯౯

తే॥ కష్టపడి వ్రాసెనే కాని ♦ కావ్యములను, లేమిచేత సచ్ఛాత్రించ ♦ లేకపోయె
స్నేహితుల బల్మి లఘుణ ♦శిఘుణమను, వ్యాకరణము మాత్ర మ్మచ్చు♦పడియె నెట్లొ

౧౦౦

తే॥ వనధి గంభీర గర్భస్థ ♦ వజ్ర మలల, వలనఁ దీరంబునకు నెట్టఁ ♦ బడినయట్లు
గ్రామమున మాటువడియున్న ♦కవియశస్సు, పండితులనాల్కలొనలెక్కి♦ప్రాఁక సాగె

౧౦౧

తే॥ పల్లె పాకాలలోనుండి ♦ పట్టణంబు, చిత్పురమునకు మాఱుపు ♦ చేయఁబడియెఁ
దావి కలిగిన విరజాజి ♦ పూవుగాన, కవియశోజ్యోత్స్న దిక్కులఁ ♦ గడలుకొనియె.

౧౦౨

తే॥ బాలవిజ్ఞాన మభివృద్ధి ♦ పఱచునట్టి, వి యగు సుజ్ఞానబోధిని ♦ విజయ వాచ
కములు బాల వినోదిని ♦ గడఁక వ్రాసి, యచ్చువేయించె ననుభవ ♦ మచ్చుపడఁగ

౧౦౩

తే॥ అరయ సౌభ్రాత్ర రాఘవం♦బభయ రాఘు, వంబు మఱియు విక్రమ రాఘు♦వంబనంగ
రామకథ వచనంబున ♦ వ్రాసి యవలఁ, బ్రౌఢ శైలి విశ్వామిత్ర ♦ వ్రాసినాఁడు.

౧౦౪

తే॥ నూత్న పద జాలములతో వి♦నూతనముగఁ, గల్పవృక్షముఁబోలు ని♦ఘుంటువొండు
నంఘటించుట సార్థక ♦ జన్మఁ డయ్యె, నరయ శబ్దార్థ కల్పకం ♦ బనఁబడు నది.

౧౦౫

మంజరి॥ భారత కథ నైదు ♦ భాగంబులుగను, పాండవంబు లనంగ ♦ వచన కావ్యములు
శ్రీకృష్ణుఁ డనుపేరఁ ♦ జెన్నారు గద్య, కావ్యంబును రచించెఁ ♦ గమనీయగతుల
రమణఁ బ్రశ్నోత్తర ♦ రత్నావళియును, గుణమణి శతకంబుఁ ♦ గూర్మి విద్యార్థి
శతకంబు మహిమ పం ♦ చాశతి మంద, లింపు నిప్పటి కలి ♦ నింపుగా వ్రాసె
సరవి సాహిత్య ప్ర♦చారిణీ గ్రంథ, మాలలో నవి కుసు♦మంబులై విరిసె.

౧౦౬

తే॥ సలలితముగఁ బురా ణగా ♦ థలు రచించె, నఱవలకు వేదముంబోలు♦కుఱుళుఁ దెనుఁగు
బాసలోన రచించెఁ ద్రి ♦ వర్గ మనఁగ, ద్వీపద కావ్యమ్ముగాఁ జేటి ♦ తెనుఁగు నుడుల

౧౦౭

తే॥ కవికుల గురుండు మాన్యుండు ♦ కాళిదాసు, వ్రాసినట్టి కుమారసం♦భవముఁబదియు
నేడు సర్గలు తెనిఁగించె ♦ నిందు గొంత, భాగ మల తెన్గుతల్లి లోఁ ♦ బ్రకటితంబు

౧౦౮

తే॥ తగఁ జతుష్పది యభిధాన ♦ దర్పణమును, ప్రీతిమై సూ క్తిసుధయును ♦ నీతి గుచ్ఛ
మును సుభాషిత భండార ♦ మును కలిగిరి, వేంకటేశ మాహాత్మ్యము ♦ వేడ్క-వ్రా సె

౧౦౯

తే॥ కాఱు కూఁతల కై తలు ♦ గట్టువడఁగ, భావ కవితా ప్రదీప్తులు ♦ పరిఢవిల్ల
త్వత్సదంచిత శుభచరి ♦ త్రమును వా సెఁ, దెనుఁగు సందేశ మనుపేరఁ ♦ దెనుఁగుతల్లి!

౧౧౦

తే॥ క్షేత్రముల దున్ని పండించు ♦ సేవ్యగుణుఁడు, రాము లీనాఁడు సత్క-వి ♦ రాజు తల్లి!
కవులఁ బోషించు జేఁడులు ♦ గలిగిరేని, పగులవే కంచుఢక్క-లు ♦ బ్రద్దలుగను.

౧౧౧

తే॥ అతని కావ్యగుచ్ఛములెల్ల ♦ నచ్చువేయఁ, బ్రేమఁజేయూఁతయొసఁగిన♦శ్రీయుతుండు
కొత్తకోట రామస్వామి ♦ కొలఁదివాఁడె? బ ధువుం డౌట మన కవి ♦ భాగ్యముకద!

౧౧౨

తే॥ తిట్టినం దిర్గి తానును ♦ తిట్టఁబోఁడు, కొట్టినం దిర్గి తానును ♦ గొట్టఁబోఁడు
నిర్మలాత్ముఁడు తొనఁకని ♦ నిండుకు-డ, రెడ్లలోన నపూర్వుఁడీ ♦ రెడ్డిచూడ.

౧౧౩

చ॥ అతని కుమారుఁడుగ్ జనకు ♦ నంతటి వాఁడనిపించుకొన్న ధీ
యుతుఁడు నిగర్వి శాంతుఁడు బు ♦ ధోత్తముఁ డంచిత సత్యవాది శ్రీ
పతి పద భక్తుఁ డర్థిజన ♦ బంధుఁడు వేంకట రామరెడ్డి సం
తతముఁ గవీంద్రుఁ దండ్రిగతిఁ ♦ దానును ప్రేముడిఁ జూచు నెంతయుఁ

౧౧౪

క॥ ఆ తండ్రి కొడుకు లిరువురు, నాతతముగఁ దన్ను ప్రేమ ♦ నవలోకింపఁ
బూతలపట్టు కవీంద్రుఁడు, చేతో మోదమున వ్రాయఁ ♦ జెలఁగుచునుండుఁ

౧౧౫

మంజరి॥ కూర్మి నెచ్చెలి యగు ♦ నార్మగ పిల్ల,యొకానాఁడు నాకడ ♦ కొగి నేగుదెంచి
మన గురుదేవుండు ♦ మాన్యశీలుండు, నిను దోడితెమ్మని ♦ నను పంపినాఁడు
కదలి రమ్మని పిల్వఁ ♦ గానిమ్మటంచు, నిరువురు మాయన ♦ యింటి కేగితిమి

మాగురుదేవుండు ♦ మము సాదరమునఁ,బ్రోచూర్చుండుఁ డని పల్క♦ కుశలంబులడిగి
కంబ కవీంద్రుని ♦ కావ్యంబుఁ జూపి, యీ పవిత్ర చరిత్ర ♦ నెవ్వారు గాని
తెలుఁగు సేయరు కాన ♦ దీనిని మనము, తెలిఁగింపఁ దలపోసి ♦ పిలిచితి మిమ్ము
మీ శక్తు లకొలంది ♦మీరు నీకార్య, మందు పాల్గొనుఁ డంచుఁ ♦ బొందుగాఁబల్క

౧౧౬

తే॥ అప్పటికిఁ దల లూఁచితి♦ మంతె కాని, పిదప నామాటయే తల ♦ పెట్టలేదు
తుదకు మద్గురువర్యుఁడే♦ మొదలు పెట్టి, కంబరామాయణముఁ బూర్తి ♦గా రచించె

౧౧౭

క॥ భారత భాగవతముల ప్ర, కారము పలు విధములైన ♦ క్రైతలతో నిం
డారక కంబుని కబ్బము, శ్రీరామ కవీంద్రుఁ డొకని ♦ చే విలసిల్లెన్

౧౧౮

మ॥ కవులుం బండితులున్ విమర్శకులుఁ బె ♦ క్కంద్రుండ నీ యాంధ్ర కా
వ్య విశాలావని నన్ను పోలు నొక య ♦ ల్పజ్ఞుండు శ్రీరామ రా
ట్కవితా సంపదలన్ సమీక్ష సలుపం♦ గాఁ బూనుటల్ క్షీర సిం
ధువుఁ గవ్వంబునఁ జిల్కఁ పోల్కి యగుఁగా ♦ దో! దివ్య తేజస్వినీ!

౧౧౯

తే॥ కావ్య పుత్త్రికలే కాక ♦ కలిగి రతని, యాత్మసతికి సుధీమణి ♦ యాదిగాఁగఁ
గ్రమతఁ గోమలవల్లి స♦రస్వతియును, రుక్మిణియు నాఁగఁ గూఁతు లా♦రూఢమతులు.

౧౨౦

క॥ మనమును గమ్యస్థానం, బును చేరితి మట్టి పర్వ ♦ ముగ గాంచుము రా
మునిభజనఁ బునీతంబై, తనరెడు మద్గురు గృహంబుఁ ♦ దల్లీ! యింకన్.

౧౨౧

క॥ లోనికి దయచేయుము న, న్మానములన్ గొను మతండు ♦ నవిత హృదయుఁడై
నానావిధ కృతి భూషల, చే నిను గైసేసి రుచిర ♦ సేవ ల్సేయున్

౧౨౨

మ॥ వర నారాయణ పాద పంకరుహ సే వా ♦ లబ్ధమై త్వత్కృపా
భర దృగ్దోహదమై శుభంకరమునై ♦ వర్ధిల్లి యన్మ త్కవి
త్వ రసాలం బొసఁగెన్ ఫలం బొకఁడు శ ♦ శ్వత్కీర్తి దీపింప నో
గురుదేవా! కొనుమయ్య! దక్షిణగ నా ♦ కున్ జాలు మీ దీవెనల్.

శ్రీ కృష్ణా!

రంగమనాయని నాగనరసింహులు,
తుంబకుప్పము.

శ్రీరామ.

కంబరామాయణము.

పీఠిక.

శా॥ శ్రీ కల్యాణ గుణాకరుండు రఘు వం ♦ శీయుండు సీతారమా
లోక ప్రాభవహృష్టచిత్తుఁడు కృపా ♦ లోలుండు ధర్మక్రియా
లోకాదర్శ విశిష్టమూ ర్తి గుణపా ♦ లుం డిష్టదైవంబు ది
వ్యాకారుండిడు నిత్యభ క్తియు నభీ♦ష్టార్థంబు లెల్లప్పుడున్. ౧

మ॥ జగతీక్షేమము కోసమై విపుల క ♦ష్టవ్రాతముల్ సైఁచి లో
కగణేయంబుగ సాధ్వినన్నయను వి ♦ ఖ్యాతిం బురాణించి భ
ర్త్మ గుణశ్రేణికి వన్నెగూర్చిన ధరి ♦ త్రీ పుత్రి శ్రీరామ హృ
త్సగుణధ్యేయ త్రిలోక మాత యిడుఁగా ♦ తన్ మాకు నిష్టార్థముల్ ౨

తే॥ ధరణిజాతా హృదానంద ♦ దాత దైత్య, వంశ నూతన శమనుండు ♦ భక్తవరుఁడు
సాంద్ర సుశ్లోక యుతుఁడు జి♦తేంద్రియుండు, పావని యొసంగుఁ గావుతఁ♦బట్టుదలను

తే॥ భిక్షుకుండయ్య సర్వదా ♦ భీష్టదాత, ప్రేత భూవాసి యయ్యుఁ బ ♦ విత్రమూ ర్తి
భూతమిత్రుఁడయ్యును భయ♦త్రాతయైన,శివుఁ డొనంగుత మాకుస♦చ్ఛివము లెపుడు

తే॥ శూలి హాలాహలము గ్రోల - జాలి నొంది, సర్వదోషంబులఁ మాన్చి ♦ శంకరత్వ
మొనర నిల్పు నపర్ణోష - ధిని సతంబు, ధ్యాన మొనరింతు నారోగ్య - దానమునకు

చ॥ జగముల సృష్టిఁ బో భవము - సార్థము గాదని సద్గుణాళిఁ బొం
దుగఁగలిగించి వాని నెడ - ద్రోచి చరించు జనంబుఁగాంచి యి
మ్మగు మదియిచ్చి దానికి మ - హించిత విజ్ఞత తోడుసేయు న
త్యగణిత చిత్రయంత్రవిదుఁ - డబ్జ భవుండు ప్రసన్నుఁడయ్యెడున్. ౫

చ॥ జగమునఁ బ్రాణి కోట్లు పలు - చందములై యలరార వానికిఁ
మొగముల నొక్కటొక్కటికిఁ - బోలికలందు విభేదపద్ధతుల్
తగవుగఁ జూచితేయను వి - ధాతకు నాదవిభేద లీల ప
ల్వగలయియుంటఁ జూడుమను - భారతి యిచ్చుత మాకు వాగ్విధుల్. ౬

ఉ॥ నిక్కిన వేడ్కఁ దొండమున - నీరధి తోయముఁ బీల్చి చిట్లునఁ
మక్కువతోడఁ జిమ్మఁగ న - మర్త్యులు భీతినికాంచి యయ్యరో!
యొక్కడినీర మేడజగ - మేడ చరాచర కోటి? నిల్పవే
ల్గొక్కున నన్న సంతసిలు - గంధ గజాస్యుఁడొసంగు భద్రముల్. ౭

తే॥ అరిది విలుకాని యుజ్జ్వల - శరము వోలెఁ, బరహృదయ లగ్నమై తల-దిరుగఁజేయు
కావ్య రణ విహారులను స-త్కవులఁదలఁతు, రసముచిప్పిలుత్రోవపెం-పెసఁగుకొఱకు.

తే॥ అప్రగల్భులు చరణ వి , న్యాసమందు, కానఁగా జన నీరాగ - కారకులును
విప్రలాపులు బాలక - విధము గొన్న, కవుల వాక్కు-ల మోదంబు - దవుల కున్నె?౧౦

మ॥ అని చిత్తంబున నెప్పుడుం దలఁచు నే - నామోదముంజెంది పా
వన చారిత్రుఁడు రాముఁడిచ్చు తెలివిన్ - బాగోగులంగాంచి యీ
తనువ్రత్ దేవుఁ డొసంగి నందులకు ని - త్యంబైన లోకార్చనం
బొనరింపందగు త్రోవయేదియనుచున్ - యోచించి నిర్ణీతిమై.

చ॥ హరికథ లెవ్వరెందడుగ - నప్పుడ ప్రీతిగఁ జేయుచుంటిఁ బా
మర జన రంజకంబుగ సు - మాకొక యిర్వది వత్సరంబు లా
సరణియు మానవాళికి శ్మ - శాన విరాగిత చందమాటచే
మటియొక త్రోవఁబోవ మది - మార్చితి బాలుర కై శ్రమించితిన్

ఉ॥ బాలక పాళికిం దగిన . భావములం బహుపుస్తకంబులం
బోలఁగ వ్రాసితిం దెలివి - వుట్టఁగ నక్షర రాజి నుండి ని
ర్వ్యాలగ మంచిపాఁడితి వ - రించెడు దాఁక నవీన పద్ధతుల్
గ్రాలఁగ వాచకంబులు పు - రాణకథల్ తగు శబ్ద శాస్త్రముల్ ౧౩

ఉ॥ పట్టుగ శబ్దకోశమును - వ్రాసితి నొక్కట గొన్ని యేండ్లు నా
కట్టెయెడఁ జనించి విశ - యంబొకఁ డచ్చు పడంగ నేదియుం
బట్టొక యింతలేదను నె - పంబున నాఁపితిఁ జిన్నకోశముల్
నెట్టన వ్రాసి యచ్చిడఁగ - నేర్చితి నెట్టుల్లొ వెల్వరించితిన్. ౧౪

చ॥ అరుదగు శబ్దజాలముల ♦ నారసి కూర్చిన గొప్పకోశ మ
ట్లఱగొఱలేని పద్ధతుల ♦ నందిన దయ్యది యట్టులుండియుఁ
గరగరికై పవిత్రమగు ♦ కావ్యములఁ రచియించి తత్ఫలం
బరయమ యంచనుత్సుకుఁడ ♦ నైతిని మానితిఁ గొంతకాలముల్. ౧౫

చ॥ అయినను వ్రాయుచేయియు ను ♦ దారునిచేయియు నూరకుండవఁ
వయినము క్రొత్తకాదు పని ♦ పద్ధతి చర్విత చర్వణంబుగా
ని యనువు దోఁప నెయ్యది గ ♦ ణించి రచింపఁగ నౌనటంచు ని
శ్చయ మొనరింపఁగాక కడ ♦ చన్నవి కొన్ని దినంబు లిట్టులే. ౧౬

చ॥ అఱవమునందు కొన్ని మహి ♦ మాయత కావ్యము లున్నవంచు నే
నఱగొఱ లేక వింటి నపు ♦ డప్పుడు ద్రావిడ పద్యజాలముల్

తెఱగువడంగఁ గంటిఁ బరి ♦ తృప్తివహించి తదర్థపుష్టికై
తెఱఁకువ తోడ నించుక త ♦ దీయ సరస్వతి సేవ సేసితిన్. ౧౭

ఉ॥ ద్రావిడ భాషయందుగల ♦ ధర్మనిధానము వేదతుల్యమున్
ధీవర వాక్కులన్ సతము ♦ తేజిలు నానుడి గాఁగ నాకుఱళ్
శ్రీవరు సత్కృపన్ దెనుఁగు ♦ సేసితి నీతికిఁ దావలంబునై
పావన మాట దానికిఁ ద్రి ♦ వర్గము నా నభిధానముంచితిన్. ౧౮

ఉ॥ కంబని యింటి కంబమును ♦ కవ్రకవిత్వము చెప్పనేర్చునన్
పంబిన నానుడిం బరఁగు ♦ ప్రాక్తన సత్కవి చక్రవర్తి యీ
కంబని రామ సత్కథను ♦ గాంచి మనంబున నెక్కుడుత్సుక
త్వంబు వహించితిం దెనుఁగు ♦ బాసను తచ్చరితన్ రచింపఁగన్. ౧౯

చ॥ చిటిపొటి పద్దియంబుల ర ♦ చించుచు నుంటినిగాని యొక్కటన్
బటుతర కావ్య మొక్కటియు ♦ బంధురరీతి రచింపనైతి నా
కెటులు లభించు రామ ధర ♦ ణీశ్వరు సత్కథ వ్రాయు శక్తియం
చటమట నొందుచుంటి మది ♦ యంతగ ధైర్యము నూనకుండుటన్. ౨౦

చ॥ తెనుఁగునఁ బోతరాజకవి ♦ ధీరున కెంతటి దొడ్డకీర్తి గ
ల్గినదో తలంప నట్టి గురు ♦ కీర్తి యెసంగును ద్రావిడంబునన్
ఘన కవిచక్రవర్తి యగు ♦ కంబున కట్టి మహానుభావు వ్రేఁ
కనయగు భావ విస్ఫురిత ♦ కావ్యము తెన్గొనరింప శక్యమే? ౨౧

చ॥ వననిధి కేఁతమెత్తుక్రియ ♦ వర్తిలు నిప్పని పూనుకొంట యొ
ప్పని తగవంచు మీఁద నగు ♦ బాటగునంచును జంకి యూరకుం
టను విని యొక్కలేఖను స్ఫు ♦ టంబుగ వ్రాసెను రెడ్డివంశ పా
వనుఁడు మహోన్న తాశయుఁడు ♦ వారక వ్రాయఁగఁ బ్రోత్సహించుచున్.

ఉ॥ దవ్వులనున్న షట్పదము ♦ తామరసంబు రసం బెఱింగెడిన్
దవ్వులనున్న భాస్కరుఁడు ♦ తమ్మివికాసముగూర్చు నట్లె దా
దవ్వులనున్న యొక్కసదు ♦ దారుఁడు వ్రాయుము రెండుభాషలం
దెవ్వఁడు నేర్పుగల్గు నతఁ ♦ డియ్యెడ నంచు లిఖించె లేఖికన్. ౨౩

ఉ॥ కోరకయున్న జీవనముఁ ♦ గూరిమి మీఱఁగ జీవకోటికిన్
వారిదమిచ్చునట్లు గుణ ♦ వంతులు కోరక యెల్లవారికిన్
గోరికలం గ్రహించి యొసఁ ♦ గూర్చుట నైజము నన్నుగూర్చి యీ
ధీరవరుండెఱింగి పరి ♦ తృప్తిమెయిన్ లిఖియించె లేఖికన్. ౨౪

చ॥ అతని మహోన్నతాశయము ♦ లారసిపల్కఁగ నాతరంబె? మా
యత బెజవాడ వంశ కల ♦ శాంబుధి సోముని రామచంద్ర సం
స్తుత మహనీయనామమును ♦ సూరులెఱుంగనివారులేరు సం
తత గుణదానశూరుల యు ♦ దాత్తయశంబు ముడింగి యుండునే? ౨౫

సీ॥ మావంశ తిలకుండు ♦ మహితకీర్తివిశాలుఁ, డతులితభోగంబు ♦ లంది నతఁడు
ఆంగ్లాంధ్రభాషల ♦ నారితేఱిన దిట్ట, సద్వ్యక్త నీతి వి ♦ శారదుండు
జన సౌఖ్యమే తన♦సౌఖ్యంబుగాఁ జూచు, కరుణాయుతుఁడు శాంత♦క్రమగుణుఁడు
రసికుఁడుదారుండు ♦ రాజకీయంబుల, సమహితత్వంబున ♦ సాగుమేటి

ఆ॥ పండితాళి కుతీది ♦ పట్టుగొమ్మ ప్రథిత, కవుల పాలి పెరటి ♦ కల్పశాఖి
బుచ్చిరెడ్డి పా శై ♦ మునమునుంమ బెజవాడ, రామచంద్రరెడ్డి♦రాజనుతుఁడు. ౨౬

తే॥ జాబుఁ జూచిన యంతన ♦ సంతసించి, పట్టుదలఁ జిత్రభాను సం ♦ వత్సరంబు
చైత్రశుద్ధనవమి బృహ♦స్పతిదినమునఁ, గంబరామాయణముద్రాయుఁ♦గడఁగినాఁడ.

తే॥ రామచంద్రకృతీంద్రుని ♦ రమ్యచరిత, రామచంద్రకృతీంద్రుప్రే ♦ రణమెయగుట
రామచంద్ర లసత్కృపా ♦ రబ్ధకవిత, యీవు శ్రీరామకవి వీఁక ♦ నేదికొఱఁత?

క॥ అని హితులు ప్రోత్సహింపఁగ, ననుమానము మాని వీడ ♦ కల్లనద్రాయక్
మొనసితిఁ దిరుపతి కొకపరి, చనుదెంచెం బనిగ రామ ♦ చంద్రవిభుండుక్. ౨౯

ఉ॥ అత్తఱి నేను నేగి ప్రియ ♦ మూరఁగఁ దన్ముఖ దర్శనంబు నా
చిత్తముమోఁతి రంజిలఁగఁ ♦ జేసితిఁ జూపితిఁ గావ్యముక్తమహా
సత్తముఁ డాతఁడోపికను ♦ శాంతముతోఁ బఠియించి తృప్తి లో
నొత్తిన ప్రేమతో మిగుల ♦ ప్రోత్సహానం బొనరించెఁ బూర్తిగాక. ౩౦

తే॥ కుతుక మొప్పారనతని వీ ♦ డ్కొంటిఁబూర్తి, చేసితి స్వభాను సమమార్గ ♦ శీర్షశుద్ధ
పంచమిని దీనిఁదృష్టిన ♦ ర్పించినాఁడ, నింటివేలుపు శ్రీ జాన ♦ కీశ్వరునకె. ౩౧

క॥ నీరామచరిత గావున, నీరామకు నీకు వేడ్కఁ ♦ నెలకొనియెడు నా
శ్రీరామ చరిత్రంబును, శ్రీరామా! ప్రేమమీఱఁ ♦ జేకొనుమయ్యా! ౩౨

ఓమ్. తత్. సత్.

శ్రీ

విషయసూచిక.

బాలకాండము.

అవతారిక.	...	౧
౧. నదీపటలము	...	౨
సరయూ మహిమము	...	౪
౨. దేశపటలము.	...	౫
3. నగరపటలము	...	౧౨
కోట గోడలు	...	౧3
గోపుర ద్వారములు	...	౧౫
మేడలు	...	,,
ధ్వజములు	...	౧౬
సంకీర్ణము	...	,,
౪. పరిపాలన పటలము	...	౨౧
౫. అవతార పటలము	...	౨౨
వేల్పులు రాక్షసబాధల విష్ణువునకు విన్నవించుట	...	౨3
పుత్త్రికామేష్టి	...	౨౬
శ్రీ రామాదుల జననము	...	3౧
నామకరణము	...	33
౬. అర్పణ పటలము	...	3౫
కౌశికుఁడు దశరథుఁ గానవచ్చుట	...	,,
కౌశికుఁడు యజ్ఞరక్షణార్థము రాముని గోరుట	...	3౬
రామలక్ష్మణులు కౌశికువెంటఁ జనుట	...	3౭
౭. తాటకవధపటలము	...	3౮
మరుభూమి వర్ణనము	...	3౯
తాటకవృత్తాంతము	...	౪౦
తాటకవధ	...	౪3
౮. యాగపటలము	...	౪౭
కౌశికీనదీ వృత్తాంతము	...	,,
వామనచరిత్రము	...	౪౮
యాగరక్షణము	...	౫౧
౯. అహల్యాపటలము	...	౫3
ఇంద్రునకు దుర్వాస శాపము	...	౫౪

క్షీరసాగర మథనము	...	౫౬
గంగావృత్తాంతము	...	౫౪
విదేహదేశవర్ణనము	...	౬౦
అహల్యా శాపముక్తి	...	౬౧
౧౦. మిథిలాదర్శనపటలము	...	౬౩
సీతారాముల పరస్పర వీక్షణము	...	౬౭
సీతాసంతాపము	...	౬౮
సూర్యాస్తమయము	...	౭౦
చంద్రోదయము	...	౭౨
విశ్వామిత్ర చరిత్రము	...	౭౩
ఋశ్యశృంగుని వృత్తాంతము	...	౭౭
౧౧. వంశమహిమానువర్ణనపటలము	...	౮౦
౧౨. కార్ముకపటలము	...	౮౪
శివధనువునుగని పలువురు పలువిధములుగఁ దలంచుట	...	,,
సీతావృత్తాంతము	...	౮౫
రాముఁడు శివధనువుకడ కేగుట	...	౮౬
సీతచింతనము	...	౮౮
మాలినియను సఖి సీతకు హరధనుర్భంగ వృత్తాంతము తెలుపుట		౯౦
౧౩. ప్రయాణపటలము	...	౯౧
రాజపత్నుల ప్రయాణము	...	౯౭
౧౪. చంద్రశైల పటలము	...	౯౯
తరుణీ తరుణుల విహారము	...	౧౦౧
౧౫. పుష్పావచయ పటలము	...	౧౦౭
౧౬. జలక్రీడా పటలము	...	౧౧౧
౧౭. మధుపానపటలము	...	౧౧౪
౧౮. ఎదురుకోలు పటలము	...	౧౧౯
౧౯. విహార పటలము	...	౧౨౨
౨౦. అలంకార పటలము	...	౧౨౭
౨౧. కల్యాణ పటలము	...	౧౩౧
సీత తహతహ	...	,,
రాముని యుత్కంఠ	...	౧౩౨
పురాలంకరణము	...	,,
దశరథాదులు వివాహ మండపము చేయుట	...	౧౩౪
రాముఁడలంకరించుకొనుట	...	,,
౨౨. పరశురామ పటలము	...	౧౩౯

అయోధ్యాకాండము.

౧. మంత్రపటలము ... ౧౪౫

౨. మంథరబోధన పటలము ... ౧౫౪

౩. కైకేయీ పటలము ... ౧౬౨

౪. నగర విముక్తిపటలము ... ౧౭౩

దశరథుఁడు కౌసల్యకుఁ దనపూర్వాపమాం దెలుపుట ... ౧౭౧

లక్ష్మణునికోపము ... ౧౭౫

పురజనుల దుఃఖము ... ౧౮౧

రాముఁడు సీతయున్నమందిరమున కరుగుట ... ౧౮౬

౫. తైలగుప్తి పటలము ... ౧౯౨

౬. గంగాపటలము ... ౨౦౭

గుహుఁడు రాముని గానవచ్చుట ... ౨౧౦

౭. వనప్రవేశ పటలము ... ౨౧౬

రాముఁడు భరద్వాజు నాశ్రమముచేరుట ... ౨౧౭

౮. చిత్రకూట పటలము ... ౨౨౧

లక్ష్మణుఁడు పర్ణశాల నిర్మించుట ... ౨౨౫

౯. దహన పటలము ... ౨౨౬

భరతుఁడు కోసలముఁజేరుట ... ౨౨౭

„ కైక గృహంబునకేగుట ... ౨౨౯

„ కైకను దూషించుట ... ౨౩౧

„ కౌసల్య గృహమునకేగుట ... ౨౩౪

„ శపథములు సేయుట ... ౨౩౫

దశరథునకు శత్రుఘ్నుండు దహన సంస్కారాదులు నేయుట... ౨౩౬

౧౦. ప్రయాణపటలము ... ౨౩౭

౧౧. గుహ పటలము ... ౨౪౪

౧౨. పాదుకాపటలము ... ౨౫౧

భరతుని సైన్యముంగని లక్ష్మణుఁడు కోపించుట ... ౨౫౩

భరతుఁడు రాముని డాయవచ్చుట ... ౨౫౬

„ రాముం బ్రార్థించుట ... ౨౬౦

వసిష్ఠుఁడు రాము నయోధ్యకు రమ్మనికోరుట ... ౨౬౩

ఆ ర ణ్య కా ం డ ము.

౧. విరాధ వధ పటలము — ౨౬౫
విరాధ యుద్ధము — ౨౬౭
విరాధుఁడు రాముని వినుతించుట — ౨౭౦
౨. శరభంగ ముక్తి పటలము — ౨౭౨
రామలక్ష్మణులు శరభంగుని చూడవచ్చుట — ౨౭౩
ఇంద్రుఁడు శ్రీరాముని స్తుతించుట — ౨౭౪
శరభంగుఁ డగ్నిం బ్రవేశించి శాశ్వత పదంబు నొందుట — ౨౭౫
౩. అగస్త్య పటలము — ౨౭౬
శ్రీరాముఁడు మునుల కభయ మిచ్చుట — ౨౭౭
సీతా రామలక్ష్మణులు సుతీక్ష్ణుం గాంచుట — ౨౭౮
శ్రీరాముఁడు అగస్త్యుఁ డొదురువచ్చుట — ౨౭౯
అగస్త్యుఁడు రామునకు వైష్ణవ ధనువు నొసంగుట — ౨౮౦
౪. జటాయు దర్శన పటలము — ,,
జటాయువు దశరథ మరణము విని శోకించుట — ౨౮౩
౫. శూర్పణఖా పటలము — ౨౮౬
సీతారాముల గౌతమీ తీర విహారము — ,,
శూర్పణఖ రాము నందము గాంచుట — ౨౮౭
శూర్పణఖ కామరూపిణియై రాముకడ కరుగుట — ౨౮౯
శూర్పణఖ సీతను గాంచుట — ౨౯౧
శూర్పణఖ సంతాపము — ౨౯౩
శూర్పణఖ సీతను పట్టఁబోవ లక్ష్మణుండు దాని ముక్కు చెవులు కోయుట — ౨౯౫
చుప్పనాతి మరల రాముని బతిమాలుట — ౨౯౮
౬. ఖరవధ పటలము — ౩౦౧
ఖరనేనాపతులు పదునల్వురు రాముచే మడియుట — ౩౦౨
శ్రీరాముఁడు యుద్ధ సన్నద్ధుఁడగుట — ౩౦౬
అకంపనుఁడు ఖరునకు దుర్నిమిత్తములు తెలుపుట — ౩౦౮
తిరుని సంగరము — ౩౧౨
దూషణుఁడు దురమునఁబాటు సేనలఁ బ్రేరేఁచుట — ౩౧౫
రాముఁడు దూషణుని వధించుట — ౩౧౬
ఖరునియుద్ధము — ౩౧౮
౭. మారీచవధ పటలము. — ౩౨౦
శూర్పణఖుంగాంచి రక్కసులు వాపోవుట — ౩౨౨
పౌరస్త్రీలు చుప్పనాకంగాంచి పలవించుట — ౩౨౩
శూర్పణఖ రావణుతో మొఱయిడుట — ౩౨౪
శూర్పణఖ సీత చెలువముం బ్రశంసించుట — ౩౨౬
రావణుఁడు సీత చందము విని విరాళిచేఁ బరితపించుట — ౩౨౮
రావణుని విరహ తాపము — ౩౩౧

రావణుఁడు శశికాంత శిలామంటపంబు చేరుట — ౩౩౭
రావణుఁడు మారీచుఁ గాన నేగుట — ౩౩౮
మారీచుఁడు రావణునకు నీతి కఱపుట — ౩౪౦
మారీచుఁడు మాయాకురంగమై చనుట — ౩౪౨
లక్ష్మణుఁడడది రాక్షసమాయ యనుట — ౩౪౩
రాముఁడు మాయాహరిణము వెంటనంటుట — ౩౪౫

౪. జటాయు మోక్షణ పటలము — ౩౪౭
లక్ష్మణుఁడు సీతకు ధైర్యవాక్కులాడుట — ,,
,, రాముని కడ కేగుట — ౩౪౮
రావణుఁడు తాపసియై సీతకడకు వచ్చుట — ౩౪౯
,, కోపముతో నిజరూపము తాల్చుట — ౩౫౩
సీత రావణుం బదరుట — ,,
రావణుఁడు సీతం గొనిపోవుట — ౩౫౪
జటాయువు రావణు నడ్డగించుట — ౩౫౫
లక్ష్మణుఁడు రాముఁ గానఁబోవుట — ౩౬౦
శ్రీరాముఁడు సీత లేమికిఁ జింతిల్లుట — ౩౬౧
రామలక్ష్మణులు సీతను వెదకుచుఁ బోవుట — ౩౬౩
జటాయువుంగాంచి రాముఁడు చింతిలుట — ౩౬౫
జటాయువు రామలక్ష్మణులకు కర్మ ప్రభావము తెలుపుట — ౩౬౬
శ్రీరాముఁడు దివిజులపైఁ గినుకగొనుట — ౩౬౮
జటాయువు శ్రీరామునకుఁ గర్తవ్యము దెలిపి ముక్తుఁడగుట — ౩౬౯

౫. అయోముఖి పటలము — ౩౭౦
రాముఁడు సీతం దలంచికొని పరితపించుట — ,,
నీరు దేఁబోయిన లక్ష్మణుం గాంచి అయోముఖి కాపించుట — ౩౭౩
లక్ష్మణుఁడు రామికిఁ జింతిలి రాముఁడు వెదకఁబోవుట — ౩౭౫

౧౦. కబంధ పటలము — ౩౭౮
కబంధుచేఁ జిక్కిన రామునకు లక్ష్మణుఁడు ధైర్య వాక్కులు పలుకుట — ౩౭౯
కబంధుఁడు శాపముక్తుఁడై రాముని వినుతించుట — ౩౮౩
,, కర్తవ్యము తెలుపుట — ౩౮౩
౧౧. శబరీమోక్షణ పటలము — ౩౮౪

కిష్కింధాకాండము.

౧. పంపా పటలము — ౩౮౬
శ్రీరాముఁడు జలపక్షుల తీరుగని సీతం దలంచికొని చింతిలుట — ౩౮౯
,, సాయం సమయ కృత్యముల నిర్వర్తించుట — ౩౯౦
౨. సాలభేదన పటలము — ౩౯౩
సుగ్రీవుఁడు రామలక్ష్మణులఁగని భీతిల్లుట — ,,
హనుమ రామలక్ష్మణుల తీరు లారయుట — ,,

హనుమ రామలక్ష్మణులకుఁ దమ వృత్తాంతము తెలుపుట	—	౩౯౪
హనుమంతుఁడు సుగ్రీవునకు శ్రీరామ వృత్తాంతము తెలుపుట		౩౯౬
రామ సుగ్రీవులు మైత్రిసేయుట	—	౩౯౮
హనుమ శ్రీరామునకు వాలి వృత్తాంతము తెలుపుట	—	౪౦౦
హనుమ సుగ్రీవుని సంశయము దీర్చుట	—	౪౦౪
సప్తసాల వర్ణనము	—	౪౦౫
సాల వేధనము	—	౪౦౬
౩. దుందుభి పటలము	—	౪౦౭
౪. ఆభరణ దర్శన పటలము	—	౪౦౯
సుగ్రీవుఁడు రాముని సన్నికి సంతాపించుట	—	౪౧౧
శ్రీరాముని నిర్వేదము	—	౪౧౩
హనుమంతుఁడు కర్తవ్యముం దెపులుట	—	౪౧౩
౫. వాలివధ పటలము	—	౪౧౫
తార వాలికి హితోక్తులు పలుకుట	—	౪౧౬
వాలి తారకు శ్రీరామగుణము లభినర్ణించుట	—	౪౧౭
వాలి సుగ్రీవుల సమరము	—	౪౧౯
రాము బాణముచే వాలి నేలఁగూలుట	—	౪౨౧
వాలి శ్రీరాముని నిందించుట	—	౪౨౩
శ్రీరాముఁడు వాలి కుత్తరమిచ్చుట	—	౪౨౫
వాలి శ్రీరాముని క్షమింప వేఁడుట	—	౪౨౮
అంగద విలాపము	—	౪౩౦
౬. పట్టాభిషేక పటలము	—	౪౩౨
శ్రీరాముఁడు సుగ్రీవునకు రాజధర్మములు తెలుపుట	—	౪౩౫
౭. వర్షర్తు పటలము	—	౪౩౮
శ్రీరాముని విరహ సంతాపము	—	౪౪౪
శరత్కాల వర్ణనము	—	౪౫౧
౮. కిష్కింధా పటలము	—	౪౫౩
తార లక్ష్మణుని సమాధాన పఱచుట	—	౪౫౯
సుగ్రీవుఁడు సురాపానమును దూషించుట	—	౪౬౩
౯. కపిసేనా సందర్శన పటలము	—	౪౬౯
౧౦. అన్వేషణ ప్రేషణ పటలము	—	౪౭౩
సీతా సౌందర్య వర్ణనము	—	౪౭౬
౧౧. బిల నిర్గమన పటలము	—	౪౮౧
కపులు స్వయంప్రభ మేడను కాంచుట	—	౪౮౪
౧౨. మార్గాన్వేషణ పటలము	—	౪౮౯
౧౩. సంపాతి పటలము	—	౪౯౫
౧౪. మహేంద్రశైల పటలము	—	౫౦౨

శ్రీ రా మ.

కంబరామాయణము.

బా ల కాం డ ము

శ్రీ రామాయణకావ్య సిద్ధి నిధయే సంభావయేయం ముదా
వల్మీ కోద్భవ కంబముఖ్య కవి వాక్సానార్చితాంఘ్రిద్వయమ్
మానుష్యాతిగ వీరకార్యఘటనా సంజ్ఞాపిత శ్రీపతిమ్
రామం శ్యామల కోమలాంగ సుభగం సీతామనోవల్లభమ్.

అ వ తా రి క.

మ॥ అరుదై యూహల కందరానిక్రియ లో ♦ కాళ్ళ్ విస్ఫష్టించి యో
గిరముంగూర్చి తుదిక్ హరించుట మహా ♦ క్రీడా వినోదంబుగా
బరఁగు నైజముగాఁగ నెవ్వనికి నా ♦ బ్రహ్మాండ భాండోదరుం
బరమేశుం గరుణామయుఁ్ మదిసదా ♦ ప్రార్థింతు నిష్ఠారినె. ౧

ఉ॥ జ్ఞానులు సైతమెవ్వని గి ♦ శాల మహోమహిమంబు సుంతయుం
గానఁగలేర యట్టి కరు ♦ ణామయు సద్గుణరాశి వర్ణనల్
పూనియెనర్ప నాతరమె? ♦ పూతచరిత్రుని సర్వమంగళా
నూన గుణాబ్ధిలో మునిఁగి ♦ యోలలొనర్తము రండు భక్తిమె. ౨

మ॥ హరి ఓమ్మనుచుఁ్ లొలిఁదుదిం బలుకుచుఁ్ ♦ సొంగంబుగా వేదముల్
సరపిఁ్ నేర్చిన పెద్దలుం, బ్రథిత భా ♦ స్వద్భోగ భాగ్యంబులఁ్
ధరణిం బ్రక్కి-న కూడుగాఁ దలఁచు గి ♦ ద్వాంసుల్, సదా నిత్యమో
ఙ్కార మాదాయక దివ్యపాదములఁ ద ♦ క్కిం జూడ రన్యంబులఁ్. ౩

ఉ॥ బేల గుణంబుగల్గు నొక ♦ పిల్లి ప్రయత్నముతోడ వేడ్క-మై
బాల సముద్రమున్ దటసి ♦ పట్టుగ నిందలి పాలు మొత్తమున్
గ్రోలెదఁగాక యంచుఁబని ♦ గొన్నవితంబున రామచంద్ర లీ
లా లలిత ప్రభావ విపు ♦ లంబగు దీనిని వ్రాయఁబూనితిన్. ౪

ఉ॥ శాపముచేతఁబోలెఁ నరు ♦ సప్తకముం దొలచేసినట్టి యా
పాపిదూరు సత్కథ ♦ పార మనోహరలీల వ్రాసెముఁ్

దాపసి తద్వచోఽమృతముఁ ♦ ద్రావిన యీ మనవారి కిప్డు నా
చాపల బుద్ధిచే నదియ ♦ చప్పిడి మాటలఁ జెప్పఁబూనితిఁ. ౬

తే॥ అపయశం బందఁగా లోకు ♦ లపహసింపఁ, గడఁక దీనిఁ వాయఁ గతంబు♦ గలదె వేఱు
తపసి వాల్మీకి వాఙ్మహా ♦ త్వమున పేర్మి, యందఁ జొఱుఁగంగ నగునను ♦ నాసగాక. ౭

తే॥ బహుచతుర గతుల్ వాల్మీకి ♦ పద్యతతులు, వినిన చెవుల నొప్పించు నా♦ వెగటు కైత
వీణనాదంబు విని చాల ♦ వేడ్కఁ జెందు *నశునపక్షి నపస్వర ♦ మలఁచినట్లు. ౮

తే. ‡త్రివిధ భాషావిశేషముల్ ♦ తెలియు విబుధ,వరుల కొకమాటచెప్పెద♦వసుధయందు
భక్తులును మూర్ఖులును పిచ్చి♦వాండ్రు పలుకు, పలుకులెల్ల విమర్శింప♦భావ్యమగునె?

తే॥ గదులుగా నాటపట్టులు ♦ గాఁగ గీచు, పడుచు గీతలఁగని కోప ♦ పడునె శిల్పి?
శాస్త్రవిజ్ఞాన మావంత ♦ జాడలేని, నాకవితఁగని విబుధులు ♦ నవ్వువారె? ౧౦

తే॥ సంస్కృతమ్మున నీరామ ♦చరితఁదొలుత, వ్రాసినట్టి ¶మువ్వురయందు♦ ప్రణుతిగన్న
చతుర వాక్యుఁడౌ వాల్మీకి♦ సరణిఁబూని- వ్రాయఁదొడఁగితి దీనిని♦ద్రవిడభాష. ౧౧

తే॥ దశవిధావతారముల ను♦ త్తమ పదంబు, నయచరిత్రంబు నుత్తమ ♦ నాయకు కథ
నతనిదయచేత నుత్సాహ♦యుతుఁడనగుచు, వ్రాయఁదొడఁగితిఁ †బూతల♦పట్టునందు

సీ॥ భూరిరాక్షససేన ♦ బూదిగాఁ గావించి, విజయమాలను దాల్చి ♦ వెలయునట్టి
కోదండమను విల్లు ♦ గొనబుగాఁ గరమున, విలసిల్లు శ్రీరాము ♦ విక్రమములు
వినుతించు వారికి ♦ విరివిగా వలసిన, కోరికలెల్లఁ జే ♦ కూరుచుండు
విజ్ఞాన కీర్తులు ♦ విస్తరిల్లుచు నుండు, భుక్తియు భక్తియు ♦ ముక్తి దొరకు.

తే॥ నతని యర్ధాంగి వికచ ప ♦ द्మాసనస్థ, నిఖిల జగదేకమాత వ ♦ హ్నిప్రభూత
సీత కరుణాకటాక్ష వి ♦ శేషదృష్టి, వారిపైఁ బ్రసరించు న ♦ నారతమ్ము. ౧౪

౧ నదీపటలము. (౨౦)

చ॥ అతికలుష స్వభావ చప ♦ లాంతములై చను నింద్రియాళియ్
శితవిశిఖంబులున్, మణివి ♦ శేష విఘుర్ణ నాదమేదురాం
చిత కుచకుట్మలీక్షణ వి ♦ చిత్రశరాళియు ధర్మమార్గసం
గతిని చరించు కోసలము ♦ నన్ సరయూనదిఁగూర్చి పల్కెదన్. ౧౫

---

* ఆపస్వరము విన్న వెంటనే వెలవెలపోయి ప్రాణముల విడుచునది అశునపక్షి.

‡ ఇయల్ (సాహిత్యము), ఇశై (సంగీతము), నాటకము.

¶ వాల్మీకి, వసిష్ఠుఁడు, బోధాయనుఁడు అని అభివ్యాఖ్య.

† జటప్ప వసించు తిగువెన్నెయ్ నెల్లూరున కంబకవి వ్రాయ మొదలిడెను.

చ॥ పరఁగ విభూతిధారియగు ♦ భర్గునిదేహముఁబోలి మేఘుమం
బరమునఁనేగి యంబుధిని ♦ మానుగఁదోయముఁ ద్రావి చందనా
కరకుచయైన లక్ష్మినెద ♦ గాటపుఁబ్రేమను మచ్చయుంబలెఁ
మురువుగఁదాల్చు విష్ణువును ♦ పోలి చరించును తత్పురోపరిఁ. ౧౫

చ॥ కలఁచి తపింపఁజేసెఁ దన ♦ గాదిలిమామను సూర్యుఁడింకనే
జలకము లార్చి తాన ముప ♦ శాంతి వహింపఁ నొనర్తుఁచునా
జలధి తలంచియాత్మను న ♦ సాంద్రతరంబుగ నావరించె నీ
లినఁననొప్పి యవ్వలిమ ♦ లఁ జలదంబులు గప్పు నిచ్చలుఁ. ౧౬

ఉ॥ వారనిహేర్మ స్వర్ణమయ ♦ భాసురకాంతి హిమాద్రియొప్పుగా
నీరసమూని త్రివ్వుటకు ♦ నెత్తిన రౌప్యపు గడ్డపాఱి లఁ
తీరుఁ, జంచలార్థతతిఁ ♦ దృప్తిని దానముసేయు గౌరవో
దారుని పోల్కి మేఘములు ♦ ధారలవీడుచునుండు నచ్చటఁ. ౧౭

ఉ॥ మానమునొంది ధర్మమును ♦ మన్ననచేయుచు నీతిమార్గముం
బూనిన రాజుకీ రివలెఁ, ♦ బొల్పగు జ్ఞాన పథానుసారులై
మానుగవేదముల్ చదువు ♦ మాన్యుల కిచ్చిన యీగివోలెఁ బెం
పూనుచునుండు వెల్లువ ల ♦ యోధ్యకుఁజేరిన దేశమంతటఁ. ౧౮

క॥ తల నడుము కాళ్ళు దడవ్రచు, నిలుకడ లేకించుకంత ♦ నిలుచుచు భూభృ
త్కుల సంపదఁగొల్లగొనుచు, వెలచెలువలఁబోలి నడచు ♦ వెల్లువ లచటఁ. ౧౯

తే॥ కనక మగురువు నెమిలి యాఁ ♦ కలునుమణులు,గంధపుంజెక్కలునుగంధ♦ గజరదాళిఁ
గొంచుఁబోయెడి వెల్లువ♦ లెంచిచూడ, వర్తకులఁబోలె నడచు న♦ వ్వసుధయందు ౨౦

తే॥ పూలగుత్తులు పుప్పొడుల్ ♦ పుష్పరసము, కరుల మదజలమును హాట ♦ కంబుఁగలిసి
వడిగఁబాఱెడు గొప్పవ్ర♦వాహవితతి, యింద్ర ధనువులఁబోలి యొ ♦ ప్పెసఁగుచుండు

చ॥ తరువులఁగూల్చుచుఁ గిరులఁ ♦ దార్కొని చీల్చుచు నాకుఁగొమ్మలఁ
బరువడిగాఁగ వారకొని ♦ పర్వులువాఱెడు వెల్లువల్ గనఁ
గరడులు వాలు సంద్రమును ♦ గట్టఁదొడంగిన నాఁటి మేటి వా
ఁరుల కడింది వెల్లువల ♦ నాఁపుఁబుద్ధతి తోఁచు, నయ్యెడఁ. ౨౨

తే॥ ఈఁగలును తేఁట్లు మూసరఁగా ♦ నెల మీఱి, పొంగి నఁరుగులతోఁ లోన ♦ ముటికిపాతి
పడుచు లేచుచుఁ దీయని ♦ వాఁతోడ, దొరలు వెల్లువల్ క్రాగుఁబో ♦ తులనుపోలు

తే॥ తీఁగపడగలతోఁ మద ♦ నాగచయము, తోడఁ బలుకాల్నడలతోడఁ ♦ దొలఁకు దొనుల
తోడఁ బఱతెంచు వెల్లువల్ ♦ దుడుకు తోడఁ, గడలితోడ డీకొనవచ్చు ♦ కతనఁదోఁచు

సరయూ మహిమము.

మ॥ ఇనవంశోద్భవులైన రాజతతిచే ♦ నెల్లప్పుడుఁ మేటిసా
లనమం డెచ్చిరి ధర్మపద్ధతుల లీ ♦ లంబూని వర్తిల్లి పం
బిన యావాహిని తల్లిపాలవలె నొ ♦ ప్పెఁ సర్వదా సర్వధా
వరజాతాసప సృష్టియందమరు జీ ♦ వశ్రేణి కన్నంటికిఁ. ౩౫

తే॥ కుంకుమము గందమొడి కొప్పు ♦ గోఁగువేఁగి, పొన్న చందన మేలకుల్ ♦ పునుఁగు వట్టి
వేరు చెంద్ర మగురు కురు ♦ వేరు తేనె, గలుఁగుటంజేసి నది యింపు ♦ గాలివీచు. ౩౬

చ॥ నిలుకడనేఁగి వర్షమున ♦ నెవ్వడి బోయతలెల్లఁగేలఁ గ
డ్పులనెద బాఁదుకొంచుఁ బరు ♦ వ్రుగ్గొనిపాఱుచు విండ్లనమ్మిలఁ
బిలపిలమూఁగి వారుకొను ♦ వెంటల నారము నెవ్వలొప్పె మేల్
గెలుపును గొన్నయుబ్బునఁ ద ♦ లిర్చెడి భూపిభు వెల్వలోయఁగన్ ౩౭

ఉ॥ పాలుపెరుంగునేయి కడ ♦ వల్లల యుట్లను వారిమ్రింగి వ్రే
గోలల వల్వలం జవిరి ♦ కొంచును మద్దులఁగూల్చుచేఁగు నా
లీలలఁగన్నఁగాళియ బ ♦ లిష్ఠఫణావళి నాడినట్టి గో
పాలుని లీలలంబలెనె ♦ భాసిలుఁ దత్సరయూ ప్రవాహముల్. ౩౮

చ॥ కలకలమంచుఁ గాఁపులు క ♦ కావికలై పరువెత్తుచుండ ము
న్వలన జలంబు నించి తల ♦ వాకిళులం బడఁద్రోచి పైరులం
గలఁచుచుఁ దుమ్మెదల్ తొలుచు ♦ గట్ల మణీతతిరాలుచుండఁ గ్రే
వల నెసరేఁగుచుం గరము ♦ పాఱు గజంబులఁబోలి వెల్లువల్. ౩౯

తే॥ పల్లమును మిట్టగా మిట్ట ♦ పల్లమునుగ, సమము వాఁగుగా వాఁగును ♦ సమముగాఁగ
సకలమును తారుమాఱుగా ♦ సలుపుచుండు, నల్లసలు కర్మఫలముల ♦ వీఁకఁదోఁచు

ఉ॥ కాల్వలయందు వెల్లువల ♦ గర్జనం బరువెత్తు కాఁపులా
కాల్వలఁజూడఁగా నెసఁగుఁ ♦ గంబుకణంబులు పొన్నముత్తెముల్
వెల్వడ వీచికావితతి ♦ వీఁగఁగ నొక్కటి పెక్కులౌచుఁ బా
యల్వడి పాఱు వంశము మ ♦ హాద్భుతవృద్ధి వహించు పోలిక ౩౦

మ॥ హిమవంతంబునఁ బుట్టి వెల్వడి నము ♦ ద్రదేశానుతోఁ ద్రబేను సం
గమముంజేయు ప్రవాహమెన్నఁగ మహా ♦ గణ్యంబులై నట్టి వే
దములుం దెల్పఁగలేని బ్రహ్మమనఁ దో ♦ ల్ల మూలమందొక్కటై
భ్రమచేఁ బెక్కుమతంబు లందిన బుధ ♦ ప్రామాణ్యముం బోలెడిన్ ౩౧

మ॥ మకరందంబులు చిందు సద్వనములం ♦ బద్మాకరశ్రేణిఁ జొ
పక సౌగంధిక పుష్పవాటికల ర ♦ మ్యంబైన గుంజాలతా
దిక వేలాయుత పూగ పుంజములఁబొం ♦ దెక్ వెల్లువల్ జీవుఁ డై
హిక కర్మాచరణంబునం వనువులె ♦ న్నేఁజెందు చందంబునన్. 53

౨ దేశపటలము. (౬౧)

మ॥ సరసోక్తుల్ విరివారుచుండ విబుధుల్ ♦ సమ్మోదముంబొంద ముక్
వర మాధుర్య కవిత్వరీతిఁ దెలిపెక్ ♦ వాల్మీకి యెద్దాని స
ప్పర మోదారముఁ గోసలంబు నిపుడే ♦ వర్ణింప మేకొంటిఁ బ్రే
మ రసంబక్ మధువాని మూఁగ కడఁకక్ ♦ మాటాడు చందంబునన్. 3౮

సీ॥ పొలముల గనిమలం ♦ బొలుపారు ముత్యాలు, కాలువలందు శం ♦ ఖములరాశి
కాలువ దరుల బం ♦ గారు గడ్డలు నెను, ములు పొర్లు పల్లులఁ ♦ గలువ వనులు
చదునై నచోట్లఁ బుం ♦ జములై ప పగడముల్, వరిమళ్లలో హంస ♦ వరచయంబు
బీటినేలలఁదేనె ♦ పెరల సమూహాముల్, తోఁటల యండెల్లఁ ♦ దేఁటి గములు

తే॥ ఇంపు సొంపార నారీతి ♦ నెసఁగుచుండ, సంపదలపెంపు నీకనిట్టి ♦ సరణిదంచు
వర్ణనముసేయ నరుదని ♦ వాసికెక్కె, భాసురంబగు నమ్మహా ♦ కోసలంబు. ౬౫

సీ॥ పల్లంపునేలల ♦ యెల్లలలో నేటి, వెల్లువల్ గాంచు ♦ పెనురవంబు
కాపులు చెఱుకుల ♦ గానుఁగ లాడంగ, నగు కిట్టు రొద లెడ్డ ♦ యుదలుపులును
ఆగానుఁగలనుండి ♦ యధికంబుగా వెలు, వడి కడవలఁబడు ♦ పాలరవము
నీటిదరులఁజేరి ♦ నెఱయుచుఁదిరుగాడు, సంకు పుర్వుల కీఁచు ♦ సందడియును

తే॥ నీటుగాఁ గోడె లటనటఁ ♦ బోటులాడు, ధ్వనులు అంకెల బెడిదంపు ♦ నినదములును
జలములందెనుములు పడు ♦ నులివ్వఁగలిసి, యింత ఘోషంబునెగడు న ♦ వ్వీటియందు

సీ॥ నందనంబును పోలు ♦ సుందర వనముల, నమళులు పురివిచ్చి ♦ నాట్యమాడ
జలము సమృద్ధిగా ♦ వెలయు కొలంకుల, వెలిదమ్మి దివ్వెలు ♦ వెలుఁగుచుండ
నీల ఘనాఘన ♦ నికరంబు నిరుపమ, శ్రావ్యమృదంగ ని ♦ స్వనమునేయ
విరివిగా నెడయక ♦ తెరలుచు నుండెడి, కెరటాలు రంగుల ♦ తెరలు దింప

తే॥ మకర వీణా నినాదంబు ♦ మూడ్కొఁదేఁటు, లింబుగా నచ్చటచట గా ♦ నంబుసేయ
మెచ్చి నల్లకల్వలు కను ♦ ల్విచ్చిచూడఁ, దనిసి నిండు కొల్వుండుఁ గే ♦ దారవిభుఁడు

సీ॥ ఇందిందిరంబులు ♦ నింపు పెంపొందించు, నిందిరయును తమ్ము ♦ లందు నిలుచు
వెలయాఁడచూపులు ♦ విరివింటితూపులు, కమన యువకుల వ ♦ క్షముల నిలుచు

వారాశి దొరకు ప్ర ♦ వాళమూ క్తికములు, మొగుళ్ళులయందును ♦ మొనసినిలుచు
సత్యవాక్యంబును ♦ శాస్త్రధర్మములును, జనముల నాల్క-ల ♦ కొనల నిలుచు
తే॥ శాత్రవులయందు ప్రియులందు♦సంచరించుఁ,గోపమునియెడియొకదొడ్డ♦కొడిమెగుణము
ఱొర! ఎవరికే వర్ణింప ♦ నలని యగునె? కోసలంబందు చెలువంది ♦ కొఱలుతీరు

చ॥ జలముల శంఖముల్, తరుల ♦ చాయల బట్టెలు, మూలలందు తే
టులు, జలజమ్ములక్సిరి, కు ♦ డుంగములం గమఠమ్ములఁ, లిండ్లవా
ములఁ దెలిపిట్టలుక్, దరుల ♦ ముత్తియముల్, వనులక్ మయూరముల్
పొలుపుగ గుంపుగుంపులయి ♦ పొల్చును కోసల భూమి నెల్లెడక్. 3౯

సీ॥ మడకలు దున్నఁగా ♦ నెడనెడలేచు బం, గారుపెళ్లలును శం ♦ ఖములు విడుచు
ముత్యాలరాసులు ♦ మునుమిడి చదునైన, పొలముల రత్నరా ♦ సులును వడ్లు
నిండఁగాఁ బచ్చనై ♦ నెఱయు వెన్నులు మీలు, మానుగా రొదసేయు ♦ మధుపవితతి
మృదుల పత్త్రిములతో ♦ మెఱయుచెఱుకుతోఁట, లల్లి తామరలును ♦ నల్లగలువ
తే॥ లెల్లవిలసిల్లి యొచ్చట ♦ నేని చూడఁ, గాఁపు పడుచుల మొగముల ♦ కాంతితోడఁ
గలిసి కనులకుఁ బండువు ♦ గలుగఁజేయు, సర్వజననుతమైన కో ♦ సలమునందు శం

సీ॥ వినఁగ వీనుల కింపు ♦ నెనయించు కుఱుచ వీ, ణియల వాయించు వై ♦ ణికులు,తేట
కలుద్రావి మెట్టుల ♦ కడనొక్కి-యింపుగా, వాయించుపాటలు ♦ ప్రతిదినంబు
వెండినాఁడెల్లనై ♦ వెలయు సౌధముల లే, యెండలుగాయు ప ♦ సిండి చప్ర
మంచములందు ర ♦ మాకుమారుని సంగ, రంబునఁబెనఁగి వి ♦ శ్రాంతి గొన్న
తే॥ నీలనయనముల్ మెఱుఁగారు♦నెమలిచాయ,కుందరదనముల్ పొలుచున♦క్రొమరు నెలఁత
లింపుగాఁగొన్న నిద్దుర ♦ యెడయలేపు, చుండును ప్రభాత మారుత ♦ మెలయువేళ

సీ॥ చెఱుకుగానుఁగ నోటఁ ♦ జెదరి బయల్వడు, తేనియవంటి తీ ♦ పైన రసము
చెంకాయ పాళలఁ ♦ బొంకంబుగాఁగాఱి, వెల్లువలై బయ ♦ ల్వోడలు రసము
ఉన్నతవనముల ♦ నొప్పారుతరువుల, ఫలములు ద్రవ్యంగాఁ ♦ బాఱురసము
మానుగాఁబొడవగు ♦ తేనెపెరలనుండి, మదిచవి గొనఁ బాఱు ♦ మధురసంబు
తే. యువతులునుయువకులుకాంక్ష♦లూరఁదాల్చు,పూలసరములనుండి ము♦బొలుచురసము
మేరమీఱి వెల్లువలయి ♦ వారిరాశిఁ, జొరఁగఁద్రావియందలి మీలు♦చొక్కు-చుండు.

సీ॥ కలుద్రావుచోఁగాఱి ♦ కానంగనగు చొంగ, పొక్కు-లు వెలయుకాఁ ♦ పులు కడంక
సంగీతముంబోలి ♦ చవులూరఁజేయు ప, ల్కు-లువల్కు- తమ వెలం ♦ దుల విశాల
నయన వదన చర ♦ ణకరాది కంబుల, కుపమలై జగము ♦ న్నుతిగొని
యొప్పారు తమ్మలు ♦ మత్పలాదికములు, దక్కు-ధక్కు-సకల్ప్ ♦ తనరకుంట

తే॥ యెటేఁగి తీసివై వఁగవారి ♦ యెడఁదయొప్ప, కట్టులిట్టు లూరక తిరు ♦ గాడుచుండ్రు
యువకులొకయప్పుయువతుల ♦ యొప్పుప్రేమఁ, బడసిరేనియుమత్రోయ ♦ విడువఁగలరె?

చ॥ కడలియుఁ గ్రొత్తనీట జల ♦ కంబులుసేయు పడంతు లొప్పుగా
జడలధరించు పూ లగురు ♦ చందనగంధమె వీచుచున్న న
క్కడి వలకాండ్రు వాలు కడ ♦ కన్నులఁజూడఁగరేపు తేనె ప
ల్కుడరు మెఱుంగుఁబోండ్ల పొలు ♦ పారెడి తీరుల నెన్న శక్యమే? ౨౨

ఉ॥ ఆమనిఁ గామినుల్ జలక ♦ మాడిన నీటి మహత్త్వమెన్నఁగా,
నేమగుఁ? దోఁటలుఁ బొలము ♦ లెచ్చటఁజూచిన జిడ్డువాటి యూ
చామ లలందినట్టి మృదు ♦ చందన పంకము పేరినట్టి త
ద్భూమిని తేంట్లు గుంపులయి ♦ మూఁగును తేనియ నానునాసమై. ౨౩

చ॥ పొలముల వాలుగంటులను ♦ పోలి చరించెడి రాజహంసులి
మ్మొల జలజంపుఁబొనుపులఁ ♦ బొల్పుగ నుంచిన పోతకమ్ము, లం
దులఁ జరియించు బత్తియలు ♦ దూడల నెడ్డఁదలంచి చేఁప జా
ళులు గొను పాలఁద్రావి నెల ♦ లుఁ మఱిపై చుచుఁ గప్పగంతులఁ. ౨౪

చ॥ పికవితతుల్ వినోదముగఁ ♦ బెండిలిసేయఁగఁ, గన్నుద్రిప్పుపొం
దిక గలస్త్రీల నర్తనపు ♦ తీరులకంటె మయూరసంఘముల్
రకముగఁగొమ్మలం దలర ♦ రాజ మరాళము లబ్జశయ్యఁ గూ
రికిపిడ, మేలుకొల్పులు ద్వి ♦ రేఫతతుల్ దగఁబాడుచుండెడుఁ. ౨౫

సీ॥ కులధర్మముల కను ♦ గలమగు పడుచుల, వెదకి పెండిలి నెఱి ♦ వేర్చువారు
గ్రద్దతో స్వచ్ఛాయ ♦ గదలు కరణివచ్చు, పాటల సుఖములు ♦ పడయువారు
దేవామృతము కంటుఁ ♦ దీయనౌ సద్ధర్మ, విషయంబు లడుగుచు ♦ వినెడువారు
అతిథుల మోముల ♦ నరసి యన్నంబిడి, యత్యధికానంద ♦ మందు వారు

తే॥ కినుకయూరక మదిగొని ♦ కనులకంటుఁ, దామ్రమగు జుట్లఁజూపి యు♦ త్సాహమునను
వీరగుణగుప్తి నుసుఁజెని ♦ వీడుకోళ్ళఁ, బోరఁజేచుచు గెలిచిమ్మె ♦ బొదలు వారు.

చ॥ పరువపుదున్నలొండొకటి ♦ భగ్నుఁడగోపము గొన్నపిడ్డులఁ
నెరవునఁ దాఁకుచుఁ బగయుఁ ♦ బెచ్చుపెరుంగఁగ నెల్లచోటులఁ
విరిసిన మబ్బు రెండగుచు ♦ వింతగఁ బోరినయట్లు పోరు పో
రరసి ద్విరేఫముల్ నెగసి ♦ యూర్వ, ముడుల్పిడ నార్చువారలుఁ. ౨౯

చ॥ మొలచుచు నున్న తామరల ♦ మొల్కలు నల్లఁ బసిండి ముత్తెముల్
తోలఁగఁగఁ బోచి రత్నవిత ♦ తుల్ చెదరం డెలిగంకుపుర్వ్వలుం

బలవర మొందఁగాఁ గమఠ ♦ వర్గము మోడ్పుగొనఁగఁ జాల్గఁజేఁ
పలు కడుఁద్రుళ్ల దున్నలను ♦ వార కదల్తురు కాఁపు లచ్చటన్. ౪౦

ఉ॥ పాడియెఱింగి యాసవిడి ♦ పద్ధతికోపమునూని కోరఁగాఁ
గూడిన వానిఁబొంది జన ♦ కోటికి మేలొనరించి ధీరి ప
ర్వాడెడు తేఁడు కావ బరు ♦ వంతయు సీఁగుచు నూర్చుభూమినా
నోడలు వస్తువుల్విడిచి ♦ యొందు విరామము నుప్పళంబుల్. ౪౧

ఉ॥ క్రోసిచయోడె లాకసముఁ ♦ గూడఁగ వాములనేసి పెద్దవా
ర్చేసిన బోధతో నుఱిచి ♦ చేరిచి కళ్ళపు బిచ్చగాఁడ్రక్కున్
వేసియుఁ దక్కువానిఁ దమ ♦ విందుల తోడ భుజింప బండ్లకుం
బోసి ధరిత్రిక్రుంగఁ గొని ♦ పోదురు కాఁపులు ధాన్య మిండ్లకున్. ౪౨

ఉ॥ తీఁగలఁగాచు కాయలును ♦ తీయని వాసఁగ్రమ్మ్ల తోఁటల్
గాఁగల పండ్లు కందములు ♦ కాయల ధాన్యము మళ్ల నుండియున్
రాఁగల ధాన్యముల్ నిలువ ♦ రంబుగఁ బూవుల నిల్చి తుమ్మెదల్
తేఁగల తేనెపోల్కిఁదగఁ దెత్తురు ♦ మెత్తఁగఁ గాఁపు లిండ్లకున్ ౪౩

సీ॥ ఎచ్చోటఁగాంచిన ♦ నింపుసొంపారంగ, విప్రులు తమయిండ్ల ♦ విందులుగను
బంధువులును గాఁగ ♦ వచ్చినవారితో* ముత్తెఅంగుబ పండ్లు ♦ ముందు గొనుచు
బలువగలై నట్టి ♦ పప్పులతోవాని, నింపు చెల్లువ మోవు ♦ నేతితోడ
గడ్డపెరుంగుతోఁ ♦ గండచక్కెరతోడ, నడుమ పడంగు ప ♦ న్నంబుతోడ

తే॥ మృదులప్రియవాక్యములతోడ ♦ ముదముతోడఁ, దరిదీఱనిదేవామృ ♦ తంబుఁబోలె
భోజనము చేయుచప్పుళ్లు ♦ పూర్ణ మగుచు, నెప్పు డొప్పారు నప్పురి ♦ చొప్పు గొప్ప.

తే॥ కాఁపు చెలువల వదన పం ♦ కజములందు, వెలయు కాటుకకన్నుల ♦ లలితరీతి
నొప్పు నాఁడుఁదేంట్లనిభ్రమ ♦ గప్ప వలచి,కడఁక మాగాణిఁ దిరుగాడు ♦ గండుఁదేంట్లు.

తే॥ కెరలు చూపుల మారుని ♦ గెలిచినట్టి, పటు పడఁతుల గన్గొను ♦ బ్బలు కడింది
మగలఁగినిసి లోఁగొను;నట్టిమళ్లప్రక్కఁ, బాళకలుద్రాగి మదియించు ♦ వాలుమీలు

తే॥ నేలవ్రాలిన మేఘుంపు ♦ నికరమనఁగఁ, జల్లసీటను దిరుగాడు ♦ నల్ల యెనుము
లెదలఁగ్రేపులఁదలఁపఁగాఁ ♦ బొదుఁగుచేఁపి, పాలుగాఅ గోముగ వరి ♦ పైరు పెరుఁగు.

ఆ॥ నిండుబొనసములు ♦ నినదింప వార్చిన, కడుగుసేటిచాళ్లు ♦ క్రముక వనము
లందు చొచ్చియచట ♦ నమరంగ నాటిన, యెఱ్ఱవడ్లపైరు ♦ నెలమిఁబెంచు. ౪౪

ఆ॥ తామచూడములు ప ♦ దంబులఁ జిదిగిత్రొక్కి, యంగనైన కుప్ప ♦ లందు మెఱయు

---

*ఆరిటి, పనస, మామిడి.

మణుల జీనువాలు ♦ మిణుగుఱుఁబుర్వులం, చెంచి గూండ్లలోన ♦ నించుచుండు. ౫౯

ఉ॥ చేతుల సంకుగాజులును ♦ చేరికఁ గవ్వములాడు సవ్వడుల్
చేతముఁ జల్లఁజేయఁగను ♦ చెన్నగుకౌనులు వీఁగియూడఁగా
వ్రేతలు పెర్గు చిల్కుదురు ♦ వేసలు లూడఁగ మైచెమర్వఁగన్
భీతమనస్కులైన తమ ♦ పిల్లలు నిద్దుర వీడి లేవఁగన్. ౬౦

చ॥ చిలుకల పిల్లలుం బలుకుఁ ♦ జెన్నుగఁ బండిన కొఱ్ఱచేలలోఁ
బులుఁగుల పిల్లలుం బలుకు ♦ భూజనికుంజములన్ మనోజ్ఞతన్
గొలఁకుల తేఁటులుం బలుకు ♦ గుమ్మని వాసన వీచు తమ్మలన్
గలకల సువ్వినాట లెస ♦ కంబుగ దాతలయిండ్ల నిండెడున్. ౬౧

క॥ కోసిన వక్కలనేరిచి, త్రోసినయని దొంగ చూపు ♦ తూఁటని పడుచుల్
చేసిన యిండ్లకు మంఱెలఁ, బోసిన తఱిఁ జిందినవియు ♦ ముత్తెములె చుమీ! ౬౨

తే॥ కొదమ గొఱ్ఱెలు గాంచిన ♦ బెదరులేని, గుఱ్ఱ మెలికల కొమ్మలఁ ♦ గొఱలుతగరు
లుఱుము కరణిని పిడుగుల ♦ సరణిఁదాఁకు, ధ్వనులకంజి గిరుల నీర ♦ దములుమెఱయు

ఉ॥ పిల్లలఁగన్న యేనుఁగుల ♦ వీడి మదావళ రాజిఁ బట్టఁగాఁ
బల్లులు ద్రవ్వినట్టి వన ♦ భాగములన్ మలక్రిందినేలలం
దుల్లసిలంగ నున్న జను ♦ లొక్కటఁజేయు మహానినాదముల్
మెల్లఁ గొలంకులం దిరుగు ♦ మేటి మరాళములం గలంచెడున్. ౬౪

చ॥ గెనసులు త్రవ్వుచో నడుమఁ ♦ గేలికిఁదాలు మణుల్ విదుర్పఁగా
మునుకొని వ్రేలు మావ్వులను ♦ ముట్టుడు నందలి తేనె తుంపురుల్
చినుకును బిందుపాపమునఁ ♦ జెన్నరు పుప్పొడి పైఁడిపోల్కిఁబై
నెనసిన పొన్నమంజరుల ♦ నింపుగఁ గూరుకు నంచగుంపుపై ౬౫

ఉ॥ కాఁపుచెలుల్ కరంబుల ర ♦ కంబుగఁగూర్చి వినోద లీలలన్
జూపుచుఁ బాడు పాటలు వి ♦ శుద్ధిగ*రెండువిధాలవేణువుల్
చాఁపుచుఁబట్టు గొల్ల మొగ ♦ సాలలఁ గట్టిన యాలదూఁకలన్
జోఁపుచు లాలిపాటలలిఁ ♦ జొప్పుగ నిద్దురపుచ్చు హాయిగాన్ ౬౬

తే॥ కొండక్రింది నేలల నుండు ♦ కోమలులు వి, నోద రీతిని పాడు వి ♦ నూత్న గాన
మలరఁ జిఱు ధాన్యములు పండు ♦ నట్టి పొలము, గాచు నా్ర్ అలేకుండఁ ♦ గా ధ్వనించు

ఉ॥ గాలికి వంశముల్ గదలి ♦ గాఁడఁగఁ గొండలనుండి ఎ్ర ఫణుల్
వ్రేలిన రీతిఁ గ్రొమ్మధువు ♦ వెల్లువ ధారలు పాఱి చెందొవ్వన్

---

* కట్టలతోఁజేయఁబడినవి, వెదురుతోఁజేయఁబడినవి.

గ్రాలు కొలంకుల న్నెఅసి ♦ కాలువ తూములఁ జొచ్చి బైట రాఁ
గ్రోలి మొగమ్మ ముడ్చుకొని ♦ స్రుక్కు-ను శంఖపుఁబుర్వు లయ్యెడ-
తే॥ నిడుద·నల్లని కనులక్రొ ♦ న్నెల నొసళ్ళ, కలుకులకు విద్యయుఁజెడని ♦ కలిమిగలుగ
నొచ్చి వచ్చువారల కోర్కు-♦ లిచ్చుటయును, అతిథిపూజయుఁబనిగాక ♦యన్యమేది?
తే॥ వంచనములేని సత్రముల్ ♦ వటులుచోట్లఁ, గ్రొన్నెలంబోలు కొడవండ్లఁ ♦ గోసి కుప్ప
గూర్చుకూరగాయలు పప్పు♦కుప్పలు వెలి, ముత్తెముల వంటి బియ్యపు-మూటలమరు
తే॥ కలము లొసఁగుఁగాఁపులకుఁగా♦ వలయుధనము, భూమిదేవి యొసంగును♦పూ రిపంట
గనులొసంగును మేటియూ ♦ మణులసమితి, కులమొసంగును మేలైన గొప్పనడత.౭౧
తే॥ దొసఁగులేమి నకాల మృ -త్యువులులేవు, మదిని మదిమదియుంటఁ జే ♦రదు చిరాకు
పూని చేయు ధర్మేతర ♦ ములును లేమిఁ, గడకు దుర్గతి యన్న శం ♦ కయును లేదు
తే॥ క్రమముదప్పి వెల్లువలె య♦ క్కడఁజరించుఁ, గుంకుమాంకభుజంబులే ♦గుఱుతుదప్పుఁ
జెలుల నడుములె యట సన్న ♦ గిలుచునుండు, వాసనలు గలయవి కేశ♦పాశతులె.

క॥ అగురుపొగ బానసంబుల, పొగయుఁ జెఱకు పాలు కాఁగు ♦ పొగయును వేల్మిం
బొగతోఁగలియుచుఁదత్పురి, మొగుళులవలె నెల్లయెడల♦ ముసరుచునుండున్. ౭౮
తే॥ కలికిమెచాయఁబోలి కే ♦ కులు చరించు, కలికి సనహారరుచివోలెఁ ♦ గాయునెండ
కలికి నెఱివేణి వోలె మే♦ ఘములు క్రమ్మ, కలికి చూపులవలె వాలు♦గలునువెలయు

మ॥ కలఁగంబాతి జలంబు పొంగ నులియం ♦ గం గొను లీఁదాడు కాఁ
పుల పూఁబోఁడుల యెట్టినెఁపెదవులం ♦ బోతెఱ విరాజిల్లు చెం
గలువల్ విచ్చును మళ్లలో; మడవలం గంజాతులంబోలి హం
సలు మెల్లన్నడతెంచు; వారిముగమా ♦ సర్విచ్చు నీరేజముల్ ౭౬
శా॥ కేరున్నారుల యోరచూపు వ్రతుల♦ గ్రేడించి యూడించుచుఁ
గేరుఁ వారినడల్ కరేణువుల చ ♦ క్కిఁగాంచి యెంతేనియుఁ
గేరుఁ నీరజకుట్మలంబుల పసం ♦ గేల్సాచి వక్షోజముల్
కేరుం బూర్ణ శశాంకు నొప్పిదపు భం ♦ గిఁ వారి ముగ్ధాస్యముల్ ౭౭
ఆ॥ చెదరియున్నమణులు ♦ బెదరించునినుకాంతిఁ, గొబ్బెరలను గెలుచుఁ♦ గొమల చనులు
వారి వలువలెల్లఁ ♦ బాలనురువు గెల్చు, వాద్యములు మొగుళ్ల ♦ ధ్వనుల నోర్చు.
తే॥ జలదములుపెద్దతోఁటల ♦చాయఁబోలుఁ,బొన్నమల యటుఁగసవ్వువా♦ ములనుపోలు
జలధు లచ్చటిపెనుకొలఁ ♦ కులనుపోలు, స్వర్గపురి పలునిధుల కో ♦సలముఁబోలు. ౭౯

ఉ॥ రాసుల వడ్లు లేనియెడ ♦ రాజిలు నచ్చపుటూణి ముత్తెపు
స్రాసులు లేనిచోనుపక ♦ రాశిని కూర్చిన లెల్లయుప్పుపె

గ్రాసులు, లేనిచోనదులు ♦ రాయుచుఁద్రోయుచుఁజేర్చుపెన్నిధు
ల్వాసిగ సవ్వి లేనియెడ - భాసిలు మహీకిక సైకతంబులుక్ ౯౦
ఉ॥ చందనపుక నవంబులొకో? ♦ సరపెఁగతోఁటలో? చెప్పనౌనొకో?
కందుక కేళిసల్పు కుల ♦ కన్యలు కానఁగవచ్చు నిక్కువల్
సుందర నందనంబులొకో? ♦ చొక్కపుఁగుందవసంబులొక్కొ?యీ
స్కందునిపోలు వారలెల ♦ సంబున విద్దెల నేర్చు తానముల్ ౯౧
ఉ॥ చక్కెరఁబోలెఁదీయనయి - జానగుబాలల తొక్కుపల్కులం
జొక్కపికాళినేర్చు బలు - సూటిగ; వారలనర్తనంబు లిం
పెక్కనెమిళ్ళునేర్చు; నల - యింతుల సొంపు రదాళిఁబోలు మేల్
చొక్కపు ముత్తియాలు విడు - చుక్కరహిఁబర్వపుటూఁడుశంఖముల్. ౯౨
తే॥ కల్లుగీతురమ్మొడివారి - పిల్లవాండ్రు, సేద్యమొనరింత్రు కాఁపుల - చిన్నవాండ్రు
వైణికుల పిల్లలును వీణఁ - బాడుచుండ్రు, వాదకుల సుతుల్ భద్రర - వంబు నింత్రు
తే॥ మలయుహారముల్ సోనగా - మధువునొసఁగు, వలయుమణికనకంబులఁ - గలము లొసఁగుఁ
బొలయుమలయానిలంబె తు - పురుల నొసఁగుఁ, గలయుఁ జెవిచవు లచ్చటి - గాధలొసఁగు
చ॥ వనములయందు వేడుకగ - వారిజనేత్రలు లోలవేణులుక్
ఘనకుచ బంధురల్ నడవఁ - గాఁ దమి వారల పోల్కిగాంచి యిం
పెనయఁ గలాపిపాళి తమ - యింతులకా! యని కోడెకాండ్రనె
మ్మనములఁబోలె గంధసుమ - మండనయుక్తుల వెంబడించెడిక్. ౯౩
తే॥ ఎఱుగఁరా దీవిమహిమ పే - దతెమిలేమి, నరయరాదు శౌర్యమహిమ - యరులులేమిఁ
గనఁగరాదు సత్యమహిమ - కల్మలేమి, వెడఁగులేదు పెద్దలయొద్ద - వినమిలేమి. ౯౪
తే॥ కొఱ్ఱి లుద్దులు పెసలు నూ - గులును జొన్న, లులవలును తవిదలు చామ - లున్న బండ్లు
బురదనేలల నుప్పును - మోయు బండ్లు, త్వరితగతినేగ నొండొంటి - నొరయుచుండు
తే॥ సద్గతులనొంద సత్కర్మ - జరుపకుండు, నరులు వొందు పల్గతుల జన్మ - ములమాడ్కి -
బెల్లమును తేనెచక్కెర - పెరుఁగు కల్లు, వినిమయంబుగ జరుగు న - వ్వీటియందు. ౯౫
తే॥ వేణువులుపాటలు ధ్వనించు - వీథులందు, నదులు నదులును డీకొన్న - పదురుదోఁప
యజ్ఞముల కుత్సవములకు - నరుగుజనము, గుంపుగుంపులై యొండొంటి - గూడుచుండు
తే॥ ఊఁదునట్టి శంఖాదుల - యులివు మతియుఁ, దట్టి వాయించు చర్మవా - ద్యములధ్వనులు
కట్టలంగొట్టు భేర్యాది - కముల రవము, నట్టల నదల్చు కాఁపు సం - దడుల నడఁగు. ౯౬
తే॥ రచ్చగల మ్రొమ్మలం జొల్లు - రమణఁగాఱు, పిల్లలకు నన్న ముఁగుడుపు - తల్లులమర
ముడుచుకెంగేలు వెన్నెలక్ - ముడిఁగినట్టి, యబ్జదామరలంబోలి - యొసకమెనఁగు.

తే॥ కుదిరెనందంబు తమమంచి - గుణము వలన, అమలమగునీతినిలిచె స-త్యంబు వలన
వెలసె ధర్మంబు మగువల - ప్రేమవలనఁ, దనరెఁదఱివాన క్రొత్తడి -తనమువలన. ౯౨

తే॥ పెక్కు-వనములు చుట్టిన - పెద్దదేశ, మెఱిఁగియెల్లలఁగని పల్క- - నెవరి తరము?
ఒత్తువెల్లువల్గల సర - యూనది పలు, దారులం దారియుం గన - నేరదయ్యె.

తే॥ ప్రళయకాల వాయువ్రులచే-వనధిరేఁగి, పొంగి వచ్చిన నాశంబుఁ - బొందనట్టి
కోసలంబుమహీమ యిట్లు - కొఱలు నింక, నరయుదము నగరంబు తీ - రబ్బు వఱకు.

3.నగర పటలము. ౭౫

మ॥ లలి మాధుర్యము నర్థపుష్టి సరసా-లంకారరీతుల్ ధ్వనుల్
గలయంబల్కు- మహాకవీంద్రులకు శ్లా - ఘ్యంబై యజాండస్థ జీ
వులు దుస్సాధ తపఃఫలాదికముచేఁ - బొందంగనై దివ్యులం
దలి జన్మంబున కాస సేయఁగ నయో - ధ్యాపట్టణంబొప్పెడిన్ ౯౫

మ॥ ధరణీదేవి ముఖాబ్జమో? తిలకమో? తన్నేత్రమో? దివ్యసుం
దర భద్రాయత సూత్రమో? కుచతటో - దంచన్మణీ హారమో?
వర జీవస్థలమో? రమావసతి యగా - పద్మంబొ? శ్రీవిష్ణుపే
రురమో? కౌస్తుభ హేమ పేటికయె? దే - వాకంబుపై లోకమో? ౯౬

మ॥ ఉపమానం బొకటేని నెమ్మనములం - దూహించి యిన్నాళ్లుగా
త్రిపురద్వేషియు బ్రహ్మయుఁ హరియు సా - ధింపంగలేరైరి యు
య్యుపమంగాంచ నడంపరాని తమితో - నుల్లంబు ప్రేరేఁపఁగా
నిషడుఁ డైప్పలు వాల్పకంతరమునం - దీక్షింత్రు చంద్రార్యముల్. ౯౭

మ॥ అమరాధీశ ధనేశ పత్తనము ల - భ్యాసంబుచే నైన యు
ట్లమరం జేసిన బ్రహ్మ యూవలనె యు - త్యంతంబు వైశాల్య మం
దము పెంపారఁగ సృష్టిచేసిన యయో - ధ్యంగాంచి సంకల్ప శి
ల్పము దేవాసుర కారువుల్ మఱచుచో - వర్ణింపఁగా శక్యమే? ౯౮

ద్విపద॥ పుణ్యాత్ములకు స్వర్గ-మున సుఖంబనుట, గణ్యమాశ్రుతుల వా - క్యంబద్ది నిజము
తపము ధర్మంబును - ధరణి ఫలింప, నుపకరించిన ప్రభుం - డొక్కరాముండు
తక్కఁ మఱవ్వారా - తామరసాక్షుఁ, డిక్కగాఁ గొనియేలె - నెల్ల లోకముల
నన దీనికంకెను - ఖానుభవమునఁ, దనుపు తలంబు భూ - తలమునఁగలదె? ౯౯

ఉ॥ తోరపు ధర్మముఁ గరుణ - తోడి జితేంద్రియతఁ భజించి పెం
పారు తపంబుచే నెఱుక - యబ్బిన వారలకుఁ శరణ్యమా

శ్రీరమణుండు పుట్టి యటఁ - జెల్వొగ నొప్పెను సీతతోడ నూ
టాఁటుల యేండ్లనంగ దివి - నైనను దాని సమంబు గల్గునే? ౧౦౦

చ॥ కలరట రాజులు న్నగలు - గల్గును గల్గు నమూల్యరత్నముల్
కలవు మదేభముల్ హరులు - కాంచనముల్ భువి గల్గు నన్నియుం
గలవు మునీంద్రయజ్ఞసుర - కాండము వచ్చుచు నంస్తుతించు న
న్నెలవున కొక్క మేలుపమ - నేర్పునఁ జెల్వుగ నుండినం గదా?. ౧౦౧

కోట గోడలు.

చ॥ చదరము శాస్త్రసమ్మతియుఁ - జక్కఁదనంబును పెద్దకొండలం
గుదురవు గాన నాపసిఁడి - కోటలకుఁ సరిరావు శాస్త్రముల్
చదివి ప్రయోజనంబుగల - చాడ్పునఁ గట్టిన వానిచెల్వ మే
పొదవు మహోన్నతంబుల మ - హోన్నతమై పెనుతెల్వి కైవడిఁ. ౧౦౨

సీ॥ శిల్ప విజ్ఞానంబు - చేఁ దుదిఁ గాంచమి, వేదమ్ములంబోలె - విస్తరిల్లు
భువివిూఁతి దివిఁజేరి - పొలుపారు చుంటచే, దేవతలంబోలె - దేజరిల్లు
నతి బలిష్ఠంబులై - యడరు నింద్రియముల, నడఁచుటచే మునీం - ద్రాళిఁబోలు
నెల్లప్పు డేమఱ - కెసఁగి కావలి గాచు, కర్ణంబుచే దుర్గ - కరణి వెలయు

ఆ॥ శూలమును ధరించి - శోభిల్లు చుంటచేఁ, గాళిఁబోలి భీతి - గానిపించు
నమిత గౌరవమున-నన్నింటిఁ బోలు దు, ష్ప్రాపమగుట దేవ-భాతిఁబోలు ౧౦౩

సీ॥ నెలవంకలంబోలి - పొలుపారు నఖములు, చెందామరలఁ బోలి-చెలఁగుకాళ్లు
అలరుఁ దీవియఁ బోలి-యసియూడు మధ్యంబు, లెడనీటి కాయల-నెనయు చనులు
వంచిన వంగు లే - మించు వెదురు వోలె, లావ్యలై మృదువుల-లలితభుజము
లింపుసొంపుగ రుచి - యించుతేనియఁబోలు, సరస సుశ్రావ్య వ-చస్సు లమరు

తే॥ యువతులెల్లెడఁ గాంచిన - నొప్పుమిగిలి, సిండియున్న ప్రాకారంపు - నెలవుగలుగు
నయ్యయోధ్యకంఱెను సొగ-సరయఁ గలదె?, అమృతభుక్కులు వసియించు-నమరపురిని

సీ॥ ప్రజలచేఁ గొలువంగఁ - బడుటచే శత్రురా - ణ్మకుటంబు లురలించు - మహిమచేత
శాస్త్రపద్ధతిఁ జను - చక్కందనముచేతఁ, దేటి చూడఁగరాని - దిటవుచేత
నధిక బలంబు పెం - పారుచుండుటచేత, నాయుధాభ్యసన వి - ఖ్యాతిచేత
గురు తంత్ర యంత్రముల్ -కుదిరియుండుటచేత, జయపతాకా విలా-సములచేత

తే॥ అమిత మహితోన్నతాతిశ - యంబుచేత, రాజచక్రంబు నడపు స-త్రక్రమముచేత
రాజరాజులకైవడిఁ - దేజరిల్లు, గరిమ గల్గిన యచటి ప్రా-కారచయము. ౧౦౫

చ॥ అతి శిత ఖడ్గ తోమర శ - రాసన శూల గదాది సాధన
ప్రతతులు గల్గి కార్యుని ప్ర - భంజను దోమల మానసంబు నే

వితమునఁ జెంగనీయక వి-భేద మొనర్పఁగఁ జాలు యంత్రముల్
మితమును మించియుండునన - మిక్కి-లి చెప్ప నిఁకేమి యుండెడున్? ౧౦౬

చ॥ తొడవులకంఁటఁ గీరితియె - దొడ్డ గుణంబనియెంచి జీవకో
ట్లడరుల నొందసీక జగ — తీశుల దండము నాధికార్యముఁ
దడయక స్వర్గముఁ దిశల — దాఁటియుఁ గాచుచు నుండఁ గోట్లపా
పుడమికి సారుగా వెలయు—భూషణమాత్ర మనం దొసంగొకో? ౧౦౭

సీ॥ బంగారువెలగాఁగఁ♦బడయువేశ్యలమది, వితములోఁతయి నీచ ♦ వృత్తి యడరి
యల్పకవిత్వ మ♦ట్లమరి స్పష్టతలేక, లోని యర్థము దురా ♦ లోకమగుచుఁ
గులకన్యకల వలెఁ ♦ గోరి దెవ్వారి కంట, రాని యత్యధికమా ♦ రఁటఁ గలిగి
చక్రవాళము ప్రక్క-♦సంద్రంబు మూడ్కి-ఁ బ్రౌ, కారంబుఁ జుట్టి యు — గ్డ్రయెప్పు.

తే॥ మంచిత్రోవలఁ బోనీక-మార్చిచెడుగఁ, దారులం దోర్చు నింద్రియ-తతిని పోలి
యెడఁద కడలును గూర్చెడు-ఱెడిదములగు,క్రూరమకరముల్ మిక్కి-లి-కొఱలునందు

చ॥ తెరలెడు గుంపుగల్గిన ప్ర-ధాన పయోదము మేరమీఱి య
య్యెరగ జగంబు లోఁతు విరి - వొప్పు నగడ్డను పోలఁ గాంచి భీ
కరమగు నబ్ధియంచుఁ గడఁ - కక్ జలమానుచులేచి యుప్పరం
బొరసిన కోటఁగాంచి గిరి - యూహను వర్షమునించు దానిపై. ౧౧౯

తే॥ పరిఖయందున జనియించి - విరిసి పరిమ, ళంబు వీచు పంకేజ న - నంబుచూడ
మున్ను మగువలసొగసుమో-ములకు నోడి,బలముచేర ముట్టడిగొన్న-వలను దోచు

ఉ॥ ఆరసిచేసినట్టి పలు ♦ యంత్రచయంబుల తోడ నొప్పు ప్రా
కారముఁజుట్టి నిండిన య ♦ గడ్డ మునుంగుచు లేచుచుఁ మహా
కారతనొప్పు నక్రములు ♦ కంధిని మత్తగజేంద్ర సంఘముల్
ఘోరిక మీఱి వేడుకలఁ ♦ గూడి చరించు విధానఁ దోఁచెడున్. ౧౧౧

చ॥ క్రకచముఁబోలు వాలమును ♦ ప్రక్క-లకార్చుచు లేతచందురున్
వికటముసేయు కోఱగవ ♦ వెల్వడి భాసిల నోరువిప్పి ని
ప్పుక లెసఁ గన్నులం దురలఁ ♦ బోరొనరించు మొసళ్లు కిక్క-మై
జకచక రక్క-సుల్ కసిమ ♦ సంగి పెనంగెడు భంగి నొప్పెడున్. ౧౧౨

సీ॥ ఈవల కావల ♦ కేఁదుచు విహరించు, రాయంచ లాతప ♦ త్త్రిములుగాఁ గ
వింతలౌ మొసళ్లులు ♦ వినువీథి గ్రహములు, తిరుగు మేరువుఁబోలు ♦ కరులుగాఁగ
చలిత నాళములతో ♦ వెలయు తమ్మలతోడి, తరఁగల గుంపులు ♦ తురగములుగఁ
గెరలుచుఁ దుళ్లుచు ♦ మెఱయు మత్స్యంబులు, ఖడ్గాది బహువిధ ♦ కరణములుగఁ

తే॥ జూడఁజూడ గంభీరమై ♦ చూడ్కికడలు, నించి తుదిమొదల్ నడుము గా♦న్పింపకుండ
నల్లనల్లనఁ గదలు సై♦న్యంబొ యనఁగ, నప్పురము చుట్టి యొప్పారు ♦ గొప్ప పరిఖ.

తే॥ ఓరదిన్నెలు వెండిచే ♦ నొప్పి లోని, పైఁడి తేకుల ప్రక్కనఁ ♦ బటిక తాలు
పొదుగఁబడఁగ నగడ్త నీ♦రిది యటంచుఁ, దెలియఁ జూపుదు మనుట ధ♦వ్యులకు నరిది

తే॥ పరవి లోఁతైన పరిఖయ♦ వనధిచుట్టు, బలసి బలిసిన యశ్వవినాఁ♦బరఁగు వనము
కదలకుండు నిరులగుంపు♦ పొదలె ననుచుఁ, గోటకొక నల్ల నగ యంచుఁ♦ జాటవచ్చు

గోపుర ద్వారములు

మ॥ నలుదిగ్వీథుల నిల్కడన్నిలిచి యుం ♦ టంజేసి నల్దిగ్గజం
బులఁబోలుఁ హరి స్వర్గముం గొలుచుచోఁ ♦ బొల్వారు పాదంబు క
న్నులలిఁ వర్ధిలి సర్వజీవులకు స♦ న్మార్గంబు తాఁజూపుటఁ
నలువేదంబుల మూడ్కినొప్పు నగరిం ♦ దద్గోపుర ద్వారముల్. ౧౧౬

తే॥ పొలఁతిఁబిల్చియు రామి గో♦పురము మీఁది, పెంటిచిత్రముఁజేర నా♦ప్రియయుఁ గినుక
గూకిపైఁబూని తపసులు ♦ కోరిచేరు, నమరపురిలోని సందన ♦ మందు డాఁగు

సీ॥ మలిచినతాల న ♦ మర్చి ముందర స్ఫటి, కపురాలఁగట్టి పై ♦ గాంతిగల్గు
బంగారు దూలముల్ ♦ రంగారఁగా నిల్పి, పై వెండిదంతెలు ♦ పరపి వాని
పైని వజ్రాల కం ♦ బంబులు సవరించి, పచ్చలబోదెలు ♦ పరఁగ నునిచి
రీతియూ రత్నచి ♦ త్రిత సింహాముల మీఁదఁ; బసుపు రాల్కయ్యలఁ ♦ బాదుకొలిపి

తే॥ యేడుజగముల వార్నిల్వ ♦ నెంచినట్లు, పెద్దయంతస్తులేడుక ♦ ల్పించు గోపు
రములు శిఖరాల నొప్పారు ♦ రత్నకలశ, ములు ధరాదేవి శీర్షక ♦ ములను పోలు

మేడలు.

క॥ నల్లనిదె నెలయు నసఁదగి, వెల్లఁదనమునొంది సంకు ♦ వెల్లయడరు నా
తెల్లనిమేడలు గాలిం, దల్లడపడు పాలవెల్లి ♦ తరఁగలఁబోలున్. ౧౧౯

క॥ సాగసగు పనిగల బంగరు, తగటి కొణిగలఁ వీటంక ♦ తండములు కడున్
నెగడినమేడలు కె లా, సగిరిఁ లేయెండఁగాయు ♦ సరణి వెలుంగున్. ౧౨౦

క॥ వెలి మణి కంబంబులఁ బ, చ్చల బోదెలపై న శిల్ప ♦ చతురిమ వెలయం
గలమేడలఁ గని తమరథ, ములె యని యమరులును భ్రమలఁ ♦ బొందుదురచటన్

తే॥ పఱపుగా నెలతాలను ♦ పఱపిపై న, చందన స్తంభములు వరు ♦ సలుగ నిలిపి
పగడపుం బోదెలుంచి శి ♦ ల్పంబమర్చి, మణుల బొమ్మలమేడలు ♦ మలయుఁగోట్లు.

తే॥ బెడఁగుపసినేర్పుగలతూండ్ల ♦ యడుగు తమ్మి, రూపు పున్నాగయు క్తి ను ♦ రూపగరిమ
దర్శనీయ శిల్పంబు మ♦ధ్యంబు బయలు, పై తళుకుల మేడలు పోలుఁ ♦ బణ్యసతుల

ఉ॥ లోపలఁజొచ్చువారు తమ ♦ లోచనముల్ దగనార్పకుండి సం
దీపితదేహులై సురల ♦ తీరువహింపఁగ, దివ్యలెక్కమేల్
తోఁపికతోఁ బిహారములఁ ♦ దోఁచు విమానచయంబుఁబోలి యె
త్తైపరపైనమేడలు వి ♦ యచ్చరలోకమునంటి భాసిల్ల. ౧౩౪

తే॥ కుందరదనలా చెలులు న ♦ రిందములగు, వీరవరులు యాత్రలుచేయ ♦ వెడలియున్నఁ
గనక రత్న గేహాముల్మలఁ ♦ గ్రమము చెడక, ప్రాఁతధర్మపద్ధతు లెడ ♦ పడక నడచు

తే॥ మింటినంటఁబెరిఁగి మితి ♦ మీఱుకలిమి, కలిగి యున్నతి కాంతియు ♦ నలరుమేడ
లందనింద్య ధర్మప్రభు ♦ లట్లువిభవ, యుక్తులగుచు నుదారులై ♦ యుండ్రుజనులు

చ॥ ఝరములఁబోలి ముత్తెముల ♦ జాలరు లొప్ప మొగుళ్లగుంపులన్
దొరసి ధ్వజాళియున్, మణుల ♦ తోరపురాసులు, హేమరాసులుం
బెరసి మయూరసంఘమన ♦ మెల్లలు రాజిలుమేడ లారయన్
గిరివర సంచయంబనఁగఁ ♦ గీరితికెక్కు మహోన్నతంబులై. ౧౩౭

ధ్వ జ ము లు.

తే॥ అగురుచేఁ బొగచూరి పై ♦ మొగుళులందుఁ, గలిసిపోయిన కేతనా ♦ గ్రములనున్న
శూలసంతతి కాంతుల ♦ జాలుకొనుచుఁ, బగటిపూటనె మెఱుపుల ♦ పగిదిమెఱయు

మ॥ స్తనభారంబును మోవలేనిపగిదిన్ - జవ్వాడు లేఁగౌనుతో
వనితల్ కాళులయందియల్ మొరయఁగా - వర్షించు తద్గేహకే
తనవస్త్రాంచల వాయు ఘర్షణ పత - త్కల్పప్రసూనవ్రజం
బనువందం గయిసేయు తోరణ విధం - బై యుండు రాజిల్లెడిన్. ౧౩౮

తే॥ గిరులఁ గనవచ్చు కదళికా - కీర్ణవసము, పగిది గ్రహామండలమునంటు - ధ్వజపటంబు
లొరయుటంజేసి ఖిన్నత్వ - మొందిక్రుంగి, ప్రతిదినంబును శశి కృశ - త్వంబుఁగొనెడి

సంకీర్ణము.

చ॥ కలవటఁబైఁడి చప్రములె ♦ కాక సుమంబుల మండపంబులున్
గలవటఁ గొల్వుకూటములె ♦ కాక మహోన్నత మందిరంబులున్
గలవటఁ గృత్రి మాద్రి తతి ♦ గాక మణీమయ కుట్టిమంబులున్.
గలవట వట్టి ముంగిళులె ♦ కాక సుధాకిక కాయమానముల్. ౧౩౯

తే॥ వన్నెమీఱిన బంగారు ♦ పనితనంబు, లధికముగఁ గల్గి పే రొందు ♦ న య్యయోధ్య
మెఱుపనఁగ దీపమన సూర్య ♦ కిరణమనఁగ, జోకవెలుఁగ స్వర్గము హేమ ♦ లోకమయ్యె

మ. హరికాంతుల్ తొలివేళఁ దక్కు-వయి మ ♦ ధ్యాహ్నంబునందెక్కు-వై
చర మాహ్నంబునఁ గ్రుంగఁబాఱుటకు నా ♦ చాంపేయ మాణిక్యసం

భరిత శ్రీపుర మోహనాంగి తను శో ♦ భం బొందు భేదంబులే
తిరహా కారణ మయ్యెనంచుఁదగ ను ♦ త్పేక్షింత్రు విద్వత్కవుల్.

ఉ॥ అందపు మేఖలల్ వడుము ♦ లందు ధరించిన స్త్రీలు మేడలం
దొందఁగవేయు ధూపముల ♦ నొడ్డుగ లోఁగొను మేఘపంక్తి యొ
య్యందిగిఁబట్టి యబ్ధియె మ ♦ హోద్ధత వాసన గుస్సు నన్నచో
దందడి నచ్చటం గురియు ♦ ధారల గంధము నేల చెప్పఁగన్? ౧౩౪

ఉ॥ వేణురవంబుఁబోలు ముడి ♦ వే యని కన్నెల తొక్కుపల్కులన్
వీణరవంబుఁబోలు నలి ♦ వేణుల యింపగు ముగ్ధవాక్కులన్
జాణల ప్రౌఢ వాక్కులు ప ♦ సందుగ మద్యము సమ్మ వాడలన్
గాణల నృత్యగీతయుత ♦ క్రమ రవంబును పోలు నెల్లెడన్. ౧౩౫

తే॥ కనుల మిడుఁగుఱుల్ రాల్చెడు ♦ కలభసమితి, నేలఁద్రవ్వఁగా ననుపుగా ♦ బాలురాడు
ద్రవంతలగుచుండు పటులాపు ♦ వానియందు, వారియొడల గంధపుఁబొడి ♦ పడుచు నిండు

తే॥ తరుణు లొక్కటఁజెండ్లాట ♦ తలిరి యాడ, రాలి ముత్యాలు చెదర వా ♦ రలనుప్రోత్స
హించు చెలు లవ్వలికిఁ ద్రోయ ♦ నించుకాంతి, చల్లనై వెన్నెలలు మీఱి ♦ వెల్లివిరియు

చ॥ తరుణులు నృత్యశాలల ము ♦ దంబున నాడుచు నుండ్రు వారి సుం
దర విచల త్కటాక్షశర ♦ ధాటి విటాలి యెదం గరంచు నా
సరసుల ప్రాణముల్ చెలుల ♦ సన్నని కౌనువలెం గృశించుఁ బై
బెరిఁగెడి బాళి మాత్రమది ♦ వీడదు వారి యురోజపద్ధతిన్. ౧౩౮

తే॥ కొన్నివనములఁగ్రొందేనె ♦ గురియుచుండు, మలయపవనంబుచల్లులొప్పు ♦ మందగతుల
నందు విహరింప విరహా తా ♦ ప్తాగ్నినుడుకు, వారి మైదీనలు కృశించి ♦ వాడు వాఱు

ఆ॥ మకర వీణారవము ♦ మద్దెల నాదంబు, చెలుల గీతికలకుఁ ♦ జెలువు నించుఁ
జెలుల తోడ నించు ♦ పలుకాడు చిలుకలు, వినుచుఁ గనులు మూసి ♦ కునుకుచుండు

తే॥అరయ గనయంపునొసలు బిం ♦ బాధరంబు,గలుగు కలుకులు ప్రణయంపు ♦ టలుకనొంది
మృదుపదంబులఁ దన్నఁగా ♦ మేటి పీక, వరుల భుజదండములు జాజు ♦ వాఱుచుండు.

చ॥ పగలునురేయి వేఱుపడు ♦ పద్ధతి గాపమి నాటిలేని యా
నగరమునందు దీపము ల ♦ నం దగి వెల్గెడి పూజ్యరాంధ్ర కాం
తిగల శరీరదీధితులఁ ♦ ద్రిప్పనిచూడ్కులఁ జూడనేమొ? వ్రా
యఁగఁబడు కుడ్య చిత్రములు ♦ నయ్యరే! వ్రాల్పవు కంటిరెప్పల. ౧౪౨

చ॥ జలజ గృహాంతరస్థయు న ♦ చంచల లీల వచించుమేడలం
జెలఁగుచుఁ గాంతు లీనుచును ♦ చీఁకటులం దొలఁగించుపట్టి వం

దుల గల నేతి దీపముల ♦ తోరపుఁగాంతులు గావు రత్నదీ
ప్తుల నికరంబు; కానియెడఁ ♦ బొల్తుల మేని మెఱుంగు వన్నియల్. ౧౪౩

ఉ॥ తాళ మృదంగ కీర్తన వి ♦ తానముతోఁదగు శాస్త్రపద్ధతిఁ
గాల జతు ల్గదించి నటఁ ♦ నం బొనరింతురు నూత్నయౌవనల్
శీలన చేసి యూజతులఁ ♦ జెల్వొగఁజూపుచు నుండునట్టి వ
క్కాళుల మువ్వలండియలె ♦ కావు హయంబుల కాళ్లగజ్జెలుఁ ౧౪౪

చ॥ చిఱునగ వంకురించు నది ♦ చెచ్చెర మిక్కిలి కామవేదనం
బఱపును కాముకావళికిఁ ♦ బాటలగంధుల కౌనులెప్పుడుం
దఱుఁగుచు నుండఁగాఁ దఱిఁగి ♦ తాఁ నురోజము లుబ్బరించుచుఁ
మఱిమఱి హేమ తార మణి ♦ మాలికలఁ ధరియించు బర్వుగఁ. ౧౪౫

చ॥ నడ బెడఁగైన లేవయసు ♦ నల్వ గుఱాలును వాలు మీలు సం
గడులగు గండుఁదేటులును ♦ గంధ గజంబులె కావు తానమా
డెడు పువుఁబోండ్ల నేత్రముల ♦ కెక్కగు చూడ్కులు నొత్తరించి యిం
పడర వెలుంగఁజేయు ♦ జలజాకర సంతతులఁ రకుంబుగఁ. ౧౪౬

చ॥ కనలున నెఱినొకనులు ♦గల్గు మృగేంద్రము లొప్పు కందరల్
పనుపడ నున్నశైలముల ♦ వంటి మదేభనికాయముల్ బయల్
గొను మదధారలం గురియ ♦ లోఁతుగ భూమిని పంకమేర్పడుఁ
గొనకొని వానిలోన ధ్వజ ♦ కూటము రాజులు తేర్లు పూఁడెడుఁ. ౧౪౭

చ॥ పడఁతులు క్రొవ్వారుల్ ముడువఁ ♦ బొఱుఁగ నూడిచి వైచు ప్రాతపూ
వడములు వీథులం గునిసి ♦ పాఁడు మూవుల కాళ్లఁగట్టి యూఁ
పెడిని; పునారతంబుఁ దల ♦ పెట్టు వెలందులు గబ్బిగుబ్బలం
దుడిచి విదుర్చు పంకములు ♦ త్రోవను బాయెడి వారి జార్చెడుఁ. ౧౪౮

తే॥ అశ్వములు గిట్ట లఱుగంగ ♦ నవనీ ద్రవ్వి, వెడలు ధూళిలో రత్నముల్ ♦ వెలుఁగకుండి
ధారణీశ్వర పుత్త్రులు ♦ తాల్చుమేటి, విరిసరులతేనె చిందఁగా ♦ వెలయు నపుడు. ౧౪౯

ఉ॥ వీచును వేఁగిగంద మెడ ♦ వీడక దంతి మద ప్రవాహముల్
వీచును కల్వగంద మెడ ♦ వీడక చామల వక్త్రిబింబముల్
వీచును మేటికాంతులెడ ♦ వీడక బంగరు భూషణావళుల్
వీచును ప్రాలగంద మెడ ♦ వీడక క్రొవ్విరిఁబోండ్ల క్రొమ్మెయుల్. ౧౫౦

చ॥ మునుపె ముసీశ్వరుల్ తొడఁగి ♦ మోక్షద పట్టస సప్తకంబునం
గొనని మహేంద్రపట్టణముఁ ♦ గూర్చి వచింపఁ బనేమి యిచ్చటఁ?

మొనసి సమస్తవస్తువులఁ ♦ బూర్తిగఁ గల్గు నయోధ్యవీథులం
గనిన యనంతరంబ యల ♦ కాపురి యోటమినోప్పఁ బూర్తిగన్. ౧౪౧

ఉ॥ రాజకుమార మండలుల ♦ రంజిల బ్రోఁగును నీరమద్దియల్
తేజమువిూఱు ఖడ్గముఖ ♦దీధితు లెండలు గాయు సర్వదా
భ్రాజిలు రత్నభూషలును ♦ వాసిలుఁ గస్తురి, తారహారముల్
రాజిలు, మాలలన్ మధుక ♦ రంబుల గాన మనూనమై చనున్. ౧౪౨

తే॥ శంఖకాహళ కిన్నరీ ♦ స్వానము తోడ, సుషిర వీణా మృదంగ ని♦స్ఫురిత రవము
మతియు బహునిధవాద్యముల్ ♦మట్టుమీఱి, డంబుమై నబ్ధి ఘోష మ♦డంచుచుండు

సీ॥ మెప్పుగాఁ బరరాజు♦ లొప్పించు కప్పముల్, కానుకల్ లెక్కింపఁ ♦ గడఁగు చోట్లు
హంసయానలు విలా♦సార్థమై నృత్యంబు,లలవాటు లొనరింపఁ♦గలుగు చోట్లు
రాజ కుమారకు♦లోజ నాయుధ విద్యఁ, దెలుఁగుగా నభ్యాస ♦ పటుచు చోట్లు
వేదముల్ నాలుగు ♦ విడువక వల్లించు, విపులచేఁ జాల♦వెలయు చోట్లు.

తే॥ చదివి తర్కించి మతి నిమ♦ర్శనముచేసి, యెఱుఁగఁదగిన శాస్త్రంబుల♦నెఱుఁగుకొఱకు
ననువుగాఁగ విద్వద్గోష్ఠి♦లెనయుచోట్లు, దండిగాఁ గల్గు నాయయో♦ధ్యాపురమున

చ॥ పొలుచు జగామణుల్ తరణిఁ ♦ బోలిప్రకాశము నొందు తోరణం
బులుగల రాజవీథులను ♦ పొదిక బొఱఁగఁజూడ దిక్కులే
యలుపములై కనంబడును ♦ హస్తి మదాంబుఝురుల్ గనర్ఝురుల్
కొలఁదిగఁ దోఁచు గుజ్జముల ♦ గుంపులకున్ జలధుల్ కొలందులౌ. ౧౪౩

చ॥ తమ శిఖరాలిచే మొగులు ♦ దాఁకెడు తోరణ సౌధవీథులన్
రమణుల యాస్యబింబములు ♦ రాజిలఁ దోఁచు వెలుంగు లీనుచా
సుమహితనేత్రపద్మములఁ ♦ జూపుల తూపులు దోఁచు నవ్వి సిం
హాములను పోలు వీరుల హృ♦దంతరమందునఁ గ్రుచ్చిచొచ్చెడున్. ౧౪౪

ఉ॥ బంగరుతేరి నిస్వనము ♦ వాజులగంటలు కింకిణీధ్వనుల్
రంగరు వీరమద్దియల ♦ రావమునో నెనరొడ్డిమ్రోఁగు; హే
మాంగుల పాదనూపురము ♦ లల్లన మ్రోయఁగఁ గన్యకాళి మ్రే
మంగలఁగించు డిగ్గియల ♦ మానుగ హంసలు మాఱు కూసెడున్. ౧౪౫

మ॥ సరసోక్తుల్ పచరించుటన్ గినియుటన్ ♦ సాంగత్యముల్ సేయుటన్
బరిశుద్ధంబుగఁ బాడుటన్ వినుట మే ♦ ల్పన్నిట సీరాడుటన్
తరువల్లీ ఫల పుష్పవాటికల మో♦దంబొప్పఁ గ్రీడించుటన్
ఖికులంగోయుటఁ బాల్ఱుటన్ దివములన్ ♦ వెన్నింత్రు స్త్రీలచ్చటన్. ౧౪౬

తే॥ గిరులఁ బోలిన కరులపై ♦ హరులపైన, స్యందనములపైఁ గ్రీడలు ♦ సలుపుటందు
యాచకుల కష్టములు తీఱు♦నరయుటందు, బ్రోద్దువోవుఁ గొందఱకు నా♦పురమునందు ।

తే॥ కరులఁ గరులఁ బోరించుటఁ ♦గార్ముకంబు, లభ్యసించుటఁ గ్రొత్తహ♦యమ్ములెక్కి-
తిరుగుటఁ బంతియాట మొ♦గ్గిరముఁగూర్చి, చర్చచేఁ గొందఱకుఁబ్రొద్దు♦జరగునచట.

తే॥ విరులఁగోయుట హరిణుల ♦ కరణిఁజేరి, ప్రియులతోఁ దీఁదులాడుటఁ♦ బెదవియెఱుపు
వదల మధువునేఁపించుటఁ♦బగడసాలఁ, దరుణులకుఁ బ్రొద్దువోవుఁ బ♦త్తనమునందు.

కం॥ పరవిన మొగుళులు కడలిని, తఱుచుగ జలమానుక్రియ సు ♦ధాహార్మ్యములఁ
జెరివిన ధ్వజపటము లు తని, వఱి స్వర్గంగాజలంబు ♦ నలలుఱఁ ద్రావున్. ౧౬౨

చం॥ గొనబగు తోరణాల్గలుగు ♦ గోపురముల్ మఱి పైఁడికోటలున్
బొనుపుగ స్వర్గముం గడచి ♦ పోవఁగఁ జోటటలేక నిల్చెనా
నెనసి మహావనీపతుల ♦ యాజమివాటిస కీర్తిరాశిఁ బో
లినవయి నిర్జరావళుల ♦ లీలఁగ సిగ్గిలఁజేయుచుండెడున్. ౧౬౩

చం॥ దొరువులు సానువుల్ దొనలు ♦ తోఁటలు కొండలవాఁగు లంబుజా
కరములు శాద్వలంబులు న ♦ గ్గడ్డలు పఁటలచేలు గొప్పయు
ప్పరిగలు మేటిమైదెముల ♦ పందిరు లొందికగల్గు తావులం
దరవిరి పానుపుల్ తలిరు ♦ టాకుల తల్పము లొప్పు మెప్పుగన్. ౧౬౪

చం॥ కడలియుఁ దేటసీరుగల ♦ కారుమొగుల్ దిగులొంద దుంపుభుల్
జడియుచునుండు వీథులు ని ♦ జంబుగ దొంగిలువారు లేమి నం
దడరిన ద్రవ్యరాసులకు ♦ నద్దికమే కనరాదు దాతలు
గ్గడువుగఁ గీర్తికెక్కరొసఁ ♦ గం గొనువారలు లేకయుండుటన్ ౧౬౫

చం॥ చదువనివారు లేమి మఱి ♦ చక్కఁగనేర్చితి మన్న వారలుం
బొదలరు చూడఁ బాండితిని ♦ బొందనివారునులేరు సంపదల్
పొదుపుగ నన్నిమార్గములఁ ♦ బొల్చుటచేతను బీదవారలున్
వెదకినఁ గానరారు పెను ♦ విత్తముగల్గినవారు లేరటన్. ౧౬౬

చం॥ చదువను విత్తు మొల్కగొని ♦ శాస్త్రచయశ్రుతివేరి శాఖల,
గదిరి తపఃఫలంబులన నలు ♦ క్రమ్మి తలిర్చుచుఁ బ్రేమ మొగ్గలం
బొదలి యపారధర్మమను ♦ పూవులుపూచి సుమాళమన ఫలం
బొదవఁగఁ గొన్న యానగరి♦యొప్పిన వైభవ మేమి చెప్పుమన్.

౪. పరిపాలన పటలము. (౧౨)

ఉ॥ తన్నగరేశ్వరుండు కడు ♦ ధర్మముతోఁ బరిపాలనంబు ను
ద్యన్నవలోక భూముల మ ♦ హామహిమంబుగఁ జేసినాఁడు పె
న్నిన్నగొన్న యీకథకు ♦ నాయక వీరుని గన్నతండ్రి పృ
థ్వీన్నరనాథ నాథుఁడు వి ♦ తీర్ణ సురారి చమూ సముద్రుఁడున్. ౧౬౮

ఉ॥ సత్యము ధర్మముఁ దయయు ♦ శాంతము తెల్వి పరాక్రమంబు సం
స్తుత్యబలంబు దానమును ♦ తోరపు నీతియు నెంచ మంచి సాం
గత్యముఁ మీఁ బొచ్చెమయి ♦ కానఁగనోఁ బెరరాజులం దహో
నిత్యపథానువర్తులయి ♦ నిల్చును తన్నగరాధినేతకున్. ౧౬౯

మ॥ చతురంభోధి పరీత భూతలమునఁ ♦ సత్కీర్తిపాత్రంబుగా
నతులోదారుని స్వచ్ఛదార సలిల ♦ వ్యాప్తంబు గాకుండు హా
సనలంబే నహి వేద-చోదితమహా ♦ ధాత్రీంద్ర దుస్సాధ స
త్కీర్తి సంతానములెల్ల నానిభుఁడు మున్ ♦ గావించి యున్నట్టివే. ౧౭౦

ఉ॥ ఆవిభుఁ డెల్ల వారియెడ ♦ నర్మిలిఁ బూనుటఁ దల్లిఁబోలు మే
లే నిలసిల్లఁ జేయుటను ♦ హెచ్చు తపంబునుపోలు ముఖ్యుఁ డై
భావుక సద్గతుల్ గలుగఁ ♦ బాల్పడుచుండుటఁబుత్రిఁబోలు వి
ద్యౌషధ నౌషధంబగును ♦ జ్ఞానముఁబోలును ధర్మవిజ్ఞత న్. ౧౭౧

సీ॥ అధికమై యుప్పొంగు ♦ సర్వవారాశిని, దానమన్ తెప్పచే ♦ దాఁటినాఁడు
చూడనలవికాని ♦ సూక్ష్మధర్మాంబుధి, నెఱుకయన్ నావచే ♦ నీఁదినాఁడు
వీరశత్రూద్యోగ ♦ భీకరాంభోరాశి, ఖడ్గమన్ నావచేఁ ♦ గడచినాఁడు
సంపల్లసిత మహా ♦ సౌఖ్యసముద్రంబు, తనివియన్ కలముచేఁ ♦ దఱిసినాఁడు

తే॥ వెల్లువల మృగములఁబట్టి ♦ నితతిఁ బణ్యాఁ, సతుల మనసుల నొకరీతిఁ ♦ జక్కఁబడఁజె
జతురుదధివేష్టితావనీ ♦ చక్రమందు, స్థిర యశుండగు దశరథ ♦ క్షితివరుండు. ౧౭౨

తే॥ చక్రవాళగిరిశ్రేణి ♦ సాలములుగఁ, గడలి గంభీరమైన యు ♦ గడ్తగాఁగ
శైలములు రత్నరాసుల ♦ సౌధములుగ, నొప్పు మేదిని యతనిక ♦ యోధ్యఁబోలు

తే॥ రాజుచేతి ఖడ్గము త్రుస్సు ♦ రాలిపోవ, వాఁడిగా సానఁబట్టుట ♦ వలన నఱుగు
విభుల రత్నకిరీటాగ్ర ♦ వితతి పడుట, మాత్ర నతని బంగరు పేర ♦ మద్దె లఱుగుఁ ౨౨

తే॥ పృథివి సర్వమలమి జీవ ♦ వితతికెల్లఁ, జల్లనీడ నొసఁగ నిరుల్ ♦ సాగఁదోలఁ
జక్రి గొడుగను జాబిల్లి - చాలియుండ, నాకసంబున శశియుండు ♦ టధిక మగును.

తే॥ వజ్రకవచి సింహబలుండు ♦ ప్రభుఁడు ప్రేమఁ, బ్రాణముంబోలె జీవుల ♦ నరసికావ

భువిఁ జరాచరకోటికి♦భూవిభుండు, ప్రాణములకు నిమ్మైన దే♦హంబుఁబోలు. ౧౨౬

చ॥ గిరినిభ పీన దీర్ఘభుజ ♦ గెల్పునె పొందెడి యాజ్ఞచక్ర ము
గ్రరుచుల భానుమండలము ♦ కై వడిఁ గ్రాలుచు నున్నతస్థలిం
బొరయుచు నిల్చి నిల్చి యెన ♦ వొందనిదై భువనంబులెల్ల సం
చరణముచేసి జీవులను ♦ చల్లఁగఁ గాచు విశేషపద్ధతిన్. ౧౨౭

ఉ॥ లెమ్మని బీరముల్ పలికి ♦ లీలగ యుద్ధముచేయు శౌత్రవుల్
కిమ్మనలేమిఁ దీఁట యడఁ ♦ గింపఁగరాక యెలర్చుచుఁ మృదం
గమ్మును పోలు బాహువులు ♦ గ్రాలుప్రభుండు సమస్తభూతలం
బిమ్మగఁగాచెఁ జిన్నపొల ♦ మేర్పడఁ గాచెడు బీదపోలికన్. ౧౨౮

౫. అవతార పటలము. (౧౩౮)

ఉ॥ భూవరుఁ డొక్కనాఁ డజుని ♦పోలు వసిష్ఠుని గాంచి ప్రమొక్కి యో
దేవ! మదీయ సూర్యకుల ♦ దీపకులౌ తొలివార లెల్లరున్
భావనచేసి మీచరణ ♦ పంకజముల్ భజియించుచుండ్రు మా
ద్దైవము మోక్షసాధన వి ♦ ధానము ధర్మనిధాన మీరెకా! ౧౨౯

తే॥ తెలియ మాపూర్వులనుకంటెఁ♦గులము మిగుల, వెలుఁగ దుష్కృతి లేకపృ♦థ్వీని భరించి
రిపుడు మేరలేని ధరణి ♦నే భరించు, కెల్ల మీకరుణామృత ♦ వృష్టిఁగాదె? ౧౩౦

తే॥ వెడలె నింతకు నఱువది ♦ వేలయేండ్లు, శత్రుల నడంచి యేలితి ♦ జగతినెల్ల
నాకు వెక్కసరాజక ♦ మై కలంగు, నేమొ? యనుచింత యొండెనా♦యెడఁదఁగలిగె.

తే॥ వరతపోధనులును భూమి ♦ సురులు దుఃఖ, మనుటయే లేక యిన్నాళ్లు ♦మనినవారు
నావెనుకఁ గష్టములు వారి♦నలఁచునేమొ?,యనెడి యొకచింతయేచాల♦నలఁచుననున్ను.

నీ॥ భేరులెల్లప్పుడు ♦ విన్నంటమ్రోఁగెడు, నగరి వాకిలియుర ♦ త్నాలసరుల
పెనుకిరీటమ్మ్మును ♦ విలసిల్లు రాజిట్లు, పలికిన యంత నా ♦ బ్రహ్మసుతుఁడు
క్షీరాబ్ధి నడుమను ♦ శేషశయ్యపయిని, యోగనిద్ర వహించు ♦ యోగినుతుఁడు
హింసయే వృత్తిగా ♦ నెనఁగు రక్కసుల యు, పద్రవంబులు నశిం♦పఁగ నొనర్తు.

తే॥ ననుచు మితిమీఱి వెలుగూర ♦ నలఁగి దీన, వదను లై యున్న నిర్జర ♦ వరుల కనిన
పలుకు లపు డాను పూర్వ్వగాఁ♦దలఁపునందు, దెచ్చుకొనియెను తన దివ్య ♦దృష్టివలన.

తే॥ అమరు లసురులవలనఁ గ ♦ ష్టముల నొంది, యభవు పాదపద్మంబుల ♦ నాశ్రయించి
తెలుప వారలఁజంప నా ♦ వలన వీలు, కాదనుచు వారితోఁ దానుఁ♦గడచి నడచి.

తే॥ మేరుశిఖరి నడుమఁ దేట- మెఱుఁగులీను, రత్నమయ మండపముచేరి—బ్రహ్మకపుడు

వందనముచేసి దానవ - ప్రతతి సేయు, పిడుగు వంటిదుశ్చేష్టల-వినిచినారు. 1౮౪

ఆ॥ ఇంద్రుఁ గొనుచు లంక - కింద్రజిత్తేగిన, నాఁడు తానయతని - వీడుచు కథ
పద్మజుండు చెప్పెఁ ♦ పార్వతీశ్వరునకు, మొదటినుండి యాను ♦ పూర్వగాఁగ.

క॥ తలలు పది చేతు లిరువది, గలిగి తెలివిచెడిన పంక్తి - కంఠుం జంపం
గల నేర్పు మన యెడను లే, దల విష్ణుఁడె వానిఁ దునుము - నని వారలతో. 1౮౭

తే॥ పాలకడలిఁ బరుండి దే - వత్వమొందు, మరకతాద్రిని పోలిన - మాధవునకు
గేలుమోడ్చి వినతిచేసి - కీర్తనంబు, సలుప, ముక్తి జ్ఞానులకిచ్చు - కలుషహారి.

చ॥ కమలవనంబు పూచి శశి ♦ కంజవినోదుల రెండుప్రక్కలం
దమరికఁ జేర్చుకొంచు జిగి ♦ యారిన బంగరు కోడెనెక్కినన్
లమొగులు వచ్చుపోలిక వి ♦ లాసముతో సిరితోడఁ దార్క్ష్యునె
క్కిమధువిరోధి ప్రేమ తుల ♦ కింపఁగవచ్చెఁ బ్రసన్నమూర్తియై. 1౮౯

ఆ॥ గరళకంధరుండుఁ - గమలాసనుండు నిం, ద్రాదులెల్ల సంభ్ర - మాదరముల
నిలిచి పొగడి పొగడి - నెగడు నానందాశ్రు, పూర్ణులగుచు హరికి - ప్రొక్కిరపుడు.

తే॥ తులసిమాలలుగల పాద - జలజములకు, ప్రొక్కి రక్కసు లప్పుడే-ముగిసి రనుచుఁ
గడఁకఁ బ్రేమ మధువునాని -యొడలు మఱచి, పాడిరాడి రిట్టట్టులు - పరుగులిడిరి.

ఉ॥ బంగరు కొండనుండి దిగఁ- బొలు పదోదమువోలె లోకమా
యంగడఁబాపువాఁడు వెల - యక్ష మముగాచెడు తార్క్ష్యనుండి మిం
టుం గొనదాఁకు మండపము - డాయుచు డిగ్గి మనోహరాకృతిన్
సింగపుఁ బెఁడి గద్దెపయి - చెన్నలరార వసించి సంతటన్. 1౯౩

ఆ॥ రాజమౌళి యబ్బు-రంబంది యుండ ప్ర, హ్మాయు మునీంద్రు లమరు -లంతఁ గదిసి
పాపదైత్యులెల్లఁ - బనివడిగావించు నెడరులెల్లఁ దెలుపఁ - దొడఁగినారు 1౯౩

వేల్పులు రాక్షసబాధల విష్ణువునకు విన్నవించుట.

తే॥ అధిప! రానణుండును వాని ♦ తమ్ములాది, గలుగు బలియుర చేత స్వ-ర్గమును భువియుఁ
జలుపఁదగు తపంబులు చేయఁ- జాలకుండె, ప్రబుకు దెరువ్రలేదని యూర్పు-వదలినారు

ఆ॥ అమరు లట్లు పలుక-నప్పుడు జాబిల్లి, రేలపూలు జడధ ♦ రించు భవ్యుఁడు
సంజ్ఞ చేసి వారిఁ - జాలింపుఁడని విష్ణు, వదన మచ్చెచూచి ♦ పలుకఁదొడఁగె. 1౯౫

తే॥ పద్మనేత్ర! రక్కసులు మా -వరబలమున, మూఁడుజగముల హింసించి ♦ ముంచినారు
ఇంకనైన వారల వధి ♦ యింపకున్నఁ, జిటికెలో జగద్ధ్వంసంబు - చేయఁగలరు. 1౯౬

క॥ అనిహారుఁడు విన్నవింపఁగ, వినతులగుచు నమరు లెల్ల - వినుతింపఁగ న
వ్వానమాలి చింతపడకుం, డని వారల తెలలఁద్రుంతు - నడలకుఁ డింకన్. ౧౯౭

తే॥ అయిన నొకమాట చెప్పెద♦నవధరింపుఁ, డమరులెల్లఁ గ్రోఁతులు గాఁగ♦నడవులందు
గొండలందునఁ బుట్టుఁడు-కూటములుగ, ననుచుఁ గరుణమో మలరంగ- ననియెనిట్లు.

తే॥ దానవుల వరముల జీవి♦తముల తోడ, మాఁకులేని యస్త్రములచే ♦ నీఁకుచేయ
జలధిఁ బోలిన చతురంగ ♦ బలము గలుగు, నాజికిం గుమారుఁడనయి ♦ యవతరింతు.

తే॥ వలమురియుఁ జక్రమును బడ♦బొగ్గి నేని, మాడ్చువిసముతో విరివియూ♦మ స్తకములు
గలుగు శేషుఁడు నాకుఁ ద-మ్ములుగఁబుట్టు, వారలాయయోధ్యాపుర -వరమునందు.

క॥ అతఁడిట్లు పలుకఁగా వా, సిత తులసీమాలఁ ధాల్చు - శ్రీవరుఁ డిపుడే
హితముగ ముము గాచె ననుచు,, గుతుకంబున నాడిపాడి♦ కునిసిరి వేల్పుల్. ౨౦౧

ఉ॥ కష్టము వీడెనంచు సుర - కాంతుఁడు మిక్కిలి సంతసించె నా
స్రష్టయు శ్రీగళుండు నమ - ర ప్రకరంబు ముదం బమిలొఁ మా
యిష్టముకూడె హీనదశ - లెల్లను నేఁడె తొలఁగె నంచు సం
తుష్టిని పొందెఁ దార్క్ష్యవడి ♦ తో భువనోదకుఁడెక్కె- లీలమై. ౨౦౨

తే॥ మాప్రభుండట్లు వరమిచ్చి మరలు పిదప, జాంబవంతుఁడు భల్లూక♦జంభభేది
పుట్టె నాయంశమున నల్లె♦పొలుపుతోడఁ, బుట్టుఁ డనియె నిర్జరులకు-మొదటివేల్పు.

తే॥ అంగదుఁడు వాలి నావార-లనుచు వేల్పు, తేఁడసంగ నావాఁడు సు♦గ్రీవుఁడనుచు
నర్కుఁడు వచించెనగ్ని నా-యంశమనుచు, నీలుఁబేరొక్కఁ డమ్మహా-నిలుఁడుచూచి.

తే॥ ఆంజనేయుఁడునాయంశ-మన్నయంత, హరుఁడు నాయంశమాతఁడే-యనియెఁబిదపఁ
దక్కువారలు భువిఁబుట్టఁ - దలఁచినారు, వారిలెక్క యింతని యిడ - మేర కలదె?

మ॥ కరుణావారిధి పంకజోదరుని వా - క్యంబుల్ దలం దాల్చి య
య్యరవిందాసన శంకరాదులు స్వకీ ♦ యాంశంబులం దెల్పఁ భీ
కర కాంతార గిరీంద్ర కందరములం - గ్రవాద్య నాశార్థమై
సురవర్గంబు జనింప నిచ్చగొనుచుం ♦ జొచ్చెక వెసన్ నాకమున్. ౨౦౬

తే॥ మునుపె నడచిన దీయంశ-మని వసిష్ఠ, ముని మంబునఁ దలఁచి, భూ-పునకుఁబలికె
లోకములఁగాచు పుత్త్రుల నీకొసంగు, జన్న మొనరింప మదిని క♦ష్టంబు తొలఁగు.

తే॥ అని వసిష్ఠుఁడు పలుకఁగా ♦ నవని విభుఁడు, కేలుమోడ్చి మునేంద్ర మీ♦పాలఁబడిన
నాకు దుఃఖముల్గలవె? జ ♦ న్నమునకింక, వలయువానిఁదెల్లంబుగఁ-దెలుపుఁడనుడు.

సీ॥ శితికంఠుచేతను - స్తుతియింపఁదగువాఁడు, వేదశాస్త్రములందు - వినుతిగొన్న
జ్ఞానంబు శాంతంబు - సచ్చరిత్రము విన, యంబు మున్నగువాని-యందు విబుధ

విఖ్యాతుఁడగు తండ్రి - విధమునఁజనువాఁడు, పరిశుద్ధులైన దే - వతలతోడ
దనుజదైత్యులఁగన్న - తండ్రికాశ్యపునకు, కొడుకు విభండ కా - ఖ్యుండు తనకు
తే॥ సతని దయనొంది పెరిఁగిన-యమలగుణుఁడు, సర్వశాస్త్రార్థవేత్త ని-శ్చలుఁడు బ్రహ్మ
సముఁడు లోక విజ్ఞానలే- శంబు లేని, వాఁడు హరిణ శృంగము తలఁ-వఁబలువాఁడు.

సీ॥ శేషుని పడగలఁ - జెలువారు భూమిపై మెలఁగు మనుష్యులు మృగములెయను
బుద్ధిగలాఁడు త పోధనుం డారయ నబ్జాసన త్రిపు - రారి వినుత
శాంతాదిసద్గుణ .సంయుతుండగు ఋశ్య, శృంగునిచే వేల్మి - యెసకమెసఁగఁ
బూర్తి గావించినం ♦ బుత్త్రీలు నీకుఁగ, ల్గుదురని యమ్మని ♦ సదయుఁడగుచుఁ
ఆ॥ బలుక నతని పాద ♦ పద్మంబుల కెఱంగి, యాతఁడిప్పుడెచట ♦ నలరు? నిటకు
నెట్లువచ్చుఁ గృత్య ♦ మెయ్యది? యనిప్రభుఁ, డడుగ మానివర్యుఁ ♦ డనియె నిట్లు.

ఉ॥ పూని ధరం భరింపఁదగు ♦ పూజిత సత్త్వుఁడు ప్రేమ సత్కృపా
నూన పదాస్పదుండు నమ ♦ యోచిత బుద్ధిగలాఁడజయ్యుఁ డు
త్తానపదాఖ్యుఁ డొప్పు మను ♦ ధారణినాథు కులంబువాఁడు తా
మానిత రీతి రోమసదు♦మాన్య వదాన్యుని గాంచెఁ బుత్త్రిఁగాఁ. ౩౧౧

తే॥ అతఁడు పాలించు నంగరా ♦ జ్యబునందు, చాలకాలము గాఁగ వ ♦ ర్షంబులేమి
జనులు పలుకష్టముల నొంద♦మనుజవరుఁడు, మునులఁబిలిచి కర్త్తవ్యంబు♦వినఁగఁగోరె

ఉ॥ వారలు ఋశ్యశృంగమని ♦ వర్యుని దెచ్చితివేని వర్షముల్
మేరకు మీఁజీవచ్చునన ♦ మేదినినాథుఁడు చింతనొంది యీ
ధారణి మానవావళి నె ♦ దఁ మృగజన్మము లంచునెంచు పెం
పారు తపోధనాఢ్యు నిట ♦ కక్కట యెవ్వరు తెచ్చువారనఁ ౩౧౩

సీ॥ అర్ధచంద్రాకృతి ♦ నలరారు నొసళులు, నీలంబులౌ దీర్ఘ ♦ నేత్రములును
అరుణాధరములు చం ♦ ద్రాభమౌ వదనంబు, లాణి ముత్తెములపొం ♦ దమరుపండ్లు
బలిసిన బటువైన ♦ వక్షోజ యుగళంబు, తరు ణోచెలులఁ గొం ♦ ద ఱటలేచి
భూమీశ! మేమా త ♦ పోధనాఢ్యుని దెత్తు, మనిన వారల పల్కఁ ♦ లాలకించి

తే॥ అంత వెరు తగరె? హరి - ణాక్షులార! యంచు వస్త్ర భూషల వారి♦ నాదరించి
పొండు కృతకృత్యలై వేగ ♦ రండటంచుఁ, బంప వారలు తేరెక్కఁ ♦ బయలుదేఱి.

తే॥ వగల జిగిగుబ్బఁ జెలఁ మాంద్రు♦మిగులదూర, మేగి ఋశ్యశృంగుఁడువసి యించునెలవు
యోజనం బున్నదని యెంచి-యొక్కఁచోటఁ, బర్ణశాల యమఁడ్రి తా .సముఁబ్రోచె

తే॥ ఆవల విభండకుఁడు లేని - యవను చూచి, ఋశ్యశృంగుఁజేరంగ నా ♦ ఋషివరు మ
తన్నుపోలు మెకములంచుఁ - దలఁచి వారి, కుచితరీతిఁ బ్రియముమీఱ ♦ నం..చెంచె

తే॥ అర్ఘ్యపాద్యాదు లర్పించి♦యాసనమిడి, విశ్రమింపుఁడనఁగ వారు ♦ విశ్రమించి

క్రమ మృదులోపచార వా♦క్యములు పలికి,వడిగఁ దమ యాశ్రమమునకు♦ వెడలినారు.

తే॥ అవలఁ గొన్ని నాళ్లేగఁగా♦నరుగు దెంచి, భువన మోహినుఁ దా వెల♦పూవుఁబోణి
లమృత రుచికంఱెఁ దీపై న♦యరఁటి పనస, మావిపండ్లను దినిపించి ♦ మనసు గూర్చి.

కం॥ మా యాశ్రమంబునకు వి, చ్చేయుండని ప్రార్థనంబు ♦ సేయఁగ నతఁడుఁ
వాయెత్తి మాఱుపలుకక, రోయాఁద్రుర వెంబడిఁ మ ♦ రుల్కొని చనియెఁ.

చం॥ తమ మదివోలె విభ్రమము ♦ తద్దయుఁగూర్చు సమర్థురాఁడు మో
దమున నిదే యిదే యనుచు ♦ దారిని చూపుచు నేగుచుండ మే
లమకము తోడ నమ్మునివ ♦ రాన్యుఁడు వెంబడిఁబోయి యంగదే
శమునట డాయుమున్నె పడెఁ ♦ జాలిన వర్షము భూమి శాంతిలఁ. ౨౨౦

చం॥ వరవలు పెక్కులై వఱలు ♦ పట్టులు గల్గు కొలంకు లేళ్ళులుఁ
శరధులఁబోలె నిండ గిరి ♦ చాపుని కంఠమువంటి మేఘముల్
కురిసెను కుంభవృష్టి; యన ♦ ఘుండగు రాజిదియేమి యంచు స
చ్చెరువునఁ జింతచేసి తెలి ♦ నెఱదగు హేతువు నెమ్మనంబునఁ. ౨౨౧

సీ॥ పంకజాస్యములు బిం♦బఫలోష్ఠములు ముత్తె, ములవంటి రదనముల్ ♦పొగను పోలు
నీలంపు నెఱికురుల్ ♦ నెగడారు జిగిదేఱు, నెలచెలు లనువైన ♦ వెరపుచూచి
మరపించి తేరఁ గా ♦ మక్రోధమోహా ర, హితుఁడై స యాబుశ్య ♦ శృంగకూని
నెరుప వచ్చెఁగా ♦ యని యెంచి యెడలు పూ, రింపఁగా నయ్యంగ ♦ నృపవరుండు.

ఆ॥ వేదవే త్తలైన ♦ విప్రులతోఁ బరి, వారసమితి తన్ను ♦ బలసిరాఁగ
వాద్యవితతి మ్రోఁగ♦ వైభవోపేతుఁడై, నడచె రెండు యోజ♦నములు మున్ను ౨౨౨

ఆ॥ ఇట్టులేగి తావి-యించు వేఱులుగల, వారసతుల నడుమ ♦ బలు తపంబు
రూపుగొన్న కొండ ♦ రూపున నేతెంచు, బుశ్యశృంగ మునిని♦నృపుఁడు గాంచె. ౨౨౩

మ॥ అమితానందము నొంది డెందమున నే ♦ ర్పొబ్బంబుల మోద బా
ష్పము లొక్కమ్మడి వెల్లివాఱ మునికిఁ ♦ సాష్టాంగ దండప్రణా
మము లర్పించి; మహోత్మ జీవములతో ♦ మన్నారమంచుఁ సుదుఃఖ
ఖములం దీర్చితి రంచు రోవెలఁదులఁ ♦ దోన్మానాథుఁ డడ్గింపఁగఁ. ౨౨౪

మ॥ పనివారల్ మునివర్యులుఁ బహుజనుల్ ♦ పార్థివ్యతోఁ జేరఁ గాం
చినయాతండిది వంచనంబనుచు యో ♦ చింపఁ సుపర్వాణులుఁ
ముని కోపంబున కంజ, నొప్పె నతఁడ ♦ బ్భాభీశు సంప్రార్థనఁ
ఘనమర్యాద నతిక్రమింపని తరం ♦ గశ్రీయుతాంభోధి నాఁ. ౨౨౫

ఉ॥ తోలాఅయందు వజ్రనిభ ♦ దుర్దమ ఖడ్గముఁదాల్చినట్టి భూ
పాలుఁ డనింద్య శీలుఁడగు ♦ బ్రహ్మ సముఁ దగఁబెక్కు-సార్లుగాఁ

గేలు మొగిడ్చి వేఁడి తమ ♦ కీడు తొలంగిన తీరు తెల్పఁగా
జాలి మనంబునం దవులఁ ♦ జయ్యన నమ్మునిఁ శాంతుఁ డౌటయున్. 28

తే॥ మోహమడఁచిన సుజ్ఞాని♦ముని వరుండు, ఋశ్యశృంగుండు వేడ్క-మై ♦ నృపవరేణ్యుఁ
గరుణ దీవించి యుపదేశ ♦ కర్ర-లైన, ముని లతో రథమెక్కి య - ప్పురికి నేగె. 29

క॥ నగరము కయిసేసి జనులు, మొగి నెదురు కొనంగ రాజ ♦ ముఖ్యుఁడు మునితో
నగరిం జేరి హిరణ్మయ, మగు సింహాసనము మీఁద ♦ నాతని నునిచెన్. 30

తే॥ చెప్పఁదగిన దేదియు వేఱు ♦ చెలువు లేని, యట్లు తోఁపఁగ నర్ఘ్యపా ♦ ద్యాదివిధుల
నర్చనముచేసి తనకూఁతు ♦ నతుల శాంత, శాంత నొసఁగి వివాహంబు ♦ సలిపి వైచె.

ఆ॥ వలపు దీఱ మేఘు ♦ పంక్తి నర్పింపఁగా, నంగదేశ కష్ట ♦ మంతరించె
శాంత యుపచరింప ♦ సన్ముని తృప్తుఁ డై, యొప్పుమీఱు నచట ♦ నన్న వాఁడు. 31

సీ॥ నావుడు మునివరు ♦ నకు వందనంబొన, రించి నేఁడే వెళ్ళి ♦ ఋశ్యశృంగుఁ
దోడితెత్తు ననుచు ♦ దొరకొని సామంత, నృపులు సుమంత్రాదు ♦ లిష్టజనము
లైన పండిత వరుల్ ♦ మానుగఁ గొలిచిరా, దశరథేశ్వరుఁడు ర ♦ థంబునెక్కి-
దుఃఖసంతతి నేఁడె ♦ తుదముట్టె ననిసుర, వరులు పూవులవాన ♦ కురియ నడచి

తే॥ కాహళాదిక రావముల్ ♦ కడలికంకెఁ, జెలఁగి ఘోషింపఁ బెద్దలా ♦ శీర్వదింపఁ
దలిరుఁ బోఁడులు విజయగీ ♦ తములు పాడ, నరుగుదెంచి తా నంగరా ♦ జ్యంబుచేరె.

చ॥ సుతయశుఁ డైన యాదశర ♦ థుం డరుదెంచు టెఱిఁగి యంగభూ
పతి మది నుత్సుకుండగుచు ♦ భ్రాజితభూషులు వంది మాగధుల్
నుతులొనరింప బాంధవ జ ♦ నుల్ పరివారము గొల్చిరా, మహా
తత విభవాధికుండగుచు ♦ దవ్వుగ నేగెను తా నెదుర్కొన. 32

ఉ॥ వచ్చిన రోమపాదుఁగని - వారనిప్రేమను కోసలేశ్వరుం
డచ్చుగ స్యందనంబు డిగ - నాతఁడు పజ్జలంబు పైఁబడ
హెచ్చుగఁ గౌఁగిలించుకొని - యింపగు మాటల నాడుచుండఁ బె
ద్దచ్చిగతోడ నంగపతి - మానుగఁ జేతులు మోడ్చి యిట్లనున్. 33

చ॥ నిలుకడగాఁగ స్వర్గమును - నిల్పి యశంబును గాంచు మిత్రమా!
తలఁపని యట్లు మీరిటక - దాటున వచ్చుట చూడ నాతపః
ఫల మొకో? మాప్రజల్ సలుపు - భవ్య తపఃఫలమో? మతేదియో?
తెలియఁగదయ్య యంచుఁ దన - తేరునఁ దోడ్కొనిపోయె నింటికిన్. 34

ఉ॥ అంగవిభుండు హాటక మ - యంబగు నంతిపురంబు లోపలన్
రంగరు రత్నమండప వ-రంబున రాజిలు సింహపీఠిపై

సంగతి నుంచి మన్ననలు - సల్పుచు విందులుపెట్టి ప్రేమ ను
ప్పొంగుచు వచ్చు హేతువును - మోదముతోఁ దెలుపంగఁ గోరినఁ. ౩౫

తే॥ తానువచ్చిన కార్యంబు - తగినరీతి, దశరథుఁడు దెల్ప, రోమ పా-ద ప్రభుండు
వినుత శలుని ఋశ్యశృం-గుని యచటికిఁ, పిలుచుకొని వత్తునన రాజు-వెడలె మరలి

తే॥ వేదములు మూర్తిమంతమై-వెలసెననఁగ, నొప్పు మునిఁజేరి యంగరా-జొక్క-వరము
వేఁడ, నతఁడేదియో తెల్పు-తేఁడ! యనఁగ, నాతఁ డిట్లని పలికె న-యంబు మీఱ.

ఉ॥ పావుర పిట్టకై కరుణ - పారము ముట్టగఁ ద్రాసునెక్కి-నే
భూవరుఁ డట్టి సత్కు-ల వి - భూషణుఁ డంచిత ధర్మమూర్తి డై
త్యావళి నాజిఁ దున్మి దివి - జాలయ మెప్పటి నిల్పె నా యయో
ధ్యావని నాథుఁ డేలు పురి - కర్మిలి మీఱఁగఁ బోయి రండఁడక్క. ౩౬

ఉ॥ మంచిది తేరు తె మ్మనఁగ - మానవనాథుఁడు మిత్రు కోరికల్
మించి ఫలించె నంచు నెన - మీఱిన సంతసమంది తేరు తె
ప్పించితి బాలచంద్రసమ - విస్తృత భాల రమాసమాన ప్రే
మాంచితమూర్తి శాంత యరు ♦ దారఁగఁ దోనరుదేర లెంఁడక్క. ౩౭

తే॥ మనుజపతి కేలుమోడ్చి న-మస్క-రింప,మునులు పెక్క-ండ్రు తనచుట్టు-మొనసి రాఁగ
శాంతతో ఋశ్యశృంగుఁడు-సంతసమున, రథమునెక్కి- యయోధ్యకు-రాణనేగెఁ బరం

తే॥ తమ్ముగాల్చి హింసించెడు-దనుజవరుల, నడఁప విష్ణుండు భూమిపై-నవతరించు
ననుచు ధర్మదేవతయు నిం-ద్రాది సురలు,వాద్యములుమ్రోగ మంచిపూ-లై వ్రచినారు

క॥ దూత లయోధ్యాపురమున, కేతెంచి మునీంద్రురాక-యెఱిఁగించిన నా
భూతల నాథుఁడు మీఱిన, కౌతుకమను సాగరమ్ము-కడలులఁ దేలెన్. ౩౮

క॥ అరదము చొర విరిసోనలు, గురిసెను; దుందుభులు పెల్లు-ఘోషించె; మునుల్
విరివిగ దీవన లొసఁగిరి; విరిసెను మొదలంటఁ బాప-వితతులు భూమిన్. ౩౯

సీ॥ పుడమి యదరువుట్ట-బెడిదంపు భేరుల, మ్రోఁతతో దశరథ - భూమివరుఁడు
తన మదింగల దుఃఖ-మను పర్వతంబు ను,గ్గైనది యనియుబ్బి - మానితముగ
గొప్ప తపములెల్లఁ - గూటువలై యక, లంకరూపము దాల్చు - లలివెలిఁగి
జింకతో లును నార - చీరయు ధరియించి, దివ్యుల కష్టముల్ - దీఱియజ్ఞ

తే॥ కర్మము లొనర్చు నేర్పరి - కపుగ వెలయు,వానిబ్రహ్మదండం బాత-పత్త్రమును క
మండలువు గలవానిని - పండుతపము, గలుగువానిని కన్నులఁ-గాంచె విభుఁడు. ౪౨

తే॥ రథము దిగి విభుఁ డతని చ-రణ సరోజ,ములకు మ్రొక్కఁగఁ బాఁజ-పులను తీఁగ
లెలమిఁ బాఁక మాఁటాడు నా-వెలయునతఁడు,చెలఁగి యర్థవదాత్మకు-శీస్సులఁ గాంచె

ఉ॥ ఆ ఋషితోడ వచ్చిన మ-హార్షులు దీవన సేయఁ దోయము
గ్ధారలఁ బోలు దానజల - ధారలఁదోఁగు కరంబుల న్నమ
స్కారముచేసి భూఁపుడు వి- శాల మనోహర నేత్రయుగ్మ మొ
ప్పారెడు శాంతతోడ రథ - మందునఁ దోడ్కొనివచ్చె నాతనిఁ. 36

తే॥ రత్నమకుట విరాజచ్ఛి . రస్కుఁడంతఁ, గమలవదనలు విజయగీ-తములు చదువఁ
జెవులు వాద్యఘోషములచేఁ - జిల్లులువడు, నగరముం జేరేఁ దా ముని - నాథుతోడ

తే॥ పాపమూలంబులౌ చెడు - పనులుచేయు, దొంగలై దుగురం దుంప-దూల్చినట్టి
మునివరుఁడు వసిష్ఠుఁడువేద-మూ ర్తి ఋశ్య,శృంగుఁడును రాట్సభ వెలుంగ-జేరినారు

క॥ ఇహమునఁ బ్రాఁజదువులవలె, మహిమగలుగు ఋశ్యశృంగ-మౌనివరుని దా
బహుమాన పూర్వకంబుగ, మహిపతి యుపచారములఁ గ్ర - మంబుగఁ దేర్చెఁ.

తే॥ ధర్మమును తపమ్మును మేను♦దాల్చినట్లు, వెలయు పరిశుద్ధమూ ర్తి ! మీ♦లలితకరుణ
వలనఁ దరతర మెడలేక ♦ వచ్చు రాజ్య, పాలనము నెలకొనె నాత♦పము ఫలించె.

తే॥ అనుఁడు మునివరుఁ డిట్లను ♦ వనఘు! నీవు, వరతపోధను సాయంబు ♦ వడసినాఁడ
వమల కార్యఁబులే చేయ ♦ నరయ వాఁడ, విట్టి నిను పోలుదురె రాజు♦లెందఁజూని?

క॥ గిరి నిభ చాప భుజా! నను, కరమరుదుగఁ బిలువనంపు♦కార్యము ప్రేయ
స్కరమగు హరిమేధమునకొ, మఱి దేనికొ చెప్పవయ్య ♦ మనుజేంద్ర! యనఁ.

క॥ కడగానని పెక్కేఁడులు, పుడమిని పాలించి నిసుగుఁ ♦ బొందితి సుతులఁ.
బడయనయితి రాచతగవు, తడవి నడపు తనయు నాకు♦దయచేయుము నాఁ. 43.

క॥ భువిమాత్రమె? పదునాలుగు, భువనంబుల నేలఁజాలు ♦ పుత్త్రుల నొసఁగం
దవు మఖము నిప్పుడే యిటఁ, దవిలి నడపు మనుచు ముని ము♦దంబునఁ బలికెఁ.

పుత్రకామేష్టి.

ఆ॥ జన్నమునకు వలయు సామగ్రు లన్నిటి, విరివిగాఁగ దెచ్చి ♦ పేర్చినారు
చక్రవర్తి శుద్ధ జలమున నీరాడి, శాస్త్రయుక్తి నమరు ♦ సాలఁజేరె. 44

తే॥ విధియుతముగ మూఁడగ్నులు♦వేల్చియూహ,తులనొసంగుచుఁ బండ్రెండు♦నెలలుబరప
దేవదుందుభుల్ ప్రమోసెను♦డిజులెల్లఁ, బైనిలిచి తృప్తుల మనుచుఁ♦బలికినారు. 45

తే॥ పదనములు నికసింప దే♦వతలు కల్ప, పుష్పముల దూసిచల్ల న-మ్మునివరుండు
సుతుల నొసఁగంగఁ దగిన యా♦హుతులవేల్చె, నగ్నికుండంబునందు శా♦స్త్రానుసరణి

తే॥ అంతఁజుట్టి మండెడు వహ్ని♦యనఁగనొప్పు, వెండ్రుకలు నెన్ని కనులు♦వెలయు భూత
మొండు సుధఁబోలు నన్నంబు♦నిండుగఁ గల, స్వర్ణపాత్రముతో నటఁ ♦ బైకి లేచె.

తే॥ లేచి యాపాత్రమట నుంచి ♦ లీలతోడ, నందె మఱుఁగయి పో నన ♦ య్యతివరుండు
దశరథుంగాంచి యీయయ్య♦ తంబు నీదు, భార్యలకుఁ దగు రీతిగాఁ♦బంచు మనియె.

తే॥ అతని యాజ్ఞాప్రకారమా ♦ యవనివిభుఁడు, వేశల విసీల గురుకేశ♦ పాశమును వె
లుంగు మోహ మింబొధరం♦బంగుమీఱు,చుండు కౌసల్య కొకభాగ♦మొసఁగినాఁడు

తే॥ కొలఁకులును నదులును వన-ములును హంస, పిండుఁగల కోసలమునకు-విభుఁడు పిదప
మొదటి పద్ధతినే చేత-మొసయు దాన, సగము కై కేయి కొసఁగె ని - ర్జరులు పొగడ.

తే॥ శత్రు భీకర బలయుత - చక్రవ ర్తి, సగమొసఁగె సుమిత్రకుఁ దొంటి - చందమునను
శత్రువులు నశించిర యంచు-శచివిభుండు, తన్ను పోలు దివ్యులతోడఁ-దవిలి యార్వ.

క॥ ఎడమ దెస శత్రువితతికిఁ, గుడిభాగము తక్కు- జీవ - కోటికి నదరఁ
గడమయు సుమిత్రకే పద, పడి యొసఁగెఁ బ్రభుండు ప్రజయుఁ - బరితోషింపఁ.

తే॥ తురఁగమేధ యజ్ఞంబుఁ బు-త్త్రులకుఁ జేయు, జన్నమును సక్రమంబుగా-జరగు పిదప
జగములం గాచు బలశాలి -చక్రవ ర్తి, జనము స్తుతియింప సయ్యాగ-శాల విడిచె.

చ॥ క్రమముగ శాస్త్రపద్ధతిని - కార్యకలాపము పూ ర్తి కాఁగఁ గ
ష్టములఁ గలంగు ప్రాణులును - సంతసమందెను వాద్యఘోషముల్
తుములముగాఁ జెలంగె గుణ - ధుర్యుఁడు కోసల భూవిభుం డపా
రముగఁ గృపాతరంగములు - రాజిల నిల్చెడు కొల్వు చేరఁగఁ. 31

ఉ॥ చేయఁగఁ దగ్గ పద్ధతులు . చెప్పెడు శాస్త్రవిధిఁ విరుద్ధముల్
డాయనిరీతిఁ జేయఁగఁ గ - డంగి రమాపతికిఁ సురాళికిఁ
జేయములౌ హవిస్సుల ను - ద్దీర్ణత నిచ్చి మహీసురాళికిఁ
పాయక హేమవర్షము న - పారముగాఁ గురియించె నిమ్మగఁ. 32

తే॥ రాజులకుఁ బాలనము తోడ - రథ గజాశ్వ, ధన విభూషణాంబరములు - తగినరీతి
నిచ్చి వాద్యంపు ఘ్రోఁతతో-నేగి సరయు, వందు పెంపార నవభృథ - మాచరించె.

సీ॥ భేరులు ఘ్రోణులై - విన్నంట మునుఘ్రోఁగ, బహువిధ వాద్య రా-వములు చెలఁగ
ముత్యాల గొడుగులు - ముదమొప్పఁ బై నిల్చి, నినుపారఁ జల్లని ♦ నీడ నొసఁగ
పలువురు రాజులు - బలసి నల్వంకలఁ, గొలువ వెలలి రాచ - కొలువుచేరి
బ్రహ్మయు సిగ్గిలు - ప్రాఁజదువులగని, యగు గురుపదములు - తగ భజించి

తే॥ దీవనలుగొని గొప్పకీ- ర్తిని వహించు, మునికి ఋశ్యశృంగునకుఁ గే-ల్మొగిచి దేవ!
యో గృతార్థుడఁ నింక నా♦ కేమి వలయు? నంచు నింపుమాటల గౌర-వించి మఱియు.

చ॥ పరమ తపోనిధీ! భవద - పారకృపా మహిమంబుచేత దు
స్తర గురు దుఃఖరాశి కడు - దవ్వులకేగె గృతార్థుఁడైతి నం

చరమరలేక పల్కిన ధ - ర్మాధ్యున కప్డు వికాసమానసుం
డురు గుణుఁడౌ మునిప్రవరుఁ - డొప్పుగ దీవన లిచ్చెఁ బ్రీతిమై. ౨౯

ఉ॥ తక్కుమునీంద్ర సంతతి యు- చారగుణుండగు రాజు భ క్తిమె
ల్మొక్కఁగ దీవనల్ సలిపి - మోదమునొందిన ఋశ్యశృంగుతో
నొక్కటఁ గూడి పైనమయి - రొప్పుగ భూపతి చాలదవ్వు పెం
పెక్కఁగఁ బోయి వీడ్కొలుప - నేగె స్వదేశము ఋశ్యశృంగుఁడుర్. ౨౭౦

తే॥ అవలఁ గొన్నినా ళ్లరుగంగ- నతని సతులు, గర్భములు ధరియించి వి-క్లమము నొంద
మోమువేకాక తక్కంగ-ములును సొంపు, నూనఁ జంద్రసమానలై -కానఁబడిరి. ౨౭౧

శ్రీ రామ జ న న ము.

సీ॥ ఉర్వికి రోమాంచ - మొదవఁ బునర్వసు, కటకముల్ మిన్నంది - గంతు లిడఁగ
మాసరాజము చైత్ర - మాసంబుగాఁగ న, వమి తిథులఁ గౌర-వంబు నొంద
సౌమ్యవారము చాల - సార్థక్య మొందంగ, శుక్లపక్షము మతి - శుద్ధిగాంచ
గరుడ పన్నగ సిద్ధ - గంధర్వ కిన్నర - సాధ్య విద్యాధర - సముదయములు

తే॥ నిత్యసూరులు శ్రేణులై - నిలిచి యుత్స, హించి కోలాహలముసేయ - నెడఁదలోని
కలఁకవిడి ధర్మదేవత - యలరు చుండ, జీవకోటి సంతసమునఁ-జెలఁగుచుండ. ౨౭౨

సీ॥ సకల సద్గుణఖని - సన్నుత చారిత్ర, జనుల మేటి కౌ - సల్యగనిదయు
నొకకాలమునఁ దన - యుదరంబునందు భు, వనముల నణఁగించి ♦ కొనెడివాని
నాల్గువేదములకు - నలువకు మునులకు, మానుగా నెఱుఁగంగ - రానివానిఁ
గాటుక క్రొమ్మెగుల్ - నీటు చూపుచును తే,జోరూపుఁడై వెల్గు - సొగసుకాని

తే॥ అఖిల శుభలక్షణంబుల - కాలవాలుఁ, దుదిమొదలు లేక యెఱుకకుఁ - దోచుశీలు
రాక్షస కులాంతకుని భక్త-రక్షణాఢ్యు, ధర్మసంస్థాపకుని మహో-దార గుణుని ౨౭౩

ఉ॥ మోదముతోడ నార్వసుర - ముఖ్యులు దిక్కుల నింటనిల్చి యిం
ద్రాది దిగీశులున్నమితు - లై యొగి దీవనలీయ వాయువా
మోదముతోడ వీవఁ బొర - పొచ్చెమునుగాంచని కైకపుష్యమిన్.
గాదిలిసూను నొక్కరుని - గాంచెను లగ్నము మీనమొప్పఁగన్. ౨౭౪

మ॥ ఋతుధరోత్థిత వృక్షరాజయుత భూ-భృద్ద్వార దుర్వార ప
ఱతులంద్రుంచిన యింద్ర ముఖ్యదివిజుల్ - కై వారముల్ సేయ భూ
పతి ప్రేమంపుఁ గనిష్ఠదేవి సుతు నొ - ప్పంగాంచె నాశ్లేషతో
జత యయ్యెం గటకంబు పావసముగా - సంపూజ్యమానంబుగన్. ౨౭౫

చ॥ పలుపడగల్ ధరించిన కృ - పాళుఁడు శేషుఁడు మోచు భూమియుఁ
చెలఁగి నటింప వేదములు - చెచ్చెర నాటకమాఁడ గీర్తి రా
జిల హరిరాశికిఁ మఖకు - శీలగుణాన్విత నీలనేత్ర పెం
పలరు సుమిత్రగాంచె సుగు - ణాకరుఁడౌ మఱియొక్కపుత్త్రికుఁ. ౨౭

ఉ॥ ఆడిరి మేనకాదు లసు - రావళి సేల్గె నటంచు నుబ్బుచుఁ
బాడిరి కిన్నరుల్ మధుర - భావములఁ సుధఁబోలు పల్కులఁ
దీఁడిరి పెక్కు-వాద్యములు - ది వ్యలు వ్యోమసు బూరటిల్లఁగా
వేఁడిరి దైవముఁ భయము - వీడి చరించిరి దేవమానవుల్ ౨౮

చ॥ చెలువలు పాటివచ్చి ప్రభు - శేఖరుతో సుతజన్మ వృత్తముల్
పలికిరి సంతసంబునను - పాడిరి యూడిరి బ్రాహ్మణోత్తముల్
దెలిపిరి జన్మలగ్నములఁ - దేరిన సత్ఫలముల్ జగంబునఁ
గలిగిన కష్టసంతతులు - కష్టములొండెడి నంచు నుబ్బుచుఁ ౨౯

తే॥ ధర్మ భాల పట్టముగల - దంతిబోలు, రామునజన్మంబు మేషచై - త్రంబు శుద్ధ
నవమితిథి పునర్వసువు ల - గ్నంబు కటక, ముచ్చగతులు గల్వారు పదు - నొకటవారు

తే॥ తగిన పద్ధతిఁబరికించి - తక్కు-ముగుర, రీతి జాతకములు పైడి - తేకులపయి
బ్రాసి దేవగురుండును - ప్రస్తుతింపఁ, జదివినారలు తత్సభా - స్థానమందు. ౩౦

తే॥ చక్రవర్తి సంతసమున ♦ నరయువునకు, నరిగి స్నానంబుచేసి ధా ♦న్యంబు ధనము
నమితముగనిచ్చి భవ్యవా-ద్యములతోడ, గురునితోనేగి కొమరుల-కొమరుగాంచె.

సీ॥ కాంచియుప్పొంగి రోఁమాంచుడై యేడేఁడు, లుర్వికిఁ-బన్ను లే కుండుఁగాక!
బొక్కసంబుల తలు ♦ పులు తీసివేయుఁడు, యుద్ధంబు లింక లే ♦ కుండుఁ గాక
భూవిభుల్ తమదేశ ♦ ముల కేగుచురుగాక! ధర్మక్రియావృద్ధి ♦ తనరుఁగాక!
తిరునాళ్లచే దేవ ♦ తృప్తి యొప్పెడుఁగాక!, మూఁడువేళల పూజ ♦ మొనయుఁగాక!

తే॥ అగ్రహారముల్ చదుకము-లాలయములు, వేడ్క-వనములు క్రొత్తవి ♦ వెలయుఁగాక!
అనుచుఁ జాటింపఁ జారుల ♦ కాజ్ఞయొసఁగె, నెల్లమీఱిన యెలమి ని ♦ లేశ్వరుండు. ౩౨

తే॥ ప్రభువునాజ్ఞను గొని తల ♦ వరులు మంచి, యేనుఁగులనెక్కి- తుడుములు ♦ సిడ్చికొట్టి
దేశమండెల్లఁ జాటించి ♦ తెలిపినారు, పురుషులును స్త్రీలు సంతోష ♦ శరధి మునుఁగ.

చ॥ క్రమముగఁ బ్రేమ మీఱఁగఁ బ ♦ రంపరలై చెలరేఁగెఁ గేక లొ
క్కమొగిఁ జెమర్చి మేలు పుల ♦ కంబులకుం గులకంబులయ్యె వృ
త్తము వినునెల్లవా రెదురు ♦ దాకొనువారి కొసంగిరెచ్చు ద్ర
వ్యము; భగవంతుఁడే జనన ♦ మందుట వారియెదల్ గ్రహించెనో? ౩౪

చ॥ విరివిగ వీథులొప్పు నల ♦ వీట శెలందులు చేటికల్ చెలుల్
తరుణులు పౌరులుం దమి యె ♦ లర్వగ నూనెయుఁ జందసంబుఁ గ
స్తురియును నేయి గంధవొడి ♦ చొప్పడ వీథులఁ జల్లి మ్రుగ్గులక్
మురువుగఁ దీర్చి పండుగలు ♦ మోదముతోఁ గొనియాడి రత్తఱిక. అరగి

తే॥ ఇట్లు పౌరులు మదినిండి♦యెల్లమీఱి, వెల్లివిరియు మోదముతోడ♦వీఁగి యుబ్బి
తనువు లెఱుఁగక పండ్రెండు♦దినములుండ, శిశువులకుఁ బేరు వెట్ట వ♦సిష్ఠుఁ డుంచె.

నామకరణము.

తే॥ మొసలి పోరుటచే డస్సి♦పూర్వ జన్మ, పుణ్యమునఁ గజేంద్రుం డాది♦మూల! యనఁగ
వచ్చి యపుడె కాచిన నిత్య♦వస్తువునకు, రాముఁడను పేరు వెట్టె దూ♦రంబు చూచి.

తే॥ వ్రతములం దెల్పు వేదశా♦స్త్రములయందు, నిత్యవస్తువు నఱచేతి ♦ నెల్లిఁ బోలె
నెఱిఁగిన ముసీంద్రుఁ డవ్వలి♦చిఱుతవాని, కిడియె భరతుఁడ్ఢ నామంబు♦ నెడఁదనెంచి.

తే॥ పుట్టినప్పుడె వంచకుల్ ♦పొలిసినారు, సురలు బ్రదికిరి దుఃఖంబు ♦ ధరణి నీఁగె
ననుచుఁ గాంతి సొగసు బల♦మమరు బుడుత,కమరిచెను లక్ష్మణాఖ్య సా♦ర్థముగ వెలయ

తే॥ ముత్తెములె యొకబిడ్డ రూ♦పును వహింప, నందు చెందామరలు విరి♦యంగ నొప్పు
సొబగు గల్గు నీజ్యోతిచే♦ర్రుకు-నెల్ల, పగ లటంచు శత్రుఘ్నుఁడ్ఢ ♦ ప్రఖ్యయుంచె.

ఉ॥ పొల్లగు మార్గ మింతయును ♦ పొందని పుణ్యుఁడు వేదపద్ధతిఁ
బిల్లల పేరు వెట్టఁ బృథి ♦ వీఁతి చేతులనుండి దానమ్ఁ
వెల్లువ లుప్పతిల్లి తగ ♦ నిర్మల నిర్గుణ నిత్య తత్త్వముం
జల్లగఁ గాంచు మానస వి ♦ శాల తరాబ్ధుల నించె సత్తఱిఁ. అరగి

ఉ॥ నల్లని కల్వ లెట్టి నలి ♦ నంబులు నోజ లిఖించు తీరునం
జెల్లు మనోజ్ఞతం దనరు ♦ జ్యేష్ఠునియం దె మహేశ్వరేశ్వరుం
డెల్లకు మీఱు ప్రేమము వ ♦ హించె శరీరము ప్రాణ మెప్పుడే
నొల్లవు వేఱువేఱుగ నొ ♦ కొక్కటి నిల్వఁగ నన్న చెన్నునఁ. అరగి

మ॥ అమృతం బొల్కెడు తొక్కుపల్కులు బెడం - గొ తప్పుటడ్గుల్ క్రమం
బమరంగా నలవాటు గొంచుఁ దమి వా ♦ యం బుట్టు నాదిత్య చం
దమునఁ శబ్దముచేతనే యెదుఁగు వే - ద ప్రక్రియఁ భూమి దే
వి మనస్సంకటముల్ నశింపఁగ వెసం - బెంపొంది రప్పు త్రిక్కుల్. అరగి3

క॥ నెలతొల్పుఁ బోల్వసిష్ఠుం, డలరుచుఁ జౌలంబు నుపన - యము జరపి యీ
కొలఁది యనరాని నిలుకడ, గలుగు శ్రుతులు శాస్త్రములును-క్రమముగ నేర్పెఁ.

సీ॥ హారుల నెక్కుటయును - కరుల నెక్కుటయును, తేరుల నెక్కుట నారఁనేర్పి

తక్కిన విద్యలఁ - దగు పద్ధతుల నేర్పి, పగఁ జయింప వీ - లగు శరాస
నాది వివిధ సాధ - నాళిఁ బ్రయోగించు, పద్ధతు లలవాటు - పఱచుచుండ
నాదిదేవుని యంశ -మగు రాముఁ డనుజుల, తోడ వర్ధిలుచుండఁ- దొడరి మునులు.

ఆ॥ భూమిదేవి సురలు ♦ పురవాసులును తమ, వ్యథలు దొలఁగెఁ బుణ్య ♦ పాప రూప
కర్మమెల్లఁ బోలిసెఁ ♦ గడఁకతోఁ నీ -చోటు, వదల మనుచు నటకు ♦ వచ్చుచుండ్రు

సీ॥ భూదేవి నోచిన ♦ పుణ్య ఫలంబుల, నెల్ల వారలు గాంచి ♦ యఱుఁగుపట్లు
శ్రీరామలక్ష్మణుల్ ♦ చిత్తముల్ రంజిల్ల, గ్రోవి తంతువువోలెఁ ♦ గూడిమాడి
నదులందు మేఘముల్ ♦ నడయాడు నృనముల, విహరించుచుండురు♦ వేడ్క మెయిని
భరత శత్రుఘ్నులు ♦ వరమైత్రి జత గూడి, కడలేని విద్యలఁ ♦ గఱచునపుడు

తే॥ స్యందనాశ్వగజారోహ ♦ ణాదులందు, విహరణాదులందు భుజించు ♦ వేళలందు
నొక్కటుణమైన నెడఁబాయ ♦ కుండువారు, కడఁక మమ్మేలు రామల♦క్ష్మణులఁబోలె

చ॥ పరిమళవాయువుల్ పరవ ♦ ప్రాంత వనంబులకేగి చల్లనౌ
కరుణవసించు సన్మునులఁ ♦ గాంచి ప్రమోదమెసంగ సంజలఁ
మరలుదు రాయయోధ్యకుఁ గు ♦ మారులు నల్వురు వారిఁగాంచి త
త్పురజను లుల్లసిల్లుదురు ♦ పొంగుచు వానను గాంచు పైరునాఁ. ౨౯

చ॥ అబలలు వారి దొడ్డ చను ♦ లట్లు వెలుంగు బలంబుగల్గు వీ
ర బలులు, వారిచుట్టములు ♦ రంజిలి వారి యెడంపలందు ప్రే
మ బలియనుండు దైవముల - మాటికి వేఁడుచునుండ్రు రాఘవుల్
ప్రబల చిరాయు రున్నతుల ♦ వర్ధిలఁగాఁ దలిదండ్రులంబలెఁ. ౨౮

చ॥ శ్రుతి నికరంబుచే నయినఁ ♦ జూడఁగ దుర్లభుఁడైన రాఘవుం
డతనిని వెంట నంటి తిరు ♦ గాడెడు లక్ష్మణుఁడుఁ చరించు-చో
రతనపుఁ డెంకియుఁ మొగులు ♦ రక్తకుశేశయ పంక్తిఁబూచి దే
వతల నగంబుతోఁ సరుగు ♦ వైనమ యచ్చముగాఁ గనంబడుఁ. ౨౯

చ॥ నెఱుస మమ్మ్మగాచు నవ ♦ నీపతి రాముఁడు నవ్వుమోముతోఁ
దనకెదురైన పౌరుల ము ♦ దంబునఁ గాంచుచుఁ గృత్యమేది? యొ
ప్పని చెప్పుగేదియుఁ మదిని ♦ బాధ యొనర్పదుగా? సతీమణుల్
వినయ గుణాఢ్యలా సుతులు ♦ వేడ్కమెయిఁ సుఖులే కదా యనఁ.

ఉ॥ మామక పుణ్యరూప! నిను ♦ మాప్రభుగాఁ బడయం గొఱంత యొం
డేమియులేక యుండు టకు ♦ దే? వచియింపఁగ నేల? మా యసు
స్తోమము నేడు దీవ్రులుగఁ ♦ జొప్పడు భూతలమెల్ల నేలు మా
స్వామివి సౌఖ్యదాయివయి ♦ సమ్మతిఁ బెక్కగు బ్రహ్మకల్పముల్. ౩౦

చ॥ అనియిటు తత్పురీజనము ♦ లర్మిలి నాతని కీర్తి నిండఁ గీ
ర్తనములు సల్పఁ దమ్ములు ప ♦ దమ్ముల చాయ వసించి సంస్తుతుల్
పొనరుప సర్వలోకులకుఁ ♦ బూజ్యులు నాయకులౌ త్రిమూర్తులన్
దనదగు నాజ్ఞ పద్ధుగుణ ♦ ధాముఁడు రాముఁడు భూమి వర్ధిల్లఁగ. 30౭

తే॥ రాజరాజగు దశరథ ♦ రాజమౌళి, ధరణియెల్ల నేకాతప ♦ త్త్రంబు నీడఁ
దనర జయభేరిమ్రోఁత రో♦దసియునిండ,మునులుపొగడ నానందాబ్ధి♦ మునుఁగుచుండ

౬. అర్పణ పటలము. (౨౪)

చ॥ సనలుతలిర్చు కల్పక వ ♦ న ప్రభ మించెడు స్వర్గ పత్తనం
బున వసియించు నెల్లరును - పొందికఁ జేరెడు శంక గొల్పి నె
మ్మనమున కూహకందక య - మర్త్య జగంబునకంటె నున్నతిం
బొనరిన రత్నమండపము ♦ పొల్పు వహింప నరేంద్రుఁ డుండఁగన్. 30౮

తే॥ అమల మార్దవ భూరి సిం ♦ హాసనమున, రమణ నుండు భూపతిని చా♦రణులుగాంచి
యింద్రుఁడని తొట్టితొలి సంజ ♦ యించి పిదప, వేయికనులు లేవని శంక♦వీడినారు

కౌశికుఁడు దశరథుని గాన వచ్చుట.

చ॥ జగములఁ బ్రాణులన్ సురల ♦ సారసగర్భునితోడ వేఱుగా
నెగడ సృజింప నెమ్మదిని ♦ నిట్టలుకన్ మొనకట్టినట్టి ప
ద్దుగలుగువాఁడు బ్రహ్మఋషి ♦ దుర్దమ సింహపరాక్రమాఢ్యుఁ బు
ణ్యగుణ విభూషణున్ దశర ♦ థావని నాథుని గాన వచ్చినన్ 30౯

చ॥ గురుమతిఁ బద్మసంభవుని ♦ కూర్మి నెదుర్కొను నింద్రుపోల్కి, భూ
వరుఁ డురమందు దాల్చిన ప్ర ♦ భా మణి హారము సూర్యుఁబోలె నం
బరమును కాంతిమంతముగ ♦ మార్పుఁగ వైళమలేచి, యమ్మునీ
శ్వరు పద పంకజంబులకుఁ ♦ జూఁగిలి మ్రొక్కి సభక్తికంబుగన్. 31౦

ఉ॥ మ్రొక్కి యనామయం బడిగి ♦ భూరిమణీమయ సింహపీఠిఁ బెం
పెక్కఁగ నుంచి పాదముల ♦ నిచ్చ భజించుచుఁ గేలుమోడ్చుతో
మ్రొక్కి మదీయ పాపములు ♦ శుద్ధ చరిత్రులు మీరు వచ్చుటన్
నిక్కము నేను ధన్యుఁడ ము ♦ నీప్రవరా! సరివారిలోపలన్. 31౧

ఉ॥ మోదముతోడ నేవలచి ♦ మ్రొక్కుటకున్ దగునట్లు మీర లెం
తో దయనిట్లు రాఁగతము ♦ యోచనచేసిన దేశభాగ్యమా?
కాదు; మదీయసత్కృతులు ♦ కారణమా? యనఁగాదు నాదు; మం
త్రోదిత పూర్వభూవరుల ♦ యుత్కట పుణ్యఫలంబె యయ్యెడున్. 31౨

సీ॥ అనుచు భూవరుఁడు ప్రి ♦ యంబు లాడిన గాధి, నందనుం డిట్లను ♦ నయను మీఁటి
శత్రు విమర్దన ♦ శాత కృపాణ ద, ష్టోణహా స్త! సనుపోలు ♦ మునివరులును
త్రిదివవాసులు నొక ♦ దెప్పరంబును పొంది, రేని నిక్క-ము వచి ♦ యింతు వినుము
హసిత సమ స్త మ ♦ హోద్రి విలాసంబు, వెల్లని చల్లని ♦ వెండి కొండ
తే॥ పాల సంద్రంబు పద్మజు ♦ పట్టణంబు, కల్పక వికాస భాసి స్వ ♦ ర్గంపు నగరి
యింపు గులుకు మేడలుగల ♦ యీ యయోధ్య, తక్క- వారికి వేఱొక్క-♦దిక్కు- గలదె?

సీ॥ రాజ శిరోమణీ! ♦ రమణీయ కిసలయ, ప్రచయ సుందర సుర ♦ పారిజాత
వృష్టింబు గందంబు ♦ వీ చుచు మధుకణం, బులు బొట్లు బొట్లుగా ♦ నొలుకుచుండఁ
జల్లనౌ నీడ వి♦శ్రాంతిఁ జెందుట వీడి, నీ యెక్క-టి గొడుగు ♦ నీడఁజేరి
తమ కొఅంతలఁదెల్పి ♦ తగు సాయ మర్థింపఁ, గులగిరి నిభభుజుఁ ♦ క్రూరచరితు
తే॥ శంబరానురుఁ గులముత్రోఁ♦ జావఁ బొడిచి, వశము గావించికొని నాఁడు ♦ వాసవునకు
నీ వొసంగినదే కాదె ♦ నేఁడుగూడ, నతఁడు పాలించుచున్నట్టి ♦ యమరజగము.

కౌశికుఁడు యజ్ఞరక్షణార్థము రాముని గోరుట

చ॥ నలువుగ భేరి వాద్యము ల ♦ నారతముం జగడించుచుండు మో
సల గల భూవిభుండు ముని ♦ చంద్రుని వాక్యము లాలకించి ము
జ్జలధి మునింగి పొంగి ఋషి ♦ సత్తమ! రాజుగనుండి పొందు స
త్ఫలమును గంటి నింకఁ జలు ♦ పందగు దాని విధింపుఁ డర్మిలిన్ 3౧౨

చ॥ అనవుడు మౌని యిట్లను జ ♦ నాధిప! నేనొనరించు జన్నమున్
బనివడి యోగి వర్యుల త ♦ పంబున క య్యరిషట్క-ముంబాలెన్
దనుజులు విఘ్నముల్ చలుపఁ ♦ దార్కొ-ను వారలు, దాని మాన్ప నీ
తనయులలోన జ్యేష్ఠుని ము ♦ దంబున నా వెనువెంటఁ బంపుమా. 3౧3

సీ॥ అని ప్రాణమర్థించు ♦ యమునికై వడి వేఁడిఁ, తపియింపఁజేసిన ♦ తపసి పలుకు
నెఱుకు నాటఁగ నీఁచె ♦ నెఱవిన పుంటిలోఁ, గొఱవిదూర్చిన యట్లు ♦ గ్రుచ్చి చెవులఁ
గాఁడినయంతన ♦ కాలదండముఁ బోలు, నాయుధపాణియై ♦ నవనిభ ర్త
మనసునఁ బొడమిన ♦ పెనుచింత పట్టి వె, ల్వలికిఁద్రొబ్బఁగ ప్రియ ♦ ప్రాణ వితతి
తే॥ ఉదరి డోల కరణి ♦ నూఁగగఁ జనుపాంధుఁ, డెడను నేత్రములను ♦ పడసి మరల
నవియ నవసి కుములు ♦ ననువున మిగుల సం, తాప మొంది కుందెఁ ♦ దల్లడిల్లె.3౧౪

సీ॥ పెర యూరుక్రియఁ దేనె ♦ కురియు సుగంధ మా, లిక ధరించిన ప్రభుఁ ♦ డొక విధముగఁ
జింతను మది నడం ♦ చి కొని కౌశికుఁ గాంచి, యిట్లను ముని వర్య! ♦ యితఁడు బాలుఁ
డకృతాస్త్రుఁ డిదియ మీ ♦ యజ్ఞ మనే విను౦డు, గంగాధరుండును ♦ కమలభవుఁడు
నిర్జరేశ్వరుఁడును ♦ నిలిచి యొక్కొ-క్కరై, గుమి గూడియేనియుఁ ♦ గూర్చునట్టి

ఆ॥ విఘ్నతతికి మాఱు విఘ్నంబుచేసి ని, ర్విఘ్నముగ నొనర్తు ♦ వేల్మి మీకు
బాలు మాట మాని ♦ బయలుదేఱుండు మీ, వెంట నిపుడ నేన ♦ నెడల వత్తు. కౌశి

సీ॥ పరమేష్ఠి సృష్టికిఁ ♦ ప్రతిసృష్టి చేసిన, కౌశికుఁడతఁ డా ♦ క్ష్మ్మ వినుచుఁ
బెను కిన్క–తో లేవ ♦ విబుధులు ప్రళయ మం, చును కాదనుచు శంకఁ ♦ జొచ్చినారు
రవి మండలం బంబ ♦ రంబున మఱుఁగయ్యెఁ, గీలఁతనొందిన ♦ గంబులెల్ల
దిక్కు–లఁ దిమిరంబు ♦ నిక్కి–కావులు గప్పెఁ, గుల ఫర్వతంబులు ♦ చలనమొందె.

తే॥ మునికిఁ గనుబొమల్ నొసటిపై ♦ ముడులునడియెఁ, బెదవ్ర లదరెను జేగుఱు ♦ బెరసి కనుల
నిప్పుకలు రాలె సభయెల్ల ♦ నిలుకడ చెడె, తోడనే సవ్వ సైతము ♦ దోఁచెనంత.

తే॥ ఇంతయును వసిష్ఠుఁడుగాంచి ♦ శాంతిఁబొందుఁ, డనుచు గాధేయువేఁడి జ ♦ నాథ్యుతోడఁ
బలుకు సుతునకుఁ బొందింప ♦ నలనికాసి, మేళ్లు వచ్చుకాలము నాఁప ♦ మేరయగునె?

తే॥ వానకురియంగ వెల్లువల్ ♦ పఱువులెత్తి, యంబునిధిఁ జేరుచందాన ♦ నలవిలేని
యఖిలవిద్యలు తమయంత ♦ నరుగుదెంచి, నీకుమారుఁ జేరెడి వేళ ♦ నేఁడు కలిగె.

తే॥ అనుడు కులగురు వాక్యంబు ♦ లాలకించి యూజి విజయశీలుం డాజి ♦ యరిగి రాముఁ
బిలువుఁడన భటు లేతెంచి పిలుచునంత, బుద్ధిమద్వర్యుఁ డరుదెంచి ♦ పొంత నిలిచె.

రామలక్ష్మణులు కౌశికువెంటఁ జనుట.

ఉ॥ తమ్ముని తోడ వచ్చు గుణ ♦ ధాముని రాముని చూపి మూని ర
త్నమ్మ! మదీయ పుత్త్రికలకుఁ ♦ దండ్రిని మేలగు తల్లివీవె ప్రే
మమ్మున నొప్పగించితిని ♦ మానుగఁ గావుఁడు వీరిచేత మీ
కెమ్మెయి కార్యనుల్వలయు ♦ నెల్లను గైకొనుఁడంచు నిచ్చినన్. 3–౦

చ॥ విమలచరిత్రుఁడైన ముని ♦ వీరుఁడు భూవరుఁ డొప్పగించు నా
సుమతులఁ గాంచి మున్ను మదిఁ ♦ జొన్పిన కోపము వీడి ప్రేమతోఁ
దమిఁగొని దీవనల్ సలిపి ♦ దగ్గఱి పుత్త్రికులార! మేటి జ
న్నము మన మూని పూరితి యొ ♦ నర్తమ? యంచుఁ జనం దొడంగినన్.

చ॥ జగములఁ గాచు రాముఁడు ని ♦ శాత కృపాణము సవ్యపార్శ్వమం
దు గడఁకఁదాల్చి గొప్ప మల ♦ దోయిని పోలిన యున్నతంపు దో
ర్యుగమున సత్యధర్మముల ♦ యొప్పు వహించి కొఅంతకాని యా
శుగ యుత తూణముల్ చెరివి ♦ సూటిగఁ దాల్చె జయిష్ణు చాపమున్.

తే॥ తన్ను పోలిన తమ్ముఁడుఁ ♦ దాను జనకు, తీపిప్రాణముల్ వెలి బైలు ♦ దేఱు కరణి
నియతు గాధేయు వెన్నంటు ♦ నీడ యోలెఁ, గాంచనమయ దుర్గంబులఁ ♦ గడచి చనియె.

చ॥ వరములు వెల్లివోవక త ♦ పం బొనరించెడు వారు చేరు ని
ర్జర నగరంబులుఁ సవతు ♦ రాని పురంబును దాఁటి నృత్య మం
దిర నట దంగనా పద వ ♦ నేజ రట ద్వార కింకిణీ సమా
భ్యరు రుత హంసయు క్త సర ♦ యూనదిఁ జేరిరి వార లంతటఁ. ౩౨

సీ॥ చెఱుకులు గాలికి ♦ నొరయఁ దగిలి పోక, భ్రమాకులఁ గాఁతిన ♦ మధురసంబు
గనిమలఁ బొరలు మా ♦ గానులఁ దిరుగాడు, హరిణాక్షులునఁ కృశో♦ దరలునై న
పొలఁతులు పొలుపార♦ముడిచి యల్లిన దీర్ఘ, కుంతలములఁ బోలు♦కొమరుఁ దేంట్లు
వసియింప నిరవై న ♦ వనమొండు గని యందు, తడసి చూరాతిరి♦ విడిసి యవలఁ.

తే॥ బెను మొగుళ్ళ తండములు కొ♦మ్మునఁగలిగి,ముఖపటముగల దంతినా♦ మొనయు నుదయ
శిఖరి శిఖరంబు మీఁదికిఁ ♦ జిలుకరంగు, వాజు లేడెక్క నది దాఁటి ♦ పయనమైరి.

చ॥ క్రతుభుజు లెప్డు నాలుకలఁ - గైకొను నాహుతిసేయ నిమ్ముగాఁ
గ్రతుముఖమందు లేచు పొగ - క్రమ్మిన యొక్కవరంబుఁ గాంచి స
మ్మతిఁ బురుహో త్తమో త్తముఁడు - కౌశ్మపతి పుత్త్రుఁడు రామచంద్రుఁ డో
యతివర! యీవనం బెవరి - దర్మిలి నాకు నెఱుంగఁ జెప్పవే. ౩౬

౭. తాటకవధ పటలము. (౨౬)

కవిరాజ విరాజితము.

అసవుడుఁ గౌశికుఁ డిట్లను మారుఁ డో - కప్పుడు మోహనబాణము నీ
శుని పయి నేయఁగ నాతని నిప్పులు - జొబ్బిలు నేత్రమునుండి మహా
శని క్రియ లేచిన యగ్నిదహింపఁగ - సారగు వాని శరీరము మం
డిన యదికోలె నసంగుఁడె యయ్యెఁ గ - డింది మగండగు కంతుఁ డిటఁ. ౩౭

తే॥ భవుఁడు మదనుని దహియింప♦వానియొడలు, బూదియై యిటఁ జిదుటఁ♦బోలిచె నిద్ది
యంగదేశంబనెడిపేర ♦ సార్థకముగ, విశ్వవినుత సుగుణచయ! ♦ వేదనిలయ! ౩౮

ఉ॥ ఆశయుఁబాశముఁ బొదలి - కంట నశింపఁగ జన్మదుఃఖముల్
నాశమునొంద దత్త్వమున - నారత చింతనసేయు జ్ఞానులే
యీశు భజింతు రట్టి యగ - జేశుఁడె యిందు తపించె నన్న నీ
దేశ మహత్త్వసంపద ను - తింపఁగ నెవ్వరికేని శక్యమే? ౩౯

చ॥ అని ముని పల్కఁ నచ్చటికి ♦ నచ్చెరువందుచు నేగి సంతసం
బున నెదురైన సచ్చరిత ♦ ముఖ్యధనంబుగఁ గల్గు మానులఁ
గని మది సంతసించి గుణ ♦ గణ్యులతో నట నాఁడు వుచ్చి వే
యినుఁ డుదయాద్రి నెక్కఁ తతి ♦ నేగి మరుస్థలిఁ జేరి రొక్కటఁ. ౪౦

మరుభూమి వర్ణనము.

మానిని॥ భానుఁడు మేదిని సారము పూర్తిగ - బాగుగ లాగఁ దలంచి పనిం
బూని జయధ్వజమెత్తి చరించెడు ♦ పోఁడిమి గ్రీష్మమె కాక మఱే
దేని బుతుస్థితి లేమి నిటుల్ జ్వలి ♦ యించు వాతాశనుఁడే మొగి నా
హీన పరిస్థితిఁగాంచ నెదం దపి - యించును నిర్వ్రీడుచుం గనులల్. 33ఁ

కవిరాజు॥ ఉడుకును జిహ్వాయు నచ్చటి వేఁడిమి ♦ నొయ్యఁ బూర్తిగఁ జెప్పినచో
నుడుకును పర్వీన చీఁకటి, యండము - లుప్పర మారట మొందును వే
యుడుకును సూర్యుఁడు పుట్టినచో మఱి - యు-క్కును మించులు పిడ్గులు పై
నుడుకు సమస్తము నన్న మఱెయ్యది ♦ యుత్తల మందక యుండు మహిన్?

చ॥ కదనమునందు శౌర్యమున - ఖడ్గ శరాదిక సాధనంబులం
బొదలుచు బాణ వర్షమునఁ - బోరెడి నేరుపు లేని వంచకుల్
గదురుచు కుట్టచేఁ బరువు ♦ గర్వముఁ గోల్పడు వీరవర్యు నె
మ్మది బలెఁ దాప మాఱికయె ♦ మండుచునుండు సతంబు నచ్చటన్ 333

ఉ॥ అవ్వల భాగమం దరయ ♦ నాకులు రాలి మొదళ్లు, భూతముల్
సవ్వడి నోరు విప్పుకొను ♦ చావ్పునఁ జీలిన వృక్షరాజముల్
చివ్వున వంశముల్ ప్రియులఁ - జిందిన ముత్తెములున్ ఫణిస్ఫటల్
నెవ్వడి ప్రీల నివ్వటిలి ♦ నిండిన కెంపులు నుండు దండిగన్. 33ర

మ॥ ధరణీదేవియుఁ బోవఁజాల డెటులున్ ♦ దత్కాసముల్ వీడుచుం
బరువుల్ వాఱ దరణ్యదేవతయు నా - భంగంబులంబొందు సం
ఒర వీథిన్ రవితేరు పాఱ దటఁ బ - ర్వం జాలపుఁ మేఘముల్
నెరయంజాలదు చల్లగాలియు నసం ♦ జిత్రంబు కావర్తనన్ 33ఒ

ఉ॥ ధారణి బీటవోఁ గనుల - దంష్ట్రలనుండి నెపాగ్నిఁ గ్రక్కుశే
షోరగ శీర్ష రత్న కలి-కోత్కర కాంతులు బీటనుండి తో
ల్కారు మెఱుంగు లట్లు వెడ - లం గనుపట్టె ధరిత్రి దేనికిం
దీటని మేనిపుండ్ల వెలి - దేఱడి యయ్యని సీచుకై వడిన్ 33ఓ

చ॥ అడఁపఁగరాని యూఁకట మ - హావ్యధనొందెడు పెద్దపాము తా
నెడమున నోరుఎప్పఁగ, ది - నేశుని తీక్ష్ణ మయూఖపాళిచే
నుడికిన దంతియొండు తల - నొక్కట దాఁచుకొనం దలంచి పే
రడలుస గీఁకవెట్టుచుఁ ద - నంతఁ జొరంబడు సేడ యన్మతిన్ 33ఔ

చ॥ అనుపమ తీక్ష్ణ మూర్తియగు - నగ్ని మహోశయుఁడేలు నయ్యెడా
రిని గల కాకముల్ కరులు - ప్రేలుచు నాశిలి సల్ల బొగ్గులై

పానుపడి యుండుటన్ గనఁగఁ - బోలు నభస్థ్సలమెల్లఁ బర్వి యే
ర్చిన బడబాగ్నిఁ గాలి యిలఁ - ద్రెళ్లిన మబ్బుల తున్కలో యనన్ ౩౩౮

ఉ॥ అమ్మరుభూమి సంచరిలు - నట్టి మరీచిక గుంపు లారయన్
గ్రమ్మిన వేఁడి యందడరి - క్రాసి నభస్థల మంటునేని స్వ
ర్గమ్మును మాఁడునంచు నను - కంప సురావళిపైఁ గదించి తా
నిమ్ముగఁ బశ్చిమాధిపతి - యేపున డగ్గిన రీతిఁగన్పడున్ ౩౩౯

ఉ॥ వేఁడిమి నుండి తోఁచి పెను - వీఁకను పర్విన యెండమావు లా
పాడరి మండుచున్న వన - పాలుఁడు వేసఁగిఁ గూరుచుంటకై
పోఁడిమిఁ జర్చచేసి వడిఁ - బూన్చిన బంగరు కోడు లెత్తుగాఁ
గూడిన స్ఫాటికాసనము - కోరిక నిల్పిన శేవ దోఁచెడున్. ౩౪౦

చ॥ కడు వగ నింప సేతువగు - కర్మములం దిగఁద్రోఁచి యవ్వలం
గడవఁగరాని ముప్పగఱ - గండగు కోటలదాఁటి మోక్షముం
బడయఁగ నెంచువాని మది - భాతిఁ బసిండి పణంబు గోరు రో
పడఁతుల శూన్య మానసము - వైఖరి ధారణి సారహీనమా. ౩౪౧

ఉ॥ ప్రేలిన పక్కఱా శ్లైనసి - బీఁటలు వాఱిన యూయెడారి పా
తాళము దాఁక త్రోవవడి - తక్కక పెద్దగఁ గానవచ్చుటన్
వాలిన యెండఁ దాళుకొన - భారము దోపఁగ రాగరత్న భో
గాలి చెలంగు శేషు నిల - యంబు చొరం దగియుండు నెప్పుడున్. ౩౪౨

ఆ॥ ఇట్లు సెగలులేచి - యెడరిచ్చు మరుభూమిఁ, జేరినంత వాని - వీరు గొప్ప
శక్తిమంతు లయ్యు - సౌకుమార్యము గల, వారు గానఁ గష్టపడుదు రనుచు.

ఆ॥ ఎంచి వారిఁ గాంచ - నింగితజ్ఞులు ముని, యంఘ్రి పంకజముల - నాశ్రయింప
బ్రహ్మసృష్టియైన ♦ పరమవిద్యలరెంటి, వారి కపుడు నేర్పె ♦ వాంఛతోడ. ౩౪౪

క॥ మనమున వానిని వారలు, మననం బొనరించు నంత ♦ మరుభూమియుఁ జ
ల్లని తేటనీట నడచిన, యనువయ్యెను రాముఁడిట్టు ♦ లను సన్మునితోన్. ౩౪౫

ఉ॥ కౌశిక మానిచంద్రమ! త్రి ♦ కాల విదుండవు తెల్పుమయ్య యా
దేశము రేలపూవులను - దివ్యనదిన్ జటఁ జుట్టినట్టి గౌ
రీశుని యగ్ని నేత్రమున ♦ నిట్టులు పాడగునేమి? దుష్ట భూ
మీశుని నేల కన్న నిది ♦ యెక్కువ నాశిల హేతువేదొకో?. ౩౪౬

తాటక వృత్తాంతము.

ఉ॥ నావుడుఁ గౌశికుఁడు రఘు - నాథుని ప్రేమను గాంచి యిట్లనున్
భూవరపుత్త్రి! సత్పురుష! ♦ ముఖ్యులఁ జంపి భుజించి వేయి నా

గావళి చేవగల్గి జను ♦ కంబు భయంకర రూపమొంది దు
ర్భావముతోఁ జరించు నొక పాపపు టింతి చరిత్ర చెప్పెదన్. ౩౪౭

చ॥ జగములు వింతనొందు బల ♦ శాలి కుబేరు సలంబువాఁడు మ
త్తు గలుగ కుండువాఁడు గజ ♦ దోర్బల యుక్తుఁడు వహ్నివంటి కీ
ర్తి గలుగువాఁడు జంకు వయి ♦ నం బనుకంప యొకింతయేని లో
నగపడకుండువాఁడు ముని - యందు సుకేతుఁడనం బ్రసిద్ధుఁడౌ. ౩౪౮

ఆ॥ సంతులేని చింత ♦ మంటినమ్మున సుకే, తునకు నలము కొనఁగ ♦ మొనసి మూఁడు
మూర్తులందు మొదటి ♦ మూర్తిఁ బద్మాసను, గూర్చి చేసెఁ దపము ♦ కోరి తడపు

తే॥ శాస్త్రవిశ్రుత సంపన్న! ♦ సజ్జనాభి, రామ! ప్రాఁ జదువులగని ♦ బ్రహ్మ యతని
యెదుటి కేతెంచి సకోర్కి ♦ యేది యనినఁ, బుత్త్రహీన దుఃఖమును దీ ♦ ర్పుమని వేఁడె.

చ॥ కొమరులు నీకుఁ గల్గ రొక ♦ కూఁతురు గల్గును లేఁతనెమ్మి మై
కొమరు వహించి లక్ష్మివలె ♦ గోముననొప్పుచు వేయి మత్తనా
గముల బలంబుగల్గి త్రిజ ♦ గంబులఁ బేరువహించు నంచు నా
కమలభవుం డొసంగి మఱుఁ - గం జనియెన్ దన యిమ్ము చేరఁగన్. ౩౫౦

చ॥ వనజభవ ప్రసాదమున - వానికిఁ గల్గిన పుత్త్రి లక్ష్మితే
వను క్రమరీతి గోముగను - వర్ధిలి పెండిలి యీడు నొంద నొ
ప్పిన వరుఁడెవ్వఁ డబ్బునని - పేరిమి నారసి తండ్రి, సుందుఁడన్
తనకులమందు మేటి గుణ - ధన్యుని కిచ్చెలిఁ బెండ్లి సేసినన్. ౩౫౧

తే॥ మేటి రతి మన్మథులఁ బోలు-మిథున మిద్ది, యనఁగ సుందుఁడు మోహిని-నసయుసుదతి
తాటకయు రేయుఁ బవలు మొ-దలు తుదియు నె, లేదనఁగఁ గూడి తేలిరి-మోద జలధి.

తే॥ చాల దినములు గడవ నా-చానయంతఁ, గాంచె మారీచు బలుమాయ-కాని సవలఁ
బకనె గిరి నిభ బాహు సు-బాహు మల్ల, పేరు జగముల ప్రాణులు - భీతి నొంద.

ఉ॥ వారలు మేటి మాయయును - వంచనయున్ దులలేని యుద్ధ సం
చార చణత్వమున్ గలుగ - చాతురిఁ దల్లికిఁ దొమ్మిదంతలై
మీఱినవారికే నెఱుఁగ - మేవడి చాలనిరీతి వర్ధిలన్
దేతిన మేటి సుందుఁడు మ - దించెను సంతసమంది యుబ్బుచున్. ౩౫౩

చ॥ చెడుగులు మేరమీఱి వెసఁ - జేయు సురారుల దోర్వరాని దుం
దుడుకులు మూలముట్టుగను - దోరఁగ నంబుధి తోయమంతయుం
బుడిసిటఁ బట్టి త్రావిన త - పోధను నాశ్రమవాటిఁ జేరి య
క్కడి మునిరాజులను ల్వెతికి . కాసట బీసట చేసి యంతటన్. ౩౫౪

చ॥ రమణీయ స్థితిఁగూర్చి వాటికి మునీం - ద్ర ప్రేమకుం బూర్ణపా
త్రములై యొప్పెడు కృష్ణసార రురు సా - రంగాదులక్ సాధు జీ
వములం జంపి భుజించి సుందర తరు - వ్రాతంబు భంజింపఁ గో
పమునం గుంభజుఁడల్గి చూడ నతఁడుక్ - భస్మంబయై నాశిలెక్. ౩౫౭

తే॥ సుందుఁ డీల్గుట యాతని- సుదతియైన, తాటక యటంగి యగ్ని వి - ధాన మండి
యమ్మునిని వినాశమొనరింతు-ననుచునుతుల, బిలుచుకొంచుఁదదాశ్రమ-స్థలికిఁజనియె

చ॥ పిడుగుల తో లయాగ్నియును - భీకరవాయువు బెగ్గడిల్లఁగా
వడఁకి సురాళి మోమునును - వాడ రవీందులు త్రోవఁదప్పి మిం
చడకు మొగుళ్లు సంచలన - మంద ధమీ యని యండగోళములో
బెడియుచు బీటలెత్త వడిఁ - బేర్చుచు నార్చుచు డాయునంతటన్. ౩౫౯

ఉ॥ ద్రావిడమక్ సముద్రము ను ♦ దారమతిం దయచేసి నాతఁడా
పావక సన్నిభుండు నిడు - పాటు క్రుధాగ్ని మిడుంగుఱుల్ వెసన్
గ్రోవుల పోల్కి- వెల్వటిచి - క్రూరులు మీరలు దైత్యులై చెడం
జావుఁడటంచు వజ్రనిభ- శాప వచస్సుల నాడినంతటన్. ౩౬౦

ఉ॥ రాగి కరంగి వెల్వడిన - రాణ బయల్వడు కోపవహ్ని తో
నేగి జగంబులం గలఁచి - యేర్చి నరాసురకోటిఁ గూల్చుచున్
సాగి సమస్తజీవులను - చంపి భుజించుచుఁ గ్రూరకర్ములై
క్రాఁగి చరించు నీచులగు ♦ రక్కసులైరి రయాన మువ్వురున్. ౩౬౧

తే॥ అట్టు లమ్మునిశాపంబు ♦ సఫిగమించి, క్రియకుఁ బ్రతియెసరించు శ ♦ క్తియును లేమి
నేగి వారు సుమాలితో - నేము నీకుఁ, జెలిమి కొడుకులమని వావి ♦ చేసికొనిరి.

ఉ॥ తప్పుడు చెయ్వాలం జలుపు ♦ తాటకపుత్త్రులు వాసితోడఁ బెం
పొప్ప రసాతలంబునన ♦ యుండి, దశాస్యుఁడు గాంచి కూరిమిం
గుప్పుచు మామ లంచుఁ దము - గొప్పగ మిక్కిలి గారవింప, వా
రెప్పటి హింసతోడ భ్రమి - యించిరి పెక్ సుడిగాలి పోలికన్. ౩౬౩

తే॥ గొప్ప బలవంతులగు కొడు - కులను వీడి, మునికినుక నెంచి మండెడు ♦ మనసుగలిగి
త్రోవలెల్ల జ్వాలాగ్నికి - తావులై న, యివ్వనముఁజేరెఁ దాటక ♦ యేపుతోడ. ౩౬౪

ఉ॥ ఇలయెల్లఁగినుకతో ♦ నెత్తంగ వలసిన, జలధి నీటిని చల్ల - వలసిన యెడఁ
గోరి స్వర్గముఁ జేలఁ ♦ గొట్టంగవలసినఁ, జేసి ముగించు నా - చెడుగు జోటి
ఎన్న నలవికాని - హింసలు ముద్దయై, యురువొండె నన నొప్పు- నువిదమేను
రెండుకొండల తోడ ♦ మండెడు విషముతోఁ, బిడుగుల మించు శ - ల్యుడులతోడఁ

తే॥ బ్రళయ వహ్నితో నర్ధ చం-ద్ర ద్వయంబు, నొంది నడతెంచు కడలి యొం-దుండునేని
బెడిదముంగూర్చు సద్దాని -యెయిడలితీరు, కొంత యూహింపఁబోలు నీ• కువలయమున

సీ॥ కాంచిన పురుషులుం - గామోత్సాహుఁగారు, సుజ సుందరల్వంబు- పొసఁగు రామ!
బెడిదంపు శూలంబు - పెనుపొంప కడియంబు, చేఁ వాల్చియుండు నా- చెదుగుజోటి
యివ్వాసంబున వసి - యించుచు నుండు నా, టకట్టొంకనేరు తా - టక యటుండ్రు
మనసున బంధ మిూఁగని లోభ మొక్కటి, మాత్రముండిన లెక్క-- మాలిసట్టి

తే॥ సద్గుణావళి నాశంబు - సలుపుకరణి, నటపె యిడరాని కొడిమ బు • ద్ధుల వలంతి
చెడని పాటలుగలుగు నీ • క్షేత్రభూమి, వట్టి మరుభూమిగా మార్చి • పాడుచేసె

తే॥ నీలమేఘ సుందరదేహ! నీర జాక్ష!, రావణాజ్ఞ చే నాచేయు - క్రతువు నెపుడు
పర్వాత బలంబుతోవచ్చి - పాడుచేయు, నంగదేశ వంశంబు ల - డంగఁ దిరుగు.36

చ॥ జగములఁగాచి ధర్మముఁ - జూఁగెడి జీవులఁదన్ను పోలెఁ బెం
పుగఁ దలపోయు భూపసుపె! - బూటక తాటకఁ గూర్చి నీకుఁ బె
క్కుగఁ బలుకంగనేల? యిటు - కొన్ని దినంబులు సాఁగెనేని యీ
జగతి సమస్త జీవులను - చంపును సింపును పొట్టలోపలన్.

తాటకవధ.

తే॥ ముని యిటులు పల్క- విని శంఖ-ముక్త ధరించు,చేత విల్లుదాల్చినవాఁడు-చిందుతేనె
గంద మలరు మాలిక సిగఁ-గదలుచుండ, నెట వసిఁచు వయ్యాది వచి-యింపుఁ డనియె

చ॥ అనపుడు శకాని మాళి విజి - తాక్షువఁ డిట్లను హస్తయుగ్మముం
గొనిన గిరీంద్రముక్ వయసు - కోడెను పోలిన రామఁగాంచి యీ
ఖఁ మగు దానికెల్ల యని - పల్కియఁ బల్కక మున్నె మండుచుక్
దనుజయు నంజనాచల వి • ధంబున వచ్చె ధరిత్రి దద్దఱిక్.

చ॥ కొండలు గజ్జెలా మొనిపి • కూర్చిన కాళ్ళ ధరక్ దిగంబడక్
గొండుగఁ ద్రొక్కి- లొక్కి-వడు • గాతమలందు పయోధి తోయముల్
నిండఁగ నిప్పుకల్ చెరుగు - నేత్రము- ప్ప జమున్మడు భీతిమైఁ
గొండ గుహల్ చొరక్ గిరుల - కూటము లన్నియదక్ గడుక్ వడిక్.

చ॥ ఎలయుచు నిక్కి- కొంత చలి • యించు మామల్ నెలవంకఁబోలు దం
ష్ట్రలు పెనుమూఁతగల్గు గుహ • చాడ్పున నొప్పిన బాకి నోటితోఁ
బొలఁతుక నిండు సాంద్రమునఁ • బొల్చిన వార్వాపుటగ్ని రెండు పా
యలు గొని నిర్గమించు క్రియ • నగ్ని బయల్వడ విచ్చెఁగన్నులక్.

ఉ॥ తోరపు మత్త దంతులను ♦ తొండము తొండముతో ముడించి మేల్
పేరుగఁ దాల్చుటం గదలు ♦ పెన్నడుముం గల డైత్య గట్టిగా
నాతిచె నన్ని లోకములు ♦ నన్ని దినాల్ మఱి యస్నిచోట్లు దా
ర్మాజయి కాడ్పడ్డ నిడుగు ♦ రావమునైతము పుల్లగిల్లఁగన్. 323

చ॥ పిడుగు వాఁడలఁ బోలిన ♦ బెడిమురాలు, గర్జనముచేసి వారిని ♦ గాంచి నగుచు
వాఁడి శూలమన్ కాలుని ♦ పాఱఁజూచి, పండ్లు గీటుచు గుహఁబోలు ♦ వాయిదెఱచి,
చు॥ కడిమి నజేయమా బలము ♦ గల్గిన నా యురు రక్షణ స్థలిన్
గడఁక సమస్త జీవులను ♦ గ్రచ్చులఁ జంపితి నౌర! మీరలే
కడుకొని వచ్చినార లిటఁ ♦ గమ్మని మాంసము నాకు లేమినో?
చెడువిధి త్రోవఁ జావనొకొ? ♦ చెచ్చెర నంచవలంచి నవ్వుచున్. 324

ఉ॥ అంబుద సంఘముల్ నుఱుము ♦ లై పడఁ గన్నులు నిచ్చి చూచి యు
ల్లంబును మండ గొప్పమల ♦ లం బొడిమై పడఁ గాలఁ దన్నుచున్
డంబగు బాలచంద్రు మొన ♦ డాల్గల కోఱలఁగీటు చార్చుచున్
బంబిన కిన్క తోమ్మ్రులను ♦ ద్రెచ్చెద నంచుఁ ద్రిశూలముం గొనన్. 325

చ॥ అరిది తపోధికుండు ముని ♦ కద్ది యభీష్టమయయ్య సద్గుణా
కరుఁడగు రాముఁడా వనిత ♦ కంఠము ద్రుంచెదనంచు వింటవే
శరమును పూన్పఁడయ్యెఁ దము ♦ చంపుటకే బెడిదంపుఁ జెయ్వులన్
జిరపుచునున్న దయ్య నది - చానగదా యని యెంచె జాలిమై. 326

ఉ॥ వెల్లని పండ్లు నెఱ్ఱనగు ♦ వెండ్రుకలుంగల తాటకాఖ్య త
న్నెల్ల విధంబులం బొడువ ♦ నెంచి త్రిశూలము గొన్నఁ జంపఁగా
నొల్లకయున్న రాఘవుని ♦ యుల్లము దిట్టమెఱింగి వేదవి
ద్యల్లజుఁ డిట్లనున్ మదిని ♦ తత్తఱ మందుచు రామచంద్రుతోన్. 327

చ॥ ఇలఁగల పాప సంఘముల ♦ నెల్ల నొనర్చి రసంబులేని ప్రా
ణుల మని నిశ్చయించి మము ♦ నుగ్గుల నూచముచేసి ప్రింగఁగాఁ
దలకొన కుండ వీడినది ♦ తా నొనరింపక వెలి యై యిదే
కల దిఁక నేమనం గలదు ♦ కామిని యే యన దీనిఁజెల్లునే? 328

మ॥ త్రపయే ముఖ్య గుణంబుగాఁగలుగు కాం ♦ తా మాత్రమున్ జంపఁగా
నపహాస్యంబగుఁగాని వీర్యబల శౌ ♦ ర్య స్థైర్య తేజోయుతుల్
విపరీతస్థితి నొందువా రతివ పే ♦ ర్వెన్నంతనే భీతులై
చెపుమా యెచ్చటఁ బౌరుషంబు నిలువం ♦ జేకూఁడు నీమీఁదటన్? 329

తే॥ మఘువుఁడోడె సైన్యంబులు ♦ మడియ దేవ, దైత్యులోడిరి దీని దో ♦ ర్దండయుగము
మందరముఁ బోలునన నిఁక ♦ మగతనమున, మగలయందు దీనికి భేద ♦ మగునయేమి?

క॥ ఇఁక నకుఁ జెప్పవలసిన, దొకటిగలదు వినుము ♦ రఘునం ♦ లో త్తంసమ! ము
న్నొక కాలంబున నడచిన, ప్రకటక్రమ మిద్దియనుచుఁ ♦ బలికెఁ మరల్. ౨౮

చ॥ భృగుమునిభార్య ఖ్యాతియను ♦ పేర్గల వాలుగకంటి మానసం
బుఁ గరఁచు ప్రేమనూని దితి ♦ పుత్త్రుల కొక్కెడ గొప్పసాయ మె
ప్పుగ నొసరింపఁగా నెఱిఁగి ♦ పూర్ణమతిం దన చక్రధారచే
దగఁ గొనె నామె ప్రాణములు ♦ తెంపున దైత్య విరోధి యయ్యెడ్. ౨౯

తే॥ దేవ భూలోకములఁగల ♦ జీవసమితి, యిల్లఁదనకు నోరెంబని ♦ యెంచు కుమతి
కుమతియను పేరిదాని కం ♦ య్యమరవిగ్రహుఁడు, కులశేఖారచేఁదలఁద్రెంచి ♦ కూలఁద్రోచె.

తే॥ అఖిల జగదభిరామ! క ♦ ల్యాణధామ!, రామ! విష్ణువునకు దేవ ♦ రాజునకును
వర్ణనీయమా కీర్తి ♦ వచ్చెఁగాక, దాన నొకపెంప గలిగెనే ♦ తలఁచిచూడు. ౩౦

ఉ॥ నీరజలోచనా! విమల ♦ సీరజమిత్ర కులాబ్ధిచంద్రమా!
సారమతిన్ నిజంబుగ పి ♦ చారణసేయ బుధాళితో మహా
వైరమునూని ప్రాణివధ ♦ పాటిగఁ జేయుచు ధర్మనాశమున్
దారుచు దానికిన్ మగత ♦ నంబును గావలెనే వచింపుమా? ౩౧

చ॥ అరులకుఁ గాలుఁబోలు నసి - హస్తమునం గల వీర! బ్రహ్మ యే
ర్పఱచిన విగాయువుం దెలిసి - పాడి యెఱింగి సమీక్షతోఁ గృతం
బరయుచు జీవసంతతుల - నావలి లోకము చేర్చువాఁడు గా
కెఱిచికి దీనిఁబోలెఁ బసి- యెయ్దినఁ జంపెడు కాలుఁడుండునే? ౩౨

తే॥ పెక్కు-ప్రాణులఁదనపొట్టఁ - బెట్టుకొనెడి, దుర్గుణముకంటెఁ మఱేది - దొరయఁగలదు
జడగలది మీసలేనిది - మడఁతి యనుచు, దీనిఁ దలఁచుట యసవేక - మే నిజంబు.

ఉ॥ న్యూనత నాశముం గనని - యుద్ధృత ధర్మము చెప్పినాఁడ నే
దీని పయిం జలంబుగొని - తీరుగఁ జెప్పెడివాఁడఁగాను నీ
మానసమందు జాలిపని - మానుము చక్కటికాదు రక్కసిన్
మానిని నాక యింకఁ బరి - మార్పుమ యంచు మునీశ్వరుం డనన్. ౩౪

చ॥ మునివచనంబు విన్న రఘు. ముఖ్యుఁడు వాకొను సత్యరూప! మీ
మనమున సందియంబు లీక - మానుఁడు ధర్మ విరుద్ధ కృత్యమై
నను తగఁజేయ నాజ్ఞ యిడ - సర్మిలి మీ నుడి వేదమంచు మే
ల్మని పొనరించుటేకద చ - లింపని ధర్మపథంబు మాకగున్. ౩౫

ఉ॥ భామిని రూపుఁదాల్చి దవ - వహ్నిని పోలిన తాటకాఖ్య గం
గా మధురాంబు పావస జ - గంబగు కోసలదేశమేలు రాట్
సోమని పుత్త్రీయత్నము క - డ్డుక మదిఁగైకొని కిక్కఁ గన్నులక్
బ్రౌమిడి దూఁకు మింటలును - రాఁజఁగ శూలము ద్రిప్పివై చినక. 3౯౧

ఉ॥ క్రొత్తయముండసం దగిన ♦ కొమ్మ మనం బెరియంగ వై వఁగా
నెత్తిన శూల నామక ల ♦ యాగ్ని కడంక మునీంద్రు నాజ్ఞచే
జిత్తము నిశ్చలత్వముఁ ♦ జెందఁగ నిల్చిన రామచంద్రుపై
కెత్తున నిండు చంద్రుపయి ♦ కేగెడు రాహువు పోల్క నేగఁగక. 3౯౨

చ॥ ఇఁకులవీరుఁ డా యవన - నే శరమెత్తుట కూర్చుటల్ శరా
సనముస నారి లాగుటయుఁ - జయ్యనఁగాంచిన వారులేరు కా
లుని కడనుండి లాగికొని - లోఁగక తాటక యేసిఁట్టి ము
మ్మొనలు గలట్టి వాలు పలు - మక్కలఁ జూచిరి నేలపైఁబడక. 3౯౩

తే॥ ఇరులు మొగులును గలరంగు♦పరఁగు పడఁతి,యొక్క పలుకాఁడు నంతలో-నుదధినిండఁ
జేయు పెనురాలవాన వర్షించె నదియు, రామ కోదండముక్త వర్షమున నడఁగె. 3౯౪

శా॥ నీలాంభోదనిభుండు రాముఁడు వడి - న్నిర్భిద్రతఁ ఘోర శా
పాలాపంబును పోలు శాతశర మే - యఁగ వజ్రశైలాంతర
స్థూల ప్రస్తరరీతి నొప్పు చెలి వ - క్షోదేశముం జొచ్చి వెఁ
కై హేలాలీలను డుస్సె మూఁకలకు జా - నీంద్రోపదేశక్రియఁ. 3౯౫

చ॥ కనక నగేంద్ర ధీరుడగు - కార్ముకవీరు నిశాతసాయకం
బుఁబడి తాటకాఖ్య భువి - బ్రుంగుట దోఁచె యుగాంతకాల సం
జనిత మరుత్తులఁ బిసర - జంతు లయంబుగ నాకసంబు గ్ర
మ్మిగ పెనుమేఘముల్ పిడుగు - నించులలో భుగ్గబడ్డకై వడిఁ. 3౯౬

సీ॥ దుమ్ములనిండిన యవ్వ - నమ్మెల్లర క్త్రప్ర, వాహమ్ము లతిశయిం . పంగఁ బడిన
మెఱుపులకై వడి - మెఱిఁగి కోఱలుఁ, బోట నోరును గల - తాటకాఖ్య
భువన విజయుఁడయి - పొలుపొందు రాఘవు నే, శ్వరునకు మొదటి దు - శ్శకున మగుచు
నా దినంబున భూమి-పైఁ డెగిపడ్డ సొం, పైన జయధ్వజ - మనఁగ నొప్పె

తే॥ అడవి మార్పడి కడలియా - నట్లురమున, శరముగాఁడి దూసిన త్రోవ - జాతి నల్ల
సంజనెఱునౌ మినూ్నఁత - జాతి యవనిఁ, బడినదియుఁ బోలె వసమెల్లఁ-బర్వెనపుడు.

సీ॥ కలికి క్రొవ్వారిదమ్మ - గద్దెనెక్కిన వానిఁ, బోలు కొనికునాడ్డఁ - బూని నడపు
రత్నకాంచన భూమి - రాముని కన్నెక, య్యమున సాయుధహస్తు - లైన దనుజ

కులమువారల యనుజుల నాఁ భయపడి, సిగ్గిలి మఱి యాస - చిగురులెత్త
బ్రమయుచు నుండెఁ- జముఁడును నాఁడొక, మాత్ర చొక్కపు రుచి -మఱఁగినాఁడు

తే॥ మా నివాసంబులు మరల - మాకుఁ దక్కె, క్రతువు నీకగు దివ్యాస్త్ర - సతతులితని
కిమ్మనుచు మునితో వచి - యించి సురలు, దండి గురిసిరి విరులు కో - దండిపైని.

౮. యాగపటలము. (౫౯)

ఉ॥ తీరగు దీవనల్ సలిపి - దేవత లేగఁగఁ బుష్పవృష్టిచే
మీఱి ప్రశాంతమైన మరు - మేదిని దాఁటుచు లేచి మందనం
బేరు వహించు*దాసగుణ - పేరు నమోఘ మహార్థయుక్త వా
గ్ధారపు దీటుగల్గు విశ్వ - ఖంబు లొసంగెను మౌని వారికిన్　　౭౯౯

ఉ॥ శాంతుఁడు జ్ఞాని కౌశికుఁడు - సన్మతినిచ్చిన దివ్యబాణముల్
సంతత శుద్ధ మానసుఁడు - చక్కఁగఁజేసిన సత్కృతంబు జ
న్మాంతరమందు రోసి తన - యంతట వానిని చేరుగల్గు సు
స్వాంతుని రాఘవుంగదిసెఁ - జయ్యన వేడ్కఁ ముదించి పైకొనన్.　　౮౦౦

శా॥ వీరాగ్రేసర! నిన్నుఁ జేరితిమి నీ - సేవ్యాంగలై ముప్పొదున్
గారామార విధించు కార్యములు చ - క్కంజేసి నీయొద్దకే
చేరన్ వచ్చెదు నీదు తమ్ముని క్రియన్ - జేయంగ నూల్కొందు మం
చారంబల్కి మహాస్త్రసంతతుల జ్యా-మాంసుండు నమ్మింగొనెన్.　　౮౦౧

తే॥ అంతరెండామడలు వార - లరుగి నచట, గొప్పశబ్దంబు వినబడ - గురు గుణుండు
రాముఁడిది యేమి యనఁగఁ గర్మములు నీఁగఁ, దప మొనర్చిన మునిపల్లు-దానిగూర్చి

తే॥ మానసమనఁ బడమి సర-యూనదియన, నొప్పి సిద్ధరపసంతతుల - నొందు దాసఁ
గలియు గోమతి రవమున-పలికి యనలఁ, గడచి భవహారియగు నొక - నదిని చేర.　　౮౦౨

—:కౌశికీనది వృత్తాంతము:—

సీ॥ దేవతాస్తుత్యమై - తెలివొందు నెచట, వృత్తాంతమని రఘు - పరుఁ డడుగఁ
గౌశికుం డిట్లనుఁ - గములగర్భుఁడు తొల్లి, పొందిన గౌరవం - బును జయంబు
గొనిన రాజాజగు-కుశుఁడు స్వపత్నియం, దమరంగ నల్వురు - కొమరులఁగనె
వారు కుశాంబుఁడు - ప్రథితుఁడౌ కుశనాభుఁ, డాధూర్తరజుఁడు వసు - వనెడువారు

తే॥ అందుకౌశాంబియందుకు-శాంబుఁడుండె-నమరఁగుశనాభుఁడుమహోద-యంబునందు
అలరె నాధూర్తరజుండు ధ - ర్మారణిసగి, రివ్రజంబున వసువు కో - రికను నిలిచె

సీ॥ ఆ భూపతులఁ గుశ - నాభునకుంగల్గె, నలరెడు లలితవ - క్కలు ప్రవాళ
సుందరాధరములు - పొందిన సద్గుణ, వతులు నూర్గురు ప్రియ - సుతలువారు

* తిరువణ్ణాయి నల్లూర శడైయప్ప వాక్యములను పోలిన యస్త్రములను- అని మూలము.

గోముగా వరిలి - కొమరు ప్రాయమునొంది, యొకనాఁడు విహరించు - నత్సుకతను
చెలులతోడ వనంబుఁ - జేరి క్రీడింప వా, యువ్వ వారిఁగని మోహా - మొంది కుంది

తే॥ మావి పిండె బోల్కన్నుల - మగువలార!, మరుని గుడుసుపడిన పింటి ♦ మార్గణంబు
మదిని గాఁడి నొప్పించె నే ♦ మఱుఁగు చుంటిఁ, బెండ్లి యాడుఁడి మిమ్ము నే ♦ వేఁడుచుంటి

సీ॥ అని వేఁడఁగా వార ♦ లా సమీరణుఁగాంచి, మాతండ్రి వేఁడుము ♦ మమ్ముఁతాను
దానపూర్వకముగా ♦ దయచేసెనేని నీ, కోరిక యప్పుడొందుఁ ♦ బార మనఁగ
గంధవహుండంతఁ ♦ గడఁకతో వారి వీఁ, పుల గూను గాంచి ♦ పోవుటయును
కర కంకణ స్ఫుట ♦ కాంతులొలయ సడ, వఁగలేక వారలు ♦ పడుచులేచి

తే॥ తండ్రికడకేగి యమృతంబుఁ ♦ దన్ననట్టి, గొనబు పలుకులతో నోరు ♦ కొతుకువడఁగఁ
బోలఁజెప్పఁగ నోఁదార్చి ♦ చూళి కొడుకు, బ్రహ్మదత్తున కరిగి వా ♦ రల నొసంగె.

మ॥ చెలులఁ వేదిక బ్రహ్మదత్తుఁ డెలమిం ♦ జేపట్ట నక్కన్నెకల్
లలితాకారము దాల్చి ధాతని తపో ♦ లాభప్రభావంబునఁ
జెలఁగఁగ సూనుఁడు లేమి కిస్న్నృపుఁడెదం ♦ జింతించి పుత్రేష్టి మా
నులచే వేల్వఁగ నందు గాధి కలిగెఁ ♦ బ్రోద్యత్తురంగాశితో. ౪౦౭

చ॥ సలువుగ రాజ్యమెల్లఁ గుశ ♦ నాభుఁడు గాధికి నప్పగించి య
క్కులల నిధి నాకలోకమున ♦ కుం జన గాధి మహోదయంబు స
ద్బలయుతుఁడై ప్రపాలన ము ♦ దారమతిఁ జరుపంగ గాధికిం
గలిగితి మంతఁ గౌశికియు ♦ గాదిలి పుత్త్రుఁడు నేఁ గ్రమంబునఁ. ౪౦౮

తే॥ అవలమాతగ్రడి భృగుపుత్త్రు ♦ డైన ఋచికు, నకుఁ బొసంగఁగుమారిఁగొ ♦ శికినొసంగఁ
గొన్నియేండ్లు త్రివర్గమం ♦ గోరి తనిసి, తపముచే సత్యలోకం బ ♦ ణంపు చేరె. ౪౦౯

చ॥ పతి గగనంబు త్రోవ నడు ♦ వఁ దీరహంబు సహింపలేక త
న్పతి సదిరూపుగొంచు భుని ♦ దారిని వెన్దువులంగఁ గాంచి త
త్పతి ఋచికుండు భూజనుల ♦ బాధలఁ దోలుచునుండు మాపగా
కృతిఁగొని యంచు నాజ్ఞయిడి ♦ యేగె వరించిపదంబు చేరఁగన్. ౪౧౦

ఉ॥ సోదరి నిమ్నగాకృతి వ ♦ సుంధరయండె వసించె నంచు ని
త్యాదర మొప్పఁ గౌశిక మ ♦ హాముని పల్కఁగ విస్మయంబు స
మ్మోదము సెంది రాఘవులు ♦ ముచ్చటఁ గొంత పథంబుపోయి యా
భోదముఁగ్రమ్మ్రియుండు వన ♦ మున్ గని యెవ్వరి వంచు వారన. ౪౧౧

వామనచరిత్రము

సీ॥ మౌని యిట్లను భుని ♦ లోన మానినులకుఁ, బతికంటె గొప్ప దై ♦ వంబు లేద
యనెడు పతివ్రత ♦ మనసుఁబోలిన పరి, శుద్ధ కీర్తి గుమిది ♦ శ్రద్ధనినుము

వేద సంతతికిని ♦ విబుధుల బుద్ధికి దక్కి వారి కం ♦ దకయె యుండు
గముల నాథుడు కొంత ♦ కాలంబు దుష్కర, తప మొనరించిన ♦ తాపసుద్ది

తే॥ అమరులును భూజనములు బం♦ధములసేగి, వాని శ్రీనామము నోట ♦ బలుకుచుండ్రు
వాని కపటనాటక మెన్న ♦ వశముగాదు, అతని నుతియించు ఫలము శ♦క్యంబె తెలియ.

తే॥ కడకు దపియించె నాలు యు ♦ గంబు లిచట, నాదినంబుల భూగోళ♦మమరు దంత
ములనుగల పోత్రిబోలిన ♦ బలియుడై న, బలిస్థిరము చేసికొనియె ది♦వంబు భువము

తే॥ శంక యొక్కింత మదిలేక ♦ పరగు దాన, యురు తపశ్శాలి సురలకు ♦ సరిది యైన
మఖము నెఱవేర్పబూని సమస్త భూమి, నేల వేలుపులకు నెయ ♦ నిశ్చయించె.౪౧౪

తే॥ జరుగుచున్నది యెఱిగి ని♦ర్జరులు హరిని, గలసికే లోడ్చి ప్రార్థించి♦బలి యొనర్చు
కొడిమెలం దొలగించి చే♦కూర్పు సుఖము, శాంతి యొసగ నవేడటుచేయ♦ సమ్మతించె.

ఉ॥ శ్యామల వర్ణుడుగ్ర మహాత - సాత్త్వికచర్మ రమేశు డంత ద
త్త్వామలవేది యూడు సమ - యంబుల చర్చ దెలుంగువాడు దై
త్యామర తాత కశ్యపున - కర్మిలి పుత్త్రకుడై జనించి తా
వామనుడయ్యె విప్ర వటుపుడు న్యాయ మొప్పగన్.౪౧౫

సీ॥ ఒప్పారుచేష్టలు - ముప్పిరి జందెంబు, మొలయందు మౌంజియు - గలుగువాడు
వేదముల్ విస్పష్ట - విధి బల్కు నాల్కయు, గరమున దండయు - గలుగువాడు
జ్ఞానులకే యెఱుగ - గం దగ విధమి చి, బ్రాహ్మణ వేష నొక - రూపుదాల్చి
యరుదెంచు వామను - నాగమనంబును, త్రిభువన జేత యు - సురుడు బలి

తే॥ యెఱిగి యచ్చెరువంది మున్నెదురువచ్చి, కొంత తెలియని వానివ పూజించి సద్గుణగరిష్ఠ!
నిన్ను బోల్విప్రులును లేరు - నిన్ను బోలు, ధన్యులును గాన లేరని - యనియె బలికి.

తే॥ అంత నమిత వివేకియై - యతడు గుజ్జు, యాచకులు కోరుకొను న - త్యధిక మొసగు
దీర్ఘభుజ! నీకడకు నేగు - దెంచుచుంటి, వారె భాగ్యవంతులు; రారు - వారు కారు.

తే॥ అనుచు వచియింప నలరి యా-వనుజరాజు, పలికిన యోవి తెలియ గ-బలుకుచునిను
నెనరు కలదేని ముయ్యడుగు - నేల వలయు, నదియ నిచ్చితి నని - చేయుట తోడ

చ॥ కవి కోడు కిట్లు పల్కెనిది ♦ కైతవ వేషము నమ్మబోకు దా
నవ కుల చంద్ర! భూసురుడు - నల్లని మేనువాడు నొక్క - మా
నవుడని గుజ్జురూపని య - నం జన దెల్ల యజాండ గోళముల్
తవిలి యొకప్డు తూడము - దాల్చుయాతడే యనుమానము.౪౧౬

తరల॥ దనుజదేశిక! మత్కరంబది - తద్దయుం గలుగ గ్రాలగా
దునుకు నొప్పనిరీతి మిక్కిలి ♦ తాటి యుండుట దెన్నగా

నెన యెఱుంగని నీలవర్ణుని ♦ యిందిరేశుని శ్రీకరం
బసఁగ నాకీక స్థంతకంబు ము - హాత్మ! మేలెది చూడుమా! ౪౨౧

తే॥ వలయువారలు వలవని - వారటంచుఁ, గనక నిర్ణయించిన యీవి.ఘనుల కొసఁగఁ
దగినదని ధర్మ తత్త్వవే - త్తలు వచింతు, రితనికి సమానులధికు లెం - దేని గలరె?

ఉ॥ ఒత్తుగ మేన వెల్లఁదస - మొందిన వాఁడవు గాన నంటి వి
ట్లుత్తములైన దాతలకు - నొప్పుగ నీయఁగరాని వంచునే
పొ త్తమునందు గల్గు నెవి! . బొందిని తీయని ప్రాణమైనఁ దా
నె త్తిడి వేఁడు నెగ్గు మఱి - యిచ్చుట లగ్గు తలంచి చూడుమా! ౪౨౩

ఉ॥ చచ్చినవారు లోకమునఁ - జచ్చిన వారలుకారు ప్రాణముల్
నొచ్చి సగంబు చచ్చి కయి - నూత్రొక్కినఁ జూచుచు వేఁడువారలే
చచ్చినవారు నిక్కముగఁ - జచ్చినవారలు లేచిరారు పై
నిచ్చినవారు గాక యిల - నెవ్వరు సుస్థిరులో వచింపుమా. ౪౨౪

ఉ॥ పెచ్చు నిరాపనిందలను ♦ పెంచెడువారలు కారు శత్రువుల్
ఇచ్చెడు వారిఁజేరి తగ ♦ నీయకుఁడీ యను వారె శత్రువుల్
నిచ్చలునట్టిరే తమకె ♦ నిక్కము చేటొనరించు కొన్న వా
రిచ్చుట మాపుకంబు మఱి ♦ హెచ్చగు పాపము లేదు ధారణిన్. ౪౨౫

ఉ॥ పెద్దల వాక్యముం దలఁచి ♦ పెచ్చుగ ద్రవ్యము చేత నుండఁగా
నెద్దడి నొచ్చువారలకు ♦ నిచ్చి యశంబు గడించి ధర్మముం
దద్దయు నాచరించి భవ ♦ ధన్యతఁగాంచెడు వారిఁ జేరి పే
రొద్దిక లోభముక్ విడకుఁ ♦ డో యను దుష్టులె దొడ్డశత్రువుల్ ౪౨౬

తే॥ నయము లేని యాచార్య! దానమును చెఱచు, కృపణ! యొక్కొకరికెత్తి యిచ్చుచుండ
భంగపఱచుట దగునె? నీ ♦ బంధు సమితి, కూడు గుడ్డయు లేక య ♦ ల్లాడుఁగాక! ౪౨౭

తే॥ అని పలికి మంత్రిదుర్గుఁడు ♦ డనుచు నెంచి, యాతనిని లెక్కగొనక మూఁడడుగులిలను
నీవె కొలుచుకొమ్మని చెప్పి ♦ నీటి ధార, బలి త్రివిక్రము చిన్ని చే ♦ తులను విడిచె.

చ॥ విమల సరో జలంబు బలి ♦ వీడిన ధార బరాన చిన్నిహ
స్తములను పడ్డమాత్రఁ దలి ♦ దండ్రులె వ్వఁగఁదగ్గ గుజ్జు తి
న్నమఱఁగఁ జూచువారలు భ ♦ యంబును విస్మయముక్ భజింప ను
త్తములకుఁ బ్రేమతో నొసఁగు ♦ దాన ఫలంబు విధాన వర్ధిలెక్. ౪౨౯

ఉ॥ ఊనిన పాదమొండు విభు ♦ లోర్వని నిండుచుఁ బిన్నదిద్దియం
చే నిజ మువ్వలం గడచి ♦ యేగదు; మిన్ను సమస్త మొక్కటక్

బూని యడంచి స్వర్గ పద ♦ ముం గొని దానిని దాఁటి యవ్వల
మానిత రీతి నేగుటలు ♦ మానెను సుంతయుఁ జోటు లేమిచే. ౪౩౦

ఉ॥ రెండు పదమ్ములన్ వెలువ ♦ రించి సమస్త జగమ్ముఁ గొల్చి బ్ర
హ్మాండముగాదు మూఁడవ ప ♦ దాశ్రయ మెచ్చట లేమి దానికిన్
నిండు ప్రియంబు గల్గు బలి ♦ నెత్తియె తావలమయ్యె వింకఁ కో
దండ ధరాగ్రణీ! ప్రథిత ♦ దైత్యవిరోధియుఁ బిన్నవాఁడెకా! ౪౩౧

ఉ॥ నల్లనిసామి యిద్రునకు ♦ నల్వగుఁ గా కని యీ జగత్త్రయిన్
జల్లఁగ మేటి దేలుఁడి ♦ సల్ప నొసంగి జగంబుఁగొల్చి రా
జిల్లి ప్రశంసించు పాదములు ♦ చేత రమాసతి తాఁకు రక్తిమన్
జెల్లు మహో గభీరిమము ♦ చెందిన పాల్కడలిన్ బరుండెఁదా. ౪౩౨

చ॥ అరుదగు కర్మపాశి మొద ♦ లంట నశింపఁగఁజేయు రామ! యీ
పరమ పవిత్రవాసమున ♦ బాఢ రతిం గను వారు జన్మదుః
ఖ రహితులై చెలంగుదురు ♦ కాంచుము వేద వచోనుయుక్తి నా
కిరవుగ యాగమున్ జలుప ♦ నిద్దియె యిమ్ము మొండు లేదీక. ♦ ౪౩౩

శా॥ ప్రారంభించెద జన్న నివ్వనమునన్ ♦ రండంచు సిద్ధాశ్రమం
భారం జేరుచు విఘ్నముల్ దొలఁచి త ♦ ద్యజ్ఞంబుఁ గాపాడఁగా
మారాకారుల రామలక్ష్మణులఁ బ్రే ♦ మ న్నిల్పి యజ్ఞాయ సం
భారంబుల్ సమకూర్చి కొంచుఁ దొడఁగెన్ ♦ వానీంద్రుఁ డుద్యాతిమై

యాగరక్షణము.

ఆ॥ మన్ను మిన్నుఁగాచు ♦ మన్నీని కొమరులు, మిన్నువారిఁగూర్చి ♦ యెన్నఁజేయ
సరిదియైన వేల్మి ♦ నాఱు నాళ్ళరసిరి, గన్నుగాచు తెప్ప ♦ కరణిఁ గాచి. ౪౩౪

తే॥ తిరుగుచున్న సగంబుల ♦ తెఱఁగుఁదెలుపు, రాఘవులలోనఁ బెద్ద, స ♦ వ్యజ్ఞుఁడైన
గాధిజుం గాంచి యావిఘ్న ♦ కారులైన, యసుర లెప్పు డిటకు వత్తు ♦ రనుచు నడిగె.

తే॥ మానియై జటి మాతాడఁ ♦ బూనఁడయ్యె, వీరవరుఁడు రాముఁడు మ్రొక్కి ♦ వినతితోడ
వెనుదిరిగి మిన్ను చూడంగఁ ♦ బిడుగు మ్రోఁత, బిడియపడ నేనవచ్చెను ♦ వికటరవము.

తే॥ గుప్పిరేసిరి నిసరిరి ♦ నిప్పునీరు, గురిసి రద్రులఁబెకలించి ♦ దొరలవైచి
రఱచి రదలించి తిట్టిరి ♦ మొఱకులపుడు, పరశువ్రులవైచి మాయలు ♦ పఱపినారు.

తే॥ ఏచి కోపించి యేయఁగా ♦ నెఱిచి కఱచు, కొనినమాయుధములుకాల్మొ ♦ గుబ్బగురియు
కరణి ననమెల్ల విరియ రా - క్షాసు లంతఁ, గడలి మింటిఁగప్పి పఱఁగఁ - బ్రగమ్మినారు.

చ॥ మెఱసిడీ కత్తులుం గదలు - ముక్కోలి వైచుచుఁ బెక్కువాద్యముల్
మొరయఁగఁ జేయుచుఁ బిమ్మగు - మొత్తములఁబలెఁ గంటగింపుగా
నఱచుచు దైత్యులేచుట యు - గాంతముఁ బ్రహ్మ మించ నెంచి మి
న్నొరసి పగిల్చి కొంచుఁ దగు - నుద్ధతివచ్చు మొగుళ్లు నాఁ దగన్. ౪౯౦

ఉ॥ కోఱల జంటలొప్ప మిడి - గ్రుడ్లను ద్రిప్పుచు రక్తరోమముల్
నిగిడి వెలుంగ నేడు బిగి - మేకొన నిప్పులు గ్రక్కఁజూచుచున్
బొగుచు వచ్చువారు ముని - వంద్యుఁడు పల్కిన వారె యుంచు నా
మోఱుకులక్ష రఘూత్తముఁడు - మున్నొని తమ్మున కొందఁ జూపఁగన్.

ఉ॥ కాంచిసి లక్ష్మణుండు కడ . కన్నుల నిప్పులు రాల మింట ను
గ్రాంచిత రీతిఁజూచి తన - హస్త శరాసముఁ గాంచి రాఘవా!
మించిసి క్రూరరాక్షసుల - మేనుల కండల తుంగ్గ గండ్గు గా
నించుఁగఁ గొండలై పడుట - నిక్కమ చూచెదుగాక యియ్యెడన్. ౪౪౭

తే॥ అనుడు నీకెలఁ బట్టిసి - యసురవరులు, వైచు నక్తమాంసమ్ములు - పడఁగనీక
కాండముల నేసి పైకప్ప -గప్పివైచె, నిండుగా రాముఁడా హోమ - కుండమునకు.

ఉ॥ హాలహాలంబు పొంగి జగ - మంతట మూఁగ రేగునంతలోఁ
జాల వడంకి నిర్జరులు - చంద్రధరుఁ శరణంబు నొందు నా
పోలిక వానులెల్ల భయ - ముం గొని సద్గుణధామఁజేరి యో
నీలశరీర! యెట్టులును - నివె శరణ్యము వేఱు లేదనన్.

చ॥ మదిని కలంక నొందకుఁడు - మానిజనోత్తములార! యిప్పె యి
య్యది తొలఁగిఁతు నంచభయ - హస్త మొసంగి గుణంబు కర్ణముఁ
గదియఁగ లాగి రక్తమయ - కంధిగ భూమి నొనర్చి వీరతఁ
గుమలుగఁ గూర్చి రాఘవుఁడు • కూల్చె నిశాచర మూర్ధ శైలముల్.

తే॥ కమలనేత్రు దివ్యాస్త్రంబు - కడకు బెడిసె, రాలు తాటకగన్న పు• త్త్రకులలోన
నొకని సంభోధిలోవైచె - నొకనిఁబట్టి, విందుగాఁగ గాలాంతకు - వీటికనిపె.

మ॥ వనమాలా ధరుఁడైన రాముఁడు వడిఁ - బాణావలిఁ దక్కియు
న్న నరాశి ప్రకరంబుపై విడువ నా - నారాచముల్ మిన్నుగ
ప్పినఁ గాకుత్థ్సులు పీన్గు కొండలపయిఁ - వేయెక్కి చంపం గలా
రని చెల్లాచెదరయ్యె దైత్యబలముల్ - ప్రాణంబుల గాచుకోఁగన్.

క॥ పిడుగుల వలె బెడిదములై, విడువక రామాస్త్రవితతి - వెన్నెంటఁ గా
మిడియుచు మొండెము లాడెను, గడుకొనె గ్రద్దలు పిశాచ • గణము నుతించెన్.

ఉ॥ ప్రబ్బిన పుష్పవృష్టియట - గ్రద్దల పందిరిఁ జీల్చు కొంచు బ
గ్గొబ్బున రాలె నంబునిధి - ఘోషణముంబలెఁ దూర్యరావముల్
మబ్బులు మ్రోఁతఁ బోకబల _ మర్దన ముష్కలు గుంపుగూడి పే
రుబ్బునఁ వచ్చి రామునకు - నుగ్గతి నిచ్చిరి మేటి దీనవల్. ౨౬౯

చ॥ పరమ పునీతులైన ముని ♦ వర్యులు గంధ సుమాక్షతంబులఁ
శిరములఁ జల్లి దీవనలు ♦ చేసిరి తద్వన వృక్షజాలముల్
విరులను రాల్చె మూని జన ♦ వీరుఁడు కౌశికుఁ డంత యజ్ఞమున్
గురుతర శాస్త్రపద్ధతిని ♦ గోరిక సేర ముగించి యిట్లనున్. ౨౭౦

చ॥ అఖిల జగంబులఁ మొదట ♦ నావిర మొప్ప సృజించి పిమ్మటఁ
సఖిలము కడ్వలోపలనె ♦ నించుచుఁ గొంచెడు నీవు పూని యీ
ముఖమును గాచు కొచ్చగునే? ♦ మన్ననతో నిటకేగు దేర నా
సుఖతర భాగధేయ మది ♦ చొక్కము గొప్పది యంచు నెంచితిఁ. ౨౭౧

చ॥ అనవుడుఁ బుష్పముల్ ఫలము ♦ లందము గూర్పఁగ వృద్ధిఁ బొందు వృ
క్ష నికరముల్ చెలంగి కడుఁ ♦ జల్లనయైన వసంబుఁ గా మహా
మునులను గూడియున్న గుణ ♦ పూర్ణుఁడు రాముఁడు మూని కౌశికుం
గని యిఁకఁ జేయఁగాఁ దగిన ♦ కర్జము మాకెది తెల్పుఁడి యనఁ. ౨౭౨

ఉ॥ నే నరుదన్న నే యయిన ♦ నీకరుడైనది యొండు భూమి లే
దైనను గొన్నియున్న యవి ♦ యూవలఁ జూతము నీటియేర్వ మా
గానియె చూడ నెల్లెడలఁ ♦ గ్రమ్మిన యమ్మిథిలా పురావనీ
జాని యజించువాఁ డతని ♦ భస్మము చూతము రండు లెండనఁ. ౨౭౩

౯. అహల్యా పటలము. (౮౬)

సీ॥ మంచి దనఁగ వార ♦ లంచిత గతి మువ్వ, రును మిథిలాపురి ♦ త్రోవఁ జనుచు
సమల రత్నశ్రేణి ♦ యగురు చందనము గం, దంబొప్పు పులిన త ♦ లంబు లనెడి
వక్షోజములును లేఁ ♦ బ్రబ్బలి తీఁగలఁ, మధ్యంబు నూత్న సు ♦ మప్రతాన
మనుమేఖలయు గొన ♦ బగునల్ల యిసుకయఁ, గొమ్మిడి శైలంబుఁ ♦ బమ్మివచ్చు

తే॥ కాల్వలను గజ్జెల కొదలు ♦ గలుగు కాళ్ళ, చెలఁగి చెలువంబుచేత న ♦ చ్చెరువు గొలుపు
శోణనదియను తెఱవను ♦ చూచివారు, మేరమీఱిన రహి దరిఁ ♦ జేరినారు; ౨౭౪

సీ॥ అంత భాస్కరుఁ డుద ♦ యాన నిచ్చిన చల్లఁ, దనము జగతి కిచ్చు ♦ తలపు గలిగి
జీవులఁ దపియింపఁ ♦ జేసెడి తనమేని, వేఁడిమి తగ్గించు ♦ వాఁడపోలె
నరుణుని నయన ♦ బు లరుగుట కంజెను, ముందంజ వై చుచుఁ ♦ బోవు హారులఁ
గట్టిన యొంటి చ ♦ క్రపుఁ దేరితో నేగి, పడమటి కడలిలో ♦ పల ముమించె.

తే॥ జల్లనగు నీటిపట్టుల ♦ జలజగృహము, దళములను తలుపులు మూయఁ♦దలరి గండుఁ
దేంట్లు పెంట్లతోఁగూడి యే ♦ తేర ననువు, వెలయు నొక చాపి నయమున♦విడిసినారు

ఇంద్రునకు దుర్వాస శాపము

తే॥ ఈ వనం బేరిదని రాముఁ ♦డెలమి నడుగఁ, గడఁగి గురు తపోధనుల దగ్గ♦కర్ముఁడనియె
మున్ను దితియను కశ్యపు ♦ మునిత యిచటఁ, దన కుమారులకై కుంది♦ తపమొనర్చె

శా॥ ఈ లోకంబుల కావలఁ నెలసి మ ♦ న్మంపారఁగా నేలు మా
లోలుం డున్నెడఁ జేరి సన్నియతిమై ♦ లోలాక్షి విద్యాధర
స్త్రీలం దోర్తు భజింపఁగా నలరుచుఁ ♦ శ్రీలక్ష్మి ప్రత్యక్షమై
రోలంబ ధ్వని యొప్పు పుష్పనరమా ♦ ప్రోయాలి కిచ్చెఁ రహిఁ. ౪౫౭

ఉ॥ ఆ సుమమాల వీనియకు ♦ నావటఁ జుట్టి యిడించి లోకమున్
డాసినఁ గాంచి కట్టెదుట ♦ డయ్యని కిన్కఁ దావలంబు దు
ర్వాసుఁడు లక్ష్మి సన్నిధిని ♦ శ్రౌవ్యసుగీతము లాలపించు నం
చా సకి కంజలిం జలిపి ♦ హర్షముతో వినుతింప నామెయిఁ, ౪౫౮

ఉ॥ లోకములఁ సృజించి కృప ♦ లోఁ గొని కాచుచు వెల్వరించు నా
శ్రీకరు వక్షమంపుఁ వ ♦ సించి సమస్తముఁ గాంచు తల్లి యు
స్తోక ముదంబునఁ జడను ♦ చుట్టిన మాలిక నాలతాంగి వే
ల్కై కొనఁ మంచు నాపునికి ♦ గారవ మార నొసంగి నంతటఁ. ౪౫౯

ఉ॥ వేడుక లోకమాత తన ♦ వేణిని దాల్చిన మాలఁగాంచి నా
పోడిమి దొడ్డదంచుఁ గొని ♦ మోదముచే గరుపాటు మేనితో
బోడ జటఁ ధరించి భవ ♦ ముల్ పొనుఁగొంది విముక్తిగాంచు మే
ల్నాడ యిదంచు వేడ్కఁ మెయి ♦ స్వర్గపురంబును నాయఁబోవుచో. ౪౬౦

సీ॥ రజతమయంబయి ♦ రాజిల్లు సుందర, నగమున్పైఁ గురియు కా ♦ ర్మ్మగులు వెలసి
చెండామరలు వేయి ♦ చెలువుగా నికసింప, నెట్టని వెలుఁగుల ♦ నేయు నినుని
కాంతి నొందినరీతిఁ ♦ గ్రాలుచుఁ బొలుచుఁరు, ఏనుపుతో నైరావత ♦ తంబు చెక్కి
చెలుకు రుచినినేని ♦ చేదుగా నొనరించు, లలితవాక్కులుగల ♦ లలనలైన

తే॥ రంభ మేనకఁ మున్నగు ♦ నంభకుచలు, చిత్తజుని శరావళుల న ♦ ర్పించు తూణ
ములఁ నెనయు పదకేసల నూ♦పురములులియ,నాడుచును పాడుచును ప్రమోల♦రుగుచుండ

సీ॥ బలు నీలగిరి కిరు ♦ వలకుల విలసిల్లు, జ్యోత్స్నినా నొప్పారు ♦ సురటు లొలయు
జాబిల్లి దిగివచ్చి ♦ జానొండె ననఁజెల్లు, ధవళాతపత్రంబు ♦ తనరుచుండ

పటహకాహాళ శంఖ ♦ పణవాది రవములు, తఱచయి వంది గీ ♦ తెములు ముంప
వేద చతుష్టయ ♦ నాద ముప్పొంగెడి, యంబుధి ఘోషంబు ♦ నడుకిరింప.

తే॥ జగములను బ్రింగ వచ్చెడు ♦ పగిదిఁ దోఁచు, నుత్సవ ప్రాభవముఁగాంచి ♦ యుబ్బి యబ్బు
రంబు గొని తానుదెచ్చిన ♦ ప్రసవమాల, క్రేలఁగొని హరికీయ నుం ♦ కించునంత. ౫౬

తే॥ దాని దోఁటితోఁ గొనుచుఁ జే ♦ దంతి మెడను, సగవిభేది వైచు మును పు ♦ న్నాగమంతఁ
దాడిఁ బోలిన కరముతో ♦ దాని లాగి, కాలితోఁ ద్రొక్కి వేఁడయా ♦ కరణి నలఁచె.

ఉ॥ మున్నె కటూగ్రకోపి తను ♦ ముందటనే యటు లౌటఁ గాంచి తాఁ
గన్నుల నిప్పుకల్ వెడలఁ ♦ గ్రక్కి నజాండచయంబు బూదియై
చెన్నగు నంచు విచ్చి పడి ♦ చెఁ సురసంఘము సూర్య చంద్రులుం
దెన్నులు దప్పఁ గప్పొఁ దమి ♦ దీక్కులఁ దల్లడ మందె లోకముల్. ౫౭

ఉ॥ ఊరుపులందునుండి బొగ ♦ లొక్కట లేవఁ బురారి యట్ట హా
సారవ లీల నార్చి నగె, ♦ యూనసమంచు బొమ ల్ముడు ల్వడఁ
బారలుగాఁగ నాలుకలు ♦ పర్వెడి యుజ్జ్వలితాగ్నిఁ గ్రక్కి ను
ద్ఘోర కఠోర నేత్రముల ♦ తోఁ బురుహూతుని గాంచి యిట్లనెఁ. ౫౮

శా॥ ఓరీ క్రూర! సురాధమా! తులువ! నీ ♦ యుద్దవ్రభవం బెంత? లో
కారాధ్యుండును లోకనాయకుఁడు లో ♦ కాధారుఁడౌ విష్ణు వ
క్షోరంగంబుననుండు లక్ష్మి జడలో ♦ నొందెందు నీమాత్మల నే
నారం బొందితిఁ బూర్వ జన్మ గురు ప్ర ♦ ణ్యప్రాప్తి గర్వాంధుఁడా! ౫౯

ఉ॥ నీ యురు వైభవంబు గని ♦ నీకిది తగ్గది యంచు నేఁడు మో
దాయత బుద్ధినై యుసఁగ ♦ నంత యలజ్యము చేసినాఁడవే
మాయురె! నీదు పెన్నిధులు ♦ మంగళ సంపద లెల్ల నంబుధిఁ
మాయును గాతఁ గొంది యిడు ♦ మల్లడు నొందుదు గాక దుర్మతీ! ౬౦

మ॥ అని దుర్వాసుఁడు శాప మిచ్చుడును రం ♦ భాద్యప్సరోవర్గముఁ
బెను లిబ్బుల్ వెలి మూపు కామగనియుఁ ♦ వేగంటి చౌదంతి స్వ
ర్వాస భూజాదికిముల్ సమస్తమును సం ♦ రంభంబుతోఁ జేరెఁ బో
ఘన విస్తార తరంగ ఘోష యుతమౌ ♦ గంభీర వారాన్నిధిఁ. ౬౧

మ॥ కడు కిక్కుం గల నూనిశాపమున స్వ ♦ ర్గంబాది లోకంబు ల
ట్లుడికెఁ లేవడి చీడ పట్టినటులై ♦ యుగ్రత్వముం జూప సు
ప్పుడు నాకౌకసు లద్రిజారమణు ని ♦ భోజాసనుం గూడి పా
ల్కడలిం జేరిరి మాధవుం గని మొఱ ♦ ల్పింప దైన్యంబుతోఁ. ౬౨

తే॥ కమలజుండును త్రిదశులు ♦ కఠినుఁడైన, మునివలన నైన కష్టములన్ ♦ వినిచి మాకు
నీచరణము లే శరణముల్ ♦ నీరజాక్ష!, యనుచు వేఁడఁ ద్రివిక్రముఁ ♦ డనియె నిట్లు.

క్షీరసాగర మథనము.

చ॥ కలఁగక మందరంబు తగు ♦ కవ్వము వాసుకి త్రాడు నిండు జా
బిలి తరిగంబమై తనర ♦ వేఱుగ వేఱుగ దేవ దానవా
వలి యిరు ప్రక్కలన్నిలిచి ♦ పాల్కడలిక్ జిలుకుండి యోషధుల్
దళముగ వైచి నెన్నపడు ♦ దాఁకను ఫూనిక వీడకుండఁగన్. ౪౭౧

ఉ॥ మేమును వత్తు మచ్చటికి ♦ మీరు బిరాన బదండి యంచు ల
క్ష్మీ మహిళా మనోహరుఁడు ♦ మేకొని పల్కఁగ నింక నెవ్వ వే
యామడ లోడి పాఱెనని ♦ యానిన నమ్మికచే ముదంబు నె
మ్మోముల దోఁప వేలుపులు♦పోయిరి పాడుచు నాడుచున్ రహిన్. ౪౭౨

ఉ॥ లీలగ మందరంబుఁ బెకి ♦ లించిరి వాసుకిఁ జుట్టినారు జే
జేల పసాదము న్నిలువఁ ♦ జేసిరి కంబముగా మహౌషధుల్
కేలను గెల్లగించు కడ ♦ లిం బడవై చిరి చిల్క-రంబుధిన్
నేల చలించె శేషుఁడును ♦ నెమ్మోముఁ గుంచె సహించలేమిచే. ౪౭౩

చ॥ అరయగ ధర్మ హీన హృద ♦ యంబులఁ జేరని కేశవుండు మం
దరమును వీఁపుపైఁ దిరుగఁ ♦ దాల్చి బలిష్ఠ థులీంద్ర రూపుఁడై
గిరి నిలువంగ మోచి వెయి ♦ కేలు గడల్కొనఁ జేసి మహిని యెం
టరమునఁ బోయిపట్టివి కి ♦ డంక ఫలింపఁగఁ జేసె నత్తఱిన్ ౪౭౪

చ॥ మఱిగిన సంపదల్ మరల ♦ మమ్మ కృపామతి నేలువానిచే
దొరకెఁ బరస్పరంబు పగ ♦ దోఁచె సురాసురకోటి కంత శ్రీ
వరుఁ డొక మోహినీ రమణి ♦ వాలక మూని సురారులన్ భ్రమం
పఱపుచు మోసపుచ్చె సుధ ♦ వారక మెక్కిరి వేల్పు లంతటన్. ౪౭౫

చ॥ బెడిదపు టాలమున్ శశిని ♦ భీమునకున్ సురభూరుహంబుతో
బెడఁగగు వస్తువుల్ శిఖరి ♦ భేదికిఁ దక్కిన సంపదల్ ప్రియం
బడర సురాళి కిచ్చి కమ ♦ లాలయ లక్ష్మిని కౌస్తుభంబు మై
వడిఁ గయికొంచు మాధవుఁడు ♦ పైనము చేసెను వైనతేయుపై. ౪౭౬

ఉ॥ అంత దురంత చింత దితి ♦ యందుచు నెమ్మది లేక భర్తనే
కాంతమునందు గాంచి తన ♦ హస్తములన్ ముకుళించి నా సుతుల్

వంతల నొంది కుండ వసి ♦ వాడి సశించిరి జేనవంచనన్
బంతముతోడ వారిఁ జెఱు ♦ పం దగు పుత్రుని నాకొసంగవే. ౪౪౭

చ॥ అనవుడు కశ్యపుం డను ది ♦ యూమతి నొక్క సూనునిచ్చితిన్
జనిగొని భూమి కేగి వెయి ♦ వత్సరముల్ తపమాచరింపు మ
ట్లొనరిచితేని నీదు వర ♦ ముత్కటరీతి ఫలించునన్నఁ జ
త్యానుమతి నామె భూమిని మ ♦ హా తపముం బొనరించె నిష్ఠమై. ౪౪౮

చ॥ అది విని వాసవుం డడలి ♦ యామెకు సేవ యొనర్ప నేగి వే
కుదిరి తదీయకార్యమునఁ ♦ గొండొక దోసము గాంచి మెల్లఁగా
నుదరము చొచ్చి యాకరువు ♦ హాయని 'మారుద' యంచు నేడు తుం
డ్లదయలెఁ ద్రుంచి తున్కలకు ♦ నేల మరుత్తు లనంగఁ జేరిడెన్. ౪౪౯

తే॥ ఈ స్థలం బిట్టి దచట మ ♦ హేశ్వరునకుఁ, బార్వతికిఁ గల్గి వాయువు ♦ వలన గంగ
వలన భరియింపఁగా రాని♦బలియుఁడు గుహుఁడు,డడరు శరవణ మది యని♦నుడువుచుండ

చ॥ యమ తను కాంతులం బెగడు - నచ్చపుఁ జీకటులం దొలంచి లో
కములను గాచు వేవెలుఁగు - కాంచనచేలుని నాభియందు మొ
ట్టమొదట బ్రహ్మ యుప్పతిల - డంబుగఁ బుట్టిన తమ్మివోలె సం
దము గల తేరితో విలస - నంబుగఁ బుణ్యను సిల నరథిన్. ౪౫౦

సీ॥ పొనఁగఁ ద్రిమూర్తులఁ - బోలిన గాధిజ, రామలక్ష్మణు లంతి - రయము మీఱఁ
గదలి మెట్టని కనుల్ - గల వృషభేశ్వరు, నెక్కటింతిని మంజి - టెక్కముగను
పడసిన శంభు క - పర్దంబునుండి నిం, డిన మకరందంబు - చినుకు రేల
పూల నీడ్చుకొనుచుఁ - మోయుచు నిరుదరుల్, వృద్ధియూ కలెనఁ గా - వేరిఁ బోలి

తే॥ విమల జలపూర్ణమైన యా - నిమ్న నదిని, గాంచి దీని చరిత్ర నా - కల్యముగను
దెల్పవే యని రాముఁ డ - డిగె నంత, నిట్టులనియె విశ్వామిత్రుఁ - డింపు నింప. ౪౫౧

గంగా వృత్తాంతము.

సీ॥ మీవంశమునఁ బుట్టి - మేదినిఁ బాలించి. తగి నయోధ్యా మహా - నగరమందు
నెగడు విజయశీలుఁ - డగు సగరునకు వై, దర్భియూ తొలి కళ - త్రంబునందు
జనియించు నసమంజ - సుఁడ కింశుమంతుండు, కలిగె రెండవభార్య - ఖగ కులేంద్ర
సోదరి సుమతి యన్ - సుదతికి నుదయించి, రఱువది వేవు ర - త్యధిక బలులు

తే॥ తండ్రి కొడుకుల కడిమికిఁ - దనిసి పూని, గొప్ప యశ్వ మేధంబు బా - గొప్పఁ జేయఁ
గినిసి సుమనసుల్ దాని జి_ష్ణునకుఁ దెలుపఁ,గపిలు వెనుక యాగాశ్వంబుఁ గట్టినత్తఁడు

తే॥ హయము వెంటఁ బోవుచు నున్న - యంశుమంతుఁ,
డెదఁ గలఁగ యుద్ధము మానుటు - పలుకలేక

వెదకి భువి యెల్ల గాలించి - విసిగి మరలి
తాత కా సంభవము నిశ - దముగఁ దెలిపె. ౪౮౪

తే॥ అతఁడు కొడుకులతోఁజెప్పి -కుతిలపడఁగ, బాడబము చాడుపున మండి పడుచువారు
తడయ కిలయెల్లఁ దడసి పా-తాళ జగము, కానఁబడు దాఁకఁ ద్రవ్విరి-కడఁక విడక.

చ॥ పొడవు వెడల్పు లోఁతు పరి- పూర్తిగ నామడ లొక్క-నూఱు పెం
పెడలక త్రవ్వి యీశు డెస - నేగి రసాతలమందు మౌనముం
దొడరి తపించు కర్దమ ను - తుం గని చెంగటఁ దేజి యుండుటఁ
మిడుఁగుఱు లుర్మఁ జూచి కడు - నిట్టిరి తిట్టిరి చుట్టి రాతనిఁ. ౪౮౬

చ॥ తఱుఁగని కిన్క-తోడ ముని - తల్లజుఁ డుగ్రతరోషణంబులఁ
జుఱచుఱఁ జూడ మున్ను శశి - జూటుని క్రోంజఱునవ్వుచేతనే
పురములు బూదియైన క్రియ - భూప కుమారులు బూదియై ధరం
దొరలిరి వేగు లంతఁ జను - దెంచి వచించిరి చక్రవర్తికిఁ

క॥ విని కుఱులి చింత కంతము, గచక నృపతి యంశుమంతుఁ - గని జన్నంబుఁ
బూనరుచుటా? నిలుపుటయా?, యన నాతఁడుఁ జనియె యజ్ఞ-హాయమును వెదకఁ.

చ॥ అమలిన లేఖ్యకర్తికిర! - యట్లు లకల్మష చిత్తుఁడౌ ముని
ప్రముఖుఁడు దెల్ప ప్రొక్కి- సగ - ర ప్రభు పౌత్త్రుఁడు వారువంబుఁ దే
ర మఖము పూర్తి చేసి 'యమ - ర ప్రకరంబులకుఁ హావి స్నానం
గి మనుజ శేఖరుండు ధర - ణిం దన పాత్త్రిసఁ కిచ్చి యవ్వలఁ. ౪౮౯

తే॥ సగర సార్వభౌముఁ డేగె - స్వర్గమునకు, సాగరులు త్రవ్వులుంజేసి - సాగర మను
వేర సీరధి మహిమతో - వెలసె నంశు, మంతుఁ డేలుచునుండె న - మ్మహిత తలంబు.

చ॥ అతని కులంబునందె పిమ - లాయతకీర్తి భగీరథుండు సం
స్తుతమతి పుట్టి రాజ్యమును - శోభిలు రీతుల నేలుచుండఁగా
గతము వసిష్ఠపూని పలు - కిఁక నిని కొండలమంది మేదినీ
పతి తిలకంబు చాఁగి గురు ♦ వర్యునితో నొకమాట యిట్లనెఁ. ౪౯౦

చ॥ కపిలుని కోప తాపమునఁ - గ్రాఁగిన మత్కుల ప్రార్వు లెల్లరుఁ
బిపులతరార్తిమె సరకే - వేదన నొందుచు నున్నవారె? వా
రు పడిన దుర్గతుల్ తోలఁగ - రూఢ యశఃస్థితి నాకుఁదక్కఁగాఁ
గృప నొక మార్గముం దెలుపుఁ - డీ యని వేఁడిన మూని యంతటఁ. ౪౯౩

తే॥ ధరణివర! వార లొక్క సద్గతిని పొంద, నీవు కమలాసనుని గూర్చి-నిష్ఠ మెయిని
గొప్ప తపము గావింపఁ జే-కుఱు ఫలంబు, చింత వలదని యకళంక-శీలుఁ డనియె.

తే॥ ఉర్వి యెల్ల సుమంత్రున-కొప్పగించి, తలఁపునను పనువగు హిమ-ధరణిధరముఁ
జేరి పదివేలయేండ్లు భ-గీరథుండు, తపము సేయ నెంచి ప్ర-త్యక్షమగుచు. ౭౯ ౧

చ॥ విరుదగు నీతపంబునకు-నందితి నంచెను బుంక సన్ముర్సీ
శ్వరు కినుకన్ గడించి చెడు-చావును పొందిన నీ పితామహుల్
నరకము దాటి సద్గతి గ-నన్ దలఁపొందిన వారి యస్థులన్
ధరఁ బ్రవహించు దేవనదిఁ-దప్పక గల్పుము కోర్కి యయ్యెడున్ ౭౯

చ॥ సుర నటినీ ప్రవాహము వ-సుంధరపైఁ బడ దాని వేగమున్
గిరిశుఁ డొకండె సైఁచు నిఁక-నేకి మెడం గల చాయ నొప్పు భూ
ధరసుత నర్ధదేహముగఁ-దాల్చిన యంధకవైరిఁ గూర్చి నీ
వురు తప మాచరింపు-మని యొప్పుగఁ జెప్పి విధాత యేగినన్. ౭౯-౨

తే॥ శివుని పదివేల యేండ్లు సు-స్థిర తపంబు, సల్పి మెప్పింప నతఁడు ప్ర-సన్నుఁ డగుచు
నిష్టముం దీర్తు నని పల్క-నృపుఁడు పిడప, గడపె నైదు వేలేండ్లు గం-గను నుతింప

ఉ॥ గంగ లతాంగి రూపమునఁ-గానఁగ వచ్చి మహీంద్ర! యీ తపం
బుం గయికొంటి వేల? వడిఁ-బొంగెడు గంగ ధరం దిగంబడన్
గ్రుంగక సైఁచువారెవరు? రుద్రుఁడు పల్కిన దొక్కసక్కెమాఁ
జెంగక ఘోరవహ్ని తపము-సేయుము నీవరముల్ ఫలించెడున్. ౭౯

సీ॥ అని పల్కి యరుగఁగా-నా నరపాలుండు, చింతించి తనపట్టు-చెదరనీక
నేల జిల్లేడు మా-రేడు నుమ్మెత్తయు, నిండి పసిండి వ-న్నియ మెఱుంగు
జడ గల్గి నిర్మల జాతవేదోజ్జ్వల, జ్వాలాకృతుండైన-శంభుఁ గూర్చి
ధ్యానించి రెండువే-లైదు నందల యేండ్లు, నడుమ నుగ్ర తపము పెం-పడరఁ జేయ

తే॥ మెచ్చి కైలాసవాసుండు-వచ్చి యిచ్చె, చేది యపత్యుండయి-నృపవరుండు
గంగ పొంగుచుఁ బల్కు వా-క్యముల నుడువ, నగుచు నగధన్వియిటుల నె-నరవరునకు

సీ॥ ఇనవంశ్య! యొకచుక్క-యేని చిందఁగనీక, పట్టి కాచెద శంక-వలదు నీకు
నని కటాక్షించి తా-నరుగఁగ రెండు వే, లైదు వందల యేఁడు-లధిక ఘోర
తపము గావించి యం-తటఁ బర్ణములును పు, ష్పాడి యొడిగిలు నిరు-కడను గాలి
దినకరు కిరణముల్-తిండిగా దుదకది, పిడియు ముప్పది-వేల యేండ్లు

తే॥ కరుణచేత జగంబులు కరఁగి సురుఁగ, గాఢ తప మొనరించె గం-గయును దిగెను
సత్యలోకంబు స్వర్గంబు సంచలింప, మొరయుచు ధరిత్రి ఝల్లడం బొనుగ వహింప

చ॥ హరుఁడును గాంచి మేటి జట ♦ యందునఁ జిందఁగనీక చుట్టె స
వ్వర నది తచ్ఛిరోగ్రమున, వర్తిలె నొక్క తృణాగ్రమందునన్
మెఱసెడు వారికణంబు క్రియ ♦ నిక్కలి దిగ్భ్రమ నొంద లేఁడు, శం
కరుఁ డడలంగ నేల యని ♦ కాఱఁగ జాఱిచె నల్ప భాగమున్. ౫౦౩

సీ॥ గంగ యయ్యంగంబు ♦ రంగార భూగంగ, మునకు దిగుడు రాజు ముందు నడచె
నమసిన సాగరుల్ ♦ సద్గతి నడయుదు, రను సంతసంబున ♦ నతి రయమున
నట ధ్యాన మగ్నుఁడై ♦ యమరు జహ్నుని సూంగ, శాల సన్వాంక ముం♦చంగఁ గాంచి
నాల్కలు చాఁచుచు ♦ నూల్కొను కోపాగ్ని, చెంది యావేశం డఱ ♦ చేల వారి

తే॥ త్రావివైచె గంగను శిష్య ♦ తతులు చెలఁగ, రాజు ప్రణతుఁడై యాతనిఁ ♦ బ్రస్తుతించి
జరుగువృత్తంబువివరింపఁ♦గరుణతోడఁ,గొనుచుఁబొమ్మనిచెవినుండి- మునియువదలె.

చ॥ సురనది దూఁకుచుం గదలి ♦ చూఁడిన సాగర భూతిరాశిపైఁ
బరవఁగ దుర్గతుల్ దొలఁగె ♦ వారికి, దివ్యులు భద్రరావముల్
మొరయఁగ సన్నుతించి లలిఁ ♦ బువ్వుల సోనలు రాల్చి రమ్మహీ
వరుఁడు కృతార్థుఁడై మరలెఁ ♦ బ్రబ్బిన మోదముతో నయోధ్యకున్.

చ॥ అలమిన యండగోళముల ♦ కావలిదై కమలాక్షు లోకముల్
గొలిచిన కాలఁ బద్మజుఁడు ♦ గొన్న శుభంకర పాదతీర్థమై
తెలిసి భగీరథుండు గొని ♦ తేర హరుండు శిరంబునం గొనన్
బొలసి యిలాతలంబుఁ బరి ♦ పూత మొనర్చెను గంగ యిస్థితిన్. ౫౦౪

తే॥ కడఁగి సాగరులకు మేలి ♦ గతులు గూర్పఁ, దపమునేసి భగీరథ ♦ నృపుఁడు దేర
గంగ భాగీరథి యనఁ నా ♦ ఖ్యం దనర్చె, జహ్ను చెవినుండి రాఁ జనె♦జాహ్నవియన

చ॥ అని ముని పల్క నచ్చెరువు - నందుచు వందన మాచరించి గం
గను తరియించి యవ్వలఁ ద - గం జనుచుండ విశాల పట్టనం
బున వసియించు ధర్మ పరి - పూత చరిత్రుఁడు పార్థివుండు క
న్గొని శుభ వార్త లాడి తమ - కుం గురుపూజ లొనర్చి పంపఁగన్. ౫౦౫

విదేహ దేశ వర్ణనము.

సీ॥ నిద్దుర వీడిన ♦ నీరజంబులు గ్రాలు, పొలముల నారణ ♦ పులుఁగు లలరి
కలుపులు దీసెడి ♦ కలుకుల తళుకుల, బెళుకుల కనుల నీ ♦ డలను గాంచి
బెడిన మీలంచు ♦ వేగ వచ్చి పొడిచి, భ్రమ పాటునకు బడె ♦ పడుచు నుండు
మరు విశాల క్షేత్ర ♦ పరివేష్టితంబయి, యింపౌ విదేహదే♦శంబు చేరి

తే॥ కలుపుగా నూడ్చు కలువలు♦ కంజములునఁ, గన్నులం బోలెఁ గానరాఁ♦గలుకు లుదరి
చూపులం ద్రిప్పికొనఁ బ్రియుల్♦నూచి విసుగు, చుండు పొలమునందిలసిల్లు♦చుంటగాంచి

సీ॥ అందలి తోఁటలం♦ దనకట్ట శూములఁ, ధ్వనులు మృదంగ♦ స్వనము గాఁగ
నరవిరి కంకేళి♦ విరు లండ మొస్పారు, ప్రసవము లసిత♦ పములు గాఁగ
నరములఁ బోలి సో♦ కలు కాలు తేనియ, పరఁగు పుష్పసు♦ రభి♦ పంచిగాఁగ
నిరి దమ్మ్రలం జెవి♦ విందులుగా మధు, పము లొసర్చు రోదసి♦ పాట గాఁగ

తే॥ సతత ఝిల్లీ రవంబులు♦ శ్రుతులు గాఁగ, సకల పక్షులు గన సభా♦ సదులు గాఁగ
నెగడఁ బురి విప్పి నెమళులు♦నృత్యలీల, సలుపుచుండుట గాంచి య♦వ్వలికిఁ జనుచు

సీ॥ కోలాకుల యంచ ని♦ క్కిలి మన మలరించు, నంచయాలల నడ♦ యందము గని
తమ చుట్ట లనుచు హం♦ సములు నెంబడి రాఁగఁ, గలకంఠకంసలు♦ జలములందు
పొంకంబుగా నాడఁ♦ గుంకుమ పంకంబు, రహి నెండఁబళ్లంటఁ బ♦ రస్పరంబు
కలహించు ఖగములఁ♦గాంచి నపులయందు, నెనుముల పోదుఁగుల♦నెనయు రసము

తే॥ తరువులఁ మూసిఫలములు♦గురియు రసము, చెఱుకు గానుఁగులందుండి♦తొరఁగురసము
తేనె పెరలఁ గాఁగడి తాని♦ సోఁ రసము, తక్కఁ డెలినీరు లేకుంట♦ చొక్కికనుచు.

సీ॥ కొండ కొమ్మ్రలఁ బోలు♦ గురు కుచమ్మ్రల వ్రేగు, మోవఁజాలక నూలి♦పోఁగుకంపె
సన్ననౌ నడుములు♦ చలియింప వర్ణంబు, వంటి చూపు లొలయఁబడఁ♦తులాడు
నాట్యశాలల మృదం♦ గ ధ్వని కులికి లే, బట్టలు మడుగులఁ♦ బాఱి కలఁప
వాలుగల్ దరిఁ బోక♦ పాళల కుఱుకుట, కఱుకు చూపు కటారు♦ లొలుల నడఁగ

తే॥ మునిఁగి శ్రీరాబ్ధిఁ దోఁచు ని - ష్కళ్మని దలంపఁ, జేసి నీటి పెట్టలతోడఁ - జేతి బిగువు
తెల్లగాజులు మెరయ ము - దించి నీట, నాడు తలిరుఁబోఁడుల జల - క్రీడఁ గాంచి.

అహల్యా శాపముక్తి.

సీ॥ హర్ష మొందుచు నిదే - హారామములఁ జూచి, వెలలి ప్రాకార సం - వేష్టితమగు
మిథిలా నగరి కొక్క - మేటి యలంకార, మై పొడవై న ధ్వ - జాళి వెలయు
బయటి ప్రహరికి వె - ల్పల వచ్చి నిల్వ గా, ర్హస్థ్యోచితము గతి - స్రుత గుణంబు
పదరి పాడొనరించి - భర్తృ శాపంబున, రాయియై పడియున్న - రామ యపుడు

తే॥ రాము పద ధూళి సోఁకఁ బూ - ర్వంబు మనసు, నలము సజ్జా మ త్తత - దొలఁగ నెలుక
తేఱు రూపాంతరం బొంది - దేవ నెమటఁ, బొలుచు జని పోల్కిఁ దొలి రూపు - తొలఁక నిలిచె

ఉ॥ క్రిందికి సంగఁ దెచ్చిన భ - గీరథు వంశమునం జనించు నో
సుందర! తృప్తిమై మొఱపు - చొప్పునఁ గ్రేవ నొదింగి నిల్చు నీ

చెందొవ కంటి యిష్టపడి - చెడ్డ యొనర్చిన పాకనైరికిన్
గ్రందుగ వేయి కన్ను లిడు - గౌతమ పత్ని యహల్య నాఁ జనున్. ౪౧౩

ఉ॥ కెంజడ లుల్లసిల్లు ముని - కేసరి యట్లులు పల్కఁ నన్న శ్రీ
కంజనివాసినీసతి వికి - స్వార పద్మ దళాక్షుఁ డిట్లనున్
నెంజిలి యిట్టులౌట తగ - నెక్కొనఁ పూర్వ కృతాపరాధమాఁ
యంజక యప్ప డొప్పిన స్వ - యంకృతమా? యాత్మయోగంగఁ బల్కవే

చ॥ అన విని భూరి దక్షుఁడగు - నమ్మని యిట్టను సద్గుణాలయా!
నీను మును వజ్రి యూర్ధ్వగతి - వీర్యుఁడు గౌతముఁ డింట లేని వే
ళను హరిణాక్షి చంద్రముఖి - లాంఛన లక్షణ లక్ష్మితాంగి యహా
వనిత యహల్యతోఁ గలుగు - వాంఛ వహించె మనంబులోపలన్. ౪౧౪

చ॥ తొలఁగక కిహల్య చూపులను - తూపులు మార నిశాంత సాయకం
బులు మది గాఁడ పెజ్జ తయుఁ - బోవ మదిం గల యూరటంబుచే
నలయుచునున్న యింద్రుఁ డొకి - యప్పుడు సాహసవృత్తి నాగృహ
స్థులకు వియోగముంగొలిపి - చొచ్చెను గౌతమవేషియై యటన్. ౪౧౫

చ॥ ఇరువురు చేరి కామ మను - నింపగు నాసవ మానుచుండు నా
తఱి నితఁ డింద్రుఁ డంచెఱిఁగి - ధర్మ మధర్మము మానసంబునం
దరయక సమ్మతించి చెలి - యంగజ సౌఖ్యములందు దేలె స
త్తరుణమునన్ ముసీశ్వరుఁడు - తత్తఱ వచ్చె గృహంబు చేరఁగన్. ౪౧౬

చ॥ విలు పసి లే కమోఘముగఁ - బెంపుఱఁ దిట్ట వరంబు లిచ్చి వే
ల్పుల యెకిమ్మానిఁ జేయఁగల - ప్రౌఢుఁడు గౌతమ మాని డాయ రా
దలఁగక లోక మెల్లెడ స - దా చెడకుండెడు నింద గొన్న య
వ్వేలుఁది వడంకి నిల్చె బలు - భేది చనం దొడఁగెన్ బిడాలమై. ౪౧౭

చ॥ అనుపమ సీతిశాలి యగు - నమ్మని కన్నుల నిప్పు లుర్లగాఁ
గని కతి యంతయ ం దెలిసి - కార్మ్మకపీర! భవత్కృచ్యుతో
గ్ర నిశిత కాండముం జెనయు - ఖండిత వాక్కులతో శపించె వ
జ్రిని పది నూర్ల యోనుల ం - రీరము నొందుమ యంచు నత్తతిన్.

తే॥ క్షణములో శాప ఫల మొంది - జంభభేది, యెల్లిదంబగు లజ్జతో - నేగు పిదపఁ
జెలువఁ గని వెలవెలఁది చే - ష్టలను పొంది, నట్టి నీవును శిలవగు - మని శపించె ౪౧౯

సీ॥ మౌని కాళ్లం బడి - మడఁతి యో మునినాథ!, మన్నింపు మీ తప్పు - నన్ను గావు
పిన్నల తప్పులఁ - బెద్దలు సైఁచుట, తగువని నీతివే - తల్లి వచింతు

రని వేడఁ జ్వాలల - నార్పు రుద్రుని - పోలెఁ, గ్రుద్ధుఁడై కను మునీ - ంద్రుండు నంత
నతిమెడ దయతోఁ బ్ర - సన్నుఁడై వనమాలి, రాముని శ్రీపాద - రజము సోకఁ

తే॥ నీయథారూపమొందుదో-నెలఁతయనియె,నింద్రుఁగొని నిలింపులుముని-యెడకువచ్చి
వేఁడ నతని యోనుల మాన్చి-వేయి కనుల,నిచ్చి పంపె నహల్య రా-యిగను పడియె

సీ॥ ఇది గత వృత్తాంత - మిఁక లోకమున నెల్ల, ప్రాణులు సుఖముగా - బ్రతుకుఁ గాక
దుఃఖ కారణమును - గోరయునే? జగములు, నీవు చే విల్లూని -నిలిచి యుండ
కర మహిమంబును - గంటి సచ్చట నంజ, నాద్రిఁబోల్ తాటక - నడఁచి నపుడు
శిల యాచు దిక్కులే - కిలఁ బడిన యహ్యాల,మనుప నిచ్చట నంఘ్రి - మహిమ గంటి

తే॥ అనుచు నిర్మల గుణుఁడు ప ♦ ల్కినది వినుచుఁ,దల్లి!పతి కరుణింప నా ♦ తని భజింపు
గతముదలఁచిచింతింపక♦బ్రతుకుమనుచు, నామెకెఱఁగెరాముఁడు,వార ♦ లవలఁదరలి.

సీ॥ ఘన తపోధనుఁడగు - గౌతము నాశ్రమ, స్థలిఁ జేరఁ దత్త్వవి - జ్ఞాని యంత
నతిథులఁ గని కని - సిత మనస్కుఁడయి, యెదురేగి తెచ్చి స - మ్మోదముతోడఁ
గావింపఁ దగిన స - త్కారమ్ము లొనరింప, గాధేయుఁ డాతని - గాంచి పలికె
నంజనాచల లీల - రంజిల్లు మొగల, శ్రీరాము పద రజ - శ్రీ వహించి

తే॥ మాలతీ లతఁ బోలిన - మధ్య మొప్ప, నా యహల్య పూర్వాకృతి - నందె నీవు
నెద దోసఁగు లేని సతిపరి - హింపు మనఁగ,బమ్మఁ బోలిన యమ్ముని - నమ్మతించె.

చ॥ తమి గొను సద్గుణాళి యను - దారతయుం గల రాముఁ డంత గౌ
తము పదాబ్జముల్ శిరము - దాఁకఁగ మ్రొక్కి - ప్రదక్షిణించి యు
త్తమసతి నా యహల్య ముని - తల్లజుకై వసముం బొనర్చి మో
దముఁ యతీంద్రుతోడఁ దగ - తమ్మునితో నటనుండి పోవఁగన్. ౫౨౭

౧౦. మిథిలాదర్శన పటలము. (౧౪౭)

ఉ॥ లక్షణ లక్ష్య మైన కమ ♦ లాసతి రంజము పడి నా తఁప
బత్తియు మ ఫలింప నిలు ♦ కర్మిల వచ్చి జనించెఁ గాంచు మా
రాక్షసవైరి!చేకొనఁగ ♦ రమ్మని య మ్మిథిలా పురంధ్రి సం
రక్షిత రీతిఁ జాఁచు నిన ♦ చేతులఁ బెం జలియించెఁ డెక్కెముల్ ౫౨౮

చ॥ ఇతరు లనర్హులంచుఁ దగ ♦ వే తగ దాత్స్యము సేయ లోక సం
స్తుత సుగుణాకరన్ భువన ♦ సుందరి జానకిఁ బెండ్లియాడ నం
చిత గుణుఁడై గ రాముఁ డిటు ♦ వచ్చెర వచ్చెడి నంచు నచ్చరల్
జతపడుచున్ నటించు క్రియ ♦ సౌధములందు ధ్వజంబు లాడెడిన్. ౫౨౯

చ॥ హరి కిరణంబులన్ మెఱుఁగు - లై గగనంబును క్షీరవార్ధి యన్
పరుసున గానరా నుపరి ♦ భాగములందు పటంబు లొత్తుగాఁ

గొఱలుచుఁ దెల్లనై మొగులు ♦ గుంపులఁ బాఁకుచు నాని తేమయై
హరువగు ధూప సంతతుల ♦ నాఁటుట వారలు గాఁచి రయ్యెడ. ౫౨

చ॥ అమృతముఁ గుంచె సద్దుకొని ♦ యంగజుఁ డంగములఁ లిఖించు నే
ర్పమరక చూచి చూచి భ్రమ ♦ మందుట దక్కఁగ నెగ్గలేని సౌ
రమరిస జానకిం బడసి ♦ నందున లక్ష్మి వసించు తమ్మి చం
దమున వెలుంగు స మ్మిథిల ♦ దాసిరి లోనికిఁ జొచ్చి రంతటఁ. ౫౩

చ॥ నుడువుల తీ రెఱ్ఱెంగిన ఘు - నుండగు కుంభజుచేతఁ ద్రావఁగాఁ
బడిన మహాబ్ధి చందమున - భంబులు పర్వ నభంబు చాడ్పునఁ
బెడఁగు శశాంకఫాలలును - వీరులు వేసటఁ బాఱివై వఁగాఁ
గెడసిస భూషణాళి గల - గీముల వీదులఁ బోయి రంతటఁ. ౫౪

చ॥ నడచిరి యంకుశంబున క ♦ ణంగని కొండలఁ బోలు నేనుఁగుల్
విడుచు మదాంబుధార లొక ♦ వెల్లువయై తురగాల నుర్వుచే
వడి నొక మారు చెంది రథ ♦ వర్గము లెప్పుడు సంచరింపఁగా
నడుసయి దుక్కియై బహు ద ♦ శాంతరము ల్గొను రాజవీథులఁ. ౫౫

చ॥ నడచిరి రెండు ప్రక్కల ఘ ♦ నంబగు ప్రేమ మొకింత త్రెంపు లే
కడరి యసంగసంగరము ♦ నందు పెనంగి యలంగు బోల్గు కై
వడిసె వియోగ బాధ గల ♦ పల్లవపాణులు కిన్కఁ ద్రెంచు పూ
వడములఁ దేసె యోడిగిల ♦ పంకము నొందిన రాచవీదులఁ. ౫౬

సీ॥ కర పల్లవాంగుళు - లొరయ జనించిన, వీణారవము చెవి - నందు సేయ
శ్రౌవ్యంబుగాఁ బాడు - సరసిజాక్షుల గీతి, కా భావములు మదిఁ - గరఁచు చుండ
గంభీరమగు మృదం - గ ధ్వనుల్ పొందికఁ, జెలఁగి మిక్కి-లిగ ఘో-షించుచుండ
హస్తాభినయమున - కనువుగా నయనాభిఁ, నయము నయంబుగ- నడచుచుండ
తే॥ నయన నటన కుద్దిగనుఁ మ ♦ నంబు వోవ, భావ గతులును వెన్వెంటఁ ♦ బరుగులాడ
నున్నవో లేవో యను కొను♦లూఁగి యూఁడ, లలఁ లాడెడు నాట్యశా♦లలను గనిరి.

సీ॥ పగిడాలఁ బోలిన - జగడాలు గెలలును, మరకత చ్ఛాయల - వలిలు బోడె
లలరిన పోఁకె వ్రూఁ - కులలోఁ బొడవుగా, వ్రేలాడుచుండు ను- య్యాలలంచు
పాపజన్మముఁ బోలి - వచ్చుట పోవుట, యెడతెగ కుండఁగా - నడరు చుండ
బడతుల సన్నని - నడుములకో యన, భ్రమరముల్ ముసరుచుఁ-బరితపింప
తే॥ యువకుల మనస్సు లల్లెయు - ద్రుళాత లూఁగ, నాకవనితలఁ గాల్దివ్వ-నయముదోఁప
మింటికిం గాళ్లు చాఁచుచు - మీఁదె యెగసి, యూఁగు వారల బాగోగు - లోలిఁ గనిరి

ఉ॥ మేరకు మీఱు రత్నములు - మేలికడానియు నాణిముత్తెముల్
వారణ దంతముల్ చమర - వాలము పీలియుఁ దావి కజ్జలుల్
వారి కృషీవలుల్ గనిమ - వారక పోయు దరుల్ గలట్టి కా
వేరిని పోలు నంగనలు - పెక్కులు గాంచిరి వారు ముందరన్. ×౩౪

ఉ॥ కామశరంబు కస్వము ర - కంబుఁ గాడ నసూత్కరంబుఁ బోల్
ప్రేమ గలట్టి కాముకుల - రీతిని భూమిధర ద్వయం బనఁ
సామజముల్ పరస్పరము - సంధిలి తొండము లెత్తి కిక్కతో
దీమస మొప్పఁ బోరుటలు - తేఁకువఁ గాంచిరి వార లంతటన్. ×౩×

సీ॥ పడుచులు వాఁడి గో - ళ్లడరు చిగురుఁ గేలు, నొవ్వులఁగ వీణియ - చెవ్వులఁ బట్టి
యొడిసిన కల్లు నా - నొప్పు నరమ్ములు, చాఁగఁ దంత్రుల శ్రుతి - చక్కఁ గూర్చి
హస్తాంగుళుల త్రోవ - నటనులు వోవంగ, నటనుల దరి హృద - యంబు చనఁగ
వెలిదంతముల కాంతి - వెలువడ శ్రవణపే, యంబుగఁ దేట భా - వంబుతోడ

తే॥ జలికి గానామృతంబు వ ♦ ర్షించుచుండ, వశము దప్పి యెదలు పర ♦ వశత నొంద
గర్ణ పుటముల సంతృప్తి ♦ గనక త్రావి, నడచి ర మ్మువ్వురును రాచ ♦ నగరి వీథి

సీ॥ కుమ్మరిచే వడి ♦ నిమ్ముగాఁ దిరుగు చ, క్రము వోలె గుండ్రన ♦ గాఁగఁ దిరిగి
పెద్దలతోఁ జేయు ♦ పెరిమి చెలిమి నా, నడుమంతరంబునఁ ♦ గడఁక విడక
జ్ఞానుల తలఁపుల - చందమ్ముగా గురు, మతి నిశ్చలత్వ మే ♦ మఱుక గలిగి
బ్రహ్మాబుభాతిఁ జ - ర్మంపుఁ జటువ్రలకు, నిట్టిట్టిదని సుంత ♦ యెఱుఁగ రాక

తే॥ పైఁడికళ్లెముల్ మొగమట్టు - పట్టు జీను, పిగిలి కుచ్చులుమున్ను గు - సొగసులొప్ప
నురుగు లూడ్చుచు నేడ్తెఱఁ ♦ బరుగువాఱు, మేటివారువములఁగాంచి ♦ మించిచనుచు

ఉ॥ అంచిత యాఁకొలుక్ వలపు - రాయని విండ్లు శిలీముఖ ధ్వనుల్
మోచిన సీల కుంతలము - లుక్ నుసి కొనులు దాల్చి యెప్పుడుక్
సైఁచిన కందు నీఁగి మణి - సౌధ గవాక్షములందు సొంపుగాఁ
దోఁచిన చంద్ర బింబములఁ - దూకొని కాంచిరి వార లత్తఱిక్. ×౩౮

కవిరాజ॥ పటికపు గిన్నెలఁ బోసిన క్రొత్త సు - వాసన వీచెడు తేట కల్లుక్
దిటపుగఁ ద్రావి బయల్వడు నవ్వుసఁ - దీరు తమంబడు పల్కులతో
స్ఫుటమయి డాఁగని నెయ్యపు టల్క - ను - పొల్పుగఁ దెల్వొడి చూడ్కి - వగల్
పటువగు కైపు వెలార్చు బెడంగగు - పద్మనికాయముఁ గాంచి కొగిన్.

మానిని॥ కాయ సుఖంబు సమంబుగఁ జెందియుఁ ♦ గాముక పాళి విమోహితులక్
జేయుచుఁ బై పెలయుం గొను వేశ్యల ♦ చిత్త మనక్ స్ఫటికం బనఁగా

నా యెలనాఁగల కాటుక చూపుల ♦ నచ్చము నల్లనివై కయిఁ గెం
జాయఁ దనర్చుచు రంగుల మార్పుల ♦ జాసగు బంతులఁ గాంచి రొగిఁ.

కవిరాజు॥ కడియము లుంగరముల్ మణి చేగులు ♦ కమ్మలు వీణలు వస్త్రములు
బడలుగఁ బండెము లుంచి సువాసిత ♦ పాశము లూఁగఁగఁ గుక్కి మొగం
బడరెడు స్ఫాటిక శారులు రక్తిమ ♦ నందఁ గరంబులఁ బట్టుచు ను
క్కడమగు నీఁటులఁ బోలిన కన్నుల ♦ కన్నెక లాడుట గాంచి రొగిఁ.

చ॥ నలినము లుత్పలంబులును ♦ నాఁచును తీవియ లాకు లెల్లనౌ
ఫలములు సైకతంబులును ♦ వాఁకుగ బేడిస మీఁదఁ గోకముల్
వెలవెల పోవఁగా దమకు ♦ వేఁటుపమల్ తగ లేని యంగముల్
గల చెలు లీఁదు డిగ్గియలఁ ♦ గాంచిరి పెక్కులు వార లత్తఱిఁ ౫౭౨

చ॥ అతి చపల స్వభావమయి ♦ యచ్చటి కిచ్చటి కీడ్చు నింద్రియ
వ్రతతికి లోఁగి పర్వులిడు ♦ భావము భాతిఁ జలించి వింతలౌ
గతులఁ జరించి మై నలఁదు ♦ గందపుఁ బూఁత రవంతయేని సం
చ్యుతి గనసీక కత్తు లను ♦ వొందఁగఁ ద్రిప్పెడి వారిఁ గాంచుచున్. ౫౭౩

చ॥ ఇన సమ తేజులన్ గొతుక ♦ కిచ్చెడి వారల భర్తృ కంటి ని
ప్పూనఁ బడి లక్కయై కరఁగి ♦ పోవని మారుఁ డెల్లు దాల్చు నె
ఱినికరములో గలారి నుడు ♦ రాజ నిభాస్యల యల్కఁ దీర్చు ప
ట్టుపుఁ గడు నెట్టినో తలము ♦ డుల్ గల వారలఁ గాంచి రంతటన్. ౫౭౪

ఉ॥ చక్కెర పాగుఁ బోలిన వ ♦ చస్సులు చిల్కలతోఁ బలుక్కుచున్
సుక్కలి సిగ్గు నొంది దిరి ♦ మెల్లలు వెల్వలఁ బాఱి సూనముల్
చొక్కటిఁ గోయుఁ కేకి మయి ♦ చాయ లతాంగుల ంచ లోడి లో
గ్రుక్కఁగఁ జూచి తేఁటి గమి ♦ క్రోల్చు వనంబులఁ గాంచి రొక్కెడన్ ౫౭౫

చ॥ అమరులకున్ నసింపఁ దగు ♦ హారి హిరణ్మయ సౌధపాళి య
చ్చమరిన నీడలో దివము ♦ నందము నచ్చటఁ జూపి గంగ చం
దమున గర్భమై యరి వి ♦ దారుని యంతిపురంబు చుట్టు కొ
డ్యముఁ బరి గొన్న కందకము ♦ నంతటఁ గాంచిరి వారు డాయుచున్ ౫౭౬

ఉ॥ పూవుల తావి తేనె సవురు ♦ పండ్ల మెఱుంగును తేనె తీపు సం
భావిత సత్కవిత్వ ఱి ♦ పక్వ రసం బుపమల్లు రాజ క
న్యావళి యున్న యోవరుల ♦ హంసలు గుంపులుగా నటింప సా
ధ్వీ విలసిల్లు ముంగిళుల ♦ నంతటఁ గాంచిరి వారు డాయుచున్ ౫౭౭

సీతారాముల పరస్పర వీక్షణము

చ॥ పొగడఁ దొడంగుచో బలుకు ♦ బోటి మగండగు బ్రహ్మయాదిఁగా
మిగిలిన సత్య సేంద్రుఁ డుప ♦ మించి వచించెడు లక్ష్మియే స్వయం
బుగ విజయంబు చేయఁ దన ♦ పోణిముఁ జూచ్చి ఁగ నామె దక్క వే
ఱుగ నుపమాన మారసి రెయు ♦ అంగఁ దరంబె? నుతింప సాధ్యమే? ౫౪౮

మ॥ గిరిజాదృష్టిమ సాధ్వులన్ వలలు కే ♦ లీలించి చూపెక్కంగఁ ద
గ్గ రహిన్ సద్గుణరాశి జానకి జనక రా ♦ ట్కన్యా విలాసంబు ని
ర్జర వర్యుల్ దిలకించి సౌరు ♦ రం గాంచఁ గాంక్షించియే
తెఱఁగం ద్రిమి రెండు కన్నులును బ్రాఁ ♦ తిగ గా లేవంద్రుఁ డూ ౫౪౯

సీ॥ హరిణంబుఁ గూర్చి పే ♦ రండి కుంతలంబు, కోల యలవాలైన ♦ యలుఁగు వాలు
సనుదీయ వాలుగల్ ♦ వెఱఁగొందఁ జలించు, కను గొందు జానకి ♦ కవ్వపు మల
తిరుగఁ గో యని యార్చు ♦ వర సుధా వార్ధిలోఁ, గాక యా శుద్ధాంత♦కాంత లచటఁ
గాంచిన యమృతంబు ♦ కరణి నొప్పినయది, యిక్కన్యఁ బోలు వే ♦ ఱొక్క కన్య

తే॥ నొనరుపు మటంచు సురలు వేఁ♦డిన బ్రహ్మ,వలన నీకన్నైన సృష్టింప♦వలనుపడునొ?
అమృతభుక్కులు జలిమాల♦బ్ధిఁ గోని, యిచ్చు సుధ దక్క వేఱొద్ది♦యీయఁజాలు?

తే॥ వలచి వేల్పులు తడవు సం♦ప్సరస లెల్ల, సీత మేనియందము గాంచి ♦ సిగ్గుపడుచుఁ
కంది కుందిరి వారి మొ♦గంబు లనెడి, యబ్జ మండలములకు నె ♦ ల్లపుడు పగలె ౫౫౧

తే॥ ఇమ్మగువ పంకజమునుండి ♦ యిలకు రాఁగ, ఘోర తపమాచరించిన♦వారు సురలొ?
జగమొ? విప్రులో? స్వర్గమో?♦నగవొ?యెదియొ?,దీనినిజము నిజంబుగ♦దెలియలేము

చ॥ అరయఁగ వేలు వేలు పను ♦ లందని సుందరు లండ నిల్చి యో
వర మృగనేత్రి! తల్లి! మధు ♦ వా! యరుదౌ యమృతంబ! యంచు సం
బరమున దూరపుం బువులఁ ♦ బజను హార్యగఁ జల్లి నిల్వ న
ప్సరులనయిన్ గమించు నలి ♦ వేణి సుఖంబుగ మెల్ల మెల్లనన్ ౫౫౩

చ॥ మృదులపదంబులన్ బసిఁడి ♦ మంచులు గజ్జెలు దాల్చి కౌనునన్
వదులుగ మేఖలన్ మెడను ♦ నాఁడెపుఁజేరులు పూల మాలలున్
ముదితలు కూర్చి కాంచ మెఱు ♦ ముల్ శతకోటులు సేవ సేయ నొ
ప్పిదముగ మించు రాణి ప్రభ ♦ మించె నెరిం దగి సీత యొప్పెడున్ ౫౫౪

ఉ॥ చంపెడి కుంతముల్ శమనుఁ ♦ డక్కఁగఁ గెల్చును గెల్చునంచు బీ
రంపు నుడుల్ వచింపఁ దగు ♦ రాణ వెలింగెడి కన్నులొందె వ
ర్ణింపఁగ వీలు కాని వవి ♦ నిల్వనఁ గాంచిన పర్వతంబులున్
బెంపగు గుండ్లు గోడలును ♦ పిల్లుఁ గరంగి ద్రవంబుగా నగున్ ౫౫౫

శా॥ ప్రేమానందము గూర్చు నేత్రములకుఁ • వీక్షింపఁగాఁ బండువై
యామోదంబును పెంప నెల్లరు జలే • జాక్షుల్ గనం గౌతుకం
బీమాడ్కిం గలిగించుటకు జెలులకే • యింసౌ సుధం బోలు కాం
తా మత్తల్లిక సీత రామునకు • నే తాత్పర్యముం గూర్చునో? ౫౫౭

ఉ॥ భూషలు కుండలాదు లవి - మున్న సువర్ణముఁ బోలి శైత్యముం
బోషణ చేయు చూపు గల - పొల్తులకున్ సలవడ్డ వైన నీ
యోషలమిన్న ధాత్రిసుత - యుప్పతిలన్ భువి సోమరత్నయు
గ్భూషలు మేటి భూషణముఁ - బొందిసవై విలసిల్లె నెంతయున్ ౫౫౮

తే॥ ఊహ కరుదైన సౌందర్య-మొందు సీత, యిట్లు నిలువ నిర్వుర కన్ను-లెనసి యొకటఁ
గలిసి యిర్వుర తెలువులు - కలఁకవాఁఱ, గాంచె రాముఁడు సీతయుఁ - గాంచె నతని

చ॥ జనకజ చూచు చూపులను - శాణ విఘర్షణ కుంత యుగ్మమా
ఘన బలుడైన రాము భుజ - కాండములన్ దగ వ్రాలె ఘల్లనన్
ధ్వనిగాను వీర మద్దియలు - దాల్చిన రాముని చూపుఁదేంట్లు వ్రా
లెను జలజాత సద్మ లవ - లీ లలితాంగి ముఖాంబుజంబుపై ౫౫౯

చ॥ వలపు వహించు చూపు లను - పాశముచే నిరు మానసంబులున్
బలముగ లోఁగి లాగఁబడ - భాను కులాంబుధి సోము మానసం
బల జనకాత్మజాత యెద - యందు వసించెను సీత మానసం
బల రఘురామచంద్రు నెద - యందు దగుల్కొనెఁ జిత్రవై ఖరిన్ ౫౬౦

చ॥ కనె నడు మింత లేని జన - కప్రభు పుత్త్రియు శుద్ధ మానసుం
డనఘుఁడు రాముఁడుం గలిసి - యంచితమైన తను ద్వయంబునం
దునిచిన యొక్క ప్రాణమన - నొప్పిరి; మున్ను సుధాబ్ధి శేష శ
య్యను జత వీడి యిప్పు డరు - దందఁగఁ జేరుటఁ జెప్ప శక్యమే? ౫౬౧

ఉ॥ అంతము లేని సుందరత - నందిన రాముని గూడలేని హృ
చ్చింతను గుంది సీత యొక - చిత్రపటంబును బోలి యుండెఁ బే
ర్వంతఁ దలంపు బెట్టు చెలు - వంబును దార్ఢ్యము వెన్బడన్ మహీ
కాంతుని పుత్త్రుఁడున్ దపసి - కౌశికు వెంటఁ జనెన్ మఱుంగుగాన్ ౫౬౨

సీతాసంతాపము.

తే॥ అట్లు వనమాలి కనుమఱుఁ-గై నయంత, నెడఁదయును మదద్విరదంబు-దృఢత యనెడి
యంకుశముఁద్రోచివైచె స్వే-చ్ఛానువృత్తి, సిత యాఁడుఁదనం బెట్టి-స్థితి భజించె?

చ॥ తనకు రఘూత్తముం డెదురు - దార్కొన సీత మనంబు మేను ప
ల్చనిదగు పోఁకు వంటి తన - జానగు కౌనును పోలె నూఁగఁగాఁ

దనుకుచుఁ గాల్వవంటి కను - దమ్ములత్రోవను లోనికేగి ప
ర్వెను మరుబాధ దుగ్ధమున - పేడిఁ చేమిరి పర్వు కైవడిఁ ౫౬౪
ఉ॥ నొచ్చును రానురాను గడు - నూలొక్కొ వళిలు కాముదేవరం
బచ్చుగఁ జెప్పలేక యిద - యం చె తలంచి కలంగ, మూరుఁడుక్
కొచ్చుగ మండు కుండముఁ - నింధనముల్ మతి వైచు పోలిక్
బుచ్చెను వాఁడి ప్రా ములికి - ప్రార్థిగ నాఁకు మనంబు గాఁడఁగఁ ౫౬౫

తే॥ నేయి పూయక నిస్పృహ - నేయకుఁడు, వాఁడి యూఁకొను పోలి త్రి - వములఁ దాఁకు
కనులు గల సీత వలువతో - మనసు నలఁగ, నెఱ్ఱాఁ బడిన పూలతవోలె - వాడి పోయు

తే॥ ఉలియు మేఖలను ధృతిని - వలయములను, వాడు మనసును తెలిపిని - వప్పువన్నెఁ
దొరఁగి జాసకి, వేల్పులు - తరవ నెల్ల, విడిచినట్టి కడలిఁ బోలి - పేద యయ్యె ౫౬౬

చ॥ నగలునువీడ నాఁకైమగఁ - నానయునూడ నొయూర మందమం
దొగడుగఁ బూఁడ మూరు ఏరి - తూపు స్తనాంతర మందుగాఁడఁ దీ
పగు నసువుల్ తపించి యురి - యూడ మొగంబును వాడఁ గాంచి వే
మగువలు జాసకిం గొని త్రి - మఁపడి లోనికి నేగి రంతటఁ ౫౬౭

ఉ॥ కమ్మలఁ బట్టి మ్రింగు గమ - కంబుఁ వచ్చిన నూలఁ బోలు నే
త్రమ్ములు గల్గు జాసకి ప - దమ్ములఁ గేలను రాఁ గ్చివుళ్ళ మొ
త్తమ్ముల నొత్తుగాఁ బఱుపఁ - దండిగ గొజ్జఁగి సేరు చల్లి నై
త్య మ్మెక్కిదొట్టు పానుపున - నల్లనఁజేఁ చి రం మైథిలిఁ ౫౬౮

చ॥ గిరినెనఁ బోలి మంచునకుఁ - గీడ్పడు తూంపు గలట్టి క్రొత్త తా
మర కొలఁకుఁ, గటారి కెర - మూఱని రాహాపు మ్రింగినట్టి చం
దురు సరి పోల్పఁగాఁ దగిన - తోయలి మైథిలి తాఁ నెచ్చు క్రొం
వ్వీరి తలిమంబునం దొడలు - వేసటఁ జేర్చెను వెచ్చ నూర్చుచుఁ ౫౬౯

చ॥ చినుకులు పర్వతాగ్రమునఁ - జిందిన సంచునఁ జూచుకద్వయిఁ
గనుఁగవనుండి ముత్తెముల - కై వడి బొట్లుగ నశ్రు బిందువుల్
చినికెను;వింటి కోపు లలిఁ - జెన్నగు నెన్ను దుటఁ జెమర్చి క్రాఁ
గు నెసటినుండి లేచు పొగ - కోపగు నూర్పుల మాసెఁ బిమ్మటఁ ౫౭౦

చ॥ నిలుకడయై బలిష్ఠమగు - నెన్మది గల్గియు వేఁటకాని తూ
పుల నిలఁ గూలు నమ్మలిని - పోలిస యాయమ క్రాఁగుచున్న లో
పలి మదనాగ్నిమండి పొగ - వాఱఁగ మిక్కిలి వాడి నత్తలె
మలఁగెడు పూ లతంబలె శ్ర - మంబున గ్రుంగి యొఱంగెఁ బాన్పుపై ౫౭౧

చ॥ పొటుకునఁ బాన్పు క్రొవ్విరులు - బొందిని గ్రుచ్చుకొనెం జుఱుక్కనన్
జిటపటఁ దత్కలాపమును - చిట్లి మిడుంగుఱు లట్లు రాలె ను
త్కట మదనాగ్నిచే సరుల - దారము ద్రెంచి తెగెం బటాలునన్
బొటపొట నశ్రుపుల్ చెదరి - పొగ్గులె యయ్యెఁ బ్రసూన దామముల్.

తే॥ దాదులును తల్లులును చెలుల్-సోదరులును, వెఱఁగుఁ జింతించి మనసులు-నొగుల నేమి
వేద్రమని యని తెలియక - నేరి వసంత, మనును దృష్టి తీసిరి మీఁదు. మొనసి కట్టి.

క॥ ఆలావర్తము విసరు, గాలియుఁ గామాగ్ని వృద్ధి - గాసింపఁగ భూ
పాలి విరిసరులు పండఁగ, బాలికయుం గరఁగుఁ బైడి - ప్రతిమం బోలెన్. ౫౭

చ॥ వినవసము ధరించి విరి ♦ నంగొను చీఁకటి కాన యొక్కొ? సుం
దరతర మైన స్తంభములొ? తద్భుజ యుగ్మమొ? కాకయున్న పెన్
మరకత పర్వతంబులొకొ? మంజుల పద్మయుగంబులొ? కన్నులో?
యురుప్రవహించి వల్లు గొని ♦ యుర్వికి డిగ్గిన మేఘమో! యనున్. ౫౮

ఆ॥ మదిని చొచ్చి దిటవు ♦ మానినీత్వంబును, కరఁచి జీవములను ♦ గలఁచు వాని
మలల మాఱు మసలఁ గని ♦ భుజంబున నొప్పు, విల్లు చూడఁ జెలువు ♦ విల్లుకాదు

ఆ॥ స్త్రీస్వభావమైన ♦ సిగ్గు సందంబు నా, మనసులోని తెలివి - మఱఁగి పోయెఁ
గాల్లి నొవ్వ నేలఁ ♦ గదలిన యాతఁడు, కనుల త్రోవఁ జొచ్చు ♦ కన్నగాఁడు గిరల

తే॥ ఇంద్రనీలంబులంబోలి ♦ యిరులు గ్రమ్మ, కురులు నాజానుబాహువుల్ ♦ కొమరు మోము
కప్పు పోల భుజమ్ములే ♦ కావు; స్మితము, మొనసి నాజీవపాలు లాగి ♦ కొనుచుఁబోయె

తే॥ చూచు వారల యసుఱులఁ ♦ జూఱలాడు, నరపుపతిమ్ముగుడుగఁదా ♦ మరలెకావు
మదపు టన్ను లవలెఁ జని ♦ మంద గతులె, నా యెడఁదఁ జొచ్చి నెలవుకొ ♦ నన్న నిజంబు

తే॥ అరసి పలుకుచో నిటుచేష్టఁ ♦ డతఁడు కాఁడు, విరియుచెందమ్మికన్నులు ♦ కిఱుకువాఁడు
కల్లు గల విల్లు దాల్చిన ♦ ఘన భుజుండు, జన్మిదమ్ముండె నిజము రా ♦ జన్యసుతుఁడె.

తే॥ సహజ సద్గుణములవిను ♦ సంబుద్ధ ఘత, యంత్రములుగాఁ గదిరుగుక ♦ న్యాత్మ నడి
ప్రహరింబగుసూలచ్చుసుందర ♦ బాహువులను, మరలజీవముల్ గొడుమన్న - యరయఁగలనె?

సూర్యాస్తమయము.

తే॥ అనుచునిటువంటివే పెక్కు-లనుచునిదిగో, యెదుటఁదోఁచెం చెనదిగో పోయెనయటంచు
ఉడుకు మదిని వలపుచేత - నొకటిగాక, పెక్కుదలఁచుచు మలయుచు - వేఁగుచుండ.

ఆ॥ హంసయాన కైన - యంగజ తాపాగ్ని, తన్ను గాల్ప నోర్వఁ - దలఁకు కరణి
పొడవు కరము లడఁగ - ముడిచి వేఁడి వెలుంగు, పరుగు వాఱి మునిఁగెఁ - బశ్చిమాబ్ధి

చ॥ విరిసిన పూలపైఁ బడుచు - వీచెడు పయ్యెర త్రావఁడు, సంజయు
ప్పరమను నెత్తు వెంద్రుకలు - మైకము చేసి స్మరాగ్నిలోఁ బడ
పెరుఁగఁగఁ జేయు మబ్బనెడి - పేరిన నల్పుమెయిన్ వహించి యు
ద్ధురగతి రాత్రియన్ జముఁడు - తోఁచె విదేహ నృపాల కన్యకున్. ౧౦౫

ఉ॥ పైఁ ధ్వనించు పక్షుల ర - వంబులు వాద్యముగాఁగ ఘోషము
బూనిన యబ్ధియే యడుగు - మువ్వలుగా నెల మిన్నర కిప్పు
గాఁగ జీకటియు - ప్రబ్బిన కంచెలగాఁగ సంజ యన్
చాఁ మహోద్ధతిం బరఁగు - శాకిని భూతము వోలె వర్ధిలెన్. ౧౦౬

సీ॥ కొలఁకు లనెడి యగ్ని - కుండంబులంబడి, కొరియు పుష్పాలనుండి - విసము గొనుచుఁ
బచరించు దక్షిణ - పవనుండు మారుండు, ప్రయ్యనేయఁగ నైన - వ్రణములందు
తూటి లో నేగఁగా - దూపిల్లు తెలివియు, మ్మల్లె ప్రీవ్రాంబు - నేలఁ గలియ
సంభ్రమించెడు సీత - సంజను గని యిది యా! మన్నిగ వచ్చు - యమున రూపు!

తే॥ కడలియో! కాలమేఘమో! కప్పు మలయ! యుఁడు గలిగించి కన్నుల - నేడిపించి
చూపిదియు మతేనియో-యను పనామె, మలయ సురపన్నగము మని-మాపువచ్చె

సీ॥ గగన సీమయు ఋక్షములను నెఱ దంష్ట్రలును తెమ్మెరను నూర్పులును విశాల
మగు జేపు ప్రాకిన మను విషధృతి యొప్పు, జగి నోరు గలిగిన సంజ పాము!
నాలుకతో లాగి జాలిఁ బూన్పు యేల! ఆ మ్మయు నింప వల్లమరువాఁడు
కొంచెమైన చేయి క్రిందికి దింపఁ, డున్నది నా కొఱ్ఱ యిను సుమ్ము

తే॥ తప్పి బ్రదుకఁగ నేనుండ గొప్పరమ్ము, పాన్పు బట్టును నన్నాడి పోసికొనఁగ
నేమి యపరాధ మొదవెనా యెడ? నిదేల, వైర భావంబు వెల్లలవంత పఱుప?

ఉ॥ క్రిమ్మిన మబ్బురూపు నిటు గైకొని హాలహాలంబు పొంగెనో!
యిమ్మెయి నబ్ధి పొంగెనో! ర మోహ్వరు మేని హారంగు నల్ల వా
రిమ్ముగ నెంచుచుంట నది యే యిటు పర్వెనో! కాలునల్పు తో
రమ్ముగఁ గాటుకన్ మెదిపి రాచిరొ యింతటి మంట కెన్నరేన్. ౧౦౯

చ॥ అరుణుఁ గానవచ్చి పోఁ డా మఱుఁగన్ చనిపోవు పట్టి నో
న్కరుని నింగ లేర యొక కన్నె గిల్లిద మైన వంచు లో
నరయక మబ్బున నిలిచి యమ్ములనేయ నుంగఁ డిట్టు నీ
కిరవుగ నెప్పనో? యిదియు నే నొనరించిన నా రూపమా? ౧౧౦

ఉ॥ వంకలి నొంది సీత యిటు లంగడ గ్రుంగుచు నెమ్మొఁ గాంచ న
భ్రంకష సౌధమందు నెల ఆ జగ తిన్నియ చుట్టు నాజ్ఞ నీ

పాంకురముల్ మహోష్మ మనఁ ♦ యవ్వలఁ ద్రోయుచు రత్న దీపముల్
పాంకపుగా నిసి బవలు ♦ పోలికగా నొసరించి సఖుల్. ౫౬౧

చంద్రోదయము.

చ॥ వలమగు మందరంబు ఘణి ♦ పాశముగా బిగియించి సంద్రముఁ
జిలుకఁగ లేచు రత్నములు ♦ చిన్నులు రిక్కలకంపె మిక్కిలిఁ
వెలుఁగ సురాసురుల్ తరచు ♦ వేఁడ సుధామయ హేమ పాత్ర వే
వెలలిఁ లీలఁ దోఁచెఁ గడు ♦ వెల్లని జాబిలి పల్లయంబుధిఁ ౫౬౨

చ॥ అజుఁ డొకఁ డేఁటియై చదువు - లంగముతోఁ బఠియింప విచ్చె నం
బుజ మొకఁ డద్ది మున్ను నట ♦ భూజ దళంబుఁ బండి యాఁకటఁ
గజబిజి గొన్న కైవడి జ ♦ గంబుల లోఁగొను వాని నాభియం
దు జనన మందె నంచుఁ బగఁ ♦ దోయధి యబ్జుని గాంచె నాఁదగెఁ

ఉ॥ చుక్కల గుర్తు లుంచు క్రియఁ ♦ జుక్కలు మిక్కిలి పిక్కటిల్లె న
ల్దిక్కుల♦ గ్రమ్మ నిర్ణఁ గబ ♦ ళించిన వెన్నెల గుంపు లప్పు తో
ల్చక్కిఁ నెసంగు నెఁడి కల ♦ శంబున ప్రక్కను పోఁక పాళ నా
నిక్కెను సీత కీయ్యదియు ♦ నెంజిలి నెంతగఁ గూర్చునో కదా? ౫౬౪

తే॥ రక్తి గల సంజ యను చేయి ♦ రమణ జూఁచి, యిరులమ్రింగి వెన్నెలలెల్ల ♦ యెడలఁబర్వ
*దళిత పాప్రుఁడై నిరతాన్న ♦ దాత యైన, విభుని విలసిత సత్కీర్తి ♦ విధము నంది ౫౬౫

చ॥ కడలి తరంగలం బ్రాఁపము ♦ కల్వల క్రీఁ డను శిల్పి వెల్గులఁ
బొడవగు కేలు సాఁచి మును ♦ పోషణ చేసెడు వెన్నునాభిలోఁ
బొడమిన యంబగోష్పపులు ♦ పోయెను ప్రాంతగ సంచు జ్యోత్స్న యఁ
దడవుగు చెల్ల వేయు క్రియఁ ♦ దాఁకొనె నెల్లెడఁ గౌముదీ తతుల్ ౫౬౬

చ॥ విశద వసించు లక్ష్మియును ♦ పే రులవ్రం గల తేంట్లు వీడఁగా
ముడిఁగెను వాడి రేకులును ♦ మూఁత వడంగ సరోజ షండముల్
నిడిగెఁ దొగల్ మహా ప్రభువు ♦ పృథ్వి సయంబుగ నేలి స్వర్గముం
బడసిన యంత నల్ల నర ♦ పాలకు లౌదల లెత్తు కైవడిఁ. ౫౬౭

తే॥ ఇరులుగా వచ్చి లోకంబు ♦ లెల్ల మ్రింగి, నటులు పల్ల నిప్పాన లేదు ♦ బొడబంబ!
మాయియగు వనమాలి మై ♦ చాయ కోడి, యడలు కడలికి నాకును ♦ చెడుగవై తె?

తే॥ కడలిలోఁ బుట్టితివి చెడు ♦ గరివి కావ, అంబుజాలయతో సమృ ♦ తంబు తోడ
జనన మొందితి వెవరిని ♦ చంపకుండి, నన్ను కాల్తువే యని సోలె ♦ నలిననేత్ర. ౫౬౯

---

*తిరు వెణ్ణెయ్ నల్లూరి జటప్ప కీర్తింబోలె అనిమూలము.

తే॥ వెన్నెలనెడి సమ్మోటనీల ♦ వేణిచనుల, పైఁబడఁగ వేఁడి నిష్పానఁ ♦ బడిన హాంసి ·
వోలె నోర్వక చెందమ్మి♦పూల పాన్పు, మీఁదఁ బడి పొరలుచు నుండె♦మోదము చెడి

తే॥ దొందడిగఁ గ్రమ్మి వెన్నెలల్ ♦తూఁటి కాఁకఁ, దల్లడిల్లి యుడికి సొమ్మ♦సిల్లెఁ బాన్పు
వాడి చెందమ్మి జేకులు ♦ మాఁడిపోయెఁ, గీరవాణి దేహము చాల ♦ మాఱిపోయె.

తే॥ చెలులు చలికలపంబు పైఁ♦జేర్చినంత, సీత మఱి యింత యుడుకుచుఁ♦జీఁదఁ గొనె
వీవ వీవఁ గుచంబుల♦వేఁడి యెక్కఁ; మదిని మదన వేదన కేది♦మందు మహిని?.౬౦౨

తే॥ ఒడలి నుడికించి కామాగ్ని - యుబుకుచుండఁ, గిసలయములు పుప్పొడి చిందు -
వేసివాడఁగా వానిని-దీసివైచి,మార్చుచుండిరి తల్లి ప్రే-మంపుఁ జెలులు.[ప్రసవములును

తే॥ సుందరంబైన శుద్ధాంత ♦ మందు విరుల, శయ్యపై సీత యీరీతి ♦ శ్రమల నొందఁ
గలికి మించు మైసంచును ♦ గాంచినట్టి, రాముఁ డెటులుండెఁజూతము ♦ రండుపొదము

తే॥ అట్లువారుమువ్వుకుచని♦యధిపుఁగాంచ, నతఁడు సత్కృతు లొనరించి♦ యమరనాథు
సదనముం బోలు చాంపేయ ♦ సౌధమందు, విడిది చూపఁగ ముదముతో♦విడిసిరచట

తే॥ అచటి కేతెంచె నతి బలుఁ ♦ డైన రాము, పాదధూళిచేఁ దొలిరూపు ♦ వడసి నట్టి
మడఁతుక యహల్యకొడుకున♦మస్త తపము, లొక్కరూపొందెనని చెప్ప♦నొప్పువాఁడు

ఆ॥ కానిపించు మునిని ♦ గని మహోదారుండు,[మొక్కసుగుణధనుఁడు ♦ పెక్కుశుభము
లొనర దీవనలు స ♦ మున్నతి గావించి, గాధిజునకు నెఱిఁగి ♦ గారవమున. ౬౦౭

క॥ గౌతమ పుత్త్రుఁడు కౌశికుఁ, గౌతుకమునఁ గాంచి మీరు - కడఁక నిటకు రా
నే తపము చేసె నీపురి, నా తరమా తెలుప సకాని - నాథా! యనఁగన్. ౬౦౮

క॥ చల్లని పద్మాసనమున, నుల్లసిలు పితామహుండొ - యుపమకుఁ దగి రా
జుల్లు శతానందుని ముని, తల్లజుఁడగు కౌశికుఁడు ము - దంబునఁ బలికెన్. ౬౦౯

క॥ ధీరచరిత! వినుము - మహో, దారుండీ దారకుండొ - తాటక యుసుఱుల్
పేకుగ నా యాగము పెం, పారఁగ సీతల్లి శాప - మరిదిగఁ దీర్చెన్. ౬౧౦

క॥ అరసి యిటు పల్కఁ కౌశికు, నరసి శతానందుఁ డిట్లు ♦ లను మునిచంద్రా!
అరుదగు నీ దయ గలుగఁగ, నరు డెయ్యది విజయ శీలుఁ - డగు రాము నకున్. ౬౧౧

తే॥ కడలి నీలంబు మబ్బుల - గమియు నల్ల, గలువ లుపమగా నొప్పిన - కప్పు టొడలు
గలుగు రాముని వదన మండలముఁగాంచి, యిట్టులను సహల్యా పుత్త్రుఁ డింస్రునింప.

విశ్వామిత్ర చరిత్రము.

క॥ వనమాలీ! యిమ్మునిమును, జనపాలుం డగుచు పెక్కు - సంవత్సరములే
మను నీతి దప్ప కేలెను, దన కెదు రెద్దియును లేని - తాత్పర్యమునన్. ౬౧౩

తే॥ ధర్మమార్గానుసారివై - ధరణి నేలు, చుండి యొకనాఁడు వేఁటాడ - నుల్లమందు
కడఁక జనియింప దట్టంపు - టడవి కేగి, పూజ్యమగు వసిష్ఠాశ్రమ - మునకుఁ జనియె.

సీ॥ అమ్మునియంతన - త్యధికాదరంబున, నాతిథ్య మొసఁగి జ - నాధినాథ!
ఇచట నేఁటికి వసి - యింపు మనఁగ నీతఁ, డట్లే యనుఁ నాతఁ - డలరి సురభిఁ
బిలిచి యిప్పుడు రాఁచ - వీరుల కింపైన, యమృతముం బోలు నా - హార వస్తు
నిచయంబుఁ బిదుకుము - నీవని నియమింప, నదియు నవ్వారిగా - నపుడ కురిసె.

తే॥ షడ్రుచులతోడి యో రెంబు - సైన్య సమితి
తోడఁ దృప్తిమోఁ గొనుము మ - న్నీఁడ! యనిన
నందఱు భుజించి విరసరుఁ - చందనంబు
తమ్మూలము గొని శ్రమదీఱి - తనిసి యుండ.

సీ॥ కౌశికుండు వసిష్ఠుఁ - గాంచి యిట్లను ముని, జనగణ్య! నీవు లే - చినది లేద
యీ ధేనువే మాకు - నెల్ల సైన్యములకు, నిష్ట మృష్టాన్నంబు - లిచ్చు కతన
కలుష దూరుఁలు శాస్త్ర ♦ కర్తలు మును 'రత్న, హారీతు పార్థివ' ♦ యనుట కతన
నీ కామధేనువు ♦ నీకుఁ దగ్గది కాదు, నా కిమ్మనవుము మా ♦ సంబు గొనుచు

తే॥ ఋణము నేపుండి యమ్మునిఁ♦చంద్రుఁడనియె, దారుణ కృపాణ దీర్ఘ హ♦స్తా! తపస్వి
వల్కలిని వేద నే నీయ♦వలఁతిఁ గాను, ఈవ కొనిపొమ్మ్ము వచ్చు న♦ల్లుని దీని.

తే॥ అనినఁ గౌశికుఁ డట్లులే ♦ యనుచు లేచి, పసిని బంధించి యీడ్వ న♦ప్పశువు కట్లు
త్రెంచికొని మునిఁ జేరి న♦ప్పృపవరునకు, నిచ్చినాఁడవే యన నతఁ♦డిట్టు లనియె.

సీ॥ నేన యొసంగలే ♦ డీ నరపతి జయ, చ్ఛత్రంబు గలవాఁడు ♦ సరభసమున
బలిమిమైఁ గొనిపోవు ♦ వాఁడన నందిని, యితని బలంబు నే ♦ నిపుడ చెఱుతు
నని కోపమున దేహ ♦ మల్లార్ప రోమ కూ, పంబుల బోయలు ♦ బర్బరులును
చీనులు జోనకుల్ ♦ వేనవేలుగఁ బుట్టి, జననాథు బలము నా ♦ శంబు సేయ

తే॥ రాజపుత్త్రులు మునిరాజుఁ ♦ గ్రమ్మి కినుకఁ, బశుబలమ్మ్ము గాదిది వీని♦వంచనమ్మ్మె
పొడువుఁడనియార్వనాబుషి♦పుంగవుండు, నుటకినిచూడ వారలు మండి♦యుర్విఁబడిరి

మ॥ తన పుత్త్రుల్ మడియంగఁ గౌశికుఁడు క్రు♦ద్ధస్ఫూర్తి దుర్వీక్ష్యుఁడై
ధనువుం గొంచు గుణంబుఁ గూర్చి శరముల్ ♦ దంభోళి దోస్సారతన్
మునిపై నేయ వసిష్ఠసూనియును వే ♦ భూపాలుపై వైచెఁ జే
తను దాఁ దాల్చిన బ్రహ్మదండమును తి ♦ ద్ధాత్రీశుఁడు న్నవ్వఁగన్.

మ॥ వర దివ్యాస్త్రచయంబుఁ దొట్టి తన య ♦ భ్యాస ప్రపుష్టంబు లౌ
శరముల్ వీడుచునుండ ద డము మహా ♦ శ్చర్యక్రియన్ బ్రమింగ భూ

వరుఁడంతం గనకాద్రి ధన్వి నిమదిం ♦ ప్రార్థింపఁగా మెచ్చి యా
స్మరశత్రుం డొసఁగెఁ నరేంద్రున కసా ♦ మాన్యంబులౌ నస్త్రములన్.

చ॥ అతఁ డవి యేసె నప్పు డమ్మృ ♦ తాంధసు లవ్వడి సూచి లోకముల్
హుతవహు నోటఁ బడ్డవని ♦ యుత్తలమంది వడంకి రెప్పటిక్
యతిసతి హుమ్మ్మట్టం చతని ♦ యస్త్రము లెల్లను ద్రుంగి యుగ్ర తే
జిత తనుఁడగ్యు నిట్లు శశి ♦ శేఖరు నస్త్రము లెల్ల వమ్ముగాఁ.

చ॥ కుశికసుతుండు కాంచుచు న ♦ కుంఠితతేజము స త్తపస్వికే
వశమగుఁగాని తక్కుఁగల ♦ వారికి నుండుట కల్ల; లోకముల్
యశమున నేలు శ క్తి యది ♦ యచ్చపు సత్త్వము గాద యంచుఁ దో
ర్దిశకుఁ జనెఁ మహా తపము ♦ తేఁకువఁ జల్ప వినిశ్చితాత్ముఁడై. ౬౨

ఉ॥ రాజగు కౌశికుండు ముని ♦ రాజు వసిష్ఠు జయంబు తీరు తా
నోజఁ దలంచి యంతఁ గడు ♦ నుగ్రముగాఁ దపియించి నిష్ఠమై
రాజిత శ క్తినొంద నమ ♦ రావతి నాథుఁ డెదఁ భయంబునఁ
*దేజు డొఅంగి యచ్చరలఁ ♦ దేఁకు తిలోత్తమ నంపఁ బెంపునఁ. ౬౩

వ॥ నృసతి తిలోత్తమా తను వి ♦ నిర్మల సౌష్ఠవ మొప్పఁ గాంచి తాఁ
జపల మనస్కుఁడై మరుని ♦ సాయకముల్ హృదయానఁ గాడఁగాఁ
దపము కృశింప నాచెలికిఁ ♦ దద్ద వశుండయి చాలకాల మ
ట్లు పఱువ మేలెఱింగి వెగ ♦ టుం గొని నవ్వి మనంబులోపలఁ. ౬౪

తే॥ ఇంద్రు వంచన మిదియని ♦ యెఱ్ఱఁగి కినుక, నవని మానిసివై పుట్టు ♦ మనుచు దానిఁ
దిట్టి యచ్చోటు వీడుచు ♦ ది గ్భపతుల, స త్త్వవంతుఁడౌ జము డిస ♦ సరగఁజేరె.

తే॥ ఇచ్చమెయి నటఁ దపము వ ♦ హించుచుండ, శ క్తిమ దయోధ్యయందు త్రి ♦ శంకువనెడు
ప్రభువు పాలించుచుండి త ♦ ద్వంశ గురుని, ముని వసిష్ఠుని గాంచి యి ♦ ట్లనుచు నడిగె.

మ॥ మయితో స్వర్గముఁజేరఁ గాంక్షి యొడమెఁ ♦ మన్నించి యిక్కార్యమె
మ్మొయినై నం బొనరింపుఁ డన్న నతఁడుఁ ♦ మేలోమియుం గాంచి యా
పయి నేనెవ్వరిచేతనై న నొనరిం ♦ పం జూతు నన్నంతనే
సయిరా! నాకపచారముం దలఁచి యా ♦ చార్యుం బరుం డెత్తువే? ౬౬

ఉ॥ ఆలము చేసియిట్లు మరి ♦ యూద దొఅంగితి గాన నీవు చం
డాలుఁడ వౌదు వంచు మును ♦ నాథుఁడు తిట్టుడు సూర్యుఁడుం బ్రకా
శాలి రహింప హేతువగు ♦ నట్టి నృపాలక తేజ మాఱఁగా
గలి యెనర్పఁగాఁ దగిన ♦ కీడ్పడు రూపము తేని కేర్పడెఁ. ౬౭

---

*తిలోత్తము యని మూలము.

ఉ॥ హారములుం గిరీటమునఁ ♦ హరి విభూషలు లోహభూషలై
జారు పటంబులుఁ బెడను ♦ జండెము తోళ్లఁగ మాఱి దేహముఁ
బేరిన నల్లనై చెడఁగ ♦ వీడని చింత నృపాలుఁ డింటికిఁ
జేరఁగ నెల్లవా రచట ♦ సీయని రోయఁగఁ బోయెఁ గానకుఁ. ౬౩

తే॥ ఒక్కనాఁడు విశ్వామిత్రుఁ ♦ డురు తపంబొ, నర్చు వనమున కేగఁ జం ♦ డాలుఁడవగు
నీవెవండ విటకువచ్చి ♦ తేలయన్న, మునికిఁ దన వృత్తమెల్ల భూ ♦ పుఁడు వచించె.

చ॥ అదివిని గాధిపుత్త్రుఁ డిది ♦ యాకథ! యంచు హసించి యజ్ఞముఁ
వదలక చేసి పంపెదను ♦ స్వక్ష్వికంచు వచించి మానుల
ముదమునఁ బిల్వనంప భయ ♦ ముంగొని వచ్చిరి వారలెల్లరుఁ
బదరి వసిష్ఠ సూను లిటు ♦ పల్కిరి గర్వము కందళింపఁగన్.

ఉ॥ మాలఁడు యజ్వయంట! మటి ♦ మాల పురోహితుఁ డంట రాజు! చా
ల్చాలును సమ్మతింప మన ♦ సన్మని కౌశికుఁ డంత నుగ్రుఁడై
యాలము చేయు కట్టిడి దు ♦ రాత్ములు నీచపథానువర్తులై
మాలుదు రంచు శాపమిడి ♦ మానక యాగము ఫూర్తి చేయుచున్. ౩౭

ఉ॥ వేలుపు లార! రండనుచుఁ - బిల్వఁగ వారలు మింట నిల్చి యీ
మాలని కగ్ని కార్యము క్ర - మంబుగఁ జేయుచు మమ్ము పిల్చు నీ
శీలము లోలదంచుఁ బ్రహ - సింపఁగ నిమ్మని కిన్క-నూని దా
మేలితపంబుచే నమర ♦ మేదిని ఁజేరుమ యంచుఁ బంపఁగన్. ౩౮

చ॥ మనుజవిభుండు వే చని వి ♦ మానమునన్ దివిఁజేర నిర్జరుల్
చను మిటరాకు మాలఁడవు ♦ చక్క-టియే యిది యంచుఁ ద్రోవ, నో
మునివర! కావుకావు మని ♦ భూపుఁ డధోముఖుఁడై పడంగ రా
ముని నిలునిల్వుమం చశనిఁ ♦ బోలె నొనర్చె మహోట్టహాసముఁ. ౩౯

సీ॥ నన్ను లెక్కి-ంప కి ♦ ట్లున్నత గర్వాలై, యవమతి గావించు ♦ నమరవరుల
పెను వై భవముకంటెఁ ♦ బేరిమిగాఁగ రెం, డవ త్రిదివంబు క ♦ డంగి యిపుడ
కావింతుఁ గమలా ప్త ♦ కమలారులును ఋక్ష, తతియును గ్రహములు ♦ తవిలి పొడుపు
వలదెస యందును ♦ వడకడఁ గ్రుంకును, గలిగి సంచారంబు ♦ గాంచుఁగాక

తే॥ అనుచు నానతి యొసఁగి తా ♦ నంతఁబోక, సురల దిక్పతులను చరా ♦ చర వితాన
ములను సృష్టింపఁ బూనె ని ♦ మ్మునివరుండు, భువన సముదయములు భీతిఁ ♦ బొందివడఁక

సీ॥ కల్పకవనమునఁ ♦ గాంక్షమై విహరించు, నెఱుదంట నలువయు ♦ నీలగళుఁడు
త్రక్క-నిలింపులు ♦ తండంబులై వచ్చి, శాంతింపు మునినరా! సైఁపు మిపుడు

శరణ మందినవాని ♦ కరము వీడక కాచు, తగవు నీకమకుట ♦ మిగులలెస్స
ఈత్రిశంకుండు న ♦ ట్లుత్రసంఘము తోడ, నుప్పరంబునఁగూడి ♦ యుండుఁగాక
తే॥ ఐదురిక్కలు నలదెస - యందునిలిచి, నీమహా మహిమను చాటి - నెగడుచుండు
నీవురాజర్షి వై యొప్పు -దిది మొదలుగ, ననుచు వారలు నెలవుల - కరుగు నంత.॥3౬

శు న శ్శే ఫు ని వృ త్తా ం త ము.

సీ॥ కడలి రాయనిదెస - నడరు నడవికేగి, కౌశికమునినల్వె - ఘనతపంబు
ఆకాలమునఁ జతు - రంగ బలాధిపుఁ, డంబరీషుండను - నవని విభుఁడు
ప్రాణివర్గములకుఁ - బ్రాణసమానుండు, సుధఁబోలు పలుకుల - చొప్పువాఁడు
కొలచేసి జన్నంబు - సలిపెడు నరమేధ, మొనరింపఁ బిన్నవా - డొనరకునికి
తే॥నరయుచుంబోయి బుచికుని-యాశ్రమంబు,చొచ్చి యడుగంగ మువ్వురు-సుతులలోనఁ
బిన్న నీఁజాల ననియెను - కన్నతల్లి, తనకు జ్యేష్ఠుండు కూర్చువాఁ - డనియెఁదండ్రి.
తే॥ మధ్యముఁడు నన్వి విభుఁగాంచి-మానవేంద్ర!,ప్రేమఁ గని యెత్తిపెంచిన-పితరులొందు
వేదతేమివోవ ద్రవ్యమ్ము - వేఁడినంత, యిమ్మనుచు వారలకుమ్రొక్కి-యెక్కఁదేరు.
తే॥ ఇనుఁడునడుమింటికెక్కంగ-మనుజనాథుఁ, డొక్కచోటమాధ్యాహ్నిక-మొనరుపంగ
నిలువ నాశున శ్శేఫుడు - నియత కృత్య, ములను దీర్పఁగ మతియొక - కెలని కరిగి॥3౯

ఉ॥ అచ్చట సన్మునీంద్రుఁ గుశి - కాత్మజుఁ గాంచి యడుఁగ్ గడంొక్కనఁ
జెచ్చెర పాదపద్మముల - శీర్షముఁ జేర్చి మ్రొక్కి యేడ్వఁగా
ముచ్చట నక్కమారుఁగని - మూఁడిన యాపద చెప్పుమన్న వాఁ
డచ్చముగాఁగఁ జెల్వొఁ దన -యమ్మయు నయ్యయుఁ జేయుకార్యమున్.॥4౨ం

తే॥అక్కయును బావయును సుతు-నమ్మికొనుట,దెలిసి చింతించియతఁడు చిం.తింపవలదు
నీదుప్రాణముల్ గాచెద - నేనటంచుఁ, దనకుమారుల నతనికై చనఁగఁ బనుప. ॥4౨ం

చ॥ కొడుకులు సమ్మతింపమికిఁ - గోపమునం గను లెఱ్ఱఁజేసి దుం
దుడుకున రోమకూపముల - దూఁకఁగఁ బ్రస్ఫుట నిస్ఫులింగముల్
వెడమతులార! నాపలుకు - వెడ్డతికంబున మీఱినారు మీ
రడవులలోఁ బుళిందులయి - యూరట మందుఁడి యంచుఁ దిట్టుచున్.॥4౨౨

చ॥ మునుపు వసిష్ఠు కోపమున - బ్రుంగని నల్వురు శాపయుక్తులై
చనఁ దనయల్లునే పిలిచి - చక్కన నేరిపి రెండు మంత్రముల్
మొనసి పఠించితేనియఁ ద్రి - మూర్తులు వేల్పులు వచ్చి జన్నమున్
మనుతురు నిన్ను గాతురని - మన్ననతో నదగ నంపె నాతనిన్. ॥4౨3

చ॥ మునివచియించిన ట్లతఁడు - మున్కొని మంత్రములం బఠింపఁగా
వనజజ విష్ణుశంభులు సు - పర్వులతో నటకేగి యక్కుమా
రుని యసువుల్, విధిక్రమత - రూఢిగఁజల్పిన రాజువేలిమిఁ,
గొనకొనఁ గాచి రంతఁ జనెఁ - గోరిక గాధిసుతుం డుదీచికిఁ. ౬౬౪

సీ॥ అచట విశ్వామిత్రుఁ ♦డధిక నిష్ఠను హస్త, పదాగ్రంగుళుల ముక్కు ♦ పైన నునిచి
ఇడను పింగళతోడ - నెనయించి మనమునఁ, బ్రణవజపము బహు - వత్సరములు
నియతిమై నొనరించి - నిశ్చలుఁడై నిల్వ, మూలాగ్నివలనఁ గ - పాల మంత
భేదిల్లి తమసంబు - విరిసిన యనువున, ధూమంబు లోకముల్ - తూలునట్లు

తే॥ త్రిపురదహనుండు గజము వ♦ధించితోలు, గప్పుకొన్న చెన్ను నమొగుల్ - కమ్మరహిని
జగములం బర్వ భానుతే - జంబు మాసె, దిగిభ దిక్పాల నేత్రముల్ - మొగిచికొనియె

తే॥ మొగులు నిండు గగనమెల్లఁ ♦ బొగలునిండ, జంగమ స్థావరంబులు ♦ సంచలించె
దిక్కు లెల్లెడఁ గావులు ♦ తిరి కప్పె, దివ్యులును వెఱగందిరి ♦ తేటిచూడ. ౬౬౬

తే॥ పద్మజుఁడు పద్మనేత్రుండు - పద్మబాణ, వైరి కులిశియుఁ దక్కు - గీ - ర్వాణసమితి
యచ్చటికి వేఱువేఱుగా - వచ్చిచేరి, ఘన తపోధనుఁ గౌశికుఁ - గలిసికొనిరి.

తే॥ చంద్రమాళియు వనమాలి - జలజభవుఁడు, గాధిజుం గాంచి పరమ త ♦ పోధనాఢ్య!
వేదపారగుల్ నిను మించి - వేఱులేర, అని వచించిరి యెద సంది - యమ్మ లేక.

తే॥ అన్నడువుల వీనులువిచ్చి - విన్నయతఁడు, శిరమువంచికేల్ మొగిచివాం-ఛితఫలమ్ము
లొనరె నేఁటికి నేను ధ - న్యుండ నైతిఁ, ననుడు వారు స్వస్థలముల - కరిగినారు. ౬౬౯

క॥ గతమైన చరిత్రంబిది, యితనికి సములైన తపసు - లిలలేరు మహో
న్నత నియతుఁ డితని కనికర, మతులితముగఁ బడయు మీకు - నరిదియుఁ గలదే?

క॥ అని గౌతమ పుత్త్రుఁడు చె, ప్పిన రాఘువ లచ్చెరువును ♦ వేడ్కయుఁ గొని య
మ్మునికిం బ్రణమిల్లఁగ దీ, వనలిడి మరలెక్ స్వకీయ ♦ భవనంబునకున్. ౬౬౭

క॥ మునియుం దమ్ముఁడుఁ దమతమ, కనువగు సెజ్జలఁ బరుండి ♦ రంత నిరులు పం
డును పోలు రాముఁడును రే, యును శశియును దాను సీత ♦ యునుగా నొప్పెన్. ౬౬౮

క.। జీమూతంబును వీడిన, యామెఱపే యిట్లు నెలఁత ♦ యంగముఁ గొనెనో?
యేమో? యెఱుఁగఁగ రాదిది, నామదిఁ గన్నులనుదాని ♦ నవురే తోఁచెన్. ౬౬౯

క॥ విమలౌదార్య కరాబ్జము, లమరిన వెన్నుఁడు పరుండు ♦ నబ్ధి నెనయు నే
త్రములు గల రమణి నాహ్వా, త్మకమలంబున నిలిచెఁగానఁ ♦ గమలయె యగునో? ౬౭౦

చ॥ నెన రెద లేని దయ్యుఁ దమి ♦ నొక్కొనఁగాఁ గడుబేడిదంపు వే
దన మిడు నంజుగల్గు కను ♦ దమ్ములచే నను లోఁగొనంగ నా

కనులకుఁ గానవచ్చెడు జ ♦ గంబునఁ గల్గు చరాచరంబు లె
ల్లను వనితా సువర్ణమయ ♦ లాలిత సుందర రూపమే గొనెఁ

చ॥ పరవి నగల్ చలింపఁదగు ♦ బంగరుకుండలు వేర్మిలేని నా
యురమున నాటకుండినను ♦ జ్యోత్స్నను పోలిన మందహాసముఁ
బొరపటు మోవి దొండయును ♦ భూషలుగాఁ బెనుపొందు నా మనో
హరి ముఖచంద్రమండలము ♦ నారయ నింకొకసారి గల్గునే? ౬౫౬

ఉ॥ అంచిత మేఖలంగలుగు ♦ స్యందనమొక్కటి వాలుఁబోలు నే
త్రాంచల యుగ్మముఁ గనుల ♦ కబ్బని పీనకుచద్వయంబు లోఁ
గ్రుంచెడు మందహాసము న ♦ కుంఠితరీతి వహించుచుండు లె
క్కించగ నిన్ని కావలయు ♦ నే సమవర్తికి నాయుధావళుల్?

తే॥ తావిగల పైడిబొమ్మయా-లలరుఁబోడిఁ, దలఁచు మాత్ర నాపై నించు-విలుతుఁడిట్లు
బాణవర్షంబు గురియించి - పఱిచె నసఁగ, బలమనెడి యూగుణంబేరి - వలన నిలుచు?

తే॥ పుడమిఁ గొల్ల మెట్టుటకయి-పొంగిలేచు, సాలకడలి వెల్లువవోలెఁ - బరపు చంద్ర
కాంతి నాయుసుఱులఁ దీయఁ - గడఁగు కతనఁ, దెలి ఏసంబొండు కలదను-తీరుదోఁచు.

క॥ చరియింపఁదగని త్రోవను, జరుగదు నామనము నిజము - చక్కెర పలుకుల్
పరఁగుపది పడుచెయగునని, పరితాపం బగ్గలముగఁ - బడుచుండు నెడఁక

తే॥ చెల్లఁ గాలంబు రేఁజేని - తెల్ల గొడుగు, పడుటఁబోలెఁ బశ్చిమ దిశా - వనిత నొసల
నడరు గుంద్రని పతకంబు - వడిన లీలఁ, జంద్రమండల మంత న - స్తమయ మందె

తే॥ ప్రేమపతి చంద్రుఁడేగ నా - శామృగాక్షు, లెల్ల వల్ల భుఁ డలఁదిన - తెల్ల కలప
మునుమనోవ్యథఁదుడిచిరో-యనఁగ మున్ను, పరవియుండిన వెన్నెలల్ -మఱుగుపడియె

సీ॥ పొడవైన తోమాల - పొలుపుగాఁ దాల్చిన, రాముఁ డిద్ధమునఁ - గాముబాధ
నివ్వటిలఁగ నొచ్చి - నిద్దుర లేకయె, సంతాప మొందుచు - జరపె రాత్రి
చెదరిన మదిలోనఁ - జింతించు చెండామ, రలను చెల్వల మొగ - మ్మునను చెలంగ
విరివిగాఁ దఱుచుగాఁ - బరపెసయిరులును, గుహలకుఁ జేరి మై - కుదుచు కొనఁగ

తే॥ ఎఱ్ఱచుక్కల మొగమొప్పు - నేన్గు చర్మ, మొనరఁగప్పినయుదయాద్రి-యనెడురుద్రు
నొసటిపైనగ్ని మయమయి-యెసకమెసఁగు, మూఁడవదియగుకన్ను నా-మొలచె ననుఁడు

సీ॥ వడియు సత్త్వముగల్గు-పచ్చనిగుఱ్ఱాల, గిట్టల తాఁకునఁ-గెరలుధూళి
విప్రుల యర్ఘ్యంపు-విరులఁగూడిన నీటి, చేఁదెమ్మగాఁ బూర్వ-శిఖరి మీఁదఁ
బూర్వాదిగ్దంతి మో - మున నుంచు సిందూర, తిలకంబు నా నొప్పె - జలజహితుఁడు
వచ్చువేళఁ దెలిపి - పగటుపై నేగిన, ప్రియులు తేరెక్కరాఁ-బ్రీతిఁగాంచు

తే॥ తహతహంగల్లు క్రొత్తడి-తరుణుల ముఖ, కమలములు విచ్చుక్రియను వి-కాసమందె
సరసిజాకర ముఖసరో-జంబులెల్ల, సూర్యకిరణంబు లెల్లెడఁ-జొచ్చినిండ. ౬౬౪

సీ॥ కిన్నరుల్ గానంబు - తిన్నగాఁ గాఁపంప, జనములు భక్తిమె - సంస్తుతింప
మునులు విప్రులువేలు-పులు కరములు మోడ్పఁ,గడలియు మద్దెలఁ - గా ధ్వనింప
గగనరంగమ్మునఁ-దగిలి నర్తించు భా, స్కరుఁడను రుద్రు బం - గారు జడలు
విరిసి భూతలమునఁ - బరనిన యనిపోలెఁ, కిరణ జాలంబు క్రి-క్కిఁటిసి పరవ

తే॥ విల్లుపూని చక్రంబు చే-విడిచి నతఁడు, పాలకడలి వీడి విచార - వనధి మునిఁగి
తరణి లేఁగరంబులఁ బొద తలము లొత్త, రాతియను వార్ధితీరంబు-రమణనొందె.

ఉ॥ కల్పము దోరిసట్లు లోక - క్షేవడి రాతిరి యేగ దంతి నాఁ
దల్పము వీడి ప్రాత రుచి - తక్రియల న్నెఱవేర్చి మేటి సం
కల్పముతో మునీంద్రునకుఁ - గైముకుళించి యనుంగుఁదమ్ముతోఁ
బొల్పుగఁజేరె నాజనకు - పుణ్యసుపేటికి యజ్ఞ వాటికిన్. ౬౬౬

ఉ॥ అమ్మిథిలాధినాథుఁ డట - యజ్ఞము సాంగముగా ముగించి క
ర్ణమ్ములు దిమ్మలెత్తు శుభ - రావములొప్పఁగ రత్నమంటప
మ్మిమ్మహగఁజేరి యింద్రుని వ - హ్నిముని తోఁ సనుజన్మతోడ వి
ల్లమ్ములుదాల్చుమేటి సుగు - ణాకరుఁడున్ వసియింప నొప్పుచున్. ౬౬౭

మత్తే॥ కూరుచుండిన రాకుమారులఁ - గూర్మిమోముల యంద మిం
పారఁగ్రోలెడు పోల్కిఁగాంచి మ - హాత్మ! యెవ్వరు వీరన్న
వీరు నీమఖమున్ గిరీశున - భేద్య చాపముఁ జూడఁగాఁ
గోరి వచ్చిరి మేరుధీరులు - కోసలేంద్రు కుమారకుల్. ౬౬౮

౧౧. వంశమహిమాను వర్ణన పటలము. (౨౯)

సీ॥ జలజాప్తకులజుండు - తొలి చక్రవర్తి యా, మనువు నెఱుంగని - జనులు ఘనులె?
ప్రాణివర్గము గొద - వడి చెడకుండఁ బృ, థ్వీం బిదికిన పృథు - వినవె నీవు?
వ్యాధులూడఁగ శత్రు - బాధలు మాఁడఁగఁ, బెద్దకాలంబు త - పించి శేష
శయను వెలుఁగు రూపు - జనులెల్లఁ గాంచ శ్రీ, రంగవిమాన ము - ర్వరకుఁదెచ్చు

తే॥ ప్రభువు ని క్ష్వాకు నెఱుఁగని - వారలెవరు? ఇంద్రుఁడెద్దయి తనుమోవ - నేగి యసుర
వరుని తలఁద్రుంచి స్వర్గంబు - బలవిరోధి,కొసఁగినకకుత్స్నుఁడెలియని-యొకఁడుగలఁడె?

తే॥ నరపు ముడుతలు వృద్ధత్వ - మరణములును, వఱలకుండ క్షీరాబ్ధిని - తరచి సుధను
వేల్పులకొసంగి తనకీర్తి - శ్రుతముగఁ, బరపి నాతఁడీ వంశసం - భవుఁడొకండు,

చ॥ కదనమునందు గెల్చి యొఱఁ - గాంచెడి ఖడ్గము దాల్చుభూప! యె
ప్పిదముగ మూఁడులోకములు - వీరత నేలిన నద్దుణాకరుల్
పొదలిన వీరివంశమున - భూపుఁడె జింకలు బెబ్బులుల్ పగల్
వదలుచు నొక్కరేవునను - పానము సేయఁగ నేలె నొక్కటన్ 83

చ॥ అరినరపాల పూజిత ప ♦ దాబ్జ! సురాసురు లొక్కయప్డు సం
గరమొనరింప నాకులకు ♦ ఖడ్గము విల్లును దాల్చి పాడి దే
వరవలె బాసకై నిలిచి ♦ పట్టుగ రక్కసులన్ జయించి మూ
సురపురిఁ గాచినాఁ డతఁడె ♦ సూ ముచికుందుఁడు వీరివంశ్యుఁడే. 84

చ॥ మెఱపును నవ్వు కాంతిగల ♦ మేటి నరాజిని దాల్చురాజ! కా
ళ్గొఱసెడు వీరమద్దియల ♦ నూనిన సూర్యకులంబువారు పె
ట్టెఱకువ జీవరాసులకుఁ ♦ దియ్యని జీవమువోలె నేలి ర
త్తెఱఁగు శిబీంద్రుఁ డండజముఁ ♦ దేకువఁ గావ శరీర మీయఁడే? 85

చ॥ రిపుల శరీరముల్ దొలువ ♦ రేఁగు కరాసి ధరించుభూప! యీ
విపులకులంబువారు పృథి ♦ వీధరముల్ కొనకాలఁద్రోయు చి
ప్పపగిది దోర్లఁజేసి మఖ ♦ వాజికినై జలరాశీంద్రవ్వి ర
న్నపు డిఁకఁ జెప్పఁగావలెనె ♦ యీనృపవర్యుల వీర్యసంపదల్. 86

చ॥ పగఱ దశల్ గ్రహించు కర ♦ వాలము గల్గినజోడ! శేషుఁడే
తగ వివరింపలేఁడనఁ బ ♦ దంపడి నేఁ బలుకఁ బలంతినే?
సిగముడి రేలపూల నెలఁ ♦ జేర్చిన శంభునిపొందు నిర్జరా
పగ నిల కాసయించిన నృ ♦ పాలుఁడు వీరల వంశజుండెకా! 87

ఉ॥ కుండెటి మచ్చలేని నెల ♦ కుక్కసరివచ్చెడి యెల్లిగల్లు రా
జేందుఁడ! వీరిపూర్వుఁడొకఁ ♦ డేడ్తెఱ వార్ధిపరీత భూతలం
బంది జయోందిరఁ గరతి - లామలకంబుగఁ జేసికొంచుఁ బే
రొందఁగ నశ్వమేధ శత - మూని యొనర్చె సురేంద్రుఁ డంజఁగఁ. 88

ఉ॥ చందురు గెల్చి నాతఁడును - శర్వు జయించినవాఁడు దూపుచే
దుందుభుఁ గూల్చి నాతఁడును - తోఁచిన భాస్కర వంశమండె పు
ట్టొంది రఘుండు దేవవిభు - నోరిచి యెన్మిది దిక్కులన్ జయం
బంది యనర్ఘళంబగు ప - రాక్రమ మొప్పఁగ నేలె లోకమున్. 89

చ॥ ధనువను మందరంబు గొని - దర్పిత శౌత్రవ రాజులన్ సుధా
వననిధిఁ ద్రచ్చి జ్యోతి మయ - బంధుర సుందర మందహాసముల్

ననుచుచు నుండు నిందుమతి - నాఁజను నిందిరఁగాంచి పద్మనా
భునిబలెఁ దద్భుజాళి సజ - భూపతి భూషగఁ దాల్చెఁ బెంపుమై. ౬౭

చ॥ మంగళ రావముల్ సతము - మానుగ ప్రేమోఁగు నజార మొప్పు భూ
పాంగ! జగంబునఁ దశర - థావని నాథు నెఱుంగకుండు వా
రుంగలరేమి? వారి కొమ - రుల్ గుణవీరులు వీరి నేరు సా
రంగ వచింప నల్వకుఁ ద - రంబె? యెటెంగిన యంత పల్కఁదఁ. ౬౮

చ॥ సిలుగులు లేక ప్రాణి తతి - శ్రేయము లాఁంది భువిఁ సుఖింప వే
వెలుఁ గివముంబలెఁ ప్రమత - వీరుల దూల్చి జగంబుఁ గాచు వాఁ
డిల మనువు న్నయంబున జ - యించినవాఁడు ధనుస్సహాయుఁడు
జ్వలిత సుధర్మవర్మఁ డజు - పట్టి కుమారులు లేని చింతచే. ౭౦

సీ॥ వింటికోపుల వంటి - వెడఁద నొసళ్లును, తొక్కుపల్కులఁ బోలి - నిక్కునుడులు
నింపైన బింబాధ - రంబులు నీలవి, శాల నేత్రంబులు - సంకుమెడలు
నులియు మధ్యంబులు - వెలకిచ్చు భోగంబు, లలరు పణ్యస్త్రీల - నరసి కుచము
లను కొమ్మలను గల్గు - నడవిమెకంబులు, గానెంచి వారితోఁ - గదలివచ్చు

తే॥ ఋశ్యశృంగునిచే చింత ♦ లీఁగఁదలచిఁ, దుర్భగుఁడ నాకుఁగొమరులు ♦ దోఁపరైరి
నేలమొత్తము నావెన్క ♦నేలఁదగిన, తనయుల నొసంగునుచు నా ♦ తనికిమ్రొక్కి.

తే॥ మ్రొక్కినమ్మని యుత్సాహ-మున వచించె, భూమిమాత్రమే యననేల- భువనమెల్ల
నేలుపుత్త్రుల నీకిత్తు - వేలిమికిని, వలయు వానిని సమకూర్పు - పార్థివేంద్ర! ౭౨

తే॥ అనుడు వస్తువుల్ సమకూర్ప ♦ ననఘుఁడంత,బుత్రకామేష్టి సాగించి♦ పూర్తిచేసి
గనక కలశంబునఁ సుధా ♦ కల్పమైన, యన్నముంగొని భూలమెుం ♦ డందు వెడలె

తే॥ అన్నముం గొని మునివరు ♦ ననుమతమున, తన్ను దాఁబోలు దశరథ ♦ ధరణీధవుఁడు
మువ్వు రర్ధేందు నిటలల ♦ ముదముతోడఁ, బిలిచి నాలుగుపాళ్లు గా ♦ ఏంచి యిచ్చె.

శా॥ పండంబౌటి పగుళ్లు పుట్టిన మహా ♦ పాపక్రియాసిద్ధిచే
నిండంబౌటిన వేదచోదిత లస ♦ న్నీతిక్రియాసిద్ధిచే
దొండంబోలిన నోరుగల్గిన సదా ♦ తుష్టాత్మ కౌసల్య యీ
దండ న్నిల్చిన లేఖ్యసుందరు జగ ♦ త్కల్యాణ దాయిం గనెఁ. ౭౫

చ॥ త్రోయఁగరాని నీతులను ♦ తోరపు చేఁతులు వచ్చిచేర లో
తై యలరారు సద్గుణచ ♦ యంబను నబ్ధి ననింద్య సద్గుణా
మేయ మనోహరత్వముల ♦ మేలుగ నీతనిఁబోలు పుత్త్రుఁగై
కేయి గనెఁ మహోన్నతుల ♦ కీర్తిరతుఁ భరతుఁ సుధీరతుఁ. ౭౬

చ॥ అరుదగు చేవచే గెలుపు ♦ నందుచు ధర్మము పాడొనర్చు నే
ర్పరులగు దానవేంద్రుల భ ♦ రంబగు భీతిని ముంచు శూరుల్
వరధనువుల్ ధరించి నిలు ♦ వం గసకాద్రిని కాప్యశైలమ్
స్ఫురణకుఁదెచ్చువారి నిరు ♦ బొక్కలుగాంచేఁ దగ్గ సుమిత్రయ్. ౬౮౭

మానిని॥ నాలుగువేదములంబలె నొప్పిన ♦ పల్వారుపుత్త్రులు సూత్క్రమతిన్
జాలి సరస్వతికిం బయివారయి ♦ చక్కటి నాలవ వేదమొగిన్
దాళక లొంగిన శాత్రవుకై వడి ♦ దాస్యముసేయఁగఁ బూర్ణ నిశా
పాలుఁడుపుట్ట ధ్వనించుచుఁ బొంగెడు ♦ వార్ధులకై వడి వర్ధిలఁగాన్

సీ॥ ఒఱలోనె నిద్రించు ♦ చుండెడు ఖడ్గంబు, గల మిథిలాధీశ! ♦ తెలియ వినుము
కాన్కలతోఁ గూడఁ ♦ కడఁగి రాజన్యులు, వచ్చి క్రమొక్కులిడఁగఁ ♦ బాత్రమగుచు
వీరమద్దియలచే ♦ వెలుగొందు పాద ప, ద్మంబు లొప్పారిన ♦ దశరథేశు
కొడుకు లనెడు పేరొ ♦ కొందు మాత్రమె యుప, నయనంబుగావించి ♦ నయమునేర్పి

తే॥ శ్రుతులు చదివించి శాస్త్రసం ♦ తతులఁదెలిపి, యెల్ల కర్జంబులెల్లప్పు ♦ డెల్లవిధుల
జరపిపోషించి నాతఁడు ♦ గురుతపస్వి, చూళిబ్రహ్మనిభుఁడు వసి ♦ ష్ఠుండె చుమ్మ్.

ఉ॥ ఏనొనరించు జన్నము స ♦ హింపక పాడొనరించు క్రూరుల్
బూనికతో వధించు తలఁ ♦ పుం గొని యాసుకుమారపాదుల్
దోనడపించుకొంచు గుణ ♦ తోయధి! నావనమందు చేరితిన్
బూనితిఁ బూనిపూనికయె ♦ ముందుగఁ దాటక మమ్ము దార్కొనెన్

చ॥ జడనిధిఁబోలు రాఘవుని ♦ శౌర్యము సుస్థిర శీల మందమై
పొడవగు ధైర్యగంబు బల ♦ ముర్గగనఁ జాలెదుగాకఁ యమ్మొకం
డడరుచు మండుకన్నుగవ ♦ నార్చెడు తాటకఁబోమ్మనఁదొల్చి వెన్
దొడరి మహీధ్రముల్ తరులు ♦ దొల్చుచుఁ దూఱెను భూమిలోపల్.

చ॥ ఎఱుపగు మిన్ను వన్నెయాయి ♦ యేరుపుఁబోలిన కేశమూర్ధముల్
గుఱికొని గుప్పతిప్పలుగఁ ♦ గూలె నొకమ్మునఁ గాలుఁపోలికిన్
బఱచె సుబాహు, వి:కొకఁడు ♦ పడసలం బెయెఱుంగ వేలిమిం
గొఱఁతలులేక చేసికొని ♦ కూరిమితోఁ నిటకేగుదెంచితిన్. ౬౭౭

చ॥ నృపవర! బ్రహ్మయేనెఱుఁగ ♦ నేరని రాము మహత్త్వ సత్త్వమా
విపుడె గ్రహింతుగాక! జగ ♦ మెల్లను కాలిచి బూదిసేయు నే
రుపుఁగల తూపుల్ల మునుపు ♦ రూఢతపంబునఁ బొందియిచ్చు నేఁ
ద్రపగొన నయ్యవీలనికి ♦ దాస్యముచేయుచునుండె నిచ్చల్. ౬౭౩

ఉ॥ ఈతని వీరమద్దెలు వ ♦ హించిన పాదసరోజ ధూళియే
గౌతముపత్నికిఁ మొదలి ♦ కాంతిని రూపము నిచ్చెఁ బ్రేమ సం
గాతము మెండు ప్రాణముల ♦ కంటెను రామునియందు నాకు ను
ర్వీతలనాథ! యంచతని ♦ వృత్తము వీనుల విందుచేయఁగఁ. ౬౯

ధనుర్భంగపటలము. (౬౬)

చ॥ ఉరుతర చిత్ర కార్ముకము ♦ నుంకువ చేయుటచేఁ దలంపు పెం
పారయ ఫలింప కుండఁగ మ ♦ ఱొందు వచింపఁగ నేమి యుండు? నీ
వరగుణుఁ డీశు చాపమును ♦ వారక యెక్కిడి లాగెనేని నా
వరము ఫలించు జానకి త ♦ పంబు ఫలంబు కరంబు నింబగున్. ౭౦

శివధనువును గని పలువురు పలువిధములఁ దలఁచుట

క॥ అనిపలికి మునియు నికొన ♦ జనకుఁడు తన భటులఁ గాంచి ♦ శంకరు ధనువున్
గొని తెండు వేగ పొండన ♦ ధనుర్గృహము చొచ్చి వారు ♦ దానిం గనుచున్. ౭౧

చ॥ కలభముఁ బోలు దొడ్డ దృఢ ♦ కాయులు కొండలఁ బోలు బాహువుల్
వెలి మెలి వడ్డ వా రయిదు ♦ వేల జనంబులు మధ్య మధ్య దం
డెల నెలకొల్పి క్రిందుగ వ ♦ డిఁ భుజ మూర్ధము లాన్చి మోచి పా
టల గతి తప్ప కడ్డులు త ♦ డంబడకుండగఁ దెచ్చుచుండఁగఁ. ౭౨

సీ॥ విపులయశా ధర తన ♦ వీఁపు నొప్పిని మాన, మేరువు లజ్జను ♦ మించి పూన
వచ్చుచుండఁగ వార్ధి ♦ వంటి విశాలమా, పురమున జనులు గుం ♦ పులుగఁ గూడి
కలకలమంచు లో♦కంబునం దెల్లెడఁ, జోటు లేదన వచ్చి ♦ చొచ్చి చూచి
శంఖ చక్రమ్ములు ♦ జానుగఁ దాలిచి, మగ సింగముం బోలు ♦ మాధవుండు
తే॥ గాక వేఱొవ్వ రీ వింటిఁ ♦ దాఁకు వారు!, నేఁడు రాముఁ డీ ధనువు గు ♦ ణోకృతంబు
చేసెనేని శుభాంతమై ♦ సీత పెండ్లి, పొనరు నని యొక రొకరితో ♦ ననెడివారు.

సీ॥ కార్ముకం బనుపెల్లఁ ♦ గైతవమే యగుఁ, గనకపర్వత మిది ♦ యనెడివారు
ధాత చేతుల తోడఁ ♦ దాఁకి చేయఁగలేదు, ఘన తపోబలముచే ♦ ననెడివారు
మును దీని నెక్కిడి ♦ తన కుపయోగించు, కొనినవాఁ డెట్టిఁడో ♦ యనెడువారు
మేరువునే యిట్లు ♦ మెదిపి చేసిరొ వార్ధి, మునుచిల్క కొండయో ♦ యనెడువారు.
తే॥ చిలువఁజేఁ డిది యంచు వ ♦ చించువారు, వారిదమునుండి యింద్ర చా♦పంబు జాతి
పడెనొ మేఘని పయి నని♦పలుకువారు, పడుచు చూచెనే యిదియని♦నొడువువారు.

సీ॥ పెను వింటి నిటకుఁ దె ♦ ప్పింపుఁ డనుచుఁ బ్రభుఁ, డాజ్ఞ యెందులకిచ్చె ♦ ననెడివారు
మతి చెడి వచ్చిన ♦ మన్మీఁ ద్రెవఁడేని, కలరె యిందని వగఁ ♦ బలుకువారు

పూర్వ తపఃఫలం ♦ బుసి నైన నొకివేళ, కూడదో? యనుచు వా ♦ క్రుచ్చువారు
ఏత ద్ధనుర్విము ♦ క్తేషుపుగకు లక్ష్య, మై యమరున దేవో ♦ యనెడువారు

తే॥ సీత పెండ్లి కె దీనిని ♦ చేసిరనుచుఁ, జక్రిఁ బోలిన రాముఁడు ♦ చారు తనుఁడు
వీఁగ కెక్కిడునే యని ♦ విధిఁధించు, చెడుగులిట్టివే యని జనుల్ ♦ నొడువుచుండ

తే॥ భటులుహారువిల్లుగొనిపోయి ♦ ప్రభునియెమటఁ, బుడమి వీఁపునెటుక్కున ♦నడఁగి పల్ల
మడర నుంచి రా చాపంబు ♦ నరసి నృపులు, తెచ్చిరే యని కేలు వి ♦ దిర్చి కొనిరి.

చ॥ కలభముఁ బోలు రాఘవుని ♦ కాయము నందము గాంచి వేదన్
గొలిపెడు వింటిఁ గాంచి తన ♦ కూఁతు నదృష్ట మెడందఁ గాంచు రా
ట్టి లకునిగాంచి గౌతమ జ ♦ టిప్రభు పుత్త్రిఁడు మండపంబునం
గల నృపరాజిఁ గాంచి నయ ♦ గారపుఁ బల్కుల మించి యిట్లనున్. ౭౦

సీ॥ మేరువు విల్లుగా ♦ మెఱయు శంభుఁడు తన, సామేన వసియించు ♦ సతికిఁ దండ్రి
యవమతి యొనరించె ♦ నను కారణమున ను, ప్పొంగి లేచెడు కిన్కఁ ♦ బూని యప్పు
డి విల్లు గొని వెస ♦ నేగి దఱుని యూగ, శాలఁ జేరంగ న ♦ చ్చట: గలట్టి
కొందఱు పండ్లూడె♦ ♦ గొందఱు కరములు, విఱిగె వేలుపులును ♦ విచ్చి పాఱి

తే॥ పోవరానిచోటుల కెల్లఁ ♦ బోయి డాఁగి, రగ్నులునశించెముక్కంటి ♦ యలుకతోలఁగఁ
దనదు విల్లి చ్చె సీవంశ ♦ మున జనించు, దేవరాతున కమ్మహా ♦ దేవుఁ డపుడు ౭౦౩

తే॥ నేను శివ ధనుర్బలము వ ♦ ర్ణింప వలెనె?, చంద్రమౌళిఁ బోలిన ముని ♦ చంద్ర! నీవ
తెలియుఁ దగు వాఁడ వింక నీ ♦ కలికి సీత, జనన వృత్తాంతమును విను ♦ సాంగముగను

సీత వృత్తాంతము.

సీ॥ ఇనుముఁ బోలిన దీర్ఘ ♦ శృంగముల్ బలితంపు, టగ్నులు గల కోడె ♦ లమరఁ బూన్చి
బంగారు మడకకు ♦ వజ్రంపు గట్టును, రత్నాల నొగయును ♦ రంజిలంగ
స్ఫటికంపుఁ గాఁడి యొ ♦ ప్పుఁగఁ గూర్చి జన్నంబు, నకు సమఁటుపంగ ♦ నొకపొలంబు
మును దున్నఁగాఁ గట్టు ♦ మొననుండి బాలభా, స్కరుఁ బోలు కాంతులు♦గలిగిభూమి

తే॥ దేవి వెలువడె నన నొప్పి ♦ తేజరిల్లి, పాల కడలిలో సుధతోడఁ ♦ దేలినట్టి
సిరియు దీనయై యొయ్యఁగు మే♦ల్చెలువ గలుగు, కలుకులకు రాణి యీ సీత♦గానిపించె

సీ॥ రమణి గుణంబుల ♦ రమణ యేమన నగు!, నవియ తమంతఁ ద ♦ న్వంగిఁ జేరి
మేలుపడఁగఁగోరి♦ మీఁదుమీఁదుగఁద్రోచి, కొనివచ్చియొండొండు♦ పెనఁగుచుండుఁ
జెలువు నెలవు గోరి ♦ బలు తపంబొనరించి, పూఁబోఁడి నెమ్మేని ♦ బొందినయది
బటువు కమ్మల కొమ్మ ♦ ప్రభవించినది మొదల్, మిగిలిన మగువలు♦మేల్మి తటిఁగి

తే॥ వేల్పులే యుప్పరమునుండి ♦ పృథివిఁజేరఁ, దక్కఁ నదులెల్లఁ బెంపునఁ♦ దఱిఁగినట్లు
లై రనఁగఁ జాలదే యెక్కఁ ♦ వై తి యగునె?, మౌని నక్షత్రగణరాజ! మహిత తేజ!

తే॥ విమల కర్వ్య విజ్ఞత ♦ ఁధి కృతంబు, వేఱుగా నుండ లక్ష్మిని ♦ వేల్పులెల్లఁ
గోరినల్లు సీతను నృపు ల్♦ గోరినారు, దీనిఁ బోలిన చిత్రమెం ♦ దేని గలదె? ౭౦౭

చ॥ గురు మద దంతిఁబోల్న ృపులు ♦ ఘోషము గొల్పు చమూ సముద్రులై
యురవడి వచ్చి పెండ్లి పలు ♦ కొప్పుగఁ బల్కఁన యెల్లవారికీ
సరణి వచించి నార మల ♦ శర్వుఁడు పోరున నెత్తు వింటి నే
పురుషుఁడు వంచువాఁ డతఁడె ♦ పో వరుఁ డయ్యెడు సీత కియ్యెడ్ల. ౭౦౮

ఉ॥ శాప శరంబుచే జగముఁ ♦ జక్కఁగఁ జేయ వలంతి యైన యో
తాపసవర్య! యీధనువుఁ ♦ దాఁకఁగ లేక ప్రసూన సాయకం
బోపఁగలేక పర్వత స ♦ మున్నత చాపముతోడ వచ్చు సీ
తా పరిశుద్ధమూ ర్తిఁ గని ♦ తత్పరతఁ నృపరాజి పోరఁగఁ. ౭౦౯

తే॥ అలరుకీ ర్తిఁగోరునుదారు♦కలిమి పోల్కఁ, జనకు సైన్యంబు తఱిఁగియుఁ♦ బెనుపుమిగిలె
భ్రమరయుతసుమవేణిపై ♦భ్రమవహించు, ప్రభుల సైన్యంబుతమయాస♦వలెనెవిఱిగె

చ॥ విమల పథాను వర్తులగు ♦ వేల్పులు స త్త్వవరిష్ఠుఁ డుగ్ర చా
పము తన పట్టి కుంకువగఁ ♦ బల్కుటచే నగు పోరఁ గ్రుంగుచుం
ట మదిఁ దలంచి సేనల కు ♦ టంబుగ నంపుట గాంచి రేయి ఘూ
కముఁ గని పాఱు కాకముల ♦ కై వడిఁ బాఱిరి సేనతో నరుల్. ౭౧౦

ఉ॥ అప్పటినుండి నేఁటివఱ ♦ కప్పుడు పాఱిన వారలేని వే
డెప్పుడమీశులేనియు ను ♦ మేశుని చాపము డాసినారు కా
రెప్పటికేని పెండ్లి యగు ♦ లేర్పడదా? యని యుంటి మీతఁ డిం
పొప్పఁగ నెక్కు వెట్టిన న ♦ హో వితఁ చెందదు సీత యందమ్ము. ౭౧౧

ఉ॥ అమ్మని పల్కు-వార్తఁ దగ ♦ నారసి కెంజడ లాడఁ గౌశికుం
డిమ్మగ మూర్ధ మూఁచి యసి ♦ కేడ్తెఱఁ బూనెడు కోడె మాడ్కి బీ
రమ్మునఁ గానవచ్చు రఘు ♦ రాముని మోమును గాంచెఁ జిత్ర రూ
పమ్మును పోలు మేను గల ♦ పార్థివ పుత్త్రిఁడు గాంచె సింగిణిఁ. ౭౧౨

రాముఁడు శివధనువు కడ కేగుట.

తే॥ నేయి పోయఁగ నట నుండి♦నింగి నంటఁ, బొంగి లేచెడు జ్వాలితాగ్నిఁ♦బోలె లేచె
విఱిగె హర ధను వని వేల్పు♦లఱచినారు, విజితకామాది రిపులు దీ♦వించినారు. ౭౧౪

తే॥. విమల సత్తపోధనునిచేఁ ♦ బ్రబేరితుఁ డగు, రాముఁ డా పింటినారి గూ ♦ ర్పంగమున్నె
సుందరుల మనముల నేయ♦సూన బాణుఁ, డెకు్క వెట్టెను పూన్కి మైఁ♦ బెకు్కవిండ్లు

సీ॥ కనఁబడు పెనువిల్లు ♦ కాలి బలిమిఁ బోలు, నని యగ్గ లికఁ బలు్క ♦ లాడువారు
సిగ్గరియా సీత ♦ చెలువంపుఁ గెంగేలు, రాము కెంగేలు గూ ♦ ర్పఁబడదేని
పుట్టువుల్ సఫలతఁ ♦ బొందె వనెడివారు, నిసకులుఁ డిప్పు డె ♦ క్కిడఁడయేని
అలివేణి సీతతో ♦ నలఁతలేక మనము, నగ్నిఁ బ్రవేశింత ♦ మనెడివారు

తే॥ దాతయా మిథిలేశుండు ♦ సీత పెండ్లి, చేయఁ గోరుచోఁ గొను మని ♦ యీయకుండ
భవుని విలు దెచ్చి యీపిన్న ♦ వానిముందు,నునుచు టెంతయు నవివేక♦ మనెడివారు

తే॥ మునికి లజ్జ లేదనువారు ♦జనకుకంటఁ, గ్రూరుఁ డొక్కఁడు లేడను ♦ వారు రాముఁ
డీ ధనువు వంప లేఁడేని ♦ యింతి జీవి, తంబు ధరణిపైఁ జాలవ్య ♦ ర్థ మనువారు.

తే॥ నెమలి మైచాయ మగువ లీ♦రమణఁ బలుకఁ, సాధువులు వొంగ విబుధులు♦సంతసింపఁ
బ్రెఁడికొండ యేనుఁగు పెను ♦కోడె సిగ్గు, వడఁగ రామచంద్రుఁడు వింటి♦కడకు నడచె.

తే॥ కనక కంకణములు సంకు ♦ గాజు లొప్పి, పొంద నరుదైన రత్నంబుఁ ♦ బోని సీత
మెడను వైవ నెత్తిన విరి ♦ వడ మనంగ, నెత్తె రాముఁడు మేరువు ♦ నెనయు విల్లు.

ఉ॥ తోరపు విఘ్నముల్ సలుపు ♦ తొంగలి తెప్పల వాల్పకే సభా
స్తారులు చూచుచుండిరను ♦ సభ్యుల నొక్కఁడునేని చాపమున్
వారక కాలఁద్రొక్కుటయు ♦ నారి తగుల్చుట గానరైరి చే
నారఁగఁ జూచి రంత విని ♦ రారవ మాపిలు తున్కి కూలుటల్. ౭౦

చ॥ అమరు లజాండ గోళమె ర ♦ యంబున ద్రీలె నిఁకేరి మర్వ్ చొ
త్త మని వడంకినా రసఁగ ♦ ధారణి వాసుల బీతు చెప్ప వ్య
ర్థము యగుఁ దల్లివేరువలె ♦ ధాత్రిని మోయుచునున్న శేష నా
గము తన నెత్తిపైఁ బిడుగు ♦ గాటముగాఁ బడె నంచుఁ బెల్కు తెఱ్. ౭౧

చ॥ గురు భయ దాసిచే జయము ♦ గొన్న విశాహ మహీశు పుణ్య మి
ప్పురుసునఁ బండె నంచు విరి ♦ వాన సురల్ గురియించి రంబుధుల్
గురిసెను రత్నముల్ మిగుల ఘోషము సేయుచు నంబుదంబులుఁ
గురిసెఁ బసిండి వాన మని ♦ కూటము దీవన లిచ్చెఁ బ్రేమమై. ౭౨

సీ॥ అమృతంబుకంటె నిం ♦ పైన వివిధ వాద్య, ములునిండి యెల్లెడ ♦ ద్రోఁగుచుండ
విరుల సరంబు లా ♦ భరణముల్ చందన, మును గందవొడియును ♦ పుడమిఁగు కడలి
ముత్తెముల్ రత్నముల్ ♦ పొన్నును సన్నని, వలువ లొండొంటులపై ♦ వైచికొనఁగ
నగరంబు పర్వంబు ♦ నఁ వారిరాశి ఘో, షించుట యోలె ఘో ♦ షించు చుండె

తే॥ మేఘములఁ గని పొంగు నె ♦ మిళ్ల మాడ్కి–, నలరి తరుణులు మకర వీ ♦ ణలనుపూని
యులివు తేనెలు గురియఁ గుం ♦ డలము లాడ, సగలుతళతళ మెఱయంగ ♦ నెగడిరపుడు

ఉ॥ బమ్మెర గొల్పు నాసవము ♦ పానము చేసినవారిఁ బోలె నే
త్రమ్ముల కెంపు గల్గు వని ♦ తామణు లంగద నీఁగి భర్తలం
గ్రమ్మి కవుంగిలించి రల ♦ కంధి జలంబును ద్రావు మబ్బు నా
నిమ్మగ వారుకొంచుఁ జని రెద్దడి ♦ బీదలు రాజు ద్రవ్యముల్.

తే॥ వైణికులయు నటకులయు ♦ వైణుకులయు, మధుర గీతంబులను చెవి ♦ మూఁగ వినిన
దేవ మనుజ దేహాపు లొక్క– ♦ తీరుఁగాఁగఁ, జిత్ర సమముగ నిలిచె వి ♦ చిత్ర గతిని.

ఉ॥ రామ ధను ర్విఖండన వి ♦ రావము విన్న సుపర్వ భామినుల్
ప్రేమను తద్భుజంబులను ♦ వీక్షణ సేయఁగఁ గోరి వచ్చి భూ
భామల రూప చేష్టలను ♦ పాటల నాటల భిన్నతల్ గనం
గామిని కౌఁగిలించుకొని ♦ కన్నుల నార్ప భ్రమించి రవ్వలన్. ౭౯

సీ॥ దశరథ పుత్త్రుఁ డి ♦ తం డను వారును, కమలాక్షుఁ డనువారు ♦ కారు మేఘు
మనువారు పువ్వుఁటి ♦ తను వను వారును, మనుజుఁ డీతండు కాఁ ♦ డనెడువారు
చొఱవిమీలు దిరుగాడు ♦ వర కలశాబ్ధిలోఁ, బండు విష్ణుండని ♦ పలుకు వారు
మనుజ దేహుం డంట ♦ మరులెపో యనువారు, నవని తపము చేసె ♦ ననెడువారు

తే॥ మేని యందము గనుఁగొన ♦ మెలఁత కీంక, వేయి గన్నులు వలయు న ♦ బ్జాయతాక్షి
సారు గన నాతనికి నక్లై ♦ వీరి నిటకుఁ, దెచ్చు మునికి ప్రమొక్క–ండని ♦ తెలుపువారు.

తే॥ అతనిఁ గన్న క్లైయాతని ♦ యనుజుఁ గాంచుఁ, డనుచు నుండ సచ్చట సీత ♦ యవలఁజూడఁ
గోరు నాసచే నుసుఱులు ♦ కొంత నిలువఁ, బొరలుచుండెను పరితాప ♦ ముఁ బగంట.

స్త్రీ త చింతనము.

సీ॥ ఉట్టూఁత లూఁగెడు ♦ నుసుఱుల్తో వసి, వాడిన పానుపు ♦ వీడి చెలులు
ప్రమ్మిరా బడ్మాక ♦ రము దరి స్ఫటిక హా, ర్మ్యంబున నెలతాల ♦ యరుగుమీఁదఁ
బన్నీరు చల్లిన ♦ పానుపుఁ జేరి యీ, తెఱఁగున ననుఁ దమ్మి ♦ తీఁగలార!
అబల కిటులు గల్గె ♦ నని యెంచి దయయుంచి, తన మేనివన్నె ప ♦ త్రములఁ జూప

తే॥ మ్లానతను వీడు చుంటిఁ బ♦ల్లవముఁ బోలు, నా యొడలి రంగు గొనిపోవు♦నంటుకాని
కనుల రంగు మీ విరులచేఁ♦గాఁ జేసి, నాదు ప్రాణముల్ దీయఁ బూ ♦ నంగఁదగునె?

సీ॥ తన భుజంబులఁ గాంచి ♦ తాటి సిగ్గిలు మేరు, వును పోలు విలుదాల్చి ♦ గొనముతడవు
దోస్తంభ యుగ్మంబు ♦ తూణంబు వెన్నెల, పగిది జన్నిదమును ♦ వై జయంతి

పోరలెడు వక్షంబు ♦ మరలఁ గాంతున యేని, కాన నోపుదు నాదు ♦ ప్రాణములను
గగన సంచారి యగా ♦ తొగల రాయని తోడ,మధుపముల్ రొదసేయు ♦ మూలలుగల

తే॥ క్రొమ్మడియుఁ గల్గి పెనుగిల్లు గూడఁ దాల్చి, రెండుకన్నులుగలమబ్బా ♦ కండునాదు
ప్రాణ జీవనముల ముంచి ♦ త్రోవివై చె, నది యెడఁద నిపు డున్న డె♦ల్లపుడు నుండు

ఉ॥ తుంటరి మన్మథుండు నను ♦ దూదిని గాల్చెడు నగ్నివోలె తో
మ్మంటగ వేఁడి తూపుల ర ♦ యంబునఁ గాల్పఁగఁ జంచలించు నా
వంటి సుకాసికిఁ బ్రబుకు ♦ పద్ధతి వచ్చి "భయంబు మాను నే
నుంటి" నటంచు దాపు గన ♦ నోప్పని దెవ్విధి పౌరుషంబొకో? ౭౩౧

మ॥ అడఁగంబొఱని యో పయోధరము లా ♦ రా! పైపయిం బొంగి యి
వ్వీడువై యేమి యెసర్చి నార లీకనే ♦ పాపైన వే పొంది యె
క్కిడఁగా రాని ధనుస్సుఁ దాలిచిన ధా ♦ త్రీశాను వక్షంబు నే
ర్పడ నాటం గయికూడునేని తప మెం ♦ పుం జేయుఁడీ వేఁడెదఁ ౭౩౨

చ॥ అడరుచు నామదిం గల య ♦ సంగుఁడు నై చిన సాయకంబుచేఁ
బొడమిన చింత వర్ధిలుచుఁ ♦ బోసె నురోజ యుగంబుపై విసం
బెడపక యీతఁ డెవ్వఁ డిటు♦లేఁచెడు రాత్రులఁ బీడ సేయు చం
ద్రుఁడొ? నడుమం గలంకమును ♦ తోఁపదు వీఁ డెట నుండి వచ్చెనో? ౭౩౩

మ॥ మనమా! భావజుఁ డెత్తి వచ్చి యెడఁదఁ ♦ మూఁడించి నాటించు తూ
పను నంజెంతొ కలంపఁ గ్రాఁగక యెటో ♦ యీపై బయల్దేతి న
ల్లని మత్తేభముఁ బోలు వాని పదముల్ ♦ పట్టింపుగాఁ బట్టి యీ
తని వెన్నాడిన ప్రాణముల్ మరలి వం ♦ తం గుంద రా నేలొకో? ౭౩౪

ఉ॥ మింటను తోఁచు పెన్మొగులు ♦ మించులతో దిగి వచ్చె నన్న తీ
రొంటిని యొమ్మునఁ మెఱయ ♦ నోప్పెడు ముప్పిరి నూలితోడ మా
యింటిని డాయు రాకొమరుఁ ♦ డెవ్వఁ డటం చెఱుఁగంగనై తి నా
కంటఁ జరించు నప్పుడును ♦ కారణ మేమొ యెఱుంగనయ్యెదఁ ౭౩౫

ఉ॥ పెక్కు లొసంగి దాత యని ♦ పేరు వహించిన పాలవెల్లిలోఁ
జొక్కముగాఁజనించి యొక ♦ చో మఱి పుట్టని మంచు పొందికఁ
జిక్కిన హేమకుంభమును ♦ చేకొనకుండెడు మూఢభంగినా
చక్కనివానిఁ జేవిడిచి ♦ జాలిని బొందెద మాట లేటికిఁ! ౭౩౬

చ॥ మనసునఁ దూలి తూలి యిటు ♦ మానిని శ్రీందుచు వెచ్చ నూర్చుచుఁ
వనరుచు నుండఁ జల్లని స్వ ♦ భావము నల్లని కన్ను లొప్పు భా

మిని యొక చేటి రాట్సభను ♦ మేరు నిభంబగు ిల్లు తున్నటల్
గని తనలోని వేడ్క-నడ ♦ కంబుగ నుంచఁగలేక చెచ్చెర్ 232

—:మాలిని యను సఖి సీతకు హర ధనుర్భంగ వృత్తాంతము తెలుపుట:—

తే॥ కలువకంటి మాలిని యను♦కాంత తనదు, హారములు కుండలంబు లిం♦ద్రాయుధంబు
వోలె వెలుఁగంగ♦వస్త్రముల్ మాీకలును,చెదర మెఱుపుతీఁగియ వలెఁ♦బదరిపా తె

తే॥ మొగసి వచ్చి మైథిలి కట ♦ మ్రొక్క-కుండ, నలని మాీఱిన కుతుకాన ♦ నాడుచుండ
నేమి హేతువే దీనికి♦నెఱుఁగఁ బలుకు, మనిన సీతకుఁ జెలి యిట్లు♦లనియోఁ దుదకు23

సీ॥ చతురంగ బలములు ♦ చాలఁ గలుగువాఁడు, సర్వ విద్యావేది ♦ చతుర గుణుఁడు
మొగులు నాఁ గురిసెడు ♦పొడవు చేతులవాఁడు, దశరథుఁ డనెడు భూ♦దారవరుఁడు
త తనయుండు మ ♦ దను కంఱె సుభగుండు, సాలంబులను పోలు ♦ కేలువాఁడు
వైకుంపుఁ డనుశంక వదలనీయనివాఁడు, శ్రీరాముఁ డనుపేరఁ ♦ జెలఁగువాఁడు

తే॥ తమ్ముతోడఁ గౌశికుఁడను ♦ తపసితోడ, మనపురికి శివ ధనువును ♦ గనఁగ వచ్చి
యమ్ముసీంద్రు నానతిని చా ♦ పమ్ము డాసి, తేలికగ నెత్తె నాతఁడు ♦ లీల మెయిని.

చ॥ క్షణమున వింటి నొక్క-కొనఁ ♦ గాలను ద్రొక్కఁ జివుక్కు-మంచు సిం
గిణి యటు లేవఁ బట్టికొని ♦ కేలను ము న్నలవాటుపడ్డ దీ
క్షణయను చాప మం చచటి ♦ ప్రేక్షకు లాడఁగ నెక్కు-వెట్టి త
ద్గుణమును లాగుడుక్ విఱిగెఁ ♦ దోరపుఁ జాపము ధాత్రి దద్దఱి్. 228

చ॥ అనిమిషు లెల్లరుం బొగడి ♦ రాడిరి పూపులు చల్లినార లో
జనకజ! యంచుఁ బల్క విని ♦ సన్మని పెంబడు మేఘుమంచుఁ దో
ల్ల నవలఁ బంకజాక్షుఁ డపఁ ♦ దాపముఁ గూర్చిన వాఁడె యంచుఁ గా
మిని మది శంక వీడెఁ దెగె ♦ మేఖలయుక్ జఘనంబు లుబ్బఁగన్. 229

చ॥ కలదని లేదటంచుఁ బలు ♦ కం దగు కౌనుఁను గోమలంబులై
బలియు పిఱుందులుం గలుగు ♦ బంధుర దేహము బూరటిల్ల నా
లలనయుఁ జేటి చెప్పిన వి ♦ లక్షణముల్ గమనించి నిక్క-మా
లలితుఁడె, కాని-చో నసువు ♦ లం దొలగించెద నంచు నెంచుచున్. 230

తే॥ జానకి త్రపించుచుండ నా ♦ జనకరాజు, వేల్పు శిల్పి నిర్మించిన ♦ విల్లు విఱుగు
నులివు విని మేర మాీఱిన ♦ యుబ్బు గలిగి, కౌశికునితోడ నొక్క-వా ♦ క్యంబు పలికె.

ఉ॥ ఓమునివర్య! ప్రేమ చిగు ♦ రొత్తఁగ నీ వెనువెంట వచ్చు శ్రీ
రాముని పెండ్లి యప్పుడె త్వ ♦ రన్ నెఱవేర్చుట మీకు నిష్టమా?

యీ మహిం జాటి యీ దశర ♦ థేశుఁకుఁ వినిపించి యందఱుఁ
బ్రేమను గూడి చేయుదమ?వే వి♦వరింపవె యన్న నాతఁడుఁ. ౭౮౫

తే॥ దశరథుఁడు వచ్చి చేరుట ♦ తగు నటంచుఁ, దెలుప జనకుండు నానంద♦జలధి మునిఁగి
నడచు వృత్తాంత మెల్లఁదె ♦ల్పుఁడి యటంచు, దూతలం బంపె శుభ లేఖ♦తోడనపుడు

౧౩. ప్రయాణపటలము. (౯౨)

చ॥ వడిఁ జనఁజాలు దూతలును ♦ పాద బలంబున గాలి పోలిక
నడచి మృదంగ కాహళ సి ♦ నాదము రెచ్చు నయోధ్యఁ జేరి య
ప్పుడమి నృపాలు దర్శనము ♦ పొందక రాణ్మకుటంబు లెల్ల రా
పిడి వడుచుండు తన్నగరి ♦ వీథులఁ గాంచుచుఁ బోయి యయ్యెడఁ ౭౭౭

చ॥ ధరణిపు నాజ్ఞ నొంది యుచి ♦ తం బగు రీతిని లోనఁ జొచ్చి భూ
వరు పద వారిజంబులకు ♦ వారని భక్తిని మ్రొక్కి రాజశే
ఖర! భవదీయ పుత్రకులు ♦ కౌశికు వెంటను పోవు టాదిగా
జరిగిన వృత్త మిద్ది యని ♦ సంతస మారఁగఁ బల్కి యవ్వలఁ. ౭౭౮

తే॥ అమిత సుగుణ భూషణ! యిది♦యదియ యనుచుఁ
జదువ నియమింపఁబడిన వి ♦ ద్వ దవతంసు
చేతి కొసఁగంగ లేఖఁ బు ♦ చ్చికొని యతఁడు
చదివె నెల్లరు విన రాజు ♦ ముదల నొంది.

ఉ॥ వీనుల నగ్ర పుత్త్రు విలు ♦ విద్దె సమర్థత యఁ సుధారసం
బానిన యంత రాజునకు ♦ నంగదముల్ వదనంబు విచ్చి బీఁ
టూని ధరిత్రి వ్రాలు క్రియ ♦ నున్నత వజ్ర భుజంబు లుబ్బె ము
న్నూనిన యాగ సశ్చలము ♦ పూర్తి భుజించు తైఱంగు దోఁపఁగఁ. ౭౭౯

తే॥ ఖండపరశువు దటుయా ♦ గంబు వేళ, నేడు లోకాల వారి జ ♦ యించినట్టి
బలితపు స్వాల్లు రాముచే♦భగ్నమైన, ధ్వనియకా నెంతు మన మప్డు♦వినిన రవము.౭౮౦

తే॥ ఎప్పు డెప్పు డెట్లైట్లుల ♦ నెసఁగె నను చు, నడుగుచుండు వసిష్ఠాదు ♦ లరయఁ బలుకు
దూతలకుఁ గయికొండసి♦దోర్బలుండు, నగలు నుడుపులు మతి మతి♦తగ నొసంగె.

చ॥ మునుపటి సూర్య వంశజుల ♦ పుణ్యఫలంబునఁ బుట్టినట్టి య
మ్మనసిజమూర్తి యున్న పుర ♦ మార్గముఁ బట్టి దళంబు రాజులుఁ
మును నడవుండు బంధు హిత ♦ ముఖ్యుల రండని యేన్గు లెక్కి ప
త్తసమునఁ జాటుఁ జేయుఁడసి ♦ ధారణి నాథుఁ డనుజ్ఞ చేయుఁగఁ. ౭౮౩

చ॥ జగముల నెల్లఁ గొల్వ మును ♦ చక్రి త్రివిక్రముఁ డైనవేళ నీ
జగతికిఁ దద్విధం బరయ ♦ శంభుఁడు దెల్పిన యట్లు వారువం
పు గమి కడల్లు గల్లు పుర ♦ భూమి సుధాంబుధి చుట్టి వార తే
నుఁగుల పయి న్నగారుల ధ్వ♦నుల్ చెలఁగఁ వడిఁ జాటి రంతటన్. ౭౫౮

కll చాటింపు విసక మున్నే, పాటించి కుమారతతి, ప్ర ♦ భంజనుఁడు వడిన్
దాటించిన జలనిధి విట, తాటం బగునట్లు పురము ♦ తడఁబడఁ దిరిగెన్. ౭౫౯

తేll అవనిఁ జోటు రవంతలే♦దనగఁ నిండి, వృషభ గంభీర యానుని ♦ వీర సమితి
విలయ వాయువు వీవఁగా ♦ జలధికలఁగి,పొంగి పొరలిన చందానఁ♦బోలిచి నడచె

తేll జగము చిన్న దె యనఁదగి♦ స్యందనములు, వెలిఁగెఁ బ్రభులచే భానులఁ♦గలవి పోలె
రత్నముఖ పట కాంతి ద్వి♦రద చయంబు,నెలసె నింద్ర ధనుర్యు క్త♦జలద భాతి. ౭౬౨

ఉll అంచలు పాలవంటి తమ ♦ యచ్ఛపు ఱెక్కల విచ్చి విన్నుపై
నించిన చందమై విరిసి ♦ నిండెను కాఁడలతోడి చుట్టువుల్
మించిన కేతనావళియు ♦ మిన్ను సమస్తము చర్మ మొల్వఁ గా
న్వించిన సంచునఁ వెలసి ♦ నిండె నభస్థల మెల్లఁ బర్వుచున్. ౭౬౪

లేll దానధారలు గాఱు మా♦తంగములను, కడలి యని యెంచి యెల్లెడఁ ♦ గప్పి నీరు
త్రావ దిగు శరన్మేఘ సం♦తతులఁ బోలెఁ, బరవి చలియించెఁ డెల్లని♦ధ్వజపటములు.

చll తొడుగులు దాల్చియుండునెడ ♦ దోరని వెన్నెల గాయు వెన్నెలల్
గొడుగుల నీడలం జెఱచి ♦ గుబ్బతిలున్ మఱి యవ్వి మేఘపుం
బెడఁగు చెడంగఁ బై విరిసి ♦ పేరిమి నెల్లెడ నిండు, మబ్బులున్
విడివడి వోవ దుందుభుల ♦ భీకర రానము మీఱి మ్రోఁగెడున్. ౭౬౯

చll గరితల మోచికొంచు జను ♦ గజ్జెల గుమ్మము లంచపిండులన్
వెరవున మోచు నాపగల ♦ విన్ననువొందుఁ; బసిండి సొమ్ములున్
బిరుసు కుచంబు లల్లికల ♦ వేణులు గల్గిన స్త్రీలు మించనన్
వఱలఁగ వారి మోచు మద ♦ వారణముల్ జలదాళి నాఁ జనున్. ౭౭౧

తేll పడుచు లేచుచు నిఱుకుట ♦ వలన రాలు, నఖుల వక్షోజ కుంకుమ ♦ సంకుమదము
యువకు లలఁదిన చందన ♦ మొరసి రాలి, నడచు శ్రోవయు మెత్తని ♦ పడకఁ బోలె.

చll మృదు మధురోక్తు లొప్పెసఁగు ♦ మెల్లల పైఁటలలో మటింగి క్రొ
వ్వేదమయి మిత్తిఁ బోలెఁ జెడు ♦ వేదన గూర్చెడు చన్నదోయిపైఁ
బొదరైదు హారహారములు ♦ పొల్పుగ వెన్నెల గాయు, రత్నముల్
పొదిఁగిన భూషణంబులు స ♦ మున్నతి వీచునఁ లేత యెండలన్. ౭౭౩

ఉ॥ దోసములేని మానిసులు ♦ దొడ్డ భుజంబులు గల్గువారు సం
వాసిలు క్రొమ్మడుల్ గలుగు ♦ వారలు ధన్యులు ఖడ్గధారులై
భాసిలు రాట్కుమారకులు ♦ భార్యల వెంబడిం బోవుచుండ్రి సం
తోసము తోడుతం బిడుల ♦ త్రోచి జను గంధ గజాళి క్రైవడిన్. 216

చ॥ మలసిన తావి క్రొవ్విరులు ♦ మబ్బులలో ధరియించిచట్లు కో
ప్పులఁ దగిలించు కామినుల ♦ ముద్దుల మోములు కానవచ్చుటన్
బెలుచనఁ బూర్ణచంద్రములు ♦ పెక్కురు పోవు విమానసంఘమున్
బలెఁ జెలు లెక్కు పల్లకులు ♦ భాసిలుచున్ దగఁ బోయె నత్తఱిన్. 217

చ॥ పరి మదంబు కాఁ అి నగు ♦ పంకమునం గయిసేత గల్గు పెన్
ద్విరదము లంబుధిం బలె రు ♦ తిం బొనరించెడు నాసికాగ్రముల్
పరఁగు కరంబు లెత్తికొని ♦ పట్టుగఁ బోవుట చూడ నొప్పె ది
క్కరుల మదంబుచే నెసరఁ ♦ గా జతనంబునఁ బోవు క్రైవడిన్. 218

ఉ॥ పంబెడి కింకిణీ రుతికిఁ ♦ బ్రొవ పడఁ లయ దప్పకుండఁ బా
దంబులు వైచుచున్ ధరణిఁ ♦ దాఁకియుఁ దాఁకక రోవెలంది చి
త్తంబు గతిన్ సుపర్వుల వి ♦ ధంబున మింటన పోవుచుండె వా
ర్వంబులు గ్రద్దనఁ గనిన ♦ వారలు దేవ హాయంబులో యనన్. 219

తే॥ ప్రణయకోపంబుగల ప్రియ♦రమణు లొకటఁ, జూచిచూడక బొమముడి♦చూపువిడక
యూర్చుచలరులుక్రొవ్వేద♦నుంచుకొనక, ప్రియులయుసుఱు లెయనఁ♦వెలలుచుండ్రి

మ॥ ఝుర సంకాశ మదప్రవాహ తటముల్ ♦ నద్య త్సృణీ సామ సం
స్మరణామర్షకముల్ మదావళ తతుల్ ♦ స్పర్ధిత్వ చింతారతిన్
దరులఁ మోది మహా తరూత్కరములఁ ♦ దాటించుచున్ గూల్చుచున్
విఱుగం ద్రోయుచుఁ బోవుచుండెఁ దటినీ ♦ వేగోద్ధుర ప్రక్రియన్

చ॥ అనదల కూతఁయూ నినకు ♦ లాధ్యుఁడు కాలు గదల్పఁ డంతలో
నన నువ్వగిండ వైవ భువ ♦ నంబుధిఁ జోటు గనంగ లేదహో
మునుచను సైన్యమందు గల ♦ ముందటి భాగము పోయి చేరె నా
జనకుని కేతనాంచిత వి ♦ శాల విదేహ పురంబు చేరువన్. 220

తే॥ పలు వగల నలంకృతములై ♦ వెలలు బండ్లు, చూచు వారల మనములఁ♦జూటిలాడు
నీలవేణుల ముఖముల ♦ లీలచేత, నడచు చెందమ్మి కొలఁకులు ♦ నాఁగ నొప్పె. 221

తే॥ శకట మెక్కిన యొక బోటి ♦ చనవు వలన, వెంటఁబడు నంటుకానిఁ గ్రీఁ♦గంటఁ జూడ
నా కటాక్షంబునందలి ♦ యంజనంబె, యతని కమృతంబు వోలె సౌ♦ఖ్యంబుఁ గూర్చె

క॥ హరిణాక్షిం బెడఁబాసిన, తరుణుం డొకఁ డేగుచుండు ♦ దారిం బద్మా
కరమున వేడ్కఁ దిరిగెడి, వరటా మిథునమ్ముఁ గాంచి ♦ వనటం బడియెన్. ౭౭౩

క॥ చిందములు భేరు లబ్జము, చందమ్మున నులియ బెరయు ♦ చామరములచే
తం డెలి గొడుగులచేతన్, మందాకినిఁ బోలె దండు ♦ మలసిన తలముల్. ౭౭౪

క॥ ఇంపు పలు కాడు వారు ని, లింప సతులఁ బోలు వారు ♦ లికుచ కుచలు చూ
పంపఱఁ బురుషుల యెద నొ, ప్పింపఁగ నది సమరభూమి ♦ విధమై తోఁచెన్. ౭౭౫

తే॥ నెరసె స్తంభంబులంబోలు ♦ నెఱి భుజములు, మెఱసె నాయుధ కాంతులు ♦ మెఱపులట్లు
విరిసెఁ బాద సంతతులు తా ♦ మరల కరణి, బెరసెఁ గాల్బల మచటఁ గే ♦ సరులసరణి

క॥ చెలువ పయోధరములపైఁ, గొలిపిన కనులట్లు యుండ ♦ గ్రుడ్డియ పోలెన్
జెలువుఁ డొకఁడు చని చని యొక, కలభము డీకొనియె జనులు ♦ కలకల నవ్వన్. ౭౭౭

క॥ వర జాతి తురంగ మొకటఁ, గెరలి పఱువ నిలువలేక ♦ క్రిందఁ బడెడు తా
మరసాక్షి నొకఁడు చేతుల, ధర దింపక బెదర కనుచుఁ ♦ దడవుచు నిలిచెన్. ౭౭౬

తే॥ పద్మ యుగళంబు నొవ్వ నెం ♦ బడిన వచ్చి, కంటి తూపుల నొప్పించు ♦ కలువకంటిఁ
గూర్చి పీన సుందర కుచ ♦ కుంభిఁ గట్టఁ, దనకుఁ దగిన స్థలంబు లే ♦ దనియె నొకఁడు

తే॥ తుఱుముక్రొమ్మడిమధుపంబు ♦ లఱచుచుండ, నడకమదపుటేనుఁగుఁబోలు ♦ నంటొకండు
వనితకన్నులఁగనిచాల ♦ వాఁడిగలవి, యనుచుఁ దన యీఁతె నొకకంటఁ ♦ గనుచునుండె.

చ॥ అలలను పోలు వంకరలు ♦ నందము దీర్ఘము లైన కేశముల్
జలజముఁ బోలు పాదములు ♦ జానుగఁగుంభతముఁ బోలు చూపులున్
గల చెలిఁ గాంచి యొక్కరుఁడు ♦ కమ్ర పయోధరలార! మీరు మీ
యులిసెడు కానుల్క మఱచి ♦ యుంచితి రెచ్చటఁ జెప్పరే యనెన్. ౭౭౮

తే॥ తీక్ష్ణ దృష్టులఁ దక్కవా ♦ తెఱఁ గదల్చి. పలుక కేగెడి పడఁతితోఁ ♦ బలుకు నొకరుఁ
డింతి! బిగి యింత యున్న ని ♦ న్నేటి నీటఁ, జేతులం బట్టి దాఁటించు ♦ శీలి యెవఁడొ?

తే॥ దింపఁగా రాని బరువు నె ♦ త్తికొని పోవు, నొంటె యింపగు చివ్వళులఁ ♦ దింట వీడి
వేఁప మున్నగు వానిని ♦ వెదక సాగెఁ, బాలు విడిచి కల్దా(వు న ♦ ప్రాజ్ఞు నట్లు. ౭౭౯

తే॥ ఎట్టని కనులు నల్లని ♦ యురులఁ బోలు, మేను తొప్పబర్బరులు స ♦ మ్మోటలు పాఱ
లూనితోవలుసమముచే ♦ యుచునుమూఁపు, లందుగావళ్లమోయుచు ♦ నరుగుచుండి.

తే॥ పిచ్చి పట్టిన యేనుఁగు ♦ పెనఁగి కరిణి, పైనఁ దుండ మూనఁగ దాని ♦ పైని తరుణు
లదరి కను మూయఁ జేతుల ♦ కణఁగకుంట, మనసు క్రుంగ దుఃఖంబున ♦ మఱఁగిరపుడు

తే॥ రత్న మేఖలా యుత లైన ♦ రమణులకెడఁ, జారుసద్య దుత్పల్ల కం ♦ జవనమందు
కమఠముల మీఁది గోఁదురు ♦ కప్ప లనఁగ, హస్తినులపైన కుచవాం ♦ డ్రరిగినారు

తే॥ మద గజము వెంబడింపంగ ♦ మావోకండు, పాదములు వంచి పవన జ♦వంబుతోడఁ
బాఱుచుంటఁ జూడఁగ నీమె ♦ పాకవైరి, కర్పూరాలని కొనిపోవు ♦ నట్లు దోఁచె. ౭౨

తే॥ తండ్రి శ్రీరాముచే శివ ♦ ధనువుదునిఁగె,ననుచుజనులాడనినతో ♦ యలులుపరుగు
లిడిరి జడల విరులురాల ♦ ముడుచుకొనక, తెగిన మొలనూలుచిందఁగాఁ ♦ దెలిసికొనక

తే॥ కుండికలు గొడుగులు చేతఁ ♦ గూర్చి పట్టి, ముక్కు–మూసినవ్రేళ్ల క్రొ♦మొగిడియుండఁ
గరులతోఁ గామినులతోడ ♦ జరుగ నిష్ట, పడని మునివరుల్ మెల్లన ♦ నడచినారు

తే॥ తావి పూవులు తుఱిమిన ♦ తరుణులు తమ, కనుల నశ్రువు లురల న ♦ ల్క– గొనిచన్న
ప్రియులు గానరా వ చ్చుట ♦ వేడ్క–యేని, వచ్చి తేరెక్కఁ డని సన్న ♦ లిచ్చువారు

తే॥ అంగమైన శతాంగమూ ♦ తంగముల తు, రంగముల మురజాదుల ♦ రావ మెల్ల
యెడల నిండి పర్వఁగ నట ♦ నెవ్వరేది, నుడువ నిలలేక మూఁకయై ♦ నడచె జనము.

తే॥ సాలె పురుగులు నేసిన ♦ నూలు నేఁత, వంటి సన్నని వలువలఁ ♦ బడఁతు లుడిచి
యంబుకారావములతోడ ♦ నరుగుతుటును,కలకలంగూయుపులుఁగుల♦కొలఁకుఁబోలె

క॥ కెరటములు తెరలు కలశాం, బురాశిఁ జనియించు లఁ్మఁ ♦ బోలు మృగాజుల్
తెరచీరనుండి చూడఁగఁ, బురుషుల కను లుల్లసిల్లి ♦ పొలుపుగ నాక్చున్. ౭౩

క॥ నెఱిఁకులఁ దాఁకఁగ నాకెడు, కటి కన్నుల సకుల యందు ♦ కంబులు మంద్ర
స్వరము ధ్వనించుం దోడుగ, ఖరువుల సకిలింత లొప్పు ♦ ఘుఘ గర్జ లలిన్. ౭౪

క॥ ధర పులకరింప నరిగెడు, తరుణుల కాంతి గల మోము ♦ దమ్ముల నిందిం
దిరము లనఁ బ్రియుల చూడుకు, లిరవుకొనియెఁ గాంచి మరుఁడు ♦ నెద ముదమందన్

తే॥ అగపడని కొనఁ పగడంబు ♦ పగిది నోరు, ఫలరసము వంటి పలుకులు ♦ గలుగుచెలుల
కోల యెలనీటికాయలఁ ♦ బోలు చనుల, నుండి రాలు గందవొడియె ♦ యుర్వినెఱసె.

క॥ తలఁప నరుదైన చిత్రం, బులు గల యురచములనెక్కి ♦ పురుషులు స్త్రీలున్
బలువుర దారి నెరసి పే, రులివుసఁ జనుఁదెంచుచుండి ♦ రొప్పారంగన్. ౭౭

తే॥ వారువంబులు తేరులు ♦ వీరవరులు, నేల నడవఁగ నెగసిన ♦ ధూళి నెరసి
మొగులునీరు వెల్వడు ద్వార ♦ ములనుగప్పెఁ, గప్పె దిగ్గజ దాన మా♦ర్గములఁగూడ

సీ॥ కాలియందెలు ఘల్లు ♦ ఘల్లున నడ తెంచు, చిలుకల కొలుకులఁ ♦ జెలువు గనుచు
డాలు దాలిచియున్న ♦ డాకేల వాఁడియై, తళ తళ లాడు ♦ కత్తుల ధరించి
రత్న కంకణములు ♦ రాజిల్లు వలకేలఁ, దరుణుల మృదువుగాఁ ♦ దవిలిపట్టి
నుదగజ ధారల ♦ పదనుచేఁ దడిసి సం, కటమైన యాత్రోవఁ ♦ గడనలేక

తే॥ చేల యొక్కింత పైకొనఁ ♦ గేలఁబట్టి, నడచు తమవారి మెల్లన ♦ నడపు కొనుచుఁ
బెండ్లి నడకల నప్పుడే ♦ వేడ్కఁజూపు, కరణి జతలుగాఁ బురుషులు ♦ కదలు చుండ్రి.

తే॥ పొలములందు మడుఁగులందు ♦ కొలఁకులందుఁరియు రకరకములగు తా ♦ మరలు
వదన కర నయనాదుల♦పదురు చూపఁ, గోసి యిండని కొందఱు♦కోరినారు. [తొవలు

ఉ॥ చూపుల కొప్పు గుబ్బలుల ♦ జోటులు దిగ్గుచునుండి కుంజరం
బేపున డాసెనంచు నగ ♦ లెల్లెడ రాలఁగఁ గేశపాశముల్
వీఁపుసవ్వేల వస్త్రములు ♦ వ్రీలఁగఁ బ్రాణము మానమేఁచఁగా
దాపలి కేలఁ బట్టికొని ♦ తాతెరి పాతెరి కేకులంబలెఁ. ౯౦౧

చ॥ గొడుగులు నేనుఁగుల్ పికిలి ♦ కుచ్చులుఁ డెక్కపు గుంపు లొత్తుగం
దొడరికఁ బర్వి యెల్లయెడఁ ♦ దోరపుఁ జీఁకటి నింపఁజేయఁగాఁ
దొడవుల నాయుధంబులను ♦ దోఁచిన యీజుపు రుండ గాయ న
య్యెడ నొకవేళ యందొకట ♦ నేర్పడె వింతగ రేయియుం బవల్. ౯౦౨

తే॥ వదన కంజంబులందున్న ♦ వాఁడియలుఁగు లెడఁదఁజొచ్చి యుచ్చుఁదొలంగు♦డెడగనను
దొలఁగకే తెంచు కుంభ స్త♦నులకుఁదొలఁగి,తాఱుమురుసూర్య తేజులౌశూరవరులె. [చుఁ

సీ॥ తొలఁగ శక్యముకాని ♦ త్రోవలో నిఱుకుచేఁ, జిక్కితునిఁగి ప్రకా ♦ శించుచుండు
రత్నముల్ ము త్తెముల్ ♦ రాలిగ్రుచ్చుకొని చా, లఁగ బాధవెట్టుఁగ♦లాపములను
దాలిచి నట్టి సుం♦ దరుల పాదంబుల, యండెలు దురపిల్లు ♦ నట్లు లులియఁ
దడఁబడి కోమలు ♦ లడుగిడలేక యం, దంద నిలుచుచుండి ♦ రవలఁబోక

తే॥ ఉత్కటంబుగ వాద్యంబు♦లులియ నులికి,బండ్లయెడ్లు చానలుపాఱఁ♦ బరుగులిడుచు
భారములు పాశములు వీడి ♦ పడుచునుండ,మహానులంబోలె నవియు శ్రే♦మంబు నీఁగె.

చ॥ కొలఁకులగన్న యేనుగులు ♦ కూరిమితో దిగి మావటీండ్ర యుం
డల గణియింప కంగనల ♦ డంబగు గుబ్బలఁబోలు కుంభముల్
బలుపు రదంబులుండెలియఁ ♦ బొల సముద్రమునం జనించు నా
వెలిగవురుంబలె న్నిలిచె ♦ వేతట మెక్కక నీటిలోపలఁ. ౯౦౪

తే॥ సొరుమీఱిన గాయసే ♦ జనముతోడ, వైణికలు మావులెక్కి శ్రో ♦త్రముగ మేఘ
రంజితంబు పాడుచు నను ♦ రాగమెసఁగఁ, దరలి నారలు కిన్నర ♦ దంపతు లన.౯౦౫

చ॥ నిమిరిన యంకుశంబునకు ♦ నిర్ఝరశైలముఁబోలు నేనుఁగుల్
క్రమముతొలంగి పర్విడఁగఁ ♦ గాతరులై జనముల్ తొలంగ నీ
లిమగల మెక్కలొప్పు మధు ♦ లిట్టులు తత్తనలినుండిలేచి స్త్రీ
ల ముడులఁ జేరి యాలఁ బిడు ♦ లంబడి పోవుచునుండె వింతగఁ. ౯౦౬

రాజపత్నుల ప్రయాణము.

ఉ॥ పున్నమ చందమామ తగఁ ♦ బుట్టఁగ మ్రోఁగు సముద్రమట్టు లు
ద్యన్నయవాద్యముల్ మెరయ ♦ దారి శతాంగ తురంగముల్ కరుల్
మున్నుగ నేగ రక్తకణ ♦ ముక్ గల కుంతముఁ బోలు కన్నులొ
ప్పున్నవలల్ చనంగ గరు ♦ వంబున లేచిరి రాట్క్షత్రముల్. ౮౦౯

తే॥ అరయ నిరిదమ్మికొలఁకున♦హంసి యనఁగఁ,గైక వేపురు వెలయాండ్రు♦గలిసికొలువ
వేల్పుటిల్లాండ్రు సిగ్గిల♦వెడలసాగె, చెన్నుమీఱిన రత్నాల ♦ శిబిక నెక్కి. ౮౧౯

సీ॥ కారణ రహితమై ♦ కనులెఱ్ఱగలచెలుల్, కంచుకులును వేత్ర ♦ కరులు గూడి
యాశ్వికులై నేల♦ నరుగువార యి తడఁ, బడు నొడువులుగల ♦ వారలగుచుఁ
బట్టంపుదేవుల ♦ పాదము ల్గొలుచుచు, వినయ ముట్టిపడఁగ ♦ వెడలుచుండ
వేసడంబులనెక్కి ♦ విరిబోండ్లు పలువురు, కొలిచిరాఁ గవల పి ♦ ల్లలను గన్న

తే॥ యలసుమిత్ర కార్మ్మాయిలున ♦ వెలయు మెఱుపు, నాఁగ నీలముల్ చెక్కి♦నాణెమైన
శిబిక యందు గూర్చుండి ఏ♦శిష్టమైన, వీణగానంబు చెవులార♦వినుచు వెడలె. ౮౧౦

తే॥ సప్త సాగర వేష్టిత ♦ జగతియందు, నవల లిక్కలే రనఁగఁజెలుల్ ♦ నమలి హంస
చిలుక గోరవంక ప్రతిమలు♦చేధరించి,చామరలు వీచు చంచల♦జరుగుచుండ్రి. ౮౧౧

చ॥ తెలి రదనాళితోఁ గళలఁ ♦ దేజిన మోమును గాంచి చంద్రుఁడం
చెలమిని ఋక్షసంఘములు ♦ సేవలు సేయఁగఁ జేరెనన్న చె
న్నలరిన రత్నసంఘటిత ♦ మా శిబిక రఘురాముత్తల్లి వే
ల్పులు నుతియింపఁగా వెడలెఁ ♦ బొల్పుగ గాణలు పాడుచు జనఁ. ౮౧౨

తే॥ గూనుముట్టికాశులవారు ♦ కుఱుచవారు, మగువలెక్కిన తెల్లని ♦ మావు లపుడు
హాసలం బోలి నడవఁగ ♦ నలరుఁబోణు, లోలి నిరుడెసఁ బిడినడఁ♦బోలి చనిరి.౮౧౩

తే॥ మొగ్గ చనుగుబ్బ లడరిన ♦ ముగుద లబ్జ, నిలయకం కైను సుందరుల్ ♦ నీటుగాఁగ
పలు వగల మణుల్ పొదిఁగిన♦బండ్లనెక్కి,ప్రతిమలం బోలి కౌసల్య♦బలసి చనిరి.౮౧౪

సీ॥ బ్రహ్మకే నొచ్చెంబు ♦ పలుకఁజాలిన వారు, బహుళ శాస్త్రామృత ♦ పాయులైన
వారు త్రివిష్టప ♦ వాసులు జిహ్వాల, తోఁ గొను హవ్యముల్ ♦ తుష్టిగాఁగఁ
జేతులతో మంత్ర ♦ పూతంబుగా నిచ్చు, విపోత్తములు కొన్ని ♦ వేలమంది
తనచుట్టుఁ గొలిచిరా ♦ ముని పరివేష్టిత, బ్రహ్మ గౌరవమునఁ ♦ బరిఢవిల్లి

తే॥ నెలవెలుఁగుగాయుగొడుగుల♦నీడలోనఁ, గొఱలు ముత్యాల శిబికలోఁ♦గూరుచుండి
వేదపాఠ రవంబులు ♦ వేడ్క వినుచు, సతి యరుంధతితో వసి ♦ ష్ఠముని కదలె ౮౧౫

సీ॥ మెండొడ్డి పోరాడు ♦ శుండాల యూధముల్, వాయువేగంబొప్పు ♦ వారువములు
దేవవిమాన దీ♦ ధితులొప్పు తేరులు, వీరమద్దెలు దాల్చు ♦ వీరవరులు
సాగరం బొకమహా ♦ శైలంబుఁజుట్టిన, వడువునఁ దను చుట్టి ♦ వచ్చుచుండ
జయలక్ష్మి నిలుచు వ ♦ క్షంబులు గలనారు, దివ్యాంబకంబులు ♦ దివ్యధనువు

తే॥ లమరు కరములుగలవార ♦ లతిరథులగు, భరత శత్రుఘ్నులమ్మని ♦ వరు వసిష్ఠు
వెంటఁజనిరి విశ్వామిత్రు ♦ వెంటఁజన్న, రామలక్ష్మణులంబోలు ♦ రాణయొప్పఁగాఁ

సీ॥ ముత్యాల రత్నాల ♦ భూషలొప్పిన రాజు, నిత్యకృత్యంబులు ♦ నియతిఁదీర్చి
నారాయణునిపాద ♦ సలినంబులకు మ్రొక్కి, విప్రోత్తములకు సం ♦ ప్రీతితోడ
భూరి హిరణ్య గో ♦ భూ రత్న దానమ్ము, లొనరించి భవ్యము ♦ హూర్తమందు
బ్రాహ్మణుల్ రత్నకుం ♦ భములఁజేదాల్చి ప్రాఁ, బలుకులు చదివి దీ ♦ వన లొనర్చి

తే॥ గతికతో నీరుప్రోక్షింప ♦ గరిమ మ్రొక్కి, రత్న మేఖలల్ దాల్చిన ♦ రమణులింపు
పల్కులను వంశగీతముల్ ♦ పాడుచుండఁ, ప్రభుఁడు దశరథనృపుఁడు ♦ బయలుదేఱె

సీ॥ మురజ శంఖాదులు ♦ మ్రోఁగుచుండెడినంచుఁ, బ్రస్ఫాన భేరీ ర ♦ వంబటంచు
భూజానివెడలెఁ గాఁ ♦ బోలు నవారలై, బలసిన రాజులు ♦ ప్రబ్బినచ్చి
మముచూడలేదని ♦ మముగాంచె నంచును, కుండలంబులు జాఱి ♦ క్రుంగె ననుచు
నీకరాజుడాయుట ♦ యెట్లొకోయనుచు నొం,డొరుఁ ద్రోసికొనుచు ముం ♦ దరకు జరగి

తే॥ గెలుపు నొందిన ఖడ్గముల్ ♦ వెలయుచుండు, భూపకరములఁ కెందమ్మి ♦ మొగ్గలెల్ల
మొగుడ మణుల తేరెక్కి యా ♦ భూవిభుండు, ప్రభలరెండవఁ బోనుఁడునా ♦ బయలువెడలె

తే॥ పైఁడిగాజుల చెలు లెక్కు ♦ పసిఁడిగజ్జె, లులియు తేజులు చుట్టును ♦ బలసికదల
జలజములు వికసించిన ♦ జలధియలల, తోడఁగదలిన చందంబు ♦ దోఁచెనపుడు

తే॥ దుమ్ము మినుదాఁకె దిక్కులఁ ♦ దూటిమూసెఁ, గన్నులగపడకుండఁగఁ ♦ గ్రమ్మె నంతఁ
బోక సాగరవైరంబు ♦ పూనె ననఁగ, కడలిలోఁజొచ్చి జలములు ♦ నడుసుచేసె

సీ॥ పణవ కాహళ శంఖ ♦ పటహ భేరీ మహా, రావంబు లొనరి వ ♦ ర్షముల నడఁప
నాలవట్టంబులు ♦ పీలి జాలరులు ఛత్ర, ముంబు లాదిత్యుని ♦ ప్రభలఁ గప్ప
ధవళాతపత్రంబు ♦ తనరుటఁగాంచి జ, క్కవగొంగ సిగ్గిలి ♦ యవలికరుగ
నమరుల యెదలు ది ♦ గ్భ్రమనొంద దేవేంద్ర, విభవుండు దశరథ ♦ విభుఁడు విప్ర

తే॥ సామ గానంబు లాశీర్వ ♦ చనరవంబు, వంది మాగధ కీర్తన ♦ వరుస మీఱి
వేత్రహస్తుల సందడుల్ ♦ విడియ గీఁక, హేషలును దెసల్నిండఁగా ♦ నేగుదెంచె

తే॥ కాను గాంచు దిక్కులనెల్లఁ ♦ దన్నెకాంచు, నరవరులు విరికేలు దా ♦ మరలు మోడ్పఁ
బొంగి యెయ్యొండొరయు చతు ♦ రంగబలము, నెగచురజము మిన్నుమ ♦ న్నుగనొనర్చె

ఉ॥ తేరులు వీరులుం గరులు ♦ తేజులు నిండిన సేన నిల్వఁగాఁ
దీరగు చోటులేద మఁ ♦ తెల్పగ వేఱొక భూమియున్న దే?
ధారిణి వీఁపువఁగి దిట ♦ దప్పి నెటుక్కుమనెఁ నృపాలు చే
ధారణి భారమోఁగెనని ♦ తథ్యముగా వచియింప నెట్లగున్? ౮౨౩

చ॥ ఇనుఁ డటు రెండుయోజనము ♦ లేగి పథమ్మునఁ జంద్రశైలమున్
గని గిరిక్రిందఁ దాఁ నిడినైఁ ♦ గంతుని దంతియుఁ బూలతూపులున్
వనితల గర్భగుబ్బలును ♦ బాలసమీరము చందనంబు భూ
ఫుని పెనుసేనయుం దిగియెఁ ♦ బ్రొద్దును పోయెను పశ్చిమాద్రికిన్. ౮౨౪

౧౪ చంద్రశైలపటలము. (౯౯)

సీ॥ మేరువు నోడంగ ♦ మొఁడొడ్డి నిలుచుఁ, బ్రసుఱులఁ దీయంగ ♦ నుసలు నవియు
మరునకు నిరవుగా ♦ నెరయునవియు ముత్తె, మల సరుల్ గలవియూ ♦ మొగ్గచనులు
గొరవంక పల్కులు ♦ కోమరొందు నడలలు, ప్రియుల భుజంబులఁ ♦ బెనఁగవైవ
నుప్పరం బంచుచు ♦ నుండెడు వటశాఖ, లిలను విఱిగికూల ♦ నిలుచునవియు

తే॥ సరసులఁ గోరు నవియు మేల్ ♦ చాప ధరులఁ, గంతుఁ గేరెడు వీరులఁ ♦ గలవియైన
దంతు లట దేవదారు చం♦ దన మహీజ, ములకుఁ గట్టంగఁబడియె శ్రీం ♦ ఖలల తోడ

ఉ॥ పేర్చి యడంపరాని యరి ♦ వీరుని నీతిబలంబుచేతఁ బెం
పార్చి జయింప నౌనను న ♦ రాధిపు యోచన వోలె నేనుఁగొం
డార్చుచు మేఘమండలము ♦ నంటిన రెమ్మలతోడ సాణుముం
జేర్చి యుగల్చికొంచు నడ ♦ చెఱ్ఱ వడి నొక్క గిరీంద్రముంబలెఁ.

చ॥ బటువగు కాండముల్ బలుపు ♦ వాటిన కొమ్మలుగల్గు మద్దు లొ
క్కట మొదలంటఁ గూల వెను ♦ కం బడి దొర్లుచు వచ్చు తోటితోఁ
దటపటఁదోఁగు కృష్ణుక్రియ ♦ దంతి యొకం డిరు దేవ దారువుల్
కటపెటఁ గూల మధ్యఁజనఁ ♦ గట్టిన గూటము ద్రీలి వెంటరాఁ. ౮౨౮

తే॥ కినుక యడఁగ మచ్చిక బుజ్జ ♦ గించివశము,నఁటుచుకొనఁజూచుపరికాఁడు♦ప్రగడఁబోలె
మంత్రి హితముపదేశింప ♦ మదినిగొనక, స్వేచ్ఛవర్తించు నృపుఁబోలె ♦ నిభమొకండు

చ॥ పగఁగని నట్లు గొప్ప విర ♦ వం బొనరించుచు మేఘముం బలెఁ
నెగడు మదేభ మొక్కఁడు సృ ♦ ణిం గణియింప కరణ్య హస్తి ముం
దుగఁజను త్రోవ వెంబడిం ♦ దొమ్మిగ గ్రద్దలు వో మరుద్గతిఁ
దెగటుపఁబోయె మున్నుచను ♦ తెన్నున వెల్లువ వోవ్నకై వడిఁ

చ॥ కరిఘట లొక్క చోటుననె ♦ గట్టఁగ లేదు మదంపు వాసనల్
సారయఁగ నొక్క దంతి సిడి ♦ పో టసి వోవఁగ మీఱిరేఁగి యా

తెరువునఁబాటి యొక్క వడిఁ ♦ డ్రెంచుచు ముందటి కాళ్లరాచుచున్
సురుముగఁజేసి వైచె నొక ♦ సుందరసాలము పాల వృక్షమున్ ౮౩౦

ఉ॥ లెక్క యిడంగరాక యవ ♦ లేపము నొందిన వారణంబులున్
జిక్కని చెంద్రము న్నుదుటఁ ♦ జేరిచి దిద్దిన హస్తినీ తతుల్
మిక్కిలి గున్నలుక్ గలిగి ♦ మీఱిన తద్వనయూథమట్లు పెం
పెక్కఁ దదీయ చంద్రగిరి ♦ యేపగు యూథపుఁబోలె నయ్యెడన్.

తే॥ పెద్దలగువారు పిన్నల♦యొద్దఁజేక, వారి చెడుపద్ధతులు మార్చు ♦ వారలనుట
నిజము రథముల బంగారు ♦ నేమి దొరలి, నల్లకొళ్లకు తనదు వ♦ర్ణంబు నొసఁగె

తే॥ ఇంద్ర గోపంబులనుకవ్వి♦యెలయు ననుచు, దొండపండుఁబోల్ నోళ్లను♦ తొడరిచూచి
హరిణ నేత్రల మైయంద ♦మరయు పూన్కి, భ్రమయుచందానఁదిరిగెను♦నెమళులచట

తే॥ అశ్వముల నుండి దిగి చెలుల్ ♦ హంస లట్లు, నడచి లేఁజెట్ల నీడకు ♦ బడలి చేర
వారినగలప్డు తళతళ ♦ ల్వాటుచుండ, పూచి యున్న లతలఁబోలి ♦ పొలిచి రచట

తే॥ మాలికల నున్న తేంట్లు తా ♦ మరలటంచు, కలికిపదములమొగములఁ♦గ్రమ్మకొనఁగ
సఖులు నిక్కంపు టొడలికై ♦ శంక నొంద, పటిక బండలపై వారు ♦ పండినారు౩౩

చ॥ మెఱుములతోడి మేఘములు - మేదినిఁ జేరఁగ నున్నవంచుఁ బూ
పఱు దలఁపంగ హస్తినుల - పైఁగల రామలు డిగ్గి ఢక్కనా
నిఱు కగు మధ్య మొప్పెసఁగ - నిందిర తామర వీడి భూమిపై
వఱలిన మూడ్క నూపుర ర - వంబు చెలంగఁగఁ గూడి రచ్చట. ౮౩౬

చ॥ పలు విషయంబులందు గొనఁ - బడ్డవి వన్నెలు చిన్నెలొప్పి పే
రలుకును గూర్చు హేషలు గ - లట్టివియుక్ గయి సేతయుక్ మహా
బలము జవంబు పొల్పెసఁగు - వార్వములం దగు మేఁతవెట్టి భూ
లలన యురఃకలాపమన - లాయము గట్టిరి పంక్తి పంక్తిగాన్ ౮౩౭

చ॥ తరఁగల నిల్పు పొల్పునను ♦ దండడిగాఁ దెరలెత్తి కట్టి రా
శరధులఁ గూర్చు మచ్చునఁ బ ♦ సారపు వీదు లమర్చి నారు పెఁ
శరద చయంబు చేర్చులలి ♦ సామజ పంక్తులఁ దీర్చినార ల
క్కరువలి బారు నిల్పు వహిఁ ♦ గత్తళలన్ దగ నిల్పి రత్తటిన్ ౮౩౮

తే॥ నటన మొనరుచు నెమిళుల ♦ నంగఁ దగిన, హరిణ నేత్రలు వీరులు ♦ నట్టు నిట్టు
లరసి ధ్వజములవలన భ ♦ ద్రారవముల, వలన నెఱిఁగి డాసిరి తమ ♦ ప్రభుల విడిది.

తే॥ పాలనురుఁగుబోలినసన్న ♦వలువలఁగొని, యువకులొడలినంటినదుమ్ము♦నూడ్చితుడువఁ
జిత్రకారుండు చిత్రముల్ ♦చికిలిచేసి, యుంచుక్రియ నుల్ల సిల్లిరి ♦ యువతు లచట.

తే॥ రాకుమారు లున్నత శిఖ ♦ రస్థ హారులు, మొగిని దిగినట్లు దంతుల ♦ దిగి విరిసిన
పాళలంబోలు చామరల్ ♦ పరవ నేగి, చేరి రందమై నెలసిన ♦ శిబిరములను.౮౪౧

తే॥ కెక్కెములుగలతెల్ల కు ♦ టీరములను, పద్మ గంధుల మొగములు ♦ పరిఢవిల్లె
విమల చంద్ర బింబము లల ♦ లలరు తేట, సిటఁదోచిన కైవడి ♦ నీటుగాఁగ. ౮౪౨

తే॥ పొరలి లేచి సల్లని ధూళి ♦ యురల దులిపి, వ్రేల్ల తావిరజం బొక్క ♦ దెసను దాల్చి
కాళి సామేన ధరియించు ♦ కాలకంఠు, మూడ్క నొప్పారె నటనొక ♦ మదగజంబు

తే॥ దుష్ట జనులతో స్నేహించు ♦ శిష్ట జనులు, వారి స్థితిఁగాంచి పిమ్మట ♦ వదలు నట్లు
తురగములు సన్న దుమ్మునఁ ♦ బొరలిలేచి, చెదర విదలించి కొనుచు నిల్చినవి పిదప

తరుణీ తరుణుల విహారము.

సీ॥ అన్నాస మన్నాస ♦ పొన్నాస, యనియెడు, ముప్పురి త్రాటిని ♦ మొదలఁ ద్రెంచి
ధ్యానబలంబుచేఁ ♦ దమ్మి తామెఱిఁగి యి, య్యిలఁగాంచి కర్తవ్య ♦ మెఱుకపడఁగ
సత్పథంబునఁ జను ♦ సాధుల చందానఁ, దత్తడుల్ ముప్పురి ♦ త్రాటిఁ ద్రెంచి
చేష్టాబలంబుచేఁ ♦ జేతలఁదెలిసి య, నంతర మిలఁగాంచి ♦ యడఁగి మరలె

తే॥ కలదిదాఁచక యెసఁగు దా ♦ తలనుపోలి, నదులు వెల్లువ లడఁగియు ♦ వదలకొసఁగెఁ
దోఁడఁగాఁ దోఁడఁగా లోనఁ ♦ దోఁచుతేట, నీరు కొంచెకొంచెమ్మగ ♦ వారికొదవ.

తే॥ మంచుఁబోలిన తెరలు చ - లించునపుడు, లోన నచ్చనగండ్లాడు - చానల కను
లరయ సరసుల యలలలోఁ-బొరలు వాలు, మీనలఁగ నొప్పి మినమిన-మినుకుచుండు

చ॥ నెఱయు శిరోజముల్ విరిసి - నిప్పులతో మెఱపుల్ చరించు న
ట్లురమున రత్నహారముల - నొప్పిన వీరులు క్రొత్తవాసనల్
పరవ గుడారులందు చొరఁ - బాఱిరి ధీరత సింగముల్ గుహాం
తరమునఁ జొచ్చుచీల సము - ద్రగ్రభుజోన్నతి వెల్లడించుచున్. ౮౪౨

సీ॥ మత్తసారంగముల్ - మావటేండ్రు తెలుపు, సూచనల్ గ్రహియించు - చొప్పువీడి
చుట్టుపట్టులనున్న - చుట్టంపు తేనుఁగుల్, చేరఁగఁ దీరంబు - చేరఁబోక
పెద్దలు చెప్పిన - బుద్ధినిక చుట్ట, పక్కంబు లదలింప - లెక్కగొనక
వెలయూండ్ర కలయిక - కలవాటుపడిన ముం, డల మార్గఁబోలె వి - డంబనమున

తే॥ నెట్టివెండ్రుకల్ కోఱలు - నెట్టి నొసలు, నీఁటిలును గంటరొదలొప్పు-నిభచయంబు
వెల్లువలఁ గాడుపఱిచె ముక్త - విడకి కలశ, జలధిఁ గలఁచిన మధుకైట-భులను పోలి.

తే॥ స్త్రీలు పురుషులు రవికాంతి ♦ తెలియరాక, వ్రాఁపుల నుంచు నగురుకట్ట ♦ పొగలుగ్రమ్మ
గర్జనములేని మొగుళ్ళులు ♦ కడఁకదిగిన, పఱపుకడలిని పోలె నా ♦ వ్రాఁతచోటు.౮౪౪

ఉ॥ భూధర కందరంబులకు ♦ భూషణ లీల వసించుచున్న వి
ద్యాధరులెల్లఁ దమ్ముఁదమ ♦ యక్కము పక్కము విస్మరించి క్షో
ణీధవు వర్గముంగనుచు ♦ నిశ్చలులై రదిదేవలోకమే
యీధరఁ దప్పిదారి వసి ♦ యించె ననందగ వైభవోన్నతిన్. ౮౫౦

చ॥ రమణులు మున్నుగానె దిగి ♦ రంజిలు చిత్రియపాళియొద్ద బిం
కము సవురింపు నింపునలు ♦ కన్ వికముంగని మచ్చటించుచున్
బ్రమదముతోఁ బ్రతిధ్వనులు ♦ నల్కొడి కొండలతోడఁ బల్కుచున్
నెమిళుల లీలఁ గ్రుమ్మరిరి ♦ నెమ్మొయి చాయల నెల్లఁ గప్పుచున్. ౮౫౧

చ॥ పురుషులు, వీరమద్దియలు ♦ బ్రమోయఁగ మాలికలందు తుమ్మెదల్
విరుతమొనర్ప ఖడ్గరుచి ♦ వింతగఁ గ్రేవ వెలుంగ నంగద
స్ఫుర దురురత్నకాంతి మెఱు ♦ పుల్ మెఱయన్ వమ కేలవంటి య
గ్గిరిఁగల యొప్పిదంబుఁ బరి ♦ కించిరి సింగములట్లులేగుచున్. ౮౫౨

తే॥ వనధి మేరువుఁగవియఁ జు ♦ ట్టినవిధమున, క్షోణిధవుసేన శైలంబుఁ ♦ జుట్టివిడిసె
భూపులును రాణులునువారి♦పుత్రకులును, నెఱయఁజంద్రశైలముదర్శనీయమయ్యె

తే॥ తేంట్లుగ్రమ్మిన కల్పక ♦ దీర్ఘశాఖ, కలను తాటిమ్రాఁకుంబోలు ♦ కరము సాఁచి
చివురులందుంచి ప్రాణంబు♦సవిదినుండు, కరిణులకు నందియిచ్చెను♦కరిచయంబు.

తే॥ కొమరు గల్గిన యచ్చటి ♦ కోఱవతలకుఁ, జెలువుగాఁ బురోహితవృత్తి♦చేయువేఁగి
పూల విసుగొందు భ్రమరముల్♦పొన్నగుత్తు, లనుచు రెక్కలపై వ్రాలు♦నప్పుడపుడు.

సీ॥ ఋక్షంబు లనెడి క ♦ రేణువులం గూడి, వఱలు రేరాజను ♦ వారణంబు
వంపైన క్రొన్నెల ♦ వంకయన్ దంతాగ్ర, మున మిన్ను గ్రుమ్మఁగా ♦ పొదలిపాఱు
తేనియ మడవలఁ ♦ ద్రిప్పి సూటిచికట్టి, కొట్టుచేల్గాచెదు ♦ కోఱవ లపుడు
చదలేటి నీరు వి ♦ చ్చలవిడి పాటించి, వరిపై రుపెంతు ర ♦ వ్వారిగాఁగ

ఆ॥ తొలఁగి పోవలేక ♦ నిలిచిన చందురు, నొక్కప్రక్క నచటి ♦ యువతులు గని
తమ యలంకృతులను ♦ దగదిద్దికొంద్రు రం, భాదు లవలిప్రక్క ♦ నట్లుకాంత్రు.

తే॥ కొలిమిఁబడక నేయి చిలుము♦గొనకయునుఱు, లూడ్చు బల్లెంబనెడికను♦లొప్పుచెల్వుఁ
బొసఖలంగాంచి యర్ధేంద్రు♦బోనఁగఁగొలిచి, పోలికలఁగనుఁగొందురు ♦పురుషులచట.

తే॥ సింగపుంకిల్ల లేన్గుని ♦ సుంగు లచటి,ముంగిసలఁ జెఱలాడును ♦ ముదముమీఱ
వంకగలిగిన లేనెల ♦ వాంఛతోడఁ, గోఱవ పిల్లలతోఁగూడి♦తిరుగులాడు. ౮౫౩

మ॥ వర నీలద్యుతులుల్లసిల్లు శిఖర ♦ ప్రాంతంబులన్ గిన్నరే
శ్వర విద్యాధర నీలకేశ విలసత్ ♦ ప్రాగ్భార మూర్ధంబులన్

గరియూధంబులఁ జంపు సింహావితతుల్ ♦ గాళ్లంచు వంకంబులుక్
దరుణోల్లకయుక్తసిక్త పదచి ♦ హ్నాంబుల్ ప్రకాశించెడున్.

సీ॥ వాలుగలంబోలు ♦ వాలిక కన్నులు, చెవ్వలనఱికునేగి ♦ చింపుగొనక
వెలిదంత కాంతులు ♦ వెన్నెలకాయక, గ్రొమ్మిసుల్ విడి యొడల్ ♦ గ్రమ్మికొనక
రంగారు కనుబొమల్ ♦ రాణించి నిక్కక, కరరవమును కంఠ ♦ వర రవంబు
పరఁగనొక్కటిచేసి ♦ శరములవిూటి య, మృతమూర రమణులు ♦ కృతులుపాడ

తే॥ వినక కిన్నర పడులే ♦ వెఱఁగుపడును, వారికుంకుమ సంకమొ ♦ ప్పారు పటిక
దొనలు కల్లునించిన కెంపు ♦ మణులగిన్నె, లట్లు విలసిల్లు మండు నం ♦ దన్నియెడల

చ॥ పొలయలుకఁ వహించు పుప్రఁ ♦ బోణులు కాటుకతోడికన్నుల
నులుముచు నంటుకాండ్రురు మ ♦ నోవ్యథ హెచ్చుఁగఁ దత్తఱింపఁగ
వెలలుచుఁ గ్రొవ్వాదల్తిగిచి ♦ ఱిచ్చి చెదర్పఁగ రాలినట్టి పూ
వులు వసివాడకుండ మధు ♦ వ్రతఁడకొప్పిడి కచ్చటచ్చట. 600

ఉ॥ మావిచివుళ్ల రంగడరి ♦ మై మెఱుఁగెక్కిన చొంచుకన్నెకల్
పూవడముల్ధరించి తమ ♦ పోలికచూతురు వేల్పు గాండ్రతో
దేవసభామణుల్ మణుల ♦ దీధితు లొప్పిన గాజులూడ్చి మేల్
తావులుగల్గు మాలికలఁ ♦ దాలిచి పోలికగాండ్రు వారితో. 601

ఉ॥ అమ్మగలట్టి వింటి నెన ♦ యంగల కంటిబొమల్ నటింప గా
నమ్మలు వీణతోఁజలిపి ♦ నమ్మలతోఁ దగ నాట్యమాడి స్వ
ర్గమ్మున మేనకాదు లటఁ ♦ గ్లాంతిని వీడిన హారసంచయం
బిమ్మగ వానరాలి ధరి ♦ యింప ముదంపడు నాఁడుకోఁతులున్. 602

ఉ॥ చందనవృక్షముల్ పెరుఁగు ♦ సానువులం గల కాఁకాల రా
పుం దగఁగొన్న హస్తిసులు ♦ పోలును కుంకుమ లిప్తదేహాల
పొందికఁ బద్మరాగ రుచి ♦ పరఁగు గప్పఁగ నాకసంబు కెం
పుందనమంది సంజయను ♦ పొందిక నొప్పును సర్వకాలముల్ 603

తే॥ భూమిదేనికి ఁబొడవగు♦ముత్తియములు, చెవరి హారుమీదఁ బడు నియ♦న్నదిని పోల
హేమముంజేరి పడు సెల♦యేళ్ల వరుస, యలత్రిసిక్రము నుత్తరీ ♦ యంబుఁబోలు 604

ఉ॥ పొన్న లవంగ పూవుల స ♦ మున్నతిఁగూరిచి తాల్చువారలుం
గ్రన్నన దేంట్లఁదోలి మక ♦ రందము పొందికఁద్రావు వారలై
కిన్నరపథులందు దిగి ♦ కిన్నరవోలె రహించి పాడఁగాఁ
గిన్నరు లలక్ష్మీత్ తమ ♦ కించి చరించుట గాంచిరయ్యెడన్ 605

చ॥ యువకుల మోమ్మొకాఁకెడు ప ♦ యోధర యుగ్మముఁబోలు కర్ణికా
ర వితతి చెంతఁ గొనుల తె ♦ అంగున నూఁగెడు కొమ్మలందునం
దవిలి వసించుపెంట్లు తమ ♦ దట్టపుఁ గ్రొమ్మడిఁ గండుఁదేటుల్కఁ
గవగొని క్రొత్తపెండ్లి పని♦గాంచుట గాంచిరి వార లయ్యెడఁ

చ॥ పటిక దొనల్ గనంబడఁగ ♦ బండలె యంచు భ్రమించి సుందరుల్
తటుకునఁ బోవ వస్త్రములు ♦ దావణులుం దడియంగ రత్నయు
క్కటకములొప్పు హస్తముల ♦ గట్టిగఁదట్టుచు వీరమద్దియల్
బటువుగ గాళ్ళఁదాల్చు నెఱ ♦ బంటులు నవ్విరి కేకవెట్టుచున్. ౯౬౮

సీ॥ చూచిరి పెక్కింటి ♦ సొంపుపూఁబొన్నల, బంగరు సరుల నా ♦ రంగఁగనిరి
గాంచిరి విరహాగ్నిఁ ♦ గ్రాఁగి మాఁడిన కిస, లయములు గలుగు త ♦ ల్పములుకొన్ని
కని రింద్రగోపంబు ♦ లనుపోలు తంబలఁ, బారాణి యంటిన ♦ పటికతాలఁ
జిదిమి సరులుగూర్చి ♦ చెదరవై చిన వాని, నొరపిడిచేఁ దావి ♦ పొరయు తరులఁ

తే॥ బసయె లేదని వెలయాండ్రు ♦ వదలువిటులఁ, బోలె సుందరుల్ మితిమీఱి ♦ పుష్పరసము
క్రావి పాఱనై వఁగఁ బడి ♦ క్రాలుచుండు, క్రమ మధుపాత్రములు పెక్కు ♦ గాంచిరచట

సీ॥ కలువలఁబోలు క ♦ న్నులు మిక్కిలిచలింపఁ, బగడంపు నోటఁ జి ♦ ర్నగవు తొలఁక
కనుదోయి కింపైన ♦ చనుదోయిపైఁ దార, హారముల్ లేచుచుఁ ♦ దారుచుండ
ముఖచంద్రుఁ గబళింప ♦ మొనయు రాహువనంగ, వేణియు వెన్నంటి ♦ వీఁగియాడఁ
గుండల యుగళముల్ ♦ గునిసియాడఁగ వేల్పు, గరిత లుయ్యాల లూఁ ♦ గంగఁగనిరి

తే॥ నిసులు పగలుగ మార్చెడి ♦ నేర్పుగలుగు, పటికబండలపై మరు ♦ పనులుపూని
బడలి నిర్జరకాంతలు ♦ విడిచినట్టి, కల్పమాలికల్ తొడవులు ♦ గాంచి రచట. ౯౭౦

సీ॥ కరతలంబు వలె వి ♦ కాసమొండెడు కుట్మ, లాంగ మలరు నాగ ♦ లింగముఁగని
పడగపామని భ్రమ ♦ పడి శూలములఁబోలు, కనులనుముకుళించు ♦ కొనెడువారు
మగతాలలో నీడ ♦ దగఁగాసనగు పూలఁ, గోసియిండని ప్రేమఁ ♦ గొసరువారు
కంగేలి చిగురులఁ ♦ గెంగేల గోళ్ళలఁ, జిదిమి వక్షముల నుం♦చికొనువారు

తే॥ విరులఁ దమకించి కోయంగఁ ♦ బఱచువారు, వివిధ వర్ణముల్ సవరత్న ♦ వితతి వలన
నడరు మలయందు మలయుచు ♦ నంచలట్లు, మొనసిదొడ్డదొనలలోన ♦ మునుఁగువాను

ఉ॥ కాంత!చలింపవెల్లు సహ ♦ కార సువర్ణదళంబు లన్నియుం
గాంతిచలింపవెల్లు సహ ♦ కార సువర్ణదళంబులే యగున్
సంతత మంజులప్రసవ ♦ సౌరభ సీమలె కొమ్మలయ్యెడన్
సంతత మంజులప్రసవ ♦ సౌరభ సీమలె కొమ్మ లయ్యెడన్ ౯౭౧

కll శుకవాణీ కలకంఠీ, నికరధ్వని విని భుజంగ ♦ నివహము లేవ్ఁ
శుకవాణీ కలకంఠీ, నికరధ్వనిఁ గని భుజంగ ♦ నివహము లేచ్ఁ 623

కll తావుల గోరంట కొమలు, తావుల గోరంట కొమలు ♦ తనిఁ చెలంగ్ఁ
మావుల మురువైన పరువు, మావుల మురువైన పరువు ♦ మన్నించి కొగిఁ. 624

తేll రాజ ముఖ దర్శనంబునఁ ♦ దేజు మాసి, పుండరీక చయంబుల ♦ పాలుపు లడఁగ
రాజముఖ దర్శనంబునఁ దేజు మాసి, పుండరీక చయంబుల ♦ పాలుపు లడఁగె

కll తిన్నని యామోద మలరఁ, బున్నాగ చయంబు లచటఁ ♦ బొలుపుగ వెలయ్ఁ.
దిన్నని యామోద మలరఁ, బున్నాగ చయంబు లచటఁ ♦ పొలుపుగ వెలసెఁ. 625

ఉll శ్రీరమణీయ నీతి మహి ♦ షీయుతి స్యందన వాహి నీంద్ర భూ
దార విహార భాసుర ము ♦ దసిత్రి చామర ఖడ్గభాతి వం
శీరుతి యూధ సంహతి వి ♦ శేషక ధాతు పరాగర క్తి సాం
పారు ద్విజన్మరీతి గన ♦ నవ్వని పొల్చె నృపాలు వీడు నాఁ. 622

కll విలసిత గణికాతతి సర, సుల సుమనో మోద గరిమ ♦ సురుచిర మయ్యెఁ
విలసిత గణికాతతి సర, సులసుమనోమోద గరిమ ♦ సురుచిర మయ్యెఁ. 627

కll భోగి హరి నాగ సద్ద్విజ, పూగమ్ముల నొప్ప రాజ ♦ భూభృద్వరుఁడుఁ
భోగి హరి నాగ సద్ద్విజ, పూగమ్ముల నొప్పె రాజ ♦ భూభృద్వరముఁ. 628

తేll భవ్యసురసాలములు వర ♦ ఫలముఁ బొసఁగు, కేళి నందన సరణిఁ బ♦ ర్వతము వెలయు
శీత లాంబుశీకర ఝరీ ♦ శీర్ణకంబు, నగుచు హారకపర్దమువోలె ♦ నందమొందు. 629

తేll పొంగుచున్న తేనెమ్రావఁ ♦ బుప్పులలోన, ముసరు మధుపంబులంబోలి ♦ మూఁగి స్త్రీలు
పురుషులుంగూడి యా గిరి ♦ చరియలందు, వీడ మదిరాక్షిఁ జించి ♦ రాడిపాడి. 630

తేll దిగుట దలఁచిన గొప్ప పీ ♦ డగను చోఁప, దాని మాని యా గిరి వీడి ♦ తరలరైరి
స్వర్గ సుఖమును గోరు స ♦ జ్జనులపలెఁ ద, దేక మానసులై వీడి ♦ రితర చింత. 631

తేll మొగుళులొప్పునస్తాద్రి యే ♦ నుఁగునుపోలెఁ, గమలమిత్రుండు మనుకుసిం ♦ గమునుపోలె
గజవిరోధి క్రుమ్మ్మటచేతఁ గాఱునెత్రు, కరణి నాకసమెఱ్ఱనై ♦ కానిపించె. 632

తేll మాఁ త్రమ్మాఁకులెఱ్ఱని కాంతి ♦ మలయనొప్పెఁ, గొఱంతలేకక్రొంజిగుళ్ళులు ♦ కొఱలుసరణి
తన యొడలు మొత్తమా కాంతి ♦ తనరుకతన, రత్నఖచితహారహినిప ♦ర్వతము మెఱసె

తేll కనుల పండువౌ తద్దృశ్య ♦ కాంతివలన, వెలుఁగు శిఖరముల్ పెక్కులు ♦ కలిగియుంటఁ
జందనం బురంబు పయి న ♦ లంది నట్టి, వెన్న చందాన నమ్మల ♦ వెలసె నపుడు. 633

'కాంత! చలింప' అను పద్యమునుండి ఎనిమిది పద్యములు చూపినను కేవల శబ్దాలంకార ప్రధానములైయుండుటఁజేసి అనువదింపఁబడక స్వతంత్రించినవి.

తే॥ ఒడలు ప్రాణంబులట్లు లొం ♦ డొరులు ప్రేమ, గలుగువారలుసింగముల్ ♦గజములేణ
ములును తమతమ పెంటుఱఁ♦గలిసి వెడలు, విధముఁగవచ్చి మలక్రింద ♦ నిడిసిరంత.

ఉ॥ వేఁడి మయూఖ జాలమను ♦ విస్తృత కేసరముల్ జ్వలింపఁగాఁ
బోఁడిమి నొప్పు క్రుద్ధ హరి ♦ ముఖ్యుఁడు నాఁ జను నొంటికల్లు తే
రేడు గుఱాల జోదు పగ ♦ లేలిక క్రుంకుడుగట్టు చేర నా
జాడ యెఱింగి దంతులసం ♦ సాగి బయల్వాడె మబ్బు తెట్టువలెఁ. ౨౨౭

సీ॥ మందారమును మించు మకరంద గంధంబు, పరపు దామము దాల్చు♦ప్రభువరేణ్యు
వాహిని యను పెను ♦ వారాశి యండెల్లఁ, జెందామరలు ప్రాచు ♦ చంద మొంది
దీపముల్ వెలిఁగె నిం ♦ పే పార జనముల, మనముల రంజించు ♦ గొనము తోడ
యచ్చంపు టిసుకలో ♦ నాణిముత్తె ములీని, శంఖంబు చరియించు ♦ సరణి సమరి

తే॥ శీతలాబ్ధిలో బిందువుల్ ♦ చెదరఁజేయు, నలల సడుమను వెలువడి ♦ చలువజోతి
వేల్పుమూఁకల వింపు వి♦న్వీదిదోఁచెఁ, జుక్కలెల్లను గొలుచుచుఁ♦జుట్టియుండ.

తే॥ పొలసునీచు వీచెడినల్ల ♦ జలధి తెల్ల, చంద్రుఁ గాంచఁగ సది యోర్వఁ♦ జాలనట్లు
భూపవాహిని మానినీ♦ముఖములనెడి, విమల చంద్రులఁ గాంచెను♦ వేలకొలఁది. ౨౨౮

చ॥ పెడలిచి రత్నహారముల ♦ వేడుకఁదాలిచి తారహారముల్
సడలిచి కేశపాశములు ♦ చక్కనితావి పొగల్ దగిల్చి ముం
ముడిచిన చల్లఁదేనెగల ♦ మొల్లసరంబుల నిచ్చలేమిచే
విడిచి మృగాక్షులంతఁ దమ ♦ వేణులఁ దాల్చిరి జాజిమాలికల్. ౨౨౯

సీ॥ నటకులు నటియించు ♦ నర్తన స్థలముల, వెలలు మృదంగ గుం♦డిల రవమ్ము
నతివల పాటల ♦ నెలరు స్వరంబును, బిగినరంబులఁ దోఁచు♦నమల రవము
లయవై చు కరతాళ ♦ లలితనినాదమ్ము, పిల్లనగ్రోఁ పాం ♦ పిరి రుతమ్ము
క్రొత్తగాఁ బదములు ♦ గూర్చి పాడెడుధ్వను, లమరులు వెఱఁగంద ♦ నతిశయిల్లెఁ

తే॥ త్రావు వారల తొట్రు శ♦బ్దములు సతుల, కమరు రొదలును కిరులగీఁ♦కలును హారుల
హేషలును గూడి యేదియు♦నెఱుఁగరాక, కలకలంబు లా గుంపులఁ ♦ గలయఁ బర్వె.

సీ॥ పొలుపుగాఁ బూర్వంబు♦భుజియింపఁబడనిసు, ధంబోలు మదనశా♦స్త్రనిషయంబు
లనుభవ శిక్షాన ♦ మొనరుట చేతను, దొరకక దొరకిక ♦ దొరకినట్టి
యమృతంబుఁబోలు ల ♦ తాంగుల హృదయంబు, నం బుట్టు ప్రణయకో♦పంబు వోవఁ
బలు పాట్లువడి యూఱ ♦ డిలఁజేయు చేతలఁ, గ్రొత్తమట్టులఁగొని ♦ కూర్చుపదము

తే॥ పాడుఁ డనుచు వెలందుల ♦ వేడికొనుచు, వారు పాడఁగఁ జెవి చవు ♦ లార వినుచుఁ
దత్త్వము గ్రహించి కనుల న ♦ ర్తనముచేసి, రంజిలుటచేలఁ దెలియక♦రాత్రి కడచె

౧౫. పుష్పావచయ ఘటలము. (౩౯)

చ॥ రిక్కలు పండ్లుగాఁజెలఁగు ♦ రేయను రాక్షసరాజుఁగూల్పఁగా
పెక్కసమైన వెల్లులను ♦ వేయికరంబులు మీఱిఁజాఁచి ప్రా
గ్దిక్కుధరం బనం జను ♦ దీర్ణ కహోరముఖందు దోఁచెఁ బెం
పెక్కఁగ భానుఁడర్కసర మృ ♦ గేంద్రుఁడు సర్వజగంబు మేల్కొనన్ ౪౯౩

మ॥ ఇన రాజన్య విశిష్టుఁడౌ దశరథుం ♦ డింపారఁ గాల్యంబులన్
బూరం దీరిచి తన్ను చుట్టి జనముల్ ♦ భూపాలురుం గొల్వ స్వ్యం
దప్రమండెక్కి వరంబులుం దొరువులుం ♦ దనొప్పంగఁగా నొప్పుచో
ణనదిం జేరె దినేశ్వరుండు కడు మిం ♦ టన్ జేరెనవ్వేళకున్ ౪౯౪

తే॥ రాజులును రాకుమారులు ♦ రాణువయును, తమ వరాంగులతోఁ గూడి♦తనియఁదిరిగి
సుమములం గోయ మఁమలు♦తున్నకత నొంద, సొంపుపెంపారునఁములఁ♦జొచ్చిరంత

చ॥ బొమలు శరాసనంబులుగఁ ♦ బూనిచి చూపుల తూపు లేసి గా
యము లొనరింతు రంచుఁ జను ♦ నంగమునం ♦ జనె బర్హి సంఘముల్
ప్రమదల పల్కుచందిని త్ర ♦ పం గొని చిల్క లొదింగెఁ గాల్నడన్
బ్రమసి బిడౌంబు కొందు క్రియఁ ♦ బొందుచు నుండె మరాళ సంఘముల్.

తే॥ కుండలంబులు మెఱయంగ ♦నండ ముసరు, తుమ్మెదలుగొదసేయ నీఁ♦దుటలుచూచి
హితులు పతులు లతాంగుల ♦ లతలనుఁడి, యెఱుఁగలేక మిణకరించి ♦ రెంతో సేపు.

ఉ॥ కోయిల లయ్యెడన్ మణులు ♦ గూర్చిన భూషణముల్ ధరించి రా
గాయిత వాక్చమత్కృతుల ♦ నాదిన యక్కలకంసు లుబ్బుచున్
కోయని యూర్వ బెగ్గడిల ♦ కూయకి యుండగ లేదు సిగ్గుచే
వాయి గదల్వ వల్పులు సు ♦ వ్యక్తల సన్నిధి వా మెదల్తురే? ౪౯౫

తరువోజ॥ విసుకంకైను మించు♦వెడఁదకన్నవల, వేడ్కఁ నమృతమనఁ♦బ్రేమించిచూచి
యెసపఱుల్ కేల్దమ్మి♦ నొందఁగ వంప, నున్నతంబులయి పూ♦లొప్పిన లతలు
కుసుమ కోమలములౌ♦కొమల పాదములఁ,గూరిమిఁ బువ్వులు♦గురిసియడంగె
గొసరక సుమలతాం♦గులకిడ నుఱికి, క్రుంగ నమ్రులుగాక♦కొఱలువారెవరో

ఉ॥ ఇందిరఁ బోలు సుందముఖు ♦ లిమ్ముగఁ దాఁకఁగఁ గేలు దమ్ములన్
సుందర పీన వక్షములు ♦ శోభిలు విక్రమ సింహ దోర్బిరుల్
చెందిన యున్నతిం గుదిసి ♦ చిక్కని వినమ్రము లౌచు నుండ న
న్నందన మొందు పూలతలు ♦ నమ్రము లౌటఁ దలంప నబ్రమే? ౪౯౦

చ॥ సరసులలోనఁ బూవని ప్ర♦శస్త వనేజ కువాలయంబులన్
దిరపడఁ జంద్రవంక గల ♦ తీవలు పూవఁగఁ గాంచి తుమ్మెదల్

వెరపున వచ్చి మూఁగి మటి ♦ వేసరి తా లినఁ బోవకుండెఁ గ్రూ
త్త రుచులఁ గోరువా రొకట ♦ దక్కిన వానిని వీడువారలే? ౯౦౧

చ॥ శిలలనఁజెల్లి చేవమెయిఁ ♦ జెన్నలరారు భుజంబు లొప్పు వీ
రుల కడఁ జేరు కేకి సవు ♦ రుం గల చామలఁబోలెఁ గొన్ని పు
ష్పలతలు కోమలంబులయి ♦ వంగి యడంకువ నొప్పెఁ గొన్ని తీ
వలు నుళి చేతికందవును ♦ వంగవు కిచ్చిడు వారికై వడిఁ. ౯౦౨

ఉ॥ పూవులు కోయఁగా లతలు ♦ పోఁడిమి మాయుటఁ గాంచి బొమ్మలఁ
జేవడి నొప్పు కప్పురపు ♦ గందులు కాంతుల కిచ్చు యెవ్విధిఁ
మెవడి గూర్చునంచు మణి ♦ మండనముల్ కయిసేసి సన్ననౌ
తీవలఁ గాఁచుచుండి రటఁ ♦ దేఁకువఁ జల్లని తూపు చూపులఁ. ౯౦౩

ఉత్సాహ॥ అలరు విరులఁ దేనె ద్రావు ♦ నళులు వికచ పుష్ప మా
లలను వదలి వట్టి వగు వె ♦ లందుల జడఁ జేరి మ్రుఁ
వలచు పువ్వులఁ దలఁప ♦ వయ్యెఁ బ్రౌఢ వరులు సంగడం
బులు పొసంగు చోట సుఖము ♦ పొందువారలే గదా? ౯౦౪

ఉ॥ అందముచేత నిందిరకు ♦ నాభరణం బని చెప్ప నొప్పు రా
కేందు నిభాస్య కంజము క ♦ యిం గదియించి పలుంగు బండ నీ
డం దన బింబముం గని యె ♦ డంద తడంబడ నీరు గార్చె నీ
చందనగంధి నాప్రియు ని ♦ జంబుగ లోఁగొనె నఁచు నెంచుచుఁ ౯౦౫

చ॥ పొలుపుగఁ దాల్చియున్న విరి ♦ పూసరముం గొని యొక్క భూపుఁ డి
మ్మలఁ బ్రియురాలి కంఠమునఁ ♦ బూన్పఁగఁ గాంచిన చెల్వ యోర్తు పే
రలుకను మోము వాడ్చె నయ ♦ నాశ్రులు ముత్తెము లట్లు గబ్బి గు
బ్బల పయిఁ జింద నేడ్చెను; స ♦ పత్నుల మేలిమి నోర్తురే చెలుల్? ౯౦౬

చ॥ ప్రియుఁడగు నొక్క రాజు తన ♦ ప్రేముడి కాంత మయూర లీలలఁ
గయికొని రాఁగ నామె మది ♦ గానఁగ నొక్క లతా నికుంజముం
బయికొని డాఁగ రామ చొరఁ ♦ బాటి మనోహరుఁ గానలేమికిఁ
మయి తన ప్రాణముఁ బదకు ♦ మాడ్కి మటెంగె సురింగెఁ జెంగటఁ.

ఉత్సాహ॥ కాటుక గల కట్టి కనులఁ ♦ గావి రంగు గానరా
మోటి యాఁకొఁ దాల్చి యున్న ♦ మేటి పైని యాసునఁ
జోటి యొకతె యందకుండు ♦ సుమముఁ గాంచి కోయుమా
మాటి కొదు ననుచుఁ గేలు ♦ మడిచి వేఁడెఁ గోకిలఁ. ౯౦౭

తే॥ పెద్ద యెడ నీటి కాయను ♦ ప్రియుఁడు గాంచి, పడఁతి గుబ్బలఁ బోలు నీ♦ ఫల మనంగ
నే పడఁతి గుబ్బలని మది♦ యెరియ నేడ్చె, వెక్కి వెలవెల పోయెను♦వెలఁది యొక తె.

తే॥ ఆల మన్నంతఁ బెల్లుబ్బు ♦ నద్రి భుజుని, పుష్పములఁగోయు స్మరనిభుఁ♦బూవుఁబోణి
నీలవేణి కోకిలవాణి ♦ కేలఁగనులు, మూసి, యెవరఁ నిట్లూర్చె ♦ మోము వాడ్చె.

తే॥ బురదఁ బుట్టసి తమ్ములఁ♦ బోలఁ కేలు, చాఁచి పూలు గోరిన తన♦సకులఁ గాంచి
ననల నొసఁగక యొక్కఁడు♦నడుమ నిలిచె, దాఁప కీయకుండెడు లోభి ♦ దంభియట్లు.

తే॥ ప్రియుఁడు పొరపడి వేఱొకఁ♦వేఁర బిలువ, నూహఁ దీసిన చురియ నా ♦ నుతిమిచూచి
పరువు తలవంపఁ బూవ్రతో♦వై చెనొకతి, అదియు నిట్లూర్పుచే నల్ల♦నయ్యె మాఁడి.

తే॥ కులసతులుదిరిదమ్మిమో♦ములవెలుంగు, కతికనులఁజూచి కాంక్షతోఁ♦గలయఁదిరుగ
మదజలముద్రావమధుపముల్ ♦మలయఁదిరుగు,మదపుటేనుఁగుఁబోలెను♦మన్నెఁడొకఁడు

ఉ॥ పొచ్చెము లేని హారము గల ♦ భూవరుఁ డొక్కఁడు సంజఁ దోఁచు రే
నెచ్చెలి వంక వంటి నయ ♦ నెన్నుదు రొప్పు లతాంగికిఁ మదిఁ
మెచ్చొనరించు వేఱు చెలి ♦ మిన్నకు సాముగఁ బంచు పున్వుల
జెచ్చెరఁ జిమ్మి పోయి రటఁ ♦ జీఁదఱితోడఁ గలాపపాళితో. ౯౧౪

సీ॥ నైజ గంధమునొంది♦నలువుగా విరిసిన, తుఱుము నెప్పటి యట్ల ♦ తుఱుముకొనక
జాతిన పయ్యంట ♦ సవదరింపక త్రోవఁ, జెదరిన ముత్యాల♦ చింత గొనక
తాను వెదకుపది ♦ తనలోని ప్రాణమో?, యేదో? యనఁగ నెల్ల ♦ యెడలఁ దిరిగి
మకరంద బిందువుల్ ♦ రకముగఁ జిందు క్రొం, దలిరుల నెదకె సుం ♦ దరి యొకర్తు

తే॥ ప్రియుఁడు ముదమున వచ్చుచో♦బిట్ట బిగిసి, పలుక కాతండు వేసరి ♦ తొలఁగు పిదపఁ
దహతహంపడి దయితుని ♦ దారి నిలుపఁ, జీఱుక నంపి తానును వెంట♦ వెలఁతె నోర్తు.

తే॥ విరుల సరములుదాల్చిన ♦ నేరురమున, విరుల సరములు దరిగా ♦ విచ్చి తూఁఱఁ
గృత్యమెఱుఁగక మాధవీ!యీఁదుఁగలనె?, మంచిమాచారసుమమని♦మసలునొకఁడు

తే॥ అగడు కల్పించుకొని కోప ♦ మాఱు కేడ్చి, వెదకి చేర్చి కూర్చిన తాఁ ♦ విరి సరంబుఁ
దాల్చి యద్దంబు గని భర్త♦తడసి యున్కి,కడలుగొని చిడిముడిపడె♦మడఁతి యొక తె

చ॥ యమునకు నోరె మిచ్చు గుణ ♦ మంచిన కుంతముఁ దాల్చు నాప్రియుం
డమిత ముదంబు నందు మను ♦ నాసను దాల్పఁగలే దలంకృతుల్
తమి గొని యీ శరీరమునఁ ♦ దాల్పను జీవము లంచు భూషలఁ
గ్లమమున నూడ్చియిచ్చె నొక కామిని ♦ కోర్తి వియోగ వేదనఁ. ౯౧౭

ఉ॥ చెంగటి యీఅమందు తన ♦ చిల్క యడంగుట గాంచి కంచెలఁ
లొంగక బూరటిల్లిన వ ♦ లుంద చనుంగవ మోవలేమికిం

గ్రుంగి వడంకు నెన్నడుము ♦ కూడని నొవ్వివహింపఁ జెచ్చెర్ఁ
బంగరు గిన్నెఁ బట్టికొని ♦ పర్వీడు నొక్కవరాంగి కుందుచున్. ౯౧౯

ఉ॥ అంచను గాంచి దాని నడ ♦ యందముఁ గాంచి సహాయ లీల నే
తెంచుట గాఁచి మైత్రి కిరు ♦ దెంచె నటంచుఁ దలంచెఁ దోడుగా
నెంచెను నిన్ను గాంచు ఒను ♦ లెంచరె యందము లేని దంచు నీ
కించెడి భూష లిత్తు ధరి ♦ యింపుమ యంచొక ముద్దరా లనెన్. ౯౨౦

చ॥ విమల శిరోమణిం గదిసి ♦ వ్రేలెడి కీల్జడఁ గాంచి పెఁ భుజం
గమ మని కాటి నెమ్మి వెను ♦ కం బొడువం గని సుందరాంగి యో
ర్తమిత భయంబునం బఱచి ♦ యప్పటి కుండిన కిన్క వీడి మో
దము వలకాని కెచ్చిరిలఁ ♦ దాఁ ననుంగు నొడిం దటాలున. ౯౨౧

చ॥ అసదృశ సుందరాంగి యొక ♦ యర్మిలి కాంతను పైఁడిబొమ్మ! యిం
పెసఁగు మరందమా! ప్రియస ♦ ఖ! నను గన్గొను మంచుఁ గన్ను లల్
బొసఁగఁగ మూసి కోయఁదగు ♦ పుష్పలతా నికటంబు చేరి యో
హో సపరి! రోసి కాంచు మని ♦ యుబ్బున నవ్వెను గేలి గొట్టుచున్. ౯౨౨

తే॥ వింటి నారి లవంగ తీ♦నియలఁ జుట్టి, పంకజముఁ దాల్చి యువక ద♦ర్పకుఁ డొకండు
నీలవేణుల వదన వ ♦ నేజములకు, నుదయ రాగ భాస్కరుఁ బోలె ♦నొప్పు మిగిలె.

తే॥ చెఱకువిలుకాఁడుసిగ్గిలు♦చెలువ మమరు, మగలు కొఁగటు తరితీపు♦లెగయఁగొలుపు
చెలుల కలికి పల్కులకు ఏ♦శేష ఫణితి, శాస్త్రములకు వలెఁ వ్యాఖ్య♦సలుపువారు.

తే॥ భ్రమర గీతముల్ వంశ ర♦వమ్ము గాఁగ, సమ శరుఁడనువ్రేఁడు ల♦క్ష్యమ్ముచూపఁ
గదుపు నడుమను కోడెలు ♦ గదలు కరణిఁ, గలువ కంటులు చుట్టిరాఁ♦గదలువారు.

తే॥ మదిఁ గడంకచే మునులు మ♦న్మథుని విఁటి, గెలుతు రనుకొంట వట్టి మా♦టలె నిజంబు
చిన్నిలతలఁబ్రసూనముల్ ♦ చిమము నీమె, కనుబొమలెవారిలొంగింపఁ♦గలవుచూడు.

క॥ పొన్న తరు వెక్కిన ప్రియుని, యెన్నికలో నెక్కినిలిచె ♦ నిందువదనయే
యెన్నఁదగు జ్ఞానులేనిం, దిన్నగ గురు కుచల గెలిచి ♦ తిరుగం గలరే? ౯౨౭

తే॥ దేవతలచేతనేని చి ♦ త్రింపరాని, సుషమ యంద తలంపును ♦ చూపు నిలిపి
పుష్పశాఖపై నుండిన♦పురుషుఁ డొకడు, మొగ్గలును చిగురులుగోసి♦ముగుదకొసఁగె

తే॥ గదను పోలిన భుజములు ♦ గల యొకండు, ప్రియసఖిని గాంచె నాయలి♦వేణి బింబ
ఫలముఁబోలునోటమడుకు♦పలుకువలుకఁ, గనలు గొనె నని మదిజాలఁ♦ గలఁతనొందె

క॥ అను నిట్టి చెయ్వులం గల, వనితలు పురుషులును గూడి ♦ వనమున విరుల్
దనియఁగఁ గోసిరి వేపట, గొని జలముల నాడ నిచ్చ ♦ గొనిరి మనముల్. ౯౩౦

౧౬. జలక్రీడాపటలము. (౩౩)

చ॥ లలితులు దివ్యమూర్తు లక ♦ లంకులు దేవ గణంబు సిగ్గిలఁ
బొలసి శిలీముఖంబులు ప్ర ♦ ఫుల్ల సరస్సులనుండి రుఁకృతుల్
సలుపుచు మూఁగి లేవ విల ♦ స ద్వనవాటులనుండి పెంటులం
గలిసి మదేభముల్ చను ర ♦ కంబున నేగిరి స్త్రీలతోడుతఁ. ౨౩౧

తే॥ కొలకులం దిగి క్రీడింప ♦ వెలయు లీల, మునుపు దుర్వాసుఁ డింద్రుని ♦ గనలి తిట్ట
నతని సంపద యప్సర ♦ స్సతులతోడ, గడలిఁ జేరిన దృశ్య మ ♦ య్యెడలఁ దోఁచె.

చ॥ కలుకుల కన్నులం బలెనె ♦ కల్వలు పూచెను కల్వలంబలెఁ
జెలువల కన్నుదోయి వికఁ ♦ సించెను కోకనదంబులెల్ల న
వ్వేలఁదుల మోమునవ్వి నలె ♦ విచ్చె వరాంగుల మోములెల్ల నా
జలజము లుల్లసిల్లు క్రియ ♦ జానుగఁ బొండె వికాస సంపదఁ. ౨33

ఉ॥ ఇందిరఁ బోలి కొందఱు ని ♦ జేశుల మోమ్ములఁ జేరినారు వే
కొందఱు వారి కేలు జత ♦ గూర్చి జయేందిర నాఁగ నుండ్రి పైఁ
గొందఱు వాళ వెచ్చుక్రియ ♦ గొట్టములం గొని నీరు చిమ్మిరం
దంపుల మీలు త్రుళ్ళ భయ ♦ ముదిరి చేరిరి వారి కౌఁగిలిఁ. ౨౩౨

తే॥ గందవొడినొండొరులుచల్ల ♦ గడఁగువారు, నిమలజలమునోళ్ళులఁబట్టి ♦ యుమియువారు
అంజలులఁ దోయములు చల్లు ♦ లాడువారు, కుచములంటనిరులు పడఁ ♦ గుందువారు.

తే॥ మెఱుపుఁబోలినమధ్యముల్ ♦ మెఱయువారు, వెదురుఁబోలినభుజముల ♦ వెలయువారు
విరియు కేశముల్ మొగముల ♦ మఱుఁగు పఱుపఁ, జేరి క్రీడింప నంచలఁ ♦ జీరువారు.౨౩౬

సీ॥ పగడంబు డంబు బిం ♦ బంబు రాగంబు ప, ద్మంబు నింబొరు మొ ♦ గంబు లలర
కువలయ నయనముల్ ♦ చప్పలించు నించు సం, చుక మించు మించి ♦ సుందరాంగు
లడరి జడమ్ముల ♦ నడుమను నడయాడు, నాలుగ మీలను ♦ లీలఁ గనుచు
నీతటాకంబుల ♦ కెల్లను కన్నులు, కలవె య చు హితులఁ ♦ బలుకువారు

తే॥ తమిని విభుల భుజంబులఁ ♦ దడవు పూర్కిఁ, దరుల నున్న మయూరముల్ ♦ నిరిసిపాఱఁ
గుందపుఁ గుండలమ్ములు ♦ గునిసి యూడ, దరులఁ జేరువారలు నైరి ♦ తి రుణు లపుడు

తే॥ నిర్జరాంగనఁ బోలిన ♦ నెలఁత యొకత, నీటఁ బ్రతిబింబితంబైన ♦ నీడఁ గాంచి
నేను నవ్వ నవ్వుఁదినా ♦ నెచ్చెలి యని, గబ్బి గుబ్బల సర మీయఁ ♦ గడఁగెఁ బ్రీతి.

తే॥ అచటఁ బొసఁగిన దొసఁగేమొ ♦ యరయరామ, మీలఁబోలియొయ్యనిచాఱ ♦ వాలుకనుల
నెట్టఁజేసి పంకజములం ♦ దిమిడి నిలువఁ, జెలువ మొగమేల్పుమహ శంక ♦ చెందెఁబ్రియుఁడు.

చ॥ తలిరులవంటి హస్తములఁ ♦ దాల్చిరి కంకణముల్ శిలీముఖం
బుల రొదతోడ నార్వ జల ♦ పూరమునం జొరఁబాఱ హేమమే
ఖలలు తునింగి కాళ్ళఁ బెరఁ ♦ గ భుజగంబులు చుట్టి నంచు వె
ల్వాల గొని కఁప మొండిరి వి ♦ భీర మృగాధులు కొంద అత్తఱిఁ. ౯౨౦

చ॥ తొలి కలశాబ్ధిఁ ద్రచ్చునెడ ♦ దుర్ఘటపఁ సుధతోడఁ దోఁచు వే
ల్పుల జవరాండ్రు చుట్టుకొనఁ ♦ బొల్పగు మందరమట్టు లంగదం
బులు కడియంబులుఁ వెలయు ♦ పుష్ట భుజుండగు నొక్క రాజు తఁ
గలుకులు చుట్టి నిల్వ జల ♦ కంబుల నాతుచునుండె వేడ్కఁమై. ౯౨౧

ఉ॥ కంకణముల్ ధరించు కర ♦ కంజములుఁ జిఱుసవ్వు కవ్వు రా
గాంకితమైన మోవులు ధ్వ ♦ జాంచలలీలఁ జలించు మధ్యముల్
పొంకముగాఁగ నొప్పు పువ్వుఁ ♦ బోఁడులలోనఁ జెలంగు రాజ మీ
నాంకుఁడు తోఁచె నిర్ఘరిణి ♦ హస్తిసులం గల హస్తి కై వడిఁ. ౯౨౨

ఉ॥ కారు నెఱిళ్ళ క్రొవ్వు లడఁ ♦ గం దగు చాయలు గల్గి మబ్బులం
గేరిన కేశ పాశములు ♦ గీల్కొను చిల్కుల కొల్కు కూటముం
జేరిన యొక్కటేఁడు విల ♦ సిల్లె సురాపగ తీరనుందు పెం
పారిన ఋక్ష సంచయ స ♦ మాశ్రిత పూర్ణ శశాంకుఁ కై వడిఁ. ౯౨౩

చ॥ అరుదగు తుంట యింటి యస ♦ మాస్త్రీనకుఁ వల పొండె కాక యం
పఱయు నొసంగు దృష్టి గల ♦ మానిని యొర్తు సఖీ జనం బలం
కరణము గూర్పఁ జెల్వాల ని ♦ కాయమునఁ వెలసెఁ మనోజయై
విరుల తటాకమంచు కడుఁ ♦ బెద్ద జలేజము విచ్చు మచ్చునఁ ౯౨౪

తే॥ చెలులు పల్వురు తన చుట్టు ♦ నిలిచియుండఁ, బ్రమద యొక్కరు విరిసిన ♦ ప్రసవనికర
వల్లు లొకకొన్ని యొలయఁగాఁ ♦ బొల వెల్లిఁ, బొడమిపట్టి కల్పవల్లి ♦ పొడవు సూపె.

సీ॥ గురు రథంబుల నుండి ♦ కొన్న నితంబముల్, కొబ్బరి ప్రాకులఁ ♦ గొన్న కుచము
లేరి యొద్దను గొన ♦ నేరని యనవద్య, సౌందర్య మొప్పారు ♦ నన్న తాంగి
కంచెలలోన బి ♦ గించిన వక్షోజ, ములును వెలికి దూఁక ♦ ముఁగినంత
విమల జలంబుల ♦ వెలుఁగు రాకా చంద్రు, ప్రతిబింబ మన మోము ♦ పరిఢవిల్లె.

తే॥ వలుఁద భుజములు వలువల ♦ వెలికి నుఱుకు, నుట్టిదిపిఱుఁదీలుకుంభప ♦ యోధరమ్ము
లొండొకటి మీఱి ప్రకమ్ముచు ♦ నుంటఁ జేసి, వెల్లువలు తటముల మీఱి ♦ విరియఁబాఱె

తే॥ ఎఱ్ఱ నోరు తెల్లఁగ గను ♦ లెఱ్ఱగాఁగఁ, దాని గందము తొలఁగ వ ♦ స్త్రములు నలఁగ
జలజ వదనలు మునిఁగిన ♦ కొలఁకు చూడఁ, బ్రేమ మీఱుఁగఁ గనిసె ♦ ప్రియునిపోలె.

తే॥ మాన్యులంగూడితిరుగు సామాన్యులేని, మాన్యులాట యుక్తముకదా? మత్స్యములును
దరుణుల యెడల్ల తావులం బరిమళించె, నెర సిదర్శన మింక దీని కిరయ వలెనె?

క॥ తరుణుల చందనములతోఁ, దరుణుల కుంకుమము గలిసి తగ నిండిన యా
సరసి నొకచోటు నీలపు, శరదమ్మున నెట్టి మొగులు చందమ్మయ్యెన్. ౪౯

క॥ అలఁదిన యొడలి యగురుతోఁ, గలిసిన కలపంబు నీటఁ గడుగం బడఁగాఁ
దులకించు మెఱుఁగుఁబోణులు, ఏలసిల్లిరి సాఁ దేఱు పెను మణు లనఁగన్. ౫౦

క॥ చెలువుని భుజమున నంగన, చెలువుగ గందముఁ వ్రాయు చిత్రము సరసీ
జలములఁ దుడువఁబడఁట తాఁ, దెలియక కను లెఱ్ఱఁజేసి తీక్ష్ణతఁ జూచెన్. ౫౧

తే॥ వలుఁద పిఱుఁదులు దర్పక జ్వరము కలుగు, నతివ యొక్కతె కలపంబు లలరుఁ దేనె
క్రొవ్విరులు పుప్పొడియుఁ గొలఁకున జలంబు, తోడ సలసలనుడికెను ధూమమెగయ

క॥ వనజ నివాసిని భ్రాంతిని, దన కరమున జలక మార్చు దంతిం బోలెన్
వనమాలా భుజుఁ డొక్కఁడు, తన కరముల నీర మెత్తి తరుణిం దడిపెన్. ౫౩

తే॥ మెల్లని నడక నోడింప మెలఁత లుంచు, మృదు పదములఁ బోలిన వన నెదలఁ గనలి
త్రొక్కులాడుచున్న యెయన కొట్టుకొనియె, నలినములమీఁదియంచపిల్లలు నయారె

తే॥ చందనము వోవఁ దేటమై సౌరు గొనుచు, హేమ కుంభంబులంబోలి యెసక మెసఁగు
గబ్బి గుబ్బలఁ గని దర్ప క జ్వరమున, నడలు కాముకు లెందఱో నుడువఁదరమె?

క॥ ఏలిక విరిసిన తామరఁ, బోలిన కేల్సాఁచి జాడ పొలపము దెలుపన్
లోలాక్షి చేటి కన్నుల మూలముగఁ గటాక్ష సంజ్ఞఁ బోఁడిమిఁ జేసెన్. ౫౬

తే॥ అలలు త్రోయుచుఁ బరువిడి యులమునొనఁగ, నురలు నీట మునుంగు రక్తోత్పలములు
హరిణనేత్రల మోమంద మంద లేమి, మదిని సిగ్గిలి డాఁగిన మాడ్కి నొప్పె. ౫౭

క॥ ఈరీతిం గ్రీడించిన, వీరులు మానినులు సరసి వీడుచు దరులం
జేరుచు దువ్వలువ లలం, కారంబులు దాల్చి రెల్లఁ గాంచిన తనివిన్. ౫౮

ఉ॥ కోరిన వట్టు నీరములఁ గ్రుంకి పదంపడి వీడిపట్టి కా
సారము లొప్పె రిక్కలును చంద్రుఁడు వీడిన మిన్నువోలె నిం
డారఁగ విచ్చియున్న జల జావళి యెల్లఁ దొలంగి దోపు వో
గారము దక్కి కుంది మదిఁ గంది యలందురు పేద చందమై ౫౯

క॥ హరిణాక్షులతోఁ బురుషులు, బెరసి జలము లాడుచుంట వీక్షించిన యా
తరణి యటులాడఁ గోరెన, కరణిం జని చాయతోడఁ గడలిఁ గ్రుంకెన్. ౬౦

క॥ బలహీనుఁ డగుచు నోడియుఁ, జలమున మఱి యరుల పైకిఁ జను నృపుఁ బోలెన్
వెలుఁదుల మొగముల నోడిన, నెలయు మరలఁ బైకి నెక్కె నెలకొను కడిమిన్.

౧౭. మధుపానపటలము. (౬౭)

ఉ॥ తెల్లని కల్లు వెల్లువనఁ ♦ దేటగు పాటలు రూపుతోఁ నిటుల్
చెల్లెననంగ, నుల్లమునఁ ♦ జిక్కని మోహము నిండిపొర్లి యీ
వెల్లువ యయ్యెనా వెలసి ♦ పెల్లుగ వెన్నెల లెల్ల నేత్రముల్
చల్లన గాఁగ నెల్లెడల ♦ సాంద్రముగాఁ బరవెఁ జగంబునన్. ౬౭

చ॥ కలిసినవారి చేఁతలకుఁ ♦ గల్లునుపోలి వియోగ మొందు వా
రల యుసు ఱాను దుర్విష వ ♦ రంబయి నెయ్యపు టల్కఁ బూను క
ల్కులకును గూర్చు దూతియయి ♦ గొప్పగ విప్పుగ వెన్నెలల్ జగం
బులఁ బరవెఁ మరుండు తన♦పూన్కికి బాసట గోర వచ్చెనాఁ. ౬౭

అ॥ నదులు గంగలయ్యె ♦ నుదధులు పాల సం, దరములయ్యెఁ బర్వ ♦ తంబులెల్ల
వెండి కొండలయ్యె వెన్నెల పెల్లిద, మంగవించు టేమ ♦ నంగవచ్చు? ౬౭

ఉ॥ ఎల్లరు నెల్ల దిఙ్మిచయ ♦ మెల్ల పదార్థము లుల్లసిల్లి క్రొం
దెల్లని వౌటచేత జగ ♦ తీ తల మెల్ల వెలింగెఁ దొల్లి యు
త్పల్ల సరోజ బాణుఁడిలఁ ♦ బుట్టిన నాఁడు రమా సుమాంగి లో
వెల్లిగఁ బొంగు సమ్మదము ♦ పేరిమిఁ గప్పిన వెల్ల యొల్లె నాఁ. ౬౭

మ॥ పొలఁతుల్ చేరిరి చుక్కలట్లెసఁగు మే ♦ ల్మిత్యాల పందిళ్లనీ
డల సంచార పయోవములో దిగెడు ద ♦ ట్టంబౌ వనాంతంబులఁ
జెలమం దేఱిన నీరువోలు స్ఫటిక ♦ స్ఫీత స్ఫుర ద్వేదికా
స్థలులం బుష్పిత కాయమానముల ని ♦ ష్టాగోష్ఠిఁ గ్రీడింపఁగఁ. ౬౭

తే॥ పువ్వపవేణులతోఁ గూడి ♦ పూల నెజ్జ, లందు కాలంబు వుచ్చెడు ♦ నాసఁ బురుషు
లమృతముంబోలి తేటయై♦యలరు మధువు, హైమచషకంబులం గొని♦యానిరపుడు.

తే॥ అమర గంధర్వ విద్యాధ ♦ రాజ్ఞముఖులఁ, గేరు సౌష్ఠన మొప్పు న ♦ క్కీరవాణు
లలరులం దేంట్లు తేనియ ♦ లాను లీలఁ, జప్పరించి రాసవమును♦చవులు వాఱ. ౬౭

తే॥ చంద్రికను పాలఁ బోలిన ♦ చషక మూను, చేతికాంతిచేఁ జెలువారి ♦ జేగుఱయ్యె
సుదతి యూనిన సుర రాగ ♦ సుధను పోలె, నింతి కనుఁగవ యప్పుడ ♦ యెఱ్ఱఁ బాఱె.

తే॥ అగురుపొగగ్రమ్మ క్రొమ్మిడి♦యవఘళించు, మగువ త్రాగిన తెల్లని♦మధువువహ్ని
కుండమున నేయువోసిన ♦ కుమురుదాల్చి,యుల్లమున నున్న కామాగ్ని♦నొలుకఁజేసె.

చ॥ విలసిత ఫాల యైన యలి ♦ వేణి యొకర్తుక పైఁడిగిన్నెలో
పలఁదన వీడఁ గాంచి చెలు వా! మధు మానుము రమ్మ యంచు వే

పిలిచెఁ; బిసంబుఁ బోల్కనుల ♦ వేఁడిమి వాక్కుల నబ్ధి వెన్నయున్
వ్వలయు మనోజ్ఞరాంధ్ర యువి ♦ వేఁపు దీటు మఱొండు గల్గునే? ౯౭౧

చ॥ అలుకఁగఁ దగ్గ కౌను గల ♦ యంగన యాసవ పాత్ర మందు వే
నలియును కెంపు మోవి చిఱు ♦ నవ్వు నెప స్ఫురితాగ్ర కుంత వీ
థులు గల నీడఁ గాంచి వెఱి ♦ చాకరొ యేమి యొనర్తు వద్ది యెం
గిలి యిదిక్రొత్త త్రావు మని ♦ కేరెను కుట్మల దంత కాంతితోన్. ౯౭౨

ఉ॥ నూత్న విధంపు హింసలను ♦ నూల్కొనఁ జేసెడి చూపులాఁడి మేల్
రత్నపు గిన్నెఁ గౌముది చొ ♦ రంబడఁ గల్లని సంభ్రమించి వే
యత్నముతోడ నానునెడ ♦ నంగన లెల్లరు కేరి కామినీ
రత్నముఁ గాంచి నవ్వ నల ♦ రామయు శీర్షము వంచి సిగ్గిలెన్. ౯౭౩

ఉ॥ వీణకుఁ బిల్లఁగ్రోవి కొదవ ♦ వించెను శ్రావ్యత యీమె యంచు వి
న్నాణముగా వచింపఁదగు ♦ నారి యొకర్తుక కల్వ తావి కల్
నానెపుఁ బాత్రఁ బట్టి నయ ♦ నంబుల నీడను గాంచి యంత సిం
గాణి బొమల్ వెలుంగఁ దొలఁ ♦ గన్ వడి నూఁదె ద్విరేఫమన్ భ్రమన్.

తే॥ కైపు మిక్కుల ఘూర్ణిల్లు♦కనులతోడఁ, గల్లునం దిందు బింబంబుఁ ♦ గాంచి యొకతె
యీపురాహువుభయంబున♦నిచటడాఁగి, యుండెఁ? యడలకుమభయంబు♦నొసఁగితినను

క॥ సుడియే యనఁదగు పొక్కిలి, యడరు వళిఁతి ప్రాల పంది ♦ రందలి జ్యోత్స్నన్
సుడియు మతిచేత మధువని, తొడిఁబడి గిన్నియకుఁ బట్టి♦దొడఁగెం దోడ్తోన్. ౯౭౬

త్తే॥ మించు సంచునఁ జలియించు♦ నించుఁబోఁడి, సుధను బోలిన పలుకుల♦చొప్పుచెడఁగ
రశన నూడిచి నిరుల స♦రంబు చుట్టె, శిరసునం గట్టె బంగారు ♦ సరిగ చీర. ౯౭౭

తే॥ కల్లుపాత్రలోఁ దనమోముఁ♦గాంచి యొకతె, నిందుఁ డానఁగ వచ్చెనం♦చెదఁ దలంచి
చంద్ర! పోలయల్క వేళలఁ♦జల్ల నగుదు, వేని యీ కల్లు నీ కిప్పు♦డిత్తు ననియె. ౯౭౮

తే॥ ఒక్క తిలనాస ముంజేయి ♦ త్రొక్కులాడ, నాననముపయి నొలికించి ♦ యాసవంబు
మైకమున నెఱుఁగక మఱి ♦ మధువు నాప, గిండి కెమ్మోవిపై బోర ♦ గించె మరల.

చ॥ పిసిని ధనంబుకై యరిగి ♦ వేచిన యాచకు లట్లు తుమ్మెదల్
ముసరి రవాళి సేయ నొక ♦ ముగ్ధ ముఖాబ్జము విచ్చి యాసవం
బెసరఁగ నాన నాసగొని ♦ యింబుగఁ గోరను నానవైచు నా
బిసమున జుఱ్ఱుసాగె నలి ♦ వేఱులు వింతగఁ గాంచుచుండఁగన్ ౯౮౦

ఉ॥ వాలుగ మీలు బెట్టు చెడి ♦ పాఱ నొఱన్ వెలివాఱు కత్తినా
వాలికలైన కన్నులును ♦ వాల్జడయున్ మద బర్హి చాయయున్

గ్రాలు లతాంత కోమల యై ♦ కర్తు ప్రియుండు సుర గ్రహింపఁడగ్
మేలి గుణంబుతో నదియు ♦ మేకొన దానఁగ నుత్సహింపదున్. ౯౮౧

తే॥ ఒక తె కోపాభినయ మూనుఁ♦నొఱపు దోఁపఁ,గన్ను లెఱుపొందనొసలు వ♦క్రతభ జింపఁ
బండ్లు గొఱుకుచు సులలిత ♦ పల్లవముల, తిము రడఁచు కర తలములఁ ♦ ద్రిప్పుచుండె

చ॥ చలనమునొందు మోవియను ♦ జానగు నెఱ్ఱని దొండపంటిపై
జెలి నెల కాతులంగినిసి ♦ తేటిన తెల్లని పండ్ల నొక్కుచున్
దొలఁకుచు శత్రు రక్తమునఁ ♦ దోఁగిన ప్రాసమఁ బోలు కన్నుల
జిలుకక చూచు చెల్వ మయిఁ ♦ జెమ్మట గ్రమ్మను చిందు కల్గునార్ ౯౮౩

ఉ॥ పండిన మోవి దొండపయి ♦ భాసిలు రక్తిమ రెండుకన్నుల
నిండఁ, దలంచు టొక్కటియు ♦ నేర్పునఁ బల్కుట యొక్కటైన యా
యండజయాన మో మనెడి ♦ యబ్జములోఁ గల కన్నుబొమ్మ కో
దండము వంగెఁ గంపనము ♦ దాల్చెఁ జెమర్చెను భాలచంద్రుఁడున్ ౯౮౪

ఉ॥ బూరుగపూవు రీవి గల ♦ మోవి మెఱుంగునువీడఁ బండ్లయం
దూరిన సిరు తేనెవలె ♦ నొల్కఁగ, నొమ్మున నైకతోడుత
జీరయు జాఱు, వేనలియుఁ ♦ జిక్కయి జీరుకులాడ నేలి న
వ్వారఁ బ్రియాభిషంగమము ♦ నాసవ సేవయు నొప్పె సామ్యమై ౯౮౫

తే॥ అసమశరునిచే వలవంత ♦ నందుచున్న, యో ర్తి ప్రియుఁ డేరఁ జేటిక ♦ నొగిని పంప
నెంచియో చెల్ల!నీవునా♦యెడఁదవలెనె,యచటనేయుందొ?మరలుదొ?యనుచుఁబలికె

క॥ హరిణాక్షి యొకతె తనప్రియ, వరుఁ బిలువగఁ జెలులనెల్ల ♦ వరుసగఁబంపెన్
దరువాత వారివెంటనె♦తరలె నొకర్తుకయె తాను ♦ దయితుని కడకున్ ౯౮౭

క॥ వలచు విరి సెజ్జపై దరి, డెలియని మోహాబ్ధి మునుఁగు ♦ తెఱవ యొకతె తీ
పొలయఁగ వల్లభు పేరులఁ, బలుకు చిలుకఁ గౌఁగిలించెఁ బ్రౌఢ♦ తోలంకన్ ౯౮౮

క॥ వనజాక్షి యొకతి శయ్యను, దన తోడగు చిలుక నలమి ♦ దయితుఁ బిలువ కే
మనియెదు? జక్కవతోనీ, వును తాప ము గూర్తె? యనుచు ♦ బోరున నేడ్చెన్ ౯౮౯

క॥ తన సవతి పేర దయితుఁడు, తను పిలువఁగ నవ్వు వచ్చెఁ ♦ దరలాక్షికి వెం
టనె కనులనుండి పలపల,మని బాష్పకణంబు లురలె ♦ నలుకయుఁ దొలఁకన్. ౯౯౦

తే॥ మునుపు దొనఁగుచేయుప్రియుండు♦నెనరుదోఁపఁ, బిఱుఁదు మొలనూలిపైఁ గేలు♦
దరుణికన్నులనశ్రుము♦ క్తములునేల,జిండెఁదెగుమేఖలామణుల్ ♦చెదరుమున్నె[వెట్టునంతఁ

చ॥ అలుగుదునా ప్రియుం డిటకు ♦ నచ్చిక బుచ్చిక సేయ వచ్చినన్
కలియుదునా యెదం గలుగు ♦ కంతుని వంత తొలంగు నట్లుగా

పలుకుమనా మనోహరు స్వ ♦ భావ శిష్టత వీణ మీటుచుఁ
డెలుపుమనా మనోవ్యథను ♦ తేటగ నంచోక యింతి చింతిలెఁ. ౯౯

క॥ ఒకరిత తన పొలయల్కఁను, సకులకుఁ డెలుపకయె వీణ ♦ చయ్యనఁ గొని హ
స్తకమల మెఱ్ఱిన యగునటు, సుకముగఁ దన మదిని గలది♦చొక్కుగఁ బాడెఁ ౯౩

క॥ కాంచును శకునం బొకసతి, కాంచిన యపు డెల్ల ననువు ♦ గానని వగచే
నించు నిలుతు నేటుల నుసు, అంచితముగ నెడలఁ బాఱు ♦ నన నిట్టూర్చెఁ. ౯౫

తే॥ కందుకమున కందం బిడు ♦ సుందర కర, ప్రియుని సిలువఁగా జోటి నం ♦ పినది యంత
లోన వచ్చె ననుఁతఁ ద♦ల్పులను మూసె, నామె తలఁపేమొ యెఱుఁగశే♦క్యంబుగాదు

క॥ అనుచిన పానుపుఁ డెలి, యమర్ష ముఁ దొలఁచు త్రోవ ♦ యరయని దయితుఁ
డిమలాంగి కల్ల సోమరి, తిమురున నీలుగుచు నడిగెఁ ♦ దిన్నగ గడియల్ ౯౬

క॥ పదరి యొకతె లత్తుక గల, పదమునఁ దాఁపగఁను నిండు ♦ వప్పువను చేనఁ
నెద వేయఁగ వల మొలకలు, పొదలె ననఁ గగురుపాటు♦పుట్టెఁ బ్రియునకుఁ ౯౮

తే॥ పగఱ నోరిచి మరలిన ♦ బంటొకండు, సుందరీ స్తనములు కృశిం ♦ చుటను గాంచి
పొంగి తన్ను మించిన ము ♦ దం బున మొగంబు, తేటనొంద భుజంబులు♦ మీటనిలిచె

తే॥ లలిత సుందరుఁ డొకఁడు త ♦ ల్పంబుఁ జేరె, కంతు సంపఱు యెల్లెడఁ ♦ గప్పి యున్న
పగిది నొప్పు పానుపు మీఁది♦పల్ల వములు,మూఁడుటం గంటఁగని దిగ్భ్ర♦మంబునొందె.

తే॥ కలస ముడుకు తాపము గల ♦ కదనజయ,వరునకుంబ్రియురాలిబొం♦గరపుఁజనులు
తనకు నభిషేక మొఱిపింప ♦ ఘనులు నిలుపు, కనకపూర్ణ కుంభములను♦గరిమఁగాంచె

ఆ॥ కనక లతిక ప్రియుని ♦ కడఁ జేర నుంకించి, గజ్జియలును రశన ♦ కంకణములు
దొలఁగఁజేసి పొరపు ♦ గల చందురుని మదిఁ, గనలి యుటమి చూచి ♦ కడఁక మానె.

క॥ నవ మదనున కొక్కఱుక, తవిలి పువ్వులు కోసి చుట్టి ♦ తార్చిన సరికిఁ
బవి భుజ యుగళము లొంగెను, బువు సరము బలంబు నేము ♦ పొగడం దరమే?

తే॥ కుటిలకుంతల తనలోని♦కుములు డెలుప, మన్మథుని గాంచి తన చెలిఁ ♦ మరలఁగాంచె
నింతియుద్దేశమునుగ్రహి♦యించిసఖియు, సుందరుఁడుచను త్రోవను♦చూడఁదొడఁగె

తే॥ రాజవీరుని కడ కొక ♦ రమణి వెళ్లె, నాతిఁబిలిచిన దూత మ ♦ నంబుఁ గలఁచు
మధువొ?మాకుతమో?మాపొ?మరుఁడొ?యే మొ?అరసిపలుకఁగనేరికి ♦నయితిగాదు

తే॥ పొంగినట్టి మోహమునకు ♦ లొంగి వాన, వంటి చల్లని కనుల బా ♦ ష్పములు రాల్ప
నేమి మూఁడ్తెనె యని హితుం ♦ డెదుర నవ్వ, సిగ్గు వీడిన డెల♦నాఁగ యోర్తు.

తే॥ లేమి నెలవగు కటి గల ♦ లేమ కనలు, ప్రబలఁ దడవిన చేతి న ♦ వ్వలికిఁ ద్రోచెఁ

ద్రోచునా చేష్టయా ప్రియు ♦ నాత్మనందు, కుంతలముం గ్రుచ్చుటంబోలెఁ ♦ గుములఁ జేసె

ఆ॥ చెలిమి కలిమి గలుగు ♦ చెలి చేయి దడవుచుఁ, జెలువుఁ బిలువుమంచుఁ ♦ జెప్పఁబూను
దన యెడంద సిగ్గు ♦ తలయెత్తఁ జెప్పకో, రంతప్రొద్దు నిలిచి ♦ యలమటించు. ౧౦౦౭

ఆ॥ సుడిసి వలపు పైకిఁ ♦ బొడుచుచుండ నొకర్తు, బయలి ప్రాణమైన ♦ వలపుకాని
చేష్టలెల్ల సఖికిఁ ♦ జెప్పంగ శంకించి, బిడియమంది వేఱు ♦ నుడువులాడె. ౧౦౦౮

తే॥ ఒకతెయుల్లముల్ ప్రాణము ♦ లొకటనుండు, ప్రేమయొకపాటిదేయైన ♦ ప్రియుడుఁ బ్రియయు
నొడళు లొకటి చేయఁగఁ బోలు ♦ నొత్తి బిగియఁ, గౌఁగిలించికొనిరివారు ♦ కాంక్ష లూఱ

క॥ సుందరుఁ డెదురగుడు మనసు, ముందేగ మనంబుఁ బోలు ♦ మొగమును ద్రొక్కన్
సుందరునకు నది క్రొత్తగు, చందముగా సిగ్గు పూచెఁ ♦ జానకిఁ బోలెన్. ౧౦౧౦

చ॥ పొలయలుకం జనించు వల ♦ పుం గొని దర్పల మూహ సేయు చా
పలమతి యొర్తి కొంటిమెయి ♦ వల్లభుఁ దేరక రేయివోలెఁ గ
ర్వలివలెఁ జేటి చేరఁ జని ♦ బంధుర దేహ! యిదేటి తీరు? పైఁ
జులుకఁ దనమ్ము గాదె? యని ♦ సూక్తులు పల్కెను తల్లి పోలికన్. ౧౦౧౧

తే॥ సంజదయ్యము దాఁకిన ♦ సరణి నొప్ప, వలఁ రి యొకర్తు తల యెత్తు ♦ నిలుచుఁ జూచుఁ
బలుకునదియేమొయెఱుఁగదు ♦ చెలువుఁ బిలువఁ, బంపుదూతితోఁ దన తెల్వి ♦ నంపెనేమొ?

తే॥ జననమరణచక్రమువోలె ♦ సంచలించు, మనసుతో మొయిలునఁ దోఁచి ♦ మరలమఱుఁగు
మించువలె బయటికి వచ్చి ♦ కాంచుఁ బిదప, నేగుచుండు లోనికి కొక ♦ యించుఁ బోణి.

తే॥ మకరికా యోగ్యనా చను ♦ మలల మీఁద, కంతుతూపులు తొలిచిన ♦ గాయములను
కేల నదుము నేడుచు నవ్వఁ ♦ గినుకఁ జింత, వెల్లడించుఁ బొమ్మపై దూతి ♦ వేడు నొకతె

తే॥ సంభవము నార్తినెఱిఁగిన ♦ జనులయొద్ద, జెప్పికొనుటలు వృథయని ♦ చెమ్మరించి
యుడికి కృశియించి పడకపైఁ ♦ బడుచు నొర్తు, ప్రక్కనిలిచిన చేటిని ♦ పాఱఁ జూచె.

తే॥ లికుచకుచలగు కన్యకా ♦ లికిని మించి, బ్రమయుచున్నాఁడు మమలందు ♦ పచ్చికాని
కరణిఁ జొచ్చి వారలు ద్రావు ♦ కల్లుతేటఁ, ద్రావెఁ గాఁబోలుఁ బూన్కిఁ గం ♦ దర్పుఁ డిపుడు.

తే॥ తరుణులం గూడ రశన లం ♦ బరము లూడ్చి, తొలఁగఁ జేసిరి వల్లభుల్ ♦ తుదుమువంటి
వారలేనియు వెలివఱు ♦ పంగఁ దగని, చెయ్వులొప్పార దగ్గఱఁ ♦ జేరఁ దగునె? ౧౦౧౭

తే॥ బయలి మేఖలల్ వలువలు ♦ వదలఁ జేయు, ట్రబమే? యొర్తు బిడియంబు నవలఁ ద్రోచె
నాద పదిలంబు గలుగు సన్న్యాసి వలెనె, తన్ను సన్న్యసించుటయు ని ♦ త్తఱిని గలదు.

తే॥ తరుణుఁ డొకఁ డొక తరుణి కం ♦ దర్ప కదన, మందు సములైరి పెచ్చుత ♦ గ్గరయ రాక
యిరువుర తలంపులూపిరు ♦ లేక మయ్యె, నన్నచో నెవ్వరందు గె ♦ ల్పందువారు. ౧౦౧౯

తే॥ ఒక్కరుఁడుకరముఁదన♦యురముమాయ, నెదనువసియించుప్రాణనా♦యికకుఁబోటు
గలుగునని వంచనమ్మునఁ♦గరతలమున, మూయుచున్నావనుచు నొకి♦ముదిత కసరె.

తే॥ పగడపు మ్రోయ్మొగి వక్షోజ♦పర్వతములు,మృదుల హస్తముల్ భల్లంబు♦నెనయుకనులు
గలుగు సతియోర్తు వలపుల♦కడలియైఁ,ప్రియున కట రంభవలె మేటి♦ప్రేమ నొసఁగె.

తే॥ వలపు కాని యసత్య వా♦క్కులఁ దలంచి, మేర లేని కోపముగొని ♦ మూర కదన
మందు మగపోఁడిమించేసి ♦ యడఁగి యున్న,యాసయేగెల్వ నొకచామ♦ యతిశయిల్లె

తే॥ హింస్ర సాధనములు రూప ♦ మెనసి నట్లు, మెఱయు కన్నుల చెలి తన ♦ యొఱపు కాని
నలమి గుబ్బలి గెలుచు గు ♦ బ్బలు కడిందిఁ, బిభు నురము దూసి చనెనని ♦వీఁపుచూచె.

క॥ చెలువల క్రొత్త వలపులను, వలకాఁడ్రు భజింప గంధ ♦ పంక మురలె వే
నలు లూడె గాజులందెలు, గలగల మనె సంచలించెఁ ♦ గటి సూత్రంబుల్. ౧౦౨౮

క॥ కలువల దాయ యివము వలె, వలపు కినుకఁ దోల నొకతె ♦ వడి నొడికముతో
బలు కల్ల నిద్దురం గొని, కల సాకున నొరిమకానిఁ ♦ గొఁగిటఁ జేర్చెఁ. ౧౦౨౯

తే॥ ఇందు బింబాస్యయును తన ♦హితుఁడుఁజేరు, తరుణమబ్బుటచేదానిఁ♦దలఁగఁ,ద్రోవ
కొడలి నొడలిఁతోఁ బెనవైచి♦యెడయిక నెద,నరయరై రియుదయమూట♦యరయరై రి

ఆ॥ కొంకిలూఁతునుతున్న ♦ కత వరులకు.వక్ర,కుంతలలకు రతులఁ ♦గూర్చు రేయి
వలుఁద చనుల మోయు♦బలిమిఁ గాంచని మధ్య,ములను పోలి కార్శ్య♦మునుభజించె

ఉ॥ పున్నెపుఁ గర్జముల్ తొడఁగి ♦ పూర్తి యొనర్చని వారి సంపదఁ
చెన్నుగ మధ్య వచ్చుచు న ♦ ర్పించెడు రీతి విధుండు క్రుంకెఁ బై
వెన్నుని యొమ్మునం బరిఢ ♦ విల్లెడి కౌస్తుభ రత్న లీల వా
రాన్నిధియందు దోఁచె గ్రహ ♦ రాజు జగంబులు తెల్వినొందఁగన్ ౧౦౩౦

౧౮. ఎదురుకోలుపటలము. (౩౪)

సీ॥ చెడు నీతి త్రోవలలోఁ ♦ జెల్లక ధర్మ శా, స్త్రానుగుణ్యంబుగ ♦ బరుగు నెఱుక
నయము దప్పని పాల ♦ నము గల్గు దశరథ,చక్రవర్తియు గొప్ప ♦ సామజముల
మద జల ధారల ♦ నదులు పాఱుచునున్న, సేనా సముద్రంబు ♦ చేరి కొలువ
నాగలోకంబును ♦ బాగుగాఁ గనఁబడు, పరిశుద్ధ సైకత ♦ ప్రభలు గలుగు

తే॥ త్రిపథగం జేరఁగా నాయు ♦ ఫీయమ్మైఁ,సైన్య వారాశి తిజ్జల ♦ సమితిఁ గ్రోలె
దానిఁ గాంచిన యుప్పు సం ♦ ద్రంబు గూడఁ, దేట నీరు ద్రావెడు నాస♦దీటుకొనఁగ

తే॥ పృథుల కేదార వేష్టిత ♦ మిథిలఁ జేరు, నంత దశరథు రాకకు ♦ నలరి జనక
వల్లభుఁడు మహోదారుండ ♦ వార్ధి వలెనె, పొం గెమరుకోల్వచ్చెఁ♦భుతవెలుంగ

మ॥ ప్రబలోత్సాహము చెంగలింప మదసా ♦ రం గంబులున్ దేరులున్
విబుధశ్రేణి తురంగపాళి బలయ్య ♦ వీరావళుల్ గొల్వ న
ద్వి బుధేంద్ర ప్రతిమానుఁ గోసల విభున్ ♦ వీక్షించి తోడ్తేర ధీ
ర బలుండౌ జనకుండు వోయె రవిఁ జే ♦ రం బోవు చంద్రుండు నాఁ.

శా॥ గంగా ప్లావిత భూ విభూ త్తము చమూ ♦ కాండంబు షడ్వారిధుల్
తుంగోద్వీచుల శంఖ నాదములతోఁ ♦ దోతేర శ్రీలక్ష్మి నా
రంగం గాంచు సుధాబ్ధి సంతసమునన్ ♦ బ్రత్యుద్గమంబైన జో
కం గన్యామణి సీతఁ గాంచు జనక ♦ క్ష్మాపాలుఁ డేగెన్ వడిన్. ౧౦౩౨

తే॥ పరఁగ నశ్వత్థ దళ రూప ♦ భల్ల సమితి, యడరు దశరథుసేనకు ♦ నబ్ధి సప్త
కంబు చతురంగ బల రూప ♦ గరిమ నొంది, జగము పరనంగ నదియ పో ♦ సాటియగును

తే॥ జాలరులు జాలువారు మ ♦ త్స్యాల గొడుగు, లోలి పీలి కుచ్చులు గప్ప ♦ నుప్పరంబుఁ
బగలు మతీఁగి యిరులు గ్రమ్మఁ ♦ బ్రభుని సేన, రంగు పూవుల పద్మాక ♦ రంబుఁబోలె

మ॥ నిమలాదేకీఁ గాణయాచి విపుల ♦ క్ష్మాపాలు లెక్కొంబో? వ
ఱు మెు? కోటీర మొ? నిస్తులీ కృత వళ ♦ ఱు చ్చత్రమో? సత్కుల
క్రమ సంపాదిత రాజ్యమో? బహుళ సం ♦ ఖ్యం బొల్చు సైన్యంబొ? బల్
శ్రమలం జెందియు నిర్ణయించి పలుకన్ ♦ శక్యంబె యెవ్వారికిన్? ౧౦౩౩

సీ॥ కంచుకాపూర్ణ కు ♦ చాంచితోరస్కుల, నీలవేణికలంసు ♦ నిండుతేంట్ల
ధ్వనులనే పోలు నా ♦ దస్వర సప్తస్వ, రారావములు బహు ♦ వ్యాప్తి గనియె
రథనేమి రవము వా ♦ రాశి ఘోషముఁ బోలె, గజ ఘీంకృతులు మేఘ ♦ గర్జఁ బోలె
జగతి పరిఖయైన ♦ జలధి మెరకగాఁగఁ, బెంధూళి నిండి యా ♦ పిదపఁ బైని

తే॥ యేడు లోకంబులను ముంచి ♦ యెసఁక మెసఁగె, ననుట తేలిక మాటయా ♦ నసురవైరి
జగములం గొల్చు పాదము ♦ చన్న త్రోవ, నేగి యావలి లోకంబు ♦ లెల్లఁ బ్రాకె.౧౦౩౪

తే॥ పరవు గొడుగులవరుసలు ♦ ప్పరముగప్పఁ, గలుగునిరులఁ దొలంచుట ♦ సులభమె యగు
మణి విభూషలు వెన్నెల ♦ మరపు దెచ్చుఁ, గొరడువై చు నెండయుఁగాయు ♦ మెఱుపు మెఱయు

తే॥ కోసలేశుండు రా జన ♦ కుండు గరిమ, నెదురు వచ్చు పథము లెల్ల ♦ హేమరజము
గందవొడియుఁ బుప్పొడి పచ్చ ♦ కప్పురంబు, పెక్కు వగల తావుల ధూళి ♦ బెరసియుండె

తే॥ పునుఁగు కస్తురి కుంకుమ ♦ పువ్వు నగురు, కలిపి చల్లఁగా నైన పం ♦ కంబుతోడఁ
గరుల మద జలధారలు ♦ గలిసి పాఱ, నైన బురదలే వీథుల ♦ యందు నిండె. ౧౦౩౬

తే॥ నీడ లన్నియుఁ బరిమళ ♦ నీల కచల, కనక రత్నభూషల కాంతిఁ ♦ గలుగు నవియు
విజయ చిహ్న పతాకలు ♦ విరియు మేలు, కట్లు గొడుగులు గప్పఁగా ♦ గలుగునవియు.

తే॥ దశరథుని సేనతోడ నుత్కంఠమెయిని, జనకు సేనయుఁ గలిసె ఘనో ♦ షణమునిండ
ఘన తరంగాకులారావకంధియందు,నదులు చేరఁగా జరుగు వి♦న్నాణమొప్పఁ౧౧౮

తే॥ జనకుఁ డుత్సాహమున లోక♦జనకుఁ డనఁగఁ,దగిన దశరథు రథమును ♦ డాయవచ్చె
రథికవరులతోఁ దన మనో♦రథమువంటి, రథముపై నాసఁ బోలిన♦రయము మెఱయ.

అ॥ డాసి తేరు డిగ్గి ♦ విసరంబగు సేన, వెనుక నిలువ మున్ను ♦ వెడలు సతని
దశరథుండు కేలు ♦ తగఁ జాఁచి యురద మె, క్కించికొనియెఁ గౌఁగి ♦ లించికొనియె.

తే॥ పులియెదుటి సింగము బోలి♦పురుషవరుఁడు, చెలిమి బంధు మిత్రాదుల♦సేమమడిగి
ముంప జరుగ నిమ్మన ముడ♦మంది యెల్ల , వారు మిథిలాపురంబును♦చేరినారు. ౧౧౯

అ॥ ఇట్టులింపుపెంప ♦ నిరువు రేగుచునుండ. తన్ను దాన పోలు ♦ ధన్య గుణుఁడు
శివుని ధనువు విఱుచు ♦ శ్రీరామచంద్రుండు, జనకు జనకు నెమరు ♦ కొనఁగ వచ్చె

అ॥ విబుధ మనుజ నాగ ♦ వినుతుండు రాముండు, బలసి వీరవరులు ♦ గొలిచి రాఁగఁ
దమ్ముతోడఁ దాను ♦ తపనీయ రథమెక్కి, వచ్చిచేరెఁ దండ్రి ♦ వాంఛవోలె ౧౨౦

తే॥ దశరథేశు నెదురొక్కఁ ♦ దరలుసేన, లోన నేనుఁగులో? పిడు ♦ లో? హయములొ?
లెక్కపెట్టంగ మానంబు లేకయున్న, యా సమృద్ధిని పలుక శ ♦ క్యంబె తెలిసి?౧౨౧

సీ॥ నీలోత్పలమ్మఁ ద ♦ మాల పుష్పముఁ బోలి, చిత్రసౌందర్యంబు♦చెడఁగ నొప్పి
యమర వినుతమైన ♦ యదుగుఁదమ్ములు గల, పిన్నవాఁడగు రామ♦విభుఁడు మున్ను
వదలిన ముఖ్య జీ♦వమ్ము పిదప వచ్చి, చేరిన కరణిని ♦ చేరి యంతఁ
దక్కువారు తనకు మ్రొక్కుచుండఁగఁ దన, కన్న జనకు పాద♦కమలములకు

అ॥ వినతుఁ డగుచు లేవ♦మనువఁడఁ దగు దశ, రథుఁడు గాఢముగ ను♦రమ్మఁ జేర్చి
యలమికొనియెరుద్రు♦విలుద్రుంప మున్నేగు,మహితబాహు గిరులు♦మఱుఁగుపడఁగ

అ॥ తొలఁగ వీలుకాని♦దుఃఖమ్మ మొత్తమ్మ, మాయ మైన యంత ♦ తొమ్మ విభుండు
లలిత రీతి మ్రొక్కు♦ లక్ష్మణుఁ గ్రుచ్చిక, వుంగిలించికొనెఁ గ ♦ రంగుప్రేమ. ౧౨౯

అ॥ భవ్యని ధనువు ద్రుంచు ♦ నవ మస్మథుండంత, మరలి తల్లులకు న ♦ మస్కరించె
వారి యెడఁదఁ బొడమి♦పారమ్ము మీఱఁగ, నంతసంబు దెలుప♦శక్తు లెవరు? ౧౩౦

తే॥ మేటి భక్తి యతిశయించి ♦ తేట యైన, కరణిఁ గన్నటి కణముల ♦ సరపు లురల
మ్రొక్కు భరతుని తను తండ్రి♦మున్ను తడవు, పగిదినురమున, జేర్చె జీ♦వములఁబోలె.

శా॥ శ్యామాకారునితోడ వచ్చు ఘనుఁడా ♦ సౌమిత్రియుఁ బిస్ఫుర
త్ప్రేమాకారునితోడ వచ్చు గుణవ ♦ ద్వీరుండు శత్రుఘ్నుఁడుఁ
ప్రేమ శ్యామల రూప భూషణములై ♦ పెంపారు పాదాబ్జముల్
మోహంబుల్ చెలువెట్టి మ్రొక్కుఁ జేర్చిరొసఁ రా ♦ మోహంబుతోఁ షష్ఠిముఁ

తే॥ నీతికరుణలే విభుని ని ♦ ఖ్యాత ధనము, లని యెఱింగిన తమ తండ్రి ♦ ననుగమించి
యనుప మాగమో క్త క్రమ♦మనుసరించు,సుతులుసలువురుచూపఱు♦ను డ్కిగొనిరి

ఆ॥ సాక్షి యనఁగఁ దగ్గ ♦ సత్పరిపాలన, మడరఁ దల్లిఁబోలె ♦ సమరువాఁడు
దశరథుండు పెదపఁ ♦ దనయుని వీక్షించి, వై భవంబుతోడఁ♦బదమ యనియె. గంభర

తే॥ కరులఁ బోలిన యవ్వీర ♦ వరుల ప్రేమ, మెంతదో? వారికౌతుక ♦ మెంత పొడవో?
కనఁగ లేము కుమారులు ♦ కదలునంతఁ, బరిజ నోత్సాహ మాతండ్రి ♦ పగిదిఁ బోలె.

తే॥ ప్రేమమయులగు తమ్ములు ♦ కేవలందు, నమ్రులై వేడ్కతోఁ దురం♦గములమీద
రాఁగ నున్నత రథముపై ♦ రాముఁ డేగె, భేరి మున్నగు వాద్యముల్ ♦ బోరు కొనఁగ

తే॥ పరవి యభ్రంక పోత్తుంగ♦ భర్మ హార్మ్య,ములనుచిత్రాకృతులఁబోలు♦పొలఁతిగముల
విసము నిండిన ట్లుండిన ♦ వీక్షణములు, పుష్ప వర్ష మె యన నొప్పఁ ♦ బుర్మ సొచ్చె.

సీ॥ అందంపు మేడల - యండెల్ల కర కంక, ణంబులు మెరయ వే - నలులు విరియఁ
జెందమ్మి పాదమ్ము -లం దాల్చు నండె లా, గమ పద్ధతుల తాళ - గతులు దెలుప
కుంభి కుంభంబుల - దంభంబు చెడ డంబు, సింగారు వక్షోరు ♦ హంబు లొప్పు
పన్ను తాంగులు గల - సౌధంబు లెల్లను, నర్తనశాల లే - నాఁడుఁ గావు

తే॥ దేవదేవుండు శ్రీరామ♦ భూవరుండు, దరియ నా బాలికా ప్రౌఢ ♦ మరసిమరుఁడు
ప్రేరణను సేయ వారు గా♦ వించు చేత,లెలమి నవధరింపఁగఁ గుతూ♦హలులుగండు.

గఁ. విహార పటలము. (౫౪)

సీ॥ పూలచేఁ దరియు క్రొ♦మ్మిడు లొప్పు పడఁతులు, జింకలగుంపులు♦చేరు పగిది
బర్హి సంఘంబులు ♦భ్రమియించుటం బోలి, బుక్క బృందము తేజ♦రిల్లు కరణి
మెఱుపుల రాసులు♦ మెఱసిన కై వడిఁ, దుమ్మెదల్ జుమ్మని♦క్రమ్మి యార్వ
జాఱిన క్రొమ్మిడుల్ ♦ సవరించుకొనకయు, మొలనూలు తెగఁటయుఁ ♦ దెలియకుండ

తే॥ పెఁటలుంజాఱసవదరిం♦పకయుఁగొను,లులియ లెక్కింపకయుఁజాసి♦తొలఁగుతొలఁగుఁ
డనుచు మధువు గ్రోలఁగ వచ్చు♦నళులయట్లు,సరభసంబున నుసరి ను♦త్సాహ గరిమ

సీ॥ కనులతోనే ప్రేమ♦ యను వస్తు రూపంబు, గాంతము గాక యో♦కాంతలార!
ఈ నాతి జన్మంబు♦చే నొందఁ దగు ఫలం, బీ నాఁడె కందమో♦యింతులార!
రాతికిఁ దొలిరూపు♦రమణఁ గావించిన, పదములఁ జూతమో♦పడఁతులార!
కను బరువైన శ్రీ♦కంఠు విల్విఱిచిన, కరము లీక్షింతమో ♦ కలుకులార!

తే॥ అనుచు నీటి యెద్దడి నొచ్చు - హరిణ చయము,విమల జల పూరముం గన్న-విధినిపల్ల
ఘువకుఁ బొలు జలముఁ బోలి.మనసు పఱవఁ, బట్టఁ బరుగిడు చందాన - బరుగు లిడిరి

ఉ॥ మానుగఁ దేరిపై నగర - మార్గమునం జను రాముఁ డప్పు త
న్నే నయనంబు లార్పక ర - హించి కనుంగొనఁ చున్న యట్టి కాం
తా నికరంబు కన్నులనె - దప్ప కెఱుంగఁగఁ జేసె నుత్తమ
జ్ఞానులు తన్ను కృష్ణుఁ డను - నామమునఁ గల యర్థ మంతయున్. ౧౦౯

చ॥ తలఁపును మించి యాతని ర - థంబు రయంబునఁ బోవ కిచ్చటఁ
నిలుచునుగాక యంచుఁ దరు - ణీ మణు లెల్లఁ దపించుచుండఁగా
నిలను దివంబుఁ గొల్చిన ర - మేశుని రాఘవు నెప్పుఁ గంటి ఱె
ప్పల కటు ధ్వాటనీక నిలు - చు దగు మానిని యెంతి ధన్యయో? ౧౧౦

చ॥ వలఁతి యొకర్తు స్త్రీత్వమును - నల్వయుఁ జిన్నెలు భూషణంబులుఁ
జెలివి తెఱంగు తేటయును - తేజము లజ్జయు మానసంబు స
త్కులము బలంబు గౌరవము - గోలతనంబును గాత్రముఁ స్వజా
వ లవము దక్కఁ దక్కినవి - పాయఁగ నిల్చెను పుత్రికాకృతిఁ. ౧౧౮

తే॥ కమ్మలం దాఁటి వెలుగొందు - కనులయందు, మబ్బులోలె నీరొడియంగ-మరుశరమ్ము
లెడము లే కెద గాఁడఁగ - వడఁకె నొకతె, మొగులు లేని మించనఁదగు-మొలనుపోలి

మ॥ అలినీలాలక లెల్ల తెప్ప లిడ కా - శ్యామాంగు మై యందమున్
గలయం గాంచుటఁ జేసి నీలిమము నా - కన్నుల్ తగం బొందెనో
కలుకుల్ కాటుక కన్నులఁ నిరిసి యు - త్కంఠఁ జిలోకించుటఁ
నలుపై యొప్పెనొ రాము మేను తెలియం - గా రాదు సుంతేనియున్.

మ॥ చిగురుం బోఁడులు రాముపై విరులు వ - ర్షింపంగఁ గందర్పుఁడా
పగిదిఁ వారలమీఁదఁ బుష్ప శరముల్ - వర్షింప నొక్కర్తనున్
జగతీనాథుని చండ శాసనము సీ - శ్యామాంగు చిత్తోన్నతిఁ
దగవు న్నేరక భీత నేత్రలకు బా - ధం గూర్చు వీఁ డెవ్వఁడే? ౧౧౬

చ॥ లలిత వరాంగి యొక్క తె య - లంకరణంబులు వీడి రాలఁగా
వలువ యొకండు మాత్ర కర - పల్లవ మందునఁ జిక్కఁబట్టుచున్
మలఁగుచు నిల్చె శిల్పకుఁడు - మాటలఁ బ్రేమల దాఁటి నిల్చు పెఁ
వలపునె ముద్దచేసి చెలు - వంబుగఁ దీర్చిన చిత్రమో యనఁ. ౧౧౭

ఆ॥ గెలుపు హింస గలుగు-క్రీగంటి చూపుల, చెలువ యోర్తు నొసలు-చెమ్మరింప
మనసు సొక్క నిలిచి-మఱి యొండు గానక, రాముఁ డొంటి యున్నె-చాలయనియె.

ఆ॥ మనసు కరఁగి యున్న-మగువ యొక్కర్త యీ, వంచకుం డెడంద - వచ్చి చొచ్చె
నెనుక కేగకుండఁ-గను త్రోవ మూసితి, నెజ్జ గధికోఁ బోదు-చేటి! యనియె. ౧౧౮

ఆ॥ ప్రతిమఁ బోలు నతివ ♦ రతిపతి శరములు; గణన గొనక రశన ♦ కంచుకంబు
ప్రీల వచ్చి నిలిచి ♦ ప్రేమమై రాము మై, యొప్పుగాంచు వారి♦నుఱిమి చూచె. ౧౦౭౦

తే॥ ఉత్సుకతతోడ నే తెంచి ♦ యువతి యొక తె, దీర్ఘ చపల నేత్రంబులఁ ♦ దేఱి చూచి
తృప్తివడి ప్రేమ గొని యెడ♦ తెఱపి లేని, లోని సంతాప మడరంగ♦లోని కేగె. ౧౦౭౧

ఉ॥ తోరపుఁ గేశపాశములు ♦ దొడ్డ కుచంబులు బల్ పిఱుందులున్
దూఱఁగనీక దట్టమయి - తోఁపఁగ, గన్నులఁ జూడలేక యు
వీరుని సారు గాంచు తమి - ప్రేరణ సేయ శుభాంగి యో ర్తి యిం
పారఁగ వారి కానుల బ - యళ్లనె వంగుచుఁ గాంచె నత్తఱిన్. ౧౦౭౨

చ॥ మదనుని నూన బాణములు - మానసముల్ గలఁపఁగ వీథులం
జెదరిన భూషణావళులు - చిందిన గంధము జాఱు మేఖలల్
కొదరిన తారహారములు - క్రొమ్మడి జాఱిన ప్రూసరంబులున్
బొదలిన చోట్లు దక్కఁ మఱి - పుట్టదు వేఱగు తా వొకింతయున్. ౧౦౭౩

సీ॥ భుజములఁ గనువారు - భుజములే కాంచిరి, పదములఁ గనునారు - పదుమె గనిరి
అజాను బాహుల - యందంబు గనువారు, వానినే తెప్పవా-ల్పకయె కనిరి
వాఁడి కన్నులు గల - వారిలో రూపంబు, పూర్తిగాఁ గాంచిన - పుణ్యు లెవరో?
తమ మతానుష్ఠాన - ధర్మంబు చొప్పున, చెప్పంగఁ బడు మహా - చిద్విలాసు

తే॥ పెక్కు-రూపులుతోఁపనో♦కొక్క-రూప, మొనరసద్భక్తిఁగాంచునో♦కొక్క-మత ము
వారిఁ బోలిరి వీక్షించు - వారలెల్లఁ, జారుతరమూర్తి రాము వి - హారవేళ ౧౦౭౪

క॥ తనుమధ్య యొకతె బ్రతుకుట, కనువుగ నతఁ డామె యెడఁద - నడఁగె జగములన్
దన కుట్టి నడంగించిన, ఘనాఘున నిభాంగుకంటె - ఘనులెవ్వారల్? ౧౦౭౫

క॥ చెలి యొకతె తేర్చి తొడినవి, గలగల మనఁ బూవు గెమ్మ - కరణి నరిగి యా
వల వలవల నేడ్చుచుఁ జె, ల్వుల చేతులలోన మరలె - భవనంబునకున్ ౧౦౭౬

క॥ గిరి నిభ ధనువును వి అచిన, కరిఁ జెఱకు విల్లు విఱిచి - కావఁగఁ దగదే?
వరవీర! దాసి ననియెన్, బిరుసు మనము గల యొకరు - బింకము చెడగన్. ౧౦౭౭

క॥ చెలి యొకతుక యనియెఁ దపఃఫల మనఁదగు రాఘవుండు - బండిం దిగి క
న్నుల యెదుట నిఱుకు త్రోవ, న్నిలిచిన యీ చేత కలయె? · నిజమొ?కపటమో?

క॥ కసకాంగి యొకత మదినే, తన దూతిగఁ గొనుచు నుసుఱు - తలరెడి చింతన్
వసజాక్షి జనకనందిని, మును ఘన తపములను చేసెఁ - బూనిక ననియెన్. ౧౦౭౯

క॥ పొచ్చెంబు లేని చిత్రపు, టచ్చనఁదగు పడఁతి యొకతి - యడలి బడలుచున్
నెచ్చెలి! యీ దృశ్యము మరుఁ, డచ్చముగా వ్రాసి యుంచ - నగునే?యనియెన్

కll హరిణాక్షీ యోర్వి యూరయ, నరునకు నీ లక్షణములు - నలువొందునే? శ్రీ
వరుఁ డితఁడు నిక్కమియ్యది, యరయఁగలరు కన్నులార - నినియెఁ జెలులతో.

కl, ఏనజాక్షీ తోడవ్రు లూడఁగ, మనసు కరఁగ వాడి యూరకొఁడు - మన పురమునకుం
జనుదెంచుట తొలఁ జేసిన, జనకు తపఃఫలమె యంచుఁ-జక్కఁగ బలికెఁ. ౧౧౮

కll కను లశ్రులు రాల్వ నొకతె, తన యొడ లొడికంబు వీడఁ - దపియించి యితం
డనుఁగులు మునులును విడివడ, వనటి దొలఁగఁ గలనునేని - వచ్చునె? యనియెఁ

కll జలదమ్మునఁ గాంచిమురియు నె, మలిబోలెం గనక లతిక - మది వల దాఁచం
దలఁచె, నది మారుఁ డెటిఁగెను, తలఁపుల మది దాఁచినట్లు - దాఁచునె మోమున్?.

ఆll వాలుగంటి యొకత - పూల పానుపుఁ జేరి, పిడుగు బ్రోఁత విన్న - పడగదారి
చాడ్పు మిట్ట యిఱుకు - చన్నులు చెమరింప, బుద్ధి చెడఁగ నూర్పు - పుచ్చుచుండె

తేll చెంగలువఁ బోలి యమృతంబు. చెంగలించు, సధరబింబ లిట్లులు లోన-నలయుచుండ్రి
సీత చేసిన వ్రతములు - చేయకుండు, వార లెటు లుండ గల రార్తి - వడయకుండ.

తేll ఒడలు చెమరించి ప్రాణంబు-లుడుకు నొకతె, నిమలుఁడగురాముఁడింతేని-ప్రేమతోడ
నొకరిఁ జూడఁడ తలఁపడ-యుబ్బు గొనఁడ, వలపుసుంతేని మదిలేని-వాఁడొ? యనియె.

చll పురమునఁ గల్లు పైదలులో - పూర్తిగ లెక్కకు మించినారు దా
శరథి శరీర సౌష్ఠవము - చాఁగురె! యెల్లయె లేనిదయ్యె నె
చ్చిరి చిరి కాతు మాత్ర మిఁక - జేయునదేమి?కరంబునందు పూ
శరములు వట్టిపో వయిచెఁ ♦జయ్యస మొగ్గ కటారి దూయుచుఁ గంఠా

తేll భువిని వెలఁదులకే గాక ♦ దివిని గలుగు, నారులకుఁ గూడఁ గలిగెను ♦ మూరు పోరు
లిచట నుండిన మన మద్ది ♦ యెఱుఁగ లేద, ఇచట విడిచిన శరములే ♦ యచటఁ దాఁకె.

తేll మోహమునఁజిక్కి-భ్రమియించు♦ముగుదలింద, ఱుండనొకతెనేనిగొనమి♦యొప్పునేమి
ఇతఁడుసనాస్యసియో?కాఁడు♦సతులపాలి, చెడుగుకొలకాఁడనుచునొక♦చెలువపలికె

తేll మఱుఁగు తాపము గల తను♦మధ్య యొకతె, కాలు సేతులు తూలఁగా♦సోలి పడియె
కనిన వార లయ్యో పాప♦మనుచు బదుకుఁ, గాక!యనినచించిరి మి త్తి♦తాఁకెననుచు

తేll యువతియొక్కతెయుయ్యల♦యూఁక వోలెఁ,గాళ్లుకాయలుగాయ న ♦ క్కమలనేత్రు
వెంటఁబడి కొంత దవ్వేగి ♦ పిదపమరలి, చేరె యింటి కిదెవ్వరు ♦ చేయు తీరు?

తేll ఉత్కటంపు మనోభ్రమ ♦ మొప్పు మగువ, లందొకతెమతియొక గోల♦నరసియుచట
నా మనముఁగూడఁగాంచితే♦నాతి!యనియెఁ,దలఁపువితీమాఱునెడసిగ్గు♦నిలుచునేమి?

కll ఇ న కులము వారు శరణం, బనఁ గాచిన వార లొనఁగి ♦ యసువులనేర్వ

వనితల యుసుఱులఁ గొను టీ, తని కెట్లబ్బె నని యొక్క ♦ తరుణి వచించెఁ. ౧౧౯౪

ఆ॥ సిగ్గుచేత నెలవు ♦ చెడిన చంద్రానన, హారుని ధనువు నితఁడు ♦ విఱుచు టెన్న
సీతకొఱకుఁ గాదు ♦ చేపడు టిలునిద్దె, వలఁతి తనము చూప ♦ వలచి యనియె.

ఆ॥ మేలి ప్రాణ వితతి ♦ తూలు నొక్కరుక, ఘోర ధనువు దాల్చు ♦ వీరు నెదుట
మారుఁ డిట్లు మమ్ము ♦ మాడాము సేసెడి, నెంత బల్లి దుండె♦యీతఁ డనియె. ౧౧౯౫

ఆ॥ వనిత లెల్ల రిట్లు ♦ వలవంత పాలుఁగా, నిమల మానసుండు ♦ వినుత గుణుఁడు
చేరెఁ గౌశికుఁడు వ ♦ సిష్ఠుఁడు నృపవరుల్, కూడియున్న కొలువు ♦ కూటమందు.

ఆ॥ రామునఁ డంత మెఱపు ♦ భ్రమియించు తీరున, హార వితతి చలన ♦ మంది చుండ
కాలమేఘ మొండు ♦ నేల వ్రాలు కరణి, చాఁగి శిరము వంచె ♦ సన్మునులకు. ౧౧౯౬

తే॥ ధర్మమును గావఁ బుట్టిన ♦ తాటకారి, మ్రొక్కి దీవించి వారు కూ♦ర్చుండు మనఁగఁ
బుష్ప శిల్పంబు గల దొక ♦ పొన్న గద్దెఁ, దమ్ము లిరుగడ నిల్వ ♦ మధ్యమునఁ బొల్పె.

క॥ నక్షత్రములు భజింపఁగ, బుక్షేశుఁడు మిన్ను వెలుఁగ ♦ నే తెంచు క్రియఁ
బక్షుల విభులు గొలువ న, వేక్షణ మండపము దశర ♦ థేశుఁడు చేరెఁ. ౧౧౯౯

తే॥ చేరి మునుల పదంబులు ♦ కోరి మ్రొక్కి, భూసురాశీఃపదములతోఁ ♦ బుష్పవృష్టి
గురియ నుచితాసనంబునఁ ♦ గూర్చుచుండె, నగవిభేదియు సిగ్గిలి ♦ మొగము వ్రాల్ప.

సీ॥ గంగరాజులును కా♦ళింగులు వంగులు, నంగభూపులును కు ♦ ళింగవరులుఁ
బాండ్యులు చోళు లా ♦ వంతికుల్ చేరులు, మాళవుల్ మాత్స్యులు♦మాగధులును
శకులు కొంకణులు సో♦మకులుచీనులుపుళిం, దులుతు రుష్కులును చై ♦ద్యులునుపార
వులు కటినాటి కృ ♦ పుల తెల్గుదొరలును, యాదవుల్ నేపాలు ♦ రాదిగాఁగ

తే॥ నాదిభూతంబుచేఁ గవి ♦ యంగఁబడిన, కడపటిది యగు పృథివిపైఁ ♦ గల సమస్త
రాజు లెల్లఁ గిరీట ని ♦ ర్భాజమానులు, లగుచు వచ్చిరి పెండిలి ♦ కలని లేక. ౧౧౯౯

ఉ॥ చక్కెరబోండ్లు వీచు వెలి ♦ చామరముల్ భువనంబు లెల్లెడఁ
నిక్కిన కీర్తి వృక్షమున ♦ నొక్కొను పల్లవ పంక్తియో యనఁ
మిక్కిలియు న్వెలింగె; బహు ♦ మేదుర వంశ రుతంబుఁ బోలి పెం
పెక్కిన వంశగీతు లెల ♦ యించిరి ముగ్ధలు తత్సభాస్థలిఁ. ౧౧౯౮

క॥ తన వంశంబునఁ బుట్టిన, జనకజ పెండిలిని సంత ♦ సంబునఁ గాంచం
జనుదెంచు చంద్రుఁడో యనఁ, దనరెఁ దశరథుని గొడుగు ♦ ధవళిమ మిగుల్చి.

ఆ॥ ఉన్న చోటనుండి ♦ రొదుగంగ స్థలము లే, కునికిఁ జేసి గొప్ప♦యుదధిఁ బోలి
జనము చేరి నిలువ♦జాలకు రాజ్యం బొక్క, పట్టనంబె యైన ♦ పగిది నొప్పె. ౧౧౯౯

తే॥ జనకరాజు కౌతుకమున ♦ సంపదలను, చల్లి సంతసించిన ప్రేమ ♦ జానకి యెడ
రాముసెడ బీదలందును♦రాజులందు, రాముఁడందును సమముగా♦వ్యాప్తి నొందె.

౨౦. అలంకారపటలము. (౪౩)

చ॥ ప్రతిమలు ప్రాణముం గొనిన ♦ పాటిగఁ ప్రేవల రాణు తొప్ప నా
తత విభవేంద్రుఁడౌ దశర♦థ క్షితిపాలుఁడు సంతసించు నా
తతిని వసిష్ఠుఁ డారసి సు ♦ ధా మధురోక్తుల నిట్లు వల్కె నీ
సుత నిఁకఁ బిల్వనంపుము య ♦ శోనయశ్శౌర్యధనాఢ్య! మైథిలా! ౧౧౭౭

క॥ అనవుడుఁ బ్రియ మానందము, తోనఁకఁగ జనకుండు చెలుల ♦ తోఁ బృథ్వీజం
గొని తెండన వారలు వడి, జని దాదుల కత్తెఱంగు ♦ జానుగఁ దెలుపన్. ౧౧౭౮

ఉ॥ ఆరుచు తప్ప లతులకు ♦ నందము గూర్ప నొనర్పఁబడ్డ యా
తీరున భూషణంబు లని ♦ తేటగు రూపముఁ గప్పునంచుఁ దా
మారయలేక తీయఁదన ♦ మంబుధివొన్నకుఁ గూర్చు కైవడిన్
సారుకు సారు గూర్చిరి; వ ♦ సుంధర యజ్జత గొన్నదే కదా! ౧౧౭౯

తే॥ రామచంద్రుని మై వన్నె ♦ రామ యెడఁద, నెరసి తీఁగలువాటి పై ♦ విరిసె ననఁగ
నొప్పు కప్పుఁ గొప్పుఁగ బూవు♦లొందఁ జెరివి, రంబుదంబున మందురా♦యందమంద.

తే॥ చుక్క లెల్లను తొగఁజేసి ♦ జుట్టినట్లు, నెత్తి నిండఁ బాపటబొట్టు♦నెత్తి కట్టి
యబ్జుఁ డనుక్రేపుఁగన్నమ♦బ్బనెడిపశువు, చాఁచునాల్క–నాఁగఁ దురాయి♦సనదరించి

మ॥ హార కోదండ శిఖండనుం డయిన వీ ♦ రాగ్రేసరుం డౌనె? ము
న్నురవౌ ప్రాణములుర్ దపింప వలచే ♦ నుట్టూట లూరించి నా
తరుణీత్వంబు గ్రహించువాఁడని యెడం ♦ దం జింత గావించు సుం
దరికిం దాల్చిరి యూఁగుపట్టి మది చం ♦ దం బందు తాటంకముల్. ౧౧౮౩

మ॥ బలజాతాళుల కెల్ల భవ్యమగు ల ♦ జ్జం గల్గు కంఠంబులం
దిలకంబై తగు నీమె కంఠమునకుర్ ♦ దీప్త ప్రభా భూషలుం
గలవే? మాపతి దాల్చు శంఖమె యిటం ♦ గల్యాణ రూపంబుతో
సలరె న్నాఁ జను కంఠమం దిడి రమా ♦ ల్యంబైన హారావళుల్

ఉ॥ పన్నుగ మింటి రిక్కలను ♦ వ్రావగఁ గూర్చిన కోవ యందమా?
వెన్నెల తేనిఁ జిల్చి తటి ♦ వెట్టి కుదిర్చిన మాల యందమా?
చెన్నగు లజ్జతో నెసఁగు ♦ చిర్నవు వెన్నెల పర్వె నందమా?
యెన్నఁగఁ దారహారము న ♦ యించిన పొందిక నేమనందుమో? ౧౧౮౫

ఉ॥ చిన్ని పదంబులన్ మెఱుఁగు ♦ చేరిన తమ్మికి రాగ మిచ్చు నా
యన్నులమిన్న మేనఁగల ♦ యందము చందము సౌరు మీఱి పే
రెన్నికఁ గన్న చన్నుల ప ♦ యిందగు హారము దాల్చినంతనే
మున్ను వళక్షమై పరఁగు ♦ ముత్తెము లెఱ్ఱన యయ్యె నయ్యెడన్. ౧౧౫

తే॥ అంగదంబులు దాల్చిన ♦ హస్తములకు, నుప్పలల్లార్చ మిఱుమిట్లు ♦ గప్ప పద్మ
రాగములు ముత్తెములు గూర్పఁ ♦ గ్రాలునట్టి, వెమరు గల్గిన సమత నొ ♦ ప్పి కొనవచ్చు

ఉ॥ రాగపుఁ గేలు దమ్మి రఘు ♦ రాము భుజంబులఁ దాఁక నోచి త
ద్రాగము నొందఁ బాత్రమయి ♦ రాత్రులలో ముకుళింపవంచు బా
గోగుల నెంచి చంద్రముఖు ♦ లొందగ మానికముల్ ఖచించుటన్
జేసుఱు మీఱు గాజులను ♦ చెల్వుగఁ దాల్చిరి సీత కంతటన్ ౧౧౬

చ॥ నెలఁత కుచద్వయం బనెడి ♦ నీలమణుల్ గల కుందనంపుఁ గుం
డల పయిఁ బుష్పవల్లి రతి ♦ నాయకు చాపము నేణనాభి సం
కలితముగా లిఖించి కడఁ ♦ కం బరమార్థముఁబోలె శంకచే
గలదని లేదనం దగిన ♦ కౌనును నొవ్వఁగఁ జేసి రెల్లరున్. ౧౧౭

తే॥ రంగు లీనెడు పట్టు వ ♦ స్త్రంబు గట్టి, రత్న ఝల్లరుల్ గల మొల ♦ త్రాడు చుట్టి
వివిధ కాంతు లాడలి నుండి ♦ వీచుచుండ, చెలులె భ్రమియించి నిలిచి రీ ♦ క్షింపలేక.

తే॥ లక్తకము లేకయే రాగ ♦ లహరి వీచు, పదములు శిరీషములకంటె ♦ మృదువులగును
వాని యందిడునందెలు ♦ వరుస మ్రోయు, మృదువులే మృదువులె మఱి ♦ మృదువులె యని

చ॥ సొరిది విషంబు మధ్యమునఁ ♦ జుట్టు సుధం గొని కర్ణమూలముల్
దారసియు వంచకత్వమును ♦ దొంగతికంబును లేక గోముగాఁ
బెరిఁగిన కన్నుదోయి నలి ♦ వేఁకులు నించిన యంజనంబొ? శ్రీ
వరుఁ డగు రాము మేని సును ♦ వన్నెయొ కాంచఁగ నేము నల్లనన్. ౧౨౦

సీ॥ అందమై విరిసిన ♦ చెందమ్మిలోన నిం, దీవరద్వయ ముప్ప ♦ తిల్లునేని
వానిపైఁ గ్రొన్నెల ♦ వంక నిల్చునయేని, తన్మధ్యమునఁ జుక్క ♦ తనరునేని
యెన యగు నని వచి ♦ యింపంగఁ జెన్నారి, త్రిభువన కన్యకా ♦ తిలకమైన
జనక కన్య నుదుట ♦ జానైన కస్తూరి, తిలకంబు దిద్దిరా ♦ తెఱవ లంత

తే॥ వివిధ మధు పాళి ముసరిన ♦ వివిధ వర్ణ, కుసుమ నిచయంబు మాలికల్ ♦ గూర్చియుంచి
తుఱిమి చెరివిరి మొత్తిరి ♦ మురువుగాఁగఁ, బొన్న పుప్పొడిఁ బోలిన ♦ పొన్ను ధూళి.

తే॥ నేతి దీపంబు చుట్టి ప ♦ న్నీరు పువ్వులు, చల్లి కుల దేవతల మ్రొక్కి ♦ తెల్లయావ
పాలు నొసట నుంచి పసారతి ♦ జడిసి వైచి, రక్ష కట్టిరి సీతకు ♦ రాజముఖులు. ౧౨౨

తే॥ చిల్క-లకుఁ బల్క-లను నేర్పు ♦ సీత చెలువ, మళులవలె, నాని చెలువలే♦వలపుగొనిరి
ఏమి చెప్పుదు నావింత ♦ యెంచి చూడ, యువతులకు యువకుల కుల్ల ♦మొండె కాదె?

చ॥ చెలువలు జానకీరమణి ♦ చెల్వును పున్నమ చంద్రుసట్లు క
న్నులఁ గని సొక్కి- సోలిరి; జ ♦ నుల్ పరికింపఁగ వాంఛ నీయమై
పొలఁతుల కొక్కొ-కంగమె ప్ర ♦ పూర్ణ మనోహర రీతి నొప్ప నా
చెలువములెల్ల నొక్క-యెడఁ ♦ జేరఁగఁ గాంచి భరింప శక్యమే?

ఉ॥ సంకు ధరించియ్ గమల ♦ సద్మము నొందియు నెల్లవారి హృ
త్పంకజమంచు చిత్రగతిఁ ♦ బర్వి తలంచిన యెల్ల చోటులం
బొంకముగాఁగఁ గానఁబడి ♦ పూరుష వర్యుని రాముఁ బోలె నా
సాంకవగంధి సీత యిఁకఁ ♦ జక్కఁగ వర్ణన చేయు శ్రొట్లగున్? ౧౧౬

చ॥ పరవిన మేఖలల్ పసిఁడి ♦ పాప ఫటంబు మొగంపు టండియల్
కరములఁ గంకణంబులు ర ♦ కంబుగ మ్రోఁగఁగఁ గీరవాణు ల
ప్సరసలఁ బోలు సుందరులు ♦ సారసగంధులు పెక్కు-మంది ని
ర్భర కుతుకంబు తో జనక ♦ రాజ కుమారిని గొల్చి చుట్టి రా. ౧౧౭

తే॥ గుజ్జులును గూనివారు స ♦ ళులును బలయ, మణుల మేల్క-ట్టునీడ నా♦మగువమిన్న
చుక్క-లందునఁ జందురు ♦ సొంపు దాల్చి, నవయకుండు జోతిం బోలె ♦ నడవసాఁగె.

తే॥ తన్ను గన్న భూదేవి యా ♦ తన్వి మృదుల, పాదములు నొచ్చునని నేలఁ ♦ బఱచినట్టి
నలు నా నొప్పు తన మేటి ♦ నగల డాలు, ముందు పరవఁగ సీత జా ♦ నొంద నడచె.

తే॥ వినుతి కెక్కి-న తనయాన ♦ మునకు నోడి, పడుచు లేచుచుఁ జను తెలి ♦ పఱుల వలె
నిరు గెలంకుల వెల్ల చా ♦మరము లొలయ, బ్ర్హ కాంతితోఁ జను బ్ర్హి ♦భాతి నడచె

తే॥ ఎల్ల లోకంబులందలి ♦ యిగురుఁ బోండ్లు, కంటి పాపయై యొప్పు నీ ♦ కన్య హావుసు
చూడ రామ వంశొద్యండు ♦ సూర్యుఁడె దిగె,నాఁగఁజనువితానము నీడ♦నడచివచ్చె

తే॥ మణి కలాపంబు చుట్టును ♦ మలసి వెలుఁగ, నడుమ దేహ కాంతి మిగుల♦నొరుచూప
మండలాకృతి వెలయంగఁ ♦ గుండలములు, కొను చలియింప నడచె న ♦ క్క-లికి మిన్న

తే॥ విరుల తావియు బంగారు ♦ మెఱుపు కాంతి, చందనపుఁ జల్లఁదనమును♦పొందియంచ
లచ్చరలు సుధ సిగ్గిల ♦ నవని పతులు, వఱలు రత్న ఖచిత మండ ♦ పమునఁ జొచ్చె.

తే॥ కల్పనాకర్త లేని యా ♦ గమ మనంగఁ, దగిన వలుఁద పాలిండ్లొప్పు ♦ మగువఁ గాంచి
స్త్రీలు పురుషు లెల్లరు వట్టి ♦ చిత్రములను, పోలి రాక్పక యూక్పక ♦ తూల పోక

తే॥ ఆమెయో? కాదో? యని శంక ♦ నందుచున్న, ఇనకులేశ నందను డామె♦ నెమ్మటఁగాంచె
వినము పుట్ట నిర్వోదించి♦ వెనుక నమృత,ముద్భ విల్ల హర్షాలు పురు♦హూతు రీతి ౧౧౩॥

తే॥ ముదురు చవి సుధఁ బెరిఁగిన ♦ పుణ్యఫలమొ, నాఁగఁ దగిన బింబాధర ♦ నా యెడంద
యందకాక వెల్వలను పెం ♦ పొంద నున్న, యదియొ! యని తలపోసె నీ♦లాబ్దతనుఁడు

తే॥ ఎలమి మా చేయు గురు తపః ♦ ఫలము వలన, మహిని రాముఁడై పుట్టెను♦మాధవుండు
అతని ప్రేముడి పత్నియౌ ♦ నబ్జనిలయ, సీత యని వసిష్ఠుఁడు సంత♦సించె మదిని.

తే॥ కోసలేశుండు జానకి ♦ కొమరు గాంచి, యేడు దీవుల నేలిన ♦ వాఁడనైన
నేఁడు తత్ఫలరూపంబు ♦ నియతితోడ, దైవ మొసఁగె నం చమిత మో♦దంబునొందె

ఉ॥ నైవళవీణఁ బోలు బలు ♦ నాణెపుఁ బల్కులు గల్గు సీత యా
త్రోవను పోవఁగా దశర ♦ థుండు మహర్షులు తక్కఁ దక్కు వా
రా వనితామణిం గనిన ♦ యంతన మ్రొక్కిరి వారి డెందముల్
దైవమ యంచు నెంచెఁ; దను ♦ ధర్మ మ్మెడందకు లోఁకువే కదా! ౧౧౩౯

చ॥ విసివి సరోజముల్ విడిచి ♦ వేడ్క విదేహ గృహంబుచేరు నా
వసుమతి పుత్త్రి మాన్యులకు ♦ భక్తిని వందన మాచరించి పెం
పెసఁగఁగఁ గోసలేంద్రునకు ♦ నిచ్చను మ్రొక్కి యనంతరంబు సం
తసమున బాష్పముల్ వదలు ♦ తండ్రికడన్ వసియించె గద్దియన్ ౧౧౪౦

తే॥ ఈమె లక్ష్మియే యగు నిజ ♦ మితఁడు గిరిశు, వర శరాసన మున్నేల? వలయునేని
యేడు కొండల విఱువంగ ♦ లేఁడె యనుచు, నిరుసు వంటి వసిష్ఠ ము ♦ నీంద్రుఁడెంచె

ఉ॥ వేడుక వింటి నెక్కిడుట ♦ విర్చుట చెప్పఁగ నాలకించియున్
బోఁడిమి యందె సందియము ♦ పొందిన సుందరి శంక వీడి లో
వీడని రూపమున్ గనుచు ♦ వెల్వలి రూపము కంకణంబులన్
వాడుకచేఁ గుదిర్చెడు నె ♦ పంబునఁ గాంచెఁ గటాక్షవిశిఖలన్. ౧౧౪౨

తే॥ లీలఁ గ్రేఁగంటి చూపుల♦డాలు వోయి♦భ్రాంతి రాముఁడన్ జలధి జీ♦వనముగొనియె
దక్కుసుధ పూర్తిగఁ దానె♦త్రావినట్లు, లోడలు పొంగారె మెల్లన♦నూర్పు వెడలె. ౧౧౪౩

చ॥ తన మది నున్న వంచకుఁడె ♦ తథ్యము చాపముఁ ద్రుంచె నంచు నా
జనకజ లోని దుఃఖమును ♦ చయ్యన వీడను జన్మ దుఃఖ కా
రణ మగు మాయఁ బోలి తగు ♦ జ్ఞానముచేఁ దనలోనఁ దన్నుఁగాం
చిన జని ముక్తినొందు క్రియఁ ♦ జెందె నొకానొక ముక్తి నామెయున్

తే॥ విమలకీర్తియౌ దశరథ ♦ విభుఁడు వేద, విదుని కౌశికుఁ గాంచి మహా ♦ వినుతచరిత
జానకీ రాములకుఁ బెండ్లి ♦ జరుగఁదగిన, శుభ ముహూర్త మదెప్పుడో ♦ చూడుఁడనఁగ

సీ॥ వాలుగల్ మిడియుచుఁ ♦ బాఱఁగ్రుమ్మటచేత, శిఖరి మత్స్యంబులు ♦ చేరి దుముక
నెనుముల మొదడును ♦ పృష్ఠముల్ వ్రీలంగ, కొఱమీలు పాళలు ♦ విరియ దుముకు

చుండు సుక్షేత్రముల్ ♦ దండిగా, గలిగిన, కోసల ... నాథ!క్రొఱతలేసి
శుభ ముహూర్తము కేపె ♦ సొంపారు సని గాధి,తనయుండు పల్కఁగాఁ♦దగు నటించు

తే॥ జేఁడు లెల్లరు మ్రొక్కఁగాఁ ♦ వీడుకొలిపి, భూరి వాద్య ధ్వనులు భువి♦బోరు కొలుపఁ
మునులకుఁ మ్రొక్కి వారల♦యనుమతిఁ గొని, దశరథుఁడు లేచి విడిదికిఁ♦దరలెనంత

ఆ॥ అంచయూన సీత ♦ యరుదుగా నెదఁబాయ, హేమ సౌధమునకు ♦ రాముఁడరిగె
విభులు మునులు వారి ♦ విడుదుల కేగిరి, మేరువున మటంగె ♦ సూరుఁడంత ౧౧౮౭

౨౧. కల్యాణపటలము. (౧౦౪)

క॥ స్థిర యశుఁడు మిథిల నాయకుఁ, డరు దారఁగ నుపచరింప ♦ నాబాల ధరా
వర మొడలితోడ నిర్జర, పురిఁ జేరిన భాతి మోద ♦ ముం బొందె నట౯ ౧౧౮౮

సీ త త హ త హ .

క॥ భరియింపరానివెరవున, విరిగి దగ గొన్నవారు ♦ వెదకి జలేజా
కరము గని త్రోవ లేమిఁ౯, సురుఁగు దశం బొందె సీత♦ సుడివడు మదితోఁ౯ ౧౧౮౯

క॥ కొలమీఁటు రాతిరీ! యబ, లల వంచన నేఁచు వారి ♦ లం గలరొకో౯ !
తెలవాఁ బ్రియుఁడు రాఁడో!, తెలవాఁటము దుఃఖ జలధిఁ ♦ దేర్చుము నన్నుఁ౯.

క॥ మునితోడఁ గూడి చనుదా, మునితోడంబోయి మరలఁ ♦ బొడగానవ యీ
తనితో వత్తువె? మఁమా!, మనుతోడుఁ౯ నదలియుంట ♦ మరియాదయొకో.౧౧౯౧

క॥ తాడిపయి చక్రవాకీ!, యేడు సముద్రములఁ బోలు ♦ నీరాతిరి నా
కీడునఁ జనదే? యాఁబుడిఁ, గూడుదువే యొంటిఁ బాసి♦కోఁబోలి యయో! ౧౧౯౨

క॥ వాఁడిమి కొడిమల పోఁడిమి, వేఁడిమితో నగ్గలించు ♦ వెన్నెల! దొసఁగే
నాఁడు గన కాత్తిచే నా, నాఁడుం గృశియించు వారి ♦ నలఁచుట తగవే? ౧౧౯౩

క॥ తావికిఁ జల్లఁదనమునకుఁ, దావలమఁడు మలయ గుహాను ♦ తారు పయిర యఁ౯
మావన్నె మెకమ! యెరకై, వే వచ్చితె? కోఁ బలనెడి ♦ వెన్నెల విరియఁ౯ ౧౧౯౪

క॥ తెరువునఁ దిరుగుచు నొకరుఁడు, నెరవిఁ పెను కాల మేఘ ♦ నిభ దేహుఁడు నఁ౯
బత్తిచె నిసి పగలు వీడక, వర వంశ్యులు కన్నెల కడ ♦ వటులుట తగవే? ౧౧౯౫

క॥ ఎడ యమ్మఁదగని పనులఁ౯, దుడుకఁడు నిర్దయుఁడు వాని ♦ దోర్యగళంబుఁ౯
దడవఁ జనఁ దగదు; నల్లని, కడలి యపారంబు; రాత్రి ♦ కడచను నొక్కోఁ?.౧౧౯౬

తే॥ పాటులా తగ్గుటయె లేదు ♦ పగలు రాదు, కూరుకా లేదు నిసి వోదు♦కోర్కి విడదు
నుల మునొవ్వివదలదు♦నసుఁచనదు, నిట్లు కుందుట విధియే మొ♦యెఱుఁగరాదుం

తే॥ అమలజలధి! నీవును కంకణములు జాఱఁ, బడుచు లేచుచుఁ గార్శ్యంబువడసియెల్ల
వేళలందు నిద్దుర లేక ♦ వేఁగుచుందు, కన్యవో నీవు? మరునిచేఁగలఁగినావొ?గగిర్

రాముని యుత్కంఠ.

క॥ అని యీ విధమగు పలవర, మున నొగులుచు సొమ్మసిలుచు ♦ ముగువ యటుండక్
ఘన నిభుఁడగు రాముఁడు తన, మనమునఁ దలపోసె నిటు ♦ మలఁడి గొనుచుక్.

తే॥ మున్నె కాంచి వీడక రెండు ♦కన్నులనెడి,వ్రాఁత కలములు నామదిక్ ♦వ్రాసె;మరలఁ
గనియు సుషమాంబునిధి దరి♦గానని తి,మించుఁగనువారుమఱియొండు♦గాంచుటెట్లు?

తే॥ జానకీ ముఖమే యైన♦చలువ జేఁడ!, కామ బీజంబుఁ బండించు♦కలువ జేఁడ!
యేమి యీకార్య పద్ధతి?♦యింత యెఱుఁగ, వేల?నాయెడ బంధువై ♦యెనఁగరాదొ?

తే॥ ప్రాణముల వెలువడ నీడ్చు♦రామ కనుల,కరణి నిరులును పరవెను♦కొఱఁతవడక
విభుఁడు రణభూమి మరణింప♦విఱిగి పాఱు, వీరవరుని యపఖ్యాతి♦విధము దోపఁ.

చ॥ వన హరిణంబుఁ బోలు వర ♦ వర్ణినితోఁ జను మానసంబ! పో
యిన యదె పోక యంచుఁజని ♦ యెంచవడేలొకొ? దారిదవ్వా? మ
న్నన గల చోట నిల్చుటలు ♦ న్యాయమె కాని యనాదరంబు గాం
చిన యెడ నిల్చి చెల్లిదము ♦ చెల్లునె సన్నట విస్మరించుటల్. ౧౧౬౩

ఉ॥ కన్నులనుండి నిప్పుకలు ♦ గ్రక్కు భుజంగము కోఱలక్ విషం
బెన్నఁగ నుంట నిక్క మది ♦ యెల్లెడఁ దెల్లమ మున్నె యిట్లొనా
కన్నుల చూపులందు నెస ♦ కంబుగ మానసమందుఁ బర్వినక్
బన్నుగ నేఁచుచుండునది ♦ భామిని కన్నుల చూపులోనిదే. ౧౧౬౪

శా॥ లీలోద్యానములుక్ బ్రకల్పిత గిరుల్ ♦ క్రీడా విరామ స్థలుల్
కేళాకూళులు చంద్రశాలలును లె ♦ క్కింపంగఁ బెంపారి హే
లా లోలాక్షి చరింప నుండినను వా ♦ ల్లభ్యంబుతో నామదిక్
వాలాయంబు వసించుచున్నది మజే ♦ వస్త్యంబు నిచ్చింపదుక్. ౧౧౬౫

తే॥ రాముఁ డిట్లు లుల్లమున వి♦రాళిఁ గొనుచు, నుండ సీతా వివాహమ♦హోత్సవంబు
రేపె నగరమెల్ల నలంక♦రింపుఁ డనుచు,భేరీ రవములఁ జాటింపఁ బడియె. ౧౧౬౬

పురాలంకరణము.

ఆ॥ ఘోషణంబు వినుచు ♦ గుములయి పెద్దలు, పిన్నవారు స్త్రీలు ♦ వేగిరపడి
పరుగువాఱువారు♦పనిచేయువారు నై, యపుడు పురము కడలి♦ననుకరించె. ౧౧౬౭

అ॥ రామవిభుఁడు జనక ♦ రాజపుత్రిని పెండ్లి, యాడు కొఱఁగి చూడ ♦ నరుగుదెంచె
ననఁగ నిరుల తెరను♦మొనసి గెంటుచు నిరుం, డేకచక్ర రథము♦నెక్కి వచ్చె. ౧౧౬౮

సీ॥ తోరణ స్తంభముల్ ♦ తొర నాటువారును, వానికిఁ గై సేయఁ ♦ బూనువారు
మంగళ పూర్ణ కుం♦భంబు లెల్లెడ నిల్పి, వలువలు సవరించి ♦ యలరువారు
మందిరాంగణములఁ ♦ జందనాదులు చల్లి, కవచముల్ కై సేయఁ ♦ దివ్వరువారు
విప్ర దీనానాథ♦వితతికిఁ జెట్టంగఁ, జెలఁగుచు వంటలు ♦ సేయువారు

తే॥ము త్తైములభూషలనుదాల్చి-మురియువారు,మణులతొడవులధరియించి-మలయువారు
పై ఁడి సొమ్ముల వహియించు-పడుచువారు, పూలచే నలంకారముల్ - పూనువారు.

సీ॥ చందనంబు నగురు-గంధంబు పీథులఁ, జల్లుచు నందంద - జరుగువారు
విరులఁ జల్లుచు వేడ్క-ఁదిరిగెడువారును, సాంబ్రాణి పొగవేయ - సాగువారు
ముత్యాల జాలరుల్ ♦ ముంగిళ్ల ఁ గట్టువా, రనఁటి బ్రహ్మాకులఁ గట్ట - నలరువారు
వివిధ వాద్యంబులు♦వినఁగ మూఁగెడువారు, మణిదీపములఁ గాంచ♦మలయువారు

తే॥ తిన్నియల రత్న పాలికల్ ♦నిద్దువారు, రిక్క-లట్లు పండిట మణుల్ ♦ చెక్క-వారు
మించుఁ బోలు దీపంబుల ♦ నుంచువారు, దీపములకుఁ గై సేయంగఁ ♦ దివ్వరువారు.

ఆ॥ వజ్రమణులు వెలుఁగు ♦ పచ్చల మేడలఁ, డెక్కె-ములను వెలయఁ ♦ జెక్క-వారు
బండ్లపైన విరుల♦పల్లవంబులు పండ్లు, నిండఁ గొంచుఁ దెచ్చి♦నింపువారు ౧౧౭౧

సీ॥ కలపంబులను మేన♦నలఁదుకొనెడువారు, వెలువయా వలువల ♦ వెదకువారు
తుఱుములందు విరులు ♦ తుఱుముకొనెడివారు, తిలకముల్ నొసళ్ళుల ♦ దిద్దువారు
మాలికల్ మెడలందు ♦ తాలుచువారలు, నధరంబులకుఁ గావి ♦ యద్దువారు
కనులకు సొగసుగాఁ ♦ గాటుక యిడువారు, లత్తుక పదముల ♦ కత్తువారు

తే॥ కుండలము లెండ గాయఁగా♦గొఱవ యాట,లాడువారును కైసేయు♦నపుడుఁ బ్రణయ
కోపముం గొను వేళలఁ♦గొదరి విద్రుచు, వానిఁ గొని వీథులం బాఱ ♦ వైచువారు.

తే॥ ఏనుఁగులకుఁ గై సేయంగ ♦ నెలయువారు, తేజులకు బాగు సేయంగఁ ♦ దివ్వరువారు
స్యందనంబుల కందంబు♦ సలుపువారు, బిరుద చిహ్నంబులం దాల్చి♦తిరుగువారు.

తే॥ వైభవంబులతో నృపుల్ ♦ వఱలువారు, వేద ఘోషల నిప్రులు ♦ వెలయువారు
వైణికుల గాన సుధఁ గ్రోల♦శ్రేణులైన, వారు వెల వెలందుల యాట♦ గోరువారు.

తే॥ రాజ మకుట ఖచిత రత్న ♦ రాజు లొరసి, కంఠ తారహారంబులు ♦ గదిసి రాలు
మణుల పొంధూళి యచ్చటి ♦ మండపముల, నగరి వాకిటఁ గుప్పలై ♦నెగడుచుండె.

ఆ॥ అరిగ లెండగాయ ♦ నసులు వెన్నెల గాయ, ద్విరదములను పోలి ♦ తిరుగువారు
చెలులు నటన లభ్య♦సించువా ర్చిఱునవ్వు, చేత జీవములను♦చిద్రుచువారు. ౧౧౭౬

తే॥ అమిత కాంతుల నగపడు♦నయ్యుఁగానఁ, బడక ప్రతిఫలించుటఁజేసి ♦ పుడమిజనులు
నమరులుంగూడసురపురి♦యదియొయిదియొ,యనుచుభ్రమగొనిదిక్క-ల♦నరయువారు

ఉ॥ తేరులమీఁద బండ్లపయిఁ ♦ దేజులపై మణి గీప్తు లొప్పు నం
బారుల లోనఁ గాల్నడను ♦ బల్లకులందు జనంబు లెక్కఁకుఁ
మీఁక్రి సరోజనేత్రలు స ♦ మృద్ధ సుధాధరలుఁ సుమధ్యలుఁ
సారవచోవిలాసినులు ♦ సామజ యానలు చేరి రొక్కెడఁ. ౧౧౭౮

తే॥ తారహారముల్ ధరియించు♦వారు రత్న, హారముల్ విచ్చి పిసరెడు♦ వారు పూలు
పెక్కు వగల జడలఁ గ్రుచ్చి ♦ పెక్కువగల, చీరలం గట్టు వారలు♦నై రి స్త్రీలు.

తే॥ మిథిల నిండిన సంపద♦మేదినిపయి, నొక్కఁ-చోఁ గాంచఁగా నిట్టు♦లొప్పు టరిది
పాకశాసను పట్టాభి♦షేక వేళ, నమరపురిఁ బోలె నొప్పారె ♦ సప్పురంబు. ౧౧౭౯

దశరథాదులు వివాహ మండపము చేరుట.

తే॥ ఎల్ల యెఱుఁగంగ నరుదయి ♦ హిమగిరివలె, నున్నతంబయి మైథిలి ♦ యుద్వాహమున
కెల్ల సామగ్రి నిండిన♦ హేమ రత్న, రచిత మండపంబును దశ♦రథుఁడు చేరె. ౧౧౮౧

తే॥ నిండి తెల్లని గొడుగు వె♦న్నెలలు గాసె, నించు మించు నగల రాసు♦లెండ గాసెఁ
దేంట్ల గములు గీతమ్ములు♦తివిరి పాడెఁ, దురగ ఖురధూళి యెగసి యం♦బరము గప్పె

తే॥ నీరదమువోలె మంగళ♦భేరు లులిసె, శంఖములు మ్రోసెఁ గాహళ♦సమితి మొరసెఁ
బ్రాఁజదువుల ఘోషణములు♦రాత్రివేళఁ, గొఱలుచుండు పారావార♦ఘోషమాఱె

తే॥ కరి తురగ రథ నికరముల్ ♦ వరుసదీరి, నడచుచుండఁగ సామంతు ♦ లెడము లేక
నిరతముం గొల్చువారలు♦నియతి నరుగ, నింద్రుసేవించు వేల్పుల ♦ యెసక మెసఁగె.

తే॥ అట్లు చేరవచ్చిన కోస ♦ లాధిపుండు, రత్నమయ హేమ పీఠిపై ♦రమణ నొప్పె
మునులు నృపులు గూర్చుండిరి♦జనకుఁ డపుడు, బంధు వర్గంబుతో మంట♦పంబుచేరె.

క॥ నృపులును మునివరులును వే, లుపులు జనులు హంసయాన ♦ లును నెఱియంగా
నపుడా పెండిలికూటము, ఏపులంబగు మేరుశై ల♦విధమున నొప్పెన్.

తే॥ మేఘములుగ్రహతారకల్ ♦మెఱుములుఱుము, లొకటమండలయుగళంబు♦నొప్పుమిగిలి
బమ్మచేసిన యండగో ♦ళమ్మ నెనసె, మయవినిర్మిత తన్మణి♦ మండపమ్మ.

క॥ మునులును నృపులును విబుధులు, జనములు నడఁగంగ నచటి ♦ సభ బ్రహ్మాండం
బును లోఁగొని యడఁచిన వి,ష్ణుని సల్లని కడుపువోలెఁ♦జూడఁగ నొప్పెన్.

క॥ జగములె ప్రేరేపఁగ నిం, బుగఁ జేరె జనంబు లనఁగఁ ♦ బొగడఁగ నగునే?
జగములు వేఁడుటవలన భు, జగ శయనము వీడు నతని ♦ చరితము వినుఁడీ.

రాముఁ డలంకరించు కొనుట.

తే॥ సప్తసాగరములనుండి ♦ సప్తపదుల, నుండి తెచ్చిన నీట శా ♦స్త్రోక్త విధిని
మంగళ స్నాన మొనరించి ♦ మహిత రీతిఁ, బీత చీన వస్త్రము రామ♦విభుఁడు తాల్చె

తే॥ అజుఁడు మొదలుగఁ దృణముపర్యంతమెల్ల,జీవులు దవులుపెన్మాయఁజిల్చియవల
మరలిరాకుండుపరమమ్మఁదొరయఁజేయు,తనదుతికునామమునుదుటఁదానుఁదాల్చె

క॥ యతివరులకు నాకర్ణా, యతనేత్రల నొసఁగి పెండ్లి యమరిచి తపముల్
స్తుతమతిఁ జేసిన యినకుల, పతులు గొలుచు మొదటి వెలుఁగు భక్తిక్రమొక్కెన్

క॥ పొనుఁగువడు తపము ధర్మము, పున రుద్ధరణమ్మ్ము సేయఁ బొడమిన కరుణా
తనుఁడు తన మేన జలదము, నెససిన వెన్నెలనఁ కలప మింపుగ నలఁదెఁ. 1137

తే॥ కడలి మంగళ కర పూర్ణ కళలు గలుగు, తొగలఁజెనిఁ బూచిన దనఁ దగిన పగిది
సిగను క్రొవ్విరుల్ చుట్టి ప సిండి సరులు, పూలమాలిక లెసకంబు పొసఁగఁ బెట్టె

క॥ రేయిం బగటుం బడు మరు, దాయము గని యిందుఁ డినుఁడు దౌత్యము గొని యా
తోయలి తోయము చెవ్వలం, బోయి తెలుపు చెలువు నెనయు పోఁగులఁ దాల్చెన్

తే॥ శ్రీగళుఁడు పెనుజడయందు చిన్న చంద్ర, కలనుధరియించె నదియేటి కార్యమనుచు
పూర్ణ దివ్యకాంతిసమితి పొలుపు మిగుల, దిద్దె నన పేరపట్టంబు తిలకమూనె. 1138

తే॥ చక్రమును వెను దవిలిన శంఖ మఁగఁ, దగిన కంఠమునందు ము త్యాల సరులు
సీత మందహాస రుచులు చేరి మదిని, వెలికి నుబికిన వల నొప్పి వెలయుచుండెఁ.

తే॥ వజ్రములు మచ్చ లట్టులు వలులుచుండ, పద్మరాగ దీప్తులు వహ్ని వలె వెలుంగ
నంగిదంబులు మును మంద రాద్రిఁ జుట్టి, పట్టి కవ్వపుఁ దరిత్రాటి పనుకరించె.

తే॥ ఆణి ముత్యాల ముప్పేట హార మొప్పె, జగము రక్షించు దీర్ఘ భు జముల నడుమ
పుజ్జగింబుల కీతఁ డొది మూర్తి యనుట, కొప్పినట్టి యభిజ్ఞాన ముంచురీతి. 1139

తే॥ వచ్చి వేఁడిన వారికి నిచ్చుకొఱకు, గల్పకంబు కాంచన రత్న కంకణములఁ
బూవుఁ గొమ్మల నుంచిన పొందు దోఁచి, దర్శనీయములైన హస్తములు వెలిఁగె

ఆ॥ కమల నిలయ లచ్చి కాణాచి యగు నురో, వీథి మునందు మెఱయు సరులచయము
మెఱుఁగు లడర నొప్పు మేఘుంబు నడుమను, మెఱుచు నింద్ర ధనువు తోయమండె.

ఉ॥ చేరుటకుం దొలంగుటకుఁ జెల్లిన విజ్జుల తెల్వి పోల్కిఁ బై
జేరిన యుత్తరీయ మెసఁ జిందు దయాకృతి కంఠమందు నా
వారిన తారహార నిభ మంది వెలార్చిన కాంతిఁ బోలి వి
స్తారముగాఁగ లచ్మికి వ శంబగు మొమ్మునఁ దోఁచెఁ బేరిఱొ. 1140

తే॥ చెయరాని ప్రభాకరు చెన్ను దాల్చి, యున్న మొ మ్మున ముప్పేట జన్నిదంబు
గ్రహగణములను దెల్పలేని మూ ర్తిత్రయంబు, రూపమిదియెఱుఁగుఁడని తోఁపనొప్పె.

ఉ॥ అక్కము పక్కముఁ మిగుల ♦ నంగగు బంగరు రంగు లీనఁగా
నక్కటి రత్న బంధనము ♦ నందలి మేరువు ప్రజ్వలించె వే
ఱొక్క జగంబు దాని కజుఁ ♦ డొక్కఁడు వెల్వడ నాభియందు స
మ్యక్కనకాంబుజంబు పొలు ♦ సందఁగఁ బూచిన దన్న సంచున్. ౧౨౦౮

ఆ॥ అలవి డెలుపఁ గాక ♦ యమిత గంభీరమా, సీల వారి రాశిఁ ♦ గేలు సాఁచి
పాల కడలి యలమి ♦ పట్టిన విధమునఁ, డెల్ల పట్టు వలువ ♦ తెలియఁ గప్పె. ౧౨౦౯

తే॥ ముత్తెముల నీలముల కాంతి ♦ మురువుసూపఁ, బసిఁడికాసియలోఁగత్తి ♦ పరఁగఁజెక్కి
ముత్తెసరముల గుత్తులు ♦ కత్తిపక్క, బాల భానుకాంతుల సీన ♦ వ్రేల విడిచె. ౧౨౧౦

తే॥ రత్నకాంతులు, కాంచు నే ♦ త్రముల కాంతి, నిండఁగ, ననూనశిల్పము ♦ నెరయుమకర
ముఖముగల దంతపుంబిడి ♦ మొనసిమెఱుపు, లలినిమెఱసిదిక్కులయెల్లఁ ♦ గొలిచిచూపె

చ॥ పరవిన రూపముం గలిగి ♦ పద్మజు నండము గొల్చు టింక నె
ట్లురవగు నంచు నొక్కొకటి ♦ యుం దగ విఘ్నము గూర్చు పోలిక
మెరయుచు నేరు నారసి క ♦ నుంగొన శక్యము గాని శిల్పముం
బొరసిన వీరమద్దియలు ♦ పొందగు నందెలు కాళ్ల శోభిలెన్. ౧౨౧౨

తే॥ వేయి మాణిక్యదీపముల్ ♦ వెలుఁగు భుజగ, రాజు సైజను యోగని ♦ ద్రను సురాళి
వేడ వీడిన రాముఁ డి ♦ వ్విధము తన్నె, పోలు నొక యలంకారంబు ♦ పూనె నపుడు.

మ॥ అరవిందాసన ముఖ్య మూర్తులకు నా ♦ ద్యంబై మునేంద్రాళికిం
బరమ ప్రాపకమై జగజ్జనకమై ♦ భవ్యంబు సేవ్యంబునై
నిరతా నంద మయంబునై యెసఁగు నా ♦ నిత్యాత్మయే వచ్చి యీ
నర రూపంబునలంకరించి కొన న ♦ న్నా! తెల్ప శక్యంబొకో? ౧౨౧౩

తే॥ అమిత గో భూ హిరణ్య దా ♦ నాదికములు, సజ్జనులకు బీదలకును ♦ సరసులకును
విరివిగా నొనరించుచు ♦ వేద ధనులు, వినుతి సేయ రాఘవుఁడు స్యం ♦ దనమునెక్కె.

తే॥ గుండు బంగరు టిరుసును ♦ వెండి చక్ర, ములును వజ్ర మయంబులై ♦ వెలయునడిమి
భాగమును చుట్టు రత్నముల్ ♦ ప్రజ్వలింప, రాము రథము మా ర్తండుని ♦ రథముఁబోలె

తే॥ మంచి లక్షణములు సూక్ష్మ ♦ మతిని తెలియఁ, దగుజనంబుబలంబునం ♦ దమువెలంకు
వొలయఁబురుషార్థములఁబోలి ♦ వెలయుతురగ, ములుజగత్ప్రభు తేరికిఁ ♦ బూన్పఁబడియె

తే॥ నరుణు కైవడి నొగలపై ♦ భరతుఁ డెక్కి, మోద బాష్పాంబుమిశ్రిత ♦ ముఖముతోడ
కశను చేకొని రథ చోద ♦ కత్వ మూనె, నిరు డెసల నిల్చి కవలు చా ♦ మరలు వీవ.

చ॥ అమరిన పొందికంగలుగు ♦ నందముచే నటు లయ్యెనేమొ? శాం
త మనసుచేఁ దలంచుటను ♦ తప్పక యప్పుడొప్పె నేమొ? స

త్యము నెఱుఁగంగ లేము తగి ♦ నట్టుల యయ్యోడుఁగాక! యయ్యోడం
దమి గొని చూడ నెల్లరు స ♦ దా యనిమేషత దాల్చిఁ రిమ్ముగన్.

తే॥ జగములను హింస సేసి నా♦శంబు గనక, యున్న పాలసుదిండులపాటు♦లొబ్బిడయ్యె
నేఁడె యని వేల్పు కూటంబు ♦ నిండు వేడ్క,నచ్చరలఁ గూడినటియించె♦నిచ్చకొలఁది

తే॥ పుర పురంధ్రులు విరులను ♦ గురిసినారు, పసిఁడి వలువలు రత్నముల్ ♦ విసరినారు
రాము చెలువంపు సుధఁ బ్రేమఁ ♦ ద్రావిరేమొ? వారి చేఁతకు వేఱేది ♦ కారణంబు?

ఆ॥ తమకుఁ గల వొసంగి ♦ తాల్చినవియు నిచ్చి, వారి తీరుగా ను ♦ దారుఁ గన్న
నారు లమిత మొసఁగి ♦ నార లందపు మేనఁ, గలుగు సొమ్ము లూడ ♦ నిలిచినారు.

ఆ॥ నృపులు మద కరీంద్ర ♦ నిచయంబువలెఁ జుట్టి, నిలువ దశరథుండు ♦ నెలవుకొన్న
కూటమందు చేరెఁ ♦ గోదండపాణి మే, రువును చేరు సూర్య♦రూపు దోఁప. ౧.౨౧౯

చ॥ వరదుఁడు తేరినుండి దిగి ♦ ప్రక్కలలో నిరుగేలు ప్రేమమై
భరతుఁడు లక్ష్మణుండు దయి ♦ వాఱఁగొనన్ సముదీర్ణులౌ మునీ
శ్వరుల కెఱంగి తండ్రి పద ♦ పంకజముల్ దల సోక మ్రొక్క యం
దఱకును మేని యందము ను ♦ దారత విందులు సేయుచుండఁగన్. ౧.౨౨౦

సీ॥ పై నొక్క ధనువును ♦ వాలుగలను క్రిందఁ, గలిగి పూర్ణేందు మం ♦ డలముఁ దాల్చు
నెట్టని సుమలత ♦ యింపైన స్తనకుట్మ, లములతోఁ దేరిపై ♦ నమరి తూర్పు
దెసఁ బుట్టినదివోలెఁ ♦ దేజరిల్లెడు సీత, తొల్త సుధాంబుధిఁ ♦ దోఁచి మరల
ధరణి నవతరించి ♦ తరువాత నొకమల, యొద్దఁ బుట్టిన దన ♦ నొప్పె పెండ్లి

తే॥ మండపము చేర వేల్పులు ♦ మగువఁ గాంచి, మరల రాముని గని సుధా ♦ మథన వేళఁ
బొడము లక్ష్మి వెన్నుని మెడఁ♦బూల మాల, వైచునాఁటికంటెను సొంపు♦వఱలె ననిరి

తే॥ జగతి జనములకంటె ని ♦ ర్జరులకంటె, నాగలోక వాసులకంటె ♦ నాఁటి మొదలి
వెలుఁగు జానకి పెండ్లి ♦ విభవ మెల్ల, వాక్పతికినైన వర్ణింప♦వలను పడునె? ౧.౨౨౨

తే॥ ఇంద్రుఁ డింద్రాణితో మింటి ♦ కేఁగుదెంచె, భవుఁడు చనుదెంచెఁ దనిలి ♦భవానితోడ
బ్రహ్మయే తెంచె బ్రాహ్మితోఁ ♦ బ్రమదమంది, జానకీ రాముల వివాహ♦సరణిఁజూడ

క॥ వడుగులు వైదికులును వెను, కడలి కరణిఁ జుట్టి రాఁగఁ ♦ గార్యంబును బ్రా
వడువున నడప వసిష్ఠుఁడు, వడి నుపకరణములతోడ ♦ వచ్చె ముదమునన్. ౧.౨౨౪

ఆ॥ తండులములు పఱపి ♦ దర్భల నుంచి స్థా, పమును శాస్త్రవిధుల ♦ నమరఁజేసి
పుష్పములను చల్లి♦పూజించి హోమాగ్ని, నిరవు గొల్పి కార్య♦మెల్ల జరపె. ౧.౨౨౫

ఆ॥ పెండ్లి వేదియందు ♦ ప్రేమంపుఁ దోడగు, భూమిజాతతోడ ♦ రామ విభుఁడు
కూరుచుండ వారు♦కొమరొందఁ గలిసిన, భోగ యోగములను♦పోలియుండె. ౧.౨౨౬

తే॥ శ్రీవరుఁడు లక్ష్మితోఁ బోలెఁ ♦ జెలఁగి నీవు, సీతతోఁగూడి భుసి చిరం ♦ జీవి వగుచు
సమ సుఖంబుల సనుభవిం ♦ పుమ యటంచు, జనకరాజు రామునిచేత ♦ జలము విడిచె

కం॥ విప్రాశీరావములు వ, ర ప్రమదా విజయ గీత ♦ రవములు రాజేం
ద్రప్రవరవంద్యులగు విబు, ధ ప్రకరాశీస్సుతోడ ♦ దరములు మొరసెన్ ౧౨౨౮

తే॥ వేలుపులు కురియించిన ♦ పూలవాన, పుడమిపతులు చల్లిన పైఁడి ♦ పూలవాన
తక్కువారలు విసరు ము♦త్యాలవాన,గలిసి యాభూమి గగనంబు♦కరణిఁదోచెఁ ౧౨౨౯

తే॥ రాముఁడప్పుడు శ్రద్ధ మం♦త్రము పఠించి, యగ్ని కాహుతిగాఁగ నా ♦ జ్యంబు విడిచి
జానకీ మృదు కిసల హ♦స్తంబు తనదు, దీర్ఘబాహువు చాఁచి మో♦దించి పట్టె ౧౨౩౦

తే॥ తివిరి హోమకార్యము తీర్చ్చి ♦ దీర్ఘ భుజుని, వెంట నగ్నిని వలగొను ♦ వేళ గోల
సీత మఱు పుట్టువునయందు ♦ జీవమును శ,రీర మనుగమించిన యట్టి♦క్రియను దోచె.

చ॥ మురువగు కంకణంబు క్రియ ♦ ముప్పురి రక్ష ధరించి యున్న య
గ్గిరి భుజుఁడుఁ విదేహ జన ♦ కీర్తిత కన్యయు హోమకార్యముల్
హరువుగఁ దీర్ప జానకి న ♦ యంబుగఁ ద్రొక్కుచు సన్నికంటి సం
దిరవుగఁ బూజలం గొని ర ♦ హించు నరుంధతిఁ గాంచె ప్రమొక్కుచున్.

తే॥ చేయఁదగువానిఁ బూర్తిగాఁ ♦ జేసి సంత, సంబు నొందిన మునులకుఁ ♦ జాఁగి తెలచి
దశరథుని పదంబులకు స♦ద్భక్తి ప్రమొక్కి, సీతతోడ శ్రీరాముఁడు♦చేరె మేడ. ౧౨౩౩

తే॥ చిందములుప్రమోసె, భేరులు♦ చెలఁగె వేద, గోష్ఠి వెలసెఁ బొ స్త్రీములుపె♦క్కులు పఠింప
బడియె వందిమాగధనుతి♦ బలిసె సురల, కలకలంబులు మిన్నందెఁ♦గడలి పొంగె ౧౨౩౪

తే॥ కన్నతల్లి ప్రేమముకం కుఁ♦గడుఁ బ్రియమునఁ, దన్ను గాంచు కై కేయి పా♦దములకెఱఁగి
జనని చరణంబుల శిరంబు ♦ చాఁచి ప్రమొక్కి, నెమలమతి సుమిత్రకడను ♦ వినతుఁడై సు

తే॥ మురుగుర పాద పద్మంబులు ♦ మూర్ధమునకు, భూషణంబులుగా సీత ♦ ప్రమొక్కుఁ బంత
వారిఁ గని వార లుబ్బ రీ ♦ వారిజాస్య, రామునకు మేటి తొడప్రగాఁ ♦ గ్రాలు ననుచు

కం॥ కొమెరెను గౌఁగిలి గొని తమ, కొమరునకుం దగిన దార ♦ కువలయమున సీ
యమ దక్కఁ గలదె యనుచుం, దమ మనములు కనులు దనియఁ ♦ దడవిరి ప్రేమన్

కం॥ అలవి యఱ నిష్కములు వలు, వలు దాసీజనము నగలు ♦ వర దేశంబుల్
వెలఁదుల దేపత యగు ని, యలికేశిని పొందుఁగాక ♦ యని యిచ్చి రొగిన్ ౧౨౩౮

శా॥ సీలాంభోనిధిఁ బోలు నొక్క కరుణో - న్నిద్రాబ్ధి శాస్త్రాంబుధిన్
వేలం గాంచిన విజ్ఞ వాక్ర్కమమునన్ ♦ ప్రబేమాంబుధిన్ గొంచు నా
శ్రీలక్ష్మీం గల పూర్వపుం గలశవా ♦ ర్ధిన్ శేషశయ్యాభమా
లీలా తల్ప గృహంబు చేరెఁ బెను బా♦ళిన్ సంభ్రమోత్కంఠతోన్ ౧౨౩౯

తే॥ మానవాసంబునం దుత్త - రానుషంగ, దినమునందు సహస్రాభి - ధేయ సింహాల
పెండ్లి నడపి నసిష్ఠుండు - వేద విధిని, మంగళంబు వరిలు హో - మంబు చేసె. ౧౨౦

తే॥ నెనము లేని విజయశీలి - నృపవరుండు, నాదు తమ్ముని బిడ్డల - మోద మలర
రాము తమ్ముల కిత్తు మా - రాము లేక, యనుచు నడిగినప్పుడ నిశ్చ - యంబు చేసె. ౧౨౧

తే॥ జనకుఁడు కుశధ్వజుఁడు సైమ - ముగ నొసంగ, *లక్ష్మణాఖ్యుఁడూర్మిళను కే - ల్వ్వాటు భరతుఁ
డుద్వాహం బొడె మాండవి - నుస్నిహించి, కొనియె శ్రుతకీర్తి శత్రుఘ్నుఁడను - గుణముగ.

తే॥ అన్ని పెండ్లిండ్లు జరిగిన - యవల దశర, థుండు కూర్చియుంచిన కీర్తి - యొండుదక్క
దక్కు రూపవస్తువులెల్ల - ధారవోసెఁ, గోరువారు కోరిన వానిఁ గోరినంత. ౧౨౩

చ॥ నరపతి యిట్లు దానము లొ ♦ నర్చి యమేయ ముదబ్ధి మున్గి యే
ర్పఱచిన శాస్త్ర విశ్రుతియు ♦ బాధతపంబును గల్గు సన్మనీ
శ్వరులఁ గుమారులం గలిసి ♦ బాంధవ ధర్మముతోడ నుండె న
ప్పురమున మెల్ల మెల్లఁగనె ♦ పోయెను గొన్ని దినంబు లచ్చట. ౧౨౪

౨౨. పరశురామ పటలము (౫౦.)

తే॥ సీతయునురాముఁడును సము♦చితసుఖంబు, లొందుచుండఁగౌశికమని♦డెంద మలరఁ
గని యమోఘ వాక్యముల దీ ♦ వన లొసంగి, కృత మనోరథుఁడై హిమ♦ గిరిని చేరె.

క॥ ఒకనాఁడు దశరథుఁడు కౌ, తుకమునఁ బురి కేగఁదలఁచి ♦ తోడనె సేనా
నికరమునఁ గాజ్ఞ యిడి రా, జకులము సేవింప బయలు ♦ సాగె రథమునన్. ౧౨౫

చ॥ బలియుఁడు కోసలేశ్వరుఁడు ♦ బంధుర బాహు చతుష్టయంబు నా
నలువురు పుత్త్రులుం దమ జ ♦ నంబులతోఁ బరివార సంఘముల్
గొలుచుచు రా విదేహ జన ♦ కూటము ప్రాణము వీడు దేహమున్
బలె ఘన దుఃఖవార్ధిఁ బడు ♦ మార్గము వట్టుఁ గుతూహలంబుతో. ౧౨౬

తే॥ తండ్రి ముందేగ జనుల డెం ♦ దంబు లెల్లఁ, దన్ను వెన్నంట నడుమను ♦ తన్ను పోలు
నను జులుం జేరి రా మించు♦నంద మొందు, జానకిం గూడి రాముఁడు ♦చనుచునుండె.

చ॥ నడవఁగ నెమ్మి మున్నగు వ♦ న ద్విజముల్ కుడిప్రక్క వచ్చె న
య్యెడమను ముందుగాఁ జనుచు ♦ నెడ్డము వచ్చెను వాయసాదు ల
వ్వీడువు గ్రహించి దారి నొక ♦ పాటి నిరోధము గల్గునంచు భూ
పుఁడు తసి యున్న తంపు రథ ♦ మున్నిలుపఁ జెల్విచ్చి యత్తఱిన్. ౧౨౯

తే॥ ఒక్క దైవజ్ఞు రావించి♦యున్న రూపు, నొత్తి పలుకు మనంగ నై ♦ మిత్తికుండు
భూవరేణ్య! నట్లొక కొండ♦వోలె వచ్చి, మంచువలె వీడి శుభమగు♦నంచుఁ బలికె.

---

* ఊర్మిళాదులు మువ్వురును కుశధ్వజుని కూఁతులని మూలము,

చ॥ శిరులను పాఱఁదోలు జిగి ♦ నెఱ్ఱి జడల్ గలవాఁడు గొడ్డలిక్
గరములఁ గల్గువాఁడు సడ ♦ కల్ గల మేరువ్రఁ బోలువాఁడు చి
చ్చురలు కను ల్లలాఁ డసవి ♦ యొప్పగు పల్కులవాఁడు మేలి బం
గరు మయమైన వింటి నెస ♦ కంబుగ మూఁపునఁ గల్గు నాతఁడున్.౧౨౫

తే॥ ఉదధిలోఁ బ్రభంజన హతి - నురలు కలము, పగిది జగములు గడగడ - వడఁక దిగ్గ
జమ్ము లట్టులె స్తంభించి - సొమ్మసిల్ల, జలధి లోలో నుడికి పొంగి - నిలుక దప్ప.

చ॥ సురలు కకావికల్ వడ వ - సుందర నింగికిఁ బైన నిల్పనో?
ధరణి సమస్త జీవ్రులను ♦ దండధ రానసమందు చొన్పనో?
దురుసున నింగిఁ గూల్పనొకో? - దొడ్డ వ్రణంబు ముఖంబు వ్రీల నె
త్తురు క్రియఁ గన్నులం గనలు - దోఁచి వెలింబడ హేతు వేమొకో?

చ॥ సమరమె ముఖ్యవృత్తిగ భు - జస్థలిఁ గ్రాలు పరశ్వధాగ్రధూ
మము వినుగప్ప భాస్కరుఁడు - మార్గ మెఱుంగక రిచ్చవోవ సం
ద్రమునఁ గలట్టి బొడబ ము - దగ్రత నుప్పర మంట లేచి లో
కములను బూది సేయు గమ - కంబున వేఁడి వెలుంగు పర్వఁగ.౧౨౬

ఉ॥ జానువు లంటు బాహువులు - చాఁగి దిశ ల్గొలువ్ వలంకులం
దాని తుఱుంగలించెడు జ - టాగ్రము మిన్నుఁ జెంగలింప న
చ్చో నెలయ్ గనంబడ వ - సుంధర తోయము వహ్నిగాలి వి
న్నానము లై నశింపఁ బ్రళ - యోద్ధత రుద్రుని భంగిఁ బొంగుచున్.

మ॥ చతు రంభోధి పరీత భూతల మహా ♦ సామ్రాజ్య ధౌరేయుఁడా
కృతవీర్యాత్మజుఁ డన్ పృథూత్కట తరు ♦ శ్రేష్ఠం బుదంచద్భుజా
యుత సాహస్ర సుశాఖమున్ విదళన ♦ వ్యాపారముం జేయు నా
తత విఖ్యాత కుఠారమున్ గురు భుజ♦స్తంభంబునం బూనుచున్.౧౨౭

తే॥ నింద నొందిన భూలోక ♦ నృపకులంబు, నిరువదొకమాఱు ఖండించి♦నియతిఁ బాడి
పొలమునందలి కలుపును ♦ దొలఁచి రక్త, నదుల నొంటిమై మునుఁగు బెట్టిదపుజెట్టి

ఉ॥ ఓరుపు రూపుగొన్న క్రియ ♦ నొప్పు తపంబును మందు నగ్ని నా
నీరన గల్గువాఁడు తన ♦ యెట్టెదురన్ బుయిలోడి ప్రక్కకున్
దాఱు కుమారుపైఁ గనలి ♦ దర్పితుఁ డై విహగాళి యిమ్ముగాఁ
దూఱెడు నట్లు కొంచమలఁ ♦ దొల్చిన ముల్కలెతెంగి నట్టిఁడున్.౧౨౮

తే॥ ధరణీధరములు క్రుంగ సంద్రములు పొంగఁ, జేయు వలఁతి భార్గవుఁ డటఁ♦జేరునంత
నక్షుదుగా రాముఁ♦గన్న య♦న్నరవరుండు, కతిను రాకకుఁ గత మెఱుంగక తపించె,

తే॥ నేన భయపడి తడఁబడి ♦ చెదరి పఱవ, బొమలు ముడినడఁ గనుల ని ♦ ప్పుకలు రాలఁ
బిడుగువోలె గర్జించి గం♦భీరుఁ డైన, రాము చెంతకు వచ్చె భా♦ర్గవుఁడు కడఁక.

చ॥ అతులిత భక్తిసంభ్రమ వ-యంబులు తొల్కఁగ జామదగ్న్య నా
క్షితిపతి యాతిథేయము ర-చింపఁగ డాసి తదీయ పాద సం
గతముగ శీర్ష మూన్చినది - గంబడ కుగ్ర లయాగ్నిఁ గ్రక్కుచున్
దత భయద స్థితిక్రసుగుణ-ధాముని రాముసి గాంచి యిట్లనున్. ౧౬౬

చ॥ ఎఱుఁగుదు భగ్నమైన గిరి - జేశుని చాప బలంబు పూర్వమే;
యెఱుఁగఁగఁ గోరి వచ్చితి మ - హీశ్వరపుత్త్రిక! యంగదంబులక్
మెఱసెడు నీ భుజంబు బలి - మిక్క మునుక్షత్రియ కంఠనాళముల్
తఱిఁగిన మద్భుజంబులఁ దో - లంగదు తీఁటయు రాఁ గతం బిదే.౧౬౭

చ॥ అనవుడు భూపుఁ డిట్లను భ - యంబున నుల్లము గ్రుంగ ధారణిక్
మునుమిడి గెల్చి తిచ్చితివి - పొందుగఁ గశ్యపమూని కో మహా
మునివర! నీకు లెక్క-యె, త్రి - మూర్తులు? మర్త్యులనంగ నెంత? ఈ
తనయుఁడు నాదు జీవములు -దప్పక నిన్నభయంబు వేఁడెదన్. ౧౬౮

చ॥ చెడుమతిఁ బాపకర్మములు - చేసిన దుష్టులు వధ్యు లౌదు రీ
బుడుత ముదాతిరేకమున - బుద్ధి చెడం గొఱగామి చేసెనే?
పుడమి బలిష్ఠతోఁ దవిలి - పోరినఁ గీ ర్తి లభించుఁ గాక యీ
బడుగులతోడఁ బోర బల - వంతుల చేవ ఫలంబు గాంచునే?. ౧౬౯

ఉ॥ కొమ్మని భూమి కశ్యపున - కుం దయచేసి జగత్ప్రపాలక
త్వమ్మున భరింప వీడిన కృ - పాకర! వీడుమ యిట్టిచేఁత నే
మమ్మున మానవావళిని - మానుగఁ గాచెదు తోడ్తపట్టఁ గో
పమ్మును మాని తీవు పిద-ప్ప వహియించుట పాడి యౌనొకో?. ౧౭౦

చ॥ పలువురు గేలిసేయ నొక - పఱుము నూని గురుత్వ మొందు నా
బలము ఫలం బొసంగునొకో? - పాడియె యయ్యది? ధర్మపద్ధతిన్
నిలిచి వహించు సయ్యశమె - నిర్మల సత్త్వమనంగ నొప్పు; శూ
రు లనఁగఁ దగ్గ వార్ కొక - రుక్ బల మందురె దీని నెయ్యెడన్?.

చ॥ పగతుఁడు కాఁడు వీఁ డితని ♦ ప్రాణము వోయినఁ జుట్ట పక్కముల్
వగగొని పోరులుక్ మిగుల ♦ వందురి యెల్లరు వెంబడింప నే
నెగులున జీవముల్ విడుతు ♦ నిక్కము కింకరు నన్ను నాకులం
బగులక కావు మార్యవర! ♦ యంజలితో శరణంబు వేఁడెదన్. ౧౭౨

చ॥ అని యిటు వేఁడు కోసల జ ♦ నాధిపు పల్కులు లెక్క సేయకే
కనుల మిడుంగుఱుల్ చెదరఁ ♦ గట్టలుకక్ వడిఁదేతి చూచి రా
మని కడ కేగఁ బ్రాణములు ♦ మొత్తము శావులు దప్ప మించుఁ గాం
చిసఁ భుజగమ్ము లేవఁ బతి ♦ చేయున దెయ్యది లేక యుండఁగన్. ౧౬౬

తే॥ హాని యగు దశరథుఁ డిట్లు♦మతి చెడంగఁ, దనకు నాగతి కానుంట ♦ దలఁప లేక
హర ధనువు బలహీనత ♦ నందు చరిత, పల్కఁ దొడఁగె రామునితోడ భార్గవుండు.

తే॥ మేరు సారంబు దినకరుఁ♦ నేరు కాంతి, పాటవము దైర్ఘ్యమును విఱు♦వంగరాని
చేవ గల రెండు పిండ్లను ♦ చేసె మున్ను, తేర్చి విశ్వకర్మ యనెడు ♦ దేవ శిల్పి. ౧౬౭

తే॥ ఒక్కచాప ముమాపతి♦ యొగి గ్రహించె, రెండవది త్రివిక్రముఁడు వ ♦ రించికొనియె
నేయ దా రెంట మిగుల బ ♦ లీయ మనుచుఁ, ద్రిదశులందఱు చేరి వి ♦ రించి నడుగ

క॥ జలజాసనుఁడును వేల్పుల, తలఁపు గొప్ప దనుచుఁ దలఁచి ♦ తగ వొక్కటి వా
రలకుఁ బొడ మించి యాధను, వులఁ గొని కడు నలుకఁ బెద్ద ♦ పోరఁగఁ జేసెన్.

తే॥ ఇరువులను రెండు చాపంబు ♦ లెక్కఁ వెట్టి, జగములెల్ల నిలుక దప్పి ♦ బెగడుగుడువ
బవర మొనరించుచుండఁ గ ♦ పర్ది విల్లు, చేవ చెడుటయుఁ గని మది ♦ శివుఁడు కినుక.

తే॥ మరలఁ గలనికిఁ గడఁగ ని ♦ ర్జరులు నడుమ, నిలిచి వారించి రంతట ♦ నీలగళుఁడు
తన శరాసన మింద్రు హ ♦ స్తమున నునిచె, ఋచిక ముని కిచ్చెఁ దనవిల్లు♦ శ్రీవరుండు

తే॥ ఋచికుఁ డొసఁగె మా తండ్రికి ప్రియముతోడ, నతఁడు నాకిచ్చె నీవింటి ♦ నమర నీవు
వంచితేని నీ సద్గతు లె ♦ వ్వరును లేర, నేను నీతోడి యుద్ధంబు ♦ మాను వాఁడ.

చ॥ మొదటనె చేవ పోయినది ♦ మూలను పడ్డది త్రుప్పు వట్టి ప,
ట్టు దొలఁగి యున్న దానిని పు ♦ టుక్కునఁ ద్రుంచుట దొడ్డ చేఁతయే?
పదరక దీని నెక్కిడుము ♦ పాయదు ప్రాఁత చలంబు నామదిన్
మదిమది నున్న శాంతనిధి ♦ మజ్జనకుం బొరిమాల్చు దుష్కృతిన్. ౧౬౯

చ॥ ఇరువది యొక్క మాఱులు మ ♦ హీతల మెల్లను చుట్టి రాజుల
దరమిడి గొడ్డట స్నఱుకి ♦ తద్రుధిరమ్మున శాస్త్ర పద్ధతిన్
జరపి పితృక్రియల్ పిదప ♦ శాంతి వహించితి నేడ్చి కొల్వ మా
యురె పిడి వక్క వోదు; మది ♦ నుత్తల పెట్టితి విట్లు బాలకా!

చ॥ కలఁకుల గెల్చి యిమ్మహిని ♦ కశ్యపమూని కొసంగితిన్ విరో
ధుల కుల మార్చితిన్ గొలఁది ♦ దోఁపని పెందప మూచరించితిన్
బలువిడి శూలి చాపమును ♦ భగ్న మొనర్చిన ప్రోఁత నా శ్రవం
బులఁ జొరఁ గిక్క వచ్చితిని ♦ పోటరివే నిది వంచు పోరెదన్. ౧౭౦

చ॥ అనుటయు మందహాస రుచు ♦ లాననమువాక శోభఁ గూర్ప న
య్యినకుల వీరుఁ డిమ్మనుచు ♦ శ్రీశుని ధర్మమునుఁ గొంచు జామద
గ్న్యుని హృదయంబు భీతిమెయిఁ ♦ గ్రుంగ స్వదోర్బలమొప్ప వంచి కో
పనుఁ డగు వాని గాంచుచు న ♦ పార కృపారస ధాముఁడిట్లనున్. ౧౭౯

ఉ॥ రాచకులంబు మాలిచిన ♦ రక్కసి వైనను మేటి బోడకుం
దోఁచి తపస్వి వేషమును ♦ దొడ్గితి గాన వధింపఁబూన నా
రాచము నాకరంబునఁ దొ ♦ డంగిన నూరక పోవ దింక నీ
వే చెపుమా బిరాన గుఱి ♦ యెయ్యది దీనికిఁ జూపుమా యనన్ ౧౮౦

చ॥ ఎఱుఁగ కొనర్చు దోషము స ♦ హింపుము కావుము దేవదేవుఁడం
చెఱిఁగితి నెల్లప్రాణులకు ♦ నీశుఁడ వాది వనాదివై స నీ
కుఱవుఁగ నిందువాళి ధను ♦ వుంకువ సేయఁగ నెత్తుసంతలో
విఱుగుట యబ్బురంబె? యది ♦ వేడుకఁ బట్టుటకేని చాలునే? ౧౮౧

తే॥ పురుష మోహన! నీవిటు ♦ భువన రక్ష, పొంటె నవతరించుకతనఁ ♦ బొందె జగము
నెమ్మదిని నే నొసంగిన ♦ నీదు విల్లు, నీ బలంబున కుఱవు గా ♦ నిదియె సుమ్ము. ౧౮౨

తే॥ కూర్చు నాశుగమ్మునకు నా ♦ గొప్ప తపము, నాహుతిగ నొసంగితి నన ♦ నపుడు చేయి
వదులు విడువ నస్త్రం బేగి ♦ పరశురాము, తపముపూర్తి వారుకొని య ♦ త్తఱిన మరలె

తే॥ నీల జీమూత నిభ గాత్ర! నిగమ వినుత, పాత్ర! పరిశుద్ధ సుగుణ చ ♦ రిత్ర! నీవు
తలఁచు కార్యంబులొనఁగూడఁ ♦ గలవు నాకు, సెలవె యని భార్గవుఁడు మ్రొక్కి ♦ తలఁగెనచటు

తే॥ అంత రాముండు పంచేంద్రి ♦ యక్రియాలి, తొలఁగి పోలిన తన తండ్రిఁ ♦ దఱిసి తడవి
మ్రొక్కి దుఃఖ సాగరమున ♦ మునిఁగియున్న, యతనికిం జూపె సమ్మోద ♦ మనెడు వేల

ఆ॥ తెలిసి తేఱి వంత ♦ దొలఁగ నిబ్బరమగు, నుబ్బు గలిగి లేచి ♦ యుర్విపిభుఁడు
అరిది దుఃఖ జలధి ♦ దరిఁజేరి దరిలేని, మోద వార్ధిలోన ♦ మునిఁగిపోయె. ౧౮౬

ఆ॥ కటికి పరశురాము ♦ కార్ముకంబును గొని, యాని నోర్చి నిలుచు ♦ నఘు విరాము
రాము నలమికొని శి ♦ రంబు మూర్కొని నమ్ము, బాష్ప కుంభ వారి ♦ నాడఁ జేసె.

చ॥ నయముగఁ చిన్ననాఁటనె రయ ♦ నర్చిన యద్భుత పౌరుషోచిత
క్రియల జగత్త్రయం బొకప ♦ రిం గమకించిపఁ జేయఁగూడునే?
అయమనయంబులం జలుపు ♦ ప్రాణులకుం దగినట్లు లీలఁడి
మ్మయి మఱుమై యొసంగెడు ర ♦ మాపతియే యని యెంచె నెమ్మదిన్.

తే॥ విరులవానతో వచ్చిన ♦ విబుధులందు, వరుణుఁ గిని క్రూర ఘోర చా ♦ పంబుగాంచు
ముషుమని యిచ్చి తన వార ♦ లాశ్వసింపించి, బలయు రాముఁ డయోధ్యకు ♦ వచ్చినేరె.

తే॥ చేరి ప్రేమంబుతోడ వ♦సించుచుండ, దశరథుం డొకనాఁడు మో♦దమున భరతుఁ
గాంచి దైవవశమున ఘ♦టించినట్టి, విషయ మొక్కటి దాఁ దెలి♦పింపఁదొడఁగె.

తే॥ తనయ! నీ తాత కేకయ♦ధరణి ధవుఁడు, నిన్ను చూడఁ గోరినవాడు♦ నెమ్మితోడ
పోయి రమ్మని యానతి♦ సేయ నతఁడు, మంచిదని తండ్రి చరణ ప♦ద్మముల కెఱఁగి

తే॥ మొససి రాము పాదములకు♦ మ్రొక్కి యతని, కన్న వేఱు ప్రాణంబు♦లే♦ కున్నకతన
ప్రాణముల వీడి గాత్ర మ♦వ్వలికిఁ బోవు,విధిని భరతుండు రాముని♦వీడిచనియెఁ దా♦

తే॥ మేనమామతో భరతుఁడు♦ మేనితోడి, నీడవంటి శత్రుఘ్నుండు♦ తోడ రాఁగ
స్యందనం బెక్కి యేడు వా♦ సరము లరిగి, యరయ సొంపైన కేకయ♦పురము చేరె.

చ॥ భరతుఁడు చన్న పిమ్మట నృ♦పాలుఁడు ధర్మపథంబునఁ జనుల్
జరుగఁగ దగ్గ పద్ధతిని♦ సత్పరిపాలన సల్పుచుండఁగా
సురల మహా తపఃఫలము♦ చోద్యము గావున మిక్కుటంబుగా
జరిగిన దెల్ల దెల్పెదము♦ శ్రద్ధమెయిఁ వినుఁడీ మహాత్మకుల్. ౧౮౯౮

బాలకాండము సంపూర్ణము.

శ్రీ రామచంద్రార్పణమస్తు.

శ్రీ

కంబరామాయణము — అయోధ్యాకాండము

౧. మంత్ర పటలము. (౯౯)

సీ॥ రాజు రెండవ భార్య ♦ రాముని పినతల్లి, కుబ్జయూ మంథర ♦ కొడిమ నేయ
రాజ్యంబు వీడి య ♦ రణ్యంబు సేరి స, ముద్రంబు దాఁటి స ♦ న్మునిసురేంద్ర
మానవావళి యిడు ♦ మలు తీర్చు శ్రీపాద, ములు గల శ్రీరామ ♦ భూవరుండె
మూలప్రకృతిఁ దోఁచి ♦ భువనంబులందు వ్యా, ప్తిం బొందు పాంచ భౌ ♦ తికములై న

తే॥ జంగమ స్థావర పదార్థ ♦ సమితి యందు, మేను ప్రాణముల్ ప్రాణ వి ♦ జ్ఞానములును
గూడియున్నట్లులోనిలిఁ ♦ గూడియుండు, నాత్మయనిపల్కుచుండ్రు మ ♦ హాత్ములెపుడు ౧

తే॥ రాజవర! నీవు భూమి పు ♦ త్త్రికున కొసఁగి, దుష్కరతపంబుసేయంగఁ ♦ దొడఁగఁదగిన
కాల మిదియని చెవిఁజేరి ♦ లీలఁ దెలుపు, కరణి జెవిమూలమున నర ♦ గాన నయ్యె. ౨

తే॥ ప్రాణికంటకుఁడైన రా ♦ వణుఁడు సేయు, పాపఫల మప్డు పలితమై ♦ వచ్చిచేరె
నఁగ నరసిన నరపు న ♦ రాధివరుఁడు, ముకుర మందున నొకనాఁడు ♦ మొనసికాంచె

ఆ॥ శంఖ కాహళాది ♦ శబ్దంబు లంభోద, లీల మెరయఁ జామ ♦ రాలు బెరయ
మానవేశ్వరుండు ♦ మంత్రాంగ సభ కేగె, మనము సంచలించి ♦ మలఁగుచుండ. ౩

ఆ॥ ఏఁగి పిదప నృపుల ♦ నెనలేని చుట్టాల, సంగడీండ్రఁ బ్రేమ ♦ సాగనంపి
యెనర జగము గావ ♦ యోగనిద్రవహించు, విష్ణువనఁగ నొంటి ♦ వెలసియుండె. ౪

ఆ॥ పూర్ణచంద్రుఁ బోలు ♦ ముక్తాతపత్ర మా, కసమునంట విభుతఁ ♦ గ్రాలుభూపుఁ
డమర గురునిపోలు ♦ నసదృశ మంత్ర వృ- ద్ధులను సభకు సంతఁ ♦ బిలువఁబనిచె. ౫

తే॥ అనని విభునకు రక్షచే ♦ నాజ్ఞ చేత, దైవమనుచు భావింపంగఁ ♦ దగిన వాఁడు
మూర్తులందున నాలవ ♦ మూర్తియనఁగఁ, దగు వసిష్ఠుఁడు రాజ స ♦ దంబు చేఁగె. ౭

సీ॥ వంశమూలంబైన ♦ ప్రాఁతదనంబును, విద్యానవద్యత ♦ నెలయువారు
కార్యఫలంబును ♦ కడు చెడు గొనరిన, మాధ్యస్థవృత్తి నే ♦ మఱనివారు
కోపాదులం దెగఁ ♦ గోసి కడిందియూ, సద్ధర్మ పద్ధతి ♦ జరగు వారు
జరిగిన యదిగొని ♦ జరిగెడు దాని నూ, హము సేయఁజాలు కు ♦ శాగ్ర మతులు

తే॥ అదియుఁ గర్మానుగుణముగా ♦ నైనదైన, మార్పుఁదగు పట్టుపలగల ♦ మార్యగుణులు
కులమునకు ననురూపమూ ♦ గుణముగలరు, *చమరమృగమునుపోలుమూ ♦ నముగలారు. ౮

---

* ఒక పెండ్లుకయూడినను ప్రాణము విడుచునది చమరమృగము.

సీ॥ తరుణంబు స్థలము సా ♦ ధనమును చదివిన, మన్నెనీతి యెఱింగి ♦ మసలు వారు
దైవాను కూల్యంబు ♦ తగు సూక్ష్మమతిచేత, నెఱిగి ధర్మపు వృద్ధి ♦ పఱచు వారు
సత్స్వభావంబు య ♦ శస్కరకార్యంబు, గలిగి రాజ్యాగంబు ♦ దెలుపు వారు
రాజు కోపించినఁ ♦ బ్రాణంబులకుఁ దెగి, కష్టమోరిచి నీతి ♦ గఱపువారు

తే॥ సత్పథంబు తొలంగని ♦ స్వచ్ఛగుణులు, తెలియఁ దగ్గ త్రికాలముల్ ♦ తెలియువారు
నాయకునకు మేల్కడుల ♦ పాయలరసి, వైద్యుఁబోలె హితంబునే ♦ వలచువారు.౯

తే॥ మించినెంజిలి ప్రభు సంక్ర♦మించినపుడు, మొదలి పుణ్యఫలముఁ బోలి♦యొదవువారు
వేలకొలఁది వారైనను ♦ విభుని హితము, పట్ల నైకమత్యంబుఁ ♦ బరఁగు వారు.౧౦

తే॥ మాటయెన్నఁడుఁ దప్పని♦మహిత మతులు, తొలఁకుచుండు సంపద్వృద్ధి♦కలుగువారు
పొరలుచుండు నలలు గల ♦ శరధివోలె, వచ్చిచేరిన మాత్రాంగ ♦ భవనమునకు. ౧౧

తే॥ చేరి విమల విజ్ఞాని వ♦సిష్ఠ మునికి, జోతయొనరించి తమ భూభు ♦ జునకు మ్రొక్కి
తగిన గద్దెలపై గ్రమం♦బుగ వ♦సించి, యుచిత వాక్యజ్ఞ కనికర ♦ మొంది రంత.౧౨

ఆ॥ ఆజి వారి మోము ♦ లనుమొంద నీక్షించి, చెప్పఁ దలఁచు నరిది ♦ చెయిది గలదు
నాదు బుదిఁబోలు ♦ నయగుణ విమలార! వినుఁడి సావధాన ♦ మున నొకింత. ౧౩

ఆ॥ ఇన కులంబు వారి ♦ యింపైన నడవడి, నించు కేని కొఱంత ♦ గాంచకుండ
మీసహాయశక్తి ♦ మేదిని నఱువది, వేలయేండ్లు మెఱసి ♦ యేలినాఁడ ౧౪

తే॥ కొమిరెలకు నెల్లఁ దొడవగు♦క్రొత్తడి తన, మమరఁ బేమ యొప్పార ధ♦ర్మము దలిర్ప
జీవకోటికి హితమునే ♦ చేయుచుంటి, నింక నాజన్మమున కిత ♦ వెంచినాఁడ. ౧౫

ఉ॥ కోరితపంబుకై తెరువుఁ ♦ గూరుచు ముప్పును గన్న యేను భూ
భారము సర్వరాజ కుల ♦ పర్వత దిగ్గజముల్ విరామ మిం
పారఁగ నొంద మోచితి న ♦ యంబున నవ్వధి మోవఁజాల మీ
వారలు పోయినట్టి పెను ♦ బాటనె పోయెద మోక్షమందఁగన్. ౧౬

చ॥ అమల మనస్కులై జగతి ♦ సంతయు నేలిన మాకులంబు దీ
పములగు పెద్ద లిప్పుడమి ♦ భారము పుత్త్రులు మోవ వీడి దు
ర్గమ విష యేషణంబులు తొ♦ లంగి నశింపఁగ ముక్తి నొంది రా
క్రమమునె యేను పూనికొనఁ ♦ గాఁ దలపెట్టితి నిక్కువంబుగాన్. ౧౭

తే॥ త్రిజగములఁ గల యరుల దో♦రిచిరయేను, దొంగలం బలె చాఁగి యొ♦దుంగు కామ
ముఖ మనశ్శత్రువులకు నీ♦ముదిమి యందు, వెఱచి నడ వీన్గు చరణి జీ♦వింపఁగలనె?౧౮

తే॥ అరుణ కిసలయ మృదుపద ♦ మైనకైక, కోలగొన దశాసుర ♦ రథికులను కూల్చు
నాకు మానస భూతంబు♦ నడపుననైసు, తేరులను గెల్చుటన ఱొడ్డ ♦ దియె తలంప?

మ॥ చతురంగ ప్రతివీర సైన్యమనిశ్శం ♦ జక్కాడుచుం జావరే
నతుల జ్ఞానము నొందరే నఖిల సౌ ♦ ఖ్యంబుల్ విచారింప శా
శ్వతముల్ గావని వీడరే సమల వి ♦ ద్వద్బాంధవులం జేరి సం
సృతి విధ్వాంతము దాఁటరేని యగునే ♦ చేరంగఁ గైవల్యముఁ? ౨౦

తే॥ ఎన్న 'జాతస్య హి ధ్రువో ♦ మృత్యు' వనెడి,నుడిని మఱచుట కంకెను♦ చెడుగు గలదె?
యొనర సన్న్యాస మనుతెప్ప♦ యొప్పఁ జేసి,జననమను మహాంబుధి దాఁట♦ శక్యమగునె?

తే॥ మహిత సన్న్యాసము తదీయ♦ మూర్ధమందు, బంధువగు నెఱుకయు ననుఁ♦ పక్షయుగము
దొరయునేని జనన మను ♦ దొడ్డచెఱను, కపచు కంకె నింపగుగొప్ప ♦ కార్యమేది. ౨౨

చ॥ అరుదగు మేలనం దొడరి ♦ యవ్వల నెవ్వగ నించు నింద్రియా
వరణ సుఖంబులైన నయ ♦ వంచక శోత్రవవర్గ దుష్కృతుల్
వెరవున నీఁగి మోక్ష రమఁ ♦ బెంపునఁబొందఁగఁదృష్ణఁజేసి తో
దరపడు డెందమందున హి ♦ తం బగునే యిల నెండమావులుఁ? ౨౩

ఉ॥ ఏలితి మీరు తోడుపడ ♦ నిద్ధరఁ బద్ధతితోడ సత్కృతుల్
పోలఁగఁ జేసితిఁ యశముఁ ♦ బొందితి నీజననంబునందు నా
కీ లలి సాయపడ్డ సుహృ ♦ దీశులు మీరలు భావి జన్మసా
ఖ్యాలికి నిట్టులే తగ స ♦ హాయులు గండిడె మిమ్ము వేఁడెదన్. ౨౪

చ॥ నెగడిన పాపముల్ తొలఁగ ♦ నీఁగు తలం పనుకంప నింపు పెం
పగు తపమొప్పుగాఁ జలుప ♦ నయ్యెడునేని యమర్చియుంచు తీ
పగు నమృతంబు వీడి విస ♦ మర్మిలిఁ ద్రావుట పోలు నొక్కొ? బల్
వెగటుగఁ దోఁచె నాకుఁబృథి ♦ వీభర సౌఖ్యము లుల్లమందునన్. ౨౫

తే॥ భద్ర గజము మీఁదఁ - బరవు చికిలి పీలి, కుచ్చు లమరు పెల్ల - గొడుగు నీడ
సతము గాదనంగ - సహాయించునే చాల, కాల మనుభవించి - క్రక్కు-కూడు. ౨౬

తే॥చిర మపుత్త్రిక చింత ము-చ్చిరుచు నంటి,రాముఁ డాచింత దొలఁగించె-భ్రాంతి నించి
యింక నాతండు కష్టింప - నేను జీవ, యాత్రఁగడతేర్చుకొనుమార్గ - మరయువాఁడ.

తే॥ రణమునన్ మరణింపఁడు - రాము తండ్రి, వార్ధకం బొందియును ధర్మ-పథమునుండి
సన్న్యసింపఁ డన్ వార్త సం-జసఁ మొందు, పిదపఁ బుట్టలే దనుకంకె-వేఱెయగునె?

చ॥ ఇరవుగ జ్యేష్ఠపుత్త్రుఁ డుద - యించెను జానకీ యన్ రమా సతీ
వరణము కన్నులారఁ గని - బంధుర మోదము నొందిపట్టి యే
నురవుగ మానసేత్వమున - నొప్పిన భూ వనితా వివాహమున్
జరపి మదంతరంగమున - సంతసమెంతయు నొంద నెంచితిన్. ౨౯

తే॥ భూమిదేవియు శ్రీదేవి ♦ ప్రేమతోడఁ, జేరఁ గోరు నాయకుని వి ♦ శిష్ట మైన
ప్రాణములఁబోలెఁ ఒందు త♦పఃఫలంబుఁ, దామసింపఁ జేయుట నాకుఁ♦దగవుకాదు

ఉ॥ కాన సమస్త రాజ్యమును ♦ గ్రచ్చుఱ రామున కొప్పగించి య
జ్ఞానము వీడమిఁ విడని ♦ జన్మ పరంపర వీడఁగోరి నేఁ
గానకుఁ బోఁదలంచితిని ♦ గాఢ తపంబొనరింప, సింక మీ
మానిత భావముల్ డెలుప ♦ మక్కువతోడ వినంగఁ గోరెదన్ 30

తే॥ దశరథుం డిట్లు వల్కఁ జి♦ త్తముల నుండి, పొంగి పొరలిన యుత్సాహ♦పూర్ణులయ్య
మంత్రు లవనిపు నెడఁబాటు♦మదిఁ గలంపఁ, గ్రేపు జంట కడలు గోవు♦క్రియ నలంగి.

తే॥ అట్లు కుంది వేఱ్ఱెదియు ♦ నధిపు హితము, లేమి భూమిఁ బ్రాణితతికి♦ రాముఁబోలు
ను త్తములులేమి విధి బలం ♦ బుల్లములను, వంచ నెట్టకేలకు సమ్మ ♦తించినారు. 33

తే॥ నలువ కొడుకు వసిష్ఠుండు♦కుల హితుండు, సచివుల తలంపు పుత్రి వి♦శ్వాసము గల
తండ్రి తలఁపును లోక హి ♦ తంబు దలఁచి, తాఁదటస్థుఁడై యిట్లని ♦ తనియఁ బలికె.

ఉ॥ తొల్లిటి నీదువంశ గుణ ♦ ధూర్వహు లందున రామువంటి స
త్తల్లజుఁ గన్నవారెవరు? ♦ తజ్ఞుఁడ నీకిది యుక్తకార్యమే
యుల్లమునందు మిక్కిలిగ ♦ యోచన చేసియె నిశ్చయించి తీ
వెల్ల విధంబులం దలఁప ♦ నియ్యదె చేయఁగఁ దగ్గ దియ్యెడఁ. 34

ఉ॥ పున్నెము గూర్చ జన్నములు ♦ పూ ర్తిగఁ జేసిన రాజచంద్రమా!
యెన్నఁ దపంబు సేయఁదగు ♦ దేడ్తెఱ నీవిఁక నీదు పుత్రుఁడున్
నిన్ను దొఱంగఁ గాంచి ధర ♦ ణీ తరుణీ మణి యంధురాలు కా
దన్న తెఱంగునన్ బృథివి ♦ నంతయు నేల సమర్థుఁడే చుమీ. 35

చ॥ తగవొక రూపుదాల్చి యవ - తారము నొందిన దంటకంటె వే
ఱుగ నొకయర్థమెత్తి యను - రూపముగా వచియింపఁ గల్గునే?
పొగడిత కెక్కఁ నీవిజయ - భూషణుఁడెల్ల సృజించి కాచి త్రుం
గఁగ నొనరించు నమ్మగుర - కార్యములఁ సరిద్దిద్దు వాఁడగున్. 32

చ॥ స్థిరగుణ ధీర! లక్ష్మియగు - సీతయు భూమియు నింక నీతఁడే
యురవగు ప్రాణపంచకము - నొప్పిన తోడని యెంచు రాఘవుం
డిరవుగ స్వీయ జీవముల - కిష్టుఁడ యంట వృథా ప్రలాప మె
ల్లరకుఁ బ్రియుండు తన్నుగని - లాలన చేసిన నీకునుంబలెన్. 36

ఉ॥ రాజవరేణ్య! రాముని తి ♦ రంబగు నామము ప్రాణికోటికిఁ
దేజముఁగూర్చి దుఃఖములఁ ♦ దీర్చు కతంబున విప్రులాదిగా

భూజనముల్ దలంత్రు తమ - పొందిన ధర్మ బలంబ యంచు వి
భ్రాజిత కీర్తిశాలిపయి - బ్రాతిని గూరిచి యేల చెప్పఁగన్? ౩౯

సీ॥ కీర్తిమాతిస జాన -కీ దేవి యంటి మా, భూదేని కంకైను - పొడవుగలది
కలుముల జవరాలి - కంకైఁ గాత్యాయని, కంకై సరస్వతి - కంకై దొడ్డ
శ్రీరాముఁ డంటిమా - సీతా కటాక్ష వీ, క్షణముల కంకైను - శాంతపరుఁడు
నేర్చిన వారలు - నేర్వని వారు త్రా, వెడు నీటికంకై జీ - వితము కంకై

తే॥ మించి నీజ్యేష్ఠ సుతునె ప్రే-మించు వారు, నర సురాదుల యిడుమ ల-ణంచి కాచు
వారు రాముకంకైను గొప్ప - వారు లేరు, కాన నీకుఁ దపముగాక - కలదె వేఱు? ౪౦

తే॥ అనుమునీంద్రు పల్కు-లు విని-నంతఁ దండ్రి, కన్న నాటికంకై భవుని-కార్ముకంబు
విఱుచు నాఁటి కంకైను భృగు-వీరు గెలుచు,నాఁటి కంకైను గొప్పయూ-నంద మొందె

సీ॥ అట్టి సంతోషంబు - నందిన నరపతి, కనుల నానందాశ్రు - కణము లొలుక
నమ్మని పాద ప - ద్మమ్ముల కెఱఁగి మా, నీంద్ర యింపుగ వచి - యించితయ్య
మీదయచేతనే - యీ దాసుఁ డీభూమిఁ, దాల్చె రామున కది - తగకయున్నె?
యుత్సాహమున హిత - ముపదేశ మొనరింప, మద్వాంఛ్యులగు పూర్వ - మనుజపతులు

తే॥ అఖిల కకుబంత విశ్రాంత-యశముఁగనిరి, వేలుములు లెక్క-కును మీఱి-వేల్చినారు
గురు తరంబగు తమ దయ - గొంటి మంటి, మిఁటి సంటితి ధన్యతఁ - గంటి ననియె.౪౩

తే॥ అంత నెంతయు సంతయు-మంతు సలుపఁ, జాలు మంత్రులు మొగముల-జాడ్రవాసి
చూప నింగితజ్ఞుండు రా-జునకుఁ దగు ను, మంత్రుఁ డిట్లని పలికెన - మస్క-రించి.౪౪

ఆ॥ రాముఁడొండె రాజ్య-రమ యను ముదము మీ, సన్న్యసించు వార్త-సమయఁజేసెఁ
దలఁగఁ దగదు పూర్వ - ధర్మ పద్ధతు లికఁ, దగవు కంకెఁ జెడుగు - ధరణిఁ గలదె?

ఆ॥ పౌరులకును రాజ - వరులకు మునులకుఁ, మంత్రులకును భేరి - మది ధ్వనింప
జ్యేష్ఠ పుత్రరాజుఁ - జేసి నీమఱు జన్మ, హితము చూచికొనుము - నృపశేఖరాంక! ౪౫

తే॥ అను సుమంత్రుని పలుకుల-కతఁడు మెచ్చి, రామ పట్టాభిషేక పూ - ర్వకము గాఁగఁ
దక్కినవి యొనరింపుఁ డీ - తరుణ మంద, యీవ వడినేగి రాఘవు - నిటకుఁ దెమ్ము.

క॥ అని దశరథుఁ డాడఁగ నా, తని పదముల కెఱఁగి విమల - తత్పరుఁడై యా
తని మదిబోలెఁ వైళమ, కనక రథముఁ గొనుచు రాము - కడకుం జనియెన్. ౪౭

శా॥ లోకంబుల్ వశమైన చందమునఁ బూ - ల్పుం గాంచి యుప్పొంగి య
స్తోకామోదముతోఁ సుమంత్రుఁడు వడిఁ - జొత్తెంచి సౌధంబునఁ
భూకన్యా మణితోఁ బ్రియానుజునితోఁ - బొంగార భాషించు రా
మాకారామృత మానె నేత్రములతో - నానంద సంపూర్ణుఁడై. ౪౮

మ॥ కని కైమోడ్చి రఘూత్తమా! కలదు వే-గం గార్య మొక్కండు ర
మ్మని మీతండ్రి ముదంబుతోఁ బిలువ స-న్నంపంగ నేతెంచితిన్
జనుదెండంచు వచింప రాముఁడు వడిన్-సద్భక్తిమై లేచి స్యం
దన మెక్కెన్ బెను మేఘ మొండు కుధరేం-ద్రం బెక్కి చందంబునన్

చ॥ తొడరిక దుందుభ ల్మ్రోయఁ-దోయజ నేత్రల కంకణంబులున్
సడలి ధ్వనింప గోరికలు-సాగె నటంచు సుపర్వ లార్వఁ బూ
ముడిఁ గల చంచరీకములు-మూఁగుచు సందడి సేయఁ దేరిపై
వడివడి నేగె రాఘవుఁడు-వారనిప్రేమము తోల్కరింపఁగన్ ౪౦

ఉ॥ నిండెను వాద్య ఘోషములు-నిండెను మంగళ గేయ నాదముల్
నిండెను మారు తూపులును-నిండెను శింజిని మ్రోఁత పెల్లుగా
నిండెఁ దలంపుల న్నదులు-నిబ్బరపున్మది యూనకట్టగా
నిండెను సిగ్గు వీడి హరి-ణీ తతి నాఁ దరుణీ నితానముల్. ౪౧

ఉ॥ కుండల కాంతితో విరియు-క్రొవ్వెద తోడుతఁ జంద్రశాలలున్
మండిత గేహళీ తతులు-మానిత రీతిని పూచెఁ దామరల్
గండెలు రక్కసి క్కమగు-కత్తులు కుంతములున్ ద్విరేఫముల్
నిండి భ్రమించి నిల్వ జిగి-నెక్కొనఁ బూచె గవాక్ష పంక్తులున్. ౪౨

తే॥ నిండు జాబిల్లి వెలుఁగొందు-నీరదంబు- వంటి రాముఁతోమ్మున విరి-వడమునందు
విద్రుమోష్ఠుల స్థైర్యంబు-బిడెముతోడ, వాలుగలు మధుపములతో-వరుసఁ బొరలె.

ఉ॥ చిందెను కొన్ని పూవులు శ-శిప్రభ తోడ మొయిళ్లు జాఱుటన్
చిందెను కొన్ని ముత్తెములఁ-జెందొవఁబోలిన వౌ కటాక్షముల్
చిందెను కొన్ని చందనముఁ-జిక్కని చన్నులు వేఁడిఁ ద్రాల్చుటన్
చిందెను కొన్ని పుష్పముల-శ్రీకర మందిర చంద్రశాలలున్. ౪౩

చ॥ తొలుక యొఱ్ఱి దిగన్విడిచి-తుంపెసలాడు నరాజి వంటియా
జలజవిరోధి మోచికొని-చంచల మండెడి పైఁడితీవలం
గల యెల నీటి కాయలధి-కంబుగ సన్నని మంచు మొగ్గలన్
నులియఁగ రాల్చు నొక్కయెడ-నువ్వుల పేలలవంటి పొంబొడిన్ ౪౪

తే॥ తెరువునం జేష్ట లట్లుగాఁ-బురుషు లెల్లఁ, దల్లిఁ దలఁచు క్రేపుల వలెఁ-దమిని నిలువ
విమలుఁడగు తమ్ముతోఁ రామ-విభుఁడు కడచి, చేరె నృపతి యతనిఁ బ్రతీ-క్షించు నెడకు

తే॥ తొలుతఁ దమ కులగురుచకుఁ-దెలచి పిదపఁ, దండ్రి చరణాబ్జములకు వం-దన మొనర్ప
రాజ్యలక్ష్మి కి నిరవై స-రాము నురము,నలము కొనియె భూవరుడు ము-దశ్రులొలుక

చ॥ తనయుని కొఁగిలించె నని ♦ తక్కువగా వచియింప నేల? మే
దిని వహియింపఁగాఁ దగు స్థి ♦ తిక్ గ్రహియింపఁ దలంచి దోర్యుగం
బును వనమాలకుఁ. సిరికిఁ ♦ ముఖ్య గృహంబు విశాల వక్షముక్
దన భుజవక్షముల్ పఱపి ♦ ధారణి నాథుఁడు కొల్చె నేర్పడన్. ౫౮

ఉ॥ అంత మహా ముదంబున హృ ♦ దబ్జ మెలర్పఁగఁ జెంత నుంచి కొం
చెంతయుఁ బ్రేమ నిట్లను న ♦ హీనకుఠారక రామ కీర్తి య
త్యంతము క్రుంగఁజేసిన మ ♦ హాభుజ! నిక్ గని పెంచినట్టి యే
నింతగ వేఁడి పొందఁదగి ♦ యేర్పడె నొక్కటి విన్మ పలెఁదఱ్. ౫౯

తే॥ కష్టమొందితి ముదివియుఁ ♦ గదిరె నొడల, మోవఁగాలేక దుఃఖించు ♦ భూమిభార
మనెడి చెఱవీడి సత్పథ ♦ మునఁ జనంగ, నెంచి నీదగు సాయ మ ♦ ర్థించువాఁడ. ౬౦

చ॥ స్పృహ గొని పుత్త్రులం గనుట ♦ చెందిన దుర్దమ దుఃఖ మీఁగఁగా
నిహపరసౌఖ్యముల్ వడయ ♦ నే యని చెప్పుట పెద్దవారికిఁ
సహజము ధర్మదేవత య ♦ నం దగు నిఁక గని యిట్లలంగు టి
మ్మహిఁదగవే? యెడంబడుము ♦ మానుగ నేఁ గడతేఱి నిష్టమేఁ. ౬౧

చ॥ మన మహిమాన్వయమున ♦ మానవ నాథులు పూర్వులెందఱో
తనయులు భూమి భారమును ♦ తాల్పఁగ నింద్రియ పంచకంబుచే
మొనసెడి దొడ్డ ముప్పగను ♦ మూలము ముట్టఁగఁ ద్రుంచి నిష్ఠమైఁ
జనఁ దమ జీవితంబులఁ బ్ర ♦ శాంతముగాఁ గడతేర్చి రిద్ధరన్. ౬౨

ఉ॥ తొల్లిటి జన్మ పుణ్యముల ♦ దొడ్డ ఫలంబున నీభవంబునఁ
గొల్లఁగఁజేయు యాగములఁ ♦ గూడిన భాగ్యముచేతఁ బేర్మి రం
జిల్లఁగ నిన్నుగాంచియును ♦ చెందిన లాభమదేది? ముప్పునఁ
జెల్లని రాజ్యచింతను ము ♦ నింగి యలందురుచుంటి నేనియున్. ౬౩

మ॥ ఒక పటుంబునఁ గుంటి వేఱుదెస రం ♦ దుద్దండమా బర్వు నో
పక యల్లాడు వృషంబు భంగి నలఁచెఁ ♦ వార్ధక్యముఁ రాజ్యముఁ
వికటించెఁ భువి భోగముల్ మనముఁ ♦ వేసారితిఁ మోక్ష రూ
పక సామ్రాజ్య సుఖంబు గోరితిని త్రో ♦ వఁ దోడుగా వేఁడెదన్. ౬౪

చ॥ మును మనవారు సద్గతులు ♦ పొందు దశల్ చెడి బ్రుంగ వారికిఁ
మనుమఁడు వంశోద్ధవమగు ♦ మాధవు పజ్జలజంబు నుండి పు
ట్టిన యమరాపగఁ బలు క ♦ డింది తపంబునఁ దెచ్చి యవ్వలఁ
జనకము లేని మోక్షమును ♦ చక్కనఁ గూర్చఁడె యాపితాళ్గకున్? ౬౫

ఉ॥ వారక వీడఁదగ్గ పెను ♦ వంతల వీడిన వారు రాజులా
కారు సుధాంశు భోజనులు ♦ కారు సురేంద్రుని ప్రోలు వారలా
కారు తపోధనాఢ్యులును ♦ కారు వ్రతంబులు చేయువారలా
కా రెవరన్న మాట వినఁ ♦ గాంచిన పుత్త్రులఁ గన్నవారలే. ౬౬

తే॥ ఐన జనకుఁడు వంచించి ♦ యా ర్తిభరము, గూర్చె నాపయి ననికయి♦కొనఁగ వలదు
రత్న మకుటంబుఁ దాల్చి ధ♦ర్మమును కావు,తండ్రి నేయెడఁ బొందంగఁ-దగిన దిదియు

మ॥ జనకుం డివ్విధిఁ బల్క-రాముఁడెదని ♦ ష్టం బింత లేకున్న మా
అని వాఁడై విధియంచుఁ దండ్రి మది నా ♦ రం జూచి బోధించు నా
పని యేదైనను మాఱువల్క-కొనరిం ♦ పం బూనుఁ నీతి పు
త్త్రిన కంచూహాముచేసి యొప్పికొన ♦ నుఁ ద్యోగించె వల్లే యనెఁ. ౬౭

ఉ॥ రాము తలం పెఱిఁగిన ధ ♦ రావరుఁ డాదట నావరంబు నీ
వోమితె యంచుఁ బ్రాణముల ♦ నొంటఁగఁ జేరిచి వేదసన్నిభుల్
ప్రేముడి మంత్రిపుంగవులు ♦ వెంబడిరా విభవాను భావుఁడై
హేమ మహీధరోన్నత మ ♦ హీశ్వరసౌధముఁ జేరె వేడుకన్. ౬౮

ఉ॥ ఉత్తమ విప్రులున్ విభవ ♦ యుక్తులు రాజులు స్త్రీలు పూరుషుల్
చిత్తము రంజిలన్ వెనుకఁ ♦ జేరి ప్రమోద భరంబు తోడ రా
నొత్తి మెలుల్ వహించి పెను ♦ పొందిన సుందర దోర్యుగుండు తే
ర్మొత్తిన నెక్కి-యేగెఁ దన ♦ మేడకు భేరులు బోరు కొల్పఁగన్. ౬౯

సీ॥ జయ శీలురగు నృప ♦ జనముల రండని, బంగారు తోకుల ♦ పైనవ్వాసి
గరుడ ముద్రను వైచి♦ గరువంబుతోఁబంపు, కులగురు నిక్షించి ♦ కువలయేశుఁ
డానిక నను భగ ♦ వానుఁడా! మకుటాభి, షేక సామగ్రిని ♦ నేకరింపఁ
దగు నన నతఁడును ♦ తపసికూటముతోడ, వెడలుడు సామంత ♦ విభులఁగాంచి

తే॥ రాజ ధర్మాను సారంబు ♦ రామ విభున, కిమ్మహీతల మొసఁగంగ ♦ నియ్యకొంటి
ననిన యవ్వాక్య మైరేయ ♦మాని క్రమము, దప్పి మోదాబ్ధిమునిఁగిరా♦ధరణిపతులు.

చ॥ ఎడగల కౌతుకం బుబికి ♦ యేపున రోమ బిలంబులందు వె
ల్వడఁ దమిఁబొంది తోడుతనె ♦ స్వర్గముఁ జేరినవారిఁబోలి యొ
క్కెఁడఁద గలారలై తమకె ♦ యియ్యల దక్కిన యట్టులుబ్బి య
ప్పుడమి వరేణ్య భక్తి మెయి ♦ మ్రొక్కి-వచించిరి వార లివ్విధిన్. ౭౭

ఉ॥ ఇర్వదియొక్క- మాఱు చరి ♦ యించి నృపాలుర యన్వయాయముల్
గుర్వగ గొడ్డట న్నఱికి ♦ కూల్చిన యొక్కటి జామదగ్న్యు దు

ర్గర్వమడంచి మాకులముఁ ♦ గాచిన యాజగదేక వీరుఁడీ
యుర్వర నేలఁగాఁ దగును ♦ యుక్తమ నీవొనరించినాఁడవ్రక్ 23

ఆ॥ మాఱువడక నృపకు♦మారులావిధిఁబల్క, వినిన విభుఁడు మదిని ♦ వేడ్క–నడఁచి
కొనుచు మఱియు నొక్క–♦గురు హేతు భూతమా, వాక్యమిట్లుపల్కె–♦వారితోడ.2ర

ఆ॥ పుత్రమోహమునను ♦ బుద్ధి నశింప ని, వ్వార్త నుడువ మీరు ♦ పలికి నట్టి
పలుకు మనసునిండఁ ♦ బలికినదో? లేక నన్నెయనుసరింపఁ ♦ బన్ని నదియొ? 24

ఆ॥ అనుచుఁ బ్రశ్నసేయ ♦ నాసభ రాజులు, నిండు గుణముగలుగు ♦ నీదుతనయు
పైనిగలుగు ప్రేమ ♦ బహు దేశవాసుల, పలుకు లివ్వి యనుచుఁ ♦ బలికినారు.2ర

ఉ॥ దానము ధర్మముం దగవు ♦ తజ్ఞుల శీలము నభ్యసించు వి
జ్ఞానము లోకమందుగల ♦ సద్గుణ పుంజములెల్ల నిండె స
మ్మానితరీతి రాజ్యరమ ♦ మన్నన లొందఁగఁ జేరఁదగ్గ ని
మానుని ధైర్యశౌర్యములు ♦ చొప్పెడఁబాయకయుండు నిచ్చలున్. 22

క॥ ఉపయుక్తో సరసి నాడఁగ, నుషయోగ కుజంబు పండ ♦ నొగి మొగిళ్ళుల వా
న పడంగ మళ్ల వెల్లువ, లు పటువ సడ్డుకొను వార ♦ లుం గలకొకో? 2ర

క॥ భూమీశ! నిన్ను మిక్కి–లి, ప్రేమించెడు ప్రజలపట్లఁ ♦ బ్రియ మెట్లుండున్
రామునకు సట్టిప్రేమయె, రామునియెడ నుండు నిజము ♦ ప్రజ కెల్లపుడున్. 2ర

క॥ అని పలుకఁ గోసలేశుఁడు, మనమున నానందవార్ధి ♦ మగ్నుం డగుచున్
దనిసెను చింతల నీఁగెను, కనుల ముదశ్రువులు రాల ♦ గడ కిట్లనియెన్. 30

క॥ నడియునికి తగవు చెడుగుల, యెడఁ గతినత గలుగు శీల ♦ నృపులారా! యీ
తఁడు నాకొడుకెట్లగు మీ, కొడుకగు నిల్లడగ వీనిఁ ♦ గొనుఁడం చవలన్ 31

క॥ రాజసభనంపి కోసల, రాజన్యుఁడు శుభదినమున ♦ రాజులు లగ్నం
బోజఁ గన జోస్యులంగొని, యోజింపఁగ నొక్క–చవిక ♦ కొండగఁ జనియెన్. 32

క॥ మడఁతులు నలువురుప్రేముడి, దొడఁకఁ బిగులు చన్నుకట్టు ♦ గలిగిన వారల్
పొడవు జడ గలిగి సన్నని, నడుములు గలవారు పరుగు ♦ నం జనువారల్. 33

క॥ అడుచు నొడలి వివశతం, బొడుచుఁ జేడియల మోదఁ ♦ బడుచుఁ బ్రియమునం
గూడుచు వారలకుం గై, మోడుచుచుం బఱచి డాయఁ ♦ బోయిరి వడిగా. 34

తే॥ కాలజీమూత దేహుని ♦ కన్నతల్లి, వారి చేష్టలఁ గని చంద్ర ♦ వదనలార!
పట్టరానట్టి సంతోష ♦ వార్తయొండు, గలిగినటు దోఁచెఁ గలదేని ♦ పలుకుఁడనఁగ
తే॥ ధరణిపులు వీరకటక పా♦దములుగొలువ, నింపుమైభూమిఁ జిరము పా♦లింపుమనుచు

నీదుజ్యేష్ఠ పుత్త్రునకు భూ♦నేత ప్రాఁత,మకుటముం గూర్పనున్నాడు♦మస్తకమున.౮౬

తే॥ రామునకు రాజ్యసంపద ♦ క్రాలె ననుచు, మునముసం దోచు నానంద ♦ వనధి గురుత
నవనిపుఁడు సన్న్యసించెడు ♦ ననెడి భయము, బొడబడుఁ బోలె వట్టి పో♦వంగఁ జేసె

ఆ॥ అట్టిదయ్యు నామె ♦ యరుఁదెస మణిహార, వితతి ద్రవ్యరాశి ♦ వేడ్క– నొసఁగి
మైత్రి పాత్రమగు సు ♦ మిత్రతో నేతెంచెఁ, జక్రపాణి యమరు ♦సదనమునకు. ౮౭

ఆ॥ చేరి భక్తిమ్రొక్కి ♦ శ్రీదేవి భూదేవి, తో సనాదియగుచుఁ ♦ దోఁచి యమర
వరులకెల్ల మేటి ♦ ప్రాణంబు జ్ఞానంబు, నగు ముకుందు శ్రీస ♦ దాబ్జములకు. ౮౮

తే॥ లోకముల గొప్పయుదరంబు♦లోనడంచు, కొన్న విశ్వేశ! వరద! నా♦కొడుకుఁ గాచు
టెల్ల నీయధీనంబని ♦ యుల్ల మంద, యడఁగు తపమొప్పు కౌసల్య ♦ యర్థిఁ బలికెఁ౮౯

తే॥ పోడశోప చారంబుగ ♦ శ్రుతి హితముగ, నాదిదేవు నారాధన ♦ మాచరించి
యచటనున్న తపస్వుల ♦ నాదరించి, వత్సయుత ధేను వితతుల ♦ వారి కొసఁగె. ౯౦

ఆ॥ భూసురులకు మణులు ♦ భూములు కన్యకల్, చందనంబు పసిఁడి ♦ స్థన్న వలున
లన్నమును విభూష ♦ లరుదైన గేహముల్, విరివి గాఁగ నొసఁగె ♦ వేడ్క– యెసఁగ

తే॥ ఒసఁగి శ్రీవరు పదముల ♦ కొనర నెఱిఁగి, పొగడి సేవించి వలగొని ♦ పగరి కరిగి
ప్రాఁత వ్రతముల సన్నింటి ♦ నూఁత గొనియె, రామునకు మంగళంబులు ♦ రాజిలంగ

౨. మంథర బోధన పటలము. (౮౮)

కే॥ భూమీశుఁడు జ్యోతిషికుల, మోములు వికసింపఁ గాంచి ♦ ముదితుండై శ్రీ
రామాభిషేక మతుల, కామెతగాఁ దగిన లగ్న ♦ మరయుఁడి యనిరి. ౯౨

తే॥ భవ్య లగ్నంబు రేపె రే♦పకడ నున్న,దనుచు మూహూర్తికులు వల్క–♦మనుజవిభుఁడు
విని యనింద్య తపోఽగ్రణి♦విమల సుగుణ,గణ్యుఁడు వసిష్ఠుఁ డిటువచ్చెఁ♦గాకయనియె

తే॥ దేవపీయూష మట్లరు♦దెంచు మానిఁ, గాంచి శుభ ముహూర్తము రేపె♦గాన మీరు
శ్రేయములు గూర్చు విధు లాచ♦రించి రాఁడు, వునకు వలయు నీతులను తె♦ల్పుఁడియనంగ

తే॥తమియుఁదానుగా ముదిగి♦తపసి వరుఁడు,రాము సుందరోన్నతమంది♦రంబుఁదటియ
మాని రాకయెఱింగి సం♦భ్రమము దొలఁక, నెమరు వచ్చి లోనికిఁగొని♦యేగె నతఁడు

కే॥ నేరువఁ దగు శాస్త్రంబులఁ,గూరిమి విని తనిఁనొంచు ♦ కొమరుని గని యో
వీరాగ్రగణ్య! రేపే, భూరమణుఁడు నీకుఁ బట్ట ♦ ముం గట్టుఁ జుమీ. ౯౫

కే॥ ఉన్నవి నుడువఁగఁ దగినవి, మన్నింపనికి సావధాన ♦ మతివై విను మీ
విన్నవి మఱువక మనమున, నెన్నికఁ గొని యట్లు నడవు ♦ నిద్ధ చరిత్రా! ౯౬

క॥ హరి హరధాతల కంకెను, ధరాది భూతముల కంకెఁ ♦ దథ్యము కంకెక్
స్థిర విబుధు లున్నతులు త, త్పర మతివై సలుపు లత్న ♦ పర్యలు వత్సా! ౧౦౦

క॥ అలిగి చెఱుపఁ గరుణించియుఁ, గలిమి నిలుపఁ గందువంబు ♦ గల వారలు వే
ల్పులె నొచ్చి విచ్చిరన నా, ర్యుల మహిమం గొలుచు బద్ద ♦ యున్నదె? వత్సా!

క॥ క్రూర గుణములకు మిక్కిలి, దూరుల చరణములు శిరము ♦ తోట్టఁ దెలిచి యిం
పారఁగ మాటాడుము నుడి, వారల దూషణము సేత ♦ వదలుము వత్సా! ౧౦౨

క॥ పొదలను ప్రిమలను వారల, ముదలఁ గొనియె విధియు నడచు ♦ మొగి నన నీక నె
య్యది గలదు పూజ్య పూజకు, నదృశం బిరు మెయికి నరయఁ ♦ జను నిది వత్సా!

క॥ పలుకు సుడివాలు శూలము, గలిగి వలఁతులైన ముగురు ♦ కర్తలకును ని
శ్చలత దయ తగవు లేదే, నలవడునే మేల్మి యించు ♦ కంతయు వత్సా! ౧౦౫

క॥ వసుధఁ జెలి యాది సప్త, వ్యసనంబులు సికు లేని ♦ వగు నైన నవే
కసటుల కెల్లను కుమరులు, కసెము లనుచు హృదయమందు ♦ కాంచుము వత్సా!

క॥ సమరస భావము గిలిగిన, సమరమ్ములు గలుగ వసము ♦ స్రగ్గదు సేనల్
సమయవు తత్సుకృతస్థితి, యమరినఁ జెడఁగోర వలెనె? యరులను వత్సా! ౧౦౬

క॥ తనియఁగ నింద్రియములు కలి, మిని నిత్యము పెనిచి పాడి ♦ మిగులంగ దిటం
బున నేలున దేల్చఁడి య, స్పని యసిధారా వ్రతంబు ♦ పాటిది వత్సా! ౧౦౭

క॥ హరి హర హిరణ్య గర్భులు, పొరసిన భుజ బలము పెంపు ♦ పొందిన యేనిక్
నర వరులు సచివ బల మహ, సరించుట బలీయమైన ♦ చక్కటి వత్సా! ౧౦౮

క॥ నరుల కమరులకు బలితపు, టరులగు నడుములు నిగ్ర ♦ హము చేయుటచేఁ
బెరుఁగునె సంపద జగముల, నరుదగు ప్రేమంబు మిగుల ♦ నడరక వత్సా! ౧౦౯

క॥ జనములె జీవముగాఁ దాఁ, దనువుగ నొప్పారు ధరణి ♦ ధవునకుఁ దగవ్ర
నెనరును నిచ్చలముగ ని, ల్చినచో జన్నంబు లేల ♦ చేయఁగ? వత్సా! ౧౧౦

క॥ ప్రియ వాక్యజత యాగియు, జయము విమల గుణము శుద్ధి ♦ జతనము తగవ్ర
దయయుఁ బరామర్శము గల, నయ విదులం జేటు లలమి ♦ నలఁచునె? వత్సా! ౧౧౧

క॥ సిలుఁగులఁ దొలఁచుచుఁ ద్రాసుగ, ములు పగిదిఁ దటస్థుఁడైన ♦ భూవరునకు మం
త్రుల లక్ష్య సమీక్ష యెసరఁ, గల కాలము గాక కనులు ♦ గలవే? వత్సా! ౧౧౨

క॥ ధర ధూమకేతు లనఁదగు, తరుణుల వలలోనఁ జిక్కి ♦ తపియింపఁడయ్యే
నైరగను పేరును గలుగదు, పరకంబును లేదతనికి ♦ నమ్మము వత్సా!. ౧౧౩

తే॥ తగ విమర్శింప నెడలేని ♦ తగవుపనులు, కోటగాఁగల ప్రాజ్ఞ వా ♦ క్కులకు లొంగి
తెరువు దప్పని విధియు వ♦ర్తించు వారి, కరుణ పడయ నదియ మేటి♦తెరువు వత్స!

తే॥ తత్త్వవిదుఁ డిట్లు పెక్కు వి ♦ ధాల నయము, భువన గర్భున కుపదేశ ♦ ముం బొనర్చి
యరయికను వెలిఁగించి స ♦ హస్ర శీర్షు, నాలయంబుస కేతెంచె♦నతని తోడ. ౧౧౫

తే॥ శేష శయనుఁ డా లక్ష్మీశుఁ ♦ జేరికొలిచి, వేద పూత జలంబుచే ♦ వేగ జలక
మార్చి సద్వీధుల్ చక్కఁగాఁ♦దీర్చి తెల్ల, దర్భలఁ బఱపి రామునా ♦ స్థలిని నిలిపి.

ఆ॥ రానుచంద్రుఁ డందు ♦ రంజిల్ల నుపవసిం, పఁగ వసిష్ఠుఁ డేగి ♦ ప్రభున కద్ది
తెలుప నతఁడు సేవ♦కులకు నాజ్ఞాపించె, లలిత రీతిఁ బురమ♦లంకరింప. ౧౧౨

తే॥ రామచంద్రుండు రేపు భూ♦రమణుఁడగుచుఁ, బట్టముం గట్టుకొన నుండెఁ♦బౌరులార!
పురముఁగై సేయుఁడని తల ♦ వరులు పూన్కి, భేరులఁ మొరయించిరి ♦ వేల్పులలర.

ఆ॥ నేయమాన విమల♦కీర్తి రాముఁడు రేపె, ప్రాభవంబు తోడ ♦ రత్న ముకుట
మును ధరించు నన్న♦మోదవాక్కులు వారి, కమృత మబ్బి నట్టు ♦ లయ్యెవినఁగ.

కం॥ జనములు కోలాహలముగ, ధ్వని చేసిరి తనిసి రాడి ♦ పాడిరి పులకల్
తనరఁగఁ బూరించిరి జే, నిని పొగడిరి తలవరులకు ♦ నినిచి రుపదలఁ. ౧౧౦

ఆ॥ ప్రేమతోడఁ బ్రజయు ♦ వేవెలుంగును కొస్తు, భమును సానవట్టు♦ పగిదినొప్పి
మునుపె యందమగుచు ♦ మొససిన నగరంబు, సంచుగా నలంక♦రించి నారు. ౧౧౧

కం॥ పలు రంగుల వెలయు పతా, కలు చూడఁ రాము కలిమిఁ ♦ గాంచెడు వేడ్కన్
బలు వన్నెల పులుఁగులు వరు, సలుగా నప్సరము చేరు ♦ సరణిం దోఁచెన్. ౧౧౪

చ॥ పనితల నిద్దమా తొడల ♦ వంటి యనంటులు వారి గొంతులం
జెనసిన పోఁక ప్రమాఁకులును ♦ చెన్నగు వారి రదాళిఁబోలు సం
తనగల తారహారములు ♦ తత్కుచ సామ్య మహిష్ణ తప్త కాం
చన కలశంబులున్ నగరి ♦ జానుగఁ గానఁగ నయ్యె నెల్లెడన్. ౧౧౩

ఉ॥ అంబుధి సంభవుం దగులు ♦ నట్టి వినూతన తోరణంపుఁ గం
బంబులు వెల్గు గోపురపు ♦ ద్వారము లందలి డాలు సుప్రభా
తాంబుజ మిత్రుకాంతి వడ ♦ నగ్గలికంబుగఁ గ్రొత్త చంద మం
దంబుగ నొందియొప్పెఁ గను ♦ దమ్ములకున్ మిఱుమిట్లు గొల్పుచున్.

తే॥ ధవళ కవచ రత్న స్తంభ ♦ తతులు భూతి, గలుగు నర్ధ నారీశ్వరు ♦ కైపు దోఁచె
విద్రుమ స్తంభములుమంచు♦విరియమఱిఁగి, యలరుమార్తాండురూపంబు♦ననుకరించె.

ఉ॥ ముత్తియముల్ మనోహరతఁ ♦ బూర్ణ శశాంకుని కాంతి వీవ సం
పత్తమ పద్మరాగములు ♦ ప్రాగుదయార్క గభస్తు లీన న

త్యుత్తమ నీల రత్న తతు ♦ లుత్కట గాఢ తమంబు నింపఁగా
గ్రొత్తగు వీథు లొప్పె గణ ♦ కు ల్లలిపించు దినంబులం బలెఁ. ౧౨౬

ఉ॥ నృత్యము సేయు రథ్యముల ♦ నేరిచి కట్టిన తేరు లొప్పె సాం
గత్యము సేయ భూజగముఁ ♦ గాన నెరంగు విమాన పం క్తి నా
నిత్య లలాట పట్టములు ♦ నిచ్చలు శోభిలు దంతు లొప్పె నా
దిత్యునితోడ నాస నరు ♦ దెంచెడు పూర్వ దిగద్రులో యనఁ. ౧౨౭

తే॥ పటిక గోడలఁ జేరిన ♦ వసులందు, నిండు కెంపులు చీఁకట్లు ♦ నీఁగఁ జేయ
నచట నేనాఁడు నెడఁబాటు ♦ నరయ కుండ, జక్కవలు మది నెమ్మది ♦ సంతసిల్లు. ౧౨౮

తే॥ పూలజడి నీటిజడి గంద ♦ పొడుల జడియు, నాఁటి ముత్యాల జడి యొర ♦ యంగ రాలు
నగల బంగరుజడి చేరి ♦ నెగడి జడిగఁ, దుఱఁగలించె మిక్కిలి యూఁప ♦ తోళి కలను

తే॥ గంధగజములు కవచులు ♦ కటకపదులు, నైన వీరుల కైవడి ♦ నరుగు చుండె
వ్రేలు రశనా నితంబముల్ ♦ వెలయు సకుల, క్రియను కరిణులు నడచెఁ గిం ♦ కిణులతోడ

ఉ॥ పై పయి వృద్ధినొందు విభ ♦ వంబు సుఖంబు మనోజ్ఞకత్వముఁ
లోపము లేమిఁ గాంచి యిహ ♦ లోకముఁ జేరిన వేల్పు లేమియుం
దోఁప కయోధ్యఁ జేరియును ♦ దూరము వచ్చియుఁ స్వర్గలోక మం
దే పరిగొంచు నుంటి మని ♦ యెంతయుఁ జింతిలుచుండి రచ్చటఁ.

మ॥ వడిఁ గై సేసిన యప్పురోత్తమము భ ♦ వ్యంబై సురాకంబుకై
వడి నొప్పార దశాననుం బలె నొన ♦ ర్పంగా నసాధ్యంబులౌ
కొడిమల్ పూని చరించు మంథర పురిఁ ♦ గోలాహల ధ్వానముల్
కడు వేధింపఁగ వీథిఁ జేరి కనియెఁ ♦ గార్యంబులుఁ హేతువుఁ. ౧౩౭

సీ॥ కాంచి మంథర తగు ♦ కారణం బూహించి, తత్తఅమందు చి ♦ త్తంబు తోడ
వేదనతోఁ గోప ♦ వీక్షణంబుల తోడ, వడిచేతఁ దడఁబడు ♦ నుడులతోడ
ద్రిజగంబులకు నస ♦ దృశ పీడ యొనరించు, కడఁకతోఁ దొల్లి రా ♦ ఘవుని వలన
కార్ముక ముక్త మృ ♦ త్యణ బాధితాంగయౌ, కతము ద్రలఁచి పెను ♦ కనలు తోడ

తే॥ మణులతోఁగూడి విరియు తా ♦ మరలు గల్గు, పాల కడలి వీచికలఁ బ్ర ♦ వాళ లతిక
నాఁ గటాక్షముల్ పరవ మం ♦ చమునఁ బండి, యున్న కై కేయి కడ కేగె ♦ నుగ్రగతిని

తే॥ మృదుల నికచపద్మములు నో ♦ మిన వ్రతముల, వలన నుపమానతం బొంది ♦ వెలయునట్టి
కై క బంగరు పదముల ♦ కడ వసించి, తడవె మెల్లనఁ గూరుకు ♦ తలఁగునట్లు. ౧౩౮

తే॥ తడవ నుత్తమ సతి కై క ♦ తన విశాల, నేత్రముల నుండి పూర్తిగా ♦ నిద్ర విడమిఁ
గాంచి కట్టాఱడిం బొందు ♦ కలుచ రేఁచఁ, బలికె నిట్లులు నిర్భంధ ♦ ఫణితిఁ గుబ్జ. ౧౩౯

తే॥ చెడుగునేయువాలునుపోలి♦చిలుముగలుగు,రాహుకబళించువఱకుమా♦అనిమృగాంక
బింబముంబలె వెల్లువ ♦ విధినిరెచ్చు, దుఃఖములు సమీపింప ని ♦ ద్దుర వహించెదే?

ఆ॥ కొడిమ విసముఁ బోలు ♦ చెడుగరి గుజ్జట్లు, పలుకఁ గైక చాప ♦ పాణి లగుచు
నా కుమార వరులు ♦ నలి నున్న వారు ధ, ర్మంబు దలఁగరెట్లు♦మలయుఁగీడు? ౧౩౭

ఆ॥ పొగడఁ దగిన సుతులఁ ♦ బొందిన జనములు, కీడు దొలఁగి పో సు ♦ ఖింత్రు నిజము
శ్రుతులఁ బోలు రాము ♦ సంపారఁగను నాకు, నాపదయును కలదె♦యవని యందు?

తే॥ గారమను నబ్ధి మునిఁగిన ♦ కైక యిట్లు, పలుక వంకరపాసంబు ♦ సగిది నొప్పు
కుబ్జయనుఁ, దూలె మేలిమి♦కూలె సిరియు, నేర్పు చేతఁ గౌసల్య య♦న్నియుఁగడించె.

తే॥అనుడుఁ గైకయిట్లనుభర్త♦యధిపుఁడగుడు,పొగడఁదగుగుణభరతుఁడు♦పుత్త్రుఁడగుడు
నింత కంటెను కౌసల్య ♦ కేమి కోరఁ, దగిన సుఖ జీవితం బింక ♦ధరణిఁ గలదు? ౧౪౦

తే॥ వీరులు హసింప మగపాడి♦దూఱువడఁగఁ, దాటకంజపురాముఁడు♦త్రాహియగుచు
నెల్లి రాజ్యాభిషేకంబు ♦ నెనయఁగలఁడు. కడకుఁ గౌసల్యగాంచు సు♦ఖంబు నిదియ.

తే॥ అనుచు మంథర యవ్వార్త ♦ వినుచు నంతఁ, గైక కౌసల్యల యెడంద ♦ లేక మగుచు
భేదముంబొందకుండె భూ♦విభుఁడుదశర,థుఁడు కైకేయిమదిఁజొచ్చి♦యుండఁబోలు

చ॥ కలిగిన గొప్ప ప్రేమ యను ♦ కంధి విరావము తోడ నుబ్బఁగాఁ
గలఁగని నిండు చందురుని ♦ కైనడి నొప్పు మొగంబు తేటయై
వెలయఁగఁ గైక యుల్లమున ♦ వేడుక యెల్లను మీఱ మూఁడు వ
హ్నులకు శిరో విభూష యన ♦ నొప్పిన రత్న సరం బొసంగఁగన్. ౧౪౩

ఉ॥ వంచక దాసి నేత్రముల ♦ వహ్ని కణంబులు రాల జూచె గాం
డ్రించె నదల్చెఁ దిట్టె బెద ♦ రించె రదంబులు గీఁకె భూషలా
ద్రెంచెను నెత్తి గొట్టు కొనెఁ ♦ ద్రెళ్లెను బోరున నేడ్చె వెక్కిఁ గో
పించెను రత్నహారమును ♦ ద్రోసెను మేదిని పల్లమేర్పడన్. ౧౪౪

ఉ॥ వేసటఁ జూచి చూచి యవి ♦ వేకిని వింత యెఱుంగలేవు పె
ద్దోసము లేమి నింకఁ జెడి♦పోయెదు పుత్రుని తోడ నీవు, నా
కోసలరాజ పుత్త్రి తన ♦ కోరిక నొందెను నీ సపత్నికిన్
దాసుల కింక నేఁ జిరము ♦ దాస్యము సేయఁగఁ జాల నోర్పునై. ౧౪౫

తే॥ అవనిజయు రాఘవుఁడు నున్న♦తాసనములఁ, గ్రాల నీసట్టి యట నిల్చి♦కేలు మోడ్చి
పనుపు సేయ నీవొందు సం ♦ బర మదేది?. దీనఁ బొందిన నీమన ♦ స్థిరత యెద్ది? ౧౪౬

మ॥ తన మేలుక మది నెన్నఁడుఁ మఱువ దా ♦ తంత్రజ్ఞ కౌసల్య, త
తనయుండో తన తండ్రి రాజ్య రమఁ దాఁ ♦ దక్కించు కొన్నాఁడు, నీ

తనయుం డెల్లను నీఁగెఁ జచ్చి నతఁడౌఁ ♦ దక్కేమియుం గాఁడ, యే
మని నీదుఃఖము దీర్చి కొందు భరతుఁ ♦ హా! నీవు కన్నావొకో! ౧౮౭

చ॥ ధరణిని రాముఁడే యతని ♦ తమ్ముఁడు లక్ష్మణు తోడ నేలుచో
భరతుఁడు వాని తమ్ముఁడును ♦ భారపు జీవిత కాల మంతయున్
దొరలఁగ రాజ్యము న్విడిచి ♦ దుర్గమ కాసన సీమలందు దు
ష్కర తపముల్ వ్రతంబులును ♦ చల్వఁగఁ బంపుట మేలు చూడఁగన్.

తే॥ రథ గజాదులఁ గల్గి భూ ♦ రమణి వలచు, సంత సుంద రుఁడైన రాజు ♦ లందు లెక్క
పెట్టఁ దగినట్లు భరతుండు ♦ పుట్ట లేదు, కాన గిట్టుటయే మేలు ♦ కాదె తలఁప. ౧౮౯

తే॥ పుణ్య హీనుని భరతుని ♦ మున్నె తండ్రి, యాజ్ఞ యొసఁగి కోరడవి ద ♦ వ్వారుగు నట్లు
వడిగఁ బంపిన హేతు వి ♦ ప్పట్ల నాకుఁ, దెల్ల మయ్యెఁ; బట్ట పగట ♦ దీప మేల? ౧౯౦

తే॥ భేద బుద్ధి మనంబునఁ ♦ బెట్టి యిట్లు, రాజ్య మాతని కిచ్చు కా ♦ రణము వలన
తండ్రి క్రూరుండు తల్లియు ♦ దైత్యరాలు, చిన్ని భరత! నీవే మిఁకఁ ♦ జేయు దయ్య

ఉ॥ రాజ కులంబునం బొడమి ♦ రాజ గృహంబుననే పెరిఁగి పై
రాజ గృహంబు సొచ్చి మఱి ♦ రాజ కళత్రమ వైతి వయ్య నీ
వోజను వేల గానని మ ♦ హోగ్ర విపజ్జల రాశిలోఁ బడం
గాఁ జనుచుంటి చెప్పినను ♦ కానవు నీకును లేదు బుద్ధియున్. ౧౯౨

ఉ॥ విద్యయు యౌవనంబు నల ♦ విం గనరాని బలంబు మేల్ ధను
ర్విద్యయుఁ బేర్మి యందమును ♦ వీర్యము శీలము సద్గుణంబులున్
హృద్యముగాఁగ నీసుతుల ♦ క్లేర్పడి యుండుట శౌడ్వలంబుపై
నుద్యమ మొప్ప దేవ సుధ ♦ నొ ల్కఁగఁ జేసిన చందమయ్యెఁగా!. ౧౯౩

తే॥ నాల్క చేదగు నట్లు మం ♦ థర వచించు, చెడుగు పలుకులు మండెడు ♦ చిచ్చునందు
ప్రాజ్యముం బోసినట్లు కో ♦ పంబుఁ బెంప, గనులు కెంపుగదురఁ బల్కఁ ♦ గైకయిట్లు

చ॥ దినమణి యూదిగాఁగఁ గుల ♦ క్షీరులు ప్రాణ ధనంబు లూడినన్
దనరిన నీతి మార్గమును ♦ తప్పరు; కేకయ సంశ నిశ్రుతుల్
మనుకుల మాఱు దూఱువడు ♦ మార్గము దెల్పెదె? క్రూరురాల! యే
మని వచియించి తిట్టు లిఁక ♦ నాడకు జీవము లింత తీపయే. ౧౯౫

చ॥ తనియఁగనాకు మేలల్పుఁ ♦ దావవు కావిఁక నాదు పట్టికిం
జనవున శ్రేయముం బొనరఁ ♦ జల్పెడు దావవు కావు రాచ పా
డిని గమనింప నీకును ఘ ♦ టింపదు లగ్గు వివేకహీన! నిఁ
గొని కలుషంబు దుర్విధియుఁ ♦ గోరిక నార్పఁగ నాడి తిర్విగిన్. ౧౯౬

ఉ॥ పుట్టిన గిట్టిన న్నరులు ♦ పొందుట వీడుట కీర్తియే యపక్
జుట్టలు వీడినక్ గుణము ♦ చూఁడిన నీతి విపర్యయ స్థితిం
బట్టిన వీఁక దప్పినను ♦ పాడి తపంబులు మాఱు పొందినం
బుట్టిన వంశ ధర్మమును ♦ పోవిడువం దగునే నరాశినీ! ౧౫౭

చ॥ నిలువక పొమ్మ నాయెదుట♦నిల్చి దురాపము లల్పవాక్యముల్
పలికిన నీదు నాలుకను ♦ పచ్చడి సేయక యోర్చి మానితిక్
బలుకకు మిద్ది యొడ్డ్లు వినఁ ♦ బాప ఫలంబును తప్ప కొండెదో
పలువ! దురాత్మ్మరాల! యిట ♦ వాగకు మాయము నోరి నింకనేక్. ౧౫౮

చ॥ విసమును తీసివై చినను ♦ వీడక ప్రాణిని కష్టపెట్టు న
క్లెసఁగి తదీయవాక్యముల ♦ కించుక జంకక కుబ్జ యోర్పు మై
గుసుమలతా! మదాశ్రయమ! కొంచక మెక్కసమైన నీకు మే
లొసఁగు హితోక్తులక్ విడువ ♦ నోప నటంచును పట్టఁ బాదముల్. ౧౫౯

తే॥ జ్యేష్ఠునకై రాజ్యభారంబు ♦ చెల్లునన్నఁ, దండ్రి కంచె రాముఁడు పిన్న ♦తండె కాఁడె
యేఁడె దీనికి నంగీక ♦ రించె ననఁగ, భరతునకు నీయ సక్రమ ♦ భంగ మగునె?. ౧౬౦

ఉ॥ ధర్మము నిండు ప్రేమగల ♦ తాపస వర్యులకై న రాడమా
శర్మము నొందు నాపిదపఁ ♦ జయ్యన మాఱు స్వభావ ముల్లస
త్కర్మలె యయ్యు నింతపడి ♦ కష్టము గూర్పని వారు మీఁద దు
ష్కర్మవు లాచరింత్రు మదిఁ ♦ గాతియ సెందుచుఁ గ్రుంగునట్లుగన్. ౧౬౧

తే॥ నూనుఁ డోలికయైన న ♦ నూయ యెడఁద, గలుగు కౌసల్య కత్యంత ♦ బలము గలుగు
నీకు నీకొడుకున కామె ♦ నెనరు చేసి, యిచ్చు నల్పంబు గాక వే♦తేమి గలదు? ౧౬౨

ఉ॥ ప్రేరణ సేయు కష్టమును ♦ బీదతికంబును దొట్టి నిల్వ ని
ర్ధారిన వారికిక్ సవతిఁ ♦ గోరి యొసంగెదో? సిగ్గు నొందెదో?
మాఱని సంకటంబునను ♦ మాఁడెదో? యూరక పొమ్మటందువో?
యేరహి జీవితంబు భరి ♦ యించెదో? కుందెదో? క్రుంగికూలెదో? ౧౬౩

ఉ॥ ఏమి యొసర్వ నీయెడఁద ♦ నెంచితి వింకను కొన్ని నాళ్లలో
లేమిని దీనతక్ మది చ ♦ లింపఁగ నిన్గను తల్లిదండ్రులో
ప్రేముడి చుట్ట పక్కములొ ♦ వేఁడగ వచ్చినవారొ కాంచుటల్
నీమహిమమ్మొ? నీసవతి ♦ నిక్కపు సంపదయో వచింపుమా? ౧౬౪

చ॥ చనవును చూపు నీపతికి ♦ జంకియె నిక్కము సుమ్ము జానకీ
జనకుఁడు రాము మామ చని ♦ జక్కఁగ జేయఁగలేకపోయె నీ

జనకుని యింక నాతనికి ♦ సౌఖ్యమయంబగు జీవితంబు గ
ల్గునె? నినువోలె నాఅడిని ♦ కుందఁగఁబుట్టిరె యేరు వీతిఁడీ! ౧౬౫

తే॥ క్రూర శాత్రవుల్ తండ్రి మాఁ♦కొనిన వేళ, వీర లెంతమాత్రముతోడు ♦ గారుగాన
జయ మందెట్లబ్బు? నీవు నీ ♦ జనుల తోడఁ, జెడఁగ దుఃఖాబ్ధిఁబడ సాహా ♦ సించి తిట్లు

క॥ నీ ముద్దు కొమరుఁ జెఱిచితి, వీ మహి తొలుదొల్త నబ్బు ♦ నెవని కతని గా
రాము సుతుల కయ్యెడు నా, పై మాటిక యట్లె వారి-వారికి నబ్బున్. ౧౬౨

ఆ॥ పలువ దాసి యిట్లు ♦ పలుక దివ్యుల మాయ, వలన వారు పొందు♦ వరబలమున
ఘనులు చేయు తపము ♦ కతమునఁ గై కేయి, విమల మనము మాఱి ♦ వెడఁగునొందె

తే॥ సురవిరోధుల క్రౌర్యంబు ♦ సురల తపము, పండి ప్రేరేఁపఁగ మధుర♦వాణి కరుణ
వీడుటఁగదా రాముని ♦ వినుత కీర్తి, సుధను ద్రావుచున్నారలు ♦ సుజన వరులు

తే॥ అట్టి కై కేయి మంథర ♦ నలరఁ జూచి, నన్ను ప్రేమించి నా పుత్రి♦నకు నయంబు
సేయుదానవు మకుటాభి♦షేకమతఁడు, పొందువిధమది పొసఁగఁ జెల్లు♦మ్మ యటన్న

తే॥ దాసి యిట్లను కై మోడ్చి ♦ దైన్యమింక, నీకుఁగల్గునె? నావాక్య ♦ నియతి విడక
జరుగుదే నయోధ్యయెకాదు ♦ జగములెల్ల, సంతరింతు నీసుతునకుఁ ♦జదురు రాల!

తే॥ అరసి చెఱిఁగి గాలించి వా ♦ క్యం బొకండు, పలికెదను విను మున్ను శం♦ బరుని కలన
గెలుచు నాఁడొసఁగిన వర ♦ ములను రెంటి, నిపుడు పడయుము విడక ప్రా♦ణేశునొద్ద

తే॥ ఒకట మేదినిఁగొని మతి♦యొకట సవతి, కొడుకు రాష్ట్రంబు త్యజియించి♦ఘోరకాన
నముల నలయ నింపుమునమ♦స్తముఘలించు, ననియెనొడలియల్లెడవంక♦యమరుకుబ్జ

తే॥ దాసియారీతిఁబల్క-సం♦తసమునొంది, యలమికొనుచుఁ గై కయమూల్య♦హారమమిత
ధనమొసంగి నాసుతునకు ♦ ధరణియెల్ల, నిచ్చితీక రాజమాతవు ♦నీవ సుమ్మ. ౧౭౮

తే॥ మంచి చెఱవు బోధించితి ♦ వంచితముగఁ, బొట్టివారికిఁ బుట్టెఁడు ♦ బుద్ధులనుట
నిజము; నేఁడు నాకోరికల్ ♦ నెగ్గుటొ పతి, కడన జీవనుల్ వదలుటొ♦గలుగుఁ బొమ్మ

మ॥ అనుచుం దాసిని సాగనంపి సుమశే♦ య్యం డిగ్గి నీలంపుఁ గొ
స్పును విప్పెఁ విరులఁ విదిర్చెను శిరో ♦ భూషల్ త్యజించెఁ మహో
ఘన జీమూతమునఁ మఱఁగిన సన ♦ చ్ఛత్రు న్నిశానాథు బె
లునకుం దీసిన లీలఁ దేనియ కళ♦ ల్మాఁగఁ రొదల్సేయుచున్. ౧౭౬

చ॥ పెరిఁగెడు కీర్తివల్లికను ♦ వేరులతోఁదెగఁద్రుంచె నాఁగ బం
ధుర లసదంగమూ రశనఁ♦ ద్రుంచి విదుర్చుచుఁ గాలి యందెల
వర కటకంబులం దిగిచి ♦ వై చి శశాంకు కలంకు దుడ్చు వై
ఖరి నుదుటఁ రహించు తిల♦కంబును పోఁదుడిచెం దటుక్కునఁ. ౧౭౭

చ॥ తొడవుల నొక్కొకండుగను ♦ త్రుంచి చెదర్చి ధరాతలంబుపైఁ
బొడవగు వెంద్రుకల్ వలపు ♦ పొంపిరి వోవఁగ విప్పి కన్నులం
దడసిన యంజనంబు వడి ♦ ధారలుగాఁ గరఁగంగ నేడ్చుచుం
బుడమిని పొర్లుచుండె నట ♦ బువ్వులు రాలిన తీఁగపోలికన్ ౧౭౮

ఉ॥ పెచ్చగు తాపమొంది పృథి ♦ వింబడు జింకను పోలి నృత్యముల్
మచ్చికఁ జేయు నెమ్మి పురి ♦ మడ్చి యడంగిన భాతి సీత యన్
లచ్చి యయోధ్య వీడుటఁ ద ♦ లంచి ముదంబున నామె యక్కయం
దచ్చుగఁ జేరినట్లు పడి ♦ యాఱట నొందుచు నుండెఁ గైకదాన్. ౧౭౯

౩. కైకేయీ పటలము. (౧౧౦)

తే॥ అర్ధరాత్ర మరుగు నంత ♦ నవని విభుడు, కార్యనిర్వాహకులగు భూ ♦ కాంతు లెల్లఁ
గొలువ వీణాధ్వనియులోనఁ ♦ గుదఁదగిన, మధురవాణి కైకేయి వే ♦ శ్మమునకరిగె. ౧౮౦

ఆ॥ వెంట వచ్చిన రాజులు ♦ వినతులగుచు, వాకిటను నిల్వ దశరథ ♦ పార్థివుండు
పరిజనంబులతోడ లో ♦ పలికి నేగి, పడక వీడిన కైకేయి ♦ కడకు నరిగి ౧౮౧

తే॥ కాంచి చలియించి కలఁగిన ♦ కత మదేది, యనుచుఁ జింతించి పిడియేనుఁ ♦ గునువహించు
వనగజంబట్లు కైకను ♦ తన కరములఁ, గ్రుచ్చి లేవంగ నెత్తె న ♦ క్కూర్మి ఱేఁడు. ౧౮౨

తే॥ కాంతు ప్రాణములం బోలు - కైక తన్ను, తడవియెత్తిన దీర్ఘహ - స్తములఁద్రోచి
వైచి చలియించు మించు నా - వఱలి నేలఁ, బడి పలుకకుండ నూర్పులు - విడువసాగె ౧౮౩

చ॥ అదిగని రాజు బ్లుల్కికి ♦ యంగద యెయ్యది సంఘటించె? నీ
యెదకుఁ గలంక గూర్చు జను ♦ లేడు జగంబుల నున్నఁ జావు వొం
దుదు రెటువంటి వారలును - దోయలి! యొందిన దేదొ తెల్పి యా
పిదప గ్రహింతుగాక పృథి ♦ వీపతి కార్యము లంచుఁ బల్కఁగన్. ౧౮౪

తే॥ విభుఁడు పలికిన పలుకులు ♦ విన్న కైక, మొగులుఁ బోలు కనుల బాష్ప ♦ ములు తొనంకి
స్తన గిరులు నిండ నామెడ ♦ నెపరు గలుగు, నేని నాఁడిచ్చు వాని నేఁ ♦ డిమ్మనంగ

తే॥ ఆ మెయుద్దేశమెఱుఁగని ♦ యవని విభుఁడు, మెఱుపు తేఁజిగు పసఁ ♦ యో ♦ మెలఁత యనుము
నీ కుమారుఁడు శ్రీరాము ♦ ని పయి నాన, వరము కొత్తు నిచ్చుకయు లో ♦ పంబు సేయ.

తే॥ అని పలుకఁగైక నామది ♦ సడరు చింప, దీర్తువేని వేల్పుల సాక్షి ♦ తేట పడఁగ
నాఁడు రణరంగమున మెచ్చి ♦ నాకొసంగు, రెండు వరములు నేఁడు గో ♦ రెద ఫలింప.

తే॥ దృఢమనస్కయౌ కైకేయి ♦ యెడఁదఁ గనక, వరయుగ్గెన నెంతడఁ బాటు ♦ వసటవలదు
నా బరువు తగ్గ నిత్తు నీ ♦ నాఁడె కోనుము, తెలుపుమది యేదొ యని రాజ ♦ తిలకుఁడనియె

ఉ॥ క్రూరుల లోనఁగ్రూర, తన ♦ కోరిన రెండిట నొక్కదానిచే
ధారణి నాతనూజునకుఁ ♦ దప్పక పట్టము గట్ట నొక్కటన్
నారలు గట్టి దుర్గమ వ ♦ నాంబులలోఁ బదు నాలు గేండ్లు సీ
తారమణుండు చేఁగ; నని ♦ ధైర్యము మీఱ వచించె రాజుతోఁ. 157

తే॥ నాగముం బోలు కైకేయి ♦ నాల్క-నుండి, తాపకర వాగ్విషంబు తఁక ♦ దాఁకునంత
వడఁకి యొడలెల్ల నుడుకఁ భూ♦వరుఁడు సోలి, పొగ రడంగు నేనుఁగు వలె♦ భూమిఁగూలె

తే॥ ఉర్వి పైఁబడి పొరలిన ♦ సార్వ భౌము, సధిక దుఃఖముఁ దెల్ప సమర్థు ♦ లెవరు?
ఉమ్మలిక వడి ముమరంగ♦ నుడికి యుడికి, కొలిమి నిప్పులఁ బోలె నూ♦ర్పులను విడిచె

ఉ॥ నాలుక వాడి యెండెను మ ♦ నంబు చలించెను కుంది ప్రాణ ము
య్యాలల నూఁగె నేత్రయుగ ♦ మచ్చుగ ర క్తము లొల్కె నష్టముల్
తూలెను చేయఁదగ్గదియె ♦ తోఁచక చంచలతఁ భజించె మూ
ర్ఛాలసతఁ సమస్తము ర♦యంబున లేనిద యయ్యె నంతలో. 158

తే॥ పదరి జీవముల్ తపియింపఁ♦ బార్థివుం డొ, కింత తెలివొందుఁ గుములఁగ♦ నేడ్చు నిల్వ
యత్న మెనరించి మతి కూలు♦ నాఁ యడఁగఁజత్రముం బోలెఁ జూచును♦ చేష్టదక్కఁ

ఉ॥ పాపినిఁబట్టి కొట్ట మది - భావన సేయు మడంతి యంచు రా
నోపిన నిందకుఁ బిఱియ - మెందు వ్రణంబున బల్లెముం జొరం
జోపిన నొచ్చి కూలు కరి-చొప్పునఁ దల్లడ మందు లోని పెం
దాపముతోడ నూర్చు కను - దమ్ములు పోయిన యట్లు దూపిలుఁ. 159

ఉ॥ స్తంభమునందు గట్టువడు - సామజముం బలె భూవరుండు సం
రంభము దక్కఁ దూపటిలి - ప్రజ్ఞ దొలంగి యలంగుచుండఁగా
జంభ విరోధి ముఖ్యులును - జంకి వడంకిరి లోక విప్లవా
రంభము దోఁచె నైనను క - రంగదు కైక మనంబు సుంతయున్. 160

తే॥ భర్తచింతను గని భయ-పడఁగ లేదు, మనసు కరఁగదు బిడియంబు - గొనదటంచుఁ
బలుక సిగ్గగుఁ బెద్దలు - వంచనంబె, యుగాద జన్మమందురు దాని - కూఁత యనరు.

తే॥ అట్టిసితి నున్న కైకేయి - నట్టిచూచి, నీవు బ్రమసితివా? లేక - నేర్చినట్టి
వంచకుల బోధ కలదొ? నా. పైన నాన, నిజము వచియింపుమని పల్క-నృపపరుండు.

క॥ నాథా! నే భ్రమియింపను, బోధించిన దింతలేదు ♦ మునొ్నసఁగిన వే
సాధింతు నీయ వేనిన్, వేధింపఁగ నింద నిన్ను ♦ దుతు ననువులన్.

తే॥ రాముఁడే ప్రాణమగు దశ ♦ రథ విభుండు, వెలఁది పల్క-సగము విని ♦ వినక మున్నె
చూఁడు బొబ్బపై బల్లెంబు♦ గొఁడి నట్లు, లై సఁ దపియించి యఱిచచ్చి♦ యవనిశ్వాలె

చ॥ త్రిజగము లందు గెల్పుగొని ♦ తేజిన ధీరుఁడు, కాలకూటమా!
భుజగమ! మృత్యువా! యనును ♦ మూలుగు మాలుగు విహ్వలించు మై
గజగజలాడ నేలఁబడుఁ ♦ గ్రమ్మఱి లేచును సత్యవాక్యమే
నిజముగ నన్ను చంపె ననుఁ ♦ నెంజిలి ధర్మవె చెడ్డదౌ ననుక ౨౦౦

తే॥ వీరవరుల వీర్యంబులు ♦ బీఱు వోవఁ, జెనకి నాతఁడు జగము న ♦ స్త్రీకముగను
వాఁడి వాలున ఖండించి ♦ వై చియేను, నధము లొందు దుర్గతిఁ గొందు ♦ ననుచుఁగనలు

తే॥ సత్యకీర్తియా దశరథ ♦ చక్రవర్తి, కేలు మోఁదు నౌడుగొఱుకుఁ ♦ గీడెయయ్యె
సత్యమున ననుఁ గంపించు ♦ సంతపించు, నిప్పుపై ఘృతమట్లు గుం ♦ డెయుఁగరంగ ౨౦౨

సీ॥ సత్యవాక్యంబు ర ♦ క్షణము త్యజించి శి, క్షించినఁ జెడుగె యి ♦ చ్చినను చెడుగె
కలదని యోర్చుట ♦ కంకెను తన పట్టు, వదలని పాపినీ ♦ వధముకంకె
యాచించుటే కార్య ♦ మని లేచి కట్టుగం, బముల లాగెడు మద ♦ వారణముల
బలము గలట్టి రా ♦ జులు ముందు తొడరి పూ, జించెడు చరణ రా ♦ జీవ యుగళ

తే॥ మమరు దశరథుఁ డంత దో ♦ సములఁ ద్రోవ, దలఁచు వారలఁ బోలి రాఁ ♦ గలుగుమేలు
కలదయేని శాంతము కావఁ ♦ గలడె యంచుఁ, దలఁచి భూపతి కైక పా ♦ దములవ్రాలె.

క॥ నీకొడుకు రాజ్య సంపద, గైకొనఁ డటు కొనిన జగము ♦ కై కొనదెపుడుక
లోకమునఁ గీర్తినిలువదు, నీ కగునది నింద యొకటె ♦ నిక్కము పడఁతీ! ౨౦౮

సీ॥ త్రిదశులు నంగీక ♦ రింపరు మర్త్యులు, ప్రాణము ల్విడుతురు ♦ పంకజాక్షి!
తక్కువారల కథ ♦ తడవంగనేల? నీ, వెవ్వరిఁ గొనిరాజ్య ♦ మేలు దాన
వేను పల్కుట వల్ల ♦ నే సమ్మతించిన, రాముండు నీదు పు ♦ త్రకున కటులె
తప్పక యొసఁగు; వ ♦ దాన్య కేకయుని పు, త్రీ! నాదు కన్ను ల ♦ ర్థింతువేని

తే॥ యిపుడ యొసఁగెద జీవంబు ♦ లింతువేని, నీవశమ కావె వరము లే ♦ నియును ధరణి
మాత్రముగొనుము వేఱొండు ♦ మఱువుమబల!, నాపయిం దయయింతైన ♦ జూపఁదగవె?

సీ॥ ఇచ్చితి ననిపల్క--యిఁక దప్పఁగాఁ జాలఁ, బెను వగముంచి త ♦ పింపఁజేసి
నొంచకు మిట్లు యా ♦ చించినఁ గ్రూర పి, శాచ మేనియుఁ దల్లి ♦ చాయనిచ్చు
నిన్ను మిక్కిలి వేఁడు ♦ నీ మగనికి దీని, నొసఁగిన ♦ దొసఁగులు పొసఁగు నేమి?
యని భర్త తను వేఁడఁ ♦ దనసాటి తానెయై, పిడుగుల ముద్దయా ♦ చెడుగుకైక

తే॥మున్నె వరము లొసఁగి యిప్పు ♦ డొక్కటయోట, గొనఁగ నేముండు? నీకసత్య ♦ మునుభరింప
నెవరు గల వారలో భువి ♦ నెఱుఁగనైతి, ననుచు మది నుంత కరఁగని ♦ దై వచించె.

సీ॥ కల్ల లాడుట యెఱుం ♦ గని నిత్యశీలిభూ, పాలుఁడా వాక్యంబు ♦ నాలకించి
జ్వలంభు లుడుకక మూర్ఛిల్లుచు నోర్వమై, నీవనితా రూప ♦ మెంచిచూడఁ

జిలుమును చిచ్చును ♦ గలిపి చేసినయది, యనుచు లజ్జించుచు ♦ నావిలేని
మనుజు వైఖరి నుండి ♦ మరల నిట్టూర్పులు, విడిచి దీనత దోఁప ♦ వేఁడికొనుచు
తే॥ నీకొడుకె రాజ్యమేలును ♦ గాక నీవు, స్వేచ్ఛ నధికారమును జర ♦ పింతు గాక
యింత వశమగుఁగాక పా ♦ లింతుగాక, యెసఁగితిని తప్పి దానికై ♦ విసుగనేను. ౩౦౭

సీ॥ నాప్రాణములను నా ♦ నయనంబులంబోలి, భువిఁబ్రాణి తతికెల్ల ♦ బుత్రుఁ బోలి
నడఁచు నాకొమరుఁ డీ♦పుడమి వీడకయుండు, మాత్రంబు కరుణింపు♦మకురువిడుము
తెలియ సత్యమె వేరు♦ తెగఁగోయు కార్యమా,టకు నిట్లు వందువాఁ♦డను మృగాక్షి
నాల్క–పిడుచగట్టె ♦ నాకుమారుఁడు కన్ను, మఱుఁగగునేని నే ♦ మతీఁగి చత్తు

తే॥ నాదు జీవముల్ నిను శర ♦ ణంబు వేఁడు,చున్న వని యామె పదముల♦నొఱఁగఁ గైక
యిచ్చి యడుగకు మనుట నీ♦కెట్లు పాడి, యనుచుఁ ద్రోపాడె నిందయు♦నగడు గొనక

తే॥ కఠిన పాషాణహృదయ యా ♦ కైక యట్లు, పలుకఁగొమరుండు కానకు♦ వెలలుమున్నె
నేను జీవముల్ నీఁగుట ♦ నిజమటంచుఁ, బిడుగుపడు కొండవలెరాజు ♦ పృథివిఁ ద్రెల్లె

తే॥ త్రెళ్లి క్రూర దుఃఖాంబుధి ♦ దిగి మునింగె, మునిఁగి దరి గానకావ్యాళ ♦ ముఖ కఠోర
వాక్కు–గుండెల నగలింపఁ♦ బాపచరిత, నీచతకు సహింపక పడి ♦ నేలఁ బొరలె. ౩౧౦

చ॥ సతులిల జీవితేశ్వరులు ♦ చావక మున్నె సుఖంబు రోయుచున్
బ్రతుకు త్యజించి రా యశము♦బ్రాఁతిగఁ గోరక యింతదాఁక ద
త్పతుల వధించు నారులను ♦ ధారిణిఁ గాసము వంశ నాశినీ!
పతి నిటు నీకరంబులనె ♦ పాపపుఁ జిత్రవధం బొనర్తువే? ౩౧౧

ఉ॥ పాపము లెక్క–లేదు కుల ♦ పద్ధతి మాడ్చితి ధర్మ మెంచవున్
దాపము నొందవున్ గరుణఁ ♦ దార్కొని చంపితి వాక్చరాగ్నిచే
వేఁపుచుఁ దీపి ప్రాణముల ♦ వెంపర లాడి వధించి తింక నే
పాప మెఱుంగ కుండు ప్రజ ♦ ప్రాణములం గొన నాస చేసితే? ౩౧౨

చ॥ ముగుదతనంబు జంకు బిడె ♦ ముక్ నెఱి భూషలుగాఁ గలార్తలే
మగువలు; కీర్తికై బిడెము ♦ మన్ననసేయుట లోక ధర్మమా
తగవు గణింపరేని వని ♦ తల్ మగవారల లోనఁ జేరఁగాఁ
దగుఁ జెలి రూపుఁబట్టి వని ♦ తాతతిఁ జేర్చుట యెట్లు పొందగున్? ౩౧౩

క॥ బలమున బుద్ధిని రాజుల, గెలిచితి దేవతలవలకు ♦ గీమున నొక స్త్రీ
వలఁ దనిలి చెడితి ననియెడు, బలు నిందం బొంద నిపుడు ♦ పాలైతిఁ గదే! ౩౧౪

క॥ మేరుగిరి వేఱు మేరువు, తో రాజిలు కరణి వెలయు ♦ దోర్యుగళుండా
భూరమణుఁ డగలుఁ బొగులుక్, దూఱుఁ బొర్లలు లేచుఁ జూచు ♦ దూపిల్లు వెతన్,

ఆ॥ ఒఱలి యొఱలి ధూళి ♦ నెఱయఁ బొరలు రాజ, వరుని గాంచి కైక ♦ పదరి పలికె
వరము లిత్తువా? భ ♦ వ దన్నిధినె యిప్డు, ప్రాణములఁ ద్యజింతు ♦నా? వచింపు

ఆ॥ విరిసి యెరిసి జీవ ♦ వితతిఁ ద్రావెడు వహ్ని, వంటి కైక మఱియుఁ ♦ బలుకు నిట్లు
ఒక్కరాజు సత్య ♦ మొగిఁ గావ నొడలిని, కోసియీఁడె? యిచ్చి♦ఱంద ఫలమె?౬౧౭

ఉ॥ చచ్చినదే యటంచు మఱి ♦ చచ్చియు స్త్రీ కొల చుట్టునంచు జోఁ
డిచ్చితి నిచ్చితిం గొమరుఁ ♦ డేలఁగ దుర్గమ కాననంబు నేఁ
జచ్చి దివంబు నేలుదును ♦ చానక నెత్తిని గట్టు కొంచు నీ
విచ్చను రాజ్యమ్మ జలధి ♦ నీఁది దరిం గనలేక క్రుంగుమా. ౬౧౮

చ॥ పలుకఁ దొడంగు మున్నెసగ ♦ పాలు కొలక్ ముగియించు కతి నాఁ
జెలఁగు మనోవ్యథం గుమరు ♦ చొదని వాఁడయి చేష్ట దక్కి జోఁ
డిలఁ బడి యట్లుపల్కె మది ♦ నెంచిన దట్లు గడించి కైక పే
రలరున లోన నుబ్బుచు ర ♦ యంబున సెజ్జకుఁ జేరె నెమ్మదిన్. ౬౧౯

చ॥ అతిశయమైన నాళ్లనొక ♦ ప్రాణముఁ బోలిన మేటి కార్య సం
తతు లొనరించి వెండి పరి ♦ తాపమునొందిన భర్తఁగాంచి యీ
యతివ రవంతయైన నడ ♦ లందదు నవ్వాడి దీనిఁగాంచి యే
గతిఁ దలయెత్తనౌనని వ ♦ గ జనేఁ జల్లని రేకులందియున్. ౬౨౦

తే॥ కైకవలనఁ దద్వరునకుఁ♦గలుగు చెడుగు, గని కలఁగి ఱొక్కలనియెడు♦కరములఁ గొని
కడుపు మోఁది కొనుచు నేడ్చు♦కరణిఁ దోఁచె, క్రొక్రోకోయనుకడజాము♦కోళ్లకూఁత.

తే॥మదవతులకాలియండెల-రొదలఁబోలి,కొలఁకులందుమ్రోఁకులయందుఁ-గూడికూయు
పక్షులరుతంబు కైకేయి ♦ పరుసుగాంచి,మండి లోలోనఁ దిట్టెడు ♦ మూడ్క-నుండె.

తే॥ మఱువఁ జాలని భద్ర నా ♦ మంబు గలుగు, రాముఁ డడవికి జాకీ ♦ రమణి తోడఁ
బోవ నేము దేశము వీడి♦పోదు మనుచు, లేచు కరణి శాలలనుండి♦ లేచెఁ గరులు.

చ॥ ప్రభగల పద్మనేత్రుఁడగు ♦ రాము బలిష్ఠ మదేభహస్త స
న్నిభ కరమందు కంకణము ♦ నిండఁగఁ గట్టకమున్నె చల్లనౌ
నభమున రెక్క-కూటువలు ♦ నాశిలి తెల్లన యయ్యె సీఁతగాఁ
గభుకి వైచు పండిరి య♦ గల్ప బట్టాబయలైన కైవడిన్. ౬౨౨

ఉ॥ పూవిలు పోరు గల్గు నిసి♦పోయెను వచ్చెను వచ్చె నేఁటికిన్
శ్రీవరుఁ గొల్చు పండువని ♦చెల్వుగ లేపుచు మ్రోఁగె భేరులా ♦
రావము కొండపై జలధ ♦ రంబుల మ్రోఁతను పోలఁగా మయూ
రావలిఁబోలి లేచిరి ము ♦ ఖాంబుజముల్ వికసింప నంగనల్. ౬౨౩

ఉ॥ కొందఱు పెక్కులౌ విరుల ♦ గుత్తులపైఁబడి మందచారియౌ
గంధవహుండు మేఖలలఁ ♦ గాంచన వస్త్రములన్ జెదర్పఁగాఁ
గుందిరి; తాపముల్ సురుఁగ ♦ గొందఱు వల్లభులన్ ముదంబునన్
సందిటఁ గొన్న కైతవపు ♦ స్వప్నము లాఱ నలంగి రొక్కెడన్. ౨౨౬

చ॥ ఇలువడి సున్న చేసి కుల ♦ మొగ్గుల బొగ్గులుగా నొనర్చి ని
శ్చలమగు నింద చేకొని య ♦ శంబును చూఱలు వుచ్చి సిగ్గఱన్
నిలిచిన కైక చేష్టలను ♦ నివ్వెఱఁ గ్రొత్తడు తెల్లఁ గాంచి మో
ముల ముకుళించి రిట్లనఁగ ♦ మోడ్చెఁ గువాలయముల్ మొగంబులన్.

చ॥ కుతుకము నిండ నాలుకలు ♦ గ్రోసెడు మారుని వాఁడితూపులన్
మతకరి మందమారుతము ♦ మాడ్చెను వెన్నెల మేనిఁ గోయ జీ
వితముల రోయుచున్న యు ♦ రుభితమృగాక్షుల కష్టు మేలు కొ
ల్పు తెఱఁగు ద్రాచుఁ బాము చెవి ♦ లోఁ జొరఁబాఱిన చందమేర్పడెన్.

సీ॥ చక్రివరా శ్రీరామ ♦ చంద్రుని పట్టాభి, షేకంబునకు నెడ ♦ సేయు చెడుగు
రాత్రి యుగాంత స ♦ రణిఁ బెద్దదై యుండు, తెలోకోయని పంక ♦ జాలయమును
భూతవితతితోడ ♦ మాతోడఁ దపము చే, సిన నయనంబులు ♦ చిత్తములును
సఫలత్వ మొందంగ ♦ సమయ నిదేయని, మేలుకనిరి యోగి ♦ మేలువారు
తే॥ కనులు తెఱచిపండువుగరా ♦ ఘవుఁడు మకుట, ధారియగుచునూరేగఁగాం ♦ తమయటంచు
విరుల పాన్పుల నుసలి లే ♦ చిరి కడుంక, పలరుఁదేటులు తోడ భ ♦ మ్మనుచు లేవ. ౨౨౯

తే॥ కుసుమకోమలులుల్ దిట్టంపుఁ ♦ గోప మొంది, యుదయదుందుభుల్ మ్రోఁగంగ ♦ నులికినగలు
చెదర నడుము లల్లల నాడఁ ♦ జింత గొన్న, చెలువు లింపొందఁగాఁ గటా ♦ క్షింపరైరి.

ఉ॥ క్రాలెను పీలి గుచ్ఛములు ♦ క్రాలె వికాసిత పుష్ప మాలికల్
క్రాలెను దుందుభుల్ నగలు ♦ గ్రాలెను పక్షులు క్రాలె వీణియల్
క్రాలె మదేభముల్ హరులు ♦ గ్రాలె రథంబులు క్రాలెఁ జిత్రముల్
క్రాలెను ముక్త మాలికలు ♦ క్రాలెను క్రాలె మదాళు లెల్లెడన్. ౨౩౧

ఉ॥ ఏడు జగాలతోడ మఱి ♦ యేడు జగంబులు జీవ పాళితోఁ
గూడ విహాయితంబు లొనఁ ♦ గూర్చిన భూవర వాళి చింతచే
వేడుక దక్కియంగములు ♦ నెవ్వేల వోయి కృశించి పట్టి మై
చాడుపునన్ వికాసములు ♦ స్రగ్గి మినుక్కనుచుండె దీపముల్. ౨౩౨

ఉ॥ మ్రోఁగెను కాహళాది రవ ♦ ముల్ మధుపాళి నినాద వైఖరిన్
మేఁగెను దీవసల్ మఱియు ♦ మీఱెను మేలగు మేలుకొల్పులున్

వాఁగెను వాద్యరావములు ♦ ప్రబ్బె దర ప్రకారవంబులుఁ
రేఁగెను క్రోవి నాదములు ♦ రెచ్చె హితంబుగ సామ గీతముల్. ౨౩౩

ఉ॥ ధూపముపోలికఁ ముదురు ♦ దొడ్డ తమంబను వైరి భీతిలఁ
దీపము లెల్లఁ దేజములు ♦ దీలుపడం దన వంశజుండు సం
తాపము నొంది క్రుంగ దురి ♦ తం బొనరించిన క్రూర కైకపైఁ
గోపము నొందె నాఁగఁ దొలి ♦ కొండను భానుఁడు దోఁచె నెఱ్ఱనై. ౨౩౪

తే॥ మూఁడు మూర్తులై వారికి ♦ మొదలు నైన, విశ్వరూపుని విశ్వేశు ♦ విల్లు విఱుచు
వాని యభిషేకముం గను ♦ వాంఛ నున్న, మగువల మొగంబులట్లు ప♦ద్మములువిరిసె

ఉ॥ ఆ సమయంబునందు గల ♦ యంబుధు లొక్కట లేచె నాఁ బురీ
నాసులు నేఁడు రామునకుఁ ♦ బట్ట మహోత్సవ మంచుఁ గాంత మం
చాసను లేచు నా కలక ♦ లారవ వైఖరిఁ దెల్ప నేరి కూ
హా సముదీర్ణతల్ గలుగు?♦సంచుఁ దలంచి రొకొక్క రయ్యెడఁ. ౨౩౬

తే॥ వీరుల మనస్సులను లాగు ♦ మెలఁదు, లెల్లఁ, బొదములకు లత్తుక యిడు ♦వారు సంకు
గాజు లిడువారు కన్నుల ♦ కాటు కిడెడు, వారు క్రొవ్వీరుల్ తుఱిమెడు ♦ వారునై రి

తే॥ మోద బాష్ప ధారలు గల ♦ మోము లందు, కల్లుద్రావువాలుగఁబోలు♦కనులచెలుల
గంద పంకంబు మ్రొమ్మునఁ ♦ గలుగువారు, పొదలు నుబ్బున లక్ష్మణుఁ ♦ బోలెనై రి

తే॥ సతులు కౌసల్యఁ బోలిరి ♦ జన్ని గట్టు, లల వసిష్ఠుఁ బోలిరి తక్కు♦ లలన లెల్ల
సీతఁ బోలిరి జానకి ♦ సిరిని పోలెఁ, బ్రభుని దశరథుఁ బోలిరి ♦ పౌరు లెల్ల. ౨౩౯

ఉ॥ రాముఁడు గద్దె నెక్కునని ♦ రాజ సమూహము వచ్చి చేరె న
య్యామని గాంచు వేడ్క హృద ♦ యంబులఁ బ్రేరణ సేయ మున్నె యెం
తో మది నాసరేఁప విబు ♦ ధుల్ సుధకై గుమి గూడు లాగునన్
భూమి నయోధ్య తక్కఁ బెర ♦ భూములు శూన్యము లయ్యెనో యనన్.

సీ॥ చక్కఁదఁ బోణులు ♦ సైకత శ్రోణులు, విద్రుమాధరలును ♦ పీన కుచలు
గుములయి పురుషుల ♦ గుంపులతోఁ గూడి, నడవుఁడు నడవుఁడు ♦ నడవుఁడనుచుఁ
బలుమరు పలుకుచుఁ ♦ దొలి నున్న చోటనె, నిలుతురు వెడలెడు ♦ తలఁపు విడరు
ప్రభువుల కూటమే ♦ ప్రబల మనెడువారు, యూవతంబే పెద్ద ♦ దనెడు వారు.

తే॥ యోధ వారమే గొప్పది ♦ యువక సమితి, దొడ్డదను వారు వచ్చిన ♦ స్తోమ మెక్కు
డనెడువారు వచ్చెడుగుంపె♦యధిక మనెడు, వారు మొత్తము నెఱిఁగిన♦వార లెవరు?

తే॥ అనుచు నీలోత్పలంబుల ♦ యంద చంద, మిఁకఁ జెలు దొసంగులం జేర్చి ♦ కాటుక యను
విసము చంద్రు నందుంచిన♦ట్లొసఁగు కనులు, గలుగు సుందరుల్ నెమఱుల♦ కరణిఁజనిరి

తే॥ చాల వాసించు నవ వన ♦ మాలికాభి, రాముఁడగు రాముఁడటురాజ్య♦రమనుపొందు
భాగ్యమునుచూడరాకుండు♦వారులంకఁ,గలుగువారును గిరులు ది♦క్కరులెయగును

తే॥ ఇంద్రుఁబోలిన రాజులు ♦ చంద్రులనఁగ, నొప్పు ముక్తాతపత్ర ము ♦ లుప్పరమును
కప్పు నంచల గమి యన ♦ విప్పు గలుగు, చామరల తోడ వచ్చిరి ♦ చవిక కడకు. ౭౮౪

తే॥ విమల తపమున ఫలమొందు - వేదవిదులు, తాము కనిపెంచు ముద్దుల-తనయు పెండ్లి
సడపు లలి వచ్చిచేరి రా -నందమునను, రాఁడమా రామ కల్యాణ-రంగమునకు. ౭౮౫

క॥ నించిరి సుర లంబరమును, నించిరి దిక్కు-లను మేది - నిం గల జనముల్
నించెఁ బసిఁడి జడి జలధుల - నించెఁ జెవుల బహుళ భద్ర - నిసదారభటుల్. ౭౮౬

ఉ॥ దీపపుఁ గాంతి మించిన యు - దీర్ణ నృపాల కిరీట కాంతు లు
ద్దీపిత భాను మండలము - తేజముఁ గప్పె వరాంగనా విభూ
షాపృథుకాంతులొప్పె భువిఁ - జయ్యన గెల్చితి మింక నాకమి
ట్లొప్పున గెల్తమ్ వహి ను - రేఖలకున్ మిఱుమిట్లు గొల్పుచున్. ౭౮౭

తే॥ వలయుపరికరములు వస్తు-వులునుగొనుచు, మునులుశ్రుతులుపఠించుచు-మొనసిరాగ
ద్వార్థి నతులు సంభ్రమంబున-దారి దొలఁగఁ, గులగురుండు వసిష్ఠుఁడా-స్థలికి వచ్చె.

తే॥ అమరవాహిని మొదలు క - న్యాకుమారి, వఱకుఁ గల తీర్థములు వార్ధి- వారియుంచి
వేల్మి వస్తువులును సింహా-సీకతోడ, వలయు ననన్నింటి నట సిద్ధ-పఱచియుంచె. ౭౮౯

తే॥ జ్యోతిషికులు లగ్నము డాసె - ననివచింప, జ్ఞాన దగ్ధకర్ముఁడు వసి - ష్ఠమునియాజ్ఞ
శిరమునం దాల్చి రాజేంద్రు-శీఘ్రు గతిని, తోడి తేర నెమ్మిని సుమం-త్రుండు చనియె.

సీ॥ అభ్రంకషం బగు - నంతఃపురీ సౌధ, మున సార్వభౌముని - గనక యచటి
వారి విచారించి - వడిఁ గైకమందిర, ద్వారంబు చేరి కాం - తా జనంబుఁ
గాంచి కార్యము దెల్పఁ - గా వడివడిఁ జని, చేటికల్ కైకకుఁ - జెప్పనంత
యముఁ బోలు నయ్యమ - యాతనిఁగని రాము, వడిఁదోడితెమ్మని - పనుచునంతఁ

తే॥ బొంగి బంగరు మండప - ములు చెలంగు, వీథులం జని తనలోన - వేడ్క-తోడ
దన్ను దాఁ దలఁచుచునున్న-దనుజరిపుని, మ్రొక్కి యిట్లను వదనంబు-మూసికొనుచు

చ॥ ధరణిపులుఁ ముసీంద్రులును - తక్కు-జగంబున వారు తండ్రి తీ
రితి వహించి నిల్చి రర - యం బిసతల్లియు మిమ్ము దోడితే
నిరవుగ నిన్ను పంపె వడి - నెక్కు-శతాంగము బొమ్మ్మనీకముఁ
శిరమునఁ దాల్తు గాక యసఁ - జెచ్చెర నప్పుడ లేచె నాతఁడుఁ. ౭౮౭

శా॥ ధీరోదాత్తుఁ డుదారుఁ డుత్తమ గుణ - స్తోముండు వారాశి గం
భీరుం డంత సహస్ర శీర్షునకుఁ గే - ల్వేమోడ్చి సామంత భూ

దార శ్రేణులు చుట్టిరా విబుధ బృం - దంబుల్ సుగీతంబు లిం
పారం బాడ విలాసినుల్ గన శతాం - గ్గా రూఢుఁ డయ్యె్ లలిత్. ౨౫3

చ॥ బొమిడికముల్ ధరించుటకుఁ - బోయెడి నం చుబలాట మొంది జీ
వము లటనెల్ల వారికొక - వైఖరినై రథమెక్కి యేగు రా
ము మొగము గన్న వారివలెఁ - బొందికఁ జూడనివా రుగూడ మో
దము దయివాఱ గొప్ప నిన - దంబున మూఁగిరి రెండు ప్రక్కల్. ౨౫౪

చ॥ బెడిదపుఁ గైకవాక్యమున - వీరుఁడు పట్టము భూమి మాని కా
రడవుల కేగు మున్నె హరి - ణాక్షుల హస్తములల్ కరీరముల్
నిడుపగు వాలుచూపులను - నేజము లెల్లెడ నిండి యున్న పే
రడవిని చొచ్చె భాస్కర కు-లాంబుధి సోముఁడు రాముఁ డత్తఱిన్. ౨౫౫

సీ॥ గందంబు పుష్పముల్ - చందనం బపరంజి, తొడవులు చెదరంగఁ - దొందర వడి
గాజులు రాల మే - ఖలలు ప్రీలంగ నా, లీలను లజ్జను - కోలువోయి
కందర్ప శరములు - గాఁడి గాయంబయి, యుబ్బిన పీన ప - యోధరములఁ
గామాగ్నిచే వెచ్చఁ - గ్రాఁగిన కన్నీటఁ, గలుకులు కొందఱు - కడుగువారు

తే॥ జాలి లేని యీతఁడు నేల-నేలఁ దగిన, యతఁడె? యనువారు పుండరీ-కాక్షములును
నల్లయొడలును స్యందనం-బెల్లయెడల, నరయఁ బడె రాము లెందఱో-యనెడు వారు

సీ॥ అంగన లెల్ల ని - ట్లాడుచుఁ గూటువ, లై నిండఁ బౌరులు - మూని వరులు
యువకులు రాముని -యొప్పుఁ గాంచుచుఁ బ్రేమ, కెల్లనుగాఁక - హృదయమందు
నీలోక మిఁక సుఖి - యించు ననెడు వారు, జన్నముల్ క్రమముగా - జరుగు ననెడి
వారు మా యాయువుఁ - బడసి చిరాయువు, గలిగి నెలయు మంచుఁ - బలుకునారు

తే॥ ఇంద్రియము లై దిటిని గృశి-యింపఁ జేసి, పొందిన తపఃఫలంబు నీ-వొందుఁ గాక
యనెడు వారు మాపుణ్య ఫ-లాతి శయము, నీకె లభియించుఁ గాకని-నిలుచువారు.

సీ॥ కరుణ యేపారిన - కన్నులఁ బోలంగ, నబ్జంబు లెమి పు - ణ్యం బొనర్చె
మేని రంగును పోల - మేఘము ల్మన్నెట్టి, నోము నోచెనో యంచు-నుడువువారు
బహు తపంబులు సేసి - భాగ్య దేవతఁబోలు, రామునిచ్చిన దశ - రథుని కరయ
నీడుగా బ్రతుల్యప - కృతి యేది చేయంగ, ననువగునని ప్రేమ - ననెడు వారు

తే॥ రాము ననుకంప వారణ - రాజుఁ గాచు, హరికరుణఁ బోలు నంచుఁబ-ల్కాడువారు
ప్రాకృత్యతీతు నుత్తము మేని. సొబగుఁ గాంచి, కారణములేక ముద్వారిఁ-గార్చు వారు

సీ॥ నీల మేఘశ్యాము -నిండు బుద్ధియు శీల, మొరుల కెవ్వరి కేని - యరయఁ గలదె?
ఘన తపంబులు పెద్ద - కాల మొనర్చియు, గణుతింప రాకట్టి - ప్రణవమూర్తి

యమరులలో నొక్కఁ - డగునె?యట్లని యింత, వఱకుఁ జెడితి మని - పలుకువారు
జలధిఁ ద్రవ్విన సాగ - రులకు స్వర్గంగను, నేలకుఁ దెచ్చిన - నిపుణులకును

తే॥ సురల కొఱకు దైత్యులఁ ద్రుంచు-శూరులకును, వేరుగల వన్నెతోడి వి-స్తారకీర్తి
నిశ్చలం బౌట యీతని - నెట్టి భుజములు, కూర్చు కీర్తిచే ననుచు వా-క్రుచ్చువారు.

సీ॥ ఇదె చందనపుగంద - మిదె చెందిరం బియ్య,దియె మంచి చూఁడి ము - త్తెముల రాశి
ఇయ్యవె మణి భూష - లియ్యవె మదకరు, లియ్యవె హరులిన్ని - హేమ సమితి
ద్రవ్యంబు లేని వే - దల కొసఁగుమ యని, చేతి కందిక గాఁగఁ - జేర్చు వారు
తన దూడ దుముకు చు ♦ తాన్లహంబుతో రాఁగఁ, గూర్మిఁ గరఁగి కాంచు ♦ గోపుకరణి

తే॥ మెఱుపుఁ బోలిన తేరిపై ♦ మెఱసి వచ్చు,రాము మనసారఁగని శరీ ♦ రంబు కరఁగి
మనసు నీరుగాఁ ద్రవహింప ♦ మచ్చిక మెయి, చిత్ర రూపంబు కై వడిఁ♦జెలఁగువారు

ఉ॥ ఛత్రము చల్వనీడ నిడ ♦ సైన్యము తో బహు శస్త్ర సంతతుల్
చిత్రముగా వెలుంగ నెదఁ ♦ జిందెడు నెమ్మని ధాత్రి మేల్మికిం
బాత్రము గాఁగ నేలు నర ♦ పాలుఁడు రాఘవుఁగాంచి యర్మిలిన్
బుత్త్రులఁగాంచు టింక సరి ♦ పోలదు పో యని నిల్చు వారలున్. ౭౬

తే॥ కారుమొగులు సౌదామినిఁ ♦ జేరు నట్లు, రాముఁడీ త్రోవ వడి వడి ♦ రథము మీఁద
నేగునేమొ యీ వీథిని ♦ హేమ రత్న, సమితి ప్రోగు పోయుఁడి యని ♦ చల్లు వారు.

చ॥ పెరుఁగఁడు తల్లి చేతులను ♦ పెద్దగ రాముఁడు కైక చేతులం
బెరిఁగెఁ దపః ఫలాధికతఁ ♦ బెంచిన యయ్యమ మోద మంది యీ
ధరణి నొసంగ నెంచినది ♦ తానుగ నాతని కామె సంతసం
బిరవుగఁ జెప్ప శక్యమగు ♦ నే యని లోన నుతించు వారలున్. ౭౭

సీ॥ పాప సందోహము ♦ ల్బహు జన్మ దుఃఖముల్, మొదలంటఁ దెగునని ♦ మురియువారు
భూమండలము నేఁడు ♦ రామునకే కాద, యెల్లర కౌనని ♦ యెలయు వారు
భువనకంటకులైన ♦ దివిజవిరోధులఁ, బరిమార్చు నితఁడని ♦ పలుకు వారు
రాము నాజ్ఞలఁ దీర్చు ♦ రాజు లేతపమొన, రించిరో యని సంత ♦ సించు వారు

తే॥ పలు విధంబుల సీలీలఁ ♦ బలుకుచుండ, జవన తురగ ప్రకీర్ణక ♦ స్యందనమున
సౌధపాళులు విలసిల్లు ♦ వీథిఁగడచి, రాచ నగరు ప్రవేశించె ♦ రామవిభుఁడు. ౭౮

తే॥ మందయానలు చేరి చా♦మరలు వీవఁ, గ్రొత్త యానంద మంది ర ♦ ఘు ప్రవీరుఁ
డతిశయ ప్రేమ నచ్చట ♦ నరసి తండ్రి, గద్దెపైఁ గొలు వుండుట ♦ గాన లేమి. ౭౯

చ॥ శ్రుతులు సమస్త శాస్త్రములు ♦ చొప్పడ నారసి తేఱు యోగి హృ

ద్గత మయి పూచు * రూపములఁ ♦ గాంచిన రాముఁడు చకానులు న్మహీ
పతులును మోదమందఁ బొల ♦ పం బయి నిత్యయశో విశేష సం
గత మగు కూటముం గడచి ♦ కైక గృహంబును చొచ్చె నెమ్మిమై. ౨౯౯.

చ॥ ఱటు చనుచుండు రాముఁగని ♦ యందఱు నీతఁడు యుక్తకార్యమే
పటుతర రీతిఁ జేసెఁ దగు ♦ పద్ధతితోఁ దన తండ్రి పాదముల్
నిటలము సోక మ్రొక్కి యవ ♦ నీపతి యీయ దినేశు నుండి వి
స్ఫుట గతి వచ్చు సీసకము ♦ పొందిక నొందఁ దలంచినాఁడహో. ౨౯౨

చ॥ అనుచు వచించుచుండ సుగు ♦ ణాలయుఁ డచ్చట సొమ్మసిల్లి తే
అని స్థితి నున్న తండ్రిఁ గన ♦ రాఁ బృథివీ పతి దీని నోటితో
వినుచుటకుం దెగింపఁ డిది ♦ విన్నెద నేనని, కన్న తల్లిగా
మనమున నెంచు రాముఁ గనె ♦ మారణ దేవతఁ బోలు కైకయున్. ౨౯౩

తే॥ జేప కడఁ దల్లిఁ జేరిన ♦ క్రేపుఁబోలు, రాముఁ డామె పాదములకుఁ ♦ బ్రణతి సేసి
యొక్కఁ చేఁబ్రవాళాస్యంబు ♦ నొనర మూసి, యొక్కచే వల్వసవరించు ♦ చొదిఁగినిలిచె

చ॥ యముఁడను పేరులేక యమ ♦ యాతన గూర్చెడు లోహ మానసం
బమరిన కైక యట్లు విన ♦ యంబున నిల్చిన పుత్త్రిఁగాంచి యు
త్తమ గుణరత్నమా! సువిశ ♦ దంబుగ నీ జనకుండు నీకు ని
క్కముగ వచింపఁ గోరినది ♦ కద్దది కోరెద వేని తెల్పెదన్. ౨౯౫

చ॥ అనవుడు రాముఁ డామెఁ గని ♦ యమ్మరో! తండ్రి విధింపఁ దల్లి వీ
వనఁగల దొండు గల్గినఁ గృ ♦ తార్థుఁడనై తిఁ దపంబు పండె నా
జననము ధన్యమయ్యెఁ గెల ♦ సంబు పవిత్రతఁ గాంచె నింత కం
టెను మఱి గల్గునే పలుకుఁ ♦ డీ తలమోచి యొనర్తు నేనన్. ౨౯౬

చ॥ భరతుఁడు రాజ్యమేలఁగఁ ద ♦ పస్వి వలెన్ జడలూని వల్కలాం
బరములు పూని పాలనము ♦ మాని భయంకర కాననంబులన్
బొరిఁ బదునాలుగేండ్లు చనఁ ♦ బుచ్చి పదంపడి రమ్మ నేఁడె యీ
పురమును వీడి పొమ్మనుచు ♦ భూపతి యాజ్ఞ యొసంగె నావుడున్. ౨౯౭

చ॥ వినుతి యొనర్ప నాలుకకు ♦ వీలుపొసంగని మేరలేని మే
ల్గొనముల ప్రోకయైన రఘు ♦ కుంజరు చెన్నగు మోము నన్ను పో

---

* ఆ రూపములైదు.-పరత్వము, వ్యూహము, విభవము, అంతర్యామిత్వము, అర్చావతారము. పరత్వము = వైకుంఠ వాసుఁడై యుండుట. వ్యూహము = పాలకడలిని శేషశయనముపై యోగనిద్ర. విభవము = శ్రీరామాద్యవతారములు. అంతర్యామిత్వము = భక్తహృదయకమలమందుండుట. అర్చావతారము = దేవాలయములందు వేంచేపియుండుట,

లిన వెడఁగుల్ వచింప మొద ♦ లేయను వొందదు; మున్ను కంజముఁ
జెనయు మొగంబు ఫూర్తి వికఁ ♦ సించిన పద్మము గెల్చె నయ్యెడఁ. 23

చ॥ అమల మనస్కుఁడైన ప్రభు ♦ నాజ్ఞను మీఱఁగ జంకి యజ్ఞ
కమును భరించి కావఁగొను ♦ కష్టము, యుగ్యము కాఁడిక్రిందికే
గు మెయిని సమ్మతించి యన ♦ ఘుండొకఁ డవ్వలఁ గాఁడి విప్ప.మో
దమునఁ దొలంగిపోయిన వి ♦ ధంబున వీడెను రాఘుఁ డత్తఱిఁ. 24

ఉ॥ అమ్మరొ! తండ్రియేల? భవ ♦ దాజ్ఞను నేనొనరింప నందునే?
తమ్ముఁడు పొందు భాగ్యమది ♦ తథ్యము నాయది కాదె? యింతకం
టెమ్మతి యేది నాకొనరు ♦ తేవ? భవద్వచనమ్ము నాదు శీ
ర్షమ్మునఁ దాల్చితిఁ సెలవె? ♦ చయ్యన వెళ్లెద నేఁడె కాసకుఁ. 25

4. నగర విముక్తి పటలము. (25)

తే॥ జానకీజాని యీరీతి ♦ చనవు తోడఁ, బలికి తల్లి పాదములకుఁ - బ్రణతి నేసి
తండ్రి యున్న దిక్కునకు వం ♦ దన మొనర్చి, సరగ వెడలెను కౌసల్య ♦ సదనమునకు

చ॥ మొగుళులు గప్పియున్న నగ ♦ ముంబలె నొప్పిన రాఘవుండు మే
ల్జగి గల బొమ్మిడీకమును ♦ శీర్షమునం ధరియించి రాచ శీ
వి గలిగి వచ్చు నంచు ముది ♦ వేడ్క-వహించిన తల్లియొద్దకుఁ
వగ విధి ముందు గాఁగఁ దన ♦ ధర్మము వెన్కఁగ వచ్చె నొంటి మై. 22

చ॥ బొమిడికఁ దాల్పలేదు బహు ♦ పుణ్యజలంబుల చేత సార్ద్ర శీ
ర్షము గనరాదు చిత్రమని ♦ శంక యొనర్చెడు తల్లికిం బ్రమో
దమున నమస్కరించు గుణ ♦ ధాముని దీవన చేసి యామె ప
ట్టమునకు నడ్డపాటెదియు ♦ డాయదుగా యని ప్రశ్న చేయఁగఁ. 23

క॥ మాతా! నీప్రియ తనయుఁడు, నాతమ్ముఁడు నిర్మలుండు ♦ నయగుణచరితుం
డాతతమతి భరతుండీ, భూతల మిఁకనేలు ననుచుఁ ♦ బుత్త్రిం డనుడున్. 24

చ॥ నలువుర నిష్కలంకమగు ♦ నర్మిలిఁ జూచుటయందు భేదముం
దెలియని కోసలేంద్రసుత ♦ ఛీరున కిట్లను రాజనీతికిఁ
వెలితి యొకండు గాక గుణ ♦ విశ్రుతుఁడా భరతుండు నీకు నే
వలనునఁ దీసిపోఁడు భువి ♦ భారము పూనఁగ నర్హుఁడే చుమీ. 25

చ॥ మతియొక టాలకింపుము కు ♦ మారక! భూవిభు నాజ్ఞ యియ్యెడఁ
నెఱు సెన్నొ లేదొయంచు గమ ♦ నింపక యొప్పుట నీకు ధర్మమూఁ

బెరిమను నీదు తమ్ముసకుఁ ♦ బృథ్వి నొసంగి పొసంగి వానితోఁ
జిరతర భోగ భాగ్యములఁ ♦ జెందుచునుండుము దీర్ఘకాలమున్. ౬౮౧

చ॥ అనుటయుఁ బూతమాససము ♦ నం దకలంక ముదంబు నొందు న
త్తనయుఁడు తల్లి కిట్టులనుఁ ♦ దండిరి సత్ప్రథితుండు నాకు ని
చ్చిన దొకయాజ్ఞయున్నదటు ♦ చెచ్చెర నేఁ బదునాలుగేండ్లు కా
ననముల సంచరించి తద ♦ నంతర మిచ్చటి కేగుదెంచెదన్. ౬౮౨

తే॥ అనుచు రాముఁడాడిన వా ర్త♦యనెడి చిచ్చు, చెవులఁబడియుఁబడకమున్నె ♦చింతచేఁగృ
శించె భ్రమియించెఁ గుండె శో♦షిల్లెఁ బరి త,పించెఁ బలవించెఁ గౌసల్య♦పృథివిఁగూలె

సీ॥ తనయ నీవీ భూమి ♦ స్తంభము వలె నిల్చి, కాతుగా కను మాట ♦ కైతవంబొ?
అంత ర్విషమొ?నాదు♦ ప్రాణముల్ చలియించె, బ్రదుకంగఁ జాల దు♦ ర్భరమటంచుఁ
జేతిని చేతితోఁ ♦ జేరిచి నలఁచును, వట కిసలయమన ♦ వటులు తనయు
నుదరంబుఁ గరమున ♦ నూరక తడవ్రఁ బో, గలు లేవ నూర్చు లోఁ♦గలఁత నొందు

తే॥ చక్రవర్తి కరుణ చాల♦సౌమ్య మయ్యె,ననుచు నవ్వు నాయఁ! యెప్పు ♦ డడవి కేగు
దనుచు లేచు నేనును వత్తుఁ♦జనుద మంచు,మించి పలవించు రోదించు♦మిగుల నొచ్చు.

క॥ మరణాంత వేళ యాతన, బెరసిన గతిఁ దల్ల డిల్లు ♦ విడిముడి జాఱన్
నిఱుపేద వంచి మొగమును, కరమునఁ గప్పికొని యేడ్చు ♦ కరణిని వగచున్. ౬౮౪

ఉ॥ హాయను ధర్మమింకఁ గల ♦ దా యను దైవము! యిట్టి పాటు లా
నే యను దప్పికండు గల ♦ దే యనుఁ నెక్కరణిఁ భరింప నా
నో యను పూర్వ కర్మఫల ♦ మో యను నుత్తమ పుణ్యకర్మ శే
లా! యను నక్కటా! యను న♦హా! యను లోకము లేనిదే యనున్. ౬౮౫

శా॥ క్లేపుం బాసి తపించు ధేనువు క్రియన్ ♦ గీడ్వాటు మైఁ జింత త
న్నేఁపన్ మూర్ఛిలి నేల వ్రాలు జనని ♦ హృద్యంబులున్ ధర్మ్యముల్
చే పట్టందగు వాక్య సంతతులచే ♦ శ్రీరామ చంద్రుండు సం
తాపం బూడ్చి దిటంబు గొల్పు మదిఁ జిం ♦ తంజేసి తానిట్లనున్. ౬౮౬

శా॥ తల్లీ! మేటి సతీమతల్లి వయి సా ♦ ధారణ్య కాంతం బలెన్
జెల్లం బోలునె? చిత్తమందు తగవుం ♦ జింతింపు మీయాజ్ఞ నే
నుల్లంఘింపఁగఁ బోలునమ్మ! విభు స ♦ త్యోద్ధారుఁగాఁ జేయఁగా
నొల్లంబాటు వహింతువే? యిదియు నీ ♦ యుల్లంబునం దోఁపదే? ౬౮౭

శా॥ నాకంచెం గడు నుత్తముండు సుగుణా ♦ నందుండు తమ్ముండు తా
నీకుం గాదిలి పట్టియౌ భరతుఁ డీ ♦ నేలం బ్రపాలింపఁగాఁ

గీ కారణ్యములఁ వసించి పితృ వాక్ ♦ క్షేత్రంబుఁ బండించు నా
యీ కార్యంబునకంటెఁ బుత్త్రినకు మే ♦ లేదీ ప్రపంచంబునన్?

తే॥ మిన్ను మన్ను సముద్రముల్ ♦ మిగులుపంచ, భూతములు సమస్తంబును ♦ పాలియుఁగాక
తండ్రియాజ్ఞను జవదాఁటఁ ♦ దగునె తల్లి! దీనికై నీవు చింతింపఁ ♦ దేఁకు వగునె?

తే॥ అనుడునా మెయిట్లనుఁగుమా ♦ రా! యశ్వికైన, జనకునా జ్ఞదాఁటఁగఁ బల్క ♦ సాహసింప
నిన్ను విడిచి యీజీవముల్ ♦ నిలుపఁజాల, నన్ను నీతోడఁగొనిపొమ్ము ♦ న్యాయ్యమనిన.

చ॥ తనయుఁడు రాజ్యము న్నడఁపఁ ♦ దండ్రి తపం బొనరింప నేగుచో
వనముల కేగి భర్త నెడఁ ♦ బాయక నోములు నోతుగాకిట్ట
నను విడనాడి కుందు జన ♦ నాథున కూఁటఁగూర్చ కిట్లు నా
మెనుబడి రాఁదలంపఁ దగ ♦ వే? మది ధర్మపథంబు నెంచవే? ౨౯

ఆ॥ ఎద కలంగ హేతు ♦ వెయ్యది? సురలును, మహిత తపము వలన ♦ మహిమఁ గనిరి
వనులఁ దనయుఁ డుండ ♦ వలసిన దినములు, పదియు నాలుగంచుఁ ♦ బదిఁ పడుము.

ఆ॥ మునుపు గాధి తనయు ♦ కనికరమునఁగొన్న, విద్య యవలఁ గల్గు ♦ విభవమెల్ల
వీడె నేమి? వారు ♦ విధియించుకార్యమ్ము, లొనరఁజేత మేల్మి ♦ యొదవు కొఱకె. ౨౯

చ॥ మునులకు సేవ చేసి గురు ♦ బోధము గైకొని కీడు లేని వి
ద్యను గొని వారి దీవనల ♦ నంతము లేని బలంబు నొంది పెం
పెనయఁగ దేనతాహితము ♦ నిచ్చను చేయుచు వారి వీడుకోల్
గొని యిట కేగు దేరఁ బెను ♦ కూరిమిఁ గాంతువు గాక తల్లిరో! ౩౪

క॥ ధాత్రిం ద్రవ్విన సగరుని, పుత్త్రులు తమ తండ్రియాజ్ఞ ♦ పొసఁగించుటకై
గాత్రములు వీడు కతమునఁ, బౌత్రములై యొప్పి నుతికిఁ ♦ వారల కర్హుల్. ౩౬

క॥ శివు గద ధరియించిన భా, ర్గవుఁడు జనకు నాజ్ఞ దాఁట ♦ కయ తనతల్లిన్
దివిరి తెగనేసె మనకున్, ధవు నాజ్ఞం దాఁటు కొన్నఁ ♦ దగునే? తల్లీ! ౩౭

క॥ అని యిట్లు పలు విధంబులఁ, దనతల్లిని యూఱడించు ♦ తనయుని పలుకుల్
విని యితఁ డెట్లును రాజ్యం, బును, విడుచున యనుచు నిట్లు ♦ మొగి నూహించెన్

తే॥ భరతునకె రాజ్యపాలన ♦ సరఁగుఁ గాక, రాష్ట్రమును వీడి దుర్గమా ♦ రణ్యములకుఁ
దపము సేయ రాముని పోక ♦ తడయొనర్ప, నవని విభువేఁడియే తీర్తు ♦ ననుచు వెడలె.

తే॥ వెడలుచున్న కౌసల్యకు ♦ వినతి చేసి, తల్లి నూరార్చి వనరెడు ♦ తండ్రిఁ దేర్పఁ
దగినది సుమిత్రయేయని ♦ తలఁచి యామె, సౌధమునకు శ్రీరాముఁడు ♦ సరగనడచె

తే॥ సడచి కౌసల్య కై కేయి ♦ నగరు సొచ్చి, వివశతం బడి యున్నట్టి ♦ విభుని గాంచి

దేహికిం బ్రాణములు బయ ♦ ల్దీఱువేళఁ, దనువు కూలు సట్టులు తెల్వి ♦ దప్పిపడియె
సీ॥ చాలసేపటి కొక్క ♦ చంద్రానఁ దెలివొంది, హానాథ! యనును పా ♦ యంగఁ దగని
వారల నెడఁబాయఁ ♦ గారణ మేమను, నిదినీతియే?యను ♦ హితమె? యనును
సేవకు రాఁడ్ర మా ♦ స్థితి దలంపవె యనుఁ, బాడియే యిది మహీ ♦ పాల! యనును
అనదల భాగదేయమ! ♦ యనుఁ గంటివే, యను మదీయాశ్రయ ♦ మా! కృపాల
తే॥ నాథ నాథా! యనును లోక ♦ నయవిశాల!, కర్జమే యను లెమ్మనుఁ ♦ గష్టమనును
అవని నాజీవితం బిక ♦ వ్యర్థమనును, ఇట్టు లౌటకుఁ గారణ ♦ మేమొ యనును. 30౨

చ॥ ఇరులను పోవఁ దోలెడు ది ♦ నేశునకుఁ సమమైన యీసతిఁ
జరపుటచేత నెమ్మదిగ ♦ సాగుచునున్న జగంబు కీడు పా
టొరసి లయంబు నొందు నటు ♦లుల్లమునం దలపోసియో యిటుల్
కరుణ తొలంగి యుండుటకుఁ ♦ గారణమయ్యె జగచ్ఛరణ్యమా! 303

ఉ॥ వారిధి మేఖలా సుజన ♦ భవ్యతపః ఫల సంభవా! మహా
వీర! దయాసముద్ర! నయ ♦ విశ్రుత! వేద శిరోర్థ సన్నిభా!
శ్రీరమకుఁ విశేషరమ ♦ చేర్చునుదార! యెదల్ ద్రవింప నీ
తీరునఁ గుందుచున్న మము ♦ దేర్పక యూరక యుంట పాడియే? 304

చ॥ నిలుకడ చెందు మించువలె ♦ నీటగు దేహము దేహి లేఁ డనఁ
దలఁపఁగ రాని దుఃఖమునఁ ♦ దద్దయు మున్గి పరేశ్వరుండు చే
ష్టలు విడి తెల్వి దప్పె నిది ♦ చక్కటి నాఁ డిదమిత్థమంచు నూ
హల కెఱుఁగంగరాదు తన ♦ యా! విభుదుస్థితిఁ జూడ రమ్మఁకన్. 305

చ॥ ఇటు పలవించు రామ జన ♦ యిత్రి కలధ్వని విన్న రాజులుఁ
జటిలు లమంగళంబు వినఁ ♦ జాలము దీనికి హేతు వెద్దియో
తటుకునఁ గాంచి రండనుడుఁ ♦ దత్తఱితోడ వసిష్ఠుఁడేగి సం
కటపడి జేసె దుస్థితిని ♦ గాంచి సమాస్తియెదంచుఁ జింతిలెన్. 306

సీ॥ మనుజుల శీలంబు ♦ మార్పడు విధములు, పరులకు నెఱుఁగ ము ♦ కరముగాదు
నృప వరుఁడో మర ♦ ణించి నాతఁడు కాఁడు, కాఁడన్న బ్రతికెడు ♦ వాఁడుఁగాఁడు
కౌసల్యయో వగఁ ♦ గ్రాఁగి క్రుంగుచు నుండె, నడిగినఁ జూడదు ♦ నుడువఁబోదు
పతి వివశుండయి ♦ పడియుండ నించుక, యేని చింతింపద ♦ యెఱఁద పదిల
తే॥ మూనె నియ్యమ దెల్పుసం♦చూహసేసి, యెదుటఁ గేలుమోడుపుఘటి♦యించినిలుచు
కైకఁగని యిది యేమనఁ ♦ గడచువృత్త, మెల్ల వివరించె నద్దేవి ♦ పల్లటిలక. 302

సీ॥ పలికిన కైకేయి ♦ పలుకు చుండంగ వ, సిష్ఠుండు దశరథుఁ ♦ జేయి సాఁచి
లేవంగనెత్తి యో ♦ భూపర నీ విట్లు, లజ్జాని కై వడి ♦ నడల నగునె?

కైకేయి గుణ మీవ్రు♦కానని దోకొ్క?యా,యమయె రామునకు రా ♦ జ్యంబొసంగు
నిది యెట్టి కార్యంబు ♦ మది చింత వీడి లే, లెమ్మంచుఁ దాళ వ్యం ♦ తమ్ము తోడ

తే॥ విసరి పన్నీరు చల్లి దు ♦ ర్విషముఁ బోలు, వెలఁది వాక్కూల మించుక ♦ వెనుక నడల
రామ రామ యటంచు నా ♦ క్రందనంబు, సేయు ధరణీశు ప్రాణముల్ ♦ చెలఁగి కాంచె

సీ॥ కాంచి రాజేంద్ర! నీ ♦ కటు దుఃఖమును మాను,పురుషో త్తముండెయీ♦ భూమిఁగాచు
దానికి విఘ్నముల్ ♦ తనరారు నేమి? స, మంజస మందని ♦ యట్టి పలుకు
లాడు కైకేయియే ♦ యవని నొసంగును, నీల దేహుఁడె నేల ♦ నేల కుండ
వనుల కేగెద యేని ♦ మన మిట నుందుమే, యను వసిష్ఠుని పల్కు♦ లాలకించి

తే॥ గురు వరేణ్య! యీస్థితి నేను ♦ కూలు మున్నె, పట్టముం గట్టి రాముఁడు♦వనుల కేగు
తలఁపు మాన్పి నావాక్యముల్ ♦ దబ్బుగాక, యుండరక్షింపవేయని♦యొడయఁడనుడు

చ॥ మొనసిన పాప రూపమగు ♦ మూర్ఖ మొగంబును గాంచి శ్రీరమ
జెనసిన దానవమ్మ యిటఁ ♦ జెప్పఁగ నెయ్యది గల్గు నీకు? నీ
తనయున కీ ధరాస్థలి ము ♦ దంబున నిచ్చి భవ న్మనోహరుం
దనుపుము ప్రాణమిచ్చి విశ ♦ దంబగు కీర్తి భరింపు మీవిధిన్. ౩౧౦

చ॥ పొలుపగు ద్వంద్వ కర్మముల ♦ మూలము ముట్ట నడంచి యున్నతుం
డలఘుఁడు నైన వంశ గురుఁ ♦ డవ్విధిఁ బల్కఁగ నుండఁ గైక భూ
తలపతి సత్య వాక్యమును ♦ తప్పిన నేనుసుఖుల్ దొలంతు నా
పలుకులు నేఁడె నిక్క పఱు ♦ పం గ్గల సంచున యేడ్చె వెక్కఁచున్. ౩౧౧

చ॥ పతి గతియించు నంచు జన ♦ వారము సమ్మతి సేయ దంచు నిం
దిత మగునంచుఁ బాపమును ♦ దెప్పరముం గలదంచు డెంద మం
దతివ తలంపదున్ జల మొ ♦ కంతయు వీడదు నే వచింపఁగా
హిత మెది గల్గు నంచు మది ♦ నెంచి వసిష్ఠుఁడు పాడి గాదనెన్. ౩౧౨

మ॥ తగు మోమోటమి లేక కుంది పతి యం ♦ తం బొందు సంచెంచకే
తెగులుం గానక పుంటిలోఁ జొనుపు దు ♦ ర్దాహాగ్ని యో? నంజొ? నాఁ
దగి వాక్రుచ్చుచు నున్న నీవు చెలివో? దావాగ్నివో! భూతమో?
మగఁ డింకేటికి నీకు? రట్టొ? వలదో? ♦ మన్నించు నిన్నిందుపై. ౩౧౩

చ॥ నరపతి నోటితో సుతు వ ♦ నంబుల కంపఁగఁ బల్క– మున్నె ని
ష్ఠురమునఁ బల్క–తీవ రఘు ♦ వర్యుఁడొ దుర్గమ కాననంబులన్
దిరుగుటొ పొందుటో విడఁడు ♦ దీపిత కీర్త్యసువుల్ దహించు నో
శరనిధి బాడబంబ! మఱి ♦ సాటి యెసంగరు నీకు భూస్థలిన్. ౩౧౪

తే॥ నిష్క-లంకుఁడమ్మునియిట్లు♦నియతినుడున,నృపుఁడు నినాల్క-విసమున్న♦నెలఁతఁగాంచి
పాపినీ! వనములకు నా♦ప్రాణములను, నీవపంపితివే? యతఁ♦డేగినాఁడె? 3౧౪

శా॥ నీ యుద్దేశము బాగుగా నెఱిఁగితిఁ♦నీజిహ్వాకా దుర్విషం
బే యెంతో కుడిపించి తిప్పుడసువుల్♦హేలం గొనం జూతు కై
కేయీ! శాకిని! నిన్ను వహ్నియెమటుం♦గేల్వట్టఁగా లేదు నా
యాయుర్వ్రాతముఁదీయ మృత్యువునె యి♦ల్లాలంచుఁ జేపట్టితిఁ

సీ॥ కొడుకు గాకొక దృష్టి♦పడయని నాకన్నుఁ, బొడిచెదవేల యో♦పొలసు దిండి!
అతఁడు గాకొక ప్రాణ♦మరయంగలేనిఁ, జంపంగ నెంచితే♦అంపెలాడి!
సుతుఁడు గాకొక నాల్క-♦హితపడ కుండు నా, జిహ్వాను కాల్చెదే♦చిచ్చు పిడుగ!
వంశాంకురంబును♦వనులలోఁ గ్రాఁగింప, నెంచితే రవివంశ♦మృత్యుమూర్తి!

తే॥ హృద్విదారిణి! సిగ్గిడి!♦హెచ్చు లేల?, నీమెడం గట్టు సూత్రంబు♦నీసుతునకు
భరతునకుఁ బట్టమును గట్టు♦పట్టు నందు, ఘనువ్రగాఁగ రక్షాబంధ♦మగునుగాక.

చ॥ ముని కుల చంద్ర! యీచెడుగు♦భూతము నాసతిగాదు నేఁడె దీ
నిని మనసార వీడితిని♦నిక్క-మయోధ్యకు భర్త దీని కిం
దసయుఁడు నాకు మారకుఁడె♦తక్కఁ గుమారకుఁడౌనె యాతఁడో
జను మతి యార్ద్రహృదయము♦సల్పఁగ నర్హుఁడు కాఁడు సుమ్మీకక్ష.

చ॥ అని మతి కోసలేంద్ర తన♦యం గని ప్రాణపదంబు నన్నిటన్
గనని విధాన నిన్నుఁగటఁ♦గానక యే వనవాటి కేగెనే?
యని పలవింప నయ్యమయ్యు♦నచ్చటనైన నిధంబెతెంగి వ
చ్చిన తలఁపున మనంబునఁనె♦చెచ్చెర వీడుచు వ్రాలె నేలపై. 3౧౯

మ॥ ఇది కై కేయి కుచేష్టితం బనియు, భూ♦మీశుండు కై కేయికిన్
ముద మందన వరమిచ్చి తత్ఫలముగా♦మూర్ఛిల్లి సంతాపమున్
మదిఁ గొన్నాఁడని లోన నూహఁడిలి రా♦మా! తండ్రి వాక్యంబు నె
ల్లి దముం జేయక కాన కేగుమని ప♦ల్కక లేచి కౌసల్య తా. 3౨౦

సీ॥ పతి పలవింపంగఁ♦బలవించు నందింప, నందించు నద్దేవి♦నాథుఁగాంచి
యో మహాసీయ! యి♦ట్లుడుకఁగనేల? స, ల్యంబునయందు సు♦స్థైర్యమతిని
అకలంకమైన నీ♦యౌదార్యమున కిప్పు, డించుక కల్పకఁగ♦ల్పించెదేని
సుస్థిరగుణి యగు♦సుతునెడఁ గల్గు వ్యా, మోహంబుచే వగఁ♦బొగిలెదేని
జగము వ్యవహారపద్ధతి♦సమ్మతింప, రుల్లగావున బుత్తు పై♦నడరుప్రేమ
నడఁచి యడవుల కాసుతు♦నంపి సత్య, వాక్యుఁడవు గమ్మయశముఁగాం♦పాడుకొనుము.

ఉ॥ నందనుఁ డేగకుండఁ డిఁక ♦ నాథుఁడొ జీవము నిల్పఁడంచుఁ దా
డెందమునందు కుంది వగ ♦ డిందును భర్తృ యశంబు కై దపిం
చుం దగయుం గృపాళుతను ♦ జూడుమ యంచును వేఁడఁబోవఁ దా
చందనగంధి యెట్టి చెడు ♦ సంకటపాటునఁ జిక్కె దైవమా! 3-౨౨

చ॥ సతి యటులాడు వార్త విని ♦ సత్యయశస్కుఁడు భూమిభర్త నా
సుతుఁడిఁక మేదినిం గొనఁడు ♦ సూటిగ సింహ మదేభ భల్ల సం
తతులు చరించు కాననకె ♦ దప్పక యేగున యంచెఱిఁగి సం
తత పరితాప మంది వసు ♦ ధం బడె రాఘవ! యంచు మ్రోలుచున్. 3-౨౩

మ॥ తనయా! కన్నులు నీరుగాఁగ నసువుల్ ♦ స్థానంబులం దప్పఁ జా
వనె యున్నాఁడను విప్రులగ్ని యెదుటన్ ♦ భవ్యాభిషేకంబు నీ
కొనరింపం గొని యుంచు తోయముల నా ♦ కూర్ధ్వక్రియ ల్నల్పి కా
నఁగముం జేరు మనంతరంబు ననుఁ గా ♦ నం జాల వా మ్రోఁదటన్. 3-౨౪

ఉ॥ రాజులఁ బెక్కుమాఱులు ప ♦ రశ్వథముం గొని సంహరించు వి
భ్రాజిత సత్త్వశాలియగు ♦ భార్గవరాముని పింటి చేత ను
త్తేజ మడంచు ధీర! కుల ♦ దీపక! సంతతి వారికెల్లఁ బే
రోజను వచ్చు శీర్షకము ♦ నుంచెద నంచని యిచ్చితిన్ జటల్. 3-౨౫

ఉ॥ నీల బలాహ కాభ శుభ - నిర్మలదేహ! మనోవచఃక్రియా
శీల! కృపాల వాల! శశి ♦ శేఖర చాప విభంజనా! సుధీ
శాలి హృదబ్జరంజన! కృ ♦ శత్వము నొందెడు నొంటి వృద్ధు ని
ర్మూల పరిత్యజించి తిఁక ♦ నేనును నిల్వఁగ నోప భూమిపై. 3-౨౬

సీ॥ అపరంజి కపరంజి! ఖ్యాతికి నిఖ్యాతి, నీ గుణంబులును నీ ♦ నియత చరిత
సత్యంబులకు నిత్య ♦ సత్యరూపంబ! నా, కంచెను ముందీవు ♦ కాన కేగ
నేఁ బనివాఁడనే? ♦ నీకంచె ముంపుగాఁ దేవలోకముఁ జేరఁ ♦ దివురువాఁడఁ
బ్రేమచేఁ గరఁగెడు ♦ పెనుపారు హృదయంబు, ప్రేమచేఁ బ్రాణము ♦ల్వీడుచు నొడలు

తే॥ పడసి యున్ననే నీ వంటి ♦ వాడఁగాను, పరమ పావని సీతఁ జే - పట్టివచ్చు
నిన్నుగాంచిన యీ కంటి ♦ సెవువలఁ, జేర వీ నింపఁజాల వీ ♦ ర్ష్యింపఁజాల. 3-౨౭

సీ॥ జగము నీ పిరహంబు ♦ సహాయించు నేనియు, దేవతావళియుఁ జిం ♦ తింప దేని
నాతండ్రి! నాయన్న! ♦ నా జీ తంపు స, ర్వ స్వమా! నిను గిన్న ♦ వాఁడ నైన
యే నెఱుంగుదు నీ మ ♦ హిమ నాస్థితిం గూర్చి, యేమని నచియింతు ♦ నిహము నొల్ల
నాల్గు వారిధులకు ♦ నడిమి భూతలమును, తఱుఁగక యేలరారు ♦ ద్రవ్య సమితి

తే॥ రథగజాదికములు రత్న ♦ రాజి తోడఁ, గీర్తికాముఁడ వగుచుఁ గై ♦ కేయి కొసఁగు
నీ యుదారత యేమి నిట్ట ♦ నిలువుగాఁగ, నాదు ప్రాణంబులం దీసె ♦ నయ గుణాఢ్య!

చ॥ నర సుర నాగ యక్ష కుల ♦ నాథుల యందును నిన్ను పోలు శ్రీ
కరగుణశాలి విశ్రుతుఁ డొ ♦ కండు గలాఁడొకొ? ముద్దుకూన! యా
పరశువు చేతఁ బట్టు బల ♦ వంతుఁడు గర్వముచే నెదుర్ప నొ
క్కఁ డురువుఁడ నిల్చి మార్కొ-ను మ ♦ గండు జగంబునఁ గల్గ నేర్చునే?

చ॥ అడవుల కీవుపోవ విని ♦ ప్రాణము తోడుత నుండినంగదా
పుడమి జనంబు లెల్ల ననుఁ ♦ బ్రువ్వుఁగఁ దిట్టెడువార లిట్లు నీ
వడవుల నుండఁగాఁ గొడిమె ♦ లాఁడి గృహంబునఁ దీపి దేహ మే
నెడపక యుంటినేని బ్రదు ♦ కెల్లిదమాఁ గద? సద్గుణాకరా! 330

చ॥ స్థిర తప మాచరించి భవ ♦ దీయ బలిష్ఠ విశాల వక్షమున్
మురువుగఁ గౌఁగిలించికొనఁ ♦ బూనిన లక్ష్మియు భూమి దేవియున్
ధర మనఁజాల రంతియ క ♦ దా? మఱి యేమును నిన్నుపాసి యు
ర్వరఁ దగ నుండుచోఁ గయిక ♦ వంటి దురాత్ముఁడనే నిజంబుగన్. 331

ఉ॥ కాంతులు గుల్క-భూషలు జ ♦ గా మకుటంబు పసిండి గద్దె ము
క్తాంతరితాతపత్త్రి ముర ♦ మందున లక్ష్మి వెలుంగఁ జూడఁగాఁ
జింతిలుచుండు నే ముదుక ♦ చీర మృగాజినమున్ ధరించు టా
వంతయుఁ జూచు మున్నె మృతి ♦ నందుట యెన్న సుకర్మమే కదా? 332

ఉ॥ పుత్ర విమోహ మిట్లు మదిఁ ♦ బొంగఁగ లాలు కరంగనేడ్చు రా
జ్ఞిత్రుఁడు ప్రాణము ల్తరల ♦ నీఁగు స్థితిన్ గృశతన్ భజింప లో
కత్రయ పూజ్యుఁడైన మని ♦ కాంతుఁడు భూపతిఁగాంచి రాముఁడీ
ధాత్రిని వీడకే నిలిపె ♦ దన్ ధృతిఁ బూనుమ యోర్చుమా యనన్. 333

ఉ॥ పావనుఁడైన మాని యిటు ♦ వల్కఁగ వేదన నొందుచున్న పృ
థ్వీవరుఁ డీమహాత్మకుఁడు ♦ వెల్లి వచించిన రామచంద్రుఁడుం
బోవక నిల్చునంచుఁ దల ♦ పోసి యొకించుక తేటి వెండి చిం
తావిల మానసుండగుచు ♦ నందఱు హాయనఁగూలె ధారణిన్. 334

చ॥ తలఁపును ప్రాణముల్ మఱచె ♦ ధారణి నాథుఁ డటంచు డెందముం
గలఁగఁగ రాముతల్లి, కొడు ♦ కా! యిట రాజ్యముతోడ మమ్మిటుల్
దొలఁచితె? యంచు, నాథ! పెను ♦ దుఃఖమున న్నను వీడి మీరలుం
ద్రొలఁగుట ధర్మమా? యనుచుఁ ♦ దూలుచు సోలుచుఁ గూలె వెక్కుచున్,

• తే॥ మనసు నిలుపక మీరిట్లు ♦ మలఁగుచుండ, లోక మెల్లను పెను చింత ♦లో మునుంగు
వచ్చినను ముని తోడ రా♦ వచ్చుఁ గొడుకు, హైరలకుండని పతిసేద ♦ దీర్పఁ బూని.

తే॥ పతి మొగంబును మేనిని♦పాదయుగము, తన మృదుల హస్తయుగళానఁ♦దడవుచుండఁ
డెలివి దప్పిన నరపతి ♦ తేఱి మెల్ల, వచ్చునే వచ్చునే యని ♦ వార కనియె. 332

ఉ॥ కుటిల మనస్కకైక తన ♦ కుబ్జ కుబోధముచే వరంబులఁ
దటుకున నాదు ప్రాణములఁ ♦ దప్పక దీయఁగ లోన నిశ్చయిం
చుటయును గాక యీమె ప్రియ ♦ సూనుఁడు భూతల మెల్ల నేలఁగ
ల్గుటయును గాక రాము వని ♦ లోఁ జొరఁ బొమ్మని చెప్పెఁగా! కటా!
దశరథుఁడు కౌసల్యకుఁ దనపూర్వ శాపముం దెల్పుట.

మ॥ వనితా! రాముఁడుఁ కాన కేగుటలు ద ♦ ప్పం బోఁడు నాప్రాణముల్
మును మున్నేచను శంతయు న్నిజము నేఁ ♦ బూర్వంబు నందొక్క న
న్నుని శాపంబును పొందినాఁడ నది యం ♦ భోజాక్షి! చూడంగ నేఁ
డనుభావ్యంబగు నట్లులుండె వినుమా ♦ యీద్యంత మాగాధయున్. 33౯

మ॥ మృగయా కౌతుక మొక్కనాఁడు మదిలో ♦ మేండ్రింప సైన్యంబుతోఁ
దగురీతిఁ వన భూములం దిరిగి భూ ♦ దార ద్విప శ్రేణులన్
మృగ రాజాదులఁ గూల్చుచుం గడచుచుం ♦ దృప్తిం గనం బోక యీ
పగ తీరంబునఁ బొంచి యుంటి విధి నఁ ♦ బొదింపఁ బెన్నీఁకటిన్. 3౮౦

మ॥ ఒక జాత్యంధుఁడు భార్యతోడ సుతుఁడే ♦ యెప్పారు పెనూఁతగా
నికటంబందు తపంబు సేయు నెడలఁ ♦ నీరంబు గొంపోవ దా
రకుఁ డాయేటికి వచ్చి కుండికను నీ ♦ రం బందు ముంపంగ నే
నిక రావంబని యేయఁగా శరము వా ♦ నిం గూల్చెఁ దీరంబునన్. 3౮౧

ను॥ ఉదకం బాను మదేభ శబ్ద మని యే ♦ నూహించి యస్త్రోవనే
ప్రదరం బేసితి శబ్దవేధిఁగొని త ♦ ర్వాతం బలాపింప న
య్యది మానుష్య రవంబ యం చులికి య ♦ త్యావేగముఁ దుఃఖముఁ
గదురం బాటితి విప్ర బాలు కడకుఁ ♦ గాఢాంధకా రంబునన్. 3౮౨

ఉ॥ కుండికతోఁ గరంబు తెగి ♦ కూల ధరం బడి పొర్లుచున్న యీ
కొండికఁ గాంచి లోకములె ♦ కూలిన యట్లు దలంచి చేతి కో
దండము జాఱ మై వివశ ♦ త న్మహిఁగూలి తపించి కుట్ర! యె
వ్వండవు తెల్పుమా యన న ♦ బద్ధ మెఱుంగని యీతఁ డిట్లనెన్. 3౮౩

తే॥ మత్స్య మూర్తి యీ శ్రీరమా ♦ మహిళ భర్త, నాభిఁ బుట్టిన పరమేష్ఠి♦నాల్గువేద
ములను పల్కిన నాల్గు జా ♦ తులను మొదటి, జాతిలో మమ్మ పుట్టించె♦జగతియందు

తే॥ అజుని పుత్త్రుండు కశ్యపుఁ ♦ డతని సూనుఁ, డవని వృత్తేశుఁ డనఁజను ♦ నతనికొడుకు •
వైదికుఁడు జలభోజి నాఁ ♦ బరఁగు మౌని, యతని పట్టి సురోచనుఁ ♦ డనెడు వాఁడ.

మత్త॥ తల్లిదండ్రులు పుట్టు గ్రుడ్డులు ♦ త్రావ నీరము దెమ్మనఁ
వల్లె యంచిటు వచ్చియిచ్చట ♦ బాణ విద్ధుఁడనైతి నా
తొల్లి కర్మఫలాన దీనికి ♦ దుఃఖ మందకు మేనుఁగం
చుల్ల మందు దలంచి యేసితి ♦ వొంద దియ్యెడ దోసమున్. 3౮౬

మత్త॥ దప్పిచేఁ దపియించు నా తలి ♦ దండ్రు లాన జలంబులక్
గొప్ప బుద్ధి నొసంగి యవ్వలఁ ♦ గూర్మిపట్టి గతించుటల్
చెప్పి స్వర్గముఁ జేర నంజలి ♦ చేసె నంచు వచింపు మా
యప్ప! యంచు దివంబు చేరె ను ♦ రాళి వేడ్క నెదుర్కొనన్. 3౮౭

చ॥ తనయుని రాకకై యెదలఁ ♦ దత్తఱ మందెడు వారి చోటి కా
తనయుని తోడ నీరు గొని ♦ రాయఁగ వారు కుమార! యింత సే
పెనయమికిఁ బిచారపడి ♦ యెయ్యదో ముప్పునఁ గూడెనంచు మా
మనము తపించుచుండె నిఁక ♦ మమ్మ కవుంగిలి సేయ రమ్మనన్. 3౮౮

చ॥ మునిజనవంద్య! కోసల వి ♦ భుండను వేఁటకు వచ్చి సామజం
బును వడి నేయ వ్రేటు గొని ♦ పోయిన దానికిఁబొంచి యేటి గ
ట్టున మొగి నుండి యాతఁడు బు ♦ డుంగునఁ గుండిక ముంచు చప్పుడుఁ
బిని కరియంచు నేసితిని ♦ వీక్షణ సేయను దొడ్డ చీఁకటిఁ. 3౮౯

చ॥ శరమొగిఁ దాఁకఁ గూయిడిన ♦ శబ్దముచేఁ గరి కాదటంచు నేఁ
బరుగిడి కాంచి నీవెవరి ♦ బాలుఁడ వన్న నతండు సర్వముఁ
దెఱఁగు పడంగఁ జెప్పి వెస ♦ దివ్యపదంబున కేగె నంత నే
నురవడి బాలకుం జలము ♦ నొయ్యనఁ దెచ్చితిఁ దాపసోత్తమా!. 3౯౦

చ॥ కొడుకును చంపు క్రూరుఁడని ♦ కోపము సేయక చూచుఁడీ కృపఁ
బుడ బుడ మన్న శబ్దమున ♦ బుద్ధి కలంగి యెయిన్చి నాఁడ మీ
కొడుకు బలెఁ సమస్తమును ♦ కూర్చెద సేవ యొనర్చెదఁ సదా
విడువక యుండెదఁ వనట ♦ వీడుఁడి యంచు వచించు నంతటన్. 3౯౧

నీ॥ పడిరి మూర్ఛిల్లిరి ♦ పవరి హారలిరి, వగచిరి తపియించి ♦ వనరినారు
పల్లటిల్లిరి తల్ల ♦ డిల్లిరి కుమిలిరి, కుందిరి కృశియించి ♦ కూలినారు
నేఁడె మా కన్నులు ♦ నీఁగితి మనిరి మా, మనసుఁ బగిల్చితే ♦ యనిరి నీవు
స్వర్గమందుండ ని ♦ చ్చట మేము వసియింప, మిడె వత్తు మీమీఁద ♦ బ్రదుకమనిరి

తే॥ కంటిపాపను పోలు మా ♦ కంచుఁగోలు, పోయి యెపేకసుఖములఁ ♦ బొందుచుంటి
మేని లోకు లాఱడి వెట్ట ♦ రే కుమార! నిన్ననుసరింతు మని వెం ♦ నన్నుగాంచి 3౫౩

తే॥ అభయమంటిగి క్షమియింపు ♦ మంటిగానఁ, బొమ్మఁగాకె నిన్నుపాసిన ♦ పుత్త్రు కొఱకు
నేడ్చి మావలె సురపురి ♦ కేగుచనుచుఁ, జెప్పి వారలు త్రిదివంబుఁ ♦ జేరినారు. 3౫౩

ఉ॥ నెవ్వగ యించుకే మది గ ♦ ణింపక పుత్త్రులు లేని నాకు వీ
రి వ్వర మిచ్చి రంచు ముద ♦ మే డ్తెఱ నొంది పురంబు చేరి క్ర
గ్రొవ్వారిఁబోణి! యీ పలుకు ♦ గూడెను రాముఁ డరణ్య మేగుటల్
నెవ్వాడి నేను కుంది మర ♦ ణించుట యెట్టులుఁ దప్పు దిత్తఱిన్. 3౫౪

తే॥ భూమి పతి యిట్లు పల్క– స ♦ తీ మతల్లి, రాము తల్లి వినుచు నేల ♦ వ్రాలెఁ గలఁగి
అల వసిష్ఠుఁడు విధి బలీ ♦ యం బటంచు, నెడ తెగని దుఃఖములఁ గని ♦ యెడ తపింప

తే॥ భువన నిశ్రుత కీర్తియౌ ♦ భూపు మేడ, ముందు మంగళ వాద్యముల్ ♦ బోరు కొనఁగ
రాము నభిషేకకుం జూడ ♦ రా జచయము, మూఁగి యున్న సభఁజేరె ♦ మునివరుండు

క॥ వచ్చిన మునిమొగముం గని, చెచ్చెరఁ బ్రత్యూహ మేమి ♦ చేకుఁ దుఃఖం
బచ్చటఁ బుట్టఁ గారణ, మచ్చుసడం దెలుపుఁ డనుచు ♦ వనినిపు లడుగన్. 3౫౭

ఉ॥ శంబరు తోడ భూవరుఁడు ♦ సంగరముం బొనరించు నాఁడు నే
మంబునఁ గైక గైకొనియె ♦ మానుగ రెండు వరాలు, మాని మే
షంబున రాముఁ డుగ్ర వన ♦ సంచరణం బొనరించు నట్లు లా
యంబసుతుండు రాజ్య భర ♦ ణార్హుఁడు గా వరియించె నిత్తఱిన్. 3౫౮

తే॥ సత్యవాక్యుఁ డౌ ముని పల్క– ♦ శ్రవణములను, చేరి చేరక మున్నె య ♦ శేష జనము
స్త్రీలు పురుషులు హా! యఁ ♦ చెడితి మంచు, దశరథుం బోలె నిలపించి ♦ ధరణిఁ బడిరి.

చ॥ వ్రణమున నిప్పు చొన్పు క్రియ ♦ వారని వేదన నొంది కుంది ధా
రణిఁబడి యెల్ల దేహములు ♦ రంజన దక్కు–చుఁ బొల్లె నేత్రవాఃకణములు కాతి కాల్వలయి ♦ కంధిని పోలిన దట్టి–చో సవా
రణమగు రోదన ధ్వని భ ♦ రంబయి నాకసం బెల్లుగ్గ. 3౬౦

సీ॥ సుడి గాలి వడి వీవ ♦ సుడిసెడు సుమలతఁ, బోలిన కోమలుల్ ♦ బేల లగుచు
వెలలేని భూషణ ♦ వితతులు రాలంగ, మంగళ హారముల్ ♦ త్రుంగి పడఁగ
కొప్పులు వీడంగఁ ♦ గుచ కుట్మలములపై, వేఁడి బాష్పంబులు ♦ నెల్లి గొనఁగ
వెక్కు–చుఁ బురపురఁ ♦ బొక్కు–చు సురసుర, స్రుక్కు–చు నేలపై ♦ సోలినారు.

తే॥ అక్కటా! జేఁడు కరుణ లేఁ ♦ డయ్యెనేమి?, ధర్మనిఁక నదలితి మని ♦ తలరి నృపులు
గాలిఁగూలిన తరువులఁ ♦ బోలి పడిరి, కడుపు చేవెట్టి కలఁచిన ♦ కరణి గాఁగ. 3౬౧

ఉ॥ భూరి వదాన్యుఁడైన రఘు ♦ పుంగవుఁ డేగునె యంచు శారికా
కీరము లేడ్వసాగె నట ♦ గీములలో వసియించుచుండు మా
ర్జారము లేడ్చె రామ విభు ♦ చందమెఱుంగని కూనలేడ్చె సం
సారము లేడ్చె నేడ్చినని ♦ సాధము లార్యులఁ జెప్ప నేలొకో? 3ఓ-౨

ఉ॥ బింబము వంటి నోట బలు ♦ వెల్లని మొల్లలఁ బోలు పండ్లు గా
నంబడఁ జన్నుదోయి పయి ♦ నాణ్ఱపు ముత్తెపు నాను త్రెవ్వి చిం
దం బడు చందమొప్పఁ గను ♦ దమ్ముల నశ్రు కణంబు లుర్లగా
టంబుగఁ దొక్కు పల్కులప ♦ డంతులు రోదన సేసి రయ్యెడన్. 3ఓ-౩

ఉ॥ ఏడ్చెను తల్లి బోలెఁ బసు ♦ బృందము క్రేపులు నేడ్చె వారణా
లేడ్చెను తేరులేడ్చె హరు ♦ లేడ్చెను గూఁడుల నున్న పక్షి గుం
పేడ్చెను నాఁడు పూచు పువు ♦ లేడ్చెను తేనియఁగార్చు నందనా
లేడ్చెను వీథులేడ్చె మఱి ♦ యేడ్వక యుండిన డెద్ది యప్పురిన్? 3ఓ-౪

చ॥ బ్రదుకఁడు నాథుఁడంచు మది ♦ భావన సేయక రాముఁ గాన కం
గద గొని పోవు నట్లడుగు ♦ కైకయుఁ గ్రూర చరిత్రయైన మా
ముదుసలి కుబ్జ దక్కు మఱి ♦ ప్రోలున నేడ్వకయుండు వార లె
ప్పదురున వారు? నీరె యయి ♦ పాఱఁ దొడంగిన వెల్ల దేహముల్. 3ఓ-౫

తే॥ తోరములగు తేరులు పాఱ ♦ ధూళిదుక్కి, యైన వీథు లశ్రు ప్రవా ♦ హంబులయ్యె
వారలుచ్చా వచంబుగ ♦ వనరు చున్న, వారి యెదలు భిన్నంబులై ♦ పరఁగ కుండె

సీ॥ భూదేవి చేసిన ♦ పూర్వ పాపపు రాశి, బలుదొడ్డదగునంచుఁ ♦ బలుకువారు
శ్రీదేవి యొనరించు ♦ చెడుగులంతకు మించి, పొడవైనవే యని ♦ నుడువువారు
జగము వాకల కనుల్ ♦ సలిపిన పాపంబు, వనధి కంకెను గొప్ప ♦ దనెడువారు
దుర్విధి మన యెదల్ ♦ దొలిచి పుండుగఁ జేసె, గోడుగా ననుచు వా ♦ క్రుచ్చువారు

తే॥ భరతుఁడిల యేలునే యని ♦ వనరు వారు, మరలఁడో రాముఁడీఁక నని మ ♦ ఱుఁగువారు
పట్టమే మన యముఁడని ♦ పనవువారు, విధి బలీయమనుచు నెంచి ♦ వెగచువారు. 3ఓ-౭

సీ॥ అతివపై మోహాన ♦ మతిచెడి వరముల, నిచ్చె రాజని లోన ♦ నొచ్చువారు
ఇంత వినియుఁ జావ ♦ కీల నున్న మనకంకెఁ, గతిను లెవ్వారని ♦ కలఁగు వారు
మనము రాముని తోడ ♦ వనుల కేగుదము కా, దే నగిఁజొ త్త మం ♦ చెన్నువారు
ధరణి హస్తంబులఁ ♦ దడవుచు వెల్లయా, కన్నీటి తోడను ♦ కలుపువారు

తే॥ ఇంకఁ గౌసల్య బ్రదుకదం ♦ చేడ్చువారు, ఓర్వఁగలవె లక్ష్మణ! యని ♦ యుడుకువారు
తండ్రి మరణించునే యని ♦ తలరువారు, కైక యే సాఁకె గదెయని ♦ కసరువారు. 3ఓ-౮

చ॥ కొడుకునకుఁ మహీతలము ♦ గోరె సరే రఘురాముఁ గానకుం
గడపఁగ హేతువెయ్యదియుఁ ♦ గానమ నిందను గొంట దక్క నా
గడుసరి వేశ్యగావలయుఁ ♦ గావునసే మదిఁ బ్రేమలేక యి
ట్లొడికముతో వలన్వసరి ♦ యుర్వర లాగె వరంబు సాకునఁ. 315

చ॥ స్థిర తపమాచరించి మృతిఁ ♦ జెందుటకో? జగమందు జీవులఁ
దరమిడి చంపఁ జూచుటకొ? ♦ ధారణి నాథుఁడు పూని యిచ్చె నీ
వరముల మేలు మేలు ధర ♦ వారలె యేలఁగ నిమ్మ కాన కై
ల్లరమును పోద మయ్య దక ♦ లంక పురంబగుఁ గొన్ని నాళ్లలో. 320

చ॥ అసదృశుఁడైన జ్యేష్ఠ సుతు ♦ నందఱ ముందరఁ బిల్చి రాజవై
వసుమతి నేలుమా యని స ♦ భాస్థలిలో వచియించి కైక కై
వసమయి యామెపుత్త్రినకుఁ ♦ బట్టము నిచ్చిన సత్యమెంతయుఁ
బాసఁగునె? యింతయేల? పతి ♦ బుద్ధి విపర్యయ మయ్యెఁజెల్లరే! 325

తే॥ రామునకు నొసంగిన ధరా ♦ రమణినొకరు, వలవఁగా రామ సీత యీ ♦ వసుధ వీడ
నామె తోడనె వెళ్లక ♦ బూమెలాఁడి, తనయు సంగీకరించి ని♦ల్చునొకొ లక్ష్మి? 330

తే॥ నేయి పోయక యెగసన ♦ ద్రోయకుండ, గాలిచే నాడు దీపంబుఁ - బోలి స్త్రీలు
పుండరీకాక్షు నందంపు♦ మురువు చూపు, పొలయ కున్న నేగతియని♦ యలయుచుండ

లక్ష్మణుని కోపము.

తే॥ ఔర! కై కేయి క్రౌర్య మ-త్యధికరింప, వసుధఁ గైకొనఁ బతి నుండి-వర నిభమున
నన్న కడపుల నొసఁగె ని-ట్లగునె యనుచు, లక్ష్మణుఁడు లయ కాలాగ్ని-లని లేచె

చ॥ కడు బెడిదంపు టూరుపులు - గ్రాల నొడల్ చెమటన్ మునుంగఁగాఁ
గడ కనులఁ మిడుంగుఱులు - క్రాయ బొమ ల్ముడివొందఁ జండ భా
నుఁడు నడలూన నౌ డదర - నూల్కొను కోపము తోడ లక్ష్మణుం
డుఱికె స్వకేయమైన తొలి - యాకృతి నప్పుడు గొన్నకై వడిన్. 335

తే॥ హరి కిశోరంబునకు నిడు ♦ నామిషంబు, నొక్కఁ బ్రుక్కఁడి కుక్కకు ♦ నొసఁగఁగోరె
మెలఁత తెలి విద్ది మేల్మ్రోలు ♦ మెచ్చ వచ్చు, ననుచుఁ గేల్దట్టె వికటాట్ట ♦ హాస మొదవ

సీ॥ మణులు చెక్కిన కత్తి ♦ మధ్యంబునఁ ద్రవేఁ, గరమునఁ బెను కార్ముక ♦ కంబు గ్రాల
బొన్నలఁ గల పాము ♦ పుట్టలఁ బోలిన, తూణీరములు వెన్కఁ ♦ దూఁగి యాడ
బంగారు కవచముల్ ♦ రంగారు భుజముల, నెఱి వైన యురమును ♦ మఱుఁగు పఱుప
పాదంబులందలి ♦ పైఁడి యందుకములు, కడలి బిడియమందఁ ♦ గా ధ్వనింప

తే॥ నారి టంకృతి లోకవి ♦ నాశ కాల, మంమన ప్త సముద్ర తో ♦ యములఁ ద్రావి
బెడిదపుఁ బిడుగుల తోడ♦నడరు కాల, జడద రావముకంటె ము♦మ్మడుఁగుమ్రోఁగ

సీ॥ అంతంబు లేని భూ ♦ మ్యాకాశములు మొద, లగు భూతములు తమ ♦ యనువు దప్పి
త్రెళ్లె నేమో యని ♦ దిగు లూని లోను న, న్నయుఁ దక్క సర్వ జ ♦ నంబు బెదర
నాయోధనమునకు ♦ నాయత్త బగు వారి, జగతి భారము సీఁగఁ ♦ జంపు వాఁడఁ
జంపి వారల దేహ ♦ సమితి లోకము నిండ, గుట్టలుగాఁ గుప్ప ♦ గూర్చు వాఁడఁ

ఆ॥ బ్రకటితముగ నేఁడె ♦ మకుటాభిషేకంబు, చేయఁ బూని నాఁడ ♦ జ్యేష్ఠుఁడైన
రామవిభున కడ్డు ♦ రాఁదలఁచిన వార, లున్న రండు వాంఛ ♦ లుబ్బ గొనఁగ

చ॥ నర సుర యక్ష కింపురుష ♦ నాగ నభశ్చర సిద్ధ సాధ్యులుఁ
హరి హర భర్మ గర్భ లోక ♦ త్రై ననువారొ్తని పోరికేనియుఁ
ధర నిక స్త్రీ తలంపులకుఁ ♦ దావ నొసంగ సటంచు రేఁగి మం
దరము సుధాబ్ధిఁ జుట్టిన ది ♦ ధంబునఁ జుట్టె నయోధ్య మధ్యమున్. 32

ఉ॥ పాపమునన్ విశేషవిధి ♦ భాసిలుఁ కైక యొనర్చు కీడుచేఁ
దాపము నొంది కుందు పిన ♦ తల్లి సుమిత్ర గృహంబు చేరు సీ
తాపతి మూలకించేఁ దన ♦ తమ్ముని కార్ముక మేఘ మండముల్
ప్రేపున బీఁట వాఁయు గుణ ♦ భీకర నిర్గత వజ్ర నాదముల్. 30

ఉ॥ మేటి విభూషణా వళులు ♦ మిక్కిలి రాజిలఁ దారహారముల్
పాటిగ మించులీనఁ బెను ♦ వాయువుచే నెసరేఁగు పావకుఁ
నీటుగ నార్చు నొక్కకతి ♦ నీరదముం బలె రాఘవుండు శృం
గాటక మందు చేరెఁ గడు. ♦ గమ్మని పల్కులఁ సోన చిందఁగన్. 31

చ॥ మెఱపును పోలు కోపమున ♦ మించిన బంగరు మేను మేఘముం
దఱచుగ మీఱు కేలుగల ♦ తమ్ముని గాంచి యిదేమి నాయనా!
యెరయ వొకింత యల్క మును ♦ పొక్కపు డిప్పుడు విల్లుపూని వే
రఱపున సంగరంబునకు ♦ నాయత్తమైతి కతంబుఁ దెల్పునూ? 32

చ॥ నావుడు సత్యనాశము నొ ♦ నర్చి భవత్పరిపాలనార్హ మూ
భూవిభుతం దొలంచిన స ♦ ముద్ధత కాటుక కంబు నల్లనౌ
కావలురాలి మ్రోల నొగిఁ ♦ గట్టెదఁ బట్టము నీకునేఁడె ని
ర్ఘ్నావలి సేయువారు సుర ♦ త్రైనను కాల్చిన దూది పగ్గినాఁ.

చ॥ ఘనమగు విల్లుచేఁ గలుగఁ ♦ గా నృపు లేమి సురాళ్లనైన నో
పుదని సాహసింపరటు ♦ వచ్చిన మచ్చర దావవహ్ని కిం

ధనముగఁ జేసి నీకుఁ బదు ♦ నాల్గు జగంబుల రాజలోకముం
గొనకొని కాచుకార్యము న ♦ కుంఠిత రీతిని కొమ్మొసంగెదఁ. ౩౦౨

ఉ॥ తమ్ముఁడటు ల్వచింప గుణ ♦ ధాముఁడు రాముఁడు మెల్లనిట్లనున్.
సమ్మతి నీతి మార్గమున ♦ సాగుచు నుండును నీమనమ్ము నేఁ
డమ్మయి దప్పి కోపమున ♦ కాకర మీాయని నీయెడంద ధ
ర్మమ్మముగంట మాడ్చెడు తె ♦ అంగునఁ గిన్కయటెట్లు పుట్టెనో? ౩౦౩

చ॥ లలిత మృదూక్తి నిట్టులన ♦ లక్ష్మణుఁడుం జిఱు నవ్వు నవ్వి రా
ట్తిలకుఁడు నీది రాజ్యమనఁ ♦ దేఁకువ దానికి సమ్మతించి శ
త్రుల వలసన్ సమస్తమును ♦ దోపిడి పోవఁగఁ గాన కేగుచో
వలవని కోపమింక మఱి ♦ వచ్చుట యెప్పుడొ చెప్పుమా వెసన్. ౩౦౪

ఉ॥ నేఁ గను చుండఁగా నవని ♦ నీకు నొసంగిన తండ్రి మెండి స్త్రీ
లోఁ గొన లేదు లేదనెడు ♦ లోభిని పోలె; భవద్విమాత నీ
పైఁ గడు నీసు పూని పెను ♦ వంచనఁ గానకు నంపె నింకటన్
వేగుచు నెట్టులుండు నడ ♦ పీనుఁగునై జగ మీసడింపఁగన్. ౩౦౨

ఉ॥ తమ్ముఁడు కోపముం గొను క ♦ తమ్ముటు దెల్పుచు నుండఁ బ్రగేపుఁ బ్రబే
మమ్మునఁ గాంచు ధేనువు క్ర ♦ మమ్మునఁ గాంచుచు భూమిఁబుట్టు ప్రా
ణమ్ములఁ గాచు నాజ్ఞయు ఘ ♦ నమ్మగు కార్ముక మూను పుష్టి హ
స్తమ్ములు మేటియౌ మనుయ ♦ శమ్మును గల్గిన రాముఁ డిట్లనున్. ౩౦౧

ఉ॥ చిచ్చును భాస్కరున్ మెదిపి ♦ చేసిన కై వడి దోఁచి మించుఁ బై
పెచ్చుగ గెల్చు వాలుగల ♦ వీర! నృపాలుఁడు కొమ్మనంగ ముం
దచ్చెడు కీడు గాన కొడఁ ♦ బడ్డ నెపం బది నాది గాక యిం
దచ్చుగఁ దండ్రికిం గలదె ♦ యీఅడి? యింత యెఱుంగ వేఱొకో? ౩౦౮

తే॥ నీరు వట్టి పోక నదికి ♦ నిందకాదు, తల్లి దండ్రుల కిది యట్లె ♦ తప్పుగాదు
భరతు దోషమింతయు లేదు ♦ వత్స! దైవ, కృతము దీనికై నీకింత ♦ కినుక యేల?

ఉ॥ ఊఁదిన కొల్మి మంటవలె ♦ నూర్చుచు మండెడు లక్ష్మణుం డనుఁ
భేదము గూర్చుకై క మతి ♦ కిఁ మతిఁగూర్చి త్రిమూర్తు లేనియున్
భేదిలి దాఁటలేని విధి ♦ వేర్మని సైతము గెల్చు నాదు వి
ల్లాదటఁ జేయు కృత్యము ర ♦ వంత యెఱింగెదు గాక రాఘవా! ౩౦౯

ఉ॥ నావుడు రాముడిట్టులను ♦ నాయన! నీతులు నేర్చు నోటితో
నీటులాడఁగాఁ దగునె? ♦ యీ పని యార్యుల సమ్మఖంబునఁ

మేవడ నిల్వనేర్చునొకొ? ♦ మేదురబుద్ధిఁ దలంచి చూడుమా?
దావము పోలె మండి తలి ♦ దండ్రుల నొంచుట యెట్టి కార్యమో? 3౯-౭

ఉ॥ వారక రుద్రమూర్తి క్రియ ♦ వర్ధిలు లక్ష్మణుఁ డంత నో మహో
దార! గురుండు నీవ మఱి ♦ తల్లియుఁ దండ్రియు నీవ దైవముల్
ధీర గుణాఢ్య! నీవ తగు ♦ తెన్నును నీవ యితఃపరంబు నే
నేరనటంచు నెత్తిఁ గర ♦ నీరజముల్ ముకుళించి భక్తిమై. 3౯-౩

ఉ॥ రాఘవుఁడంత నిట్లను వ ♦ రంబులు గైకొను తల్లి రాజ్యముల్
దా ఘటియించు కొంట యది ♦ ధర్మమయూ జనయిత్రి పల్కులన్
మోఘము సేయకా భరత ♦ పుత్త్రుఁడు గొంట నమంజసంబ నా
కీ ఘనవృత్తికంకుఁ గన ♦ నెయ్యది మేలగు నీవచెప్పుమా? 3౯-౪

చ॥ కనఁగ నొకింత కందు మదిఁ ♦ గానక సత్పథ మంద యెప్పుడున్
జనఁ గల తోడు నీడ నను ♦ జన్మని చంపి జగంబు నన్నుతిం
చిన మహనీయుఁ దండ్రి నృప ♦ శేఖరుఁ జట్టలు చీటి యవ్వలన్
జననిని చంపియే కినుక ♦ శాంతి వహించునొ యేమొ? తమ్ముఁడా! 3౯-౫

చ॥ అనువగు పల్కులన్ వలఁతి ♦ యూ తన యన్నను గాంచి తమ్ముఁ డి
ట్లనుఁ బగఱు న్నుతించు యశ ♦ మందిన యేను వినిష్ఫలంబుగా
ఘన గిరులంబలెక్ భుజయు ♦ గంబు ధరించి శరంబు విల్లు మో
చి నిలువఁ బుట్టితిన్; బెదవి ♦ చేటెకదా భువిఁ బేద కోపమున్? 3౯-౬

తే॥ ద్రవిడ సంస్కృత శరధి పా-రగుఁడు రాఘు, వుండు పల్కును మురిపంబు-పొదలనేఁటి
దనుకఁ గాచు తండ్రిని మాఱఁ - దగదునాకు, నట్లె నామాట దాఁట నీ- కగునదేమి?

తే॥ వేదముల కడ్డుపల్కని - విధిని లక్ష్మ, ణుండు జ్యేష్ఠున కడ్డంబు - నుడువ జంకి
కడలి చెలియలి కట్టను - గడవకుండు, రహి నడంగి యూఱటఁ గాంచె - రామునాజ్ఞ

తే॥ పూని తుదిమొదల్ గనరాని - తానుశివుని, గాఁగిలించిన కరణి ల -క్ష్మణుని చేర్చి
పిదప వాక్యజ్ఞు రాలగు - పిన్నతల్లి, గీము సాఁచ్చె రాముఁ డనుజు - కేలువట్టి. 3౯-౯

చ॥ వనముల కేగ సిద్ధపడు ♦ వాఁతలు కన్నులఁ బోలు వారలున్
మునుకొని రాగఁ జూచి మది ♦ పుండయి దుఃఖ మహాబ్ధి తీరమున్
గనక తపించు తల్లిపద ♦ కంజములన్ శిరమూప మ్రొక్కి నొ
వ్వనియెడు శల్యమూడ్చి యెద ♦ కాదట గొల్పఁగ రాముఁ డిట్లనున్. ౪౦

చ॥ జనకుని సత్యవాక్యునిగఁ ♦ జల్పుటకేఁ బదునాలుగేండ్లు కా
ననముల కేగి నెమ్మది న - నంతర మిచ్చటి కేగుదెంచెదన్

వనముల కేగినఁ విపుల - వారిధిఁ జొచ్చిన స్వర్గమేగినఁ
నను నొకఁ డేఁపఁగాఁ గలఁడె? -నాకు సమస్త మయోధ్యయే యగున్. ౪౦౧

చ॥ ఒడలు చలింపఁ బ్రాణములు ♦ నుల్లల నాడ వివేకముఁ జెడఁ
ముడుఁగకు మమ్మరో! యనుచు - ముచ్చిరు తల్లిని నిప్పు నార్చున
వ్వాడువునఁ దేర్చుచుండ నట - వచ్చిరి తెచ్చిరి చెల్వ లెప్పుడుం
జెడని కళంకు నొంది వగఁ - జెందని కైక యొసంగు నారలన్. ౪౦౨

శా॥ కాలాంభోదముఁ బోలు రాముఁ గనుచోఁ - గన్నీరు మున్నీరుగా
జాళుల్వాఱుట కంటె మున్ను మనముల్ - స్తంభించి తార్మాఱులై
సోలంగాఁ బరదుఃఖముల్ గనియు న - శ్రుల్ రాని కైకేయి మా
కేలం బంపిన నార చీర లివిగో - క్షేమంకరా! కొమ్మనన్. ౪౦౩

ఉ॥ సుందరు లీయ లక్ష్మణుఁడు - చూచి వసుంధర కాడుగా నొన
ర్పం దలపోసి కైక పను - పం దగు;నన్నియుఁ గైకొనంగ లోఁ
గందక యున్నవాఁ డితఁడు; - కార్మిక మూనియు వట్టి పంద నై
పొందుగ వాని నెల్లఁ గనఁ - బుట్టిన యేనును చూతు; నిండనెన్. ౪౦౪

ఉ॥ చేడియ లీయ లక్ష్మణుఁడు - చేకొని యిందని దుఃఖ మీఁగఁగన్
దోడనె పోదుగాక యని - త్రోవక తల్లిరో! యూర్జయిమ్మ్ నీ
వాడిన పల్కె-యూఁతయగు - నంచు శిరంబునఁ దల్లిపాదముల్
గూడఁగ మ్రొక్కె-నంతఁ దన - కుందును వీడుచుఁ దల్లి యిట్లనెన్. ౪౦౫

సీ॥ ఆవనభూమియు - నీవేగఁ దగనిది, కాదు నాయన! యొండు - కలదు వినుము
ఆకానయే సుమ్ము - నీ కయోధ్యా పురి, నీమీఁద మాఱని - ప్రేమ గలుగు
రాఘవుండే దశ - రథుఁడు మా జానకి, యే రాజ్యమును వీడి - యేగు పిదప
మని యుండు సీతల్లి , యను బుద్ధితోఁ బొమ్ము, నీవిఁక నిట నిల్వ - నీతి గాదు

తే॥ తమ్ముఁడని కాక రాముని - దాసుఁడ నని, సేవసేయు మీతఁడు మము - చేరవచ్చు
నేని తోడనె రమ్ము కా - దేని మున్నె, ప్రాణములు వీడు మనుచు న-స్రములురాల్చె

చ॥ ఇరువురు మ్రొక్కి-నిల్వ జన - యిత్రియు దూడల వీడి గోవు వా
చఱచు విధమ్మునం గురరి - చందమునన్ విలపించె సౌమ్యముం
దొరయని యక్కు-మారకులు - తోరపు దుస్తులఁ దీసివై చి యా
దరమున నార చీరలను - తాల్చిరి వచ్చిరి రాజ వీథికిన్. ౪౦౭

తే॥ తాను ధరియించు నారలు - తమ్ముఁడు దువఁ, గాంచి కాకుత్స్థవర్యుండు - క్రమ్మఱఁ దొడిగి
శ్రద్ధ నీ యుత్తమోపదే - శంబు వినుము, లక్ష్మణా! యంచు నిట్లు ప-ల్కఁగఁ దొడఁగె.

ఉ॥ తల్లులు తండ్రియుం గన యథాస్థితి లేరు మనంబు లెంతయుం
దల్లడిలంగఁ గుంది కృశోత్కృ భజియించిరి నన్నుపాసి వా
రొల్లక ప్రాణముల్ మటియు నుత్కట శోకమునొందుచుండ్రు నీ
వెల్ల విధాల నాకొఱకు ♦ నిచ్చట సేవ యొసర్చుచుండుమా. ౮౦

ఆ॥ అనఘుఁ డట్లు పలుక ♦ ననుజుండు భుజములు, వడఁక నులికి మరల ♦ వచ్చు నొక్క-
యుసుఱు నడుమఁ గలఁగ ♦ నుమ్మలించుచు నను, దాసుఁ డేమి మీకు ♦ దప్పొనర్చె.

చ॥ భువనము లుండఁ దామరస ♦ ముల్ కువలంబులు చేప లుండెడున్
భువనము లుండఁ జీవతతి ♦ పొందిక నుండును తీక్ష్ణభానుఁ డీ
దివి వెలుగఁ సమస్తమును ♦ దీపితమౌ నటు లేను సీతయున్
భువి నెవరుండ నుండుదుమొ ♦ పొల్పుగఁ దెల్పుఁగదయ్య రాఘవా! ౮౧

ఉ॥ గాజులు చేధరించు నొక ♦ కాంతకు లోఁగి జగంబు వాడి యు
త్తేజము వాసి ప్రాణములు ♦ తేఁకువ దప్పి చలింపఁ గానకుం
జాజరఁ ద్రోచియుఁ బ్రబుకు ♦ సత్యధనుండగు చక్రవర్తికిఁ
వాజ వహించు పుత్త్రుఁడని ♦ పల్కితివో యిటు జాక్షపతీ! ౮౨

ఉ॥ దండక కీవు పోవుదని ♦ తాల్చిన కోపము నించుకైన లే
కుండ నశింపఁ జేసి తపు ♦ డొప్పక యిప్పుడు వెండి నన్ను వీ
డుండని యాజ్ఞసేయుచు ని ♦ టుల్ వచియించుట దానికంటెఁ బె
ద్దెండగు నైష్ఠ్యముం గలది ♦ మేలిమిఁ జూడుము జానకీపతీ! ౮౩

తే॥ శ్రోత్రప ప్రేమ పాత్ర క ; ళత్ర నేత్ర, రంజ నాంజన భంజన ♦ వ్యంజనాసి
దక్షిణకర! నీ పొందంగఁ ♦ దగిన భాగ్య, మెల్ల నిడిచి మమ్ముఁ బాసి వీడి ♦ యేగఁదలఁతె?

తే॥ అనుజుఁ డీరీతి వచియింప ♦ నగ్రజుండు, బదులు వలుకంగ నేమియుఁ ♦ బాలు పోక
తమ్ము మొగము నీక్షించుచుఁ ♦ దమ్మిఁబోలు, చక్షువుల బాష్పకణములు-జాఱనిలిచె

క॥ అంతట నృప సభ నుండి కొ, ఱంత గనని తపము ప్రేమ ♦ రాజిలు మునియున్
జెంతకు రాఁగా మ్రొక్కి-రి, వంత నతఁడు చూచి శోక ♦ వార్ధి మునింగెన్. ౮౬

ఉ॥ అంచిత సత్యముం గని న ♦ యమ్మని వారల యానతంబులం
గాంచెను వారి డెందములఁ ♦ గాంచెను కట్టిన నార చీరలం
గాంచెను వారి యత్నమును ♦ గాంచెను చెప్పఁగనేమి లేమియుం
గాంచెను మించి నెంజిలియుఁ ♦ గ్రమ్మఁగఁ దా మఱిచెఁ సమస్తమున్. ౮౭

మ॥ అభిషేకంబునకున్ సమగ్రముగఁ గా ♦ ర్యంబుల్ ప్రవర్తిల్ల నా
శుభ లగ్నంబుననే దురంత గతి న ♦ స్తోకాత్త శోకంబులా

రభటిక లేవఁగ రాఘవుండు వడి నా ♦ రల్గగట్టి నా బ్రహ్మనే
నభవున్నేని నొగుల్చు చుర్విధిని త్రో♦ యుక శక్యమే యేరికిన్?. ౨౧౪

సీ॥ కారాని యీపని ♦ కై కేయి యొక్కఁ తె, వలనఁ గలిగెసంచుఁ ♦ దలఁప రాదు
చూడంగ రాని యీ ♦ గోడు యోచింపంగ, రాఘున కొదవన ♦ ర్ష మును గాదు
దేనిచే నైనదో ♦ యీ నిర్ఘృణత్వ మిం, కెవ్వరి తలఁపొ ప్పై ♦ నెఱుఁగ నగును
అని మదిఁ దల పోసి ♦ యీరాఘవుని గాంచి, వత్స! నీవీపుర ♦ వరము వదలి

తే॥ వనుల కేగిన నీతండ్రి ♦ బ్రదుకఁడనిన, శేష శయనంబు పై నిద్ర♦చేయు టుడిగి
భూమి నవతార మందు శ్రీ-రామ చంద్రుఁ, డిట్టులను గురువునకు న ♦ హేతుకముగ.

తే॥ చక్రవర్తి యాజ్ఞ ను శిర ♦ సా వహించి, నడచు నెన్న నావిధి ధరా ♦ నాథుఁజేరి
కుందు వాపి నెమ్మది నీవి ♦ కుల గురుండ, వై న నీ విధి యిదియె ధ ♦ ర్మంబు ననిన.

తే॥ అడవిఁ జేరఁగ నీతండ్రి ♦ యాజ్ఞ యిడఁడు, పగఱి బాణమువంటి య♦వ్వార్త పలుకు
కైక కా వరముల ముందు♦గాన కొనఁగె, ననుఁ వసిష్ఠుని పలుకుల ♦ నాలకించి. ౨౧౭

చ॥ తగవును నిల్పు కోస మవ ♦ తారము నొందిన రామచంద్రుఁ డిం
పుగ ననుఁ నన్మనీంద్ర! వర ♦ ముల్ ప్రియమందఁగ నిచ్చెఁ దండ్రి; నై
మ్మిగలుగు తల్లి కానల గ ♦ మింపఁగ నాజ్ఞ యొసంగె; నట్ల యేఁ
దగఁ జరియింపఁ బూనితిని ♦ దానిని మీరలె యడ్డగింతురే? ౨౧౮

తే॥ అనుడు నవ్వసిష్ఠుం డేమి ♦ యనఁగ లేక, కంట నశ్రములు ధారగాఁ ♦ గాఱు నిలిచె
నమ్మహా భుజుఁడగు రాముఁ ♦ డతని కెట్టఁగి, నగరి వాకిటి యొద్దకు ♦ నడచె నంత.

పురజనులదుఃఖము.

తే॥ తనర వల్క-లములు దాల్చి ♦ తమ్ము తోడఁ, దమ్మి కంకెను తేటయై♦ నెమ్మొగంబు
కౌతుకం బొందు రాముని ♦ కడఁక యెఱిఁగి, పుర జనంబులు మిక్కి-లి ♦ పొక్కి-నారు

తే॥ విప్రులును మునిపతులుఁ బృ ♦ థ్వీ వరులును, వనట యేనాఁడెఱుంగని ♦ పౌర జనము
దేశవాసులు గొనుచింతఁ♦ దెలుపఁ దరమె?, కలఁగి కోరరు సురలు రాఁ♦గల శుభంబు

తే॥ దేవకన్యలఁబోలిన ♦ తీవఁబోండ్లు, రాముఁ జూచిన యంతనే ♦ తామర పయి
వ్రాలు తేఁటుల లేఁగొమ్మఁ ♦ బట్టి తోలు, పోల్కిఁ జేతులతోఁగనుల్ ♦మూసికొనిరి.

చ॥ కొఱవడ కెచ్చు ప్రేమమునఁ ♦ గొందఱు దేహము బెండగిల్ల ను
ర్వరఁ బడి నాకమున్ గొనిరి - రాముని తండిరి కంకె మున్నుగాఁ
దఱుచగు ద్వంద్వ కర్మములఁ ♦ దక్కి-క మూలము ద్రుంచు చేతనో
యుఱవగు ప్రాణముల్ మరల ♦ కుండుట చేతనొ కానమేమిటన్, ౨౨౭

ఉ॥ కొందలు నేలపై బడిరి ♦ కొందలు క్రుంగిరి సొక్కిసోలుచున్
గొందలు లోననే కుమిలి ♦ కుందిరి దయ్యము సోకు చందమున్
గొందలు పొందినారు మఱి ♦ కొందలు మున్గిరి బాష్పవాహినిన్
గొందలు విహ్వలించి రెల ♦ కుంజము మంటను గూలు కైవడిన్. ర౩౮

తే॥ కురుల నిప్పంటు కొని నట్లు ♦ పరుగు వాఱి, తల్లిడిల్లిరి కొందలు ♦ ముల్లె కొల్ల
వోవు బీద విధమ్మునఁ♦బొగిలి రారు, తోఁచకేమియు ధరఁబడి♦దొరలి రారు. ర౩౯

సీ॥ కొందలు కన్నీరు ♦ కురియక యినుప గుం, డియ నాఁగ ద్రావ్పడి ♦ నిలిచినారు
కాయముల్ తడఁబడి ♦ కంపించె జీవముల్, చలియించె నిక్కంపు - నెలవుదప్పి
మతులు గలంగెను - మనసులు దిగఁ బాఱె, వ్రణముల నెత్తురు ♦ వచ్చినట్లు
కనుల నీర్వట్ట ర - క్తంబు స్రవించెను, గగ్గోలు పడియెన ♦ క్కటక మెల్ల

తే॥ రెండు తుండము ల్గలుగు వే♦దండ లీలఁ, బొలుచు వారలు తెంపునఁ ♦ దలలు డొల్ల
నటకి కొనినారు కొందలు ♦ ఛురికలఁగొని, పొక్కగనలేక కన్నులఁ ♦ బొడిచికొనిరి.

తే॥ చెదరెఁ దొడవులు మొల నూళ్లు♦చిందె రత్న,సమితిరాలెను తెగియెఁబూ♦సరములెల్ల
జెలుల నవ్వుల కాంతులు ♦ చెడియె వారి, సుందరాననములు చెంగెఁ ♦ జందురునకు.

తే॥ నిష్కలంక పతివ్రతల్♦నృపతిసతులు, రాణు లఱువది లేవురు ♦ రాము కడకు
వచ్చి పొంగు నుమ్మలిక మా ♦ పంగ లేక, వా నిడిచి గోల వెట్టిరి ♦ వార్ధి వోలె.

ఉ॥ రాముఁడు తక్కవేఱొక తి ♦ రంబగు ప్రాణముఁబోలు పుత్త్రికున్
నోమని రామలా యడరు ♦ నొవ్వి సహింపక కేకి హంసికా
స్తోమము తెక్కలూడ నిల ♦ సోలుచు వ్రాలు విధంబునన్ మన
స్తోమము దక్కనేలఁబడి ♦ చిక్కరి స్రుక్కరి పొక్కరొక్కటన్. ర౩౩

సీ॥ ఆ రాజ కాంతల ♦ యమృతంబు కంటె నిం, పైన వాక్కులు మితి ♦ లేని చింతఁ
గడలేని యూర్పులఁ ♦ గ్రాఁగి గద్గదికతఁ, దెరలి వావిడిచి రో ♦ దించు కతన
సుషిర వాద్యములగు ♦ సొంపైన పిల్లనఁ ,గ్రోవి మున్నగు వాని ♦ రావములకుఁ
దంత్రీయుతంబులై ♦ తనరిన సారంగ, వీణాది నిస్వన ♦ వితతి కొగ్గె

తే॥ వనులఁ జేరుద మని తన ♦ యునకు వగచు, చెలుల ముఖములచేఁ బ్రహ♦రులు గలట్టి
నగరుంగొప్పెను చెందొవల్ ♦పగటి పూట,చెలఁగి వెలుఁగొందు నొక వన♦క్షేత్రమనఁగ

చ॥ కనులు కలంగి వెల్వడిన ♦ కాల్వలు కుంకుమ పంకమందు నం
దును మొగి వండ గాఁగ నిడి ♦ తోరపు హారములం బనంగు చు
బ్బిన స్తనశైల శీర్షమున ♦ బిందు సరస్థితి జాతి మేఖలా
గుణ కటి తీర వారిధి ని ♦ గూఢ గతిం జని చొచ్చెఁ జెచ్చెర. ర౩౪

తే॥ దరశశోశ సతీముఖ ♦ తామరసము, లను దినేశుండు గాంచె నా ♦ దినము నందు
నమర పతికైన జెడువేళ ♦ యమరెనేని, యెట్టి దుర్దశ రాకుండు ♦ నెంచి చూడ?

తే॥ తల్లులును ప్రేమబంధులు ♦ తదితరులును,చుట్ట ప్రక్కంబులును నిప్పు ♦ సోకఁ బరి త
పించు కరణిఁ దపించుచు ♦ వెలుకఁ బాఱి, ముంగిళుల సందు లేకుండ♦మూఁగినారు.

తే॥ గోల పెట్టుచు వారాశి ♦ కూడవచ్చు, పగిది నడవ రాముఁడు వారిఁ♦బనుచు తెరువు
నెఱుఁగ కూఱడించెడి ప్రోవ♦ యరయలేక, వడిగఁ దన మేడ వంకకు ♦ నడవసాగె.

తే॥ ఉన్నతంపుఁ గిరీటంబు ♦ నొగి ధరింప, రత్న మయమైన కాంచన ♦ రథము నందు
నెడలి నట్టి శ్రీరాముఁ డా ♦ వీథి నిపుడు, నారలం జుట్టి కాల్నడ ♦ నడవ సాగె.రకక

ఉ॥ నల్లని మేను గల్లు రఘు ♦ నాథున కిట్టి కడింది పాటు పా
టిల్లఁగఁ గాంచియుఁ సురిఁగి ♦ డింకని ప్రాణము గుండెకంటు మేల్
చెల్ల రె! గట్టి దయ్యి నిఁకఁ ♦ జెప్పఁగ నేటికిఁ దొల్లి బామునఁ
నల్లవొ! చేయు నోము లవి ♦ నంజుసకంటెను బెట్టిదంబులౌ. ౪౪ం

ఉ॥ పట్టము మోమునఁ వెలయ ♦ వచ్చున యంచుఁ బ్రతీక్ష సేయు ని
ప్పట్టున నెండ లొక్కఁ మిడి ♦ వాడఁగఁ జేయు ననంబు చేరు రా
పట్టిని చూచుటా? యొక య ♦ పాత్ర వినాశము సేయు దోష మం
దిట్టులు కన్ను లొంది జని ♦ యించుట సైఁపము సైఁప మక్కటా!. ౪౪౧

ఉ॥ అందఱిలోనఁ బెద్దయయి ♦ యర్హ బలంబు గుణంబు గల్గు నీ
సుందర దేహుఁ డొప్పికొని ♦ చొచ్చుటయా బహు దుష్ట సత్త్వముల్
క్రందుగ నున్న కాననను? ♦ కానల కేగుటఁగాంచి మేనితో
నిందుల నిల్చుటా? నిలిచి ♦ యేడ్చుటయా? యిది మంచిప్రేమమే!. ౪౪౨

చ॥ బలము చెడంగ బుద్ధియును ♦ భ్రష్టత నొందిన రాజుకై మన
శ్చలనము నొంది ధర్మమును ♦ జాఱఁగ నిచ్చట నిల్తుమేని రా
కొలము నశింపఁ జేయు పెను ♦ గొడ్డటి వాని నడంచు రాముఁ గా
నలకుఁ దొలంచి నట్టి కుల ♦ నాశిని కైకను పోలు వారమే. ౪౪౩

చ॥ మురువగు మేన వల్కలము ♦ పొందుగఁ దాల్చిన వాఁడు రాముకై
వారువ్రగఁ బంచ వాయువ్రుల - నర్పణ సేయు ప్రతిజ్ఞ వాఁడు జో
డొరయని శోక దాగుణత ♦ యుల్లమునం గలవాఁడు తమ్ముఁ డొ
క్కరుఁడే యొకో రఘు ప్రవరు ♦ గాదిలి చుట్టము పట్టణంబునఁ. ౪౪౪

సీ॥ పెను బండకంటుఁ గ ♦ తెన మైన మనసును, గదలతోఁ బగుల మో ♦ దుదమయంచుఁ
బరుగులు వాటి ప్రో ♦ వనుబాష్ప పంకంబు, లం జాటి పడుచుఁ గ ♦ లంగు వారు

రంగారు బంగారు ♦ రత్నాల సొమ్ములు, చెడఁ దెగి పడఁ దీసి - చెదర వైచి
మించును మించిన ♦ మేన వన్నెల నలు, వల నూడ్చి ప్రాఁతవి ♦ వలచు వారు

తే॥ తమకుఁబుత్రుల లోనఁ గ్రూఁరుం డొ కండు,చావఁబ్రాణముల్ విడుతురు♦జనకులెందు
వంశ మండను వనికంపి ♦ పలుకుగావ, మనిన తండ్రి గుండియ యిను ♦ మనెడివారు.

ఉ॥ శ్రీకరుఁడుఁ సుధీ జన వ ♦ శీ కరుఁడుఁ గరుణాకరుండు మే
ఘాకృతి గల్గు రాముఁడు మ ♦ హాటవిఁ జేరఁగ వానితోడనే
లోకులు పోవఁ బాడు పడి ♦ లోఁకువయైన ధర్త్రిఁ బుత్రుఁడుఁ
గైకయు నెత్తిఁగట్టుకొని ♦ కాతురు గావలయుఁ ముదంబునఁ. ౨౨౬

తే॥ క్రుంగు నడుములనొప్పించు♦కుచములొప్పు,సతులు మస్తములందు హా♦స్తములుచేర్చి
రోదన స్వరములఁ జాల ♦ ఖేద మంది, విరుల లతకూన లట్లు కం ♦ పించి నారు.

చ॥ సిగరములఁ నిశాకరుఁడు ♦ చిక్కులఁ బొందెడు పెద్ద మేడలఁ
మగువలు పయ్యెదలఁ దడియ ♦ ప్రమందిరి కొండ నెమ్మి గ్రైవడిఁ
బొగిలిరి పంజరంబులను ♦ పొందిన చిల్కల పోల్కిఁ గల్కి లో
ప్పుగఁ గిటికీలఁ గాంచి రల ♦ బాష్పము లంజన మిశ్రితంబుగాఁ. ౨౨౭

ఉ॥ అందములైన నేత్ర వల ♦ యంబులనుండి స్రవించు నస్రముల్
బిందువు లౌచు ధారలయి ♦ పెద్దప్రవాహములౌ కతంబునఁ
సుందర సౌధముల్ మిగుల ♦ స్రుక్కుచుఁ గన్నులు గుంటవాఱి నా
క్రందనముం బొనర్చు క్రియఁ ♦ గ్రాలెను శ్రీరఘువర్యు పోకకై ౨౨౮

కం॥ తల్లుల మఱచిరి తనయులు, తల్లులు తమ సుతుల మఱచి ♦ రిలరి సురిగి కం
పిల్లిరి కుత్తుక లెండఁగఁ, దల్లడిలిరి తండ్రు లెదలఁ ♦ దత్ జ్ఞ్ఞ లి కలఁగఁగ ౨౨౯

కం॥ ఇంపును మృదువును కాకలి, సొంపుగలుగు పలుకు లొప్పు ♦ సుదతులు వీథిఁ
గుంపులు గూడఁగ మేడలు, కంపిల్లఁగ సిరి తొలంగు ♦ కమలముఁ బోలెఁ ౨౩౦

ఘ॥ తరణి వ్రాతము లీలఁ గుండలము లు - ద్యత్కాంతు లీనంగ ని
ర్ఝరిణీ వ్రాతము రీతి నశ్రువులు గా ♦ అఁ బ్రస్తకైశిక్యమై
తరుణీవారము బాణ విద్ధమయి సం - తాప ప్రఘూర్ణంబు లౌ
హరిణీవారము ఓలె సంచలిత దే - హావస్థమై దూపిలెఁ ౨౩౧

మ॥ అడఁగెఁ గొండలఁ బోలు మేడలఁ బతా♦ కాముల్ మృదంగ స్వనం
బడఁగెఁ మంగళవాద్య ఘోషణము ల ♦ త్యంత ప్రమోదా రవఁ
బడఁగెఁ వీథుల ధూళి ధూసరము బౌ ♦ ష్పాంబు ప్రకీర్ణంబుగా
నడఁగెఁ భూసుర వేదఘోషములు స ♦ ర్వాశీః ప్రఘోషంబుతోఁ. ౨౩౨

ఉ॥ నీఁగెను వంటయిండ్లు పొగ ♦ నీఁగెను మేడలు ధూప ధూమముల్
నీఁగెను దేహళుల్ కళల ♦ నీఁగెను ఖాణములఁ హారుల్ కరుల్
నీఁగెను క్రీడపోతములు ♦ నీటగు బంగరు పాలగిన్నెలఁ
నీఁగెను మోదమునఁ జనము ♦ నీఁగిరి తల్లులు తోట్లకూనలన్. ౨౫౨

ఉ॥ వీడెను కాంతి ప్రాణముల ♦ వీడిన వానిని పోలి యాస్యముల్
వీడెను వర్ష్ముం గురియు ♦ వేడ్కఁ వినీల పయోద సంఘముల్
వీడెను వారువంబు లట ♦ విస్తృతమై తగు నశ్వశాలలఁ
వీడెను దంతి రాజి తని♦ విఁక మధువ్రుం గొను తేంట్ల కైవడిన్. ౨౫౩

క॥ విడిచెను నీడల గొడుగులు, విడిచెను క్రొవ్వాదలు క్రొత్త - విరుల సరములఁ
విడిచె మరుశరము వేఁడిమి, విడిచెను కటకముల మేటి - వీరుల పనముల్ ౨౫౪

క॥ వదలెను ధ్వనులను భేరులు, వదలెను కింకిణుల రొదలు - వార్వాముల గముల్
వదలెను గీఁకల గజములు, వదలెను నేమిస్వనంబు - బంగరు రథముల్. ౨౫౫

చ॥ కలుగవు మంగళ ధ్వనులు - కల్గవు విప్రుల వేదనాదముల్
కలుగవు వీణారావములు - కల్గవు కాళుల నందుకధ్వనుల్
కలుగవు మేఖలాధ్వనులు - కల్గవు కోకిల శారికాధ్వనుల్
కలుగవు తేంట్ల శబ్దములు - గల్గవు సిట్టల శ్రావ్యగీతముల్. ౨౫౬

క॥ మఱచెను నీటిం బొలములు, మఱచెను లేబొట్టియలను ♦ మగువల కరముల్
మఱచెను నేతిని వహ్నులు, మఱచెను తత్త్వంబు జ్ఞాన - మూఢ్యుల మనముల్.

ఉ॥ కుందిరి గుంపు గుంపులుగఁ ♦ గూడుచు నాడుచు నుండు వారలుఁ
వందిరి శ్రావ్యగీతములఁ - బాడుచు నుండిన వార లట్లులే
పొందిరి కొందలంపు రొద - పొల్తుక లల్కలఁ గొన్న వారలుఁ
ద్రుందిరి ప్రాణనాథులను - మానుగఁ బొందిన సుందరాంగులుఁ. ౨౫౭

ఉ॥ చూఁపవు తొండము ల్కరులు - చూఁపవు నోళ్ళలు మేఁతకుఁ హారుల్
చూపవు పోతసంతతికి - సూటిగఁ బళ్ళులు తెచ్చు మేపులఁ
దాపవు పాలు దూడలకు - బాయఁగ నీయవు ధేనుకా తతుల్
మేపవు గోవ్రులం బెదుక - మే కొనవ్రుఁ దగ గోప వారముల్. ౨౫౮

క॥ మగల వెడందయురమ్ములు, మగువల కుచమర్దనంబు - మఱచెను తోడ్తో
మగల సొగసైన సిగలును, మగువల నిడుపైన జడలు - మఱచెను విరులన్. ౨౫౯

క॥ అందము నొల్లవు గజములు, పందెము నొల్లవును పరువు♦వలచిన మావుల్
గందము నొల్లవు వీథులు, చందము నొల్లవు సువర్ణ♦ సౌధ పతాకల్, ౨౬౦

చ॥ సమముగ సౌఖ్య దుఃఖముల ♦ సన్మతిఁ జూచెడు యోగులే మదిం
గుమిలిరి; తగ్గ చోటరసి ♦ కూడిన దుష్కృత భాగ్యమంచుఁ దో
యపుగఁ దలంచువారు లన ♦ నంచిత కర్మఫలంబ యంచు డెం
దములోఁ దలంచువారు సగు ♦ తక్కటి వారల చింత యెట్టిదో! ౪౬౨

ఉ॥ ఊహములెల్ల వేడియగు ♦ నూర్పులతో నుసుఱుల్ చలించి నం
దేహమునొంద నందమును ♦ దీ ప్తి చెడఁ బది ప్రక్కఁ నటిం సం
దోహము తాఱుమాఱగుచు ♦ దుఃఖము నొందఁగ మేనులెల్ల రా
డ్డేహము వోలెఁ ప్రాణములు ♦ తీఱుగతిఁ బురిఁ దోఁచె నెల్లెడన్. ౪౬౩

రాముఁడు సీతయున్న మందిరమున కరుగుట.

ఉ॥ పౌరులు విహ్వలించుచొక ♦ ప్రక్కకె డెందము లెల్ల ప్రాలఁగాఁ
గాతీయనొంది కుంది వెను ♦ కంబడి రాగణియింపరాని యా
కారములొప్పు దేహులకు ♦ గాదిలి ప్రాణమొకండ నాఁగ నొ
ప్పారిన రాఘవుం డరిగె ♦ నయ్యెడ జానకి యున్న చోటికిఁ. ౪౬౪

ఉ॥ తల్లులు ధారణీసురులు - తాపస వర్యులు సంగకంబులఁ
బెల్లుగ ధూళినిండ దుర ♦ పిల్లుచు వచ్చుచునుండ రాజసం
బొల్లని నారఁ గట్టికొని ♦ యొప్పని తీరున వచ్చు నాథుఁ దా
నుల్లము వాడఁ గాంచి యొక ♦ యూఁకున లేచెను సీత కొంకుచున్. ౪౬౫

ఉ॥ అగతి లేచు ధారణిజ ♦ నత్తలు కాటుక కంటినీటితోఁ
గాఁగిలిఁ జేర్చి తడ్వుచును ♦ గద్గదికంబున నొక్కఁపెట్టఁ దా
మాఁగక యేడ్వఁ గాంచి జన ♦ కాత్మజ వారలు దుఃఖముం గొనం
గాఁ గతమేదియో మదిని ♦ కానఁగఁ జాలక కాంచె రాఘవున్. ౪౬౬

తే॥ కాంచి మించుసంచునఁ జలి ♦ యించు మేను,గలుగు వై దేహి యిట్లనుఁ♦గాంతులోడ
చక్రవర్తి కేదేనియు ♦ సంభవించె, నేమి పల్కుఁడు జాగు స ♦ హింప ననుఁడు. ౪౬౭

చ॥ అనవద్యుఁడైన నాయనుజుఁ ♦ డక్కటికంబున ధర్మపద్ధతిఁ
వసుమతినేలు వృద్ధజన ♦ వాంఛిత మిద్ది జగంబు నెమ్మదిం
బనఁగొనఁ గారణంబయిన ♦ వారిదము ల్వసియించు కానకుఁ
వెనఁ జని వత్తు నీవు మది ♦ వేసట నొందక యుండు మిందనఁ. ౪౬౮

ఉ॥ కాంతుఁడు క్రూరసత్త్వయుత ♦ కానన భూమికి నేగునంచు భూ
కాంతుఁడు గాక పోయెనని ♦ కష్టము సెందక యింటనుండుమా

వంతను వీడు వేగ చని ♦ వత్తు నటన్న సుతీక్ష్ణ వాక్కు లా
కాంత మనంబు మిక్కిలిగఁ ♦ గాల్పఁదొడంగ వహించె వేదనన్. ౪౭౧

మత్తే॥ క్షీర సాగరమందు వీలగు ♦ శేష తల్పముపై రహిన్
చేరికల్ విడి ధర్మ ముద్ధృతి - సేయ భూస్థలిఁ బుట్టఁగా
వారిజాక్షియుఁ బుట్టి వీడక - వచ్చు తన్ను దొలంచు నా
దారుణార్థము వీనుల న్వినఁ - దన్వి కూఱట కూరునే? ౪౭౨

కే॥ జనసీ జనకుల యూజ్ఞం, దనయుఁడు తలఁదాల్చుసేత ♦ తగవే యగున
న్వనరఁగ నిచటనె యుండుమ, యనఁ గారణమేమి యనుచు ♦ నారట పడియెన్.

ఉ॥ రాముఁడు రామఁగాంచి యను ♦ రాక్షసరూపముఁబోలు కొండలున్
భీమములౌ విభావరుల ♦ వేఁడిమి తగ్గక యుండు ప్రస్తర
స్తోమము మొమ్మునల్ గలిగి ♦ త్రోవల నిండుగనుండి కాళ్ళులన్
వేమఱు బాధపెట్టు నలి ♦ వేణి! మరల్పుము నీయభీష్టమున్.

చ॥ అని తను గూర్చి పల్కు తన ♦ యర్మిలి భర్తకు సీత యిట్లనున్
గనికర మింతలేక ♦ మది గాటపుఁ బ్రేమయు లేక వీడి పో
వనె తలపోసి నాఁడ విది ♦ పద్ధతియే? లయకాల భానుఁడున్
ఘనమగు నీవియోగమున ♦ కంటెను కాల్చునె? ప్రాణ వల్లభా! ౪౭౩

చ॥ నలువుగ రాముఁ డామె వచ ♦ నంబులు వింటయెకాక తన్మతిన్
దలకొను చింతయుం దెలిసి ♦ తక్కక బాష్ప పయోధి పొంగ నా
జలజ సుగంధిఁ బాయుటకు ♦ సమ్మతి లేని నదంత రంగుఁడై
నినిచెను కర్జమిద్ది యన ♦ నేరక నెవ్వగ నివ్వటిల్లఁగన్. ౪౭౪

ఉ॥ అత్తఱి సీత విస్మృత గృ ♦ హాంతర సీమకు నేగి డెంద మం
దత్తలపాటుతోడ మృదు ♦ లాంబరము ల్విడనాడి సాహసం
బొత్తఁగ నార చీర నను ♦ వొందఁగఁ దాలిచి వచ్చి రాము ను
ద్వృత్త భుజంబు వట్టికొని ♦ యిమ్ముగ నిల్చెఁ బ్రయాణపాటుకై. ౪౭౫

మ॥ అబలా రత్నము గోల కోమలి యసూ ♦ ర్యం పశ్య గావించు చె
ప్పి బహుక్లేశముఁ గూర్పఁ జావఁదగు పృ ♦థ్వి వ్రాలియున్ గాలుఁడున్
గబళింపం డవు జీవితంపు దినముల్ ♦ గల్గ శిరోగ్రంబునన్
బ్రబలంబౌ నొక గుండు వై చినను చా ♦ వం బోవ దే ప్రాణియున్. ౪౭౬

తే॥ చెలులు దాదులు దాస దా ♦సీ జనంబు, మంటలోఁ బడి తపియించు ♦ మాడ్కినై రి
ఘామచంద్రుఁ డుత్తమ సతి ♦ రాజ వదన, యైన జానకిఁ గని యిట్లు ♦ లనియె మఱల,

మ॥ సుదతీ! రాఁగల కష్టము ల్దలఁప వో ♦ సుంతైన నాతోడ రా
ముద మొప్పారఁగ నుఁటి హెచ్చుగ శ్రమం ♦ బుల్గారు వచ్చోనర్
ముదమే కల్గును నన్ను వీడి చనఁగా ♦ ముఖ్యంబుగా నేనె మీ
ముదమూ బాపఁగ నుంటి నోటు! నిజమే ♦ పో! యంచుఁ గోపింపఁగన్.

తే॥ మనసు కలఁగి ప్రతి స్థల♦మునను జనులు, పడుచు లేచుచు దుర్దశఁ♦బడయుచుండు
రాచ పీథిని మెల్లఁగా ♦ రామ విభుఁడు, జానకిం దోడు కొనుచుఁ గ ♦ష్టమున నేగె.

తే॥ ముదిత వల్క–లములు దాల్చి♦ముందు వోవ, విల్లుచేఁ బూని యనుజుండు♦ వెనుకనడవ
నడ్డుమ రాముఁడేగుట గాంచు ♦నాగరకుల, యడలు వర్ణింప నాబోటి♦కలవియగునె?.

తే॥ అశుభముగ వెన్క– నెవ్వారు ♦ నడల లేదు, తలరు మదితోడఁ జుట్టి సీ ♦ తా హృదీశు
కంటె మున్నుగఁ బోదము ♦ కాన కనుచు, నడచి రెల్లరు పెనుగోల♦యడరు నట్లు.

క॥ ఇనకుల జలనిధి సోముఁడు, జనకు నగరు డాసి యంత ♦ జననులఁ గని యిం
దునె యుండి తండ్రిఁ దేర్పుం, డన వారలు తల్లడిలిరి ♦ హాహా యనుచున్. ౪౮౪

క॥ సుడియుచు నాలుక తడఁబడ, నడఁకువ నిలువేల్పులార! ప్రార్థింతుము కా.
వుఁడు వీరల నని తనయులఁ, బుడుకుచు దీవించి సీతఁ ♦ బొగడిరి మిగులన్. ౪౮౫

తే॥ జననులను వీడి కులగురు♦చరణములకు, మ్రొక్కి–రాముఁడు తన ప్రాణ♦ములను పోలు
తమ్ముతోడను సీతతోఁ ♦ దప్తకనక, రథముపై నెక్కి– వెడలెఁ బు ♦ రంబె కలఁగ.

౫. తైలగుప్తి పటలము. (౮౭)

చ॥ నిలిచిరి రాణులెల్ల ధర ♦ ణీవరు. నెప్పుడు వీడియుండమిన్
నిలిచెను భిత్తి చిత్రములు ♦ నెక్కొ–ను ప్రాణము లేకపోవుటన్
దలఁపఁగ నెవ్వరింక నయ ♦ ధాముని రాముని వెంటఁ బోక య
న్నెలవున నిల్చినారలు గ ♦ ణించినచోఁ గలికానికేనియున్? ౪౮౭

తే॥ కాంచన స్యందనంబు మా ♦ ర్గమున యందు, వేఁడికన్నీటి కాల్వలు♦వెల్లి విరియ
మెల్లఁగా నేగుచుండ నా♦మేటి వీరుఁ, డబ్ధి విహరించు నాది మ ♦ త్స్యంబుఁ బోలె.

క॥ వనముల కరిగెడి రాముని, గనఁ జాల నటించు నిరుఁడు ♦ కనికరమునఁ దా
వనరాశి దూఁకెనో యనఁ, జని క్రుంకెం బసియు మరలి ♦ చన మందలకున్. ౪౮౯

క॥ నెలవంకఁ గొని యజుండే, కలిగించిన జిగి నొసళ్లు ♦ గల కలుకుల మో
ముల వలె సరసిజములు మో, ములు మోడిచె నశ్రు లురలి ♦ మురువుచెడంగన్.

క॥ మునిమాపున వేఁడిమి చెడ, ఘనమతి కై కేయి మదిని ♦ కటు మంథర బో
ధనమను విస మల్లమిన రీ, తిని తేటదనంబు వీడి ♦ తిమిరము క్రమ్మెన్.

కll ఉడుసమితి వెలుఁగు గగనము, కడఁకఁ గౌతముని శాప ♦ కారణమున గం
డ్లడరు వెయిగనుల వేలుపు, టొడయని దేహంబు ఓలె♦నొప్పెసలారెఁ. ౧౯౨

కll నగరి విడిచి రెండామడ, లొగిఁ జని కాకుత్స్థవర్యుఁ ♦ డొక్క వనమునఁ
దిగి యచటి ప్రియస్నేహితు, లగు తాపస వరులఁ గలిసి ♦ యలరి వసింపన్. ౧౯౩

చll వినుత గుణాఢ్య రామ విభు ♦ వీడఁగఁ జాలక వెంటనేగు నా
జన నికురుంబ మవ్వలము ♦ చక్కటి నాయుడ చుట్టి నూపు గిం
జను విడువం గలట్టి యెడ ♦ సైతము నొందని రీతి నిండ న
వ్వన మొక కంచె కోటగల ♦ వైఖరిఁ గానఁగనయ్యె నయ్యెడఁ. ౧౯౪

కll ఎదియును నోటం బెట్టక, నిదురింపక పరితపించు ♦ నెంజిలిఁ దమసా
నది పులిన శాడ్వలంబుల, నొదిఁగి పడిరి జనములెల్ల ♦ నోర్వని చింతన్. ౧౯౫

కll క్రొవ్వారి తామరలనఁ జను, మవ్వపు నయనములు గలుగు ♦ మడఁతులు పాలన్
నివ్వటిలు నురుగుఁ బోలిన, దువ్వలువలఁ బఱచికొని రో ♦ దుంగఁగ నచటన్.౧౯౬

తేll నిడుపు పగలెల్ల మిక్కిలి ♦ యడలి యడలి, పరితపించి మొగ్గచనులు ♦కఱకుటలుఁగు
కనులు తీయని పలుకులు ♦ గలపడుచులు, పెంచుతల్లుల యొడుల ని ♦ ద్రించినారు.

ఉll కాటుక మావిపిండెలకుఁ ♦ గల్గిన యట్లు రహించు కన్నులన్
మాటి మొగిడ్చి నిద్రిలిరి ♦ మానిను లందు కరేణులం బలెన్
మేటి కరాసివీరులును ♦ మేపుర గంధగజంబులం బలెన్
బోటులకున్ సమీపమునఁ ♦ బొందిరి కూరుకులం గ్రమంబునన్. ౧౯౮

చll అతిశయ ధర్మముం దపము ♦ నందుట నున్నతి నొంది వల్లభ
ప్రతత కృపానురాగ రస ♦ భారలు కొందఱు లే మయూర సం
తతులు ముడింగి వ్రాలు క్రియ ♦ ధారిణిపైఁ బడి తీవ్రతాప సం
గతలయి వ్రాలినారు కసు ♦ గందులు స్తన్యముఁ ద్రావుచుండఁగన్. ౧౯౯

ఉll కొందఱు మాధవీ కుసుమ ♦ కుంజములన్ హరినీలవేదులం
జెంది మయూర్వారములు ♦ చెన్ననఁ బండిరి సోలి వ్రాలుచున్
గొందఱు బంధుర క్రముక ♦ కూటములన్ హ్రద తీర సైకతం
బందు పరుండి కూర్కిరెల ♦ యంచల పిండుల మించు సంచునన్. ౨౦౦

కll వసమతి చంపక వనములఁ, గుసుమ లతలు వాడుక్రియను ♦ కొందఱు గుములై
యిసుక పఱపుపైఁ గొందఱు, మసచెడి నిద్రిలిరి విద్రు ♦ మ లతల పగిదిన్. ౨౦౧

ఉll కొందఱు కుంకుమంబు నెఱి ♦ గూడిన కొండను మించు వ్రాలు పో
ల్పొందఁగ భూమ్మలందు దవ ♦ యొప్పఁ బరుండిరి నేల సోలుచున్

గొందఱు దిండుగాఁగఁ దమ ♦ కోమల హస్తములం గదించి కూ
ర్కందిరి మోము లంగు చెడి♦ యంబుజము ల్మ్రొకుళించు చాడ్పుగాఁ. ౪౦౨

ఉ॥ కొందఱు బండలందు మఱి ♦ కొందఱు రాలిన యాకుకుప్పలఁ
గొందఱు కొంగులం బఱచి ♦ కొందఱు పల్లవము ల్ఘటించుచుఁ
గొందఱు నట్టి నేలపయిఁ ♦ గొందఱు భర్తల పాదసన్నిధిఁ
గొందల మంది డెందములు ♦ క్రుంగఁగ వ్రాలిరి సోలి నిద్రకుఁ. ౪౦౩

తే॥ ఇట్లు మైవ్రాల్చి నిదురింప ♦ నెల్ల వారు, మైథిలీ భర్త యపుడు సు♦మంత్రుఁ బిలిచి
పావన గుణ వికాసి! నీ ♦ వలన మాకుఁ, గావలయు పని యొక్కటి ♦ కలదు వినుము.

మ॥ అధిక ప్రేమము గల్గు నీ జనులఁ బో ♦ నంపంగ లేనైతి ని
ర్విధి వీరిం గొని పోవఁ జాలనయితిఁ ♦ వే త్రిప్పి కొంపోవు నీ
రథ మార్గంబును కాంచి వీరు 'పురముఁ ♦ రాముండు చేరెఁ' మనో
రథముల్ దీరె'నటంచుఁ గ్రమ్మఱెడు వా ♦ రల్ దీనిఁ గావింపుమా. ౪౦౪

మ॥ రథిక శ్రేష్ఠుఁడు రాముఁడిట్లు పలుకం ♦ బ్రార్థించుచుఁ మేటి సా
రథి వాక్రుచ్చును నిన్ను వీడియును నా ♦ ప్రాణంబులఁ వీడకీ
రథముం గొంచుఁ బురంబు చేరి కన నే ♦ రఁ గోడు, కాంచంగ దు
ష్పథముం బొందిన కైకఁ విధికి నేఁ ♦ బైచేయియే యీదుగా! ౪౦౫

ఉ॥ తమ్ముఁడు దేవియుం గడు ము ♦ దమ్మునఁ దోనరుదేర. రాము సం
దమ్ములు చిందు నందన వ ♦ నమ్మున వీడితి నంచుఁ జెప్పనా?
యిమ్ముగఁ దోడి తెచ్చితి స ♦ హింపుఁడి చూడుఁడి యంచుఁజెప్పనా?.
యెమ్మెయి తాతిగుండె గొని ♦ యేమని చెప్పుదు వాఁడి కచ్చటఁ? ౪౦౬

తే॥ ప్రాఁత మిత్రుఁడ నొక మచ్చ ♦ పడని వాఁడ, మృదుల పుష్ప ప్రకీర్ణ మం♦మేదినిపయిఁ
జెలఁగి నడవంగఁ దగిన యీ ♦ సీత తోడఁ, దనయులం గాన నేఁగితి ♦ ననఁగఁగలనె?

తే॥ ప్రబలములగు నింద్రియములు ♦ రాతి గుండె, గలుగు నేను శరీరంబు ♦ కార్శ్య మొంద
మది కలఁగి పరిదేవించు ♦ మనుజ నాథు,కడకు యమ దూతవలెఁ బోవఁ♦గలనె చెపుమ
నగరవాసులు నీపుత్త్రి ♦ నయముతోడఁ, బిలిచికొని వత్తురని శాంతి ♦గొలుపుచుండ
నతని నిప్పుడు కట్టిఁడి♦ యముని పోలి,కఠినవాక్కున ఁగొలచేయఁ♦గలనె చెపుమ? ౪౦౯

తే॥ అరుదుగాఁ గన్నపుత్త్రి సిం ♦ హంబు లడవి, కేగెనని తెల్పఁ బోదునే? యీ సుసీతి
పలుకఁ బోలునే? యట్లుఁ బార్థివునకుఁ, గైకయే మేలుచేయి నా ♦ కంచు నరయ

తే॥ వజ్రపాతంబునకు నుల్కా ♦ ఘణి నిధమున, వెలవెలంబాఱి రామ భూ♦విభుని చరణ
సరసిజంబుల వ్రాలి యీ ♦ సచివుఁ డిట్లు, పెక్కు విధములఁ బ్రార్థించె ♦ వీడ లేక.

కే॥ జ్ఞానేంద్రియముల కందక, జ్ఞానమునకు నెఱుఁగనైన ♦ శాశ్వతుఁడు రమా
జాని సుమంత్రుని కరముల, తో నెత్తుచుఁ దడఁ కీరు ♦ తుడుచుచు ననియెన్. ౨౧౩

కే॥ పుట్టిన పిమ్మట రాఁదగు, పుట్టిని సంపూర్ణముగనె ♦ యరసిన నీవృ-
గట్టిగ శ్రమ గల దనుచుఁ, బుట్టును ధర్మంబు మది ఘ ♦ అవ నాయంబే? ౨౧౪

తే॥ జగతి నుత్తమ ధర్మంబు ♦ జప మతముగఁ, జలిపి మరణించినను నిల్చి ♦ స్వర్గమొసఁగు
నింపు గలదేని చేయుచ ♦ నిష్ట మొనవ, వీడు వాఁడెట్టి ధీరుఁడో ♦ చూడు మీవ.

తే॥ వాఁడి కైదువు ఱొమ్మునఁ ♦ గాఁడ నోర్వఁ, గలుగు రెన్నంగ వీర ♦ లక్షణము గాదు
మరణ మబ్బినసంపద ♦ ల్మాసి పోవఁ, దగవు దప్పకుండు రె మగ ♦ తనము సువ్వో ౨౧౬

తే॥ శత్రు జీవాపహరణ ద ♦ క్షప్రభాసి, ఖడ్గహస్త! వనుల కేగఁ ♦ గష్టమనుచు
మరలితిన యేని దివియందు ♦ చిరయశంబు, గాంచు మీవారి కది కలం ♦ కంబుగాదె?

తే॥ సత్కులా దర్మ పురుషుఁడు ♦ సత్యమునకుఁ, దనయు వనుల కంపు టతని ♦ తపమయగును
అతని యాజ్ఞను తలఁదాల్చి ♦ యడవి కరుగు, టరయ నామేటితపము; నీ ♦ వడలు టేల?

తే॥ మొదటఁగులగురునకునాదు ♦ మ్రొక్కుఁగాఁగ, వినయపూర్వకముగ ♦ మ్రొక్కి ♦ పిదపనతని
తోడ మాతండ్రిఁగాంచిపు ♦ త్తెంచు జోత, సలిపె ననిచెప్పియవల నా ♦ తలఁపు దెలుపు.

చ॥ కులగురు నాజ్ఞ నౌదలను ♦ గూరిచి ధర్మ పథాను వర్తివై
సలుపుచు నుండుమా శుభమె ♦ సజ్జన పాళికి దేవతాళికిన్
వలవని నా వియోగమున ♦ వందురు తల్లులఁ దండ్రిఁదేర్పుచున్
తఁగని సత్ప్రవృత్తినని ♦ తమ్మునకుం దగ విన్నవింపుమా ౨౨౦

ఉ॥ క్రూరుఁడు తండ్రి యిట్లు చెడు ♦ గుల్ ఘటియించెన యంచు నీపు దు
ర్వారుణరీతి నెంచకు ము ♦ దంబున నాయెడఁ జూపు నుల్లస
త్కారుణికత్వము వగు వి ♦ ధంబున మార్దవ ఘక్రినాతఁ డో
దారుపు చొదు నట్లులు ని ♦ దానముగా వినిపింప వేఁడెదన్. ౨౨౧

తే॥ గురుమహాదేవ్రతో నంతి ♦ పురికి నేగి, మొనటఁ దండ్రి దుఃఖము దీర్చి ♦ పిదప నతని
భరతుపై మీయపార కృ ♦ పన్ ఘటింప, వలయు వరము వేఁడితిననిపలుకు మయ్యా!

తే॥ అడవులం బదునాలుగు ♦ హాయనములు, కడపవచ్చి మీదరణ పు ♦ కజముల కడఁ
జేరు నడలకుఁడచుచు వ ♦ సిష్ఠ మాని, వలనఁ జెప్పించి సాత్విన ♦ పఱుపు మనుతని. ౨౨౩

చ॥! ననుగని పెంచు తల్లులకు ♦ నానెఱి దప్పని వందనంబులన్
వినతిమెయిం గదించి ♦ యను ♦ వెండియు: దండ్రి యటంత దీర్చి యా
తని మది నా వియోగమునఁ ♦ దాఱుకు యుండఁగ నూఱడించుచున్
బనవక పీడకుండుఁడని ♦ ప్రార్థన చేసితి నాదు: డెబ్బునా. ౨౨౪

ఉ॥ సేవకు కింకరత్వ మది ♦ చెందదు మార్పు సతం బటంచు సం
భావన జేసి యంతట సు ♦ మంత్రుఁడు రాముని భద్రపాద రా
జీవములం భజించి భుని ♦ జీవికిఁ దప్పని సౌఖ్య దుఃఖముల్
దైవ వశంబులంచు వని ♦ తా మణి సీతకు మ్రొక్కి నిల్చుడున్. ౧౨౨

ఆ॥ వందనముల్ వచించెనను ♦ వత్సలతం గను మామగాఁడికిన్
జందెడు ప్రేమతోడ ♦ ననుఁ చేరఁగఁ దీసెడు ముగ్గు రత్తలన్
దెంద మెలర్ప మ్రొక్కెనను ♦ తేఁకువ ముద్దుల కోరి శారికన్
వందక పెంచఁ గోరెనని ♦ పల్కుము గాదిలి చెల్లియండ్రకున్. ౧౨౩

ఉ॥ సీత నచించు వార్తవిని ♦ చింతయె కానని యామె కానలన్
జేతము స్రుక్క నెంత నగ ♦ చెందునొ యంచుఁ దసించు మంత్ర వి
ఖ్యాతుని గాంచి రాముఁడనుఁ ♦ గష్టము వచ్చినఁ దీర్చు నేర్పరుల్
భూతల మందు గల్గుదురె? ♦ పోవఁగఁ జూచినఁ బోనె ప్రాణముల్?

తే॥ సుస్థిర ప్రేమచే మది♦స్రుక్కు మంత్రి, రాము వాక్కులఁ గొంత యూ♦ఱటనుపొంది
ముదల గొనిమ్రొక్కి లక్ష్మణు♦మోముగాంచి,యేమిపల్కెద వన వచి♦యించెనతఁడు

ఉ॥ నామనముఁ సమస్త సుగు ♦ ణంబుల చేత జయించు రాఘువ·
స్వామికి భూమి నిచ్చి యొక ♦ చాన కుబుద్ధికి లోఁగి పిమ్మటన్
రాముని కాన ♦ కంపి తవ ♦ రాజ్యము స్త్రీకి నొసంగు సత్య వా
క్పేముని రాజుగాఁ దలఁచి ♦ చెప్పఁగ నొక్కటి యేని యొప్పనే? ౧౨౯

ఉ॥ కానల జ్యేష్ఠ పుత్రికుఁడు ♦ కాయలు దుంపలు దిన్చు నుండఁగాఁ
దాను సురేంద్ర భోగములఁ ♦ దప్పక పొందెడు సత్యశీలికిన్
దానికి మానినీ జిత వి ♦ ధానికి జీవము తోడ నుండి యిం
కేని దివంబుఁజేరఁజలి ♦ యింపని స్థైర్యముఁ జాటి పల్కుమా. ౧౩౦

చ॥ అవనికి రాజు కాఁదగిన ♦ యాతని తోడను పుట్టలేదు నే
నవనికి నిప్పు డేలి కగు ♦ నాతని తోడను పుట్టలేదు నా
కవరజుఁడున్ భుపిం గలుగఁ ♦ డంబుజసంభవుచేత నాకు నేఁ
డవిలిన తోడుగాఁగ వసు ♦ ధన్ జనియించి యేఁ బలిష్ఠుఁడన్. ౧౩౧

తే॥ అనుచునిటు కోపమునఁబల్కి ♦ మనుజుఁగాంచి,వత్స!యెప్పినములుగాని ♦పలుకులసకు
మనుచు నాశ్వాస మొసరింప♦ మనసు కుమిలి, చాఁగి మ్రొక్కి తేరి కడకు♦సాగెమంత్రి

ఉ॥ తేరికిఁ బూన్చె గుఱ్ఱములఁ ♦ దేకువఁ జేకొనెఁ గోలఁ గేల నా
దారి జనంబు లెల్ల నిశ ♦ దంబుగఁ గాంచెడు నట్లు చోదక

స్ఫార విచక్షణత్వమున ♦ సందడి యెక్కుడుగాక నిద్రకుం
గూరిన వారు మేలుకొనఁ ♦ గూడని తీరునఁ దేరు తోలుడుఁ. 133

ఉ॥ సీత పతివ్రతాత్వమును ♦ స్వీయ విశేష గుణంబులుఁ లస
త్ఖ్యాత యశంబు సత్యమును ♦ ధర్మపు విజ్ఞత కార్ముకంబు నం
ప్రీతుఁడు తమ్ముఁడుఁ దనకు ♦ వీడని తోడుగ నా నిశీథినిఁ
శ్రీతరుణీ మనోహరుఁడు ♦ చేరె వనంబులకుఁ మనో ధృతిఁ.

చ॥ కుటిల మనస్కులౌ దనుజ ♦ కుంజరులం దగఁ గూడి లోక సం
కటమగు కృత్యము ల్సలుపు ♦ కష్టుల కార్యము లడ్డుకో విశం
కట గతి నొప్పి యెల్లెడలఁ ♦ గాటుక రంగు వెలార్చు చుండు చీఁ
కటిఁ దొలఁగించు వేలుపుల ♦ కాగడ నా నుదయించెఁ జంద్రుఁడుఁ. 131

ఉ॥ మర్మముఁ దాఁకు పాపముల ♦ మాయఁగఁ జేయ వలంతులైన స
ద్ధర్మములఁ వహించి మహి ♦ ధర్మము నిల్ప సహాయపడ్డ యా
కర్మ ఫలంబు నెంచి కుతు ♦ కంబుసఁ గానఁగ వచ్చినట్టి యా
యర్మిలి ధర్మదేవత ము ♦ ఖాబ్జ మసఁ శశి తాల్చెఁ దేజముఁ. 130

మ॥ భయదారణ్యములం జరించు నసి తా ♦ బ్జ శ్యాము పే దర్మిఁగాం
చి యెదల్ నొవ్వ మొగంబు మోడ్చి నటు దోఁ ♦ చెం గల్వ లంభోజ నం
చయసుల్ గన్పడె జెట్టిపోతుల శిర ♦ శ్ఛాయఁ మనో వేదనఁ
లయమై నోరులు మూసి కొన్నవి యే ♦ లా చెప్ప నన్యంబులన్. 132

ఉ॥ అంజన శైల సుందరుఁడు ♦ నట్టిఁడ మేలి పసిండి చాయమై
రంజిలు వాఁడు చింటికొన ♦ రాణ నొస ల్గల భూమి జాత మె
ల్లంజసఁ వేసటం గొనని ♦ లాగున నేగుట కాను కూల్యమై
కంజ విరోధి వెన్నెలలు ♦ గాసెను మెత్తని దూది వై చెనాఁ. 135

తే॥ మిగుల లేఁగాను స్తన లక్ష్మి ♦ మెఱయు సీత, మృదు మృణాల పదంబుల ♦ మెల్ల మెల్ల
వెంబడించె విమలమైన ♦ ప్రేమ కంటె, గురు తరంబగు వస్తువు ♦ ధరణిఁ గలదె? 134

చ॥ ఇనుఁ డుదయాచలంబు శిర ♦ మెక్కెఁడు మున్నె రఘూ ద్వాహుండు ద
క్కినముగ యోజన ద్వ్యయము ♦ క్రీడ్పడ కేగెను; మీఱి బాష్పముల్
కను గవ వీడఁగా మనసు ♦ కాతఱి తాపము నొంది కుందఁగా
మనికిత పాటు తోఁ జని సు ♦ మంత్రుఁడు చేఁ బురంబు చేరువఁ. 136

ఉ॥ చేరి దినేంద్ర వంశగురు ♦ శిష్టు వసిష్ఠుని గాంచి ప్రొక్కి కాం
తారము రాముపోకఁ బరి ♦ తాపముతో వివరింప మౌని ని

ట్టూరుపు పుచ్చి కాఁగలది ♦ యుల్లమునం బరికించి యక్కటా!
భూరమణుండు తీఱఁ బుర ♦ ముం గలగుండు వడెం గదా యన్నెఁ. ౧౪౧

తే॥ రాజు నిందకు జంకి మ ♦ రల్వఁ డయ్యె, ధర్మమును నిల్ప నెంచిన ♦ దాశరథియు
వినఁడ యింతయు నామాట ♦ విధిని దాఁట, నగునె? యని యేఁగె నతనితో ♦ నంతిపురికి

తే॥ దాశరథి వచ్చెననుచు ను ♦ త్కంఠమంత్రు, లరిగి పరిధి చంద్రుంబోలె ♦ నధిపుఁ జేరి
రాముఁగానక బొప్పవ ♦ ర్షంబు గురియు, నాసుమంత్రుని గని చాల♦నడలినారు. ౧౪౩

తే॥ తేరుమరలినదని యెల్ల ♦ వారు పలుక, రాముఁ డేతెంచెనని దశ ♦ రథుఁడు కనులు
తెఱచి నా జీవ జీవ మే ♦ తెంచెనె? యని, యడిగెఁ దనయెద యుబలాట♦పడుచులేవ.

తే॥ బదులు చెప్పఁ జాలక మూని♦పరితపించెఁ, దపసి మొగమె భూపతికి ను♦ త్తర మొసంగె
నెడఁద పగిలి భూమీశ్వరుఁ ♦డిలకు వ్రాలె,గొవరు చూడఁ జాలకమూని♦యవలికేగె.

ఉ॥ దగ్గఱ నుండెనే సుతుఁడు ♦ దవ్వుల నుండెనె యంచు మెల్లనన్
బ్రెగ్గడ నడ్డి యాతఁడు ద ♦ వీయ వనంబుల కేగెఁ దమ్ముతో
సిగ్గరి సీతతో ననివ ♦ ర్తించి వచింపక మున్నె భూవరుం
డగ్గలికంపుఁ బేర్మి ♦దన ♦ యా! యని హా!యని వీడెఁ బ్రాణముల్. ౧౪౬

చ॥ అపుడు పురందరాది సుర ♦ లుందఱు మాప్రభుతండ్రి వచ్చె నం
చుపగత మోద భావమున ♦ నొక్కటియై శశిఁబోలె శీతలా
తపము వెలార్చు తేరిపయి ♦ దాకొని పుట్టెడి తంటలెల్ల లే
క పొదలు పైజగంబునకుఁ ♦ గైకొని పోయిరి సమ్మదంబునన్. ౧౪౭

మ॥ కని సందేహమునన్ సతీ తిలకమా ♦ కౌసల్య మోదాఁకి చ
ల్లనయై యావియు నాడ కుండుటలు సో ♦ లం జూచి నాథుండు మ్రుం
డెనకా నిశ్చయమంది గ్రీష్మరవి సం ♦ దీప్త ప్రతాపంబుచేఁ
దనుకం జొచ్చిన యెమ్ములేని జని చం ♦ దం బందుచుం దూపిలెన్. ౧౪౮

సీ॥ కమల గర్భుండాది ♦ గాఁగ సమస్త జ, గంబుల సృజియించి ♦ కాచు హరిని
తనయుఁగాఁ బడయు ను ♦ త్తమ తపం బొనరించి, నట్టియన్నులమిన్న ♦ యట్టికూలి
పీయూషమును జాఱి ♦ నీడి వందురు వాగి, వలె మది మిక్కిలి ♦ పరి తపించి
మణిఁగోలు పోయిన ♦ ఫణి విధంబున నుల్ల, మల్ల లాడఁగఁ బెల్లు ♦ తల్ల డిల్లి

తే॥ మగపులుఁగుఁ బోసి ♦ మనమున మఱుఁగునట్టి, కురరి భంగిని గద్గద ♦ స్వరముతోడ
నెన్నువలు పల్కి వినువారి♦యెదలు కరఁగి,ద్రవముగాఁ బ్రలాపించె రో♦దనముతోడ

చ॥ వినుత మహా శయుండు నృప ♦ వీరుఁడు ధన్వి యొకండు వ్యాధియ
జ్ఞెనకక కానుగాఁగ మృతి ♦ జెందెనె మమ్మ వియోగ దుఃఖ భా

జనముగఁ జేసి యుంచు జల ♦ పద్మము నట్టఁ దపించు మత్స్యభా
తిని బలు తల్లడం గుడుచు ♦ దేహముతోఁ బృథివీస్థలిం బడెఁ. ౫౪౦

సీ॥ ఈ దేశమును గాచు ♦ నృపతులొకేరీతి, స్వర్గంబుఁ బాలించు ♦ వారెకాదె?
పొలుపుగా మనిన స ♦ పుత్త్రకులకు గతు, లొక్కొడనేని లే ♦ కుంట గలదె?
మత్సుతుఁడే తెంచి ♦ మదికి నూఁటఁ గొల్ప, కిటు తండ్రి మృతికిఁ దా ♦ హేతువయ్యే
నను చింత యొక్కఁ టె ♦ నన్నాఁటఁ బెట్టుఁ, గైదువపోటు రో♦ గంబు లేక

తే॥ ప్రాణములు వీడుగతికిఁ బా - ల్పడియె నకట, కన్నకొడుకులచే నిట్టి-గతియుఁ దగునె?
వెదురు శుష్కియరఁటియెండ్రి-కిధమెయయ్యె, నీమహీంద్రుఁబదుకుథరి-యింపఁదరమె?

తే॥ మతి బలిమిచేత విభుబుద్ధి - మాఁడ్చివై చి, బదులు పలుకసేయని రీతి - వరము గొంటి
మగనిఁ జంపుకొంటివి తృప్తి-నెగడుచుంటి, కైక!మిగిలియున్న దె చేయఁ-గలదియింక?

ఉ॥ దుర్జయుఁడైన శంబరుని - దోర్బల శక్తి నడంచు నీర! నీ
యూర్జిత శౌర్యసంపదనె - యోడక నెమ్మది నుండు చున్న యా
నిర్జరపాళికే యిపుడు - నెమ్మి గడించిన విందవై తివే
వర్జన సేయఁగాఁ దగునె - పార్థివ! నమ్మిన మమ్ము దీనులన్?

చ॥ ననుగొని వేల్మి వేల్చిన మ ♦ నఃప్రియ! యిప్పుడు నన్ను వీడి క్ర
ష్ణన నొకరుండ వే చనఁగ ♦ నాయమె తత్పలముఁ భుజింప? స
త్యసయ ఫలంబు నానుటయు ♦ ధర్మ ఫలానుభవంబయేనియుఁ
జనునొకొ సామి దేహమునఁ ♦ జక్కనగా ననుభూతి నొందుటల్?

చ॥ గజ విభుఁ బాసి తాపమునఁ ♦ గ్రాఁగు కరేణువు పోల్కి కోసలా
త్మజ విభు మొమ్మునై శిరము ♦ దారిచి యిట్లు విలాప మొంది సో
లి జగతి వ్రాల సంతి పురి ♦ లేమ లురమ్ముల బాఁది కొంచు దుఃఖ
జనిత బాష్ప తోయములఁ ♦ గ్రాఁగుచుఁ దోఁగుచు వ్రాసుక్కి వెక్కుచున్.

చ॥ విసము భయంబుచేఁగుడిచి ♦ నిహ్వాల మందుచు వ్రాలు కైవడిఁ
దెసచెడి నేలఁగూలుచుఁ బ ♦ తిన్ దివమందు భజింపఁ గోరి ని
ర్వ్యసన మనస్కలోచుఁబ్రతి ♦ మాకృతిఁ దాల్చిరి ప్రేమఁగొని
వ్యాసుమతి వేఁగొకండు చెడు ♦ వస్తువు గల్గునె పోలఁ జూచినన్?.

సీ॥ ఉప్పళంబుల తీర - మొప్పారు కడలిచే, బలసిన యీధరా - తలము నందు
దివమున యందుఁ బై - భువనము లందును, కల కులసతుల వీ - రలను పోలు
నకలంక హృదయ లెం - దైనఁ గల్గుదురేమి?, యనఁగనొప్పి యడని - నడరు వాఁక
గిరిఁ జుట్టి కవియ సు ♦ స్థిరముగా నిలిచిన, కొండపై నెమిళుల - కొమరు దాల్చి

తే॥ కొడుకుఁ బాసి డెందము వ్రీలు♦నుడువుచేతఁ, జచ్చియును మరణాంతంబు♦సత్యమండె
నిలుచు ప్రభునొడలిని వీడి-తొలఁగలేక, కిట్టి పలఁచు చుండిరి-చుట్టు మూఁగి.

చ॥ మనుజుల బంధహేతువగు ♦ మాయ యనం జను -చోఁ మీను చే
రిన జననాంబురాశిని త♦రింపఁగఁ దారకమంత్రరాజ నౌ
కను గొను వారి పోల్కిఁ బ్రభు♦ కామిను లర్వదివేలమందియున్
మనమున దార్ఢ్యమూని యన♦ మాన సునిశ్చలతన్ భజింపఁగన్. ౫౫౮

తే॥ రాము తల్లి లక్ష్మణు తల్లి♦వ్రాలి సోలి, మఱుఁగు చుండ నోరువని సు♦ మంత్రుఁ డేగి
జరిగినది తెల్పఁగా రాజ♦ గురుఁడు వచ్చి, ప్రభుని మరణంబునకుఁ జాలఁ-బరితపించె.

తే॥ వరము లొసఁగి కుమారుని-వసుల కంపి, యార్యుఁడు గతించెనని మది - నడలి యడలి
యబ్ధిలో నావ వ్రీల నా-యకుఁడు చావ, మీచ్చవడు మాలిమిం బోలె- ఋషివరుండు

చ॥ జరుపఁగ దగ్గ సంస్కి-యలు - సల్పఁగ బుత్రులయందు చెంత నొ
క్కఁ-రుఁడును లేమికిం గురుఁ డొ - కానొక మార్గమునెంచి యంతటన్
భరతుఁడు వచ్చు పిమ్మటనె - పద్ధతిగా నొనరింప రాట్కి-శే
బరమును తైలరాశి నన♦ పాయత గుప్తము చేసె నెవ్వడిన్. ౫౬౧

చ॥ పతి కిట సంస్కృతు ల్జరుపు♦ పట్టున మీఁగలు ధీరచిత్తలై
చితిఁ జొరవచ్చుఁ బొండనుచుఁ♦ జెచ్చెర రాణుల సాగనంపి సం
గతముగ లేఖ వ్రాసి యిది♦ కైకొని కైక కుమారు రాజు నా
నతి యని వేగ తోడు కొని♦ నై పుణి రండని పంపె దూతలన్. ౫౬౨

తే॥ సర్వసైన్యాధి పతియును♦ సారథియును, మంత్రిముఖ్యుండు నైన సు.మంత్రుఁబిలిచి
యవసరంబులో రాజ కా♦ర్యంబులెల్ల, జరుపుచుండుమ యనుచు నా♦జ్ఞ పి యొసఁగె

చ॥ తన కుల దీపకుండయిన♦ ధారణి నాథుఁడు స్వర్గమేగెఁ ద
త్తనయులు చెంతలేరు నృప♦ ధర్మము నాశిల కంతఁ దాఁకఁ బృ
థ్వీని తగఁగాతు నఁచుఁ జను♦ డెంచిన కైవడి భాస్కరుండు తూ
ర్పున నుదయించె నిర్జరులు♦ పుణ్యులు ప్రొద్దుగఁ బయోధి ప్రోఁగఁగన్.

సీ॥ చింతింపఁ గూడని-చెన్నునఁ జ్రాతించు, చుండిన వారలు - నొడలు మఱచి
కూర్కి-న వారును - కోదండ పాణియు, నిటనె యున్నాఁడని - యెంచినారు
నగు జనంబులు లేచి - యంబుద శ్యామునిఁ, గానక మనమున - గాసిచెంది
మాయని కన్నులు - మూసి మనల నిట్లు, చెఱుప నెంచిన వని - మఱిఁగి నారు

తే॥ ధరణిఁ బొరలిరి దెసలకుఁ-బర గు లిడిరి, పడిరి లేచిరి కుందిరి - వందినారు
మనల దుఃఖ సాగరమున - మునుఁగ విడిచి, జాతి పోయెను రఘురామ-చంద్రుఁడనిరి.

సీ॥ చెడుపని చేసె రా-ముఁడు తగునే యిది? దండక భూ-లోనె-యుండదేమి?
వెదకి చేరక యున్న - నెదలోన నూఱట, నందఁగాఁ గలమె ర - వంత యేని?
అరదంపుఁ గందువ - యరయుదమూ యని, చని కొంత దూరంబు - గని జనములు
మరలె నయోధ్యకే - మన రాము తేరని, పోయిన ప్రాణముల్ - పొందినట్లు
తే॥ తలఁచి తలరిచి మేఘముల్-జలధిఁ గలిసి, ఘోష మొనరించు తీరున-గూడి యార్చి
ప్రాఁచు కాటొంది పై నమ్మ - తంబు దొరకి, మరల వమ్ములాంచిన - కరణినొంది
ఉ॥ క్రోవ తొలంగ కుండఁ బురి - క్రోవనె స్యందన మేగుదెంచు నా
ప్లావను గాంచి మించిన య ♦ పార ముదాన లయంబునాఁడు లో
కావలిఁ గప్పి ముంచికొని ♦ యవ్వలఁ జెల్లెలికట్ట లోనికిఁ
లోవు పయోధిఁ బోలి జను ♦ లుం దగఁజేరిరి పట్టణస్థలిఁ ౪౭
ఉ॥ చేరి ప్రభుండు నాకమును ♦ చేరెన యంచును రాఘవుండు కాం
తారమె చేరెనంచు విని ♦ తద్దయు డెందము కుంది క్రుళ్ళ శో
రీరము కీఁచు వోవఁ దల ♦ రెఁక సొలసెఁక జనమెల్ల; గాలపుఁ
మేర తొలంగదేని మర ♦ ణించునె జీవి తపించుచుండినఁ? ౪౮
సీ॥ ఉసుఱు లీఁగిన పతి ♦ కొదవని వారును, వనులకేగిన రాఘు ♦ వునకు నన్లై
దుఃఖమఁ చెఱయందు ♦ తూలి తపించెడి, వారలఁ గాంచి తా ♦ పసవరుండు
నేనును తలఁపంగ ♦ రాని వంతకుఁ జిక్కి, యే చావకే గోడు ♦ చూచుచుంటి
సని సమాశ్వాసింప ♦ నమ్మని పల్కుల, నందఱు బడబాగ్ని ♦ కలికి వేల
తే॥ మీఱకుండ కడలివోలె ♦ నూఱడిల్లి, రట నుదారుఁడౌ భూదారు ♦ నాజ్ఞ యనెడి
నాకుల తపఃఫలంబున ♦ నట్టనడిమి, రేయి వెల్లి నాతని విచా ♦ రింత మీఱక. ౪౯

౯. గంగాపటలము. (౩౭)

ఉ॥ కాటుక కొండయో? మరత ♦ కస్థిరమో? జలపూర్ణ మేఘమో?
నీటి సమూహమో? యనఁగ ♦ నిర్మల సుందర విగ్రహుండు ఘో
రాటవి క్రోవ మేని జిగి ♦ యర్యమ కాంతిని గప్ప నేగె న
ప్పాటల గంధితో ననుజ ♦ వర్యునితోఁ జనఁ దార్థభావుఁడై. ౧౨౦
ఉ॥ లేదన నొప్పు కౌను లవ ♦ లీ లలితాంగము నీలవేణి క్రో
రోదధివెన్నఁబోలిన మృ ♦ దూక్తులు నింతపంబు వంటి శు
ద్ధోదము వంటి శీలమతి ♦ నొప్పు మనోరమతోడ రాఘువుం
డాదటఁ గాంచె మత్తకల ♦ హంసము హంసియుఁ గూడి యాడుటల్. ౧౨౧
ఆ॥ కాము బాణములను ♦ రాము కోదండంబుఁ, గొలిచి గెలుచు కనులు ♦ గలుగు సీత
రాఘువేంద్రు చరణ ♦ రాజీవములు హాసి, యించు పంకజముల ♦ సంచుఁగాంచె. ౧౨౨

సీ॥ మకరందమును పరి ♦ మళమును గుప్పెడు వేణి, నెలవంక బోలొన్నసల్ ♦ గలుగుసుదతి
జానకితో రామ ♦ చంద్రుఁడు మేఘము, మెఱపుతో వచ్చెడు ♦ తెఱఁగు దాల్చి
నాగంబు పిడితోడ ♦ నడచు చందంబున, నడచుచు సుషిర ని ♦ నాద సరణి
తంత్రీ విరావామృ ♦ తంబు కరణిఁ దేనె, వలెను చక్కెరపాగు ♦ పగిదిసమరి

తే॥ చెలువమైన పల్కులు గల ♦ చిలుకవంటి,సీత కన్నులఁబోలిన ♦ చెంగలువల
మళ్లలోఁ గల్పు తీసెడు ♦ మగువ మిన్న, లూడ్చి కుప్పనై చుటగాంచె ♦ నొప్పుమీఱు

ఆ॥ మద మరాళ యూన ♦ హృదయంబు నందించు, కేళి గ్లాని యనుట ♦ యెఱుఁగ కుండ
విభునితోడఁ జనియె ♦ విహరణ లీలల, నించు గానుగలను ♦ కంచుఁద్రోవ. ౪౭౮

ఆ॥ చిందమ్మ లెక్కఁడు ♦ చిందించు నాణిము, త్యములు వెలుంగు ప ♦ ద్మా కరముల
హంసలు నిద్రింప ♦ ననువైన తోఁటల, సంకు పుష్పాలుగల ♦ స్థైకతముల
సుమము లొత్తుగరాలు ♦ సుందర వనముల, వర హేమమును వెలి ♦ వఱచు నదుల
వరివెన్నలను మేయు ♦ వదనంబు లందుఁజీ, రంబులు గార్చు హే♦రంబ సమితి

తే॥ తేనెఁ గ్రోలఁగ వ్రాలిన ♦ తేంట్లులేవ, వారి దుముకుచు లేచెడు♦వాలుగలను
హంస లట్లు చెలులు మున్గు♦హ్రద చయములఁ,గనుచుఁ గోసల దేశంబు♦గడచిచనిరి.

చ॥ పరిధి గలట్టి కాంతులను ♦ భాసిలు భూషణ భూష్యతోడ న ౪౭౪
ప్పురుషులు మేటి క్షేత్రముల ♦ పొల్పెస లారెడు కోసలంబు దాఁ
టి రయమెసంగ వేదము ప ♦ థించి మహా త్త్వము నొందు తాపసే
శ్వరులు వసించు తీరనులు ♦ భాసిలు గంగను చేరి రతటన్. ౪౭౬

తే॥ అచటవసియించుమునులుమా♦యఖిలవినుత, పాత్రమగుపరమార్థంబు♦వచ్చెననుచుఁ
గాతుకంబున వచ్చి య ♦ క్కమల నేత్రుఁ, గాంచు వేడుక మూఁగిరి ♦ కడఁకతోడ.

చ॥ మతిఁ దలఁపంగఁ బల్కనణు ♦ మాత్ర మడంగని ప్రేమరూపమున్
శ్రుతులకు దాఁటి వెల్గు పరి ♦ శుద్ధ సుధామయ మూర్తి నమ్మని
ప్రతతులు చర్మ చక్షువుల ♦ బంధుర మోదముతోడఁ గాంచి రం
దితర గృహస్థ లెయ్యెడల ♦ నేని వరాంగులఁ గాంచుకైవడిన్. ౪౭౭

తే॥ వంశ ధరులగు మునివరుల్ ♦ పద్మనేత్రుఁ, బాల కడలి వెన్నను పోలెఁ ♦ బరిగణించి
కనులఁ ద్రావుచు నెదుటను ♦ గంతు లిడుచు, నించు పాటలతోడ స్తు♦తించి నారు.

తే॥ ఇల్లు వీడిన కొడుకుల ♦ నెల్ల వేళఁ, దలఁచి తలరుచు వెదకుచోఁ♦దనయు లొకట
వచ్చిచేర నుత్కంఠమై ♦ వచ్చు తండ్రు, లం బలెఁ వచ్చి కనిరి ము ♦ దంబు గొనిరి.

తే॥ అతఁడు నడచు మార్గాయాస ♦ మఖి స్వనేత్ర, బాష్పశుద్ధ జలంబుతోఁ♦బరఁగనార్చి
మృదుమధుర వాక్య సుసుముల♦నెద గదించి, చెడని ప్రేమామృతంబు భు♦జింపఁజేసి

తే॥ వసము లందుండి యేర్చి తె ♦ చ్చిన విశుద్ధ, కంద మూల ఫలంబులఁ ♦ గాంక్షలిడుచు
విమలతేజ! కుటుంగట ♦ వెలయు గంగ, యందు నీరాడి వేల్చి ర ♦ మ్మారగింప.గిలఁ

చ॥ తగ నిటు ప్రేమ పూర్ణులగు ♦ తాపసు లాడఁగ రామ భద్రుఁడున్
మగువలలోన దీపమస ♦ మాన్యత గన్న విదేహ కన్యతోఁ
బొగడఁగ దేవ సంఘములు ♦ పూర్వము బ్రహ్మ కరంబుతోడ నిం
బుగఁ దన పాదమున్ గడుగు ♦ పూత జలంబుల మున్గె నత్తటిన్. గిఁ3

ఉ॥ గంగయుఁ గేలు మోడ్చి కడుఁ ♦ గమ్ర మృదూక్తుల నిట్లు వల్కె- శ్రీ
రంగ దురస్థనిలా! ఘన త ♦ రంబగు పాపము గల్గు వార లా
రంగ మునింగి పాప్మ నిక ♦ రంబుల నాయెడ వీడువారు న
న్నుంగను తండ్రి వీవిట ము ♦ నుంగ భజించితి నేఁ బవిత్రతన్. గిఁర

ఉ॥ నాగ కులేశ కంకణుఁడు ♦ నాక నదీ జటిలుండు శైల పు
న్నాగ తనూజయు న్నిలిచి ♦ నందన మందుచుఁ గాంచుచుండ, నా
భోగ మనుష్యతం దెలుపఁ ♦ బుట్టిన రాముఁడు మున్ని లేచు నా
బాగు రహించె గంగను క ♦ పర్దమునఁ ధరియించు పోలికఁ. గిఁ4

చ॥ జనకజతోడ మున్ని నృప ♦ చంద్రుఁడు లేచుట చూడఁ దొల్లి శ్రీ
వనిత కరంబు వట్టికొని ♦ పన్నగ వెండిని పోలు సాల వె
ల్లిని ఫణి తల్పమందు పవ ♦ ళింతను వీడి జగంబు గావ లే
చిన రహి దోఁచె బుణ్య జన ♦ సేవిత శైవలినీ జలంబులఁ. గిఁ5

సీ॥ కొనును గాంచి తీఁ ♦ గలు పుయి లోడంగ, ననుఁగు నడకఁ కోడి ♦ హంసలూదుఁగఁ
బదముల కెదవడి ♦ పద్మముల్ తేలంగఁ ♦ గనుల కలికి వాలు ♦ గలు తొలంగఁ
బారాణిచే నీరు ♦ వన్నియ మీఱంగ, మృదు పదయుగ యుగు ♦ మెలఁత మిన్న
పతి భుజంబును కర ♦ పంకజమునఁ బట్టి, పూత తోయంబుల ♦ మునిఁగి లేవ

తే॥ శూలి జటలోని జిల్లేడు ♦ రేలపూల, గందమున్ బొంద నట్టి గం ♦ గా జలంబు
కుసుమవేణి క్రొవ్వేదలోనఁ ♦ బొసఁగు పుష్ప, వాసనయుఁ గస్తురియుఁ గొని ♦ పరిమళించె

చ॥ తరఁగలు పై నురుంగులఁ గ ♦ దల్చుటచే నరవొందు వేణి కా
భరము గలట్టి పెద్ద మగు ♦ వం బలెఁ గానఁగ వచ్చు గంగ సం
బరమున సీతఁ దృప్తి పఱు ♦ పం గొని పెంపుడు తల్లి కైవడిన్
దరఁగ కరంబు చాఁచి ప్రమ ♦ దంబునఁ దీర్థము లార్చె నొయ్యనఁ. గిఁ6

తే॥ సీత జడయను జీమూత ♦ జాత మపుడు, విరిసి వ్రాలి నీటను ముగ్గ ♦ విధము దోఁచె
గంగ నదుమను ప్రవహించు ♦ కట్టియమున, యుదకమందున్న పెనుసుడుల్ ♦ కదలెవనఁగ

తే॥ సుడులు వడుచు శబ్దించెడు ♦ సుర సరిత్తు, కనులఁ బోలిన పెనువాలు ♦గలు చలించి
దుముకు వెల్లువలో సీత ♦ దోఁగి లేవఁ, బాల కడలి లేచిన లక్ష్మి ♦ పగిదిఁ దోఁచె.

చ॥ తొలి నోక పాదమే కడిగి ♦ దోషము లెల్లఁ దొలంచి కొంచు ని
ర్మలినతఁ జెంది పూర్ణ మహిమ ♦ మంబు గడించిన గంగ యిప్పు డా
సలలిత దేహమెల్లఁ బెలు ♦ చఁ స్పృశియింపఁగ నో చె నింక లో
కులు నరకంబుఁ బొందెదరో ♦ కో! తనయందు మునుంగ భక్తిమె? ౫౯

తే॥ వార లీరీతి రేవున ♦ నీర మాడి, చూశ్రమము చేరి జ్ఞాన గ ♦ మ్యంబు పరమ
వస్తువుఁదలంచిహితవచనుల♦భక్తిఁ గొలిచి,మునులప్రేమంపుటాతిథ్య♦మునుగ్రహించి

ఉ॥ వేసట కోర్చి తానె యొద ♦ వించిన భయ్యమృతంబుఁ బ్రీతి స్వ
ర్వాసులకుఁ భుజింపుఁడని ♦ రాజిల నిచ్చిన మేటి యిప్పు సం
తోసము తోడ మానులిడు ♦ దుంపల నాకులఁ దృప్తిగాంచె; నౌ
వీసర వోవునే తనియు ♦ పెద్దల కొందఁగఁ జేయు కృత్యముల్? ౫౩

గుహుఁడు రాముని గాన చ్చుట

సీ॥ అంత వే నావల ♦ కధికారి దివ్యాప, గా తీరవాసి వి ♦ ల్కాంద్ర మిన్న
కుధరభుజ యుగుండు ♦ కుక్కలు గలవాఁడు, తమ్మటమును జోళ్లు ♦దాల్చువాఁడు
చీఁకట్లు గుంపులై ♦ చేరెననఁగ నొప్పు, మెఱుఁగారు నల్లని ♦ మేని వాఁడు
తనవెంట సేన రా ♦ దట్టంపుఁ గార్మ్మగు, ళ్లొగి లేచి వచ్చెనా ♦ నొప్పువాఁడు

తే॥ కొడుపుఁ గజ్జితోదుందుభిఁ♦గొట్టువాఁడు, పంబి పంబ వాయించుచై ♦న్యంబుగలఁడు
తలిరుఁ బోలిన కెంపు తూ ♦ పులుగలాఁడు, గజఘటలవఁటిచుట్టముల్ ♦గలుగువాఁడు

తే॥ తోడల కందంపు టరలాగు ♦దొడిఁగినాఁడు, చుట్టు పులితోఁకలను వ్రేలఁ♦జుట్టినాఁడు
తెట్టి నామంబు నుదుటను ♦ దిద్దినాఁడు, భల్లుకాజి నోష్ఠిషంబు♦ధరఁగువాఁడు. ౫౪

సీ॥ పండ్లు కూర్చిన లీలఁ ♦ బరిఘ విల్లెడు గవ్వ, లం గూర్చుహారము ♦ ల్దాల్చి నాఁడు
తాళ్లు కూర్చిన రీతి ♦ రవళించు నందియల్, పొలుపుగాఁ గాళ్లకుఁ ♦ బూనినాఁడు
చీఁకట్లఁ గట్టి చే ♦ ర్చినయట్లు చెన్నారు, సిగయందు వరివెన్ను ♦ చెక్కినాఁడు
నూనియఁ ద్రావిన♦ జానుస నొప్పారు, నిరుల వన్నియ మేనఁ ♦ బూరసినాఁడు

తే॥నిడుద కనుబొమల్ మిక్కిలి♦వెడఁద యొమ్మ్ము,గలుగువాఁడు కఱుకు తాళ♦కంటకముల
బోలు రోమముల్ ముంజేతఁ♦బొందువాఁడు,వజ్రముం బోలు మధ్యంబు♦నఱలువాఁడు

తే॥ వలుకు పొందిక లేకుండఁ ♦ బలుకు వాఁడు,చిల్కువ కంటెను క్రూర దృ♦ష్టులు గలాఁడు
సల్ల చిన్నెల దునెగల♦నడుము వాఁడు,జముఁడు సైతము వడఁకెడు♦స్వరము వాఁడు.

తే॥ బల మతిశయింప నెఱచి చేఁ ♦ పలు భుజించు, కంపుగలిగి నవ్వాని నోరు♦గలుగువాఁడు
కీనుక లేకున్న నిప్పులు ♦ కెరలునట్టి, కఱకు బెడిదంపుఁ జూపులు ♦ గలుగువాఁడు ౫౯

ఆ॥ గంగ దరిని గలుగు ♦ శృంగి బేరంబను, నగరమున వసించు ♦ నాయకుండు
గుహుఁడు రాముఁ జూడఁ ♦గొనకొని తేనియల్, మీలు కాన్క- గొనుచు♦లీలఁజేరె.

క॥ ముదమున బంధులకడఁ దన ♦ ప్రదరంబులు, విల్లు వాలు ♦ వదలి సమలమూ
నెదయందు నెసరు నిండుగఁ ♦ బూదలు గుహుఁడు తపసి వాటి ♦ పొంతను నిలిచెన్.

తే॥ వేఁటరుల నాయకుండెదఁ ♦ బ్రేమనిండ, గుక్కఁ బోలిన నీసేవ ♦ కుంచు వచ్చి
యాజ్ఞ నెఱవేర్ప నున్న వాఁ♦డసఘు చరిత!, కరుణ నేలు కొమ్మనుచు బి♦గ్గఱగఁబిలిచె

తే॥ పిలువ విని లక్ష్మణుండట ♦ వేగ వచ్చి, యెనఁడ వీవు వచ్చిన పని ♦ యేమి యనఁగఁ
గుర్కురము వంటి మీసేవ ♦ కుండు గుహుఁడు,పాద సందర్శనము చేయ♦వచ్చెననిన

చ॥ ఇచటనె యుండు మంచు వచి ♦ యించి పదంపడి లోని కేగి య
న్న చరణ పంకజంబులకు ♦ నర్మిలి మ్రొక్కి విశుద్ధ మానసుం
డుచితుఁడు తల్లికంటె నెన ♦ రొప్పిన వాఁడు గువాలుండు నావికా
నిచయము గల్గువాఁడు నిను ♦ నెమ్మని చూడఁగ వచ్చి నాఁడనన్. ౬౦౩

ఉ॥ రాముఁడు సంతసించి కొని ♦ రమ్మన రమ్మని లక్ష్మణుండు ప్రే
మామృత మొల్కఁ బిల్వఁగ గు ♦ హాఖ్యుఁడు లోనికి వచ్చి యాస నా
కోమలికంబు గాంచి తన ♦ కుం గల కన్నులు ధన్యతంగొనన్
నేమము తోడ మ్రొక్కియట ♦ నిల్చెఁ గరంబున నోరు మూయుచున్. ౬౦౪

మ॥ ఇటఁ గూర్చుండుమ డాసి యంచు రఘు వం ♦ శేశుండు వాక్రుచ్చు నం
తటఁ గూర్చుండక యెల్ల మీఱిస ప్రియాం ♦ త ర్భూత భావాఢ్యుఁడా
దట మీకోరెము దెచ్చినాఁడ మధు మ ♦ త్స్యంబుల్ గొనుండన్న మీఁ
దట రాముం డెల నవ్వుతో ననుఁ దపో♦ధనాత్మలఁ గాంచుచున్. ౬౦౫

ఉ॥ వీడని ప్రేమ పండి ప్రభ ♦ వించిన భక్తియె ముఖ్య హేతువై
సూడిదగాఁగఁ దెచ్చినవి ♦ చొప్పడు నెన్నఁగ దుర్లభంబులౌ
బోఁడిమి కూర్మిచేత నవి ♦ పూతములౌ సుధకంటె నింపులౌ
వేడుకతోఁ గొనం దగిన ♦ వే భుజియించినవారమే కదా! ౬౦౬

క॥ మాపిచట నుండికేపట, కేపకడ సురాపగం ద ♦ రింపఁగ వలె నీ
వీపాట వెళ్లినావం, జేపడఁ గొనితెమ్మ సాహ్య ♦ చిత్తమునఁ జెలీ! ౬౦౭

ఉ॥ శ్యామల దేహుఁ డిట్టులు ప్రి ♦ యంబునఁ బల్కఁ గుహాఖ్యుఁ డిట్లనున్
భూమిని సర్వసంపదలు ♦ పొల్పుగ నీయవికావె? నీదు తీ

రీమెయిఁ గాంచు కన్నుల న ♦ హించిన కృత్రిమ వేషి నేను నీ
బామునఁ జూచి నిన్ను విడు - వఁ గలనే? యిట సేవ చేసెదఁ. ౬౦౪

చ॥ విలుగల వీరులందు ఘన - విశ్రుతుఁ డాతని పల్కఁ వించుఁ దో
య్యలి జనకాత్మజం గని గు ♦ ణాకరు తమ్మునిఁ మోముఁ గాంచి యీ
బలియుఁడు మేరదాఁటి చను ♦ భక్తిగలాఁడని పల్కఁ చుఁ దగ్గా
విలసితనేత్రుఁ డాతనిని - వేరిమి మాకడ నుండుమా యనెఁ. ౬౦౫

ఉ॥ నావుడు రామ చంద్రునకు - నర్మిలి మ్రొక్కి మునీంద్ర వాటికిఁ
గావలియుంచి సైన్యమును - కార్ముకముం దగ నెక్కుఁ వెట్టి బా
ణావలి చేతఁబూని కటి - యం దడిదంబు ఘటించి యంబుధా
రావముఁ బోలు కంఠమున - రాఘవుఁ బ్రస్తుతిసేసి నిల్చుచున్. ౬౦౬

ఉ॥ రాజ్య సుఖంబు వీఁడి యిటు - రాఁ గతమేమన సర్వలోక సం
పూజ్యుని తమ్ముఁ డంతయును - బోలఁగఁ దెల్పఁగ నానిపాద సా
మ్రాజ్యవిభుండు చింతిలి ధ - రారమ పెద్ద తపించియుఁ ఫల
ప్రాప్యత నొందకుండెనని - వందురే గన్నుల నీరు చిప్పిలన్. ౬౦౭

చ॥ పరవిన చీఁకులఁ పగఱఁ - బొఁదుగఁ దోలి దిశల్ జయించి యు
త్తరదిశ నిల్చి పాలన ము ♦ దంచిత లీల నొనర్చి కీర్తి సం
భరితముచేసి సర్వజన ♦ మాన్యత పెల్లుగడించి పెద్ద ని
ద్దురగొను నాజికై వడినె ♦ తోయజ మిత్రుఁడు క్రుంకె వెన్దెనన్. ౬౦౮

చ॥ ఉరవడి సంజ కర్జముల ♦ నొప్పుగఁ దీరిచి రాఘవేంద్రుఁడుఁ
సురసుధ వోలు సీతయు వ ♦ సుంధర వర్ధిలు శాద్వలింబునం
బొరసిరి నిద్ర కార్ముకము ♦ పూని సుమిత్ర సుతుండు తెల్లనా
ర్వఱకును కన్ను మూయక ♦ రంబు మెలంకువ నిచ్చెఁ గాపుగఁ. ౬౦౯

ఉ॥ ఎండలు కాయు హేమగిరి - యింబు చెఱఁ విలసిల్లు ప్రాజ్యరుఁ
మండము లీను వజ్ర మయ - కాంచన భూషణుఁ డర్కవంశ్య చం
ద్రుండు మృగేంద్ర సన్నిభ గ - తుండగు లక్ష్మణు నిద్రచేర నా
యండ కయోధ్యఁజేరు దిన - మందున రమ్మని పల్కనామెయున్. ౬౧౦

తే॥ వీరనిధి లక్ష్మణుని విధి - మీఱ లేక, యతని పాదపద్మములకు - నతి యొనర్చి
యార్య! మీయాజ్ఞ తలఁ దాల్చి-యల్లివత్తు, ననుచు వెడలె నిద్రాదేవి-యుచటినుండి

చ॥ కమల నికేతనాంశయగు - కాంత విదేహ నృపాత్మజాతతో
విమలుఁడు రామచంద్రుఁ డట - విం బవళించుటఁ గాంచి యెట్టి గా

రములను పొందు నంచితుఁడు - రక్కెస రీతి నిటం బరుండె హా!
యమవిధి యంచు లక్ష్మణుఁడు - నశ్రులురాల్చుచు నిల్చె బొమ్మనా.

మ॥ పరికానిం గరియూథముల్ బలయు నే - వం జుట్టు చుట్టాలతో
శరముం గూర్చిన వింటితో గుహుఁడు పఁ-డ్డ లక్ష్మణుం జూచి ని
ద్దుర గావించెదు రాముఁగాంచి మిగులఁ - దుఃఖించి కన్నీటితో
ధురముల్ వెల్వడు శైల లీల నిలిచెఁ - సంతప్త సర్వాంగుఁడై. ౬౧౭

చ॥ జననము లేని భాస్కరుఁడు - స్వర్గ సుఖంబులు చావుపుట్టుకల్
దినగతి బోధసేసి కడ - తేఱు పథంబును దెల్పఁబూని భూ
జనముల మేలు కొల్పుటకుఁ - జయ్యన వచ్చిన వానిఁ బోలి తా
మునుపటి నాఁడడంగి మఱి - పుట్టెను పిమ్మటి నాఁడు తూర్పునన్. ౬౧౮

తే॥ పంకజంబులు తేరిపై ఁ - బరఁగు భాను, మండలముఁగాంచి వికసించె-మఱియునొక్క-
నల్ల నూర్యుఁడనందగు - నాథుఁ గాంచి, సీత మోమువఁ దమ్మియు వికఁ-సించె నపుడు

చ॥ పగఱికు భీకరం బయిన - బాహులకుం దగు కార్ముకంబు నొ
ప్పుగ ధరియించు రాఘవుఁడు - పొల్పుగఁ దీరిచి కాల్యకృత్యముల్
మొగసలఁ జేరి నావికుల - ముఖ్యు గుహుంగని గంగ దాఁటఁగాఁ
దగు కలమొండు దెమ్మని ము - దంబున నాతి సేయ నంతటన్. ౬౨౦

చ॥ మనమున వీడలేని ప్రియ - మండనుఁడైన గుహుండు భక్తిమై
జనకజకుం దమాల సుమ - సాగర నీరద నీలరత్నవ
ర్ణునకుఁ బ్రణామముల్ సలిపి - నొచ్చి కనుల్ వెసఁ గ్రుమ్మరించు వాఁ
కణములు వెల్లువై పఱువఁ - గైముకుళించి కడంక నిట్లనున్. ౬౨౧

సీ॥ వనమాలి! విను మాని - వాస మసత్య ప, ద్ధతిలేని శుద్ధ కాం - తార భూమి
అక్షీణ బలమున - నలరారుదుము మేము, భవదాజ్ఞ మిగుల న - ల్పంబ యైన
శిరసా వహించి చే - సెదము మమ్మెల్లర, నీ బంధువులు గాఁగ - నెమ్మి నెంచి
నీ వనవాసంబు ♦ మా వనంబునఁ గడ, పంగ నర్థింతు మా ♦ ప్రభుఁడ వగుచుఁ

తే॥ దేనె కొఱ్ఱలు దివ్య ల♦ర్థించు నెఱచి, కలవు తోడుగాఁ గుక్కల ♦ కరణి నున్న
యల్పమైన మాప్రాణ చ♦యంబు గలదు, వనులు గలవు గంగయును దా♦ఘన నెగలదు

సీ॥ పట్టుఁ బోలిన చర్మ - పట్టముల్ గలవు భు, జింప నింపగు పండ్లు ♦ దుంపలుండు
నూఁగు లాడుటకు మే ♦ లుయ్యాలలంబోలు, కలముల పై భాగ ♦ ములును గలవు
పరుగెత్తఁదగు కాళ్లు ♦ బలువిండ్లు గల కేలు, గలవు దుస్సాధము♦ల్సులువు సేసి
నంబర వీథి ను ♦ న్నట్టి వస్తువునైన, గడియలోఁ దెచ్చి యీఁ ♦ గలము మేము

తే॥ విల్లుకాండ్రాజ్ఞ నెఱవేర్చు ♦ వేఁటరులును, బలియు రేఁబది లక్షలు ♦ కలరుమీర
లొక్కదినమేని మాయాకు♦టిక్కయందు,నిలిచి మము ధన్యులం జేయుఁ♦డెలమితోడ

ఉ॥ ఆతని వేఁడికోలు విని ♦ హర్షముతోఁ జిఱునవ్వుతోఁ హృద
భ్రాతము నిండు ప్రేమ రఘు ♦ వర్యుఁడు పల్కును వీరశేఖరా!
పూతములైన యాపగల ♦ పుణ్య జలంబులఁ గ్రుంకి పెద్దలం
జేతము రంజిలఁ గొలువు ♦ చేసి యనంతర మిందు వచ్చెదఁ. ౬౨౯

తే॥ అనుడు నింగితజ్ఞుండగు ♦ నాగుహుండు, వడివడిం జని యొకపెద్ద ♦ పడవఁదెచ్చె
జలజనేత్రుండు మానుల♦సెలవుగొనుచుఁ, దమ్ముతోఁ జంద్రభాలతోఁ దరణిఁ దక్కి

ఉ॥ ప్రాణముఁ బోలు రాముఁడు త ♦ రంగిణిలో నడపింపు వే యనఁ
నాణెముతో మరాళ మటు ♦ నావ తరంగములందు పోవ ని
స్త్రీణ వహించి తాపసులు ♦ సంకటమున్ భజియించి చింతమై
బాణలి వైచు మిర్యముల ♦ భాతిని వాడిరి రాము పోకకై. ౬౩౦

ఉ॥ పాలను గెల్చు పల్కుల నృ ♦ పాల తనూజయుఁ దమ్ము నెచ్చెలిం
బోలిన రాముఁడుఁ నదిని ♦ పుణ్య జలంబుల మీలతోడుతన్
బోలఁగఁ గేల వారుకొని ♦ పొల్పుగఁ జల్లుచు నుండఁ దెడ్డతో
మాలిమి నడ్వ నావ పటి ♦ మం జనేఁ గర్కట మేగు కైవడిఁ. ౬౩౧

ఉ॥ చందన సైకతస్థని ప్ర ♦ శస్త సుధాపగ కాంతి పుంజముల్
చిందుమణుల్ తళ తళ్లు ♦ చెంద సుగంధ జలేజ రోచు లె
ఱ్ఱందన మొంది తేటగు త ♦ రంగములఁ కరముల్ల టించి తె
చ్చెం దన దక్షిణంపుఁ దట ♦ సీమకుఁ బ్రేమ పయోధిఁ జేరుచున్

శా॥ ఆర్యుం డావలి తీర మెక్కి ప్రమదం ♦ బారంగ నచ్చో సుహృ
ద్వర్యుం గాంచుచుఁ జిత్ర కూటమునకున్ ♦ దారిఁ వెసం జూసి నీ
కార్యం బారయ నేగు మన్నఁ జెలిమిం ♦ గావంగఁ బ్రాణంబులున్
ధైర్యం బొప్పఁగ నీయఁ దగ్గ గుహుఁడా ♦ సత్య స్థిరుం గాంచుచున్. ౬౩౨

ఉ॥ ఏనును వెంటవచ్చెదు న ♦ దృష్టము పొందుదునేని రాఘవా!
కాననమందు దారి నెఱుఁ ♦ గఁ వలఁతిఁ మఱి పండ్లు దుంపలున్
దేనెయు మీకు వేళకొగిఁ ♦ దెచ్చి యొసంగు పనిఁ సమర్థుఁడఁ
జాను కుటీరముం జలుపఁ ♦ జాలిన ప్రోడను వెంట వచ్చెదఁ. ౬౩౩

ఉ॥ దుష్ట మృగంబులఁ దిశలఁ ♦ దోలుదు శుద్ధ వనస్థలంబులఁ
గష్టము లేక రోసి వెసఁ ♦ గాంతును కోరిన వస్తు జాలముల్

మృష్టము గాఁగఁ జెత్తుఁ బని ♦ మేకొని చేయుదు రేయి వేళ వి
స్పష్టముగాఁ జరింతు నెడఁ ♦ బాయక యుండెద వెంట వచ్చెదన్. 130

చ॥ పలువగ దుంపలన్ శిఖరి ♦ పై లభియించినఁ గెల్లగించి తే
వలఁతిని చాలదవ్వు నడ ♦ వన్ జలమెచ్చట నున్నరోసి తేఁ
గలుగుదు విల్లుదాల్చి మిము ♦ గాతును కంటిని జెప్పవోలె నే
నలుకను దేనికిన్ శ్రమము ♦ నందను వీడక వెంట వచ్చెదన్. 131

చ॥ మురువగు వటుమున్ గలుగు ♦ మోహనరూప! యభీష్టమేని సం
బరమున నాబలంబుఁ గొని ♦ వచ్చెదఁ గాచెద నొక్కవేళ ము
ష్కరు లెవరేని శాత్రవము ♦ నల్పి పయింబడిరేని తొల్త నే
నిరవుగఁ దాఁకి ప్రాణముల ♦ నిచ్చెద వేఁడెద వెంటవచ్చెదన్. 133

చ॥ అనుచు గుహుండు భక్తి మెయిఁ ♦ బ్రార్థన సేయఁగ రాముఁ డిట్లనున్
వినుము సుహృత్తమా! సుగుణ ♦ విశ్రుత! ప్రాణముఁబోలు వాఁడ వీ
యనుజుఁడు నీకుఁ దమ్ముఁడు ల ♦ తాంగి ధరాత్మజ నీకు మిత్రురా
లును భవదాజ్ఞఁ కేను మతి ♦ లోఁగిన వాఁడ నొరుండ నౌదునే? 132

చ॥ శ్రమముల నొందు నంతఁ గద ♦ సౌఖ్యము గల్గును జీవకోటికిన్
వెనుక సుఖంబుకై చదుమ ♦ వేధ వియోగము గూర్చెనంచు నీ
మనమున నెంచి చింతిలకు ♦ మానుగ నల్వుర ముంటి మయ్య నె
క్కొనను మనమొప్పు సోదరులు ♦ కూరిమి నైదుగు రైతి మియ్యెడన్.

ఉ॥ కాలవిపర్యయంబునను ♦ కల్గు నిలుంగు భరింపఁ దోడు కా
జాలిన నీదు తమ్ముఁడు య ♦ శస్కరుఁ డొక్కరుఁ డున్నవాఁడు నా
కేలలి నేరితో నయిన ♦ నేల పగల్ జనియించు? నీవ్ర నీ
ప్రోలికిఁ బొమ్మ నే మరలి ♦ పోయెడు నాఁటికి నిన్ను గాంచెదన్. 136

ఉ॥ అచ్చటి బాంధవ ప్రతతి ♦ నారయ నీ యనుజుండు గల్గెనన్
నిచ్చటి చుట్టలం గరుణ ♦ నేలఁగ నేరు గలారు పల్కుమా?
నచ్చిగ నీకు బంధువులు ♦ నాకును బంధులు గారొ? వారలున్
బెచ్చగు దుఃఖ మొందఁ దగ ♦ వే? మదనుజ్ఞ వారిఁ గావుమా. 137

ఉ॥ ఆనతి మీఱలేక మది ♦ సంగద వీడఁగలేక చూచు వా
రీ పరుఁడేఁగ రోగపడె ♦ నేమొ యనం జను శృంగిబేర భూ
జానియు వీడుకోల్వడసె ♦ జానుగ భూషలు దాల్చుకేకిఁబోల్
జానకి లక్ష్మణుండు రఘు ♦ చంద్రుఁడు పట్టి రరణ్య మాగ్గమున్. 138

౨. వన ప్రవేశ పటలము. (౪౭)

చ॥ వెడఁగులు పోఁడిమిఁ బలఁచు ♦ వేల్పుల డెందములోలెఁ జెమ్మ యొ
క్కెఁడయును కద్దో లేదో యని ♦ యేర్పడ శంక వహించు నట్టు ల
ప్పుడమియు నెండఁ బొలు మిడి ♦ యొందుచు వేసఁగి వచ్చువేళ రా
ముఁడు చనుదేర మేఘములు ♦ మూఁగెడు జాడలు దోఁచె మింటిపై. ౬౨౯

చ॥ గ్రహపతి లేత వెన్నెలల ♦ కై వడిఁ గాయఁ దరూత్కరం బను
గ్రహమున నీడ లీన ఘన ♦ కాండము సోస వెలార్వ గంధ సం
గ్రహుఁ డనుకూలుఁడై వెలయఁ ♦ గైపున నెమ్మెయి లాడఁ జారు వి
గ్రహు లెదఁ దాపమున్ గొనక ♦ కాననవీథిఁ దరించి రిమ్ముగన్. ౬౩౦

మ॥ ధరణీజాతను గాంచి రాముఁడను డెం ♦ దం బింపు సొంపార నో
హరిణాక్షీ! యిటు చూడు మింపయిన వ ♦ స్త్రీళుల్ ఘటింపించు మే
ల్వారవుం జూపెడు నింద్రగోపములు ను ♦ ర్వీ జేలపూరాసులున్,
ధరణీ దేవికి రత్నహార విధి ను ♦ ద్యత్కాంతులం జిమ్మెడున్. ౬౩౧

శా॥ రోలంబంబులు పాడ మద్దెల మొగుల్ ♦ ప్రేంగింపఁ బించంబులన్
లీలన్ విప్పి నటించు నెమ్మెళులు నీ ♦ నెమ్మోము సంఖ్యాక నే
త్రాలం జూచుచు నీదు వేనలి క్రియన్ ♦ రాజిల్లకుండంగఁ బే
రీలన్ బర్హ్మము ముడ్చుకొన్న వయినం ♦ బింపారగాఁ జూచితే? ౬౩౨

చ॥ పరసిన కాంతు లుల్లసిలు ♦ పచ్చని మేనును రాగ వక్త్రిమున్
బొరసిన కీర వారములు ♦ పోల శిరీష లతాంత రాజిపై
నిరవుగఁ గూరుచుంట గణి ♦ యించిన నీదు ప్రకోష్ఠమందు వా
లు రహిఁ జెలంగుఁ గాంచితె వి ♦ లోల విశాల మృగాక్షీ! యయ్యెడన్.

తే॥ ఆమ్ర పల్లవ లలిత వ ♦ ర్ణాంగి! చూడు, సమలి పిల్లలు జింక కూ ♦ నలును నీదు
మేనివన్నియ చూపుల ♦ మేల్మిఁగాంచి, తమకుఁ జుట్టంబనియె యెంచి ♦ దాయుచుండె.

తే॥ ప్రసవ రాశిలో నిద్రించి ♦ వచ్చు కేకి, పించమునఁ దావి యుండుట ♦ పెట్ట గాంచి
ప్రణయ కోపాన దానిఁజే ♦ రంగ నీక, తిరుగుచుండుట చూచితే ♦ తెఱువ మిన్న!

తే॥ వికచ కంకేలి నెట్టని ♦ విరుల యందు, గండుఁ దుమ్మెదల్ వ్రాల బం ♦ గారునూఁదు
బొగ్గులందున లేచు ని ♦ ప్పులను పోలి, వెలయుచుంట వీక్షించితే ♦ విధు నిభాన్య!

తే॥ నాగలింగ కలిక నొక ♦ నమ్మిగాంచి, పామని తలంచి నోటితోఁ ♦ బట్టి కొన్న
సరణిఁ గని విరి మొల్లలు ♦ పలుపు చుండు, మందహాసంబు గంటివే ♦ మధుర వాణి!

ఉ॥ కోనల సంచరించు పులి ♦ కూనలు చీఁకటి ముద్దలన్న చె
న్నూనిన హస్తి పోతములు ♦ నొద్దిక గొల్ల ల యింటి క్రేపులన్
బూనికఁ గూడి వైరమును ♦ పొందక వీడెడు నిచ్చలేక మే
లానిక సంచరించి చెర ♦ లాడుచునుండుట గాంచితే చెలీ! 212

చ॥ ముడువఁగఁ దగ్గ పూలు పరి ♦ పూర్తిగఁ బూచిన గుత్స సంతతుల్
దొడిగిన పెక్కుకొమ్మలు మ ♦ ధు ప్రసవంబులఁ దాల్చు కొమ్మ లొ
క్కెడ దిగి నీరమాడు క్రియ ♦ నింపగు తెల్లని పట్టువల్వకై
వడిఁ దగి తావులం జిలుకు ♦ వారిని మున్గుట చూచితే సఖీ! 213

ఉ॥ నీటగు వింటి కొప్పు లలి ♦ నెన్నుదు రొప్పు వరాలకుప్ప! యీ
పాటలి మొగ్గలందు చొరఁ ♦ బాఱఁగ లే కెలదేంట్లు మిక్కిలిన్
వాటము గాఁగ విచ్చు ప్రస ♦ వంబుల పై కెగఁ బ్రాఁకి యుండుటల్
హాటకమందు నీల మణు ♦ లంటిన చందము దోఁచుఁ గాంచితే. 214

చ॥ పరిమితి మీఱి రాగ మధు ♦ పాయులు కన్నులు తెర్వలేక బ
మ్మెర గొని సొక్కి మార్గము గ ♦ మింపఁగఁ గాసక తూల, నాఁడు బం
భరములు గాంచి ముందుగను ♦ పాటలు పాడుచుఁ బోవ వెన్కఁ జే
కు రహిని నేగు చుండె సది ♦ గో కనుఁగొంటివె? యంబుజాననా!. 215

చ॥ నిరి కయిసేత కస్యకలు ♦ వే యలవాటొనరించు ఫట్లు బం
గరువు హారంగు రంగరువు ♦ గల్గిన వేఁగిస కొమ్మ లిందు నీ
వరసి తె? నీదు ముంగురుల ♦ యందపు భాలము నంట సూటిగా
బెరయు వినూత్న పుష్పముల ♦ వేడుకఁ జిందఁగఁ జేయుచుండుటల్. 216

ఉ॥ సుందరి! తార హారమును ♦ సొంపుగఁ దాల్చు పయోధరంబుపై
నందు హరిద్ర లేపము క్రి ♦ య్య సుర తావులు వీవఁ బుప్పొడుల్
క్రందుగ రాలపైఁ బడుచుఁ ♦ గప్పుట చేత హరిణ్య ఖండముల్
పొందుగ వానగా విరిసి ♦ భూస్థలిఁ బడ్డ విధానఁ గస్పదున్. 217

ఉ॥ నీ పదకంజముల్ కరఁగు ♦ నే యని హార్వనఁ ద్రోవ నెల్లెడ
మోపఁగ మెత్తనౌ కరణిఁ ♦ బూపుల రాల్చిన చెట్లఁ జూడు మీ
దాపలి పూవుఁ గొమ్మలు సు ♦ ధామయదేహ! యుడుక్కఁ బోలి మో
పోపని నీదు కౌనునకు ♦ నొప్పగ లేక చలించె వెల్లనై. 218

సీ॥ నీరజంబులఁ బోలు ♦ నీ పాదముల నీదు, పాదంబులం బోలు ♦ పల్లవముల
ముసరిన తేటి గుం ♦ పులను గాంచెదె? చీఁక, టిం బోలు నీవేణి ♦ తీవి యొప్పు

మొగుళులఁజూచెదే? భుజములఁ బోలిన, యెల వెదుళ్ల గుములు ♦ లలినిగంతె?
ఈకోకిలలపాట ♦ లాకేకి గమియాట, లీజింక చూపుల ♦ హేల కంతె?

తే॥ కలికలును సూనములు నిండఁ♦గలుగుకొమలఁ, బళ్ళులటనటఁగూర్చుంట♦వగ్గివ్రాయు
పలుతెగల పూల పట్టుల ♦ విలసనంబు, వటిలు తెర చీరలం బోలు ♦ వానిఁ గంతె.

చ॥ అనుగల మొందు జానకికి ♦ నర్యమ వంశ్యుఁ డీటుల్ వచించుచున్
దనియు విహార పద్ధతిని ♦ దారిని చాల నతిక్రమించుచున్
దినమణి యస్తశై లమునఁ ♦ దేరును నిల్పుట గాంచి రాఘవుం
డొనసితి మంచుఁ బల్కెను ము ♦ నీశ్వర వాటముఁ జిత్రకూటమున్. ౬౨౬

రాముఁడు భరద్వాజు నాశ్రమము చేరుట

తే॥ మించు ప్రేమను మనసు పూ ♦ రించువాఁడు, చిరము తిరముగ సిద్ధికై ♦చేయుతపము
ఫలము గనుఁటెంగిస భర ♦ ద్వాజ మౌని, పూని భవరోగ వైద్యుని ♦గానవచ్చె.

క॥ గొడుగును దండము కుండిక, జడముడులును జింకతోలు ♦ సంధించి వెసన్
దడఁబడక త్రోవఁగాంచుచు, నడచి యెదురు వచ్చె యోగి ♦ నాథుం డటకున్. ౬౨౭

సీ॥ నాల్గు వేదములు ఘ ♦ నక్రమ పదరీతి, నటనంబు సలిపెడు ♦ నాల్కవాఁడు
పలున సృజించు ప్రా ♦ ణులు సమస్తం బొక, రూపునఁ గాంచు కా ♦ రుణ్యమూర్తి
యెల్ల లోకమ్ముల ♦ సృష్టించు నేర్పున, హరినాభిఁ బుట్టని ♦ యపర ధాత
మునినాథ నికరంబు ♦ ఘన శిరోమణి యగ్ని, పూజ తప్పక చేయు ♦ పుణ్యమూర్తి

తే॥ రాఁగరాఘవేంద్రుఁడుసుమా♦ర్చనముచేసి,మునిపదములకుమ్మాఱు♦మ్రొక్కలేవ
నతని గాఢ పరిష్వంగ ♦ మాచరించి, తపసి వేషంబుఁ గాంచి చి♦ తయు నహించె

క॥ చిరము ధరనేలఁడగు నీ, తరుణంబుఁ దపసి రూపు ♦ దాలిచి వనుల
జరియింప వచ్చు కారణ, మరయఁ దగున యేని తెల్పు ♦ మా? యని యడుగన్

చ॥ జరిగిన వృత్త మాతనికిఁ ♦ స్పష్టముగా వివరింప మౌని నీ
వ్వారగొని యిట్టి చెప్పు ప్రభ ♦ వించునె యీ యుగమందు సక్కటా!
జరుగక తప్పనేమి విధి ♦ చక్కటి; గొప్ప తనంబు చేయదీ
ధరణి యటంచుఁ జాలఁ బరి ♦ తాపము నొందెను డెందమందునన్. ౬౬౧

ఉ॥ వేశల క్రమ వాక్య వర ♦ ప్రౌఢ సమోష్మి విదేహ కన్యతో
శ్రీశనిభుండవౌ నిను మ ♦ హిం బరిపాలన సేయు మంచు భూ
మీశుఁడు నాహితుండు వచి ♦ యించి యనంతర మిట్లు పంపి జీ
వాశ గడించువాఁడు భువి ♦ నాఅడిఁ బొందక యుండుఁ జెల్లరే ౬౬౨

చ॥ తొడరిక గాఁగ సౌఖ్యమును ♦ దుఃఖము వచ్చుట సాజమేకదా?
పడమిని దేహి చేయు తన ♦ పుణ్యము పాపము చేత నన్వయుం
దొడరును మిన్న కిక్కరణి ♦ దుఃఖము నొంది ఫలంబె? యుంచుఁ దాఁ
దడవ్చు రాము దేహము ము ♦ డంబునఁ దోకొని యేగె నింటికిన్.

ఉ॥ పూతగుణుండు యోగికుల ♦ పుంగవుఁడాదటఁ దోడి తెచ్చి ప్ర
స్ఫీత తలంబు చూపి గుణ ♦ వేశల వాక్కులు నాతిథేయముల్
బ్రాఁతిగఁ జల్వి కాయలను ♦ పండ్లునొసంగి తనూజులం బలెన్
బ్రీతిగఁ జూడ రాఘవులు ♦ వేడుక నిల్చిరి రేయి యచ్చటన్. ౬౬౨

తే॥ ఇతనితో మనమిట వసి ♦ యించు కతన, సుగతి గలదని తలపోసి ♦ సుజనహితుని
రాముఁగని భరద్వాజుండు ♦ ప్రేమతోడఁ, గలదు వచనీయమని యిట్లు ♦ పలుకఁదొడఁగె

చ॥ కలవిట నిండుగా జలము ♦ కాయలు పూవులు పండ్లు దుంపలున్
గలిగిన చింతలుం దొలఁగుఁ ♦ గ్రచ్చఱఁ బుణ్యము వృద్ధి నొందెడున్
గలుగద యింతకంటె మఱో ♦ కండు ప్రశాంత సుఖస్థలంబు మీ
రలు మముగూడి యుండినఁ గ ♦ రంబు కృతార్థుల మౌదు మిమ్మహిన్.

శా॥ అంతర్వాహినియౌ సరస్వతియు సూ♦ర్యాత్మీయసంజాత యౌ
ప్రాంతంబందె సురాపగం గలియు ది ♦ వ్యక్షేత్ర మీతావు వా
క్కాంతుండిందు వసింపఁగా నెడఁద ను ♦ త్కర్షించు మా బోటికిన్
చెంతంజేరఁగ దుర్ఘటంబు లభియిం ♦ చెం బూర్వపుణ్యంబుచేన్. ౬౬౭

చ॥ అనియిటు పల్కఁ మౌనిఁగని ♦ యంజలితో రఘురాముఁ డిట్లనున్
మునివర! కోసలంబునకుఁ ♦ బుణ్యతలంబిది దవ్వుగాదు మా
జనములు గుంపు గుంపులుగఁ ♦ జక్కన వచ్చి వసింతు రిందు మా
యునికి నెఱింగిరేని యది ♦ యెప్పుడు మీరు గ్రహింపఁ జాలరే? ౬౬౮

ఉ॥ నావుడుఁ దాపసేంద్రుఁడను ♦ నాయమ యిద్ది నిజంబ యెప్పితిన్
వావిరి నీవనంబుఁ గడ ♦ వన్ దశయోజన దూరమందునన్
దేవత లెల్ల బ్రాంజలి నుఁ ♦ తింపఁగ నొప్పిన చిత్రకూటమే
నీపు వసింపఁ దగ్గ దది ♦ నిక్కము నాకముకంటె నింపగున్. ౬౬౯

తే॥ మురిపమున నిట్టులను యతి ♦ వరునకెఱిఁగి, మూవ్వురును చని పిల్లన ♦ గ్రోవ్వులూఁదు
గొల్లపల్లె లుపత్యక ♦ లెల్లఁగడచి, యమునఁ గాంచిరి కడఁక మ♦ధ్యందినమున. ౬౭౦

శా॥ సారంగంబులు నీరుద్రావ్వుటలు భా ♦ స్వద్వ్యంశ సింహంబు లో
ప్పారం గాంచి పవిత్ర వాహినికి హా ♦ స్తాబ్జంబుల నోర్మిచ్చి వి

స్ఫారంబైన ధరా పరాగము విడఁ ♦ స్నానంబు గావించి కాం
తారాహారముఁ గొంచు నిల్చి రగ బృం♦దచ్ఛాయ విశ్రాంతికై. ౬౭౧

ఉ॥ అవ్వల వాహినిం గదుచు ♦ టారయుమా యన లక్ష్మణుండు తా
నవ్వనిఁ గల్గు వంశముల ♦ సంటఁగఁ గట్టి కలంబు చేసి పై
జవ్వనియుక్త రఘూత్తముఁడు ♦ చయ్యన నెక్కఁగ రెండు చేతులుక్
మవ్వపుఁ దెడ్డుగా రుషము ♦మాఁకని త్రోచుచు దాఁటె నన్నదిక్ ౬౭౨

తే॥ రాము తమ్ముని భుజ మంద♦ రంబు తిరుగ, నొక్క ప్రక్క నీరంబు తూ♦ర్పుదధిఁజేరె
మిగులు జలములు పడమటి ♦ మేరఁజేరెఁ, దెప్ప వైశంబ యూనలి ♦ దిక్కుఁజేరె.౬౭౩

ఉ॥ నారలు దాల్చియుం ద్రిభువ ♦ న ప్రతిమారులు దంతివైరి గం
భీరులు తీరమెక్కియట ♦ పిం బహుదూరము వోయి కొమ్మలుక్
వేరులు మాఁడి ధారణియు ♦ వేఁడిమి నొంది కసంగఁ జిత్తముక్
నీరుగఁ జేయునట్టి యొక ♦ నిర్జల భూమిని గాంచి రయ్యెడక్ ౬౭౪

ఉ॥ జానకి యీభువిం గడవఁ ♦ జాలదయంచు విభుండు చింతిలక్
భానుఁడు శీతభాను చెలు ♦ వంబునఁ జందన శీతలత్వముం
బూనెను మాఁడి నల్లనగు ♦ ద్రుమోడులు వెంటనె పల్లవించె ఘో
రానల మంత నంబుజవ ♦ నాకృతి నొందె మనోహరంబుగక్. ౬౭౫

ఉ॥ వేఁచిన విత్తులట్టి కటి ♦ వేండ్రపు రాళులు కోసి మెత్తగా
వైచిన పూలఁ బోలినవి ♦ వేఁగిన తీఁగలు నన్నెఁ గోఱలం
బూఁచిన చిల్మిమోయి సుధ ♦ వొంది భుజంగము లుండెఁ దృప్తిమైఁ
దోఁచిన మేఘముల్ గురిసెఁ ♦ దుంపురులక్ భువనంబు చల్లఁగాక్. ౬౭౬

తే॥ హింస్రకులగు వేఁటరులు ఋ♦క్షీంద్రులైరి, యాఁకలియె లేక పగవీడి♦యలరి తడవు
పులుల కడఁ జేరి సారంగ ♦ పోతకములు, పాలు ద్రావ సాగిన యవి♦ భయములేక

తే॥ కొండ చిలువలు క్రూరంపుఁ ♦ గోపమూఁగి, నీటదిగినవి వోలె శాం ♦ తిని వహించె
వంశములుచిటపెటమండు♦వరుసమాని,కుందరదనలబాహుల♦కొమరుదాల్చె. ౬౭౮

చ॥ కసవు పెరింగి పచ్చనగు - కంబళముం బఱపించి నట్టి సొం
పెసఁగె మయూరముల్ పురుల - నింబుగ విప్పుచు వేష్యలంబలెక్
బొసఁగఁగఁగ లాస్యముల్ సలిపెఁ - బోయెడు త్రోవల గండుఁ దుమ్మెదల్
దెసలను వైణికాళి బలెఁ - దృప్తిగ గానముసేసె నయ్యెడక్. ౬౭౯

చ॥ ఫలము లకాలమయ్యుఁ బరి - పక్వములై యిల వ్రాలుచుండె దుం
పలు తమ వేళ్ళతోడ వెలి - వాఱి కనంబడె భూమియెల్లఁ బూ

వులఁ దరుజాలముల్ సాగసు - పూనిన చానలఁ బోలెఁ; బేమ మ
గ్గలముగఁ గూర్చు శీలమున - కంకెఁ దపం బొకరుండు గల్గునే? ౬౮౦

తే॥ బోయ పల్లెయు మునిపల్లె - యాయెఁ గెంపు,వోలె నెడనెడ నారుద్ర-పురుగులొలసె
వృక్షములయందు చింతించు-పెంటులఁ గని, గండు కోయిలల్ ప్రియమున-గారపించె.

చ॥ వెనుకకు వచ్చువేళ విని ♦ పించిన నాథులఁగాంచి ప్రాణముల్
తనియఁగఁ గౌగిలించుకొని ♦ దాడికి నంపిన యీవతంబు నె
మ్మనముల కైవడిం గుముల ♦ మాఁడిన యమ్మరు భూమి, గెల్చి వ
చ్చిన ప్రియులం గనం జెలఁగు ♦ చేతములం బలె నయ్యెఁ జల్లనై. ౬౮౭

మ॥ మరుభూమిస్థలి దాఁటి పువ్వు రెల రే ♦ మస్నీఁడు గర్భంబుగ్గ
మఱుఁగ గర్జిలు మేఘపాళిఁ గని సం ♦ భ్రాంతాంతరంగంబుతోఁ
గరిణీవారముగాఁ దలంచి గజముల్ ♦ కై సాఁచు నెత్తిన భూ
ధరముం గాంచిరి చిత్రకూటము మునీం♦ద్ర ధ్యాన సంవాటముల్. ౬౮౩

ఆ చిత్రకూట పటలము. (౫౮)

చ॥ వినుత సురాళికిఁ మనకు - వేఱిమి నొందక యొక్కయాకృతిఁ
మొనసి వినిశ్చలం బయిన - పుణ్య పథంబునఁ బోవు రాఘవుం
డసఘుఁడు సీతకా శిఖరి - యందలి సుందర దృశ్య వీక్షచేఁ
బొనరు పథిశ్రమంబు మఱు - పుచ్చుచు నిట్లను నిఁచుపల్కులన్. ౬౮౮

తే॥ అలరుఁబోఁడి!చూడుమ యుప-త్యకతలముల,నేలకులతీవియలును త-మూలములును
నీరదములు వారణములు - వేఱుపఱచి, కాంచరానట్టి కరణిని - కానయెయ్యె. ౬౮౯

తే॥ కువలయాక్షిరో! కాంచుము - కొండవిూఁది,యురణములుమరకతరత్న - కిరణసమితి
బలయు భానుని పచ్చని - వారువములఁ, బోలి యిలసిల్లు చున్నని-పూతచరిత! ౬౯౦

తే॥ మదగజంబు లడఁగు పెద్ద-యుదరములను, దొరయు పాములపొరలు వె-మ్మళ్లయందు
దగులు కొని కదలుచు నయో - ధ్యాపురమున,సౌధశిఖర ధ్వజము లనఁ-జాలెఁగంటె!

తే॥ పగడపులు పొదిఁగినయట్లు-ప్రభలు వెడలు, శైల పార్శ్వంబు లందెల్లఁ-బాలఁబోలు
చమర వాలముల్ గదల వి - ద్రుమగిరీంద్ర, జనిత నిర్ఝరిణింబోలు - చాయ గంటె!

తే॥ కుపిత సింహ పాటిత గజ -కుంభములను, రాలుముత్తెముల్ మగువల-ప్రణయజనిత
కోపవేళను రాలు కుం ♦ కుమ విలిప్త, మూ క్తికములన నొప్పారు ♦ మగువ కంటె!

తే॥ శశికి విడిదిగా నెత్తిన ♦ చందమొప్పు, గొనబు కెంపు సొంపులు నింపు♦కొండకొమ్మ
హర కపర్దము గాఁగ నం♦ దలరు ఝురము, లందు వసియించు గంగ నా♦నడరెఁగంటె

తే॥ తలల మానికములతోడఁ♦దరలు పన్న, గములు చూడఁగా మదకరీం♦ద్రములు కెంపు
ముఖ పటంబులతోఁ బోవ్ర♦ మురువు దోఁచెఁ,గంటివే సుధామయి!కంటి♦కవ్వుదీఱ.

తే॥ రత్నఘటయుగళమును దా♦రంబు మోచు,ననువ్రఁ బోలు కౌనొప్పు ల♦తాంగి!కంఁ బె
ననుచు చందన వనములు ♦ నభముఁగప్ప, నందు చొచ్చి పోయెడుక్రియ♦నబ్బుఁడొప్పు

తే॥ ఆకు రెమ్మలఁగొని మూఁగు - నళులఁదోలి, తేనియంగొని కరిణికి - నానఁ గరము
చేత నందిచ్చు నెలవంకఁ ♦ జెనయు దంత, ములను గల హస్తిఁగాంచితే - తలిరుబోణి!

చ॥ మనుపఁగఁ గర్తయైన హరి ♦ మాయ నడంగి కనంగ రాకయు
న్నను విజితాక్షులైన ముని ♦ నాథులకుఁబయలైన యట్టి భం
గిని తనయందు డాఁగి కొను ♦ కింపురుషావళిఁ గానిపించు పొం
తనము వహించెఁ గాంచుమి వి ♦ తర్కికలౌ పటికంపు బండలన్. ౬౯

ఉ॥ ఆడెడు నెమ్మికంకెఁ గడు ♦ నందము నొందిన కోకిల స్వరా!
మోడి యెడదంతోఁ బతుల ♦ మోమునఁ గాంచక యల్క నూను నా
చేడెలు తామె వల్లభులఁ ♦ జేరఁ దపించుచు రోయునట్లుగాఁ
బాడెడి కిన్నరాంగనలు ♦ పాటల వైఖరి వింకె? యుగ్మలీ! ౬౪

ఉ॥ ఎక్కడు విల్లువంటి నాదు ♦ రించుక వంచి కనుంగొనన్ వెదు
ళ్లక్కడ నక్కడన్ దగుల ♦ నారఁగఁ గాఱు మరంద బిందువుల్
మిక్కిలి, యందు వేఁటరులు ♦ మేగలి దుంపలఁ ద్రవ్వటించు స
ల్లిక్కల నిండెఁ జూచితె య ♦ హీన సతీత్వ మహిష్ఠ జీవమా! ౬౬

తే॥ ఎలమితోఁ గుతుకంబుతో - జలకమాడు, నాఁడు కోఁతి నిర్ఝర జలం - బలమి చల్ల
నెదుటి దరిఁజేరి గడ్డయై - యెసఁగు మొగులుఁ,గలఁచి చల్లులాడెడు మగ-కపిని కంఁబె!

తే॥ వత్తిలేనట్టి యమృత దీ-పంబ! యెండ, వంటి•పరిధి కాంతులు సిర - త్వంబునొందు
కెంపు గుండులు వెవ్వేఱ-క్రిందికి దిగు, పెక్కురవి బింబములఁ బోలి - వెలిఁగెఁ గంబె!

తే॥ శీలమా యరుంధతికిని - చెప్పుజాణ! ఇమ్మహావని వేఁగిస - కొమ్మలెల్ల
స్వర్ణ పుష్పంబులం జల్లి - పాదములకు, నెఱిఁగి లేచు వారిని పోలు - తెఱఁగు కంబె!

తే॥ తలిరుఁ బోణి! యుష్ణకరుఁడు- తడవ్ర నట్టి, శిఖరిపైఁ గొంతచేల్గాచు -చెలువ లరసి
పిట్టలందోల నొడిసెల - విసరుమణులు, మింటఁ జుక్కల మూడ్కొని- మెఱయుఁగంబె!

తే॥ఎఱుకు లగురు కట్టెలఁ గాల్ప-నెగయు పొగయు,మునుల హోమకుండేమ్ముల-మొనయు
గలిసి పెనుగిరి శిఖరంబు-కరణఁ బర్వె,రాజవదన!కంటినె యంబ-రంబు దెసను. [పొగయుఁ

చ॥ గుమగుమ గుప్పు వాసనలఁ - గూడిన దీర్ఘ నీల కేశ భా
రమునఁ జలించు కొనుగల ♦ రామ! వియన్నదిలోన బుట్ట సం

ఘమువలె మీలుగాన నగు ♦ కైవడి నట్టిక నిర్ఝరంబులక్
గొమరుగ రత్నపుల్ వెలసి ♦ కుప్పలుగాఁ గనిపించుఁ గాంచితే॥ ౭౦

తే॥ పఱపు కెంపు బండలోక ♦ నిఱుము కొనుచుఁ, బచ్చబండలలోఁగానఁ♦బడుచునుండు
కినుక గొన్న విద్యాధరాం ♦ గనల యడుగు, లత్తుకల జాడఁగంటివే ♦ లలితవాక్య!

తే॥ జలకమాడు రంభాదుల ♦ జడలనుండి, నిడిచివైచిన విమ్రమాని ♦ విరులతోడ
దొరలివచ్చు రత్నములతో♦మెఱుపు వలపు,గలిగి తాఱుమారులఁ గంటె? కలికిమిన్న!

తే॥ వేటరులు చేలఁగావంగఁ ♦ బెట్టినట్టి, పలకలెత్తి వాయించుకోఁ ♦ తులను గంటె!
అందికొని చేత నెలవంక♦కందుదుడుచు, గోలయగు కొఱవతఁ జూచి ♦ తే?లతాంగి!

తే॥ మాధవీ నికుంజములందు ♦ మగలఁబాసి, వేల్పు మగువలుండిన జాడఁ♦ దెల్పుచుండ
నల్లనై మాఁడినట్టి యీ♦ ననలతోడి, తల్పములఁ గాంచితే? సహ♦ధర్మచరిత! ౭౦౬

చ॥ తలఁచిన యట్టి దేవసుధ ♦ తప్పక యీనిన వారి మాడ్కిఁ బే
రెలమిని పొందు జాతికి! ర ♦ హింపఁగ నీపెనుప్రమాఁకులందు దీ
వలఁ దగిలించి యయ్యెలల ♦ వారక యూఁగుచుఁ జెంచువాండ్ర చె
ల్వలు రహిఁ బాడఁగా నశున ♦ పక్షులు వచ్చుచునుంట గాంచితే!. ౭౦౭

తే॥ మేనకాదులు క్రీడించి ♦ తానమాడఁ, గలపమును కుంకుమముఁ గల్ప ♦ కంబు లించు
మంగళ ద్రవ్యములు గలి ♦ యంగ నీటి, తుంపురులు పరిమళముఁ♦బొందుటను గంటె!

తే॥ అడ్డుకొని మూఁడు జాలకే ♦ యధికమైన, చల్లఁదనము పాం♦థులకు నొ♦సంగుచున్న
శిఖరరాజంబు సూర్యుండు ♦ చేరమేటి, ముకుటము దాల్చు తీరునఁ♦బొలిచెఁగంటె

తే॥ మానికంపు బండల మీఁద♦మలసివెదురు, పొదలు రాల్చిన ముత్తియ♦ములువెలుంగ
సంజ మిన్నంటఁ బర్వ్వ♦ తృతసమితి, కరణిఁ గాసంగ వచ్చుట♦గాంచుమబల! ౭౧౦

తే॥ విజిత వంశ వీణారావ ♦ విమల శుకమ! పూచు మోదుగు లెడనెడఁ ♦బొలుచుచుండ
వనము మండుచు నుండెడు ♦ పగిదిఁ దోచెఁ, గాంచితే దూరభాగంబు ♦ కన్నులలర

ఉ॥ చెందొవలందు గాజులను ♦ చేర్చిన చెన్నుఁ గానవచ్చుకే
లొందిన జాతికే! కలభ ♦ యూథము కుండము తోలుసంచి గాఁ
బొంది జలంబు నించికొని ♦ పోయి తపస్సుల కుండికావళిం
గ్రందుగ నింపుచుండుటలు ♦ గాంచితె యచ్చటి చిత్రలీలలల్ ౭౧౨

తే॥ వంపుతోఁకలు కూర్మికి ♦ వంగు మఱసు, గలుగు కోఁతులు వృద్ధులఁ ♦ గనులులేని
తాపసులఁ గ్రమ్మలంబట్టి ♦ దారిచూపు, చుండు వేఁడుక గాంచితే ♦ యుత్పలాక్షి!

తే॥పురులు విప్పివయూరములు♦మునులహోమ,కుండములనగ్ని నడిరాఁజు♦కొనఁగ విసరు

చుండుటలు చూచుచుం కైకృ♦శోదరీ! ప్ర, శస్తయతుల మహిమనెన్న♦శక్యమగునె?

తే॥ చెట్లఫలముల రాల్చెడు ♦ చెడుగుణంబు! చెలఁగు కోఁతులు ప్రతిని ♦ చిక్కుదీసి
పోగుచేసి జండెములకై ♦మునుల కొసఁగు, చుండుటలు కాంచుచుంటివే♦యువిదమిన్న!

తే॥ మావి పనస యరటిచెట్ల ♦ మంచిపండ్లఁ, దెచ్చి యిచ్చు కేశమ్ములఁ ♦ దెఱవ! కంచు
దుంపలం ద్రవ్వికొని భక్తి ♦ తోడఁ దెచ్చు, కిటుల నిటఁ గంటివేపై ఁడి ♦ కీలుబొమ్మ!

తే॥ కొండవరి జొన్న రాగి కం ♦ కులును వెదురు, బియ్యమనుములు నీ నన♦చెయ్యివంటి
నోళ్లుగల కీరనికరమ్ము ♦ మళ్లనుండి, తెచ్చిమునుల కిచ్చుట గంటి ♦ మచ్చెకంటి!

తే॥ దంతములు తేజగిల్లు మ♦ దావళముల, నెత్తుకొని మ్రింగు భుజగంబు ♦ లుత్తమజన
భాతి వినతిమై జటిలులు ♦ పదములూని, త్రొక్కు మెట్లగు టరసితే ♦ నిక్కులాఁడి!

తే॥ చపలనేత్ర! యీకొండపై ఁ ♦దపముచేసి♦ కన్నుల ముదశ్రువులు కుండ ♦ కరణిరాల్చు
వారలకు ముక్తినీయ దే♦వతలు వచ్చు, మింటి తేరు లెండలఁ బోలె ♦మెఱసెఁజూడు

చ॥ తపనుని మ్రింగి యాజ్యమును ♦ త్రావిన కుంతముఁ బోలి కాలుఁడుక్
విపుల భయంబు నొందు కడు ♦ విప్పగు కాటుకకంటి! జానకీ!
ఉపగత సూతికాశ్రమము - నోర్వఁ గరేణువులక్ భరించి త
ద్విపములు నొవ్వనీకొదవి ♦ తేతిచి పట్టుచునుంటఁ గాంచితే!. ౭౨౦

తే॥ నీను మైకాంతి మెఱుపని ♦ నిశ్చయించి, ఘనులు ఫుట్టలఁ దూఱుట♦పడఁతి! కంచె
జలద నాదంబు సింహా గ ♦ ర్జనమయంచుఁ, గలఁగిపాఱు వారణములఁ♦గలికి! కంచె.

చ॥ అటని గృహస్థ ధర్మమున ♦ యుండె తపంబును సత్యముక్ దిటం
పటుచిన యాజి పుత్త్రకుఁడు ♦ పైదలి కిట్టి వినోదముల్ ముదా
కిరముగఁ జూపుచుం జని ను ♦ కర్మలు తాపసు లంద కానరా
నెఱఁగి ముసీంద్రవర్యులకు ♦ నెచ్చగు విందయి యుండె సచ్చటక్. ౭౨౭

క॥ వెసఁగాల నేమి నాఁజను, నసురుని యుసుఱుల హరించి - యమణంబయి యా
కసముఁ వెలసిన చక్రము, పసదోఁచెం బచ్చిమాద్రి ♦ భానునితీరుల్ ౭౨౩

తే॥ చక్రదారిత దనుజ వి ♦ స్తారదేహ, గళితర క్తంబు నా సంజ ♦ కావి పరవె
వానినోర వీఱుగు కోఅ ♦ పల్లువోలె, సందమొందెను మింటలేఁ ♦ జందమామ.౭౨౪

క॥ సుదతులకు ముఖ వికాసము ♦ పొదలించుచు సలిన పుష్ప ♦ ములు ముకుళించెక్
పదపడిగగనముఁ బోలిన, హ్రదముల రిక్కలను పోలి ♦ యలరెం గలువల్ ౭౨౫

తే॥ ఆఁడు మగ కోఁతులటహ్రాకు-లరయుచేగెఁ, బిడుగులుదంతులుసానువుల్ - వెదకవెడలెఁ
గాన పిట్టలు నీడముల్ - గానఁ బోయె, జ్ఞాన వేద్యుఁడు సంజ క - ర్జముల కరిగె ౭౨౬

తే॥ కొన్నిపువ్వులు ముడిఁగెను.గొన్నిడిగె, రామునకు లక్ష్మణునకు సు - ధామయి యగు
జానకికి హస్తనేత్రకం - పంబు లపుడు, నీరజంబులకైవడి - నేముండిఁగె 228

లక్ష్మణుఁడు పర్ణశాల నిర్మించుట.

క॥ ఉత్తముఁడు సుమిత్రాసుతుఁ, డత్తఱి తనుమధ్యతోడ ♦ ననఘుం డుండఁ
జిత్తమున నెంచి యచ్చటఁ, దత్తఱమునఁ బర్ణశాల ♦ తగ నిర్మించెన్. 229

సీ॥ పంగ కట్టల నాటి ♦ పైన నడ్డంబుగాఁ, బొడవైన వెదురులఁ ♦ బొందు పఱచి
నడుమ నిట్రాడుల ♦ నాటి పై వాసంబు, లమరించి పెండియ ♦ లణఁగఁగట్టి
శాక పర్ణంబుల ♦ జానుగాఁ గప్పిపై, బోద కసవు వైచి ♦ బొద్దుగాఁగఁ
బ్రక్కల వెదురుల ♦ బ్రద్దల నల్లి మ, ట్టిని మెత్తి మణిగాస ♦ మొనరఁజేసి

తే॥ జానకికి రామునకు వేఱు ♦ స్థలము లుంచి, వాస్తు శాస్త్రోక్తముగ నెల్ల ♦ పనులు తీర్చి
లోనఁ గుంకుమ పంకంబు ♦ తోస యలికి, గోడలకు నదీ రత్నములు ♦ కూర్చి యంత.

తే॥ బర్హి బర్హ వితానంబు ♦ పరఁగఁగట్టి, కత్తిఁ గొని వ్రేలు క్రచ్చులఁ ♦ గత్తిరించి
చుట్టు వెలుగు వెదుళ్లతోఁ ♦ గట్టి సనలఁ, బఱచి కొవ్విరుల్ చల్లి ♦ తల్పం బమర్చె.

ఉ॥ ఈవిధి లక్ష్మణుండు రచి ♦ యించిన యొప్పగు పర్ణశాలలో
దేవతలన్ భజించి జగ ♦ తీపతి యంబుజగర్భనందు స
జ్జీవళి నన్ను బోఁటి జను ♦ లందుఁ జరాచర కోటియందు నో
క్కోవిధి నొప్పు వాఁడు తన ♦ యింతినిగూడి నసించె సచ్చటన్. 230

ఉ॥ మాయను నీఁగినట్టివగు ♦ మానసముల్ శ్రుతులున్ సుధాబ్ధియుం
బాయని తోల్లి యొంకియు స ♦ మస్తము నియ్యదె యంచుఁ బల్కనో
చాయను లక్ష్మణుండు కడు ♦ చాతురిఁగట్టు కుటీరమందు సీ
తాయుతుఁడై రఘుప్రభుఁ డై ♦ దం బరితృప్తి వసించె నత్తఱిన్. 231

తే॥ జానకీ సుమకోమల - చరణయుగళి, కటు శిలాతల మార్గంబు ♦ గడవ నడచెఁ
దమ్ము కరములు గుడిసె నొం - దంగ ఁగట్టె, సాయమే లేని వారికి ♦ గతిగలదె? 233

క॥ అని చింతించుచుఁ దమ్ముని, గనుఁగొని యాపర్ణశాలఁ ♦ గట్టెడు పని యెం
దున నేర్చితి వని నిలువక, కను గొలుకుల నశ్రువులను ♦ కార్చెను తోడ్తోన్. 232

చ॥ పొలుపగు సంపదన్ భరత ♦ పుత్రున కిచ్చిన తండ్రి యాపతిన్
వెలలి వసంబు చేరి బహు ♦ శ్రుత ధర్మముఁ గాచి భాస్కరుం
బలె వెలిఁగించు సన్నుతి ను ♦ పార్జన చేసితి సంటకంటె నా
కులతను నీకు మిక్కిలిగఁ ♦ గూర్చితి నంటయె యుక్తమూఁ గదా? 234

చ॥ అని యిటు రాఘవుం డనఁగ ♦ నంతటఁ దమ్ముఁడెడందఁ గుంది యు
న్నను తగఁగాంచి యిట్టులను ♦ నాయక! యన్నకు సేవసేఁతకై
యనుజుఁడు గల్గు నిక్కమిది ♦ మీరయఁ గష్ట ముఖాంకురంబు నా
టనె యుదయించి కాటనె రు ♦ టంబుగ నిల్చు టెఱుంగవే యనఁ. 23౬

ఉ॥ ఐన నటుండ నిమ్ము పరి ♦ హారము దీనికిఁ లేదు ధర్మముఁ
మానుట కూడదంచుఁ దన ♦ మానస మందు తలంచి సేవపైఁ
బూనికయుం గుతూహలము ♦ పూర్తిగఁ గల్గిన తమ్ము చింతయుఁ
లోన నెఱింగి వాని యడ ♦ లుం చొలఁగింపఁగ నెంచి యిట్లనుఁ. 232

తే॥ ఉర్వి సంపదలకుఁ దుది ♦ యొండు గలదు, భావి సద్గతి యనెడి లా♦భంబుతోడి
అతుల సమ్మోద మరయ శా♦శ్వతముగాన,దీసఁగొఱఁత యేమున్నది♦తెలియుమయ్య

తే॥ తమ్ము రాఘవుఁ డిటు సమా ♦ ధానపఱచి, యమరులు నుతింప వ్రతముల♦నాచరించె
తబిసి యగు వసిష్ఠునియాజ్ఞఁ ♦ దరలిపట్టి, దూతలేమైరో వారిలఁ♦జూత మింక. 23౭

౯. దహనపటలము. (౧౪౫)

తే॥ సత్య వాక్యులౌ దూతలు ♦ సరగఁ రేయిఁ, బవలు నిలువక నడచి యా♦భరతుఁడుండు
హర్మ్యముం గని తమరాక♦యతని కెఱుక,పఱపుఁడని ద్వార్థినతులతోడఁ♦బలికినారు.

తే॥ భరతు నానతిఁ గొనుచు లో♦పలికి వార,లరుగఁ గుతుకంబు మితిమీఱ♦సతఁడుకాంచి
రాఁబరత్న కిరీట నీ ♦ రాజితాంఘ్రి, యుగళుఁడగు తండ్రి సుఖుఁడయి♦యెప్పునె? యన

ఉ॥ రాజు సుఖుండనంగ యువ ♦ రాజును లక్ష్మణుఁడుఁ సుఖా స్పికిఁ
భాజనులే కదా? కుశల ♦ వర్తినులే జననుఁ? తపోధనుఁ
డోజకు భద్రమే? యనుఁడు ♦ నుత్తర మిచ్చుచు దూతలెల్ల వా
రోజఁ జెలంగు వారనుచు ♦ నుంచిరి భూపతి శ్రీముఖం బటఁ. 2౨౨

తే॥ మతియుఁ గల బంధువుల యనా♦మయము లడిగి,తండ్రి పంపెన లేఖ మం♦త్రమున నునిచి
ముద్రగల దానిఁద్వరగ వి ♦ప్పుచునె వారి, కిచ్చె నధికంబు గాఁగ న ♦ భీష్ట ధనము.

తే॥ మొగమునందునఁ జిఱునవ్వు ♦ మొలకలెత్తఁ, బులకములకు శరీరంబు ♦ కులకములుగ
నుబ్బి యగ్రజుఁగాంచనో ♦ నుత్సుకతను, విరు లవారిగాఁజల్లెను♦భరతుఁడప్పుడు. 2౨౨

తే॥ అరుగఁ బరివార వితతికి ♦ నాజ్ఞ యొసఁగి, పెద్దలకు ప్రమోక్ష వారి దీ ♦ వెనలఁబొంది
యాయితంబైన తేరిపై ♦ వనుజుతోడ, నెగడి తిథివారముల గమ ♦ నింప కరిగె. 2౨౫

సీ॥ ఏనుఁగుల్ ముందుగా ♦ నేగెను రాజ కు, మారులు బారులు ♦ తీరి చనిరి
సాయుధం బగు వీర - సైన్యము నాలుగు, ప్రక్క-లగ్రమమఁగా - బలసి వెడలె

నొత్తిరి శంఖముల్ ♦ మొత్తిరి భేరులు, వెలసెను ధ్వజములు - బిరిసె ధ్వనులు
మెఱసెను గొడుగులు - బెరసె భూషణ కాంతి, మొరసె నేమి రవంబు-విరిసె సురటి

క్రమ్మగె బండ్లపై బహువాద్య♦ములరవంబు, మూగెడేటులుక్రొవ్వి♦మొగములందు
రేగెమిన్ను మన్నలము భూ ♦ రేణు చయము, నాగెభరతుండువిక్కిలి♦సంబరమున

తేలి మించి సకిలించి తలల నా ♦ డించుచాయు, నింగికెగురుమన్న వేడ్క♦నెగయునవియు
పోవఁ దగు వేళకే చేరఁ♦బోవు నవియు, మొగము వాంచిన వగ నశ్వ♦ములునుగదలె.

తే॥ విల్లు కాండ్రు రీఁకెలవారు ♦ మల్ల వరులు, చక్రతోమరాసి గదా ప్ర ♦ శస్త హస్తు
లనుభవం బున్న మావటీం ♦ డ్రధిక విషయ, శీలురగు వీరులును చుట్టి ♦ చెంత నడవ.

తే॥ పోటులాడుదున్నలుకోడి♦పుంజులునుఁ బొ, టేళ్లు కముఁజులు మఱియుఁబూ♦రేళ్లుపెంచు
నట్టి వేఁటరుల్ మనమున ♦ నలరి వాని, వెంటఁగొని వేడుకగ ముందు♦ వెడలి నారు.

తే॥ ఉత్తములు కొంద ఱురమున ♦ నొరసికొనుచు, జరగి చాల్చాలుఁనని నిల్చి ♦జన్మమెత్తి
సురలు జ్ఞానులై యైహికా♦సుఖము వీడి, పూర్వ నాకశోకముఁ♦గొన్న ♦పోల్కినుండ్రి.

తే॥ మధువు చెవులకుఁ గుడిసిన ♦ మాడ్కి వఱలు, మాగధుల కీర్తనధ్వనుల్ ♦మలసె దివిని
ఒడలికిని ప్రాణముం బోలె ♦ నొప్పునట్టి, మద్దెల రవంబు లెల్లెడఁ ♦ దద్ది చెలసె. 413

క॥ భేరి రుతి మించి పీల్చా, శీరవము చెలంగె మేటి ♦ జెట్టుల పెను గా
రవము మించి వందులు, పేరుకొని వచించు వినుతి ♦ పెలుచం దాఁకెన్

భరతుఁడు కోసలముఁ జేరుట.

క॥ అడవుల నదులను గిరులను, కడచి చెఱుకు రసము మడవ ♦ గనిమలఁ ద్రిప్పన్
వడియు వలుఁద పొలములు గల, పుడమిని కోసలము నేడు ♦ పూఁటఁజేరెన్. 413

క॥ పొలములు మడకల నీఁగెను, పొలముల పైరులను నీఁగి ♦ పోమె జలంబుల్
జలజాస జలజంబున, నిలువక యేగుటయె గాక ♦ నీఁగె విషయమున్

క॥ పండిన ఫలముల వెలువడి, నిండి రసము దరులఁ గాజి ♦ నిష్ఫల మయ్యెన్
మెండగు పువ్వులు విరిసియు, నెండి దిగువ రాలి వితగ ♦ నెఱసెను మంటన్. 414

తే॥ పక్వ కాలంబు నెఱుఁగు కా ♦ పరులు లేక, పండి వరిపైరు తలవ్రాల్చి ♦పాఱుచున్న
మావిపండ్లరసము గని ♦ మలను పొరల, మొదలు మరిసి ధాన్యంబులు♦ మొలకలెత్తె

తే॥ పశువు లాడు పొలంబులఁ ♦ బనులు నేయు,తిల సుమంబులఁ దెగడు నా ♦ సలు గలాసు
పనులు నేయరు మడఁతులు ♦ ప్రణయ కోప, మొంది నట్టులు కలుపుల ♦నూడ్వకుండ్రి

క॥ చిలుకలు పలుకులు నిలిపెను, పొలఁతులకుఁ దూతి పనులఁ ♦ బోవుట తొలఁగెన్
బలుకవు భేరులు ఘుడవీ, థులలో నుత్సవము లెందుఁ ♦ దొడరక యుండెన్, 415

క॥ వేఁడవు శిరసులు పూవుల, నాడవు చెలిగములు సీట ♦ నాట నెలవులఁ
బాడవు పిల్లనఁ గ్రోవులు, కాఁడవు మాడువుల సుఖ్వి ♦ కర్ణ బిలములఁ ౭౫౯

తే॥ వెలయు మొగములుచిఱునవ్వు♦వీడియుండె,మాడుగులు తావిపొగలను♦మానియుండె
దీపములు ప్రకాశములేక ♦త్రిక్కి–యుండె, మదవతుల జడల్ సుమముల♦వదలియుండె

క॥ పెరిఁగినపచ్చని పైరులు, చెఱువుల నుదకములు రాఁగ ♦ జెడు లోభుల మం
దిరముల వాకిండ్లకడఁ, దిరిగెడు యాచకుల మోము ♦ తీరున వాడెఁ

క॥ వేలుపులు దూరమేగఁగ, నాలుకతోఁ బలుకరాని ♦ నయముస సుత్రో
త్రాళ్ళులు పంటల వీడఁగ, నేలపొలుపు్దక్కి–నసులు ♦ నీఁగు నొడలు నాఁ. ౭౬౭

క॥ అటువంటి కోసలంబును, తటుకున భరతుండు చూచి ♦ తన మదిలోఁ బే
రటమట పడి చెడుగేదో, యిట విన సగు నంచు నూర్పు ♦ లెచ్చుగఁ బుచ్చెఁ.

క॥ మఱి యేగి సత్య భూషుఁడు, తటిమెడు నరదంబు కంటెఁ ♦ దద్దయు వడిగా
నెఱుకఁ బనిచి యాలో మెఱు, పొటియని సాకేతమును స ♦ ముత్కటఁ గాంచెఁ.

తే॥ వేవెలుఁగుఁగని యిబ్భామి♦వేల యెల్లఁ ♦ దిరిగి యలసితి నిలువుము ♦ తిందు రమ్మ
వెనుకఁ బోవచ్చునని నిక్కి– ♦ పిలుచునట్లు, గాన నగు ధ్వజ పటములఁ ♦ గానఁడయ్యె.

తే॥ ధర్మ పద్ధతి నార్జించు ♦ ధనము నెల్లఁ, గోరు వారలు వచ్చి కై ♦కొనుఁ డటంచుఁ
గీర్తికాములు పిలిచెడు ♦ కేకవంటి, మురజ నిస్వనములు మున్న ♦ మొనయ వినఁడు

క॥ సధనుల నుండి యిభంబుల, నిధులను దొడ్డ గొనువారి ♦ నెఱిఁ గానుకలఁ
బుధులును గాయకులును మా, గధులును కొనిపోవ టతఁడు ♦ గానఁడు నగరిన్.

క॥ ఆవుల మద వారణముల, మావులఁ బెన్నిధులఁ బడసి ♦ మన్ననతో భూ
దేవతలు నడచుచుండుట, భూవిభునందనుఁడు కనఁడు ♦ పుర వీథులలో.

క॥ పురమున గాయను లిండ్లఁ, ద్వారేభములు వీణియలును ♦ తీఁగని సప్త
స్వరములు వెలిపఱుపఁగ, దరుల కురుల కరణి నొప్పెఁ ♦ దార రహితమై. ౭౬౯

క॥ కరులను పల్యంకి కలను, హరులను రథములను బండ్లఁ♦ నరిగెడు వారె.
వ్వరు లేక నగరవీథులు, శర విరహిత సికత సహిత ♦ రుచిరముం బోలెఁ. ౭౭౦

క॥ ఉత్తమగుణియగు భరతుం, డత్తఱి నగరంబు కాఁతి ♦ యందము చెడుటల్
చిత్తమునఁ దలఁచి యనుజా!, యెత్తెఱఁగున నుండెఁ జూచి ♦ తే పురి? యనియెన్.

క॥ అరివీర భయద భుజబల!, పుర సంస్థితి చూడఁ జూడఁ ♦ బొలుపఱి దామో
దర సతి వీడిన కలశాం, బు రాశి గతి నొప్పుచుండె ♦ బుధ నుత! కంటే. ౭౭౩

తే॥ రత్న భూషుండు సింహ ప ♦ ర్యాకముండు, నై న శత్రుఘ్నుఁ డిరుగేల ♦ నంజలిగొని
యిపుడు గలిగిన దొక దొడ్డ ♦ యెడరు సతము, చెడని పురమును సిరివీడు ♦ చెన్నుదోఁచె

భరతుఁడు కైకగృహంబున కేగుట.

తే॥ అట్లు పలుకుచున్నంతలో - స్యందనంబు, నగరుచొర వేగ భరతుండు ♦ దిగి బిరబిరఁ
దండ్రివసియించు నట్టి సౌ ♦ ధంబుచేరె, మనమునందుఁ శంకలు - మల్లడి గొన. ౭౭౪

తే॥ ఉద్ధతభుజుఁ డుత్కంఠతో ♦ నుర్వినాథుఁ, డెలమివాఁడుకఁ సియించు ♦ గృహముసొచ్చి
యెచటఁ గాక యిది యల్ప ♦ హేతుకంబు, గాదటంచు శంకించె మి ♦ క్కుటముగాఁగ

తే॥ జనకు వెదకి విశుద్ధ హ ♦ స్తముల తోడ, వందనముసేయ నుంకించు ♦ భరతుఁగాంచి
యొక్కచేటిక మితల్లి ♦ యుత్సుకతను, పిలుచు చుండెను రండని ♦ పిలుచుసంత. ౭౭౬

తే॥ వచ్చి తల్లికి క్రమొక్క న ♦ వ్వనిత తనయు, మనసు తనివోందఁ దడవుచుఁ ♦ దనదుతల్లి
దండ్రి సేమంబులడుగ నా ♦ తఁడు వారు, భద్రయుతులని పలికి యూ ♦ వలనుకాంచి

శా॥ తల్లీప్రేమము పెల్లగిల్లఁగను మా ♦ తండ్రిఁ వడిం గాంచ నా
యుల్లంబుల్లల నాడుచున్నయది యెం ♦ దున్నాఁడో నాసేత్రముల్
చల్లంగాఁ గనువాఁడఁ జెప్పఁ గదె ప్ర ♦ శ్నంబింకఁ జాలింపు మే
నొల్లం దండ్రిని కాంచు పిమ్మటనె నా ♦ కుత్సాహ మొప్పారెడున్. ౭౭౮

ఆ॥ అట్లు తనయుఁ డడుఁగ ♦ నావంత యుల్లమ్ము,నందు వంతలేని ♦ యతివ తెగువఁ
బలికె నసుర బలము ♦ నడఁచిన మితండ్రి, సుర లెలర్ప దివము చొచ్చె ♦ ననుచు. ౭౭౯

ఉ॥ భగ్గునఁ గాల్చునట్టి చెడు ♦ వార్త చెవింబడ నెత్తివెండ్రుకల్
దిగ్గన నగ్గిఁ గాలుగతి ♦ దిక్కటి వజ్రముచేత రాపి ప్రా
నెగ్గతిఁ గూలు నగ్గతిని ♦ పృథ్విని గూలి చిరంబు శ్వాసమున్
క్రమొగ్గక తెల్విదప్పి శవ ♦ ముం బలె నుండె జనంబు జంకఁగన్. ౭౮౦

చ॥ మొగమున కాంతి ప్రమ్మగ నర ♦ మోడ్చిన కన్నుల నశ్రుబిందువుల్
బుగులుకొనఁ వెసం గొఱవి ♦ పూర్తిగ వీనులఁ జొన్పు రీతి నీ
దగరము లాడ నిన్ను బలెఁ ♦ దక్కొరు లెవ్వారు డెందమందు ప.
ల్కఁగఁ దలకొందురే? యిటులు ♦ కర్కశ మానస వెట్టులెతివో!. ౭౮౧

తే॥ గుహుని కంటె సుందరుండు క్రిసు ♦ క్కుచునులేచి,పరితపించుచు మతినేల ♦ క్రాలినగచి
వేఁడిగా నూర్చివేదన ♦ వెక్కసముగ, నేడ్చి యేడ్చి తుదిం గాంచ ♦ కిట్టు లనియె. ౭౮౨

తే॥ ధర్మ నిర్మూలనము చేసి ♦ దయనుచంపి, శీతలోన్నత కరుణకుఁ ♦ జెలువు చెఱచి
మరణ మొందితి వనీతి ♦ మఱచి నాఁడ, వింతకంటె హెచ్చగు దోష ♦ మెద్ది తండ్రి?

ఉ॥ కోపము ద్రోసి కామమును ♦ గోసి యెడందను లోభ సంహతిన్
లోపము చేసి యున్నతిని ♦ లోకము నేలు నుదార! నీప్రజన్
దాపము పాలుచేసి తగు ♦ దారిని నీకయి చూచుకొంటయున్
లోపము గాదె? యద్దియును ♦ లోభముగాక యుదారమార్గమే?. ౨౮౪

తే॥ ఇనుఁడు మొదలుగా నీకుల ♦ నృపుల చరిత, ములను క్రొత్తలు చేసిన ♦ పూతచరిత!
భర్గుమేర్వంశమగు విల్లు ♦ భంగపఱచు, ముద్దుకొడుకు నెక్కొడఁ♦ బాసిపోయి తిట్లు.

తే॥ ఆర్య! ధర్మచరిత్ర! యీ ♦ యవసియందు, ద్రుందు వార లేవంశము ♦నందులేమి
స్వర్గమున మైత్రిగలవారు ♦ చాలఁగలరు, పోదమని యెంచి యేగితే ♦ భువనవంద్య!

తే॥ తడవు చల్లనై యున్న నీ ♦ గొడుగు నీడ, వఱలు పలు జీవ లిచ్చోడు ♦ వాడి నిలువఁ
గల్పశీతల చ్ఛాయ నా♦ కాంక్షచేసి, వెడలి నాఁడవె నీవార♦ లిడుమఁ గుడువ? ౨౮౭

క॥ శంబరుఁ బోలిన దనుజులు, వెంబడి మఱిమిట్టిరేమి ♦ ఏబుధులు కడగం
డ్లంబడి పరుగిడి నీచర, ణాంబుజములఁ బడిరె? దాన ♦ నరిగితె చెపుమా? ౨౮౮

ఉ॥ శాత్రవు లిచ్చినట్టి ధన ♦ సంపద విప్రులకిచ్చి దివ్యులన్
బాత్రముగా భజింపఁ దగు ♦ పద్ధతిఁ జేసితి వశ్వమేధముల్
పుత్రులఁ గంటి భక్తి శుచి ♦ పూజ లొనర్చితి వట్టి పుణ్యచా
రిత్రక! యిట్టి వెవ్వియు భ ♦ రింపని నాకముఁ జేరఁ గోరితే? ౨౮౯

తే॥ తండ్రి! రాముఁడు వట్టి హ ♦ స్తములతోడ, నున్న వాఁడని నీచేత ♦ నున్నప్రభుత
నతని కీయఁగఁ దలఁచి యే ♦ బ్రతికియుండ, సమ్మతింపఁ డనుచు నిట్లు♦జరిగితేమి ?

చ॥ అరిది తపోబలంబు భువి ♦ నందమి రామున కీవు మోద సం
భరితముగాఁ గులక్రమ స ♦ మార్జిత శీర్షకముఁ ధరింపఁ జే
సి రహోమహోత్సవంబు వెల ♦ సిల్లఁగ నీదు విశాలనేత్రముల్
గరువము నొందు భాగ్యమును ♦ కాంచవు గావలయున్ నృపోత్తమా!

క॥ భరియింపలేని చింతను, భరతుం డిటు పనవి పనవి ♦ బాష్పాకులిత
స్ఫురితేక్షణుఁడై యొకవై, ఖరిఁ దేఱ వచించె నిట్లు ♦ కైకం గనుచున్. ౨౯౩

తే॥ తల్లియును తండ్రి గురువును ♦ దైవతంబు, జ్యేష్ఠుఁడును మేరమీఱిన ♦ శ్రేష్ఠగుణుఁడు
రాముఁడే కాన నతని పా ♦ దామలాబ్జ, ములకు మ్రొక్కక నామది ♦ యలఁత లోదు.

క॥ అనిన న్వీని పిడుగుం బో, లిన పలుకుల నారి తేఱు ♦ లేమ కయిక నా
తనయా! జానకితోఁ ద, మ్మునితో రాఘవుఁడు వనికిఁ ♦ బోయె ననంగన్. ౨౯౮

క॥ అడవుల నున్నాఁడని తలి, నుడువఁగ శుచి మ్రింగు కరణి ♦ నొగిలి మఱియు నే
చెడుగులు నే వినఁదగినవి, కడమపడియెనో యటంచుఁ ♦ గంపము నొందెన్. ౨౯౯

చ॥ ఉలికి వడంకి భ్రమాను వడి ♦ యూర్చి యాలందురి రాఘవుండు కా
నలకు గమింప దోసము లా ♦ నర్చెనో? దైవము కోపగించెనో?
యల విధి దార్చె నేమి? మరి ♦ యూద తొలంగెనో? దేని చేతనో?
కలఁక తో లంగఁ దెల్పుము క ♦ కావికలయ్యె మదంతరంగమున్. ౭౯౬

తే॥ చెడుగులే రాముఁ డొక్కెడఁ ♦ జేయునేని, తల్లి కార్యంబు వోలె భ ♦ ద్రదమయగును
తండ్రి మరణించు పిదపనే ♦ దాశరథియు, వనుల కేగెనో? తెలుపవే ♦ యనుడుఁగైక

చ॥ గురువులఁ దిట్టి కాదు మఱి ♦ కోపము చేతను కాదు దైవమున్
దొరయదు భానుఁ బోలి తన ♦ దొడ్డ కులంబునఁ బుట్టి నట్టి భూ
వరుఁడు సజీవుఁడై వెలయు ♦ పట్టుననే యతఁడేఁగఁ గానలన్
ధరణి తనూజతోడఁ దన ♦ తమ్మునితోఁ జరియింపఁ బుత్త్రికా! ౭౯౭

చ॥ అని తన తల్లి పల్కుటయు ♦ నాతఁడు దోసము లేద యేని యీ
సుసఁ బగవారి కుట్రలును ♦ చోపవయేని విధి ప్రకారమున్
బొనరక తండ్రి యుండఁగనె ♦ పుత్త్రిఁ డరణ్యముఁ జేరుఁటేల? మా
జనకుఁడు పిమ్మటన్ విసివి ♦ చావఁగ నేల? వచింపవే వెసన్. ౭౯౮

చ॥ అనుటయుఁ గైక యిట్లులను ♦ నయ్య వరంబుల నీయఁ గాంచి నే
వనులకు రాము నంపితిని ♦ వారక రాజ్యము నీకుఁ గూర్చితిన్
దనయ వియోగమున్ మదిని ♦ తాళఁగలేక విభుండు స్వర్గముం
జెనసెను నీవు నా కనులు ♦ శీతల మంద భువిం భరింపుమా. ౭౯౯

భరతుఁడు కైకను చూషించుట

ఉ॥ కైక కటూక్తి కర్ణముల - గాఁడక మున్నె శ్రవంబు మూసె వి
భ్రూకుటి దాల్చె నగ్ని వెలి - వుచ్చెను కన్నులఁ జిందె నెత్తురుల్
వాకొన మానె రోమములు - వహ్ని కణంబులఁ గ్రక్కిఁ జెక్కులన్
సోఁకె వపంకు కాళుల వ - సుంధర ప్రయ్యఁగ మోఁదె నార్భటిన్.

ఉ॥ కాళుల నేల గ్రుద్దుటయుఁ - గంపము నొందె జగంబు మేరువున్
గాలికి వారిధిన్ సుడియు - గంధ గజంబుల నావకై వడిన్
వేలుపులెల్ల భీతిలిరి - వెక్కస మందిరి దైత్యులయ్యెడన్
గాలుఁడు కన్నులన్ మొగిచెఁ - గల్పాల సూపును క్రుంకె జంకునన్

చ॥ కలఁగిన క్రూరకోపమున - గ్రాఁగిన యా భరతుండు పాప పం
కిలయగు నామె తల్లియని - గీల్కొను గారవముం ద్యజించి ని
ర్మలుఁడగు రామచంద్రుఁ డెద - మన్నన సేయఁడ యంచుఁ జంపఁగాఁ
దలఁపక యీసడించుచుఁ బ - దంపడి యిట్లనియెం గటూక్తులన్. ౭౦౩

ఉ॥ రక్కసి వీవు నీ చెడు వ ♦ రంబునఁ దండ్రి గతించె నన్నయుఁ
దక్కక కాననంబులకుఁ ♦ దారఁ దపం బొనరింప నిట్లు నీ
చిక్కులఁగూర్చ జిహ్వాకను ♦ చీల్పక నెమ్మది విన్న యేనిటఁ
దక్కిన యంచు రాజ్యమును ♦ తాల్చిన వాఁడన కానె? పాపినీ!. ౯౦౫

ఉ॥ ఈన్పను సిగ్గు లేకెదుట ♦ నే నిలుచుంటివి క్రూరరాక్షసీ!
సీవిటులాడ వా తెఱఁగున ♦ నే ఛరికం గొని క్రుక్కకుండితిఁ
భూనలయంబుఁ గాచు పరి ♦ పూర్ణ గుణుండగు రాఘవుండు నఁ
గావలుఁ డంచుఁ దిట్టు నని ♦ కాక క్షమింతునె తల్లి యంచెదఁ?. ౯౦౪

ఉ॥ క్రూర వచస్సునేఁ బ్రభుని ♦ గూల్చితి వంపితి వన్నఁ గాకకుఁ
గోరిక మీఱ రాజ్యమును ♦ కూర్చితి నాకయి మాయ లాఁడి! యీ
తీరొక ధర్మమార్గమని ♦ తేర్చెదొ? యిట్లగు నేని ధర్మముఁ
గోరక యుందుఁ గాక! జన ♦ కూటము కోరఁగ నిచ్చగించునే? ౯౦౩

ఉ॥ వంచకురాలు తల్లి చెడు ♦ పద్ధతిచేత సనాతనంబుగాఁ
గాంచిన వంశగౌరవముఁ ♦ గాటికి ముఁ భరతుండు పంపినాఁ
డంచు జగంబు దూఱి భిడి ♦ యంబున నా తలవంచి మానముం
ద్రెంచి చరించు వీనుఁగయి ♦ త్రిమ్మరు కంటె మఱేమి గాంతునో!. ౯౦౨

తే॥ తగు సతీత్వము ధర్మ ప ♦ ద్ధతిని వీడు, నిన్ను చేపట్టు పతిని ద్రో. ♦ దించి వరము
గాంచు నీవొక పెనుభుజం♦గమవుకాక,కలికినే?మఱి యెవ్వరిఁ ♦గఱవ నుంటి? ౯౦౧

చ॥ పతి యుసుఱుల్ హరించితిని - వ్యాధివొ? కావు పిసాచివీవు; జీ
వితము వహించు కంటె నడి - బిడ్డుట మేలటు దోరు; నన్ను గాం
చితి స్తన మిచ్చి పెంచితిని - నింద దృఢంబుగఁ గూర్చితింక నే
వితమున నేమి గూర్చెదవొ? - ప్రేముడి తల్లివి మిన్న కుందువే? ౯౦౯

ఉ॥ సత్యము మీఱలేని జన - సన్నుతు నీవిభు నావిఁ ద్రాసి యీ
నిత్య విలక్షణంబయిన - నిందను గాంచి ధరఁ హరించి సం
స్తుత్యముగా సుఖింతు మని - సొక్కితి వాతఁడు వోవ ధేనుకా
పత్యము న్యాయముం జెనయు - పౌరులఁ గాంచియు బుద్ధిమాఱిదో?౯౦౦

ఉ॥ ఇచ్చిన మాటకుం గొఱఁత - యెంచక తండ్రి గతించె రాజ్యముం
జెచ్చెర వీడుఁ బో తగవు - సేయుట యంచుఁ ద్యజించె రాఘవుం
డచ్చుగ వాని తమ్ముఁడగు - నాతఁడు తల్లి కుతంత్ర బుద్ధిచే
నచ్చిన రాజ్యమేలెనని - వాడెడు దూఱును నే భరింతునే? ౯౯౯

చ॥ జనకుఁడు తద్వియోగమునఁ . బచ్చెఁబెఱుంగక కైక డెంద మీ
యనువున మార్పు నొందఁగత ♦ మక్కట నేనని యెంచి నెమ్మదిఁ
జన పరిపాలనంబు తగఁ ♦ జల్పఁ గలాఁడని నమ్మి కానకుం
జనియెను గాక యొండయినఁ ♦ జల్పునె రాఘవుఁడిట్టి పద్ధతిఁ. ౮౧౨

చ॥ తరణికులాబ్ధిచంద్రుఁడగు ♦ తండ్రి తలంపది యేదియైన నౌ
గురుత మదీయ సేవనము ♦ కోరి యొనర్చుచు నుండినట్టి యీ
భరతుఁడె లోపలఁ గుటిల ♦ భావము నూనెన యంచు రాఘవుం
డురవుగ నూహసేయ భవ ♦ దుగ్రవరం బొకఁటైనఁ జాలదే?. ౮౧౩

చ॥ వనముల సగ్రజుండు కర ♦ భాజనుఁడై ఫలమూల సంతతుల్
దిన నిట నేను జీవములఁ ♦ దేఁకువ దాల్చి సువర్ణ పాత్ర మం
దున రుచులూఱు నోగిరము ♦ తుష్టిగ మెక్కుటఁ గాంచి లోన నే
మని జన మీసడించు? నది ♦ యర్హమె రామపదానుజన్మికిఁ? ౮౧౪

చ॥ అడవులఁ జేరె రాముఁడను ♦ సంతనె తండ్రి గతించెఁ గీర్తితోఁ
గడలి విసంబు నా నడరు ♦ కైక వచించిన యీ ఋణంబె నే
విడువక ప్రాణముల్ చెడుగు ♦ ప్రీల్వక కన్నుల నీరు గార్తుఁ బ్రే
ముడి గలవారి పోల్కిఁ నిది ♦ బూటక మంచు జగంబు పల్కఁదే? ౮౧౫

చ॥ జగములు సమ్మతిం గొనునె? ♦ చావక యే సపనిందఁగాంతునే?
నగరము నందు లక్ష్మి చర ♦ ణం బిడి నిల్చునె? యేరి తోడ నీ
తగవు తలంచి చేసితివి? ♦ తప్పుడు త్రోవల నేరుచూపి రి
ట్లగడు గడించి పాడి మొద ♦ లంటఁగఁ ద్రుంచి యదేమి గొంటివే? ౮౧౬

ఉ॥ నీ కొల నోటిచే జనకు ♦ నిల్వునఁ జంపితి నింత మాత్రమా?
లోకము నాడి పోయఁ బెను ♦ లుబ్ధత నన్ను పాఱఁ దోలితిఁ
లోకము లేల నిల్చితి వి ♦ లుంతెత బుద్ధి రవంత దోసముఁ
నీకిడఁ గల్గునే? తెగడు ♦ నీఁగెడుమార్గము నాకుఁ గల్గునే?. ౮౧౭

ఉ॥ ఏనొనరించు కార్యముల ♦ నింకను కొందఱు కన్నులార్ఁగాఁ
గాసఁగ నిమ్ము; నాయెడఁద ♦ గానక లోకము అట్లునేయు; నే
జానుష్ఠ నన్ను మోము గనఁ ♦ జాలుదు? వంశ వినాశినీ! గరం
బౌనని వానిఁ జంప దను ♦ న్యాయము చెల్లెను నాదు మస్కికిఁ. ౮౧౮

ఉ॥ పాపిని నైన నేనరక ♦ భాజనమౌ నుదరంబుఁ జేసె నేఁ
దోఁపఁగ నైన పాతకముఁ ♦ ద్రోచి మనోవ్యథ లెల్లఁ దీఱ సం

స్థాపిత ధర్మదేవతయె ♦ సాక్షిగ లోకము చూచి మెచ్చ నే
దాపసి వేష మూని బెడి ♦ దంబగు కాసఁ దపంబు ఫూనెదన్. ౮౯౯

ఉ॥ జ్ఞానులు పల్కఁ సీతి వచ ♦ సంబులె యూడితి నింత నైన నీ
ప్రాణము వీడితేని చెడు ♦ పద్ధతి యోచన సేయలేక యే
ఫూసిన దానవ్రత వినుత ♦ ఫూత చరిత్రవు ధన్యురాలవ్ర
మానిని వౌదు దీని కిఁక ♦ మార్గము పాచిత మొండు గల్గునే? ౮౯౦

భరతుఁడు కౌసల్య గృహమున కేగుట.

చ॥ అని వచియించి యూ భరతుఁ ♦ డంతట నీ చెడు క్రూర కర్మముల్
పనివడి ఫూని కాఁ జలుపు ♦ పాపిని యొద్ది వసింపఁ జాల నా
కొనరిన దుఃఖముల్ దొలఁగ ♦ ను త్తమ శీలయుఁ గోసలేశ సం
దనయగు తల్లి పాద నలి ♦ నంబుల వ్రాలెద సంచుఁ బయ్యెదన్ ౮౯౧

ఆ॥ వెడలి యచట రెండు ♦ విధముల కౌసల్య, యడలుచుండ నామె ♦ యడుగుల కడ
పుడమి పగులు పగిదిఁ బడుచు నమ్మా! యని, యవలఁ బలుకఁ లేక ♦ యడలెఁ బెలుచ.

ఉ॥ నాకులు సంతపింపఁ గరు ♦ ణాబుగ నేమ్మచుఁ బలుఁ, దండ్రి యే
లోకముఁ జేరె? సద్గుణ వి ♦ లోలుభుఁ డగ్రజుఁ డెంచు పోయె? నే
కాకినయైన యేను వడి ♦ గాఁ జను డెంచుట గోడు చూడనే?
వ్యాకులపాటు దీర్పఁ దగు ♦ వారలు మీరలు గాక యన్యులే? ౮౯౩

ఆ॥ ధూళి భుజములంట ♦ దొరలుచు మాయన్న, చరణ యుగళిఁ గాంచఁ ♦ జాలనై తి
రాఘవుండు రాజ్య♦రమ వీడఁ దగువాఁడె, వలదు నారు తిప్పు ♦ సలిపినారు. ౮౯౪

తే॥ పాపు లెల్లరు కులమును ♦ పాడుసేయ, రేను తదాక్యముల నిశ్చ ♦ యింపలేదు
చెడుగు కడుపునఁ బుట్టిన ♦ చెనఁటి నౌట, మదిని తాపంబు దీఱంగ ♦ ప్రమంచువాఁడ.

తే॥ చీఁకటులగొంగ మొదలుగాఁ-జెలఁగు శీల, వంశమున నొక్క-భరతుఁడు-ద్భవము-నొంది
పూర్వగౌరవ మెల్లను - పోలియఁ జేసి, తార్చెనొక నింద నాచంద్ర - తారకముగ

ఆ॥ తండ్రి దివిని చేరఁ - దనయుండు వనిఁజొరఁ, గనులు లేని పగిదిఁ-గాంచి నాడు
ఘోర దుఃఖ జలధిఁ-గూలి తీరముగాన, కందె మునిఁగి మునిఁగి-యడలె ననుడు. ౮౯౭

తే॥ కులము నోర్పు సతీత్వంబు - కుందురుకొన్న, కరుణఁజూపెనే కౌసల్య - భరతుఁ గాంచి
రాజ్యముం గోరఁడితిఁడు ని-ర్మలుఁడటంచు, నిశ్చయించి యిట్లనియెను-నెగులుతోడ

తే॥ కలుష మింతయు లేని ని-ష్క-పటి ఏప్ర, కైక వంచన మెఱుఁగన్ర - గాద! యన్నఁ
గట్టువడిన సింగము వోలె - గర్జజేసి, భరతుఁడిట్లను ధర్మదే-వతయు నులుక. ౮౯౯

భరతుఁడు శపథములు సేయుట.

సీ॥ ధర్మంబు చెడఁ బ్రయ త్నము సేయు వాఁడును, కరుణసుంతయులేని - కిటికివాఁడు
పరుల వాకిటనిల్చి ♦ పరితపించెడు వాఁడు, పెదలపైనఁ గో ♦ పించు వాఁడు
ప్రాణిహింస యొనర్చి ♦ బ్రదుకు దుష్టాత్ముండు, చామలఁ గత్తితో ♦ జంపువాఁడు
సన్యాసులకుఁ గీడు ♦ సాధించు వాఁడును, బవరాన వెన్నిచ్చి ♦ పాఱువాఁడు

తే॥ యాచనాధనమును గొను ♦ వాడరువాఁడు, హరిని పరమాత్మ కాఁడను ♦ నవగుణుండు
పోవు గతులకు నేనును ♦ పోవువాఁడ, రామునకు నెగ్గుదలఁచు దు ♦ ర్మతిన యేని. ౮౩౦

సీ॥ తల్లి యూఁకలిగొని ♦ తనియింపఁ దన పాడు, కడుపు నించుకొనెడు ♦ కావరుండు
తన నాయకుఁడు రణ ♦ స్థలినుండఁ జేపీడి, వెనుకకుఁ బాఱిన ♦ పిఱికిపంద
చరణంబులంబడి ♦ శరణు వేఁడినవాని, శత్రుల కొప్పించు ♦ స్వార్థ పరుఁడు
యతి నిందకుఁడు ని ♦ యతి దూషకుండును, తఱచుగా ధర్మంబు ♦ మఱచువాఁడు

తే॥ సభనుకూటసాక్ష్యమువల్కు ♦ సాహసికుఁడు, నొచ్చువానినిమతీయు ♦ నొంచువాఁడు
పోవు దుర్గతులకు నేను ♦ పోవువాఁడ, రామునకు నెగ్గుదలచు దు ♦ ర్మతిన యేని. ౮౩౧

తే॥ కలఁ భీతిల్లి ప్రమాదిఁ - నిలుచువాఁడు, కొన్న శరణాంకమును లాగు - కొనెడువాఁడు
పోవు నరకంబులకు నేను - పోవువాఁడ, రామునకు నెగ్గు దలఁచు దు - ర్మతి నయేని.

సీ॥ అనఘుల యిండ్లకు ♦ నగ్గియిడెడు వాఁడు, నిసుఁగుల వధియించు ♦ నీచగుణుఁడు
ప్రాడ్వివాకుండయి ♦ పక్షపాతము పూను చెనఁటి, వేలుపు నింద ♦ సేయువాఁడు
క్రేపు కృశింపంగ ♦ క్షీరంబు గొనువాఁడు, నిల్లడ గొని హరి ♦ యించువాఁడు
తోడని వచ్చు పొ ♦ ల్తుకను చొంగలు బాధ, వెట్టఁ గాపాడక ♦ వీడువాఁడు

తే॥ తోడివారలాఁకొనఁదినఁ ♦ బొడఁగువాఁడు, కృతముమఱచినిందించుదు ♦ ష్కృతిపరుండు
పొందు పాపంబులేనును ♦ పొందువాఁడ, రాఘవున కెగ్గుదలచు దు ♦ ర్మతినయేని. ౮౩౩

సీ॥ ధర్మమార్గము తప్పి ♦ ధనహరణగుణుఁడు, నమ్మించి చెఱచు దు ♦ ర్జన పరుండు
తనకుల ధర్మంబు ♦ దప్పియేగెడు వాఁడు, చెల్లునచుఁ బీడ ♦ సేయువాఁడు
శరణు చొచ్చిన తన ♦ జనమును బాధించి, పాటిపోనఁగఁ జేయు ♦ పాలసుండు
కన్యకం జెఱచిన ♦ కడు కావరుండును, గురుపత్ని మోహించు ♦ క్రూరకర్మి

తే॥ తగువనని రణమాలను ♦ త్రాల్చి శక్తి, కొలఁది పోరక పాఱు భూ ♦ తలవిభుండు
పోవుదుర్గతులకు నేను ♦ పోవువాఁడ, రామునకు నెగ్గుదలఁచు దు ♦ ర్మతినయేని. ౮౩౪

సీ॥ మంచి వంటక మొంటి - మ్రోఁ గుక్క-వలెఁ దన, కడుపుచూచు కొనంగ ♦ గతుకువాఁడు
క్లేబుఁడా! యన సిగ్గు - కెరలించి తనకృత్య, మును తొల్లిటి యట్ల - సలుపువాఁడు

పెద్దల పలుకులఁ - బెడ చెవినిడువాఁడు, పరుల దోషమె వెలి - పఱచువాఁడు
నిర్దోషవంశంబు - దుర్దోషయుతమంచు, వ్యర్థకల్పన సేయ - నపరు వాఁడు
తే॥ కఱవునఁ బీదలన్నంబు - చెఱచువాఁడు, జనుల నోరూర భక్ష్యముల్ - దినెడువాఁడు
పొందు దుర్గతు లేనును-పొందువాఁడ, రామునకు నెగ్గుదలచు దు-ర్మతినయేని. ౮౩౫

తే॥ అస్త్రశస్త్ర కార్యంబుల - వ్యర్థపఱచి, ఋణ విసర్జ్య శరీర ర - ఋణము గోరి
దయ దలఁచి యరులిచ్చు తు-ద్రంపుఁదిండి,తినెడు వాఁడొందు గతినాకు-నొనరుగాత

తే॥ ఈయనని పల్కఁ-తపియింపఁ-జేయకుండ, నున్నదని యిత్తునని చెప్పి - యురక యొకని
పలుమఱుల్ ద్రిప్పి యలయించు-పాపిగతికిఁ, బోవు వాఁడ రామునకెగ్గు-పూనియున్న.

తే॥ పగఱి గెలుచు ఖడ్గము కేలఁ - బట్టివెళ్లి, నిత్య రోగాస్పదగఁయి - నీచులూరు
నొడలిపై నాస సుదతులు -తొడరి నవ్వఁ, బగఱి కడఁగు దుర్గతులు నా - కగునుగాక

తే॥ వనములును గుళ్లు వరిమళ్లు - పఱనియుండు, తప విలాతిని పరరాజు- లనుభవింప
సంకెలల పాదముల తోడ - శత్రునెదుట, నిలుచు హీనగతులు నాకుఁ-గలుగుఁగాక

తే॥ ఆపిశాచ కార్యంబులే - నరసియున్నఁ, గుక్కనై రోఁత కూడాని - కుష్ఠువొంది
చదిసి చత్తునుగాక స - జ్జనుల కడరు,గూర్చువాని గతులు నాకుఁ-గొఱలుగాక. ౮౩౭

చ॥ ఇటు లకలంక మానస మ - హీన గతిం దెలిపించు వాక్యముల్
పటుతర రీతిఁ బల్క- దన - పట్టి సుఖంబుల నీఁగి యేగి పి
మ్మటఁ జనుదేరఁ గాంచు గతి - మానిని తృప్తి వహించి యాతనిఁ
దటుకునఁ గౌఁగిలించెఁ బరి - తాపము గూర్చితి నంచుఁ బల్కుచున్

తే॥ పరమ పూత చేతస్కుఁడౌ - భరతుచెయిది, కైకక్రౌర్యంబు కౌసల్య-గనినయంత
స్తన యుగంబున దుగ్ధంబు-జాలువాఱ, శోక మోర్వక మోమూఁద-ప్రుక్కి-యేడ్చె

తే॥ తలఁపఁ దలఁప మనసుక్రుంగి- తలరి కరఁగి, పనవు నాయమ యుత్తమ-పార్థివేంద్ర
మీకులంబున నినువంటి , మేటిగుణులు, పుట్టలేదని దీవించి - యట్టె తడవె. ౮౩౩

తే॥ చిన్నతమ్ముఁడు మఱిమఱి - చిఱిమి లేచు, శోకమున విక్లబుండయి-సురిఁగి తల్లి
చరణముల వ్రాలఁ గౌసల్య-సరగనెత్తి, వత్సలత మీఱ నూరార్చె-వానికుందు

కం॥ అత్తఱి వసిష్ఠుఁడచటికిఁ, జొత్తేరఁగఁ గాంచి తండ్రిఁ - జూపంగదె యో
సత్తమ! యని పదములఁ బడఁ, జిత్తము తలరంగ భరతుఁ-జేర్చె నురమునఁ ౮౩౪

దశరథునకు శత్రుఘ్నుండు దహన సంస్కారాదులు సేయుట.

కం॥ నాయన! మీనాయన చని, యీయెడ కీరేడుదినము - లేగెను పుత్త్రిల్
చేయంగఁ దగిన విధులం, జేయుఁడు గాకనుడుఁ దల్లి - చేయుము యనియెన్. ౮౩౬

ఉ॥ ఆనతి యిచ్చు తల్లి చర - ణాబ్జములఁ శిరమందు చేర్చి యు
మ్మానిని కులేంద్రు వెంటఁ జని - మానుగ ధర్మముఁగావ నీనముల్
దానముసేయు ధీర విను - తంబు సనాతన ధర్మమూ ర్తి నా
జానగు తండ్రి దేహమును ♦ జాలి దగుల్వడఁ గాంచె నొక్కచోఁ. ౮౪౭

క॥ కని ధరఁబడి పొరలుచు రో, దన మొసరిచి యతఁ జిన్ని ♦ దపుఁ జాయను పొం
దిన మేనిని కన్నిటఁ, మును ము న్నాడించి పూత ♦ముగఁ గావించెఁ. ౮౪౮

క॥ వేద విదులు పెను చింతను, భూదారు కళేబరంబు ♦ పొలుపగు రవముల్
మేదురముగ ప్రేమోగ్రఁగఁగొని, యాదట బంగరు విమాన ♦ మందుంచి రొగిఁ.

క॥ భూరమణ సమూహంబొక, తీరమువలెఁ దోఁచి కుమిలి ♦ తెరలుచు నుండఁ
బొరులు జలనిధి ఘోషము, తీరున రోదించిచుట్టు ♦ తిరిరి గుములై. ౮౫౦

క॥ సారథులు హితులు మంత్రులు, వీరులు సేనాధి పతులు ♦ విరిగఁ గనులఁ
నీరము గార్ప విమానము, వారణ పృష్ఠమున నుంచి ♦ పదిలించి రొగిఁ. ౮౫౧

క॥ భేరీకాహళ మురజా, ద్యారవములు జాలి వుట్ట ♦ నడరుట చూడఁ
బౌరాంగనాళి కన్నుల, వారక మోదిఁ కొని యేడ్చు ♦ వైనము తోఁచెఁ. ౮౫౨

క॥ హరులు కరులు తేరులు భూ, సురులు నృపులు నడవ రాజ ♦ సుదతులు వెనుకా
నర విభుని ప్రేతముం గొని, సరయూ తీరంబు చేరె ♦ జన సంచయముల్. ౮౫౩

క॥ చేరి మహీసురులు తెలిపిన, తీరునఁ గార్యంబు లెల్లఁ ♦ దీరిచి భరతా!
రారమ్మ జనకునకు సం,స్కారము లొనరింపు మనుడు- సంయమి యనియెఁ. ౮౫౪

క॥ నీతండ్రి కై కవలనఁ, చేతము రోయంగఁ గలఁకఁ ♦ జెంది ప్రతిన్నమై
నీతోడి వావి ప్రెంచెను, ప్రేతక్రియఁదీర్పఁ దగవు ♦ వీడుము వత్సా!. ౮౫౫

ఉ। నీవలనఁగులానుగుణ - నీతి విపర్యయ మండె నన్న యా
భావము తెల్పునట్టి వహి - వావిని ప్రెంచెన యన్న తోడనే
తా వికలత్వ మొంది ధరఁ - దాఁకెను; రాజటు వల్కినప్పు డీ
పావన చిత్తముం దెలిసి - పాల్పడునే యిపు డట్టి బొసకున్? ౮౫౬

చ॥ మని యటు పల్కు మాటవిని - మూర్ఛిలి కొండొక తేఱి మేలు మే
లని కడు నూర్చి వెక్కి మది - నాఁపఁగఁబూనిన నాఁగకుండఁ బొం
గిన పెను వంతచేఁ గుమిలి - కీడ్పడి గద్గదిక స్వరంబుతోఁ
బనవుచు నెల్ల వారు విసఁ - బల్కెను రాలు కరంగు జాలితోన్. ౮౫౭

చ॥ తుదకిటఁ ప్రేత కృత్యములఁ - దూకొన నర్హుఁడఁగాని నీచుఁడఁ
బడపడి రాజనై ధరణి - పాలన కర్హుఁడ నైతిఁ జెల్లరే!

పొదలిన సూర్యవంశ్యులగు - పూర్వులలో నొకరుండు నావలెఁ
గొదరిన యిట్టి కీర్తిఁ గయి - కొన్న మహాత్ముఁడు కాననచ్చునే? ౮౫౮

ఆ॥ సారిది వచ్చు మా వ ♦ సుంధరాధ్యులు తమ, నిమల ధర్మమునఁనె ♦ వేల్పులై రి
ఎన్న నేను పుట్టి ♦ పిన్న నాఁడే నడ, పిన్ను నై తిఁ దనువుఁ ♦ ద్రుంచి చెడితి. ౮౫౯

ఆ॥ కాంచి పెంచు తల్లి ♦ గాదిలిఁగూర్చిన, మేలు బళిరె! యెట్టి ♦ మేల్మి గలది?
డిందు లేక గాచు ♦ కొంకాయ గెల గూబ, ద్రొక్కు కాయ రీతిఁ ♦ దోఁచినాఁడ.

శే॥ పలు విధంబుల నీరీతిఁ ♦ బలుకు చడలు, భరతు నూఱడఁ బల్కి త ♦ ద్వంశ గురుఁడు
తదను జన్మని గొని చేయఁ ♦ దగిన కృత్య, ములను క్రమముగా జరపించి ♦ పూర్తిచేసె

చ॥ చలనము నొందు పూ లతల ♦ చందము నొందిన రాణులెల్ల భూ
షలును తదంగముల్ మెఱయ ♦ శైల మయూర చయంబు పత్రిముల్
వెలయ నికుంజముల్ తుఱఁగ ♦ లించు ననంబుఁ జొచ్చు కైవడిన్
జ్వలనము నందు చొచ్చిరి వె ♦ సన్ మనముల్ పరితృప్తిఁ జెందఁగన్

ఉ॥ తమ్ముల వైఖరిన్ శశి ని♦ధమ్మున రాణుల మోము లంద చం
దమ్ములు దోఁప వహ్నియు ము♦దమ్మునఁ జందన శీలిగాఁగ డెం
దమ్ములఁ దృప్తిఁ బో బతి ప ♦ దమ్ములతోడ గమించు స్త్రీలు చే
తమ్ములు చల్లఁగాఁ గొను ప ♦ దమ్మును పొందిరి కాంక్ష తీరఁగన్. ౮౬౩

శే॥ వారలకుఁ జేయఁదగు క్రియల్. వరుసఁ జేసి, యరుగుదెంచెను శత్రుఘ్నుఁడన్నకడకు
నాఱుదూఱను నాకుఱా -యూద తావ, భరతుఁడింటికి నేఁగెఁ బెన్వనట మునిఁగి.

తే॥ భరత శత్రుఘ్ను లంతటఁ.బది దినములు, యుగములం ద్రోచినట్టుల-నొగిలి త్రోచి
పైతృకంబుల విధ్యుక్త - భంగిఁ గొఱఁత, వడక పూర్తి గావించిరి - కడఁక చెడక

చ॥ నియమిత పైతృకం బెదుట - నిల్చి యొనర్చు వసిష్ఠ మూని య
వ్యయ గుణశాలులైన ముని - వర్గముతో భరతుం గనం జనెఁ
నయ విదులైన మంత్రులును - నాథుఁడు లేని విలాతి దుఃఖ సం
క్షయములఁ బొందు సంచతని - గానఁగ వచ్చిరి వృద్ధపాళితోఁ. ౮౬౬

౧౦ ప్రయాణ పటలము (౫౯)

కే॥ కరుణాసుస్థిర చిత్తులు, వరమంత్రులు మూని జన వి ♦ భావసుఁడు సభ
బరఁగునని సంతసంబునఁ, బుర వృద్ధులతోడ వచ్చి ♦ ప్రొక్కిరతనికిఁ. ౮౬౭

కే॥ సిద్ధులగు మునుల తోడఁ బ్ర, సిద్ధులు పండితులు నృపులు ♦ సేనాపతులుఁ
వృద్ధులు కవులును గాయకు, లిద్ధగుణుని భరతు బలసి ♦ యేర్పడ నుండన్. ౮౬౮

క॥ మతిమంతుఁడగు సుమంత్రుఁడు, తతమతి భరతుఁకుఁ దనదు ♦ తలఁపు విశదమౌ
వితమగు ముఖ చిహ్నంబులఁ, బ్రతిభా శాలియగు గురుని ♦ వదనముఁ గాంచెన్.

తే॥ మంత్రి సంజ్ఞలను వసిష్ఠ ♦ మౌని నోటఁ, గాక సంజ్ఞలతో బాగు ♦ గా నెఱింగి
ధరణిఁ బాలింపు మినసేకు ♦ ధర్మమనుచుఁ, దెలియు నట్లుగ నిట్లని ♦ పలుకఁ దొడఁగె

చ॥ అరయుము నావచస్సు సుగు ♦ ణాకర! విప్రులు వృద్ధులుఁ మునుల్
సరపతు లాదిగాఁగల జ ♦ నంబులు సీకడ కేగుదెంచుటల్
తిరముగ సీతియుఁ దగవు ♦ త్రైవ్వకె నొక్కొనఁ జేయుకోసమే
నిరిగఁ జెప్పనేల? యిది ♦ శ్రుత పద్ధతి నీవెఱుంగవే?. ౮౭౧

చ॥ ధరణిని ధర్మమున్నెఱయఁ ♦ దాల్చుట క్షత్రియధర్మమంచు నీ
వరయవె సీమనంబున? స ♦మంజస రీతిగ నిజగంబునం
బరమున సౌఖ్యమిచ్చు నిది ♦ పావన మానసులై చ వారలే
జరపఁగఁ దగ్గ కార్యమగు ♦ సజ్జన సన్నుత సద్గుణాన్వితా!

తే॥ అరసి చూడంగ రాజు లే♦నట్టి భూమి, కలిసమిత్రుండు లేని ది♦నంబు సరణి
కలువ చెలిలేని రాతిరి ♦ కరణి జీవుఁ, డెడలు నొడలి వడుపునగు♦ నృపకుమార!. ౮౭౩

తే॥ నాకలోకంబుసను దైత్య♦లోక మందు, నిఁకను గల లోకములయందు ♦ నెన్నఁడేని
జీవులను గావ నొకఁ డేఁడు ♦ చెలఁగఁడనుచు, విఁగరాదింతఁడాఁకను ♦విమలచరిత!

చ॥ క్రమముగ నిశ్చయించి మఱి ♦ కాంచిన బ్రహ్మ సృజించినట్టి స్వ
ర్గమునను భూమియందును సు ♦ ఖ స్థితిఁ బొందిన జీవరాశియుఁ
సమసెడు ప్రాణికోటి యగు ♦ సర్వచరాచరములుఁ విభుండు లే
కమఱిక నుంట యే జనులు ♦ నారయ రప్పుడు నిప్పు డెప్పుడుఁ. ౮౭౪

మ॥ హరినాభికమలోద్భవుండయిన బ్ర ♦ హ్మంబొట్టి పుణ్యాత్ములె
ల్లరు కీ ర్తించు యశంబుగాంచి సుజనో ♦ ల్లాసంబుగా నీ ధరా
తరుణిం జేకొని కాచిరింత దనుకఁ ♦ ధన్యాత్మ! యీ నాఁడు కా
పరుల స్నిఁగి పయోధిలోఁ బగులు నా ♦ నంబోలి యల్లాడెడిఁ. ౮౭౫

మ॥ తనయా! తండ్రి గతించె నన్నయును కాం ♦ తారంబులం జేరె నీ
జనయిత్రీ వర సంగృహీత ధరణీ ♦ సామ్రాజ్య మిద్దాని నీ
వనుకంపఁ గుణసంపదఁ మనుపుమా ♦ యజ్ఞీణ రక్షామతిఁ
జనముల్ మంత్రులు మేము గోరిన యభీ ♦ ష్టం బెద్దియే నావుడుఁ

తే॥ కనులనిండ బాష్పమ్ములు ♦ గ్రమ్మఁగతఁడు, గిరళముం దినుమంచు ని ♦క్కచ్చిపఱుప
వడఁకు వాని కంఠెను గొప్ప♦యడలుపూని, గడగడ వడంకి పుడమిని♦ పడియె సురిఁగి

ఆ॥ వడఁకి వడఁకి నాల్క♦తడఁబడ నయనముల్, ముడుఁగ నాఁడువారి ♦ మొగిని వగచి
ప్రాణములును వాడఁ ♦ బదపడి తెలివొంది, తన తలంపు దెలియ♦ననియె నిట్లు. ౮౭౯

ఆ॥ మూఁడు లోకములకు ♦ మూల కారణమగు, జ్యేష్ఠుఁడుండ నేను ♦ శీర్ష కంబు
తొడువ్రుటరయ గురులు ♦ నొడువు ధర్మంబయ్యెఁ, దల్లి కార్యమందు♦తప్పుగలదె?

ఆ॥ దుష్టురాలుకైక ♦ దొసఁగు సమగ్థించి, యుత్తములగు మీరె ♦ యొదవి పలుక
నడుమరెండు యుగము ♦ లెడలఁ దుదనువచ్చు, కలియె డాసెననుచుఁ♦దలఁతునిప్పుడు

ఆ॥ రాజసభను నిలుచు ♦ రాజిత గుణులార!, నలువ మొదలు నేఁటి ♦ నరుల వఱకు
నన్నయుండఁ దమ్ముఁ ♦ డవని న్యాయంబున, నేలనాతఁ డుండె ♦నేని చెప్పుఁడ. ౮౮౭

ఉ॥ నీతి తొలంగకుండు పెను ♦ నేమ మిదేయని మూదలించినఁ
భూతలముఁ భరించుటకుఁ ♦ బూని యొడంబడు వాఁడనే? మహీ
నేతగ రామునే యిటకు ♦ నేఁ దొడి తెచ్చెద మత్కులక్రమా
నీత కిరీట మాతసికె ♦ నెక్కొన నిచ్చెదఁ జూడుఁ డిందఱున్. ౮౮౩

శా॥ నాచే సయ్యది కాదయేని వని స ♦ న్నం గూడి పద్నాలు గేం
డ్లా చందంబున నారలుఁ జడలు నొ ♦ య్యం దాల్చి తృప్తిం దపఃశ్రీ చెన్నారఁ జరింతు సడ్డులు మఱే ♦ రీతిం బ్రశంసించినఁ
మీ చెంతం ద్యజియింతు జీవములఁ బుం ♦ డీ యంచు నాక్రువ్వఁగఁ. ౮౮౮

చ॥ భరతుని పల్కులఁ విని స ♦ భాసదులెల్ల సెబాసు! మేదినీ
వరుఁ డటు మున్నె రామునకుఁ ♦ బట్టముఁ గట్టఁగ సమ్మతించెఁ దం
డిరి సురభూమిఁ జేర వగ ♦ డింది ధరారమఁ ద్రోచివైచి తు
ర్వర నిను ఓలె మీకుల యు ♦ వ ప్రవరుంఁ బోకరుండు గల్గెనే?. ౮౮౫

తే॥ పుడమిఁ బాలించి ధర్మంబుఁ♦ బ్రోచి జన్న, ములను కావించి పెంచంగ♦వలయునేమి?
ఈచతుర్దశ భువనంబుఁ♦ లెడలి చనిన, నీదుకీర్తి సుస్థిరమయి ♦ నెగడుఁ గాక. ౮౮౬

తే॥ అనుడు భరతుండు తనతమ్ము♦నపుడపిలిచి, రాజపదయోగ్యుఁడైన శ్రీ♦రాముఁదోడి
తేర నరిగెద మని చాటి ♦ భేరి మ్రోఁగఁ, జేసి సైన్యంబు పయనింపఁ♦జెప్పు మనియె.

క॥ శ్రీకరుఁడు భరతునాజ్ఞ గు, ణాకర శత్రుఘ్నుఁ డంత♦ నరయఁ జేయఁ
శోకమునఁ బడిన ప్రజకా- వా కమృతముఁ బోల లేచెఁ ♦ బటు ఘోషంబుల్ ౮౮౮

ఉ॥ ఇంద్రియ నిగ్రహోత్కులము ♦ నీశ్వరు లాదిగ భూమిఁ గల్గు రా
జేంద్రులు వీరులుఁ జనులు ♦ నెల్లరు రాముఁడు రాజటంచు ని
స్తంద్ర విఘోషణంబు విని ♦ తద్దయు నార్చిరి మోద సంభృతిఁ
సాంద్ర నినాద మద్ది శ్రవ ♦ ణంబుల జుట్టు సురామృతం బొకో! ౮౮౯

మ॥ భరతుం డన్నను కేతనాంచల పటు ♦ ప్రాంచన్మహాభోగ సుం
దరమా నీ పుటభేదనంబునకు మో ♦ దంబారఁ దోడేరఁగాఁ
దురగ స్యందన దంతి వీర భట సం ♦ దోహంబు వే లెమ్మనన్
బుర పాథోనిధి కట్టి చాటు చెనసెం ♦ బూర్ణేందు జన్మంబు నాన్ ౮౯౦

ఉ॥ ఎన్న యుగాంత కాలమున ♦ నేడ్తెఱ లేచు పయోధి సప్తకం
బన్న యటుల్ చమూ సమితి ♦ యానము సేయుచునుండఁ గాంచుడున్
మున్నుగఁ గైక యాన చెడి ♦ మూలము ముట్టఁగఁ బెల్లగిల్లె; నా
మన్నని యందు పౌరులకు ♦ మక్కువ పొంగఁ దొలంగె సంగడల్. ౮౯౧

తే॥ కరులు తేరులు తురగముల్ - ధరణిఁ గప్పె, ఘన పతాకలు గగనంబుఁ - గప్పివై చె
వాహినీ పాద ఘట్టనన్ - వడిగ లేచు, రజము సరసిజాసనుని నే - త్రములఁ గప్పె

తే॥ రుద్రుఁడీలోకములనెల్ల - రుత్త చేయు, దినమునం దోచుధ్వనికం టెఁ-దివిరె ప్రోఁత
రాముఁ గాంచు నుత్సాహంబు- ప్రబలమైన, యానకంబెను సైన్యము - త్యధికమయ్యె

తే॥ రాజ్యమును వీడినట్లు పు - రంబు వీడి, వృక్ష సంకీర్ణమగు మహా - విపినమునకు
చామయానుమించుతోఁ జను-రామమేఘు,మిదియ యనఁ గరేణువులతో-నేగెఁ గరులు

మ॥ అరవిందంబుల యందముం దెగడు న - వ్యాక్షాదలై నట్టి సుం
దరులన్ మోచు కరేణు సంఘములు వే - దండంబులన్ వీడి యా
తరుణీ యాన విలాస సంపదలకుం - దథ్యంబుగా నోడి ముం
దరి పందెంబునకై వహించు కరణిన్ - దైవాఱె నప్పట్టునన్. ౮౯౫

తే॥ వేదనం గూర్చు భాస్కరు - వేఁడినార్ప, జలద శీకరంబుల వడిఁ - జల్లుచుఁ జను
తఱచు ధ్వజ పటావళులు కో- దండ పాణిఁ, గనక చింతించు కాంతల-గతిఁ జలించె

ఉ॥ ఉన్నత మూర్తియైన రవి - యొక్కటఁ బెక్కగు రూపు లొంది పైఁ
దిన్నగఁ బూర్ణచంద్రు లరు -దేరఁగఁ గంధర సంఘ మూర్వి పైఁ
బ్రన్నన బర్వి యొక్కమొగి ♦ బంధుర రీతిఁ జరించె నన్న యా
చెన్నున వెళ్లినారు నృప ♦ శేఖరు లెల్ల మదేభపాళిపై ౮౯౭

మ॥ ఒక పాథోనిధి తేర్లపై వెడలె వేఱొ ♦ క్కం డిభశ్రేణిపై
నొక నీలాంబుధి వాజి సంచయముపై ♦ నొక్కబ్ధి యుద్ధాత్రిపై
నకలంక స్థితిఁ బోవఁ గాహళ మృదం ♦ గాది ప్రణాదంబు మూ
ర్ఖ కదంబంబునఁ బండితాళి కరణిన్ ♦ రాణించె మానంబునన్. ౮౯౮

చ॥ సురుచిర లజ్జయున్ గుణము ♦ సొమ్ముగ సొమ్ములు దాల్చి పొంతె వే
సరి ధరియింపమిన్ సహజ ♦ చారుత వేలుపులున్ మరుల్గొనన్ .

ఱరసిన మందయాన లట ♦ నిం గొను రాముని చూడఁ బోవు సం
బరమున నేగినారు కుసు ♦ మంబులు రాలిన వల్లులో యనఁ ౯౯

మ॥ చతురంభోధి పరీత భూతల మహా ♦ చక్రంబుఁ బాలించు భూ
పతి వంశాను గతాతపత్త్రిము పయిఁ ♦ భాసిల్లు నిం జేసి యా
పృతనా వారమునందు పిన్నగొడుగుల్ ♦ వే పర్వ నక్షత్ర సం
తతు లొప్పార విశుండు లేని నిసి నాఁ♦ దాల్చెం బ్రభాహీనతఁ ౯౦

చ॥ చను నడచేత దిక్కు-లును ♦ చాలిన వి స్తృతి లేనినంచుఁ దె
ల్పిన గురు సేననే యచల ♦ లీల వహించిన దన్న-చోఁ జతు
ర్వననిధి వేష్టితం బగుచు - వర్తి లు ధారణి నొక్క- చానయం
చు నబల యంచుఁ బల్కు- మను-జుల్ నిజమారయ సత్యవంతులే? ౯౧

తే॥ గంద మగురువు కుంకుమ - కలపములును, తారహారములేక లేఁ - తయును వలుద
యైన కుచములు వేఱు భూ-పాలిలేమి, సప్పు డొనసీరుకాయల-యందమొందె.౯౨

తే॥ తరుణి కుచలేపమైన చం - దనము చేత, విరుల సరులచే మఱుఁగయి♦పరఁగకుంట
గుములు పొదలును లేనట్టి ♦ కొండలవలె, వీరుల బలిష్ఠ భుజములు- వెలసె నచట

ఉ॥ తావి పొగల్ గుబులొక్కు-సని ♦ తంబము నొంచెడు వేణులారు నే
ణ విమలాక్షు లయ్యెడ నఁ ♦ జింప కలంకీయలెల్ల మానఁగా
మేనిస యంజనం బధిగ ♦ మింపని కన్నులు, గెల్చి యావలఁ
బోవిడఁ జాలుం గడుగఁ ♦ బొల్చు కుచారముఁ బోలి రాజిలెఁ. ౯౫

తే॥ రణిత కింకిణీ విరహిత ♦ రథములట్లు, సఖుల సొంపుదుల మేఖలా ♦ స్వానము లేదు
మధుప రుతిలేని వికచ ప ♦ ద్మములరీతి, చిప్పురు టడుపుల నండెల ♦ రవము లేదు.

తే॥ తాల్పుదగిన హారాదులఁ♦ దాల్పకుంటఁ, దలరు నడుము లూపిరి నిడఁ♦దరుణమొబ్బె
కైక పాడు వరంబు లీ ♦ కలున కంట్ల, నడుములకు మాత్రమే మేలు ♦ తోఁడరఁబోలు

తే॥ రాఘవుఁడు వీడి చనుటచే ♦ రమణఁజెడిన,సిరియుఁ దప మొనర్పఁగ దవ్వు♦చెందెననఁగ
మరుఁడు మస్తర దుఃఖాబ్ధి ♦మఱిఁగె ననఁగ, లెక్క- లేని నేల సొరంగు♦దక్కు-యుండె

కే॥ దివి భువి దిశలను మంపఁగ, దవిలి యుబుకు నుదధి యుపమ ♦ దగునన నెట్లఁ?
దివిరి పడచు చమువు స్వయం, భువు కనులను మనసు మించి ♦ పోలిచె దారిన్.

కే॥ కడలి జలముఁద్రావుటచేఁ, బుడమి తిరముగాఁగ నిలుపఁ ♦ బూనుటచే ౪
ట్టడఁచుటచే సైన్యము ద్రా, ఎడ భాషా స్రష్టఁబోలి ♦ పిలసిల్లెఁ గడున్. ౯౮

తే॥ నెడలు నాబాల గోపాల-మడరు జనము, సిరియు వీడుటచే సొంపు చెడి యయోధ్య
అల యగస్త్యుఁడు జలమెల్ల - నాని విడువ, సురిఁగి చేప్పడి యుండిన - శరధిఁ బోలె

కll వనముల సుక్షేత్రంబులఁ, బెను ప్రాఁకుల నదుల గిరులఁ ♦ బృథివిం గనుచుం
జను సేన త్రోవ నెఱి నే, యని సాకేతంబు వీథి ♦ యనఁ దగి యుండెన్. ౯౧౧

కll ఘన గజముల మదజల వా, సనఁ దక్కఁగ నిరులో సరులో - చందనమో మేల్
ఘనుఁగో కస్తురియో కూ, ర్చిన కలపమొ తావి పరియఁ - జెంవడు చేనన్. ౯౧౨

కll మనుజులు కలమెక్కి చనెడి, వననిధికంకైను విశాల - వాహిని యందా
వనితల మధ్యము దక్కన్, ఘన తాటంకాది కాంతి - గప్పవ కనులన్. ౯౧౩

తేll మురజ కాహళాదికములు♦ప్రమోఁగకునికి,నరుగుచున్న చమూసమూ♦హమ్ముచూడఁ
బృథుల కుడ్యంబుపైనఁ జి ♦ త్రింపఁ బడిన, ప్రభు బలంబును బోల య♦స్పష్టనుండెన్.

చll అడవుల రామచంద్రుఁడు దు - రంత మనఃక్లమ మొందఁ జూచుఁ బూర్ణ
ముడువ కలంకృతుల్గొనని - ముగ్ధల కన్నులనుండి వాఁడిమిఁ
విడిచిన,యమ్మలా యువక - విస్తృత వక్షములందు గాఁడి నె
వ్వాడి నసుఁతాన లేదు మఱి - వజ్ర తనుత్రము లయ్యె వారికిన్. ౯౧౪

చll మదనుని పంచ బాణముల - మానక మున్ను తపించు డెందముల్
సుదతుల చన్ను దోయి పయి - సూటిగ వ్రాలి రమింప వయ్యెడన్
హృదయములందు కైక యెడ - హెచ్చిరి కోప దవాగ్ని మండఁగా
మదమతి యవ్వి మాఁడునని - మానెను కావలయున్ నిజంబుగన్. ౯౧౫

తేll ఇట్లు పెను సేన నడవఁగా - నిద్ధ గుణుఁడు, భరతుఁడును నారలు ధరించి-ప్రక్కవచ్చు
తమ్ము తోడ శతాంగంబుఁ - దటిసియెక్కి, పొడవు కొన్న నెవ్వగ తోడఁ-బోవుచుండె

తేll తల్లులును తపోధనులును -తండ్రిఁబోలు,నుంత్రులునుబందుగులును సా-మంతవరులు
బ్రాహ్మణులు తోడరిక గాఁగ - బలసి రాఁగ, నగరి పెద్ద వాకిలి దాఁటి-నడచెనతఁడు

తేl మంథరయనుమృత్యువ్రజనుల్ -మలయుచుండఁ,ద్రోసికొనిపోవుచుంటన్♦త్రుఘ్నుఁడు
మండి పరుగిడి గర్జించి - మగువఁబట్టి,త్రొక్కినింగికెగురవేయఁ♦దొడఁగునంత [గని

చll భరతుఁడు చేయి వట్టికొని - పావన! పూర్వ నృపాల పద్ధతుల్
వఱిదను గల్సి యిట్టి చెడు - పాప మొనర్చిన కైక దేహమున్
నఱకియె యుందుఁ గిక్కయఱి - నజ్జగ నజ్జగఁ గాని, రాముఁడీ
కఱికుఁదనంబు సైఁపఁడని - కాక తలంతునె తల్లి యంచెదన్? ౯౨౦

తేll కాన నీతిజ్ఞ! యంతము - లేని చింత, మనకు నెల్ల రకును కూర్చు - మంథర పయి
నలుక పూనంగఁ దగదన్న! - యన్న కినియు, ననుచునూరార్చితోడ్కొని-యరిగెనవల

కll జనములు సేనయుగ్రముగఁ, జని చెంతనె చుట్టి నిలిచి - సంద్రము చంద
మ్మునననుండ, రాఘవుఁడు తొలి, దినమున దిగు వనము నండె - దిగియె నతండున్.

శా॥ ఆ రేయంతయు నిద్రలేక సయ నా - నంతాశ్రుపూరంబు నం
దారం దోఁగి వసంబులం దొరకు కా - యల్ కూరలఁ మెక్కి యగా
శ్రీరాముండు పరుండినట్టి పృథు లో - ర్వీ బర్ణ తల్పంబుపైఁ
జేరెం దమ్ముఁడు చెంతనుండి తెరలఁ - జింతాకుల స్వాంతుఁడై

తే॥ రాముఁడటు నుండి సన్న మార్గమున నడచె, నని శతాంగ తురంగ సారంగములను
వెంట రాఁబంచి భరతుండు-విసుఁగు లేక, కాలి నడకతోఁ జనియె నా- కారు టడవి.

౧౧. గుహ పటలము. (౩౩)

క॥ కావేరీ తీరావని, కై వడిఁ గేదార ఫలము - ఘన కోసలమ్మ
వేవే కడఁచి చని చర, స్థావరములు నగవ గంగ - దరిఁ దారసిలెఁ. ౯౨౫

తే॥ విరివియై జలపూర్ణమై - నెలయునదిని, కరి మదాంబుపూరంబులు - గలియు కతన
నళులకుందక్రాఁ ద్రావను - జలక మాడ, నొదవదయ్యె నత్తటిని గం - గోదకంబు

తే॥ తురగ ఖుర ఘట్ట నోద్ధూత - ధూళి పరవి, దివిజ శీర్షము లలముట- దెలియరాదు
కాని, జలమాను టేదుట - కడఁకఁబోరలు, పెచటఁ గాంచినఁ గానన్నై -యేపుమీఱె

క॥ గంగా వాహిని యమృతపు, రంగుసఁ దొలియట్లు తోయ - రాశిఁ గలియఁ జే
రం గాంచ దచట దగ యా, అంగం ద్రావినవి తత్త ♦ అంబున సేనల్. ౯౨౮

క॥ కానల కేగిన రాముని, గాన భరతు వెంటఁ జనిన - క్రందగు జనముల్
సేనలు లెక్కించనచో, నానిక నార్వదుల వేల ♦ యక్షౌహిణులౌ. ౯౨౯

క॥ జనములు గంగాతీరము, ననువుగఁ జేరుటను కాంచి ♦ యంబుధి జలమం
గొను మొగులుఁ బోలు శ్రీరా, ముని మీఁదికి వచ్చెననుచు♦ మొగిఁ గుపితుండై.

తే॥ కాలకల్పుండు ధీవర ♦ పాలకుండు, గుహుఁడు కనులెఱ్ఱఁజేసి భూ♦కుటి ముడించి
నాసికాశంధ్రముల పొగల్♦ధూసరిల్ల, నట్టహాసమ్ముచేసి వి♦ల్లమ్ములు గొని. ౯౩౦

సీ॥ కెరలిపాపులఁ జంపఁ♦గేలఁ శూలము గొన్న, రుద్రమూర్తి యై పెక్కు♦రూపులొందె
ననఁ బ్రాణి భీకర ♦ మైయొప్పు సై న్యంబు, గలవాఁడు బలువిల్లు♦గలుగు వాఁడు
సురియఁ జెరివి యాఁడు-గఱచుచుఁ బరుసుతోఁ,గ్రుద్ధనేత్రముల మి-ట్టుఱులు రాల
నలుకతోఁ గాంచి నేఁ♦ డాలంబు గలిగెన, కాయని భుజముల♦గ్గలికఁ బొంగ

తే॥ మొగిసి యురుదెంచు నీ చమూ♦ముఖికములఁ, గాలభుజగమనై యీవి♦గాలిమింగి
కాడుగాఁ జేయు వాఁడ నీ♦ కదనతలము, ననుచుఁ గటు వీర వాక్యంబు♦లాడికొనుచు

తే॥ పంచ నఖముల కై వడిఁ ♦ బరఁగునేన, విలయ కాలాబ్ద నిర్ఘాత ♦ విధుల నార్చి
సప్త జలధులు పొంగిన ♦ సరణిలేచి, తన్ను బలసి రా సది వల ♦ దరినిచేరి ౯౩౩

కll సైన్యముఁగని భరతునితో, జన్యం బొనరించి నేఁడు ♦ జంపి శమన రా
జన్య పురి కంసి రాజ్యము, మాన్యత రామునకు నొసఁగి ♦ మది గుఱిగొంటిక్. ౯౩౮

కll మీరలును సమ్మతింపుఁడు, భేరులు మొరయింపుఁ డరులు ♦ వెడలక యుండఁ
దారులు రేవులు చెఱుపుఁడు, తీరపు నావలను సీట ♦ దింపకుఁ డెసఁగఁ. ౯౩౯

ఉll ప్రాణహితుండు రాఘవుఁడు ♦ ప్రాయిఁడిగా భువినేల నీక నీ
స్త్రీణునిగా నొనర్చి మహి ♦ సంపద వంచనఁ గొన్న భూపుఁ డ
ఖ్ణ బలంబుతోఁ వనులఁ ♦ జేరిస యన్నను నొంప వచ్చె మ
ద్బాణ పరంపరఁ రిపుల ♦ భగ్నము చేసెదఁ జింతనూఁడ్చెదఁ. ౯౪౦

ఉll పేరలఁ గూల్పనేని పృథి ♦ పే తలమే నను గేలి చేయ దే?
పీరలు గంగ డాఁటుదురే? ♦ భీతిఁ జలింతునె వీరి ధాటికిఁ?
గూరిమి తమ్ముఁడంచు నను ♦ గొప్పఁగఁ జూచిన రాఘవేంద్రుకై
పోరిని జీవము ల్విడువఁ ♦ బోలదె? యింతకు నేను చాలనే? ౯౪౧

ఉll అగ్రజుఁడంచు సుంత హృద ♦ యంబున నెంచఁడు వేఁగివంటి స
త్యాగ్రహుఁడైన తమ్ముఁడొకఁ ♦ డందు గలాఁడని లెక్క సేయఁ డ
వ్యగ్ర హితాత్ముఁడై గుహుఁడ ♦ వక్ర పరాక్రమశాలి మల్ల భూ
పాగ్ర సరుండు గల్గునని ♦ యైన మదిం దలపోయఁ డేలొకో? ౯౪౨

ఉll దోసము సాముగా నడరు ♦ దూఱును మిత్రులు వీరు శత్రు లీ
వేసమువారలంచుఁ బృథి ♦ వీ పతులెందును చర్చ సేయరో?
చేసిననేమి? చేయమిని ♦ చేసెడిదేమి? గుహుండు జీవముల్
పాసిన పిమ్మటం గద సృ ♦ పాలుఁడు రాముని పైకిఁ బోవ్రుటల్? ౯౪౩

ఉll రాముఁడు నాడు పోవిడి య ♦ రణ్యములం దపియించుచుండ నీ
ప్రాముడి రాజ్యమేలుటయె? ♦ ప్రాణము నాకు సుధాసనుంబొకో?
నేమహిఁ గీర్తి నిల్పి మర ♦ ణింపఁగ లేనె? యనుంగుతో వనీ
భూమికి నేగకుండుటయుఁ ♦ బోలెను నానతి నేఁడె తీర్చెదన్ ౯౪౪

మll మదమాతంగ తురంగ సద్భట కదం ♦ బంబుల్ నదిం దాఁటుచోఁ
బిదపం జూతము మీఁది కార్య మిపుడే ♦ వే పోయి నౌకాతతిఁ
నదిలో నిల్పక తెండు పొండు సమరా ♦ నందంబు డెందంబులం
బొదలం జేయుఁడు మిత్రుకంఱె నసువ్రుల్ ♦ ముస్వీడఁగా నొప్పదే? ౯౪౫

మll మన వీరావలి కొక్కనాఁటి యనికై ♦ మాఱోడ్డఁగా లేని యీ
మొన మీరేల సురాలి తాఁకినను నా ♦ పొల్పారు ♦ కైనున్న యీ

ఘన కోదండ ఘనాఘన ప్రసృత ని. ♦ ప్రాక్కాంత ప్రభా పూర్ణమా
ర్గణ వర్షంబునఁ బ్రేత భూమిగ నొన ♦ ర్పం జాలనే ప్రేల్మిడిక్? ౯౮౨

మ॥ పరమో దారుఁడు రామ భూవిభునకుం ♦ బట్టాభిషేకార్హ వే
ళ రహిక్ వల్కలముల్ ధరింప నిడు కా ♦ లవ్యాళ సంకాశకుక్
వర పుత్త్రుండగు వీని సైన్యముల మ ♦ ద్బాణ ప్రభూతంబుల క్
మురియల్ సేయ శవంబులక్ జలనిధిక్ ♦ పుయ్యేఱు చొప్పింపదే? ౯౮౩

చ॥ రణమున వీరులం దునిమి ♦ రాముఁడు ప్రాకట ధర్మమూ ర్తి ధా
రణిఁ దగనేలనిచ్చి యమ ♦ రంబగు కీర్తి వహింపుఁ డీరు స
ద్గుణుఁయి రాజ్యముం దనకుఁ ♦ గొంకక వీడిన యామహాత్ము దు
ర్గుణుఁడయి కాన నుండుటకుఁ ♦ గూడ సహింపక యెత్తె ఁజెల్లరే! ౯౮౪

చ॥ యతులకుఁజుట్టమై యడవు ♦ లందు వసించు మదగ్రజుండు స
న్మతి మది నొచ్చునో యనుచు ♦ నాయెద జంకెడిఁగాని లేనిచో
శిత విశిఖాగ్ని చే నివురఁ ♦ జేయనె సైన్యసముద్ర సప్తకం
బితవగు లేత పైఁ కు పసి ♦ కిమ్మగ నబ్బిన చంద మేర్పడ్? ౯౮౫

తే॥ జెట్టివిలుకాఁడు రాముని ♦ చెలిమికాఁడు, గుహుఁడుమూఁకతోనిట్లువా ♦ క్రుచ్చుచుండఁ
గని సుమంత్రుండు సింహసం ♦ వానను భరతుఁ, జేరి మెల్లన నిట్లని ♦ చెప్పఁదొడఁగె.

సీ॥ ఈగంగ యీరుదరు ♦ లెలమి నేలెడివాఁడు, మగయేనుఁగుంబోలు ♦ మాబలుండు
లెక్కయిడఁగ రాని ♦ పెక్కునావలవాఁడు, రామ చంద్రున కతి ♦ ప్రాణ హితుఁడు
సాయుధ వాహినీ ♦ బలరాశిగలవాఁడు, గుహుఁడను ఖ్యాతి ♦ కుదురు వాఁడు
శైలబలుఁడు కరు ♦ ణాళుండు చీఁకటి, ముద్దఁ బోలినమేని ♦ ముకువవాఁడు

తే॥ నీవు చనుదారి కెదురయి ♦ నిలిచి నాఁడు, నిన్ను చూడఁ దలఁచినాఁడు ♦ నిర్మలాత్మ!
బలము నండెల్లఁ గాంచిన ♦ బోహువ్రులును, నీలనీరద తనుకాంతి ♦ నెగడు సుభగ!

తే॥ పితృసముని సుమంత్రునిపల్కు ♦ విన్న యంత, నలరి యనఘుండు రాముని ♦ యంతరంగ
హితుఁడ యగునేని ననుచూడ ♦ నేగుదెంచు, మునుపె నేఁబోయి కాంచెద ♦ ననుచు లేచి

తే॥ తమ్ముతో మది నుబుకు ప్రే ♦ మమ్ముతోడ, వెలలి సురనది దరిఁజేరి ♦ నిలుచుభరతు
గుహుఁడు గని వానివేషంబు ♦ గూడఁగాంచి, చెన్ను చెడిన మోమరసి ని ♦ శ్చేష్టుఁడయ్య

ఉ॥ నారలఁగాంచి మేనిపయి ♦ నం గడు నిండిన ధూళిఁ గాంచి పైఁ
జారు తరాస్య బింబము కృ ♦ శత్వమునఁ జిగి పోక గాంచి యా
తీరు నిజంబుగాఁ గరుణ ♦ దేవత రూపును పోలఁగాంచి పెం
పారిన విల్లు జాతి పడ ♦ నట్టులె నిల్చెను జాతి బొమ్మనాఁ. ౯౪౦

చ॥ పురుష వరేణ్యుఁడౌ భరత ♦ భూభుఁడుఁ రఘురాము పోలికఁ
బరఁగుచు నున్న వాఁడతని ♦ ప్రక్కనె నిల్చెను తమ్ము లక్ష్మణుం
దొరసిన వాఁడు వెక్కసపు ♦ దుఃఖ భరంబున కంతులేదు శ్రీ
ధరణిజభర్త తమ్ములును ♦ తప్పు లొనర్పఁ దలంపఁ బోదురే?

ఉ॥ తాపము నొందువాఁడు మదిఁ ♦ దాఁపని ప్రేమగలాఁడు రాముఁ బో
లాపసి వేషముం దనరఁ ♦ దాల్చిన వాఁడగు కైక పుత్త్రి ను
ద్దీపిత భావమెల్ల మఱి ♦ తేట పడం గని వత్తు నుండుఁడీ
యోపికఁ ద్రోవఁ గాచి యని ♦ యోధుల కాజ్ఞయొసంగి యంతటన్.

చ॥ కల మొకఁడెక్కవచ్చి రఘు ♦ కాంతుని దిక్కుఁ బ్రమస్కరించు నా
యలఘుని చేరి మ్రొక్క నన ♦ ఘూత్కృల శీర్షహృదంతరంబులం
జెలఁగు యశస్కుఁడున్ విధియుఁ ♦ జేతులు మోడ్పఁగఁ దగ్గ యాతఁడున్
దలిరిచి కౌఁగిలించికొనఁ ♦ దండ్రికి మించిన కూర్మి తోడుతన్. 313

తే॥ భరతుఁ గాంచి గుహుండు నీ♦వచ్చు హేతు, వేమి? యం చెఱఁగండను మాము♦హీశధర్మ
మందు నుండి తొలంగె మా♦యయ్య దానిఁ, బాప రాముఁ దోడ్కొనిపోవ♦వత్తువనుడు
తే॥ బసరసవ్వార్త వినిగుహుం♦డూర్పుపుచ్చి, యుత్సుకతఁ బొంగఁ బూరించి♦యుర్వ్రాలి
మరల భరతుని యడుగు దా♦మరలఁదనదు, హస్తములఁ బట్టియిట్లని♦ప్రస్తుతించె.

చ॥ నిమల యశోవిశాల! తలి ♦ వేఁడఁగఁ దండ్రి యొసంగఁ బాపకా
ర్యము వలె రాజ్యముఁ విడిచి ♦ యూనవమందున దైన్యమంది యీ
క్రమమున రాముఁ దోడుకొని ♦ క్రమ్మఱి నేగఁగ వచ్చు నీదు శీ
లము గన వేయి రాములు తొ♦లఁకిన నీ సము లౌదురే మహిన్? 314

ఉ॥ ఉత్తమశీలమే భుజ బ ♦ లోన్నతి గాఁగల ధీర! నీమహా
చిత్తవిశుద్ధి బోయ తెగఁ ♦ జెందిన నే వినుతింప నౌనె? రా
ట్సత్తమ సంస్తుతంబగు ప్ర ♦ శస్త దినేశ కులేశ కీర్తి లో
కోత్తున ఘ్రింగి నాఁడవు ప్ర ♦ ధానుఁడు తక్కటి కాంతులంబలెన్. 315

మ॥ అని పల్కాడి గుహుండు కైకసుతుపై ♦ సత్యంత సౌహార్దముం
గొనియెన్ ధారణి నెవ్వరాతని యెడం ♦ గూర్మిం బ్రమోదించి యుం
చని వారల్? మది నూహకే యరిది యీ ♦ సచ్ఛీలమే హేతువై
చనుఁగాదా? యట రాముపై గుహునకున్ ♦ సంగాతముఁ వర్ధిలెన్. 316

మ॥ కరుణాశీలుఁడు కైకపట్టి యతనిన్ ♦ గౌరవ్య భావంబుతో
నిరవారం గని యన్న యాస్థలమునం ♦ దెచ్చోట నాఁడుండె నే

కరణిఁ నిచ్చె వచింపుమా? యనుడు నో ♦ కాకుత్స్థ వర్యా! యిదే
యరయఁ రమ్మని తోడి తెచ్చె గుహుఁడ ♦త్యంత ప్రమోదంబునన్. ౬౫౯

మ॥ భరతుం డయ్యెడఁ బండ్రెసఁ దృణ త ♦ ల్పంబంది యారేయి భా
స్కరవంశాంబుధి చంద్రముండు నిదురం ♦ గావించుటం గాంచి దు
ర్భర దుఃఖంబునఁ దత్తళించి ధరపై ♦ వ్రాలెఁ మహా భూజ ము
ద్ధుర వాతాహతిఁ గూలు చందమునఁదా♦దోదూయ మానాంగుఁడై. ౬౬౦

శా॥ ఈపాపాత్ముఁడు పుట్టు హేతువున నీ ♦ కోపాటు కై కేయిచే
నాపాదిల్లిన దంచు విన్నపుడు కా ♦ యల్ మూలముల్ మెక్కి-ని
శ్చాపల్యంబున నిందు కూరుకుట లేఁ ♦ చం గాంచు-చో నిప్పుడున్
దీపొ ప్రాణము వీడకుంటి నిఁక బృ ♦ థ్వీ భారముం దాల్పనో? ౬౬౧

తే॥ తమ్ముఁడా! అన్ననిద్రించు ♦ తలమిడైనఁ, గూర్మిచే భోగ భాగ్యము♦ల్గూలఁ ద్రోచి
వెంట వచ్చిన యూర్మిళా♦పిభుఁడు రాత్రి,గడపె నెచ్చటఁ గాన్పింపఁ♦గదవెయనుడు.

తే॥ సీతయును రాముఁడిచట న ♦ సించి నిద్ర, సేయ నచ్చట విలు దాల్చు ♦చేతితోడ
వేఁడినిట్టూర్పుతో తెప్ప ♦ వేయకుండ, నిలిచి తెలవాఁకు దాఁకఁదా♦నలఁగుచుండె

చ॥ అన విని మాండవీ పతి గు ♦ హాఖ్యున కిట్లను తమ్ముఁలంచుఁ బు
ట్టిన ముగురందు నొక్కఁడ ఘ ♦ టించితి నంతము లేని నేగి నా
యనుజుఁడు దానిఁ దీర్ప స్వసు ♦ ఖావలి వీడుచు నెంటనేగె భూ
మిని కడుఁ బ్రేమకుం గలదె ♦ మేరయు? నాబ్రదు కేల కాల్పనే? ౬౬౨

చ॥ అని యట నాఁడు ధూళిపయి ♦ నంగముఁ జేర్చి పులిందరాజ! ది
వ్యపదిని దాఁటుఁ జేసిన న ♦ నంత నిరంతర చింత దీర్చి రా
ముని కడుఁ జేర్చి యాపదను ♦ పూర్తిగఁ బాపిన పుణ్యమూర్తిపొ
దని భరతుండు కోరుటయు ♦ నాతఁడు సమ్మతిఁ జూసి యంతటన్. ౬౬౩

చ॥ సరియని బోయఁజేఁడు తన ♦ సంగడికాండ్రను చేరఁ జేరి మీ
రురవడి నేగి యోడల మ ♦ హోన్నతి నాయిత పర్చి తెండనన్
హరు రజతాద్రి రామ విభు ♦ హస్త విభంజిత మేరు శైలమున్
నర తురగేంద్రు పుష్పకము ♦ నాఁ బలు రూపుల నొప్పు నావలున్. ౬౬౪

చ॥ ఆవలి వారి నీవలికి ♦ నావలి కీవలి వారిఁ జేర్చుటన్
దేవ మహీతలంబులకుఁ ♦ దేఁకువ జీవులఁ జేర్చు పుణ్యసా
పావలి నాఁగఁ జెల్వాలు యొ ♦ యారపు యూఁపముఁ బోలి యొత్తుగా
నావలు చేరె నందముగ ♦ నాకనదీ జలమెల్ల నాడుచున్. ౬౬౫

క। భరతుని గని గుహుఁడిట్లను, నరవర! లెక్కకును మీఱు ♦ నౌకలు వచ్చెన్
బరికింపుఁడన్న నతఁడును, త్వర నెక్కింపుఁడని తన ప్ర ♦ ధానికిఁ దెలుపన్. ౯౬౮

ఉ॥ ఏపగు నాజ్ఞ నౌదల వ ♦ హించి సుమంత్రుఁడు గుంపు గుంపుగా
నోపిన పద్ధతిం జలిపి ♦ యోడలఁ జేర్ప రథాశ్వ దంతి సే
నా పరివారముల్ మనుజ ♦ నాథులు బంధులు నెల్లవారు నీ
చీ పరిపాటి రత్నములు ♦ చిందు సురాపగ దాఁటి రయ్యెడన్. ౯౬౯

మ॥ విల యాంతంబున మేఘముల్ గదియఁగా ♦ వేలేచి గర్జాళితో
జలముల్ పూర్తిగఁ ద్రావఁ దోయధిని వ్రా ♦ ల్చ్రందంబునం బొందికన్
గలముల్ పెండెర కంబము ల్వోనర శీ ♦ ఘ్రంబేగు. నంగంబునన్
గలభంబుల్ పయికెత్తి హస్తముల గం ♦ గా వారి నీఁదె న్వడిన్. ౯౭౦

ఉ॥ సామజముల్ జలంబులను ♦ చప్పుడెసంగఁగ నీఁదు చుండ, ము
క్తామణులుల్ దరంబులు ను ♦ ద్గ్రరుషంబులు లేవఁ ద్రోవఁ బ్రో
ద్యీమ మహోబ్ధి తోయమును ♦ దివ్య నదింజొర, దేవ గంగయున్
రాముని చూచు కౌతుక భ ♦ రంబుననో వడి దాఁటెఁ గూలమున్. ౯౭౧

చ॥ ఘనమగు తేరులందలి యు - గంధర చక్ర యుగానుకర్షముల్
పనివడి యట్ల మాదిగ న - వస్కరముల్ విడఁదీసి వానికిం
బనుపడఁ బూన్చు గుఱ్ఱములఁ - బట్టుగ నావలఁ బంపినారు చ
చ్చిన పిదపన్ శరీరములఁ ♦ జేర్చెడు కర్మములం బలె న్వడిన్. ౯౭౨

తే॥ పాలముద్ద శరీరముల్, భయము ముద్ద, మనసు, కరువలి ముద్ద కా ♦ ళ్లను గలట్టి
పవన జవన తురంగముల్ - బయలుదేఱ, నడకఁ జొఱ ముద్ద నాఁదగు ♦ నావలందు

తే। కలుకు లెదురెదు రయి యొత్తు - గాఁగఁజేరి, కానవచ్చుటచే భద్ర ♦ గజ చయంబు
లొండొకటిఁగ్రుమ్మరిలువఁగా♦నోప్పుమీఱు,దంతములభంగినుబ్బెన ♦ స్తనములొప్పె

తే॥ ఉత్తరీయములం బోలి ♦ యొత్తుగాఁగ, నలలులేవ దిగిన మద ♦ హస్తి నికర
శిరములం గుంభ వరములు ♦ చెలఁగెఁ జూడ, జాహ్నవీ స్తనములఁబోలి♦జానుమీఱి

చ॥ ఉరవడి నావలేగు నెడ ♦ నొక్కటి నొక్కటి దాఁకఁ గోమలుల్
కరము మనఃకలంకముఁ ♦ గాతరలై యిరువంకఁజూడ, దు
ర్భరమగు విభ్రమంబున, శ ♦ రంబులు త్రోవఁ జలించి భీతిమై
నుఱుకుచుఁద్రుళ్లు వాలుగల - యొప్పు వహించెను వారి చూడుకుల్

చ చెరచెర రెంకు ప్రక్కలను ♦ చేరికఁ దెడ్డఁ గదల్పఁ లేచు తుం
పరలు వరాంగనా మృదుల ♦ వస్త్రములం దడుపంగఁ దోరపుం

బిఱుఁదుల కాంతు లుట్టి పడి ♦ వెల్వడ, డెందములందు కుంది ము
చ్చిరి తల వ్రాల్చు వీరులకుఁ - జింత రవంత తొలంగె నత్తటిన్

శా॥ ఈ తీరంబునఁగల్గు వాహినులఁ బై ♦ నెక్కించి కొంపోయి వే
యూ తీరంబున డించి క్రమ్మటిలు శూ ♦ న్యంబైన నౌకావళుల్
దాతృత్వం బటుమోక యిచ్చి మతియున్ ♦ దానంబు సేయంగ సం
ప్రీతి రత్న నివాసుఁ జేరెడి ఘున ♦ శ్రేణి విడంబించెడిన్.

ఉ॥ నమ్మిలి యీఁకలందనరి ♦ నల్లని ధూపము వోలె నాడు పొం
గమ్మగు కాఁడ లయ్యెడలఁ ♦ గంబములం బలె నిల్వ నాఁ జము
త్యమ్ముల జంపు లుల్లసిల ♦ నల్ల ల నాడెడి నల్ల కెక్కెముల్
క్రమ్మిన చాపలంబలె వి ♦ రాజిల నావలు వోయె నల్లనన్. ౯౭

సీ॥ గంగ యాకాశంబు♦గాఁగఁ జిందిన ముత్తె, ములు విరాజిలు బుుఁజు ♦ ములుగ నొప్ప
జెందమ్ములం బోలు ♦ నందంపు మోముల, మించుఁబోఁడులు పయ ♦నించునాన
లెలమి జలము లాడి ♦ బృందారకాంగనల్, గమనించు సుర విమా♦నములఁ బోలె
తుంపురుల్ లేవఁగాఁ - ద్రోచు తెడ్డుగుల, వలెఁ గానరాఁ జెల్వా♦లలరు నౌక

తే॥ వారిపాదంబులును వెలి♦ వచ్చితోఁప, ప్రాణములు పొంది నడచెడు ♦ పగిది నొప్పె
సేనలును పౌరవరులును ♦ చేడియలును, గంగ వెనుకఁ బడఁగ సట్లు♦కడచినారు.౯౭౦

ఉ॥ తక్కువ జాతిచేత ఘటి ♦ తంబయి త్రోవఁగఁ బూను నావపై
నెక్కక కామ వేగమున ♦ నేపున మిన్నున ధూనివర్గముల్
చక్కన నేగె,నిక్కముగ ♦ సత్ఫల మిచ్చెడు కృత్య మొక్కఁడే
నెక్కడ నేనియుం గలడె ♦ యిద్ధ తలంబున కంటె నిద్ధరన్?. ౯౭౧

చ॥ సుడులు గలట్టి వెల్లువలఁ ♦ జొప్పిలు గంగను దాఁటి యెల్లరున్
దొడరికఁ దీరముం గదియ ♦ దుర్ధన వాంఛలు నించలంబులున్
విడిచి ప్రభుత్వముం జరపు ♦ వీరుల కీర్తులఁ గ్రిందు చేసి యీ
పుడమి మహోన్నత స్థితిని ♦ పొందిన యా భరతుండు చెచ్చెరన్.

తే॥ అనుపమగుణశత్రుఘ్నుఁడు♦ జననులునును, మంత్రుఁడును గుహుఁడొక్కఁగా♦ మాన్యుఁ
భరతుఁడొక్కన యంతనా♦ పడస నడవ, సాగఁడెడ్లను కాళ్లతో ♦ సత్వరమున. [డైన

సీ॥ బాంధవుల్ దేవతల్ ♦ ప్రణతులై సేవించు ♦ కోసలేంద్రాత్మజన్ ♦ గుహుఁడు గాంచి
యీమె యెవ్వరి తల్లి ♦ యెఱిఁగింపఁ దగునన, భరతుఁడిట్లను వేని ♦ వాకిలికడ
రాజులు మనవికై ♦ రహిఁగాచి యుందురా, దశరథేశ్వరు జ్యేష్ఠ ♦ దార యీమె
కమలజు నాభిని ♦ గన్న మహాత్మ్ముని, ఘున తనుఁ గడుపారఁ ♦ గన్నతల్లి

తే॥ భువన తారకమగు రామ ♦ భూరిఫలము, కడఁక జగముల కొసఁగిన ♦ కల్పతరువు
అతనిఁ గనుటచే నొందు భా♦గ్యంబదెల్ల, నేను జనియించుకతమున♦నీఁగికొనియె. ౯౭౪

తే॥ అనుడు గుహుఁడామె యడుగుల♦నడలిపడఁగ, వత్సముంబాయు గోవునా♦వనరుదేవి
యీతఁడెవఁడనమాయన్న ♦హితుఁడుమాకు, నన్న గుహుఁడనిభరతుఁడా♦యమకుఁదెలుప

ఉ॥ నాయనలార! దుఃఖమున ♦ ణంపుమ సత్య పరాక్రముండు భో ౯౭౫
గాయతనంబు రాజ్యరమ ♦ సందక కానకు నేగు చెన్న మే
లే యెసరం గతంబయిన ♦ దింక మహామతిఁ గూడి యేవ్రక
త్యాయత భూమి నేలు కొనుఁ ♦ డర్మిలి నొద్దికఁ జాలకాలముల్. ౯౭౬

చ॥ అనుడు సుమిత్రఁగాఁచి గుహుఁ ♦ డల్లన నిట్లనుఁ బ్రేమపూర్ణయై
జనని నిగూర్చి పల్కుమనఁ ♦ జక్కటి వీడని చక్రవర్తి కొ
ప్పిన కడగొట్టు భార్య రఘు ♦ వీరుని సన్నిధి పాయకుండు నా
యనుజుని కన్నతల్లి సుగు ♦ ణాలయ యంచు నతండు దెల్పఁగన్. ౯౭౭

చ॥ తనపతిఁ గాటికంపి కుఁ ♦ థంబునఁ బుత్రుఁడు దుఃఖ వార్ధిలో
మునుఁగఁగ రాఘవుండు వన ♦ ముం జొర విష్ణువు గొల్చు లోకముల్
తనమది నున్న క్రౌర్యమునఁ ♦ దక్కగ గొల్చిన కైకఁ జూపి యీ
జననిని గూర్చి పల్కుమనఁ ♦ జయ్యన నా భరత ప్రభుం డనున్. ౯౭౮

ఉ॥ దొడ్డగు నెంజిలిక భువికిఁ ♦ దుందుడు కొప్పఁగ గూర్చి నిందయ
బిడ్డను పెంచుతల్లి పృథ ♦ వీస్థలి ప్రాణములేని పోల్కిఁ బే
రెడ్డఁ దపించుచుండ లవ ♦ మేని యలందురు చిన్నె లేని యీ
వెడ్డరి యెవ్వరో యెఱుఁగ ♦ వే? ననుగన్న మహాత్ముఁ రాలగున్. ౯౭౯

చ॥ అనియతఁ డాడు పల్కువిని ♦ యగ్గుహుఁడంతట వారికిం గ్రమం
బునఁ దనమేల్మి కేగ్మగిచి ♦ మ్రొక్కెను హంసి యొకండు తెక్కలన్
గొనక జలంబు నీఁది దరి ♦ గొన్న వితంబున ద్రోణియుం దరిన్
గొనకొని చేరె జాహ్నవికిఁ ♦ గూరిమిఁ జేతులు మోడ్చి రందఱున్ ౯౮౦

తే॥ దిగిన జనులు పువ్వురు ♦ తీరమందు, పల్లకీ లెక్కిచనఁగ నా ♦ భరతుఁడపుడు
క్రొత్త కన్నీటివెల్వలఁ ♦ జిత్తభార, మడఁగఁ గాల్నడ గుహునితో ♦ నడచి నడచి

తే॥ కర్మ భరము జ్ఞానాగ్నిచేఁ ♦ గాల్చివైచు, వర్తబలుండగు మునిభర ♦ ద్వాజువనము
చేరె నమ్మని వారల ♦ తీరుగాంచి, వృద్ధయతులతో నక్కడ ♦ కెదురు వచ్చె. ౯౮౨

౧౨ పాదుకా పటలము. (౧౪౧)

క॥ అరుదెంచిన యతివరుఁగని, భరతుఁడు తండ్రివలె నెంచి ♦ ప్రణతియొనర్చి
హారుఁ బోలిన యమ్మునియును, భరతుని దీవించెఁ బుత్రి ♦ వాత్సల్యమునన్. ౯౮౩

క॥ భరతా! నీకుం జేరిన, ధరణిఁ గిరీటము ధరించి ♦ తాత్పర్యమునఁ
భరియింపక నారలు జడ, లిరవుగ ధరియించి రాఁగ ♦ నేమి కతంబౌ?. ౯౯౨

క॥ అనుడు మన మెరియఁగినుకను, మునివరుఁగని ప్రాజ్ఞతిలక! మొట్టమొదట ని
ట్లనువగు పనియెనరుపలే, దనుటయు మిము బోఁటివారి ♦ కర్హ్యామె చెపుఁడీ!. ౯౯౪

మ॥ శ్రుతి శీర్షప్రతిపాదితాంఘ్రి యుగుఁడై ♦ శోభిల్లు శ్రీరామ భూ
పతికిం దమ్ముఁడనై నెఱిఁక విడిచి భూ ♦ భారంబుఁ గైకొందునే?
యతఁడే వెనుకకు వచ్చి రాజ్యము ప్రియం ♦ బార్థం గొనండేని ని
శ్చిత బుద్ధిఁ వనులంద యన్నకడ ని ♦ శ్చింతం బ్రవర్తించెదన్. ౯౯౬

క॥ ఆపలుకు భరతుఁ డాడఁగఁ, దాపస వరతనువు లుబ్బెఁ ♦ దన్మానసముల్
ప్రాపిత హరిచందన కృత, లేపమ్మునఁబోలె మోద ♦ లీలలఁ దేలెన్. ౯౯౮

క॥ మునుకొను నెనరున భరతుని, తన శుద్ధ కుటీరమునకుఁ ♦ దతమతిఁ గొని యమ్మ
మ్మని సేనకు విందులు పం, బిన వేడ్కఁ గొనర్తు ననుచు ♦ వేలిమి చేసెన్. ౯౯౯

క॥ తలఁచిన యంతన దివియును, లలిత గతి న్నిలిచె జనము ♦ లకు వేఱొక పు
ట్టొలసిన గతి తమ ముందటి, నెలవు మఱువ సుఖ జలధి ము ♦ నింగిరి వారల్. ౯౯౯

తే॥ చెడని ధర్మ ఫలంబులఁ ♦ బడయువార, లంచు రంభాదు లెదు రేగు♦ దెంచి పొగడి
యిందు మండలములఁ బోలి♦యెసకమెసఁగు, సౌధములకుఁ గొంపోయిరి♦సకలజనుల

తే॥ గందవొడి మేనఁగూర్మిన ♦ లందినారు, విన్నువాఁకలో మున్కఁగా ♦ వించినారు
శిరములం గల్ప సుమములఁ ♦ జెరివినారు, సుమములంబోలు వల్వలఁ ♦ జుట్టినారు

తే॥ కుసుమ లత కూనలం బలెఁ♦గునిసి నిలిచి, సుందరాంగులు నగలిచ్చి ♦ సొగసుచేసి
యెనర దేవ రాజాను పీ♦ యూష కల్ప, మైన యోగిరములు వెట్టి ♦ యలరఁజేసి

తే॥ హంస కేకి తూలిక లెఱ్ఱ ♦ నైన పత్తి, తెల్లదూది బూరుగదూది ♦ తీర్చిచేయు
పట్టుసెజ్జల హరిణుల ♦ పగిది దేవ, వనితలు పరుండ నెల్లరు ♦ కునికినారు. ౧౦౦౩

తే॥ ఏలికలు మొదలుగఁ బల్ల ♦ కీలు మోచు, వారివఱకుఁ గ్రమంబుగా ♦ గారవమున
మహిమ నొందిన విబుధుల ♦ మాడ్కినుపచ, రించి వారి యెడఁద లల ♦రించినారు

తే॥ అటులు రంభాదులైన బిం ♦ బాధరలును, వారియాజ్ఞల దాసుల ♦ వలె నొనర్ప
భరతుతోవచ్చుకాంతలు♦ భవ్యమైన, దివ్య భోగంబులంది సం♦తృప్తిఁ గొనిరి.౧౦౦౪

తే॥ నందనవన నవ ప్రసూ ♦ నములతావి, గొనుచు నంధులు కేఱూఁత ♦ గొని చరించు
కరణి నచ్చటి పిల్లతె ♦ మ్మెరలు పొలసె, సకలజనముల మనములు ♦ సంతసింప.

తే॥ క్షౌద్రమెక్కువ కలిపిన ♦ కబళములను, లేఁత వరియాకురాసి గ ♦ ల్పించి కల్ప
కంబు లొనఁగ భుజించెను♦గజచయంబు,మదజలముద్రావిమధుపము♦ల్మదముగొనఁగ

తే॥ నరక బాధలఁ దొలఁగించు ♦ గురుతగలుగు, నీరముల వారణంబు లిం♦పారఁద్రావె
పచ్చఁజా లేత కాంతులు - పరిఢవిల్లఁ, బెరుఁగు కసవుఁదురంగముల్ ♦ వేడ్క-మేసె.

క॥ అందఱు నారీతిగ బలు, నిందుల సురభోగ మనుభ ♦ వించిరి భరతుం
డందలి కాయల దుంపలఁ, బొంది యొడలు ధూళి నునిచి ♦ పోఁగడపె నిసిన్

తే॥ తెలివిగలుగు-చో వీడెడు♦కలయుఁ బోలె,నమ్మహాభోగములు పూర్తి♦యగుడుఁబుణ్య
ఫలము పొందిన జీవి క♦ వ్వలి నిధాప్తి, కరణి నిరులు తొలంగఁగఁ ♦ దరణి పుట్టె

తే॥ త్రికర ణైక్యంబుగాఁ బాడి ♦ తిరిచేయ, కుండు జీవికి వలె భోగ ♦ యుక్తిమాఱె
సురపదచ్యుతులై భువిఁ♦ జొచ్చువారి, వలెనె వారలు పూర్వభా♦వములఁగనిరింగి

తే॥ నాఁటి యుదయానఁ బెనుత్రోవ♦నడచుసేనఁ, గాంచి దివ్యులు వననిధి ♦ గాదుభరతు
సైన్యమని యెన్ననయ్యది ♦ శైలవనము, లెల్లదుక్కిఁగా మరుభూమి♦యెల్లఁజేరె

క। పెరిఁగిన రజమున మఱిఁగిన, తరణియు శీతకరుఁడగుచుఁ ♦ దాపము వీడెన్
కరుల మదజలము నడవం, బొరయని రొంపియయి యెడరు ♦ పొలముగమాఱెన్.

క॥ రాజులతెల్లని గొడుగులు, రాజిలె గురుతరుల నీడ - ప్రాపిన కరణిన్
రాఁజుకొను గులక రాల్గల, యూజగ మరు భూమి పంది♦రై యొప్పెసఁగెన్.ఁంగర

తే॥ అధికరాజ్య సంపద గొను - మంచుజనని, పలుక నొందిన కినుక య ♦ గ్గలముగాఁగ
మొగమెఱుపు మేనునల్లనౌ-పుణ్యఁగాంచి, ప్రేమఁ గరఁగి యెండిన తరు-వితతి ననిచె

తే॥ జీవముల కంటె గొప్పది ♦ శీలమనుచు, సత్యవాక్కై మరణించు ♦ జన వరేణ్య
దడము క్రూరమానెడరుఁ గే ♦ దారమట్లు, దాఁటి చిత్రకూట శిఖరిఁ♦దటిసె నంత.

భరతుని సైన్యమును కని లక్ష్మణుఁడు కోపించుట

సీ॥ అధిక భూరజమున♦శ్వాదులు రథములు, కోపానఁ జెలరేఁగు - కుంభిచయము
కలిగించు రవమును ♦ కాల్బలంబుల కల, కలమును విని గొప్ప - బలమె యనుచు
నేల యుబికి లేచు - పోలికఁజనునొక్క, శైలాగ్ర మెక్కి ల♦ క్ష్మణుఁడు చూచి
యిల శాశ్వతంబుగా - నేల నిచ్చించి దు, రాశచే దుర్బుద్ధి - యడర నిట్లు

తే॥ భరతుఁడే కూర్చుకొని సేన - పరశురాము, గెలుచు జోదుపై దాడి సా-గించెననుచుఁ
గ్రుద్ధుఁడై శిఖరంబు ను♦గ్గుగను ద్రొక్కి, దుమికి వడి నన్నయొద్దకుఁ♦దొడరివచ్చి

చ॥ భరతుఁడు తోడఁబుట్టువను ♦ పాటియు నెంచక గొప్పసేనతో
నురవడి దాఁక వచ్చెనని ♦ యొత్తిన కిక్కఁ గటారి చెక్కి-తొం
దొరగ ధనుస్సు నెత్తికొని ♦ తూణముఁ దాలిచి యన్న పాద పం
కరుహములఁ భజించి పలు ♦ కం దొడఁగెఁ మది తత్తఱింపఁగన్.ఁంగ

చ॥ ఇహపర సౌఖ్యముల్ విడిన ♦ యీ భరతోద్ధుర బాహుశక్తియున్
సహచర సైన్య సత్త్వమును ♦ సత్యపరాక్రమ! నీదు తమ్ముని
స్నహన మహా సహా రు బల ♦ సంపదయున్ ముదమారఁ జూడు దు
స్సహతర కష్టము ల్దొలఁగి ♦ నంతస మందెదు నేఁడు రాఘవా! ౧౦౧

ఉ॥ పీనుఁగు పెంట చేసి యటఁ ♦ ద్రెర్చిన తుంగ మతంగజంబుల
జాను తొఱంగి పడ్డ రథ ♦ సంఘముఁ ద్రేవులు చిందఁ గూలు నీ
సేనల నుడ్డుగుడ్చి తెగి ♦ చిందఱ వందఱ యైన తేజుల
మానగు రక్త వాహినుల ♦ మానక చూచెదు గాక రాఘవా! ౧౦౨

చ॥ తళతళ లొప్పు తూపు లడి ♦ దంబుల చేతుల బొందడంబులం
దళమగు మొమ్ములం దొలిచి ♦ దద్దఱు ప్రాణము తోడ వీఁపునం
గళచెడ డుస్సి రక్తము ము ♦ ఖంబుల నొప్పక వెల్ల దిక్కులన్
కళవళ మంద నేచుటలు ♦ గాంచెదు గాక ప్రసన్న రాఘవా! ౧౦౩

చ॥ జవన తురంగముల్ కెరల - స్యందన హాటక శృంగ పంక్తులం
దవిరళమై పిశాచము ల - హంకృతి నార్చుచు వ్రీలు కేడెముల్
దవిలి ధరించి హస్తములు ♦ దట్టుచుఁ బాటలు పాడు చాడుచున్
జవి గొన నల్లఁ ద్రావి కడు - జంపునఁ ద్రేర్చుట చూడు రాఘవా! ౧౦౪

తే॥ భరతు సేనా మహీజంబు - పాదుతోడఁ, ద్రుటిని పేరు లేకుండఁగఁ - ద్రుంచి వైవ
స్వర్గ పృష్ఠంబు వెఱుగ స్వ-భార మ్మొగ, ధాత్రి యూఱట గొనుటయుఁ-దవిలి కనుము

చ॥ ఎనసిన రక్త వాహినుల - నీఁదుటచే నొడలెల్ల నైన శా
కినులును ప్రేత భూత తతి ♦ గిట్టి కబంధములున్ సమస్త ప
ట్టనములు నీ కరంబుల న ♦ ర్థంగిన వంచు సురావళిం బలెన్
గని మనమందు సంతసిలి ♦ గంతుట గాంచెదు గాక రాఘవా!. ౧౦౫

కం॥ కరులు హరులు బలియురు తెగ, నురవడిఁ ద్రవహించు రక్త ♦ ముదధిం గలియన్
శరధులు రక్త శరధులై, పెరయుటగని మనమునందు ♦ మో దింతు నృపా. ౧౦౬

చ॥ విఱుగ.శతాంగముల్ రథిక ♦ వీరులు చావఁగఁ గైదువుల్ చెడన్
దఱిగిన దంతి వాజి భట ♦ తండ శిరమ్ములు నంత్రపు ద్రూరువుల్
బరులు కరంబు లొ క్కొకటిఁ ♦ బాసి రణస్థలి ఘోర భూమిగాఁ
బఱపు మదీయ బాణముల ♦ పద్ధతి గాంచెదుగాక రాఘవా!. ౧౦౭

చ॥ మురువగు తొక్కలున్ గనక ♦ పుంఖములుం గల మచ్చరంబు ల
య్యిరువుర మొమ్ములం దొలిచి ♦ యిచ్చమెయిన్ గగన స్థలంబునన్

దిరిగెడు కంక గృధ్రములఁ ♦ దీయని విందొనరింపఁ బల్వఁగాఁ
దొరతొరఁ బృష్ఠభాగమున ♦ దుయ్యుట గాంచెదు గాక రాఘవా! ౧౦౨౭

చ॥ ఒక సకియందు మోహమున ♦ నుర్వర నొంచిన రాజు నాజ్ఞచే
వికలుఁడు పొందినట్టి పృథి ♦ వీస్థలి నేలుట వీడి యీర్ష్యిత
బ్రకటిత రీతి నన్నపయి ♦ వైరముతో నిట వచ్చినాఁడు నా
రకమున కేగు వాఁడిపుడు ♦ క్రన్నన నావలనన్ రఘూత్తమా! ౧౦౨౮

తే॥ పుడమివీడి కాననములఁ ♦ బొందునీకుఁ, గలుగు నాఁ దఁగని నిన్ను ♦ కన్నతల్లి
యడలుటం గాంచి మోదించి ♦ నట్టికైక, నేలఁబడి పొర్లి యేడ్చుట ♦ నేఁడుగనుము.

తే॥ ఒక్కత్రుటిలోనె యీ బల ♦ ముక్కడంచి, త్రిపురముల దహియించిన ♦ మృడుని భంగి
గ్రాలువాఁడ నటంచు ల ♦ క్ష్మణుఁడు పలుక, నల్ల నిట్లను జానకీ ♦ వల్లభుండు. ౧౦౩౦

ఉ॥ తమ్ముఁడ! నీ తలంపులకుఁ ♦ దగ్గ విధంబున సర్వలోక జా
లమ్ముఁ గలంగఁ జేయఁగఁ ద ♦ లంచితి విప్పుడు దానినాఁప శ
క్యమ్మొకొ? దానిఁగూర్చి యిఁక ♦ నాడుట కేమియు లేదు సావధా
నమ్మున విందుగాక యొక ♦ జ్ఞాన వికాస విధాన కార్యమున్. ౧౦౩౧

చ॥ జగముబలంబు మెల్చిన భు - జంబులు గల్గిన వీర! సుస్థిరం
బుగ మసవంశ జాతులగు ♦ పుణ్యుల లెక్కిడ శక్యమౌనె? యీ
సుగుణుల నొక్కరేని తమ ♦ సూనృత ధర్మములం ద్యజించిరే?
నిగమ హిత ప్రకారములు - నేర్చిన యీభరతుండు దుష్టుఁడే? ౧౦౩౩

చ॥ హితమతి సత్యవాక్యుఁడగు ♦ నీతఁడొసర్చు సమస్త కార్యముల్
శ్రుతి హితములె; రుద్ధములు ♦ చొచ్చుట గానము; నీవు నాయెడన్
మితి చెడనుంచు ప్రేమమున ♦ మించి పరాయరిసింపకుంటి నై
స్వీతమునఁ బూజ్యచేయఁ గ్రుధ ♦ వెంచిన దెందము సత్కృతమ్ములన్?

ఉ॥ అడిగెవొ వన్నయను ♦ నర్మిలి నాయెడ కేగుదెంచుచు
న్నాఁడు సమస్తభూతలము ♦ నాకొసఁగన్ మది నిశ్చయించి యు
న్నాఁడిది నీ వెఱుంగకపు ♦ బంబుగఁ బోఁగ నెత్తినచ్చుచు
న్నాఁడని యెంచుటల్ మతి కొ ♦ నందగు పద్ధతి యౌనె? తమ్ముఁడా!

క॥ భరతుఁడు నేలను నేనల, సిరి నొసఁగి చుమాపణంబు ♦ సేయఁగఁగోరన్
బరిణతి వచ్చె ననుట విడి, యిరవుగఁ బోకంగ ననుము - నెంచుట తగునే? ౧౦౩౪

తే॥ తెలియుమా సద్గుణంబను ♦ తేరి చీల, ధర్మమూర్తి భరతు నిట్లు ♦ తలఁపఁదగునె?
యిచ్చటికిఁ నన్నుఁ జూడనే ♦ వచ్చువాఁడు, పిదపఁ దెలియంగఁ గలనిది ♦ వినుతసుగుణ!

భరతుఁడు రాముని డాయ వచ్చుట.

తే॥ రాముఁడిట్టులు తమ్ము నూ ♦ రార్చు చుండ, భరతుఁడచ్చట సేన ♦ వ్వలనె నిలిపి
తన్ను వీడని యనుజుతో ♦ దగ్గఱించి, యన్నస్థితిఁ గాంచె నుమ్మల ♦ మధికరింప. ౧౦౩౭

ఉ॥ దోయిలి గూర్చు హస్తముల ♦ తో వసివాడి కృశించు మేనితోఁ
బాయని దుఃఖవేధ జిగి ♦ వాసిన కన్నులతో జటాలితో
వ్రాయఁగ రాని దుఃఖమయ ♦ భావముతో నొక నారచీరతో
దాయఁగ వచ్చు నా భర్తుఁ ♦ దప్పక రాముఁడు కాంచెఁ బూర్తిగన్. ౧౦౩౮

తే॥ లక్ష్మణా! యిటు రమ్ము బ ♦ లంబు గలుగు, భరతు సంగర యోగ్య రూ ♦ పంబుఁ గంటె!
యనుడుఁ దమ్ముఁడు నాతని ♦ నట్టె చూచి, వ్రూనుపడి నిల్చెఁ గన్నీటి ♦ వానతోడ.

తే॥ తాను నిందించు పలుకులు ♦ తనదు కినుక, నెంచి సిగ్గిలి డెందంబు ♦ సంచలింప
వింటితో వేఁడి బాష్పముల్ ♦ పృథివిఁదోరఁగ, వాడిన మొగంబుతోఁ జిచ్చ ♦ వడుచునిలిచె

ఉ॥ న్యూనత లేకయుండఁ దప ♦ మున్నతిఁ జేసి ఫలంబు పొందుచో
భానుకులేశుఁడౌ మగనిఁ ♦ బాసి శుభంబులఁ బాసి శోకముం
బూని కృశించు రాజ్యరమ ♦ పూనిక నంపిన దూతవోలె మో
డ్పూనిన కేలుతో భరతుఁ ♦ డుత్కట దుఃఖము తోడ డగ్గఱెన్. ౧౦౪౧

తే॥ తటిసి మరణించు తండిరి ♦ వరసినట్లు, కాంచి తగవు దలంపక ♦ కరుణ వీడి
నీతి మానితి వనుచు మై ♦ నెలవు తప్పి, పాదములఁబడె హా! యను ♦ రోదనమున. ౧౦౪౨

తే॥ ఉసుఱు లున్నవో లేవో యం ♦ చూహసేయఁ, దగినతీరునఁగృంయించు ♦ తమ్ముఁగాంచి
నేత్ర కంజముల్ విడుచు క ♦ న్నీరు భరతు, జడల నించి పారలి కాఱ ♦ జడిమ నిలిచె

తే॥ ఆదిదేవుఁడు ధర్మంబు ♦ నలము పగిది, నెల్ల నీతుల కిల్లయి ♦ యెసఁగు రామ
వరుఁడు నిట్టూర్పుపుచ్చి బా ♦ ష్పములు వీఁపు, నం బడఁగఁ దమ్మునాలింగ ♦ నంబొనర్చె

క॥ అలమికొని యతని వేషము, పలుమఱు గమనించి యరసి ♦ వత్సా! జనకుం
డెలమిని సుఖముం బొందునె? యిల నేలునె? దుఃఖ మొంద ♦ నేలా? యనుడున్.

తే॥ అన్న! నీవియోగ వ్యాధి ♦ యలము కొనఁగఁ, గన్నకై క వరంబను ♦ కాలువలనఁ
దనకుఁ దగిన సత్యఁబును ♦ ధరణి నిలిపి, స్వర్గలోకంబు చేరెను ♦ జనకుఁ డనఁగ. ౧౦౪౬

మ॥ పరలోకంబునఁ జేరె నన్న పలుకుల్ ♦ బల్లెంబుఁ గాయంబులో
జొర దూటించిన యట్టులై చెవులలోఁ ♦ జొత్తెంచు మున్నే వెసన్
సురలోకోపరిలోక మేలఁదగు సు ♦ శ్లోకుండు హృన్నేత్రముల్
సురుఁగం గాలిపటంబు చుట్టు కరణిం ♦ జుట్టుక ధర బ్రాలుచున్. ౧౦౪౭

తే॥ మొదలు నఱికిన భూజంబు ♦ పుడమి వ్రాలు,సరణిఁ బడి పిడుగున కల్కి♦సర్పమువలె
తెలివి దప్పి యొకింతకుఁ ♦ దేఱి యూర్పు, పుచ్చి తపియించి యూఱక ♦పొగిలెనొగిలె

సీ॥ ఆఱని భానుకు ♦ లాలయ దీపమా! నిర్వ్యాజ గురు ధర్మ ♦ నిలయ! తండ్రి!
అరిమద గజసింహ ♦ మా! దయాలోల! యిం, కెవ్వరు సత్యంబు ♦ నేలు వారు?
మాకు దిక్కెవ్వరు? ♦ మఱి తేర్చువారేరు? మరణించితే యిట్లు ♦ మమ్ముపాసి
యెవ్వరి నింకఁ దం♦ డ్రీ! యనిపిల్తుము, తగునె యిందఱి వీడి ♦ తరల నీకు

తే॥ మేటి ఋశ్యశృంగునిచేత♦మేల్మి వేల్మి, యెనరఁ గాంచి ననుగాంచి ♦యుర్వియందు
కన్న గొప్ప ఫలంబేది? కడకుమమ్ము, వీడి యింపైన ప్రాణముల్ ♦ వీడుటొక్కొ?

తే॥ ప్రాణులకుమేలుసేయు దా♦ర్ఢ్యంబు గలుగు,భూమి భారము నేఁదాల్పఁ♦బొడమువిఘ్న
హేతు విదియొకో? నీయూరి ♦ యెగురఁగొట్టు, కాలుఁడై పుట్టితినె జగ♦మేలుకొఱకు?

తే॥ శంబరుం జంపి వజ్రికి ♦ స్వర్గమిచ్చు, పార్థివేంద్ర! పాలనము మా ♦ నశము చేసి
యింద్రియములు స్వవశముగా ♦ నెసఁగఁజేసె; తపము చేసిన విధమిదే ♦ తండ్రినీవు?.

ఉ॥ కోరఁగఁ దగ్గ పాలనము ♦ కోరిక నెల్లను వేఁడఁ బూని యీ
ధారణి కెల్ల దుఃఖమును ♦ దార్చిన యల్పుఁడ నైతి మృత్యువుం
గోరుట దక్కఁ బ్రాణములఁ ♦ గూరిమి వీడని మేను వెంచి యే
నేరి మొగంబు గాంచుటకు ♦ నింకను మేదిని నుండఁ గోరుటల్?

తే॥ కోసలము వీడి యడవి నీ ♦ కొడుకు చేరె, ననుచు విన్నంతనే దివి ♦ కరిగితి వఁట
తండ్రి! నీమృతి వినీయను ♦ తలరి తలరి, బ్రతికియే యున్న వాఁడను ♦ బ్రదుకుగోరి

ఉ॥ జానుగఁ బూర్ణ చంద్రుసకుఁ ♦ జల్లఁదనంబు నొసంగు లోకస
మ్మాన సితాతపత్రనృప! మానసము దివ్యుల కేని మాన్పఁగా
రాని బలం బుదారత తి ♦ రంబగు సత్యము నీతి ధర్మముల్
దోస యడంచు కొంచు నిటు ♦ తూఁటితె యెల్లర వీడి స్వర్గముల్?. గంభర

తే॥ ఇట్లు పలువిధముల నెలు ♦ గెత్తి యేడ్చు, రామ చంద్రుని తమ్ములు♦రాజ వరులు
చేరి లేపి పట్టుకొన వ ♦ సిష్ఠుఁ డంత, హిత మితోక్తుల నోదార్ప ♦ నెంచుటయును.

తే॥ తాపస శ్రేష్ఠులగు భర ♦ ద్వాజుఁడాది, మునులు నేడు దీవుల లోని ♦ మనుజవరులు
మంత్రులును సైన్యపతులు రా♦ మ ప్రభుఁజేర, వచ్చిరి మనంబులారట♦పడుచునుండ

తే॥ మఱియు రాఁదగు నెల్లరు ♦ మలసి వచ్చి, నిలువఁ బరితపించుచున్న♦నృపకుమారు
మోముఁగని బ్రహ్మసముఁడగు♦ మునివరుండు, వాక్యకోవిదుఁడీరీతి♦పలుకఁదొడఁగె.

చ॥ తతమతి సన్న్యసించుటయు ♦ ధర్మమొనర్చుట దక్కనెమ్మదిన్
బ్రతుకఁగ గోరు పుణ్యులకుఁ ♦ బ్రాపగు సాయమొకండు గల్గునే?

మృతియును పుట్టువుర్క సహ♦జమే కద! ప్రాణుల కెల్ల భూమిపై
శ్రుతి హితపారగుండవు వి ♦ శుద్ధ చరిత్రుండవుర్క స్మరింపవే?. ౧౦౫౮

తే॥ స్థిరములేని జన్మంబులు - దెలుపనేల? కోట్లకోలఁదిఁగూసవి కామ - కోపమోహ
దుఃఖసౌఖ్యములొందునీ-తోయమెఱిఁగి,యముఁదుదాక్షిణ్యయుక్తుఁడని.యసఁగదగునె

ఉ॥ పుట్టక మున్నె జీవములు ♦ పోవ జసించుట చూచుచుండమే?
పట్టగు విద్యకల్మి భుని ♦ భారము నర్వదివేల యేఁడు లి
ట్టట్టు చలింప కోర్చి నెల ♦ వారిన ధర్మము కీర్తి నించి యే
లిట్ట గతింప నిట్లు వగఁ♦దీల్పుడఁ బాడియె? రాజనఁదనా! ౧౦౬౦

తే॥ శీలమును ధర్మమును భువిఁ ♦ జెడక నిలిపి, శూలమును చక్రమును వాణి♦ లీలఁదాల్చి
మూల పురుషులై వెలయుము♦మూర్తులకును,కాలమను వలఁబడకుండఁ♦గావశంబె?

తే॥ ఇంద్రియంబుల కెఱుకయై♦యిలను వెలయు, నన్నిటికిని మూలంబులై ♦యమరుపంచ
భూతములు నొక్కయప్పుడు♦పొలియు నవియె,యనఁగ దీనికిఁ జింతింప♦నగునె చెప్పుమ?

తే॥ పూజ్యమగు పుణ్యమను నేయి ♦ పోసి కాల, మనెడి వత్తిడి నిన్నియను ♦ నగ్గిచేత
జీవితమను దీపము నుద్దె♦సించి నిలుపఁ, గారణములు రెండును తీఱ ♦ నాఱు టరుదె?

తే॥ ఈజగంబున దుఃఖమం ♦ దేమునింగి, యీజగంబున నరకంబు ♦ నందె ముసఁగి
మరల జన్మించి చిక్కుల ♦ మలఁగుచుండు, పెక్కు వగల జీవుల లెక్క ♦ పెట్టనగునె?

తే॥ వినుత సద్గుణాకర! తండ్రి ♦ యనెడు కతన, సృష్టి కర్తయౌబ్రహ్మకుం ♦ జెందరాని
విష్ణులోకంబు నందున ♦ వెలుఁగు చుండె, నతనికీవు గాంచు సా♦యంబిఁ కేది?౧౦౬౫

ఉ॥ ఆతని పోకకై మదిర ♦ వంతయుఁ జింత యొసర్పరాదు పై
నాతని కింతకంక్రి నర ♦ యం గడ తేఱు పథంబు లేమ నీ
వాతని కింకఁ జేయఁదగు ♦ నయ్యని యున్నవి శ్రద్ధతోడ నీ
చేతులతో నొసర్పు మది ♦ చిత్తము శాంతిలఁ గారణంబగున్. ౧౦౬౬

ఉ॥ వాన పడంగ నీటివడి ♦ భాసిలు బుద్బుద పంక్తిభోలు నీ
మేనులఁ గూర్చిచింత మది ♦ మీఱుట వేఱిడి లక్షణంబగున్
మానక బాష్పములిడిచి ♦ మానిసి గాంచు ఫలంబు గానమున్
గాన జలాంజలి న్విడుము ♦ గాదిలి తండ్రికి జానకీశ్వరా!. ౧౦౬౭

తే॥ అనుడు శ్రీరాముఁడును చింత ♦ నవలఁద్రోచి, యాచతుర్వేద వేది మ ♦ హాతపస్వి
యగు వసిష్ఠుతో గంగకు నరుగు దెంచి, చేయఁదగు కృత్యముల భక్తిఁ♦ జేయఁబూనె

తే॥ నకల జీవాత్మలకు నొకేఁ♦చంద మొప్పి, యెఱుక నొసఁగు మహాత్ముఁడ♦య్యేటమునిఁగి
గురుఁడు తెలిపిన విధులెల్లఁ♦గొఱతలేక,సలిపి మమ్మాఱు తర్పణ ♦ జలము వదలె.

తే॥ చేయఁదగుక్రియలనుపూర్తి-చేసియవల,మాన్యులగుమంత్రులునృపుల్-మానివరులు
తక్కువారలు తను చుట్టి - తరలిగాఁగ, జానకి వసించు నప్పర్ణ - శాలఁజేరె. ౧౦౭౦

తే॥ చేరునంతలో భరతుండు ♦ సీతయున్న, పర్ణశాలను గని యొంటిఁ ♦ బరఁగుచుంట
గని కరంబులతో మోఁది♦కొనుచుఁగనుల,రోదనముతోడఁ బడె నామె♦పాదములను

తే॥ ఇంద్రియములలో జలసిధు ♦ లేడునున్న, వనఁగ నెట్టినో కన్నులఁ ♦ బనవి పనవి
వెక్కి వెక్కి బాష్పాంబువుల్ ♦ నెల్లువలుగ, ఏడుచుచుండెను భరతభూ♦విభుఁడు వెలికి

క॥ పెను దుఃఖంబున మునిఁగిన, యనుజుని తన పొడవుచేతు ♦ లమరిచి రాముం
డనువుగ నెత్తుచు సీతను, గని జనకుఁడు మనలవీడి ♦ కడచెనె ననుడూక్. ౧౦౭౩

క॥ వడఁకూను నెడఁదతోడ్త, బుడమింబడి యడలి యడలి ♦ పొక్కుచుఁ బెలుచ్త,
గడలికన యుఁగఁ గనుఁగవ, యెడపక బాష్పములు విడిచె ♦ నెన్నువతోడ్త. ౧౦౭౪

క॥ కలకంఠంబుల వనరెడు, జలజాక్షీకి భర్తవెంటఁ ♦ జనిన యడవియుఁ
విలసిల్లెఁ బ్రోలుగా నిపు, డలరాణ్మృతి దుఃఖ జలధి ♦ నడుగుల నిలిపెఁ. ౧౦౭౫

క॥ మని పత్నులు తల్లుల వలె, జనకసుతను డాసి హస్త - సరసిజములతోఁ
గొని విమల జలములందున, మునిచి యడలు పోవఁ బలికి - మోదించి రొగిఁ.౧౦౭౬

క॥ నలువురు రాజ కుమారులఁ, బొలుపుగఁ. గను పూజ్యరాండ్రు ♦ మువ్వురతో వృ
ద్ధుల తోడ సుమంత్రుం డిన, కుల జలనిధి విధుని కడకుఁ ♦ గుములుచు వచ్చెన్. ౧౦౭౭

తే॥ మొదటి వాఁడగు నలువకు ♦ మొదటివాఁడు, తండ్రి వీడి వచ్చితిరె యో ♦ తల్లులార!
యనుచుఁ దచ్చరణాబ్జ చ ♦ యంబు లందు, వ్రాలి కన్నీటి కాల్వలోఁ ♦ బరితపించె.

క॥ వారలు నొక్కట రాముని, వారక కౌఁగిలిని చేర్చి ♦ వనట యుబుకఁగా
బోరున రోదించిరి యం, గారమ్మున నేయి కరఁగు ♦ కరణిఁ గరఁగుచుఁ. ౧౦౭౮

తే॥ అవల నవ్వీరులంగన్న ♦ యవ్వలచటి, తీయని యెడంద గలుగు వై ♦ దేహిఁ జేరి
చెలువకిబ్బన యప్పటి ♦ స్థితిని గాంచి, కడుపు మండి కట్టుకొని పెల్లడలినారు.౧౦౭౯

తే॥ యోధవరు లయోధ్యంగల - యోగ్యజనము, రాజబంధువుల్ తక్కిన-ప్రజయువచ్చి
క్లిశిత మానసములతోడఁ♦గిట్టిరాము, వేషమును స్థితిగని చాల♦వెగఁచినారు. ౧౦౮౧

చ॥ పడగల సీడఁబాఁప దణి - పాన్పునఁ బండుట మాని ధాత్రిపైఁ
బొడమిన లోక నాయకుఁడు - పొందిన తత్కులనాథుఁ డాటచే
నడరిన యంటు వోమునిఁగి - యర్వా విధు ల్వోనరింప నేగె నాఁ
బడమటి వార్ధిలోమునిఁగె - భాస్కరుఁ డంతట లోక శాంతికై. ౧౦౮౨

భరతుఁడు రాముం బ్రార్థించుట

సీ॥ అనాఁడు కడవఁగా - నవనీపతులు రాజ, బౌంధవుల్ మునులును - బలసియుండ
శ్రీరామ చంద్రుండు-చెంతనెయున్న భ,రతుఁ గాంచి వత్స! యీ- హితముఁనుము
జనకుఁ డవ్యయ పదం - బున కేగె నతనియా, జ్ఞానుసారముగ రా-జ్యంబు నీదె
మకుటంబు ధరియించి - మహినేల కీలిఁ, దపసి వేసము నూనఁ - దగునె? యనుడు

తే॥ నీవు కాఁబడవ్రులఁ జేరి ♦ యిట్టులుండ, ధర్మమూర్తు లెవ్వారు? పురి ♦ ధర్మమేది?
పాడి నీకంటె మున్నెయీ ♦ వనము చేరె, దానిఁబడసి కొంపోవంగఁ ♦ బూనినాఁడ.

తే॥ మనసు సమ్మతింపని వర ♦ ముననెనిన్ను, తగని స్థితి నిల్పియంతట ♦ మగనిఁ జంపి
నట్టి కై కేయి కన్నట్టి ♦ పట్టిగాన, నాకు నీవేషముచిత మ ♦ న్యంబు తగునె?. ౧౦౮

చ॥ జగములు సంతపింప బలు ♦ జాలిని గూర్చిన దుష్టురాలి కిం
బుగ జనియించు పాపగుణ ♦ పూర్ణుఁడఁ గావున నాకుఁ జావఁగాఁ
దెగువయుఁ గల్గ లే దొడలి ♦ తీపియుఁ బోదు తపంబు సేయుఁగ
దెగడికనుండి తప్పి కడ ♦ తేఁజెద నింత యనుగ్రహింపవే. ౧౦౯

తే॥ కొలముపాడి వీడిన సతి ♦ గుణము, నోర్పు, పరఁగకుండు తపంబును, కరుణవిడిన
ధర్మమును, పూర్వ వంశ ప ♦ ద్ధతులు నీఁగు, పాలనము కంటె మేలయి ♦ క్రాలునేమి?

చ॥ జనమము తోడ నీకుఁగల ♦ స్వామ్యము, వీడఁగ రాసిదా సనా
తన కులధర్మమా పదవిఁ ♦ దప్పఁగఁ ద్రోసి తపంబు పూనె దీ
వనునెడఁ బట్టుపట్టి నయ ♦ మాటిచి ధర్మముఁ ద్రెంచి మ్రింగువా
రిని బలె రాజ్యపాలన వ ♦ రించి చరింతునె నీకుఁ దమ్ముఁడన్? ౧౧౦

ఉ॥ మేర యిడంగరాని పెను ♦ మేలిమి కూరిమితండ్రి చావఁగాఁ
గారడవిం జరించుచును ♦ కాయలు మెక్కుచు నీవు పోవఁగా
వేటమితోడ వంచనము ♦ వెంచి ధరాస్థలిఁ గన్వికొంటకున్
బేరిమి క్రుంగి యున్న తఱిఁ ♦ బేరిచి నాఁచుకొనంగ వైరినే? ౧౧౧

మ॥ భువనాధీశ్వర! తండ్రి చేయు పొరపున్ ♦ బోరామి లోకాలకున్
దవులం జేసిన కైక కీడు భువిఁజెం ♦ దన రాక రక్షింపఁ బ్రా
భవ సామ్రాజ్యము నేల రమ్ము జగముల్ ♦ భవ్యంబులం బొంద మా
భవ బంధంబులు డింద నంచు నిటు వి ♦ స్పష్టంబుగా నాడఁగన్. ౧౧౨

తే॥ భరతు పల్కులు విని వాని - భావమెఱిఁగి, చింతనము చేసియతని నీ - క్షించి వత్స!
నాదు పల్కొండు కల్గదు వినంగఁదగును,చాల యోచింప ధర్మసూ-క్ష్మంబు దెలియు

ఉ॥ శీలము సత్యముఁ దగవు ♦ చెల్మియు నీతియు వాంఛనీయమా
మేలిమి మున్నుగాఁగలుగు ♦ మెచ్చగు సత్పథవృత్తులెల్ల భూ
పాలుక శాసనంబులకు ♦ బద్ధములై భువి నిల్చుచుండు నీ
లీల మనంబు నందు పది ♦ లించి తలంపుము సద్గుణాకరా! ౧౦౯

ఉ॥ ఉత్తమ శాస్త్రములన్ వినుట ♦ యుత్తమ బుద్ధిఁ గడించు చుండుటల్
ఉత్తమశీలముం గొనుట ♦ యుత్తమవృత్తుల నభ్యసించుటల్
చిత్తము దేవుపై నిడుట ♦ చింతన సేయఁగఁ బెద్దవారె కా
సత్తమ మార్గ దర్శకులు ♦ సత్యము నీవుఁ దలంచి చూడుమా. ౧౧౦

తే॥ ఆమహాత్ము లెవ్వారని ♦ యడుగ నలతె?, యెల్లవిధముల మనసున ♦ నెంచిచూడ
తల్లిదండ్రులు దక్కనీ ♦ ధరణియందు, వేఱెవరు లేరు నిక్కంబు ♦ విమలచరిత!

మ॥ జను లభ్యాసము సేయు శాస్త్రముల వై ♦ శారద్యముం గొన్న పా
వన చారిత్రక! తండ్రి యాజ్ఞ గొని సం ♦ భావ్యన్వయోచిత్యభా
వనతో దానిని సమ్మతించితిని నీ ♦ ప్రార్థించుటంజేసి వీ
డినచో నయ్యది సద్గుణం బగునె? పా ♦ టింపంగ లేవే మదిన్?. ౧౧౨

క॥ తనయులు తలిదండ్రులకున్, ఘన కీర్తిని కూర్చుటకో? యఁ ♦ ఘంబగు నిందం
బెనుచుటకో నీవచెపుమా? జనియించిన ఫలము సుజన ♦ సన్నుత చరితా! ౧౧౩

ఉ॥ ఏను దురాశచే జగకు ♦ నీభవమందునఁ గల్గ రీనిగాఁ
బూనిచి కారవంబున గు ♦ భుల్లునఁ ద్రోచి వినోదసౌఖ్యసం
ధానక రాజ్య భోగములఁ ♦ దాల్మిని పొంది రహింపనేర్తునే?
మానవుఁడైన వాని కిహ - మాత్ర సుఖంబులు సుస్థిరంబులే?

చ॥ ధరణి నొసంగి సత్యమునఁ - దప్పక నిల్చిన తండ్రి పల్కుచే
భరత! ధరిత్రి నీదెయగు - ♦ బొలయ సేయఁగఁ దగ్గ సత్త్వముం
బొరసిన నీదెయౌ మహిఁ బ్ర ♦ భుత్వపు టర్హత సీకెయున్న దిం
కరమర లేల? యేలుకొను ♦ మయ్య జనంబులు సంతసిల్లఁగన్. ౧౧౮

తే॥ అనుడు భరతుఁడిట్లనుజ్యేష్ఠుఁ ♦ డగుచుఁబుట్టి, మూఁడులోకంబులనుసాటి ♦ మొనయకుండు
నీవ నాదిరాజ్యంబని ♦ యెంచితేని, నీక యెసఁగితి రమ్మ మ♦న్నించి మమ్మ. ౧౧౯

ఉ॥ భూమి సమస్తముం గలఁగి ♦ ముచ్చిరు చుండఁగఁ జూచి చూచి పై
నీమనమందు దోఁచు లలి ♦ నే యెనరింతె? కలంక దేఱఁగాఁ
బ్రేముడి వచ్చి మమ్మ కయి ♦ వీడక ప్రోవ్వుమ యంచు దీనతన్
రామ పదాంబుజంబులు కొ ♦ రంబులఁ బాయక పట్టుఁ బట్టుదున్. ౧౨౦

తే॥ నెనరు మానసున నీ♦యిచ్చ నేర్చినట్లు, నేల యిచ్చుట కొనుటలు ♦ నీతియగునె?
నిందకై జంకి జనకుండు ♦ కునొసఁగ, నాఁడు సమ్మతించిన యేఁడ్లు♦నేఁడె చనెనె?

తే॥ సత్య మొక్కటి దక్క యీ♦జగము వేఱు, పూతగుణమున్నదని చెప్పఁ♦బూనునేమి?
సత్యమునఁ నుండి జాఱి దు♦ష్కృత్యమయఁగుఁ,గాని వేఱొండగునె నీవ♦కాంచుమయ్య

క! ముదమున జనకుని యానతిఁ, బునాల్గేండ్లేను వనుల ♦ వసియింపంగా
సదమలమతివై యంతకు, వఁలక నాయాజ్ఞ నీవు ♦ వసుధం గొనుమా. ౧౧౦౦

తే॥ తండ్రి యప్పుడె కిరీటంబుఁ♦దాల్పు మనఁగ, నతని యాజ్ఞ మీఱఁగ జంకి♦యనుమతించి
నాఁడ నదియెంచి నావచ♦నం బాఁటఁ, దగునె? పని వినుమింకఁ జిం♦తనమువలదు.

వసిష్ఠుఁడు రాముఁ జయోధ్యకు రమ్మని కోఁటఁ

ఉ॥ తేజిత సత్త్వశాలిఁయగు ♦ ధీరుఁడు రాఘవుఁ డిట్లు వల్కఁ వి
భ్రాజిత కీర్తిశాలి ప్రతి ♦ భక్ష భరతుండు వచింపఁ బూన నం
భోజభవాత్మజుం డనియెఁ ♦ బూర్వ నిరూఢ సరాక్రమాధ్యులౌ
రాజుల సచ్చరిత్రములు ♦ శ్రద్ధను విన్మరియాట దీఱఁగన్. ౧౧౦౫

ఉ॥ తొల్లి వరాహమూర్తియయి ♦ తోయజ నేత్రుఁడు కోఱ పంట జా
బిల్లి కలంక మ్మ్లు కన - పింప ధరక్ జలరాశి నుండి యు
త్తుల్ల మసంబుతోడ జన ♦ ముల్ పరితోషమునొంద నెత్తి నాఁ
డుల్లసిత ప్రకాశమున ♦ నొప్పుచు నెప్పటియట్ల యుండఁగన్. ౧౧౦౬

మ॥ విల యాంతంబున నంచ భూతములు ని - ర్వీర్యంబులై తేజముల్
పొలియ్ ద త్త్వము లెల్ల లీనమగుడుక్ ♦భూతేశుఁడౌ విష్ణు వీ
జలరాశిక్ సృజియించి యందు బవ్వు వి ♦ శ్రాతిం గనంగోరి ని
ర్మలమౌ మేటి వెలుంగు రూపమున ని ♦ ద్రం జెందె మత్స్యాకృతిన్. ౧౧౦౭

తే॥ ఉన్నతులగు వేల్పులకుఁ బీ ♦ యూష మొసఁగు, కడలి వంటి నల్లని మేను♦గలుగువాని
నాభియందు పుట్టిన నలి ♦ నఁబు నుండి, యఖిల జగముల సృజియింప ♦ నజుఁడుపుట్టె

తే॥ అవ్వారించి జగంబుల ♦ నివ్వటిల్ల, జేయు-చోఁ గల్గె దొలుత వి - శిష్టమైన
మీ మహోన్వయ మందలి ♦ వేదినీశ, వరులు నెటి దన్పు వారలే ♦ వఱకు లేరు

తే॥ శ్రుతులు శాస్త్రములిహపర ♦ సుఖములొందఁ, గఱపుగురుఁడెపోషనుఁడూజ ♦ గంబులందు
తండ్రు లై దుగురం దని ♦ తద్జ్ఞు లండ్రు, నిక్క మిదియుఁ గుమారక! నీవెఱుఁగవె?

తే॥ సదమలాత్మక! యేను శా - స్త్రములు పెక్కు, లెలమి నేర్చిన ఫలము నా♦కెనయునట్లు
నాదు పనుపు గాదనక వె ♦ న్నకును వచ్చి, రాజ్య భారంబు పూనుము ♦ రామభద్ర!

తే॥ అట్లు పలికిన కులగురు ♦ నరసిరామ, చంద్రుఁడీరీతిఁ బల్కు నం ♦ జలి ఘటించి
సర్వశాస్త్రార్థవేత్తలు ♦ సద్గుణులరు,కలఁ డిమ్మారెఱుంగని ధర్మ ♦ గతులు ధరణి?

చ॥ అగుదురు గాక సద్గురువు ♦ లౌదురు గాక పితామహాత్మసూనులే
యగుదురుగాక దైవతము ♦ లౌదురు గాకయు దల్లి దండ్రులే
యగుదురు గాక సత్యసుతు ♦ లాడి తొఱుంగిన కష్టులాపటల్
తగునొకొ? మిమ్ముబోఁటి గుణ ♦ ధన్యులకుం దలపోసి చూచిన?

ఉ॥ తల్లి విధించెఁ జేయుమని ♦ తండ్రియు నుత్తరు నిచ్చియయ్యెఁ బై
జెల్లుదునంచు నియ్యకొని ♦ శీర్షమునన్ వహియింప కేగు నా
ప్రల్లదు పుట్టుకంటెఁ బడు ♦ పాటుల మంచియుఁ జెడ్డ గాన నే
పొల్లగు లంపటన్ దిరుగు ♦ ప్రొక్కఁడి కొక్క భవంబు మేలెకా?. ౧౧౧౩

చ॥ ఎదుట విధించు పెద్దల యు ♦ ద్దిస్సితమ్ముల్ నెఱవేర్తు నంచు బెం
పొదవఁగ సమ్మతించితి స ♦ మున్నత మానస మంచు మీఱలా
పదపడి యిట్టు లాజ్ఞ యిడు ♦ వారలు! నేనది చేయ టొప్పగున్
ద్రిదశ మునీంద్రవంద్య! యుప ♦ దేశము నీయుఁడి ధర్మ సమ్మతిన్.౧౧౧౪

చ॥ అనుపమ వసిష్ఠ మౌని యిఁక ♦ నాడఁగ నెయ్యది లేవయంచు శం
కను గొని యూరకుండె నట ♦ గైక సుతుండను నట్లనే మే
దిని పరిపాలనం జలుపు ♦ దిష్టము చిత్తము గల్గు వారలే
గానకొని యేలనీ; యితనిఁ ♦ గూడి వనం బులనే చరించెదన్. ౧౧౧౫

తే॥ అనఁగ నత్తఱి వేలుపు ♦ లది యెఱింగి, గుంపులై రమ్మ్మఁడన్నను ♦ కొంచుఁ బోవ
మన తలంపులు సఫలమ్మ్ము ♦ నెనయఁజాల, వనుచుఁ జింతించి యిట్లని ♦ రందఱు విన.

చ॥ వినుత గుణాఢ్యుఁడై నరఘు ♦ వీరుఁడు ధీరుఁడు దండ్రి యాజ్ఞమై
వనులఁ జతుర్దశాబ్దము ల ♦ వారణ రీతిగ నుండువాఁడు స
న్మనమునఁ గైక పుత్త్రుఁడు జ ♦ నంబులఁ బ్రోచుచు రాజ్యమేలువాఁ
డినకుల వార్ధిసోములకు ♦ నియ్యది యుత్తరు ధర్మమై తగున్. ౧౧౧౨

ఉ॥ దేవత లిట్లు పల్క జగ ♦ తీ తనయా వరుఁడంత నానుడుల్
త్రోవఁగ రాని వయ్య మది ♦ చొడ్డగ యోచన సేయ వయ్య నే
నీవని నుండు కాల మది ♦ యెంత? పదండఁట వత్తు రయ్య ని
న్నీవిధి వేఁడికొందు నని ♦ యిచ్చ గ్రహించెను తమ్ము హస్తముల్. ౧౧౧౮

చ॥ ఇటులను నన్నకయ్యనుజుఁ ♦ డేఁటను నేమని వాఁడ నిందుపై
నటుపై చతుర్దశాబ్దముల ♦ యమ్మఱునాఁడె పురంబు చేరఁగాఁ
దటుకున రమ్ము రాకయటు ♦ తప్పిన నీపద మూన సుమ్ము ప్రో
క్కటతర వహ్నిఁ జొచ్చి కడ ♦ గాంచెద నాఁడె సురల్ నుతింపఁగన్

తే॥ అట్లు శపథంబు చేసి హృ ♦ దబ్జమందు, నెగులు విడిచెను భరతుండు ♦ పొగడుగుడిచె
నడరు సతీ_ర్తి తనకంఱెఁ ♦ బొడవుగాఁగఁ,గాంచు రామచంద్రుఁడు సమ్మ♦తించెనంత

చ॥ భరతుఁడు వేఱొకం డరుదు ♦ భావన చేసి మహాత్మ! పాదుకల్
స్థిరమతినిమ్మ తత్ప్రతిని ♦ ధిత్వము పూని ధరిత్రిఁ గాచి నీ
కరుణ గడింతు నన్నఁ బద ♦ కంజములం ధరియించు వానిని
ర్జరులకు నొందరాని స్థిర ♦ సౌఖ్యము లిచ్చెడు వాని నిచ్చినన్. ౧౧౨౧

ఉ॥ వారక బాష్పధార లొద ♦ వంగల కన్నులతోడ ధూళి దో
ప్పారిన మేనితోడ నమ ♦ రాది సమస్త జనాళి దుఃఖ ని
స్తారక రామ పాదుకల ♦ సమ్మతి రత్న కిరీట లీలఁ జో
క్కారముగా ధరించి రఘు ♦ కాంతుని వీడ్కొని యంతఁగ్రమ్మఱన్.

క॥ జననులు బంధులు పెద్దలు, మునులును సచివులును పౌర ♦ ముఖ్యులు తక్కుఁం
బ జనములు భరతుని వెంటనె, చనియెం జన లేక రామ ♦ చంద్రు నెడయుచున్.

తే॥ ధర్మశాస్త్ర వీరుఁడు భర ♦ ద్వాజుఁడేగె, మరలె నింగిని కూడిన ♦ సురగణంబు
కూర్మ మిత్రుండుగుహుఁడు వీ ♦ ర్ష్టోలువడసి,భరతు వెంటనెచనెదుఃఖ♦భరితుఁడగుచు

సీ॥ ఈపాదములె కదా ♦ యిఁద్రాది సురల కా, పదవేళ నొదవెడు ♦ పట్టుగొమలు
ఈ యంఘ్రులే కదా ♦ శ్రేయంబు గొనఁ గూర్చు, పావనగంగకుఁ♦బ్రభవ గృహము
ఈచరణములెకా ♦ యింద్రియ జేతలౌ, యతివర హృదయ గే ♦ హముల దివెలు
ఈపదములె కదా ♦ యింతి యహల్య పా, పంబుల మాన్పిన ♦ పరుసవేది

తే॥ అనుచు భరతుండు తననింద ♦ కాదుకొనిన, పాదుకల మస్తకంబున ♦ భక్తిఁదాల్చి
గంగదాఁటి పాడ్డె చెడు ♦ కాడుఁబోలు, పురము సాకేతమును చొర ♦ బుద్ధిగొనక.

శా॥నందిగ్రామమునందు పాదుకల నం - దం బొప్పఁ దాపించె తా
ముందుం బోలెనె రామసన్నిభ సుఖం ♦ బుంబొంది రాజ్యంబు రా
జేందుల్ భక్తిని గొల్వ మోదమున ♦ కేశుల్ ప్రశంసింప స
ద్బృందంబుల్ సుఖయింప నేలె భువన ♦ శ్రేయంబు గేయంబుగాన్. ౧౧౨౬

ఉ॥ రాముఁడు చిత్రకూట శిఖ ♦ రంబున నుండెడిఁ జూత మం చయో
ధ్యామనుజుల్ ప్రియంబు మెయిఁ ♦ దప్పక నచ్చుచు నెమ్మనంబు ల్లో
లామతి సేయువారని త ♦ లంచుచు నచ్చటు వీడి దక్షిణా
శాముఖుఁడై యతండు చనె - జానకితో ననుజన్మతోడుతన్. ౧౧౨౭

అయోధ్యా కాండము సంపూర్ణము.

శ్రీ రామచంద్రార్పణ మస్తు.

ఓమ్. తత్. సత్.

శ్రీ

కంబరామాయణము - ఆరణ్యకాండము.

౧. విరాధ వధ పటలము. (౪౨)

చ॥ వ్యాసుజవిభుండు సత్త్వగుణ ♦ మాన్యుఁడు జీవ హృదంతరాత్మయై
మననము సేయఁ జేయ మహి ♦ మం బొనఁగూర్చెడు వేదముల్ విరిం
చనుఁడుఁ దపంబుసేసి కనఁ ♦ జాలని సర్వ జగత్ప్రభుండు మా
మనమున కందువాఁడె? పలు ♦ మార్గములఁ గమనించి చూచినఁ.

ఉ॥ ముత్తియముల్ కుదించి•నటు ♦ మచ్చటఁ గూర్చు స్మితంబు మోమునఁ
హత్తిన సీతతో యువకు ♦ లాదటఁ జిత్ర శరాసనంబులఁ
జొత్తిలఁ దాల్చి పత్రఫల ♦ శోభితవాటి భవాబ్ధి పారగుం
డుత్తముఁ డైనయత్రి వన ♦ మొప్పుగఁ గాంచిరి వారుముందటఁ. ౨

చ॥ గొనకొని భూమి భారము క ♦ కుప్పల నిల్చి వహించు మత్తవా
రణములఁ బోలె వారు ముని ♦ రాజు వనంబునఁ జొచ్చి ముప్పగఁ
దనిమి ప్రశాంతమైఁ దపము ♦ తొట్టఁగఁ జేయు మునీంద్రుఁ గాంచి వం
దన మొనరించి నిల్వఁ బ్రమ ♦ దంబును పొందె నతండు పొంగుచున్. ౩.

ఉ॥ బందుగులెల్ల గీమునకు ♦ వచ్చిన-చో గృహమేధి సంతసం
బందు విధాన భక్తి ముద ♦ మంది కుమారకులార! మీర లి
ట్లొందఁగ దర్శనం బొసఁగ ♦ నొక్కట దేవతలుఁ జగంబులుఁ
బొందుగ వచ్చి నట్లడరెఁ ♦ బుణ్యుఁడనై తి నటంచు మోదిలెఁ. ౪

ఉ॥ ఆతనితోడ నాఁడచబ ♦ నర్మిలిమై వసిఁయించి సాధ్వియుఁ
బూత చరిత్ర యత్రిముని ♦ పుంగవు దేవ్యనసూయ సీతకుం
బ్రాఁతి నొసంగు గంధ ఫల ♦ వస్త్ర సుభూషణరాజిఁ గొంచు రా
మాతిలకంబు రా విబుధ ♦ మాన్యులు దండకఁ జేరి రంతటన్. ౫

సీ॥ మదవారణంబులు - పదునాఱు సంత చ్చె, డంతల సంఖ్య పం - చాననములు
పదునాఱు శరభముల్ - గుదిగాఁగఁ గూర్చిన, ముమ్మొన వాలు చేఁ ♦ బూన్చి పట్టి
జుంజుఱు జేగుఱు - జొంపంపుఁ దలవాఁడు, విషగిరి నడచె నా - వెలయువాఁడు
క్రొమ్మెగుల్ వసియించు♦కొండలు కాలఁద్రొక్కుడు దూదివలె లేవ-నడచువాఁడు

తే॥ వ్రణము లట్లు ప్రకాశించు-కరుల నుండి,మిడుఁగుఱులురాల రవికుంగ-మిన్ను వడఁక
నవనియును దద్దడిల్ల మహాబలిష్ఠుఁ, డైన యముని చేవయును కా-ర్శ్యంబు నొంద.

సీ॥ సింహసంఘము ప్రవే - శించి గర్జించెడు, శ్రవణ కందరముల - ప్రక్క–లందు
నెల్లదిశల విల - సిల్లెడు మేరు శి, ఖరములు పోఁగుల - నొరయు చుండ
మొగుళులసందునఁ - బొడసూపు నెట్టని, యాకసమోయన . నతిశయిల్లి
నల్లచేఁ దడిసిన - నల్లని కాయంబు, చందన సిక్తమా - చందమొప్ప

తే॥ వీరులను తురంగమముల - వారణముల, నరదములను సింగంబుల - వ్యాఘ్రములను
చిక్కు–వాని నెల్లను కొండ - చిలువలందు, గూర్చు దండలు కుత్తుకఁ-గొమరుమిగుల

ఉ॥ కొండలఁ బోలె శూలమునఁ - గ్రుచ్చిన యేనుఁగులం గరంబు లొం
డొండుగ నంది యీయఁగ మ - హోన్నత పర్వత కందరంబు నా
నుండెడి బాకినోట నొక - యోరన్ము ముడ్చి మెదించి ప్రింగుచుఁ
మెండగు నాఁకటం దనిసి - మేకొనకుండెడు బొట్టపొట్టతో. ౮

ఉ॥ పన్నగరాజ రత్నముల - బంధురలీలఁ బొదింగి వాఁతోఁ
బ్రన్నన రాహు పాశమునఁ - బట్టి దిగీశ సమాన సాహ్యులఁ
గ్రన్ననఁ గూర్చి ఋక్షములఁ - గట్టిన మాలికలోన గాములఁ
మన్ననఁ జేర్చితాల్చు జయ - మాలిక వక్షమునఁ రహింపఁగఁ. ౯

ఉ॥ సంజను వహ్నిఁ బోలి పరు - సం బయి యెట్టఁ దనంబు మీఱు నా
జుంజుఱు వెండ్రుకల్ దిరియ - శోభన వారణ కుంభమట్టు లు
బ్బంజను భాలభాగమున - వాసవ సామజ భాల పట్టముఁ
రంజిలు పొన్ను పొన్ను రద - నంబులు చొక్కముగా నెలుంగఁగన్. ౧౦

తే॥ నలుపు మీఱంగఁ గ్రూర గు-ణంబుపొంగ,నలుకఁ దగియున్న కోపమె-పాగ్నులట్లు
పొలయఁ దామసమను నిరుల్-పూతగాఁగఁ,బూసికొనివచ్చుకలికాల-మోయనంగ.

ఉ॥ చంపిన వేఁగిచర్మములె - సన్నని వల్వగ దంతి చర్మముల్
జంపగు నుత్తరీయముగఁ - జాలగు దిగ్గజ హస్త కమ్ములల్
పెంపగు నందుకంబులుగఁ - బెన్చిన లావగు కొండ చిల్వలే
సొంపగు కాసెగాఁ గయిఁద్రి - శూలము దాల్చి హరుండు నాఁదగన్. ౧౨

తే॥ ఫణి ఫణామణి ఖచిత కం ♦ కణము లొప్పు. చేతులందున వలయురి ♦ చింద మమరఁ
జేయు కడియంబులును దాల్చి ♦జీబులైన, మీసపఁ గిల్లుకాసన♦మిగులఁ గొలుపఁ.

శా॥ కైలాసంబును మేరు భూధరము ను - గ్రసూర్తిఁ దెండ్లంబలెఁ
దూలందన్ను బలిష్ఠ పాదములతో - దుర్వార వేగంబుతో
వేలావేష్టిత భూతలంబు తనతో - నెన్నంటి రానాదితే
యాలోకంబుల నంతరంగముల న - ల్లాడించు కోపంబుతో. ౧౪

ఉ॥ స్థూలములైన భూతములు - చొక్కముగా నొక రూపమందెనట్
పోలిక వాఁడు మేఘు రవ - ముం దలపించు నెలుంగు వాఁడు గీ
ర్లాలసుఁ డిచ్చనిచ్చు నొక - లక్షయు నిర్వదియైదువేల నా
గాలి బలంబు గల్గిన య - ఖండ భయంకర దుష్ట కర్ముఁడున్. ౧౫

చ॥ బెడిదములైన గుంపు మగ - సిద్ధులఁ బోలిన క్రూరకృత్యముల్
సడ పెడువాఁడు కూళుఁడు చె - నంటి విరాధుఁడు డాసి వృక్షముల్
బెడియుచుఁ బెల్లగిల్లఁ బృథి ♦ వీ ధరముల్ వడి వ్రీల రేఁగి దుం
దుడుకున దొడ్డ విండ్లు గల - దోగ్బలవీరులఁ గాంచి కేరుచున్. ౧౬

ఉ॥ కోలఁల జూపుచున్ బఁబుపు ♦ కొండ గుహాంబలె నోరువిప్పుచున్
మీఁదికి యదల్చి నిల్మనుచు ♦ మ్రింగెడు పోలిక వచ్చి యెప్ప ల
ర్లాఁబుచుఁ గతలోన వీక ♦ చాంబుజ మందు వసించు హంసి నా
సారు వహించు సీతఁగొని ♦ చయ్యన వ్యోమ పదంబు ముట్టఁగన్. ౧౭

మ॥ పురుషశ్రేష్ఠులు వానిఁ గాంచి మిగులం ♦ బొల్వారు కోపంబుతో
శరముల్ విండ్లను గూర్చి వెంటఁ జనుచున్ ♦ జా వేఁడి యిట్లల రా
జరుగంజూచెదు రాక్షసాధమ! యిటే ♦ చందాన నీవేగినన్
బరియల్ సేయక వీడఁ బోము నిలుమా ♦ పందా! యనన్ దైత్యుఁడున్.

మ॥ తొలి వేల్పిచ్చు వరంబుచేత నసువుల్ ♦ త్రుగింపలేరెవ్వరున్
బలిమిన్ ముజ్జగ మొక్కటై యెదిరి నన్ ♦ భంగింపఁగా లేదు నే
నిల నేకైదువు లేకయే యెసఁగి మా ♦ యింతున్ సమస్తంబు మీ
కెలమిం బెట్టితిఁ బ్రాణ భిక్ష చనుఁడెం ♦ దే నీ చెలిస్నేఁడుచున్. ౧౯

మ॥ ఇన శ్రీరాముఁడు దంత కాంతు లొలయన్ ♦ హాసంబు గావించి యా
దనుజుం డెన్నఁడు పోరెఱుంగఁడు భుజో ♦ త్సాహంబు దర్పంబు నో
క్క నిమేషంబున నూఱుఁజిల్లి సమయుం ♦ గాకంచు లోనెంచి ని
స్వన పూర్ణంబుగ నారి లాగుచు ధను ♦ ష్టంకారముం జేయఁగన్. ౨౦

విరాధయుద్ధము

తే॥ విరిసి మాధ్వని సాగర ♦ వేష్టితంబు, కుధర భరితంబునైన యీ ♦ కువలయంబు
నమర నాగాది లోకంబు ♦ లధిగమించి, యశనిపాతంబు చందాన ♦ నతిశయిల్లె. ౨౧

తే॥ వంచక బిడాల వదన గ ♦ హ్వారము నందు, చిక్కి తపియించు చిల్క నాఁ ♦ జెలఁగుసీత
నిలను వదలి దైత్యుఁడు సుంత ♦ చలితుఁ డగుచు, నంజనాద్రిఁబోలినరాము ♦ నడరి కాఁకి

శా॥ బేతాళాదుల యూఁకలిం దనుప వి ♦ ద్వ్యోడ్బృంద కీలాలముల్
జేతఃప్రేతి నొసంగి వారి వినుతుల్ ♦ చేకొంచు నాదిత్య హృ
ద్భీతిం గూర్చుచు బాడబానల శిఖా ♦ దీవ్యత్ప్రభాయుక్తమై
చేతం దాల్చిన శూలముల్ విసరె నా ♦ శ్రీరాముపై నుద్ధతిన్. ౨౬

ఉ॥ దిక్కులు దిక్పతుల్ సురలు ♦ దిక్కరులుల్ భువనంబు సర్వముల్
దిక్కతి వెక్కసంపడ ను ♦ దీర్ణ హలాహల మట్టురాగ, స
మ్యక్కులశైలమట్లు కన ♦ కాచల మట్లు వెలుంగు చాప మం
దొక్కయలుంగు గూర్చి చెవి ♦ యొంపఁగ లాగుచు రాముఁ డేయఁగన్.

తే॥ అసుర కుల మెల్ల నేఁడె పొం ♦ గాఁ తననఁగఁ, బట్ట పగలునక్షత్రముల్ ♦ పడియెననఁగఁ
దుండ్లు తుండ్లయి శూలంపుఁ ♦ దుంట లెల్లఁ, జువ్వలట్లూఁ బఱచుచుఁ ♦ జొచ్చెదిశల.

చ॥ సురలకు మృత్యు హేతువగు ♦ శూలము త్రుంగుటఁ జూచి రక్కసుం
డురవడిఁ జేతులన్ మలల ♦ నూడ్చి రఘూత్తము పైనవైవ న
గ్గిరులను వజ్ర సన్నిభ ని ♦ కృంతన భల్లము లేసి త్రుంప నా
పరియలు వానిపై మరలఁ ♦ బాటి శరీరము నొవ్వఁ జేయఁగన్. ౨౯

తే॥ దైత్యుఁ డంతట నొక మహా ♦ తరువు వెఱికి, విష్ణు లెవ్వని తత్త్వంబు ♦ వేడ్కఁగాంత్రు
ధర్మ ముద్ధరింపఁగ నేఁడు ♦ ధరకు దిగియె, ప్రణవ మంత్రార్థ మెవ్వఁడా ♦ రామునేని.

క॥ వీరుఁడు రాముఁడు నాలుగు, నారసముల దానిఁ ద్రుంచి ♦ నాటించెను నా
టాఁటు శిత శరము లసురుని, పేరురమున బాహువులను ♦ భీకర లీలన్.

తే॥ కంటకములు వేధింప ముం ♦ గాళ్లఁ తోడఁ, దీయనెంచి సంకటపడి ♦ దేహమును వి
దిర్చికొను నేదువలెఁ దన్ను ♦ దిరిగినొంచు, ములుకులూడమేనినివాఁడు ♦ ముడిచివీడ్చె.

ఉ॥ నిప్పుల వంటి ముల్కులవ ♦ నీవిభుఁడేయఁగ నవ్వి మేనిపైఁ
గప్పక దూటి దూయుటయుఁ ♦ గష్ట విచేష్టితుఁడైన కూళయున్
గుప్పున మేనినుండి వడి ♦ గ్రొచ్చిన గంటుల రక్త ధారలన్
దొప్పగఁ దోఁగి సత్త్వమును ♦ త్రుంగఁగఁ దెల్వి నశించి నిల్వఁగన్. ౩౦

చ॥ పిడికిటి పోరునందు బహు ♦ విశ్రుతవీరులు రామలక్ష్మణుల్
చెడని వరంబు గొన్న బల - శీలి యితండు శరాళిచేతఁ జా
వఁడు మరల్ రణంబునకు ♦ వచ్చు నటంచు నరాసి దూసి కే
లెడయఁగఁ ద్రుంతమంచు ♦ నసురేశు భుజంబుల నెక్కి నాతఁడున్. ౩౧

తే॥ పొంగిపాఱెడు శోణిత ♦ పూర మొప్ప, సుంత డెలిసి భుజంబుల ♦ శూరవరుల
నొక్కి కడకపదింతలు ♦ మిక్కుటమ్ముగ, గగన వీథిని పఱచె న ♦ గ్గలిక మెఱయ. ౩౨

తే॥ కనక గిరిఁ జుట్టు చంద్ర భా ♦స్కరులఁబోలి,యిరువుకొప్పారనసురయం♦బరమునందు
రక్తకాయంబు తోడను ♦ర్వడి గదించి, దిగిగిరగిర శరధి మం ♦దరము మాడ్కి.

ఉ॥ బంగరు చాయ వాఁడసిత ♦ వారిద వర్ణము వాఁడు బాహులక్
రంగరుచుండ వింటికిఁ ద్వ ♦రఁ నెగయంజను సోఁకు చూడఁగా
సంగడి నన్నలం గొనుచుఁ ♦ జయ్యన మింటికి నేగు పాడి రూ
పుంగొని యొప్పు పక్షికుల ♦ పుంగవ్రఁ దార్క్ష్యని బోలె నత్తఱిన్. ౩౨

క॥ కరుణా కరుఁడగు తనపతి నురరిప్రుచేఁ బడఁగ సీత ♦ ♦ సుడి వడి హింసక్
దొరఁగిన హింసిం బలె వా, డొరసిన సుమవల్లి వోలె ♦ నుర్వర వ్రాలెక్. ౩౫

తే॥ పదముపడి లేచి వేఁగొండు ♦ పలుకఁ దోఁప, కునికి నడు మసియూడ నా ♦ దనుజునంటి
చనుచుఁ బల్లి బోలిన దయా ♦ గుణుల వీడి, తన్ను భక్షింపుమని సీత ♦ ధరణిఁగూలె.

తే॥ పనవి పలుకులు తడఁబడఁ - బ్రాణములును, వాడఁ జేష్ట వక్కిన సీత - పగిది యెఱిఁగి
యన్నఁ గనుఁగొని లక్ష్మణుఁ - డార్య! దేవి, పరితపింప నిట్లుండుట - పాడియె? యన.

చ॥ జరుగఁగఁ దగ్గత్రోవ యిటు - సాగుట మేలె యటంచు నెంచితిక్
దొరకొని వీనిఁ జంపుటది - కొడ్డయె? యంచు హసించి రాఘవుం
డురుతర పాదఘాతమున - నుర్వరఁ గూలఁగఁ దాఁప వాఁడు పెం
దరువు ప్రభంజనాహతికి - ధారిణిఁ గూలిన పోల్కిఁ గూలుచున్. ౩౮

చ॥ ధరఁబడి రోఁజుచుండఁ గని - దైత్యుని రాజకుమారు లిద్ద ఱు
ద్ధురతర బాహుమూలములఁ - ద్రుంచుచుఁ దూఁక నిరాధుఁ డుగ్రుఁడై
యురవడి సూర్యచంద్రుల స - ముద్ధతి మ్రింగఁగ వచ్చు రాహు వ
ట్లిరవుగ రామలక్ష్మణుల - నెత్తుగడం గబళింప వచ్చుచున్ ౩౯

చ॥ వ్రణముల నుండి యోడిగిలు - రక్తము పై పయి వృద్ధినొంద దు
ర్గుణుఁడగు దైత్య ప్రాణములు , క్రుంగని రాముఁ డెడంద నెంచి ల
క్ష్మణుఁగని గుంట ద్రవ్యము ని - శాచరుఁ బూడ్చుట యుక్తమన్న స
ద్గుణయుతుఁ డొక్క పల్లమును - క్రొచ్చెను బాణబలంబునన్ వడిన్

చ॥ నదుల జలంబునందు జత - నంబున దోషిని పాచితంబుకై
వదలక ముంచునట్లు రఘు - వర్యుఁడు త్రోవఁగరాని దొడ్డ యం
గదలఁ దొలంచు భక్త జన - కామదమైన పదంబు తోడ నా
మదయుతుఁడైన రక్కసుఁడు - మ్రుంగఁగ బల్లమునందు త్రోవఁగన్

చ॥ తొలుతను బ్రహ్మయై నెగడి ♦ దొడ్డ యజాండము సృష్టిచేసి యం
దుల వడిఁ దానొకడుంగను ♦ తోఁచిన రాముని కాలి తాఁకుచే

నలఘుఁడు సోఁకు శ్వాసలు ♦ కాధిపుఁ డిచ్చిన శాఁపశక్తిచేఁ
గలిగిన ఘోరరూప మను ♦ గ్రక్కున వీడి గమించె మింటికిన్. ౮౨.

తే॥ ఎగిరి గంధర్వుఁడై నిల్చి ♦ ఇంద్రియముల, విషయములకు వశంబయి ♦ వీగుబుద్ధి
మాఱి సుజ్ఞాసియై భక్తి ♦ పరసు నందు, గలుగ శాఘువు నిరతించె♦గారవమున. ౮౩

విధుఁడు రాముని వినుతించుట.

చ॥ శ్రుతులు నుతించు సిద్ధగు వి ♦ శుద్ధ పదంబులు సర్వలోక సం
గతములు గాఁగ వా ప్తిగొనఁ ♦ గాఁ గడ మంగమ లెట్లి వ్యాప్తివో?
రతపపుఁ డొకి యం ఁ ది ♦ రంబుగఁ గాక యొకండొకంటి తో
నతుకని పంచ భూ ఁల ♦ యందుచు నిల్చిన నిఁ భరించునే? ౮౮

మ॥ గజనాథుండు జలగ్రహ గ్రహణ దుఃఖంబాది కేలెత్తి యో
త్రిజగద్వంద్య! ముఁ దద! దేవ! శరణా ♦ ర్థింపూడవే ప్రోవవే
భుజగాధీశ్వర తల్ప! మంచుఁ బిలువం ♦ బూర్ణాను కంపామతిఁ
నిజ సంశీలత దంతిఁ గాచితివి ని ♦ ర్నిద్రాప్ర మేయాకృతీ! ౮౫

తే॥ ఇహపరంబులు గన నడు ♦ వడను నిలిచి, స్థిర కృపాకటాక్షంపు వీ ♦ చికలఁబరపు
దేవ! నీవొకో! ధర్మసు ♦ స్థితి మనుప, నొంటరిగ గాలిపడగ నా♦నొలయుచుంటి. ౮౬

ఉ॥ పుట్టుట గిట్టు టాటఁ గఁ ♦ బూన్చిన దేవ! విరాగ పూరుషుల్
పుట్టిన వారి పూర్వగిఁ ♦ బోవునె? తక్కి నవారి కై వడిఁ
బుట్టుదు రేమి? తొల్లి యమ ♦ పొందిన సంస్థితిఁ బొందు టబ్రమే?
యిట్టలమైన సద్యశవ ♦ నెల్లెడ నించిన రాఘువేశ్వరా! ౮౮

చ॥ భయమును కూర్చు నట్టి భవ ♦ వారిధి దాఁటఁగ నాశ్రయంబుగా
నయగతిఁ బూను సమత ♦ నాయకులట్టి మతాధిదేవతల్
నియమిత తత్త్వకూ టయి ♦ నీవు జగంబుల నుల్ల సిల్ల నే
జయ మహిమంబు లం దుదురు? ♦ సల్పున దెయ్యది? రాఘువేశ్వరా! ౮౯

తే॥ బ్రహ్మ మొదలుగ నెల్ల ని ♦ ర వరులకుఁ, దక్కి ప్రాణులకు మొదలి ♦ తండ్రివీవ
యైన-చో లోక ధర్మంబు ♦ నన సరించి, కాంచి పెంచెదు తల్లిగాఁ♦గ్రాలు చెవరో?౯౯

ఉ॥ నీవె పరాపరంబు, గ ♦ నీవె, సమస్త మహాండ జాలముల్
నీవె, చరాచరంబుల ము ♦ నీవె, విచారణ చేయఁ దేఱుటల్
నీవె, మతంబు లన్నిఁ ను ♦ నీచరణావధు లే, యిటుల మా
యావిధిఁ గ్రీడసేయ వ ♦ పా? మటి దొంగ విధంబు లేల్లాకో! ౯౦

ఉ॥ రారుడైన వానిక్రియఁ ♦ గ్రాలుచు వచ్చి మహేశ! ధేనువుం
గ్రానని దూడ వత్సమును ♦ కానని గోవుఁ లేవు; లోకజా
లానకుఁ దల్లి నీవయిన ♦ లాలిత రీతి నెఱుంగు దెల్లయుఁ
గానఁగఁ జాల దీ జగము ♦ గాంచిన తల్లి నిదేమి మాయయో? ౪౧

చ॥ జనములు పెక్కు దైవముల - సన్నుతి సేయుఁగ నిచ్చగింతు రై
సను నినుగాక యన్యుఁగు - నాయకుఁ డైవ ఁగల్గునంట స
జ్జనుల కసహ్యమా; కమల - జత్రిపురాంత నిర్జరావళుల్
వినుతి యొసర్తు రిన్నెయని - విజ్ఞ సము హమె యెఱుంగ కున్నదే? ౪౨

తే॥ శ్రీనివాస! రమేశ!నిర్ణిద్ర! జగతిఁ,బలుమతములఁ దెవసులు ద్వా-ద్వములఁదగులు
వారివలెఁ దపించు; ని - ర్ద్వంద్వుఁడైన, యీవ్రఁ ంపఁ కేవేష - మేలకొంటి?. ౪౩

తే॥ మోయుచున్నాఁడ వహీవయి , భూవరాంగి, నెత్ ంటిపోత్రినై - యెలమితోడ
గ్రుక్కగొందు వొక్కొక-కపరి-కోలుచుచుందు,ద్వి ( )దే యెఱిఁగిన-నెరియకున్నె?.

తే॥ నీవు పుట్టించు జీవులు - నిజము నెఱిఁగి, కొఱల దా చేసికింత . కొదువ పడునె?
శర్వునకు నిచ్చు భిక్షచే - శంకరుఁడైన, వారు మర్త్య మర్త్యాలి - పుటకిఁ గలరు. ౪౫

మ॥ భువనోద్ధారణ! హంసవై నిగమముల్ - ఁ ంచి తాఁబహ్మకే ,
య్యవి నీ కెవ్వారు మున్ను నేర్పి? రలవా . ర ంబు పాటించిరే?
భుని జీవాత్మల వేఱయై యొకటియై-పొంకఁ ుగానుండు సం
భవ మవ్వానిని వీడియో? విడకయో? - భ ంచ నేమాయయో?. ౪౬

చ॥ అసదృశమూ ర్తి! నీవు తొలి - నాదటఁ బ న పాలనెల్లఁ బా
పసకిన మంచము న్వేడిచి - పాపుని దాసుని నాచుకై కృపా
రసము వహించి నచ్చి తమ - రక్ష భవన ార మీఁదఁగంటి నిం
పొసఁగు భవత్పదాబ్జ మహి - మోన్నతి నే ని సంస్తుతింతునో? ౪౭

తే॥ ఇట్లు వినుతించు నతని నీ-తేశుఁడరసి, యిట్టిజన్మంబు ాఁగత - మేమి తెలుపు
మనుమ నాతఁడసత్య జీ - వితము తోఁలఁగ, జూవఁ ఁగు పదాంక! నా-చరిత వినుఁడె?

తే॥ అలకవాసిని తుంబురుఁ - డనెడు వాఁడ, రంభ నా ృగాంబు లా - రంగఁ గాంచి
వలచి కలియుటచే శ్రీమ-నలన నాకు, నిట్టిజన్మంబు పట్టించె . నేమిసెప్ప? ౪౯

లే॥ తొడఁగి జానంబు మొదలంటఁ-దుడిచినై చు, కామ జనన్ను వెన్నంటఁ-గలుగుకతన
కరుణ మానికుబేరుండు - కల్ప డైత్య, రూపి వగు ని తిట్టనీ - రూపునచ్చె ౫౦

క॥ ఈశాప ముక్తి తెలుపఁగ, దేశంకరమిత్ర! యంచు - వేఁడ భవత్
పేశల పద తాడనమున, నీశాపము దీఱునంచు - నెఱిఁగించె దయన్. ౫౧

క॥ స్వర్గపదం బెల్లెడల న, నర్గళ గతిఁ దిరిగి వేఁచు - నరహంతకుఁడై
దుర్గముఁడై దానవకుల, మార్గుఁడగు కిలింజునకుఁ గు - మారుఁడ నై తిక్ష. ౬౨

క॥ మంచియుఁ జెడుగు నెఱిఁగెడు, సంచిత మతిలేక చెడుగె - యర్జించితిఁ గా
న్పించిన ప్రాణుల వీడక, వంచి నిఱిచి పాట్లఁ బెట్టు - వంచనకతనన్.

తే॥ నన్న నద్దతికిం ద్రిప్ప - నున్ననాదు, పూర్వకృతపుణ్యమున నిట్లు - పొగడఁదగిన
నిగమ నిశ్రేణిగల పద - నీరజములఁ, బొంది తేఱితి నెప్పటి - పొలుపు గొంటి. ౬౨

తే॥ నన్ను క్రుంగించు పాప గ - ణంబులడఁచు, నిన్ను వెడఁగనై నేచేయు - నేరములను
మన్నన యొనర్చి ప్రోవు స-న్మాన్య! యనుచుఁ, గ్రన్న నెలవంది దిచ్చు వెఱ.గంబునొందె.

తే॥ సాధువుల బాధ సేయు వి ♦ రాధుఁ డిల్లై, నను చు వలరిన విమలాంగి ♦ జనకజాతఁ
గూడి వేడుక వనములఁ ♦ బాడుచుండు, పక్షి కుతముల నినుచు న ♦ వ్వారుచనిరి. ౬౬

తే॥ కాలుఁ బోలు శరంబులు ♦ కరములందు, గలుగు రాహు ♦ తుల్యులు నాఁ ♦ డెలమి మిగుల
వేదములె రూపునొందిన ♦ విధిని వెలయు, మునుల వనముల మసలిరి ♦ ముదితతోడ.

౨. శరభంగ ముక్తి పటలము. (౪౪)

క॥ ఆరాత్రి వికచ సుమలత, సౌగుగల మసీజ తోడ - సౌఖ్యంబుగ న
య్యారామమందు కడపి శు, భారంభకులు శరభంగు - నర్థయఁగఁ జనుడుస్.

క॥ సునిశిత శరసంహన్నలు, ఘను లచటికిఁ జేరునంతఁ - గలునల దొర ప్ర
ట్టిన ముడుఁగని తమ్ములఁ బో, లక్ను లొకవెయి గలుగు ప్రోడ - గానఁగనయ్యెన్.

క॥ తెలిపిట్ట నడక గల వే, ల్పుల చెలువలు దాల్చినట్టి ♦ భూషణకాంతుల్
మిలమిల మని మిన్నున మెఱు, పులు మెఱయఁగ వాని నడుమఁ ♦ బొలుపుగొలుపుచున్

చ॥ పెలుచగు నీలదేహమున ♦ వేల్పు పడంతుల యాస్య పద్మ కో
మల వన చారులోనయన ♦ మంజుల భృంగ సహస్రకంబుతో
గలహ సుఖాశిచే మహతి ♦ క్రమ నినాద మధుద్రవంబు ని
మ్ములఁ జవిచూచుచుండు శ్రుతి ♦ పుష్పలిహంబులతో ముదంబుతో

తే॥ శాస్త్ర సమ్మతముగఁ గ్రతు - శతమొనర్చి, నట్టి మేటరి; మూర్తిత్ర- యంబుదక్క-
దక్కు- వేల్పుల మకుటము.ల్దాఁకు నట్టి, గండ పెండరములు కాళ్లఁ - గలుగు వాఁడు.

తే॥ జలజవాసినిఁ బోలిన - శచిని గూడి, ముమ్మదంబుల చౌదఁతి - నెమ్మనెక్కి-
పెండి కొండపై నగజతో - వేడ్క-నుండు, లోకనాథుని శంభుని - జోక నెనసి. ౨౩

తే॥ ఏను కలిగి వ్యర్థంబని - యెంచి విధుఁడు, బిడియ పడి కాంతి హీ నుఁడై - వెల్లఁ బాఱి
స్వర్గమే గొడుగయి తన - పైన నిలుచు, డంబు పంబు శ్వేతాతప - త్రంబుతోడ. ౨౪

తే॥ దిక్కరుల మదమును బంకిఁ - జిక్కఁ జుట్టి, బవరముల యందు ధృతిచెడి - బడలి పాఱు
నసురవరుల కీర్తులఁ బట్టి - యంటఁ గట్టి, నట్టులున్న వింజామర - లండ పెరయ. ౭౫

తే॥ అరుణ కిరణుండు నిల్చిన - యట్టులున్న, మేటి బొమ్మ డీకము తల - మెఱయువాఁడు
కౌస్తుభంబు కై వడిని ప్ర - కాశ మమరు, రత్న హారంబు ఱొమ్మునఁ - గ్రాలువాఁడు

తే॥ భాను సంకాశ రంజిత ♦ వజ్రఖచిత, కవచ మవయవంబుల మీఁద ♦ గలుగువాఁడు
విజయలక్ష్మి మందస్మిత ♦ విధము దోఁచు, హార కేయూర భుజములో ♦ ప్పారువాఁడు

తే॥ లెక్కలేక రత్నంబులు ♦ చెక్కినట్టి, నగల జిగియెల్ల నొక్కటై ♦ నెగడి చిత్ర
శక్తి వెలుఁగంగ నింద్రచా ♦ పంబు తోడి, మొగులు కుప్పనాఁ దగి డాలు ♦ మునుమువాఁడు.

తే॥ సకలజగములఁ బరవు వా ♦ సనలు గలుగు, మధువు చిందెడు క్రొవ్విరి ♦ మాలవాఁడు
మీల గెలిచిన వేలుపు మెఱుఁగుఁ బోండ్ల, కనులఁ బోలిన ఖడ్గంబు ♦ గలుగువాఁడు. ౭౯

తే॥ భువన కంటకుఁ డగు పది ♦ మోము లతని, మీఁద వైవఁగ వరిముక్క ♦ మేరయేని
ముక్కవోవక కాంతియుఁ ♦ బొలియకుండు, పవిని చేపట్టు నింద్రుండు ♦ పజ్జనిలిచె.

తే॥ ఉరు తపోధనుఁ డెదురేగి ♦ యుపచరించి, వచ్చుపని యేమి యన వజ్రి ♦ పలికె నిట్లు
నీ తపంబును మెచ్చి య ♦ బ్జాతభవుఁడు, తోడి తెమ్మన వచ్చితిఁ ♦ దోడరమ్ము. ౮౧

తే॥ స్రష్ట మీకిచ్చె నాతని ♦ సత్యలోక, మీరు వేంచేయ ధాతయు ♦ నెదురువచ్చు
శ్రేష్ఠ లోకంబనుచు దానిఁ జెప్పవలెనె?, యీర తెలుఁగరే యన నాతఁ ♦ డిట్టులనియె.

తే॥ కదలఁ జాలని బొమ్మల ♦ కరణినుండి, చెడెడు సత్యలోకంబు నేఁ ♦ జేరఁగలనె?
బాధ తపమూని పెక్కు క ♦ ల్పములు గడచె, నీవెఱుంగవె? యల్పంబు ♦ నిచ్చగింప.

తే॥ ఇట్టి వార్త నీవును వచి ♦ యింపఁ దగునె?, బ్రహ్మలోకంబు పడసియు ♦ ఫలముగలదె
బహుళ భోగముల కేల? తపః ఫలమ్ము, వొందు కాలంబు డగ్గఱె ♦ భువనవంద్య! ౮౪

తే॥ సుస్థిరంబయి నిలుకడ ♦ చొప్పు చెడక, పెరుఁగక నశింపక గుణము ♦ వేఱుపడక
సకల భూతముల్ నశియింప ♦ సమయకుండు, మోక్షపదవిని నేనిప్డు ♦ పొందువాఁడ.

రామలక్ష్మణులు శరభంగుని చూడవచ్చుట

తే॥ ఇట్లు శరభంగ ముని వచి ♦ యించు నెడను, దృఢధనుర్ధరులట వచ్చి ♦ యెదుటఁ గలుగు
కలకలంబును విని యేమి ♦ కతమొయనుచుఁ, దమ మనంబుల యోచించి ♦ దాసి కాంచి

తే॥ బలితమై వజ్రఖచిత సం ♦ బములు వెలయు, నాల్గు రదనముల్ గల సిత ♦ నాగముఁ గని
యింద్రుఁ డిమ్మునీంద్రుని గన ♦ నేగుదెంచి, యుండు ననిమదిఁ దలపోసి ♦ యుత్సహించి

క॥ హరిణాక్షిని తమ్ముని ముని, వరు నాశ్రమ వనముబయట ♦ వదలి యొకండే
హరివలె వృషభమువలె రఘు, వరుఁ డట పరుదెంచె వరత ♦ పస్విం గాంచన్

కll సురలోక నాయకుండీ, ధరనాలుగు వేదములకుఁ - దథ్య ఫలంబౌ
వరమూర్తి రామభాస్కరుఁ, బరుఁగాంచె సహస్రసయన-సన్మము లలరన్. ౯౯

తే॥ కాంచి మదినొచ్చుకొని తన్ను ♦ గాచుటతని, బ్రహ్మాదివ్వరులకు నధి ♦ పతియునైన
రాము సతతంబు మ్రొక్కు- శి♦రంబుతోడ, భుజములను వంచి సాష్టాంగ♦ముగ నెఱింగె.

సీ॥ జయకేతనంబెత్తి ♦ శత్రులఁ బరిమార్చి, వేదార్థముల నేర్పి ♦ విశద ఫణితి
సద్ధర్మమును సదా ♦ సన్మార్గమునఁద్రిప్పి, సంపదనొసఁగి మో ♦ క్షంబు నిచ్చి
శరణాగతులకు వ ♦ జ్ర కవచ మయ్యును, ప్రాణంబులయ్యుఁ ♦ దపంబు నయ్యు
నయనంబులయ్యు సు ♦ జ్ఞానంబు నయ్యు వే, ర్పడక రక్షించు శ్రీ♦రాముఁ జూచి

తే॥ యధిక సమ్మోద భరమున♦నవశుఁడగుచు,మనసుకరఁగఁ బజ్జనినిల్చి ♦మఘవుఁ డంత
నేమి తెలియని కరణిఁ దా♦నెఱిఁగినంత, తెలియఁ బలుకుచు నట్లు స్తు♦తింపఁదొడఁగె

ఇంద్రుఁడు శ్రీరాముని స్తుతించుట.

సీ॥ ఎల్ల వస్తువులందు ♦ నేకరూపంబంది, యంటి యంటకయుండు ♦ నాత్మరూప!
నిన్నంగ నియత ము ♦ ని ప్రవరాధార! వేదాంత విద్యా ♦ వేక వేద్య!
కరుణాసముద్ర! ర ♦ క్షణకార్య నిర్నిద్ర!, తల్లియు నీవ మా ♦ తండ్రి వీవ
దాసులమగు మేము ♦ దైత్యులచేఁ బడ, రాని పాటులు పడి ♦ దీనులమయి

తే॥ త్వత్పాదంబులఁజేరి కా ♦ పాడవేఁడ, నాఁడొసంగిన యభయంబు ♦ నేఁడుపూర్తి
సేయ నిట్టులే తెంచిన ♦ చిన్మయుఁడవు, నీపదాబ్జాతముల భువి ♦ సేతినొందె. ౯౨

సీ॥ క్షీరసాగర శయ ♦ నా! రమాలోల! నీ, కెవరు మిత్రులు? శత్రు ♦ లెవరు? రేయి
యెయ్యది? పగలెది? ♦ యెందు గలవు బాల్య, తారుణ్యవార్ధక్య ♦ దశలు నీకు
నెదియాది? యెదిమధ్య? ♦ మెదియంత, మగుఁగాంచ? లింగవచన నామ ♦ లీలగలదె?
ముందేది? వెనుకేది? ♦ సందేది? యెడమేది? ♦ సొందేమి? యెడయేది? చందమేది?

తే॥ అట్టి నీవిట్లు పురుషమో ♦ హానుఁడవగుచుఁ, జేరి గోదండమూని మా♦చేతములును
నొవ్వ నడవకుండిన నీకు ♦ నెవ్వగలదె?, చిత్తరంజన! మఱుమేలు ♦ చెందఁగలవె? ౯౩

సీ॥ నీనాభిఁబొడమిన ♦ నీరజోద్భవుఁడు వి, లయ కాలముల నెల్ల ♦ లలితరీతిఁ
గొలత కజ్జగఁజేసి ♦ పలుకల్పకాలముల్, గొలిచినఁదటుఁగని ♦ గుణగణాఢ్య!
మున్ను మేదినికుంభ ♦ ముగ నీరుపెరుఁగుగా, మందరగిరి తరి ♦ ప్రమానుగాఁగ
నీహస్త పద్మంబు ♦ లోహటింపక కొవ్వఁ, జిలికి పీయూషంబు ♦ చిక్కఁదనుక

తే॥ దాని మాకు మాత్రమొసంగి ♦ దైత్యవరుల, మోసగించితి వలపట్ల ♦ మోసఁజేసి
దాసులము మేము వారు శా ♦ త్రవులె నీకు?, ధర్మవైరంబు నడఁగించు♦తలఁపుగాక

చ॥ మొదట నొకండవై పిదప ♦ మొత్తమవై తుది నొక్కటా లన
ల్పవ! గుణతత్త్వ భూజకవ ♦ పల్లవ! మావెత దీర్చునాయకా!
కదియుచు సజ్జనావళులఁ - గాచెము దుష్టులఁగోపగింతు; దు
ర్మదమొనరించు దుస్మృతియు - మాయురె! నీదగు సృష్టియే కదా! ౯౫

శా॥ మాయామానవేష్టిత గుత్త్వమా! జనము నీ - మాయఁ బ్రభిన్నింప నీ
వే యధ్యాత్మ వటంచుఁ గాదనుచు నా - య్యేలాడు డెందంబులఁ
నీయాధిక్యము సన్మతుల్ భృగునిచే - నిక్కంబుగాఁ జూచుచో
నీయోగ్యత్వ మెలర్పఁ జేసితి జగ - న్నిర్మాత వంచేర్పఁడఁ. ౯౬

తే॥ ఇట్లు బహుభంగులను నుతి-యించి యింద్రుఁ, డచటిమునికగు భాగ్యంబు-నరసియంత
వర ముసీంద్రుని యానతి - వడసితాను, వచ్చుదారిని మరలి ది - వంబుచేరె. ౯౭

క॥ తరలిన యింద్రుని మది ఋషి, వరుఁడు దెలిసిరాముకడకు -వచ్చిన నతఁడ
ప్పరమ ముసీంద్రుని పదముల, కిరుగ ముదశ్రువులు పులక-లెగయఁగ నతఁడున్.౯౮

క॥ సుకముగ వర్ధిలుమని జా, నకితో లక్ష్మణుని రమ్మ ♦ నఁ వారలు కౌ
తుకమున వచ్చిరి రాముఁడు, స్వకీయ పూర్వ సుఖ నిభ ♦ భంబులఁ దేలెఁ. ౯౯

క॥ రాముఁడు సీతయు లక్ష్మణుఁ, డామాపమ్మ్ముని వచించు ♦ న్యాయము లెల్లఁ
బ్రేమమునఁ జనుచుఁ గిడపిరి, భూమిం డుదయించు దనుకఁ ♦ బ్రమదాలసులై. ౧౦౦

తే॥ పరఁ యువవగు కాంతులఁ ♦ బరఁగు భానుఁ, డొక్కటిగ నల్లుకొని యున్న ♦ దిక్కుదుంగ
మందు కరముల నాతప ♦ మను నరాసిఁ, గొని తమంబను తీఁగలఁ ♦ గోసివై చె. ౧౦౧

శరభంగుఁ డగ్నిం ప్రవేశించి శాశ్వతపదంబు నొందుట.

తే॥ తత్త్వ విజ్ఞాని!శరభంగ ♦ తాపసేంద్రుఁ, డతని యెదుట నగ్నిని చొర ♦ నాత్మ నిశ్చ
యించి ధ్యుక్తముగ వహ్ని ♦ యేర్చుఁడింక, నాకు సెలవిండనుచుఁ దన్మ♦నంబునిల్పె

ఉ॥ చాప విశారదుం డపుడు ♦ శాస్త్ర విశారదుఁగాంచి పల్కఁ-నో
తాపసచంద్ర! మీరిట ము ♦ దంబుఁ జేసెడు కార్య మేది? మా
కోపికఁ దెల్పుఁడన్న నతఁ ♦ డొయ్యన నిట్లను రామచంద్ర! నే
దీపిత వహ్నిఁజొచ్చి ముగి ♦ తిం గొనఁనెంచితి నాఁ గృపాళుఁడున్. ౧౦౩

తే॥ తాపసేంద్ర! నేవచ్చిన ♦ తరుణ మండె, చేయుటేల? యను కుమార♦సింహుఁగాంచి
మారజితుఁడై నతపసి రో ♦ ములు నిక్క, నిట్టలంపు మోదంబున ♦ నిట్టులనియె.

తే॥ విజయ శీల! నేనిచ్చట ♦ వేఁడములఁ, దపము సేయుచునుంటి నీ♦దర్శనంబు
గలుగునను నమ్మకంబుతో♦, గలిగె నేఁడు, ద్వంద్వములు నశియించెనే♦దలఁతుము క్తి.

తే॥ నిన్న మాపున వేల్పు మ ♦ స్నీడు వచ్చి, బ్రహ్మమీకిచ్చో దన సత్య♦పదము రండ
నంగఁ బరమపదంబు నొం♦దంగఁ గోరి, యఁచటి కేగక నిలిచితి♦నయ్య! యనుచు.

చ॥ మనసునకుఁ వచస్సులకు ♦ మానిత నైగమ శాస్త్రవాళికిఁ
దనరఁగ నందకుండు పర ♦ త త్త్వముఁ గాంచిన మాసిచంద్రుఁ డిం
పునఁ గరుణింపుమంచుఁదన ♦ పొల్తుకతో ననలంబుఁజొచ్చి తా
ననుపమ మోక్షభాగ్యరమ ♦ నందె జనంబు వెఱంగు పొందఁగఁ. ౧౦౭

ఉ॥ భావియెఱుంగు పంకజ భ ♦ వ ప్రభృతి త్రిదశాలిచేత వి
జ్ఞావలిచే మమత్వము న ♦ హంకృతి పూర్తిగ నుజ్జగించి ద్వం
ద్వావధి వీడి చేరఁదగు ♦ నట్టి మహాపదముఁ భజించె న
ప్పావని తత్త్వవేత్త శర ♦ భంగుఁడు పెన్నిధి రాము సన్నిధిఁ. ౧౦౮

మ॥ ఒకచోనాడిన నూటవస్తువులఁ దా ♦ నుత్సంగ మందుంచు బా
లికపోల్కిఁ సకలాండ జాలముల నో ♦ లిం గర్భముం జేర్చు న
య్యకలంకేశుని నామ సంస్మరణ పు ♦ ణ్యంబెన్నఁగాదన్న, నా
యకు శ్రీరామునె గాంచువారు కను భా ♦ గ్యంబద్ది సామాన్యమే? ౧౦౯

3. అగస్త్య పటలము. (౫౯)

తే॥ అట్లు శరభంగుఁడంతంబు ♦ నందఁగాంచు, కతన వ్యాకులతఁ బొంది ♦ ఘనగభీరు
లతని యాశ్రమస్థలి వీడి ♦ యవలికేగి, రవనిజం గూడి విసుఁగుతో♦నాదతోడ. ౧౧౦

క॥ వనములు వృక్షంబులు నదు, లును గిరులును కొండచటియ ♦ లును మనమలరఁ
గనుచుఁ గుసిగుంపు వడయక, చని రమ్మువ్వురును దాఁటి ♦ సమ్మదలీలన్. ౧౧౧

తే॥ నలువమనుమలు వాలఖి♦ల్యులునుహీన,యతులు బోడలుజటిలులు♦యతివరులును
దండకారణ్య వాసు లౌ ♦ తపసులెల్ల, ముదమునంది రాముని గన♦నెదురుకొనిరి.

క॥ క్రూరగుణుల రాకాసుల, పోరుపడఁగ లేక క్రుంగి ♦ పొనుఁగు పడిన య
వ్వారలు రాముఁగనిరి జల, ధారలఁ గనినట్టి మ్లాన ♦ తరువులఁ బోలెఁ. ౧౧౩

క॥ పెలుకుటి రాకాసుల పే, రులు తడఁబడఁ బలికి దుఃఖ ♦ రోగులయిన మా
నులు మండు నడవి వెలువడి, తలిఁ గను క్రేపుల విధానఁ♦ దనిసి రెడఁదలఁ. ౧౧౪

క॥ రాక్షసులు సేయు బాధల, మోక్షము గనలేక కుందు ♦ మునివరు లబ్ధిఁ
రక్షింప నొక రా నుప, లక్షించిన పగిదిఁ గని తో♦లంచిరి కలఁకఁ. ౧౧౫

క।. తమ తపమే పండయి గా, రమున నెదురు వచ్చు పగిది ♦ రాముఁడు రా మో
దమున మునులు భవ కారా, విముక్తి గను యోగులట్లు ♦ విలసిల్లి రటఁ. ౧౧౬

కll కోరిన వారికిఁ గోరిన, కోరికలిడు తపము నూని ♦ గురుశాంతులునౌ
కారణమున రాకాసుల, పోరుపడగ లేక కష్ట ♦ ములఁ బడి రోర్మిన్. ౧౧౭

కll లేచిరి వచ్చిరి మేఘుఁడు, పూచిన నీఁడబోలు రాఘు ♦ వుని హాసి రతం
డేచిన భక్తిని మ్రొక్కిన, నోచిన ఫలమొంద వరుస ♦ నొసఁగిరి జయముల్

తే॥ వారిఁ గొనిపోయి చక్కని ♦ పర్ణశాల, యొసఁగి యాతిథ్య మిడి తమ ♦ యనికిఁ కేగి
యవల సోఁకులవలన సంభవములైన, తొందరల దొంతరలఁ దెల్పఁ ♦ దొడరి చనిరి

ఆ॥ వచ్చు మునులఁ గాంచి ♦ చెచ్చెరఁ గూర్చుండఁ, బనిచి యాజ్ఞజయుడుగి ♦ వారుతనిసి
చక్రవర్తి తనయ! సమకుఁజేసినట్టి మా, నోగులు వినుమ యనుచు ♦ నుడివిరిట్లు. ౧౨౦

చ॥ కినికర మింతలేని మది గిల్గిన రక్కసిమూఁక పాప వ
ర్తనమునఁ గష్టపెట్టి చెడు ♦ దారులఁ దీసితపంబు పాడుగా
నోనరిచి చేయరాని కిడు ♦ నొప్పములం బొనరింప మాతపో
ఘనసథ ముజ్జగించి కిడ ♦ గండ్లను పొందుచు నుంటి మిచ్చటన్. ౧౨౧

తే॥ పులులవనమున జింకల ♦ పోల్కిమేము, రేయిఁబవలు గిగ్గోలొంది ♦ కృశతనంది
చితికి ధర్మపథంబు వీ ♦ డితిమి మాకుఁ, దలఁప ముక్తి యుఁగలదె కో ♦ దండపాణి!

ఉ॥ కాము తపోనియుక్తులము ♦ కాము శ్రుతుల్ చదివించు వారమున్
గాము పఠించువారమును ♦ కాము మఖంబులు వేల్చువారమున్
గాము పరార్థ చింతకులు ♦ కాము నియామక కార్యనిష్ఠులున్
గాము గురుత్స్వవర్తనులు ♦ కామిఁక బ్రాహ్మణులున్ రఘూత్తమా! ౧౨౩

తే॥ ఇంద్రుఁడో దానవుల యాజ్ఞ ♦ యెడఁదయందు, శిరమునందును తాలిచి ♦ చెలఁగువాఁడు
కాన మాతండ్రి! మాకడ ♦ గండ్లఁ దీర్చు, వారు లేరు మాభాగ్యాన ♦ వచ్చి తీవు.

తేll రాజరాజ సుతుండవు ♦ రాత్రివంటి, దుఃఖమున నేమి యెఱుఁగక ♦ దొరలుచుండఁ
దివిరి రవివోలె నీవరు ♦ డెంచి తయ్య, అభయమంటిమి కరుణామ ♦ యాత్మ! కావు.

శ్రీరాముఁడు మునుల కథయ మిచ్చుట.

తేll జనకజాజాని యిట్లను ♦ దను జవరులు, నన్ను శరణొందఁ జేసి యెఁ ♦ దున్న నేమి ?
మచ్చరాసన నిర్ముక్త ♦ మార్గణముల, నేలఁ గూలు వారలు దుఃఖ ♦ మేలమీకు?

ఉ॥ తండిరినాకమేగఁ, బిన ♦ తల్లి వరంబులు గోర, నాదు త
మ్ముండును నిందకై యడల ♦ భూరిగుణాఢ్యులు పౌరులేడ్వఁ, గో
దండము నూని సీతయును ♦ తమ్ముడుఁ దోనరుదేర, నిట్లు నే
దండకఁ జేరుటన్న మదు ♦ దాత్త చిరంతన దిష్టమే సుమీ. ౧౨౨

ఉ॥ ధర్మపథానువర్తుల యు ♦ దార మహత్త్వ మెఱుంగలేని యా
దుర్మతులన్ వధించి మహిం ♦ దోరపు ధర్మము నిల్పనేని నేఁ
గార్మ్మకమున్ ధరించి వృథ ♦ గాదె జగంబున సంచరించుట కే?
నిర్మల భాగ్యమన్న మతి ♦ నెక్కొనునే యితరంబు నాకిఁకన్? ౧౨౮

తే॥ ఘన తపస్వులరగు మీరుఁ - గష్టులైన, రక్కసుల సంబంధములు న♦ర్తనము సేయ
ధనువుమోసిన నాబాహు - దండములును, దగిన ప్రశాంతి నోఁచుత -ధరణీయందు.

తే॥ గోవులను విప్రులను దీన-కోటి శరణు, చొచ్చువారి రక్షణముకై -చచ్చువారె
వేలుపులు గూడ నినుతింపఁ-జాలినట్టి, దేవతాశ్రేష్ఠులగుదురు - దివమునందు. ౧౩౦

తే॥ తారకారి త్రిపురవైరి - దనుజవైరి, వచ్చికాచిన, నెవరు దు-ష్పథులు వారి
వారివారిని తుదముట్ట - వ్రచ్చువాఁడ, శంకమాని సుఖంబుండుఁ-డింకమీరు. ౧౩౧

క॥ అనిన విని మదిని ముదమం, దిరువారు త్రిదండములను - త్రిప్లాచుఁ బన్నా
లను పఠియించుచు నర్తన, మొనరించుచు నిట్టులనిరి - ప్రోత్సాహమునన్. ౧౩౨

క॥ లోకేశ! నీవ కినియఁ ద్రి, లోకంబులఁ బోలు కోటి - లోకము లెదురై
తాఁకిన నేమగు? నిక్కపు, సాకిరు లీ శ్రుతులు తపము - జ్ఞానము తగవున్. ౧౩౩

క॥ కావున నీగడువగు నేం, డ్డీవనమున నిలిచి మాయ - భీష్టార్థంబుల్
కావింపు మనఁగ రాఘవ, భూభుఁ డందుఁడ మోద ..మున సీకొనియెన్. ౧౩౪

ఆ॥ వారలటఁ బడేండ్లు ♦ వసియించి యుఁడిరి, మునులు పిదప దీర్ఘ ♦ ముగఁ దలంచి
యిద్ధగుణుఁ డగస్త్యుఁ ♦ డెలమి వసించు న, వ్వనముఁ జేరుఁడన్న ♦ వారలేగి. ౧౩౫

సీతారామలక్ష్మణులు సుతీక్ష్ణు గాంచుట

ఆ॥ బీటలైన చోట్లు ♦ వెసళ్ళు గలచోట్లు, పొదలు దట్టమైన ♦ పదములందు
చనుచు వడి సుతీక్ష్ణుఁ ♦ డను బ్రహ్మతేజస్వి, తపమొఱ్ఱుచున్న ♦ తలము గనిరి. ౩౬

ఆ॥ గర్వరహితులైన ♦ కాకుత్స్థ వర్యు ల, మ్మునికి మ్రొక్కి పతిఁడు ♦ ముదముతోడ
నిట వసింపుఁ డనుచు ♦ హితమతిఁ బల్కి వా, సిత సుగంధ వన ప♦సించినారు. ౧౩౭

క॥ శ్రీరామునకుం దగు నుప, చారమ్ములు చేసి వత్స! సమ్మద మూర్ఖ
మీరిట కరుదేరఁగ నే, పారిన నాతప మడెంత ♦ యతిశాయి యొకో!. ౧౩౮

క॥ అనవుడు రాఘవుఁ డిట్లను, మునివర! బ్రహ్మస్వయమున ♦ బొడమిన ఋషులన్
మునుకొని మీవలె ఘనతప, మొనరించిన వార లెవ్వ ♦ రు తమ చరితా!. ౧౩౯

క॥ సాధుజన దర్శనంబున, నేధన్యుఁడనై తి నన ము ♦ ని ప్రవరుఁడు ప్రే
మాధికత నిందవగుచుఁ ద, పోధన మఖిలంబు గొనుము ♦ పూత చరిత్రా!. ౧౪౦

క॥ అను మునికి రాము భూవిభుఁ, డను మీకృప తపము కంటె ♦ నధికమయ్యెనన్
మనమున నగస్త్యఋషివరుఁ, గని నెంచితి నదియ కోదువ ♦ గాంపుడనన్. ౧౪౧

క॥ రామా మేలే తలఁచితి, నే మున్దే యదియ తెలుప ♦ నిచ్ఛించితి నీ
వా మహనీయుం గాంచుము, క్షేమంబులు నీకు నెల్ల ♦ జేకుఱు నచటన్. ౧౪౨

క॥ అతఁడును నీరాకకు న, మ్మతిని ప్రతీక్షించుచుండు ♦ మానుగ నటఁజే
రితివేని జనుఁడు కును దే, వతలకు శ్రేయంబులగుఁ గృ ♦ పాపర! యనుచున్.

క॥ ఆదారి చూపి యాశీ, ర్వాదమ్ములు సేసి యనుప ♦ రఘురాముఁడు స
మ్మోదమునఁ దేనె వాఁకల, పాదులుగల యయ్యగస్త్య ♦ వనముంజేరెన్. ౧౪౪

శ్రీరాముఁ డగస్త్యుఁ డెదుట వచ్చుట.

చ॥ ధరణిఁ ద్రివిక్రముం బలెను ♦ ద్రావిడ భాషను గొల్చినట్టి స
ద్గురు వరుఁడా యగస్త్యుఁడు, క ♦ కుత్స్థకులేశులు రామలక్ష్మణుల్
హరువుగఁ గాంచవచ్చు నడి ♦ యారసి పైకయి నుబ్బు మోద సా
గరము జగంబునిండఁ బడ ♦ కంజము లాతఁడు గొల్వఁగాఁజనెన్

ఉ॥ మున్నొకవేళ రక్కసులు ♦ మున్గిన వారిధిఁ జూపి వీరలన్
మన్నిగొనంగ వేల్పులకుఁడు ♦ మార్గములేదు కృపన్ వహింపవే
యన్న సురాళి కూరిమిని ♦ యంబుధి తోయములెల్ల నొక్కచే
తిన్నఁ జెనుంచి త్రావి యిక ♦ దంబుగ నుమ్మినవాఁడు పిమ్మటన్ ౧౪౬

తే॥ వంచకుండగు వాతాపి ♦ సంచితముగ, మెసఁగి జీర్ణించికొని వాని ♦ యనుఁగు దీసి
వానియనుజు నిప్పులుచేసి ♦ ప్రాణికోటి, నెఱిని గాచిన ధీరుండు ♦ కుంభజుండు.

ఉ॥ యోగులు విభ్రమం బారసి ♦ యుత్కటసంకట మొంది వేఁడను
ద్యోగితి సూర్య చంద్రులని ♦ వ్యోమము నంటి పెరింగి యడ్డు విం
ధ్యాగముఁ గాలనూని భుజ ♦ గాధిపలోకము దాఁకఁద్రొక్కి పు
న్నాగము నెక్కఁ బోల్కి జత ♦ నంబున నెక్కిన యట్టి జాణఁడున్. ౧౪౭

ఉ॥ పార్వతి పెండ్లి వేఁ ద్రిదశ ♦ వంబులు ప్రాణులు చేరు హేతువై
యుర్విర క్రుంగి యొరగిల ♦ నొయ్యన దక్షిణ మేరు మంచు నా
శర్వుఁడు కోర దక్షిణ ది ♦ శంగల శైలము నెక్కి ధారిణిన్
సర్వసమంబుగా నిలుపఁ ♦ జాలిన తత్త్వ మహాత్త్వ సత్త్వుఁడున్. ౧౪౮

తే॥ తనియ ముక్కంటి యొసఁగిన ♦ ద్రవిడ భాష, కిదియె పేర్చెను శ్రుతికంటె ♦ వేఁగటంచు
ఘనుల వాడుకఁ బట్టియుఁ ♦ గనఁబట్టి, చింతనము చేసి వెల్లడిం ♦ చిన ఘనుండు.

తే॥ స్వర్గ మర్త్య నాగములందు ♦ సకల జీవ, రాశి యెడఁదల బుక్కు-లఁ ♦ గ్రాలు నాతఁ
డితఁడ యని యెల్లరు తలంచు ♦ ధ్యేయవస్తు, తత్త్వమగురాముఁగాంచును ♦ తక్-ంర వాఁడు

చ॥ వినుతగుణంబుల న్నెగడు - వేదములఁ బఠియించి పెంచు జ్ఞా
న నికషమందు రాచి జత - నంబునఁ దోయఁజగర్ఘుఁడుం దుదిం
గనుఁగొనలేని తత్త్వమని - గారము రాముని పైనఁ జేర్చి యా
తనిఁగని పల్కు భాగ్య మది - దక్కుటకుఁ ముదమందు నాతఁడున్.

తే॥ అసమదైత్య బలంబను ♦ వినము పేరు, తొట్టి మాయించు మంచి వై ♦ద్యుండువచ్చె
బ్రదికి రమరులు మునులు జీ ♦ వములఁ గనిరి, ధర్మవర్తనులైనారు ♦ తక్కు జనులు

తే॥ ఇతర జీవులఁదిన హరియిం - చు దైత్య, భయద నిర్ఘాత సంఘాత - పాత సదృశ
కోపవహ్నిఁ జల్లార్ప ర - ఘు ప్రవీరుఁ, డంచి తాంబుదమూర్తి యే - తెంచెఁనుచు.

ఉ॥ తీరుగ సర్వలోకములు - దిక్కులు దూర్గతి నీఁగి సద్గతిం
జేర నుదారతర్క బహు వి - శిష్ట తపఃఫల జాతయైన కా
వేరిని కుండికం గొనుచు - వేడుకఁదెచ్చు నగస్త్యమౌని యా
శ్రీరఘు వీరుఁగాంచి విల - సిల్లి ముదశ్రులు రాల్చిరిచ్చలన్. ౧౫౫

తే॥ మస్క-రీంద్రుని గనుచు న-మస్క-రించి, సీతయును రామలక్ష్మణుల్ - చెలఁగినిలువ
ద్రవిడ భాషాప్రసిద్ధుండు - తనిసి యలమి, స్వాగతము వచియించె స-ద్భాషణముల.

తే॥ యతివరులు పనసలు వేళ్-యతనిఁ జుట్టి, తమకమండలు జలము మ - స్తమునఁ జిలికి
విరులు సల్ల నగస్త్యుండు - విశదమైన, తన ప్రశాంత వనమునకుఁ-గొనుచు నేగె. ౧౫౭

తే॥ వీరుఁడాతని పర్ణకు - టీరమందు, నిందుప్రేమతోఁగొని హర్ష - మందియుండ
ఘనతపము సేయు మా తపో - వనముచేరి, తపము పూర్తిగానించి తు - దాత్తచరిత!.

చ॥ అని వచియించు మౌనిఁ గని ♦ యాతఁడు పల్కు సమస్తదేవతల్
మునులును వృద్ధులుర్ నృపతి ♦ ముఖ్యులు నావలె మీకృపర్ భరిం
చిన ఘనులేరు లేరు పలు ♦ శ్రేయము లొందితి సప్తలోకముల్
మునుమిడి గెల్చినాఁడఁ బొలు ♦ పుర్ గడియించితి జన్మధన్యతర్. ౧౫౯

చ॥ శశిధరసన్నిభుండయిన ♦ సన్మని రాముని గాంచి యిట్లనున్
వశమయి * యష్టమంగళ గు ♦ ణంబు లెసంగిన రామభద్ర! స
ద్యశము గడించి తండ్రిని య ♦ థార్థ వచస్కు-నొఁర్చి దండకా
దిశ కరుడెంచు నాఁడె యరు ♦ దేరుదు వియ్యెడ కంచు నెంచితిర్. ౧౬౦

---

*అపహత పాప్మత్వము. విజరత్వము, విమృత్యుత్వము, విశోకత్వము, విచిగిత్సత్వము, అభి
ధానత్వము, సత్యకామత్వము, సత్యసంకల్పత్వము, అనునవి అష్టమంగళములు.

తే॥ ఇంద నీవుండు మిట వసి ♦ యించియున్న, మాతపంబు లభీష్టముల్ ♦పూతపూచు
క్రూరులగు రక్కసులు వచ్చి ♦ కొడిమెసేయ,వారి వధియించి మాయెద♦వనటదీర్తు.

ఉ॥ పాలనమ్మ హాలంబు గొని ♦ పాడియె పంటయొనర్చు రాట్నుతా!
శీలము నీతియుఁ శ్రుతులు ♦ చెల్వగు ధర్మము వృద్ధి నొందెడుఁ
మేలు గడింత్రు వేలుపులు ♦ మృత్యువు గొండ్రు నిశాచరుల్ సదా
యోలల నాడు సమ్మద ప ♦ యోధి జగంబు నిజంబు నిల్వుమా. ౧౬౨

ఉ॥ అమ్మని యట్లు పల్కినిని ♦ మాయతబాహుఁడు రాముఁ డిట్లనుఁ
సమ్మతి మీయనుజ్ఞ గొని ♦ చంపెద సోకుల దిమ్మమాల్చెదఁ
నెమ్మది గూర్తు మీకు నిది ♦ నిక్కము సమ్మఁడు యాతుధాన సం
ఘమ్మ చరించు దిక్కుకడఁ ♦ కిఁ మునుపేగుట యుత్తమానఁ. ౧౬౩

అగస్త్యుఁడు రామునకు వైష్ణవ ధనువు నొసఁగుట.

ఉ॥ మంచిది పోయిరమ్మనుచు ♦ మానివరుండు రమా హృదీశ్వరుం
డంచిత రీతిఁదాల్చు జగ ♦ దప్రతిమాన శరాసనంబు పూ
జించుచు నుంటి నట్టయ వి ♦ శిష్ట నిషంగము తోడ నిత్తు దు
ర్వంచకులైన వారి సమ♦ రంబునఁ ద్రుంపుమ యంచు నిచ్చుచున్. ౧౬౪

తే॥ ఈజగములెల్ల నొకతల ♦ యిద్ది యొక్క, తల యనఁగ నొప్పు కత్తియు ♦ దర్పకారి
నగ ధనువుగొని పుర దహ ♦ నంబు సేయు, నసదృశంబగు విశిఖంబు ♦ నమరనిచ్చి.

చ॥ కుజములు సైకతంబులును ♦ కొండలు నెత్తుగఁగల్గి ప్రక్కలన్
సజలములైన వాహినులు ♦ చల్లగనొప్పి ప్రశాంతభూమియై
సుజన మనోభిరామమయి ♦ సూన గుళుచ్ఛ వికాస భాగ్యమై
యజిర వినోదమై పరఁగు ♦ నట్టిది పంచవటీ స్థలంబగున్.

తే॥ అచటఁ దోక వడ్లును తేనె ♦ యరటి పండ్లు, గలవు కావేరివంటి యే ♦ ళులునుకలవు
జానకిం గూడి యాడ హం♦ సలును కలవు,అందు వసియింపఁ దగుదు వీ♦వార్యవినుత!

తే॥ అనుడు నీలమేఘ శ్యామఁ ♦ డతని కెఱఁగి, యాజ్ఞ గైకొని పికవాణి ♦ యైన సీత .
యనుజుఁడగు లక్ష్మణుండు వె ♦న్నంటి రాఁగ, నమ్మునీంద్రు మనస్సుతో ♦నచటికరిగె.

౪. జటాయు దర్శన పటలము. (౪౮)

ఉ॥ చేరిక గల్గి నట్టివియుఁ ♦ జేరక వేఱుగనుండు భూమిభృ
ద్వారము గాంచి యెక్కుచును ♦ దాఁటుచు వేగయుతంబులైన వాఁ
పూరము లందు తెప్పపయిఁ ♦ బోవుచు దవ్వు తరించి కాంచిర
వ్వారలు ప్రేమ వేగ పది ♦ భావితవాయువు సజ్జటాయువున్. ౧౬౫

తే॥ కరఁచినట్టి బంగారంబు♦కరణి నుదయ, గిరి శిఖరముపైఁ జేరు భా♦స్కరుఁడు దిశలు
వెలయఁ గిరణపఙ్క్తులు ♦ విరియఁజేసి; యున్న మాడ్కి ను త్తేజుఁడై ♦యున్నవాని.

తే॥ నీలగిరిఁ బోలు కచ్ఛప ♦ నేత పైని, క్షీరనార్ధిలో శశికాంతి ♦ చేరియుండ
నిర్జరులు మథియింపంగ ♦ నిలిపినట్టి, మందరాగంబు కై వడి ♦మలయు వాని. ౧౭౧

క॥ నీలాకాశ వికాసము, మూలంబడ రక్తకాంతి ♦ మొనయు సదమలర్క
నీలగిరి మీఁదఁ బొడవు ప్ర, వాళ లతలు పరవు వెరవు ♦ పరవిన వానిన్. ౧౭౨

ఉ॥ లోపము లేనివాఁడు గుణ ♦ లోలుఁడు సత్యయుతుండు శీలి సం
తాపము లేనివాఁడు నెఱి ♦ ధర్మపథంబు లెఱుంగు ధీరుఁడున్
గోపము లేనివాఁడు పెను ♦ కూరిమివాఁడు కుశాగ్రబుద్ధి దు
ర్లాపము లేనివాఁడు సుక ♦ లావిదుఁ డార్యుఁడు దూరదర్శియున్. ౧౭౩

తే॥ అనిశ మింద్రు నంకుశధార♦నెనయుచంచు, పుటముతోఁ గ్రూరరాక్షస♦ఘటనులను వి
దారణముచేసి యమునకుఁ ♦ బారణమ్ము, చేసి పిదప గాత్రముల భు ♦ జించు వాని.

తే॥ గ్రహచయము నేలు ధ్రువచక్ర♦గతిఁదనర్చు, రత్నఖచితహారము మెడఁ♦ గ్రాలువాని
మేరు గిరి మీఁద వెలుఁగొందు ♦ మిహిరుఁబోలు, ఘనకిరీటంబుశిరమునఁ♦గలుగువాని

తే॥ వర్ణనాతీతమగు కీర్తి ♦ వలలువాని, నెరులు సరీయింప నుదయించు ♦ నరుణు తనయుఁ
గల్పకాలముల్ త్వరలోనఁ ♦ గడపుగట్టి, దినము లట్టులఁ జూచిన ♦ తెఱఁగు వాని.

తే॥ శైలమున నిల్చి యది మోవఁ ♦ బాల కీలకుఁ, గ్రుంగి పట్లుండు తోఁపిక♦కొఱలువానిఁ
గాంచి రామలక్ష్మణులు శం ♦ కాపిలగ్న, హృదయు లగుచు నాతని దరి ♦ కేగి నారు.

క॥ తన ముగియిక తాన వెదకి, కొని వచ్చిన రక్కసేని ♦ కుహనాకూపం
బనియును బలియుఁడు గరుడుం, డనియును దెలపోసి చూచి ♦ రలుకన్వానిన్. ౧౭౮

తే॥ దృఢ ధనుష్మంతులును వీర ♦ తేజులైన, రాక్షుమారులఁగని జా ♦ రాజియున్నఁ
దాపసులు గారు వేడ్కకై ♦ ధరకు దిగిన, సురలొయని జటాముపువారి♦నరసిచూచె

ఉ॥ కాంచితి వాసవుల్ సురలఁ ♦ గాంచుచునుంచు సతంబు భక్తిమెఁ
గాంచితి మాధవుల్ గనక ♦ గర్భుని శంకరు నిట్టివారలం
గాంచను మారుఁడేనియును ♦ కాంచిఁ సిగ్గిలి మూలదాఁగువాఁ
డంచితులైన వీరి చర ♦ ణాబ్జ పరాగము నేని పోలునే?. ౧౮౦

చ॥ గొనకొని మూఁడులోకములు ♦ కూడ ♦ భరింపఁగఁ జాలు భద్ర ల
క్షణముల దేహములెల్లయు ♦ కార్ముకవీరులు లక్ష్మఁబోలు ని
వ్వనజదళాక్షితో హరుల ♦ వైనముఁ జరియింపనేల? నా
మనమును చూఱగొన్నగుణ ♦ మూన్య లడెవ్వరి పుత్త్రిలోకదే? ౧౮౧

ఉ॥ ఒక్కఁడు చూడ నీలగిరి ♦ యొక్కరుఁడో యరుణాచలంబు పే
రక్కు - లక్ష్మికిన్నెలప్ర ♦ లందపుఁ గన్నులొ పద్మపత్త్రిముల్
చెక్కిళ్ళు లద్దముల్ మఱియుఁ ♦ జెన్నగు మొక్కటులెల్లఁ జూడ నా
నుక్కవకాఁడు కోసలర ♦ మాపతి పోలికలే కనంబడున్. ౧౪౨

తే॥ ఇట్లు యోచించుచున్నంత ♦ నిలకులేశు, లతని శాసిరంత జటాయు ♦ వాదరమున
ధనువ్రులం చాల్చి మునులచం♦ దమునవచ్చు,వీరులార! మీరెవ్వారు♦ దెనుచుఁడనుడు.

తే॥ సత్యమే తక్కవేఱు కాం ♦ చని కుమార, వరులు ధారణి నేకాతి ♦ పత్త్రిముగను
దివిజవైరుల గుండియల్ ♦ బిగ్గురనఁగ, పాలనము సేయు దశరథ♦ప్రజలమనిరి. ౧౪౪

జటాయువు దశరథ మరణము విని శోకించుట.

తే॥ అపుడు నానంద వనధి ♦ మునిఁగి లేచి, ప్రీతి వారలఁజేర్చి ప ♦ రిష్వజించి
జనకు దీర్ఘ బాహులు బలి ♦ ష్ఠ ములె చెప్పు, డింపుమై నన నవ్వార ♦ లిట్లు లనిరి.

క॥ అనుమాటను మఱి తప్పుట, యనుచితమని జనకుఁ డేగె ♦ నమరపురికి నం
చను నంత నాజటాయువు, వనట భరియింపలేక ♦ వ్రాలెక ధరణిక. ౧౪౬

క॥ ఇరువురు కరములఁ బట్టి, శ్వారు లేవఁగనెత్తి బాష్ప ♦ జలముల మొగముల్
బరిమార్జన మొనరింపఁగ, మరలఁ దెలివి నొంది యతఁడు ♦ మఱుఁగుచు వంక

ఉ॥ త్యాగము చత్రముఁ శమము ♦ దాల్చిన నిఁగని సిగ్గునొందు క
ల్పాగము చంద్రుఁడుఁ భువియు ♦ నందఁగరాని ప్రమోదమంద, యా
చాగుణపాళి ధర్మమును ♦ నన్నును దుఃఖపయోధి ముంచి మా
కేగతి చూపి పోయితి? నృ ♦ పేంద్ర! యశస్కర! సత్యభూషణా! ౧౪౮

చ॥ జగముల కెల్ల నీడనిడు ♦ చత్రము దాల్చిన చక్రవర్తి! యీ
జగములఁ గాచు కార్యమొక ♦ చక్కని వీడి మదీయ మైత్రి నీ
వగఁ బరికింప నేగితివొ? పాపపుఁ బుంజమనైన యేను గ్ర
ద్దగ జనియించి ధర్మములఁ ♦ దప్పి యడంగక యుంటి నిచ్చట ౧౪౯

ఉ॥ శంబరుఁద్రుంచు కాలమున ♦ సర్వ జగంబు లెఱుంగ నీవు ప్రా
ణంబులు నేను దేహమని ♦ నమ్మఁగఁబల్కుట తప్పవే కదా?
వెంబరయా కృతాంతుఁ డవి ♦ వేకముచేత నసూత్కరంబు భూ
మింబడ దేహముంగొని భ్ర ♦ మించి దివంబున కేగె నేమొఁో?. ౧౫౦

తే॥ కీర్తి వ్యాపింపఁగా నగ్ని ♦ కీలలఁబడి, మాఁడవలయునుగాక యి ♦ మ్మాడ్కి నబల
యట్లు దుఃఖింపఁ దగునె? యం♦చతఁడు లేచి,వత్సలార! నినుండని♦పలెక్క నిట్లు.౧౫౧

సీ॥ దక్షప్రజాపతి ♦ తనయులఁ గాంచె నేఁ, బండ్రవారల నొక్క ♦ పగిదినున్న
పదుమువ్వురను కశ్య ♦ ప్రజాపతికిచ్చె, వారిలోఁ దిలకమై ♦ వఱలు నదితి
ముప్పదిమూఁడు కో ♦ ట్లొప్పు సురలఁగాంచె, దితియను సతి పూర్వ ♦ దేవతాళి
నఱువది యాఱుకో ♦ ట్లడరంగఁ గనియెను, దనువను చెలిగనె ♦ దానవులను

తే॥ మనుజతతిఁ గాంచె మతియను♦మడఁతి, సురభి, కాంత కామధేనువ్రతురం♦గంబులాది
మృగములం గాంచె, సింహక్ర ♦ మేల గార్ద,భాదులను క్రోధవశయను ♦ నతివపడసె.

సీ॥ వినతా వనితగాంచెఁ ♦ బిడుగుల మెఱపుల, నరుణుని గరుడు ది ♦ వాంధములను
కంకంబు లాదిగాఁ గల పెనుపక్షులఁ, దామ్రయ పడఁతి యొం ♦ దంగఁగనియెఁ
బిచ్చుకల్ పూరేళ్లు ♦ బెళవలు కోఁజులు, మున్నగు పినపిన్న ♦ పులుఁగు తెగలఁ,
గళయను నామె తీఁ ♦ గలు చెట్లుగుల్మముల్, మొదలగు నుద్భిజ్జ ♦ ములను పడసె

తే॥ భయద ఫణములుగల యహి♦వ్రతతిఁగాంచెఁ,గద్రువయనువెలందినా♦గములుతక్కు-
వానిఁ గనె సుతయనునది♦తానరిష్ట,యుడుము లుడుతలు తొండలు♦పడసెఁ బుడమి

సీ॥ జలచరంబులఁ గాంచె ♦ నిలయను నెలనాఁగ, యట్టులా చెలులు చ♦ రాచరముల
విరివిగాఁ బడసిరి ♦ వినతా సుతులలోన, నరుణుండు రంభ యం ♦ దమరఁ గాంచె
మమ్మ, మాయన్న సం ♦ పాతి నన్ను బటాయు, వండ్రు దివౌకసు♦లందు నుండి
తక్కు-జాతుల వేఱు ♦ లెక్కిం చు కాలాన, జనియించి నాఁడ మీ ♦ జనకుహితుఁడ

తే॥ నరుణుఁ డెందెందు వర్తించు ♦నందు నందుఁ, దిరుగనేర్తు నెదురులేక ♦ దివ్యతేజ
లార! మిము గంటి మీతండ్రి♦నారఁ గాంచి, నట్టులయ్యె మనంబున♦ నలరు మిగిలె

తే॥ ఆతఁడిటు వల్క- రాఘవు♦లంజలి గొని, యుబుకు వంతచే బాష్పంబు ♦ లురలఁ గీర్తి
నిచటనిల్పి నాకంబున ♦ కేగుతండ్రి, మరలి రాఁజూచు కైవడి♦ మసలినారు. ౧౯౫

ఉ॥ అత్తఱి రామలక్ష్మణుల ♦ నర్మిలిఁ బక్షములందు చేర్చి రా
జోత్తములార! నాకుఁదగ ♦ నుత్తరకార్యములెల్ల మీరలే
యిత్తఱిఁ జేయఁగావలయు ♦ నిద్దఱు మూర్తుల కొక్క- జీవమై
హత్తిన మిత్రుఁడేగ భర ♦ మైకనుదేహము సగ్గి నీఁగెదన్. ౧౯౬

క॥ అను పక్షిరాజు పలుకుల, ఘనులగు రాఘవులు వినుచుఁ ♦ గైమోడ్చివెనన్
గనులను ముత్తెంబుల యను, వున బాష్పము లురల ననిరి ♦ పొక్కుచు వనటన్.

తే॥ కడఁక మాజీవిత సహాయ ♦ కారియైన, తండ్రి సత్యవాక్యంబుకై ♦ తరలె దివికి
నిప్పుడీవును మము డించి ♦ యేగునెడల, మాకు దిక్కెవ్వరింక నీ ♦ లోకమందు?

ఉ॥ వీడఁగరాని ప్రేమపద ♦ విశ్రుత రూపులఁ డల్లిదండ్రులన్
వీడితి మాప్తబంధువుల ♦ వీడితి ముద్ధతమౌ నయోధ్యయున్

వీడితి మెల్లనంపదలు ♦ వీడని కానలలోని కష్టముల్
వీడితి మేము మీావలన ♦ వీడుట పాడియె మీారు నిచ్చటన్?. 197

తే॥ అని తపించుచు నిల్చిన♦ యనఘులఁ గని, యిపుడు నేను దేహాను వీడు♦టింపు గాక
యున్న మీారయోధ్యకుఁ జేరు ♦ క్రమ్మనివిఁచి, దశరథుం జేరు వాఁడనో♦తనయులార!

మ॥ జనకుండుఁ దివికేగఁ బూజ్యమగు రా ♦ జ్యంబీరు పాలింప కి
వ్వనికిఁ రాఁగలమేమి? యేమి జరిగెఁ ♦ బల్కుండు దూపిల్లు నా
మనముఁ నిర్జరదైత్య పన్నగ రిపు ♦ త్రాణాథు లేరేని నే
గిని గాంచినఁ దీర్చి మీాకు నభిషే ♦ కింతుఁ మహీంద్రమ్మటన్. 200

తే॥ జనకుఁడైన జటాయు వీ ♦ సకణిఁ బలుక, నన్న తమ్మునిఁ గ్రేఁగంట ♦ సరయునంత
నతఁడు పినతల్లియగు కై క ♦ కతఁ జరగు, వృత్తమెల్ల స్పష్టంబుగా ♦ విన్నవించె.

తే॥ తండ్రి సత్యవంతుం జేసి ♦ తల్లి పలుకు, తలను దాల్చి రాజ్యమ్మును ♦తమ్మునకు నా
సంగు త్యాగమూర్తి! తండ్రి! సంతనగను, నీ పనుల్ మతి యేరిచే ♦ నెగడు? ననుచు.

తే॥ కమలనేత్రుని శిగియూరఁ ♦ గౌఁగిలించి, శిరము మూర్కొని యశ్రువు♦లురలఁగాంచి
యోసమర కుమార! నీ ♦ వీసరణిని, పితరునకు నాకు యశము ♦ గాపించి తనుచు.

తే॥ గాజులం దాల్చు నొక హంసి ♦ కరణి నున్న, జనకజం గాంచి యీాతన్వి♦చందమేమి?
కుసుమకోమలి మీాతోడఁ♦గూడిరాఁగఁ,గారణం బేమి?యనుడు ల♦క్ష్మణుఁడు పలికె

చ॥ తమిగమిఁ బోలి ఘకొలుపు - తాటకఁ జంపుట గోలె శంభు ధ
ర్మముగొని తుండ్లు సేయుటయు - మైథిలి పెండ్లియుఁ బట్ట భంగమున్
తమ విపినాగమంబు పితృ - తర్పణముం బొనరించు దాఁక స్వ
ప్నముగ వచించెఁ బక్షికుల - చంద్రముఁ డెల్ల నెఱుంగునట్లుగన్. 205

క॥ భోగకర రాజ్యమెల్లను, భోగి కుబుసమూడ్చు పోల్కిఁ - బోవిడిచిన వై
రాగులు మీారీవనమున, నాఁగుఁడు రక్షించుచుండు - ననవరతంబున్

చ॥ అని విహగేంద్రుఁడాడ విని - యార్యుఁడు రాముఁ డగ స్త్యమూని చె
ప్పిన దగు గౌతమీా తట వి - విక్త తలంబున నుండుమన్న న
య్యనఘుఁడు లెస్సయయ్యెఁ దగ ♦ నాస్థలమండె తపంబుసేయుఁ డ
వ్వనిఁ గనిపింతు రండనుచుఁ - బక్షము నీడనె కొంచుఁ బోవుచున్. 210

తే॥అమలహృదయుండు గుణనిధి♦యగుజటాయు, వెదుట నున్న పంచవటి న♦య్యుద్ధగుణుల
కెఱుక పఱచి చనిన యంత ♦ నినకులేశు, లవ్వనంబునఁ జేరి ర ♦ త్యాదరమున. 215

ఉ॥ అచ్చటనున్న రాక్షసుల ♦ యాశ్రయ సత్త్వములెల్లఁ జక్కగా
నిచ్చ నెఱింగినట్టి విహా ♦ గేంద్రుఁడు క్రొత్తడియైన జానకిన్

మచ్చిక నక్కు-మారులను ♦ మాటికి మాటికి వచ్చి పిల్లలఁ
ముచ్చటఁ గాంచు నండజము ♦ వోలెఁ గనుంగొనుచుండె నంతటఁ. ౬౧౦

౫. శూర్పణఖాపటలము. (౧౪౩)

ఉ॥ వీరులు రాఘవుల్ గనిరి ♦ పృథ్వి కలంకృతియై సమస్త సం
భారము లిచ్చి పార్శ్వములఁ♦*బంచ విధంబుల పంట భూములుఁ
దారిత పాతనంబులగు ♦ దారుల రంజిలి యాత్తలక్షణో
దార కవిత్వ పద్ధతిని ♦ హారి వినిర్మలమైన గౌతమిఁ. ౬౧౧

చ॥ కమల ముఖంబులఁ గలువ ♦ కన్నులఁ గాంచి తరంగహస్తముల్
క్రమముగఁ జాఁచి పుష్పములు ♦ క్రందుగ వారలపై విసర్చుఁ
బ్రమద విహంగ రావముల ♦ స్వాగతపద్యము లల్లుచుండె గౌ
తమి యతిథుల్ రఘూత్తములు ♦ తన్ను రయంబునఁ జేరఁ గాంచుచోఁ. ౬౧౨

ఉ॥ మిక్కిలి ప్రేమ సువ్రతులు ♦ మేదిని నాయక పుత్ర రత్నముల్
చక్కటికై వనంబులకు ♦ సాగిన కష్టముఁగాంచి యోర్వలే
కక్కటికంబుచేఁ దరఁగ ♦ లఁ కరముల్ గొని మోఁదుకొంచుఁ బే
రక్కిలినొంది యుత్పల క ♦ టాక్షములఁ వడిఁగార్చె బాష్పముల్. ౬౧౩

సీతా రాముల గౌతమీ తీర విహారము

ఉ॥ నాళయుతంబులైన నలి ♦ నంబులపై వెసఁ జక్రవాకముల్
వ్రాలుట గాంచి రాఘవుఁడు ♦ వారక సీత కుచంబులం గనుఁ
ఆ లలితాంగియుఁ విభుని ♦ యంగద బావుల సొరు గాంచి ర
త్నాల మెఱుంగు లీను గిరి ♦ నాయకముం గనుచుండు లీలమై. ౬౧౪

తే॥ హంసి యటఁదొలఁగుట గని ♦ హంసకులుఁడు, సీత నడకను గాంచి హ♦సింప నామె
నీరు ద్రావి నివర్తిలు ♦ గొరు నడక, గాంచి రాము నడక చూచి ♦ కడఁక నవ్వె. ౬౧౫

తే॥ తీవియలు కదలుట గని ♦ తీవఁబోఁడి, నడుము గాంచె రాముఁడు, సీత ♦ నాథుతనువు
న్లల కలువల నడిమి యుత్పల వనజ, యుగము నెగదిగ నిట్టట్టు♦లారసి చూచె. ౬౧౬

ఉ॥ అట్టి వినోద దాయక మ ♦ హావది గౌతమి చెంతఁ గొండలం
బుట్టిన నిర్ఝరంబులును ♦ ముచ్చట గూర్చు శకుంత రావముల్
పట్టుగ ప్రోఁగు పంచవటి ♦ బంధుర లీలల లక్ష్మణుఁ డెపం
గట్టిన గట్టి పర్ణకుటిఁ ♦ గాంచి వసించిరి వారలంతలఁ. ౬౧౭

---

* (1) కుటింజి=కొండయు, కొండక్రింది నేలయు. (2) మ్నై=అడవియు, అడవిప్రక్క నేలయు (3) నెయ్దల్=కడలియు, తీరభూమియు. (4) మరుదం=మోగాని. (5) వాలై=మరుభూమి.

శూర్పణఖ రామసందర్శనము గాంచుట

ఉ॥ జీవముతోడ దేహమునఁ ♦ జేరి క్రమంబున వృద్ధినొందియా
జీవముతోడ దేహమును ♦ చీల్పఁ దటిం గమకంచు దొడ్డరో
గావృతిఁ బోలునట్టిదియు ♦ నచ్చపుఁ బచ్చలకొండవంటి యా
రావణు మూలమట్లుగఁ గ ♦ రంబు వినాశము సేయు జాణయై. ౭౮౮

తే॥ జేగుజ్జైన వెండ్రుకలును ♦ చిట్లిగొన్న, రాహుప్రు పోలు దేహంబు ♦ గ్రాలునదియు
విబుధవరులకు మునులకు ♦ శ్వజనుల, కొక ముగింపు వన్వేసింప ♦ నూను నదియు

తే॥ భావి కలుషంబులకు నొక ♦ పట్టుగొమ్మ, అడఁ నెప్పుడొఁటరిగఁ జి ♦ ట్లాడుకొమ్మ
వడిగ లోక మెల్ల ఁదిరిగి ♦ నచ్చు బోటి, శూర్పణఖ యను జోటి య ♦ చ్చోటి కేగె. ౭౭౦

తే॥ చెట్ట తన బందుగులకు సూ ♦ చించు గోతి, చుప్పనాతి నాకులు వేఁడ ♦ సోఁకుమూకఁ
జంపఁ బాఁప సెడ్డను వీడి ♦ జగతి యందు, వతరించి శ్రీరాము ♦ రసి కాంచె.

చ॥ మదనుఁడె యందమా యెయిడలు ♦ మాఁడినదెన్నఁడో! యింద్రుఁడందమా
పొదలవ్ర వేయి కన్నులు! భ ♦ వుండని యందమ పాలమంచుక
న్నొదవదు! నాభి పంకజము ♦ నుండి జగంబుల సృష్టిసేయు ల
చ్చి దయితుఁ డందమా యలరు ♦ చేతులు నాలుగు లేవు కాంచుచోఁ.

క॥ భవు కంటి మంటచే నివ్ర, అవు మారుఁడు నాఁటఁగోలె ♦ నరుదగు తపమ్ము
దవిలి యొనరించి యిట్టి వ, పువ్రఁ బొందంబోలుఁ గాక ♦ పొలుపుగ నిలపై. ౭౭౩

మ॥ అసమానంబగు లీల జానువ్రల నొ ♦ య్యందాఁకి సొంపైన యి
య్యసమేషు ప్రతినూన బాహులకుఁ గ ♦ ల్పాగంబు హేమాద్రి యొ
ప్పెసలార్ఁ బరిగావ్ర బల్లిదములై ♦ యేపారు దిక్కుంభి హ
స్త సమంబుల్ సుకుమార సుందరములై ♦ దర్పించు దోర్దండముల్. ౭౭౪

తే॥ పురుష వ్యక్త బాహువ్రలకు ♦ ముదిరియున్న, నీలగిరిసాటియగుఁదక్కు ♦ శైలములును
రాలుగలయని మేరున్న ♦ రసమయంబు, గాఁ నిసుమంతయును సాటి ♦ కావుకావ్ర.

తే॥ కమల దళములఁ బోలిన ♦ కన్నలొప్పు, కొండవంటి యీపురుషుని ♦ గురు భుజములఁ
గాంచ నా కనుల్ దీర్ఘముల్ ♦ గాకపోయె, నంతకంటె నెడంద ఱో - మ్మమరుఁగదనె!

చ॥ అలనకి మించి కాంతు లల ♦ రారు మనోహరు శౌర్యతేజముల్
తొలఁకెడు నెమ్మొగంబుచకుఁ ♦ దోయజముల్ సరి తూఁచరాదు లే
జలజ విరోధి మోమునకు ♦ సాటియె యన్న ఁగలా ఱేయం బటక్
గలుగును నిండుచందురుఁడో ♦ కందొకఁ డొందినవాఁడు చూడఁగఁ.

ఉ॥ ఏమి యొనర్ప నెంచి యితఁ ♦ డిట్టి మనోహర రూపమొగ్గెదే? నీ
కోమలికంబు పాడుగ నొ ♦ కొండు తపంబిటు లేల సేయు? ద్వై
త్యామర సిద్ధ సాధ్య మను ♦ జావళి లోఁగొనఁ జాలు ధీరుఁ డీ
ట్లీ మహిలోఁ దపింపఁ దప ♦ మే తపమున్ బొనరించెనేమొకో!. ౨౨

తే॥ ఏణలోచన గిరికుచ ♦ యిభ్యయాన, సైకతశ్రోణి ఘనవేణీ ♦ జలజపాణి
వనధిచేల భూదేవి యీ ♦ వరుని పదము,లంటి శౌడ్వల రోమాంచ ♦ యగుచునుండె

తే॥ ఈ సుభగు కాంతి దినకరుఁ ♦ డెఱుఁగఁడే మొ?భువనమందుస్వల్పంబగు♦పొల్పునించి
బిడియ మొందక సభమున♦ నడచువాఁడు, తా నె యసమ తేజస్విగాఁ♦దలఁచినాఁడు?

తే॥ దాఁట సరుదైన గిరులను ♦ సాటి గొనని, యున్నత భుజంబు లొప్పు నీ ♦ వన్నె కాని
యధరమునకుఁ బ్రవాళ సా ♦ మ్యంబు వలుక,జను లిసీయసమటియేది♦నవతుగలదు?

కం॥ చక్కని నిండు కళలతో, నిక్కు నిశానాథుఁ డెగడు ♦ నీటరి కటిపై ఁ
జెక్కిన వల్కలముం బలెఁ, బెక్కువ తపియింప వేమొ ♦ పీతాంబరముల్?. ౨౩

తే॥ మొగులు దొంతుల కరణిని ♦ మొనలు దిరిగి, దట్టమై నల్లనై యున్న ♦ జుట్టు విడిచి
జడలఁ బూనఁడయేని చం ♦ చలములగుచుఁ, జెలుల మాస ధనంబులు♦చెడకయున్నె?

తే॥ తారహారముల్ మల్లికా ♦ దామ నితతి, నితఁడు దాల్చిన జిగియున్నె ♦ యింతకంటె
ఘనతరోజ్వల మాణిక్య గౌరవంబు, వేఱు రత్నంబుచే నభి ♦ వృద్ధియగునె? ౨౫

ఉ॥ భద్రగుణాలి యెల్ల బహు ♦భంగుల నేర్చి విరించనుండు సా
ముద్రిక లక్షణంబుల స ♦ మున్నతిఁ జూపు నిమి త్త మిట్లు ని
ర్నిద్రత వీనిఁజేసియును ♦ నిందను పొందె సమస్తలోక సం
పద్రతి వజ్రి యొందెఁ దన ♦ పాద రజంబును పోలకుండియ్. ౨౬

ఉ॥ వెల్లువలు సముద్రములుఁ ♦ బిన్నవిగాఁ గనుపట్ట డెందమం
దల్లిన మోహమ్ జలధి ♦ యామెను ముంప, దరిద్ర దూషణల్
పెల్లుగ నోర్చి యెంత విల ♦ పించిన నొక్క తృణంబయేని యీ
నొల్లని లోభికీర్తివలె ♦ నుంకెడు శీలము గల్గు దైత్యయ్. ౨౭

చ॥ వడలి తపించి కుంది రఘు ♦ వర్యుని యున్నత దోర్యుగంబుపైఁ
బడఁ దన చూపుల న్నిలిపి ♦ వాని మరల్పఁగలేక శిల్పి నే
ర్పడర లిఖించు బొమ్మయన ♦ నట్టి చలింపక నిల్చి యేదియ్
దొడఁగఁగఁ బాలుపోక మది ♦ తుంపెసలాడఁగ దైత్యయవ్వల్. ౨౮

ఉ॥ వీని విశాలవక్షమును ♦బిగ్గ గవుంగిలిఁజిక్కఁగొందమఁ గా
దే నమృతంబు నిచ్చిన ఘ ♦ యించుట నిక్కము మిన్న కేఁగఁగా

లేను మదీయ దిష్టము ఫ ♦ లింపఁగ నీ నవమూరు సన్నిధిన్
మానుగఁ జేరు బెట్లనుచు ♦ మంతన మొందఁగఁ జేసి యంతటన్ ౨౩౮

చ॥ కుటిల కరాళ దంత, బహు ♦ కోటుల జీవుల వై చికొన్న యు
త్కట కుహరోప మోదర, య ♦ తర్కణ మిట్లు దలంచి యాతఁడీ
కటుతర రూపముల్ మదిని ♦ కై కొనఁ డంచు నెమిళ్లు కోకిలల్
పటుమతి వెంటనంటఁ దగు ♦ భవ్య తరాకృతి గాంచ నెంచుచున్. ౨౩౯

శూర్పణఖ కామరూపిణియై రాముకడ కరుగుట

తే॥ నీరజాలయు నెడఁద ధ్యా - నించి తనకు, సిద్ధియై యున్న మంత్ర మా-చెలి జపింప
నబ్జుఁ దెగడు మొగము తోడ - నంగకాంతి, దెసలఁ బర్వ సుందరియయి-తేజరిల్లె

తే॥ ఎఱ్ఱ ప్రత్తియుఁ జిగురాకు-నీల గొనఁగఁ, దగ్గ చరణాబ్జములు గల్గి - తనివి నసఁగ
మాటలాడు మయూరి నా - మానసౌక, మఁగ లేదీఁగ యన విస-మసఁగ వచ్చె

తే॥ లక్ష్మియందంబునీలోత్ప-లములసొబగు,గలుగునయనకుంతంబులు-వెలుఁగు మొగము
నఱలయువతిరూపముఁగొన్న-వాస్త్రమొందు,మెఱుపుతోఁగాకమింటితో-నెఱఁగెననఁగ

తే॥ కల్పకముగన్న యెలదీవ ♦ కై పుగలిగి, కామదంబగు మధుర వా ♦ క్యములుగలిగి
యందగత్తయై భీత ♦ మృగాక్షియగుచు, నమిలి నడచిన కయివడి ♦ నడచివచ్చె. ౨౪౩

తే॥ రశనయును నూపురములు వ♦ స్త్రము ను కురుల, విరుల బంభరముల రొద♦వి స్తరింప
నింతి యొకతె వచ్చెడు నని ♦ యెంచి రాముఁ,డాదెనను దృష్టిసారించి♦యరయసాగె.

తే॥ ఒక్క యమృతంబు నాకస♦మొసఁగె ననఁగఁ,గుచభరంబున మధ్యంబు♦కునియరాఁగఁ
దలఁపు నిచ్చియజ్ఞానంబు ♦ తలఁగఁద్రోచి,జ్ఞానదృష్టి నిచ్చెడువాఁడు♦సకియఁగనియె.

మ॥ సురలోకంబున నాగలోకమున నీ ♦క్షోణిన్ గనన్ రాని యా
వరరూపంబును గాంచి రాఘవుఁడు భా ♦ వంబంద యూహించె నె
ల్లర సౌష్ఠవ్యము లీమె యంద యడఁగెన్ ♦ లక్షించి వీక్షించినన్
సరిపోల్పందగు చామలుంగలరె యీ ♦ సౌందర్యవారాశికిన్? ౨౪౮

చ॥ తనమది రాఘవున్ వలచు ♦ దైత్యయు నాతని సుందరంపు మో
మును తలపోయుచుం జరణ ♦ ముల్ తన హ స్తములన్ మొగిడ్చి మ్రొ
క్కినిడుపు క్రేవ చూడ్కిఁ దిల ♦ కించియుఁ జూడని యట్లు సుంత ల
జ్జను గొని యేణి యట్టులొక ♦ చక్కిఁదొలంగి మలంగి నిల్వఁగన్. ౨౪౯

ఉ॥ ఆగతయైన శూర్పణఖ ♦ నాగమవేద్యుఁడు గాంచి పల్కు దూ
రాగత పద్మగంధిరో! శు ♦ భావహ మయ్యెడు నీదురాక నీ

కోగతి నిందు రాఁ గత మ ♦ దెయ్యది? యెయ్యది వాసభూమి? నీ
బొగు వదింపు నామమెది? బంధువులేరు? వినంగఁ గోరెదన్. 5౮౮

తే॥ అనుడు నయ్యది యిట్లను♦ నబ్జగర్భు, పౌత్త్రి పుత్త్రిని త్రిపురారి♦మిత్రుఁడగుచు
దిక్కరులగెల్చి తారాద్రిఁ ♦ దివిరి యెత్తు, ఘునుని చెల్లెల నాపేరు ♦ కామవల్లి

తే॥ అనిన రాముఁడు నందేహా♦మంది దీని, నడత చెడ్డది యగునైన ♦ నరయుదమని
రావణుని చెల్లెలైన నా ♦ రజపు రూపు,గలిగె నెవ్విధిఁ దెలియంగఁ♦బలుకు మనఁగ

చ॥ తడఁబడకుండు వాక్యముల ♦ దానవి యిట్లను రామచంద్ర! క్రమ
క్కడులును మోసగాండ్రు నగు ♦ కర్బుర సంఘము తోడి జీవితం
బెడయఁగ రోసి నా యెడఁద ♦ నింతవివేకము గల్గ ధర్మము
న్నడపుచుఁ బాపమూడ్చి సుమ ♦ నస్కలచేఁ దగఁ గొంటి నీయెడన్. 5౩౧

ఉ॥ ఆ పలు కాలకించి సుగు ♦ ణాఢ్యుఁడు రాముఁ డనర్ఘ మహేంద్రుఁడుఁ
బ్రేఁపటి లొంగి నేవలొద ♦ వింపఁ ద్రిలోకము లేలు వానికిఁ
జూపలనేత్ర ! చెల్లెలయి ♦ సంగడు లెవ్వరు లేక యొంటిమై
నీపగిదిఁ వసంబులకు ♦ నీ వరుదేరఁ గతంబు తెల్పుమా. 5౩౨

తే॥ అనిన రాముని ప్రశ్నకు ♦ నసృతవాది, నియగు నాపె యిట్లను రాజ! నీచదైత్య
సంగతిని మాని దేవప ♦ క్షుంబు నూని, వచ్చితిని కార్య మొండు నీ♦వలనఁ గలుగ

తే॥అనుడు స్త్రీలమానసములు♦గనఁగఁదివుట,యోగ్యములుకావనుచు నెంచి♦యువతి!యే
పని గలదు తెల్పు మయ్యది♦భావ్యమేనిఁ, తప్పకయొనర్తు నని పల్కఁ♦జుప్పనాతి. [మి

తే॥ తాముపొందిన వలవంత ♦ తామె తెలుప, మానినులకుఁ దగనిదైన ♦ మాఱు దిక్కు-
లేకయుంటి మన్మథుఁ డద♦లించి సేయు, సిలుగులం ద్రోచి నన్ను ర♦క్షింపు మనిన.

కం॥ వాలికలై కన్నులు పెను, పోలికలై తిరుగుచున్న ♦ పొలఁతి తలంపుల్
చీలికలై సిగ్గతి వల, పేలికలై చెడిన వనుచు ♦ నెంచుచు నుండన్. 5౩౬

తే॥ తేంట్లు పోరాడు వేణి నొం ♦ దిన వెలంది, మానమున నున్న రాముని♦మనము నెఱుఁగ
లేక ప్రేమించి నన్ను పా♦లించు నొక్కొ, కాదనునో యంచుఁగలఁగియూ♦కరణిఁబలికె.

ఉ॥ రామ! యలేఖ్య సుందర! స ♦ రాగముతో నిట కీవు వచ్చుటల్
నే మును కానకే మునుల ♦ నేమకముల్ పొసరించుచుంటి నా
కామనకామినీత్వమును ♦ గారపు యౌవన మింత కాలమున్
గౌముది కానఁ గాయు క్రియఁ ♦ గాసట బీసట యయ్యెఁ గాంచితే? 5౩౮

ఉ॥ నిందితురాలు దైత్యసతి ♦ నీతిని మాలి యిటుల్ వచింప రా
జేందుఁడు వేఱుకార్యమున ♦ కిట్టులు వచ్చిన నంచు నెంచి మో

సుందరి! బ్రహ్మవంశమున ♦ జొటిచి నీవు పరేంద్రవంశ్యుఁడన్
బొందిన వర్ణధర్మములు ♦ బూదిని గల్పుట యుక్తమా? యనన్ ౨౫౯

ఉ॥ తండిరి బ్రహ్మవంశజుఁడు ♦ తల్లి సురుంధతిఁ బోలు నామె దై
త్యుండు సుమాలి కూఁతురగు ♦ దోషము లేదు వృథా వివాదముల్
మెండుగఁ బల్కి యిట్లు కడ ♦ మీఁటుదువేని భరింపఁ జాల నీ
దండనె ప్రాణము ల్విడుతుఁ ♦ దప్పదు పాపము నీకు సుందరా! ౨౬౦

చ॥ వలపెద నగ్గలం బగుడు ♦ వారక రావణు చెల్లె లీగతిం
బలుకఁగ సుస్మితంబను ప్ర ♦ భా తరళంబగు మించుతోడిదౌ
జలదము భాతి శోభిలు ప్ర ♦ జాహిత చిత్తుఁడు ఖేలనారతిన్
జెలువ సురారి కన్యకను ♦ చేకొన మర్త్యున కొప్పునే? యనన్. ౨౬౧

చ॥ తలఁపఁగఁదగ్గ శ్రద్ధ ప్రమ ♦ దం బగు భక్తి ఫలంబు పెద్దగాఁ
దలఁపక తొందరం దవిలి ♦ దైత్య వరాంగిని పంక్తికంఠు చె
ల్లెల నని పల్కుటే తెలివి ♦ లేమిగ నెడ్డఁ దలంచి గొప్ప వే
ల్పుల వరశక్తి దైత్యతను ♦ పూర్తిగ నీఁగితి నంచుఁ బల్కఁగాన్. ౨౬౨

చ॥ ఇనకుల చంద్రుఁ డిట్లు వచి - యించు సుభాసిని! నీదు సోదరుల్
ఘను లొకరుండు వీరత జ - గంబుల నేలెడి ధీరుఁ డొక్కఁడో
ధనదుఁడు వారు నిన్ను ప్రమ - దంబున నిచ్చినఁ గేలు పట్టుటల్
పనియగుఁ గాక యన్యమగు - పద్ధతి యుక్తము కాదుచుమ్మనన్. ౨౬౩

తే॥ మరునిచే నైక్యమెయున్న - మనసులొప్ప, స్త్రీలకును మగలకు శాస్త్ర-సిద్ధమగుచు
వఱలు గాంధర్వవిధి యట్లు - జరుగు పిదప, నన్నలును సమ్మతింతురు - వన్నెకాఁడ!

చ॥ ఋషులపయిన్ విరోధము వ - హించు సురారులు నిన్నుగాంచి వి
ద్విషుఁడని వైరమూనరు మ - దిం దలపోయ నొకండ వుంటి వీ
విషయమె వంశమైత్రికొక - వేడుక వారధి గాఁగనొప్పు నన్
ద్విషయము నీయధీన మొన - రింతురు మిక్కిలి మేలు గూర్తురన్. ౨౬౫

చ॥ అనవుడు రామచంద్రుఁడను - నంగన! నీ సుఖమందితిన్ బలా
శనుల కృపం గడించితిని - నంపద నొందితి మేలుపొందితిన్
జనపదముం ద్యజించి విపి - నంబునఁ జేయు మహాతపంబు గాం
చిన ఫలమొక్కఁడో? యనుచుఁ - జీర్ణగవుం బొనరించు నంతలో ౨౬౬

శూర్పణఖ సీతను కాంచుట.

సీ॥ త్రిభువనవాసుల - దృష్టిభూషలచేత, వెలయుచు వాసనల్ - వీచుచుండు
నాకు గీమున నుండి - యన్నుల మిన్నని, ర్జరులు పొందిన మహో - వరము వలన

భూమిలో రత్నంబు - పోలిక నుద్భవిం, చిన సీత యచటికిఁ - జేరరాఁగఁ
గాలెడు మాంసంబు - గతికి పొక్కిన యాస్య, మొప్పిన మతిహీన - చుప్పనాక

తే॥ కాయమున వెల్వడిన సూర్య-కాంతివంటి, కాంతి యొక్కండు ప్రక్కనఁ- గ్రాలనరసి
ధరను నింగిని నిండిన- క్తంచరాట, వులను కాల్చు పతివ్రతా - నలముఁగాంచె. 2 2

ఉ॥ రావి కురుల్ గలట్టి వసి ♦ రామణి నీతఁడు తోడఁగొంచు ని
ట్లీ వని కేగుదేరఁడు మ ♦ హీతలమం దిటువంటి సుందర
శ్రీ విలసిల్లు కామినులు ♦ చెందరు లక్ష్మియె సద్మమైన రా
జీవము వీడి భూస్థలిని ♦ చెన్నగు కాళులు తేయ నచ్చెనో? 2 3

చ॥ అని భ్రమియించి చూచి కమ ♦ లాసను సృష్టి మతింపు మీఱు సం
చున నొక హద్దులేని బలు ♦ సోయగముం గలదంచు నెంచి క్ర
న్నన నొక యాఁడుదాన నగు ♦ నాకె కనుల్ మనమ్ము మరల్పఁగాఁ
బనుపడకుండె నింక మగ ♦ వారలు గాంచిన నేమి యాదురో?. 2 4

ఉ॥ రాముని చూచి చూచి మఱి ♦ రామను తప్పక చూచి చూచి యా
రామరసాసనుండె యొక ♦ రావునఁ గాంచఁగఁ దగ్గ యట్లు చే
తో ముద మొందఁగాఁ దలఁచి ♦ తోస యజాండమునందు గలు న
క్కోమలికంబు నొక్కయెడఁ ♦ గూరిచి చేసెను వీరి నిద్దఱన్. 2 5

ఉ॥ కుందనముం బలెం బురుడు ♦ గూడని నీలపయోద గాత్రుఁ డీ
సుందరమూర్తి యీతనికి ♦ జోడగు నేమిది నన్నువా లె? నీ
చందనగంధి నావలెనె ♦ చయ్యన మధ్యనె వచ్చెఁగాదె? దీ
నిం దొలఁగించి త్రోవ నిత ♦ నిం బురికొల్పెద నంచు రాముతో 2 6

చ॥ సుగుణగణాఢ్య! యీచెలువ ♦ చూడఁగ రక్కసి మాయలాఁడి దీ
ని గుణ మెఱుంగరానిది గ ♦ ణింపఁగనేల? పలాశి దీని సో
యగమును నమ్మఁ బోకు నిజ ♦ మైనది కాదిది నీకు హాని గూ
ర్పఁగఁ దటి వేచియున్నది త్వ ♦ ర్త దొలఁగింపుము మేలు కోరినన్. 2 7

చ॥ అనవుడు రాముఁ డిట్లులను ♦ నాసురికిన్ దరలాక్షి! మేలు! నీ
సునిశిత బుద్ధి మెచ్చితిని ♦ సూక్ష్మమతి న్నిను గెల్చువారు భూ
మిని కలరేమి? నీ పలుకు ♦ మేలున నీ హృదయం బెటొంగితిన్
గనుపడ దీనిదైత్యయని ♦ కాంచెదు గాకని నవ్వి నల్లనన్. 2 8

చ॥ సుధయు వసిష్ఠు చానయును ♦ జోడనఁదగ్గ వరాంగి సీత రా
ము ధరణినాథు డగ్గలుఁగ ♦ మండెడు నిప్పులఁ బోలు కన్నులన్

గ్రుధ గొనఁ జుప్పనాతి కని ♦ కుచ్చితురాల! విలాసవేళలోఁ
బ్రధనము సేయ వచ్చితివె ♦ పానక మందలి పుల్ల కై వడిన్. 328

ఉ॥ చంపెదఁ జూడుమంచుఁ బరు - షంబునఁ జూడ భయంబునంది యా
చంపకగంధి సీత కడు - సన్నని కౌను వడంక దూది చం
దఁప్రఁ బదంబు నొవ్వ జల - దంబుప మించును పోలె రాము నా
డెంపు భుజాంతరంబునఁ బ - డెం జెడుగౌ జడుపూని యత్తెఱన్. 329

ఉ॥ దుష్ట గుణంబులే యడరు - ధూర్తులతోడిది ఖేలయయ్యెఁ బై
గష్టములే వెలార్చు నని - కార్ముకవీరుఁ డెదం దలంచినీ
యిష్టము గాననయ్యె సుద - తీ! యిట నిల్వకు లక్ష్మణుండు నీ
చేష్ట లెఱింగెనేని తగు - శిక్ష యొనర్చును పొమ్ము వే యనన్. 330

చ॥ జలగిరి పద్మసమ్ములును - శంబరవైరియుఁ దక్కఁ వేలువుల్
జలగిరి పద్మ సంస్థితులఁ - జాలఁ దపింతురు నన్ను పొంద, నీ
చెలువ రచించు మాయ వలఁ - జిక్కితి మోసము వచ్చు నీకు నా
పలుకులు నమ్మమం చసుర - పల్కుచునుండఁగ రాఘువేంద్రుఁడున్.

తే॥ తగులు నీతోడ వలదను - పగిదిఁ దెలుప, మెఱుపు వెన్నఁటు మేఘుంబు - కరణి సీత
వెంట శ్రీరామచంద్రుండు - వెడలి కర్ణ, శాల లోనికిఁ జనియె ని - శ్చింత మెయిని.

తే॥ తెలివి నశియించి నిశ్చేష్ట - యొలయు దైన్య, యంత శ్వాసంబువిడువక-యంతరంగ
మవశ మగుచుఁ గోపించి యా - యతివయందు,గాఢమగుప్రేమగలదని- కలఁకనొంది

మ॥ ఉరుసౌందర్య పయోధియైన రఘు వ - ర్యుం బొందు మార్గంబు లో
నరయం జూచుచు నేగు శూర్పణఖ య - వ్యాపన్నత్వ వీని పే
రురవుం గొఁగిటఁ గూర్పనేని తమి వ - ద్యోగింతు వీడంగ నం
చిరవౌ స్ఫాటిక కందరంబుఁకుఁ దా - నేగెఁ విచారంబుతోఁ. 335

శూర్పణఖ సంతాపము

ఆ॥ జలజ హితుఁడు గ్రుంకె - సాంధ్యరాగము గ్రమ్మె, శూర్పణఖకుఁ గ్రూర-సర్పవిషము
వోలె దేహమెల్ల - దూల వ్యాపించె న, మ్మరుని వలని బాధ-మరులు పోల్క. 337
క॥ తాటక వటుంబున మును, నాటిన శ్రీరాము మార్గ - ణము వలె మరుఁడున్
గాటముగ నేయు బాణము, నాటుటచే సంకటంబు - నం దూపిల్లెన్. 338

క॥ మలయూ నిలమను నస్త్రము, విలయావేదనము గూర్ప ♦ వెలవెల గొనుచున్
నెలఁతేని వ్యంజనంబుగ, వలఁతేనిం దినఁదలంచె ♦ వడి నాతురయై. 343
తే॥ సంకటము గొల్పు వార్ధి ఘో ♦ షంబడంగఁ,గొండలంద్రోచిపూష్పంగఁ♦గోరియంతఁ

గువలయాప్తుండు తన్ను సం♦ కోచ పఱుప, మాని తాపంబుచేఁజాల♦మాఁడుచుండె

తే॥ విరులు పొడియగు నట్లు లీ ♦ పృథిని గలుగు, వనములనుధ్వంస మొనరింప♦వాంఛచేసి
జక్కవలు కవగూడిస ♦ చంద మరసి, వాని ధ్వని విని మది క్రుంగ ♦ నడఁకు చుండె

తే॥ కడఁగి శశిమ్రింగ నొక భుజం ♦ గంబుఁదెత్తు, ననుచుఁ గోపించి చను దోయి♦నంటిచల్ల
గాలి సోఁక సంకటపడి ♦ కడఁకమాను, రాముపైఁగల వలపున ♦అంపె లాఁడి. ౨౯౫

తే॥ ఉడుకు చనుదోయిపై మంచు♦నుంచు కొనియెఁ, గామశరవహ్ని మేన మి ♦క్కటము
వేఁడి బండపై నుంచిన♦వెన్న ముద్ద, మాడ్కిఁ గరఁగి నీరయ్యె న♦మ్మగువకడియు. [గాఁగ

చ॥ జలనిధిఁ గ్రూరుఁడౌ కుసుమ♦సాయకు దాఁచి యడంప యోగ్యమౌ
స్థలమెది యంచు నెంచి యసు ♦ నంచయ మూఁగుచునుండు దుస్థితిఁ
గలిగి స్మరాగ్నికిఁ జడిసి ♦ కంధిని మున్గి మునింగి నట్టి యా
జలమును వేఁడియూటఁగని ♦ చామ బిడౌంబును పొందె నత్తటిఁ. ౨౯౬

తే॥ చెమ్మగల నెలఁతాలు ను ♦ ష్ణమ్మునొంద, మదిఁ దపించు దైత్యాంగన ♦మరులుసోఁకి
కారు మొగుళులు నీలంపుఁ ♦గంబములును, కానవచ్చినఁ గేలోమ్మడ్చుఁ ♦గళవళించు.

తే॥ మారుతమ్మ్ము దోషాకర ♦ మన్మథులును, తన్ను చూడకుండఁగ భయ♦ దంపుదంష్ట్ర
లుండు సర్పముల్ వసియించు♦చుండునట్టి, కొండ గుహాలోనఁ జేరె ర ♦క్షోమృగాక్షి

క॥ అట వీచు మారుతము మును, పటికంబుఁ మించి వేఁడి ♦ పాటి చనులు గా
లుటచేతఁ గర్జమెఱుఁగక, తటమట పడి చిగురుటాకు ♦ తల్పమునఁ బడెఁ. ౨౯౭

క॥ రాముని రూపము గనఁబడఁ, జామయు నుత్కంఠనొందు ♦ సంకోచించుఁ
సోము గొని సోలు సిగ్గిలు, రాముఁడు మఱుఁగైన మరుని ♦ రాయిడి మఱుఁగున్.

ఆ॥ కారుమొగులుఁ గాంచి♦కాకుత్థ్సుఁడని యెంచి, చనుల నాన నలమి ♦సంతసించు
వేఁడిచేత నదియు ♦ విరియంగఁ జాఱిన, నడలు, దానియలఁత ♦ కంతు గలదె? ౨౯౩

క॥ విలయాగ్నిం బోలు స్మరా, నలమునఁ గ్రాఁగియును శూర్ప ♦ణఖ రాముని నే
నలమి మనునాస జీవం, బులఁ బెడునఁగ లేదు నలపు ♦ పొలుపెట్టిదియో? ౨౯౪

క॥ అంజన గిరిసన్నిభ! యిటు, నెంజిలిగొను నాయెడంద ♦ నిలిచి కరుణతో
రంజిలు మంజిలి యిడెయని, నంజు గొనినదాని పోల్కి ♦ నడుఁకు నడలునఁ. ౨౯౫

ఉ॥ ప్రాణము పోయినఁ మరులు ♦ పాయని మాయిని చుప్పనాతి నం
త్రాణము లేదటంచుఁ గొల ♦ దాఁకిన కైవడి సంతపించు న
య్యేణ విలోలనేత్ర భువి ♦ నిందిర కంచెను సుందరాంగి గీ
ర్వాణ నుతుండు దాని విడి ♦ పాపిని నన్ను పరిగ్రహించునే?, ౨౯౬

ఉ॥ ఇచ్చటనున్న సుందరియు ♦ నిందిరయేయగు; నాకుఁగల్గు నీ
మచ్చిక వానికింగలదె? ♦ మారుఁడు చూపెను పక్షపాత మం
చెచ్చిన బాళిఁగుందునెడ ♦ నీతఁడు రాక్షసలోక తామసెక్
గ్రచ్చఱఁగ్రమింగు భాస్కరుఁడె♦కా! యని చూపఁగఁ బుచ్చెభానుఁడున్. ౨౯

శూర్పణఖ సీతను పట్టఁబోవ లక్ష్మణుడు దాని ముక్కు సెవులు గోయుట

మ॥ ఉదయం బందుట గాంచి శూర్పణఖ లో ♦ నుత్సాహముం బొంది యి
మ్మొదితారత్నము చెంతనుండు వఱకు ♦ నోర్మిదింపఁ డీతండు నా
చదురుల్, దీనిని దాఁచియుంచి యితనిక్ ♦ సంతృప్తిమో బొందినక్
బ్రదుకంగల్గుదునంచుఁ బొంచి చనియెక్ ♦ రామామణింబట్టఁగన్. ౨౮

ఉ॥ అంగన, రాముఁడొక్కసర - మం దుదయాదిక కృత్యముల్ పొన
ర్పంగను పోయియుండుటలు - బాగుగఁ జూచెను పర్ణశాలచెం
తం గనిపెట్టి లక్ష్మణుఁ డ - తండ్రితఁ జీకటియైన తోఁట నుం
టంగనలేక సీతను క - డంక గ్రహింపఁగఁ బోయె నెవ్వడిన్. ౨౯

ఉ॥ ఒంటరియై లతాంగి యిట - నున్నది నాతలఁపుల్ ఫలించె నీ
దంటను పట్టి దాఁచెదన - తండు నిజంబుగ నాకు లొంగు నా
కంటను పడ్డ యిక్కలువ - కంటియుఁ జిక్కక పోనె? యంచు వె
న్నుం జెను లక్ష్మణుండు నసు - రాంగన వచ్చుట గాంచి యుగ్రుఁడై. ౩౦

శా॥ ఓసీ! యెచ్చటి కేగె దింక నిలు నీ - యుద్యోగముల్ చాలు రా
కాసీ! యంచుఁ దురీలునం బఱచి త - త్కాంతాత్వముం గాంచి బా
ణానం బూనక కీలఁబోలు కురులక్ - హస్తంబునం బట్టి బ
ల్రోసం బారఁగ వస్తిఁదన్ని కరవా - లుం బూని యుగ్రాత్ముఁడై. ౩౧

శా॥ ఉత్సాహంబునఁ దన్ను మోచి కొనుచుక్ ♦ వ్యోమంబునం జేర ను
ద్యత్సంరంభము నొందు దానివడిఁ గ్రిం ♦దం ద్రొచి కోపాన దు
ర్మత్సర్యంబులు మానుమంచుఁ జెవ్వలుక్ ♦ రంగారు ముక్కుం జనుల్
తత్సౌందర్యము వోవఁగోసి విడిచెక్ ♦ దైత్యాంగనం దిట్టుచుక్ ౩౨

తే॥ అప్పుడా దైత్య వాయె త్తి - యఱచు నఱపు, దిశలనిండి దివ్యుల చెవిఁ - దివిరిసొచ్చెఁ
గాఱు నెత్తుట భువి నాని - కరఁగఁజొచ్చె, నటఁగ దాని పడిన పాటు - నరయవశమె?.౩౩

తే॥ చండఁ బుయిలోడి రక్కసి - చనులు ముక్కు, నాస గోసిన కార్యమె-న్నఁగ దశాస్య
రత్నముకుటమస్తకభూధ-రములఁ ద్రెంప,వరముహూర్తంబుగుఱుతించు-కరణినొప్పె.

తే॥ పృథివి యదరఁగఁబడి కాళ్లు - విడిరిచికొని, యఱచురక్కసి ఖరవధ - కొఱకు లేచి
రక్కవర ముగియుఁ సీ - రదము గోలెఁ, బెరిఁగి గోసంబు నవమతి-పెనఁగొనంగ.౩౫

ఉ॥ ఎన్నఁడు జంకు కొంకు వెత - లించుక యొందని పూర్వదేవ సం
పన్నకులంబునం బొడమి - పైదలి యింటికి లేచు ధారణం
దన్నఁదపించుఁ జూకురు న-ధైర్యమునొందుఁ జలించు వందుఁ గే
ల న్నలఁచుచున్ విదుర్చు వెత - లం బడు నుత్తలమందు సిగ్గిలున్. ౩౦౬

ఉ॥ ముక్కును చేతనద్ది తడు ♦ ముం గొలిమిం గల మంట కైవడిన్
మిక్కిలి యూర్పుఁ గేలఁ బుడ ♦ మిం గడు మోదుఁ గుచంబు లంటుచున్
దిక్కట మక్కటంపడుచు ♦ దిక్కులు సూచుఁ జెమర్చు వెక్కు వే
చొక్కును పండ్లు గీటు నఱ ♦ చున్ బఱచున్ వెఱచున్ దలారుచున్

చ॥ జొట జొటఁ గొండ యూటవలె ♦ జొబ్బిలు రక్తము చేతనైన యు
త్కటతర పంకమందు తడ ♦ కట్టుగఁ జుట్టుచుఁ జుప్పనాతి సం
కటపడి వేల్పులున్ జముఁడుఁ ♦ గాతర సెందఁగఁ దగ్గ రాక్షసో
ద్భటులను పేరుకొంచుఁ బలు ♦ వార్తలఁ బల్కుచుఁ బిల్వ మేకొనెన్.

చ॥ అనలము చేతఁబట్టు నిట ♦ లాక్షుని శైలము నెత్తిపట్టి యో
దనుజవరేణ్యా! నీవు ప్రమ ♦ దంబున మేదిని నుండ మానుషుల్
ధనువులఁ దాల్చి క్రుమ్మరుట ♦ తక్కువ కాదె? విరోధి వర్గముల్
మునుకొని నవ్వ నీకు మొగ ♦ ముం గనిపించుట యెట్లు? కానవో? ౩౦౯

చ॥ విలయము వేళనైనఁ దగ ♦ వేసట నొందని బ్రహ్మ విష్ణు శం
భులకును నిర్జరాళికిని ♦ భోగుల దైత్యుల కంటె మేటి దో
ర్బల! పులి యుండఁగా నిసుఁగుఁ ♦ బట్టఁగ నౌనె? యటంచు లోకుల్
పలుకులు నేఁడు నాయెడ న ♦ బద్ధము యయ్యె నిఁకేమి చెప్పుదున్? ౩౧౦

మ॥ అమరానీకము చుట్టిరా ముదముతో ♦ నైరావతం బెక్కి యు
ద్ధము గావించిన యింద్రు నోర్చిన బలో ♦ ద్యద్దంబరున్ శంబరున్
సమయం జేసిన యాజి నాజిఁ బఱవం - జాఁగించు నో రావణా!
యమరేన్ నీకపకీర్తి దొడ్డదిగ ర - మ్మా కాంతు గా కిచ్చుటన్. ౩౧౧

మ॥ భవుచే ఖడ్గము గాంచు వీర! వరుణున్ - వైవస్వతున్ బావకున్
దివిజౌఘంబు నవగ్రహంబుల జగ - ద్విఖ్యాతిగా సేవకుం
దవులం జేసిన విక్రమం బిపుడు చెం - దం గల్గెఁ బెన్నింద మా
నవులన్ వీరి నెదుర్పఁ జాలమిని స - న్యాసుల్ పిసాళింపఁగన్ ౩౧౨

మ॥ మద దిగ్వారణ దంతరాజి విఱుగన్ - మాఱాటమున్ జేసి దు
ర్మదులన్ కొండలు పిండిసేయు బలవీ - రా! రూప సౌందర్య సం

పదలక మున్మథు మీఱు వారయిన సం - యమ్యాభమి నీ కాలి చె
ప్పుదవం బోలని యీ నరాధములపైఁ - బూనింపవో కోపముక్. 3౧3

తే॥ సురల డెసలకుఁ దోలిన-యరిది బలము, వటులు రావణునకును సో - దరుల కిపుడు
చేగ సమసెనా? దనుజుల . కోగిరంబ, యైన యిమ్మానవుల కడ - నడఁగెనేమి?

మ॥ భవుఁడో ధాతయొ వెన్నుఁడో యని తలం ♦ పం దగ్గ తేజమ్ము సం
స్తవ రీతిం బొలుపారుచుండు ఖర! కాం - తారమ్మూలం దాఁగుచుక్
యవలక మెక్కెఁదు వగ్గు తాపసుల వీ - ర్యంబో ? మనుష్యాద దా
నవ హింపీరుల యోటయో? యెటుఁగవే - నన్నిట్లు వీరేఁచుటల్?

మ॥ దిషన్నాథుఁడు బ్రహ్మయుక్ నిబుధు ల - ర్థిం గొల్వ నింద్రాణి గౌ
రవ చిహ్నంబులఁ బాడ సప్త జగముల్ - ప్రాగల్భ్యమగ్గింపఁ బ్రా
భవ మెప్పక ధవళాతపత్త్రిము పయిక్ - భాసిల్లఁ గొల్వున్న నీ
కవురా చూపఁగఁ గూడునేమి? వికృతా - స్యంబుక్ జనుల్నవ్వఁగక్

చ॥ ఇది ఖరుఁడున్న కాన మటి - యిచ్చట నిట్టి పరాభవంబు నా
కొదవఁగ మీకుఁగాదొ? బల - మొగ్గఁగ నన్ను ధరాస్థలిం బడక్
జదుపుచు ముక్కు- గోసిన భు - జంబుల నిక్కు-నఁ జూచికొంచు దు
ర్మదుఁడు ఖరుఁడయి మానవాధముఁడు - రాజిల మీ భుజశక్తి గాల్పనే? 3౧2

ఉ॥ దిగ్గజ వేగముల్ తఱుఁగ - దీకొని పోరి తదీయ దంతముల్
నగ్గుగఁ జేసి సద్యశము - నూలొక్-న నుచ్చిన బావసత్త్వ! నే
మొగ్గిన యొక్క- యాసగొని - ముక్కు-ను సీఁగితి రట్టు నొందితిక్
సిగ్గిడి నైతి దీననగు - చిన్నతనంబును నీది కాదొకో? 3౧౪

చ॥ త్రిదశుల గెల్చి దేవవిభు ♦ శృంఖలలక్ దగిలించి నొంచి యొ
ప్పిదమగు సేవలం గొనిన ♦ విశ్రుత మల్లుఁడ! యల్లుఁడా! వనిక్
మదమున నిక్కి- గ్రుమ్మఱుచు ♦ మానవు లిద్దఱు నన్ను త్రోచి సి
గ్గొదవఁగఁ జేయ నేఁ గుమిలి ♦ యూరక చచ్చుట నీకుఁ దృప్తియే?3౧౫

తే॥ అఖిల భువనముల్ గడగడ♦లాడ నన్ని,దిశల నోర్చి యింద్రుని గెల్చి♦తివుర మేఘు
నాద! యీమానవుల చేవ♦నఱుమ రమ్మ, వీరిఁ గూల్పక నీకీర్తి ♦వృథయె చుమ్మ.

ఉ॥ కొండలు పిండిసేయు రణ ♦ కోవిదులార! ఖరా! త్రిశీర్ష! దో
ర్దండ పరాక్రమాఢ్యులయి ♦ రాజిలు నేలఁ గూడి కుంభక
ర్ణుండును పోలె నిద్రగొని ♦ బ్రుంగుచు నుంటికొ? నేను తోలుటల్
కొండొకయేని మీచెపుల ♦ కుం- దెనలాచొక్కొ? యింత జాలమే? 3౧౬

తే॥ ఇట్లు పలువిధంబులఁ బల్కి♦యాసుగొన్న, చుప్పనాతి భూమింబడి♦ క్రుక్కు–చుండ
నరవరేణ్యుండు గౌతమీ ♦ నదిని నియత, కృత్యములఁ దీర్చికొని యట♦కేగుదెంచె

చుప్పనాతి మరల రాముని బతిమాలుట

ఉ॥ వచ్చిన రాముఁ గాంచి దశ ♦ వక్త్రిని చెల్లెలు కడ్పునల్పుచుఁ
బెచ్చుగ బాష్పధారలను ♦ భీకర శోణిత ధారతో భువిఁ
దొచ్చుచుఁ జేయుచుఁ నృపశి ♦ రోగ్రణి నీసొగసైన రూపముఁ
మచ్చిగఁ గోరి యీగతిని ♦ క్రమ్మదితిఁ జూడుమ యంచుఁ జూపఁగన్.

ఉ॥ క్రీలఁగ క్రేలు వెండ్రుకల ♦ వెక్కు–రు రక్క–సి క్రూరచేష్ట యే
దో లలిఁ జేసి యుండు నని ♦ యుఁ దన తమ్ముఁడె చేసియుండు నం
చోలిఁ దలంచి నీవెవతె ♦ వాయ్యన నియ్యెడ కేల వచ్చి తీ
లీల నొనర్చి రెవ్వరు చె ♦ లీ! వివరింపుమ యంచు జేఁడనన్. 3–ఠ

ఉ॥ రక్క–సి పల్క–నన్నెఱుఁగ ♦ రా! పగవారను పేరె యెక్క–డన్
నెక్కొ–నసేకొనర్చు రజ ♦ నీచరనాథుని చెల్లెలన్న, నీ
యిక్క–ల రక్క–సు ల్వాదల ♦ నిచ్చట మేము తపించుచున్న యీ
చక్క–టి కేల వచ్చితివి? ♦ సంఘటనం బిది యేర్పాకో యనన్. 3–ఢ

చ॥ కుమిలెడు వేఁడి కామ రు జ ♦ కుం దగు మందగు రామ! నిన్ననే
సుమశరు బారి క్రమ్గి వడ ♦ క్రుక్కు–చు వచ్చుట విస్మరించితే
కమలదళాక్ష! యన్న రఘు ♦ కాంతుఁడు జేగుఱు రేఖలొప్పు మీ
నముల క్రియం జలించు నయ ♦ నంబులతో నరుదెంచు టీకొకో? 3–ణ

తే॥అనుడుఁ జెవ్వులుముక్క–నుపోవ♦నంగుచెడ దె?యనుచురక్క–సిపల్క–,నోయసఘ!యాత్ర
పడి యిటుల చేసితి వని♦పలుకు నన్నఁ,గాంచి కేల్మోడ్చి నుడివె ల♦క్ష్మ ణుఁడు మెల్ల

చ॥ పలుచవ్వ లూరఁగా నమలి ♦ పారణ సేయుటకో? మఱేమొ? కా
వలి గల రక్క–సుల్ కఱపి ♦ పంపిరో? కాసఁగరాదు గాని ని
ప్పాలు గురియంగ మాపదినేఁ ♦ బొంచుచుఁ బట్టఁగఁ బోయె నన్న ప
ల్క–లు విని యంతకుఁ మరులు ♦ క్రుంగక రక్క–సి పల్క–నీగతిఁ.3–ఱ

తే॥ ఆఁడునత్త మండూకము ♦ నండ నుండఁ, గాంచి చూ లైన మండూకి ♦కలఁతపఱచు
పుష్క–రిఁ గల కొసల ♦ భూప! సవతిఁ, గన్నపుడు మడిలో నల్క– ♦ గలుగకున్నె?

చ॥ పొలఁతికి రాముఁడీట్లను న ♦ పుంసకు లట్లు మఱుంగు నుండి పో
రులు పొనరించు రాక్షసుల ♦. రూపడఁగింపఁ బ్రతిజ్ఞపూని యి

వ్వాలనికి వచ్చినార మిటు ♦ వ్యర్థ వచస్సులు పల్కి యూరకే
పొలియక వేగ పొమ్మనుడు ♦ పోవక మూర్ఖతఁ బల్కినిప్పుడే. 330

చ॥ ముదిమియుఁ జావులేని యజ ♦ ముఖ్య సురాళి దశాస్యుఁ గాంచఁగాఁ
గొదుకుచుఁ గాన్కలిచ్చి పడి ♦ కొల్తురు వాని యనుగ్రహంబుకై
మదిగొన కిట్లు మీరు మతి ♦ మాలి యొనర్చితి రిట్టి చేఁతలన్
బ్రదుకఁ దలంతురేని యొక ♦ పల్కు వినుండది మీకు లగ్గగున్. 331

చ॥ చెలియలి ముక్కుపోయెనని ♦ చెప్పెడి వారల నాల్కఁ గోయు దో
ర్బలునకు మేరలేని తల ♦ వంపుగ నాదగు ముక్కు గోసి నా
చెలువము గడ్డిఁ జిందఁగను ♦ చేసి భవత్కుల రూపసంపదన్
పొలియఁగఁ గోసికొంటి రికఁ ♦ బోవునె యెట్లులుఁ జెప్పి దాఁగఁగన్. 332

ఉ॥ నాకముఁ గాచువారలును ♦ నాగముఁ గాచెడు వారు భూమిప
స్తోకమతిన్ భరించు బల ♦ శూరులునేని త్వదీయ శీర్షముల్
కాకులు గ్రువ్వకుండ నిటఁ ♦ గాచు సమర్థులు కారు మీరు ప
న్నీకొని కాతురేని మిము ♦ నేనును గాచెదఁ బ్రాణమిచ్చియేన్. 333

మ॥ తమ మానంబును తామె గాచికొను కాం ♦ తల్ పల్కఁగా నేర్తురే
తమయుత్కర్షము? నైన నేనె దెలుపన్ ♦ దక్కొంటి మీమీఁది ప్రే
మముచే నియ్యది నిర్జరీగళ చల ♦ న్మాంగల్యవిచ్ఛేది దై
త్యమహీశానుని చెల్లెలంచుఁ దెలుపం ♦ దాల్కొమ్ము సీతమ్ముతో. 334

సీ॥ పెనుపోరులందు కా ♦ తును మోచికొని మింటఁ, జనుదు నెచ్చటికేఁ ♦ క్షణములోన
మాంసమ్మువంటి క ♦ మ్మని ఫలములఁ దెచ్చి, యిత్తును కోరిన ♦ దియ్యఁగలను
రక్షించువారిఁ ది ♦ రస్కరించుట మేలె? కోమలి సీతచేఁ ♦ గూడు నేమి?
వలఁతుల నైరచోఁ ♦ బలుకుఁడీ జగమున, స్వర్గంబునందున్న ♦ సతులలోన

తే॥ జాతియందుఁ గోరిన దిచ్చు ♦ నీతియందు, నేర్పునందును గుణముల ♦ పేర్పునందుఁ
బలుకులందు సుఖమునందుఁ ♦ గులుకులందు, యౌవనమునందు నాసాటి ♦ యరయఁగలరె?

ఉ॥ ముక్కును కోసివైచితిరి ♦ మూర్ఖత నైనను లోపమేమి? నన్
మక్కువఁ గొందురేని క్షణ ♦ మాత్రములో మఱుముక్కు గొందు మే
ల్చక్కఁదనంబునొందుదును ♦ సత్కృప గల్గినఁ జాలుఁ దక్కువే
ముక్కిఁడి స్త్రీత్వసంపదకు? ♦ మూరెడు ముక్కు నికారమే కదా? 336

చ॥ మనసు కవింపకున్నఁ గద ♦ మానినిఁ గోరఁగ రాదటంద్రు మీ
మనమున నేను కోరఁబడ ♦ మానము ప్రాణము మీఁదికాదె? కాం

చిన జనులెల్లఁ గోరఁదగు ♦ చెల్వముకూడ విషంబయూఁగదా?
కొనియెద నీవు సమ్మతిలు ♦ కోమలికం బవలం గ్రహింపవో? 332

చ॥ మృడుఁడును పద్మగర్భుఁడు ర ♦ మేశుఁడు వజ్రియు ధాత్రినొక్కఁటై
పొడమిన యట్టులున్న రయిఁ ♦ పుట్ మెఱపుట్ గిల వన్నెకాఁడ! దీ
టుడరని పుష్పబాణమున ♦ నందఱఁ జంపెడు మన్మథుండు త
మ్మఁడె యగునేమి? లక్ష్మణుని ♦ పోలిక నిర్ధయుఁ డయ్యె నాయెడ. 331

సీ॥ ఈరూపమున నిది ♦ యిచ్చటనేయుండు, నెచటికిఁ వెడలఁ బో♦డెవరుఁ గొనరు
అనియెంచియే యిట్టు ♦ లూనరించి నారలు, కాకదీనికి వేఱు ♦ కతము కలదె?
యీరు తప్పినరింప ♦ రే నది యెటేఁగియే, రెట్టింపు ప్రీతిఁ జే ♦ రితిని తెలివి
లేనిదాననె? యుగ్రు ♦ లా సరాదు లెఱంగి, కోపింప జగమెల్లఁ ♦ గూలిపోవుఁ

తే॥ దగు కులీనులు ధర్మంబుఁ ♦ దలఁచువారు, లోకనాశకార్యములకు ♦ లోనుగారు
అరసి నన్నేలి మీరగు ♦ నగడు ద్రోచి, కూడి సుఖయింపుఁడని వేఁడి♦ కొనఁచునిలిచె.

ఉ॥ ప్రల్లద మిట్లు పల్కఁ జెడు ♦ రక్కసిఁ గన్గొని రాఘవుండు నీ
తల్లికిఁ దల్లివంటిదగు ♦ తాటకఁ గూల్చిన బాణమున్న దే
నుల్లమునం దపంబె కడు ♦ నూఁకువఁగాఁ గొని రాఁకసావళిన్
ద్రెళ్లఁగఁ జేయవచ్చితిని ♦ దెప్పరమాఁ జుమి చేష్టచేసిరన్. 330

చ॥ అసదృశుఁడైన కోసల ధ ♦ రాధిపు పుత్త్రులమేము తల్లియా
జ్ఞ సకల సంపద ల్విడిచి ♦ చయ్యనఁ గాసకు వచ్చి చేరి తా
పసు లిట నర్థిమెఁగొసర ♦ వాసము చేయుచునుండి క్రూర రా
క్షస కులమెల్లఁ జక్కడఁచి ♦ క్రమ్మఱువారము మా పురానకున్. 329

చ॥ చేఱువడినారు దేవతలు ♦ చిక్కి సురారుల కోడి వీర ల
ద్దఱు నరులంచు లెక్కిడక ♦ దంటవయేని క్రుధాసమేతులుం
గఱకరులున్ బలాఢ్యులగు ♦ కర్బుర సంఘము యడుకోటి న
క్కఱగొని తోడితెమ్మ వెసఁ ♦ గ్రచ్చఱఁ జంపెద నీమ ముందఱన్. 328

సీ॥ అని రాఘవుఁడు పల్క ♦ నాసురి యనుఁ బై పె, దవి వ్రీలిపండ్లెల్ల ♦ దంతురముగఁ
గనఁబడు వా గల ♦ కామిని యని తలం, పక నన్ను నెమ్మిని ♦ వలఁతువేని
సోఁకులఁ జంప వ ♦ చ్చును వారి మాయల, నెఱుఁగంగ వచ్చు జ ♦ యింపవచ్చు
నన్నియు సాధ్యంబు ♦ లౌ సీత వదలవ, యేని నేనుంటయు ♦ నెక్కువగునె?

మాయలగు రక్కసులు మీకు♦ మఱుఁగు నుండి, పఱపుమాయలఁ దొలఁగిఁతుఁ♦ బాము
సామె యెఱుఁగు నట్ సామెత♦ ప్రభుఁడ వినవో,నన్ను చేకొను నీకిది నయముసుమ్ము[కాళ్లు

ఉ॥ నెమ్మది నాపయిం జొరఁగ ♦ నీయక జూకి యున్న దన్నచో
ముమ్మరమైన యుద్ధమున ♦ మువ్వురమున్ దలపడ్డ దైత్య శో
ర్ష మ్ములఁ ద్రుంపవచ్చు నిది ♦ చక్కటియంచు నెఱుంగలేని మీ
తమ్ముఁకిం దగం బలికి ♦ తార్పును రావణు లెక్కకుం గొనన్. 3౮౮

ఉ॥ మీరలు కోసలంబునకు ♦ మేలుగ నేగెడువేళ నేను మీ
కోరిన రూపు గై కొనెదఁ ♦ గోపి సుమిత్ర సుతుండు ముక్కఁడిన్
జేరఁగఁ దీయఁ జాలనని ♦ చెప్పిన మధ్యములేని సీతతో
వారకయుండుఁగా డె? యని ♦ పల్కుము నీ వనుచుండు నంతలో. 3౮౯

ఉ॥ రక్కసఁ జంపఁగా నొక శ ♦ రంబును లక్ష్మణుఁ డోరకంటితోఁ
గ్రిక్కునఁగాంచి యార్య! యడఁ ♦ గించెద దీనిని చంపకున్నచో
మిక్కిలి పీడసేయు నన ♦ మేచక దేహుఁడు పోవకుండుచోఁ
ద్రెక్కొన వచ్చు నన్నఁ గను ♦ ద్రిప్పుచు దానని లేని యుగ్రయై. 3౯౦

ఉ చక్కని ముక్కు వీనులును ♦ చన్నులు వోయియు మిమ్ము గూడి నే
నిక్కడ నుండ నొక్క ఘణ ♦ మేని సహింతునె? మీగుణంబు ల
మ్మక్క! గ్రహింపఁగోరి యిటు ♦ లాడితి వాయువు నగ్ని మీఱు నా
మొక్కలి మీ యమ్ముఖ ఖరుని ♦ పోఁడిమిఁ దెచ్చెద నంచు వే చనెన్. 3౯౨

౬. ఖరవధ పటలము (౧౯-౨)

ఉ॥ పూని చలంబు శూర్పణఖ ♦ భూరి జవంబునఁ బాతి యా జన
స్థానమునన్ వసించు ఖర ♦ దానవు పాదములందు వ్రాలె జా
లూనిన నెత్రుతోఁ ముటికి ♦ యూడ్చెడు కాలువఁ బోలు ముక్కుతో
వేనలి వీడ సంజ జిగి ♦ పేర్చిన విప్పగు మబ్బుకై వడిన్. 3౯౫

తే॥ విలయ మిదియని జముని సం ♦ ప్రేరణమున, క్రమ్మఁగు భేరినాఁ రోవ ♦ ముంబొసర్చి
పిడుగుచేఁ గాలి సంకట ♦ పడెడు త్రాఁచు, పోల్కి నేఁపైఁబడి వడిఁ ♦ బొరలి యేడ్చె.

తే॥ మాటతోఁ గూడఁ బొగలేవ ♦ మండి ఖరుఁడు, నిన్ను చూచి భీతిల్లక ♦ నిబ్బరమున
నిట్లు చేసినవాడెవఁడో వాఁ ♦ డెఱుఁగఁబలుకు, యమునితలఁదన్ని శివునెత్తి ♦ నుమియువాఁడు

చ॥ అనవుడు దైత్య యిట్టులను ♦ నన్న! మనుష్యులు మానివేషులై
ధనువులఁ దాల్చి క్రాలుదురు ♦ దర్పక సుందరు లాజి పుత్త్రకుల్
ఘనభుజు లున్నతాంగులును ♦ కయ్యము సేయఁగ దాసవావళిన్
వనముల రోయుచున్ దిరుగు ♦ వారలు సింహపరాక్రముల్ బలుల్.

ఉ॥ ధర్మమునం జరింతురఁట! ♦ దానిని నెక్కొనఁ గూర్తురంట! వే
దుర్మదులైన రక్కసుల ♦ దోర్బలయుక్తిని త్రుంతురంట! మీ

వర్మకృపాణ బాణ ఘన ♦ బాహు బలోద్ధతిఁ గీటు పుచ్చు స
త్కర్మఫలంట! వారి బల ♦ గర్వములఁ బ్రవరింప శక్యమే? ౩౫౨

చ॥ ఇరువురతోడ నొక్క చెలి ♦ యిందును వేల్పుల నెందు నేరికిఁ
దొరకని నూత్న సుందరత ♦ తోఁ విలసిల్లు మదీయ చక్షుపుల్
పొరసి తరింప లేక యటఁ ♦ బొర్లుచు నుండె వచింప శక్యమే
తరుణి విలాస సంపదలు ♦ ధాతకు నాతని తాతకేనియున్? ౩౫౩

తే॥ ఇంతిఁగాంచి లంకాపతి ♦ కిత్తుదీని, నని చలించిన బుద్ధితో ♦ నచటి కేగఁ
గోపమున వారు నాముక్కు♦గోసినారు, చూడుమా యన ఖరుఁడుచి♦చ్చువలెమండి

చ॥ ఎదురుగఁ జూచు వారల ద ♦ హించెడు తీరున గ్రుడ్డ నార్చుచుం
బదరుచు ముంజెలూడ్చు పిద ♦ పం గల తాళఫలంబు తోఁట్ల
ట్లదరక ముక్కు గోసిన దు ♦ రాత్ములఁ జూపుము చీల్చుఁగూల్చుఁ జం
పుదు నుఱుమాడుదుం బొడుతుఁ ♦ బుల్లని పచ్చడిచేసి ప్రింగుదుఁ. ౩౫౪

చ॥ నిలిచి సమస్త లోకముల ♦ నీరుగఁ జేయఁగఁ జాలు కంటి ని
ప్పులు చెదరంగ మండిపడి ♦ ముద్దుల సోదరిఁ గాంచి యీ దురా
త్ములు మనుజాధముల్ మతి వి ♦ దూరులు నావలన న్నశించిన
జెలియకొ! యీకలంకము న ♦ శించునె మేదిని యున్న యంతకున్?. ౩౫౫

ఖర సేనాపతులు పదునల్వురు రాముచే మడియుట

సీ॥ రథముఁ దెమ్మనిన మా ♦ త్రన హస్తముల తోడి, నీలాద్రులం బోలి ♦ నిలుచువారు
పృథిని నొక్కొక్క చేతఁ ♦ బెకలింపఁగలవారు, మమ్మంపుఁడని చుట్టుఁ ♦ గ్రమ్మువారు
పరశు పట్టిస శూల ♦ పాశ గదా తోమ, రాది సాధనముల ♦ నలరువారు
చతురబ్ధి వేష్టిత ♦ జగతీతలంబెల్ల, వడఁకించు హుంకృతి ♦ వఱలువారు
తే॥ హాలహాలమె రూపొందిన ♦ యట్టివారు, చెలఁగి సేవ ధన్యముగ నిఁ ♦ కొంపు మధిప!
యనుచుఁ బదునాల్గు వెల్వల ♦ కధిపులైన, వారు ఖరు నధిక్షేపించి♦పలుకుటయును.

ఉ॥ లెస్స వచించినారు కడు ♦ లేబర మాఁగద స్వచ్ఛకీర్తి యీ
తుస్సులతోడ నే రణము ♦ తూకొనుచో విబుధుల్ హసింత్రు రం
హస్సున మీరలేగి మను ♦ జాధములఁ వధియించి వారి యం
హస్సమయంబు లాఱిచి త ♦ దంగనతోఁ జనుదెండు పొండనఁ. ౩౫౬

తే॥ ఖరుని యాజ్ఞ సేనాపతుల్ ♦కడఁకమ్రొక్కి, సిగ్గిడియుఁజముదూతనాఁ♦జెలఁగుచుప్ప
నాతి ముందేగ శుభశూచ ♦ నముగ వార, లినకులేశ్వరులున్న తా ♦ వునకుఁ జనిరి.

తే॥ విమల శశ్వత్సహస్ర నా ♦ మములు గలిగి, క్షీరసాగర శాయియూ ♦ శ్రీముకుందు
పాదపద్మముల్ స్మరియించు ♦ పద్మనేత్రుఁ, జూపెఁ జేసన్న వారికిఁ♦జుప్పనాక.

తే॥ వీనిఁబట్టి నింగికెగుర ♦ వేయువలయుఁ, జేతనందు కోవలయును ♦ చీల్పవలయుఁ
గట్టవలెఁ గొందనలెఁ గడి ♦ కండలుగను, రండు రండని రక్కసుల్ ♦ రాముఁగదియు.

తే॥ లక్ష్మణుని గాంచి యూర్యుఁడీ♦లలనఁ గాచి,యుండుమనికల్పకము పూచి♦యున్నపగిది
నొప్పుకరమున గొనయమె♦క్కుఁచినట్టి,కార్ముకంబందికొనె నిషం♦గములతోడ.36–3

తే॥ తోయజాక్షుఁడా వింటినం ♦ దుకొని తూణ, ములను తాల్చి పర్ణకుటి య♦ధ్వలకునేగి
యిచ్చటికి రండనును వారి♦నెల్లఁ బిలిచి, తోడఁగె యాతుధానులతోడ♦దురమునేయ

తే॥ ప్రళయ కాలాగ్నిఁ బోలిన ♦ వారిపాశ, బాణ శూలాదికములఁ గం ♦ బములవంటి
యిరువ దెనిమిది భుజముల ♦ నటికి వైవ, క్రోడులం బోలువారలు♦మోహరించి.

తే॥ వారిశస్త్రాస్త్రములతోడ♦బాహువులును, తునుఁగనురములబలిమిచే♦దురమునేయు
రక్కసులతలల్ సునిశితా♦స్త్రములఁద్రుంచి,పాఱఁజూడ ముక్కుఁడియును♦పాఱిపోయె

తే॥ కనలు సింహంబుచేఁ గరి ♦ ఘటలుగూల, హస్తమును నెత్తిపై కెత్తి ♦ యడరిపఱచు
కరిణిఁ బోలి శూర్పణఖ యా ♦ ఖరునికడకుఁ,బోయి జరిగిన వృత్తాంత♦మునువచించె.

కం॥ వృషవాహనునకు నరుదగు, విషమనఁదగు ఖరుఁడు దనుజ ♦ వితతి మడిసెనే?
విషధరుఁడు గరుడు ద్రుంగెనె?, విషమించెనె? యనుచుఁ గనుల ♦విషముం(గక్కెన్.

తే॥ సింగములును భీతిల్ల గ ♦ ర్జించి ఖరుఁడు, రథముఁ దెండు్సైన్యంబుల ♦ రండనుండు
త్వరగ వాయింపరేమి ప్ర ♦ స్థానభేరి, లెండులెండని వడిఁ గద ♦ లించె నేన. 36–6

తే॥ స్వర్గపాతాళములు వడ ♦ వడ వడంక, భేరిధ్వానగ లెక్కిడరాని ♦ వారిదములు
కెరలు కరణి యుయుత్సుజ ♦ గీషువులగు, రథికులెల్లరు గుంపులై ♦ ప్రబ్బినారు. 36–7

తే॥ గురుతరాభీల భాంకృతుల్ ♦ఘోషములుగ, వీఁగు భుజములె యలలుగా♦పిలయవేళ
పెద్దకడలి ప్రభంజన ♦ ప్రేరణమున, రేఁగినట్లు విజృంభించెఁ ♦ బృథులసేన. 320

ఉ॥ ఆఁకలి యింకదీఱునని ♦ హారముతోఁ దిరుగాడు శాకినీ
డాకినులట్లు దట్టమయి ♦ డంబుగ మిన్ను మఱుంగుచేసి య
స్తోకగతిన్ వెలుంగు కడుఁ ♦ దోరపుఁ డెక్కెము లోలిఁ బర్వఁగా
నాకులు భీతినొందఁ గద ♦ నంబునకుం జనె సైన్యనంఘముల్. 328

తే॥బంధములఁద్రెంచికొనిస్వేచ్ఛ♦బరుగువాఁడు, రెండుతొండముల్ గలుగువే♦దండములనఁ
గ్రాలు దానవకరముల ♦ ఖడ్గనికర, ఘర్షణమున నగ్నులు పుట్టి ♦ కాన యెరియు. 32–9

కం॥ పంబల రొదతో నేమో, శంబరనము గలియ నిరుల ♦ సంఘాతంబుల్
పంబి కమలాప్తుతో సమ, రం బొనరుప వచ్చెననఁగఁ ♦ గ్రాలెన్ సేనల్. 330

కం॥ అహిరాజు మేను గుదివడ, మహి నిలుకడ దప్పి క్రుంగ♦మాఁ్రొడ్డి మహా
మహి ధరము లొక్క వరుస ని, వహాముగ రఘురాముపైకి ♦వచ్చినవనఁగన్.328

తే॥ పులుల గుంపులో? వారిద ♦ పుంజమొకొ్క?, వారణాళియొ?పర్వత ♦పంక్తియే మొ?
కాదు కాదు హర్యక్షు ని ♦ కాయమనఁగ,సాయుధీయ బహుళసైన్య♦ చయములరిగె.

సీ॥ అరికట్టరాఁట్టి ♦ యమునిపోలిన యనే, క సహస్ర వితతులౌ ♦ కాల్బలములు
శరనిధియో యనఁ ♦ బొరలి వచ్చుశపుమ, శరభ సింహ గజ భీ ♦ కర లులాయ
శార్దూల జంబుక ♦ శ్వాస భూత పిశాచ, గంధర్వ కిటి వృష ♦ గార్దభములు
కట్టంగఁ బడినవి ♦ కంటికందిన యంత, దవ్వుగాంచెడు గృధ్ర ♦ తండయుతము

తే॥ లగుచు జయశంఖ నినదంబు ♦ లడరుచుండు,రథచయంబులు సూక్ష్మనే♦త్రములుర క్త
వదనములు గల వారణ♦వ్రజము వాయు,గమనమొప్పుతురంగముల్♦గములుగట్టె.

సీ॥ పరశువుల్ శక్తులు ♦ వజ్రఖడ్గంబులు, ముసల తోమర శూల ♦ ముద్గరములు
దండముల్ వంకర ♦ దండముల్ పాశముల్, వక్రకుంతంబులు ♦ వజ్రములును
చక్రముల్ కుంతముల్ ♦శంఖముల్ బాణ బా, ణాస నాంకుశ గదా♦ద్యాయుధములు
భానుఁడగ్నియు సిగ్గు ♦ పడనొప్పు కాంతులు, రక్తమాంసములతోఁ ♦ గ్రాలునవియు

తే॥ వేలుపుల కెల్ల బాధ గ ♦ ల్పించినవియు, విజయ చిహ్నంబులంగూడి♦ వెలయునవియు
నై నహేతి సందోహంబు♦లన్ని యెడలఁ,గిఱుకఁ దళతళమనుచుఁ గ్రి♦క్కిఱిసిమెఱసె.

సీ॥ బయలు దేఱిన సైన్య ♦ పతులనొక్కొక్కరు, వేయి గౌరుల చేన ♦ వెలయువారు
భూమండలము నొక ♦ ముద్దగాఁ గొనువారు, క్రూరాగ్ని వంటి క ♦ న్గ్రొవ్వారు
పదునలువురు వారి ♦ బలమొక్క రొకరికి, నఱువది లక్షలు ♦ హఁగుచుండు
పలువురు చతురంగ ♦ బలమెనిమిది కోట్ల, నలువది లక్షలు ♦ గలుగుననియు

తే॥ ఒక్కొకని దళమొక కోటి♦ లెక్కయనియు,పదునలువ్రరు నాయకులకుఁ♦బదియునాల్గు
కోట్లసైన్యంబులనియుఁ బె♦క్కురువచింతు, రమిత మై లెక్కయిడరాని♦దదినిజంబు.

సీ॥ బలయుతుల్ పిడుగుల ♦ వలె బొబ్బలిడువారు, విసరు కైదువ కేల ♦ వెలయువారు
బ్రహ్మచే వరములఁ ♦ బడసిన వారలు, మొగుళులు గిరులనఁ ♦ దగినవారు
దురహంకృతులు తమ ♦ దోర్బలశక్తికిఁ, దగుహారు లేరని ♦ నెగయువారు
ఆకాశమును కొల్వ ♦ నగు నొడల్గలవారు, కతెన విశాల వ ♦ క్షములవారు

తే॥ధరణిఁ గొల్వంగఁ దగిన పా♦దముల వారు,నిబుధులుమతింపు సేయఁ గా♦వించు సమర
మిదియటంచు వీరావేశ♦మెనయు వారు,మొగి నహంపూర్వికగ నని ♦ మొనయువారు

సీ॥ అమరులు వై చిన ♦ యాయుధముల నగ్గు, గావించు దృఢ దోర్య♦గముల వారు
యమునిడుసు సేవించి ♦ యడఁగి యుండఁగఁ జేయు, చండశాసనులఁ ♦ బలిపినారు

హాలాహలంబగ్ని ♦ యడరి రూపొందిన, గతి నున్న కాయములో ♦ గలుగువారు
రక్తకేశములు క్రూర ♦ రత్నంబు వక్రదం, తమ్ములు మిడిగ్రుడ్లు ♦ తనరువారు
తే॥ కాటుకయుఁ దెల్పొయనఁదగు ♦ కట్టివారు, బలిమి బెడిదంబుగని పిత్త ♦ పతియుఁదనకు
మిత్తులనుచు భీతిఁజెంద ♦ మిడుకువారు, జడుపు దయసుంతయును లేని ♦ యెడఁదవారు.

సీ॥ గండపెండెరములు ♦ కాళులఁ గలవారు, పుష్పహారములచేఁ ♦ బొలుచువారు
కవచులు రత్నకం ♦ కణు లురుదంష్ట్రలు, జ్వాలలవంటి కే ♦ శములవారు
సంగరోత్సుకులు తు ♦ రంగముల్ సింగముల్, క్రోతులు భూతముల్ ♦ ప్రేతములును
శరభ భల్లూకముల్ ♦ శార్దూలములు సార, మేయంబులను శంక ♦ మీఱువారు
తే॥ నిప్పులం బోలు మొగములఁ ♦ నెగడువారు, కాలకూటంబుఁ బోలిన ♦ కనులవారు
కాలుసేతులు మొగములు ♦ గణనసేయ, మూఁడు నాల్గైదు లేడులై ♦ పొనరువారు. 307

తే॥ వజ్రియును కోపపూర్ణత ♦ వదనమురసి, బెడిసి వెన్నుచూపఁగఁదగు ♦ బెట్టిదులును
బవరమే లేమిఁ గడుధాతిఁ ♦ బడసియున్న, భుజగిరులు గలవారలు ♦ భూరిబలులు.

సీ॥ యక్షులనుండి కో ♦ న్నని రాక్షసేశు లి, చ్చినవి దేవతల వం ♦ చించి లాగి
కొన్నవి గంధర్వ ♦ గుహ్యక సిద్ధుల, బాధించి కైకొన్న ♦ ధ్వజచయంబు
జాలరు గొడుగులు ♦ చామరంబులు స్యంద, నవితానములు నిండి ♦ కవియుకతన
మార్తండు కిరణముల్ ♦ మఱుఁగు పడఁగఁ జ, తుర్దశ లోకముల్ ♦ తొడరిగెలుచు
తే॥ దనుజులు పమఁల్వురును వారి ♦ దళపతులును, ఖడ్గఖేటక శూలాది ♦ కములుదాల్చి
పులులవలె సింహములవలెఁ ♦ జలముమెఱసి, దాడి వెడలిరి జగములు ♦ తల్లడిల్ల. 303

తే॥ విండ్లు కత్తులు గలవారు ♦ పెనపులపయిఁ, బండ్లు కనఁబడు వారలు ♦ పైఁడికొండఁ
బెల్లగించు వారలు దైత్య ♦ మల్లు నాజ్ఞఁ, దీర్చుటయె ముఖ్యమైయుండు ♦ దీక్షవారు.

చ॥ త్రిశిరుఁడు దూషణుండు పెను ♦ తేరులనెక్కి జయేందిరన్ వెసన్
వశ మొనరించి పట్టి ఘన ♦ పాశ గదాదులఁ దాల్చియుద్ధక
ర్కశులగు వీరవర్యులు స ♦ కాశమునన్ విజయాంక గీతముల్
నెఱదనుఁగాఁ బఠింపఁ గడు ♦ వీకను వచ్చిరి సంగరారభటిన్. 302

ఉ॥ మిక్కుటమైన మల్లభట ♦ మేఘ కదంబము భేరి మ్రోఁతతో
జక్కర జేఁడు మిన్నొరయు ♦ స్వర్ణగిరిం దగఁజుట్టి నట్టులై
మొక్కలులైన రక్కసులు ♦ ముంగల వెన్కల నన్ని ప్రక్కలన్
నిక్కుచు రాఖసుండు పయ ♦ నించె జగంబులు బెగ్గడిల్లఁగన్ 305

మ॥ మదమాతంగ ఘటల్ తురఁగ చయముల్ ♦ మూల్యంబులున్ దేరులున్
మదఫేనార్ద్ర మహీతలంబునఁ జరిం ♦ పం ద్రొక్కుడై యెండిపె

ల్లిదమై ధూళి వియత్తలంబు పరవ్ ♦ లీల్ జగద్బంధు ప
చ్చేదనంబందిన గుఱ్ఱముల్ రథము'న ♦ చ్చంబయ్యె వీక్షింపఁగన్. 3౮2

ఉ॥ సాగర ముల్బణంబయిన ♦ చందమునన్ మితిమీఱి కాల్బలం
బాగతి సాగఁ బాఱఁగ వ ♦ నాంతరమెల్లను దుక్కి-యయ్యె శై
లాగములందు మింటఁగల ♦ నబ్బములన్నియు నెండెఁ; బూఁడెఁబో
సాగరమన్న రాత్రిచర ♦ సైన్యరజంబు వచింప నెట్లగున్?. 3౮౮

ఉ॥ కొండలమీఁద వేఱుపెను ♦ కొండలు వింతగ నెక్కు-రీతి వే
దండ శిరంబులందు సెగ ♦ దాఁకు విసంబును పోలి హింస లు
ద్దండతఁ జేయు రక్క-సులు ♦ దాఁటుచు మీఁటుచు హుంకరించుచున్
దండితనంబుఁ జూపుచు ము ♦ దంబున నేగిరి కొంద ఱుద్ధతిన్. 3౮౯

శా॥ మాయాబంధము పూ ర్తిగాఁ దొలఁచు స - న్మాన్యాళికిం ద్రోవ నే
చాయ్ శక్యముగాక తోడనె నివా - సంబంది ప్రాణంబులం
బై యామ్యేశున కందియిచ్చు రుజతే - వ్ సైనికాగ్రంబునం
దాయుర్వర్ధన సూచకంబుగఁ జనెం - బ్రాభేశయై విగ్రయ్. 3౯0

ఉ॥ భేరి రవంబుచే గగన-వీథిఁ బయోదము లోట నొందఁగా
జ్యారుతికిం గడుంజడిసి - భ్రూదినులుం బుయిలోడి పాఱఁగాఁ
బేరులివ్రుల్ వినంబడఁగ - వెన్నుని కెంకియు లజ్జనూనఁగా
వీరవరేణ్యులున్న యట - వీస్థలిఁ జేరె సురారిసైన్యముల్. 3౯౧

చ॥ పరఏన సేనఁగాంచి మృగ - పక్షులు చూపులు దిగ్భ్రమింపఁ, ద
త్తఱపడి నోరులెండఁగ, రు - తంబులు గీడ్పడ, మేలుసోల, దె
ప్పరిలుచు రోఁజుచుం బఱచెఁ - బౌర్థివ పుంగవు తోడ శత్రు భీ
కర ఖరసేనరాక వడి - గా మును దెల్పెడు వేగులో యనన్. 3౯౨

శ్రీరాముఁడు యుద్ధసన్నద్ధుఁ డగుట.

చ॥ ఘనులగు రామలక్ష్మణులు - క్రన్నన ధూళిదివంబు గప్పుటల్
దనుజుల పాదఘట్టనఁ బొ - దల్గు మహీజము లుక్కు-కూలు ని
స్వనములు భీతిఁబాఱు మృగ - పక్షుల గందర గోళ పాటు చూ
చిన తటి ద్దైత్యసైన్యములు - చెచ్చెర వచ్చెనకాఁ దలంచుచున్. 3౯3

శా॥ తూణీరంబులు పూని ఖడ్గకవచా ♦ దు ల్దాల్చి హ స్తంబునన్
బాణాసంబు ధరించి లక్ష్మణుఁడు కో ♦ ప స్వాంతుఁడై రాము గీ
ర్వాణ ప్రార్థిత జన్మఁగాంచి నను సం ♦ గ్రామార్థి నంపుండి యా
యేణీలోచన తోడ నిందలరి నా ♦ యేపుం బరీక్షింపుఁడీ. 3౯౪

మ॥ అనుడుఁ రాముఁడు తమ్ముఁగాఁచి వినుమ ♦ న్నా! మున్ను నన్నర్థిమై
మునిసంతానము కోర రాక్షస బలం ♦ బు న్నేనె మాయింతుఁగా
కని పంతంబును పూనియుంటిని మదీ ♦ యంబై న పల్కుల్వృథా
చన కుండం బరిమార్తుఁ గావు మిట భూ ♦ జాతఁ మది న్నెమ్మదిఁ. 3౯౫

మ॥ అని తమ్ముం గడు బుజ్జగించుచు నర ♦ ణ్యంబెల్ల నాశంబుగా
నని సేయం జనుదెంచు నద్ది ఖర సై ♦ న్యంబంచు నూహించి క్ర
న్ననఁ గోదండ తనుత్ర తూణములు పొం ♦ దం దాల్చి సన్నద్ధుఁడై
యనుజుం గ్రమ్మఱఁ గాంచి యిట్లను ఘన ♦ శ్యామండు రాముం డొగిన్.

శా॥ అన్నా! క్రమ్మఱు టక్కజంబయిన యీ ♦ యాయోధ్యం బందు వ
గ్గిన్నం దాఁకిన దైత్యమర్త్య సుర సం ♦ ఘంబుల్ బలంబేది యీ
పన్నత్వంబునఁ గ్రుంగి క్రమందునని చె ♦ ప్పఁ లేదు దోస్సత్త్వ సం
పన్నత్వంబున ప్రాలుమాలికఁదోలం ♦ పం బంపుమా వేఁడెదన్. 3౯౭

ఉ॥ నావుడు లక్ష్మణుండు రఘు ♦ నాథు పరాక్రమ సత్త్వసంపదల్
వావిరిఁ గా చు వాఁడగుట ♦ భ్రాతృ నిదేశము మీఱకుండ సం
భావనసేయు వాఁడగుట ♦ మాట్లు వచింపఁగ లేక మ్రొక్కి బా
ష్పావిల నేత్రయైన జన ♦ కాత్మజ చెంగట నిల్చె భక్తిమై. 3౯౮

శా॥ తాలంకంబులఁ దాల్చు పూర్ణశశి నొం ♦ దం బూచు పూఁ గొమ్మకున్
సాటింజెందిన సీత సోలిపడ ని ♦ శ్వాసంబు తోడ న్ని రా
ఘాటం బొప్ప మహా గుహన్ వెడలు సిం ♦ గం బట్లు రాముండు దో
షాటుల్ గర్జిల వీడెఁ బర్ణకుటి నిం ♦ ద్రాదుల్ ప్రహర్షింపఁగన్. 3౯౯

చ॥ నిడుపు వెదుళ్లఁ బుట్టు చెడు ♦ నిప్పడవిం దమ వంశ సంతతిన్
బొడవఱఁ జేసి తీలుపడు ♦ పోలిక నొప్పిన చుప్పనాతి త
ల్లడపడి రాముఁగాఁచి మన ♦ లం బరిమార్పఁ బ్రతిజ్ఞఁ గొన్నయా
దుడుకఁ డితండె యంచుఁ దన ♦ తోయము వారికిఁ జూపె నాతనిన్. ౪౦౦

ఉ॥ నింగిని రశ్మిఁ గ్రుంచి రవి ♦ నిల్వ విమానములన్ హరించు వే
ల్పుం గమినోర్చి కీర్తి పొలు ♦ పుం గడియించు ఖరుండు భూమిభృ
త్తుంగవుఁ గాంచి రాక్షసుల ♦ తోడ వచించు మనుష్య నీతనిన్
క్రమంగఁగఁ జేసి నే విజయ ♦ మాల ధరించెదఁ జూచుచుండుఁడీ. ౪౦౧

చ॥ దుడుకఁ డొకండు వీఁడు! మన ♦ దుర్దమ సైన్యములెల్ల నిల్వ నీ
యడవియె చాలకున్నది! న ♦ యంబున నేఁ గొనుగెల్పు గొప్పదై

యడరునె? యల్పకార్యమిది ♦ యందఱుఁ జూచుచు నుండుఁడేనె యొ
క్కఁడుపున వీనిఁబట్టికొని ♦ ప్రాణము తీఁడుతి మ్రింగినై చెదఁ. రం౨

చ॥ ఖరుఁడిటు పల్కఁజుండఁగ న ♦ కంపనుఁడఁ బుధ లల్లజుండు సం
బరమున నడ్డువచ్చి విను ♦ మా యొకవాక్యము దైత్యనాథ! సం
గరమున మిక్కిలింగినుక ♦ గాంచుట మంచిదె కాని నేఁడు దు
స్తరతర దుర్నిమిత్తములు ♦ తారొక్కనేఁ గాంచుమ యంచు నిట్లనున్. రం౩

అకంపనుఁడు ఖరునకు దుర్నిమిత్తములఁ దెఱపుట.

తే॥ తోయదములు గర్జించి నె ♦ త్తురులు గురిసె, నక్కబింబం బరివేష ♦ మమరెఁజూడు
నీధ్వజమువీఁదఁ గాకముల్ ♦ నిగిడిపోరి, పడుచుఁ బవ్వళించుఁ బొరలాడు ♦ పగిదిఁగనుము

తే॥ ఖడ్గధారలపై మక్షి ♦ కములు మసరె, నెడమ కనులు బాహులు వీఁగె ♦ నెక్కటులకుఁ
గుదిరలెల్ల నిల్వ్వినని తూఁ ♦ గుచును పడియె, నూళవెట్టుఁ గుక్కలు నక్క ♦ లొక్కటగుచు

తే॥ మదజలముగార్చుఁగరిణులు ♦ మదకరులకు, వితిగెఁగొమ్మ్మలుమహితూలఁ ♦ బిడుగులురలె
డెసలు మండె శిరంబులఁ ♦ గుసుమచయము, సొలసువాసన వీచె నీ ♦ పొలముగనుము.

తే॥ ఇట్లగుట వీని నరుఁడని ♦ యెన్నఁ దగదు, వీనిఁ జూడఁ దోఁచునా యె ♦ న్నేని గలవు
పస్ను మన మాయ లిచ్చటఁ ♦ బనికిరావు, మీఁదు కిం౩యక నన్నుఁ ♦ మింపవయ్య.

చ॥ అనుడు జగంబు లొక్కపరి ♦ యల్లల నాడఁగ నవ్వి మా ఖరుం
డను విబుధావళుల్ మెదుగ ♦ నాజిని నూఱఁగ సన్నె పాత్రముం
జెనసిన మద్భుజాగ్రములు ♦ చెచ్చెర మిక్కిలి బూరటిల్లె నా
వినుత పరాక్రమ స్ఫురిత ♦ వృత్తి మనుష్యుల కంత చుల్కయే? రం౫

క॥ అనుచుండ సింహమును గవి, సిన సామజములను పోలి ♦ శ్రీరాముని దై
త్యునిసైన్యము దట్టముగాఁ, జెనసె సుడిసె నార్చెఁ బేర్చెఁ ♦ జిడిముడి పడుచున్.

ఉ॥ విండులు వంచినా రసుర ♦ వీరులు పిమ్మట రాఘవుండు కో
దండము వంచి బాణములు ♦ దట్టముగాఁ బఱపంగ ధారలై
దుండిగ వారువంబులకుఁ ♦ దున్నెఁ బదంబులు పిడ్గుపాటుచేఁ
గొండలఁ బోలెఁ దొండములు ♦ కోల్పడి కూలె మతంగజంబులున్. రం౧౦

తే॥ విఱిగె శూలముల్ ఖడ్గముల్ ♦ ముక్కిపైగదలు, తెగియె భిందిపాలఁబులు ♦ త్రెవ్వె విండ్లు
తునిగెఁజక్రముల్ దండముల్ ♦ త్రుంగెఁదోమ, రములునగ్గయ్యెఁగేడెముల్ ♦ వ్రయ్యఁ

క॥ చెడియెం గరుల పదంబులు, పడియెం గంకణము లారయ ♦ భల్లకరంబుల్ [బడియె
మిడిసెం దలల మలలు మఱి, బెడిసె శతాంగములు భిన్న ♦ భిన్నాంగములై. రం౧౫

చ॥ ఖరువుల డుస్సి యండఁగల ♦ గంధగజంబుల డుస్సి వేదిగం
తరములఁ జొచ్చురాఘవుని ♦ దారుణ శాత శరాళిచేత ని
బ్బరముగ వీరలక్ష్మికిని ♦ వాసముతో దనుజాళి వక్షముల్
విరిసెను శీర్షముల్ తెగియె ♦ వెల్లువలై స్రవహించె రక్తముల్. రగ3

తే॥ కంజనేత్రుని యస్త్ర మొ ♦ క్కండు నూర్లు, వేలు లక్షలు కోట్లులై ♦ పెరిఁగి గిరులో
గిరుల శిఖరములో యనఁ ♦ బరఁగు సోకు, మూకలం గూల్చి పీన్గుల ♦ ప్రోగుచేసె.

ఉ॥ వ్రాఁకులు కారుటగ్గిఁ బడి ♦ వ్రాలుచునున్న తెఱంగునం దలల్
వ్రేకన తుంగ మొండెములు ♦ డ్రెళ్లెను రక్తమయంబు లౌచుఁ బై
నాకసమందు పాఱు కమ ♦ లాక్షు శరావళి వారి ప్రాణముల్
వీకున ప్రింగ వెంటఁబడి ♦ వీడక యేగిన చందమై తగెన్. రగ4

ఉ॥ స్త్రీల కనుంగవం బలెనె ♦ దీర్ఘములై బెడిదంబులైన శ్రీ
లోలుని వాఁడి తూపు లరి ♦ లోకము ఖడ్గ కరంబు లుర్లఁ గం
తాలి తెగ్గ జిరాలు వీరి ♦ యంగఁ బదంబులు త్రెవ్వఁ జూపఱుల్
సోలఁ జెదర్చె దిక్కులకు ♦ సోకుల వింతగు శీర్ణరాసుల. రగ5

మ॥ క్షితిభృద్వీర మహేంద్ర చాప శరవృ ♦ ష్టి జాఱు కీలాల సం
హతిచే తేయ కబంధబంధవృతి యే ♦ పార మహాఘంబులై
తత విస్ఫార వనాశయాళిగ వనాం♦తం బెల్లఁ దత్పూర్వ సం
స్థితి మార్పం బడి యెప్పటట్ల వెలసెన్ ♦ జిత్రంబుగాఁ జూచుచోన్. రగ6

క॥ ఆ రక్త సాగరంబున, శూర శిరో బాహుదండ ♦ శూల పతాకా
వారణ రథగజ ఘోటక, వారంబులు దేలియూడెఁ ♦ బరిపరి విధులన్. రగ7

క॥ అప్పుడు బలియురు కొందఱు, నిప్పులు గ్రక్కుచును చూచి ♦ నిగుడుచుఁ గొండం
గప్పిన జీమూతము లనఁ, గప్పిరి శరవృష్టి తోడఁ ♦ గాకుత్థ్సవరుల్. రగ8

క॥ వారల బాణాసారము, వారక యూఁదాడు హరించి ♦ పఱపి దెసలకున్
ధారణి నడుము విఱుగఁ గాఁ, దారము నిండంగ నఱకె ♦ దైత్యుల శిరముల్.

తే॥ అట్టలాడెఁ గ్రొన్నెత్తుట హారులు కరులు, మునిఁగెదైత్యవరులక్రొవ్వు♦ముక్కవఱకు
మెసవి క్రక్కుచు భూతముల్ ♦ మేలుమోవ, లేక మెలమెల్లఁ గాల్గద ♦ లింపసాగె.

తే॥ కల్లు మత్తు వంచనమును ♦ గలుగు వసుర, వరుల నేత్ర రత్నంబులఁ♦గెరట చయము
కొల్లగొనెఁ; ధర్మ సత్త్వ మ ♦ కుంఠితంబు; దుష్టులకుఁ జేటుమూఁడుట♦కష్ట తరమె?

చ॥ ఇరులఁ దొలంచు భాను క్రియ ♦ నేచిన రాఘవు మోఁద నీఁచులం
దొరసిన రోష దృక్కులను ♦ దొందడి సేసి యుగాంత కాల భీ

కర జలదంబు లొగ్గి వడ ♦ గండ్లు వెలార్చిన లీల యామినీ
చర నికరంబు లొక్కమొగిఁ ♦ జల్లె వెసఁ సకలాయుధంబులన్. ౪౩

సీ॥ వీరువై చినవారు ♦ వీగు వీచినవారు, వీరు వేయఁ దలంచు ♦ వారలనియు
వీరు నేర్చినవారు ♦ వీరునేరనివారు, వీర లెక్కటి పోరు ♦ వారలనక
నిలిచిన వారల ♦ నలిగిన వారలఁ, గాందిశీకులఁ దిట్టి ♦ కఱపువారి
రేఁగెడు వారల ♦ రేఁపు వారల నెడి, రించు వారల హుంక ♦ రించు వారిఁ

తే॥ గసి మసఁగి త్రుంపఁగా మస్త ♦ కములుకొన్ని, మేఘమండలమునఁగొన్ని ♦ మిథునరాశి
గొన్ని ఋక్ష మండల ముసఁ ♦ గొన్ని గిరులఁ, గాసలోఁ గొన్ని కొన్నిది ♦ క్కఱులఁజేరె

చ॥ తరఁగల తోడి శోణిత న ♦ దంబులఁగూర్ప సురారి శైల కం
దరములఁ దొల్చు రామనిభ ♦ దారుణ శాత శరాళి భూమిపై
గిరుల పయిం బయోదములఁ ♦ గీల్కొనఁ గొన్ని పయోధిఁగొన్ని క
ర్బురుల తను వ్రణంబులను ♦ గ్రుచ్చుచుఁ గొన్ని యెలర్చె నెల్లెడన్. ౪౪

ఉ॥ హారయుతుల్ మహోజ్జ్వల దృ ♦ గంచితు లాయుధ హస్తు లుత్కట
స్ఫార శరీరులౌ మగలు ♦ భానుకులేశు శితాస్త్ర పాళి చే
నురలి తునింగి నుగ్గయి శ ♦ రోద్ధత ఘోర సమీరణంబునన్
శరధిని చేర నిర్జరులు ♦ సంతస మందిరి నింగి నార్చుచున్ ౪౫

చ॥ ప్రబల తురంగ సంహతి త ♦ రంగ వితానము గాఁగ రక్తమున్
కబరజలాన గుండెలను ♦ కంజ వనంబు రహింప వారణా
లుబికిన నక్ర బృందముగ ♦ నూడిన ప్రేవులు శైవలంబుగా
గబగబ భూతరాజి దుము ♦ కన్ విలసిల్లె రణోర్వి సంద్రమై. ౪౬

ఉ॥ కొందలు కుయ్యి వెట్టి రొక ♦ కొందలు సోలిరి కొందఱేల్గఁగాఁ
గొందలు పొట్ట ద్రీల మటి ♦ కొందలు కాళులు చీల తోలుచుం
గొందలు దొర్ల నెత్తురుఱఁ ♦ గొందలు మున్నుచుఁ జచ్చి తేలఁగాఁ
గొందలు పాఱఁ గొందఱటఁ ♦ గుందిరి రాముని బాణవృష్టిచే. ౪౭

ఉ॥ వ్రంతల భీతిఁ బాఱు సుర ♦ వైరులఁ గాంచుచుఁ దిట్టి నవ్వి కా
లాంతకుఁ బోలు రాక్షస గ ♦ ణాధిపతుల్ పదునల్వు రొక్కటన్
ద్రుంతము క్రుంతమంచు ఘన ♦ దోర్బల గర్వముచే మహేశ దు
ర్దాంత విషంబు నా నడరి ♦ దండడిఁ జుట్టిరి రామచంద్రమున్. ౪౮

తే॥ శివుని కవిసిన త్రిపుర దా ♦ నవుల కరణి, రాముఁ గవిసి మతింపక ♦ రాఁజు కనలుఁ
గనులఁ జూపుచు మేఘుంబు ♦ నెనయు ధనువు, కేలఁ గొన్న యాతనిఁగొట్టఁ ♦ గిట్టినారు

చ॥ ఒకరుఁడు ఖడ్గముఁ బయిచె ♦ నొక్కఁడు చక్రముఁ ద్రిప్పి వీడఁ వే
ఱొకరుఁడు పాశముఁ విసరె ♦ నొక్కఁడు తోమరమేసెఁ జేన నిం
కొకరుఁడు కొండలం బఱపె ♦ నొక్కఁడు దండము వీచె నుగ్రుఁడై
యొకరుఁడు కేరి తిట్టె మఱి ♦ యొక్కఁ డదల్చె నొకండు హుమ్మనెన్.

చ॥ వెలువడు రామ శాత శర ♦ బృందముచే రథ రథ్య వర్గముల్
పొలిసె మతంగజంబులును ♦ భూమికి ద్రొగ్గెఁ దురంగ సంఘముల్
తలలను కోలుపోయె నవి ♦ తామరసాప్తుని చుట్టు గుళ్లు నాఁ
దొలఁగిన సోఁకుమూఁకయును ♦ దోరె రణస్థలి పీన్గు కుప్పగాన్. ౪౩౨

ఉ॥ సోలిన దైత్య దేహముల ♦ శోణితముల్ వ్రణరంధ్రముల్ విడన్
జాలుగఁ జిల్లుగ న్నెగసి ♦ తొన్మతలమెల్లను కప్పివై వ దే
వాలియుఁ గేల మూసి కొనె ♦ నట్టియుగంబుఁ గృతాంత దూతలుం
గాళులు నొవ్వఁ గాఁపడము ♦ కాఁచుచు మోచిరి ప్రాణబృందముల్. ౪౩౩

ఉ॥ ఓలి పిశాచము ల్దిరుగు ♦ యుద్ధము నుగ్రద వృత్తిఁ గోరు దై
త్యాళుల వక్త్ర గహ్వరము ♦ లందు శునీతతిచొచ్చెఁ దచ్ఛిరః
పాళుల నక్కలెక్కఁ దమ ♦ వాత శరంబులు గ్రువ్వ వారి ము
గ్ధాలముఁ జేరు కర్బుర ని ♦ కాయము ద్రోదినులట్లు గ్రమ్మఁగన్. ౪౩౪

చ॥ తలలురలెఁ గనుల్చెదరేఁ ♦ తన్నయనంబుల నిప్పుకల్ వడెఁ
మలలుగ నేల దొర్లినవి ♦ మత్త గజంబులు దిక్సమూహ మ
ల్లుల పడఁ గొల్మినట్లు మిడుఁ ♦ గుల్లగసెఁ సమసెఁ వరూథినుల్
లలిత నృపావతంసు కర ♦ లాఘవ మెట్లు వచింప శక్యమా? ౪౩౫

తే॥ స్యందనములతో నాయుధ ♦ చయముతోడ, దళపతులు పదునల్వురు ♦ తక్కువారి
సైనికనికాయ మెల్లను ♦ సమసి పొలసు,కంపుగలరక్త జలధిలోఁ ♦ గలిసిపోయె. ౪౩౬

ఉ॥ వారలు సంగరాంగణము ♦ వారకచూచి శిరంబుతోడి వా
రేరును లేమి రాముపయి ♦ నేపునమండుచుఁ బండ్లు గీటుచున్
మోరలు నిక్కఁగా నరద ♦ ముల్ రఘువర్యుని క్రేనఁద్రోలుచున్
ధీరత హుంకరించుచు మ ♦ దించుచు గర్వపు మాటలాడుచున్.

ఉ॥ వచ్చినఁగాంచి రాఘవుఁడు - వాఁడిశరంబులు నాఁటనేసి యొ
క్కచ్చునఁ దచ్ఛతాంగముల - నర్వుడుసేయ గుఱాలు సారథుల్
విచ్చిన నేము లచ్చులును - ద్రిప్పిన టెక్కములున్ యుగాంత మం
దెచ్చిరు గాలిచే నెగసి - యేగెడు పోలిక దోఁచె మింటిపై. ౪౩౮

తే॥ స్యందనము లట్లు సమయఁ బ్ర - చండ భంగి, నవుడుగఅచుచు భూమియు-నగలునట్లు
క్రిందికిం దూఁకి ధనువులు ♦ కేలఁదాల్చి, పిడుగులం బోలు శరములు ♦ విడిచినారు.

తే॥ దిశల భేదింపఁ జాలిన ♦ నిశిత విశిఖ, తతుల నడుమన ఖండించి ♦ దాశరథియు
వారి బాణాసనంబుల - వరుసపెట్టి, విఱిచి మానిచె వారల - నెంటిపోరు. ౨౮౦

క॥ కోపమున వారు కొండల, నేపున బెకలించి కొని ది - నేశుని తేరుం
బ్రేపు చెడ ♦ నె త్తి పయికా, టోపంబున వై చి రుగ్రుఁ ♦ డుర్వి దిగులూనన్. ౨౮౧

క॥ గొనయముతో ఁగను బొమ్మలు, సినకులునకు వంగె వాహి ♦ నీశుల తలలుర్వి
ఘన గిరులతోడఁ బడె మే, దినిపయిఁ గరలాఘువంబు ♦ దివ్యులు పొగడన్. ౨౮౨

క॥ ఈలాగు వారు గూలఁగ, మూలబలము గదిసి రాము ♦ ముట్టుం బెలుచన్
బోలఁగ దివి భువి దెసలని, తేలికఁ దెలుపంగరాక ♦ తికమక పడఁగన్. ౨౮౩

తే॥ దుందుభులతోడ నేనుఁగుల్ - క్రందుసలిపెఁ, గటుగుణధ్వనితోడ శం.ఖములుమొరసె
తురగ హేషలతో రణ - దోహలులగు, రక్క-సుల పేరెలుంగులు -పిక్క-టిల్లె. ౨౮౪

ఉ॥ అంబర వీథి నిండె నసు - రావలి కైదువు లెల్ల వాని మ
ధ్యంబునఁదూటి రామవిభు - దారుణ మార్గణరాజి నుగ్గునూ
చంబుగఁ ద్రుంపఁగాఁబెటిలి - చయ్యనమింటికి నేగ నిర్జరా
ఘుంబులు పాఱ దిక్క-రులు - కన్నులనార్చె జగంబు బెగ్గిలెన్. ౨౮౫

త్రిశిరునిసంగరము.

మ॥ బలవంతుండు పేసిండి బొమ్మికము లు ♦ ద్రాభిజిల్లు వాఁడుం గడుర్వ
దళము లగ్గినవాఁడు మూడు తల లు ♦ ద్యద్రీతి రాజిల్లు సో
కులమస్నేఁడు ఖరానుజుండు గిరిశ ♦ క్రూర త్రిశూలంబు నాఁ
జెలఁగెన్ రాక్షససేనమధ్య శరవృ ♦ ష్టింగూర్చు చాపంబుతో. ౨౮౬

మ॥ లయకాలాంబుధిరౌ యనంగ జగముల్ ♦ మార్మ్రోఁగశబ్దించుచున్
భయద ప్రోద్ధతిఁ దన్నుచుట్టికొనఁ జా ♦ పశ్రేష్ఠ మాత్రంబు తో
డయి యొక్క-ండుగ నిల్చి రాఘవ విభుం ♦ డవ్వేళ నొప్పెం దమో
మయ రంగస్థలి వెల్గు దీపమన స ♦ మ్యగ్రీతి యుద్ధావనిన్. ౨౮౭

మ॥ శరఖడ్గాదులతోడ భీకర ధను ♦ ష్టంకార హుంకార ని
ర్భరరావంబులతోడఁ గ్రూర నయన ♦ వ్యాపారుఁడై రాముఁడా
ఖరుతమ్మంగని వానిసేనను పృష ♦ త్క్ర క్రూర కాఠిన్యముల్
వరదోస్సారముఁ గానిపించె సమతల్ ♦ బ్రాగల్భ్య మేపారఁగన్. ౨౮౮

తే॥ తెగెను కాళ్ళులు తలలును♦తెగెనుకేలు, తెగెను తొడలును నడుములు♦తెగెనుబ్రేళ్లు
తెగెను మోకాళ్లు పాదముల్♦తెగె గొడుగులు, తెగెనుపాశాదికంబులు♦తెగెరణోర్వి.

తే॥ అరదములు పతాకలును ర♦థ్యములతోడఁ,బ్రుంగిపుడమినిఖడియెమం♦దుభులతోడఁ
దుండములు తెగి మత్త వే♦దండచయము,పిడుగుచేఁ గూలుగిరులట్లు♦బెడిసిపడియె.

కం॥ తలలు తెగువారు తెగుటలు, తెలియక శరవృష్టి గురిసి ♦ తీఱుదు రిలపైఁ
దలదెగని వారు రేఁగుచు, జలదము క్రియఁగురియుచుంద్రు ♦ శరవర్షంబున్. ౪౫౧

చ॥ కరములఁ గేడెము ల్దనరఁ ♦ గాటుకకొండలవంటి కర్బురో
త్కరము కబంధముల్, కనక ♦ కంకణ నూపురముల్ ధ్వనింపఁగా
మురియుచు నాడు వేలుపుల ♦ బోటులు జన్నపు రోవెలందుల్క
వెఱఁగు పడంగ నాట్యములు ♦ పెక్కువిధంబులఁ జల్పె నయ్యెడన్. ౪౫౨

చ॥ గొడుగులు చామరాలు నుఱు ♦ గుల్ కరుల్క దెగు బాహువర్గముల్
సుడులుగఁ డెక్కెముల్ పడవ ♦ సోలుపులై తగ రక్తవాహినుల్
కడలిని చేర నుప్పనయి ♦ క్రందుగనున్న సముద్రశీలముల్క
విడువఁగఁజేసి నూత్నమగు ♦ పేరిమి గూర్చె రణప్రకారమున్. ౪౫౩

తే॥ రామశరములచే శరీ ♦ రములు ఎడిచి, వక్రదంతులు రక్కసుల్ ♦ స్వర్గవాటి
నమరనారులతోఁ గూడి♦తమ కబంధ, ములు నటించు నాటకము లి♦మ్మగను గనిరి.

ఉ॥ వేలుపు టింతులం గలిసి ♦ వేడుకఁగా ననిఁ జూచు పూర్వదే
వాలి ధరక్ రఘూత్తము శ ♦ రావలిఁ ద్రెవ్విన స్వీయ బాహుల్క
వాలి పిశాచపాళి యొక ♦ వంకకు శ్వానము లొక్కవంకకుక
గ్రోలుచుఁ బోరి లాగుటలు ♦ గోరికఁ గాంచుచు నవ్వి రయ్యెడన్. ౪౫౪

శా॥ జ్ఞానాస్త్రంబులు సోకఁ జీలిన హృద ♦ బ్జాతంబులక్ దైత్యుల
జ్ఞానావస్థఁ దరించి పాపముల నో ♦ జు గోసి దివ్యాత్ములై
ధ్యానాసక్తత నద్వితీయుఁడయి యు ♦ ద్ధంబాడు శ్రీజానకీ
ప్రాణేశుంగని రద్వితీయ పరత ♦ త్వంబంచుఁ జిత్తంబులన్. ౪౫౫

ఉ॥ తుండ యుగంబుతోడి కరి ♦ తోయము నొంచిన రామచంద్రు కో
దండ ధనుర్విముక్త నిశి ♦ త ప్రదరంబులు మూల ముట్టుగాఁ
దుండు లొనర్చి నొంచిరవి ♦ దుష్టులఁ గాంచిన వారి నెల్లగన్క
జండి యశాంతిమై నసృత ♦ సాక్ష్యము వల్కఁ వాక్కులంబలెక్క. ౪౫౬

ఉ॥ రాజిలు తొక్కొప్పు భ్రమ ♦ రంబు లభించిన కీటకంబు ను
ద్యోజిత రీతిఁ గాంచి తన ♦ తీరు నొసఁగిన భాక్తి పూత ధా

త్రీజ మనోహరుండు తన ♦ తీవ్ర శిలీముఖ రాజిచేత ర
క్షోజన కోటికంబులను ♦ శోభిలఁ జేసెను ఖేచరాళిగన్. ౪౫౮

చ॥ కడు బెడిదంపు టామున నొ ♦ కానొక మానిసి సాహసించి యు
క్కడముగ దైత్య సంఘములఁ ♦ గాడుగ బీడుగఁ జేసె నంచు ను
గ్గడువునఁ బంక్తి కంఠునకుఁ ♦ గార్యము దెల్ప ననంగ నచ్చటం
దుడిచిన దానవాంగముల ♦ తోఁ జనె లంకకు రక్తవాహినుల్. ౪౫౯

చ॥ బలసిన మోహరంబుగల ♦ వాహిని రాఘవు నస్త్రరాజిఁ బో
ర్కలనునఁ ద్రుంగఁ గాంచి త్రిశి ♦ రస్కుఁడు మీఱిన కోప మానియై
కలసిన రక్తమందు మునుఁ ♦ గం బడు తేరును త్రోలు మంచు ని
ట్టలముగ నార్చి యాజికిఁ గ ♦ డంగెను దుస్సహతేజుఁడై వెసన్. ౪౬౦

తే॥ సత్యమునకు నెల్లరకును ♦ సాక్షియైన, రామచంద్రునిపై ముఖ ♦ రంబులైన
శాత సాయక ములు గుప్పి ♦ చంద్రసూర్య, లకును రాఘవుఁ గనరాని ♦ లలినొనర్చె

తే॥ త్రిశిరుఁ డేసిన తూపులఁ ♦ ద్రెంచివైచి, మరలరాముఁడుపదునాల్గు ♦ మార్గణములఁ
గనక రథము ధ్వంసము చేసి ♦ కడఁగి యొక్క, భల్లమున సారథి శిరంబు♦డుల్ల నేసె.

తే॥ మఱియు దేవత లార్వంగ ♦మనుజవిభుఁడు,స్వర్ణపుంఖబాణమునరా♦క్షసునిమూఁడు
తలల నొక్క-టి ఖండించి ♦ ధరణిఁ బడక, మునుపె రెండవ తలగూడఁ♦దునియనేసె.

తే॥ రథము నిరుదల వోఁ ద్రిశి ♦ రస్కుఁడనెడు, పేరు చెడినను బలిమియు ♦ బిగువు చెడక
గగనమున నిల్చి తన కార్మ్ము ♦ కంబు వంచి, విశిఖ వర్షంబు గురిసె భూ ♦విభునిమీఁద

తే॥ భ్రుకుటి వికటంబుగాఁ జూచి♦భూవరుండు, కారుమేఘుంబుమెఱుపుతోఁ ♦గానఁబడఁగ
గాలిఁ జెల్లా చెదరులై న ♦ కరణి వాని, యంప వానను తూలించె ♦ నాశుగముల.

చ॥ మఱియును దొడ్డ సాయకము ♦ మూటి త్రిశీర్షుని విల్లుద్రుంపఁగా
వెఱవఁడు మోము కాంతియును ♦వీడఁడు బాహుల సత్త్వసంపదం
దొఱఁగఁడు కోప దృష్టులను ♦ దోర్వఁడు కొండలువైచు పోఁడిమిఁ
దఱుగఁడు వీరవాక్కుల వ ♦ దల్వఁడు వాని కడంక యెట్టిదో? ౪౬౬

ఉ॥ మాయలు వన్నె యొక్కఁ డొసఁ ♦ మాళమునఁ బలుమంది పోలిక
జేయుచు సింహగర్జనలఁ ♦ జేయుచుఁ గ్రూరతఁ బోరుచుండు దై
తేయుని రెండు పాదములఁ ♦ ద్రెంచుచు రెంటను రెంటఁ జేతుల
మాయఁగఁ జేయ నంతటను ♦ త్రూలక రామని నిట్టనల్చుచున్. ౪౬౭

ఉ॥ కాళ్లును గేలు పోయినను ♦ కర్బుర వీరుఁడు విక్రమంబునఁ
ద్రుళ్లుచు శీఘ్రభానుపయి ♦ దూఁకెడు రాహువు పోల్కి నెత్తిపై

సుగ్రీను కోఁతులుండు గుహ ♦ చొప్పునఁగన్నడు బాకి నోటితో
మళ్లకి వచ్చునాని దయ ♦ మాలి వధించెను రామఁ డత్తఱిన్. ౪౬౮

చ॥ త్రిశిరసుఁడన్ మహీధరము - దివ్య రఘుప్రవరాఖ్యగోత్ర భి
న్నిశిత శరాశనిం దెగుడు - నిల్వక దూషణుఁ డడ్డగించినన్
వశమతి రక్కసాధముల - వారక తూలుచుఁ గాలి వండెమ ల్
పిశితము ప్రేపులుం దనిలి - నెక్కస పెట్టఁగఁ బాఱి రందఱున్. ౪౬౯

ఉ॥ కొందఱు దేవతా వితతి - గొల్లున సవ్వఁగ భూమి డుల్లఁగుం
బొందఁగ దూఁకి పాఱి యటఁ - బూఁడిన క్రొవ్వునఁ గాళ్లు జాఱఁగా
నందె మునింగినారు చది - యంబడు పీన్గుల నెక్కి జాఱఁగా
నందుల ప్రమందుచుం దొరలి - చావక కొందఱు తప్పి రర్భకా. ౪౭౦

ఉ॥ కొందఱు మధ్యబాణములు - గ్రుచ్చి పదంబులఁ ద్రెంచి ప్రపంచఁగాఁ
గుందుచుఁ గూలినాఁగు మఱి - కొందఱు నెత్తురు గ్రోల్గ ముచ్చి క్రొ
వ్వొందిన పంకమందు దిగి - యోపిక లేవఁగలేక కొందఱున్
దందడి రక్త పూరముల - దాఁటఁగలేకయె యార్లి రెందఱో ౪౭౧

చ॥ నడుములనుండి జాఱి చర - ణంబుల పైఁబడి ప్రాణంచుచున్న వే
రడిదములం గణింపక భ - యం బురు వానిన రీతి బుద్ధియుం
జెడి పరుగెత్తు రక్కసులు - చెచ్చెర రాఘవుఁడేయు నంపఱల్
విడువక వక్షము ల్దొలువ - వీఁకను రాక తొలంగి రా పథిన్. ౪౭౨

చ॥ పరువిడుచున్న రక్కసులు - వ్రస్సి గుహాంతర సీమ కై వడిం
బరఁగిన వారణోదర ని - వాసములం భజియించి సన్నిధిన్
దొరసిన మొండియమ్మల నొ - దుంగుచుఁ గాంచి వయస్య! వీరలన్
దురమునఁ జూడలేదను మి - దో కయివారము లందు రొంటునన్. ౪౭౩

దూషణుఁడు దురమునఁ బాఱు సేనలఁ బ్రేరేఁచుట.

ఉ॥ దూషణుఁడందు నిల్చి తమ - దోర్బల శక్తులు గ్రుంగఁ బాఱుచున్
రోషము దక్కు రాక్షసుల ♦ రూక్ష దృశం బరికించి తాపస
ప్రేషిత మానవాధముని - బీరము నోపఁగ లేక పాఱు నో
యోషితలార! నావచన - మొందు వినుండిది వీరధర్మమే? ౪౭౪

చ॥ పిఱికికి మనుష్యులం గనుచు - భీతిలి పాఱుచు నిందమోచు న
మ్మొఱికులఁ గాంచి గాజులను - మోదముతో ధరియించు కాంతలున్
వెఱవరు నిబ్బరంబనెడి - వేరణమే పదిలంబు గాంచు పె
న్నెఱివు; భయంబు ప్రాణముల - కొప్పిన తొడగునే? వచింపుఁడీ: ౪౭౫

తే॥ జిష్ణుతోఁ ద్రిమూర్తులతోడఁ - జెనకి చేయు,యుద్ధమున నిశాచరు లెవ్వ - రోడినారు?
పితికి తనమును మీఁదోడి - వెఱచిపాఱు, వేలుపులయొద్దఁ గొంటిరే - వెడఁగులార!.

చ॥ సుకమునె గాంచి యెల్లపుడుఁ ♦ జొక్కిన రక్కసులార! యిందు మీ
రొక నరుచేత నోటువడి ♦ యొక్కరి నొక్కరు ద్రోచి కొంచుఁ బొం
దికగఁ బురంబు చేరఁగ మ ♦ దిం దలపెట్టితి రేమి? యందు మీ
సకుల పయోధరంబులను ♦ చయ్యనఁ గౌఁగిలిఁ గాంచఁ గందురే? ౪౭౭

ఉ॥ జేగుఱు చూపు వెల్లనఁగఁ ♦ జేకొని పాఱెడు పందలార!మీ
రాగిణులైన కాంతల క ♦ రణ్యములం జనువేళ వీఁపులం
దోఁగిన కప్పు గీట్లు రణ ♦ దోహలతం గను పోటు లందురో?
మేఁగిన వట్టిముల్ తొడరి ♦ మ్రింగిన తూపులఁ జూపికొందురో? ౪౭౮

చ॥ జగములు కూడి మార్కొనఁగ ♦ సాధ్యముకాని భవత్కులోత్తముం
డగు దశకంఠు చెల్లెలికి ♦ నంగము లోయిన నింద చాలకీ .
వగ ననిఁ బాటి మోములను ♦ వంతురె పెద్దల మ్రోల? మర్త్యుఁడే
మగఁడయి పోరుసల్పె నవ ♦ మానము వేఱొకఁ డింతకుఁడు నే? ౪౭౯

శా॥ వీరావేశము తోడ యుద్ధముల వి ♦ ద్వేడ్రావ్రాతముం గూల్చి త
త్కీరాస్త్రంబులఁ బుచ్చికొన్న విలస ♦ ద్దోర్వీర్యు లారా! యిఁక
మీరల్ ముత్తెము లమ్మ వర్తకముకై ♦ వేకొందురో? లేక భూ
దారప్రక్రియ కాయుధంబుల నొగిం ♦ దట్టింతురో కట్టుగ? ౪౮౦

ఉ॥ మీరలు నా ధనుర్బలము ♦ మిన్నక చూచుచునుండుఁ డాతనిన్
మాఱుతు నేన యంచు జన ♦ మాన్యుని మార్కొనియెన్ భయంకరా
కారుని దూషణున్ నురలు ♦ గాంచి యెడందలయందు దిగ్భ్రమం
దారిరి కాచుకొమ్మని యు ♦ దగ్రుఁడు రాముఁడు నిల్చె ముంగలన్.

రాముఁడు దూషణుని వధించుట

చ॥ దురమున నాయుధంబులును ♦ తుండములున్ రదనంబులున్ గరుల్
బఱియలుగాఁగఁ ద్రుంగె రథ ♦ వర్గము కేతనముల్ శిరోగ్రముల్
పరిపరి త్రోవలయ్యె హరి ♦ పైరుల కోఁతలఁ బోలెఁ గుత్తుకల్
దఱుగఁ దురంగ సంఘములు ♦ దట్టముగాఁ బఱిపై ధరం బడెన్. ౪౮౨

సీ॥ రామధనుర్ముక్త ♦ భీమ సాయకములు, ప్రాణంబు లున్నట్టి ♦ పట్లువెదకి
వారి శూయుధములు ♦ బంధుర కవచముల్, చెండుచుఁ గొండల ♦ నుండి పాఱు
నదులకై వడి రక్త ♦ నదులుబ్బి పాఱంగ, డాలుల యందు మై ♦ చాలులందు
ఱూఱుచు ప్రచ్ఛచుఁ ♦ ద్రుంచుచుఁ దజ్జీవ, ములతోడ నచ్చటఁ ♦గలిసెఁ గొన్ని

తే॥ యట్లు కలిసి పోనొల్లని ♦ యర్ధచంద్ర, కాండములు గొన్ని కత్రించెఁ ♦ గంతవితతిఁ
గొన్ని వంచకహృదయనుల్ ♦ గ్రొచ్చివై చె,దాసి బోమ్మల వీఁపుల♦దూసెఁ గొన్ని

తే॥ దూషణుఁడు వేయు శరములు♦ తునుఁగునట్లు, వానిసేనల కై దువుల్ ♦వ్రయ్యునట్లు
యుద్ధ ఖేలఁ గావించి స ♦ మిద్ధ తేజుఁ, డా చమూ సాగరము వట్టి♦యడఁగఁ జేసె

తే॥ కాంచి వేలుపు లార్చి మో♦దించినారు,రుధిర పూరముల్ చెల్లతోఁ♦గుధరములను
గూడఁ బెకలించికొని పాతెఁ♦గ్రూరశరము, లన్ని దెసల సోకుల ధర.నడఁచి వై చె

తే॥ దురము గోరి నిల్చిన వారు-కెరలు చుండ, వారి జీవము ల్గొనిపోవు-పనిని దవిలి
విసిఁగి వేసరి శోషిల్లెఁ - బ్రేతరాజు, చెలఁగి పీనుఁగుఁదిండ్లాట - చెప్పవలెనె? ౪౮౬

చ॥ కరులు గుఱ్ఱాలు తేరులును . కార్ముకముల్ తలలుఁ గబంధముల్
గురువులు దేఱు నెత్తురులు - క్రొవ్వు మెదళ్లును కాలుగేలు నొ
డ్డొఱకముగాఁగ నిండిన ర - ణోర్విని దాఁటి రథంబు రాము ద
గ్గఁ కదలించి తోలుమని - కర్బురవర్యుఁ డదల్చె సారథిన్. ౪౮౭

చ॥ తగవునె చంపఁగాఁ దిరుగు - దానవదేహ పరంపరాదు లె
త్తుగఁ బడియుండియుఁ రథముఁ- దోలఁగఁ గల్గిన గాలిచేతఁ బె
ల్లెగసెను గాలిగుమ్మటము - లేగినకై వడినట్టి దారిలో
దిగిన రథంబు వొంపుగతి - తీరుగ నెట్టులు పల్క-శక్యమా? ౪౮౮

చ॥ తమముఁ దొలంచినట్టి హిమ-ధాముని పోలిక వెల్గు రామచం
ద్రుని నిశాత బాణమను - ధగ్ధ్మని సన్నిధికిఁ స్వయంబుగాఁ
దమిఁగొని పోవు జీవువలె - నర్పముతోడుత నిర్వ్రై దు గు
ణ్ణులను పూన్చి తేరిపయి - రాసెను దూషణుఁ డాజి రాఘవున్. ౪౮౯

తే॥ దాయు నరదంబుఁ జాపంబు-దాల్చు శైల, సరణిఁ దేరిపైఁ బొలుచు దూ-షణునిగాంచి
నీదునిలుకడమేలు!ని - న్మెచ్చవచ్చు, ననెడునంతలో సోకు మూఁ - డమ్ములేసె.

చ॥ మురువుగ దిక్కులన్నిలిచి - మోయు గజేంద్రుల తోడ సాయమై
బరువు వహించు కచ్ఛపము - పన్నగ రాజులలోన నొక్కఁ-రిఁ
ధరణిని మోవ నిల్పి మఱి - తక్కొఁరుఁ దోడుగఁ గొన్న జానకీ
వరు నుదుటన్ ధరించు జయ - పట్టముఁదాఁకె శరత్రయం బటన్

తే॥ దూషణుఁడు వైచు సమయంబు-దొడ్డకడిమి, లెస్సయని రామభద్రుండు-లేతనగవు
తోడ వాఁడి యలుఁగుగొని♦తొడరియేసి,తునియలుగవానియురదంబు♦ధనువ్రమనిమి

తే॥ తపసు లాశీర్వదింప వే♦లుపులు పొంగ,వలఁతి వై తేని గుఱి దప్పి ♦ బ్రదుకుమనుచు
వాఁడి యమ్మేయ వాఁడును♦ పండ్లు గీటు,క్రూరదృష్టులతోఁ దలఁ♦గోలు పోయె

తే॥ అనుజుతల తెగుటయు రాము♦సంపవాన, మునుఁగు సైన్యంబు గని కడుఁ♦గినిసి ఖరుఁడు
కొమ్ములం గల్గు దిక్కరి ♦ కొమరునిల్లు, నాయుధమ్ములు దాల్చిన ♦ హస్తమెత్తి.

ఖరుని యుద్ధము.

క॥ యముఁడును భీతిల్ల దనుజ, చమూ జలధి తోడ రేఁగి ♦ చందురుని మొగుల్
గము లలము లలిని కోదం, డముఁ దాల్చిన రాముపై న ♦ డరి వేష్టించెన్. ౪౯౫
క॥ అక్షీణ పాప కర్మలు, రాక్షస వరు లొక్కపెట్ట ♦ రథ గజ హరులన్
దక్షత ఫణిరాజ ఫణము, లక్షమమున నొయ వడపి ♦ రతి రభసమునన్. ౪౯౬

శా॥ శ్రీరామ ప్రభు శాత సాయక హతిం ♦ జీకాకులై యేనుఁగుల్
తీఱెన్ నేలకు వ్రాలె వారువములున్ ♦ దేరుల్ రజంబయ్యెఁ గే
యూరాంచద్భుజముల్ తునింగె మకుట ♦ ప్రోద్యత్స్ఫురచ్ఛీర్షముల్
చేరెం ధారిణిఁ గాల్గు త్రుంగె గుదులై ♦ జీరాడె నాంత్ర చ్ఛటల్ ౪౯౭
క॥ మీటిన ఖడ్గాటవి శూ, లాటవి ధనురటవి తోమ ♦ రాటవి గురుబా
హాటవి మున్నగు దనువం, శాటవి శ్రీరామ శర ద ♦ వాటవి నడఁగెన్. ౪౯౮
క॥ తగవే రూపొందిన గతిఁ, దగు రామ శరౌఘ మపుడు ♦ తారాపథమున్
దగ దూసి చనియె నన మృదు, వగు తనువులఁ జొచ్చి దుస్సి ♦ యరుగుటయరుదే?
క॥ చుట్టును ముట్టిన మూఁకలు, తెట్టెలుగాఁ గూల నేగు ♦ దివ్యాస్త్రంబుల్
నెట్టన న్యాయసభను కడు, దిట్టలు కపటమునఁ బకులఁ ♦ దిగుచుటఁ బోలెన్
క॥ ఖరుఁడను క్రూరాభిఖ్యుఁడు, ఖర గుణులగు నసురలెల్లఁ ♦ గడతేఱుటచే
గురు కోపి యగుచు శోణిత, శరధిని మందరము వోలెఁ ♦ జక్కన నిలిచెన్
తే॥ నల్ల కడలిని చనునొక ♦ నావయనఁగ, నొప్పు నరదంబుపై నెక్కి ♦ యుగ్రదృష్టి
మిడుఁగుఱులు రాలఁజూచుచు ♦ మింటసూర్యు,కరణి వెలుఁగుచు రాముని♦కడకు వచ్చె

చ॥ భువనము లెల్ల నొక్కపరి ♦ బూది యొనర్పఁగ లేచు నగ్నినా
నెవడి సుతీక్ష్ణుఁడై ఖరుఁడు ♦ నిల్చిన యంత నుమేశు చాపమున్
దిరిరి భువింబడంగ వడిఁ ♦ ద్రెంచిన దోర్బల వీర్యశాలి రా
ఘవుఁడు నిశాత మార్గణ ని♦ కాయము లేర్చి ధరించి నిల్చినన్. ౫౦౩

క॥ అనల జ్వాలలఁ గురిసెడు, ననిల జవము గలుగు వాఁడి ♦ యమ్ములు వేయిన్
జనవరుపైఁ బఱపఁగ నా, ఘనుఁడును నట్టివియు విడిచి ♦ ఖండించి వెసన్. ౫౦౪
క॥ లోకైక నాయకుండగు, కాకుత్స్థుఁడు తొమ్మిదింట ♦ గర్బురు నేయన్
వీకున వాఁడును నడుమనె, తేఁకువ ఖండించి నవ్వె ♦ దిక్కులు వడఁకన్ ౫౦౫

శా॥ దుష్టుండంతటఁ బోక మానవుఁడసా ♦ ధ్యుం డంచు మాయా విధా
వష్టంభుండయి మీఁటి దానవుఁడు స ♦ త్త్వ స్ఫూర్తి శోభిల్ల దు
శ్చేష్ట మేఘమనఁ శరంబులను వ ♦ ర్షింపంగ నిర్ణ్ణద్రతా
ధృష్టుం డాద్యుఁడు కిన్కఁ బూని ధనురా ♦ కృష్టిం బ్రకృష్టంబుగన్. ౪౦౬

మ॥ ఒక బాణమ్మున వీని యూలము ముగిం - పొందింతు నంచున్ వెసన్
గ్రక్కచస్ఫూర్తి శరంబు దొడ్డిగుణ మా - కర్ణంబుగా లాగఁగా
ర్మ్మకమున్ ఫెళ్లున ద్రెళ్లె నిర్జరులు మా - పూర్ణాశలున్ గర్వమున్
వికటంబయ్యెనె యంచుఁ జింతిలిరి వి - ల్వోయొండటన్ లేమికిన్. ౪౦౭

తే॥ ధనువు విఱుఁగుట కొంటిమో -దనరుటకును, కలఁత నొందక రాముఁడు - ఋత్తిధర్మ
విధిని తన దీర్ఘ బాహుల - వెనుక వంకఁ, జాఁచి నిల్చిన వరుణుఁ డా - సఁడి యెఱింగి

ఆ॥ చెంత కేగుదెంచి - చింత వలవదంచుఁ, దొలుత జామదగ్న్య-గెలిచినపుడు
కొనుచు నిల్లడగను - తనయొద్ద నునిచిన, వింటి నంది యిచ్చె - విబుధు లలర. ౪౦౯

ఆ॥ విల్లు నందికొనుచు ♦ వినతిమోఁ గే ల్మోడ్చి, వంచి యెడమ చేతఁ ♦ బట్టి నంత
ధర్మ్మదూరుఁడైన ♦ దానవావళికెల్ల, నెడమ కనులు భుజము - లెగయ నదరె

ఆ॥ త్రుటిని నారిఁగూర్చి - దురమున యమువంటి, వారు మెచ్చ నొడ్డి - పోరు సలిపి
ఖరుని రథము నూఁకు - కటికుటమ్ములచేతఁ, దున్తునియలు గాఁగఁ - ద్రుంచివై చె

తే॥ అరద మట్టులు చెడ ఖరుఁ - డార్భటించి, చలము వీడక యంబర - స్థలికి నెగసి
రాము భుజగిరుల్ మునుఁగనా-రాచవృష్టి, మొగులుకై వడిఁగురియించె-ప్రళాతతోడ.

తే॥ తగ్గుచున్న తూణము నుండి - యగ్గివంటి,శరములం గురియించెడు - ఖరుని చేయి
యక్షయ నిషంగమందుండి-యందుకొనిన, యొక్క-యిషువున రాఘవుఁ-డుర్విఁగూ లెచ్చె.

తే.। కుడికరము పడిపోవఁగ - నెడమ చేత, నొక్క- యినుప రోఁకలి గొని - యుక్కు-మీఱి
వై చినంతనె జానకీ - వరుఁడు దాని, నడుమఁ దుండ్లుగా నొక కోల - నటికివై చె.౪౧౨

తే॥ తాఁకరాని విసముగల ♦ దంష్ట్రిలూడ్చు, పాము బుసపెట్టి నట్లులా ♦ బలియుఁడూర్చి
వృక్షమొక్క-ండు గొనిరాము♦ వేయునంత, మొగి నొకేశరమున దాని ♦ నెగురఁగొట్టి.

మ॥ వరగర్వంబున మాయలం బలిసి స ♦ ప్తద్వీపముల్ స ప్త బం
ధురలోకంబుల బాధసేసిన మహా ♦ దోషంబులం బొందఁగా
ఖరుహా స్తంబును పోలె వాని తలయుక్ ♦ ఖండించి శ్రీరామ భూ
వరుఁ డొప్పారెను మంచువో నలరు భా ♦ స్వన్మండలంబో యనన్. ౪౧౬

తే॥ ఖరుఁడు పడుటను గని సుర ♦ వరులుగూడి, యాడిపాడి యానందించి♦ యడరిపొగడి
పారిజాత సుమంబులా ♦ పంకజాక్షు, మీఁద నొత్తుగఁగురియించు ♦ మిడిసినాకు. ౪౧౭

తే॥ ఋషులుచేరా లక్ష్మణా♦గ్రిముఁడుముడము, నందిఘోరయుద్ధనునకుఁ♦బ్రాణమొండె
వెడల నొంటివై నున్నట్టి ♦ యొడలి వంటి, క్షోణిజాత యెదురుచూచు ♦ చోటికరిగె

ఉ॥ మింటికినేగి డాఁగు మిడి ♦ మేలపు సోఁకుల మేని నెత్తు దు
మ్మంటిన యంఘ్రియుగ్మము ము ♦ దశ్రుల ధావనచేసె దమ్మఁ డా
యెంటికి నంటు ధూళియు వ్ర ♦ ణోత్తిత వేదనవోవ నిమ్మళం
బొంటఁ గవుంగిలించె ను ♦ వొందఁగ జక్కవచంటి సీతయున్. ౫౧౯

తే॥ ఒక ముహూర్తమాత్రంబున♦నుక్కడఁగిన, యసుర రక్తవాహినులు ది♦గంతములకు
నడరెఁ గడలి ఘోషంబు నా♦నమరులార్చి, పొగడరాముఁడు సంతోష♦మునుభజించె

తే॥ రావణుని చెల్లెలైన శూ♦ర్పణఖచూచి, చేతఁగడుపు మోఁదికొని ని♦శ్చేష్టఁగుడిచి
ఖరునిపైఁబడి నెత్తురు ♦ వఱవఁబొరలి, రోదనముచేసెఁగనుల న♦శ్రువులుదొఱఁగ

చ॥ మనసున నాస నుంచితిని ♦ మానవుపై నది ముక్కుదీసె సి
గ్గున మదిలోఁ దపించి మృతిఁ ♦ గోరన కోరక మిమ్మురేఁపి మీ
తనువుల మంటఁ గల్పితిని ♦ దారుణ కర్మము నాచరించితిఁ
బనుకుచు నింక నేపనికిఁ ♦ బొల్పుదుదాననో యంచు నేడ్చుచున్. ౫౨౧

మ॥ జయమాలల్లొను నాయుధంబులను హ♦స్తంబందు సంధించు దు
ర్జయులౌరక్కసులుం దదీయ కులముల్ ♦ అంపిల్లు పాపంబులున్
క్షయముం జేయఁగఁబూని శూర్పణఖ రుం ♦ ధ్రూమారుతంబట్లు వా
త్యయుఁ బోలెఁ మది తత్తఱింపఁ జనియెఁ ♦ ద్రాఁచుంబలెఁ లంకకున్.

౭ మారీచ వధపటలము. (౨౫-౨)

మ॥ బలవంతుల్ చనిపోక శూర్పణఖ భా♦వంబందు చింతింపకే
జలదశ్యాముని మేనిసారు మదిలోఁ ♦ సంధించి లంకేశుఁడా
కలికిఁ గాఱువుదేఁ గైకొను వహిం ♦ గాఎంతునేనిఁ మను
ష్యులలామఁ దగఁ బొందవచ్చు ననుమూ♦హంజేరెఁ దాలంకకున్. ౫౨౪

సీ॥ నశ్వరంబగు భువ ♦ సంబును సచరాచ,రముగ సృష్టించి ♦ బ్రహ్మకైన
నరుదయి విజ్ఞాన ♦ పరమార్థమునను శ్ర, మంబొంది చేయుధ ♦ ర్మంబుపగిది
మయుని నైపుణ్యాక ♦ ర్మంబు పూర్తిగఁదెల్పు, రత్నఖచిత సభా ♦ రంగమందు
దిగ్దంతిదంత వి ♦ దీర్ణభుజాంతర,సీమ పూర్వాద్రినాఁ ♦ జెలఁగుచుండ

తే॥ ద్వాదశార్క బింబమ్మ లి♦ర్వదిగ నగుచు, వెలయుకరణిని కర్ణకుం♦డలము లలర
బాహుపురి మణుల్ వింశతి♦బాహులందు, వహ్నిపర్వత శిఖరాల♦పగిదివెలుఁగ. ౫౨౫

సీ॥ వ్యాఘ్రాజినుండు పీ ♦ తాంబరుఁడును పంక, జాసనుండేనొక ♦ వీసమేని -
క్రుంగింపఁ జాల ర ♦ నరగఁ బప్పిడివేల్పు, లొకలక్ష యేయ ని ♦ యొదిఁగినిలుక

సన్ననినడుములు ♦ స్తనహేమకుంభమ్ము, లెట్టనిరేఖల ♦ నెసఁగు కనులు
చెలువారు చెలువలు ♦ చెనయు నల్కకును వం, గని కిరీటాంచిత ♦ మణులు వెలుఁగ

తే॥ శేషమణి ఫణావళి యట్లు♦చెలఁగుభుజము,లడరఁ జుక్కలన్నియుఁజుట్టి♦యులరుచుండ
గ్రహములను పట్టియుంచిన ♦ కారవోలె, నిండురత్నహారంబులు♦నీటుగులుక. ౫౬౬

తే॥ సాటిలేని పరాక్రమ ♦ శాలులైన, రాక్షసుల రత్నమకుటముల్ ♦ రాయు కతన
నటిగి యటిగి మహిమనొందిం♦యడుగులందు, రత్నకటకముల్ మిక్కిలి♦రవమొనర్ప

తే॥ మూఁడులోకంబులందును ♦ ముఖ్యులైన, పెద్దలొసఁగు నుపాయన ♦ బృందమనఁగ
దేవతలు రాక్షసులు భక్తి ♦ దిక్కులందు, చల్లిన సుగంధ పుష్పసం♦ చయము వెలయ

తే॥ ఇచట సీతఁజేగనునని ♦ యెఱిఁగి శిరము, లందు చేతులు జోడించి ♦ వందనములు
చేసి వరుసలు వరుసలై ♦ చేరి నిలిచి, కొలుచు విద్యాధరులు చుట్టి ♦ నిలిచియుండ

తే॥ చెప్పినదిస్త్రీలవిషయమై♦చెలఁగుచున్నఁ, దమ్ముగూర్చియే యనియెంచి♦తలరిమ్రొక్కు
వారు భయభక్తులును కల ♦ వారునైన, సిద్ధవరులు సింహాము లట్లు ♦ చేరినిలువ.

చ॥ సచివులఁగాంచి పల్కిన వ ♦ చస్సులు తమ్ముగుఱించి యంచు న
డ్కుచు ముదలఁ గ్రహింప మదిఁ ♦ గొంకుచు నిల్చి భజించు కిన్నరుల్
విచలితులై పరేతవిభు ♦ వీక్షణ గాంచిన జీవ్వుం బలెఁ
బ్రచుర వికంపన స్థితికిఁ ♦ బొల్పడు నాగీలు చుట్టి నిల్వఁగన్ ౫౩౧

తే॥ దిక్కరుల గెల్చి భవ్యుఁడును♦ తెగడుకొందఁ, వెండిమలనెత్తి స్వర్గంబు ♦ బెండువడఁగ
నింద్రుని జయించు భుజముల♦రుంద్రకీర్తి,తుంబురుఁడు పాడి ప్రభుని సం♦తుష్టిసఱుప.

తే॥ వినెడి వారల కరములు ♦ వివశతమెయి, తాళములు వేయ నారద ♦ తాపసేంద్రుఁ
డొప్పు మీఱఁగ మహతి చే ♦ నూని వాణి, నిధిని వాయించి చెవులకు ♦ విందుచేయ.

ఉ॥ వారిధి నేత కల్పనిట ♦ పంబులఁ బూచిన క్రొత్తపూవులఁ
దీరగు పొన్నపూలఁ గల ♦ తేనియతోడఁ బరీమళించు ప
న్నీరుగ్రహించి సుందరుల ♦ నెమ్మొగి సోఁకునొయన్న భీతితో
వారిధరాఖ్యఁ జెన్నెసఁగు ♦ భస్త్రికలం జిలికించుచుండఁగన్. ౫౩౨

చ॥ రకముగ బొమ్మిడీకములు ♦ రాచుకొనం బడు మాక్తికావళుల్
వికసిత సూన మాలికల ♦ వ్రీలు లతాంత నికాయముల్ భువిఁ
చకచక రాలు మున్నె భయ ♦ సంభ్రమముల్ మది నూల్కొనంగ జా
రుకొని సభాంతరంబును మ ♦ రుత్తుఁడు శుభ్ర మొసర్చుచుండఁగన్. ౫౩౩

తే॥ కంచుకులు పైఁడి బెత్తముల్ ♦ గలుగువారు, పలుపురందండ నిల్చిన ♦ పార్థివులకు
క్రమముగా వెండి బంగారు ♦ గద్దెలిచ్చి, శీఘ్రగతి గౌరవంబులు ♦ సేయుచుండ ౫౩౪

తే॥ రోమయుత చర్మ దుందుభి♦ధ్వానంబునపుడు, యముఁడు శూలదండాదుల ♦నవలవీడి
కేల నోరుమూసికొనుచుఁ ద్రిశేవకొదిఁగి, నిలిచి ప్రశ్నించు కాలంబు ♦ దెలుపుచుండ.

తే॥ తావినేయి కప్పురము మ♦ర్దన మొనర్చి, సన్న ప్ర త్తితో ముట్టించి♦సరసులందుఁ
దామరలు పూచిగట్టి ప♦ద్ధతిగఁ జెలులు, మించి దీపపంక్తులను వె♦ల్గించు చుండ. ౫౩౮

తే॥ కల్పతరులు చింతామణి ♦ కామగవియు, నవనిధులు కోరినవి యెల్ల ♦ నవ్యములుగ
నిచ్చుచుండఁగఁ బ్రభునకు ♦ నీయఁదగిన, వేళ యెఱిఁగి సురారు ల♦ర్పించుచుండ.

తే॥ కుండలములు మున్నగుమేటి♦మండనములు, దట్టమగుకాంతు లొలయఁగాఁ♦బట్టపగలె
కాక రేయియుఁ గలదెయీ♦లోకమందు, చూడుఁడనుచుసభ్యులువా ర్త♦లాడుచుండ

తే॥ గంగ కావేరి మున్నగు ♦ నంగనాళి, స్తన భరంబునఁ గౌనులు ♦ సంచలింప
నడచి కెంగేల బుఱుగ ♦ ణంబుఁ బోలు, కుసుమ లాజాక్షతంబులు ♦ కోరిచల్ల.

తే॥ భావరాగ తాళంబులు ♦ పరిఢవిల్లఁ, జూపరుల హృదయంబులు♦చూఱఁ గొనుచుఁ.
గారు మొగుళులఁ గన్నమ ♦యూరమట్లు, మించి యూర్వశీ సభను న♦టించు చుండ

తే॥ దుర్భర తపంబుచేతను ♦ దోర్బలమునఁ, ద్రిజగముల జయించిన దశ♦గ్రీవుఁడొప్పఁ
గలువకనుఁ ధనువువంటి♦కన్ను బొమలు, గలుగు చెలువల చూపుల♦గములయందు.

శూర్పణఖంగాంచి రక్కసులు వాపోవుట.

తే॥ తలను కేలుంచుకొని ర క్త♦ధార వలన, నిండు చనులతో ముక్కుతోఁ♦గుండలములు
లేని చెవులతోఁ గార్మ్మగు♦ల్నెగడియుఱుము, చొప్పుర్కొ తోలు నోటితోఁ♦జుప్పనాక

ఉ॥ డాలులు చుట్టుఁ బర్వ మకు ♦ టంబులు మిక్కిలి రాయ రాజు లు
ద్వేలముగాగఁ గ్రిక్కిటియు ♦ దీపిత చిన్మఖశాలఁ జేరి క
ల్లోలపయోధికైవడి వి ♦ లూన కుచక్షవనాస యుగ్రతన్
శ్రోలుచుఁ జేరవచ్చెను పి ♦ ఱుందన దైత్యులుగాంచి దూపిలన్. ౫౪౫

తే॥ లంకయందలి రాక్షస ♦ లలనలెల్లఁ, ముజ్జగంబుల జేనికి ♦ ముద్దు చెలెలు
ముక్కు వోఁగొట్టుకొనఁ దాల్మి♦మొనయఁగలరె?, యెదురఁగడుపుమోఁదికొనుచు, నేడ్చి

ఉ॥ అక్కజమంది కాంచి యసు ♦ రావళి మూయమతోడఁ బల్కఁగా [నారు.
ముక్కయుఁ దోఁపకుండుటను ♦ మూతులు జేఁగుఱువాఱ నూర్చుచున్
గక్కస మందుచున్ మెఱయు ♦ కన్నుల నిప్పులు గ్రక్కుచీగతిన్
ఱక్కిన వాఁడెవండొ గద ♦ రా? యని చేతులు నల్పుచుండఁగన్. ౫౪౭

ఉ॥ ఈగతిఁ జేసి యాల్లుటకు ♦ నెంచినవాఁడు సురేంద్రుఁడో మహా
భాగుఁడు బ్రహ్మయో వారియొ♦భర్తుఁడొ యెవ్వఁడో యంచుఁ గొందఱున్

బాగుపడక మదిందలఁచు ♦ వారలొనర్పరు శత్రువుల్ జగ
త్యాగము నందు లేర యిది ♦ పోలునె యేరికి? నంచుఁ గొందఱున్. ౪౮౮

ఉ॥ రావణు చెల్లెలంచు వివ ♦ రంబుగఁ దెల్పినఁ దల్లి! యోర్వమో
బ్రోవుమ యంచుఁ బాదములు ♦ ముట్టుట మాని యిటుల్వొనర్తురే?
యేవగ నెవ్వఁడేని యిల ♦ నిట్టులొనర్పఁగ సాహసించునే?
కావరమంది చేసికొనెఁ ♦ గావలెఁ దానె యటంచుఁ గొందఱున్. ౪౮౯

ఉ॥ పాక విరోధి పేరుచెడఁ ♦ బాదము లొత్తుచు నున్నవాఁడు ల
క్ష్మీకలితుండు చేవచెడి ♦ క్షీరపయోధిని పవ్వళించె గా
రీకమనుండు తారక గి ♦ రిం భజియించె నిటుల్వొనర్చువాఁ
డే కలుషాత్ముఁడో? తనకు ♦ నెంత దిటంబొకో? యంచుఁ గొందఱున్. ౪౯౦

ఉ॥ ఊరును పేరులేని రొక ♦ యుక్కువఁ డిట్టులు చేసెఁ డెంపుమ్మో
బేరుగలట్టి వారు పిఱు ♦ వీఁగకొనర్తురె? అంపులాఁడి యీ
స్వైరిణి వంశకీర్తి చెడఁ ♦ బాపిన దంచు ఖరుండె యక్కతో
సారు చెడంగఁ గోసి యిటు♦సాగఁగ నంపెనో? యంచుఁ గొందఱున్. ౪౯౧

తే॥ తాపమునఁ గ్రుంగి సోలు త్రి ♦ దశుల పోల్కి, దెబ్బ దినని వారలు మతి♦ తెరలువారు
మూఁడు జగములు నశియించు ♦ ముప్పొనర్పఁ, దలఁచినారనికొందఱు♦తలఁచినారు

ఉ॥ నూతన కల్పమింక భువి ♦ నూల్కొను నంచుఁ దలంచికాక యీ
పాతకముం బొనర్ప మగ ♦ వారలు పాల్పడ శక్తిమంతులే?
యీతత నిష్ఠమై వనుల ♦ యందు తపంబొనరించు తాపస
వ్రాతము పొందు కోప దవ ♦ భారతరస్థితి యంచుఁ గొందఱున్. ౪౯౩

పౌరస్త్రీలు చుప్పనాకంగాంచి పలవించుట

చ॥ పలుకుచు నుండ లంకఁగల ♦ భామలు గాజులు క్రోయఁ బల్లవం
బులఁ దలపించు హస్తములు ♦ పొక్కఁగ నల్పుచుఁ జేమిరిడ్డ పా
ల లలిని నిల్పు లేమిని ప్ర ♦ లాపము లాడుచుఁ బొట్టు తెమచుక్
బెలుకుటఁ గాంచి రే మనుభ ♦ వించితె? యంచుఁ గవ్వంగిలించుచున్. ౪౯౪

తే॥ పటహ వీణా మృదంగాది ♦ బహుళ రవము, తక్క వేఱు నినాద మె♦ త్తఱిని లేక
విభవముల నొప్పు లంకలో ♦ వెక్కు గోల, నాఁడు మొదలయ్యె నాచుప్పు♦నాతి కతన.

ఉ॥ మద్యము లొప్పు గిన్నియల ♦ మధ్యమునం దిరుగాడు తుమ్మెదల్
మద్యముమీఁది డెంద మొక ♦ మార్గము వట్టఁగ దైత్యనారులా

యుద్యమముల్ త్యజించి నెఱ ♦ యోడికలంబలె నీరుగార్చి వి
ద్యుద్యుత వారిదప్రతతి ♦ యోజ నలందురి రొక్క పెట్టునన్. ౫౫౬

తే॥ విభులపై బొలయల్కలు ♦ వీడ కుండు, కతన నెఱ్ఱ బాఱిన కన్ల్ ♦ కలఁకఁజెంది
మఱియు నెఱ్ఱనై కన్నీటి ♦ వఱద లొప్ప, శూర్పణఖ పాదములఁ బడి ♦ క్రుక్కినారు

తే॥ తమ శిఖుల యందు పచ్చలు ♦ దాల్చుకరణిఁ, బోఁకక్రమాకులశిఖరముల్ ♦ పొలుచుచుండ
మణుల గొలుసుల యుయ్యెలల్ ♦ మలయనూఁగు, చెలులు నసిగి వీథికివచ్చి ♦ చేరినారు

తే॥ ఒలయఁ బెఱఁచిన విభుల బా ♦ హువుల వీడి, మీనములఁ బోలుకన్నుల ♦ మిట్టిపడెడి
ముత్తెములఁబోలుబాష్పము ♦ ల్పొరలుచుండఁ, గొందఱాయమఁగనిలోనఁ ♦ గుమిలినారు

తే॥ వైరిభీకరాయుధముల ♦ వఱలువాఁడు, భువన విజయుండు దైత్యవి ♦ భుండు దీని
నెఱిఁగెనేని జగములెల్ల ♦ నేమి యగునో?, యనుచు నేల దొరలి చాలఁ ♦ బనవినారు.

తే॥ మధు మదంబున సోలిన ♦ మగువలెల్ల, మగల వలని సౌఖ్యంబులు ♦ మఱచికేళ
బంధములు వ్రీల నీవులు ♦ నదల జనులు, త్రుళ్ళ నడచుచు నేడ్చిరి ♦ దొరలిరచట. ౫౬౧

తే॥ తారగిరి లీలనెత్తిన ♦ దైత్యు చెల్లె, లిట్టి గతి నొందెనే యని ♦ యేడ్చి కేళ
పాశములు వీడఁ గెంగేల ♦ వలుఁద చనుల, మీఁద మోఁది కొనిరి వంత ♦ మోటుచుండ.

ఉ॥ రావణ పాలితం బయిన ♦ రాజ్యమునందు మృగంబులేని ము
న్నేవగఁ జింత నొంద విటు ♦ లేర్పడె నేఁడిఁక నేమి యబ్బునో?
పైవడి పోయెఁ గీరుతులు ♦ బాధలు నొందఁగ నుంటి మంచు నే
త్రావిల బాష్ప పూర్ణలయి ♦ యంగదలం బడి నొచ్చుచుండఁగన్. ౫౬౩

శూర్పణఖ రావణుతో మొఱయిడుట

తే॥ పలువిధంబుల లంకలోఁ ♦ బౌరు లడల, సభను నిల్చిన వారును ♦ జూఁడఁ దలఁపఁ
గొండక్రిందఁ జేరిన కార్మ్మ ♦ గులు విధమున, నంగనాచి రావణు చర ♦ ణములవ్రాలె.

క॥ కులగిరులు గదలె శేషుఁడు, తలలను వంచెను తమంబు ♦ దశదిశ లలమెఁ
దలఁకుచు రవియుం బఱచెను, తలరెఁ దిక్కరులు తలలు ♦ దాఁచి రమరుల్. ౫౬౫

ఉ॥ అంగదముల్ చెలఁగెడి భు ♦ జార్గళముల్ వడిబూరటిల్లఁ బై
సంగడి జ్వాలలం గురియు ♦ చక్షుల చెంగట వక్రదంష్ట్రముల్
వంగి రహింపఁగా భ్రుకుటి ♦ ఫాలము దాఁకఁగఁజూచు రావణున్
ముంగలఁగాంచి సేవల స ♦ మున్నతిఁజేయఁగ జంకిరెల్లరున్ ౫౬౬

చ॥ పితృపతితోడ వేలుపులు ♦ భీకరవృత్తినిగాంచి నేఁడు దు
ర్గతి మఱక్కో న్నుజేరికొ ల్తొ ♦ అంగద యంచుఁ ధపించి జీవస

తతులును దేహాముల్ నిలుక ♦ దప్పివడంకుచునుండ భూజనుల్
మతిచెడి యేమియన్నఁ బరి♦మార్చనొకో యని తూలుచుండఁగన్. ౫౬౭

ఉ॥ మూసిన మూస్యకందరల ♦ ముమ్మరమై సొగ్గమ్మ రోమముల్
మీసములుక్ గగుర్పుగొన ♦ మిక్కిలి యూర్చుచు నోడునొక్కిపెఁ
రోసముతోడ దంతముల ♦ రోచులు దిక్కులఁదూఱ మేఘు గ
ర్జాసమ వాక్కులంగినిసి ♦ రావణుఁడెవ్వరి చేష్టయిద్దినాన్. ౫౬౮

చ॥ అవనిని గాచువారు కుసు ♦ మాస్త్రిని పోలినవారు భూమిపై
దివమున నాగలోకమున ♦ దేహముగల్గిన వారిలోన నీ
డెవరును లేనివారలు న ♦ రేంద్రులు కానకు వచ్చి కత్తితో
దివ్వుచుచు నన్నెకాదు భవ ♦ దీయ యశంబును గోసి రుద్ధతిన్. ౫౬౯

చ॥ మనుజు లొనర్చిరం చసుర ♦ మానిని పల్కఁగ బిట్టునవ్వి యే
మని వచియించితే యని ద ♦ శాస్యుఁడు కన్నుల నిప్పులుర్లఁ గా
మినిఁగనుఁగొంచు నల్పులగు ♦ మేదినివారలఁగూర్చి నీవు ప
ల్కినదిటులా? యసంగతము ♦ గ్రొచ్చక సత్యమునే వచింపుమా! ౫౭౦

చ॥ అని దనుజేంద్రుఁడాడఁ జెలి ♦ యల్నచియించును మారుఁబోలువా
రును దృఢబాహుసత్త్వమునఁ ♦ గ్రుంగఁగ మేరువు నూడ్వఁజాలువా
రని పలుకంగనేల? విలు ♦ నమ్మలచే ఖణమాత్రలోన నీ
వనజ భవాండమెల్ల సుల ♦ భంబున బూదియొనర్ప నేర్పరుల్ ౫౭౧

చ॥ మునుల యెడ్డ విధేయులు ప్ర ♦ పూర్ణనిశాకరు వంటి కాంతి మం
డన ముఖు లుల్లసిల్లు నలి ♦ నంబులఁబోలిన నేత్రయుగ్మముం
దనరినవారు కోమల ప ♦ దంబులు చేతులు గల్గువారు స
న్మని జనులందు వారికి స ♦ మున్ గలరే త్రిజగంబు లారయన్? ౫౭౨

ఉ॥ నారలు దాల్చినారు చర ♦ ణంబులఁ బెండరమల్లలారు వి
ల్వీరులు జన్నిదంబు దగి ♦ లించినవారలు సత్యవాక్యులున్
శూరులు నీకు లోఁబడరు ♦ చూడ నినుం దృణలీలనెంచు వా
ర్ధీరులు శాస్త్రమట్లు తుది ♦ తేలని యట్టియ తూణధారులున్. ౫౭౩

ఉ॥ వారలఁ జేరి మాని జన ♦ వర్యులు రాక్షసబాధమున్ని యు
న్నారము ధీంద్రియ ప్రకట ♦ నంబగు జ్ఞానము లేనివారమై
నారము కావరే యనుడు ♦ నాకవిరోధులఁద్రుంచి భూమి ను
ద్ధారణ సేయువారమని ♦ దారుణమైన ప్రతిజ్ఞ చేసిరిన్. ౫౭౪

మ॥ ఒకచో నిద్దఱు మారులీ భువనమం ♦ దున్నారు సత్యంబు వా
రికి విల్విడ్డెను మించు వారలు గలా ♦ రే యన్నిలోకాల? వా
రికి నీడై తగు వారలుం గలుగరీ ♦ పృథ్వీతలంబందు వా .
రొకరొక్కండ్రె త్రిమూర్తి సన్నిభ లహో ♦ యుద్ధక్రియా పారగుల్.

తే॥ ధరణి యెల్ల నేకచ్ఛత్ర ♦ సరణినేలు, ధర్మపరతంత్రు దశరథు ♦ తనయులైన
వారు నిర్లోపులగు వారు ♦ ప్రభునియాజ్ఞ, గాన నున్నారు రామ ల ♦ క్ష్మణులనంగ.

చ॥ చెలియలి నాసికఁ దునియఁ ♦ జేసిన వారు నరుల్ నజీవ్ములై
వెలయుచు నున్న వార లట ♦ వి ట మతియేటికి నేను గల్గెయా
తులువలు తెంపుమై వనులఁ ♦ దోఁచుచునుండఁగ సిగ్గువీడి యి
య్యిల మనినాఁడ నంచు దను ♦ జేరుదుఁడు మండె మనంబులోపలన్. ౪౭౭

చ॥ పెలుకుఱి లోకముల్ గెలిచి ♦ భీకర తేజుఁడనై నమస్తమున్
బొలుపుగ నేలు నాకుఁ దుదిఁ ♦ బొందిక నబ్బె నపాఖ్య కీర్తికిం
జెలువగు స్తోత్రపాఠములు ♦ చిచ్చున మాడ్చితి లోకమంతటన్
గలిగినవీ కులం దునిమి ♦ కాల్చిన నీ యపకీర్తి మాయునే? ౪౭౮

ఉ॥ శాశ్వతనింద నా కునుపఁ జాలిన మానను లుండిరంట! నా
కీశ్వరుఁడిచ్చు కైదు వొక ♦ టెచ్చినదంట! నరుల్ నజీవ్ములై
నశ్వర మొంద కుండిరఁట! ♦ నాకును వింశతిబాహులుండె నీ
విశ్వమునందు నేను నసు ♦ బృందముతోడుత నుంటిఁ జెల్లఁ బే!

మ॥ మనసా! మాయని క్రొత్తనింద మన వం ♦ శంబందుఁ బ్రాప్తించెనే
యని లజ్జంబడి కుందు టేల? యవదూ ♦ అత్యంతమున్ మోవఁజా
లిన కేలుం దల లిర్వదిం బదియు నో ♦ లిం దార్ఢ్యసత్త్వంబుతో
డనె యొప్పారెడిఁ గ్లేశమందకుము హృ ♦ ష్టస్థైర్యముల్ పొందుమా. ౪౭౯

చ॥ అని వికటంబుగా నగి స ♦ హాయబలంబులు లేని యిద్దఱి
ట్లనువుగఁ గానయఁ దెనడ ♦ యూడ ఖరాదులు శౌర్యమానవ
ద్దనుజులు వారిఁబట్టికొని ♦ దారుణభంగిని చీల్చిమింగ కి
ట్లనువు పడంగ వీడిరొకొ? ♦ యన్నఁదదగ్రజుఁ గాంచి ఖిన్నయై. ౪౮౦

తే॥ కనుల బాష్పప్రవాహము♦ల్గార్చునదియు, వక్షముం బాఁదుకొనునది♦వసుధఁబొరలు
నదియు నగు శూర్పణఖనెత్తి ♦ యందుచేతు, లుగుచుకొని వారలేడ్వ వ♦చించెనిట్లు.

ఉ॥ నాయవమానమున్ దనుజ ♦ నాయకు లెల్లరుఁ గాంచి క్రుద్ధులై
యాయనినీతులం దునుమ ♦ నప్పుడ సాయుధులై ఖరాది సం .

స్థేయులు వచ్చిచుట్టి సర ♦ సీజదళాక్షుని యొంటి వింటిచే
నాయమరావతిం గదిసి ♦ రక్కట! యొక్కముహూర్తవేళలోన్. ౪౮3

ఉ॥ వ్యూహబలంబుచే నడరి ♦ యుర్వరగెల్చిన దైత్యసైన్యసం
దోహముతోడ నాఖరుఁడు ♦ దూషణుఁడుర్ధ్ర శిరుండు దోస్సమి
ద్ధోహలు లొక్కమానవుని ♦ దోర్మలసంపదచే నశించి ర
వ్యూహవమంద యన్న విష ♦ యంబునకై రొడలుం జెమర్పఁగన్. ౪౮4

చ॥ కలిగిన కోపచింతలు వి ♦ కావిక సేయుచు వహ్నివర్ధిల
జ్వలికినసేయివోలెఁగడుఁ ♦ జేదఱు వృద్ధిరొసర్ప వారలి
ట్లలుకను నీదు ముక్కుమొద ♦ లంటఁగఁ గోయఁగ నీవు వారికిన్
బలిపిన నేరమేమి? యది ♦ చయ్యనఁ దెల్పుమ యన్న నామెయిన్. ౪౮5

శూర్పణఖ సీత చెలువమును ప్రశంసించుట.

మత్త॥ వేరిచేతను ప్రాసి చూపఁగ ♦ వీలుకాని వరాంగుతో
సారసంబును వీడి వచ్చుచు ♦ శంపనుండిదెసు కొను బం
గారు నుండి శరీరముం బథ ♦ కంబుగా గ్రహియించి యా
కారు కానను చేరు కామిని ♦ కై జనించెను నావుడున్. ౪౮6

మత్త॥ రామ యెవ్వరి కాంత యుంచును ♦ రావణుం డను నంతలో
నామె యిట్లనుఁ బల్కుమాటల ♦ నార నారసి చూచు కొ
మ్మామనోహరి గబ్బిగుబ్బలు ♦ హాట కోక్షలు పాదముల్
భూమి నోచిన భాగధేయము ♦ ముగ్ధనామము సీతయా ౪౮7

చ॥ భ్రమరుల గీతముల్ తెలిమ ♦ రందముఁ బోలిన తీయనైన వా
క్యములు సుగంధకేశములు ♦ గల్గి సురాదులు సంస్తుతించు చం
దముగల లక్ష్మియుం దన యు ♦ దాత్తతకుం దగు చేటి కాదనన్
భ్రమదమనోజ్ఞకత్వములు ♦ పల్కెఁద నంటయు మాథ్యమే యగున్. ౪౮8

సీ॥ ప్రాలిన కేశముల్ ♦ వర్షధారలఁబోలు, మృదు పదంబులు ప్రతి ♦ క్రియనుపోలు
ప్రేళులు మేలైన ♦ విద్రుమంబులఁబోలు, సొగసైన వాక్కులు ♦ సుధనుపోలు
వదనం బలోపమా ♦ పద్మంబుఁ బోలును, కడలికంటెను మించి ♦ కనులు వెలయు
కందర్పుఁ డామెను ♦ కాంచి తపించి ని, క్కచ్చిగా మాటాడఁ ♦ గడఁగియె చుమి

తే॥ దీర్ఘరోగవ్యథను పొంది ♦ దినదినమ్మునఁ, గార్శ్యముంబొంది సఫలతఁ ♦ గాంచకునికి
మూఁడి మసియయి తుది రూపు ♦మాసెఁగాక, హరునికంటిమంటనశించె♦ననుటకల్ల.

చ॥ పగలు వసించు స్వర్గమును ♦ బొగుగాఁ జూడు ఫణామణిచ్ఛటల్
జిగిగల నాగలోకమును ♦ చేరికఁ గాంచుము కంధి మేఖలా
జగముఁ బరీక్ష సేయు మెటఁ ♦ జక్కనఁ గన్నను కాంచలేవ య
మ్మగువ ధరిత్రిలోనిదె సు ♦ మా నిలింపసశక్యమే యగున్. ౪౯౦

చ॥ భుజములఁ గూర్చి పల్కుదున? ♦ మోమును కన్నులఁ బల్కరింతునా?
నిజముగ సారె గుబ్బలన ♦ నీటగు చన్నులనే వచింతునా?
గుజగుజ నాడు కొట్టుకొని ♦ కొంకుచు నూరక యుంటగాక ప
ల్కఁ జనదు రేపె కాంచెదవు ♦ గాని మఱొక్కటి విన్మి పల్కెదన్. ౪౯౧

సీ॥ బొమలు శరాసన ♦ మ్మును పోలు నన్ను, కనులు కుంతంబుల ♦ నెనయు ననిన
దంతముల్ ముత్యాల ♦ బంతిఁ జెనయు నన్న, విద్రుమంబుల నేలుఁ ♦ బెదవులనినఁ
దొడ లంటి కంబాల ♦ దొరయున వన్నను, కమఠంబువంటి మూఁ ♦ గాళ్ళులనిన
ముక్కుచందము నువ్వుఁ ♦ బువు సరి యౌననఁ, గంఠంబు సొగసైన ♦ కంబువన్న

తే॥ పలుకు సరిపోలుఁగాని త ♦ ద్వస్తు తత్త్వ, మెన్న సరిపోవునే? వరి ♦ తృణముఁ బోలు
ననుట పొసఁగునె? యుపమ♦లయ్యనుపమాంగి, కెచటదొరకును దైత్యకు♦లేశచెపుమ

తే॥ ఇంద్రుఁ డింద్రాణిఁ బడసె మ♦హేశుఁ డుమను,పడసెహరియు రమాసతిఁ♦బడసె సీత
నీవుఁబడసితి వారికి - నేడ సుఖము,నీకసుఖము నిజంబుగ♦ నిర్జరారి! ౪౯౩

తే॥ ఒకఁడుసామేననుంచెవే♦ఱొకఁడురమున, నుంచె మఱొకఁడాస్యంబున♦నుంచుకొనియె
నీవు సౌందర్య♦సదనయౌ♦నెలఁతఁగొన్న, నెచట నుంచి సుఖింతువో♦యెఱుఁగరాదు.

చ॥ తరుణిని నీవు గాంచిన ప ♦ దంపడి నేలను నిల్వఁబోవ్ర నీ
యురవగు నెల్లసంపదల ♦ నుగ్మలికై విడువంగలాఁడ వె
ల్లరకగు మేలు నీకమర ♦ లాభము నేఁగలిగింతుఁగాని నీ
గరితలకుఁ సుదుఃఖ తతి ♦ గల్గఁగఁజేయుటఁగాదె చూడఁగన్. ౪౯౫

ఉ॥ వేలుపు లోకమందు పృథి ♦ వీ తలమందును కల్గుస్త్రీల గ
ర్భాల జనించినట్టి జవ ♦ రాలదిగాదు సురాసురుల్ మహా
భీలముగాఁగఁ జిల్కుతటి - ద్వీపవతీపతి పంకజాసనక్
బోలఁగఁ జక్రికిచ్చెనని ♦ భూమియు దీని నొసంగె స్పర్ధమై: ౪౯౬

ఉ॥ అంబుధి మేఖలా జనము ♦ లొనరఁ దుమ్మెదలాడు క్రొమ్మడిం
డంబుగఁ గల్గు రాఘవ ప ♦ డంతుక యఁట హరిణంబుతోడ నీ
వింబుగ నాడు మేను కసి ♦ యేదగ నాడఁగ నీదు ఖడ్గ స
త్త్వంబు జగంబెఱుంగ నిన ♦ నంశ్యని నాకు నొసంగుమా రహిన్. ౪౯౭

చ॥ తపసులు నేనియుఁ విధిని ♦ దాఁటఁగ లేరు లభించు వేళ ల
భ్యపడు సమస్తముఁ దొరకు ♦ నవ్వి లభింపని వేళలందు ల
భ్యపడవు చేతు లిర్వదియు ♦ నాస్యములుఁ బది పీనవా నురం
బు పడసినట్టి భాగ్యమును ♦ పొందుట నీ వికమోఁదనేసుమీ. 42

ఉ॥ సీతను గొంచు నీకడను ♦ చేర్పఁ దలంచియె పట్టఁబోవ దు
ర్జాతుఁడు లక్ష్మణుం డకట! సంభ్రమ మందుచు నడ్డువచ్చి వే
వే తొలి ముక్కుఁగోసె మను ♦ వే చెడిపోయెను నీకుఁ దెల్పి త
ర్వాతనె ప్రాణము ల్వదల ♦ భావన చేసితి నన్న! నావుడుఁ. 43

రావణుఁడు సీతచంపమునిని విరాళిచేఁ బరితపించుట.

సీ॥ కోపంబు వీర్యంబు ♦ గురుతరమాపంబు, బలిసిన నెంజిలి - బలమువలనఁ
బాపంబు పండు తా ♦ వలమున సంపదల్, తొలఁగిన కరణిని ♦ తొలఁగిపోయె
దీపంబు మతియొక ♦ దీపంబుతోఁ జేరు, నపుడుండు రీతిగా ♦ నాదలోని
తాపంబు కామంబు ♦ తనరనొక్కటియయి, ప్రాణంబునంద యొ ♦ ప్పారఁ గలిసె
తే॥ ధరణిజాతను మఱవని దైత్యరాజు, ఖరుని మఱచేఁ జెల్లెలి ముక్కు ♦ తఱిఁగినట్టి
నృపుల బలమును మఱచెను♦నిందమఱచేఁ, బ్రసవశరునిచేఁ పూర్వాప♦పమునుమఱచె

చ॥ జనకజ నామమున్ మనముఁ ♦ జక్కన నొక్కటియై లయించు నా
వెనుక నొకం డొకల్లు విడి ♦ వేర్వొక దానిఁ దలంప వేఱుగా
మనమొకఁడుండునే? మఱచు ♦ మార్గమిఁకెయ్యది? పండితాళికేఁ
మనము నడంచు జ్ఞానమది ♦ మాఁడఁగఁ గాము జయింప శక్యమే? 44

క॥ లంకాధిపతి మయూర వి, శంకట గమనఁ మహీజ ♦ సాధింపక పసు
న్నంకిలి పడు నెడఁదఁ గడుఁ, సంకట పడి యెండ వెన్న ♦ చందంబందెఁ. 45

చ॥ తనవిధి బల్మిచే జరుగఁ ♦ దగ్గ పరిస్థితిచేత లంకకుం
బనుపడు చేటుచే మతి య ♦ వారణ సంభ్రమ మొందుచుంటచేఁ
జెనకిన దొడ్డ కామరుజ ♦ చెల్లఁబరింపని మూర్ఖుఁ డజ్ఞతం
బొనరుచు చెట్ట కై వడినె ♦ పూవులు పండులు గాఁగ వర్ధిలెన్. 46

ఉ॥ బంగరుబొమ్మ సీతఁ దన ♦ భావమునం జొరనిచ్చు త్రోవచే
బంగిని ద్రావు వానిక్రియ ♦ భ్రాంతిని మై వివశత్వ మొందుటఁ
రంగుగఁ గాంచి మారుఁడు శ ♦ రంబుల నొంప సమర్థుఁడయ్యె వా
నిం గొను కామభావనె ♦ నిలైచె బలంబు కుదించు శక్తియుఁ. 47

చ॥ కొలువును వీడె రావణుఁడు ♦ కూరిమి దీవసలిచ్చినారు పె
ద్దలు చెలువల్ సుమంబులను ♦ దందడిఁ జల్లిరి శంఖ దుందుభుల్

చెలఁగెఁ సభాసదుల్ చనిరి ♦ చెడ్డ మనంబు తపించి తొందరం
జలుపఁగ హేమరత్నమయ ♦ సౌధముఁ జేరె సురారి చింతమై. ౬౦౫

మ॥ సుమతల్పంబులఁ జేరకే సతులపైఁ ♦ జూడ్కిఁ బ్రసారింపకే
ప్రమదారత్నము లుల్లసిల్లి పలుకం - బల్కింపకే యొంటిమోఁ
దవి నొండొక్కట నిల్చి సీతసయిఁ జి ♦ త్తంబుంచి తా విన్నత
ద్రమణీ యాంగములఁ స్మరించె మది సం ♦ తాపంబు పెంపొందఁగన్.

మ॥ తొలఁగింపఁగ నశక్యమౌ తమి మదిం ♦ ద్రోక్కాడీ యుబ్బూతగాఁ
గలఁగింపఁగఁ బరీమళ ప్రసవ.సం ♦ ఘాత ప్రకీర్ణస్ఫుర
త్తలిమం బందలి ఫూలువాడి యొడలుం ♦ దప్తంబుగాఁ జిత్తముఁ
మలఁగం బ్రౌణము తల్లడిల్ల మఱిఁగెఁ ♦ మారప్రహారంబులఁ. ౬౦౭

ఉ॥ చల్లని గంధముం గిసల ♦ సౌరభ పుష్పములఁ వెలందుకల్
మెల్లనఁ గొంచుఁదేర నవి ♦ మించిన నిప్పగు మందుచే నొడల్
తల్లడ మందు రీతిఁ గడుఁ ♦ దాపముఁ గూర్పఁగఁ గొల్మిగుంట రా
జిల్లెడు నగ్ని నా మిడుఁగు ♦ చిందఁగ నూర్చుచు నుమ్మలించుచున్. ౬౦౮

చ॥ మునుపు మనంబు నెమ్మదిని ♦ పొందిన రావణుఁడిప్పు పాపమున్
దనికెడు నిందయుం బగయుఁ ♦ దా మదినెంచక యబ్ధికుంత మా
ర్గణ హరిణోత్పలంబుల భూ ♦ రంగు జయించిన కన్నులొప్పు నా
జనకజఁ గాంచఁ గోరి తమిఁ ♦ జాలఁ దపించె మనోజవేదనన్. ౬౦౯

తే॥ దిగ్గజంబుల నొంచిన ♦ ధీరుఁడపుడు, తరువులం దొలిచెడు బెఁడు ♦ పురువులీలఁ
గంతు తూఁపులు తనదు వ ♦ క్షంబుఁ దొలువఁ, గుంది సోలి కుమారిలి♦క్రుంగి కూలె.

తే॥ ప్రసవముల తోడి లేఁగొమ్మ ♦ వంటిదొకతె, వచ్చిమదిఁ జేరెనని భ్రమ♦పడెడియసుర
వరుఁడు మరు నమ్మువలె నెద♦ర్వ్యసోఁకు,మలయ పవనునిపైఁ జాల♦మండిపడును.

తే॥ పొక్కిపొరలి కర్తవ్యతా ♦ మూఢుఁడైన, రావణుఁడు లేచి పడిఁ బలు♦రకములైన
వీణలను కేరు పలుకుల ♦ వెలఁదులెదుర, దీపికలు గొని రా నొక♦తోఁపుఁజేరె. ౬౧౨

సీ॥ మాణిచెట్లకు హీర ♦ మణులు పనసలకు, మాణిక్యములు పోక ♦ ద్రాక్షలకులకును
నీలముల్ కురువింద ♦ మోలి సాలములకు, గోఁగుల కరవింద ♦ రాగమణులు
నరఁటి కంబములకు ♦ మరకత రత్నంబు, లేపి భూజములకు ♦ హేమరాశి
పాటల తరులకుఁ ♦ బగడముల్ పున్నాగ, ములకును శశికాంత ♦ ములును నారి

తే॥ కేళములకు వెండిని పోల్పఁ♦దేలుఫలము,గల దెఁమిన్నంటఁ బెరిఁగి పూ♦వులకుఁబక్క
రికలకు వేర్మి గనరాక ♦ నిక్కియున్న, వనమునం దొక శయ్యపై ♦ వంతఁజేరె. ౬౧౩

రావణుని విరహతాపము.

మ॥ ఫల పుష్పాంబులనుండి వచ్చు మధువుల్ ♦ వాటంబుగాఁ ద్రావు చె
ల్వలు పైకంబులు బంభరంబులును చి ♦ ల్కల్ పిచ్చుకల్ శారికల్
పలుకుల్ రజ్జులు మాని దానవ జగ ♦ త్ప్రఖ్యాత వీరప్రభుం
డలుకం బూనునో యంచు మూఁగల క్రియల్ ♦ వ్యాహారముల్ సేయఁగన్.

చ॥ శిశిరముచేత గాలియును ♦ జిల్లను మంచును గూడి మెల్లఁ బం
చశరుని తూపులుచ్చి యెడ ♦ సందులఁదూఱఁగఁ గాలుసేతులుం
బ్రశమన మింతలేక సభ ♦ పం దొడఁగన్ 'ఋతు నెద్దిరా' యనన్
శిశిరము వోయె భీతిమెయిఁ ♦ జెచ్చెర వేసవి వచ్చెఁ జిచ్చునా. ౬౧౫

ఉ॥ లావగు పెద్ద బ్రమ్మాఁకులు శి ♦ లాతలముల్ గిరులున్ హిమస్థలుల్
ద్రోవుగ మండిపోయెవనఁ ♦ బోడిమి వేసఁగి వేడి యిట్టిదం
చేవిధిఁ బల్క శక్యమగు? ♦ నిట్టలపు న్వాలపన్విషంబునే
త్రావిన మందులుం గలవె? ♦ తాఁకె నెడంద సుఖంబు దుఃఖముల్. ౬౧౬

చ॥ అతని మదిం జనించిన స్మ ♦ రాగ్ని దిగంతము దాఁకఁ గాల్పఁగా
వెతల భజించి యెండయును ♦ వేదన గూర్చెను దీనిఁ దోలి ముల్
ఋతువునె డెండియున్న నది ♦ యే డ్తెఱ రా నొడలుం దపింప నీ
ఋతువును కాల్చుచున్నదిది ♦ యెప్పటిదే యని చీఁదటంగొనల్. ౬౧౭

తే॥ దైత్యచంద్ర! మీయాజ్ఞను ♦ తప్పినడవ, ఋతువులెల్లను భయపడి ♦ కొతుకుననుడు
ఋతువులెవ్వియుఁ బనికిరా ♦ విచటనాకుఁ, దటిమి వేయుఁడీభటులార! త్వరగననియె.

చ॥ వలదను నంతలోనె ఋతు ♦ వర్గము ధర్మములెల్లఁ దప్పి యో
గులవలె సర్వసంగములు ♦ గొబ్బున వీడెను దేశమంతయున్
బలుపగు రోగముల్ జనఁ ♦ బంధము వీడి తపస్వి లొందునాఁ
కలియును దప్పిలేని దివి ♦ కై వడి దోఁచె మనంబులోపలన్. ౬౧౮

చ॥ ధరణిని వేడియుం జలియుఁ ♦ దగ్గ దశాస్యశరీరమెల్ల దు
ర్భరముగ నేయిలేక ప్రఖ ♦ రంబుగ మండెడు వహ్నిభంగి నొ
త్తరముగ మండెఁ గాలమది ♦ తార్చుసదొక్కటియో? స్మరాగ్ని ము
మ్మరమగు మంట జ్ఞానమున ♦ మాయును గాకొక దానవాళికో?

ఉ॥ ప్రబ్బిన మబ్బు నాఁ దనరు ♦ రావణుఁ డప్పు బిసంబులన్ రసం
బబ్బిన పూలమాలల హి ♦ మాంబువు చల్లిన లేజివుళ్ళతో
జొబ్బిలు చందనంబు నిడి ♦ చూచియు నోర్వక మేలు గోరువా
రుబ్బున గొబ్బునం బఱచి ♦ యౌషధి నాథుని పట్టితెండనన్. ౬౨౦

చ॥ అలుకయె శీలమై తగు ద ♦ శాస్య పురంబు పయిఁ భయంబునం
బొలయక యవ్వలం దొలఁగి ♦ పోవు నిశాకరుఁ గాంచి రక్కసుల్.
పిలుచుచు నున్నవాఁ డసుర ♦ వీర వరేణ్యుఁడు రావణుండు నీ
వలుకక రమ్మలెమ్మన హృ ♦ దబ్జము ఝల్లన లేచె మెల్లనన్. ౬౨

శా॥ శంకం బొందుచు వెన్నెలల్ పరవు నా ♦ సంద్రంబుపై నిల్చి తా
సంకోచించుచు గుంద్రనఁ వదలి ముఁ ♦ శాత్రవ్యుచే నొచ్చువాఁ
డంకాపొంకముతోడఁ దగ్గ యదనఁ ♦ దఁకించు చందాన నే
ణాంకుం డప్పుడు దోఁచె రావణునకున్ ♦ యామ్యేశు తోయంబునన్. ౬౩

ఉ॥ అంబరవీథి వచ్చి కిర ♦ ణావళి పర్వఁగఁ జంద్రుఁడొప్పె మో
హాంబుధి మున్గు నాతఁడు శ ♦ శాంకుని దూషణసేయుచుండ ఖ్యా
రాంబుధిఁ బవ్వళించిన ము ♦ రారి తటిం బరికించి దైత్యరా
డ్డంబర జీవము ల్గొనఁ గ ♦ డంగి విధించు సుదర్శనం బనన్. ౬౪

మ॥ తన పుట్టింటనె చెంతనుండు సుధ మో ♦ దం బారఁగాఁ ద్రావి చ
ల్లన వ్యాపించిన చంద్రు వెన్నెలలు, క ♦ ల్కం బాటి రక్తాక్షుఁ డై
జనిత భ్రూకుటి ఫాలభాగుఁడగు దో ♦ షాచార భూజానికిన్
దనరెన్ వహ్నిఁ గరంగు వెండిఁబయిఁ జిం ♦ దం బోయు చందంబునన్.

శా॥ భూరిప్రాభవమై రమాలలితమై ♦ పుణ్యంబు నిండారు కై
దార శ్రీమిథిలేశు నల్లుఁడగు సీ ♦ తానాథు సౌందర్య పా
థోరాశిన్ వినినంతనే కడచె సం ♦ తోషంబు మాఁఁజించె ర
క్షోరాట్చంద్రము నద్ది మానితు రిపు ♦ శ్లోకంబు చందంబునన్. ౬౬

ఉ॥ శూరులు ధర్మరాజు మది ♦ స్రుక్కఁ దపింపఁగఁజేయు రావణుం
, డారభటించి నా తెలఁపు ♦ నారసి చల్లని చంద్రుఁడెమ్మెనన్
గ్రూరవిషంబు గ్రక్కు- పెను ♦ కోఱలఁ గల్గిన క్రౌంచువఁటి యా
సూరుని దోడితెచ్చిన ప ♦ సుల్ బలుశుంఠలు వారలేరనన్. ౬౭

ఉ॥ సేవకు లంగముల్ ప్రిదిలి ♦ శీర్ణతనొంద వడంకుచుం బ్రభూ!
దేవరయాజ్ఞ లేని యెరుఁ ♦ దెచ్చుట పల్కఁగఁ బోలునేమి? రా
జీవ హితుండు తేరిపయిఁ ♦ జెందక రాఁడిటు క్రూరచేష్టలన్
మైవడి నేఁచు నాతఁడు వి ♦ మానయుతుండగు చంద్రుఁడే యనన్. ౭౦

చ॥ పరిణతి సేరసంబయిన - భామలపొందున కిచ్చగించి సం
బరపడు కోడెకాంద్రు వల ♦ వంతల నొంపు మనోగదంబు నె

ప్పరుసునఁ గాననట్టి సుర ♦ వైరి కులేశుఁడు కాల్చుచుండు వై
ఖరిని గ్రహించి శీతకరుఁ ♦ గాంచి దయామతి తోఁప నిట్లనున్. ౬౨౯

శా॥ నక్షత్రేశ! కృశించితేమి? కడు వి ♦ న్నంబోయి యున్నాఁడ వీ
వక్షీణవ్యథ నొందెదే? మటిఁగెదే? ♦ యంగంబు కందయ్యె మీ
నాక్షీ సీతను నన్నుపోలె విని యి ♦ ట్లాదట మదిం బొందితే?
యాక్షేపింపక నన్నుగావ నెవర ♦ య్యా! యున్నవా రీయిలన్?. ౬౩౦

మ॥ నిరహం బేఁచఁగ బుద్ధిచే నణఁచు స ♦ ద్విద్వాంసులుంగల్గరే?
దొరయ న్నాదగు జీవపాళికిని మృ ♦ త్యు!ప్రాయమై యున్న యా
తరుణీకైరవయుక్త పద్మసునకుం ♦ దథ్యంబుగా నోడి యి
క్కురుసుం బొంది కృశింప గెల్పు గొనెదే ♦ యీమోఁద? జై వాతృకా! ౬౩౧

తే॥ అనుచు నలఁతనుపొంది రే♦యినిశేశాంకుఁ, దొలఁచి పగలును ప్రొద్దును♦కలుగుఁగాక
యనినయంతనె రేయియు♦హరియుఁదొలఁగె, పగలుసూర్యుండుఁదోఁచిర♦ప్పట్టునందు

మ॥ క్రతుకుండంబునఁ బోయు నేయివలె బం ♦ 'గారంపుఁదీవల్వలెఁ
తత ఖద్యోత మయూఖము ల్పురవఁ బ ♦ ద్మంబుల్ ప్రకాశించెఁ ద
త్క్రతుకుండాగ్నిని పోలి కల్వలు మహా ♦ ద్రవ్యంబులంబొఁది యు
ద్ధతిఁ గొన్నాళ్లకె రిక్తుఁడౌ వెడఁగు చం ♦ దంబండె నప్పట్టునన్. ౬౩౩

చ॥ ప్రతత మయూఖ భూషణుఁడు ♦ పద్మహితుండొక ప్రక్క లేవఁగా
మతి బిడియంబు నూని జిగి ♦ మూసి వడంకుచుఁ గ్రుంకె యామినీ
పతి యొకవంక యామినియుఁ ♦ బజ్జనె యేగెను సార్వ భౌము నా
నతిఁ జరియించు చిన్న నర ♦ నాథుని చందము నొఁది యయ్యెడన్. ౬౩౪

తే॥ రాక్షస స్త్రీలు రేయి భ ♦ ర్తలను చేరి, పొలయలుక వీడి పుష్ప శ♦య్యలఁ బరుండి
కలల యందును కౌఁగిలి ♦ కడపకుండి, త్వరితగతి రేయి పోవుట ♦ యెఱుఁగరైరి.

తే॥ తెల్ల వాటిన నడురేయి ♦ వల్ల భులును, తొలఁగిచనఁ దృప్తినొందని ♦ చెలువలపుడు
విరియు కలువలు తేనెను ♦ వెలుచు రీతి, బాష్పములు గార్చిరా రేయి♦పగలెయగుట.

క॥ కొందఱు శయ్యలపైఁ దరు, బృందముఁ జుట్టిన ప్రవాళ ♦ వీరుధములన
గ్రొందలిరు చేతులన మగ, లం దగిలిచికొంచు నిద్ర ♦ లం బడి రచలన్. ౬౩౨

తే॥ కల్లు కడవల మూఁగిన♦గండుఁదేంట్లు,నడికి రేయి వింతగఁ బొద్దు♦ పొడుచు వెఱుఁగ
కుండ నిద్రించె మత్త వే ♦ దండ చయము, ప్రొగుఁబోతుల కరణి ని ♦ద్రాళులయ్యె.

తే॥ కలఁగుచుండు ప్రోషిత భర్తృ ♦ కల మొగంబు, ఎోలె దీపంబు లన్నియు♦నోలిమండు
చుండి తైలఁబు కొఱఁతలే ♦ కుండియు జిగి, తగ్గి వెలవెల వాఱుచుఁ ♦ గగ్గుచుండె.

తే॥ వేకువను వికసించెడు ♦ విరిదళములు, బ్రొద్దు పుట్టియు విప్పును ♦ పొందకుండె
నెజ్జలందు నిద్రించెడు ♦ చెలుల నేత్ర, పద్మములు వికాసములేక ♦ పరఁగు పగిది.౬౮౦

తే॥ పవటియందును నిద్రింపఁ ♦ దివ్వురువారు, కనులఁ దెఱవరు గావునఁ ♦ గళుకుఁగనులు
బిచ్చమిడని లోభుల యింటి_వీదితలుపు, లెపుడుమూయఁ బడెడు తీరు_నెనసియుండె

తే॥ ఒక్క_రేయి యెల్ల వియోగ_మోర్వరాక, వంత గుందు జక్క_వలు రా_వణుని కరుణ
నంతరమున సుఖించు భాగ్యంబు నొంది, చెఱను విడివడు నరులట్లు ♦ చెలఁగుచుండె

తే॥ నడుమనేర్పడు నాజ్ఞ చే ♦ నాఁడు విభుఁడు, తోలఁగ వికసింప కుండెడు_తొగలఁజేరి
యళులు గౌరవకార్యముల్_నలుపకుండు, ధనులఁ జేరు గాయకు లట్లు_దైన్య మొందె

తే॥ అర్క_కిరణముల్ రత్న గవాక్షములను,తూఱి మేల్కొల్ప నిద్రచేఁ ♦దూఁగి లేచు
చెలులు జ్ఞానంబుచే నిజ ♦ స్థితి నెఱుఁగక, కఱచు నజ్ఞు లవలె మూర్ఖ♦గరిమ నుండ్రి

తే॥ అసురనేతృ నాజ్ఞాబల ♦ మరయలేక, దినఫలంబులఁ దెలుపు జ్యో ♦ తిష్క_సమితి
జాములం దెల్పుకోళ్లున♦ జ్ఞానదశను,మలఁగి తమకార్యములఁ దాఱు♦మాఱుగుడిచె.

తే॥ ఇట్లులోక విపర్యయ ♦ మెనయుచుండ, దైత్యవిభుఁడు రవింగని ♦ తనమనంబు
నిష్పచేఁ గాల్చుచున్న యా♦నిష్క_రుణుఁడు, చంద్రుఁడే యగుననిపల్క_♦సరసవారు.

తే॥ చంద్రుఁడీతండు గాఁడు ప ♦ చ్చని గుఱాల, తేరుగల వేఁడివెలుఁగగుఁ♦దివిరియితఁడు
కాల్చునేగాని చల్లని ♦ కైరవాప్తు, కరణిఁ జల్లదనంబును ♦ కాంచఁడనిరి. ౬౮౭

తే॥ కొమ్మలంగల్గు కాటుక♦కొండఁబోలు,దైత్యవిభుఁడు క్రూరుని నూరుఁ♦దటిమువై చి
సాగరధ్వనిఁ దొలఁగించి ♦ సంజవేళ, వెలయులేఁజందురుని వేగ ♦ పిలువ్రుఁ డనియె.

తే॥ అశనివంటి పల్కు_విని హో ♦ డశకళాప్ర, పూర్ణుఁడగు చంద్రుఁడప్పుడే ♦ శీర్ణుఁడగుచు
విదియ జాబిల్లియై మింట ♦ వెలసె; దుష్ట, శాసనంబన నిట్టిదే ♦ జగతియందు. ౬౮౯

తే॥ అసురపతి కాంచియిదిబడ♦ బాగ్నియేమొ?,ధరణిమోచు శేషుని విష♦దంష్ట్రియేమొ?
కాక నాపైన దొడ్డయ ♦ ల్క_ను వహించి, సంజయే కత్తిగొని యిట్టు♦ జరుగఁబోలు.

తే॥ పాలకడలి మధ్యమున నీ ♦ పద్మవైరి, మొలచినట్టి వేళనె హాలా ♦ హలము కంఠ
మందుధరియించుహారుఁడువీఁ♦డంతకం టెఱ,గ్రూరవిషమనియేయుంచు♦కొనియెఁదలను

తే॥ అతికరాళ విషంబున్న ♦ యహులయందు, పెద్దదని పిన్నదని రూప ♦ భేదమేల?
పెద్దచంద్రుఁడేపిన్నయై♦పిడుగువోలె,మిడుకు ల్రింగునప్పటికంటెఁ♦జెడఁగలేదు.౬౯౦

తే॥ చాలుమానిసి నన్నిట్లు ♦ చంపువాఁడు, లోకములఁ గాల్పఁడంచుఁబ♦ల్కుటలుతగునె?
ద్యుమణియేమేలు వీనిని ♦ త్రోవ్రుఁడింక, గుబులుకొను నిరులిప్డు క ♦ న్గొంద మనియె.

తే॥ అపుడు సర్వంకషంబయి ♦ యంధతమము, సురుఁడులను గొనివస్తువ్రుల్ ♦ చూడ నగుచు

హార్యముల నసంఖ్యాక దీ♦పాళులొప్ప, గాఢముగఁగ్రమ్మె దెసలెల్లఁ ♦ గానఁబడక.

ఉ॥ అక్షయవస్తు తత్త్వమది ♦ యూహ్యులచేఁ దగనాలకించి య
క్షయమొంది జ్ఞానమను ♦ చక్షువువిప్పని గ్రుడ్డివాని దు
ర్లక్షణ నిష్కృపా హృదయ ♦ రంగముకంటె మహాంధకారమే
సక్షమునందు తక్కువని ♦ పల్కఁగఁగ్రమ్మె ధరాతలంబునన్. ౬౫

ఉ॥ చీఁకటియక్ష జముండదటు ♦ చెంది జగంబులు నిండి యందుపై
నాకస మంటఁగాఁబెరిఁగి ♦ యంతట సత్కృపవీడి మ్రింగ నీ
లోకములెల్ల వ్యర్థముగ ♦ లొగ్గడియై నశియించునంచు లోఁ
గైకొనకేట్లుతోడుగొనఁ - గంఠ విషంబు హరుండు క్రక్కెనో? ౬౬

చ॥ హరుఁడు గ్రసించినట్టి హల - హాలము నందిది లొంగియుండునే?
ధరణిని స్వర్గముక్ రసనఁ - బాఁకుచు లేహనముం బొనర్చు భీ
కర విలయాగ్ని మెండుకొని - కర్కశ రీతి నెదుర్చు చండ దు
ర్దరళము మ్రింగి నల్లనయి - క్రాలినదీ తిమిరంబు చెల్లరే!. ౬౭

చ॥ శరములు నగ్నియుంజొరఁగఁ - జాలని సాంద్రతమంబు లోన నొం
టరినయి కుందు నా కుటఁగ - టక్ బయిమేఘముఁబోప్ప సాటికం
బొరయని విద్రుమంపు లత - పొందిక లే యెడనీరుకాయలం
దిరముగఁ దాల్చి చంద్రుఁగొని - దీపము నా వెలుఁగొందఁ జూచితే. ౬౮

చ॥ చతురతఁ బూని చూపుఁ జొరఁ - జాలని చీఁకటిలోనఁ గుండలాల్
వితముగఁదాల్చి నల్లనగు - వేణికతో నొక చంద్రబింబ మీ
తతిఁ గనవచ్చుచున్నదిది - తన్మయరీతిని గల్గుభ్రాంతియో?
సుతనుఁడు క్రొత్తచందురుఁడొ? - సుందరమీ సవ దృశ్యమేదియో? ౬౯

చ॥ ఉరమును పూర్తిగా నలమి - యుబ్బు పయోధరముల్ పిఱుందులున్
మురువగు బంధురంబు నడు - ముం గనరావు నిజంబు తక్కుసుం
దర తరుణాంగముల్ గని ము - దంబు గడించితి నిద్దిమెల్లఁగా
గరగరికైన కాంతయయి - గట్టిగ నామది నున్నదే చుమీ. ౭౦

చ॥ మునుపె సమస్త లోకముల ♦ ముగ్ధలఁ గాంచితి నిట్టి రూపముం
గనివిని యుండలేదు మఱి ♦ గల్గునె యిట్టిది వేఱొకండు? క
ల్గిన దని చూపువారెవరు ♦ లేరిట నాచెలియల్ వచించు మా
రుని తురగం బపుష్పమగు ♦ రోపము నిక్కువ మామె యీమెయే. ౭౧

ఉ॥ ఏఁ గొను కామవేదన స ♦ హింపదు దీనిని రోసి తెచ్చెస
న్నిఁగని చెల్లె శూర్పణఖ ♦ యిందొక భేదము సేయఁ బూనునే?

వేగుచు నున్న నాకడకు ♦ వే చనుదెంచిన సుందరాంగి ముఁ
దాఁ గనినట్టిదేమొ? విశ ♦ దంబుగఁ దెల్పిన కాఁ దలంచుచున్. ౬౬౨

తే॥ పిలుచుకొని రండనుచుఁ ద్వార ♦ విభుఁడు పలుక, నసుర లేగిపిల్చిన యంత ♦ నతనికులము
దుంపతోఁ ద్రెంపఁ బుట్టిన ♦ ధూర్తరాలు, మరునికాఁకతో నచటికిఁ ♦ దెరలి వచ్చె.

ఉ॥ కల్లలు నిండు మానసము ♦ కంజె భయంకర రీతిఁ గ్రాలు నా
చెల్లలిఁ గాంచి దైత్యకుల ♦ శేఖరుఁ డీఁటెలఁ బోలి కాటుకన్
సల్లలితంబుగా నిడిన ♦ చక్కులతోడ మయూరి పోల్కి స్త్రీ
తల్లజ కానవచ్చునది ♦ ధారణి జాతయె? యన్న దైత్యయున్. ౬౬౨

శా॥ చెందమ్మిన్ హసియించు నేత్రములతోఁ ♦ జెల్వొందుఁ గెమ్మోమ్మితో
నందంబై తగు దీర్ఘ బాహువులతో ♦ చక్కాసి న కంబుతోఁ
బొందంగోరు విశాలమా నురముతోఁ ♦ బొల్చైన నీలాద్రి యన్
చందం బొందిన ధన్వి యాతఁడె ఘన ♦ శ్యాముండు రాముండనన్. ౬౬౩

మ॥ తరుణీ రూపము నాకుఁ గానఁబడఁగాఁ ♦ దన్వంగి! నీకేదియో
పురుషాకారము గానవచ్చె ననుచుం ♦ బొంకాడుచున్నావె? య
చ్చెరువయ్యెన్ మనయొద్దనే మనుజు లీ ♦ జిత్తుల్ ప్రసారింతురే?
యురగగ్రశేష్ఠుని యొద్దనే యెలుక మా ♦ యోపాయముల్ సాగునే? ౬౬౪

చ॥ అనవుడు నుల్కి యామెయను ♦ నన్న! మహీజ పయిం హృదబ్జముం
జొనిపితి వంత మోహమతిఁ ♦ జొక్కితి కావున నెద్ది గాంచినన్
వనితగ నీకుఁ గానఁబడు ♦ వై ఖరినై జము నీమనంబునం
బనుపడు కాంతయే యిపుడు ♦ భ్రాంతిని యెల్లెడఁ దోఁచు నావుడున్.

చ॥ చెలియల! ముమ్మరంపు వల ♦ చే నని పల్కితి వొప్పకొంటి నీ
వల రఘువల్లభున్ గనెడు ♦ నగ్గలపుం బనియేమి? యన్న నా
పొలఁతియు వాఁడు నాకు నుడి ♦ వోవని దుఃఖము గల్గఁ జేయుటన్
మలఁగుదు నాఁటనుండి యవ ♦ మానము నోర్వఁజేఁ గదా యనెన్.

చ॥ నిజమెకదా! యటంచు రజ ♦ నీచర నాథుఁడు చూచి నామనో
రుజ కిఁక నేదిమందు? నను ♦ క్రూరుఁడు మారుఁడు వేఁచుచున్నవాఁ
డజితుఁడె యన్న శూర్పణఖ ♦ యన్న! కుమారిలనేల పోయి భూ
మిజఁ గొని తెచ్చుకొమ్మిటు భ్ర ♦ మింపఁగ నేటికి సంచుఁ బల్కుచున్.

తే॥ వెడల రావణుఁ డొడలెల్ల ♦ నుడికి తెలివి, నందకుండ మూర్ఛను పొంద ♦ నచటివారు
వడఁకి రింకను మనుగడ ♦ వఱలుకతన, మరణమందఁడు నిర్జర ♦ మర్దనుండు. ౬౬౦

రావణుండు శశికాంత శిలాపుంటపుబు చేరుట.

తే॥ చచ్చివాతఁడు బ్రబికిన ♦ చందమొండి, తెలివిసంది యందున్న దై ♦ తేయులఁ గని
పితుకు పాలట్లు సీరు ద్ర ♦ ఏంచునట్టి, చంద్రకాంతమండప మొండు ♦ సలుపుఁ డనియె.

తే॥ మయుఁడుసనుఁ దెంపియూపితా ♦మహుఁడుసిగ్గు, పడఁగ నూహించి శిల్పంబు ♦పరిఢవిల్ల
వేయి కంబముల్ నడుమను ♦ వెలయునట్లు, మేటి రత్నమండపము ని ♦ర్మించె నపుడు.

తే॥ కాలమున కనువయి చంద్ర ♦కాంతి లేక, చెమ్మ గ్రమ్మెను నెలతాల ♦ చేత మోఁదఁ
గ్రిందఁ గప్పి తెమ్మెర కిటి ♦కీల నుంచి, యాంగ్రిమూఁకుల యుద్యాన ♦మేర్పఱించె. 323

తే॥ స్వర్ణమణిమయ కాంతుల ♦ జాలువాఱు, దీపములు చీఁకటులఁ దోల ♦ దేవసతుల
నగల కాంతులు ప్రక్కల ♦ సాగసునింప, వచ్చె నసురేంద్రుఁ డమ్మండ ♦పంబుచూడ.

తే॥ పెక్కు కోట్ల చీఁకట్లొగిఁ ♦ బేర్చినట్లు, గలిగియున్నను చెలువల ♦ చలువ గలుగు
బహు తథాస్యసుధాంశు బిం ♦బంబు లచట, వెలయు కతన నా చీఁకట్లు ♦ విరిసిపోయె.

తే॥ క్ష్మోణి నిల్చిన కల్పక ♦ జ్యోతి రంగ, తరుమహోద్యతిఁ గేరు ర ♦త్నముల శోభ
వలనఁ జీఁకటి మాసె ది ♦ వాకరుంబు, పోయియును రేయి కాదయ్యె ♦ భూరికాంతి.

తే॥ అవయవంబులు నివశత్వ ♦మంది తన్నె, యటకుఁ గొనివచ్చు చేష్టల ♦ నరయలేక
పూర్వభవ వాంఛ తజ్జన్మ ♦మునను పడయు, రహిని నూత్నస్థితిం బొందె ♦ రావణుండు.

తే॥ జగముఁజల్లఁజేయఁగఁగోరి ♦జలధికిదిగు, మొగులుగములపోల్కిఁ దేంట్లు ♦ముసరుచున్న
పసిఁడి తరువుల చివుళ్ళులఁ ♦ బ్రసవములను, పచ్చు పానుపుపైఁజేరెఁ ♦బంక్తిముఖుఁడు

తే॥ అందు మదనుండు తనకు ద ♦శాస్యుఁ బట్టి, యెందుగాఁబెట్ట నమృతంబు ♦ విధినివెడలి
యసువు లొసఁగు నేరుపరి మం ♦దానిలుండు, కోమల కోప్పుల విరితావిఁ ♦గూడివచ్చె

ఆ॥ కాపురించు నింటఁ ♦గాల సర్పము చేరు, పగిది వచ్చు మంద ♦ పవనుఁ గాంచి
కోప చండరక్త ♦ ఘూర్ణ నేత్రుండఁయు, సేవకులను పిలిచి ♦ చీఁదఁబొగొని. 330

ఆ॥ పొంగి కూప జలము ♦ భువనంబులను ముంచి, నట్లు నన్ను పననుఁ ♦ డలఁచె నిటకు
నేలవచ్చె నాజ్ఞ ♦ నెనయకే? నానిని, పట్టి తెండటంచుఁ ♦ బదరి పలికె. 331

తే॥ వారు వాయుదేవుని గొని ♦నచ్చు నంతఁ, బండ్లు గొఱుకు చుఱకమి మంద ♦పవనమునకు
మేలి గుణమేల యీవన ♦ మీరలిట్టి, తగవు నొంది దానిని తిట్టఁ ♦ దగవె? యనుడు.

తే॥ వాయుదేవుని కోపించి ♦ ఫలములేమ, సీతకృప నొందనేని ప ♦ రేతరాజు
చేరుఁ గానఁ గష్ట నిముక్తి ♦ చెప్పుఁ గలుగు, ననుఁగుమంత్రులఁబిలుఁడని ♦ యాజ్ఞచేసె.

క॥ వారలు పిలిచిన వెంటనె, వారణములఁ బల్లకీల ♦ వారువములఁ బెఁ
దేరుల నెక్కి భుగిం దివి, వారలు శంకింప వచ్చి ♦ వ్రాలిగి పెలుచఁ. 332

రావణుఁడు మారీచుఁ గాన నేగుట

క॥ వచ్చిన మంత్రులతోఁ దగఁ, జెచ్చెర యోచించి తెలివి ♦ చెడి మారీచుం
డచ్చుగఁ దప మొనరించెడు, నచ్చటికి దశాస్యుఁ డరిగి ♦ యతనిం గాంచెన్. ౬౮౫

తే॥ పంకి వదనుఁడు రాఁగాంచి ♦ భయము వలన, వడఁకి కొంకుచు నెదురేగి ♦ వానిఁదోడి
తెచ్చి మర్యాద గావించి ♦ తెలచి యతని, వదనమునఁ జూడ్కి నిల్పి తాఁ ♦ బలికెనిట్లు

తే॥ కల్ప వృక్షంబు నీడను ♦ కాంక్షఁ దిరుగు, నింద్రునకు యమునకు నోట ♦ యెదుగునట్లు
పాలనము సేయు దేవ! యీ ♦ వనికిఁ బేద, కిరణి నరుదుగ వచ్చిన ♦ కార్యమేది? ౬౮౭

చ॥ అనవ్రడు రాఁగఁ దగ్గ యవి ♦ యైనవి ప్రాణముతోడ నుండియుం
బనవెడఁ గీర్తితోఁ బరువు ♦ మాసెను వేల్పులఁగాంచి యింక సి
గ్గునఁ దల వంపఁగా వలసె ♦ ఘోరతరంబగు నింద నేటికిఁ
మనుజులవల్ల వచ్చె నిఁక ♦ మానము లోనది యెట్లు చెప్పుదున్? ౬౮౮

చ॥ బలయుతులైన మానవులు ♦ బాహుమదంబున ఖడ్గమూని య
మ్మ్మలుచలు నీదు కోడలికి ♦ ముక్కు సెవుల్ మొదలంటఁ గోసి రి
ట్లలవిన నిందకంజె ఘన ♦ మా నపదూజు మటొండు గల్గునే?
యిలను ప్రసిద్ధమైన మన ♦ యిద్దఱి యన్యాయ శీలముల్ చెడఁ. ౬౮౯

చ॥ ఒక మనుజుండు చేత ధను ♦ వ్రూని రుపా విపరీత చిత్తుఁడై
యకట! నిశాచరావళుల ♦ మాయువు మ్రింగి ఖరాదుల్ సుర
ప్రకర జయేందిరా కచభ ♦ రంబు గ్రసించిన యూసరాదుల్
గకవికి చేసి చంపె నఁట ♦ గా మన జన్మము లేల కాల్పనే?

ఉ॥ కాఁక యడంప లేక మది ♦ గాసిలి దూపిలుచున్న నేను నా
కాఁక యడంగ నీచులను ♦ గ్రచ్చటఁ జంపఁగ సాటికామి య
ట్లూఁకువ నేయకుంటిఁ దమ ♦ యొద్ద వసించు మడంతి మిన్నఁ గొం
చాఁక నడంచి నిందను న ♦ యంబునఁ ద్రోవఁ దలంచి వచ్చితిన్. ౬౯౦

చ॥ అని దనుజేంద్రుఁడాడఁ గొడు ♦ పగ్గిని గాల్చి దిటన్ శ్రవంబులం
జొనిపిన యట్లుగాఁగ మది ♦ స్రుక్కి యిసే యని యూశ దొడ్డదే
యని విలయంబు తప్పదని ♦ హావడిరా యని యోటలేక యి
ట్లని వచియించె నాతఁడు న ♦ యంబున మేను మనంబు కంపిలన్. ౬౯౧

ఉ॥ ఆయువు నొల్ల వేమి? మతి ♦ సక్కట పంకము నందు ద్రొక్కితే?
యీ యపమార్గ మిట్లు వడి ♦ నెవ్వరు నీకనుకూలశత్రులై
తీయని పల్కులం గఱపి ♦ తీర్చిరి? నీ తలవ్రాతయే చుమీ
వేయఁగ నేల? యేను బలు ♦ వీఱిడి నై నను మేలు సెప్పెదన్. ౬౯౨

ఉ॥ త్రెంచిన చేతులం దలలఁ ♦ ద్రిక్కటి చేతుల నందికొంచు హో
మాంచిత కుండమందిడి యు ♦ మాధిపుఁగూర్చి యనేకవత్సరాల్
కొంచక నిద్ర యోగిరము ♦ గోరక చేసి తపంబు సంపదం
గాంచితి లోకనింద గొని ♦ కాంచఁగ శక్యమె యిట్టి సంపదల్? ౬౯

ఉ॥ పాపగుణంబుచేన? మఱి ♦ పావనమైన గుణంబుచేతనా?
యీపగిదిం దపంబు ఫలి ♦ యింప సు సంపద నీవ్ర పొందుటల్?
కోపము మాని పల్క- మిది ♦ క్రూరగుణంబున నొంది తేమి? యి
ట్లేపునఁ గీడు చేసికొని ♦ యెల్ల నశింపఁ దలంపు గొంటివే?. ౬౪

చ॥ దుడుకున మిత్రరాజ్యమును ♦ దొడ్డ యొనర్చిన, ధర్మ మార్గముల్
చెడ వలపక్షమూని సభ ♦ చేసిన, మోసముతో గృహస్థుల
గొడవల నొంచి తత్క-సుమ ♦ కోమలులం జెఱ గొన్న, ధర్మమే
మడియఁగఁ జేయు; నెవ్వరిల ♦ మాఁడక నిచ్చిరి దుష్ట వర్తనుల్? ౬౬

ఉ॥ నాక విభుం డహల్య వల ♦ నం బడరాని యసహ్య దేహమున్
జేకొనె నింద్రుఁ బోలిన ప్ర ♦ సిద్ధు లీకెందఱో కామపీడచేఁ
గైకొనినారు చేటులు ని ♦ కంబుగ లక్ష్మిని పోలి యెందఱో
నీకు సతుల్ గలారు వగ ♦ నెక్కొన నీ మతి మాసె నేమగ్ర?. ౬౨

ఉ॥ కాదని పూనితేని చెడు ♦ కావలయున్ గడు దూఱు గాక వే
ఱేదియుఁ గాంచలేవ యెల ♦ యించి ఫలంబును పొందితేనియున్
సాదుల శాప సన్నిభ పృ ♦ షత్క-ములన్ రఘురామ భూవరుం
డే దమియించు నీదయిన ♦ యిద్ధ బలంబు కులంబు సర్వమున్. ౬౮

ఉ॥ నీదగు సేనకంకెఁ గడు ♦ నేర్పున లావున మేటి యంచు సం
పాదితకీర్తి మోచిన య ♦ వారణ సైన్యము తోడ నాఖరున్
మేదినిఁగూల్చె నొక్క-ఁడె ని ♦ మేషము లోన, సమస్త దైత్యులన్
మోదముతో వధింప మదిఁ ♦ బూనిన వాఁడది నీ వెఱుంగవో?. ౭౯

ఉ॥ రావణ! నీయనుంగుల వి ♦ రాధునకంకెను శూరుఁడున్నె? వాఁ
డేవగ రామ బాణ హతి ♦ నీల్గె నెఱుంగవె? యింక నే విధిం
బోవఁగ వచ్చు నంచు మదిఁ ♦ బ్రుంగుచు నుండుఁ జెడంగనేల? నే
వే విధములో వచించినను ♦ వీనుల కెక్క- దిదేమి తెల్వియో? ౮౦

చ॥ మడిసిరి నిన్ను మించిన స ♦ మానులు దైత్యులు చావఁగోరి చే
సెడి పనిచేయఁ బూనకుము ♦ చేసిన నాయువు మాయు టబ్రమే?

పుడమి మఱెంద ఱెందఱొ ప్ర ♦ పూర్ణ బలంబున నేలినారు పెఁ
దుడుకులు చేసి భూస్థలిని ♦ త్రుంగని వారలఁ బల్కఁ- మొక్కఁరిఁ. 206

శా॥ తమ్ముండైన సుబాహువుఁ జనని దో ♦ ర్దండ ప్రభావుండు నా
కమ్మిం గూర్చినదాది డైత్యబలముల్ ♦ గగ్గోలుగా వారి నా
మమ్మ ల్వెన్నపుడెల్ల నామనము కం ♦ పంబొందుఁ గాఁబట్టి యే
నిమ్మార్గంబునఁ గుందుచుందు దనుజా ♦ ధీశా! పరీక్షించితే? 207

తే॥ భువిఁ జరాచరములు నిల్కఁ ♦ పొందవనుచు, నిజము దెలిసితి మనుచేంద్ర! నీవు దుష్ట
చేష్టలను మాని యున్నట్టి ♦ శ్రేష్ఠమైన, సంపదలఁ బొందు నామాట ♦ చక్కఁనినుము

మ॥ అన డైత్యేంద్రుఁడు శంభుఁ దారగిరి లీ ♦ లాంకంబుగా నొక్కఁచే
మొనయం దాల్చిన నాబలంబు చులుకం ♦ బోనాడుచుఁ మర్త్యు నా
కక్కొని నాముందఱ నొప్పవాఁడనుచు వీఁ ♦ కం బల్కఁచున్నాఁడవా?
యనుచుఁ భ్రూకుటి భీకరంబుగను మా ♦ యావిఁ విలోకించుచుఁ.

చ॥ నడచిన కార్యమింతయు మ ♦ నంబున నెంచవు నామనస్థితిఁ
బెడిసి పడంగఁ దిట్టితిని ♦ వీకునఁ జెల్లెలి ముక్కుఁగోయు నా
దుడుకరుల న్నుతించితివి ♦ దోసము నొందని వారలంచు నీ
బుడి బుడి మాటలఁ సయిఁపఁ ♦ బోలునొకో మఱినీవ చెప్పుమా?

మారీచుఁడు రావణునకు నీతి కఱపుట

ఉ॥ అని లంకేశుఁడు కోపియై పలుకు ప ♦ ల్కాలించి మారీచుఁ డిం
కను తాఁబల్కిన మండి దూఁకునని య ♦ ల్కంబోక తానిట్లనుఁ
నను కోపింపఁగ లేదు నిన్నును భవ ♦ న్నందఁ భవద్వంశముఁ
ఘన కోపంబునఁ బ్రుంగఁ జూచితి వపా ♦ ఖ్యం దాల్తువే నీతలఁ?. 208

ఉ॥ ఎక్కడుమన్న భార్గవుని ♦ యేడ్తెఱఁ గ్రుంగఁగఁ వంచుశై లముం
బెక్కువ రాట్నభఁ వితిచి ♦ వేర్చిన శైలము నెంచి చూడ నీ
వెక్కటి నెత్తినట్టి పర ♦ మేశ్వరు శైలమె? మేరు శైలమే?
మిక్కిలి యూకసం బొరయ ♦ మీటిన వింధ్యమె? నీవ చెప్పుమా?. 209

ఉ॥ కానవు రామునత్త్వమును ♦ కాంచి వచించిన నా సయోక్తులఁ
వీనులఁ జొన్పవుఁ జెడెదు ♦ వీరవరేణ్యుఁడు కేలఁ జాపముఁ
బూనక మున్నె ప్రాణములు ♦ పోవుట నిక్కము మూర్ఖ బుద్ధిచే
జానకిఁ గాంతఁగాఁ దలఁతు ♦ జానుగ రాక్షస పాప రూపమా. 210

ఉ॥ చుట్టలతోడ సంయమనిఁ ♦ జొచ్చుట నిక్కువమంచుఁ దప్పెటం
గొట్టిన రీతి గుండియలు ♦ గోడుగఁ బాడుగఁ గొట్టుకొంట నీ

పట్టునఁ గానవేమి? విష ♦ పానముచేసెడు వారిఁ గాంచి యు
స్పట్టున నున్న వారదియు ♦ భావ్యమెయంచు వచింపఁ బోలునే?. ౭౦౯

ఉ॥ భూపకుమారకుం బ్రియము ♦ పొందుగఁ గౌశిక మూని మెచ్చి నా
గోపమనైన దివ్య విశి ♦ ఖోత్కర మిచ్చెఁ దదస్త్రజాలముల్
లోపము లేని కోపమున ♦ లోఁగొనఁ జాలు క్షణంబులోన స
ప్తోపరిలోకముల్ మహిమ ♦ నున్నతి నొందిన యా త్రిమూర్తుల. ౭౧౦

చ॥ అనిత బలంబునం జయము ♦ నందిన యర్జును వేయి చేతుల
సమితిని త్రుంచి కూలిచిన ♦ క్షత్రియ భీకరు జామదగ్న్య చా
పమును జగంబు జేయఁగ ♦ వంచిన రాము నమోఘబాహు స
త్త్వము మన చేతులం గలదె? ♦ తత్త్వమెఱుంగక మాటలాడెదే? ౭౧౧

ఉ॥ కామవిషంబు దేహమును - గాసిలఁజేయఁగ బుద్ధిమాలి నీ
వీమెయి దుష్టవాక్కువచి - యించితి చేటును దెచ్చు నాయనా!
మామను నీకులంబునకు - మాన్యతఁ గూర్చెడువాఁడ నీతలం
పోమక యడ్డు పల్కెదని - యుగ్రత నొందక వీడు మీ పనిన్. ౭౧౨

ఉ॥ నీచపథంబు మాను రఘు - నేతృబలంబు దలంపుమన్న మా
రీచుఁ దిరస్కరించి వల - రెక్కొకను రావణుఁ డిట్లు పల్కెనో
యీ! చతురాగ్రగణ్య! జన ♦ యిత్రి వధించిన మానిసీనికిఁ
జోచితరీతి జంకు నిను - శూరుఁడవంచుఁ దలంపఁ జెల్లునే? ౭౧౩

ఉ॥ దిక్కరు లొగ్గి డాఁగికొన - దివ్యులు నిల్కడఁ దక్కి పాఱి లో
స్రుక్కఁగ ధూమధామముగఁ - జుమ్మలు చుట్ట దివంబుఁ గాల్చి పే
రుక్కున ముజ్జగంబుల మ - హోన్నతి నాజ్ఞలఁ జెల్లనిచ్చు నే
నెక్కడ? తుచ్ఛులౌ మనుజు - లెక్కడ? నన్ను జయించుటేడనో? ౭౧౪

చ॥ త్రిజగము లందు నన్నెదురు - ధీరులు లేరటు గల్గిరేని నా
భుజముల తీఁటవో సడుతు - మోదము దీనికి మించి కల్గునే?
గుజగుజ పోక నాముదలఁ - గూర్చెడు మంత్రుల ధర్మపద్ధతుల్
నిజముగ దాఁటిపోవుటయు - నీతియె? చెప్పిన యట్లు చేయవో? ౭౧౫

ఉ॥ త్రోసి తొలంగి పోయినను ♦ ద్రోవక నీశిర ముత్తరించి నా
యాసను నేనె పూర్తిగ ర ♦ యంబునఁ గాంచెదఁ గాక మాన మ
న్నాస వహించితేని బదు ♦ లాడక ప్రాణము గోలుపోక యు
ల్లాసముతోడ నాదగు త ♦ లంపు ఫలింపఁగ నిల్వుమా యనన్: ౭౧౬

చ॥ కరఁగిన రాగిపైఁ జిలుకు ♦ కంబుకణంబన స్రుక్కిక్రుంగి ట
క్కరియగు తాటకేయుఁ డెద ♦ గర్వము నిండిన వారు నాశముం
బొరయుట నిక్కువంబు తమ ♦ పొందఁగఁ గోరిన కార్యమెల్ల నా
గరువము చేతనే ఫలము ♦ గాంచెద మంచుఁ దలంతు రిమ్ముగన్. ౭౧౭

ఉ॥ నీపని చూచి యే నిచట - నిక్కపు సంస్థితి చెప్పఁ బూనితిన్
నాపని గాంచి యే భయము - నం బడి పల్కఁగ లేదు నాశమే
చేపడువేళ మంచియును - చెడ్డఁగఁ దోఁచుట నిక్కమల్ప బు
ద్ధీ! పనియేమి సత్వరము - తెల్పుము యంచు వచింప నుబ్బునన్. ౭౧౮

చ॥ కవ్వఁగిలి గొంచు రావణుఁడు - కాక తొలంగఁగ నోయి మామ! నేఁ
దివిరి యసంగు నస్త్రముసఁ - బ్రెళ్లగుటకంటెను రాము తూపుచే
భువిఁ బడుటెన్న భాగ్యమని - పూనితి మందసమీర వైరమున్
దవిలిచి నట్టి సీతను ము - దంబుగ నాకు నొసంగుమా యనన్. ౭౧౯

తే॥ సిగ్గు చెడఁగఁ దపోవనిఁ - జేరి మున్ను, రామ దివ్యాస్త్రవితతిచే - రాక్షసులును
సోదరుఁడు చావ భయమున - సురిఁగి పాఱి, వచ్చినట్టి నేనిప్పుడే - పని యొనర్తు? ౭౨౦

చ॥ అని మరణంబు నోటమియు ♦ నప్పుడ పొందిన యట్లు తాటకా
తనయుఁడు పల్క- రావణుఁడు ♦ తత్తఱ నిట్లనుఁ జింతయేల? నీ
జననిని చంపు దుర్జనుని ♦ చంపఁగ నాయిత మైతి మేటి వం
చనమున సీతఁగైకొనుచె ♦ సమ్మత మిప్పటి కార్యమా ననన్. ౭౨౧

చ॥ యెనుకను పోవ్రుచేమి? బల ♦ వీరుని రాముని సుందరిం దురం
బున విజయంబు నంది కొను ♦ పోడిమి మెచ్చగుఁ గాక వంచనన్
గొనుటది యెల్లి దంబుగద ♦ ఘోరరణంబున నీ పరాక్రమం
బును వెలయింపుమా యశము ♦ భూమిని నింపుమ యన్న నవ్వుచున్.

తే॥ వారల జయింప నేనలు - వలయునేమి?, ప్రమితచంద్రహాసముచాలు-వారుమడియుఁ
దెఱువయునుచచ్చుఁగాన నా- తెఱఁగువీడి, మాయఁగైకొందమనిదైత్య-మల్లుఁడనుడు

మ॥ ఇనవంశోత్తము దారఁ దాఁకుటకు ము - న్నే వీని మూర్ధంబు లా
తని బాణంబులఁ ద్రెవ్వకున్నె? యనునా - తత్త్వంబు యోచింప నా
కును తద్భూమికి నేగి క్రమ్మఱుడు ల - గ్గుం గల్గునో? కల్గదో?
ఘనమా నావిధి యెట్టిదో? యనుచుఁదాఁ - గర్తవ్య మూహించుచున్.

మారీచుండు మాయా కురంగమై చనుట

తే॥ ఆజ్ఞ యేమని మారీచుఁ - డడుగ దైత్య, విభుఁడు బంగారు జింకవై - వెడలి సీత
యాస పడఁ జేయుమని పల్క - నతఁడు నోయె, వింశతిభుజుండు వెడలెను - వేఱుత్రోవ.

తే॥ మునుపు రామబాణబలంబు-గనుటవలనఁ, దానుగాఁగాకప్రభునిప్రో♦త్సాహమునను
జింకరూపొంది పోవఁ ద- చ్చిత్తవృత్తి, యెట్టులునొ్నె?యూహించియు-నెఱుఁగుటరిది.

క॥ కల బంధువులను చావం, గల వీరులఁ దలఁచి కొంకి ♦ కళవళపడుచుఁ
మిలు విషజలములఁ దెరలెడు, లలిఁ దెరలుచు మేనువడఁక ♦ లావతి క్రుంగున్. 228

తే॥ మునిమఖంబును చెఱుపంగఁ - బోవునాఁటి, నుండిశోకించి నిలుకడ - నొందలేక
మూఁడవ తడవ మరణింపఁ - బూనిరాముఁ, జేరె సింగంపుగుహ దంతి-చేరునట్లు.229

క॥ మెఱపులు భువిదివిఁ దోఁపఁగఁ, బొరి నభిమానంబులేని - భూరిమయంబౌ
హరిణాకృతిఁ గొనిసీతా, హరిణాక్షి చరించుతావు - నరయుచుఁబోయెన్. 230

తే॥ జింకలను గన్నవారలు - జింకకంటి, నరయుబంగరు జింకసొ - రరసి యెడఁద
లంటులేని వేశ్యల చూపు-లనెడివలలఁ, బడినవడువునఁబడ జింక-వచ్చె నటకు. 230

తే॥ అసదు లే నడు మల్లల - నాడుచుండ, శ్రమను నడచుచు మృదులహ- స్తంబులనెడు
కోయఁబడనిపుష్పములతో-ఁగుసుమచయము,గోయుచుండెజానకియటఁ-గూర్మితోడ

తే॥ తలఁపఁ దరమయ్యెఁగాని చం - దంపురూపు, చెన్నటులునిద్రలోఁగాంచి-రన్నపగిదిఁ
నెన్నరాని దుఃఖములొంద - నున్న సీత, గాంచె నచ్చెరువంది బం - గారు జింక.

మ॥ దశకంఠుండును వాని జీవితము ను - ద్యద్భోగ భాగ్యంబులుఁ
నశియింపం దజియాట ధర్మము ప్రస - న్నత్వంబు కా నుండుటఁ
విశదప్రేక్షణ సీత మున్నెపుడుఁ బ్ర - థ్వం గాన కున్నట్టి రూ
పశరీరంబుల నొప్పు జింకను మదిఁ - వాంఛించెఁ దా బేలయై.

క॥ తరళాక్షి ముదురు టాసను, హరిణంబును పట్టి యీయ - నడిగెద ననుచుం
ద్వరపడి పూవులు చిందఁగఁ, బరువున రాఘవుని కడకు - వచ్చి నయమునై. 231

తే॥ కాళ్లు చెవులును మాణిక్య - కాంతి గలిగి, మేను బంగరు చాయయై - మెఱుఁగుచేత
గగనము వెలుంగఁ జేసెడి - సొగసు గులుకు, లేడిగలదు కాంతురు రండు -లీలననఁగ.

క॥ సీత యిటుపలుక నది యే, జాతిది యటువంటిలేడి - జగమునఁ గలదే?
భ్రాంతి యని తలఁపకెంతయు, నేతేరఁ దలంచె రాముఁ - డింతి పిఱుందన్ 232

ఆ॥ సీతయాస గొనిన - చేష్టచే నాజింక, యెల్లబోటి గామి - యెఱుఁగకుండ
వెడలఁ దలఁచుచున్న - విమలాత్మ రాముని, లక్ష్మణంబుగాంచి - లక్ష్మణుండు. 233

లక్ష్మణుఁడది రాక్షస మాయ యనుట

క॥ కరచరణంబులు వాలము, నరుదగు రత్నములఁబోలి - హేమాంగంబౌ
హరిణంబు గలదె ధరణిని, సురవైరుల మాయయనుచుఁ - జూచెద ననుజున్.234

కll రాముండిట్లను లక్ష్మణ!, భూమిని పలుకోట్లు రూప - ములు పలుతీరుల్
నేమమున సకలమెఱుఁగఁగ, లేమిటు లననేల? నింత ♦ లేదపఁదగునే?. 23౯

తే॥ ఏమితలఁచి తొకేరీతి ♦ నెనయుచుండు, నవయవంబుల సూటిగా♦నరయుదేని
సూక్ష్మభేదముల్ దెలియుట♦చూడలేవె?, యేడుపై ఁడిహింసలుపుట్టు♦ నెఱుఁగవేమి?

తే॥ లెక్కలేని ప్రాణులలోన ♦ నొక్కతీరు, నొక్కయంతంబు లేదను ♦ చుండు నంత
మీరు మాటాడుచుండ బం ♦గారు జింక, దూరమేగునొ యని సీత ♦ తొట్రుపడియె.

చ॥ అటువలెఁ దత్తఱిల్లు జన ♦ కాత్మజ చిత్తమెఱింగి రాముఁ డం
తటఁ గుటిలాలకా! పడుము ♦ తక్కక కాంతమ యంచు నేగ సం
కటమున లక్ష్మణుండు వెను ♦ కం జన దాఁటఁగ రాని దయ్యమై
తటుకున వచ్చి యెగ్గొట్టుదుట ♦ దంభముతోఁ గనుపట్టె లేటియున్. 2౮౭

ఉ॥ తమ్మునె కాంచు జింకఁ గని ♦ తామరసాక్షిరొ! దీనిఁ జూడఁ జి
త్తమ్మున నేమియుం బలుక ♦ దాకొన దిప్పుడి మంచిదే యనెన్
వమ్మగు నేమి? దేవతల ♦ ప్రార్థనముల్ సుకృతమ్ము శేషత
ల్పమ్మును వీడి యీధరణి ♦ భారము దీర్పఁ దలంచి వచ్చుటల్. 2౮౩

ఉ॥ దీనిని చూడు వత్స! యిది ♦ దేనిని పోలును? ధాత్రి సాటియే
గానము ముత్తెమట్లు రద ♦ కాంతులు గమ్మును శాడ్వలంబుపై
నానెడు నాల్క మించు దొర ♦ యం దగు దేహము మేలి హేమముఁ
బోనిది మచ్చలెన్నఁ గవి ♦ పుత్త్రుని జోతి నధఃకరించెడిన్. 2౮౪

ఉ॥ ఈ హరిణంబుఁ దేటి కను ♦ నింతులకున్ మగవారి కింత సం
దేహము లేక డెందములు ♦ దీనిపయిం జొరఁ బాఱకుండునే?
యీహలు లేచుచున్ మిడుత ♦ లేపుడు దీపముఁ జేరు పోలిక
దోహలమందుచున్ వడిగ ♦ దొర్లుచుఁ బోవుచునుంటఁ జూచితే? 2౮౫

ఆ॥ అన్న యట్లు పలుక ♦ నాజింకఁ గని యిది, మంచి గాదటంచు ♦ మదినెఱింగి
తమ్ముడఁనియె దీనఁ ♦ దనరు ఫలంబేమి?, మరలి చనుట యింక ♦ మంచిదనుచు.

ఉ॥ లక్ష్మణుఁ డిట్లు పల్క శుభ ♦ లక్షణ లక్షిత సీత, యీ లస
ల్లక్ష్మము లొప్పు లేడిఁ బది ♦ లంబుగఁ బట్టి యెసంగఁ జూప జి
త్తక్ష్మలులై న సోదరుల ♦ భావము లూర నయోధ్య కేగి యో
సూక్ష్మమతీ! విరామముల ♦ సొంపుగ నాడుకొసంగ నిమ్మగున్. 2౮౭

చ॥ అనవుడు నల్లె తెత్తు ననుఁ ♦ నంత విచక్షణ దక్షుఁడైన ల
క్ష్మణుఁడు వచించు నార్య! యది ♦ కర్బుర మాయ దురాత్మలైన యా

దనుజులు ధర్మపద్ధతిని ♦ తప్పి చరింతురు వారి మాయలం
దున నిదియొక్కఁ డనుచుఁ ♦ దుట్టతుదం దెలియం గలారనక్. 2రర

ఉ॥ తమ్మున కన్న యిట్టులను ♦ దైత్యుల మాయయె యైన మేలె యొ
క్కమ్మునఁ గూల్చి వచ్చెద ర ♦ యమ్మునఁ బట్టిన ధర్మముఁ ఫలం
బిమ్మగఁ గాంచు నిక్కమగు ♦ నేణమయెని గ్రహించితెత్తు రెం
టమ్మన కేమియుం జెడుగు ♦ డాయదు నీవ తలంపుమా యనన్. 2రర

ఉ॥ దీనిని మున్నుగాఁ బనిపి ♦ దీని పిఱిందన నిల్చువార లే
వైనము వారలో? మఱియు ♦ వారల మోసములెట్టివో? యిటుల్
దీనిని పంప నేలొకొ? మ ♦ దిం దలపోయ నశక్యమయ్యె దు
ర్మానులు రోయు వేట కొల ♦ మాత్రమ కా దగచాట్ల నిచ్చునాఁ. 2ఱం

చ॥ దనుజులు వైరులంచు బహు ♦ ధర్మవిదూరులె యంచు మాయలం
బనుపడు వారలంచుఁ దగఁ ♦ బల్కుచుఁ బూను వ్రతంబు వీడఁగా
జనములు నవ్వరేమి? యిటు ♦ జంకుట ల్వత్కుల ధర్మమేమి? యా
ట్లును బలు మంచిదే యగు ని ♦ లోలత యేలని రాముఁ డాడఁగన్. 2ఱం

ఉ॥ డాసిన కార్యముల్ తగ నె ♦ డంద విచారణచేసి చేత యు
ద్ధాసిత రీతిఁ గాలు రఘు ♦ వర్య! మృగంబు పిఱిందఁ బట్టి రా
కాసులు నున్న మచ్చర వి ♦ ఘుర్ణ వారల యుక్కడంతు నా
శ్వాసము చెందుఁ డీ రది ని ♦ జంబగు లేడియయేని తెచ్చెదన్. 2ఱఅ

మ॥ అని సౌమిత్రి వచించుచుండ నమృతం ♦ బంగారఁగా నొల్కు ప
ల్కున ముద్దై తగు చిల్కలోలె వదరెం ♦ గొంచించుచున్ సీత యి
ట్లనువానించుచుఁ బట్టి యీయరు గదా ♦ యంచున్ విమోదంబుతోఁ
గనులన్ ముత్తెము లట్లు బాష్పకణముల్ ♦ గ్రమ్మన్ వెసన్ గ్రమ్మఁగన్.

రాముఁడు మాయా హరిణము వెంట నంటుట.

చ॥ చనవు మెయిం గనర్గొనుచు ♦ సాగిన జానకిఁ గాంచి రాఘవుం
డను సనుజా! కురంగమిపు ♦ డయ్యలవేఁకికి నేనె నెవ్వఁడిం
గొని చనుదెంతు నిచ్చటనె ♦ కూరిమితో సతిఁ గాచియుండు మం
చు నిశిత బాణముల్ ధనువు ♦ సొంపుగఁ దాల్చిచనెన్ వడిన్ వడిన్. 2ఱర

తే॥ మున్ను వేల్మిఁ జెఱుపవచ్చు ♦ మువ్వురంచు, తప్పిపోయిన ♦ వాఁడని తలఁతు వీని
మొగిని గమనింపు మని కేలు ♦ మోడ్చి పలికి, లక్ష్మణుఁడు పర్ణశాల వె♦ల్పలనె నిల్చె.

తే॥ అరసి లక్ష్మణుఁ డనుమాట ♦ నాదరమునఁ, గొనక జానకి కై కొన్న ♦ కోపమునకు
మందహాసంబు గొని మటు ♦ మాయజింక, వెంబడించెను సుందర ♦ వీరవరుఁడు.

ఉ॥ నేలను నిల్చుఁ జింక మెఱ ♦ నిక్కుఁ జివుక్కున దాఁటు నింగికిన్
లీలను నేలఁ ద్రవ్వు ఖుర ♦ ళించిన తీరున దూఁకు డాయుఁ బెన్
గాలి మనంబు వేగిరము ♦ గాఁ జను రీతికిఁ గ్రొత్తమార్గము
వ్వేళను నేర్చుఁ బాదములు ♦ పేరురముం దగులంగఁ బర్విడున్. ౭౫౮

ఉ॥ చాఁచుచు నెత్తి యాభువన ♦ జాలముఁ గొల్చిన పాదసత్త్వమున్
బూఁచి వచింప వేఱొక య - పూర్వ భగోళము గల్గునేమి? తా
నేఁచఁగ నేగినంత వడి - నేగెను జింకయు నింతమాత్రమే
తోఁచును నాఁటి వేగమున - తోరము దెల్ప నశక్యమెరికిన్. ౭౫౯

తే॥ కొండలెక్కు మేఘంబులఁ - గ్రుంకువెంటఁ, జేర దూరమేగుచు తాను - సింప డాయు
నిలిచి యున్నట్టె కనఁబడి - తొలఁగిపోవు, పైఁడి యాన వేల్పుల మది - పాఱు నట్లు.

చ॥ తొడఁగిన దొక్కచోట్టె తుదిని - దోఁచిన దొక్కటి యయ్యె మున్నె తి
మ్ముఁడు తలపోసినట్టి తలఁపుల్ తగ నామదిఁ దోఁచియున్న ని
క్కడ కిటుదాను వట్టిశ్రమఁ - గర్బుర మాయలఁ జిక్కిపొందితిన్
దడయఁగ నేల కో సడము - దం బొనరించుట మేలు చూడఁగన్. ౭౬౦

తే॥ వీఁడు మాయావి చేపడు ♦ వాఁడు కాఁడు, చెండు టే కార్యమనుచు సంసిద్ధుఁడై స
రాము మది నెఱిఁగిన వాఁడు ♦ రయము మీఱ, మాయ నెగిరెను నింగిని ♦ మఱుఁగుపడఁగ

తే॥ రాముఁడాక్షణమందె చ ♦ క్రంబు రహిం స, మోఘశర మొండు సంధించి ♦ మోసగాఁడు
పోవు చోటికి వెంటాడి ♦ పోరిగొనుమని, నారి తెగ దీసి పఱపె ప ♦ న్నారసంబు. ౭౬౨

తే॥ ఆ శరంబు మాయావి ఱొ ♦ మ్మంటఁ దాఁకెఁ, దాఁకినంత నోరు దెఱచి ♦ దశదశలను
దాఁటెడిన లక్ష్మణా! యంచుఁ ♦ దద్ద యఱచి, ప్రాణములువీడి మారీచుఁ ♦ డవనిఁగూలె

తే॥ నిక్కువపు రూపమునసోఁకు ♦ నీల్గఁగాంచి, తమ్ముఁడలఁచినయాతఁడు జాణ ♦ తారకముగ
వెంట వచ్చునతఁడు ప్రోడ ♦ వేయునేల, ప్రాణసముఁడు నేర్పరి యని ♦ హర్ష మొందె.

తే॥ దిక్కులదరంగ నఱచుచుఁ ♦ దీఱె కూలు, నీచు దేహంబు నచ్చట ♦ నిలిచిచూచి
మున్ను కౌశిక యాగంబు ♦ పూని చెఱుప, నరుగుదెంచు మారీచుఁడే ♦ యని యెఱింగె

తే॥ శరముఁ దాఁకు మున్ననాఁటఁగ ♦ శ్రమమునొంది, మడియుచోదైత్యుఁడొనరించు ♦ మాయ
నాదు కంఠంబుతో లక్ష్మ ♦ ణాయటంచుఁ, బిలిచె నదివిని మైథిలి ♦ వెలఁగునేమొ?

[యందు

చ॥ పిలుపు నిజంబు కాదనుచు ♦ వీఁటెఁడి దైత్యుఁడు పల్కెనంచు సున్
డెలిసిని నాకు హెచ్చరిక ♦ దెల్పిన తమ్ముఁడెఱింగి తెల్పఁగా

నలమట వీడి సీత హృద ♦ యంబున నూఱట చెందు నంచుఁ దాఁ
దెలిసి యొకింత నెమ్మది గ ♦ దించె మదిఁ రఘురాముఁ డయ్యెడ. 218

ఉ॥ చావఁదలంచి నచ్చిన ని ♦ శాచరుఁ డీతఁడు గాఁడు మద్గళా
రావము లోలెఁ గూసిన ది ♦ రావము నందు తలంచిచూడ న
శ్రావహా మొండుఁ గల్గు నది ♦ యారటపెట్టక మున్నె వెన్కకుం
బోవ్రుట మంచిదంచుఁ దల ♦ పోసి బిగాసుఁ జనఁగఁ గ్రమ్మఁ జెన్. 219

ఆ. జటాయు మోక్షణ పటలము. (౨౨౦)

తే॥ రాముఁడట్లు మారీచుని ♦ నామ మడఁచి, వడిగ వచ్చుచు నుండంగఁ ♦ బర్ణశాల
నున్న సీత యూ దీనపు ♦ టులివు విన్న, యంత దిగులునఁ గళవళ ♦ మందె మదిని.

తే॥ పరభృతంబు వృక్షము నుండి ♦ పదరి జాఱి, పడిన వడువునఁ బుడమిని ♦ పడుచులేచి
కడుపు చెయివెట్టి కలఁచిన ♦ కరణిగాఁగ, విభ్రమము నొంది పలపించె ♦ వివిధగతుల

తే॥ ఏల యజ్ఞానమునఁ బట్టి ♦ యిమ్మఱటంచుఁ, గోరి యీజీవితము చెడఁ ♦ గొట్టికొంటి
నేదిగతి? ముందు వెన్కల ♦ నెఱుఁగనై తి, యేమి చెడుగుల దుర్విధి ♦ యేఁచఁగలదో?

లక్ష్మణుఁడు సీతకు ధైర్యవాక్కులాడుట.

తే॥ వత్స! లక్ష్మణా! సద్గుణ ♦ వార్ధియైన, యన్న రాక్షసమాయచే ♦ నలుగుల పడి
పృథివిఁ దూలె ననుచు నీవు ♦ వినియు నింక, నిచటనే నిలుచుంటివా ♦ యెడఁదఁగొనక

తే॥ అనుడు లక్ష్మణుఁ డిట్లను ♦ నమ్మ! యీ జ, గమున రాముని కంఁపును ♦ కడిమియందు
మించు శూరు లున్నారని ♦ యెంచఁదగునె?, ఆఁడుఁదనమున నరయ కి ♦ ట్లంటి గాక.

క॥ జలధులు నిఖిల జగంబులు, కులశై లము లొక్కటగుచు ♦ ఘోరరణంబున్
జలిపిన రాఘవు బలముం, జలియింపం జేయఁ గలవె? చింతింపు మెదన్. 217

క॥ పుడమియు జలమును వహ్నాయుఁ, గడలును రాఘవుఁడు కినిసి ♦ కాంచెనయేనిన్
పొడియై నీతో పోవనె? తడఁబడి యెవ్వానిగ నతనిఁ ♦ దలఁచితొ తెలియన్. 218

తే॥ రక్కసున కోడి కప్పించి ♦ రామదేవుఁ, డిట్లు పిలుచునె? పిలిచెనే ♦ నెల్ల జగము
లక్ష్మి నిలువునఁ గూలవె? యఖిల జీవు, లింతకే మండి మాఁడిల ♦ యింప కున్నె?

క॥ పలుమాట లేల? దివి భువిఁ, గలవారు నుతించు గరళ ♦ కంస ధరుఁవు ము
క్కలుగా విఱిచిన శ్యామల, జలద నిభు నెదుర్చువారు ♦ జగములఁ గలరే? 222

క॥ పతియే నొవ్వియుఁ బోరయఁడు, హతుఁడగుటా? త్రిభువనంబు ♦ లడఁగవు రవియున్
గతిదప్పఁ డుదధి యింకదు, మతిమాలిన చింత నొంది ♦ మఱుఁగం దగునే? 223

తే॥ ధర్మమున్నది దివ్యులు ♦ తనియఁగలరు, వచ్చు రాముఁడు వై ళంబ ♦ వంత వలదు
చచ్చునపుడు రక్క–సుఁడట్లు ♦ చావుకేఁక, వై చె నదివిని విభ్రాంతి ♦ పడకు తల్లి!
తే॥ అనుడు మిక్కి–లి కోపంబు ♦ నడలు మనము, చంపి నంతటి వేదన ♦ చండ దృష్టి
గలుగు సీత నీ విచ్చట ♦నిలిచి యుంట, నీతిమంతము గాదని ♦ నెట్టనాడి. ౭౮౦

చ॥ ఒకపరి మైత్రి గూర్చికొను ♦ నుత్తము లక్క–ట ప్రాణమైన దాఁ
పక యిడువారు చేనచెడి ♦ ప్రార్థన చేసిన యన్న కోరికం
గకవిక చేయు తమ్ముఁడిఁకఁ ♦ గల్గునె సీవలె? దిక్కు–లేను నా
యకుని తలంచుచుఁ– విడుతు ♦ నగ్నిని జీవము లిప్పుడే వడిన్. ౭౮౧

మ॥ అని చెందమ్మి వనమ్మునై వెదకు చ ♦ క్రాంగిం బలెం గిన్క–మై
ఘన ధూమావృత దావ వహ్ని వెదకం ♦ గాంతారమున్ గూర్చి యే
గిన వై దేహికి నడ్డు వచ్చి వినతిం ♦ గేలోగ్గిచ్చి యో తల్లిరో!
నను మన్నింపు చలంబు వీడుమని దై ♦న్యం బంది తా నిట్లనున్– ౭౮౨

లక్ష్మణుఁడు రాముని కడకేగుట

చ॥ మరణము నొందనేల? యను ♦ మానము మానుము నీప్రతిజ్ఞకుఁ–
వెఱుతు మతేమియుం బలుక ♦ నెక్క–సమున్ ద్యజియించి యిందె యే
మఱుక వసింపుమమ్మ బలు ♦ మాయవిధిం గెలువం గలారమే?
యిరవున నిల్మ సేవకుఁడ ♦ నేగుచునుంటిఁ గలఁక వీడుమా. ౭౮౩

తే॥ అదను గని యాపదలు వచ్చు ♦ నమ్మ!మీరు,ప్రభునియాజ్ఞ నాక్షేపించి ♦పలుకుచుండ
వెనుక నూయి ముందుగ గోయి♦విధమునొంది,మదిఁదపించెదననియేగె♦ముదలనొంది.

చ॥ నిలిచితి నేని యీాయమయు ♦ నిప్పున దూఁకక మానదంచు నే
వెలలితినేని రక్షణము ♦ వీడ మహాపద చెందు నంచుఁ జం
చలుఁ డయి కార్యమేది యని ♦ చానల పల్క–ల కుల్క–యిట్లు రాఁ
బలఁచుట పాడియే యనఁ బ ♦ దంపడి యేమని యందు నన్నకుఁ–. ౭౮౪

ఉ॥ పాడి దలంతు నేని యది ♦ భావ్యము భవ్యము గాని, యీామె యె
గ్గాడి మరించు దీనిఁ గను ♦ లారఁగఁ గాంచుట కంటెఁ గర్మచే
నాడికఁ బుట్టి కొందలము ♦ సందెడు వెంగలి యే మఱేనియుం
జూడక యిచ్చటుఁ– వదలి ♦ నూటిగ నేగుట చాల యుక్తమా

ఉ॥ ఏనిదె పోవుచుంటి నెది ♦ యేని యవాంత్రము వచ్చునేని స
మ్మానిత రీతి నెల్లపుడు ♦ మమ్మ భరించు జటాయు వున్న వాఁ
డానిక వచ్చి త్రోవఁగలఁ ♦డంచును పల్మఱు నెక్క–ఁ జూచుచుఁ–
భానులు వొందుచుం జనె ను ♦ పర్వుల పుణ్యము పండు పండఁగన్. ౭౮౬

రావణుఁడు తాపసియై సీత కడకు వచ్చుట

తే॥ అదను గనిపెట్టి చున్న ద ♦ శ్రాస్యుఁడంత, వంచనముసేయమదినెంచి♦వాటమగు త్రి
డండమును నారలును జడల్ ♦ దాల్చి జనము, గౌరవించు తాపసి రూపు♦కడఁకనందె.

తే॥ కార్శ్యమును మేని బడలిక ♦ గానఁబడఁగఁ, బాట గతిదప్పక నటించు ♦ వాని మాఁడ్క-
వీణవంటి కంఠంబున ♦ వేదములను, స్వరము చెడక పల్క-చు ఘన ♦ సరణి తోఁడ.

చ॥ మెలఁకువఁ బూలు నిచ్చుగతి ♦ మెల్లన నేగెడు వాఁడు భూమిఁ జి
చ్చిలమిన చోటఁ గాలిడిన ♦ యంగముతో నడతెంచు వాఁడు న
గ్గలమగు వేపసం బలము ♦ కాళ్లు కరంబులు గల్గువాఁడు ని
య్యాల జరయ్య వరించుటకు ♦ నేవపడం దగునట్టి వృద్ధతన్. ౭౯౦

చ॥ నలినముఁ బోలు తేట నయ ♦ నమ్మలు కచ్ఛపలీల నింద్రియ
మ్మ్మల యడకమ్మ్మ గూనియును ♦ పొల్పగు జన్నిదమొప్ప నొక్క-ని
శ్చల మునివోలె దైత్యకుల ♦ జాల్మఁ డరుంధతిఁ బోలు జానకీ
నిలయము చేరె దిక్క-లను ♦ నిక్క- కనుంగొని మాటి మాటికిన్. ౭౯౧

క॥ త్రిదశులును భ్రమయునట్లుగఁ, ద్రిదండి యయి రావణుఁడు వి ♦ దేహాతనయ యు
న్నెడసంగని వా తడఁబడఁ, గదిసి యెవరు మీరలనుచుఁ ♦ గడఁకం బలుకన్ ౭౯౨

క॥ సాదగు యోగి యితండని, మోదంబున జనకరాజ♦ పుత్తి యతని న
త్యాదరమునఁ గాంచుచు సుమ్మ, దూదార వచోభిరామ ♦ యెద్దకు వచ్చెన్. ౭౯౩

తే॥మదజలముగాఱునట్లుచె♦మ్మటలుగ్రమ్మఁ,దొలఁకువలపుఁ దైత్యుండు♦తొడవుతొడవు
ప్రణుతి పాత్ర పతివ్రతా ♦ రత్నమైన, సీత సుషిమ సుషమ కనుల్ ♦ చెలఁగఁగాంచె.

తే॥వ్యసనమున వాడియున్నయా♦వామ ముఖము,సురసతీ ముఖంబులకంటె♦సొబగుమెఱసె
తన్ముఖమ్మును చూచి నం ♦ తనె సురారి, రెట్ట లుస్పాంగి కృశియించె ♦ హృదికలంగె

ఉ॥ వాని కనుంగవల్ విఱిసి ♦ పార్థివ పుత్తి మనోజ్ఞకంబునం
దాని ప్రసూన మాఱ్కికము ♦ నాని మదంబునఁ గ్రాలుపుష్పలి
క్పేక్షణివలెఁ బ్రమోదమును ♦ చెందిన వంచు వచింపనేల? య
వ్వాని మనంబువోలె ముద ♦ పాన్నిధి మున్గి తరింప వఱిముల్. ౭౯౫

మ॥ వనజావాసము వీడి భూస్థలికి దీ ♦ ప్యద్రత్న సంకాశమూ
తను వల్లం గొని వచ్చినట్టి చెలి సొం ♦ దర్యంబు వీక్షింప నా
కను లొక్కి-ర్వాది చాలునే? తలఁప బా ♦ క ద్వేషి చందాన నా
కనిమేషస్థితి నొందు నేత్రములు వే ♦ యైనం గనంజాలునే? ౭౯౬

క॥ ఈరమణి తోడి సుఖ మను, వారిధి దాఁటంగఁ దపము - ఫలముగ నజుచేఁ
గూరిన యాయువు చాలునె, సారగు మూఁడు నఱ కోటి - సంవత్సరముల్? ౭౯౪

చ॥ దివిజులు దిజ్మహీశులు త - దీయసతుల్ రజనీ చరావళుల్
తవిలి భయంబునం గొలువఁ - దక్కక యీ భువన త్రయంబు ని
య్యనతియె యేల నేనును న-యోక్తుల నీయమ కాలఁ చూప గా
రవమునఁ జేయఁ బూనుదు శి - రంబున జీవితమే తరింపఁగన్. ౭౯౫

ఉ॥ వేదన తోడి క్లేశమున ♦ వెల్వో యైన ముఖస్థ శోభయే
యీదిపి భూమి గెల్చునన - నించు స్మితంబుఁ గూడియున్నచోఁ
బెదలి మోము గోము గరు - వం బది యెంతగ నొప్పునోకదా?
సోదెగ నీచెలిం దెలుపు - సోదరి కిత్తు సమస్త రాజ్యమున్. ౭౯౬

తే॥ ఇట్టు లవిసితుఁడై మది ♦ నెంచుచున్న, కపటమునిఁగాంచినంతనే ♦ కనులవారిఁ
జేతఁదుడిచికొనుచు దయ ♦ సేయుఁడనుచు, సీత యుపచారవాక్కు- వ ♦చించియంత.

తే॥ డాసినం గని యామె వే ♦ త్రాసనంబు, చూపికూర్చుండుఁడన మాయ ♦ తాపసుండు
జింకతోలు త్రిదండంబు ♦ చెంతనునిచి, కొంచుఁ గేశవాయంచును♦గూరుచుండె ౭౯౭

క॥ వృక్షములు గిరులు మృగములు, పక్షులు భయమంది వడఁకి ♦ పాఱ దెసల కా
రాక్షస వరుఁగాంచి హరిణు, లక్షమమునఁజెదరి కొదరి♦యదరుచుఁ దొలఁగెన్. ౭౯౩

తే॥ ఎవరిదీపర్ణ శాల?మీ ♦ రెవ్వ?రిందు, గలుగు మునియెవ్వఁడనిదశ ♦ కంపుఁ డడుగ
నితఁడు వెరవిఁడి యని సీత ♦ యెదఁదలంచి, పలుకఁదొడఁగె మహోదర ♦ భావమెసఁగ.

తే॥ ఓమహాత్మక! కోసల ♦ భూమిపాలు, దశరథేశసుతుఁడు పిన ♦ తల్లికోర్కి-
వెలయఁదమ్ము తోనీయట♦వీస్థలమునఁ,గొఱలుచున్నాఁడతని నెఱుం♦గుదురె?యనిన.

తే॥ ఔనవును వినియున్నాఁడ ♦ నరయలేదు, గంగప్రవహించు కోసలఁ ♦ గంటి నొకట
నరిదియగు కాల మడవిలో♦జరపుచున్న,వారు మీరేరి తనయలో♦పలుక వలతుఁ౯౯౮

చ॥ అనుకపటంపు మౌనికి ధ ♦ రాత్మజ యిట్లను మౌనిచంద్రమా!
అనఘులు సచ్చరిత్రులు మ ♦ హాత్ములు మీవలెనున్న పుణ్యులౌ
మునులయెడ్ల మహోదరము ♦ పూను విదేహ ధరాతలేంద్రుఁడౌ
జనకుని ప్రేమపుత్రి నను ♦ జానకియందురు రాముగేహినిన్ ౭౯౯

తే॥ కఠినపథముల నడచి వి ♦ క్లమముకొంది,నారు వృద్ధులు ద్వంద్వముల్ ♦ పాఱఁదోలఁ
దలఁచినారలు మీరలే ♦ స్థలమునుండి, వచ్చినారన నిట్లురా ♦ వణుఁడుపలికె ౮౦౦

సీ॥ ప్రాయనలవికాని ♦ వరతనుభాసితుఁ, డింద్రునకింద్రుండు ♦ సాంద్రయశుఁడు
బ్రహ్మవంశజుఁడును ♦ స్వర్గమ్ముతోడ స, మస్తలోకములేలు ♦ మహితగుణుఁడు

వేదవేది రజత ♦ పృథ్వీధరము లీలఁ, బెల్లగించిన భుజ ♦ భీమ బలుఁడు
చౌదంతి కొమ్మ్ల వ ♦ క్షమునకుఁ దొడవుగాఁ, బోకుసల్పిన లోక ♦ వీరవరుఁడు
తే॥ అతనివీథి వాకిట నిల్చు ♦ నట్టివారు, వేలుపులెసుఖ్మ్ల యూరామ♦ వీథులందు
తరువులెల్లను కల్పక ♦ తరువులెయగుఁ, గాపురంబౌప్రభునిది లం ♦ కాపురంబు. ౮౦౯

సీ॥ పాదంబులొత్తుట ♦ పాదరక్షలుమోచు, పనులు రంభాదుల ♦ పనులె ముగుద!
అడపక త్తెలు పాఁప ♦ పడఁతుకల్ కాళంజి, గొనువారు గంధర్వ ♦ వనజముఖులు
తన చండశాసన ♦ మున భానుచంద్రముల్, శీలముల్ మార్పడఁ ♦ జెలఁగువారు
ఇంద్రాది దేవత ♦ లెల్లరు తనయింటి, కావలివాండ్రయి ♦ క్రాలువారు
తే॥ నాకమునయందు భూమిని ♦ నాగమందు, గల యపూర్వ వస్తువులెల్లఁ♦ గడమలేక
యుండునాతని నగరాన♦యువతి! యేమి, చెప్పనేర్తును? విభవ మెు♦చ్చెంబులేదు. ౮౧౦
తే॥ అజుఁడొసంగిన యమితాయు♦వందువాఁడు, భవ్యసిచేఁ జంద్రహాసంబు♦ పడసినాఁడు
గ్రహాములంబట్టి చెఱలోనఁ♦గట్టినాఁడు, సకలసద్గుణవంతుండు♦ సన్ను తాంగి!. ౮౧౧
తే॥ మంచినడవడి గలవాఁడు - మహితధర్మ, శాస్త్రవేత్త కందర్పుఁడా - శ్చర్యపడఁగఁ
దగిన పరువంబుగలవాఁడు - తప్పులెన్ని, యజహరాదుల గౌరవ - మడఁచువాఁడు.
తే॥ సకలలోకంబు లందున్న - సన్ను తాంగు, లెందఱోనాని భయగోరి - మ్రొలయువారు
వారికోర్కులఁదాఁ ద్రోచి-వైచి యొక్క-, కాంతఁబ్రేమించి యమ్మెకై - కాచినాఁడు.
తే॥ అతఁడు పాలించు లంకయం - దాసమెయిని, కొంతకాలంబు వసియింపఁ-గోరి చాల
కాలముండి క్రమ్మఱినాఁడ-లోలనేత్ర!,యసుచుఁ బల్కి యీయమ తలం-పరయఁదలఁచె
తే॥ తనువె భారమంచుఁదలంచు - తాపసేంద్ర!, తపసు లార్యులు కోరంగఁ -దగనిహింస
సేయు నసురల నగర వ- సించుచుండ, వలసినంత కారణమేమి - వచ్చెమీకు?. ౮౧౪

చ॥ వనముల నిష్ఠమై ఁదపము - వారకచేసెడివారి చెంతలన్
మొనసి వసింప కార్యజన - పూజ్యులు రాజులు గల్గు చోటులన్
దనిని వహించియుండ కిటు - దర్పితులై బహు దుష్టకార్యముల్
పొనరుచు క్రూరదానవ స - మూహములోఁ బనియేమినిల్వఁగన్?. ౮౧౫

చ॥ అనివచియించు సీతఁగని - యంతటఁగై తవమాని యిట్లు ని
ల్చును మృగనేత్ర! యీరసము - క్రూరపథంబునఁ బోక హింసయున్
దనుజుల యొద్దనుండుమని - తప్పుగ నెంచితి నిర్జరాళికం
బును దనుజుల్ దురాత్ములె?క - డిందిగ యోగ్యులు మమ్మిబోంట్లకున్. ౮౧౬

ఉ॥ రావణుఁడిట్లు పల్క - రఘు ♦ రాముని దేవి తపోధికుల్ సదా
పావనులైన వారు చెడు ♦ పాపులఁ జేరఁగ రాదయంచు మా

యావులు రక్కసుల్ తలఁచి ♦ నట్టి స్వరూపము, దాల్చువారలఁ
భావన లేని దాట నటు ♦ పల్కఁగ నించుక వాఁడు కొంకుచున్. ౮౧౮

ఉ॥ ఈయమ శంకనొందెనని ♦ యెంచుచు దానిని కప్పి పుచ్చఁగాఁ
దోయము మార్చి యిట్టులనుఁ ♦ దోయజనేత! బలిష్ఠులైన దై
త్యేయులు వారికిం బరులు ♦ దెప్పరముల్ పొనరింపకున్నచో
న్యాయము దప్పి లోకముల ♦ కాపద గూర్పరు వారలెన్నఁడున్. ౮౧౯

ఉ॥ ఆమె మనస్థిరత్వము సు ♦ రారి యెఱుంగఁగఁ గోరి యిట్లనన్
భూమిజ యిట్లు పల్కు రఘు ♦ ముఖ్యుఁడు కానల నున్న యప్పుడే
యా మనుజాశనావళుల ♦ నందఱఁబట్టి వధించుఁ బిమ్మటన్
క్షేమము చిత్తశాంతి మని ♦ సింహములు చెండెద రెల్ల కాలమున్. ౮౨౦

ఉ॥ నావుడు రావణుండు సుమ ♦ నస్విని! మర్త్యులు రాక్షసాళికిన్
హావడి గూర్చి కూల్తురన ♦ నోర! శశంబు గజంబుఁ జంపదే?
వావిరి జింక చంపదె య ♦ వారణ ఛీరత వారణ ద్విషున్
జేవచెడన్ ఖగాధిపుని ♦ జిహ్మగముల్ వధియింపవే యసన్. ౮౨౧

తే॥ క్రూర ఖర దూషణాదుల ♦ బారి సమరు, టీరు వినియుండ లేదొ ము ♦ నీంద్ర! యనియె
నాఁడు రామునకైన బ ♦ ళ్ళంబు దలఁచి, వెడలు దుఃఖాశ్రుకణములఁ ♦ దుడిచికొనుచు.

ఉ॥ పుణ్యచరిత్ర! శూరులయి ♦ పొల్చు దినేశ కులేశ ధర్మ నై
పుణ్యముచేత లంకఁగల ♦ పుణ్యజనుల్ నళియింప నడ్డజి
ద్దణ్యులు సజ్జనుల్ క్రమలు ♦ దక్కసుఖించుట నేఁట రేపటన్
నాణ్యము గాఁగ జూచెదరు ♦ న్యాయ మధర్మ తతిన్ జయింపదే?. ౮౨౩

తే॥ చక్కెరయుఁ దేనె యమృతంబు-చిక్కఁగలిపి, పట్టు సీత పల్కఁగ ముద-మందుచున్న
యసుర మనుజులు గెలిచెద - రన్నమాట, లేన సహింపక గరునంపుఁ- గినుకఁ దాల్చె.

చ॥ కినియుచు నొక్కమానవుని - కిట్ట సరిగాక సమర్థులైన యం
దనుజులు గూలిరందువు గ - దా? దశకంధరు బాహు మారుతం
బున నరుఁడొక్క యూఁపునను - బూరుగ దూదియుఁ బోలెఁ దూలి యే
వననిధిఁ గూలువాఁడొ కిస - వచ్చును రేపె వరాంగనామణీ! ౮౨౫

చ॥ చదురులు పల్కుచున్న వన - జాత ముఖీ! విశేకపాణి వేనిగా
నేదఁ దలపోసి యిట్లు వచి - యించితి మేరువు నెత్తఁ గోరిన
ద్రిదివము గూలఁద్రోయఁగ స - రిత్పతి సంక్షుభితంబుసేయ నా
ర్ణవదహను నార్పివేయఁగ ధ - రం దలక్రింపుగఁ జేయ నర్హుఁడా. ౮౨౬

ఉ॥ ఈ కరణిన్ వచించు దను ♦ జేశ్వరుతోఁ నృపపుత్రి పల్కఁనా
నాకవిరోధిఁ బట్టి చర ♦ ణంబులఁ గట్టి యడంచి బందిలో
నూకిన కార్తవీర్యుని య ♦ నూన భుజంబులు వేయి, నొక్కఁ రెం
డే కరముల్ గలట్టి మను ♦ జేంద్ర విరోధియె త్రుంచివేయఁడే?

రావణుఁడు కోపముతో నిజరూపము చూపుట.

ఉ॥ జానకి యిట్లు పల్కఁగ ని ♦ శాచరు కన్నుల విస్ఫులింగముల్
వానగఁ జిందె దిక్కులకుఁ ♦ బర్వ్వ భుజంబు లొక్కొకళ్లొకళ్లతో
నూనిక మోఁదె బొమ్మికమ ♦ లుప్పరమంకెఁ బయోధిరావ మ
ట్లూనికఁ బండ్లుగీఁకె ముని ♦ యూకృతివోయేఁ జలంబు పెంపునన్. ౮౭౮

చ॥ ఇతఁడు తపస్వి గాఁడనుచు ♦ నెంచి కలంక వహించి యెవ్వఁడీ
మతకరియఁచు లోన లవ ♦ మాత్రమెఱుంగ నశక్యమైన దు
స్థితి గొనునట్లు క్రూర విష - జిహ్మగ మల్క ఫణంబు విప్పి వి
ద్రుతగతిఁ బైఁబడం దొడరు - తోపిక నొప్పెద శాస్యుఁడయ్యెడన్. ౮౭౯

మ॥ అనిరోధుండు యముంతుపట్టుకొన స - హ్యంబెంతయున్ లేని జీ
వునిచందంబునఁ గంప మొంది సురిఁగెన్ - భూపుత్రియ-చ్ఛోభయం
బును పోకార్పఁగ నేరఁ బెల్చు? నుడువం - బోనేమి గల్గున్? వెసం
బొనరింపంగ మఱేమియుండునను? తలం - పుంబోవ దేత్రోనకున్ ౮౩౦

మ॥ అమరేంద్రాదులు సేవలంజలుపు బా - హాశ కిసామర్థ్యముల్
తమిసేక్షింపుమ యంచు రావణుఁడు పై - త్యక్రశేణి నిందించెదే
ప్రమదారత్నము గాన మానితిఁగృపా- భావంబునం గానిచో
డెమలంబట్టి కఱుక్కుసం గొఱికి యేఁ - దిందుక రుషాశాంతికిన్. ౮౩౧

మ॥ జలజాతేక్షణ! వంగ కెచ్చిరిలు శీ - ర్షక్రశేణిపై శీర్షకం
బుల చందంబున భక్తిపూర్వకముగాఁ - బొంకంబుగాఁ దాల్తు వే
ల్పుల చెల్వల్ భవదీయ పాదరజముల్ - పోకార్చి సేవింప రం
జిలి పద్మాలుగు లోకముల్ సుఖముమైఁ - జెన్నారఁ బాలింపుమా!. ౮౩౨

సీత రావణుం బదరుట.

శా॥ ఆమాట ల్విని శ్రోత్రయుగ్మకముఁ దా - హస్తంబులన్ మూసి కాం
తామత్తల్లిక సీత, కుర్కురము పూ - తంబౌ హవిర్భాగముం
బ్రేమం గోరిన రీతిఁ బుణ్యచరితన్ - శ్రీరాము సత్పత్ని న
న్నేమన్నావుర దుష్ట! భాలిశ! నరా - ధీ! ద్రోహి! భోఁగాలమే?. ౮౩౩

చ॥ తృణమున నిల్చు కంకణము - తీరగు ప్రాణము కోస మాసమై
గుణవతులైన వారు కుల - కోమల ధర్మములం ద్యజింతురే?
ఫణులను పోలు రాఘవుని - బాణకదంబము నీ శిరంబులం
గణకను త్రుంచుమున్నె బదు - కం దలఁతేని తొలంగి పాఱుమా?. ౮౩౪

తే॥ అనుడు రావణుఁడనుఁ గకు. బ్భ స్థిరదన,కిణము లొప్పు వక్షమున నీ-యినుఁడు వై చు
విశిఖములు కొండపైఁ బడు ♦ విరుల కరణి, వ్యర్థములు గాక యేమేని♦ఫలముగనునె?

ఉ॥ ఓ వరవర్ణినీ! మదనుఁ ♦ డుత్కట బాధలఁ బెట్టుచుండె నా
యీవి కృశింపసాగె నిఁకఁ ♦ బ్రాణము నీయఱచేత నిల్చె న
న్నేవిధినైన గావు మమ ♦ రేశ్వర కాంతలకున్ దురాసదం
బై విలసిల్లు భోగముల ♦ నందుమ యంచుఁ బదంబులం బడెన్. ౮౩౫

తే॥ కత్తిపోటుచేఁ బ్రాణము ♦ ల్గలఁగినట్లు, తనువునుండి జీవంబులు ♦ తరలి నట్లు
లా ర్తినొంది జానకి లక్ష్మ♦ణా! యటంచు, నార్య! యంచు నా క్రందింప♦నయ్యదనున

రావణుఁడు సీతం గొనిపోవుట.

తే॥ తొంటి శాపంబుఁ దలఁచి యా♦ దుష్టదైత్యుఁ, డురుభుజంబుల నానేల♦నొక్కఁ పెట్టఁ
బెల్లగించి సీతను దాఁటి ♦ వెడల నీక, చేతులంజుట్టి రథమునఁ ♦ జేర్చి పెట్టె

తే॥ఉరసుపై భయమునఁజేతు♦లుంచుకొనిన,చెలువతనప్రాణములఁగూడఁ♦దెలియనయ్యె
మట్టితో నామె మెఱుపులో ♦ మఱీఁగిపోయె, రావణుం డాకసంబున ♦ రథముఁదోలె.

తే॥ అనలమునఁబడ్డపూఁగొమ్మ♦యట్లుసీత, వాడుఁదపియించుదొరలును ♦ వనటఁగుందుఁ
ద్రుళ్లిపడి లేచుఁగాలుసే♦తులు విదుర్చు, దిక్కులం జూచు వెఱగొందు♦దిక్కుమాలి

సీ॥ ధర్మమా! యీ యాప ♦ దను తొలఁగింపవే, యిదిగదా రక్షింప ♦ నదను సీకుఁ
బావనివమ్మ గో ♦ దావరీ దేవి! నీ, వేని దెల్పఁగదె యి ♦ య్యెడరు పతికి
వనదైవతములార! వందనములు మీకు, నాస్థితిఁ దెల్పరే ♦ నాథునకు
శైలంబులార! వృ ♦ క్షములార! పిక మయూ, రములార! మృగ నికర ♦ రంబులార!

తే॥ మొగుళ్లులార! మీకును దయ ♦ పుట్టదేమి?, ఓదినేశ! భవత్కులా♦మోదకరుఁడు
రామునకు నీవు చెప్పఁగా ♦ రాదె? నీకు, లక్ష్మణ కియ్యది యొక్క క♦లంకు కాదె?

శా॥ అన్నా! లక్ష్మణ! యాపదల్ తలఁగ రా ♦ వన్నా! గురు జ్ఞాన సం
పన్నా! నిన్నసీతిమ్మఁ బనిపిత్క ♦ మన్నించి వేరమ్మ్మ యా
పన్నక రక్షణ సేయుభారమది నీ ♦ పై నుండెఁగాదే? దురా
త్మున్నీచుం బరిమార్పరే భరత శ ♦ త్రుఘ్నుల్ కృపాపూర్ణులై. ౮౩౭

మ॥ భ్రమ గొన్నావు కలంగినావు సుడియ♦ వత్సంబు గోల్పోయి దుఃఖమునం గుందెడు ధేనువట్లు మిగులం♦ గ్రందిల్లు చున్నావు గా తమి! నీనెంజిలి చూడఁగా నెఱుఁగు మ♦ త్రాపాశ్రుతో నీదు పుణ్యము పెంపారఁగ గొబ్బునం దెలుపవే♦ నాదుష్ట కర్మస్థితిన్. ౮౪3

తే॥ ఎదురుపడు దొనలార! మృ♦గేంద్రులార!, పక్షులార! యీభూమితో♦ వ్రచ్చినన్ను పట్టు నిరువది చేతులు♦ పది శిరములు, బ్రుంగి ధరఁబడఁ గాఁచి న♦ వ్వీదురు గాక.

మ॥ ఉరుదుఃఖంబున సీత యిట్లులన నా♦ యుష్కాలముం గోలుపో వు రహిం బూనిన రావణుండు తరుణీ! పూఁబోణి! సింగారి! చ క్కెర బొమ్మా! నను మానవుల్ గదిసి యా♦ క్షేపించి గెల్వొంది నిన్ వెరవార్చ విడిపించు వారె? యని న♦ వ్వేం జేతులం దట్టుచున్. ౮౪౪

ఉ॥ రావణు పల్కులన్ వినిన♦ రాముని దేవి దురాత్మ! నీచ! మా యీవి మృగంబుఁ బంపి భవ♦ దంతకు రాఘవు దవ్వుచేసియే యీవల నన్ను పట్టితి కు♦ లాపశదా! యనిసేయు తెంపు నీ కావిధినున్నఁదోలకు శ♦ తాంగము నిల్పుము మాట లేటికిన్?. ౮౪౬

ఉ॥ వీరుఁడవై తివేని పెను♦ భీతిని దొంగిలనేల? పంద! నీ వారలు రోషమూనఁగ భ♦ వత్సహజాతకు ముక్కుగోసి యీ తీరున వారిఁజంపు రణ♦ ధీరులు కానన వీథియందె యు న్నారని గాక కుర్కుర గు♦ ణంబున వచ్చితివేల? బాలిశా! ౮౪౮

చ॥ అనుటయు దైత్యుఁడిట్టులను♦ నబ్జముఖీ! విను నన్ను బోఁటికిన్ మనుజులతోడ నాహవము♦ మానక చేసిన నిందరాదె? రు ద్రుని ఘనశైలమెత్తిన యు♦ దూఢ భుజంబులు దొడ్డ న్యూనతం జెనయవె? వంచనమ్మె తగు♦ చెయ్దము మానవపాళి పట్టునన్. ౮౪౯

చ॥ అది విని సీత నిర్దయత♦ నావడి చేసెడి క్రూరదైత్య దు ర్మదులకు శత్రుసమ్ముఖము♦ క్రాలుట లోపము వారితోడ బె ట్టిదపు దురంబు సేఁతయు బి♦ డొంబగు సాధ్వుల మోసగించు టొ ప్పిద మగు నిట్టిపాపులకు♦ వీర్యము మాన మనంగ నున్నదే? ౮౫౦

జటాయువు రావణు నడ్డగించుట

సీ॥ అనునంత దుష్టాత్మ! యరిగెద వెచటికి?, నిలుమంచుఁ గాలాబ్ద - నినద లీల గర్జించి నిప్పులు - గ్రక్కుకన్నులతోడఁ, బిడుగులఁ బోలిన - నుడులతోడ మేరుగిరియె లేచి - మింటఁదిరుగుచున్న, దాయననొప్పు కా - యంబుతోడ శంపాభమా బలి - ష్ఠంపుఁ జంచువు తోడఁ, గొండ కొండయు దాఁకి - పిండిగాఁగ

తే॥ జలధి చెలరేఁగి భూమితోఁ - గలసిపోవ, విలయవాయువుకై వడి - వీచుచున్న
పటుమారుతమునఁదరు-వ్రజము విఱుగ, గరుడుఁడని పుట్టలనుభుజం-గములుచొరఁగ

క॥ ఱెక్కలఁ బుట్టిన కరువలి, నక్కజముగఁ బై కి నెగసి ♦ యాకసమందుం
గ్రిక్కిఱిసి తూలు మృగములు, మక్కెక్కఁగ మిన్ను మిగుల ♦ మూఱుపు చెందన్

క॥ అరదమున ధరణిజం గొని, యురవడి నెట కేగు వాఁడ ♦ వుండు నిలుము నీ
గరువం బడఁచెద నీచా!, తెరువు గలదె నీకుఁ బోవఁ ♦ దేకువ? నసుచున్. ౮౫౨

తే॥ ద్రోహిరావణుఁ దలలతోఁ ♦ ద్రుంపనెంచి, యెఱుకాళ్ళులు మస్తక ♦ మెఱుకుతిక
తోడఁగైలాసగిరి వోలె ♦ దొడ్డ తెల్ల, తనువుతోడ జటాయు వ ♦ త్తటిని వచ్చె.

క॥ బిడ్డా! భయపడకు మనుచు, నడ్డముగా నిలిచి యసుర ♦ నదలించుచు వీఁ
డెడ్డెతనమూని తాఁకం, డొడ్డాడెన యనుచు నుంత ♦ యూఱట పడుచున్. ౮౫౩

చ॥ చెడితివి నీవు బంధులకుఁ ♦ జేటొనరించితి దైత్యనాథ! యీ
పుడమి కుమారి సీత నిటు ♦ మోఱకు బుద్ధిని పట్టి తెచ్చితే?
విడువుము వీడవే నసువు ♦ వీడుట నిక్కము జీవితంబు గో
రెడు జనులెవ్వరేనియుఁ జ ♦ రింతురె యిట్టి కుమార్గ వర్తనన్?. ౮౫౪

క॥ ఖరదూషణాది వీరుల, దురమునఁ బొలియించి పితర ♦ దొరకుఁ దనియ విం
దురవుగఁ బెట్టఁగ నాతఁడు, నసుసముతోఁ గొనుట యెఱుఁగ ♦ వా? యవివేకీ!

తే॥ కోప ఘూర్ణిత మదకరి ♦ కొప్పరింప, శిలలు వైవఁ దలంచితే? చెనఁటి! పట్టి
యేడ? నను చంపుటెడని ♦ యెంచితేమి? విసము మ్రింగియు బ్రదుకును ♦ విశ్వసింతె?

క॥ హరిణములు పులులఁ గాంచిన, కరణిని దిక్పతులు జనులు ♦ కాలుండును దా
శరఫులఁ జూచుచు నుందురు, వెరవేఁకివి నీవు బ్రతుకు ♦ వెంటయుఁ గలదే?

క॥ సుతసోదర సహితముగా, హతమాటకు నింతకంటె ♦ నధికమగు దురా
గతమును కలదే? కుగతికిఁ, గతమిది, యే జన్మమునకుఁ ♦ గలుగవు శుభముల్.

క॥ ఈ నరవరులు త్రిమూర్తుల, లో నగ్రియు లాత్మలగుట ♦ లోకములో నె
వ్వానికిఁ బోల్పఁగ నగు? నిది, మానుగఁ దెలియంగలేక ♦ మత్తుఁడవై తే? ౮౬౦

క॥ అమరులఁ గాచిన నరవరు, కొమరుఁడు కోదండ ధరుఁడు ♦ కోల్తల నడరక్
షమయించుఁ దప్పదీ వీ, యమ విడి పరుగిడుము నేనె ♦ యతనిం జేర్తున్. ౮౬౧

తే॥ బ్రహ్మయిచ్చినయాయువు♦ భర్తుఁడొసఁగు,ఖడ్గమునుమాయమంత్రముల్ ♦కడఁకలెల్ల
సత్యవంతుఁడౌ రాఘవు ♦ సాయకములు,బయలు వెడలు నంతవఱకె♦బలయుతములు

తే॥ అనిన విని దైత్యవల్లభుఁ ♦ డొడలు గఱచి, కనుల నిప్పు లురలఁ జూచి ♦ గ్రద్ద! నీవు

త్రోవ వీడుము కాదేని ♦ యీవు పొగడు, వారిఁ జూపుము తలగిల్లి ♦ వై చు వాఁడ
తే॥ శిత శరాళిచే నీమ్రొమ్మ ♦ చీల్చికొనక- త్వరగఁ దొలఁగుము నిలువకు ♦ తప్తలోహ
గత జలం బది క్రక్కినఁ ♦ గ్రక్కుఁగాక, యీమధురవాణి మీకడ ♦ కింక రాదు.
తే॥ ఇట్లు లసుర పల్కుఁగఁ గోప ♦ మెనుమడించి,సీతఁగనిజటాయువు,తల్లి !చెనఁటియొడలు
ఖండ తుండ ములగు; మహో ♦ క్రందనంబు, వలసు మనవారు లేరను ♦ వంత వలదు.
ఉ॥ కన్నుల నీరు ముత్యముల ♦ కై వడి మ్రొమ్మునఁ,జింద నేడ్వకో
యన్నల రాణి! యూఅడిలి ♦ యూరయు తాలఫలోఘ గుచ్ఛమ
ట్లున్న శిరంబులీ పది స ♦ ముస్నతి మున్నితఁడేలు దిక్కులన్
భిన్నములై విరూపములఁ ♦ బేర్చి పడం గనుమంచు నుగ్రుఁడై. ౮౬౬
చ॥ ఎఱుకల బల్మిచే నశని ♦ యేపుఁగ జావఁ బడంగఁ ద్రోసి య
మ్మొఱుకు తలల్ ధరం జదియ ♦ మోఁదుచు ముక్కునఁ గన్నులూడ్పఁగాఁ
బెఱుగు జటాయు వయ్యసుర ♦ వీరుని తేరిని వీనె లెక్కెముల్
విఱుగఁగఁ దన్ని తొల్దొలుత ♦ వేల్పుల దీవన లందె నత్తెఱ్. ౮౬౭
ఉ॥ ఎన్నఁడు నిట్టి భంగ మెరి ♦ యింపని దైత్యమనంబు దిగ్గన
గన్నులు క్రాఁగు లక్కవలెఁ ♦ గాల్పఱు పొందగ సర్వలోకముల్
క్రన్నన సంచలింప దశ ♦ కంధరుఁ డయ్యడ బిట్టు నవ్వుచుం
బన్నుగ వంచె భ్రూకుటిల ♦ బంధము తోఁ దనదొడ్డచాపమున్
ఉ॥ క్రొన్నెలరేకవంటి నెఱి ♦ కోఱలు దైత్యుఁడు చిత్తజల్లుగాఁ
బన్నిన బాణజాలములఁ ♦ బఱుమరుత్తునఁ గొన్ని దూల్చుచుం
గొన్నిటి గోళ్లతోఁ జఱచెఁ ♦ గొన్నియముండును భీతి నొందఁగా
భిన్నము చేసెఁ జంచువుల ♦ భీమబలుండు జటాయు వయ్యెడన్. ౮౬౯
ఉ॥ క్రూర భుజంగమంబులను ♦ గొబ్బునఁ గైకొన వచ్చు పక్షి రా
డ్డీరుని వోలె గృధ్రపతి ♦ డీకొని రక్కసు బొమ్మిడీకముల్
తేరిపయిం బడం బద హా♦ తిం దొరలించుచుఁ గర్ణ కుండలాల్
పేరిమి డుల్చి పై కెగిరె ♦ వెక్కసముంది సురారి చూడఁగన్. ౮౭౦
చ॥ దనుజుఁడు పట్టరాని బెడి ♦ దంబగు కోపముఁతో బడేను మా
ర్గణముల నాజటాయువు ను ♦ రమ్మున నాటఁగఁ నేసి వెండియున్
ఘన విశిఖమ్ములం దనువు ♦ గాసిలఁ జేయ ఖగేంద్రుఁడప్డు క్రుం
గెన యని వేలుపుల్ మిగుల ♦ ఖేదమునొందిరి పిచ్చలించుచున్. ౮౭౧
ఉ॥ గాయములందునుండి వడిఁ ♦ గాఱెడి శోణిత ధారతోడ న
త్యాయత సత్త్వయుక్తుఁడు జ ♦ టాయువు చూడఁగ ముఖ్య ఖరాద్యసృ

క్తోయధి నుండి తెల్లనగు ♦ తోయదమొండు ద్రవంబు గొంచు నా
ప్యాయనుగా జడిం గురియు ♦ వైనము దోఁచె నభస్థలంబునన్. ౮౭౨

ఉ॥ ఊరుపు పుచ్చి కోపమున ♦ నుగ్రముఖుండయి పక్కఁజేఁడు దే
వారి భుజంబు లిర్వది న ♦ ఖావళి అక్కఁచు దూఁటి ముక్కుతో
వారక తెక్కలం బఱచి ♦ వాని మహోజ్జ్వల తారహార యు
క్తాస్థిర విశాల వక్షమునఁ ♦ ప్రబ్బిన కంకట మంటఁ జించఁగన్. ౮౭౩

చ॥ ఎరియుచు రావణుండు కతి ♦ నేషు శతంబునఁ బక్కఁజేసి పే
రురమును గాఁడ నేసిన ముహూర్తము లోననె చింతనొందు ని
ర్జరులును మోదిలం బులుఁగు ♦ రాయఁడు దైత్యుని వింటినారి ని
బ్బరమునఁ బట్టి లాగెఁ దన ♦ బంధుర చంచువుతో బలంబునన్. ౮౭౪

తే॥ ఈశుతోడఁ గెలాసంబు ♦ నెత్తినట్టి, లావరి శరాసనము నోట ♦ లాగి కొంచు
నింద్ర ధనువుతోఁ దెల్లని ♦ సాంద్రమేఘు, మట్లు వెలసె; నాతని బల♦మరయ వశమె?

మ॥ వెను చూపింపని వక్షముం బొరయు నా ♦ వేగంటిఁ బాఱంగఁ జే
సిన దైత్యేంద్రుని విల్లు శూలిధనువుం ♦ జెండాడు శ్రీరామ చం
ద్రున కుం దండ్రిగ నొప్పి యాజికి సుమి ♦ త్రుంచెడి న పక్షీంద్రుఁ డు
క్కున నోటంగొని కాళ్లతో విఱిచె ది ♦ క్కుల్ చూచి మేల్మెలనన్. ౮౭౬

తే॥లోక కంటకుఁడైన యా ♦ నాకవై రి, విల్లు విఱుగుట గని కోప ♦ వివశుఁడగుచుఁ
ద్రిపుర సంహారకారకో ♦ ద్దీప్తమైన, శరమువంటి శూలమువై చె ♦ జగము వడఁక.

ఉ॥ శూలము తన్ను చంపునని ♦ స్రుక్కక నీడజ రాజు కాంచి నా
మేలిమిఁ జూడుమంచుఁ గడు - మేకొని వక్షముతోడఁ దాఁకఁగా
వేలుపు లిద్ది సాహసము ♦ విస్మయ మంచు వచించి చేతులన్
బోలఁగఁ దట్టి కేఁకలిడి ♦ బోరన నార్చిరి మెచ్చులాడుచున్

చ॥ వెల చెలియింటికిం జనిన ♦ వేదను పోలె, సతీమతల్లి వ
ర్తిలని గృహంబునం దతిథి ♦ బృందమువోలెఁ, బరేశు చింతయే
చెలువము గాఁగ నొప్పు ముని ♦ సింహునిగాంచిన యొప్పులాఁడి చూ
పుల వలెఁ, గ్రమ్మఁజిల్లె వ ♦ డిఁ బోయిన రావణు శూలమత్తఱిన్. ౮౭౮

చ॥ కినుకను వేఱుకై దువును ♦ కేలఁ గొనం గమకించు నంతలో
నన రథచోదకుం జదిపి ♦ నాలుక వెల్వడ మూర్ధ మూడ్చి రా
వణుఁడు కలంగి వందురఁగ ♦ వాని ముఖంబులు రక్తసిక్తమై
మునుఁగఁగ లక్ష్యనుంచి తగు ♦ పోఁడిమితోఁ బయివై చె నాతలన్. ౮౭౯

తే॥ విసరికొట్టిన తలఁగాంచి ♦ వెక్కసమగు, బిడియమును కక్కసంబును ♦ పెనఁగొనంగ
రావణుఁడు దండమునఁ బక్షీ ♦ రాజుఁ గొట్టె, బర్వతమువలె భువిఁ బడెఁ ♦ బక్కజ్రేఁడు.

తే॥ అంతఁ దీక్ష్ణదృష్టియును వె♦న్నంటఁ జాల, నట్టి వేగంబుతోఁ దానె ♦ స్యందనంబు
నడపుకొని పోయె దానవ ♦ నాయకుండు, సీత పుంటిపై నిప్పించు ♦ చెన్ను నొంద.

ఉ॥ ప్రుక్కడి దైత్యుఁ డేగుటయు ♦ భూమిజ దుఃఖముఁగాంచి చెచ్చెర
నిక్కమహోద్ధతిఁ మెఱవ ♦ ణించుచు శోకము నొంద కమ్మ! యీ
టక్కరిఁ గూల్తు నేనని జ ♦ టాయువు దివ్యుల సంతసంబుతో
నెక్కడ కేగెదంచు దను ♦ జేంద్రు శతాంగము నడ్డగించుచున్. 233

చ॥ బలమున వాని దండమును ♦ పట్టి తటాలున లాగివైచి వా
ఁలఁ దన శాత చంచువున ♦ జొ త్తిలఁ బొడ్చి వధించె జీవితం
బులు గొను మృత్యుదేవతయు ♦ భూరిభయంబునఁ గేలుదోయి కం
పిలఁ గొనియెఁ రథం బవల ♦ భిన్నము చేసెఁ దదున్నతుల్ సెడఁ. 232

చ॥ అరదము నుగ్గుచేసి భుజ ♦ హంకృతి మాపి శరాసనంబులఁ
గరముల నూడ్చివైచి రణ ♦ కర్మము సాగక చేసి లోభులం
బొరసిన ద్రవ్యరాశి క్రియఁ ♦ బొల్చు నిషంగములఁ సరాలునఁ
గెరలిపడంగ లాగికొని ♦ కీడ్పడఁ జేసె జటాయు వాలినిఁ. 231

చ॥ చలమున వాని శీర్షములఁ ♦ జక్కఁగ మోఁది శ్రమంబు గూర్చి బా
హులపయి మోమ్మిపై శిత న ♦ ఖోత్కర శక్తిని ఱిక్కి ముక్కుతో
నలిగులిసేయ దైత్యకుల ♦ నాథుఁడు ప్రుక్కుచు విహ్వలించుచున్
నిలిచినఁ గాంచి నీ బలము ♦ నేరుపు నింతయె యంచుఁ గేరఁగఁ. 230

క॥ ఉగ్రుఁడయి దైత్యనాథుఁ డు, దగ్రత హరుఁడిచ్చు చంద్ర ♦ హాసము పెలుచన్
వ్యగ్రమతిఁ బూని వానిని, నిగ్రహమున నేసె విబుధ ♦ నివహము బెదరన్. 229

చ॥ అపజయ మెట్టిదో యెఱుఁగ ♦ నట్టి జటాయువు వృద్ధుఁడౌట మో
హపదము చేరువాఁడగుటఁ ♦ గ్రవ్య భుగీశ్వర చంద్రహాస సం
తపన మహోగ్రతన్ బలము ♦ దక్కఁ సురేంద్రుని వజ్రధారచే
విపుల గరుచ్ఛిదం బయిన ♦ పృథ్వీ ధరం బనఁ గూలె నేలపై. 228

చ॥ ఎఱుకలు త్రుంగి మేదిని ప ♦ యింబడె గృధ్రవిభుండు దేవతల్
పరుగులు వాటి రెచ్చటికో ♦ పార్థివనందన దిక్కులేనిదై
సురిఁగె నటంచుఁ జిత్తముల ♦ శోకము నందిరి తాపసేంద్రు ల
త్తఱిని సువర్ణ పుష్పములు ♦ దండడి రాలెను కంకరాజుపై. 227

ఉ॥ రావణుఁడార్చె వాఁగుర ♦ నొఱంగి దగుల్కొ-ను లేడివోలె భూ
దేవి తనూజ విహ్వలత ♦ దీల్పడె నూర్చె వడంకె నొ చ్చెదుఃఖా
విల త ప్తచి త్తయయి ♦ యూదరువో కొమ త్రుంగిపోవఁగాఁ
దీవియవోలె నేలఁబడి ♦ తేఱక మిక్కి-లి కుంది దూపిలెన్. ౮౯౦

తే॥ నన్ను కాపాడ వచ్చిన ♦ నయగుణుండు, గృధ్రరాజు గతించె ది ♦ క్కె-వ్వరింక
ననుచు జానకి మిక్కి-లి ♦ యంగలార్చె, నాదరువువోవ వెల్లువ ♦ నలయుభంగి.౮౯౧

చ॥ తెలివి యొకింత లేక గుణ ♦ ధీయుతు లక్ష్మణు పల్కు-ల న్నిరా
కలనముచేసి కోపమునఁ ♦గాఱులు పల్కి-తి సాగనంపి త
త్ఫల మిపు డొందితిం దవిలి ♦ బాసటయైన జటాయు వీల్గెఁ గా
వల మది యెట్టి కష్టముల ♦ పాల్పడఁ జేయునో? యేమి చేయుదుర్?? ౮౯౨

చ॥ శరణ మొసంగి రక్షణము ♦ సల్పఁగ వచ్చిన యాతఁ డీల్గుటా?
సరకమునొందఁగాఁ దగిన ♦ సంజుడుదిండి జయంబు నొందుటా?
కరకరిపాపమే జయము ♦ గాంచునె? ధర్మమె యోడిపోవునే?
ధరఁగల సర్వశాస్త్రములు ♦ దబ్బఱలే? సుకృతంబు వ్యర్థమే? ౮౯౩

ఉ॥ కొంకక యేను బేలనయి ♦ కోరుటఁ బట్టియె దూర మేగు వీ
రాంకవరేణ్యులార! తగు ♦ న్యాయపథంబున నేగువారికిం
బొంకపు మార్గదర్శియగు ♦ పూతచరిత్రుఁడు తండ్రికంచె ని
ర్వంకలఁ బ్రీతిశాలి యగు ♦ పక్షివరేణ్యుని చూడ రండిటన్ ౮౯౪

తే॥ క్రొ త్తడి తనంబు చెడఁగొట్టు ♦ కొనకయుంట, నాప్రయత్న మేయైన,వి ♦న్ననువు సెందు
రామకోదండమునకు నే♦ రాణఁజొచ్చు, వంశమునకబ్బ నాచేటు♦వలనఁబబ్బు.౮౯౫

తే॥ కొడుకుకై ప్రాణములువీడు ♦ కోసలేంద్ర!, మైత్రికై ప్రాణములువీడు ♦ మానసీయు
నజ్జటాయువు దివిఁబరి ♦ ష్వంగసుఖము, గొనఁగఁబిలిచితే? నిన్ను ♦ గూడవచ్చె.

తే॥ ఒఱలుచిటులుండు జానకి ♦ నెఱికలు తెగి, పడు జటాయువ్రఁగని తేరి♦పయిని మట్టి
పెళ్లతో నంసమున నామెఁ♦బెట్టికొనుచు,గగనవీథిని సఱచె నా♦క్రవ్యభుజుఁడు ౮౯౭

తే॥ చెనఁటి యాకాశ వీథిని ♦ శీఘ్రగతిని, జరుగఁ గన్నులు మనసును ♦ గిరగిరమని
తిరుగ ధృతిచెడి ♦దిక్కు-లు♦ తెలియకుండ, తన్ను మఱచి జానకిచేష్ట♦దప్పియుండె.౮౯౮

తే॥ పిదపనిసుమంత, తెప్పిఱి ♦ పిహగ పిభుఁడు,మింటిదెసఁగాంచి దైత్యుండు♦మిగులవేగ
మునను జనకనందిని గొని ♦ పోవుటరసి,మనసు తపియింపఁగుంది యి♦ట్లనియెఁ దుదకు.

క॥ లేరే రి తనయ లిచ్చట, రారే రి ధరాత్మజాత ♦ రావనడి యుడుపం
గ్రూరాత్ముల రాకాసుల, సేరితిం గూల్చు వారొ? ♦ యెయ్యది తెరువో?. ౮౯౯

క॥ రాకాసులఁ బరిమార్పఁగఁ, గాకుత్థ్సులు జగతిబద్ధ ♦ కంకణులగుచో
సీకరణితగునె సీతకుఁ, గైకేయి కడంక యెంత ♦ గావించెఁ దుదిన్?. ౯౦౧

క॥ పరమాత్ముఁడె రాఘవుఁడై, పరఁగె నసురవధముసేయఁ ♦ బూపాత్ముఁడు కా
వరమున నిటువంచించెను, పురుషో త్తము నెదుట నిలువఁ బోలియకయున్నే?. ౯౦౨

క॥ నామద్దుల తనయుఁడు శ్రీ, రాముఁడు రక్కసులనెల్లఁ - గ్రచ్చఱఁదంపున్
దామరస జన్మశాపము, చే మానిని దాఁక వెఱచుఁ ♦ జెనటి యసురయుఁ. ౯౦౩

క॥ జనకజ రక్కసిచెఱఁబడె, ననిసేయఁగఁ దగినతెక్క ♦ లఱువ్వ్లైనఁ
వనితారత్న సతీత్వం, బనునెఱికలు త్రుంగవనుచు ♦ నారట ముడిగెన్. ౯౦౪

ఉ॥ సత్తువ తగ్గి తెక్కలును ♦ జూఱఁగ సీత చెఱఁ వదల్పలే
కత్తిన సిగ్గు రాఘవుల ♦ యందలి ప్రేమయు మానసంబులోఁ
గ్రొత్తలువాఱ నిద్రగొను ♦ కోపునఁ గన్నులు మూసియుండె లో
నుత్తలపాటుతోఁ దెలివి ♦ యొయ్యనఁ దప్పకయుండె ధీరతన్. ౯౦౫

తే॥ త్వరగఁ బదిలంబుగాఁగ రా-వణుఁడుజనక,తనయఁగొనిపోయియామెను-తాఁకవెఱచి
విసమువంటి రాకాసుల - పిండుపడుమఁ, బంచి యుంచె సగోకికా - వనమునందు. ౯౦౬

లక్ష్మణుఁడు రాముఁ గానఁ బోవుట

తే॥ అచట హేమకురంగంబు - నంటిపోవు, ననఘురాఘవు క్షేమంబు - నరసిరాఁగ
సీతయంపిన సౌమిత్రి - చెలువునింక, నరయఁబోదము వారల - మఱువనగునె? ౯౦౭

క॥ జానకి నొంటిగ విడుచుట, చే నేమగునో యటన్న - చింతను సీతా
జాని విడఁ గాంతి మాసిన, మానగరము వీడు - భరతు నంగముతోడన్. ౯౦౮

క॥ సాగరమున నౌకంబలె, వేగిరమున నడచి రాము - పేక్షించి మన
స్సాగరము నడఁచి పరిమ, త్సాగరమున మునిఁగెఁగనులు - తనివింబొందెన్. ౯౦౯

క॥ తడఁబడి భీతిం బొరయఁగ, నెడమగు మారీచురవము - నెఱుఁగమి వలనన్
బుడమి తనయ బెగడెడునని, యెడఁదఁదలఁచు రాముఁడతని - నెలమింగనుచున్. ౯౧౦

ఉ॥ దేహముతోడ మానసముఁ ♦ దీఱని చిక్కమమంది వచ్చె సం
దేహముతోడ మానసముఁ ♦ దీఱని చిక్కమమందు నాకడన్
మోహముతోడ మానసము ♦ మూర్ఛిలఁ దొందఱు పెట్టి పంప వై
దేహియె కారణంబగు ని ♦ ధిం దొలఁగింప జనుల్ ప్రసుర్థులే? ౯౧౧

చ॥ అని తలపోయు చున్న తన ♦ యన్నను డాసి నమస్కరింపఁగా
ననుజుని కౌఁగిలించుకొని ♦ యత్తరపాటున వచ్చుటేలనన్

వినుటకు నెంతయైన ధ్వని ♦ వీనులఁ జేరఁగ నుమ్మలించి మ
జ్జనని భయంబు నొందెఁ బలు ♦ చందములన్ దగవూఁది పల్కినన్.

ఉ॥ నీవరణ స్థిధైర్యముల ♦ నేనెఱిఁగింప నినంగ నొల్లకే
పోవక యుందువేని పడి ♦ పోయెదఁ జిచ్చున నంచుఁ గానలో
దావముఁ గూర్చి పోవునెడ ♦ ధర్మము కాదని యందు నిల్వలే
జీవగ నామెఁగావ మది - నెంచితి నంచనుజుంతు పల్కఁగన్. ౬౦౩

ఉ॥ చావఁగనున్నఁదప్పునొకో? - సంకటముల్ దొలఁగంగ నూఁకు నే
ర్పేఱిధి లేని దక్కట! ని ♦ హీనమతిం బడరె న్నిజంబుగాఁ
గావలి లేనిచో నెడరు ♦ గల్గుము వచ్చిన యాపదావళుల్
పోవవు వేఱుసేయుటకుఁ ♦ బూనిన శోకుల తంత్ర మియ్యదా. ౬౦౪

ఉ॥ నీయెడఁ దప్పులేదు గుణ ♦ నీరధి! ధీ రహితాత్మ సీత నీ
వాయెడఁ బల్కఁ బల్కఁల న ♦ నాదృతి చేసెను నేఁదలంచి న
ట్లయది పూని నన్ జెఱచె ♦ నే యని యెన్నఁడు నేని డెంద మ
ధ్యాయతమై కలంకమతి ♦ నందని రాముఁడు కుందె నెమ్మదిన్. ౬౦౫

ఉ॥ కాలము క్రోవఁగా ఫలము ♦ గల్గదు జానకిఁ గాంచు పిమ్మటన్
దూలును చింత వేఁగాకట ♦ దోరదయంచు వచించి క్రంచరన్
జాలగ దవ్వు నారసము ♦ చందమున న్నడతెంచి లోల వ
క్రాలక సీతయుండిన మ ♦ హావనమున్ దరిసించి యయ్యెడన్. ౬౦౬

శ్రీరాముఁడు సీతతేమికిఁ జింతించుట.

ఉ॥ శ్రీరఘువీర శేఖరుఁడు ♦ చింతను పర్ణకుటీరమంపు కాం
తారమునందు నెచ్చటను ♦ ధారణి కన్యక జాడ గానక
ట్లూరక క్రూస్పడ న్నిలిచె ♦ నో తిలి కాయము జీవ్రవీడి ని
స్సారత నొంది పిమ్మటను ♦ సంకట మందుచు రోయు కైవడిన్. ౬౦౭

ఉ॥ జీవితవాంఛపై నిసుగు ♦ చెందిన రాఘువ సార్వభౌముఁడ
ద్దేవుని కానమి న్నిలిచె ♦ దివ్యనిధిం దనకంచు డాఁపఁగాఁ
జేసిడఁ జోరుఁడొక్కరుఁడు ♦ చేరి ధరాస్థలిఁ గెల్లగించి కొం
పో వెతకొంచి వెగ్భ్రిమసు ♦ పొంది యలంగెడు దీను కైవడిన్. ౬౦౮

చ॥ తిరుగిఁగఁ జూచ్చె భూమియు న ♦ దీనదముల్ కడు సంచలించె సా
గరములు ఘూర్ణిలెఁ గిరులు ♦ క్రిక్కదలెఁ దొలివేల్పు కన్నులుం
దిరిగిను సూర్యచంద్రులును ♦ దిక్కతి క్రోవలఁ దప్పినారు శ్రీ
పరుఁడు చపింప నెయ్యది భ్రమ ♦ వంబుగ నిల్వఁగఁ జాలుఁ జెప్పుమా?

శా॥ కోపంబూనునొ పాడిపైఁ? దనదయం ♦ గోపించునో? పాపముం
గోపంబారఁగఁ జూచునో? త్రిదశులం ♦ గోపించునో? మానులం
గోపస్ఫూర్తిని గాంచునో? శ్రుతులపైఁ ♦ గోపించునో? వేల్పపై
గోపంబూనునొ? యేమియౌనొ? యనుచుం ♦ గుందెన్ జగజ్జాలముల్.

చ॥ సకలము డిందె లోకవిభు - చక్కని గర్భము సొచ్చువేళలోఁ
గకవికచెందె లోకములు - క్రన్న విపర్యయ మొందెఁ గైవడిన్
సకల జగచ్ఛరణ్య గుణ - జాలుని రాము మనంబు నేఁగఁగా
మొకములు గొండలుం జనము - మేదిని నాకము చెందె దుఃఖమున్. ౯౨౧

ఉ॥ కాంచుము తేరి చక్రము ది - గంబడి పోయినదారి యిట్టిదన్
గాంచుము దేహిఁ దాఁకి భయ - కంపితుఁడై భువిఁ ద్రెళ్లగిం మటల్
కాంచఁగరాదు కార్యమిటఁ - గాడ్పడి యజ్ఞుల పోల్కిఁ బెచ్చెసన్
కాంచఁగ నేను వారు దవు - గాఁ జను మందని లక్ష్మణుండనన్. ౯౨౨

రామలక్ష్మణులు సీతను వెదకుచుఁబోవుట.

చ॥ సరియని రామచంద్రుఁడును - చయ్యన నాయుధముల్ ధరించి పెం
డెరువును పట్టి ప్రమాఁకు లవ - నీ ధరముల్ నలఁగంగ వేగమై
నరదము భూమిమీఁదఁ జని - నంతకు దుర్గమ కానసస్థలిన్
దరియుచు దాఁటుచుం గడఁక - తక్కక యేగె ననుంగుఁదమ్ముతోఁ. ౯౨౩

చ॥ ధరణి శతాంగ చక్రముల - దారియు గుర్తులు తేలిపోయి యం
బరమున నేగినట్లు నడి - పాఱుటచే వ్రణమందు నీఁకు పో
టొరసిన లీలఁ దోఁపఁ గన - నోపుట కెయ్యది మార్గమంచు నం
బురుహవిలోచనుం డనఁ బ్ర - పూర్ణ గుణాంబుధి లక్ష్మణుండనున్. ౯౨౪

శా॥ అన్నా! చూడుము తేరు దక్షిణదిశా - ప్రాంతానకుం బోయిన
ట్లున్నం గాఁదగు నీశరంబు పొడవే - యీవార్యము సమార్గంబు నీ
కన్నుల్ బాష్పము గార్చుచుండ నెటియుం - గాన్పించునే? పోదమీ
తెన్నుంబట్టి యుదంతముల్ తెలియనౌఁ - దెల్లంబుగా మీఁదటన్.

చ॥ అన నది యుక్తమంచు వసు - ధాధిప వర్యుఁడు తమ్ముతోడ యో
జనములు రెండు దాఁటి చని - చక్కటి నొక్కనగేంద్రమే ప్రభం
జనహతిఁ దల్లక్రిందులుగ - జాఱిన కైవడి నీనెఱెక్క నొం
డనువుగ ధారణిం బడుట - యల్లనఁ గాంచెను సంశయించుచున్. ౯౨౬

చ॥ కని జనకాత్మజాతకయి - కయ్యమి గల్గిన దియ్యెడన్ భరం
బున దనుజాళితో విబుధ - ముఖ్యులకంచుఁ దలంచి తుండమ

ర్దనమునడాలు ప్రీలఁగని - తద్దయుఁ గన్నుల బాష్పబిందువుల్
తోనఁకఁగ లక్ష్మణుఁగని సు - దుఃఖముతో రఘురాముఁ డిట్లనున్. ౨౯

చ॥ అరయుము లక్ష్మణా! జనకుఁ - డైన జటాయు కరాళ తుండ దు
ర్భరహతిచేతఁ ద్రుంగినది - రాజిత సత్త్వముచే నెదుర్చు న
ప్పరమగుణాబ్ధి కేమిగతి - పాటిలెనో? యొకరుండు దేహముల్
వరలెను వార్ధికాఁ బలు - వత్సరముల్ కడద్రోచె నావుడున్. ౩౦

ఉ॥ మంచిదె తండ్రి చాల మతి - మంతుఁడు వృద్ధుఁడు సత్త్వశాలియున్
గ్రంచరనేగి యాతనిని - కాంతము వారల నడ్డగించుచున్
మించి నిశాటులం దునిమి - మేలుగ సీతచెఱన్ వదల్చి యో
చించుచు నిట్టులుంట సొగ-సే యని తమ్ముఁడు పల్క రాముఁడున్. ౩౧

ఉ॥ జాలమొనర్ప కేగుటయె ♦ చక్కటియంచుఁ దలంచి భూమిపై
గాలివలెం జరించుచును ♦ గాలిపటంబు క్రియన్ భజించి జం
ఘాలురు రామలక్ష్మణులు ♦ కార్ముక మొక్కటి యింద్రచాపముం
బోలెఁ బయోధి వీచికయుఁ ♦ బోలెఁ దనుంగుట గాంచి రచ్చటన్. ౩౨

ఉ॥ తమ్ముఁడ! కాంచితే ధనువు ♦ ధారణఁబడ్డది దేవదానవుల్
క్రమ్మ పయోనిధిం జిలుకు ♦ కవ్వపుఁగొండను పోలు సత్త్వుఁడుం
దమ్ములపొందుఁ బోలిన ప్ర ♦ తాపము గల్గిన యజ్జటాయువే
యమ్మయిఁ ద్రుంచెనంచు సమ ♦ రావనిఁజూచుచుఁ బోయిరిద్దఱున్. ౩౩

తే॥ మఱియుఁగొంతదూరముపోయి ♦ మరలఁగనిరి, శూలమొక్కండునారాచ ♦ జాలమున్న
తూణములు రెండు కొండల ♦ తుండులట్లు, పడి విరాజిలు టాశ్చర్య ♦ భరితులగుచు.

తే॥ మఱియుఁగొంతదూరముపోయి ♦ వెఱఁగుగొలుప, సూర్యచంద్రులురిక్కలు ♦ సారిదిఁజేరు
కరణినున్న బొందడమును ♦ కానయెల్లఁ, గ్రమ్మకొనఁ జీల్చివైచుట ♦ గాంచిరచట. ౩౪

తే॥ పవన జవన తురంగముల్ ♦ పడినచోటు, సారథియుఁ దలదెగిపడి ♦ చచ్చుతావు
వానియనుచరుల్ కెడసిన ♦ తానములును, పంక్తికంఠుఁడు సోలిన ♦ పట్టుగనిరి. ౩౫

తే॥ ప్రళయవేళను భానుబిం ♦ బములు పెక్కు, లుర్విఁగూలిన కరణి ర ♦ తోన్నజ్జ్వలత్ప్ర
శస్తకుండలములు విభూ ♦ షణచయంబు, తెరలుటంగని కేలువి ♦ దిర్చికొనిరి. ౩౬

తే॥ అంగదములు కుండలములు ♦ హారరత్న, మకుటములు పెక్కులున్నవి ♦ మనజనకుఁడు
వృద్ధుతోఁ బోర నిల్చిన ♦ వీరవరులు, శరభములఁ బోలుపెక్కండ్ర ♦ జాడ దోఁచె. ౩౭

తే॥ శ్రీశుఁడిట్లన లక్ష్మణ ♦ సింహమువిని, తలలుచేతులు పెక్కులై ♦ తనరుకతన
తండ్రితోఁ ననిసేసిన ♦ దైత్యవరుఁడు, దశముఖుండని నామదిఁ ♦ దల్ఁతు ననియె

తే॥ తమ్ముపలుకులు నమ్మిడెం ♦ దనుజ్మకనులు, నిప్పూలురలంగఁ జూచుచు ♦ నెగచినడచు
రఘువరుండు రుధిర సాగ♦రమునఁదేలు, నురుతరాద్రినాఁజనుజటా♦యువునుకాంచె.

జటాయువుంగాంచి రాముఁడు చింతిలుట

ఉ॥ తత్తఱమంది రాఘవుఁడు ♦ తామరజేకులవంటి కన్నులం
జొత్తిలు బాష్పముల్ తెరువ ♦ చూపఁగ నీయక యడ్డువెట్టఁ దా
నొత్తిలి తఁడ్రికై వడిప ♦ సూత్కర వైఖరి నొప్పు పక్షిరా
జోత్తమువైఁ బడెఁ భవు ♦ లోచ్చయమందొక యంజనాద్రినాఁ. ౯౩౯

తే॥ గడియసేపు రామఁడు మ్మ ♦ గాంచియుండె, లక్ష్మ.ణుం డశ్రుమిళిత♦ లంబుచల్ల
నలిసదళీల గల నయ ♦ నములుడెఱచి, మెల్లమెల్లన నిట్లని ♦ పల్లటిల్లె ౯౪౦

చ॥ పితరులఁ జంపుకొంచుఁ ♦ బృథివీస్థలి నెవ్వఁడు తో ల్లినావలెఁ
బ్రతికెనుఁ?మున్నె కన్నపిత్రృ ♦ పాదుని వీడితి మాకుఁగాఁగ నీ
తతి నసున్నుల్ త్యజించితివి ♦ తండ్రిని నీవు నిఁకేవె దిక్కు? దు
ష్కృతినగునేను మీయెడఁ బ ♦ రేతవిభుండనుగా జనించితిఁ. ౯౪౧

చ॥ జనని పోలు ప్రేమగుణ ♦ శాలివి భావి నెఱుంగ కిట్టులే
నయము నొందితిఁ దెలివి ♦ నందని జానకి కీడుద్రోవఁదో
డెనయక యొంటిమై నిడుమ ♦ నెన్నక మిత్రబుణంబు దీర్చితో
క్ష్మనికినిగాని నేనిఁక వ ♦ గం గడియించుట యే ఫలంబుకై?. ౯౪౨.

ఉ॥ ఏనును తుచ్ఛజీవముల ♦ నీఁగియె యుందును చూడలేని న
న్నామనుల దుఃఖముల్ దొలఁప ♦ మాటయొసంగితిఁగాన శపమ్ముల్
పూనినవాఁడ ప్రాణివలెఁ ♦ బొల్చి సుకృత్యము చేయకున్న చో
నీనరజన్మముఁ నిలుప ♦ నిచ్చవహింప ధరాతలమ్మునఁ ౯౪౩

చ॥ తరుణి చెఱం దగుల్వడుట ♦ ధర్మగరిష్ఠుని నిన్ను చంపు ము
ష్కరుఁ డసున్నాని యుండుటయు ♦ గాదిలి తండ్రివి మమ్ముఁవీడుటల్
మెరమెరనింప హస్తమున ♦ మేరువువోలిన విల్లుపూని చి
త్తరువు క్రియం జలింపక వి ♦ తంబజి నిల్చిన వాఁడఁజెల్లరే!. ౯౪౪

మ॥ ననుపోల్కిరితిగల్గు వారు గలరే - నాణెంబుగాఁ బ్రాకృతం
బనుభోగించుచునున్న సీత గనుగో - నవ్యాహశ్లైర్యముఁ
దనరంజూపి కృతార్థతంగొను మహా - త్మా! యొక్కనీచుండు ని
న్ననుమానింపక కూల్చిపోవ నిఁక శౌ - ర్యం బుండియుం గాల్పనే? ౯౪౫

తే॥ పలువితంబుల పృపుఁడిట్లు - పనవిచిత్త, వికలతం జెందె;సౌమిత్రి - వెగడుకుడిచె;
నపుడు సుంత తెలిసినొందిం-యండజేంద్రుఁ, డూర్పుపుచ్చుచు నిర్వ్యథ.నొగినిగాంచె.

తే॥ రాఘవులఁగని సమ్మద - స్రములుగురియ, తెగినతెక్కలు ప్రాణ.బు - తివిరిన ప్త
భువనములఁ బొంపుపోలికఁ-బొంగినింద-పాపివై చితిననియల్లఁ-బలుకఁదొడఁగె. ౯౮౭
జటాయువు రామలక్ష్మణులకుఁ గర్మప్రభావము దెలుపుట.

ఉ॥ పుణ్యచరిత్రులార! పొలి ♦ వోవు శరీరము వీడ నుంటి నా
పుణ్యవశంబునం దెలియం ♦ బొందితి మిమ్మని చేరఁ బిల్చి యా
పుణ్య జనేశు శీర్షములఁ ♦ బొడ్చిన ముక్కున భానువంశ రా
డ్ధణ్యుల మస్తకంబుల రు ♦ టంబుగ మూర్కొని వెండి యిట్లనున్. ౯౮౮

ఉ॥ వంచనచేత జానకికి ♦ వచ్చె దొసంగని మున్నె యెంచితిఁ
జంచలనేత్ర నొంటి నుట ♦ జంబున వీడితిరేల? యన్న ధ
ర్మాంచిత మూర్తి లక్ష్మణుఁడు ♦ హావడి కారణమెల్లఁ దేట గా
వించి వచింప నాతఁడును ♦ వీనులు క్రుంగ వినంగ లేమికిఁ. ౯౮౯

తే॥ వెండి మోమును గన రామ♦విభుఁ డెఱింగి, తెలుపఁ జెవికడ సౌమిత్రి♦ తెలియఁ బలుక
విని గ్రహించి కుమారులు♦ వెగడు పడక,యుండునట్లు పల్కఁగ నెంచి♦యెయ్యనియె

తే॥ క్రొత్తగా నొక్కరెద్దియుఁ♦గూర్పలేరు, జన్మ సుఖ దుఃఖములు కర్మ♦సంచయమునఁ
గలుగు నని యెఱుంగక యున్నఁ ♦ గర్మములను, బుద్ధిచే జయించుట యెట్లు♦ పొసఁగు

చ॥ విధి కృతమంచు నెంచఁదగు ♦ పీడలు గల్గినవేళ మానసం [జెపుఁడ? ౯౯౦
బధికముగాఁ గ నొవ్వఁ దన ♦ యక్కటి మానుట ధీరధర్మమే?
బుధనుతమైన లోకమును ♦ పోఁడిమి సృష్టి యొనర్చి నట్టి యా
విధికిని మస్తకం బొకటి ♦ వీడఁగఁ జేసిన కర్మ మల్పమే?. ౯౯౧

మ॥ సుఖదుఃఖంబులు గల్గువేళ తొలఁగం ♦ జూడంగ నౌనట్టిదే?
మఖ విద్వేషి కపాలియై తిరియఁగా ♦ మార్పించె రాహు గ్రహ
ప్రఖరాశీ గ్రసితుల్ రవీందులు, చెడుక ♦ వర్ధిల్లు శుభ్రాంశుఁడీ
నిఖిలాండంబులు కర్మచేతఁ బొడమున్ ♦ నిల్చున్ నశించున్ దుదిన్.

క॥ చెడుగులు వచ్చుట తీఱుట, పుడమి జనుని పూర్వ కర్మ ♦ మున నగు నిక్కం
బిడుమల నింద్రుఁడు పెక్కులు, కుడువఁడె తొలి? మీరు విన రె♦గురుశాపమునన?.

ఆ॥ సాటిలేని మోఘ ♦ శంబరాసురునిచే, నిర్జరాధిపుండు ♦ నింద నొంద
నపుడు వానిఁ గూల్చె ♦ నజు పట్టి మీతండ్రి, కర్మవునన యిన్ని ♦ గలుగుఁ జువ్వె.

ఉ॥ వీరవతంస! జానకిని ♦ వీడుటయుఁ దనుఁజాఁగి ధర్మవ్ర
మాఱి చరించి త్రెంచుటయు ♦ మిక్కిలి ఖేదము సంఘటించె నీ
ధారణి సజ్జనావళికి ♦ దానిఁ దొలంపుము క్రూరదైత్యులన్
ధీరత సంహరింపుము క ♦ దింపుము కీర్తిని నిల్పు ధర్మముఁ. ౯౫౬

ఉ॥ భూమిఁ బెకల్చి యెత్తి కొని ♦ భూమిజఁ గైకొని పోవుదైత్యు నా
స్థేమముఁ జూపి పోరితిఁ దు ♦ దిగ్ దనుజేంద్రుఁడు శంభుఁ డిచ్చుప్రో
త్థేమ కరాసిచే జతను ♦ వీసరవోవఁగ నిట్లు చేసె నా
కీ మరణార్తి గల్గినది ♦ యిప్పుడె రాజకులావతంసమా! ౯౫౭

శ్రీరాముఁడు దివిజులపైఁ గినుకఁ గొనుట.

కll ఆమాటలు చెప్పఁబడ శ్రీ, ధాముని కనుదోయి రక్త ♦ధారలఁ గురిసెన్
భీమముగ భ్రుకుటి ముడినడె, ధూమముతో నగ్ని లే చెఁ ♦ దోత్రిలె జగముల్. ౯౫౮

చll నిలుకడ దప్పె ధాత్రి ధర ♦ నీ ధరముల్ పెటిలెన్ దినేశ చం
ద్రులు గ్రహముల్ గతుల్ బెడియఁ ♦ దోయజగర్భుఁడు లెక్కఁ డెన్ జగ
ద్వ్యాలయము నాకపు న్వడఁకె ♦ దిగ్గజముల్ బెదరెన్ సమస్తముం
దెలిసికొనెన్ రఘుప్రవరు ♦ దీపిత సత్త్వపరాక్రమ స్థితుల్. ౯౫౯

తే॥ ఎవరిపై వ్రాలునొకొయీ♦యీర్ష్యయనుచు,జగములెల్లను బెగడొంది♦సంచలింపఁ
బూగయు నిప్పును వెలువడ ♦ భూరి భీక, రముగ నట్టహాసంబుతో ♦ రాముఁ డనియె.

చll తెలిపే యొకింతలేని యొక ♦ తెక్కలి దైత్యుఁడు నాసతీమణిన్
బలమునఁ గొంచుఁ బోవ నొక ♦ పాటిగ మీరిటు గాఁగ సుంత ధ
తిలని దిశావృతంబు జగ ♦ తీ తలముం గని యూరకున్న ది
వ్యులఁ బరిమార్తు నిప్పె కని ♦ యూఱట సందుమ తండ్రి! యీయెడన్.

ఉll రిక్కలు రాల సూర్యుఁడును ♦ క్రేల భ్రష్టనలి నిప్పులగ్గమ్మఁగా
నొక్కటఁ బంచ భూతములు ♦ నుర్వి చరాచర జీవ కోటులున్
క్రుక్కి సమస్తలోకములు ♦ చూర్ణముగా దిశలుం గగుల్లగా
నుక్కటి బ్రుంగుచుండఁగ స ♦ మున్నతకతన్ గను తండ్రి! యిత్తఱిన్.

చll అని రఘుపుంగవుం డడర ♦ నంబుజ మిత్తుఁ డేఁచు మేఘ మండలం
బున నడఁగారె దిక్కరులు ♦ పొక్కుచుఁ బాఱె జగంబులెల్ల జం
కెనయును బెమ్మటిం గొనిన ♦ ఖేదము చెప్పఁగ నేల? దిట్టల
క్ష్మణుఁడును జంకెనన్న నుడి ♦ చాలదొ? తక్కటి యేల పల్కఁగన్?. ౯౬౩

జటాయువు రామునకుఁ గర్తవ్యము దెలిపి ముక్తుఁడగుట.

ఉ॥ రాఘవు కోప జృంభణ భ ♦ రంబు జటాయువు గాంచి యిట్లనున్
నీ ఘనకోపముఁ విడుము ♦ నిర్జరులుఁ ముని చంద్రులుఁ వరా
మోహు భవద్బలంబునస ♦ మోఱకు సోఁకుల పోరునీఁగి దుఃఖ
ఖాఘములం ద్యజింతురు దు ♦ రాత్ముల వేఱొక రీతి దోర్తురే?. ౯౬౮

చ॥ అజుని వరంబుచే మదము ♦ స్ఫంది దురాత్ముఁడు చేయు చేఁత ల
క్కజముగ నాయెడం దెలిసెఁ ♦ గాదె? మఱొక్కటి యేల చూపఁగఁ?
భుజగులు వేల్పులు న్నరులు ♦ పూజ్యుఁడు బ్రహ్మయు వానిసేవలన్
గుజగుజవోవ, ధర్మ్మవును ♦ కోరి చరించెడు వారలుందురే?. ౯౬౯

ఉ॥ వైరులయొద్ద సేవకుల ♦ వైఖరి స్త్రీలవలెం జరించుచుఁ
భూరి సుఖంబుల న్విడిచి ♦ పొక్కుచుఁజానక వేల్పు లెల్ల ముఁ
శ్రీ రమణుండు పాల్కడలిఁ ♦ జిక్కిన వేళ ననుగ్రహించి దే
వారుల నేమఱించుచు ద ♦ యఁ సుధ యీయఁగ నుండి రింతకుఁ.

ఉ॥ బాహు బలాఢ్యులార! వర ♦ వర్ణనిఁ గాసిల కొంటి డించి మా
యా హరిణంబు వెంటఁ జని ♦ యచ్చపు మీకులగౌరవంబు సం
దాహ మొనర్చినార లది ♦ తప్పక మీఁదగు తప్పుగాక సం
దేహములేల? మానవులు - డెప్పిన వారల నేరమూనుఁగో? ౯౬౨

ఉ॥ కావునఁ గోప మందకుము - కాంతి యరుంధతి వంటి సీత దుఃఖ
భావలిఁ బాపి వేలుపుల ♦ యంగద క్రుంగఁగఁ బాఁడి వర్ధిలఁ
రావణుఁ గూల్చి లోకముల - రక్షణసేయుము యంచుఁబల్కి- తా
పావిల మానసుండయి ద ♦ యాళు జటాయువు మూసెఁగన్నులఁ.౯౬౫

మ॥ విహగశ్రేష్ఠు వినీతి సంభృత వచో ♦ విన్యాసముఁ మూర్ధమం
దహరేశాన్వయుఁడూనె నాత్మ పితృవా ♦ క్యాళిఁబలెఁ; ధర్మ్మ సం
గ్రహముఁ దైత్య వధంబు ముఖ్యమగు నా ♦ కర్తవ్య మిచ్చోఁ గ్రుధా
బహుళ వ్యాహృతులేల యంచు నుడిగెఁ ♦ బ్రజ్ఞాయుతుండై వెసఁ.

మ॥ శ్రమగొన్నారలు బాధ నొందితిరి వి ♦ శ్రాంతిం గొనుం డేను పోఁ
డిమి మీయాజ్ఞ శిరమ్మునం దునుచు కం ♦ ఠెఁ వేఱు నాకేది మో
దము గల్గించును? సీత నెచ్చటికి నా ♦ దైత్యుండు కొంపోయెఁ? ద
క్రమముం దెల్పుఁడు నా జటాయు వలసెఁ ♦ దప్పక స్మృతిఁ మీఁదటన్.

మ॥ అరవిందాసన శంకరాదులును సర్వా ♦ మ్నాయముల్ వేని పా
ద రజంబుం గనుఁగొంటకై శ్రమములఁ ♦ దైవాఱఁగా నోర్చియుఁ

బొరయం జాలవొ యట్టి రామ చరణా ♦ బుల్ గాంచి ధన్యాత్ముఁడై
దొరసెన్ శాశ్వతమోక్ష లక్ష్మి విహగేం ♦ ద్రుం డాత్మ సాక్షాత్కృతిన్.

మ॥ అటఁ బక్షీంద్రుఁడు ముక్తినొందఁగ నిలిం ♦ పాదుల్ రఘుశ్రేష్ఠు లు
త్కట శోకావిలచిత్తులై రి యల కాం ♦ తార ప్రదేశంబు సం
కట పాటొందె మృగాళితోఁ దరులతో ♦ ఘోర భృత్సమూహంబుతో
బటు దుఃఖంబున శీర్షమంను కరముల్ ♦ బంధించె లోకావళుల్. ౯౨

మ॥ శ్రమలం బొందితి దుష్టరాక్షసునిచే ♦ శౌర్యంబు గోల్పోయితిన్
దమినై ఘోర తపంబు సేయుదునొ? దై ♦ త్య శ్రేణి మర్దింతునా?
యమినై ప్రాణములం ద్యజింతునొ? మహా ♦ యం బెయ్యదో తెల్పు శ్రే
యములం గూర్చెడు తండ్రిఁ గోలుపడి యె ♦ ట్లుంకింతు జీవంబులన్?. ౯౩

మ॥ అను నన్నంగని తమ్ముఁడిట్లను మహా ♦ త్మా! నిత్యతేజా! పురా
తన కర్మంబుల నింద సేయఁ దగునే? దాయంబు రెచ్చెనఁ జిం
తను పొందన్ ఫలమున్నె? రక్కసులఁ గ్రో ♦ ధం బాఱఁ జక్కాడి యా
వెనుకన్ దుఃఖము నొందఁగాఁదగు మదిన్ ♦ వీక్షింపుమా తత్త్వమున్.

శా॥ అన్నా! మీరు మదిం గలంగి కడు దై ♦ న్యంబూని విభ్రాంతి నా
పన్నన్ మావదినెన్ విడన్ దలఁతురే ♦ బందీకృతన్? బుద్ధి సం
పన్నుండా మనతండ్రి గీటడఁచు క్ర ♦ వ్యాదున్ వడిం జంప కి
ట్లున్నన్ శోక పయోధిఁ గ్రుంకుచుఁ దపం ♦ బీ కొంటయుం బోలునే?

మ॥ అనుజ శ్రేష్ఠుని వాక్కులొప్ప విని ♦ దైన్యంబున్ విసర్జించి యా
దనుజ శ్రేణి వధించుటే తగవుగాఁ ♦ దర్కించి సౌమిత్రితోఁ
మనుజాధీశుఁడు పల్కె నీతనికి సం ♦ స్కారంబు గావింతమా
తనుజన్ముల్వలె నౌర్ధ్వ దైహికములం ♦ దాత్పర్యమేపారఁగన్. ౯౬

తే॥ అని యగురు చందనేంధనా ♦ లరసి తెచ్చి, పేర్చి దర్భలు పఱపి పై ♦ విరులు సల్లి
యరణి మథియించి యనలంబు ♦ నెరియఁజేసి, నిపుల జలమున స్నానాది ♦ విధులుదీర్చి

చ॥ కరములఁ బట్టి యెత్తి తగఁ ♦ గాష్ఠము పేర్పునఁ జేర్చి వేద వి
ద్వరుఁడు రఘూద్వహుండు శ్రుతి ♦ పద్ధతిఁ దక్కకచేసి యవ్వలన్
శిరము కెలంకునం గొఱవిఁ ♦ జేర్చి దహించి కొలంకులోనఁ గ్రుం
కి రహిని తర్పణాదులను ♦ గీప్పడకుండఁగఁ జేసి నెమ్మదిన్. ౯౮

తే॥ పితరులకు నెల్లఁ దర్పణ ♦ విధులు తీర్చి, యించుక జలంబు తాఁ ద్రావి ♦ తృప్తిఁబొంద
బ్రహ్మ మొదలుగ నెల్ల జీ ♦ వ ప్రతాన, ములను సంతృప్తివహింపఁజేసె ♦ మోదమంది

మ॥ జయశీలుండగు రామభూవరుఁడు నా ♦ శ్రస్త్రప్రక్రియల్ దీర్చి సం
శయముల్ మాని నిశాటమర్దన మహా ♦ సక్తిం బ్రకాశింప ని
శ్చయసంతోషమునం దలిర్చెఁ గ్రతుభు ♦ క్సంఘంబు, భానుండుఁ ద
త్క్రియఁ దానుం బొనరింప నేగెననఁ గ్రుం ♦ కెం బశ్చిమాంభోనిధిన్. ౯౮౦

౯ అయోముఖి పటలము (౧౦౧)

చ॥ సరగున రామలక్ష్మణులు ♦ సంజను తత్థ్సలి వీడి కారు చి
చ్చు రవులు వెల్గుచేఁ దెరువు ♦ చొప్పు గనంబడ నొక్క నల్ల నా
గిరివరమందు చేరి రటఁ ♦ గేల్గొనె నింద్రుఁ జయించి రేగు రే
దిరుగుడు మూఁకలట్లు కడుఁ ♦ దెట్టియలై యిరు లగ్గలించుచున్. ౯౮౧

ఉ॥ అయ్యెడ కానలున్ గిరులు ♦ నన్నియుఁ దేవియ చిందిన వాఁగులన్
గ్రయ్యఁగ దుఃఖమొందు క్రియఁ ♦ గానఁగ నచ్చ్యను వారి చింతతో
నెయ్యు జటాయుపాతమును ♦ నిండిన కోపము నాన తెల్వియున్
డయ్యుటయుం బెనంగొని య ♦ డందల మిక్కిలి నొంచి యారిచెన్. ౯౮౨

మ॥ ఘనవిజ్ఞానము లేని మూఢుఁడు తగం ♦ గర్మంబుచే నొందు సం
జననంబుంబలె రేయియున్, ఘృతము నో ♦ జం బోయ వగిల్లు న
గ్నిని పోలెం గడు వేడి యూర్పులు పెరిం ♦ గెన్, నిద్రరాదయ్యె రా
మునకు న్నిందిత రీతి దార జనకుల్ ♦ పోరాములం బొందుటన్. ౯౮౩

రాముఁడు సీతం దలంచికొని పరితపించుట.

తే॥ రాము నేత్రపద్మంబులు ♦ రాత్రులందు, ముడుఁగకుండుట సీతయన్ ♦ దధి కన్య
వీడి యుంటకో? తన్ముఖ ♦ విధుని చూడ, కుంటవలననో? మఱి తన ♦ యొద్దలేదో?

తరల॥ అలని కన్నుల బ్రామఁ గప్పడి ♦ నట్టులున్న వసుంధరా
సుత వరాకృతి కప్పు కుప్పలు ♦ శోషిలం బొలుపారఁ దా
మతిని నిబ్బరమంది లక్ష్మణు ♦ మాడ్కి తెప్పలు వ్రాల్ప క
ట్లతివ రూపు నిమేషణ స్థితి ♦ నంది కాంచుచు నుండఁగన్. ౯౮౪

తే॥ మైథిలాత్మజా శోభాయ ♦ మానమైన, మోము గాంచితి నని తాను ♦ మురియుపట్లు
మలయపవనసర్పము ప్రాఁకు ♦ సులచఁకియను, కాంతిగల చంద్రబింబంబు ♦ కానఁబడియె.

చ॥ అతనుఁడు పొంచియున్న తెర ♦ నవ్వలఁ ద్రోచి జగంబు లెల్ల నా
యతమతిఁ గాంచు నట్టులు ర ♦ యంబునఁ జేసిన చంద్రకాంతులు
దతి భుజగంబు ఘోర వ ♦ దంష్ట్రిలతోడ వియోగ బాధిత
స్థలిత్రిని కాటువేచి పలు ♦ వంలలు గూర్చెడు నట్లు చేసెరొన్. ౯౮౬

చ॥ జనకజ లేని చింతయు వి ♦ సంబును చల్లెడు చంద్రుపీడయుఁ౯
బెనఁగొన నేమిదోఁచక వి ♦ భిన్నతనొంది ఫణీంద్రువంటి ప్ర
న్నని మృదురోమరాజి నలి ♦ నస్ఫుణ్మను మించిన మోము పాలఁ బో
లిన పలుకుల్ గలట్టి లవ ♦ లీ లలితాంగిఁ దలంచి కుందుచున్. ౯౮౮

క॥ పెదవులఁ గఱచుచు నిట్టూ, ర్పొదవ భుజము లదర నిన కు ♦ లోత్తముఁడు మదిఁ౯
మదగజము విఱిచివై వఁగఁ, గుదివడు లేఁ గొమ్మవంటి ♦ కోమలిఁ దలఁచుఁ౯. ౯౮౯

ఉ॥ వంచిన నింటితో వడిగ ♦ వచ్చును వచ్చునటంచు దిక్కులం
కించుచుఁ జూచె నేమొ కిల ♦ కించితవర్తన నంచు లోన భా
వించుచు వార్ధిపై విరియు ♦ వీచికలంబలె నెచ్చుతగ్గుగా
వించెడు నూర్పుతోఁడఁ బల ♦ వించె మదిం బయ లుబ్బకుండఁగన్. ౯౯౦

తరల॥ మెఱుపుఁ బోలిన వక్రదంష్ట్రిలు ♦ మీఱ భీకరరూపుఁడై
వెఱపు పుట్టఁగ నిల్మునిల్మని ♦ వెక్కసించుచుఁ బంక్తికం
ధరుఁడు డాసినవేళ జానకి ♦ తత్తఱించెనొ? సోలెనో?
విరసరం గొని విహ్వలించెనొ? ♦ భీతి నన్ను దలంచెనో? ౯౯౧

తరల॥ విషధరంబు గ్రసించుచుండఁగ ♦ విన్ననౌ విధువై ఖరిఁ౯
విషమ సంస్థితినొందు మైథిలి ♦ వీరుఁడేలొకొ రాఁడు నా
విషయమే యిఁక విస్మరించునొ? - విశ్రవస్సుతు ధాటికిఁ౯
విషధరాభ శరీరుఁ డల్కయె ♦ వీడెనంచుఁ దలంచెనో? ౯౯౨

తే॥ అనుచుఁ బరువును ప్రేమంబుఁ♦దనకు జ్ఞప్తి, పఱుపఁ గష్టమునొందిజీ♦వములుకలఁగ
దైన్యమందిన శ్రీరామ ♦ ధాత్రివరుఁడు, తలరి నాకింక విల్లు కా ♦ వలెనె? యనును

తే॥ ధనువు నెగ దిగఁ జూచి మం ♦ దస్మితంబు, సేయు భుజగిరులం గాంచి ♦ చిన్నవోవుఁ
జెలువఁ గాపాడలేమికి ♦ సిగ్గునొందుఁ, గడకు రాఁగల నిందకుఁ ♦ గలఁగి జంకు. ౯౯౪

తే॥ మంద పవనునిచే మేను ♦ మలయుచుండ, నావరారోహ కులసతి ♦ నన్ను పాసి
పరితపించెనొ ప్రాణముల్ ♦ పాసె నేమొ, యనుచు నిట్టూర్పులొనరించు♦నటమటించు

క॥ జగములఁ గావఁగఁ బూనితి, మగువ నొకతెఁ గావలేక ♦ మఱుఁగుచు నుంటిఁ౯
జగజెట్టి గానె యేనని, నగు సిగ్గిలు నలఁతనొందు ♦ నవయుం గుములుఁ౯. ౯౯౫

క॥ నుసలును తమ్ముఁడు పఱచిన, కిసలయములు మాఁడిపోవఁ ♦ గెడపును నూత్న
వ్యసనము వర్ధిల్లఁగ మా, నసముం దపియింప భ్రమయు ♦ నలఁకువ నెందుఁ౯. ౯౯౬

ఆ॥ కమలములను పోలు - కనుల తెప్పలు వ్రాల్చి, కల్పకాలములను - కడపు నతఁడు
నిశి ముగింపు గనఁడు - నెలఁత లేమియొ? యభ్ధి, మానసమునొ? కతము - కానరాదు,

కll అన్నాలక్ష్మణ! దివసము, లన్నియు మును సమములగుట - యరయుదు గద నేఁ
డిన్నియమమ్మున నిన్నటి, కన్నను సి దీర్ఘమైన కత - మెయ్యదియో?. ౧౯౯

కll చెలి మోము సాటి నెనయమి, నలఁగుదు సిగ్గునను దిన ది - నంబు మలయుచుఁ
నెలతోఁడా! నానతి ముఖ, జలజము మఱుఁగగుదు నేఁ డె - సంగెదు కడిమిఁ. ౧౦౦౦

కll గగనమున నుండి సూర్యుఁడు, పొగడొందిన తనకులంబు - పొలుపు సమసి నేఁ
డగడొందె ననుచుఁ జింతను, జగతీస్థలి దాఁటి యవలఁ - జని మరలండో? ౧౦౦౧

ఆll ఇనుఁడు పుట్టకుండె ♦ నేల? వివస్వంతు, గుఱ్ఱములను రథముఁ ♦ గూడఁబట్టి
కట్టి రావణుండు ♦ కారాగృహంబున, నుంచఁబోలుఁ గాక ♦ యున్నరాఁడె? ౧౦౦౨

ఆll ఉడుకఁబోలుఁ మధ్య ♦ మొప్పారు జాగకి, కానకుండు పొడవు ♦ గలుగు రాత్రి
తోడ లోకలయము ♦ తోఁతెంచు జాడలే, యెఱుఁగనయ్య మదికి♦ నింతనిజము. ౧౦౦౩

తేll తాపసులకుఁ గ్లేశముఁ గూర్చి♦ధాత్రియంపు,ప్రాణులంజంపి తిను దైత్య♦వరులు బ్రతికి
యుందురేనియు ధర్మవ్ర♦నూఁదియున్న, వారు నిల్తురే? తగవ్రప♦వఱలునేది? ౧౦౦౪

ఆll చెఱకు వింటఁ దేంట్ల ♦ శింజిని నెక్కించి, వరి శరములఁ బూని ♦ వేయఁ దొడఁగె
మారుఁ డంబరంబు ♦ మఱుఁగుననిల్చెరా, ఘుప్రని మనసు తలరి ♦కలఁగిమలఁగ. ౧౦౦౫

ఉll వీడిన దానిఁ గైకొనఁగ ♦ వీ లిసుమంత లభించునేని యా
వీడినదానికై జతను ♦ వేకొను మానవుపోల్కి రాముమై
పోఁడిమిఁ గాంచి మానసము ♦ పొక్కఁగ మారుఁడు కుందె మున్ను తా
నాడిక రుద్రుకంటి నెగఁ ♦ దాటిన మేనిఁ దలంచి పొందఁగన్. ౧౦౦౬

తేll నీలనీరదశ్యామని ♦ నెమ్మనమునఁ, దూఱి యారాత్రి శూలమై ♦ దూసిపోవఁ
గమల గర్భుని కల్పాంత ♦ కాలమట్లు, కడచెఁ జీఁకట్లు కొండల ♦ గవ్వల కేగె ౧౦౦౭

ఉll క్షీరపయోధిఁ దా వలచు ♦ శేషుని శయ్యను నిద్రవీడి సీ
తారమణీ మణీ విరహ ♦ దాహ రసాంబుధి మున్గుచున్న యా
వీరుఁడు నీడజాది వన ♦ విశ్రుత నాదము తోడఁ దన్నిషం
గారవమొప్ప లేచె; నటు ♦ గల్గక జీవులకున్నె నిల్కడల్? ౧౦౦౮

చll నెమిళిలు జింకలుఁ గరులు ♦ నెమ్మది జంటలుగాఁ జరించుటల్
తమకుచుఁ గాంచు రామునకు ♦ ధైర్యము నిల్చునె? తేనె కోకిలం
బమృతము వీణ వేణువు వ ♦ రాంగ రసాలముఁ గేరు కమ్ర వా
క్యములు గలట్టి మైథిలిని ♦ కానలఁ గోల్పడి కుందకుండునే? ౧౦౦౯

చll తెలతెలవాఱఁ గాంచియును ♦ తేఁకువ జానకి యించు పల్కులన్
దెలియని రామచంద్రునకు ♦ నిన్న జలేజముపై వసించు హం

సీ॥ లలి వహించు నమ్మగువ ♦ సీత నిజంబుగ నేఁడు లేమి ని
చ్చలముగ జూపురీతిఁ దొలి ♦ చక్కని భానుఁడు పుట్టి నయ్యెడ ౧౦౧౦
చ॥ అడవులఁ గాంచి యందు తిరు ♦ గాడెడు జక్కవజంటఁగాంచి నె
న్నడగల కేకులం గని వ ♦ నాబుల హంసలఁ బూలగుత్తుల
బెడఁగగు నేణులం గని వి ♦ భీతమృగాక్షి వరాంగపాళిఁ దా
నెడఁదఁ దలఁచి చింతగొను ♦ నిచ్చట నచ్చట నిల్చి నార్తిమై ౧౦౧౧
చ॥ ఇటులు తపించు నన్నఁ గని ♦ యెడ్డ కలంగి సుమిత్రపట్టి సం
కటపడి లోనలందురి వి ♦ కారము వెల్పలఁ దోఁపకేక మీ
రిట వెతచెంది మావదినె ♦ నేర్పడ రోయక నిల్వఁ బాడిగా
దట మనతండ్రి పల్కఁ దను ♦ జాధము తావు కాన లెండనఁ ౧౦౧౨
తే॥ సరి యవఁగ నిర్వురను కొండ ♦ సంచులందు, తూఁటిపెక్కు వనంబులు♦చొడ్డగిరులు
నదులు దాఁటుచుఁ జనిచని ♦ నాఁడు పూర్తి, నడచి పదునెన్మి దామడల్ ♦కడచినారు.
తే॥ వసుమతీ తపఃఫల సంభ ♦ వంబు జాన, కీసతిం గానఁ జాలమిఁ ♦ గిన్కయడర
నిశ్వసించుచు వారలు ♦ నీడజాత్త, నాద మేమర మైన వ ♦ నంబుఁ జేర ౧౦౧౩
తే॥ తనకులేశుల హృదయ చిం ♦ తనము లెఱిఁగి, యన్ని చోటుల జానకి ♦ నరసి యరసి
కనక మేరువు నపరభా ♦ గమున వెదకఁ, జిన తెఱఁగున భానుఁడ ♦ స్తమయ మందె
ఆ॥ జ్ఞానషక్కి నెఱుఁగఁ ♦ జాలని మూఢుల, మనముకంపె మించి ♦ కనులు గాన
రాని రీతిఁ జెలఁగి ♦ రాముని తనుకాంతి, గెలువనేమొ దిశల ♦ నలమె నిరులు ౧౦౧౪
తే॥ వీణతంత్రులకును బూఁపు ♦ నెలయునేర్పు, శారికలు చిల్కలకు బడి ♦ చదువునేర్పు
వనమునం జంద్రమండల ♦ షక్కినున్న, పటిక. ఱా ♦ మండపమున ని ♦ ల్వఁగఁ దలంచి
ఆ॥ కూరుచుండి రామ - ధారణీ నాథుండు, తమ్ముఁగాంచి యిచట - దాపుఁదండు
నీరు గలుగునేని - నెమకి తెమ్మన లక్ష్మ, ణాఖ్యుఁడరిగె నిల్లు - నమ్మలూని ౧౦౧౫

నీరు లేదోయిన లక్ష్మణుని అయోముఖికాంచి కామించుట

ఆ॥ జలము వెదకి వెదకి - తెలియక సౌమిత్రి, యొంటరిగ మృగేంద్రు - నొప్పునఁజను
నచట నెలవుకొన్న - యాడ యయోముఖియను, కాంత గాంచె నతనిఁ - గాముకియయి
తే॥ మంత్రముచకు లొంగని పాము ♦ మాడ్కి వెంట, నంటియసుర యా సౌమిత్రి ♦ నరసినంత
గర్వకోపమ్ములను ద్రోచి ♦ కడఁకనితఁడు, మరుఁడె నన్నిందు వెదకుచు ♦ మసలువాఁడు.
క॥ అనియంధకార మందస, ఘనతర మోహాంధకార ♦ కలిత హృదయయై
మనసిజుని కవయఁ గోఁగిలి, గొనుటొప్పునుగాని క్రింగఁ ♦ గూడునె యనుచున్ ౧౦౨౧

ఆ॥ వేఁడుదాన వీఁడు ♦ వినఁడేని కడుదవ్వు, గొనుచుఁబోయి యచటఁ ♦ గుచురుపఱచి
యలమి యెడఁదఁగలుగు ♦ నలమట నెడలింతు, ననుచు నెదుట నిలిచె ♦ నసురవనిత.

సీ॥ నిట్టూర్పులందుడి ♦ నిప్పులు చల్లుచు, పెనుపండ్ల నిభముల ♦ వితిచి నమలి
మ్రింగనుబ్బిన పొట్ట ♦ మీఁదఁజుట్టిన కొండ, చిలువల చనుకట్టు ♦ గలయఁజూచి
శరభ సింహాముల దా ♦ సరి పాములంగట్టి, కాళ్ళుల నందెలు♦గా ధరించి
యన్ని వస్తువులఁ గ ♦ ల్పాంత మందున మ్రింగు, మి త్తిఁబోలిన మోము ♦ నెత్తి పైకి

తే॥ కడలి నీటినెల్లను ముంచు ♦ గరిఁ కెపగిది, వెలయు నోటితో బడబాగ్ని ♦ విధమునొంది
విరిసియున్న వెండ్రుకలతోఁ♦ బృథివినిరిఁడఁ,గొలుచునట్టిపాదములతోఁ♦ దలముమీఱి

సీ॥ రక్తమాంస క్రియల్ ♦ క్రమ్మి చాలుగఁ జిందు, ఘనకటి శవముల ♦ కాంచి యెప్పుఁ
బ్రళయ కాలానల ♦ ప్రభనొప్పి మిడుఁగుఱుల్, చిటపట కన్నులఁ ♦ జెదరు చుండఁ
బాద సంఘట్టన ♦ మేదిని వణఁకుచు, జానయా యిదియని ♦ సంశయింప
వననిధి మోఁకాటి ♦ బంటిగాఁ గొండలు, తిప్పలై దొరలుచుఁ ♦ దెరలిపడఁగ

తే॥ పాఁప కడియముల్ ముంగేలఁ ♦ బరిఘవిల్లఁ, బులుఁ దండ లష్టాపద ♦ ముల మినుకులు
సింహాముల కుండలమ్ములు ♦ చెలఁగుచుండ, నడచె లక్ష్మణు నెదుటికి ♦ బెడిదురాలు.

తే॥ నిలిచి వలపున నానంద ♦ జలకణంబు, లెట్టి చిన్నకన్నులనుండి ♦ వఱ్ఱువాఱఁ
జూచెఁ దద్దంష్ట్రికాకాంతిఁ♦ జొప్పడంగఁ,గాంచె లక్ష్మణుండును దాని♦ కాయసుషమ.

తే॥ మునుపు ముక్కంటఁ దెగిన శూ♦ర్పణఖగుణము,తోడఁ దాటక గుణమును♦ కూడినట్టి
యీచెడిపె దుష్టరాక్షస ♦ బృందమంచు, తిరుగునొక కరాళికయని ♦ తెలిసె నతఁడు.

ఉ॥ వీరలు పాపవర్తనలు ♦ వీఱిఁడులుర్ బలుపాఱు సైర్వరిణుల్
కారణమొండె మాకడకుఁ ♦ గ్రచ్చఱ వచ్చుటకంచు లక్ష్మణుం
డారసి ఘోరకాననము ♦ నందు నిసిం జనుదెంచితేల?నీ
వేరి పడంతివౌదు వచి ♦ యింపుమ వైళమ యన్న వెంబడిన్. ౧౦౨౭

తే॥ బిడెము లేనిది చలియించు ♦ నెడఁదగలది, యగు నయోముఖి యిట్లను ♦ నాసతోడఁ
జాలకాలంబు నీయొద్దఁ ♦ జనవులేని, దానవై నను కాంచితిఁ ♦ దమి వహించి. ౧౦౨౮

క॥ సుందరవీరా! మున్నెవ, రుం దాఁకని నాసక్తత్వ ♦ రుక్మము సేకుం
జెందఁగఁ జేసితి సుఖముల,నొందుము తొలఁగింపు మరుని♦ యూగాత్యంబుల్.౧౦౨౯

క॥ ఉపశమమున రక్కసి యిటు, లుపకంతమునఁ వచింప ♦ నుడుకుచుఁ గినుకఁ
జపలిని! యిఁకనిట నిలిచినఁ, గృపమూలిన నాశరములు ♦ గీటడఁచు నినుఁ. ౧౦౩౦

క॥ తొలఁగుమ యనిలక్ష్మణుఁడన, నలుగక రాకాసి యను న ♦ నంగ సుభగ!జో
తలు నేసెద నాప్రాణం, బుల నిలుపుము చెడుగులేదు ♦ పుణ్యమె గలుగున్, ౧౦౩౧

క॥ అభయం బిచ్చితి ననుచో, రభసంబున గంగ పుష్క- ♦ రమె తెచ్చెద నో
యిభజిద్విక్రమ! నిన్నును, నభమున గొనిపోదు తలఁపు ♦ పం గొనునెడకున్. ౧౦౩-౨

క॥ అనుపలుకుల మన్నింపక, కనలున సౌమిత్రి నీదు ♦ కర్ణంబులతో
డను నాసిక క్రెగఁ గోయక, మునుపే, తో లఁగుట శుభంబు ♦ పొమ్మన నదియున్.

క॥ నే వీనిం గొని నాగుహ, లో వైచిన పిదప నాకు ♦ లొంగును సౌఖ్యం
బావహిల ననుచుఁ దలఁచుచుఁ, ద్రోవ విడిచి యొక్క క్రేవ ♦ తొలఁగుచు నిలిచెన్

క॥ మొదటన్ మోహనమంత్రము, కొదుకుచు లక్ష్మణుని వారు ♦ కొని గగనమునం
దెదగందు తోడఁ జను తో, యద మనఁ బఱచెన్ మనోజు ♦ నంగదవలనన్.

చ॥ కరతలమందు పెట్టుకొని ♦ కన్నుల నద్దుచు బొమ్మ చేర్పఁగా
సారగు తొలంగి లక్ష్మణుఁడు ♦ జోటిక మూఁపున నిల్వ, నబ్ధి మం
దర మటు లుండె నింద్రు మద ♦ దంతిని పోలుచుఁ గుంత హస్తుఁడౌ
హరసుతుఁడెక్కు కేక్షినలె ♦ నయ్యెను నక్కసి లేమ యయ్యెడన్. ౧౦౩౬

తే॥ దాని కేలను బొమ్మునఁ ♦ దలను మెడను, నిలిచి సౌమిత్రి గజ చర్మ ♦ కలితుఁ డభవుఁ
డైన లయకాల రుద్రు మ ♦ హా నటేశు, కొమరు వీలసిల్లె జంకును ♦ కొంకులేక.

లక్ష్మణుఁడు రామునికిఁ జింతిం రాముఁడు వెదకఁబోవుట

ఆ॥ అటులు దైత్యకాంత ♦ యనుజుని గొనిపోవ, నిచట విరహ బాధ ♦ నెనయు చున్న
యిన కులుండు నీరు ♦ కొని తేరఁ బోయిన, తమ్ముఁ గుఱ్ఱ రామిఁ ♦ దత్తఱించె. ౧౦౩౮

శా॥ నీరంబుల్ లభియింపవో? తెరువునన్ ♦ విఘ్నంబు లేపారెనో?
నారామామణిఁ గొన్న వార లెదురై ♦ నారో? దురంబయ్యనో?
క్రూరాత్ముండగు పంక్తి కంఠుఁ డితనిం ♦ గొంపోయెనో? యేమొకో?
మేర మీఱెఁడు వేగవచ్చు నతఁ డ ♦ మ్మీథాని రాఁడేలొకో?. ౧౦౩౯

శా॥ నాజీనంబును పోలు లక్ష్మణుని ♦ జ్ఞాప్రబోధంబులన్
రాజద్రీతి గణింపకే జనకజన్ ♦ రామామణిన్ మానమున్
దేజఃకాంతులు కోలుపోయి వనటన్ ♦ దీల్పాటు నొందంగఁ దా
నోజం గాఁగలకే ప్రాణములనే ♦ యుజ్ఝింపఁగాఁ బూనెనో?. ౧౦౪౦

శా॥ దట్టంబయ్యెఁ దమంబు దగ్గతి పదా ♦ ర్థంబుల్ గనన్ రావు నే
నెట్టీ చీఁకటి నెందు రోయుదు మన ♦ స్సే పుండుగా బాధ యూఁ
కట్టెల్ దోఁప దిఁకేమియున్ జెడితి నా ♦ కాయంబు భారంబుగాఁ
దట్టెల్ జీతమేల నాకు ననుజా ♦ తా! సీవు లేకుండఁగన్?. ౧౦౪౧

చ॥ ఎడ తెగకుండు యుద్ధముల ♦ నేపున(బూనిన నాకు(బ్రాణమై
యడరిన నీవు(గూడ మఱు(♦ గైతివె? తమ్ముఁడ! అన్న! నాయనా!
విడిచెద(బ్రాణముల్ ధరణి ♦ వీడెడినై బ్రదుక(గ నేరునే?
కడు(జెడుగే యొనర్చితివి ♦ గావున నీపని యొప్పు నేరికిన్?. ౧౧౪౨

చ॥ తొల(గని డెప్పరంబులను ♦ ద్రోపుడు సేయ(గ(జాలు తమ్ముఁడా!
తల(గని చింత నామదికిఁ ♦ దాపము గూర్చితి బాహుశౌర్య వి
స్ఖలిత మహారివీర! యెద ♦ చంపి యిటుల్ నను వీడ న్యాయమే?
వెలుపల నింత కాల మిటు ♦ వీడి వసించుట నీకు నొప్పునే?. ౧౧౪౩

చ॥ ననుగను తల్లితండ్రులను - నర్మిలి సీతను వీడి జీవనై
చనుటయు నిన్ను పాయు మది ♦ చాలనిచే(గద! జానకీ వియో
గ నిభృత తాప కర్శితుని ♦ గ్రమ్మఱ నీవును వీడి నిన్ను రో
యను పని గూర్చి రెండవ మ ♦ హారి నాకిట సంఘటించితే? ౧౧౪౪

ఉ॥ తమ్ముఁడ నీవు కుమ్మరిలు ♦ దారి వచించెదు వారు లేరు న
న్నిమ్ముగ(జేర వేని త్యజి ♦ యించెద జీవము నిక్కువంబు న
న్నమ్మిన సీతయుం జెడును ♦ నాశము దప్పను తండ్రి కింకఁ బ
ట్టమ్మున నెల్ల రీల్గుదురు ♦ డబ్బఱ యింతకు(గూర్ప(బోలునే? ౧౧౪౫

శా॥ మాంధాత్రాది మహీశ వంశమున సా ♦ మ్రాజ్యంబు గైకోక స
ద్బంధు ప్రేమను వీడి వచ్చు నను ని ♦ ర్బంధంబుతో నెల్ల స
ద్బంధుల్ వల్దన సర్వసౌఖ్యముల మ ♦ త్కైంకర్య సంసిద్ధికై
సంధర్షించు ప్రియానుజన్మ! యిట నీ ♦ చక్కిన్ విడంబాడియే?. ౧౧౪౬

తే॥ అనుచు లేచును ధర(బడు ♦ నలయుసొలయు, మలయు(దెలివొందును మెఱు పైన ♦ మెలయు
నిట్టి చీకటు లలమె నిం ♦ కెట్టు లనును, నడచు(బిలుచు మిబమ్మెర ♦ నడలు బడలు గ్రుండు

తే॥ సీతతోడ నా ప్రాణంబు ♦ చెల(గి కావ, నిద్రసె తను వీడిన ♦ నిశ్చలుండు
రామికిం గతమేమి? భా ♦ రమగు పాప, కర్మ కాలని(గను నోము ♦ గలదె? యనును.

తే॥ ధర్మ మన్ననది జగమున(♦ దనరునేని, నూఱు జన్మంబున సన ♦ మ్మాన్యుఁడగుచు
నన్న యగు(గాక యతఁడు నా ♦ కనుచుఁగత్తి, దూసి ప్రాణము పోకార్ప(♦ దొడఁగు నంత

తే॥ మాయనుండి మేల్కొన్నల ♦ క్ష్మణుఁడుదాని, ముక్కుగోయ(గ నొచ్చిన ♦ మొఱకుటసుర
వై చెం బెడబొబ్బ యదివిని ♦ పద్మనయను(- డక్కజంపాటుతో(దమ్ము ♦ నిక్కువరసె

తే॥ గులకతాల యడవియందు ♦ గూడిదైత్య, సమితి లక్ష్మణుతో నని ♦ సలుపుచుండె
నాఁడు మిక్కుపోయినచుప్పు ♦ నాతిగోము, నేఁడు పేరెలుంగున(గూసె ♦ నిక్కమనుచు

క॥ నీలాబ్ది నిభుఁడు జ్వాలా, మాలా భీలంబుగలుగు ♦ మార్గణమును కెం
గేలం గీలింపఁ దమో, జాలంబులు తొలఁగి పగలు ♦ చందం బయ్యెన్. ౧౦౪౨

క॥ కొండలు నలఁగఁగ ద్రుమాఁకులు, తుండపులుగ విఱుగ ధరణి ♦ తొడిఁబడ వాతో
ద్దండ గతి నడచె దిశలును, దండ ధరుఁడు నడల వడిగఁ ♦ దమ్ముని దెసకున్. ౧౦౪౩

ఆ॥ విలయకాల కాల ♦ జలధి భూస్థలి మీఁదఁ, దెరలినచ్చు కరణి ♦ సరవరుఁడు
సరగ రాఁగఁ జూచి ♦ సౌమిత్రి కష్టంబు, నలదు వలదటంచుఁ ♦ బలుకరించె. ౧౦౪౪

క॥ మీకృపచే మీ భృత్యుఁడు, మీకడ కేతెంచె ననుచు ♦ మిక్కిలిభక్తిన్
బైకొని మ్రొక్కుచుఁ గనఁబడె, పోకాడిన చూడ్కి మరల ♦ బొందు పగిది గాన్. ౧౦౪౫

క॥ కన్నీరు దొరఁగ నిల్చిన, యన్నయుఁ దనలేఁగ వెదకి ♦ యలయుచుఁ జేఁపుం
గొన్న పసికరణి లక్ష్మణు, పెనొగడలిం దడవి తడవి ♦ విరవిర మానెన్. ౧౦౪౬

చ॥ పలుమాఱు దేహము న్నిమిరి ♦ బాష్పముగాఁగఁ బరిష్వజించి య
శ్రుల ననుజన్మ మైరజము ♦ చొక్కముగాఁ దొలఁగించి తమ్ముఁడా!
తొలఁగితి వంచు నెంతయును ♦ దుఃఖము నొందితి నింతసేపు కా
నల నిటు రేయి తామసిల ♦ నామన మెట్లగునయ్య నాయనా! ౧౦౪౭

ఉ॥ కూరిన దేమి తెల్పుమనఁ ♦ గూరిమి నన్నకుఁ దమ్ముఁ డయ్యెడన్
దారిగఁ దెల్ప రాఘవుఁడు ♦ తాపము మోదము నంది యిట్లనున్
దోరపు జన్మకారఁబడి ♦ దుఃఖములం గనియింపఁబోలునే?
వారిధిఁబడ్డ వాఁడలల ♦ పాటువకుం జడియంగఁబోలునే?. ౧౦౪౮

తే॥ మూఁడు జగము లొక్కమ్మడి ♦ ముమ్మరించి, చెనకినను లెక్కసేయక ♦ చీల్చివైతు
నొక్కఁడవు నీవు నాయొద్ద ♦ నుండ వేని, చాలు; వేఱు రక్షణము నా ♦ కేల చెపుమ?

క॥ పోయెడి వెల్లను పోసి, వేయాపదలైన వచ్చి ♦ విరియ విరియ నీ
నాయయ్యా! నీవున్నం, బాయును గా కడరి నన్ను ♦ పటుపంగలవే? ౧౦౫౦

క॥ రాకాసిముక్కు గోసితి, నీకడకుఁ మగిడితినని ♦ నిగిదించితి వా
సోకును చంపపు గదకరు, ణాకర! యను రాఘవునకు ♦ పతఁడిట్లనియెన్. ౧౦౫౧

క॥ చను కట్టుతోడఁ జనుగవ, దొనయుం బలె నున్న ముక్కు ♦ దొడ్డమొరిఁ కైలక్
జెనసెడు చెవ్వుల నసింగొని, తునుమఁగ నేఁచినది యనుచుఁ ♦ దుది నవ్వుటయున్.

క॥ మను వంశ సంభవా! కిను, కను నిను వెన్నంటు నసుర ♦ గనలి పయిం ద్రై
క్కొనక దయ తలఁచి విడిచితె, యని రాఘుఁడు తమ్ము నలమి ♦ యశ్రులు రాల్చెన్

క॥ అంగదలు తొలఁగ వారలు - గంగాధరు వరుణుఁ దలఁచి ♦ కట్టియఁ బుడమిన్
రంగారఁ దొలిచి యంత, ర్గంగం గొని త్రాగి యచటఁ ♦ గడపిరి వేయిన్. ౧౦౬౨

క॥ అడవులఁ జివుళ్ళులు పూవులు, తో డరికఁగా లక్ష్మణుఁడు వి ♦ ద్రుచు మృదు శయ్యం
బడి రామవిభుఁడు తమ్ముఁడు, డడుగుల నొ త్తంగ రాత్రి ♦ యట శయనించెన్. ౧౦౬౫

క॥ జానకి చెఱ వడు పిమ్మట, మానము వేధించుచుండ ♦ మఱఁగి యొక ఫలం
బేని భుజింపని రాఘవుఁ, డానిక నిద్రింప కలఁగి ♦ యలయుచు నూర్చెన్. ౧౦౬౬

క॥ కన్న పెను కాన జానకి, కన్నులకుం గట్టినట్లు ♦ కానం బడుటల్
మన్నీఁడు మఱవమినొ? లే, కున్న రాక్షసుల మాయ ♦ యో? తెలియముగా!

క॥ జనకజ చెంతం దోఁపఁగఁ, దనుకుచు బయలలమి లజ్జఁ ♦ దలరును నన్నీ
వనితామణి డాయును మఱి, వెనుదీయును తనదు నడుము ♦ విధమున మఱుఁగున్ ౧౦౬౮

క॥ జానో వదనాంబుజమునఁ, దేనియఁ గల దొండపండు ♦ తీరగు నధరం
బానితి నిప్పుడు కనులం, బూనికఁ దెఱవంగ డాఁగుఁ ♦ బో! నిదికలయో? ౧౦౬౯

తే॥ తలఁపుకంచెను పంచభూ ♦ తములకంచె, బెద్దదగు దుఃఖ మీరాత్రి ♦ పీడసేసె
చలున తావియు నలుపును ♦ వెలయు కురులు, గలుగు కలికి కన్నులకంచె ♦ ఘనమెరయి

చ॥ జలకణ కీర్ణకారక వి ♦ సార విరాజిత వారిరాశిపై
నలమి విధుండు పుట్టి బడ ♦ బాగ్ని కరార్చులఁ జిమ్మచుండ నూ
ష్మలత భజించి యాకసము ♦ మై సకలంబును బొబ్బలెక్కొని
ట్లలముగ నన్న తీరునఁ గ ♦ డలొక్కనే జుక్కలు మిక్కుటంబుగ ౧౦౭౧

తే॥ ఎలువిధంబుల సీరీతిఁ ♦ బలవరించి, కార్శ్యమొంది రాముఁడు మదిఁ ♦ గలఁతఁజెందఁ
గాంచి లోక బంధుఁడు కని ♦ కరముతోడ, నెలుఁగు తగ్గించి కొనెనన ♦ మొలచి వచ్చె

౧౦ కబంధ పటలము (౫౮)

తే॥ ఊర్వికంచెను మిక్కిలి ♦ మోర్వుతోడి, క్రొత్తడితనంబు గల సీత ♦ కొఱకు వెదకఁ
బక్షులును పలవించిన ♦ పగిదిఁ గూయు, వేకువను రాఘవులు లేచి ♦ వెడలినారు ౧౦౭౩

తే॥ చాలదూరంబు రామల ♦ క్ష్మణులు నడచి, తమ్మినెచ్చెలి గగన మ ♦ ధ్యంబు చేరఁ
జేతులను చాఁచి ప్రాణులఁ ♦ జేర్చి మ్రింగి, బ్రతుకుచుండు కబంధుని ♦ వనము చొరఁగ

తే॥ ఆపెపీలికానేకప ♦ మైన జీవ, వితతి పరుగెత్తి యలసెను ♦ బెదరుచూపు
లొలయ జంకుచు నుండెను ♦ వలను దగులు, కొన్న రీతిని నిలకిల ♦ కొనుచునుండె. ౧౦౭౫

సీ॥ ప్రజల కులాచార ♦ పద్ధతుల్ నెలకొల్ప, లేనివాఁడును కావ ♦ లేనివాఁడు
బలహీనుఁడగు నొక ♦ ప్రభు దేశమున జన, ప్రతతికై నడి భయ ♦ పడెడు నవియు
చెదరునవియు గుంపు ♦ చేరునవియుఁ బఱి, చునవియు విభ్రాంతి ♦ నెనయునవియు
పర్వతక్రియ వొల్లి ♦ నచ్చెదు భూజముల్, పెల్లగిల్లిన యేటి ♦ నెల్లనలును

తే॥ తిరిగిపడు మేఘములు పొంగి♦పొరలువార్ధి,గాఁగఁ గాలుసేతులు పెరుఁ♦గంగఁజూఁచి
నకల జీవులఁ గుప్పగా ♦ జవిరి నోట, వై చికొను కబంధునిచేతఁ ♦ బట్టువడిరి. ౧౦౭౬

చ॥ జనకజ కారణంబున ని ♦ జంబుగ రక్కసిదండు వచ్చి చు
ట్టినదని రామలక్ష్మణులు ♦ డెందములం దలపోయుచుండఁగాఁ
జనఁజనఁ జక్రవాళమను ♦ శైలము డాయుచుఁ జుట్టుచుండె నాఁ
జను బహుభు క్కబంధు కర ♦ పాలములోఁబడి చిక్కరయ్యెడ్ల ౧౦౭౭

తే॥ జానకిని దుఃఖమున ముంచు ♦ దానవేంద్రు, నగర మీయెల్లలోనిది ♦ నవయఁజేయు
మన మనోదుఃఖ మీనాఁడె ♦ మ్రిగ్గునను చు, నన్నపల్కఁగ లక్ష్మణుఁ ♦ డనియె నిట్లు

తే॥ దనుజసైన్యమేయైనఁ జిం♦దముల తుముల, రవము దుందుభి పటహాది♦రావములును
గలుగ వియ్యెడఁ గావునఁ♦దలఁచి చూడ, నేదియోయిది వేఱని♦యెంచువాఁడ ౧౦౭౯

తే॥ పాలనంద్రంబుఁ జిలుకంగఁ ♦ బాలుపడిన, వాసుకియొ? లేక మఱియొక ♦ పన్నగంబొ?
తలయుఁదోఁకయు వట్రువ♦గలుగఁ ద్రిప్పి,దొరకు వానిమ్రింగెడు చొప్పు♦దోఁచునాకు

ఆ॥ తమ్ముఁడనిన పలుకు ♦ తగియున్నదని రామ, ధరణివిభుఁడు మదిని ♦ తలఁచునంత
మూఁడు యోజనములు ♦ముందఱఁ జని కొండ,పగిదినున్న యాక♦బంధుఁజేరిరంత

సీ॥ ఇద్దఱు సూర్యుల ♦ నేక పర్వతమునఁ, బూడ్చిపెట్టిన యట్లు ♦పొలుచు కనులు
కడుపు మధ్యను నోరు ♦ కడలిగాఁ బండ్లసం,దులు యోజనాయతి ♦ యెలయుచుండ
దనుజులు సురలబ్ధిఁ ♦ ద్రిచ్చుచోఁ జాఁగిన, యహిరాజుఁ బోలిన ♦ హస్తయుగము
కొలిమి తిత్తినిపోలె ♦ జ్వలన ధూమంబులఁ, జెదరఁ జిమ్మెడు ముక్కుఁ ♦ జెరమలొప్ప

తే॥ బాడబ జ్వాలవంటి జి ♦ హ్వాయును చేతు, లనెడురాహున కడలి న ♦ ల్లనిమహీధ్ర
గుహానుచేరిన చంద్రము ♦ గ్రొచ్చిరెండు,గాఁగఁజోల్చినట్లగు దంష్ట్రి♦కలును మెఱయ.

సీ॥ పంచ భూతములును ♦ పంచపాతకములు. కూడి రూపొందిన ♦ కొమరు మేను
కను లను రవి చంద్రు ♦ లను మింగ్ర వచ్చి ప, క్ష్మలములఁ పాములఁ♦గాంచి రాహు
కేతు లాపనిమాని ♦ క్రకేవల నలరారు, గుహల నిద్రిలి రనఁ ♦ గొఱలు చెవులు
కల్లసాక్ష్యమువల్కఁ ♦ కఱకరు లొందెడు, ఘన రౌరవముఁ బోలు ♦ గడ్డుకడుపు

తే॥ కాల మాసన్న మగు ప్రాణి ♦ గణముఁబట్టి,పడవ వంటి చేతులజే రి ♦ కడుపునందు
వైచు కొనుటలో యమునింటి ♦ వాకిలివలె, నున్న కడుపెద్ద నోటితో♦నొప్పువాఁడు.

తే॥ వారిధింబలె ఘోషించు ♦ వాఁడు హాల, హలమువంటి నల్లనిమేను ♦ గలుగువాఁడు
చక్రమునఁ దలదెగి పడ♦ స్రగ్గు కాల,నేమివలెఁ బెనుమొండెంబు♦నెగడువాఁడు.

తే॥ పంతమున శిఖరంబును ♦ పవనుఁడెగురఁ, వైవఁ దలలేని మేరువు ♦ వంటిమేను
గలుగువానిఁ గబంధుని ♦ గాంచినారు,రామలక్ష్మణు లిర్వు ర ♦ బ్రంబుతోడ.

మ॥ చతురంభోధి పరీతమైన జగతీ ♦ చక్రంబు సర్వంబు సం
గతమై తూఱఁగఁ దగ్గ నోరుగని యీ ♦ క్ష్మా భృద్గుహాద్వార ము
ద్ధత రక్షఃపుర సాల మార్గమగు స ♦ త్యంబంచు సీతేశుఁ డు
ద్ధృతినుండం గని లక్ష్మణుండు కడు సం♦దేహంబుతోఁ గాంచుచున్.౧౦౮

ఉ॥ క్రూర కరాళ భూతమిది ♦ ఘోరకరంబుల కబ్బ జీవులన్
వారి కుదించి నోటఁబడ ♦ వై చెడు నట్టిది దీని చేతులం
దారితి మింకఁ దప్పు కొను ♦ దారి గనంబడవన్న! చేయఁగాఁ
గారియ మేదియున్న దనఁ♦గా రఘునాయ్యఁడు పల్కఁ దమ్ముతోన్.౧౦౭

చ॥ కుతలము నుద్ధరించు వర ♦ ఘోణిని పోలిన లక్ష్మణా! వెస
గతుకఁగఁ జూచె భూతము; జ ♦ గంబున దీనికి నిల్వఁ దానముఁ
వెతకిన లేదు దొడ్డ దిది ♦ పృథ్వీ సమ స్తము చుట్టివచ్చు దీ
ర్ఘతమ కరంబు లొప్పిదది♦కాఁగల దెయ్యది యింకఁ దమ్ముఁడా!. ౧౦౮

తే॥ ధరణిజాతఁ గోల్పోయితిఁ ♦ దండ్రిపోయె, నిందమోచితి బ్రతుకంగ ♦ నేర నేను
దీని నోటను పడియెదఁ♦ దృప్తితోడ,నీవుతప్పించు కొనిపొమ్ము♦నియతచరిత!౧౦౯

ఉ॥ తల్లులు చింతమేఁ దలరఁ ♦ దమ్ములు వంతలనొంద వృద్ధులున్
దల్లడమంద లోకములు ♦ తప్పక దెప్పెడు జీవితంబు నే
నొల్లను సీత రాక్షసుని ♦ యొద్దఁ ద్యజించితి నంచు భూమిభృ
త్తల్లజుఁడైన యీ జనక ♦ ధారణినాథు మొగంబుఁ గాంతునే?. ౧౧౦

కం॥ సీతను కావఁగఁ జాలని, భూతలపతి లక్ష్మణుండు ♦ పోలుప్రగఁ గావఁ
బ్రీతిం బ్రతికెడు వాఁడన, నాతరమా యసువు నిలుప ♦ నయగుణ వర్యా!. ౧౧౧

ఉ॥ బమ్మెర రాముఁడీ కరణిఁ ♦ బలఁగఁ దమ్ముఁడు కాంచి యిట్లనున్
నెమ్మని మీకు దాసుఁడయి ♦ నేఁజనుదెంచిన పిమ్మటం గదా
యిమ్ములు దప్పుచున్న యవి ♦ యే మరణింసక తప్పునేని వ్య
ర్థమ్మగుఁగాక యూడెము కృ♦తార్థత నొందునె యెన్ని భంగులన్?.౧౧౨

కబంధుచే జిక్కినరామునకు లక్ష్మణుఁడు ధైర్యవాక్కులు పలుకుట

ఉ॥ వచ్చిన యాపదఁ గెలుచు ♦ వారలె శూరులు యుద్ధభూమిలోఁ
జచ్చెదు వారిఁ జంపుటలు ♦ సాహసకార్యము కాదు చూడఁగా
నచ్చుగఁ దల్లిదండ్రులకు ♦ నన్నలకున్ సిలుగొందు వేళఁ దాఁ
జచ్చినఁగాదె మున్ను తన ♦ జన్మము సార్థకమౌ ధరాస్థలిన్. ౧౧౩

మ॥ తరళాక్షిన్ జనకాత్మజన్ గొని మహో - దారుండు రాముండు డె
ప్పరమా కాసల నుండఁగా నిదురయిన్ - వర్జించి రక్షించెఁ న

ప్పరమోదారుఁడు లక్ష్మణుం డనిసయా - భవ్యాత్ములే వీఁడు ము
ష్కరుఁ డన్నన్ వదినెక్ ద్యజించె ననిప - ల్కక్ సైఁపఁగా నేర్తునే?

మ॥ భవదీయాగ్రజు నాజ్ఞకుక్ వశుఁడనై - భద్రంబులం గూర్పు నీ
కవు దుఃఖంబుల లెక్కసెట్టకుము నీ - ప్రాణంబులక్ జానకీ
ధవుకై వీడఁగఁ గూడునేని యది మో - దంబారఁ గావింపు మం
చవధానంబుగఁ బల్కఁ తల్లిపలుకుల్ - వ్యర్థంబు గావింతునే?. ౧౦౪

మ। నను గన్నట్టి సుమిత్ర యేనును భవ ♦ న్మాతక్ నినుక్ గొల్చుచో
జనముల్ మెచ్చుచు సంస్తుతింపఁగ మన ♦ స్సంబంధముల్ మార్పులక్
గొన కిట్లన్ని విధాల కష్టములు మా ♦ కుం గల్గినక్ మీకునై
తృణ కల్పంబుగఁ ప్రాణముల్ విడుతు ము ♦ ర్విం గీర్తి సంలబ్ధికై

మ॥ ధర నామ్నాయములుక్ సురేశ్వరులు నం ♦ తంబొందినక్ నాశముక్
బొరయంబోనని నీవు, దంతి నిచయం ♦ బుం దిన్చు నీ కానలో
గురువు ల్వాఁడు భూత మొండు బలముం ♦ గ్రుంగించి హింసింపఁగా
నఱుటల్ నమ్మఁగఁబోలునే? విను జనుల్ ♦ హాస్యంబు గావింపరే?

తే॥ సీత విడిపించి కీర్తిని ♦ చెందలేక, బవరముం జేయఁ జాలక ♦ భయము నొంది
ప్రాణములఁ బాసెనని లోకు ♦ లందురేని, దాని కంటె నపఖ్యాతి ♦ ధరణిఁ గలదె?

తే॥ లోకనాయక! యిది లెక్క ♦ లోని దగునె?, మనల లాగు నీచేతులఁ ♦ దునుకలుగను
ఖండనం బొనరించెదఁ ♦ గాంచు మిప్పు, డనుచు ననుజుండు ముందున ♦ కరుగునంత

తే॥ తమ్ము దాఁటి ముందునకేగె ♦ దాశరథియు, నతని వారించి సౌమిత్రి ♦ యరిగెమున్ను
అన్య లెవ్వరు లేరు వా ♦ దాట దీర్ప, ననుచుఁ గనిన సురలు చింత ♦ నందినారు.

చ॥ ఒకమొగ మందు కన్నుదుగ ♦ యొప్పున నిర్వురు డాయునంతనే
మెకమెక పాటుతోఁ గినుక ♦ మీఱి కబంధుఁడు యుద్ధ వీర నా
యకులగు మీర లెవ్వరన ♦ నల్కయుఁ జింతయుఁ గల్గి- తెప్ప వా
ల్పక నిలుచున్న వారిఁగని ♦ లక్ష్యము చేయర యంచు నాతఁడుక్. ౧౧౦౧

ఉ॥ రోష రుహాగ్నిచే నొడలి ♦ రోమము లెల్లను మూఁడుచుండ వి
ద్వేషము వెంచి వాఁడు కసి ♦ దీఱ గ్రసించి మెసంగువాఁడ భూ
రీషణతోడ నంచు గ్రహి ♦ యింపఁగ వాని భుజంబులక్ మహా
...భీషణ ఖడ్గ ధారలను ♦ పీచ మడంగఁగఁ ద్రుంచి రొక్కటక్. ౧౧౦౨

తే॥ కేలు తెగి యొడలున నిరు ♦ క్రేవలందు, చిట్లుచిట్లున రక్తంబు ♦ చిమ్మచుండ
పొడవు వెడఁపులు తెగిపడఁ ♦ బొలుపు చెడిన, పర్వతంబుచందమునఁగ ♦ బంధుఁడుండె

కబంధుఁడు శాపముక్తుఁడై రాముని వినుతించుట

మ॥ తన హస్తంబును రాముఁ డంటు కతనన్ ♦ దత్పూర్వ శాపంబుతో
ఘన పాపంబులు దీఱిపోవ ఘనువన్ ♦ గంధర్వ వర్యుండు తొం
టి నిజాకారము దాల్చి పక్షివలె మిం ♦ టిం జేరి శ్రీరామ ల
క్ష్మణులం గాంచి భయంబు భక్తియు మదిన్ ♦ సంధిల్లఁ గేలోడ్చుచున్

శా॥ పుణ్యాత్ముండు గడించి యత్యధిక స ♦ మ్మోదంబు డెందంబునన్
గణ్యం డీతఁ డజామరాధిపులకున్ ♦ గష్టింప విజ్ఞాన నై
పుణ్య ప్రక్రియఁ గానవచ్చెడు తపః ♦ పుణ్య స్వరూపంబు లా
వణ్య వ్యూహ మటంచు భక్తి వినుతిం ♦ పం జొచ్చె నుత్సాహియై.

శా॥ శ్రీకాంతా! బహు పాప సంచయముచేఁ ♦ జింతించుచున్నట్టి నా
యీ కాలుష్యముతోడ శాపమును పో ♦ యె న్నిన్ను గన్నంతనే
లోకేశుండవు ధర్మసాక్షి వికఁ జా ♦ లుం జాలు నీరూపమే
లా కైకొంటివి మమ్ము బోంటులకు నె ♦ ల్లం దెల్పఁ గానేకదా!. ౧౧౦౬

ఉ॥ మూలములేని నీవు జగ ♦ న్మూ దగవ్యూనఁగఁ జేయ వేయు వే
సాల నె ఱుంగ నెవ్వానికి ♦ శక్యము? నీదగు లీలలెన్న నే
జాలుదునయ్య! నీవు వట ♦ సాలమొ? పత్త్రిమొ? యందు పండు సం
శీలుఁడవో? ముకుందుఁడవో? శ్రీదుఁడవో? తెలియంగఁ బల్కవే. ౧౧౦౭

ఉ॥ కాంచెడు వాఁడవున్ దెలియు ♦ కాంచనమున్ గను కన్నులుం గన
గాంచిన శక్తి వీవ యొడి ♦ కంబున దేనిని తాఁకకుంచు వీ
వంచనయేల? యీభువన ♦ వర్గము గర్భమునం ధరించి వె
ల్లించెడు నీవు పూరుషుఁడొ? లేమవొ? రెండును గావొ? తెల్పవే. ౧౧౦౮

ఉ॥ ఈవ విరించియున్ హరుఁడ ♦ వీవ జగంబులు నీవ వస్తువుల్
నీవ శ్రుతుల్ తదర్థమును ♦ నీవ యనంతుఁడ వీవ సర్వరూ
పావలి కావలన్ వెలుఁగు ♦ నాదిమ తత్త్వమునీవ సర్వము
న్నీవ యటన్న తక్కుఁగల ♦ నిర్జరు లల్క వహింపనేర్తురే?. ౧౧౦౯

చ॥ ఎనిమిది దిక్కులే బిగివ ♦ హించిన గోడలు గాఁగ లోకముల్
పెనుగదులై రహించు ఘన ♦ వేశ్మమునందున మూఁడు త్రోవలం
బనుపడు చోట నిచ్చ విరి ♦ వాఱని సారస కర్ణికాంతరం
బున వసియించు జ్యోతిమయ ♦ మూర్తివి నిన్నెఱుఁగంగ శక్యమే?

ఉ॥ ఎల్ల యెఱుంగ లేని దెస ♦ లెన్నిది లోపలనున్న భూమిపై
మొల్లముగా దివౌకసులు ♦ మోదము నంద నొనర్చువేల్మ్రొలం

డెల్ల వాపిన్ను సీవ భుజి ♦ యింతువు దివ్యులకిత్తు రెండు నీ
యుల్లసితంపు వేడ్క-లని ♦ యుల్లముగం గనువార లెవ్వరో?. ౧౧౧౧

ఉ॥ ఓయి సనాతనా! జలధి ♦ యుబ్బుచుఁ దగ్గుచు నుండునట్లు త
త్పాయిక బుద్బుద ప్రకర ♦ భంగి జగంబులు పుట్టి పొల్చుచున్
నీయుదరంబునం దడఁగు ♦ నీదగు లీల లెఱుంగలేము నీ
మాయను దాఁటి నిన్నుగన ♦ మాటలొకో యది మమ్ము బోంట్లకున్?

ఉ॥ నీదగు లీలలం దెలియ ♦ నిర్జర వర్యులు నేర్చినారలో?
వేదము లట్లు పల్కినవొ? ♦ విప్పుగ మేమెఱుఁగంగలేము బ్ర
హ్మాదులు వొందఁగా నరిది ♦ యైన మహోదయ మొందినాఁడ నా
మాదిరి భాగ్యమెవ్వరు స ♦ మంచిత రీతి భజింప రెయ్యెడన్. ౧౧౧౩

చ॥ సిలుగుల కాలవాలముగఁ ♦ జిక్కిన జన్మ పరంపరల్ తెగం
దొలఁచితి దుష్టదేహమును ♦ దోర్చితి సుందర దేహమిచ్చి బు
ద్ధి లవము గూర్చి మోద జల ♦ ధిన్ ముసిఁగించితి మోహ దుఃఖముల్
తొలఁగిన పెట్టి సత్కృతులు ♦ తూకొని చేసితి నిట్టి సిద్ధికై ?. ౧౧౧౪

ఉ॥ అంతయు నీ యపార కరు ♦ ణాకర తత్త్వముఁ గాంచి పొందితిం
జింతలు దక్కినాఁడ సని ♦ చింతన సేయుచు వీరి పుట్టువుల్
సుంత వచించినన్ సుమన ♦ సుల్ తలపోసిన వెంట కెగ్గు యో
చింతుఁ గదా యటంచుఁ బసి ♦ చెంగటి లేఁగ విధాన నిల్వఁగన్. ౧౧౧౫

ఉ॥ శ్రీరఘురామచంద్రముఁడు ♦ చిత్తము రంజిలఁగాంచి లక్ష్మణా!
తా రజనీచరత్వమును ♦ తక్కి-మహోజ్జ్వల దేహమంది పొ
పారఁగ నిల్చినాఁడితని ♦ నారసితే యన లక్ష్మణాఖ్యుఁడున్
గారవ మారఁ గాంచి యడు ♦ గన్ దను విట్టని పల్కి వారికిన్. ౧౧౧౬

కబంధుఁడు కర్తవ్యము తెలుపుట

సీ॥ దనువను పేరి గం ♦ ధర్వుండ వర తపో, బలమునఁ గామ రూ ♦ పంబు వడసి
యొక్క రక్కసిరూపు ♦ నొంది వేడుకస్థూల, కేశుఁడన్ ముని జేరి ♦ కేరినంత
నాతఁడీ రూపె నీ ♦ కగుఁగాక యన వేఁడి, శాపమోక్షము తీరు ♦ చక్కనెఱిగి
యిం(దునితోఁ బోరి ♦ యిట్టిరూపము గొంటి, మీహాస్తములు దాఁక ♦ మేలుగంటి

తే॥ లోకరక్షణ వినుత సు ♦ శ్లోకులీరు, మిమ్ముసొడగంటి సుఖముల ♦ మీఱుచుంటిఁ
దండ్రులకుఁదండ్రులగుమిమ్ము ♦ ధాత్రిఁగాచు,నారులేరైన నాకూగ్చు ♦ పల్కవినుఁడు

తే॥ తరణిలేని వారికి సము ♦ ద్రంబు దాఁట, నరిదియగు పగిదిని సీత ♦ నరయు కొఱకుఁ
దోడులేనట్టి మీకు శ ♦ త్రువులగెలువ, దుష్కరం బగుఁ గావునఁ♦దోడుగొనుఁడు.

ఉ॥ లోపము లేని మీస్థితిని ♦ లోఁకువ యుంచు వచింపఁ జాల మీ
చాప శరంబులే గెలువఁ ♦ జాలు జగత్త్రయ, మైన లోక సం
తాపము గూర్చువేళ నగ-ధన్వి వెసం బ్రమథాళిఁ గూడియే
యేపు వహించుఁ గాదె యటు ♦ లే యిపు డీరును కొండు బొసటన్.

చ॥ కుజనుల మైత్రి గొన్నఁ దమ ♦ కుం గడగండ్లు లభించు టబ్రమే?
సుజనుల గూడువారలకు ♦ శోభనముల్ పురణించుచుండు న
క్కజముగ జీవరాసులను ♦ గాదిలి తల్లినిపోలెఁ గాంచు చా
రజమున మిమ్ము గాంచు రహి ♦ రాజిలు నాశబరిం గనుండొగిన్. ౧౧౨౦

ఉ॥ ఆవల సూర్యపుత్త్రుఁడు మ ♦ హాగుణశాలి కపీంద్రుఁడైన సు
గ్రీవుని ఋశ్యమూకమున ♦ క్షీరజలంబులఁ బోలెఁ గూడి మీ
దేవిని గాంచు యత్నమును ♦ తేర్చుట మేలని పల్కి మొక్కి సు
శ్రీ విలసిల్ల వీడుకొని ♦ చెచ్చెర నేగె వియత్పథంబునన్. ౧౧౨౧

తే॥ దనువు పల్కిన మార్గానఁ ♦ జనుచువారు, శైలకాననముల దాఁటి ♦ సంజవేళ
రెండు మాతంగములు చేరు ♦ క్రియ మతంగ, మౌని యాశ్రమస్థలికి స♦మ్మతిని చనిరి.

౧౧ శబరీ మోక్షణ పటలము (౯)

ఉ॥ కోరిన వారి కోరికలఁ ♦ గొంచక యిచ్చెడు కల్పశాఖులన్
తీరున నందఱుం గొనఁగఁ ♦ దియ్యని పండ్లను తాఁజ పూవులన్
మీఱి యెసంగు నాశ్రమము ♦ మేదిని వారల స్వర్గ భూమియన్
సారున ధర్మయుక్తులకు ♦ సమ్మద మోక్షమనంగ నొప్పుగన్. ౧౧౨౩

చ॥ కని ముదమంది రాఘవుఁడు ♦ కల్లు పథిశ్రమమెల్లఁ ద్రోచి నె
మ్మనమునఁ దన్ను తాఁ దలఁచి ♦ మాన్యతపం బొనరించుచున్న వృ
ద్ధను శబరిన్ సమంచిత ము ♦ దంబునఁ గాంచి మహాత్మురాల! యో
జనని! యనామయంబె? యన ♦ సంభ్రమ హర్షము లుల్లసిల్లఁగన్. ౧౧౨౪

ఉ॥ రామ! రమాభిరామ! జయ ♦ రామ! శుభావహనామ! సద్గుణ
స్తోమ! యవిద్య మాసి మన ♦ సుం దపసుం బరిపక్వమందె నా
బాము కృతార్థమయ్యెను కృ ♦ పామయ! నీటి కేగుదేరఁగా
నీముఖ పంకజంబు గని ♦ నేఁదనువందు ఫలంబు గాంచితిన్. ౧౧౨౫

ఉ॥ ఆఁకలి గొంటివయ్య నఘ ♦ యీడి శ్రమంబు వహించితయ్య నే
నీకొని నీకుగా ఫలము ♦ లేఱిచి యుంచితి నానుమయ్య నీ
యీఁకలి దీఱి లోకములు ♦ హర్షము నందవె యంచు మున్నుగా
మేకొని పండ్లఁద్రుంచి చని ♦ మిక్కిలి వాని నొసంగె భ్రాంతివై. ౧౧౩౯

ఉ॥ ఆతఁడు ప్రేమమైఁ గొని ♦ లావళి నానుచునుండ నింద్రుఁడుఁ
ధాతయు శంభుఁడుఁ సురలు ♦ తత్పరులై చనుదెంచి నీదు వి
ఖ్యాత తపంబు సత్ఫలము ♦ నందెడు వేళ సమీపమయ్యె నీ
తా తరుణీపతిం దనిపి ♦ తక్కక మాయెడఁ జేరుమా యనన్. ౧౧౩౭

ఉ. నీనిట కేగుదెంతువని ♦ నిర్మల భక్తిని యిన్నినాళ్లుగా
భావమునంను నిన్నె బహు ♦ భంగుల సంస్తుతి సేయుచుంటిఁ బ్రా
ణావలి నిల్పియుంటి ఫల ♦ మందెను పుణ్యచయంబు తండ్రి! నేఁ
డీవహినన్న, వారు జన ♦ యిత్రి! శుభంబుల నొందుమా వెసన్. ౧౧౩౮

ఉ॥ నీవలనన్ శ్రమంబులను ♦ నీఁగితి మమ్మఁగా! దుఃఖ సంతతుల్
ద్రోవఁగఁ గంటి మింక తలి ♦ తోఁపఁగఁ బుత్త్రులకున్న యెల్లఁ జే
శాలల పంకముల్ తొలఁగ ♦ వా? యని యచ్చట నిల్చిరానిసిన్
వేనల బుశ్యమూక పద ♦ పీఠము జూపె నిపాది ప్రీతివై. ౧౧౩౯

ఉ॥ మోక్షము చేరఁదగ్గ పథ ♦ ముఁ దివరించెడు జ్ఞానికై వడిన్
శిక్షితరీతి నాశబరి ♦ చెప్పిన పల్కులు శాస్త్రరీతులన్
సుక్షములై నవారు విని ♦ సూటిగ జ్ఞాన సుధం గ్రహించి ప్ర
త్యక్షిత తత్త్వులై యలరు ♦ నంచసునన్ విని రా రఘుప్రభుల్ ౧౧౪౦

తే॥ శబరి యవ్వలఁ దన యోగ ♦ శక్తివలన, శాశ్వతంబగు ముక్తిక ♦ శాశ్వతంపు
తనువు విడువఁగఁ గని చోద్య ♦ మనుభవించి, యామె తెలిపిన త్రోవనే ♦ యరిగినారు.

తే॥ వనులు కొండలు నదులును ♦ వెనుకఁ బడఁగ, నడచు జనులెల్లఁ జేయు స్నా ♦ నంబుకతనఁ
బాపమును నగ్ని చల్లాఁతి ♦ పాడి కరఁగి, పరి నట్లున్న పంపను ♦ జేరినారు. ౧౧౪౨

ఆరణ్యకాండము సంపూర్ణము.

శ్రీ రామచంద్రార్పణమస్తు.

ఓమ్ తత్ సత్.

శ్రీరామ.

కంబ రామాయణము. ❀ కిష్కింధా కాండము.

౧ పంపా పటలము. (౪౨)

మ॥ సుజన ధ్యేయ విధానమై శుభదమై ♦ సుజ్ఞేయమై మూలతో
యజమై వ్యక్త గుణాత్మకంబునయి జ్ఞా ♦ నానంద తత్త్వంబునై
త్రిజగత్కారణమై చరాచర సుహృ ♦ త్పీఠస్థ హంసంబునై
యజముఖ్యార్థిత జన్మమై వెలయు బ్ర ♦ హ్మంబంద్రు సీతావిభుఁ. ౧

మ॥ మకరందంబులఁ జిందు తామరలచే ♦ మాన్యంబయై మత్తదం
తి కదంబంబులు స్నానమాడఁదగి, నీ ♦ తిం బోలె లోఁతై, సితో
దక పూర్ణంబయి వార్ధినా, మెఱుపు ల ♦ బ్జంబుల్ పురాణింప ద్యో
తకమా నంబరమట్లు, పంప వెలసెఁ ♦ దద్జ్ఞుల్ ప్రశంసింపఁగన్ ౨

చ॥ మలిచిన నిద్దపుం బటిక ♦ మాడికి నొప్పెడు స్వచ్ఛ పుష్కరం
బులు తెర లుప్పతిల్లఁ బొలు ♦ పుం గొను వన్నెల తూల మెట్లకుం
దలకొని పెక్కు రంగులను ♦ తాల్చి, బహుశ్రుతుఁడయ్యుఁ దత్త్వముం
దెలియని యజ్ఞ మానసము ♦ తీరునఁ గానఁగవచ్చె నయ్యెడన్. ౩

ఉ॥ ముత్తెపుఁ గుప్ప లెల్లెడలఁ ♦ బొల్చు తటాకము విద్రుమప్రభో
ద్యత్తతిఁ బోలు పాదరుచి ♦ యందిన హంసము హంసెమూఁకతోఁ
జిత్తము రంజిలు దిరుగు ♦ చెన్ను రహించెను బుుషిసంతతుల్
మెత్తము చుట్టి రా నడుమఁ ♦ బూర్ణ శశాంకుఁడు క్రాలు మిన్నునన్. ౪

చ॥ అసమ తపస్వి గాధిసుతుఁ ♦ డబ్ధి పరీత మహీతలంబు జీ
వ సమితి వేద పారగుల ♦ బ్రహ్మకు మాఱుగ సృష్టిసేయఁగా
నసమునఁ బూను కాలమున ♦ నంబుధి మాఱుగ శుద్ధ తోయధిన్
వెస సృజియించె నొక్కొ యనఁ ♦ బెంపయి యొప్పెఁ దటాక మయ్యెడన్. ౫

చ॥ రవి నెదిరించు తేజమునఁ ♦ గ్రాలు ఫణామణు లొప్పు పన్నగుల్
తవిలి వసించు లోకమిది ♦ తక్కక చూడుఁడి యంచుఁ జూపు లో
తు వఱలి యుండియుఁ వెలసె ♦ దోష నిహీన విభాసి సత్కవి
ప్రవరుని కావ్య భావ రస ♦ పద్ధతిఁ బ్రస్ఫుటమై ప్రమేయమై. ౬

చ॥ జల విహగంబులందు ♦ పలు ♦ చందములన్ విహరించు చీవలా
వలకును పాఱు చస్ఫుట ర ♦ వంబులు సేయుచునుంట పెక్కు భా
షలు గల పెక్కు దేశముల ♦ జానపదావళి యొక్క పట్టున
స్థలి నొక వీథిలోఁ దిరుగు ♦ చాడ్పు వహించె వినోద పద్ధతిన్. ౭

చ॥ సరసున రక తామరస ♦ షండమునన్ వసియించు హంస లా
సరసిజవాసినిన్ ధరణి ♦ జాతను గూర్చి వచింపలేము ము
చ్చిరుచును రాము నెమ్మొగము ♦ చేరికఁ జూడఁగలేక ఖిన్నతం
బొరయుచు వహ్నిలోఁ బడెడు ♦ వైనమునం గనుపట్టె నయ్యెడన్. ౮

చ॥ ఎఱుకువ నిర్మలంబయిన ♦ యేపున నుండియు నప్పు డప్పు డు
స్తరమగు మాయ గప్పఁగ ని ♦ జస్థితి గానక పోవు రీతిఁ బు
ష్కరిణిని గల్గు ముత్తెములు ♦ గట్టుననిల్చి పరీక్ష సేయఁగా
మఱుఁగగుచుండు నందు జల ♦ మధ్యమునం గల నాచు మొక్కలన్. ౯

ఉ॥ మోదములేని రామ జన ♦ ముఖ్యుఁడు చూచిచో సతీత్వమున్
సాదుగుణంబు రూపమగు ♦ జానకి కన్నుల చుట్టలంచుఁ బెం
పేదఁ దలంచి బాష్పజల ♦ మీఁడని కన్నుల నీరు గార్చి వి
చ్ఛేద మనస్కుఁడౌ ననుచుఁ ♦ జింతిలి లోన నడంగి వాలుగన్. ౧౦

చ॥ వెసరుల నుండి పంక మద ♦ విశ్రుత వారణ మస్తకంబులన్
జెదరిన ముత్తెముల్ మటియుఁ ♦ జెన్నగు పెక్కు వినూత్న రత్నముల్
మెదలుచు మీఁద రాజిల గ ♦ మించుచు వచ్చెడు వాఁగు వెల్లువల్
మదవతు లుల్లసిల్లి చనుఁ ♦ మాడ్కిఁ గనంబడుచుండు నయ్యెడన్. ౧౧

చ॥ మదకరు లుల్లసిల్లి జల ♦ మధ్యముచేరి కలంపఁ బుష్కరా
స్పదము భుజంగ పుంగవులు ♦ సల్పిన దర్పక సంగరంబుచే
నదవదయై శ్రమం బతిశ ♦ యంబుగ నొందిన వారకాంత యొ
ప్పిదమున నుండె; స్వార్థపర ♦ వీరుల కార్యము లిట్టివే కదా?. ౧౨

చ॥ కొదరుచు నింగి రాయు పెను ♦ గొండలనుండి స్రవించు తేనెయున్
మద గజ ధారలున్ గుసుమ ♦ మంజరులన్ భ్రమరంబు లూడ్చు పె
ల్లిదపు మధుద్రవంబు నట ♦ లీనముగా జలపాయు లెల్ల రు
న్మదితులె యాట నయ్యదొక ♦ మానిని యోష్ఠసమం బనం దగెన్. ౧౩

ఉ॥ బాసలయందు బంధురత ♦ భాసిలు లక్షణ లక్ష్యజాలమున్
వీస మెఱుంగకుండు పెను ♦ వేటఁడు లోకటఁ గూడి వేడ్కమో

గాసటబీసటు బలుకు ♦ కైవడి నవ్వయ ఖంధ శూన్య ని
పాకసిత వాగ్వినోదములఁ ♦ గ్రాలు విహంగచయంబు లయ్యెడ్ఁ. ౧౪

ఉ॥ ప్రాణసమంబుగాఁ దలఁచి ♦ బాళిని కౌఁగిలి గాంచు హంసికఁ
బ్రాణములఁ గళేబరము ♦ పాసిన కైవడిఁ బాయు హంస గీ
ర్వాణ పదంబునుండి యల ♦ రఁ ముసుఁగం జను వేల్పుబోట్ల శిం
జాన మృదుస్వనంబు తన ♦ జాయ యెలుంగని సంభ్రమించెడుఁ. ౧౫

చ॥ పెను గిరులందు నుండి బహు ♦ వేగముగాఁ బ్రవహించుచుండు వా
హినులు సుగంధ వృక్షముల ♦ నీడిచి తేచుచుఁ దెచ్చి నింపఁ బ
త్తఁ జను లిమ్మహిమై నొరసి ♦ దండిగఁ బాత్రను నించు గంధమ
హ్నినువున నొప్పు వర్షఋతు ♦ వందల యయ్యమృతాలయాంబువుల్. ౧౬

ఉ॥ సాంకవగంధి మోవికిని ♦ సాటి వహించెడు హల్లకంబులం
బొంకముగా స్రవించు మధు ♦ వుం దగఁ గ్రోలి మరించు సక్రముల్;
సంకెలలం బలెఁ జారిది ♦ జన్మ మృతుల్ వహించుంచు లీల ను
ల్లంకు లొక ళ్లొకళ్లుగ మి ♦ లం గొన మున్నుచుఁ దేలుచుండెడుఁ. ౧౭

ఉ॥ ఇంచుగ రామభద్రునకు ♦ నిందిర జానకిఁ దెచ్చి యిచ్చు నే
ర్పించిత శక్తి లేమిఁ దమ ♦ కైస తెఱంగున మేలు గూర్ప యో
చించి మరాళముల్ నడకఁ ♦ జెంగలువల్ కనులఁ బ్రవాళముల్
కాంచనదేహ యోష్ఠమును ♦ కానఁగఁ జేయుచు నుండె నత్తఱిఁ. ౧౮

చ॥ తొడవులకాంతి దిక్కులను ♦ దూఁటఁగ నిత్యముఁ దానమాడ సం
దడిఁ జనుదెంచు నిర్జర మ ♦ దావళ యానలు చేతి హంసలఁ
గడఁగుచు నందియాయఁ జెలి ♦ కత్తెలు తత తటమందు నిల్చు కై
వడిని సరస్తటస్థ సుమ ♦ వల్లులు హంసలతోడ నొప్పెడుఁ. ౧౯

ఉ॥ మేటి తటాక నీరముల ♦ మీఱు బక ప్రతిబింబ దృశ్యముల్
స్ఫాటిక కాంతులం గులుకు ♦ స్వచ్ఛ జలంబుల నుండు మత్స్యముల్
పాటిలఁ గాంచి భీతిలుచుఁ ♦ బొలుచు దాఁగ బకోట ఝూటముల్
నీటుగఁ జెట్లకొమ్మలను ♦ నిల్చి విదుల్చుచునుండు నెక్కలఁ. ౨౦

ఉ॥ తీరమునం దొకొక్కఁ దెసఁ ♦ దీగిచి చెక్కిన యట్టులున్న జం
భారి నీల రత్న రుచి ♦ యంతటఁ బర్వ నొకొక్క ప్రక్కఁ బెం
పారిన పద్మరాగముల ♦ యంచిత కాంతులు పర్వ, నక్కవల్
నేకక రేవగట్ల తరు ♦ ణీ కుచ యుగ్మముఁ బోలు నిచ్చలుఁ. ౨౧

ఉ॥ వాలసుఁ బోలు మీలు కర - వాలము ద్రిప్పిన రీతి నాడఁగా
వాలు తరంగ మధ్యముల - వారి శుకీ లతి గజ్జెగట్టి యు
ల్లీల నటించు గారడి న - లె న్నటనంబు బెడంగు సేయ భే
కాలప మద్దిగాంచి యహా - హా! భళిరా! యను పోల్కిఁ గ్రాలెడిన్. 31

శ్రీరాముఁడు జలపక్షుల తీరుగని సేతం దలంచికొని చింతిలుట.

ఉ॥ సుందరమై మనోజ్ఞ గతి - శోభిలుచుండు సరోవరంబు రా
మేంపుఁడు డాసి యందుగల - యిబగు హంసలఁ దమ్మిపూల నిం
దిందిర వారముం గని వి - దేహ తనూభవ యొద్దలేమి నా
నందము రోయు బుద్ధియును - నాశిల మిక్కిలి చింతనొంచుచున్. 32

సీ॥ కవ వీడకుండు జక్కవలార! యందంపు, టంస మెత్తిన మేటి - హంసలార!
ఎడఁబాయ నొల్లని - యిల్లాలు చెఱవోయఁ, జిక్కి సోలుచునుంటిఁ - జింత మునిఁగి
ఇయ్యెడనైన మీ - రెమటు నిల్వరదేల? యిడయిక వంత న - న్నేఁచు చుండఁ
గరుణించి నిల్చినఁ - గొఱతయౌనె మీకు రి?, మిముగాంచి యూఱట - మెలయరాదె?
తే॥ ఎన్నఁడు వియోగ బాధల - నెఱయకుండు, నాకు మది సుంతనెమ్మది - సోఁకునట్లు
చెవుల కింపగు పలొక్కండు - దవులఁ బలుకఁ, గీడు మూఁపునే? యూడిక-కిట్టునేమి?

చ॥ వికచ జలేజముల్ సురభి - వీచెడు కైరవముల్ చెలంగ జా
నకి నెడఁబాసి కుందెడు మ - నంబున కౌషధమా తటాకమా!
సకియ మొగంబుఁ గన్నులును - చక్కఁగఁ జూపెదు నీవు పూర్తిమై
సుకముగఁ జూపు; మేర్పరఁ - జూడని లోభులు కీర్తిఁ గాంతురే?. 33

చ॥ కమలినిఁ బద్మకోకనద - కైరవ హల్లక వల్లుల దరం
గములను శైవలంబులను - గండు మిలం గని, యోసరంబ! నా
రమణిని పట్టి వ్యోమమున - రావణ హంతకుఁ డాహరించుచో
భ్రమయఁగ నంగముల్ చెదరి - పడ్డవె? యంచడుగున్ భ్రమంబునన్. 34

చ॥ ఉదుటున నాడుచున్ ముదము - నొందుచు నిక్కెడు కేకి! నామన
స్సుదనకు నాఁడె యోడితి వ - నంబున నిప్పుడు తృప్తిపొందితే?
సుదతిని గాంచలేక యిటు - ల్రుక్కెడు నాపయి జాలి గల్గదో?
కొదుకక చెప్పవేమి పెయి - గొప్ప కనుల్గల నీవు కానవో?. 35

చ॥ అలుకక రండు మీ యెఱుఁగు - నర్థము దెల్పుఁడు హంసులార! నా
వలన దొసంగు లేదు మద - వారణ యూపగు మిమ్ము గెల్చి నా
కలికి పయిం బగం గొలుపఁ - గాఁ దగుఁ గాని సమానదృష్టితో
నలువుఁ గాంచి సంతసిలు - నాయెడ మీరలు కోపగింతురే?. 36

చ॥ దళములఁ జేరి గీతము ము - దంబునఁ బాడ ద్విరేఫపాళికిన్
జెలువుగఁ జోటునిచ్చు సర - సీజములార! తొలంగరాని తో
య్యలి ననువీడి స్వీయ నిల ♦ యంబగు మీకడఁ జేరె; లేదనం
బొలుపగునేమి? కల్గియును ♦ బొంకెడు వారల మైత్రిఁ గాంతురే?. ౨౯

చ॥ ఒక పలుకైన నాడకిటు ♦ లొత్తిలి సీతముఖంబుఁబోలు హా
ల్లకము కుఱంగటం గలవి ♦ లక్షణశైవలమా! కడంగి జా
నకీ వదనంబు నీవయిన ♦ నర్మిలిఁ జూపుము తత్సుధా ద్రవ
ప్రకట చణంబులై పరఁగు ♦ పల్కుల నేవిన నిచ్చగింపవో?. ౩౦

ఉ॥ అంతర మేల బ్రాహ్మ! లలి ♦ తాంగి శ్రవంబవుకాని వేఱుగా
వింత పరాకులేల? కృశి ♦ యించుచు దిక్కులు దోఁపకిట్లు పె
న్వంతలఁ జిక్కు నన్నగని ♦ వారిజనేత్రను గూర్చి తెల్పవో?
యింతగ వేఁడుచున్న దయ ♦ యింతయుఁ బూనక వైరమూనెదో?. ౩౧

చ॥ పగడము లెఱ్ఱదామరల ♦ పై ఖచియించిన లీల నొప్పు ప
ద్మగళ మలక్తకాంగుళులు ♦ తోయద మండలిఁ బోలు ముంగురుల్
నెగడఁగ నన్ను పాయు ధర ♦ ణీసుత కన్నుల మాడ్కి నొప్పు న
ల్లగలువలార! నన్ను వెత ♦ లం బడఁ జేయుచు నవ్వ నాయమే?. ౩౨

ఉ॥ క్రూర వియోగ తాపమునఁ ♦ గుందుచు నూర్పులు పుచ్చు రామ భూ
దారుఁడు పూఁ బొదల్లుగల ♦ త త్తటమందున నిల్చి చూచి కా
సారమ! నామనోహరిని ♦ జానకిఁ బాసి తపించుచుండ నో
దారుప కూరకుందు విది ♦ ధర్మమొకో తలపోయ నీకనున్. ౩౩

మ॥ కరుణావారిధి రాఘవుండు మద పం ♦ కం బొప్పు సారంగముల్
కరిణీ వారముఁగాంచి తుండముల నా ♦ కర్షించి తోయంబు మో
దరసాబ్ధిన్ మునుఁగంగ నంది యిడుటల్ ♦ దర్శించి తన్వీమణిన్
ధరణీజాత వియోగ మెంచు నెద నం ♦ తాపంబు వర్ధిల్లఁగన్. ౩౪

శ్రీరాముఁడు సాయం సమయ కృత్యముల నిర్వర్తించుట.

శా॥ ప్రేమానర్ఘనిభూషణుండు సుగుణ ♦ శ్రేష్ఠుండు తమ్ముండు శ్రీ
రాముం గాంచి దివాకరుం డపర భూ ♦ ధ్రం బొందె సంధ్యావిధుల్
నేమం బారఁగ నాచరించి భవ దు ♦ న్మేష ప్రకీర్తిం బలెన్
భూము ల్నిండు త్రివిక్రమేశు పదముల్ ♦ పూజింపు మన్నా! యనన్. ౩౫

ఉ॥ రాముఁడు చింతతోఁ జని త ♦ రంగములఁ బొలుపారు నత్తటా
కామల తోయముల్ తొలుత ♦ నందు తపంబు ఫలింప, సిగ్గుచే
సామజముల్ తొలంగ రభ ♦ సంబున వారి శకుంత జాలముల్
భూమిజపాళిఁ జేర జల ♦ ముల్ దరిముట్ట మునింగె నచ్చటన్. 31

తే॥ అతఁ డానీట మజ్జన ♦ మాడునంత, నతని దహియించు విరహాగ్ని ♦ యా తటాక
వనము లెల్లఁగఁ గాఁచిన ♦ యినుము ముంచి, నట్టికరణిని సలసల ♦ మనుచు నుడికె. 32

ఉ॥ స్నానము చేసి యంతట స ♦ నాతన ధర్మ పథానువర్తియై
మానుగ సాంధ్య కృత్యములు ♦ మక్కువఁదీరిచి యర్ఘ్యముల్ రమే
శానున కప్పగించి విల ♦ సద్గుణులౌ ముని ముఖ్యులున్న యా
కానన మంద యొక్కయొడి ♦ కమ్మగు తావున నిల్చెఁ దమ్ముతోన్. 33

ఉ॥ సంజను చందనాదికము ♦ చక్కఁగఁ దాల్చి విదేహ కన్యయున్
రంజిల రామికిన్ మనసు ♦ రాగ వియోగ మహోర్మిఁ గుందుచున్
గంజదళాక్షుఁ డుండునెడఁ ♦ గంజ హితుం బలెఁ దీక్ష్ణ దేహుఁడై
కంజ విరోధి పుట్టుఁదొలి ♦ గట్టుపయిం బలు దిట్ట కైవడిన్. 34

ఉ॥ తమ్ములు మోడ్పు సెందె ద్విర ♦ దమ్ములు నిమ్ములఁ జేరె నీడజా
తమ్ములు గూండ్ల కేగె మృగ ♦ తండము లెల్ల నడంగెఁ గీర సం
ఘమ్ములు పల్కులన్ వదలెఁ - గాసల నాట్యము మానె నెమ్మి మె
త్తమ్ములు గీతముల్ పరభృ - తమ్ములు నిల్పె ముడింగె నాకులున్. 38

ఉ॥ నిద్రిలెఁ బ్రాణికోటి ధర - నీధర సంస్థిత జీవరాసులున్
నిద్రిలె వ్యాళ సంఘములు - నిద్రిలెఁ దామరసాకరంబులున్
నిద్రిలెఁ బక్షి జాలములు - నిద్రిలె భూత పిశాచ సంతతుల్
నిద్రిలలేదు పాల్కడలి - నిద్రిలు సామజ యుగ్మ నేత్రముల్. 39

ఉ॥ జ్ఞానము గల్గినంతఁ దప - జన్మరుజల్ విడిపోవు కైవడిన్
భానుఁడు పుట్టుడుందొలఁగె - బాధ తమంబును విచ్చెఁ గంజముల్
శ్రీనిధి రామ భూవరుఁడు - సెందెడు దుర్భర చింత తేలికై
జాను వహింపఁగా భువన - జాలము మేలుకొనంగ మేల్కొనెన్. 40

చ॥ ఘనులగు రామలక్ష్మణులు - గ్రక్కున మేల్కని క్షీరవారిక
న్యను హరిణాక్షి రాకొమిరె - నందములౌ వనులందు శైలకా
ననముల రోయుచుం జని మ - సంబున కంకెను వేగ బుశ్యమూ
క నగము చేరఁ బోయి రొస - కమ్మన లెక్కిడకుండఁ గ్లేశమున్. 43

౨. సాలభేదన పటలము. (౧౪౫)

సుగ్రీవుఁడు రామలక్ష్మణులఁగని భీతిల్లుట.

ఉ॥ వచ్చుచునున్న రాఘవుల - వారక యర్కసుతుండు కాంచి యీ
వచ్చెడు వార లింద్రజుని - పంపున వచ్చిన వారలంచుఁ దా
హెచ్చగు భీతి నుంది వెర - వేది రయంబునఁ బాఱఁ బ్రాణముల్
మచ్చికఁ గావఁ బూని యభి - మానము వీడి పలాయ చేరఁగన్. ౪౪

ఉ॥ పాఱుచు నాంజనేయుఁగని - పావని! కాంచితె యా సుధన్విలన్
వారలు వాలి పంపుగొని - వచ్చిన వారలు నన్ను చంపఁగాఁ
గారణ మింక వేఱొకటి - గల్గద యంచు భయంబు పెంపునన్
దూఱెను దొడ్డ కందరము - తోయజ మిత్ర సుతుండు గ్రక్కునన్. ౪౫

ఉ॥ తారుఁడు నీలుఁడున్ హనుమ - తక్కు వనేచరరాజితోడ న
ట్లూరక పాఱు సూర్యసుతు - నొయ్యన వెన్కొని పోవుచుండ, భూ
దార కుమారకుల్ శబరి - తత్పరతన్ వచియించు త్రోవ సీ
తారమణీ మణిన్ వెదకు - దారి కనంబడు నంచు నెంచుచున్. ౪౬

చ॥ వెదకుచు వచ్చుచుండఁ గపి ♦ వీరులు కొందఱు పోయి వారు చిం
త దవిలి చంచలత్వమును ♦ దైన్యము తోఁపఁగ వచ్చువారు జం
భదనుజవైరి పుత్త్రకుని ♦ పంపున వచ్చిన వారు కారు భీ
తిదులును గారు చూడుఁ డనఁ ♦ దేఁకువ మారుతి తేఱి చూచుచున్. ౪౭

శా॥ జ్వాలాభీల హాలాహాలంబు దెసలం ♦ బర్వంగ నాదిత్య దై
త్యాళుల్ పొందిన భీతి మాన్పిన విరూ ♦ పాక్షుం బలెన్ జ్ఞానమున్
వేలంగాంచిన యాంజనేయుఁడు భయో ♦ ద్వేగమ్మునన్ మానసా
లోలత్వంబు భజించు వానరుల క ♦ ల్లోలంబులన్ మాన్పుచున్. ౪౮

హనుమ రామలక్ష్మణుల తెరు లారయుట

చ॥ భయపడ కిందె యుండుఁడని ♦ పల్కి యొకానొక బ్రహ్మచారియై
రయమున వచ్చి రాఘవుల ♦ రాజిత చాపుల మానివేషులన్
నయవిదులన్ మఱుంగున న ♦ ణంగి కనుంగొని శంక నొంది సం
శయము తొలంగ నిట్లని వి ♦ చారణ చేసెఁ గుశాగ్రబుద్ధియై. ౪౯

సీ॥ దేవతా పూజ్య మూ ♦ ర్తి త్రయంబా యన్న - నిద్ద పే యిచ్చట ♦ నెసఁగువారు
పటు చాప హస్తు లి ♦ వ్వారలఁ జూలిన, వార లే జగమున ♦ వఱలఁబోరు
వీరి కసాధ్య మీ ♦ పృథివిని గల్గునే?, వీరల నెఱిఁగెడి ♦ వెరవులేదు
ప్రుక్కన మది నొచ్చి ♦ సోలు నట్లున్నారు, వీరు చింతిలఁ దగ్గ ♦ వారుకారు

తే॥ సురవరులుగారు సామాన్య ♦ నరులుకారు, వీరి చింత యదెయ్యదో ♦ పెద్దదగును
భ్రాంతిఁ గొల్పెడి యరుదైన ♦ వస్తువొండు, ఖిన్నులగుచు నన్వేషించు♦ చున్నవారు

సీ॥ ధర్మ శీలంబులే ♦ ధనముగాఁ ♦ గలవారు, శాంతి యుక్తులు కృపా ♦ సాగరులును
లోకహితులు దేవ ♦ లోకేశుఁడును వెఱఁ, గిందు గభీరిమ ♦ మొందినారు
ధర్మదేవతయుఁ ద ♦ త్తఱపడు శీలంబు, గలుగు వారలు జితే ♦ కామ తనులు
కాలుండు నడలూను ♦ ఘన పరాక్రమ గుణుల్, వీరి కార్యము నెంచ ♦ వేఱుకాదు

తే॥ ధర నలభ్యమౌ దేవామృ ♦ తంబుఁబోలు, నరిది వస్తువు నెడ వీడి ♦ యరయు వారు
సింహములక్రియ దెసల వీ ♦ క్షించు వారు, వంచనములేని మోముల ♦ వఱలు వారు

చ॥ అసదృశ బుద్ధిశాలి యగు ♦ నంజని పుత్త్రుఁడు చాలసేపు మా
నసమున నిట్లు పెక్కు వయి ♦ నంబులుగాఁ దలపోసి ప్రీతిచే
నెసఁగి యెడందయుం గరఁగ ♦ నెచ్చిరు భక్తియు హెచ్చరింప సం
తసమునఁ గాంచుచుండె మును ♦ తప్పిన నెయ్యురఁగాంచు కైవడిన్. ౫౨

ఉ॥ క్రూరగుణంబు గల్గు మృగ ♦ కోటి పిశాచములుం గనుంగొనన్
క్రూరత మాన్చి సాధుగుణ ♦ కోటిగ మార్పఁగఁ దగ్గ శక్తి యే
పారు మహాత్ములం గని యు ♦ హో! పగవారని వైరిసేనలో
వారని యెంచి భీతిగొని . పాఱఁగ హేతు వొకండుఁ గల్గునే?. ౫౩

చ॥ విహగము లెల్ల నందమగు ♦ వీరి శరీరము లెండ సోకఁగా
సహనము నొందలేక బలు ♦ జాలిని తొక్కల విప్పి పైపయిన్
బ్రహితులఁ బోలెఁ బందిరిగఁ ♦ బర్వుచు వచ్చెడి మేఘ సంఘముల్
తహతహ డింపఁ దుంపురులఁ ♦ దన్పుగఁ జల్లుచు వెంబడించెడిన్. ౫౪

ఉ॥ ఆతప తప్త గండశిల ♦ లన్నియు వీరి పదారవింద సం
పాతమునన్ మధుద్రవము ♦ పైకొను పుష్పము లట్లు మేకొనన్
బ్రాఁతిగ గుల్మముల్ లతలు ♦ పాదపముల్ భువి వంగి వ్రాలుచున్
జోతలు సేయులీలఁ దగఁ ♦ జూడఁగ వీరలు ధర్మమూర్తులో? ౫౫

మ॥ ఘన తాపత్రయమున్ సడల్చి మఱి యా - గామ్యాది కర్మాళి వీఁ
కను పోకార్చి యమాలయంబునకుఁ బో - కల్మాన్చి కైవల్యమున్
గొనఁ గాన్పించెడు విష్ణుమూర్తులొగా? కరం - గున శేల్యముల్ పైపయిన్
దనరున్ భక్తి యపార్థమై కతము కా - కా రామ నికుంబుగన్. ౫౬

మ॥ అని యాలోచన సేసి వారలును డా - యంగన్ విపేతాత్ముఁడై
యనుఁ దేజస్వుల రాక భవ్యసుయి యి - ట్లావాప్తి చేకూరుతన్

బోనుఁగాఁ గాఁత మనిష్టముల్, కుశలమే?పుణ్యాత్ములారా? యనన్
దనుజధ్వంసియు నీవెవండ వన ను - ద్యత్ప్రీతిఁ దా నిట్లనున్. ౫౭

హనుమ రామలక్ష్మణులకుఁ దమ వృత్తాంతము తెలుపుట

మ॥ వనదశ్యామల! పంకజేక్షణ! జగ - త్ప్రాణ ప్రసాదంబునన్
వనితోత్తంసిక యంజనాఖ్య గనియెన్ - ప్రఖ్యాతిమైఁ బేరునన్
హనుమంతుండను సూర్యపుత్త్రునకు మం - త్రాలోచనల్ సెప్పువాఁ
డను భవ్యాత్మకులార!నే వనచరుం-డన్ దాసుఁడన్ మీకడన్. ౫౮

తే॥ ఇచట సుగ్రీవుఁడను వాన - రేశ్వరుండు, మిమ్ముగని తన మది శంక - మీఱుకతన
నరసి రమ్మన నాతని యాజ్ఞనూని, వచ్చినాఁడ నిటకు వీర - వర్యులార!. ౫౯

తే॥ అనుడు శ్రీరామచంద్రుఁ డా - హనును పలుకు, లరసి విక్రమంబునను శా-స్త్రార్థవితతి
నెఱుకయందు సద్గుణముల-నితనిసదృశు, లెవరు లేరని తమ్మునితో-నిట్టులనియె. ౬౦

క॥ ఇతఁడు పఠింపక మానిన, శ్రుతులును శాస్త్రములు లేవు - సూనృత వాక్యం
డతులిత మృదుల మధుర వా, గ్వితతి గలుగు నితఁ డజుండో? - వృషభధ్వజుఁడో?

తే॥ జగతిసామాన్యుఁడగుబ్రహ్మ-చారిగాఁడు, విక్రమంబునుమహిమయు- వెలయువాఁడు
సుస్థిరుండు నిష్కపటి వి - శుద్ధగుణుఁడు, నిజము నీవు పిమ్మట గను - నింపఁగలవు.

తే॥ఋషులయందునాకులయందు-నిట్టివాక్య, చతురుఁడెవ్వఁడుగలఁడు?ని-శ్చయముగాఁగ
నితని నేలు నాతని కిల- నేది కొదువ?, యనుచు హనుమంతుఁగని వెండి-యనియెనిట్లు

తే॥ ఓయి ధీవీర!కీశకు - లోత్తముండు, రవిసుతుం డెందు గలఁడు ని - ర్వక్రగతిని
అతనిఁ గను కోర్కితోడనే - యరుగు దెంచి, నారమన నుత్సహించి వా-నరవరుండు.

చ॥ ఘనభుజులార! మీకుఁ ద్రిజ ♦ గంబుల నెవ్వరు సాటి? మీరలి
ట్లనుపమమైన నెయ్యమున ♦ నా కపినాథుని చూడ రాకచే
ననితరసాధ్యమైన తప ♦ మాతఁడు పూర్వ భవంబునందు చే
సినది ఫలించె నిప్పు డని ♦ చిత్తమునం దలపోసి పొంగెదన్. ౬౫

మ॥ బలభిత్సూనుఁడు వాలి కోపమున దు ♦ ర్వారంబు వర్ధిల్లఁ గా
వలుఁడై చంపఁగ వెంబడింపఁ బురమున్ ♦ వర్జించి యీకొండపై
బలు దుఃఖంబులఁ బొందుచున్ దిగులుతో ♦ వర్తించు మాఱేని కీ
రలు విచ్చేయుట భాగ్యదేవత కృపన్ ♦ ప్రత్యక్ష మౌటే కదా!. ౬౬

మ॥ తమ వాంఛల్ నెఱవేర్చుకొంటకయి కా ♦ దా జీవ సందోహముల్
ప్రమదంబారఁ బ్రయత్నముల్ సలుపుటల్? భావింప యజ్ఞాది ధ

ర్మములం జేయుము రీ జగచ్ఛుభముకై ♦ మాన్యుల్; భయంబందు ప్రా
ణము గాపాడుటకంటె ధర్మమొకఁ డ ♦ న్యంబున్నె ధాత్రీస్థలిఁ? ౬౭

సీ॥ మము గావ మీరు స ♦ మర్థు లనుట చాలఁ, జులుకన మాటలై ♦ నిలుచుఁగాదె?
యనిమిషులాది చ ♦ రాచర వితతితో, నలరారు కృతకంబు ♦ నకృతకంబు
కృతకాకృతకమయి ♦ యెనఁగు నీ పదునాల్గు, జగములఁ గావంగఁ ♦ జాలువారు
శరజన్మఁ బోలిన ♦ చక్కఁదనమ్మున, రాక్రమ గుణము లొ ♦ ప్పారు మిమ్ము

తే॥ శరణ మొందిన మాకింక ♦ జయముగాక, వేఱు గలుగునే? మాపరి ♦ వృఢుఁడు నన్ను
వార లెవరని ప్రశ్నింపఁ ♦ బలుకవలయు, వై నమును మీరె సెలవిండు ♦ భద్రగుణులు!

తే॥ సత్యమను చేని కంచెయా ♦ శ్వసన తనయుఁ, డిట్టు లడుగంగ సౌమిత్రి ♦ యించుకంత
పొరపులేని తీరునఁ దమ పూర్వచరిత, పలుకఁ దొడఁగెను మృదుల వి ♦ స్పష్టఫణితి.

సీ॥ జగతీతలంబు నా ♦ జ్ఞా చక్రమునఁజేసి, చతురత నడపిన ♦ చక్రవర్తి
శంబరాదులఁ జంపి ♦ జన్నంబు లొనరించి, యమరలోకం బేలు ♦ విమలకీర్తి
కరుణా కటాక్ష వీ ♦ క్షణముల నర సురా, దుల మన్ననలఁ గొన్న ♦ యలఘుమూర్తి
సత్యసంధుండును ♦ సహజ సద్గుణుఁడును, నీతి విఖ్యాతుఁడౌ ♦ నియతవర్తి

తే॥ మనుకులాభరణంబు ప్రా ♦ మాణికుండు, ధరణిముఖ తిలకంబనఁ ♦ దగునయోధ్య
నేలు నాతండు జయశాలి ♦ హిత కృపాలి, ప్రథిత గుణశీలి దశరథ ♦ రాజమౌలి. ౭౦

శా॥ ఆ రాజన్యుని ముద్దుపట్టి రఘురా ♦ మాఖ్యు డితం డుర్వరా
భారం బెల్లను తండ్రి పల్కు నిలుపఁ ♦ వై మాత కోరంగ నా
మేరం దమ్మున కిచ్చి యుల్లమున సం ♦ ప్రీతిఁ మహారణ్యముఁ
జేరఁ వచ్చె మహాత్మఁ డీతనిని నే ♦ సేవించు సద్భృత్యుఁడఁ. ౭౧

ఉ॥ రాముని పుట్టుఁదొట్టి వివ ♦ రంబుగ దండకఁ జేరు హేతువ్రఁ
బూమెలు చేసి రావణుఁడు ♦ భూమిజఁ బందిగఁగొంచుఁ బోవుటల్
తామును రోయుచుండుటలు ♦ తక్కక దెల్ప సమీరుపట్టి చే
తో ముదమంది చాఁగిలెను ♦ తోరపు భక్తి మనంబు నిండఁగఁ. ౭౨

చ॥ అటులు నమస్కరింపఁ గని ♦ యంబుజనేత్రుఁడు విప్రవర్ణి వ
క్కట కయిమోడ్పుఁగాఁ దగునె ♦ ఋతియ వర్యున కంచు నవ్వుఁగాఁ
బటుతర నీతివిక్రముఁడు ♦ పావని యిట్లనుఁ గింకరుండు మ
ర్కట కులజుం డటంచుఁ బలు ♦ కండొకొ! మీర లెఱుంగకుంటిరే?. ౭౩

చ॥ అని గురుధర్మ పద్ధతుల ♦ కాదరువై న మరుత్కుమారుఁడ
య్యినకులు లక్కజంపడ వ ♦ హించె నిజంబగు తొంటిరూపు మే

దిని గల సర్వవస్తువులు ♦ తిన్నని పిన్నని నంచుఁ బల్కు వి
న్ననువునఁ, గాంచు వారల మ ♦ నంబులు మిక్కిలి పిచ్చలింపఁగన్. ౭౮

తే॥ జగముఁ గాలితోఁ గొలిచిన ♦ చక్రి లోక, రక్షకుఁడు రాఘవుండె ది♦గ్భ్రమము నొంద
మేరు నిభ శరీరుండును ♦ మిహిర శిష్యుఁ, డైన పావనిఁ వర్ణింప ♦ నరిదికాదె?

ఉ॥ తమ్ముఁడ! కాంచితే విమల ♦ తత్త్వము సత్త్వము రూపుదాల్చిన
ట్లిమ్ముగ మోక్షమే యొక క-పీశ్వరు నాకృతి నొందు భాతిఁదే
జమ్ముల పుంజమై వెలసె ♦ సమ్మతి నిమ్మహనీయు జేరి దుఃఖ
మ్ముల నీఁగునట్టి యొడి ♦ కమ్మ నెఱుఁగంగ నయ్యె నియ్యెడఁ. ౭౯

చ॥ ఎడఁదల దుఃఖముల్ తొలఁగు ♦ నింక సుఖమ్ములు వచ్చు నిక్కమీ
కడిఁది పరాక్రమ స్థిరుని ♦ గల్గిన సూర్యసుతుం డదెట్టిఁడో
ఎడయక యెట్టి కార్యతతు ♦ లేని వలంతులు నీతిమంతులె
య్యెడఁగల రట్టి భూపునకు ♦ భృత్యులచే సమకూరు నన్నియు. ౮౦

చ॥ అని రఘువంశ పుంగవుఁడు ♦ స్వాంతము పొంగ వచించి యానను
బును వికసింపఁ గాంచుడు స ♦ మున్న తి మారుతి వారిఁ గాంచి స
జ్జన నుతులార! మాప్రభుని ♦ చయ్యనఁ దోడ్కొని వత్తు మీర లి
చ్చను ఋణ మింద యుండుఁ డని ♦ సత్వరుఁడై మరలెఁ దదాజ్ఞమై

చ॥ అతులిత నీతిమంతుఁ డగు ♦ నా హనుమంతుఁడు చిత్తమందు శ్రీ
పతి గుణభూతి మాటికిని ♦ భావన నేసి జగంబు నేను మా
పతియును కష్టముల్ తొలఁగ ♦ బంధుర సౌఖ్యము లొందువార మై
బ్రతికితిమంచుఁ గీశవిభు ♦ పాలికి నేగె వడిఁ ముదంబుతోఁ. ౮౨

హనుమంతుఁడు సుగ్రీవునకు శ్రీరామ వృత్తాంతము తెలుపుట

శా॥ వాలిం గీలి వధించు కాలుఁ డిటకుఁ ♦ వచ్చెఁ మనోవేదనల్
తూలెఁ ధైర్యమునొందుఁడింక మది నౌ ♦ తున్క్యంబు సిద్ధించు న
త్కాలంబయ్యె నటంచు మారుతి మహా - కాలుండుపోలెఁ ముదా
లోలలీల నటించుచుం దెలిపె మే ♦ లుం గూర్చి సుగ్రీవుతోఁ. ౮౩

చ॥ దివి భువి నాగలోకమున ♦ దిక్కులఁ దక్కు జగంబులెల్లెడఁ
నెవడిన వారిచేఁతలను ♦ నేత్రములఁ నుడులఁ మనస్సులం
దవిలినవారు శత్రులకుఁ ♦ దల్లడమందెడు వారలెల్ల వా
చవి సుధఁ బోలి చూడఁగల ♦ చందము వారలు రాకుమారకుల్. ౮౪

సీ॥ కల భూమియెల్ల నే ♦ కచ్ఛత్రముగ నేలి, నాతఁడు విమల వి♦ఖ్యాతయశుఁడు
రాజ రత్న కిరీట ♦ రంజిత పాదుఁడౌ, దశరథేశ్వరుని పు ♦ త్త్రికులు ఘనులు

నీతిమంతులు కృపా ♦ నిరతులు యువకులు, మహిమాన్వితులు ధర్మ ♦ మార్గరతులు
కీర్తికాములు నీకుఁ ♦ గిశరాజ్య మొసంగి, యుపకార మొనరింప ♦ నోపువారు

తే॥ వారిలో జ్యేష్ఠుఁడగు రామ ♦ వల్లభుండు, తాటకను సుబాహుని చంపి ♦ తపసి మఖము
గాచి దివ్యాస్త్రములఁ గొని ♦ గౌతమ సతి, శాపముం బాపినాఁడు ది ♦ శాలగుణుఁడు

సీ॥ జనకుని పురికేగి ♦ శంభు చాపముఁ ద్రుంచి, యవనిజాతను పెండ్లి ♦ యాడినాఁడు
త్రోవలో నెదిరించి ♦ దుడుకుతనము చూపు, పరశురాముని భంగ ♦ పఱచినాఁడు
తండ్రివాక్యము నిల్పఁ ♦ దల్లికోరిక దీర్ప, నిలయెల్లఁ దమ్మున ♦ కిచ్చినాఁడు
వనమున దీకొన్న ♦ జన విరోధు విరాధు, యముని పురంబున ♦ కంపినాఁడు

తే॥ దండకావనమెల్ల నిర్ ♦ దైత్యముగను, సలుప ఖర దూషణాదులఁ ♦ జంపినాఁడు
కాలగళుకంఠు ఘన పరా ♦ క్రమము వాఁడు, రామచంద్రుండు సజ్జన ♦ రక్షకుండు.

తే॥ అతఁడు క్షీరసాగరశాయి ♦ యైన హరియె, త్రిదశు లర్థింపఁ బుట్టిన ♦ దేవదేవుఁ
డతనితో మైత్రి నెఱపుమా ♦ యాపదాళి, యరుగఁగను మంచు కైవడి ♦ నడఁగిపోవు

క॥ మాయిని మారీచు నొకే, సాయకమునఁ ద్రుంచె జముని ♦ సాటి కబంధున్
మాయించె శబరి ఫలముల, మేయ ప్రేమమున నొసఁగ ♦ మెసఁగెం గరుణన్. ౮౫

చ॥ కపివర! సంయమీశ్వరులు ♦ గాఢ తపంబు చిరంబు చేసి యా
నృపవరు దర్శనంబుకయి ♦ నింగిని గాచిన చాతకంబు చా
డుపు వహియించి బంధములు ♦ డుల్లఁగ గాంచిరి మోక్షసంపదన్
జపలుఁడఁ దన్మహత్త్వము వి ♦ చక్షణచేసి వచింపనేర్తునే? ౮౬

ఉ॥ క్రూరుఁడు రావణుండు కడు ♦ క్రొవ్వున వంచనచేసి రామ భూ
దారుని ధర్మపత్నిఁ గొని ♦ దండక మార్గముఁ బట్టిపోవ నా
వారిజ లోచనన్ వెదక ♦ వచ్చిన వారలు నీ సఖత్వముం
గోరినవారు నీసుగుణ ♦ కోటియు మున్నుగ విన్నవారలున్. ౮౭

మ॥ మనమీఁదం గృప నూనినారు మనకై - మర్దింతు రయ్యింద్రజున్
గనిసెన్ నీసుకృతంబులున్ శుభములం - గాంక్షించి కాకుత్స్థులన్
గని మైత్రిం బొనరింపఁగా నడవుమా - కాలంబు మేలయ్యె తె
మ్మని రాజ్ఞీతి విశారదుం డఖిల కా - ర్యజ్ఞుండు వాక్రువ్వఁగన్. ౮౮

మ॥ తనపై నెమ్మని మారుతాత్మజుఁడు చం - దంబొప్ప వాక్రువ్వ సం
తనగా సూక్ష్మమతిన్ గ్రహించి విపులో - త్సాహుండు సుగ్రీవుఁ డ
త్యను మోదంబునఁ బావనిం గని గుణా - ఢ్యా! ధీయుతున్ మంత్రిగాఁ
గొను నా కెయ్యది దుర్ఘటం బనుచుఁ గా - కుత్స్థుం గనన్ వెల్వడెన్. ౮౯

రామసుగ్రీవులు మైత్రిసేయుట.

మ॥ కనులారం గనె భానుసూనుఁ డచటన్ ♦ గార్ష్ణముం బోలె వి
చ్చిన యంభోజముఁబోలె పోడశ కళల్ ♦ చెన్నారు చంద్రుంబలెన్
ఘనమౌ పచ్చలకొండవోలెఁ దగు శ్రీ ♦ కాకుత్థ్సు సత్కర్ణవే
ష్టన హీనంబగు నెమ్మొగంబును కడున్ - జలైవ్వన కందోయియున్ ౯౦

చ॥ కని చిర మల్లె నిల్చి యెస ♦ కంబున ధాత సృజించినట్టి భూ
త నివహమెల్లఁ బుట్టిన మొ ♦ దలొ్కొని నిన్నటి దాఁకఁ జేయుచుం
డిన సుకృతంబు లన్నియుఁ బ ♦ టిష్ఠతఁ గూడుచు రెండు దేహముల్
గొని యిటు పుట్టుఁ గావలయుఁ ♦ గోరిక నంచుఁదలంచె నెమ్మదిన్. ౯౧

ఉ॥ ఇమ్ముగ విష్టరశ్రవసుఁ ♦ డీ యవతారమునందు మానవ
త్వమ్ము భజింపఁ గోరి యిటు ♦ వంటి శరీరము దాల్చెఁ గాన లో
కమ్మున బ్రహ్మగా హరుఁడు ♦ గా వహియించిన లీలకంటెఁ ము
ఖ్యమ్మున మానవుం డగుట ♦ నన్ని భవంబులకంటె మేలగున్. ౯౨

మ॥ అని సూర్యాత్మజుఁ డాత్మనెంచి పులకల్ ♦ హర్షంబుచేఁ గ్రమ్మఁగం
దన నేత్రద్వయి నాస దీఱఁ గని యా ♦ నందాబ్ధి నోలాడుచుం
జన శ్రీరాముఁడు ప్రేమ మీఱఁగఁ గరా ♦ బ్జాతంబు వే చాఁచి ర
మ్మని సమ్మోదకరంబులైన కుశల ♦ వ్యాహారముల్ సేయుచున్. ౯౩

శా॥ శ్రీరాముండును వానరేశ్వరుఁడు రం ♦ జిల్లంగ సంధించి దు
ర్వారుల్ క్రూరులు దానవాళి యను ని ♦ ర్లం ద్రోలి ధర్మంబు సి
ద్ధైర్వార ప్రక్రియ నిల్పఁ బూనిన యుగ ♦ ద్వంద్వక్రియాసంధి నా
నారం బొల్చిరి దర్శఁ జేరు శశి కం ♦ జా ప్త ద్వయంబో యనన్. ౯౪

మ॥ తొలి పుణ్యంబుఁ బ్రయత్న మొక్కటిగఁ దో♦డ్తోఁ జేరు మాడ్కిన్ గ్రుధా
కలిత క్రూర నిశాచరాఖ్య కలుషౌ ♦ ఘంబుల్ విమూలింప శా
స్త్ర లసద్ జ్ఞానము తత్త్వవిజ్ఞతయుఁ బ్రౌ ♦ ఢంబైన చందంబునన్
దలఁపుల్ గూడఁగఁ జేరి రర్కసుత మా ♦ ర్తండాన్వయుల్ సమ్మతిన్. ౯౫

చ॥ రవిసుతుఁ డంత నిట్లనియె ♦ రాఘవుఁ గాంచి నయంబు మీఱ నో
రవికుల దీపకా! సకల ♦ రాజిత సద్గుణ రాశివై జగ
ద్భవుక వినోద కార్య సుఖ ♦ భావనుఁడౌ నినుచేరఁగంటి నా
భవము కృతార్థమయ్యె ననుఁ ♦ వంటి తపోధనుఁ డున్నె యీభువిన్? ౯౬

ఉ॥ పున్నెము పండు వాఱఁ దలఁ ♦ పుల్ నెఱవేఱుట యింకఁ జోద్యమే?
యన్న రఘూత్తముండు సుగు ♦ ణాకర! మాకు నిపాది తెల్పె నీ

యున్న తెఱంగు సీవలన ♦ నుత్కట శోకము నీఁగు నంచు మే
మెన్నిక వచ్చినార మది ♦ యేగినదే యగు నన్న నాతఁడున్

చ॥ సడవడి తప్పి తమ్ముఁ డగు ♦ నన్ను మహా బలశాలి వాలి దుం
దుడుకున సర్వభూమియును ♦ తోయధులున్ ఘన చక్రవాళముల్
గడచని పోవఁగాఁ దఱిమి ♦ ఖండన సేయఁ దలంపఁ బ్రాణములో
విడువఁగ లేక యీగిరిని ♦ వీడక యుండు భయంబు పెంపునన్. ౬౮

చ॥ మిము శరణంటి నన్ను కృప ♦ మీఱఁగ నేలుట మీకుఁ బొడి చం
ద మనుడు రామచంద్రుఁ డను ♦ ధర్మ గుణాకర! యింతదాఁకఁ దో
రముగ భరించినట్టి కడు ♦ రాయిడి తీఱెను రేఁగ దింక సౌ
ఖ్యములును దుఃఖముల్ మనకుఁ ♦ గల్గు సమంబుగ నింత యేటికిన్ ౬౯

సీ॥ నిను పఱిచెడువాఁడె ♦ ననుపఱిచెడు వాఁడు, నీ విరోధియె చుమ్ము ♦ నా విరోధి
నీ చెలికాఁడెపో ♦ నా చెలికాఁడు నీ, బంధు వితతి నాకు ♦ బంధు వితతి
నీకు దుఃఖ మేది ♦ నాకు దుఃఖమ్మది, నీ సుఖం బైనదే ♦ నా సుఖమ్ము
నీవు ప్రాణమువంటి ♦ నెయ్యుఁడవై తనఁ, గప్పు లెల్ల ముదమను ♦ కడలి మునిఁగి

తే॥ రామచంద్ర విభుని పాక్య ♦ రాజి సకల, జగములకు వేదముల మించి ♦ నెగడు ననిరి
హనుమ పులకితగాత్రుఁడై ♦ యాడె సురలు, పిరులు గురిసిరి మొగులు తుం ♦ పురులు చల్లె

ఉ॥ అంతట రామభద్రునకు ♦ నంజలి చేయుచు నాంజనేయుఁడో
సంతత తేజులార! సిర ♦ సంపద మీ చెలికార మొందిక
ల్పాంతముదాఁక లోకులకు ♦ నర్మిలి నించెడు తారకాణయై
మంతు వహించుఁగాక యిఁక ♦ మా భవనంబున కేగుదెండనన్. ౧౦౧

చ॥ సరియని రామలక్ష్మణులు ♦ సారసమిత్రసుతుండు లేవ వా
నరులును చుట్టిరాఁ బనస ♦ నాగ తమాల రసాల సాలముల్
సరసులు గల్గి పుణ్యఫల ♦ సంపదవోలె వెలింగి పుష్ప వ
ల్లరులు రహించు తోఁటకు వి ♦ లాసముతోఁ జని రులసిలుచున్. ౧౦౨

ఉ॥ చందన వృక్ష సంతతులు ♦ స్ఫాటిక సుందర కందరంబు లం
దందు రహించు నిర్మల జ ♦ లాశయముల్ వికచాంబుజాతముల్
పొందుగఁ దత్తటస్థ ఘన ♦ భూజ శిఖాంతర డోలలందు వే
ల్పుం దలిరాకుఁబోండ్లు తమి ♦ నొంగఁగ నూఁగుట నేత్రపర్వమౌ. ౧౦౩

ఆ॥ పీబుధసభ ను మూర్ఖు ♦ వెలయని రీతి ను, ద్యానమందు మణి వి ♦ తానకాంతి
పుంజ మెదుట గార ♦ ముం బొందలేవయ్యె, సూర్య చంద్రముల పి ♦ శుద్ధ రుచులు

ఆ॥ అట్టి యందమైన ♦ యలరుల తోఁటలో, రాఘవులును ప్లవగ ♦ రాజు నిరుల
యూసనంబులను సు ♦ ఖాసీనులై వేడ్క, ముచ్చటించుకొనుచు ♦ముదితులై రి. ౧౦౫

ఆ॥ కందమూలములును ♦ కాయలు పండ్లును, చవులు మీఱు మంచి ♦ శాకములును
కపులు గొంచుఁదేరఁ ♦ గాకుత్థ్సతిలకుండు, స్నానమాడి మెక్కి ♦ శ్రమము వీడె. ౧౦౬

ఆ॥ అనఘుఁ డిట్లు లతని ♦ కతిథియై ముదమంది, నరితితోడఁ గని గృ♦హాస్థ ధర్మ
మెడలకుండ నడప ♦ గృహిణిని నీవును, పాసితేమి యనుచుఁ ♦ బ్రశ్నసేసె. ౧౦౭

హనుమ శ్రీరామునకు వాలివృత్తాంతము తెలుపుట

క॥ శ్రీరాముని ప్రశ్నమునకు, మారుతి కేల్మొగిచి నిలిచి ♦ మహనీయగుణా!
పూరితిగఁ జెప్ప దగునది, మీరలు నవధామతిని ♦ మేకొని వినుఁడీ. ౧౦౮

క॥ శంకరు ననుగ్రహమున వి, శంకటగతి వరబలంబు ♦ సామర్థ్యంబున్
జంకు గొలుపు విక్రమ మక, లంకంబుగఁ గొన్నవాఁడు ♦ లావ్రగలాఁడున్. ౧౦౯

తే॥ దేవదానవుల్ క్షీరవా ♦ ర్ధిని మథించు, తఱిని తరిత్రాటి యొప్పుమే ♦ నరుగునట్లు
లొక్కఁడే యిరుగేలను♦ చిక్కఁబట్టి, తరిచినట్టి బాహాబలంబు♦తనరువాఁడు. ౧౧౦

తే॥అవనిజలమఁ తేజమువాయు♦వనెడునాల్గు,భూతములసత్త్వమొక్కఁ♦పొలుచువాఁడు
చక్రవాళంబునుండి యీ ♦ శైలమునకుఁ, దేలికగ లీల దాఁటుఁగఁ ♦ జాలువాఁడు

తే॥ బవర మొనరింప నెదిరించు ♦ వారి బలము- సగము లాగికొనెడు వర♦శక్తి గలఁడు
ప్రతిదినంబు దిక్కుల కొన ♦ వఱకు నేగి, వార్ధి నీరాడి హరుఁ గొల్చి ♦ వచ్చువాఁడు.

ఉత్సా॥ గాలి వాని యూశుగతిని ♦ గడవఁజాల దెప్పుడున్
శూలి సుతుని బల్లె మతని ♦ సూటి మొమ్ము పొడువదున్
వాలి వాలు చొరని తావు ♦ పంకిశిరుఁడుఁ బోవఁడున్
వాలి యనెడుపాఁడు కలన ♦ వాలువాఁడు మిక్కిలిన్. ౧౧౩

తే॥ వాఁడు కుప్పించి యెగసిన ♦ వడికి గిరులు, పెకలి లేచును ఘనభుజ ♦ వేగమునకు
జలదములు గ్రహసంఘముల్ ♦కలఁకఁబాఱి, గతులుదప్పును వివరింపఁ♦గలమె బలిమి?

మ॥ ధరణిం గోఱలఁ గ్రుచ్చి యెత్తు కిటి మం ♦ థానాద్రి యంభోనిధిన్
దరువ న్నిల్చిన కూర్మమున్ హరిపద ♦ ధ్యానైక శీలున్ గుశో
త్కరు రక్షింపఁగ నా హిరణ్యకశిపున్ ♦ దర్పించి చక్కాడు భీ
కరమూపుండు నృసింహుఁడున్ గపివరున్ ♦ గయ్యంబులో గెల్తురే?

తే॥ వేయు పడగలతో ఫణి ♦ విభుఁడు మోచు, పుడమి నగచరుఁడగు వాలి ♦ నడచుచుండి
యె భరింపఁగలఁడు వాని ♦ యేపు కొలిచి, తెలుప వేల్పుల కేయు♦నలవికాదు.౧౧౬

తే॥ సతము జలధి ఘూోషించుట ♦ శ్వాసనుఁడెపుడు,సంచలించుచుండుటవివ♦స్వాంతుఁడెల్ల
వేళఁ దిరుగుచుండుట వాలి ♦ బెట్టిదంపుఁ, గినుక కై బిట్టు బెదరియె ♦ యని తలంతు.

ఉ॥ వానరసేన కంతకును ♦ వాలి యధీశుఁడుగాఁగ నుండఁగాఁ
బ్రౌణములం గొనంగ సమ ♦ వర్తియు జంకుచునుండు వాని యా
ర్వాణ నగంబునేని కడ ♦ వం దలక్రిందొనరింప శక్తముల్

తే॥ మొగులు మొరయుచుమీఁదుగాఁ♦బోవవెఱచు,సింగములుకందరములగ♦రింపవెఱచు
విసులు రాలంగ వాయువు ♦ వీవ వెఱచు, వాలి పౌరుష మేమని ♦ పలుకనేర్తు?

తే॥ వాలి వాలంబుచే బల ♦ వంతుఁడైన, రావణుని భుజములఁ బట్టి ♦ రాణ చెడఁగఁ
జుట్టి కొంపోవ నెత్తురు ♦ సోఁకకుండు, తలము నాతఁడు పోవని ♦ తలముఁగలడె?.౧౨౦

క॥ శతమఖునకు ప్రియ సుతుఁడగు, నతఁ డుదుమతి సాటియైన ♦ స్వచ్ఛ తనుండున్
బితృషతికి నాజ్ఞ యిడఁదగు, ధృతిమంతుఁ డితని యన్న ♦ తేజోయుతుఁడున్.

ఉ॥ ఈవిధి వాలి వాలి ప్లవ ♦ గేశ్వరుఁడైన మము గాచుచుండ సు
గ్రీవుఁడు యావరాజ్యమునఁ ♦ గీర్తి వహించుచునుండ నీచు మా
యావి యనంగ నొప్పు దను ♦ జాధముఁ డొక్కఁడు వచ్చి మించి దు
ర్భావముతో రణంబునకు ♦ రమ్మని వాలిని పిల్చెఁ బెల్చన.౧౨౧

చ॥ పిలువఁగ వాలియ్యు దనుజ ♦ వీరుని దాఁకి కలంచి నొంపఁగా
నిలువఁగలేక రక్కసుఁడు ♦ నిల్వునఁ జంపెడి నంచుఁ బాఱుచున్
నిలువక వెంబడించు కపి ♦ నేతను గన్గొని ప్రాణ భీతిచే
వెలవెల యోయి యొక్క బిల ♦ వీథిని చేరఁగ వాలి యంతట.౧౨౩

ఉ॥ వెంబడి వచ్చుచుండు కపి ♦ వీరుని తమ్ముని గాంచి సావధా
నంబున నీ గుహాముఖము ♦ న స్మిలుమేను సురారిఁదెత్తు శై
ర్యంబునఁ దాఁకెనేని సము ♦ ఖం బొనరించి వధించి వత్తు ధా
ర్యంబున నుండుమంచుఁ గుహ ♦ రాంతర సీమను చొచ్చి యవ్వలన్.౧౨౪.

క॥ పదునాలుగు ఋతువులు దు, ర్మదుని వెదకి యెట్టులయిన ♦ మడియించెదు ప
ట్టెదఁ దలపోయుచు నుండఁగ, నది సుగ్రీవుండు దుఃఖ ♦ మగ్నుం డగుచున్.౧౨౫

చ॥ మలకరి రక్కసీఁడు మటు ♦ మాయముగాఁ జనె నన్నకింతకే
వితము ఘటించెనో యెఱుఁగ ♦ వీలు గనంబడ దేనునేగి యా
హతకు వధింతుఁ గానియెడ ♦ నంతము నొందెద వానిచేత నం
చితఁడును పోవఁగాఁ దొడర ♦ నేమును పౌరులు నడ్డువెట్టుచున్.౧౨౬

చ॥ తగదని లోకనింద యని ♦ తా మది నొప్పకయున్న నెన్నియో
తగవులు పల్కవేఁడుకొనఁ ♦ దక్కటి వారలు చింతనూని యొ
ప్పుగఁ బురికేగుదేరుమని ♦ పొందికతో బతిమాలఁ ద్రోసి పు
చ్చఁగ మదిరాక తుట్టతుద ♦ సమ్మతిచూపెఁ బురంబు చేరఁగన్. ౧౨౭

చ॥ తలకొని వాలిఁ జక్కడఁచి ♦ పై తెచ్చినవాఁడు ద్వారము దాఁటి పట్టున
స్థలికిని వచ్చునేమొ? యని ♦ తద్బిలముఁ బెను జాత మూసి పె
క్కులు శిల లొక్క పేరుపుగఁ ♦ గూర్చితి మా శిల కూఁతగాఁగ న
వ్వాల రవిపుత్త్రిఁ దోడుకొని ♦ వచ్చితి మయ్య పురంబు చేరఁగన్. ౧౨౮

మ॥ అట మాయావిని గూల్చి ప్రాణ మధు వు ♦ ద్యత్రైవ్వాఢిమైఁ గ్రోలి యు
త్కట మత్తుండయి వాలి ధీరత గుహా ♦ ద్వారంబు దాపించి యు
చ్చటి మూఁతంగని సూర్యజుంబిలిచి యే ♦ చందాన మార్మాట యొ
క్కటియుఁ లేమికి జెచ్చనొంది వడి ను ♦ గ్రక్రోధుఁడై యంతటఁ.౧౨౯

ఉ॥ వాలముతోడఁ బాదమును ♦ పై కెగయించి బలిష్ఠ చండ వా
తూలముఁ బోలెఁ దన్న వడిఁ ♦ దూలి శిలా నికరంబు లువ్వినఁ
దూలము పోల్కిఁ గొన్ని చని ♦ తోయద మండల మంటెఁ గొన్ని ది
గ్జాలము దాఁకెఁ గొన్ని పడె ♦ సాగరమందున జివ్వ జివ్వునన్. ౧౩౦

చ॥ ఉరవడి వాలి వెల్వడి మ ♦ హోద్ధతిఁ గాంచిన వారలెల్లఁ బె
ల్కుజి పఱవంగ నచ్చటికి ♦ ఘోరతరాకృతితోడ రా, గుణో
త్తరుఁ డకలంకుఁ డాశ్రివుఁడు ♦ తామరసాప్తసుతుండు చూచి త
చ్చరణములందు వ్రాలె భయ ♦ సంభ్రమ భక్తులు ముప్పిరిం గొనఁ. ౧౩౧

ఉ॥ వ్రాలి నమస్కరించి ప్రభు వర్య! ♦ భవ త్పునరాగమంబు మా
కేలోకో లేమిఁజేసి తపి ♦ యించి మహాపద మూఁడె నంచు మీ
పాలికి రాఁ బ్రయత్నపడ ♦ వానర సూరులు మంత్రివర్య లీ
కోలును చూప కిచ్చటికిఁ ♦ గోరికఁ దెచ్చిరి తమ్ము గావఁగన్. ౧౩౨

ఉ॥ వారల యూహకుఁ దెఱచి ♦ వచ్చితి నిచ్చటి కిట్టు లీ ధరా
భారము పూని మీకడకుఁ ♦ బట్టుగ రామికి సిగ్గునొందు నా
తోరపు దోషముఁ దయను ♦ ద్రోచి కృపామతి నాదరింపుమా
నేరమి పిన్నలం గలుగ ♦ నేర్చిన పెద్దలు సైఁచు టొప్పగున్. ౧౩౩

ఉ॥ తమ్ముఁ డిటుల్ వచింప భయ ♦ దమ్ముగ నింద్రసుతుండు కాంచి గ
ర్భమ్ములు స్రేవులుం గలఁగ ♦ రక్కసమాటలు వల్క తమ్ము దే

హమ్మునలంగ మోఁదె జల ♦ జాప్త తనూజుఁడు డిల్లవోఁ బ్లవం
గమ్ములు దొడ్డభీతిని క ♦ కావికలై దిశలఁ భజింపఁగన్. ౧౩౪

మ॥ పరితాపంబున సూర్యసూనుఁడు భయ ♦ భ్రాంతిం బయోరాసులం
బరఁగం దాఁటి యజాండ భిత్తిక సమీ ♦ పం బొందఁగాఁ జేరినన్
గరుణా సంగములేక వాలి హరి సం ♦ కాశుం డనాయాస స
త్వ్వర సత్త్వంబున దాఁటి పోయెనన సీ ♦ తానాథుఁ డగ్గించుచున్. ౧౩౫

మ॥ మన సుగ్రీవుఁడు వాలిచే నపుడె సా ♦ మర్థ్యంబునఁ దూఁకుచుం
జను చందంబులు నేర్చెఁ గావలయుఁ గ ♦ ష్టంబొంది యంచాంజనే
యుని వీక్షించి యనంతరంబు త్రిదివే ♦ శోత్తంస మార్తాండ సం
దనులే జాడలఁ బోయిరో యన జగ ♦ త్ప్రాణాత్మజుం డిట్లనున్. ౧౩౬

చ॥ జలధుల కవ్వలం జరగి ♦ సారసమిత్ర మయూఖ సంతతుల్
చెలఁగని చక్రవాళగిరిఁ ♦ జేరియు వెండి యతిక్రమించుచున్
జలజభవాండ భిత్తికను ♦ చయ్యన నింద్రసుతుండు డాసి య
చ్చలమునఁ బట్టె నాతని వి ♦ శంకట వృత్తిని పిచ్చలించుచున్

ఉ॥ సోదర హింస్రకుం డనెడు ♦ సుద్ది జగంబు వచించు నంచు సుం
తేఁ దన మానసంబున మ ♦ తింపక దొడ్డకరంబు లెత్తుడున్
ఖేదిలు నీతఁ డయ్యదను ♦ కీడ్పడకుండఁగఁ జూచి వేగ ని
ర్మోదమతోడఁ బాఱెఁ దన ♦ ముందటి వెల్ల నలంగఁద్రొక్కుచున్

చ॥ పటపటమంచు వాలి తన ♦ పండ్లను గీఁటిన కాలుఁ డేనియున్
దటతటపొంది తా నభయ ♦ దానము చేసిన వానిఁ గావఁగా
నటమటనూనుఁ బూర్వము మ ♦ హాత్మ మతంగుని శాపభీతిచేఁ
గటకట! రాఁడు గాన మనఁ గల్గె ♦ నితం డిట నిన్నినాళ్లుగన్. ౧౩౯

తే॥ ఇతని ధర్మపత్నిని రుమ ♦ నతఁడుకోరి, చేరఁదీసె నీతండు సు ♦ శ్రీని స్త్రీని
వదలి రెంటికిం జెడ్డ రే ♦ వఁడుగ నున్న, వాఁడనుచుఁ బల్కఁ దక్కఁ ♦ పవనసుతుఁడు.

తే॥ నిత్యనిర్మలుఁడగు రాము ♦ నృపవరుండు, మిత్రుకథ నిని కోపంబు ♦ మిగులనూనెఁ
గ్రుంగువేళ జగంబుల ♦ మ్రింగునట్టి, పెదవి కంపించెఁ గెంపొందె ♦ వీక్షణములు. ౧౩౧

చ॥ అరయఁ జతుర్ముఖుండు నిట ♦ లాఁటుఁడుఁ దక్కఁ సురాధిపాదులే
పరమని వాఙ్మనఃక్రియల ♦ భావనసేసి గ్రహింపనేర రా
హరి తన పాదపంకజము ♦ లాదట ధాత్రి వహింపనుంచుటల్
ధరణి నధర్మముం జెటిచి ♦ ధర్మము నిల్పఁగ నిల్పనే కదా?, ౧౪౩

చ॥ దయ యొక యింతలేని పిన ♦ తల్లి వచించిన దంచుఁ దమ్ముకై
రయమున సర్వసంపదలు ♦ రాజ్యభరంబు నొసంగు నా కృపా
మయుఁడు దయం దొఱంగి యొక♦మందుఁడు తమ్ము సతీ హరించుటల్
స్వయముగ విన్నవించు తరు ♦ వాత సహించుచు నూరకుండునే? ౧౮౩

ఉ॥ వానర వీరులార! త్రిభు ♦ వంబులఁ గల్గిన వీరు లెల్లరుం
బూనిక వచ్చి వాలి యసు ♦ వుల్ పరిరక్షణసేయ నిల్చినన్
మానక యుక్కడంచి కపి ♦ మాన్యధరిత్రి రుమా యుతంబుగన్
మానుగ నీకు నిత్తు ననుఁ ♦ మానము మానుము వానిఁ జూపుమా. ౧౮౪

ఉ॥ నావుఁడు దుఃఖసాగరము ♦ నం బడి మున్గి తపించుచున్న సు
గ్రీవుఁడు తత్తటంబుఁ దిల ♦ కించి ముదంబను వార్ధిఁ జొచ్చి తా
నావల రాముఁగూర్చి ప్లవ ♦ గావళితోఁ దలపోయుఁదగ్గ సం
భావన గల్గునంచు మతి ♦ మంతులఁ బావని ముఖ్యమంత్రులన్. ౧౮౫

ఉ॥ దూరముగాఁగ నింగితులఁ ♦ దోడ్కొని పోవఁ గపీంద్రుఁ గాంచి సా
మీరి వచించు నీతలఁపు ♦ మేపిన భావ మెఱింగినాఁడ జం
భారిసుతున్ వధింపఁ గల ♦ యట్టి పరాక్రమ సత్త్వసంపదల్
వారికిఁ గల్గునే యని య ♦ వారణ సంశయ మందనేటికిన్? ౧౮౬

హనుమ సుగ్రీవుని సంశయము దీర్చుట.

ఉ॥ ఆతని హస్త పాదముల ♦ యందు సుదర్శన శంఖరేఖ లు
ద్యోతక విశ్వ వంద్య లస ♦ దుత్తమ పూరుష లక్షణాళి వి
ఖ్యాతము గాఁగ నున్నవి జ ♦ గంబున నేరికిఁ గానఁ గాన ల
క్ష్మీ తరుణీ విభుండె యగు ♦ సిద్ధము సమ్మము నా వచస్సులన్. ౧౮౭

చ॥ త్రిపురములన్ దహించి యతి ♦ తీవ్ర రుషా సహితుం గృతాంతు ము
న్వ్యపగత జీవుఁ జేసిన క ♦ పర్ది కరాంచిత భీష్మ చాపమున్
ద్రపగొని రాజసూనులు శి ♦ రంబులు వంపఁగ నెక్కుఁవెట్టి చి
ద్రుప లొనరించు సత్త్వుఁడు చ ♦ తుర్భుజుఁ డొక్కఁడు దక్కఁ గల్గునే?.

ఉ॥ నా జనకుండు వాయు వొక ♦ నాఁడు 'కుమారక! ధాతఁగన్న పం
కేజదళాయతాక్షునకుఁ ♦ గింకర వృత్తి గడింతు వీవు త
త్పూజయె నీకు నాకు భవ ♦ దుఃఖము లెల్లఁ దొలంచు జన్మము
త్తేజితరీతిఁ బొల్చు' నని ♦ తెల్పఁగ నేనును సంశయించుచున్. ౧౮౯

ఉ॥ అప్పురుషోత్తముం దెలియు ♦ నంగముఁ దెల్పుఁడి యన్న నాతఁడున్
ముప్పు జగంబులొందు తఱిఁ ♦ బుట్టి ప్రసన్నతఁ గానవచ్చుచోఁ

విప్పగు భక్తి చేకుఱు ద్ర ♦ వించును ప్రేవు లకారణంబుగా
నప్పుడు తత్కృపాకరు ప ♦ దాంబుజ సేవ యొనర్పమా యనెన్. ౧౫౦

ఉ॥ వానరవర్య!తద్విధమె ♦ వర్తిలె నిప్పుడు శంక లేల? శ్రీ
జాని మహత్త్వసత్త్వముల ♦ చంద మెఱుంగఁ దలంచితేని ల
క్ష్మానకు లొంగకుండు తరు ♦ సప్తక మొక్క శిలీముఖంబుచే
నూనము లేక తూటి చన ♦ నొయ్యన నేయుట చూతమా యనన్. ౧౫౧

చ॥ భళియని తోడుసీడయగు ♦ వాయుకుమారుని గట్టిగాఁ గవుం
గిలి గొని మోదమంది తుల ♦ కించుచు రాముని చెంతకేగి ప్రా
జలి ఘటియించి రండని ని ♦ న్ప్రమతఁ దోడ్కొని పోయి యొక్కచో
నిలిపి నభంబు రాయు నవ ♦ నీజములం గనిపించి యిట్లనెన్ ౧౫౨

తే॥ ఈ మహోన్నత సాలంబు♦ లేడు నొక్క, యిషువుచే రంధ్రములు వహి♦యించునేని
ప్రబ్బి యున్నట్టి నామనో ♦ వ్యాకులతయుఁ, దాఱునని నచియింపంగ ♦ దాశరథియు

క॥ ఇనసుతు కోర్కి దెలిసి మో, మున మందస్మితము చెలువు ♦ పొలు పారఁగనె
ట్టన ధనువున గుణమెక్కిడి, ఘన తరువుల చెంత కరిగె ♦ గజ గమనుండై ౧౫౩

సప్తసాలవరణము

చ॥ యుగములు మాతిసన్ నిలుచు ♦ నున్కి నశింపదు లోక జాలముల్
తెగు తటియైన నీ తరులు ♦ తీఱువు సప్త కులాచలంబులే
యగములుగాఁగ నిల్చినవి ♦ యంచు వచింపఁగ దగ్గ సంస్థితిన్
నెగడి మహోన్నతంబులయి ♦ నింగిని రాయుచునుండు నెప్పుడున్. ౧౫౪

చ॥ ఇన శశు లీ మహీజ శిఖ ♦ రేంద్రముఁగాంచి తరింపలేక చిం
తను తపమూన బ్రహ్మయు ను ♦ దగ్ర మహోత్కట సాల సప్తకం
బును గని దచ్చిరోగ్ర దళ ♦ ముల్ గని తెల్పఁగలేకపోవఁగా
మనుజులు దాని యున్నతిని ♦ మానుగఁ గొల్చి వచింపనేర్తురే? ౧౫౫

చ॥ ప్రతిదినముం బ్రతిక్షణము ♦ భానుని వాజులు ప్రాలు మాల కి
ట్లతితర వేగముం గొని ప్ర ♦ యాణము నేయ మఱొక్క హేతువున్
వెతకినఁ గానరాదు తరు ♦ విస్మృతి దిక్కులఁ బర్వి పూర్ణసాం
ద్రత గొన దాని నీడ నలఁ ♦ తం భజియింపకయుండు నిత్యమున్. ౧౫౬

చ॥ చదలఁ జిరంబుగాఁ బొదలు ♦ చక్కని చుక్కలు గాము లుప్పరం
బు దవిలి యెల్ల దిక్కులను ♦ పొల్పు వహించెడి విందు పూచు నొ
ప్పిదమగు పూవులే; విటప ♦ వేధముచే వ్రణమైన మచ్చయే
యెద శశి కందటంచు వచి ♦ యింపఁగ నొప్పెఁ దదున్నత స్థితుల్. ౧౫౭

ఉ॥ భేదము సేయరాని పృథి ♦ వీజము లందలి కొమ్మ రెమ్మలా
చ్ఛాదననేసి వ్యోమము ది ♦ శా వలయంబును గప్పియుంటచే
వేదములట్లు పొల్చుటను ♦ వేలుపుఁ బెద్ద హనుమాయి హాంసితో
మోద విహారముల్ నలుపఁ ♦ బోలు నటంచు వచింపఁగాఁ దగున్. ౧౫౯

ఉ॥ గాలి చలింపఁగా విసరఁ ♦ గమ్మని వాసన వీచు పుష్ప ప
త్రాలియుఁ బండ్లు కాయలు స ♦ మస్తము చెట్టుల నుండి డుల్లి య
వ్వేలుపువాఁకయందు పడి ♦ వేళమ భూమికిఁ జాటి తోయధిన్
బోలఁగఁ జేరఁగాఁ దగు స ♦ మున్నతి నొప్పెను సప్తసాలముల్. ౧౬౦

చ॥ కొనలు గనంగ రా వజుని ♦ గోళములం దగదాఁటి యవ్వలన్
మొనరఁగఁ బోలు నన్న విధ ♦ ముర్వ వహియించి త్రివిక్రమంబలెం
బొనరి ధరిత్రి మధ్యమునఁ ♦ బొల్చు హిరణ్య నగంబువోలె లా
వునఁ దనుపొంది చూపులకు ♦ భూరి భయంకరమై విరాజిలున్. ౧౬౧

తే॥ వాలి సుగ్రీవుల మనంబు ♦ పగిది చేవ, గలిగి, యూది శేషుని పడ ♦ గలను గూడఁ
జీల్చుకొని క్రిందికిం బోవఁ ♦ జెనయు వేళ్లు, గలిగి మద్దు లభేద్యమై ♦ వెలయుచుండు

తే॥ పెరిఁగి దట్టమై పరవిన ♦ విటప చయము, భాస్కర నిరోధ శంక యా ♦ వహిలఁజేసి
యుదయ చరమ గిరులకంటె ♦ నున్నతిగొని, యోజనంబువి స్తృతితోడ ♦ నొప్పుచుండె

మ॥ ఇటు లొప్పారెడు సప్తసాల నికరం ♦ బీక్షించి రాముండు త
త్పటు బాహాబల మంత వారలకుఁ జూ ♦ పంబూని జీవశ్రవః
పుటముల్ గింగురు వోవ నిర్జరవరుల్ ♦ మున్నెన్నఁడుఁ లేని సం
కటముం బొందఁగ నుల్లసిల్లి గుణ టం ♦ కారంబు గావింపఁగన్. ౧౬౨

ఉ॥ దగ్గఱ నున్నవారలును ♦ దవ్వుల నుండెడివారు దిక్కరుల్
బెగ్గిలి సొమ్మవోవ నర ♦ విందభవుండు దినంబు లెంచ మి
న్నొగ్గె ఫణీంద్రుఁడుఁ వడఁకి ♦ యోరకుర్వాల్చె ఫణంబు లన్నిటిన్
మ్రొగ్గతిలంగఁ బడ్డవి స ♦ రోజ హితాశ్వము లచ్చలించుచున్. ౧౬౩

తే॥ శత్రు సంహారకుండు దా ♦ శరథి చాప, గుణ నినాదంబు విన్న ల ♦ క్ష్మణుఁడుదక్కఁ
దక్కువారలు పడు నవ ♦ స్థల వచింప, నవమతించిన చందమే ♦ యగునుగాదె.

తే॥ హనుమ దాడులు నిబ్బర ♦ మంది రాము, నస్త్ర విద్యా మహా త్వమ్ము.నరయఁగోరి
పూనిక నిలువ నాకర్ణాంత - ముగను లాగి, నీరజాక్షుండు పఱపెను - నిశిత శరము.

సాలవేధనము.

ఉ॥ సాయక మంత సాల తరు - సప్తకముం దొలచేసి క్రింద స
ప్తాయత లోకముల్ దొలిచి - యవ్వల నేడగు వస్తుపాళి లే

దేయని క్రమ్మఱిల్లి వసు - ధేశు నిషంగము చేరె సప్త సం
ఖ్యాయుతముండు-చోఁ దొలిచి - యవ్వలికిం జన కేగుదెంచునే?. ౧౬౮

చ॥ జలనిధు లూర్ధ్వలోకములు - శైలములుఁ బుషు లరుఁ-వాజులుఁ
మలయు మరుత్తులుఁ భువన - మాతృకలుఁ గ్రహరాజి యుల్కఁ చం
చలత భజించి యే డనెడు - సంఖ్యను గల్గుట రామబాణ మి
మ్మ్లోఁ దొలచేసి చంపునని - పొల్పును వీడి వడంకె నయ్యెడఁ. ౧౬౯

శా॥ లోక త్రాణ పరాయణుండయిన శ్రీ - లోలుండు దుష్టాత్మ్లఁ
జోకఁ గూలిచి ధర్మము న్నిలుప సు - శ్లోక స్ఫుర జ్జన్మముఁ
శ్రీకారుణ్యము తోడ నొందెనని సు - గ్రీవుండు నిర్భీతి న
స్తోక ప్రాభవ భవ్య పాదముల సం ♦ స్తోత్రంబు గావించుచుఁ. ౧౭౦

సీ॥ సుర పూజితంబులౌ - చరణాంబుజములకు, శిరము సోకఁగ మ్రొక్కి - చేమొగిడ్చి
పంచ భూతములీన - పంకజాసనుఁడీవ, క్షీర సాగరమందు - చెలఁగు దీవ
పాపమ్ములం ద్రెంచు - పర దేవతవు నీవ, వెలుపల లోపల - వెలుఁగుదీవ
మత్పూర్వ పుణ్యక - ర్మములె యీదాసుని, కడకుఁదో డ్తెచ్చెని-ష్కలుషహృదయ!
తే॥ ఏఁ గృతార్థుఁడనై తి నా ♦ కేది కొదువ? పాపములు త్రెవ్వి పుణ్యంబు ♦పండె నేఁడు
రాక్షసవిరామ! భవ్యతా ♦ రక సునామ!, సద్గుణ స్తోమ! శ్రీరామ ♦ సమర భీమ!

చ॥ అని వినుతింప వాలి యిడు ♦ నంగదచేఁ దపియించు వానరుల్
గని కపిరాజుపాలి కొక ♦ కాలుఁడు నేటికి వచ్చెనంచు ము
ద్వనినిధి మున్ని రుచ్యమగు ♦ వారుణి నాని చెలంగి పాడి న
ర్తనములు సేసి గంతులిడి ♦ దాఁటిరి దూఁకిరి తొంగలించుచుఁ. ౧౭౨

ఉ॥ అండచయంబు లొండయి యు ♦ గాంతము వేళ మహాగ్ని కీలలు
ద్దండతఁ గాల్పఁగా మిగిలి ♦ తప్పిన యెమ్మ్లకుప్ప కై వడిఁ
మొండయి దొడ్డ కొండవలె ♦ మిక్కిలు దుందుభి యెంపగూఁడు కో
దండధరుండు కాంచెఁ దన ♦ దారిని నెమ్మ్లది నబ్రమందుచుఁ. ౧౭౩

ఉ॥ ఇయ్యది కాలు వాహనము ♦ నెమ్మ్లల కుప్పయొ? దిగ్గజం బొకం
డొయ్యనఁ గూలెనో? మకర ♦ మొక్కటి చచ్చి కృశించి యెండెనో?
యియ్యెడ నిట్టులుండుటకు ♦ హేతు వడెయ్యది? తెల్పఁగోరెదఁ
నెయ్యరి! యన్న నిట్లను వ ♦ నే చరనాథుఁడు సంతసంబునఁ. ౧౭౪

3 దుందుభి పటలము, (౧౫)

ఉ॥ శాత్రవ హింసనాయత రు ♦ షామతి దుందుభి దానవుండు న
క్షత్రపతిం బెకల్చు సుని ♦ శాత మహోన్నత శృంగధారియై

చిత్ర తరాకృతిఁ మహిష ♦ శీర్షముతోఁ జని మందరాద్రి నా
క్షత్రముతోఁ బయోధిఁ బెలు ♦ చం గలఁచెఁ హరి రోయు కోసమై.౧౭౫

చ॥ హరియును మ్రోలనిల్చి యిటు ♦ లాలము చేయుట యేల యన్న సం
గర మొనరింప రమ్మనుచుఁ ♦ గర్బురుఁ డాడఁగ నన్నుబోఁటి స
త్త్వరహితు నేల కోరెదవు? ♦ తార గిరీంద్రము చేరి పార్వతీ
వరుని దురంబు సేయఁ బిలు ♦ వం దగునం చసురారి పల్కఁగన్. ౧౭౬

చ॥ వడివడి వాఁడు రుద్రభగ ♦ వానుని శైలముఁ జేరి కొమ్మ్మలం
బొడిచి పెకల్చి త్రోయఁ బని ♦ ప్రూనుడు శూలియు మ్రోల నిల్చి నీ
వడుగు నదేమి తెల్పుమన ♦ న య్యసురుండును సంగరానకుం
దొడఁగుమ యన్న శంకరుఁడు ♦ దుందుభిఁ గాంచి హసించి యిట్లనెన్.

ఉ॥ నీకు సమాన దోర్బలుఁడు ♦ నిర్జరనాథుఁడు భిక్షువైన నే
నీకొను కొట్లుపొమ్మన ను ♦ రేంద్రుని చెంతకు నేగి డైత్యుఁడున్
నాకు రణంబు నిమ్మనఁగ ♦ నాక విభుండును గాంచి నీకు న
స్తోక భుజాగ్ర కండువునఁ ♦ ద్రొక్కటయేని వచింతుఁ బ్రీతిమై. ౧౭౮

ఉ॥ ఆహవ దోహలుండు ప్లవ ♦ గాధిపుఁ డొక్కఁడు నా కుమారకుం
డోహరి సాహరిం బెనఁగ ♦ నోపును వాలి యతండు పొమ్మనన్
దాహకుపోల్కి నేగి రణ ♦ దర్పుని వాలిని పిల్చి యూగిరిన్
బాహులఁ గొమ్మ్మలం గెలఁకి ♦ పాడొసరింపఁగఁ దాఁకె వాలియున్. ౧౭౯

సీ॥ వడిఁదాఁక నితువురు ♦ వలపల దాపల, గిరిగిరఁ దిరుగుచు ♦ నొరయు నపుడు
వారి నేర్పుఁజూపంగ ♦ వలను గాకుండఁగఁ, బడుదురు విడుదురు ♦ తొడరుచుంద్రు
నిలుతురు పిలుతురు ♦ నెగయుచుఁ దిగియుచుఁ, ద్రోతురు లేతురు ♦ త్సుకత మెఱయుఁ
బొద ఘట్టనలచే ♦ బలువిడి యగ్నిపై, కెగసెను ధూళియు ♦ నెగడె దిశల

తే॥ భూధరంబులు హుంకార ♦ ములకుమూఁపు, మ్రోఁగె భూస్థలివడఁకుచు ♦ మ్రొగ్గెఁ బ్రకృతి
నిలుకడం దప్పి చెలువంబు ♦ నీఁగె వార, లెచ్చు తగ్గులు గనకట్లు ♦ పెచ్చు పెరుఁగ.

సీ॥ అంబుదంబులు నంబ ♦ రంబు నంబుధులు నం, బుధి వేష్టితాఖిల ♦ భూతలంబు
ధూసరావృతమయి ♦ తో తేరకుండె ని, య్యాది యది యని నిర్ణ ♦ యింపరాక
పండ్రెండు నెలలిట్లు ♦ తీండ్రంబుగాఁ బోర, విజిగీషువౌ నగ ♦ భేదిసుతుఁడు
ప్రోన్నత శృంగముల్ ♦ పోడిమితోఁ బట్టి, యీడ్చి యూడ్చి శిరంబు ♦ నేయునంత

తే॥ నసురుఁ డంతఁ బర్జన్య గ ♦ ర్జానుకారి, యైన ఘన గర్జితంబు ని ♦ న్నదరఁజేసె
నిలువ వాలియుఁ గోపంబు ♦ నిలుపలేక, పిడుగుకై వడి నెత్తిపైఁ ♦ బొడువ వాఁడు.౧౮౧

ఉ॥ దిమ్ముగొనంగ నెత్తిపయి ♦ దెబ్బపడ్డ విఱుగ్గ బదమ్ములం
గమ్ములు నుగ్గుగాఁ జదియఁ ♦ గందరలీలను పొల్చు నోటర
క్తమ్ములు గ్రమ్మ వెల్లువలు ♦ గాఁ బ్రవహింపఁగ జీవపాళి యొ
క్కఁ-మ్మడి లేవ వజ్రహతి ♦ నుర్లు గిరింబలెవాఁడు డుల్లఁగన్. ౧౮౨

చ॥ మఱియును వానిఁ బట్టి పలు ♦ మాఱులు చామర మట్లు త్రిప్పుచున్
దిరుగుచునుండ శోణితము ♦ దిక్కుల జిమ్మునఁ జిప్పిలంగ ది
క్కరుల యొడళ్లు ధాతువుల ♦ కాంతి వహించిన లీలఁ గ్రాలె నీ
గిరివర మెల్ల నొక్క ఘన ♦ కింశుక వృక్షముఁబోలె భాసిలెన్. ౧౮౩

మ॥ పటు బాహా బలశాలి వాలి యటుపై ♦ పోఁ ద్రిప్పి వైవంగ నో
క్కట మేఘుంబుల దాఁటి భాను శశి న ♦ క్షత్రప్రభా మండల
స్ఫుట భాగంబులు దాఁటి యూర్ధ్వ భువనం ♦ బుల్దాఁటి ప్రాణంబు ల
చ్చటనే నిల్వ శరీర మిచ్చటఁ బడెన్ ♦ శక్రాదు లగ్గింపఁగన్. ౧౮౪

ఉ॥ దుందుభి పిస్తు కంపెసఁగు ♦ తోరపు దేహము బుశ్యమూకముం
గ్రింది కడంగఁగాఁ బడుడుఁ ♦ గిన్క-మహామహాండో మతంగ మా
నీందుఁడు శాప మిచ్చె నది ♦ యే యుపకారిగఁ గాచుచుండె న
న్నిందని సూర్యసూతి వచి ♦ యించెను పూర్వ చరిత్ర మింపుగన్. ౧౮౫

ఉ॥ రామవిభుండు తత్క-థ క ♦ రంబు రహింపఁగ వించుఁ జాప వి
ద్యా మహనీయ లక్ష్మణ ము ♦ దంబునఁ గాంచి యనుంగ! దీని ని
చ్చామతి నిందునుండి యొక ♦ చక్కటికిం దొలఁగింపు మన్న ని
ర్వ్యామల శీలచిత్తుఁడు ప ♦ ద్మాంగుళితో నెగమోఁకు మోటఁగన్. ౧౮౬

చ॥ అదియును సత్యలోకమున ♦ కవ్వలి చోటికిఁ బోయి క్రమ్మఱ
జిదియఁగ నచ్చటం బడియెఁ ♦ జెచ్చెరఁ గోఁతుల మూఁకయూర్చె నీ
రదము క్రియన్ రఘూత్తముఁడు ♦ రాజిత పుష్ప వనంబుచేరి న
మ్మదమున నుండ భాస్క-రుని ♦ పుత్త్రుఁడు సన్నిధి నిల్చి ప్రేమమై. ౧౮౭

౪. ఆభరణ దర్శన పటలము. (౪-వ)

చ॥ మఱి యొక మాట దేవ! విను ♦ మా యొకనాఁ డిట మేము గుంపుగాఁ
దిరుగుచునుండ రావణుఁడు ♦ తెక్క-లిడ్డె తమ కాంతనేమొ పే
రురవడిఁ గొంచుఁ బోవునెడ ♦ నుగ్మలి యుమ్మలికించు చీ వనో
త్క-రములఁ గల్గు క్రోవలను ♦ గాంచుచు రోదనమున్ బొనర్చుచున్. ౧౮౮

మ॥ తన మార్గంబు తడీయు నాథునకు దూ ♦ తం బోఁగాఁ గాన్పించుఁగా
కని కాఁబోలును భూషణావళుల న ♦ య్యబ్జాక్షీ చేలాంచలం

బున నొప్ప ముడివై చి జాఱ విడిచెఁ ♦ బూర్ణాశ్రు వర్షంబుతోఁ
గని మేమయ్యది యంతరిక్షమునఁ జి ♦ క్కిం బట్టి హస్తంబులఁ. ౧౪౯

మ॥ ఒకచో దాఁచితి మావిభూషలనుఁ మీ ♦ కొప్పారఁ జూపింతు మో
పిక వీక్షింపుఁడు మీ సతీతిలకమా ♦ పృథ్వీజుఁ డో? కావొ? యం
చకలంకుండు దినేశ పుత్త్రికుఁడు ప్రే ♦ మాలాపముల్ సేయుచుఁ
సుకలుండొ రఘురామ భూవరునకుం ♦ జూపెఁ బ్రమోదంబునఁ. ౧౫౦

శా॥ సీతాదేవి విభూషణంబులఁ బరీ ♦ క్షించెఁ నిమేషంబునఁ
జేతం బగ్నిఁ గరంగు మైనముక్రియం ♦ జెందెఁ విభూషామృత
ప్రీతిం బొందెను సొమ్మసిల్లె నని వ ♦ ర్ణింపంగ నెట్లౌను? త
జ్జాతస్ఫీతహృదంతరస్థితి మహా ♦ చాంచల్యముం బొందఁగన్

శా॥ నారీరత్నము నంగకంబులను వి ♦ న్నాణంబుగా నొప్పు మం
జీరా ద్యాభరణావళుల్ జనకజా ♦ శ్లిష్టాంగముల్ జ్ఞప్తికిం -
దేరం గానఁగనయ్యెఁ బాప మవి యీ ♦ ర్ష్యం గూర్చునే కాక వే
రారాటంబును మాన్పనేర్చునొకొ సుం ♦ తైనఁ ధరా జానికిఁ? ౧౫౨

చ॥ ఎడయికచేఁ గృశించిన మ ♦ హీశుని తెల్విని దెచ్చె నందునా?
దుడుకున రాము జీవముల ♦ దోరిచె నందున?చందనంబుకై
వడి సుఖ శైత్య మిచ్చెనని ♦ పల్కుదునా?కడు నుగ్రతాపమే
యిడె నన నేర్తునా!మఱియు ♦ నేమని చెప్పుదు? నెట్లు దెల్పుదున్? ౧౫౩

చ॥ కొసరి వచించు సీత తొడు ♦ గుల్ రఘువర్యుఁడు ప్రేమ మూర్కొనం
గుసుమములయ్యెఁ దాల్చుటకుఁ ♦ గోరఁగ నొప్పిన పుత్తరీయమై
విసృమర కాంతి యుల్లసిలి ♦ పే రురమందున గందమట్లు లో
పెసఁగె శరీరమెల్ల రహి ♦ యించి విరాజిలె దుప్పటంబు నా. ౧౫౪

చ॥ కనుగవ నుండి యశ్రువులు ♦ కాఱి యటం గల వస్తుజాలముం
గొని వడిఁ బాఱె దేహము గ ♦ గుర్పొడిచెఁ భరియింపరాని మో
దనమున నుబ్బి నిక్కె భుజ ♦ దండము లయ్యెడ రామభద్రుఁ డొం
దినయది సంతసంబొ? మఱి ♦ ప్రేవ్వని తాపమొ? మేని సొమ్మయో?. ౧౫౫

మ॥ తనువెల్ల విషబాధ నొందు వహి సం ♦ తాపించి శ్వాసంబుఁ బ్ర
జ్ఞను పోనాడి ధరిత్రి వ్రాలు సరసీ ♦ జాతాక్షు సుగ్రీవుఁ డొ
య్యన వక్షంబున రోమబృందము చుఱు ♦ క్కించూనఁ గేలాన్చి తో
మ్మున కానించికొనెన్ మనమ్మున దిగు ♦ ల్పుట్టింప మూపిల్లుచున్. ౧౫౬

సుగ్రీవుఁడు రాముని స్థితికి సంతాపించుట.

మ॥ అటు సుగ్రీవుఁ డురమ్ముపైఁ గొదువలే ♦ కానించు కొంచుఁ మహో
త్కటమా రాముని దుర్వ్యవస్థఁ గని చి ♦ త్తంబందు సంతాప లం
పటుఁడై కుందుచు నిట్లనున్ రఘువరా! ♦ పాపాత్ముఁడో నేను సం
కటపాటుం గలిగించినాఁడఁ దొడవుల్ ♦ గాన్పించి నీ కియ్యెడన్. 82

శా॥ వేదోద్ధారక! యీ యజాండమున న ♦ న్వేషించి నాలావు డై
త్యాదుల్ రావణ దుర్విదగ్ధుఁ డెఱుఁగన్ ♦ వ్యక్తంబుగా నీ యశః
కేదారస్థల భూసుతన్ భువన ల ♦ క్ష్మిం దెత్తు సందేహమున్
లేదిక్లుల తపించి సొమ్మసిల? వే ♦ లెమ్మా జగన్నాయకా!. 87

మ॥ అమృతోద్ధార! పతివ్రతానియమముల్ - వ్యక్తీకరింపంగ జ
న్మము తాఁ గాంచిన లోకమాత భయ కం ♦ పంబుల్ వెసం జెంద నొ
ప్పమి గావించిన నీచ రావణ శిరో ♦ బాహార్గళుల్ గాక లో
కములున్ నీయొక బాణ సంహతికి ల ♦ క్ష్యంబై నఁ గాఁజాలునే?. 88

మ॥ భువనోద్ధారక! యింద యుండుము మహా ♦ వీర్య ప్రతాపంబునన్
దివిజుల్ మెచ్చఁగ లంక యేటికి జగ ♦ ద్భ్రమందంబు శోధించి దా
నవ రాజన్యుల మస్తకంబులను చూ ♦ ర్ణం బాడి నీదేవి నీ
వవు మేల్మేలనఁ దెత్తు సేవకుని కా ♦ ర్యం బిడ్డె వీక్షింపుమా. 90

ఉ॥ దానవ మర్దనా! భవ దు ♦ దార గుణంబులఁ గొల్చి నిల్చి నీ
యానతిసేయు నెయ్యుర, మ ♦ హార్య పరాక్రమ శోభితుండు స
మ్మానితుఁడైన లక్ష్మణుఁడు, ♦ మస్తక మందు జగమ్ములాల్చు నీ
యానను, నిన్ను నీవ యిటు ♦ లక్కట చూచెదె యల్ప దృష్టితో?. 91

మ॥ తమ సామర్థ్యము తామె చెప్పుకొన రు ♦ ద్యత్ప్రీతిమై సజ్జనుల్
తమ కార్యంబులఁ బట్టి లోకమె గురు ♦ త్వంబుఁ గనన్నేర్చు ధ
ర్మము నీవేకద నిన్ను గాకితర ధ ♦ ర్మంబుల్ భువిం గల్గునే?
భ్రమలం బొందుచు నుమ్మలింపఁదగునే ♦ భ్రాంతాత్మ చందంబునన్?.

చ॥ అకలుష వాగ్విశారద! పు ♦ రారియు బ్రహ్మయు విష్టరశ్రవుం
డొకటిగఁ జేరుచో సమత ♦ యెప్పగుచుండునుగాని వార లొ
క్కొకరుగ వేఱువేఱయిన ♦ నొప్పరు నీకు సమాన సత్త్వులై
వికచ జలేజనేత్ర! యిటు ♦ వీ వోడి పోల్కిఁ దపింపఁబోలునే?. 93

ఉ॥ కాంచన చిత్ర పంకరుహా ♦ కార్ముక! నా కుఱుకోర్కి నిప్పుడే
కొంచక చేయుమా యనుచుఁ ♦ గోరుటలేదు విళంబనంబు లే

కంచిత లీల నేగి యసు ♦ రాధిపుచే నగచాట్ల నొంది శో
కించెడు దేవి బంది దొలఁ ♦ గింతము లెమ్మని పల్కునంతటన్. ౨౦౪

కll రాముఁ డొక విధమునన్ మూ, ర్ఛా మేఘము తొలఁగఁ దేటి ♦ ప్రబ్బిన బాష్ప
స్తోమము వెలియం గ మఁ గా, రామున సుగ్రీవుఁ గాంచి ♦ క్రచ్చఱి నరియెన్. ౨౦౫

శ్రీ రాము ని ని ర్వే ద ము.

ఉll పాపుఁడనైన యేను నొక ♦ పర్వత సన్నిభ చాప మూని పె
ల్లోపిన శౌర్యశాలివలె ♦ నుర్వరఁ బ్రాణముతోడ నుండ దు
ష్పాపిని దురంత దుఃఖముల ♦ వందురి జానకి భూషణంబులన్
దూపిలి దూసె నా బ్రతుకు ♦ దుర్భర భారము గాదె భూమికిన్?. ౨౦౬

చll అలఘు పతివ్రతా గుణము ♦ లారసి గౌరవకీర్తుల మహిం
జెలఁగిన స్త్రీలపట్ల నిటు ♦ చేసిన వారలు పూర్వమెవ్వరేఁ
గలరొకొ? దేవియట్లు కడ ♦ గండ్లను పొందుచు నుండ నే శిలా
తల గిరి కాననంబుల వృ ♦ థా తిరుగాడుచునుంటిఁ జెల్ల రే! ౨౦౭

ఉll దారిని పోవువారయిన ♦ దగ్గఱి చామల కెద్ది యేని యొ
డ్డారము సేయువారల న ♦ డంపఁగఁ బ్రాణము లిచ్చియైన మేల్
కూరుచువారు సద్గుణులు; - కోరిక దిక్కుగ జీవగఱ్ఱగా
వారక నన్నె నమ్మిన సు - భాసినిఁ గావఁగలేక యుండితిన్. ౨౦౮

మll గుణ సంపన్నులు మత్కులోద్భవులు కా ♦ కుత్థుల్ పయోరాశినే
కణకం ద్రవ్విరి గంగఁ దెచ్చిరి యశః - కార్యంబులం జేసి ధర్మ సం
చణతం జింకలు దువ్వులొక్కదొన ని - చ్చన్నీరు ద్రావించి రేఁ
బణతిన్ సద్గుణ సంయుత సతిని గా ♦ వన్లేకయుంటింగదా?. ౨౦౯

చll స్థిరుఁడగు ధర్మరాజునకుఁ ♦ జేరఁగ శక్యముగాని వీరు శం
బరుఁ దునుమాడి యింద్రు దుర ♦ వస్థలఁ బాపిన రాజుపట్టినై
గురుతర దుఃఖపాత్రమగు ♦ గోడు గొహారు భరించి దానితో
శరములు చాపముల్ బరువు ♦ చాలక మోయుచునుంటిఁ జెల్ల రే!. ౨౧౦

చll జనకుని సత్యవాక్కునకు ♦ జాఱుడు గల్గుట యొప్పదంచు నె
మ్మనమున నెంచి రాజ్యము శ ♦ మంబున వీడి యరణ్య సీమకుం
దనియఁగ వచ్చి యిందు సహ ♦ ధర్మిణిఁ గోల్పడి శాశ్వతంపు నిం
దను జను లీసడింపఁ దలఁ ♦ దాల్చితి నెట్లు తొలంచుకొందునో?. ౨౧౧

తేll ఇట్లు దుఃఖించి పనచెడి ♦ యెన్నరాని, శోక వేదనాహతుఁడయి ♦ సొమ్మసిల్లు
రామవంశ్యుని వానర ♦ రాజు దుఃఖ, వారిరాశి తీరము చేర్చి ♦ యూఱడించె. ౨౧౨

ఉ॥ నీ యుపచారవాక్యముల ♦ నీఁగితి దుఃఖ మొకింత మిత్రమా!
పాయఁగ నెంచినాఁడఁ దను ♦ బంధము వేఱొక త్రోవ లేదు నా
కీ యెడ గష్టనింద సమ ♦ యింపఁగ, నీకొనరించు పంతముల్
మాయక తీర్చి యవ్వల స ♦ మాహిత చిత్తుఁడనై మరించెదన్. ౨౧౩

హనుమంతుఁడు కర్తవ్యముం దెలుపుట.

క॥ అని రఘురాముఁడు పలుకఁగ, విని మారుతి కేలు మోగిచి ♦ వినయ నమితుఁడై
జనపాలక! యొక మనవిని, వినవలతును జరుగవలయు ♦ విధ మోపికమై. ౨౧౪

తే॥ మొదటఁ గ్రూరకర్ముని వాలి ♦ సదమదంబు, సేసి భాస్కర పుత్త్రుఁ గి♦ష్కింధ నిలిపి
యసదృశంబగు ప్లవగ సై ♦ న్యంబు గూర్చ, కున్న దైత్యుల తావు రో♦యుట కడింది.

క॥ దైత్యులకు నెలవు ధరనా? య, ధిత్యకలనా? నాగమునన? ♦ దివినో? యెటనో?
సత్యముగ నెఱుఁగలేము య, గత్యముగా వలయు వెదుకఁ ♦ గపి సైన్యంబుల్ ౨౧౬

మ॥ క్షణకాలంబునఁ జుట్ట నేరతురు లో ♦ కంబెల్ల నిష్టార్థముల్
చణులై కూర్తురు పూర్వకర్మవలె హిం ♦ సల్ చేయ నేతెంత్రు దు
ర్గుణు లెట్లెట్లొ తొలంగుచుందురు మహా ♦ ఘోరాపదల్ వోవు ధో
రణి వారేగు పథంబు లా కుటిల చ ♦ ర్యల్ కాంచ దుస్సాధ్యముల్. ౨౧౭

ఉ॥ అంచిత రీతిమై జగము ♦ లన్ని యొకేపరి నివ్వటిల్లగా
లించి మహీజఁ గావఁగ వ ♦ లెన్ బరి దప్పి యొకొక్కచో శో
ధించుచుఁ బోవుచో వితగఁ ♦ ద్రిప్పటగాక ఫలంబు లేదు యో
చించఁగ నేండ్లు పూండ్లు కడ ♦ చెల్లును మీరుఁ దలఁచి చూడుఁడీ

ఉ॥ వానరసేన కల్పమున ♦ వారిధి పొంగిన రీతి లోకముల్
బూనిక గప్పఁగాఁ గలదు ♦ పూర్తిగ డెబ్బది నల్వ లుండు నం
భోనిధిఁ ద్రావఁగాఁ జగముఁ ♦ బోఁడిమితోఁ దలక్రిందు సేయఁగా
నైనను చాలియుండు భవ ♦ దాజ్ఞ శిరంబునఁ దాల్చు నిచ్చలున్.

ఉ॥ కావునఁ దొల్త వాలిఁ గడఁ ♦ కన్ వధియించి యనంతరంబ మీ
దేవిని రోయఁబూనఁగ వి ♦ ధించుట కార్య మటంచు నెంచెదన్
దేవ! యనంగ శాంతినిధి ♦ ధీరుఁడు రాముఁడు మంచిదంచు సం
భావన సేసి నేఁడె చని ♦ వాలిని గూల్తము రండు లెండనన్. ౨౨౦

సీ॥ భయద నేత్రంబుల ♦ వఱలు శరభ మొండు, కడిమి నొప్పారు వ్యా♦ఘ్రములు రెండు
గమన కౌశల మొప్పు ♦ గజములు రెండు ప, రాక్రమ స్థిర మృగ ♦ రాజ యుగళి

త్రోవఁ జన్నట్లు సు ♦ గ్రీవుండు నల నీల, తార మారుతులు ను ♦ దారగుణులు
రామలక్ష్మణులును ♦ రాజిల్లఁ గదళీర, సాల తమాల త ♦ క్కోల సాల

తే॥ వట పనస సుర పున్నాగ ♦ బదరికాది, తరువు లేలాది లతికా ప్ర ♦ తతులు క్రమ్మి
యున్న చరియల మార్గాన ♦ నుద్ధతిమెయి, నేడుగురు కూడి వెడలినా ♦ రెసకమెసఁగ.

సీ॥ ఆమార్గ మండెల్ల ♦ హరిణాక్షు లై నట్టి, హరికాంత లూఁగు ను ♦ య్యాల లుండు
నుయ్యాల ల్లేని చో ♦ ట్లొప్పుగాఁ జందన, తరులచే నిబిడమౌ ♦ చరియ లుండుఁ
జరియలు లేనిదే ♦ శముల మేఘావృత, మగు ఘనగిరి శిఖ ♦ రాళి యుండు
ఘనగిరి శిఖరముల్ ♦ గలుగని చోటులఁ, దావులు వెదజల్లు ♦ తీవ లుండు

తే॥ తీవ లల్లిబిల్లిక గల ♦ త్రోవలుఁడుఁ, ద్రోవలందు విశ్రాంతికై ♦ తోఁట లుండుఁ
దోఁటలం దొడ్డ డిగ్గియల్ ♦ దోఁచుచుండుఁ, డిగ్గియల హరిణంబులు ♦ డిగ్గుచుండు.

తే॥ అద్రు లెక్కనప్పు డుదిగుఁ ♦ నపుడు సహజ, వరరుతమునేయు గండపెం ♦ డెరములులియ
రామలక్ష్మణుల్ వీరహ ♦ ర్యక్ష భంగి, నడిచినారలు తోడి వా ♦ నరులతోడ. ౨౨౩

సీ॥ కాకుత్థ్సవర్యుల ♦ కపికులో త్తంసుల, గమన వేగమునకుఁ ♦ గరులు బెదరె
జీమూతసంఘముల్ ♦ చెదరేఁ దుంపురులు చిం, దర వందరై వసుం ♦ ధరను రాలె
సురపొన్న వృక్షముల్ ♦ సొంపారఁ బెరిఁగిన, చటియల నురగముల్ ♦ పరుగులెత్తె
శరభ శార్దూల ♦ కేసరి కిరి భల్లుక, గవయాదులును భీతిఁ ♦ దవిలి పాఱె

తే॥ వాని వేగాన వితిగిన ♦ పాదపములఁ, దేనెతెట్టెలు చితికి ధా ♦ త్రిని స్రవింపఁ
బోవు త్రోవ యెల్లెడఁ జాల ♦ బురదయగుచు, నడవ సులభంబుగాక జా ♦ ఱుడుగ నుండె.

తే॥ పద్మరాగ మణి ప్రభా ♦ పటలి పరవి, మండుచున్న కొండలఁబోలె ♦ మలసె గిరులు
వానిఁ జల్లార్ప జలదముల్ ♦ ప్రబ్బు కరణి, రాఘవుల దేహకాంతులు ♦ క్రాలుచుండె.

ఉ॥ పాఱు వియన్నదీ జలము ♦ పర్వత సానువులందు ద్రోణుల
బాఱుఁ బొలంబులందు గల ♦ పైరుల కందలి మ్రాలు చాలుగ
బాఱు ఝరంబులుర్ బొడువఁ ♦ బాఱు మదావళపాళి వెన్నులం
బాఱుఁ బత్త్రి బృందములు ♦ పాదప శాఖలఁ బాఱుఁ గోఁతులు. ౨౨౬

సీ॥ ఏలా లతాజాల ♦ డోలా సమాలోల, ఫల వాసనలు సుర ♦ పాళిఁ దివుచు
మకరంద నిష్యంద ♦ మలయజ సాను ని, ర్ఝరములు నక్షత్ర ♦ సమితిఁ దివుచు
బహురత్న జాత ప్ర ♦ భా మరీచీ జాల, మింద్రచాపంబుల ♦ నేచి తివుచుఁ
బటుతరవిస్ఫుట ♦ స్ఫటిక శిలాతల, సందోహములు బాల ♦ చంద్రుఁ దివుచు

తే॥ విరులగుత్తులుగ్రహకాంతి ♦ విరియఁదివుచు, సాంద్రగుల్మముల్ మేఘసం ♦ చయముఁదివుచు
వృక్ష సంతానములు మిన్ను ♦ వ్రీలఁ దివుచు, రమ్యతమమైన యవ్వన ♦ రాజమందు,

మ॥ కమనీయంబుగ నిట్టు లుల్లసిలు త ♦ త్కాంతార మూర్ఛంబునన్
శ్రమ లెక్కింపక పోయి స్వర్ణమయమా ♦ స్వర్గంబె యచ్చోటికిన్
సుమనోరాజసుతుండు తెచ్చె ననఁగా ♦ శోభిల్లు కిష్కింధ మో
దము పెంపారఁగ డాసి చేయఁదగు చం ♦ దంబున్ విచారించుచున్.

ఁ. వాలివధ పటలము. (౧ఁ౩)

చ॥ అరి బల మర్దనుండు సుగు ♦ ణాఢ్యుఁడు రాముఁడు కొంతసేపు క్ర
చ్చఱఁ దలపోసి యర్కసుతు ♦ నాదటఁ గాంచి బలీముఖేంద్ర! నీ
వరమర లేక వాలిని ర ♦ ణావని కామికతోడఁ బిల్చి సం
గర మొనరింపు మొక్క విశి ♦ ఖంబునఁ గూల్చెద దవ్వునుండియే.

ఉ॥ నావుడు మేలుమేలని ఘు ♦ నంబగు నూహమటంచు నుబ్బి సు
గ్రీవుఁడు సింహనాద మొన ♦ రించెఁ బయోధులు పుల్లగిల్ల మే
ఘావళి సిగ్గిలంగ నమ ♦ రాలి కలంగ జనంబు క్రుంగ ది
గ్భావలయంబు పిక్కటిల ♦ వ్యోమము మిక్కిలి బూరటిల్లఁగన్. ౩౩౦

సీ॥ రమ్మెదిరించి పో ♦ రఁగ సమరంబున, నంత కాంతికమున ♦ కనుపువాఁడ
నని యూడుగఱచి భు ♦ జాస్ఫాలనమ్మొగిఁ, జేయఁ దద్రవము కి ♦ ష్కింధయందు
దడిమంబునం బొల ♦ కడలికై వడి నిద్ర, సెందిన యవ్వాలి ♦ చెవులఁ జొరఁగఁ
గరిరాజు గీఁక కే ♦ సరి విని కోపాన, లేచు కై వడి వాలి ♦ లేచి నిలిచి

తే॥ తమ్మిఁ డాజి కాయితమయి ♦ దాసి సింహ, నాద మొసరించె నని పెద్ద ♦ నవ్వు నవ్వె
నా నగవుచేత నొకపరి ♦ యదరె నగరు, పరిజనంబులు వానర ♦ వరులు బెదర. ౩౩౧

మ॥ లయకాలంబున వారిరాశి తరఁగల్ ♦ అంపిల్లఁగా లేచు నొ
ప్పయి తల్పంబున వాలి లేచి చల మే ♦ పార్ధ ధర్ధ దాఁచెఁ ద
ద్భయదాఘాతముచే గిరీంద్రము దిగం ♦ బొక్కెఁ మహీజాత సం
చయముల్ దొర్లె భుజంబులఁ విదురుపఁ ♦ జండాశుగ ప్రోద్ధతిఁ. ౩౩౨

శా॥ క్రోధావేశముచేత రోమతతి గ ♦ గ్గుర్వొందె నందుండి నీ
రోధ ప్రక్రియఁ జిట్లి పెట్లి వెడలెఁ ♦ రూక్షంబుగా నిప్పుకల్
వేధోండంబు వడంక మిడ్డుఱులు ప ♦ ర్వే నేత్రయుగ్మంబునన్
బాధించెం దవ ధూమమట్లు పొగ లు ♦ చ్ఛ్వాసంబుచే స్వర్గమున్. ౩౩౩

చ॥ కరతలము ల్వడిం జఱచు ♦ కర్కశ నాదము భూమి మోయు ది
క్కరులకు భీతిఁ గూర్చె గిరి ♦ కందరముల్ మఱుమ్రోఁత బేర్చెఁ బ్ర
స్తరములు దొర్లు పేరులివు ♦ దండడిచే జలదంపు గర్జనల్
కొఱవడెఁ బ్రాణకోటి కల ♦ గుండు వహించెఁ జగంబు కంపిలెన్. ౩౩౪

తే॥ అధమ! వచ్చితి వచ్చితి ♦ ననెడి వీర, వాక్యములు దిక్కులకు నన ♦ వచ్చె నడరి
నిలువ శీర్షక శిఖరంబు ♦ నెగడి తగిలి, ముక్కుజాలంబు పలపల ♦ క్రిందరాలె. ౩౩౫

సీ॥ నడతెంచు వేగాన ♦ నడరిన పెనుగాలి, వీవఁ గిరిశ్రేణి ♦ పెల్లగిల్లి
దెసల కొనల దాఁక ♦ నిసరుకొనుచుఁ బోయి, ధరణి దద్దఱిలంగ ♦ దొరలి పడియె
శ్వేత రోమంబుల ♦ చివరల వెడలిన, యదరు లజాండ కు ♦ డ్యముల మూసె
మిత్తికన్నులు మిఱు ♦ మిట్లు గొల్వను తెఱ, గంటులు పఱచిరి ♦ గతులు దప్పి

తే॥ పండ్లు పటపట గీఁటఁగా ♦ వఱలు నగ్ని, కణము లశనిపాతమువోలెఁ ♦ గడలఁ జెదరెఁ
బుజము లప్పళింపఁగ బాహు♦పురుల రాలు,రత్నములు మెఱుపులక్రియ♦రాలుచుండె

చ॥ నరులును వారిధుల్ సురలు ♦ నాగులు భూతగణంబు తత్త్వముల్
ధరణియు నాసిరిల్లు తఱిఁ ♦దారొకఁను చండతరాగ్నివోలెఁ జూ
పఱుకుఁ గనంబడెక్ భయము ♦ భ్రాంతియుఁ గొల్పుచుఁ బూర్వమందు తాఁ
దరిచిన పాలవెల్లి బెడి ♦ దంబుగఁ బుట్టు విషంబు కైవడిక్.

తార వాలికి హితోక్తులు పలుకుట

తే॥ తార తిలకినీ తిలకంబు ♦ తనదు భర్త, కనులనుండి నిప్పూకలు మొ ♦ గంబునుండి
పొగయు వెలువడి మేనిని ♦ ముంగురులను, కాల్చుచుండ నడ్డమువచ్చి ♦ కరమువట్టె.

తే॥ మగువ! విడువుము యడ్డగిం ♦ పకుము నన్ను, బలిమి ననికిఁ బిల్చిన ప్రొద్దు♦పట్టిఁ బట్టి
జలధివలెఁ ద్రచ్చి తజ్జీవ ♦ ములను గ్రోలి, వేగ మరలెద ననవుడు ♦ వెలఁది పలికె.

మ॥ జయశాలీ! భవదీయ దోర్బలము నో ♦ ర్చన్లేక యల్లాడి దు
ర్భయ చిత్తంబునఁ బాఱువాఁడు నవ స ♦ త్త్వంబొందఁగాలేదు వి
స్మయమూ నూతన జన్మమొందఁడును భా ♦ స్వత్సత్త్రిఁ డివ్వోల ని
ర్భయుఁడై రా బలశాలి యొక్కరుని తో ♦ డ్వాటుండు నిక్కంబుగన్.

చ॥ అన వికటంబుగా నగి ను ♦ రాధిప పుత్త్రిఁడు పల్కుఁ దొయ్యలీ!
వినుము త్రిలోకజీవు లొక ♦ పెట్ట నెదిర్చినఁ గొప్పరించి యు
క్కునఁ బరిమార్తుఁ దారసిలి ♦ క్రుంగక నిల్చిన శూరుఁ డొక్కఁ డిం
దనుకను వింటివేమి? వెత ♦ థంబుగ భీతిలనేల చెప్పుమా? ౩౩౭

సీ॥ మందరశైలంబు ♦ మంథానముగఁ బూఁప, జేఁడు దిట్టపుఁ దరి ♦ త్రాడుగాఁగ
చక్రి పీఠంబుగాఁ ♦ జంద్రుండు తరికంబ, ముగ నుంచుకొని దేవ ♦ పూర్వదేవ
బృందంబు క్షీరవా ♦ ర్ధిని చిల్క యలసిన, తటి నొక్కఁడన పట్టి ♦ తరిచి సుధను
వారి కొసంగు నా ♦ భీరంబు మఱువంగఁ, దగినదే? నీకుఁ జం ♦ దన సుగంధి!

తే॥ దేవ దానవు లెదిరించి ♦ దీలుపడిరి,ప్రాణిఁ బ్రాణంబులను వేఱు ♦ పఱచు యముఁడు
నా యభిధ విన్న గడగడ ♦ నడుఁకువాఁడు,పోర నాతోడ నెవ్వాఁడు♦ పూనువాఁడు?

చ॥ అటులొకవేళ మందమతి ♦ యై యొకరుం డెదిరించెనేని యు
త్కటతపమూని మేలిమిని ♦ గాంచు వరంబున శత్రుదేహ వి
స్ఫుటపటుసత్త్వమందరులు ♦ క్రుక్కసగంబు బలంబు చెందు న
న్నిటనెనరొడ్డువాఁడు ఫల ♦ మేమి గడించును? చింత యేటికిఁ?.౮౮౩

తే॥ వాలి యిటు పల్కఁ విని తార ♦ ప్రాణనాథ!, రామచంద్రుండు దశరథ ♦ రాజసుతుండు
రవిజమిత్రుఁడై నిను చంపఁ ♦ బ్రతినచేసె, ననుచు హితులచే వింటి నేఁ ♦ డనుడు నతఁడు

వాలితాఁకు శ్రీరాము గుణము లభివర్ణించుట

ఉ॥ పాపిని! యేమి పల్కితివి? ♦ బంధములం దెగఁ గోయలేని బా
ధా పరితప్తదేహులకు ♦ ధర్మపథంబు గమించి చూపు ల
క్ష్మీసతి కిట్టినర్హ్యమగు ♦ చెట్టలు గట్టదవేమి? యిట్టి నీ
పాపము వోవ నింక నొక ♦ పాచితముం గలదేమి? వెంగలీ. ౮౮౪

చ॥ ఇహపర సౌఖ్యముల్ తనర ♦ నిచ్చు ముకుందున కిట్లునేఁత ము
ద్వహమొకొ? గౌరవార్హమొకొ? ♦ తత్కృతి లాభకరంబొ? ప్రేమయు
క్తసహనము రూపుగా సకల ♦ జంతువులఁ బరిరక్ష నేసి లో
క హితము గోరు ధర్మమె స్వ ♦ కర్మ మడంచుకొనంగఁ జూచునే? ౮౮౫

చ॥ జనకుని సత్యవాక్యనిగఁ ♦ జల్ప విమాతృ నిదేశ మూని వ
ర్ణన మొనరింపలేని కరు ♦ ణామతిఁ దత్ప్రియసూతికిఁ స్వమే
దిని విడిపించి కాననకుఁ ♦ దృప్తిగ వచ్చిన యుత్తమోత్తము
దనియ నుతింప కిట్లు సడి ♦ దార్చెడు ప్రల్లద మూఢఁగూడునే? ౮౮౬

ఉ॥ అండములెల్ల నొక్కటయి ♦ యూజి నెదిర్చినఁ గేలఁ బూను కో
దండ సహాయుఁడై విజయ ♦ తామరసాసన చెట్టఁబట్టు ను
ద్దండుఁ డనన్య సామ్య గుణ ♦ ధాముఁడు రాముఁడు వేరు నూరు లే
కుండెడు నీచుతోఁ జెలిమి ♦ యొప్పుగఁజేయునె మత్తకాశినీ!. ౮౮౭

చ॥ అనుజులకంటె వేఱయిన ♦ ప్రాణము లేదని యెంచి వారితో
నెనరునఁ గూడి వర్తిలు వి ♦ నీతుఁడు కారుణికుండు నాదు వే
ల్పునగు రఘుప్రభుండు తన ♦ పూజ్యత మాయఁగ నేనుఁ దమ్ముఁడున్
మొనసినవేళ మధ్య శర ♦ ముక్త దెగ నెక్కుడనేమి? కోమలీ!. ౮౮౮

చ॥ క్షణ మిట నుండు మియ్యెదన - చయ్యన నేఁజని ఘోర సంగరాం
గణమున వాని క్రొవ్వడఁగఁ ♦ గాఁ జనియించి యసుప్రజా ఽవా
రణగతిఁ బారణల్ సలిపి ♦ క్రచ్చఱి తోడుగ వచ్చినట్టి సు
గ్రీవులకుఁ భంగపాటు నొడఁ ♦ గూర్చెద వచ్చెదఁ జింతఁ దొక్కుమా. ౮౮౯

చ॥ అనవుడు భర్తమాట కెదు ♦ రాడ కుదార కపీంద్రుదార తా
ర నిలిచె వాలి యుత్సుకతఁ ♦ గ్రన్నన బాహువు లుబ్బఁ బూర్వ ది
గ్ఘున గిరి మీఁద దోఁచు రవి ♦ కై వడిఁ గ్రాలి మహోగ్ర చండ కో
పనుఁడయి దుర్నిరీక్ష్యగతి ♦ వాలి కనంబడెఁ తన్మహాద్రిపై. ౩౪౧

చ॥ భుజబల దార్ఢ్యమందు నెను ♦ పోఁడిమినొందు గిరీంద్రుఁ బోలు నిం
ద్రజుఁడు, నిశాచరేంద్రుని మ ♦ దం బడఁగింపఁగఁ బూని గుంజ న
క్కజముగఁబుట్టు నా నరమృ ♦ గప్రభు సంచునఁ గాంచువారలుఁ
గజగజలాడ వచ్చెఁ దము ♦ కంబున నర్కజుఁ డున్న చోటికిఁ. ౩౪౨

వాలిసుగ్రీవులసమరము.

ఉ॥ గర్జిలు తమ్ముఁ గాంచి ఘన ♦ గర్జన చేసె సురేంద్రసూతి త
ద్గర్జ త్రివిక్రమేశుని ప ♦ దంబు పెరింగిన యట్లు లోకముల్
దుర్జయలీల నుగ్రముగ ♦ దూఁకెను మేఘ సమూహమెల్ల వి
స్ఫూర్జిత రీతిగాఁ బిడుగు ♦ పుంజములఁ వడి రాల్చె నెల్లెడఁ. ౩౪౩

ఉ॥ అప్పుడు రాఘవుండు తన ♦ యర్మిలి తమ్ముని గాంచి యిట్లనుఁ
దప్పక చూడు నాగ విబు ♦ ధ ప్రకరంబులు రాకుసాళి నీ
ర్కొప్పయు మేఘురాజియు మ ♦ రుత్తు లయాగ్ని మఱేవియేని యీ
యెప్పగు మేనితో సమత ♦ యెప్పునె? భీకరదేహి వీఁడనఁ. ౩౪౪

చ॥ అవరజుఁ డిట్లనుఁ వినతి ♦ నార్య! విభాకరసూతి జ్యేష్ఠు నా
యువుఁ గొనఁ గ్రూరకాలుని న ♦ ముద్ధతిఁ దోడ్కొని వచ్చె నేఁడు సం
స్తవగతి సంగరంబు బెడి ♦ దంబుగఁ బూనినవాఁడు కాఁడ యీ
ప్లవగుఁ డటుంచు నా మనము ♦ పాయని వేదన నొంచు నిత్తఱిఁ. ౩౪౫

ఉ॥ చిత్తజరూప! ధర్మము నశింపఁగ న♦మ్మిగ మాయ చెయ్వులఁ
జిత్తముచేర్చు బాలిశుని ♦ శిష్టులు నమ్మఁగరాదు నమ్మికో
లుత్తమ రీతికాదు తన ♦ యుల్లమునందు విరోధి వోలె ను
న్మత్తుఁడు జ్యేష్ఠుఁ జంప జత ♦ నం బొనరించె నిఁకెట్లు నమ్ముటల్?. ౩౪౬

చ॥ అను తనతమ్ము మోముఁగని ♦ యూర్యుఁడు పల్కఁను లక్ష్మణా! వివే
చన మొక యింతలేని మృగ ♦ జాతుల శీలముఁ గూర్చి యిట్లు చిం
తన మొనరింపఁగూడ వొక ♦ తల్లి కుమారులలోనఁ దమ్ము లె
ల్లను తమ యన్నజాడల మె ♦ లంగినచో భరతుం డెలర్చునే? ౩౪౭

ఉ॥ చాప కిణాంక సుందర భు ♦ జా! భుని శిష్టులు కొందఱే సుమీ
పాపులె పల్వు రుండుదురు ♦ బాళి యెలర్చిన చోట సర్వదా

వాపమె గాంచుచుంట గుణి ♦ పద్ధతి యట్టుల గాకయున్న ని
ష్పాపులు లోకమందుగల ♦ వారొకొ సూక్ష్మమతిన్ గ్రహించిన?౩౪౪

తే॥ బలియురగు రామలక్ష్మణ ♦ ప్రభువు లిట్లు, మాటలాడుచు నుండఁగా♦ మించుఁగొండ
లట్లు దిగ్గజంబులపోల్కి ♦ నరక శక్ర, పుత్త్రు లిరువురు పోరాడఁ♦ బూనినారు.౩౪౫

ఉ॥ కొండయుఁ కొండ డీకొనిన ♦ కోపున నొప్పి బలంబు హింసయున్
దండితనంబు గల్గిన యు ♦ దగ్ర మృగేంద్ర యుగంబు కైవడిన్
జండతరంబుగాఁ దిరిగి ♦ సారెకుఁ గుమ్మరి దోర్బలంబునన్
మెండుగఁ ద్రిప్పి సారె కర ♦ ణిన్ గుడిచుట్టుచుఁ బోరి రుద్ధతిన్. ౩౪౦

చ॥ తొడలు తొడల్ పెనంచి భుజ ♦ తుండములన్ మెలివైచి దంతు లు
గ్గడువ్రుగఁ బోరురీతిఁ దడ ♦ కట్టుచుఁ బట్టుచుఁ బట్టు వీడుచున్
దొడఁకక చెంగుచున్ మరల ♦ దూఁకుచుఁ బట్టుచుఁ బట్టు వీడుచున్
బెడమఱఁ ద్రిప్పుచున్ మెఱసి ♦ బెట్టిదులై వడిఁ బోరి రిర్వురున్ ౩౪౧

చ॥ భుజ బల వీర్య సంపదలఁ ♦ బొల్చిన భీకరమూర్తు లేక గ
ర్భ జనితు లొక్క కాంతకయి ♦ పట్టుగఁ బోరుట చూడ మున్ను బే
రజమున వచ్చు నచ్చెర క ♦ రంబు గ్రహింపఁ జలంబు మీఱి పె
చ్చు జతన పోరు సుందు నుప ♦ సుందుని పోలిరి వార లయ్యెడన్, ౩౪౨

చ॥ జలనిధు లొండొకొళ్లఁ బెలు ♦ చన్ సరిపోరుట రెండు మేరువుల్
తలకొని మించి డీకొనుట ♦ దర్పము రోషము మాఱుకొంట యి
య్యెలఁ గనలేనివార మిఁక ♦ నేఁడెఱు వాలియు సూర్యసూతియున్
మలయుచుఁ బోరుచుంట కుప ♦ మానము తెల్పగఁజాల మియ్యెడన్ ౩౪౩

ఉ॥ వానర నాథు నేత్రముల ♦ వారక వెల్వడు విస్ఫులింగ సం
తానముచేఁ బయోదములు ♦ తాఁ తెను కొండలు మండె దిక్కులున్
పూనె వడంకు నాకులును ♦ పూర్ణ భయంబున డాఁగఁబోఁటి నా
రూనములై చతుర్విధము ♦ లొప్పిన భూస్థలి వీడెఁ దద్దతుల్.

ఉ॥ వారు మహేంద్రలోకమున - వారొ? ధరాధర సాను భూమిపై
వారొ? ధరిత్రిపై వఱలు - వారొ? దిగంతములందు నిల్చి వా
రో? రహి సమ్ముఖాసఁ గల - రో? యని చూపఱు భ్రాంతి నొంద వి
స్ఫార జిగీషులై దిగులు - వాటిక నమ్మికఁ బోరి రుద్ధతిన్. ౩౪౪

చ॥ కఱచుచు రక్కికొంచుఁ బెను - గాయములన్ రుధిరంబు కాల్వలై
వఱలఁగ వార్ధి లొండొకటి - పైకొని సేసెడు భ్రమోత కైదు పా

ళ్లఅచుచు ముష్టిఘాతముల - భూరవము ల్లయకాలమందు మ
బ్బుతెమిన లీలఁ గ్రాలఁగ మ - హోన్నతుఁ్లై యెసఁగి రయ్యెడ.

ఉ॥ వా రితరేత రాహతుల - వాఁడి నఖంబులఁ బంటి కాటులఁ
బోగ వపు ఁతంబులను - బోరన ర క్తము చిమ్మి మిన్ను వి
స్తారము తోఁగఁ జేయ నుడు - జాలము భ్రాముని పోలె, సాంద్ర సాం
ధ్యారుణ శోభితంబయిన - యంబరముంబలె నొప్పె మేఘముల్. ౨౬౭

సీ॥ కొలిమి నెట్టినగఁ గ్రాఁ - గుడు లోహమును దాకఁ, బెట్టి సమ్మెఁతోడఁ - గొట్టునంతఁ
జిటపటమని డెసల్ - చెదరు మిడుంగుల, కరణి నిప్పుక లెల్ల - కడల బెరయ
నిరువుర భుజముల ♦ నిరువ్రరు పిడికిళ్ల ఁ, దాడిఁత్రు ఘున నినా ♦ దంబు లెగయ
నురములతోడఁద్రో ♦ యుదురు పాదముఁతోఁ, దన్ని చుండుదురు హ ♦ స్తములతోడ

తే॥ బొడుతు రఱతురు తరుబృంద ♦ములనుపెఱికి, వై తు రద్రులఁబెకలించి ♦వై చుచుండ్రు
బెదర నార్భటింతురు కోప ♦వీక్షణములఁ, గాంచుచుండురు లోకముల్ ♦ కలఁతఁజెంద

సీ॥ పై కెత్తుదురు పట్టి ♦ పాఱవై తురు మొమ్మ్ల, గాన్పింతు రురమున ♦ గాఢ ముష్టి
లొక్కిగాఁ బొడుతురు ♦ లోఁగొన సవ్యాప, సవ్యపద్ధతులఁ గే ♦ సరుల సరణి
నరికట్టుదురు వెన్క ♦ కరుగుదు రొండొరుల్, పెనవడి పడుచురు ♦ పృథివి యదర
మొమ్మ్లతోఁకంజుట్టి ♦ యెమ్మ్లలు పొడిగాఁగ, లాగుచుఁ గాళ్లతో ♦ లాగి త్రోతు

ఆ॥ రీఁతెతోడఁ బొడుచు ♦ వాటాన ఖర నఖ, రముల నెత్తు రొలుక ♦ ఱక్కుచుందు
రలసి సొలసి లేచి ♦యలవు బలంబును, చలము మీఱు రణము ♦ సలుపుచుండ్రు.

ఉ॥ భూమిని పాదుకొన్న తరు ♦ వుల్ శిలలుం బొడిగా ధరాధర
స్తోమము సర్వవస్తువులు ♦ స్రుక్కక వైవఁగ నొండొకండు పై
వ్యోమమునందె నుగ్గయి ప ♦ యోధిని దిక్కులఁ జేర వారు సం
స్తేమము దక్క కొక్కరును ♦చిక్కక పోరిరి భీకరంబుగన్. ౨౭౦

ఉ॥ పూచి రహించు మోదుగుల ♦ పొల్పున దేహము లొప్ప నిర్వురున్
బూఁచి చలంబు పెంపఱిక ♦ పోరఁగ నెండిన భూజ పుంజముల్
పూచిక లున్న కాన దవ ♦ ముంబలె రోమపులంబు వహ్నియుం
దోఁచె నురల్ వడంకి పలు ♦ త్రోవలఁ బాఱిరి తక్కలేటికిన్?. ౨౭౧

ఉ॥ వీరులు వానరాధిపులు ♦ విక్రమసంపద సొంపుపెంపఁగాఁ
బోరొనరించుచుండఁ బటు ♦ భూరి భుజా బల శీలి వాలి క్రో
ధారుణ లోచనుండయి గ ♦ ర్జాధిపు సింగము నొంచుకై వడిన్
క్రూరముగా నలంచి వడిఁ ♦ గొట్టె మనస్స్థితి సంచలింపఁగన్. ౨౭౨

మ॥ ఘన దర్పంబున వాలి వాలి పెను ని - ర్ఘాతంబు నా ప్రేయ నో
చ్చిన సుగ్రీవుఁడు పాఱి వచ్చి పడుచుఁ - జింతాకుల స్వాంతుఁడై
యిన వంశో త్తముఁ గాంచి దీనుఁడయి న - న్నిక్ష్వుల సేయంగ నే
వన శ్రీరాముఁడు లోన నొచ్చుకొని యి-ట్లాడెఁ దయాసాంద్రుఁడై. ౨౩

సీ॥ ఖేద మొందకుము సు - గ్రీవ! మీలో వాలి, యెవ్వఁ డనుచు మది - నెఱుఁగనై తి
గజపుష్ప మాలను - కంఠమం డిడికొని, యీసారి పోమ్మ్ము మే - లెఱయు నీకు
నని పంప సుగ్రీవుఁ . డతి రభస-మునఁ, దారకల్ గూర్చిన - తీరు మీఱు
పేరు దాలిచిపోయి - పేరెత్తి వాలిని, చీరి పేరులిప్పుఁ - జేసె యుతఁడు

తే॥ నెఱుఁ బొడిచి హింసింప న - వ్వీరుఁ డులికి, పాఱిపోయిన వాఁడేల - వచ్చెననుచు
నెగడి కోపించి రవిసుతు - నెఱుఁకులంటఁ, బొడిచె దంచెను గ్రుద్దెను - మోఁదెఁదన్నె.

చ॥ రవిజుఁడు ప్రాణములెల్ల డలఁ - గ్రక్కెను నెత్తురు వచ్చెఁ గన్నులం
జెవులను నొచ్చి యాతఁడును - శ్రీరఘురాము ని దిక్కుఁ చూచెఁ బై
దవిలి సురేంద్రనందనుఁడు - దారుణ హింస యెనర్పఁ జూచె రా
ఘవుఁడు నమోఘసాయకము - కార్ముక మందునఁ గూర్చెఁ జెచ్చెర. ౨౪

చ॥ కటిపయిఁ గంఠమందు నొడి - కంబుగఁ గేలు గదించి యెత్తి యు
ద్భటగతి నేలపైఁ జమ్మ - వాలి దినేశుని పట్టి నెత్తఁగాఁ
బటువ్రగ నారి లాగి రఘు - వర్యుఁడు లక్ష్యముచేసి యేసె ను
త్కటుఁడగు వాని యొమ్మ్ము వడిఁ - గాఁడ నమోఘ శరంబు గ్రక్కునన్.

రామ బాణముచే వాలినేలఁ గూలుట.

సీ॥ ఆ రామ శరరాజ - మయ్యెఁడ జలమును, జలమ్ము బుట్టించు వై -శ్వానరుండు
వైశ్వానరునిగన్న - వాయువు వానికా, ధారమై వెలసిన - ధరణి యనెడు
భూత చతుష్క-ంబు.పొలుపు బలంబు నొం, దిన వాలి యురమునఁ-దిరి తూఁటె
నరఁటి పండున నూది - యవలీలఁ దూఱిన, పగిదిఁ దన్మహిమంబు - పలుకవశమె?

తే॥ నిర్దయుఁడయి తమ్ముని - నేలమోఁది, కడప యత్నించు వాలి ది - గ్భ్రాంతిఁ గూలెఁ
బ్రళయవేళఁ బ్రచండ - ప్ర భంజనగతి, వేళ్ల తోఁ బెల్ల గిలు మేరు - విధముఁదోప.

తే॥ విలయవేళను భాస్క-ర - బింబ మురలి, నేలఁ గూలిన లీలను - వాలి గూలి
తరణిపుత్త్రుని గొన్న హ-స్తముల వదలి, నిగుడు శర మురమ్మునఁ దూఱి-నీక పట్టె.

ఉ॥ పెంపున రామసాయకము - భీకరలీల నురంబు గాఁడ ను
త్కంపితగాత్రుఁడై యతఁడు - క్రన్నన లోఁజొరనీక వాలుతోఁ

దెంపునఁ గాలఁ గేలను గ - దించుచు నాఁపుటఁ జూచి తా శిరః
కంపన మాచరించె నల - కాలుఁడు గూడఁ దదీయ శక్తికిన్. ౨౭౯

ఉ॥ చీల్చి ఖగోళ మిత్రుటిని - చిందఁజ లాడెద నంచు లేచు నే
గాల్చెదనంచు దిక్కులను - గాంచు సమస్త జగంబు లిప్పుడే
కూల్చెదనంచుఁ ద్రుళ్లిపడుఁ - గ్రొచ్చెద భూస్థలి నంచు డొల్లు నన్
మాల్చినవాఁ డెవం డనుచు - మాటికి దిక్కులు సూచు హాయనున్. ౨౮౦

ఉ॥ నేలను మోఁదు నేత్రముల - నిప్పులు రాల్చు శరంబుఁ బట్టి వే
వాలునఁ గాలఁ గేల వెలి - వాఱఁగఁ జేయఁ గవించు రామికిన్
దీలుపడున్ దపించుఁ బడుఁ - దెప్పిఱు లేవఁగఁ జూచు వేధమై
సోలుఁ గృశించుఁ గ్రుంగు వెత - స్రుక్కుఁ జుఱుక్కునఁ దత్తళించుచున్.

ఉ॥ బాణము నేసి నారలు ది - వంబున నుండెడు వేల్పులేమొ? గీ
ర్వాణులు నిట్టు లేయఁగల - రా? యిటులేయఁ బనేమివారి కీ
జాణ యెవండో? యంచు నొక - సారి హసించు నతండు దైత్యజి
త్ప్రాణు విరించి తుల్య బల - శౌర్యము లొందినవాఁడెపో యనున్. ౨౮౩

తే॥ చక్రమో శూలమో కాక ♦ శక్రుచేతి, వజ్ర మిట్టులు నా యురః ♦ పథసుఁ దూఱు
శక్తి క్రొత్తగాఁ బడసెనో ♦ సంశయంబు, గలిగె నంచు నాక్రోశించుఁ♦గలఁగు నలఁగు.

చ॥ ఉరమునఁ జొచ్చియున్న శర ♦ యోగము గాంచుచు నొక్క వింటిచే
బలుపిన తూపు గాదు శర ♦ పంక్తికి నింతటి శక్తి యే? మునీ
శ్వరు లొగి మంత్రశక్తి తగు - సాయముగా విడిపించినారొ? యే
కరణియె? యంచు దంతముల - గట్టిగఁ గీటు నలంగు దీల్పడున్. ౨౮౫

చ॥ శరమిది ఘోరమంచెఱిఁగి - సంశయమంద ఫలంబులేదు నా
యురమునఁ బ్రౌఢ ముండఁగనె - యుద్ధతిఁ దూటిన యియ్యలుంగు నా
కరములఁ గాల వాలమునఁ - గ్రగ్గనఁ దీసెద నేసినట్టి యా
పురుషుని పేరు గాంతునని - పోడిమి దానిఁ దివంగ మేకొనెన్.

ఉ॥ చేవయు మేటి సాహసముఁ - జిత్త దృఢత్వము ధైర్యవిక్రమ
శ్రీ విలసిల్లు వాలి తన - జీవము నొవ్వఁగఁజేయు బాణ మ
చ్చో వెలిక్రొడ్చె దేవ దను - జుల్ కయివారము సేసి రార్చుచున్
భూవలయంబునం దెవఁడు - పోల నుతింపఁడు ధీర మానసున్?.

చ॥ అడవులఁ గొండలం గడచి - యంబుధిఁ జేరెనొ నాఁగ నెత్తురుల్
'' శవల ముంచి పోయు క్రియఁ ♦ గాయము గాయమునుండి చిల్కినన్

వెడలెను క్రోతతోఁ గనిన ♦ వీరుల యుల్లములెల్ల సీర్మై
కడవఁగ ఘోరదృశ్యమయి - కన్నులు మూఁతవడం దటాలునన్. 82

తే॥ వాలి యురమను గొడ్డప - ర్వతమునుండి, వెడలు నెత్తురు సెలయేటి-విధము చూచి
సోదరప్రేమ పాశ ని ♦ యుక్తుఁ డైన,సూరసుతు నేత్రముల వారి♦ధార దొరఁగె.

ఉ॥ మేరువుఁగూడ భగ్నముగ ♦ మేకొని చేయఁగఁజాలు చేవయున్
గీరితి గల్గు వాలి తన ♦ కేల శరంబును పట్టి త్రుంప నూఁ
కారఁగ నంగవించియుఁ బ్ర ♦ యత్నము వ్యర్థమ యంచు దానిపైఁ
దీరుగనున్న వ్రాలు కను ♦ దేటిచి చూడఁదొడంగెఁ గ్రక్కునన్ 83

మ॥ త్రిజగత్సేవన మూలమంత్రము భవా - ర్తిం బాపు దివ్యౌషధం
బజ రుద్రామర నిత్యపూజితము శ్రే - యఃపాళి హర్మ్యంబు భ
క్త జన శ్రేణికిఁ దారకంబు నిగమాం - త జ్ఞాన వేద్యంబు తా
భజియింపంగల రామ నామ మెద నొ - వ్వంగాంచె నేత్రద్వయిన్. 84

మ॥ గృహిధర్మంబుల వీడి కానలకుఁ గో - ర్కిన్ వచ్చు ధీరుండు ని
ర్వహణీయంబయి ఋత్రివంశమువకున్ - రాణించు సద్ధర్మ సం
గ్రహ కార్యంబుల నాకునై విడిన యీ - రాముండు జన్మింపఁగా
గ్రహరాడ్వంశము దుష్టమయ్యెనని వీఁ - కన్నాన చెందెన్నగే 85

సీ॥ పరఁగ నగాధ జం - బాల పటల మగ్న, మగు గజరాజంబు - పగిదినున్న
వాలి సిగ్గున మణి - జాల సంశోభిత, శీర్షక యుతమగు - శిరమువంచు
నవ్వు నాలోచించు - నరవరేణ్యుల కిది, ధర్మ మేమో యని - తలఁచి తలరుఁ
బ్రాణికోటికిఁ బ్రభు - వగు రాముఁడే సీతి, దప్పిన జనులెట్లు - తలఁగకుండ్రు?

తే॥ మేటి నియతి నాకొఱకె న-ట్లేటఁ గలిపె, ననుచుఁ జిం తాకులితుఁడగు - నతనియెదుట
నిలిచె ధర్మసంస్థాపన - నియతికొఱకు, జగతి నుద్భవించిన రామ - చంద్ర విభుఁడు.

సీ॥ నీలనీరదమొండు - నీరజ ద్వయముతో, విలసిల్లుచున్నట్టి - పొలుపుదోఁప
జక్కటి తా శిల్ప - చాతుర్యమున నొందె, నవయవ స్ఫూర్తి నా - సతిశయిల్లఁ
జీఁకటి వ్రాఁకునఁ - జెలఁగు తీవియవోలె, బలు విల్లెడమ కేల - వెలయుచుండ
త్రుతియధర్మంబు - సచ్ఛీలమార్గంబు, క్రమపడ నిల్పంగఁ - గాంక్షసేసి

తే॥ ధారణకి దిగినట్టి సౌం - దర్యరాశి, సుగుణరాశి తేజోరాశి - సుకృతరాశి
రామభద్రుని గన్నులా - రంగఁ గాంచి, యేమిచేసితి వని వాలి - యిట్టు లనియె. 87

వాలి శ్రీరాముని నిందించుట.

ఉ॥ సత్యము నాభి జాత్యమును - చక్కటిఁ గావఁగఁగోరి ప్రాణ సాం
గత్యము వీడు పుణ్యకరు - ణానిధి పర క్షిరక్షీను పట్టి వీ

వత్యమలాభ్యుఁడౌ భరతు - నన్నవుగా జనియించితే! నృపుల్
సత్యము మీఱి ధర్మ మనఁ - జాలుమరే యధికార గర్వాలై?

చ!! కులము బలంబు విద్యయు న - కుంఠిత శౌర్యము లోకరక్షణా
కలిత మహాశయంబు నధి - కారపు శీలము నీమ యాత్మలై
వెలయఁగ నన్నియుం దెలిసి - వీటిఁడిపైకె వడి నీగుణాళి సి
ష్పల మగుసట్లు వీడుపడి - పల్లటమై చనఁజేయ నొప్పనే?. ౨౯౫

చ!! ఇలఁగల రాజధర్మము ది - నేశ కులాభ్యుల సొత్తుకాదె? ని
ర్మలగుణ ప్రాణతుల్యయును - మైథిలు పెంచిన రాజహంసి వే
ల్పులయెరవోలె సభ్రముగఁ - బొందిన జానకిఁ బాయు మీఁద నీ
వలసిన కార్యపాళి తడఁ - బడ్డది యేమియు లేఖ్య సుందరా!. ౨౯౬

చ!! దనుజులు కీడుసేయఁ గృప - దప్పి కపీంద్రుని త్రుంపుమంచు నా
మనువు వచించెనేమి?మతి - మాలి దయాగుణ మేఁడవీడి తీ
యనువున నన్ను చంపుటకు - నారసి తెయ్యని యెగ్గు?నీవ యి
ప్పని యొసరింప సద్యశము ♦ బ్రాఁతిగ నేరు భరించువారలో?. ౨౯౭

మ!! కరుణావార్ధి! చతుస్సముద్ర పరిఖాం - కంబైన యీధాత్రిపైఁ
బరుగుల్వాఱు ప్లవంగరాజికె కలి - ప్రారంభ మిట్లయ్యనే?
వరశీలాదులు దుర్బలావళికె యే ♦ ర్పాటయ్యెఁ గాఁబోలు! భూ
వరు లెగ్గూనిన నిందగాక యశమున్ ♦ బ్రాప్తించునే రాఘవా!. ౨౯౮

శా!! నాటం జేసితి వొక్క- చిత్రమొగి నా ♦ నందంబునం దండ్రి యా
పాటన్ రాజ్యమునీయఁ దమ్మునకు స ♦ ర్వంబిచ్చి యామీఁద నీ
కాటన్ జేసితి వొక్క- చిత్రమును వీఁ ♦ కం బూని కిష్కింధకే
చోటన్ దమ్మున కన్నఁ గూల్చి తిఁక నె ♦ చ్చోఁ గల్గు నీ పద్ధతుల్?. ౨౯౯

ఉ!! శాంతినిధీ! పరాక్రమ వి ♦ శాలురు చేయు పనుల్ మగంటిమిన్
సంతనగాఁగఁ దెల్పుఁగద! ♦ సత్య సనాతన ధర్మపాళి కా
ద్యంతము నీవ కర్తనయి ♦ యక్కట నాయెడఁ జేయు కార్య మి
ట్లింతలుగాఁగ, రావణుని ♦ యెగ్గులు వల్క- నెడంబు గల్గునే?. ౩౦౦

చ!! ఇరువురు పోరుచుండ సమ ♦ హృత్థ్నితి దూరముచేసి యొక్కరుం
గరుణను గాంచి వేఱొకని ♦ గైతవ మొప్పఁగ డాఁగి క్రూరమా
శరమున మొమ్మో జీల్చి వడిఁ ♦ జంపుట ధర్మమొ?వేఱొకండొకో?దు
ర్భరతర నిందకు న్నిలవో? ♦ ప్రాజ్ఞులు మెచ్చని పక్షపాతమో?. ౩౦౧

ఉ॥ కాదిది విక్రమంబు విధి ♦ కాదు ఋజుత్వము కాదు ద్వేషముం
గాదు భవత్ప్రపాలిత జ ♦ గంబున నా తను వొక్క భారమే?
నీ దయివాఱు సత్కరుణ ♦ నీతియు మాని దురాకృతంబు పెం
పేద నొనర్చితేల? భువి ♦ నిట్టిది కూడునె నిన్నుబోంటికిన్? 30౨

చ॥ ఇహపర సౌఖ్య పద్ధతుల ♦ నెంచి సమ ప్రతిపత్తి నిల్చి వి
గ్రహములఁ దోలి యెల్లరక ♦ ఖండిత లాభము గూర్చు కార్య సం
గ్రహ మది ధర్మము ♦ న్నిలుపు కార్యముగాకిటు పక్షపాత ము
త్సహనము తోడఁ బూని విప ♦ థంబున మర్కటుఁ జంపు టెట్టిదో?. 303

ఉ॥ చింతిలఁజేసి నీసతిని ♦ చేకొని చన్న సురారిఁ జంప ని
శ్చింతయు వీని సాయము గ్ర ♦ హించితి నందువ యేని దొడ్డదా
దంతి శిరోంతరస్థ పిశి ♦ త గ్రహ లాలస కేసరిం గొనం
జింతిల కేన్గు కాల మృతిఁ ♦ జెందు శశంబును గోరు టెట్టిదో?. 30౪

తే॥ జగము వెలిఁగించు చల్లని ♦ చంద్రునంపు, పుట్టుతోడఁ గలంకంబు ♦ పుట్టె ననుచు
రవికులంబునకును నిల్వ ♦ రంబుగాఁగ, నిలుపఁ బోలుఁ గాలుష్యంబు ♦నీవు పుట్టి. 30౫

తే॥ ఒకఁడు పోరున కహమహ మి♦ంను పిలువ,వచ్చు ననుఁ డాఁగి కూల్చి త♦ర్వాత నిచటఁ
దక్కువారి యెమట నాన ♦ దడవకుండ, నిక్కు మగసింగముంబలె ♦ నిలిచితేమి?. 30౬

తే॥ శాస్త్రధర్మముల్ కులవృద్ధ ♦ చరితములును, శీలమును పూని నీవు ర ♦ క్షి పలేక
వాలిఁగూల్చి తంతియ కాదు ♦ ప్రాభవంపు,ధర్మ మర్యాద చెఱిచితి ♦ దారుణముగ.

ఉ॥ నీదగు ధర్మపత్ని నొక ♦ నీచుఁడు దొంగిల మాఱుచేత నిం
పాదిగఁ జేయ కిట్టు లన ♦ యంబు నొనర్చితి నీశరంబు దు
ష్టాదముకాదో? నివిల శ ♦ రాసన విద్యల నారితేఱిటక్
మోదముతో నిరాయుధుల ♦ మ్రుచ్చుగ నేయుటకాఁ? వచింపుమా. 30౮

తే॥ పండ్లు పటపటఁ గొఱుకుచుఁ♦ బ్రజ్వరిల్లు, కనుల మిడుఁగుఱు లురలఁగాఁ♦ గఱిన వాక్కు
లిట్టులాడు వాలిని గని ♦ యెదుట నిలుచు, వీరుఁడగు రాముఁ డనియె నీ♦ విధముగాఁగ

శ్రీ రాముఁడు వాలికుత్తర మిచ్చుట.

సీ॥ మాయావి వెన్నాడి ♦ మడియింప బిలమున, కొంటివై యేగి రా ♦ కునికిఁ జేసి
యీవు పోయిన త్రోవ ♦ నేగ సంసిద్ధుఁడౌ, సుగ్రీవుఁ గని బుధుల్ ♦ చుట్టసులును
రాజ్యు గమ్మని ♦ ప్రార్థింప నిచ్చక జ్యే, ష్ఠుని చంపు దుష్టుని ♦ తునిమి పిదప
నేనును చచ్చెద ♦ నితియ యన్నకుఁ, దరువాత రాజ్యంబుఁ ♦ దాల్చు నని న

తే॥ వాగ ప్రాధేయపడుచు ని ♦ ర్బంధపఱచి, నిష్క-లంకుని సుగ్రీవు ♦ నియత చరితుఁ
బిలుచుకొని పోవఁగా మాఱు ♦ పలుకఁ లేక, తుదకు నేలికై కాలంబు ♦ ద్రోచుచుండ.

సీ॥ మాయావి మాయించి ♦ మరలి వచ్చిన నిన్ను, గని సంతసమున వం ♦ దన మొనర్చి
బలిముఖుల్ ప్రార్థించి ♦ బలవంతమునఁ గట్టు, నీరాజ్య మిదియని ♦ నీకు నొనఁగి
నిర్మమత్వంబున ♦ నిన్ను వేఁడినవాని, యెడఁ దప్పులేదని ♦ యెఱుఁగు పిదప
శరణు బొధింపకు ♦ కరుణఁ జూడుమ యను, తమ్మునిపై నీవు ♦ దయను వీడి

తే॥ మన్ననలు గోర మానక ♦ మండిపడుచుఁ, ద్రుంపఁ బూనితి వంత జి♦ తోస్మియనుచుఁ
నిటల తట ఘటితాంజలి ♦ పుటుఁడు నగుచుఁ, గాళ్లఁ బడి బతిమాలినఁ ♦ గానవైతి.

సీ॥ భయమొంది పరుగిడు ♦ వాఁడని యెఱిఁగియుఁ, గొంచెమేనియు దయ♦ యుంచవైతి
అవరజుం డగుఁగదా ♦ యనుచు నక్కటికంబు, పూనక తఱుముట ♦ మానవైతి
మునిశాపమున నీవు ♦ మొనయని గిరినెక్కి, దనుక వెన్నంటుట ♦ తప్పవైతి
పాఱువారల వెంటఁ ♦ బడుట శూరులకు గ, ర్హితమని సుంతయు ♦ నెంచవైతి

తే॥ ప్రేమకృత్యంబు లుత్తమ ♦ కృత్యములును, శౌర్యఫలితంబు ప్రాజ్ఞులు ♦ చదువుఫలము
నొకఁడు వలచిన సతిఁ గాచి♦ యొసఁగు ఫలము, గాక వేఱొంటఁ గలుగునే♦ గారవంబు?

చ॥ మదమున వీరధర్మమును ♦ మాలిచి దుర్బలుఁ గోపగించుటల్
సదయులు ధర్మదూరమని ♦ చాటుము రొక్కపడంతి భర్తతో
పుదమున నుండ మానమును ♦ మూర్ఖత ప్రమాల్చుట పాడి వీడుటే
గద! యిది గాన కీవు పలు ♦ కం గమకించెదె ధర్మ పోలిక?. 363

తే॥ పొలుచు ధర్మంబు నై హికా ♦ ముష్మికంబు, లిట్టివని పరిశీలించి ♦ యెఱుఁగవైతి
వనుజు జీవితేశ్వరిని మ ♦ ర్యాదవీడి, పొందినాఁడ విదియు నీకు ♦ బుద్ధి యగునె?. 364

తే॥ ప్రాణ మిత్రుండు భానుపు ♦ త్రకుఁడు కాన, నిన్ను చంపితి సంబంధ ♦' మెన్న లేని
వారెయైన దుర్బలులగు ♦ వారి సిలుఁగు, నీఁగఁజేయుటే నామనో ♦ నిశ్చయంబు.

క॥ అని సుందరుఁడగు సన్మని, వినుతుండనఁ దగవుకాని ♦ వెడ పనులం జే
సిన వాలి యిట్టులను మా, కొనరవు నీ వాడు నీతు ♦ లొక్కటి యేనిన్. 365

సీ॥ మీ కులధర్మముల్ ♦ మేటి పతివ్రతా, ధర్మముల్ వానిని ♦ దవిలియుండు
వ్రీడాది గుణములు ♦ వెలయ నారులకగు, మాంగల్యధారణల్ ♦ మాకులేవు
స్వేచ్ఛావిధిగఁగ్రీడ ♦ నేయుచుఁ దిరుగ వి, రించియే మాకు వి ♦ ధించినాఁడు
ఇచ్ఛాప్రవర్తన ♦ మే గాని వేదో క్త, మార్గ సంచరణంబు ♦ మాకులేమ

తే॥ వంశ సంగతి వచ్చిన ♦ వర గుణములు, మాకు లేవు నేఁజేయు ప్ర ♦ మాద మెదియు
లేదు కనుమని గౌరవ ♦ శిష్టభాషితుఁ, బలుకు వాలికి శ్రీరాము ♦ భద్రుఁ డనియె.

ఉ॥ మీరలు నిర్జరాంశముల ♦ మేదినిఁ బుట్టిన వార లింద్రియ
క్రూరవిశేష దోషములఁ ♦ గోరిక మీఱి నెఱింగి ప్రాక్తనా
చార నిగూఢ పద్ధతులఁ ♦ జక్కఁగ నేర్చిన వారలౌట నీ
ధారణిఁ బోల్పఁ దగ్గ మృగ ♦ ధర్మము సెందిన వార లౌదురే?. ౩౧౪

ఉ॥ హారముసేయువారు జయ ♦ హారము దాల్చినవారు మీర లి
ట్లారయ నింద్రియాళి గల ♦ యంగికిఁ జేరునె ధర్మ మార్గముల్
తీరు పరీక్షచేసి కడ ♦ తేటిన తెల్వికిఁ జెందుఁగాక యీ
గౌరవ పద్ధతుల్ దెలిసి ♦ కాని పనుల్ పొనరింపఁ బోలునే?. ౩౧౫

చ॥ మకరము వట్టిలాగ విడు ♦ మార్గము గానక చక్రహస్త! నా
వికలత మాన్పవే యనుచు ♦ వేఁడిన జ్ఞానఫలంబుచేతనే
యకలుష ముక్తియుగ్మకము ♦ నందిన యీ గజరాజుకూడ మీ
మెకముల జాతి యీతఁడె స ♦ మీక్షణ సేయుము శక్రసందనా!. ౩౧౦

ఉ॥ సంతత ధర్మవృత్తిఁ జన ♦ సమ్మతుఁడౌటనుగాదె జానకీ
చి-తను తీర్పఁ బూని విల ♦ సిల్లెడు సాహస ధైర్య శౌర్య వి
క్రాంతులఁ జూపి యీపనికిఁ ♦ బ్రాణము లిచ్చిన పెద్దతండ్రి నా
వంత యెఱుంగకుందువె జ ♦ టాయువు నాతఁడు గృధ్రరాజకా! ౩౧౧

చ॥ పరువున మంచిచెడ్డల స్వ ♦ భావ మెఱుంగు విమర్శన స్థితిం
బొరయక సంచరించుటయె ♦ మూర్ఖ మృగాదిక లక్షణంబు నీ
వరయని ధర్మపద్ధతు లి ♦ హంబున లేవని నీ వచస్సులే
విరిసిగఁ జాటుచుండ నిఁక ♦ వేఱొఁడి చందము లేల యీఁడఁగ్గ?. ౩౦౯

తే॥ ఇదియ తగు నిది తగదని ♦ యెఱిఁగి నీతి, పద్ధతిని నడవని వారిఁ ♦ బశువు లంద్రు
పశువులే యైన సద్ధర్మ ♦ పద్ధతిఁ జన, వేల్పు సమము లౌనని ధర్మ ♦ విజ్ఞు లంద్రు.౩౦౮

క॥ కాలునకుఁ గాలుఁడగు శ్రీ, కాలగళుం గొలిచి ఫలము ♦ గంటివి విజయ
శ్రీలం జెలఁగితి కొంటివి, నాలుగు భూతముల బలము ♦ నయ మెఱుఁగవొకో?౩౦౭

తే॥ దోషులందును నిమ్ములం ♦ దును గలారు, ధర్మమార్గంబుఁ దప్పక ♦ తరలు వారు
మునులయందును దేవతా ♦ జనులయందుఁ, జెడుగు లొనరించిచింతించు ♦ జడులుగలరు

చ॥ అరయ యథార్థమిక్కరణి ♦ యీఁటఁ గులీనులకేని యేరికే
నరవడి మేలు కీడులు స్వ ♦ యంకృత కర్మలఁ బట్టి వచ్చుటే
వరసియు గర్వబుద్ధిని ప ♦ రాంగన శీలము పాడుచేసి తి
ట్లరసిన మూఢచిత్తు లెవ ♦ రైనను నీవలెఁ గానవత్తురే?. ౩౦౬

చ॥ అని తగు తెల్వి యబ్బు నటు ♦ లాడిన మాటల నాలకించి రా
ముని గని వాలి యిట్లను స ♦ ముద్ధతి యుద్ధము సేయువేళ నే
గన నముఖమ్మున న్నిలిచి ♦ కాండము నేయక డాఁగి యేయు టే
లన విని లక్ష్మణుండు సము ♦ దంచిత రీతి వచించె వాలితో. 302

ఉ॥ నీయనుజుండు తొల్ల గుణ ♦ సీరనిధిన్ శరణంబు వేఁడ న
బ్జాయతనేత్రుఁ డంత నెటి ♦ యాటిన నిన్ను కృతాంతుఁ ప్రోలికిన్
బాయక పంపువాఁడ నని ♦ బాస యొనర్చెను గానఁ బోరిలో
నాయనఁ గాంతువేని శర ♦ ణందువొ యంచు నటేంగె నిష్ఠిన్. 303

ఉ॥ బాల్యమునుండి సజ్జనుల ♦ పజ్జ శ్రుతి స్మృతి మార్గరీతి సా
కల్యము విన్నవాఁడగుటఁ ♦ గంజహితాన్వయుఁ డాడు వాక్యముల్
కల్యము లౌట సమ్మతిని ♦ గైకొని రామ విభుండు ధర్మ వై
కల్యము సేయఁ డంచుఁ గపి ♦ కాంతుఁడు మూర్ధము వంచి యిట్లనున్. 304

వా లి శ్రీ రా ము ని క్షి మిం ప వే డు ట.

ఉ॥ తల్లిని పోలి జీవక వి ♦ తానము పట్టను వత్సలత్వముం
గొల్లగఁ బూని ధర్మము న ♦ కుంఠిత వీర్యము సద్గుణాచలిల్
చెల్లిన నీవు ధర్మపరి ♦ శీలన దృష్టిని చూడ దోషముల్
పెల్లుగ నుండవే? నెనరు ♦ పేర్మి క్షమింపుము రాఘుసాంతకా! 330

చ॥ తెలియని కోఁతియంచు మదిఁ ♦ దేల్చి పెలార్చిన నావచస్సులం
దలఁపకుమయ్య! చింతలిడు ♦ దారుణ జన్మ రుగౌషధంబు నీ
పలలిత నామమే కద! వి ♦ శంకటవృత్తి శరంబునేసి నా
కలఁకను పాపి జ్ఞానమను ♦ కంటి నొసంగితి మోక్షదాయకా! 331

సీ॥ ముమ్మూర్తులీవె త ♦ న్మూలంబు నీవె పా, పంబును నీవె పు ♦ ణ్యంబు నీవె
శత్రుత్వమును నీ వె ♦ మిత్రత్వ మీవె యా, దాసీన్య మీవె కృ ♦ తఘ్నంబు నీవె
త్రిపురారి మున్నగు ♦ దేవత లిచ్చిన,వరములు ఫలమా ♦ కరణి దూసి
యకలంక దార్ఢ్యప ♦ రాక్రమోపేత వ, క్షముఁ దొలచేసి ప్రా ♦ ణములఁ గ్రోలి

తే॥ నట్టి నీతూపు ధర్మంబ ♦ యరమరేల?, హరుఁడు కొల్చిన వారికి ♦ వరములీగి
నీ లన న్నామ నంస్తుతి ♦ నియతి గాదె?, యట్టి నిను గంటి మోక్షంబు ♦ నందుకొంటి.

సీ॥ చరములు నీవ య ♦ చరములు నీవ సు, స్థిరములు నీవ య ♦ స్థిగము లీవ
ఋతువులు నీవ యా ♦ ఋతుఫలంబులు నీవ, విరులందు వాసన ♦ వెలయు లీల
సర్వావస్తువులందు ♦ సమరీతి నుండు వం, తగూఢత మగుచు స ♦ త్యప్రకాశ!
నీవట్టి వాఁడని ♦ నీగుణాలివియని, నాజ్ఞానమే యిప్డు ♦ నాకుఁ దెలిపె

తే॥ కాన నట్టియలోకసు ♦ ఖంబు లరుదె?, నన్ను నెన్నంటు కర్మముల్ ♦ నిన్ను గాంచు
వటకె కద! నీవు దండంబు ♦ వలదు బొసె, నాయఘంబులు నుతిపాత్ర! నలిననేత్ర!333

చ॥ అనుజుఁడు నన్ను చంపులకు ♦ నై నిను దోడ్కొని వచ్చి యల్ప చిం
తనము గలట్టి వానర మ ♦ తంబున నిష్ఫల రాజ్య భారమున్
బూనుపుగఁ బొంది నాకుఁ ఒరి ♦ పూర్తిగ శాశ్వత మోక్షరాజ్యమున్
దనియఁగ నిచ్చె నింతకును ♦ తమ్ముని మేలు మఱొండు గల్గునే?. 33౪

ఉ॥ సేవకుఁడైన యేనొకటి ♦ చిత్తమునం దలపోసి వేఁడెదన్
నావలె నాదుతమ్ముఁ డొక ♦ నాఁడు మధుద్రవ మూని మందుఁడై
కావర మందునేని నను ♦ గ్రచ్చుఱ నేసిన నారసంబు సు
గ్రీవునిపై వడిం గినిసి ♦ కీడ్పడ నేయకుమయ్య! రాఘవా! 33౫

చ॥ మతియొకమాట రామ విను ♦ మా! రవినందనుఁ గాంచి నీదు సో
దరు లొకవేళ గేలికయి ♦ తక్కక భ్రాతృవధంబు సేయు ము
ష్కరుఁడని యూడిరేని తగు ♦ చందము కాదని మందలింపు నీ
వరములు పూర్తిచేసి తిఁక ♦ వాఁడును తప్పి చరింపనేర్చునే? 33౬

ఉ॥ వేఱొకమేలు నీకు నొడ ♦ వింపఁగ లేను దశాస్యుఁబట్టి వా
లూరక గట్టిగాఁ దిగిచి ♦ లూమముతోఁ గొనితెచ్చి నీకు నై
వాఱఁగఁ గాన్కగా నిడెదు ♦ భాగ్యము నోచకయుంటి నన్నిటన్
దేటిన వాయుపుత్రుఁడు సు ♦ ధీమణి చాలిన బంటు నీకగున్. 33౭

ఉ॥ శూరుఁడు సద్గుణాకరుఁడు ♦ సూనృతవాది మహాశయుండు సా
మీరి భవత్కరం బధిగ ♦ మించిన బాణముగాఁ దలంపుమా
సూర కుమారు నీ యవర ♦ జుంబలెఁ గాంచుము వీరిఁబోలె నీ
కేరును దోడ్పడం దగు మ ♦ హిష్ఠ బలాఢ్యులు లేరు భూస్థలిన్. 33౮

శా॥ వీరింగొంచు సమస్తదేశములన ♦ న్వేషించి నీ జానకిం
దేరం గాంచుమ యుంచుఁ బల్క యనుజున్ ♦ దీర్ఘంబులౌ బాహులం
జేరం దీసి కుమార! నీకు నుపదే ♦ శింపంగఁ దగ్గట్టి మే
లారం దెల్పెద నాకునై వగవ రా ♦ దయ్యా! సుధీంద్రోత్తమా!. 33౯

మ॥ వరవేదంబులు ధర్మశాస్త్రములు న ♦ ర్వుబ్బు దపోధన్యులున్
పరమేష్ట్యాదులు తక్కువారలును నం ♦ భావించి వాక్రుచ్చు నా
పరమేశుండె కడంక ధర్మమును ని ♦ ల్పంగోరియే శత్రు నం
హరణక్రీడన లాలసంబయిన యి ♦ ప్పాసంబు చేఁ దాల్చుచున్. 3౪౦

దు॥ విజయంచేసెను రాముఁడె నిజము నా ♦ విజ్ఞప్తి లోనమ్ముమా
సుజనుల్ ముక్తికి రామనామమును సం ♦ శుద్ధాత్మ్మలై నిత్యమున్
భజియింపం గలవారు నీహితని స ♦ త్త్వం బారయం గోర న
క్కజమా లీలను నన్ను గూల్చుటయె సా ♦ ధ్యం బింక వేయేటికిన్. ౩౪౧

మ॥ అనివార్యంబగు దుష్టకార్యము లసం ♦ ఖ్యాకంబు మోసంబుతో
దివముం జేసెడివారలే యయిన వి ♦ ద్వేషంబుతోనైన రా
మునియస్త్రీహతిఁ గూలువారు విలస ♦ న్మక్తిన్ భజింత్రెప్పుడా
తని పాదాంబుజ సేవకావలికి ♦ ముక్తత్వంబు సందేహమే?. ౩౪౨

మ॥ తన సత్కర్మలె తోడు రా జని కసా ♦ ధ్యంబెద్ది? చూతాడి తిం
దున నాదుం గల సౌఖ్యజాలముల నెం ♦ దు న్యూనత ల్లవీ
ఘన లక్ష్మీయుత వగు నాజ్ఞ యె సదా ♦ కర్తవ్యమం చన్య చిం
తనము ల్మానని తలం ధరించి విలస ♦ ద్భాగ్యంబులం బొందుమా. ౩౪౩

సీ॥ మార్ఖ్యంబు పెనుపారు ♦ మర్కటచేష్ట లు, న్మత్తగుణంబు పూ ♦ ర్ణముగ విడిచి
శ్రీరామవిభుఁ డొన ♦ ర్చిన మహోపకృతి మ, నంబున నిడి సమ ♦ యంబు రాఁగఁ
బ్రాణంబులై న న ♦ ర్పణసేయ జూఁగకు, మంచిత గతి ప్రసా ♦ దించు నితని
యాజానుసారంబ ♦ యఖిలకార్యంబులు, జరపి దుర్లభ పున ♦ ర్జన్మ రహిత
తే॥ పదవి నొందుము తుచ్ఛమా ♦ ప్రాభవంబు, గలిగె ననుచు ను పేక్షింపఁ ♦ గడఁగకయ్య
నెరసు లొనరినఁ గృపను మ ♦ న్నింపరయ్య, నృపులు ప్రజ్వలితాగ్నిస ♦ న్నిభులు తండ్రి!

చ॥ అని హితవాక్యముల్ పలికి ♦ యవ్వల రాఘవుఁగాంచి సత్ప్రభూ!
యినజుఁడు రక్షితవ్యుఁడు ప ♦ యింబయిఁ డెల్పఁగనేల? యంచు కే
ల్మోడసి నమస్కరించి రవి ♦ పుత్త్రుని గన్గొని తోడితెమ్మ నీ
తనయుని నంగదాఖ్యు ననఁ ♦ దత్పృటిఁ దోడ్కొని వచ్చె నాతఁడున్ ౩౪౪

తే॥ అంగద మతెన్నఁ డెఱుఁగని ♦ యంగదుండు, నిండు నెలవోలె వచ్చి క ♦ న్పించి యచట
మృదుల సుమశయ్యగా కస్ర ♦ నదమునందు, గాసి పొందిన తండ్రిని ♦ కనులఁగాంచె

అంగదవిలాపము.

సీ॥ రవినిభ కుండల ♦ రాజ ద్వారాంగద, సంగత భుజుఁడగు ♦ నంగదుండు
ప్రాణపదంబయి ♦ క్రాలు తండ్రినిగాంచి, కన్నుల బాష్పర ♦ క్తమ్మ్మ దొరుఁగ
ననువు దప్పి పడిన ♦ యబ్జ బింబంబుపై, బడునొక నక్షత్ర ♦ భాతిఁ బడుచు
హాతండ్రి! నిను గని ♦ యడలక మృత్యువు, డాసెనే? దాని న ♦ డంపఁ దరమె?
తే॥ వాఙ్మనఃకర్మపాళి నే ♦ ప్రాణికేని, యెట్టి కీడొనర్పని నీకు ♦ నిట్టిపాటు
లైనసె నేమని పల్కుదు? నెందుచొత్తు?, నపజయ విదూర! వీర భ ♦ ద్రావతార!,

సీ॥ మేరులిడినయట్లు ♦ మేకొని దిక్కుల, మోయు గజంబుల ♦ మొనసి గెలుచు
రావణు హృదయంబు ♦ లావైన యూఁదోక, వాటమై యందమా ♦ వాలుఁ దలఁచు
నపుడెల్లఁ దటతట ♦ నదరు నీ మీఁదట, వాని భయంబును ♦ వదలిపోయెఁ
జక్ర వాళముఁ గుల ♦ శైలముల్ నీపాద, హతిఁగల్గు దద్దురు ♦ లందవింక

తే॥ సురలు ప్రార్థించిరేని నీ ♦ కరణి జలధిఁ, జిలికి యమృతంబు నిచ్చువా♦రలును గలరె?
యమరులైరి వారలు నీవా♦హతుఁడవైతి, హరపదాబ్జాత శీర్షాంక! యగచరేంద్ర!.

తే॥ పలువిధముల నంగదుఁడిట్లు ♦ పనవుచుండ, వత్స!దుఃఖమొందకుమని ♦ వాలియలమి
నాయనా!మూఁడు మీ జగ ♦ న్నాయకుండు, చేయు పుణ్యఫలంబిది ♦ చిన్నితనయ!.

చ॥ జగతిని దేహధారులకుఁ ♦ జావును పుట్టువు వీడకుండు నా
యగణిత పూర్వ పుణ్య ఫల ♦ మయ్యది యిట్లు రణాంగణంబునం
దెగడని మంచి చావును వి ♦ ధించె జగంబుల సాక్షిభూతుఁడై
నెగడిన రామమూర్తి కరు ♦ ణించెఁ దనంతన వచ్చి మోక్షముల్. ౩౫౦

చ॥ జనకుఁడనైన నా ♦ పలుకు ♦ జార్ప కనుత్తమ మద్వితీయముల్
ఘనమగు తత్త్వమిట్లు పద ♦ కంజము ధారణి సోకఁగా శరా
సనమును కేలఁబూని మను ♦ జత్వముఁ దాలిచి కన్నుదోయికిం
గనఁబడుచున్న దిందు పుల ♦ కంబులు గ్రమ్మ నమస్కరింపుమా. ౩౫౧

మ॥ భవరోగంబులఁ బాపు నౌ ♦ షధము నా ♦ ప్రాణంబులందీసె నం
చవహేళం గమనింపకన్న! రఘురా ♦ మాజ్ఞను సారంబుగా
బవరం బబ్బిన నీవుఁ దోడ్పడుము న ♦ ద్భక్తిం దదీయాంఘ్రియు
గ్మవనేజంబుల శీర్షమం దిడుము న ♦ త్కల్యాణముల్ నీకగున్. ౩౫౨

మ॥ అని యీరీతి హితంబు పల్కి తన య ♦ వ్యామోహ మేపారఁ బు
త్రుని గాఢంబుగఁ గౌఁగిలించి రఘు వ ♦ ర్యుం గాంచి యీ నా సుతున్
దనుజౌఘంబను తూల భారములకున్ ♦ దావాగ్ని నా నొప్పు వా
నిని రక్షింపుము నీదు భారమిది న ♦ న్నిశ్చింతుఁ గావింపుమా. ౩౫౩

మ॥ అనుచుం బుత్త్రుని రాముకేల ముద మే ♦ పారంగ నర్పింప వాఁ
డును శ్రీరామ పదాంబుజంబులకుఁ దో ♦ డ్తో మ్రొక్క లోకేశుఁడున్
దన ఖడ్గంబు ననుగ్రహించి శుభహ ♦ స్తం బుత్తమాంగంబుపై
నునిచెన్ వాలియు నెమ్మదిం గొనియె దే ♦ హౌఘంబు లగ్గింపఁగన్

ఉ॥ అంతట వాలి యూర్ధ్వగతి ♦ నందఁ గరంబుల పట్టువీడె శ్రీ
కాంతుని సాయకం బురము ♦ గాఁడి వడిం ఘటచొచ్చి యయ్యుద

స్వాంతములోనఁ దోఁగి గగ ♦ నంబున దివ్యుల కల్పహారముల్
సంతసఁదాల్చి రాఘవు ని ♦ మంగమునఁ జేరఁగ వచ్చెఁ గ్రమ్మఱన్. ౩౫౫

ఉపట్టాభిషేకపటలము. (౨౪)

ఉ॥ వాలి మృతిం భజింప రఘు ♦ వర్యుఁ డపార కృపా రసాంబుధిన్
దేలుచు మోక్ష మిచ్చి తన ♦ దివ్యకరంబుల భాను పుత్త్రికిన్
వాలి కుమారుఁ గొంచు నొక ♦ వంకకు నేగఁ గపీంద్రు దార య
వ్వాలి మరించు వార్త విని ♦ వచ్చి యెఱంగెను వాని మేనిపై ౩౫౬

మ॥ గోపురుల్ తీరిన కొండ కొమ్ములకు రం ♦ గుల్ గూర్చు పాలిండ్లపై
నపుడే వెల్వడు నెత్రు కుంకుమ రస ♦ వ్యాప్తిం బ్రసాదింపఁగాఁ
దిపురు ల్గట్టిన ముంగురుల్ రుధిర దీ ♦ ప్తిం బొంద శాఖాచరా
ధిపు వక్షంబున వ్రాలెఁ దార పెను సం ♦ దెన్ మించు చందంబునన్. ౩౫౭

సీ॥ అవ్యక్తమధుర వీ ♦ణాదిక రవముల, రహిఁదీల్చు కంఠస్వ ♦ రంబుతోడ
నేక మనస్కయై ♦ యింకఁ దపించు గ, ద్గదికతో నిట్టూర్పు ♦ గాడ్పుతోడ
రక్త పంకిల శరీ ♦ రంబుతో నేత్రముల్, వరలెడు కన్నీటి ♦ వఱదతోడఁ
గనువారి గుండియల్ ♦ కరఁచి నీరుగఁజేయు, కరుణంబు నించు వా♦క్యములతోడ

తే॥ నధిపు మస్తక ముత్సంగ ♦ మందు చేర్చి, దీర్ఘకుంతల జాలంబు♦తిఎరి కప్ప
మొగులులోని విభాకరు♦ మొగినిదోఁచు, మోము గని తార యిట్లు బి♦మ్మిరును వగచె

శా॥ నాజీవంబ! మనోధనంబ! గుణమా! నాపాలి సర్వస్వమా!
తేజస్స్ఫూర్జిత బాహు పంజరమునన్ ♦ దీపించి యేనాఁడు నే
యోజన్ దుఃఖము లెట్టివో యెఱుఁగకే ♦ యున్నట్టి యేనిప్పు డీ
నీ జోకం గనఁ జాలకుంటెఁ గద మ ♦ న్నీఁడా! భయం బయ్యెడిన్. ౩౫౮

మ॥ అనుకూలప్రియ జీవితేశ్వర! భవ ♦ ద్వ్యత్యస్త ఘోరస్థితిన్
దనుకం గాంచియుఁ బ్రాణముల్ విడని దై ♦ త్యన్ ప్రేమతోఁ బిల్వవా?
నను దుఃఖంబుల పాలు చేసిన విధీ ♦ నాజీవముల్ పోవఁగాఁ
దనువీ మేదిని నిల్చునే? యొకటి చే ♦ తన్ రెండు గావించితే?

శా॥ ప్రాణంబుల్ గొనిపోవుకాలునకు మున్ ♦ వారాన్నిధిం ద్రచ్చి గీ
ర్వాణ స్తోమముతోడ నీయవె సుధా ♦ ద్రవ్యంబు? నీవేళ నీ
ప్రాణంబుల్ హరియించి కొంటకును సం ♦ భావించెనే తాను? మ
త్ప్రాణేశా! జముఁ డింతలో మఱచెఁ గ్రూ ♦ రస్వాంతుఁడై శ్రేయమున్

మ॥ కకుబంతంబుల కేగి దివ్యసుమముల్ ♦ గైకొంచు సామేన నం
టిఁ బ్రేమంబునఁ దాల్చునట్టి హారము ♦ దేవళన్ వినిశ్చలం

బకలంకంబగు భక్తిఁగొల్తు వది నే ♦ డాలస్యముం జేసి యూ
రక యిట్లుండుట పాడియే? దనుజ స ♦ మ్రూడ్గర్వ విధ్వంసనా!. 3౬-౭

చ॥ వర సుమ తల్పమందు మృదు ♦ వస్త్రముపైఁ బవళించు నీవు నేఁ
డిరవుగ వట్టి నేలపయి ♦ నెడ్డియవోలెఁ బరుంటఁ గాంచి దు
ర్భరమగు దుఃఖ తాపముల ♦ వ్రాలుచు నేడ్చెదు నన్నుగాంచి యొ
ప్పరికము సేయునంత యప ♦ పాడి యొనర్చితినేమి నాయకా! 3౬-౩

ఉ॥ ఇచ్చట నిన్ను పాసి తపి ♦ యించుచు నుండఁగ నన్ను వీడి నీ
వచ్చట స్వర్గలోకసుఖ ♦ మందుచు సంతసిలంగ నాయమే?
నచ్చిక మీఱఁ బల్కితివి ♦ నా వర జీవము నీవయంచు నా
పొచ్చెములేని పల్కుపుడు ♦ పొల్లుగ నేల చరింతు వల్లభా!. 3౬-౪

ఉ॥ నీమది నే వసించుటలు ♦ నిక్కమయేని రిపుప్రకాండ మీ
భూమిని నన్నుగూడఁ బొరి ♦ పుచ్చియె యుండును గాదె? నీవిట్ట
నామనమందునుండినను ♦ నావలె జీవముతోడ నుందు వి
క్లేమొకో రెండు పద్ధతులు ♦ నేర్పడఁ గల్గయ యయ్యె వల్లభా! 2౬-౫

ఉ॥ నీదయచేత నెల్లరము ♦ నిశ్చల జీవిత మొందినార మ
య్యా! దరిఁ జేర్చెతంచు విబు ♦ ధాళి కృతజ్ఞత చూపి నిన్ను నా
మోదముతో నెమర్కొని ప్ర ♦ ఫుల్ల నిలింప మహీజపుష్పముల్
సాదరవృత్తిఁ జల్లుచును ♦ స్వాగతమిచ్చిరె నీకు వల్లభా!. 3౬-౬

చ॥ కలశ పయోధిఁ ద్రచ్చి తెఱ ♦ గంటులకుఁ సుధయిచ్చు నీకు ని
మ్మిల వడి డాఁగి నీపయి న ♦ మోఘ శరం బొగి నేసినట్టి మై
థిలి హృదయేశ్వరుండె పని ♦ దెల్పి యొసంగఁగ నాజ్ఞయిచ్చుచోఁ
బలువకు నీదు తమ్మునకు ♦ భాగ్యము లన్నియు నీయకుందువే?. 3౬-౭

ఉ॥ తమ్మునితోడఁ బోరుటకుఁ ♦ దార్కొని యేగెడు వేళఁ గూడదం
చొమ్మిక నెల్పితిఁ రఘుకు ♦ లోత్తముఁ డన్నెము లాచరింపఁడం
చిమ్మిగఁ బల్కి నమ్మి యటు ♦ లేగి యుగాంతము చూడఁదగ్గ నీ
వెమ్మెయిఁ గూలినాఁడ వికఁ ♦ నెన్నఁడు నిన్ను గసంగ నయ్యెడిఁ?. 5౬-౮

ఉ॥ నీవెదిరించి డీకొనిన ♦ నిగ్గగు కాంచన శైలమైన ను
గ్గెవడి రాలునన్న నొక ♦ యమ్మెదురై భవదీయ వక్షమున్
వానిఁ జీల్చివై చె నను ♦ పల్కుల నమ్మఁగఁజాల కుంటి ని
ట్లీవగఁ బచ్చియుండు ప్లవ ♦ గేశుఁడు వేఱొక వాలిరోమొగో!. 5౬-౯

మ॥ తనయా! అంగద! నీపితృవ్యుఁడు తొల్లి ♦ దా వాలి తమ్ముండనన్
ఘనసంపూజ్యత నొంది యిప్పుడు పగ ♦ గార్పణ్యముం బెంచి వా
లిని శ్రీరాము నమోఘ బాణమునఁ గూ ♦ ల్పించెం బ్రభుత్వంబుకై
మన సౌభాగ్య పవిత్ర జీవితము లి ♦ మ్మాడ్కి నశించెం గదా?. 320

మ॥ పర కష్టంబుల నౌషధంబువలెఁ బా ♦ పంజాలు విల్కాఁడు తా
మరసాక్షుం డొక వీరుఁడేని యెనరిం ♦ పఁ గారాని దుష్కార్యముఁ
జరపెం; బెద్దలు వారివారి పనులే ♦ సద్రీతిఁ దద్యోగ్యతల్
ధరజూఁప న్నికషోపలంబు లను న ♦ ర్థంబెన్న వ్యర్థంబొకో!. 221

తే॥ అనుచుఁ బరిపరిధములఁ ♦ బనవి, సోలినట్టి సంభవమును ♦ చూచిసేతి
మంతుఁడగు హానుమంతుఁడు ♦ సూనవతిని, చెలులతోఁ గొనిపొమ్మని ♦ చెప్పిపంపి

తే॥ అవల వాలి మేనునకుఁ జే ♦ యంగఁదగిన, చరమ కర్మంబు లంగదు ♦ కరముమీఁద
గడఁకఁ జేయించి జరపిన ♦ కార్యమెల్ల, విన్నవించెను శ్రీరామ ♦ విభునియొద్ద. 223

తే॥ దోషసమితి సమూలంబు ♦ త్రుంగిపోవఁ, జెలఁగు నక్కుండు చరమాద్రిఁ ♦ జేరుచుండ
నతని బింబ మంతిమదశ ♦ నందిసట్టి, యింద్రనందను మొగమట్టు ♦ లెట్టినయ్యె. 328

తే॥ రవియుఁ గ్రుంకెను ధీరుఁడౌ ♦ రామవిభుఁడు, సీతఁగూర్చి చింతించుచుఁ ♦ జెంతనొక్క
నెలవ్రున న్వసియించి యూ ♦ నిడుదరేయి, యనెడు కడలి నెట్లో యీఁది ♦ యెనసె దరిని

చ॥ తనయుఁడు నాఁడు రత్నసము ♦ దార కిరీటము దాల్చునంచుఁ ద
జ్జనకుఁడు చూడవచ్చె ననుఁ ♦ చక్కటి భానుఁడు వేగలేచి యూ
పనికిఁ రహించి తోడుపడు ♦ పంకజవాసిని వచ్చిచేర నె
ట్టని కరపాళితోఁ దెఱచె ♦ రాజిత పద్మ దళారరంబొగిన్. 32౬

శా॥ అంతఁ గృపాసముద్రుఁడగు ♦ నర్కకులాగ్రణి యర్కసూతి క
త్యంత ముదంబుతోడఁ బ్లవ ♦ గాధిప పట్టము శాస్త్రపద్ధతుల్
సాంతముగా రహింప నెల ♦ సంబునఁ గట్టుమ యంచుఁ దెల్ప ధీ
మంతుఁడు లక్ష్మణుండు హను ♦ మంతుని గాంచి వచించెఁ గ్రచ్చఱిన్.

మ॥ అభిషేకం బొనరింపఁగా వలయు దీ ♦ వ్యద్భవ్య సామగ్రులన్
రభసం బారఁగ సేకరింపు మన స ♦ ర్వంబయ్యె సిద్ధంబుగా
నభిజి ద్వేళయు డాసె రండనిన మో ♦ దాత్ముండు సౌమిత్రి తా
నభిషేకం బొనరించె భానుజునకున్ ♦ బ్రాంచన్మణీ పీఠపై. 32౮

శా॥ కార్యంబుల్ క్రమరీతిఁ దాపసవరుల్ గా ♦ వింపఁగా దేవతా
వర్యుల్ కల్పకసూనముల్ ముదముమై ♦ వర్షింపఁగా వృద్ధులా

శీర్ష్యకంబుగ నశ్రుతంబు లిడఁగా ♦ శీర్షంబునఁ శీర్షకం
బార్యశ్రేష్ఠుఁడు వెట్టి వానరుల క ♦ ర్థ్యానంద మాపాదిలఁ. 32

చ॥ అవలఁ గిరీటధారియగు ♦ నర్కసుతుండు కృతూహాలుండు రా
ఘవ చరణారవిందముల ♦ గాటప్రభ క్తి భజింప నాతఁ డు
త్సవ మలరారఁగా నలమి ♦ సాదర మేదురమైన దీవనల్
తవిలి వచించి వెండియు ను ♦ దార వచస్సుధ లూర నిట్లనున్. 33

శ్రీరాముఁడు సుగ్రీవునకు రాజధర్మములు దెలుపుట.

సీ॥ కీశకులాధ్యక్ష !♦ కిష్కింధకేగి నీ, కర్తవ్యములను చ ♦ క్కఁగ నెఱింగి
విధ్యుక్త విధులఁ గా ♦ వించుచు రాచకా, ర్యము లాచరింప కొ ♦ అంతలేక
యంగదుతోఁ గూడి ♦ యానంద జీవిత, మనుభవింపుము పుట్లు ♦ సార్థకముగ
జ్ఞానధనాఢ్యులౌ ♦ సచివులతో వీర, వరులగు సైన్యాధి ♦ పతులతోడఁ

తే॥ బావనంబగు నెయ్యంబు ♦ పాటిలంగ, నలరి కలుషవిదూర కృ ♦ త్యములఁ బ్రేమ
నిలిపి ప్రజలకు నాశ్రయ ♦ ణీయుఁడవయి, ధీకరుఁడవై గభీరిమ ♦ వెలయు మయ్యా.

సీ॥ ధూమంబుగలచోట ♦ ధూమధ్వజుండుండు, ననువాక్కులో సత్య ♦ మరయుమయ్యా
శత్రుమిత్రులయెడ ♦ సమరీతి మధుర వా, క్యములఁ బ్రసన్నత ♦ నాడుమయ్యా
అమరు లతిశయించి ♦ భ్రమియింపఁదగిన సం, పద్గౌరవంబుఁ గా ♦ పాడుమయ్యా
ముల్లోకములయందు ♦ మూఁడు తెగలవారు, మునులకుం గలరని ♦ మనఁగదయ్యా

తే॥ ఎవరి విషయంబునను క్రౌర్య ♦ మెంచకయ్యా, దూషణము లాడినను చెని ♦ దూర్పకయ్యా
యించి వర్ణాశ్రమములఁ బా ♦ లించుమయ్యా, దేవుఁడని ప్రజల్ దలఁప వ ♦ ర్తింపుమయ్యా

తే॥ పరుల కుపకృతి సత్యవా ♦ క్పాలనంబు, పరులధనమునకై యాస ♦ పడమి యనెడు
పద్ధతులె జగమున గౌర ♦ వంబుగూర్చి, సద్గతిం జేర్చునవి యని ♦ జరగుమయ్యా. 34

ఉ॥ తక్కువవారటంచు ఘన ♦ దర్పముతో నెటువంటివారికిఁ
జిక్కులు గూర్పఁగాఁదగదు ♦ చేటొనఁగూర్చును బాల్యచేష్టచే
నొక్క యవజ్ఞచేసికద ♦ యొందితి మంథరచేత నింతయుఁ
నిక్కము దీని నాత్మ గమ ♦ నించి చరింపుము మిత్రరత్నమా!. 35

ఉ॥ స్త్రీల నిమిత్తమే జనులు ♦ చేటుల నొందుదురన్న యర్థముఁ
బోల నెఱుంగు మివ్విధము ♦ పూర్తిగ నియ్యెడ వాలిచేతలఁ
దేలెను వారి మూలమున ♦ దీఱని దుఃఖజనాపవాదముల్
తేలికయుఁ ఘటించు నని ♦ తేర్చితి మీయెడ నేల వేఱొఁకఁ? 36

చ॥ ఇతఁడొక నాయకుండె?మన ♦ కేడ్డడ తల్లియుఁ దండ్రి చుట్టముఁ
హితుఁడును గాఁడె యంచు గణి ♦ యింపఁ బ్రజాహిత తత్పరుండవై

ధృతిగొని క్రూరకర్మ్మలను ♦ తెక్కలి వారలఁబట్టి ధర్మ్మ ప
ద్ధతి చెడకుండఁ గాచుటకు ♦ దండన చేసెదు గాక మిత్రమా!. 3౮౬

చ॥ ఋజుమతిఁ జర్చచేయునెడ ♦ నెక్కువ తక్కువ చావు పుట్టుకల్
ప్రజలకుఁ బూర్వకర్మ్మములఁ ♦ బట్టియె వచ్చు నధర్మ్మవృత్తు ల
య్యజునకునేని జీవిత మ ♦ హావధిఁ గ్రుంచును ధర్మ్మవృత్త మ
క్కజమగఁ బెంచుచుండు ననుఁ ♦ గణ్యుల పల్కులు నమ్మ్మి మిత్రమా!.

చ॥ కలిమియు లేమియుం గలుగఁ - గారణమౌనవి పుణ్యపాపముల్
బలితములంచుఁ బల్కుదురు ♦ ప్రాజ్ఞులు పెద్దగ నిశ్చయించి యీ
కలిమికి హేతువైన శుభ ♦ కర్మ్మ సమూహము నుజ్జగించి లే
ములఁ గలిగించు పాపములఁ ♦ బూని యెనర్చుట మెచ్చుచేఁతయే?. 3౮౮

మ॥ నృపధర్మ్మావళి యిట్టిదంచు మది ని ♦ ర్ణీతిఁ విచారించి స
త్కృపఁ బాలింపుము కీశరాజ్యమును; ప్రా ♦ వృట్కాలమంతంబుగాఁ
గపిసంఘంబులతోడ నాయెడకు వీఁ ♦ కఁ రమ్మ్మి పొమ్మన్న సం
తపడఁ భాస్కరసూతి యిట్టులను సీ ♦ తాహృత్సరోజారుతోఁ. 3౮౯

శా॥ చెట్టుల్ చేమలు ద్రోణులున్ వెలయు కి - ష్కింధాద్రి కీశాలి కిఁ
బట్టా నంచొక పేరె గాని యురయఁ - స్వర్గంబుతో సామ్యముం
దొట్టుఁ వైభవ సంపదావళులతో - దుఃఖమ్మ్మలం దోలి మా
పుట్టుల్ ధన్యముగాఁగ సేవ గొనుమా - పుణ్యాత్మకా! వేఁడెదఁ. 3౯౦

చ॥ నిను శరణంబు గోరి మతి - నీయనుకంపకు భాజనంబులై
నిను పెడఁబాసి భోగముల - నిచ్చలు గోరునె మా హృదబ్జముల్?
జనకజ రోయఁగా నదను - సంధిలు దాఁకఁ బ్లవంగ పట్టనం
బున వసియింపఁగా వలచి - మ్రొక్కెడు వార మనుగ్రహింపవే. 3౯౧

చ॥ అనవుడు మందహాస రుచి ♦ రాననుఁడై రఘురామఁ డిట్లనుఁ
వనులఁ జరించు సువ్రతులు ♦ పార్థివ భోగము లండఁజెల్లునే?
పనిగొని నీవు మమ్మ్మ కడు ♦ భక్తి సపర్యలు సేయుచుండఁ బా
లనమున లోటు లేర్పడ వి ♦ లాతి నధర్మ్మము రేకులెత్తదే? 3౯౨

ఉ॥ కానల నంచరింతుమని ♦ కైక సమక్షమునందు పల్కితిం
గాన వసింప నొల్ల మహి ♦ కాంతుల కిమ్మగు రాజధానిలో
మానవతీలలామ యగు - మైథిలిలేమి నలంగు నాకు న
మ్మానిత సౌఖ్యముల్ గలవె ♦ హ్మాతలమందు తలంచిచూడుమా!. 3౯౩

మ॥ తనదారక దనుజుల్ హరింప మదిఁ జిం ♦ తాలేశమున్ లేక య
బ్బిన రాడ్భోగములంది స్నేహితులతో ♦ వేంచేసి యాతిథ్యముల్
గొనుచున్నాఁడని లోకు లాడుకొను వా ♦ క్కుల్ లోకమున్నంతదాఁ
కను డైవాఅక యంతరంబుపడఁడం ♦ గం బాఱునే మిత్రమా! 3-౨౨

మ॥ గృహిధర్మంబులు వీరధర్మములు మూ ♦ రింబోవ నల్లాడు నే
మహి నెయ్యుండ్రను గూడి సౌఖ్యముల స ♦ మ్మానించుటల్ రోఁత;మ
ద్గృహిణిం గోల్పడ నేనుచేసిన సుమ ♦ స్కృత్యంబు లింకంగ ని
స్స్పృహతోఁ దాపసధర్మవృత్తి వనులం ♦ జింతామతిం బూనెదన్ 3-౨౪

మ॥ పరిపాలింపఁగఁ దగ్గ కార్యముల సం ♦ భావించి రాజ్యంబుఁ ద
త్సరణిం జేయుచు నాల్గుమాసములు వే ♦ డ్కట్ట మహాసేనతో
వెరవారన్ ననుఁ గాంచ రమ్మనియ నా ♦ వేడ్కలు సుమ్మించు భా
స్కర వంశాంబుధి సోముఁడాడ మటి ప ♦ ల్కక లేక సుగ్రీవుఁడున్. 3-౨౬

మ॥ కనులన్ బాష్పకణంబు లుబ్బి యురలం ♦ గాకుత్స్థు నాజ్ఞానువ
ర్తనమే శ్రేయముగాఁ దలంచి తదభి ♦ ప్రాయంబు గుర్తించి యా
తని పాదంబు శిరంబుతోఁ దడవి చిం ♦ తావారిధి న్మున్గి లి
బ్బిని గోల్పోయిన వానిలీల నడచెన్ ♦ వెన్కాడు పాదాలతోన్. 3-౨౭

ఉ॥ వాలికుమారుఁడుం గదిసి ♦ వారని భక్తి నమస్కరింప శ్రీ
లోలుఁడు ప్రేమతోఁ దిగిచి ♦ లోభి పసిండిని పోలెఁ జూచి స
చ్ఛీలుఁడ వౌటకున్ జనకు ♦ చెన్నున నీపినతండ్రి నెంచి త
త్పాలనలో సహాయుఁడయి ♦ భాసిలుమా యని పల్క యంతటన్. 3-౨౮

ఉ॥ పావనిఁ గాంచి నీవును వి ♦ భాకరసూతికిఁ దోడుగా వనా
టావని పాలనంబు నర ♦ యందగు నన్న నతండు దేవ! మీ
సేవకుఁ డిందయుండఁ గృప ♦ సేయుఁడు దాస్యము సేయుచుండు మీ
కేవిధమైన తక్కువల ♦ నేర్పడనీయక చూచువాఁడనన్. 3-౨౯

ఉ॥ రాముఁడుపల్క గౌరవము ♦ ప్రాజ్ఞత పౌరుష మొందినట్టి రా
ట్సోముఁడు తాల్చియుండిన వ ♦ సుంధర వేఁడుకరాజు పూన నో
గాములు గల్గవచ్చు నటు ♦ గాన భవాదృశ బుద్ధిమంతులా
భూమిపు చెంతనున్నఁగద ♦ పోలఁగఁజెల్లును రాచకార్యముల్. ౪౦

శా॥ మాన్యుండైన దినేశసూనునకు స్వా ♦ మ్యంబైన ప్రాగ్భార రా
జన్యత్వంబు స్థిరంబుగా నిలిపి యా ♦ చందంబునన్ వచ్చి సౌ

జన్యస్ఫూర్తి వహించి నాదగు పనుల్ ♦ సాధింప నీకంటె నా
కన్యుల్లేరిపు డేను గోరిన విధం ♦ బారంగఁ గావింపుమా!. ౪౦౧

మ॥ అను శ్రీరాముని గాంచి మారుతియు మీ ♦ యాజ్ఞ ప్తి యిట్లైనచో
సన నేమున్నది కింకరుం డటులె సే ♦ యంగల్గు వాఁడంచుఁ ద
ద్ధ్వన పాదాబ్జములఁ భజించి కపులం ♦ గన్నాకు కిష్కింధకుం
జనియెం బిమ్మట వేఱుకొండ కరిగెఁ ♦ సౌమిత్రితో రాముఁడున్. ౪౦౨

మ॥ ఇనవంశోద్భవునాజ్ఞ ఁ బూని కపిలో ♦ కేశుండు కిష్కింధకుం
జని భూభారముఁదాల్చి బాంధవ సుహృ ♦ త్సామంత సేనాపతుల్
తను గొల్వం జని మాతృభావమున నా ♦ తారం బ్రశంసించి వా
లిని డెందంబునఁ దండ్రిగాఁ దలఁచి పా ♦ లించెం గపిప్రాతమున్. ౪౦౩

శా॥ దిగ్రాజ్యమహోపభోగములతో ♦ దీపించు శాఖాచరుల్
వ్యగ్ర ప్రక్రియ బాంధవావళి లలిఁ ♦ భాసిల్ల నాజ్ఞావిధుల్
సుగ్రీవాజ్ఞ యటంచు నానుడిగ వి ♦ జ్ఞుల్ పేరొక్కనం జేసె నా
సుగ్రీవప్రభుఁ డంగదుండును యువ ♦ క్ష్మోణీశుఁడై యొప్పుగన్. ౪౦౪

మ॥ వినుతుల్ సేయఁగ వీలుకాని గుణగం ♦ భీరుండు శ్రీరాముఁ డ
వ్వానముం దాఁటి మతంగమౌని నిలయ ♦ ప్రాంత ప్రదేశంబునఁ
దన తమ్ముం డొసరించు పర్ణకుటిలోఁ ♦ దాత్పర్య సంయుక్తుఁడై
తన జాయం దలపోయుచుం జరపెఁ ద ♦ త్కాలంబు సౌమిత్రితోన్. ౪౦౫

౭. వర్షర్తు పటలము. (౧౨౧)

ఉ॥ పుత్తడిబొమ్మ చందమునఁ ♦ బొల్పు బెడంగును మించు జానకిఁ
దత్తఱపాటుతో వెదక ♦ దక్షిణ దిక్కునకుఁ రఘూత్తముం
డత్తఱిఁ బంపినట్టి యొక ♦ యర్మిలి కాలరివోలె భాస్కరుం
డుత్తరదిక్కునుండి తగు ♦ నోజను వెల్వడె దక్షిణాశకున్. ౪౦౬

తే॥ నల్లమబ్బులు ధరయను ♦ మల్లకమున, వారిరాశియఁ నెయివోసి ♦ మేరువనెడు
వత్తిలోన భాస్వరుని దీ ♦ పము రగిల్చి, కాటుకం గొని పెట్టిన ♦ కరణిఁ దోఁచె. ౪౦౭

కం॥ జీమూతంబుల వలనఁ, వ్యోమము గరకంపు కుతికఁ ♦ బోలి యధిక మై
తామసి గప్పెను భాస్కర, ధామంబుల తేజ్యముడిగి ♦ ధర చల్లారెఁ. ౪౦౮

శా॥ నీలాకాశము నంజు చందమున ము ♦ న్నీటింబలెఁ గాటుకం
బోలం దిద్దిన స్త్రీల కన్నులవలెఁ ♦ బూల్పారు కేశంబులం

బోలెఁ నంజుడు దిండ్లఁ దేహాముల చా ♦ డ్పుఁ బొంది తచ్చిత్తముం
బోలెం జేష్టలఁ బోలెఁ గారు మొగుళ్ళుఁ ♦ మూఁగెఁ జగంబంతటఁ. రం౯

మ॥ చిరకాలంబుగ వార్ధి తోయములు వా ♦ సిం గ్రోలు మేఘుంబులఁ
మెఱుపుల్ పుట్టెను సంగరస్థలి నిజృం ♦ భింపఁ మదేభంబులఁ
ఖర ఖడ్గంబుల వీర బృందములు వ్ర ♦ క్కఁల్ నేయఁగాఁ దోచు నె
త్తురుతోఁ కూడిన దుర్వ్రణంబులఁ గటుల్ ♦ తోఁపంగఁ జూపించె నాఁ. రం౯

తే॥ కారుమొగుళ్ళులు భద్రేభ ♦ కాండమట్లు, గానిపించెఁ గరళ్ళ తోఁ ♦ గడలిపొంగి
గగనమెల్ల ను వ్యాపించి ♦ గర్జనంబు, లొనరఁజేయు విధంబున ♦ నుఱుమసాగె. రం౯

తే॥ హరిహయాదుల భూషణో ♦ త్కరములట్లు, కరువలం దగ్గి తరువులఁ♦గాల్చినట్లు
నవ్యఘక్కి దిగ్దేవతల్ - నవ్వినట్లు, నింగి శంపా పరంపరల్ ♦ నెగడి మెఱసె. రం౯

తే॥ గగనమను బొగ్గులను వడ ♦ గాలి యనెడి, తి త్తిచే నూఁది వడినడి ♦ దిక్కులనెడు
కమ్మరీంద్రు రగుల్వ నిం♦గలములుమియు, కొలిమియననొప్పె మెఱుపుతో - జలదచయము

తే॥ పన్నగములు పియోగినుల్ - పరితపింప, నిన మయూఖముల్ కోసి పె - ట్టిన విధాన
నశని జిహ్వాలో యన మిట్టి - యతిశయిల్లె, నిఖిలదిక్కుల సౌదామి-నీ వ్రజంబు. రం౯

తే॥ ఒనర విద్యాధరులు సమ - రోర్వియంను, రక్తసిక్త కరాసుల - రమణఁ ద్రిప్పు
రహిఁ బదచ్యుతులైన ది - గ్రాజదంతి, ఫాలపట్టికలట్లు శం - పాలి మెఱసె. రం౯

చ॥ అవనిని మోయుచున్న భుజ - గాష్టక మష్టదిశాంతసీమలఁ
దివిరి నభంబు నాకఁ బలు - తేపలు జిహ్వాలు చాఁచెనో యనఁ
నెవడెను చంచలాలతలు - నీరదముల్ వనజాక్షు మేను నా
మివ్వలుచు నిశ్వసించె నన - మిక్కిలి వీచెను శీత వాయువుల్. రం౯

ఉ॥ పల్లము మిట్ట నాక మఱి ♦ పైయని క్రిందివి నాక వాస గా
డ్పెల్లెడ వీవసాగెను మ ♦ హీధ్రములంమను పట్టణంబులఁ
బల్లెలఁ గానలఁ; గుణము ♦ వంశము యోగ్యత లెక్క-పెట్టకే
పల్లవ లిచ్చు రోయికయి ♦ పడ్డువి చాఁచు మనంబుకైవడిఁ. రం౯

తే॥ మగలనెడఁ బాసి వెతఁజెందు ♦ చిగురుఁబోండ్లు, పొగులుకుచములమాంసపు ♦ ముద్దలనుచు
మ్రింగవచ్చు భూతంబు ల ♦ నంగ నొప్పి, దారుణంబుగ నడరె నీఁ ♦ దరలు ధరణి. రం౯

తే॥ ధూళిక్రమ్మి యాకసమునఁ ♦ దోఁచుకతన, మెఱుము లడిదంబులంబలె ♦ మెఱయుకతన
మొగులు మురజంబుకైవడి ♦ మొరయుకతన, గగన మయ్యెడ రణరంగ ♦ గతినిదోఁచె.

తే॥ జనకజం బాసికుందు దా ♦ శరథిమోఁద, మూరుఁ డరవిరి శర పరం ♦ పరల నేసి
గట్లు సౌదామినులతోడి ♦ యంబుధరములు, వర్షధారలఁ గురిసెను వసుధమోఁద. రం౯

చ॥ అడవులఁ గొండలందు సడు ♦ నంబుదధారలు శక్రు వింటితో
విడిచిన బాణరాజివలె ♦ వేగముతోఁ బడె నందునుండి రా
ల్వీడుగులు రేలఁ గొండల వె ♦ లింగెడు మూలికలట్లు కాంతు లు
గ్గడువుగ వీచు రత్నముల ♦ కై వడి రోచులు వీచె నయ్యెడ్ల. ౪౩౧

ఉ॥ తోరపు వర్షధారలట - దొడ్డగు గుండ్లసయిం బడ్ల సమి
ద్వీరులు శత్రు మత్తగజ ♦ బృందముపై నిగిడించు నీఁకులల్
తీరున నుండె నాదరువు - తీఱఁ గరంగఁగ దొర్లు రాళ్లు త
ద్వారణముల్ రణస్థలి మ - దంబఱఁ బోర్లిన పోల్కిఁ గన్పడ్ల. ౪౩౨

ఉ॥ అంబుదముల్ రమాసుతుని - యందమునొందఁగ నింద్రచాప మా
శంబరవై రి చాపమను - చందము నందఁగ వర్షధార పు
ష్పాంబకలీల నొంద గిరు - లందలి సానువు లొప్పె మన్మథా
స్త్రంబుల నొచ్చి విచ్చుచుఁ గ - రంగు విమోగుల మేనులో యన్ల.

చ॥ జలజహితాన్వయుల్ ప్రబల - శౌర్యులు కీశులు నొక్కఁ బాటచేఁ
బోలిసిరి రావణాదు లని - పూర్ణ ముదంబున వేల్పు లార్భటుల్
సలిపిన యట్లు మేఘములు - సందడి గర్జలేఁ గల్ప సూనముల్
జలజల రాల్చ్ఛ కైవడిని - జాటెను దందడి వర్షబిందువుల్. ౪౩౩

తే॥ రావణుఁడు జానకిం గొని - రయము మీఱి, గగనవీథిని పోవు-చోఁ - గలికి మిన్న
కనుల నశ్రువుల్ మిక్కిలి - కార్చినట్లు, లంబుదము లంబుధారల - నవనిగాల్చె.

ఉ॥ రాజ ధరుండు మున్ను త్రిపు - రంబులఁ గాల్చిన చిచ్చుటమ్మి నా
రాజిలు చంచలాలతలు - రాచిన కుంతము వోలెఁ జి త్తపం
కేజములందు గాఁడి యుడి - కించె విమోగమునొంది కుందు ని
ర్వ్యాజ రుషా పరీతమగు - యూవతిసున్ యువక వ్రజంబుల్ల. ౪౩౪

మ॥ ధన మార్జింపఁగ దూర దేశముల కు - త్సాహంబుతో నేగి గ
ద్దన రాకుండెడు నాథులం గలఁచి వం - తం గ్రమ్మఱుం జేయుట్ల
ఘన చింతాకులితాత్మలౌ సతులకుం - గల్యాణదంబైన కా
రును పోల్పంగ వియోగ దుఃఖ ఫణి తా - ర్క్ష్యండన్న సంచై తగెల. ౪౩౫

తే॥ జలధరములు గర్జిల్లుచు - జలముగురియు, చొకటినొకటి తాఁకుచునుంట-యొప్పెగొప్ప
కరులు గర్జించుచు మదము - గార్చు చీర్ష్యఁ, దవిలి పోరు సాగించు చం - దంబునంది.

తే॥ పయర తెమ్మెర సుడిగాలి - వాగాలి, యీఁదనెడిపెళ్ల తో వాయు - వేచి వీవ
జలకణంబులు బాణవర్షంబుమాడ్కిఁ, బడియె దిక్కులుదిక్కులుఁ బాసిచెనఁగ. ౪౩౭

చ॥ సకల జనాలి కూఁతయగు ♦ సంపద పెంపఁగ దూరదేశ వ
ర్తకముల కేగు నాయకులు ♦ క్రమ్మఱఁ గ్రమ్మఱఁ బ్రాణమొందు పొం
దిక నలరారు నాయికల ♦ తీరున వాడిన వృక్షజాల మా
నికను తలిర్చి పూచి ననసి ♦ నిండి యెలర్చెను వానకారునన్. ౪౩♦

సీ॥ పాటలీ తరువులు ♦ ప్రసవ దూరంబులై, దుఃఖంబు నొందిన ♦ తోయమొప్పఁ
బ్రేంకణంబులు ప్రస ♦ ఏంచి ఏరాజిల్లఁ, గువలయంబులు కంది ♦ కుందుచుండ
దినకరుండును స్వీయ ♦ తేజో ఏహీనుఁడై, కరములు క్రుంగఁ బే ♦ దఱిమి నొంద
సంపద లలరార ♦ సంతృప్తి గొనుపోల్కి, సమ్మోలు నెమ్మొమై ♦ నర్తిలంగ

తే॥ తమ్మిడనాడిచన్న బొం♦ధపులవెవక, వలసియు బ్సాహరహితులై ♦ యలయుజనుల
మొగిని పికము లడఁ వహూన ♦ ముద్రఁ బూన, నెనకె మెసఁగె నీరామని♦ దెనలఁ గ్రమ్మ.

మ॥ పలురంగుల్గల బంభరంబులు వెనఁ ♦ బంగారు రంగారు వ
న్నెలచేఁ గ్రాలు ప్రియాళి సూనములపై ♦ నిండారుటల్ పొల్చె నీ
తొలికారామని నూడ్చి గెల్చెఁ గద యెం ♦ తో మేలు మేలంచు భూ
లలనావర్తనము గ్రీష్మ మాఁపఁగను పె ♦ ల్చం జాఁచు కెంగేలనన్. ౪౩౨

మ॥ తమ శీర్షంబుల కైవడిం దనరి - నిద్దంబై వళక్షుంబునై
భ్రమలం గొల్పెడు నాగలింగ కుసుమ - వ్రాతంబు నీక్షించి స
ర్పములే యంచు భుజంగ బృందము పరి - ష్వంగంబు గావించెఁ బు
ష్పము లామోదము చెందినట్టులె ఏకా - సం బందె నాకూటమిన్. ౪౩౩

ఉ॥ సీమలు గాని సీమలకుఁ - జేరిన నాథులు గీము సేరఁగాఁ
బ్రేముడి మీఱు తత్సతులు - తృప్తి వహింపఁగఁ బెక్కుకీతులన్
గామునికేళిఁ దేలి తమ - కమ్మిన నుమ్మిన తమ్మిలో యనన్
భూమిని నూవుగింజ పడఁ - బోలక నిండిన యింద్రగోపముల్. ౪౩౪

ఉ॥ నేరెడుపండు డుల్లిపడి - నింగిని తాఁకెడు నెత్తు మోల్చున
మ్మేరువునుండి బంగరువు - మిక్కిలి తెచ్చెడి నేరె టేఱునన్
జాఱిన వెల్లువల్ నెగడి - సర్జక పుష్పము లారె తేల పూ
ల్గూరిచి తెచ్చుచుం గలియఁ - గూడుచుఁ బాఱె భయంకరస్థితిన్. ౪౩౫

ఉ॥ అందము చందమున్ బొడవు - నందిన కాఁడలతోడి మోరటుల్
పొందిక నుల్లసిల్ల దళ - మూలములం బడి యింద్ర గోపముల్
చిందిన తేల పూవులును - చెన్నలరారె ధరిత్రిదేవి సొం
పొందఁగ నొడ్డు తేఁటులకు - నొప్పన సేయు కరంబులో యనన్. ౪౩౬

సీ॥ జుంజుమ్మనుచుఁజుట్టి - సుడియాడు మధు లిడ్వి, రావంబు కిన్నర - రవముఁబోల
ఘుమఘుమ ధ్వనులతో - ఘూర్ణిల్లు మేఘుగ, ర్జనము మృదంగ ని - స్వనముఁబోలఁ
బురివిచ్చి యాడు పిం - పారయు మయూర నృ, త్యంబులు చెలుల న - ర్తనముఁబోలఁ
దాలిపూవులు కంచు - తాళంబులను పోలఁ, బ్రేంకణంబులు దీప - వితతిఁ బోల

తే॥ కాకి కలువలు సభ్యాల - కనులఁ బోల, దేవసభ నాఁగ నా భూమి - తేజరిల్లెఁ
బ్రౌవృడంబుదజాత వ - ర్ష ప్రకీర్ణ, శాంత నిర్మల విశ్రాంతి - సదనమగుచు. ౪౩౭

మ॥ సుర పున్నాగ విశిష్ట పర్వతములక్ - స్రోతస్వినుల్ జాఱు చో
ప్పరయఁ జీవులఁ గాన ధాత్రి కరుణా - వ్యాసంగయై మేదినీ
ధర వక్షోజములందు చేసిన పయో - ధారా ప్రవాహం బనం
బరఁగెఁ; జీవనదాత్రి భూమియె కదా - బ్రహ్మాండ భాండంబునఁ

సీ॥ కోరిన వారల - కోరిక లొసఁగంగఁ, బత్ర పత్రమునకుఁ - బసిఁడిసరులు
వ్రేలనొప్పెడు కల్ప ♦ వృక్షంబువై ఖరి, తేలతరువు లొప్పెఁ ♦ బూలతోడ
నేవంకఁ గనుగొన్న ♦ నేపారు తుమ్మెద, రొదలతో వెలయు పూఁ ♦ బొదలు పొదలె
కామ మగ్గలముగాఁ ♦ గ్రాలు మృగంబులుఁ, బరిమళ తరువుల - కొరసికొనుడుఁ

తే॥ గ్రొత్తతావి కస్తురి కంపె ♦ గుబులుకొనఁగ, హరిణు లారసి తమువీడి ♦ యన్యజాతి
మృగులతోఁ గూడె ననుశంక ♦ నొగిలి యలుక, చెంది చెంతకు రానీక ♦కుందుచుండె.

మ॥ పతిదూరంబున కేగ వానతతి నె ♦ వ్వంబొంది దూపిల్లు ప్రో
షిత నాథాత్మక కన్నులట్లు ముకుళిం ♦ చెఁ వాడి యిందీవర
ప్రతతుల్; నాథుఁడు క్రమ్మఁజేల్లఁగ నని ♦ ర్వాచ్యప్రమోదోత్తరం
గిత సుస్వాంత వినూత్న హాస రుచులఁ ♦ గెల్వొందె జాతీ లతల్. ౪౩౮

మ॥ దరి సర్తించు కుశీలవ ప్రభృతి ను ♦ ద్యత్ప్రీతి మన్నించు భూ
వరుమాడ్కిం దరి నాడు నెమ్మొలకు నొ ♦ ప్పఁ హేమమృత్పిండముల్
దరులం ద్రోచెను వెల్వ; లింట నతిథిఁ ♦ దన్పించు సాధ్వీము ఖాం
బురుహ ప్రక్రియ లేచెఁ బంకజము లం ♦ భోదంబు నీక్షింపఁగఁ. ౪౩౯

మ॥ కందర్పాగమకోవిదుఁ బహుళ సం - ఖ్యాకామినీ సంగమా
నందం బొందు విధానఁజేరి యళిబృం - దం బన్ని పుష్పంబులం
గ్రందై చిందు రసంబు నొక్క యెడఁ గూ - ర్పంజొచ్చె సూర్ణద్రసా
నంద శ్రీకర రూపకంబు కవి తి - న్నఁ గూర్చు చందంబునఁ. ౪౪౦

మ॥ మన రమ్యేక్షుల గెల్చి మించు ధరజఁ - మాయామి మారీచుఁ డీ
మన రూపంబె ధరించి యీపదలు ప్రా ! మంజేసి సంతోషముఁ

మన మీ రాముని మ్రోలఁ జూపుట యసం - భావ్యంబయా నఁచు న
న్మని భావంబు వహించెనో యనఁగ నొ - ప్పెఁ జింక లయ్యద్రిపై. ౨౨౩

చ। చిర మెడఁబాయఁ బ్రేమమునఁ - జెల్వల చిత్తము వాడియుండ ని
ర్భర కృప వచ్చి మోహము భ - రంబుగఁ జేసిన భర్తలం బలెఁ
వరటి జలంబు లేనివగు - వాహినులందు రసంబు పొంగ సం
బరమున వచ్చి చేరినవి - వారక తండములై మరాళముల్. ౨౨౪

శా। పారావార జలంబు గ్రోలి విను త్రో - వం బోవు మేఘాలితోఁ
దారామార్గము చేరనేగు బకముల్ - చామోద రోర స్ఫన్లీల
దోరంబై చను తారహారమన ను - త్తుంగోత్తరీయంబుగ
గారామార వెలింగెఁ దక్కినవి చు - క్కలోవ్లెఁ గన్పట్టఁగన్. ౨౨౫

శా। కోపాత్ముండు నిరంకుశుండు తపన - క్షోణీశుఁ డేగంగ ని
శ్శేపుండుగ సుగుణాభిరాముఁడగు ప్రా - వృడ్భూభృఁ డేతేర హృ
త్తాపం బాతి ధరిత్రి మేనఁ బులకల్ - స్తంభించె నా శాష్వలం
బేపారెఁ గనుపండువయ్యె ధరణీ - వృత్తంబు లెందేగినన్. ౨౨౬

మ। నలువందొట్టి మహాత్ములెల్లరును వి ♦ జ్ఞానేశ్వరుండైన కో
సలరాజాత్మజు దుఃఖముం గని కృపా ♦ సంగాత్ములై జానకిన్
గలయన్ రోయఁగఁ గన్నులన్ బఱపి యా ♦ కారించిరో నాఁగ మం
దల బర్హంబుల విప్పి యాడిరవి కా ♦ నన్ నీలకంఠావళుల్. ౨౨౭

మ॥ అరి రక్తార్ద్ర కృపాణ కుంతధర వీ ♦ రాగ్రేస రోత్కర్ష ణీ
ర్ణ రుహ ప్రాక్తన వర్ణముం జెఱుచు రా ♦ జద్రాజ బింబాననా
చరణాలక్తక భంగి నెఱ్ఱనగు న ♦ బ్జంబుల్ విరాజిల్లఁ ద
ద్వర మధ్యంబులఁబోలి ఫూలతిక లు ♦ త్కంపించె లీలాగతిన్. ౨౨౮

మ॥ పికరాడ్బృందములార! మిమ్ముబలె ఠీ - వించ బల్కు నాసీత నో
పికమ్మో గాననసీమలందు దగ న - న్వేషించి తోడ్తెండనన్
బికముల్ సమ్మతి నెల్లదిక్కులను వే - పేర్కొంచుఁ బేర్కొంచుఁ దో
పికవేసారి యలంగి కూయిడుట లా - పెంబోలు నీరామనిన్. ౨౨౯

చ॥ కడిమిడి మేసి లేఁగ గమి - గంతులు వేయఁగఁ బుట్టక్రోవు లె
ల్లెడఁబడి బజియె చెదరి - యేషతి మార్జికవోలెఁ గన్పడెన్
గడిమిసుమంబు లుల్లసిలి - కానఁగనయ్యెను వ్రేత లీడి పెన్
గడవలఁ బోయఁ బైకుబికి - కన్పడు పాల నురుంగుకై వడిన్ ౨౩౦

సీ॥ కొండచేరువనేలఁ ♦ గొండగోఁగులు ఫూచి, కోఁవత కురుల ఘుం ♦ ఘుమలొనర్చె
సురపొన్న ఫూవులు ♦ విరిసి బొస్తల యువి, దల కచఘుల తా ♦ యలరఁజేసె
బల్లంపునేలల ♦ భాసిల్లు కలువలు, భిల్లుల తలలు వా ♦ సిల్లఁగూర్చె
సద్యో వికస్వర ♦ జాతీ సుమంబులు, వ్రేఁతల వెండ్రుకల్ ♦ వెలయనొప్పె

తే॥ ఎచ్చటెచట నిచ్చిన విరు ♦ లచ్చటచటి, మానినీ మస్తకముల స ♦ మ్మానమొంది
జనన సాఫల్య మొనరించు ♦ కొనుచునుండె, వాసికెక్కు వారల కిదే ♦ వర్తనంబు.

మ॥ విరిపిల్కాని కవారిగా శరతతుల్ ♦ వేకూర్చు నీరామునిఁ
సరసీజాక్షి ప్రసన్నసుందర తరా ♦ స్యస్ఫూర్తి గాంచంగలే
కురుతాపంబునఁ గ్రుంగి కుందఁ రఘువ ♦ ర్యుండెట్లులోఁక్షుం గటా!
ధర నెందే సతిఁ గోలుపోవు జనికిఁ ♦ దార్కొన్నె సమ్మోహముల్?.౪౫౮

మ॥ అతిదీర్ఘంబగు వానకారడర ధై ♦ ర్యంబెల్ల మానేంద్ర సం
తతికేనిం జెడుచుంట తథ్యము సుధా ♦ ధారా నిషిక్తస్ఫుటీ
కృతవాక్యఁ జనకాత్మజఁ విడిచి తా ♦ నేకాకియై కుందు నా
శ్రిత రక్షామణి యేగతిం గడపుఁ బ్రా ♦ వృట్కాల మా కానలోఁ. ౪౫౩

శ్రీరాముని విరహ సంతాపము.

మ॥ స్ఫురదింద్వీవరగాత్రుఁ డయ్యోడ మదిఁ ♦ గ్రుక్కుఁ విచారించు దు
ర్భర తాపమ్మునఁ గ్రుంగుఁ గుందు బలస ♦ త్త్వంబుల్ దిగంబాఱి ని
ష్వేరపొందఁ జలియించు నూర్చు వెత ని ♦ ర్వేదించు నిశ్చేష్టుఁడౌ
ధరణీజాత ముఖాంబుజాతము నిఁకఁ ♦ దర్శింతు నొక్కోయనుఁ. ౪౫౪

మ॥ వనదంబా! వనజాక్షి నాఁచికొని క్ర ♦ వ్యాదుఁడు బంధించి దాఁ
చిన తావ్రుం డెలిపింపవో? తెలుపనీ ♦ చిత్తంబు మైకోదొ? జీ
వసనంధాతవు నీకు నాపయిని స ♦ ద్భావంబు పాటిల్లదో?
నను క్రుంగించి హృదబ్జముం ♦ గలఁతువే? న్యాయంబె యిక్కార్యముల్?

చ॥ మెఱుపను కోఁపండ్లు గల ♦ మేఘుమ! నల్లని చాయ గల్గి భీ
కరముగ బొబ్బ వెట్టు చెటఁ ♦ గాంచిన నచ్చటఁ దోఁచుచుంటి దు
ర్భరమగు క్రూరచేష్టలును ♦ వంచనయుం గల దైత్యరాజి వై
ఖరి గల నీవు ప్రాణములఁ ♦ గైకొనికాని నివృత్తిసెందవో?. ౪౫౬

కవిరాజు॥ తరళమృగాక్షి సుధామయవాణి మ ♦ దావళయాన హిమాంశు ముఖిఁ
ధరణి కుమారిని తోడ్కొని వచ్చి వి ♦ తాకును దైన్యము నొందిన నా
కురవ్రుగఁ గూర్పు మనేక సునేత్ర మ ♦ యూరమ! నేను వియోగముచేఁ
గరఁగి కృశించుట గాంచియుఁ గారుణి ♦ కత్వము ఫూనమి నాయమొ?

ఉ॥ తెమ్మెరతోడఁ జేరుకొని ♦ తేఁకువ నయ్యది యూర్చు భంగి నే
మమ్మున నాడుచుండెడు సు ♦ మ వ్రతతీ! చెడునంటు బల్మి నా
యమ్ములఁ గ్రుచ్చి నొంచెము ధ ♦ రాత్మజ మధ్యము వోలె నాడుచున్
నెమ్మది నున్ననాకు మును ♦ నెమ్మని గూర్చుట విస్మరింతువే?. ౪౫౮

చ తరలను దుష్కృతంబులకు ♦ దంచిత సత్కృతు లందు నుండియున్
మరలను మంచిచెడ్డలను ♦ మానుగఁ గాంచెము తెల్వి నుండియున్
దొరలను సోలితిం జెడితిఁ ♦ దూలితి నన్నియుఁ బోయె బుద్ధియుం
దెరలెను సీతఁగూర్చి నను ♦ దేర్పు కురంగమ! పుణ్యమబ్బెడిన్. ౪౫౯

కవిరాజ. మృదుపద జాతకి నిష్కలుషాత్మిక ♦ మేదిని పుత్త్రిక యున్నెడ నన్
వదలఁగ నీవు వలంతివె యైన సు ♦ భాసిని వెంటనె యేగవొకో?
సుదతియ నీకును నాయిక యీ పరు ♦ సున్ వెడజీవమ! యెంచవొకో?
మదిమది నుండక మాలుసు యంచు సు ♦ మధ్య త్యజింప సుఖింతువొకో?.

తే॥ ప్రసవ సరమ్ములు వ్రేలు నా ♦ రగ్వధంబ!, కలికి కురులతోఁ బగఁబూను ♦ కతన నన్ను
గలఁచుచుంటి వియ్యది గుణ ♦ క్రమమె చూడ?, నెయ్య మెప్పుడునీకుండు ♦ నియతులందు?

మత్త॥ సాంద్ర కోరక దంత సంగతి ♦ సర్పముంబలె జాజియున్
జంద్రుతో మరణార్తిఁ గూర్చుచుఁ ♦ జంపనే తలపెట్టె ని
స్తంద్రుఁడౌ సురవైరి కోపమె ♦ చాలియుండఁగఁ జంపఁగా
యింద్రుకోపమె యింద్రగోపమె ♦ యీతియోష్ఠముఁ జూపుచున్. ౪౬౩

శా॥ మారీచుండు ధరాత్మజాతను హరిం ♦ పం దగ్గ యాలోచనన్
సారంగాకృతిఁ దాల్చెఁ దొల్లి యిపుడో ♦ చంపం గృతాంతుండు దు
ర్వార క్రూర గుణాత్మకంబయిన యీ ♦ వాత్యాకృతిం దాల్చె మా
కారాటం బొనఁగూర్చు వారలకుఁ గా ♦ మ్యాకారముల్ గల్గెఁగా!. ౪౬౩

ఉ॥ క్రూర నిశాచరావళుల ♦ కోపున గర్జిలు కాల మేఘుఁడా!
నీరసమొందె రాముఁడని ♦ నెమ్మనిసీతను తెచ్చి యీయకీ
తీరున మాటి మాటికి వి ♦ దేహ తనూభవ మేని కాంతులన్
బేరిమిఁ బాపి డాఁచెదవు ♦ వేతమి చేఁతలు నీకు నచ్చెనో?. ౪౬౪

మానిని॥ ప్రాణము నిల్వఁగ రావు నొసంగక ♦ యంతట నిండిన తాపము నా
ప్రాణములన్ వెలి ద్రోచిన పిమ్మటఁ ♦ బ్రాణము లేని శరీరమునన్
బాణము లేయుట రోఁత గదా సుమ ♦ బాణ! తొలంగుము తమ్ముఁడు నీ
ప్రాణము తీయుఁ దదీయ రుషా పరి ♦ పాక మడంపఁగ లేరెవరున్. ౪౬౫

చ॥ అసమశరా! భవచ్ఛరము ♦ లార్తులపైఁ దెగ నేయఁగా సమం
జసములు కావు చేవయును ♦ స్థైర్యము గల్గిన వారిపట్లనే
యసమున వైవఁగాఁ దగుఁ; గృ ♦ తాంతుని యట్లనుఁకంప లేక నీ
కసి మఱి నాపయిఁ విడువఁ ♦ గా ఫలమబ్బునె? కీర్తి దక్కునే?. ౪౬౬

చ॥ అసదృశ దుఃఖ వారినిధి ♦ యందు మునింగిన రామునిఁ డివ్విధిఁ
బసచెడి పల్వరింప గుణ ♦ బద్ధుఁడు తమ్ముఁడు కాంచియోర్చు సా
హసము చలింపఁ గేలోగిచి ♦ యార్య! యెఱుంగవు నిన్ను నీవు, దు
ర్వ్యసనము కార్యభంజన క ♦ రంబని పల్కుచు వెండి యిట్లనున్. ౪౬౭

ఉ॥ రామ! శమాభిరామ! గుణ ♦ రాజిత ధామ! యలంగుఁటేల? నీ
రామని దీర్ఘమైనదని ♦ యూ? దనుజేంద్రుని శౌర్య మెంచియూ?
కామిని యున్న తావు వెద ♦ కం గపి సేనలు రావటంచునా?
నీమదిఁ గుంద నేమిటికి? ♦ నెవ్వగపాలయి వాడ నేటికిఁ?. ౪౬౮

చ॥ శ్రుతులు నళించినఁ బ్రిదిలి ♦ సూర్యుఁడు చంద్రుఁడు త్రోవ దప్పినఁ
వితత నభంబు భూమియును ♦ వీఁగి విపర్యయ మందినఁ భవ
న్మతి చలియింపరాదు కల ♦ నఁ బలు దైత్యుల విక్రమ క్రమ
స్థితులు భవ చ్ఛల ద్భృకుటి ♦ సింగిణి వంగెడు దాఁకనే కదా?. ౪౬౯

ఉ॥ మారుతి శౌర్య ధైర్యములు ♦ మానుగ వింటిమి, తక్కువారలుఁ
వీరులు కీశు లేడు పది ♦ వెల్వలు, పాపములంబలెఁ సదా
తీఱని పీడ వానతతి ♦ దీఱను, జానకి వచ్చిచేరు నీ
వారట పొందఁగా వలవ ♦ దాఱడి లేదిఁక నూఱడిల్లుమా. ౪౭౦

ఉ॥ దండకయందు మానులకు ♦ దానవ వారము పేరు మాయ ను
ద్దండతఁ గూల్చి సాఖ్యములఁ ♦ దార్చెద నంటివి తగ్గయ్యెఁ యూ
దుండగులుఁ ఘటించిరి సు ♦ దుఃఖము; వారలఁ జంపి దేవతా
తండము నాకవాసము ము ♦ దంబునఁ బొందఁగఁ గీర్తి నిల్పుమా. ౪౭౧

చ॥ పగతురఁ గూల్వఁగా విజయ ♦ భాగ్యము నిన్ను వరించు; రిత్త యీ
పగిదిఁ దపించుటల్ మగల ♦ పద్ధతి గాదు; సుఖంబు దుఃఖముఁ
జగతిని సర్వజీవులకు ♦ సాజము; నీవు ప్రయత్న పడ్డచో
నెగడని దేదియుం గలదె? ♦ నీమది చింత యదేల? రాఘవా!. ౪౭౨

ఉ॥ ఈకరణిఁ హితంబు వచి ♦ యించిన తమ్ముని యూఱడింపుల
శోకము మాని రాఘవుఁడు ♦ జోక వహించెను కొన్ని నాళు ల

ల్లేకడచన్న మీఁద నొక ♦ యీఁడ్రము సేసెను గోరుచుట్లుపై
రోఁకటిపోటు రీతిని చు ♦ రుద్ధురమై జడివట్టి క్రమ్మఱిన్. ౪౭3

సీ॥ కాసారము లెలర్చె ♦ భూసారము తలిర్చెఁ, దటపట లాడుచుఁ ♦ దరగ లురలె
ధరణి వేఁడిమి తగ్గెఁ ♦ దరణి వాఁడిమి మ్రగ్గె, దిక్కు-లు నల్లనై ♦ తెలియవయ్యెఁ
నెడఁబాటు బరువయ్యెఁ ♦ దడఁబాటు గురువయ్యెఁ, పక్షివితతి జత ♦ పాయకుండె
లోకంబు శాంతించె ♦ భేకంబులు రుతించె, నీటియెద్దడి యల్ల ♦ నీఁగిపోయె

తే॥ చాలినంతకు మీఱి వ♦ర్షంబు గురిసె, జనులు ఘటికార యంత్రంబు♦ సాయమునఁ
గడియ లెటిఁగిరి రేయిం బ ♦ గళ్లు మునరి, పెక్కు-దినములు జడిపట్టి♦విడని కతన

సీ॥ కీరవాణుల వాక్య ♦ కీర్తి కి సిగ్గిలి, చిలుకలు ధాన్యరా ♦ సులను డాఁగె
సుదతుల సుందర ♦ రదనంబులకు నోడి, ముత్తెంబులు తరంగ ♦ ములను డాఁగెఁ
గలకంఠకంఠుల ♦ కలరవంబుల కోడి, కలకంఠములు కుహుం ♦ గముల డాఁగె
అంచయానల నడ ♦ యందంబులకు నోడి, యంచలు మానస ♦ మంద డాఁగె

తే॥ పూల పొన్నలు బంగరు ♦ పోకముడిని, విప్పినట్టి పగిదినుండ ♦ వెలఁదు లూఁగు
నుయ్యెలల గాలివలె నేగి♦యువకహృదయ, ములనుక్రాఁగించెఁ జలిగాలి♦ముసరివిసరి.

తే॥ సర్వసంగముల్ విడిచిన ♦ సాదులట్లు, కదలకుండు గ్రావంబుల ♦ కరణి సామ
జము లహోరాత్రములును వ ♦ ర్షమునఁ దడిసి, నిద్రలేక చలింపక ♦ నిలిచియుండె.

మ॥ చలిచేఁ గంపిలు హంసలెల్ల నుటజ ♦ స్థానంబులఁ గూఁమ వే
దులపై వ్రాలెఁ బ్లవంగికల్ గుహలలోఁ ♦ దూఁగెఁ బ్లవంగాళి ముం
దల నిల్చెఁ బుషిసత్తముల్ దరులఁబ్ర ♦ త్యాహార యోగస్థితిఁ
నిలుకం జెందిన మాడ్కి నెల్ల సుఖముల్ ♦ నీఁగంగ నవ్వేళలన్

లయగ్రా॥వీఁకజడి వట్టియెడ♦మీఁక కురియంగఁ బెనువాఁకలు కొలంకులుత♦టాకములు నిం
జోకగొని కామిను ల♦శోకమతి నాడమి వి♦తాకువడి తావులును ♦సోకువడకుండెఁ [డెఁ
ఆకసము నంటుకొను ♦ పోకతరులందు బలు ♦ తేఁకువను కట్టఁబడి ♦ టీకు గొనియుండఁ
శ్రీకర విలాసినులు♦చేకొనమి నుయ్యెలలు♦వాకమగు మంచెలును ♦మూఁకవడియుండెఁ

చ॥ మొగలి పొదళ్లమీఁదఁ గల ♦ మోహన దీపక పుష్పరాజి బం
దుగుల విధంబునం బలసి ♦ తోరముగా వెలయఁ బకోటముల్
తిగిచిన తెక్కలఁ ముడిచి ♦ దేహము చాపలమంద నూరికిఁ
మగలను పంపి దూపటిలు ♦ మానినులంబలె నొప్పె నయ్యెడఁ. ౪౭౬

సీ॥ పలుపలు వన్నెల ♦ జల విహాంగంబుల, స్వనము మృదంగ ని ♦ స్వనముగాఁగ
బహువిధ భృంగ రో ♦ వంబులు శాస్త్ర ప, ద్ధతి కొప్పు సరస గీ ♦ తములుగాఁగ

కేకుల నృత్యమ♦ నేక విధంబులై, డంబించు భరత నా ♦ ట్యంబుగాఁగ
నుఱుముల కులికి బె♦ దరు చూపులం జూచు,సారంగ తతులు ప్రే ♦ ఱుకులుగాఁగ

తే॥ వెలయు సుమ లతా వేష్టిత ♦ వేణితోడ, చిగురు టాకుల చేలంబు ♦ చిందులాడ
నలరు వనదేవతా సభా ♦ నిలయమందు,ముదము దీపించు వేడుకల్ ♦ పొదలుచుండె

చ॥ సకినెల మంచమందు సుమ ♦ శయ్యల ధూపపుఁ దావి క్రమ్మఁగా
సుకముగఁ దీఁగ కౌనుగల ♦ సుందరులెల్లరు చొక్కుచుండఁగా
వికచ జలేజ రాజీ జలి ♦ వెక్కసమంచుఁ దొలంగి తుమ్మెదల్
రకముగఁజొచ్చె గంధ తరు ♦ రంధ్రములక్ సుఖనిద్ర సేయఁగన్. ౪౮౧

ఉ॥ అంచలు కాణయాచియగు ♦ నంబుజ పుష్పములం ద్యజించి వృ
క్షాంచిత వాటీ జేరి కొమ ♦ లందు వసింపఁగఁ దాఁకఱులక్
జెంచులు సంచు నించి పర ♦ చించిన మంచెలఁ గప్పురక్రింముగన్
జెంచెత లంటసిల్ల నొగిఁ ♦ జేరరి వెచ్చని హాయి నిద్రకున్. ౪౮౨

ఉ॥ తీవలు ప్రక్కలం బలియ ♦ దీర్ఘములౌ పెను చెట్లక్రింద న
క్షావుల మేషబృందముల ♦ నారసి నిల్చిరి గొల్ల లొక్కెడన్
త్రోవలుగాని త్రోవలను ♦ దొంగలకై వడి నేగు నా పిశా
చావలి పండ్లు గిట్టుకొని ♦ యాఁకలిచేఁ గృశియించె నెల్లెడన్. ౪౮౩

ఉ॥ నింగిని క్రమ్ముగున ట్లడరి ♦ నీరద పంక్తులు బాణవృష్టి భా
తిం గొని యేఁపఁ దేనియల ♦ తెట్టెల పట్టులు ప్రేలు కోనలన్
సంగడిగా వసించు ససి ♦ చాలక డాఁగఁగ నొంటి యొంటి మా
తంగము లేగెఁ బర్వత ని ♦ తంబములం గల కందరాలికిన్. ౪౮౪

ఉ॥ దీటొకయింతలేని గుణ ♦ ధీరుఁడు రాముఁడు వర్ష వేళలోఁ
గాటుకకంటి తామరస ♦ గంధి సుహాసిని ధాత్రిజాతపై
మాటిన చింతతో సయిఁచు ♦ మార్గము గానక తన్ను చూచుచున్
మాటికి మాటి కూర్చుచుఁ గు ♦ మారిలి తమ్ముని గాంచి యిట్లనున్.

ఉ॥ పంకజగంధి జానకిని ♦ పాప విచారుఁడు రావణుం డొగిన్
లంకకుఁ గొంచుఁబోవుతటి ♦ లావటి సోలి పయోధిఁ గూలెనో?
సంకటమందుచున్ దనుజు ♦ సన్నిధి జీవములం ద్యజించెనో?
జంకి కృశించుచుం బ్రదుకఁ ♦ జాలెనో? యేగతి నోర్తుఁ దమ్ముఁడా!.౪౮౬

చ॥ అరి జన భీకరంబులగు ♦ నస్త్రము లిట్లు నిషంగమంద ని
ద్దుర,గొన దీర్ఘ పుష్ట దృఢ ♦ దోర్యుగళంబు కృశించి పోవ దు

ర్భరమగు దుఃఖ తాపమున ♦ ప్రాలుచు నుండుట నాకు నై జమై
పరఁగిన దీఁకె పోటునకు ♦ ప్రయ్యిక యున్నది ఓమ్మ్ర తమ్ముఁడా!.౪౮౭

ఉ॥ జీనువ లించు నీడములఁ ♦ జేరి మిడుంగురుఁబుర్వు వెల్గునఁ
జానుగ ధర్మచారిణుల ♦ సంగతి హాయిగ నిద్రసేయఁగా
నేనిటఁ దుంట పిల్తుఁడు ర ♦ తీశుఁడు పొంచుచు బాధముష్టిచే
సూనశరంబు లేయ మది ♦ స్రుక్కుచు స్రుక్కుచు నుంటి లక్ష్మణా! ౪౮౮

క॥ ఉఱుముల మెఱుముల గని పెలు, కుఱు సర్పముభంగిఁ గ్రుంగి ♦ కుందుచునుంటిఁ
నెఱపిన కార్యము లేమిని, పెఱపరులు న్నవ్వనుంటి ♦ విజ్ఞాననిధీ!. ౪౮౯

చ॥ ఉడుగక యిట్లె వాన పడు ♦ చుండిన-చోఁ దపియించి జీవముఁ
విడిచి దివంబు చేరుటయె ♦ నిక్కము; డైత్యుఁడు దొంగిలింపఁగాఁ
బడఁతిని గోలు పోవు నప ♦ వాదము రెండవ జన్మమె త్తినఁ
విడివడునో? తపోధనుల ♦ వృత్తినె వీడునో యే మొ? లక్ష్మణా!. ౪౯౦

తే॥ ఇచ్చటనె యుండి డైత్యుల ♦యిక్క డెలిసి, కొనఁగఁ జిరకాలమేగు నా ♦పనియెవలదు
విరహవహ్ని చేఁ గ్రాఁగి దా ♦ శరధి యీల్గె, ననుటయే నాకు గౌరవ♦మనుచుఁదోఁచె

మ॥ అలసీలాలక విభ్రమోష్ఠి గురు క ♦ ప్రాలాప వై దేహి ని
ర్మల భవ్యాత్మక సాహచర్య గుణ ధ ♦ ర్మశ్రీల మోదించు నే
నిలఁ దామ్రద్రవ వైఖరిం గురియు ప్రా ♦ వృట్కాల దుశ్శీకరం
బుల గాత్రం బెరియంగఁ దల్లడిలి ము ♦ ప్పుం బొందనయ్యెం గటా!.౪౯౪

మ॥ పురుషార్థంబుల పొంచె నీ గృహిణిగాఁ ♦బూఁబోణి వై దేహి భా
స్వసు సాన్నిధ్యము నం దొసంగితిఁ గృపం ♦ బాలించు కొమ్మన్న భూ
వరు సీరధ్వజు ధర్మ నిర్ణయము వి ♦ ధ్వంసంబు గావించు నీ
దురదృష్టాత్మున కున్నె సౌఖ్యముల పొం ♦ దుం దమ్ముఁడా! చెప్పుమా!

ఉ॥ ఊఁటల పల్కఁగా ననుజుఁ ♦ డుండ వియోగభరంబు నోర్చి వై
నూఁడ నేను సమ్మతిలి ♦ యుండఁగ జానకి యిందు వచ్చి నా
కూఁటగాఁ గసంబడునె? ♦ యుత్కట దుఃఖము నాసిరిల్ల నా
కూఁట గొల్పలేరు మఱి ♦ యొక్కరు దీనికి నంతమేదియో?. ౪౯౬

మ॥ శితభల్లంబుల బ్రహ్మలోకము మొదల్ ♦ చీకాకు గావించి సం
గత రోషంబున సర్వలోకముల వీఁ ♦ కం గూల్చి దిక్పాలక
ప్రతతిందొట్టి సుపర్వ రాజస నర ♦ వ్రాతంబులఁ మాడ్చి ని
రతి గావించుఁ గాక కాంచుఁగలనే ♦ కల్యాణి నా జానకిఁ?. ౪౯౭

మ॥ ఘనగర్జా సమ శింజినీకృతరవా ♦ క్రాంతాష్టదిజ్మండలా!
ఘన రోషంబుక నీ ప్రపంచ లయమున్ ♦ గావింప కిట్లుంట ధ
ర్మ నిబద్ధ స్థితిగాదె? దానవ సుర ♦ వ్రాతంబు లొక్కండయై
యనిలో నన్నెదిరించి నిల్వఁగలవే ♦ ప్రాణాలతో? లక్ష్మణా!. ౪౯౬

మ॥ అన సౌమిత్రి వచించు నార్య! కడత్రో ♦ యం బూని యున్నట్టి నా
ల్గు నెలల్ ఎోయె శరత్తు వచ్చినది ర ♦ క్షోనాథుఁ డెవ్వోట నీ
వనితారత్నముఁ దాఁచెనో? బలిముఖ ♦ వ్రాతంబు వే రోయఁగా
ననువౌ కాలము డాసె మానుమిఁక నీ ♦ యూరాటముల్ రాఘువా!ఁ ౪౯౭

లయగ్రా॥ క్షీరజలరాశిఁగని♦యూరకయ తెమ్మనిన,మాఱుపలుకాడుటకు ♦ నేరకయతానే
తేర రహినుండ వెర ♦ వార నటు లానయిడ, కోరిమిని మందరము♦నార భరియించెన్
వీరులగు వేల్పుల సు♦రారులను చేర్చికొని,♦వారకమథించియె చొ ♦కారమగు వెన్న
శ్రీరమణిఁ జెండె హరి ♦ ధారణిని కార్యములు, తేరకు ఫలింపవ్రువె♦తారపడకున్న

మ॥ తన సంకల్ప వికల్ప మాత్రమున భూ ♦ తశ్రేణితో లోకముల్
తనియంజేసి హరించు శక్తిగల ని ♦ త్య శ్రీనిభుం డెప్పుడున్
ఘనచక్రాదులఁ బూనియే దనుజులం ♦ గారించి లోకత్రయం
బును రక్షించుచునున్న వాఁ డిదిగదా ♦ ముఖ్యంబు మాన్యాలికిన్ ౪౯౯

చ॥ త్రిపురములన్ దహింప మదిఁ ♦ దేకువఁ జేసిన శూలి యోచనల్
తపము నుదాత్త యత్నము ను ♦ దంచిత యానముఁ దక్కు దివ్యమా
నుపకరణంబులున్ విసఁగ ♦ నూహ మొనర్ప మతింప శక్యమే?
తపనకులాగ్రగణ్య! ఘన ♦ ధర్మ శరణ్య! తలంచి చూడుమా. ౫౦౦

తే॥ పలు తెఱంగులఁ బలుమఱు♦ప్రాణహితులఁ, తోడ నాలోచనముచేసి♦తోడుగొనుచుఁ
బోవఁదగు నదనునఁ బోయి ♦ పోరొనర్ప, జయము చేకుఱు ననుటకు ♦ శంక లేల?

చ॥ నిలువర మొందఁగా ధరణి ♦ నిర్మల ధర్మము నిల్పఁబూని రా
కలిమిఁ ద్యజించి కానఁ గడ ♦ గండ్లు గడించిన నీకుఁగాక యీ
పలువలు రేయిద్రిమ్మరులు ♦ పాపహితాత్ములు క్రూరచేష్టలే
చెలువని యెంచినట్టి దృఢ ♦ చిత్తులు వారికిఁ గీర్తి యబ్బునే? ౫౦౩

ఉ॥ పావని ధాత్రిపుత్రి పతి ♦ భామలు భామలనొంద సౌఖ్యమో
దావలి నొందు; సీకుఁ గల ♦ యూఱడి యూఱడివోవు; నిచ్చలుఁ
దేవ మునీంద్ర సంతతి స ♦ దింబది సారులు వేఁడ వారి ర
హస్యవిధి నిర్వహించు మన ♦ కా యపవాదులు? రాజవల్లభా! ౫౦౬

ఉ॥ తమ్ముఁ డిటుల్ వచింప నవి ♦ తథ్యముగా మది నిశ్చయించి శౌం
తమ్ము వహించె వర్షఋతు ♦ దర్పను తగ్గె శరన్మహంబు మొ ♦
త్తమ్ముగ లేచె నోజగొని ♦ ధారణి వంశ పరంపరాత్తవి
త్తమ్ముగుఁ గాదె? స్త్రీలకు స్వ ♦ తంత్ర దశల్ గలవే జగంబునన్? ౪౦౪

శరత్కాల వర్ణనము

ఉ॥ కొంకొక యించుకంత మదిఁ ♦ గూర్పక యర్థుల కిచ్చియిచ్చి కూ
లంకష లట్లు రిక్తత న ♦ లంగెడు-చో నొక యర్థి రాఁగ ల
జ్జా కురితానసంబు తెల ♦ యైన హిఅంగునఁ గాలమేఘముల్
బింకము దక్కి- ఘూోషములు ♦ వీగఁగ వెల్లన యయ్యె నయ్యెడన్ ౪౦౫

ఉ॥ మేదిని మేలుకీ ళ్లధిగ ♦ మింపఁగఁ దెల్పు శ్రుతుల్ పఠించి క
ర్మాసుల పద్ధతుల్ తగు ఫ ♦ లావళి శీలన చేసిచేసి జ్ఞా
నోదయ మొంచునంత నడి ♦ యొందు నవిద్యవిధిన్ శరత్సమా
సాదనవేళ నంధతమ ♦ సంబు పలాయన మొందె మబ్బుతోన్. ౪౦౬

శా॥ వీరశ్రేష్ఠు లొనర్చుచుండిన సమి ♦ ద్ధ్వాత్తంబు శాంతించుచో
భేరీ ధ్వానములంబలెన్ జలద గం ♦ భీర ధ్వనుల్ శాంతిలెన్
నారాచంబులఁబోలె దుంపురుల వి ♦ స్ఫాణంబులున్ శాంతిలెన్
నారాజీ లయ్యెఁదు దాఁగినక్రియన్ ♦ జాటొందె శంపా లతల్. ౪౦౭

తే॥ గిరుల చటీయల దరులఁ గొ ♦ ప్పరములందు, వట్టులొడ్డిన సెలయేళ్లు ♦ వట్టిపోయె
నత్తటిం గొండ లుత్తరీ ♦ యంబు సంత, రీయముం గట్టిపోడిన ♦ రీతిఁ గ్రాలె. ౪౦౮

తే॥ జలదములు పర్వతోపరి ♦ తలములందు, వ్రాలి కుదియ నాకసమునఁ ♦ గ్రమ్మినమగుచు
న్యాయపథమునఁ గూర్చిన ♦ న్మార్గవృత్తి, వ్యయముచేయు ఘనుని కల్మి ♦ వలెవెలింగె

మ॥ మద మాతంగ సమూహములో బెరయు సా ♦ మ్యంబంది జీమూతముల్
చదలం దెల్లెడఁ గ్రమ్మియుండి తెర వ ♦ స్త్రం బూడ్చు విన్నాణమై
యొదుఁగంబాఱఁగ నర్కకీ వదన బిం ♦ బోన్మేషముంబోలె నొ
ప్పిదమై వెల్వడి వెల్గెఁ జంద్రుఁడు నభో ♦ వీథిన్ మహోల్లాసుఁడై. ౪౧౦

చ॥ పసిమి కడాని రంగుగల ♦ వాలుగకంటుల గబ్బిగుబ్బలన్
ససిగ నలంది తెమ్మగొను ♦ చందన పంకము లాతిపోవఁగా
శ్వాసనుఁడు పుష్పితా తతుల ♦ పైఁబడి నీరములాడి నెండియన్
మిసికినఁ దాఁకుడొందునని ♦ మెల్లన మెల్లన వీచె హాయిగన్ ౪౧౧

తే॥ దాశరథి చింత దొలఁగింపఁ ♦ దగినయదను, దొరకె మేమును జనకజ ♦ సరయనేగు
వారమని పోవుక్రియ దివి ♦ బారుగట్టి, నలువతేజీలు నల్ల వలం ♦ కులకుఁ బాఱె

కవిరాజు॥ చెలువుల సీకము సాధుతపస్వుల ♦ చిత్తములంబలె నిర్మలమై
పరఁగెను తూలముపై నిడుమా యని ♦ పల్కిన మాత్రనఁ బొక్కులు ని
బ్బరముగ లేచెడు లే యడుగుల్ గల ♦ పాయపుఁ జెల్వల కాటుకరం
గొరసెడు కన్నుల కై వడి నందలి - యుల్చలు మిక్కిలి మిట్టిపడ్డ ౫౦౩

చ॥ ముదిరిన పంకజంబు లొక ♦ మూలకు వ్రాలి చిరాకు నొంది యొ
ప్పిదము తొలంగు కామినుల ♦ పేద మొగంబులఁ బోలియుండె న
ల్లఁదనము నొందు పూవులఁ జె ♦ లంగి వెలింగెడి నీరుపిప్పలుల్
చిదియఁగఁ బీల్చఁగా వెలయు - చెల్వల యోష్ఠము లోలె రాజిలెన్ ౫౧౮

సీ॥ పిన్న బాలకు లొజ్జ - సన్నిధి నాతని, బెత్తంబునకు లొంగి - భీతితోడఁ
బలువిధంబులు గల - పాఠముల్ గొంతెత్తి, యఱచుచు నుండెడి- తెఱఁగుదోఁప
వర్షర్తువనయందు ♦పరిపరి తెరువుల, బెక బెక లాడెడు ♦ భేకనికర
మా శరత్సమయాన ♦ నంతటఁ దమతమ, కలకలంబులు మాని ♦ పలుకకుండె

తే॥ తమ వచోన్నె పుణికి♦గౌర♦వమును ఫలము, గొఱలకుండు సదస్సుల♦గ్రుక్కఁ్రమిక్కఁ
మనక మానమే భూషణ ♦ మనుచునుండు,చతురులగు బుద్ధిమంతుల ♦ చందమమర

తే॥ వాన వెలిసిన యంతట ♦ బర్హ్ములను, ముడుచుకొని విసుగున దుఃఖ ♦మును భజించి
నెమలి గుంపు లెల్లడ ధర ♦ ణీకుమారి, చందమునఁ జింతతోఁగూడి ♦ కుందుచుండె

చ॥ జలనిధి వీచికా కరము ♦ చాఁచి జలంబను వల్వ నీడ్చి ప
త్నులఁ గవఁ గూడ లాగికొను ♦ తోయమునఁ గనుపట్టు; వాహినుల్
పొలుపుగ భర్తతోఁ గలిసి ♦ పూర్ణసుఖంబులఁ దేలి మోదముం
దెలుపఁగ నవ్వెనో యనఁగఁ ♦ దేలెను ముత్తెము లంతటంతటన్. ౫౧౭

చ॥ ఎఱయికచేఁ బడంతుక ల ♦ హీన మనోహర వర్ణమొందు న
వ్వీడువున నద్వితుల్ వెనెడు ♦ భక్తులపోలికఁ బోఁకక్రమ్మాఁకులం
దడరి రహించునట్టి గెల ♦ లద్భుత రీతిగఁ బ్రేఁడి వన్నియం
బడసెఁ గ్రమంబుగా జనుల ♦ భావన హెచ్చగుఁ గై వడిన్ వడిన్. ౫౧౮

తే॥ చాలకాలంబు నీటనే ♦ గ్రాలుచుంటఁ, జలికి నోర్వక లేయెండ ♦ చిలుకుఁట్లు
తటములం జేరి సుఖముగాఁ♦దనిసి కూర్కె, సక్ర సంఘంబు లందము ♦ వక్రగతుల.

తే॥ కొనరి మాటాడు చిలుకల ♦ కొమరు గలిగి, నీలయు తోట్లను నలకల♦పొంపుగలిగి
తలిరు టాకుల చేల యం ♦ దంబు గలిగి, తను లతాంగుల కై వడిఁ♦దనరె లతలు. ౫౨౦

తే॥ తనువులన కుద్భసించు మ♦త్స్యములు స్త్రీల,పలువరుసతోడ సామ్యంబు♦పడయకునికి
వారిమోములఁ గన నాన ♦ వాటి యడుగు, లోన మునిఁగె నాశుక్తులు ♦ కానరావు.

తే॥ పద్మలతలు వర్ధిల్ల నాపత్త్రములను, మఱుఁగుగొని లోభులంబోలె మఱుఁగువడఁగ
ద్వారముల మూసికొని లోనఁ జేరుకొనియెఁ, గర్కటులు కర్కటులతోఁ గలసిమెలసి

ఆ. కిష్కింధా పటలము. (౧౩౯)

ఉ॥ వెన్నెలకాలముం జనఁగ వీరుఁడు రాముఁడు తమ్ము లక్ష్మణున్
గ్రన్ననఁ జూచుచున్ గడువు కాలము మీఱియు నింత నిద్రమై
కన్ను దలంపఁ డియ్యెడకు - నర్మిలిరాఁడు కపీంద్రుఁ డేమి యీ
మన్ననఁ? యేమిగాఁ దలఁచె మానసమందు మదించి? తమ్ముఁడా!

ఉ॥ పొందఁ గడిందియైన కపి భూస్థలి నీ పగిదిన్ సుఖంబుగాఁ
బొందియు గౌరవంబు దల పోయఁడు శీలము జార్చె ధర్మమున్
డెందమునన్ గణింపఁడు ప టిష్ఠతఁ జేసిన మేలు నెంచ కి
ట్లొందిన నొందుఁగాక కని యున్ మసి విక్రమ మింత యేఁచఁడో?. ౪-౩౪

ఉ॥ రాజ్యసుఖంబులన్ మగఁగి రాఁడు కృతఘ్నుఁడు సాహ్యసంబున
ప్రాజ్యముగాఁ దలంచె జన పాళికి ధర్మము సత్య మెల్లెడన్
భాజ్యముగాఁగనుండ నది పాసిన పాపిని ధాత్రిఁ గూల్చుటల్
ద్వాజ్యముగాదు వానిహృద యస్థిర నిశ్చయమున్ గ్రహింపుమా. ౪-౩౫

శా॥ ఉగ్రక్రూరులఁ సంహరించి ధర ధ రోగ్భారణం జల్పఁ బ్ర
త్యగ్రస్ఫీత నిశాత సాయక నికా యం బుండె; దుర్వారుఁడై
వ్యగ్రుండై మనచెంతనే కలఁడు ప్రే తాధీశ్వరుం డింకనో
సుగ్రీవా! మిముఁచంపుశక్తి కలదం చు బల్కుమా ధీరతన్. ౪-౩౬

తే॥ విసముఁబోలు క్రూరులఁ జంప వోసఁగుగాదు, పుట్టుక వచ్చిపుడమికలఁ బోవుననుట
యైమలో లేని దేఁబది యంచురాద, యనఁగ నన్న సుగ్రీవున కానఁ బలుకు ౪-౩౭

శా॥ మీ కిష్కింధయు మీప్రజా సుఖములున్ మీపాలనా పద్ధతుల్
మీ కల్యాణులు మీరు బంధువులతో మేలొందఁగా నెంచుచో
నే కైలాటము లేక రండు కృత మూ హింపుండు రారేని నా
యీ కోదండ విముక్త ఘోర శర వ హ్నిధ్మాబులై చూవుఁడీ. ౪-౩౮

మ॥ మనకంకెక బలవంతులైన విభులన్ మాతాకుగాఁ గాంచ నె
న్నిన ముల్లోకములన్ బలాఢ్యు లెచటన్ నీకన్న లేరన్న వ
క్కణయన్ వారికి నాటునట్లు దెలుపం గాఁ గోరెదన్ వైళమే
చని యాపేరుల యూహ మెట్టిదియొ లె స్సంగాంచి చర్చింపుమా. ౪-౩౯

చ॥ మఱియొకమాట తోట్టల్లి - మన్నన నీతులు సెప్పి యవ్విధుల్
తెలుపిని గూర్పకున్న వడిఁ ద్రైకొన్నఁ జూడకు వారి భావముల్

నెఱవుగ నాకుఁ జెల్వమని ♦ నీరజనేత్రుఁడు కీర్తిభూషణుం
డుఱవుగ నాడి తమ్ముని స ♦ మున్నత పద్ధతి వీడుకొల్పఁగన్. ౪౩౦

ఉ॥ ఔదలఁబూని యన్నసలు ♦ కాదట మ్రొక్కి యతండు వేదనా
సాదిత వేగుఁడై తన వి ♦ శాల భుజంబున విల్లు నమ్ముయ
శ్రీద నిషంగముం జెలఁగఁ ♦ జిత్తమునం దన యన్న పాదముల్
మోదిల నుంచి తాఁ బయన ♦ ముం బొనరించె మహోగ్ర శీఘ్రుఁడై

శా॥ రామాజ్ఞంగొని లక్ష్మణుండు సుకుమా ♦ రశ్రేష్ఠుఁడేయయ్యు దు
ర్భీమ ప్రోత్థిత వేగుఁడై మునుపు సు ♦ గ్రీవుండు కొంపోవు సీ
మామార్గంబును వీడి యెట్టయెదురౌ - ♦ మ్లాఁకుల్ ధరిత్రీధర
స్తోమంబుల్ పొడిగాఁగ ద్రొక్కి నొక క్రొం ♦ దోవన్ విస్మయింపుచున్.

తే॥ అంఘ్రిఘట్టనచే మేరు ♦ వంత లోఁతు, పర్వతంబులు భూమియుఁ ♦ బల్లు వడియె
నిలను భరియించు దర్వీక ♦ రేంద్రుఁ డపుడు, కన్నులకుఁ బరీక్షింపంగఁ ♦ గానఁబడఁగ.

తే॥ అమితవిక్రముఁడగువాలి ♦ యనుజుఁగూర్చి, యరుగు మనుకులతిలకుని ♦ యనుఁగుఁ
వేగ మరయ నొప్పెను సాల ♦ భేదనంబు, సేయఁబోయిన శ్రీరామ ♦ సాయకమన [దమ్ము

మ॥ ఒకదిజ్ఞానము శౌబకమ్మ్ర చనఁగా ♦ నూర్పుచ్చుటం గాంచి వే
ఱొక దిజ్ఞానము తోడితేనరయ వే ♦ గోద్యుక్తమై యేగు తో
పికతో లక్ష్మణుఁ డేగుచుండెఁ గృతమ్ ♦ వే జార్చు సుగ్రీవు చి
ట్టకమ్ రాముని మ్రోఁది భక్తియును నె ♦ ట్టం దన్ను బిట్టార్పఁగన్. ౪౩౪

తే॥ పూర్వగిరినుండి పశ్చిమ ♦ భూధ్రమునకుఁ, బరము నాజ్ఞ చేఁ జను భానుఁ ♦ భంగి నార్యు
నాజ్ఞ సౌమిత్రి ఋశ్యమూ ♦ కాద్రి నుండి, కేశవరుఁ డుండు కిష్కింధ ♦ గిరికి నేగె

తే॥ రాముఁనుండివెల్వడు బాణ ♦ రాజ మనఁగ, వడిగఋశ్యమూకమునుండి ♦ ప్లవగ గిరికి
నేగులక్ష్మణుఁడొప్పె మృ ♦ గేంద్ర మొండు, కొండ కొండకు లంఘించు ♦ కొమరు దోఁప

తే॥ ఇట్లు కోపంబుతో వచ్చు ♦ నినకులేశుఁ, గాంచి ప్లవగులు కాలుని ♦ గన్న పగిది
గడగడ వడంకి యంగదుఁ ♦ గాంచి రాము, తమ్ముఁ డరుదెంచె నుగ్ర ♦ విధాననమున

ఉ॥ పౌరుషవంతుఁడైన రఘు ♦ వర్యుని తమ్ముని రాకకుం గతం
బారయ డాసి డాయక ము ♦ ఖ్యాబ్జ విలక్షణ మూహసేసి ప్రా
గ్భార లఘుప్రకారుఁడయి ♦ పాఱి పితృవ్య గృహంబు చొచ్చి యం
దార వినూత్న భోగముల ♦ నందు కపీశ్వరుఁ గాంచె గ్రక్కునన్. ౪౩౯

మ॥ నల నిర్మాణ వినూత్న భాస్వదుర ♦ త్నస్ఫీత హిమ్య త్ప్రభా
స్ఖలన భ్రాంత సురాటతారమగు నా ♦ సౌధాగ్ర భాగంబునన్

గలిత ప్రస్తరమందు తొయ్యలులు రా ♦ కాచంద్రబింబాననల్
లలిఁ బొదంబుల నొత్త నిద్రగొను హే♦ లాలోల సోన్మత్తున్క. 1130

శా॥ సుజ్ఞానాఢ్యులు రామలక్ష్మణులు సం ♦ శుద్ధాత్ము లీయంగఁ దా
నాజ్ఞాచక్రముతోడ నాసవము నిం ♦ పారంగ నేఁచుటన్
బ్రాజత్వంబు దొఱంగువాని విలస ♦ ద్భవ్య ప్రభారాశి స
ర్వజ్ఞ గ్రావము మేరు భూధర గుహా ♦ బన్నుండె నా నొప్పుచున్. 1131

మ॥ లలితామోదక పాటలీ వకుళ క ♦ ల్హారాబ్జ సంఘంబులన్
విలసచ్చందన చర్చలన్ గచభరా ♦ విర్భూత గంధంబులన్
లలనాచ్ఛాంగ విశేష వాసనలఁదా ♦ లఁకించి యామోదియై
నలువొందం దిరుగాడు గంధవహు నా ♦ నందించు నిద్రాలసున్. 1132

మ॥ మధురాలాపలు విద్రుమాధరలు భా ♦ మారత్నముల్ సేయు న
మ్మధురాలాపములన్ ఫలోష్ఠ సుధలన్ ♦ మందస్మిత జ్యోత్స్నలన్
మధువుం ద్రావి వికారచేష్టలను కా ♦ మంబున్ మదంబున్ మనో
మథనంబున్ గురునిద్ర విస్మృతి యస - న్మాంద్యంబు గొన్నాతనిన్. 1133

ఉ॥ కుండల హార సన్ముకుట ♦ కూట మరీచులు తెల్లమేనిపై
నిండుటచే దినేశ్వర వి ♦ నిర్మల దీధితి పుంజముల్ మహో
ద్దండతఁ బర్వ రాజిలు నొ ♦ దార మహీధర చక్రవర్తి నా
నుండెడువాని నిద్రగొని ♦ యుండెడు వానిఁ బ్లవంగ వల్లభున్. 1134

తే॥ కాంచి తారాసుతుఁడు సమీపించి కేలు,దోయి శిరమునఁ గీలించి♦ తొడరి మేలు
కొలుప యోచించి హితవాక్య♦ములు శ్రవములఁ, బడఁగ గంభీరరవమునఁ- బలికె నిట్లు

మ॥ ఉరుకోపంబు మొగంబునం దెలియ న- త్యుగ్రాత్ముఁడై లక్ష్మణుం
డరుదెంచెఁ రభసాతిరేకమున బ్ర - హ్మాండంబె యూఁగాడఁగాఁ
జరుపంబగ్గది యేది? నీదగు నభీ - ష్టంబిప్డు తెల్లంబుగా
నరయం గోరుచునున్నవారు కపు ల - త్యంతంబు విభ్రాంతులై 1135

మ॥ కటి లేకొప్పెడు రాజ్యసంపద బలా - త్కారంబుగా లోఁపఁగాఁ
గొఱలేకుండ సురాసవంబులు మతిం - గుంచింపఁగా దేహముల్
మఱచెఁ మాటయు స్నేహముల్ మఱచె నే - మంబొప్పఁ దారాసుతుం
డుఱిదిం దెల్పిన వాక్యముల్ వినఁగలే - కుండెఁ గపీంద్రుం డటన్. 1136

మ॥ కలభంబుల్ హరిపోతముం జెనయు నా ♦ కస్వామి పౌత్రుండు గాఁ
గల కార్యంబిట నెంత మొత్తమయిడినం ♦ గాదంచుఁ దత్తద్భటుల్

లలితాచ్ఛ ప్రతిభాధ్యుఁడుం గపికులా ♦ లంకాకుఁడౌ మారుతిం
గలియంగా నగునంచుఁ గ్రమ్మఱిలె వే ♦ గసూచ్ఛ్రి శోభిల్లఁగన్. ౪౪౮

ఆ॥ హనుమతోడఁ గలిసి ♦ యతనిఁబోలిన కపి, వరులఁ గలిసి మరలి ♦ బయలుదేఱి
తల్లి తార యున్న ♦ తత భర్మగేహంబు, చొచ్చె నామెవలనఁ ♦ జొప్పరయ. ౪౪౯

తే॥ చేరి జరిగిన వృత్తాంత ♦ మూరఁ దెలిపి, భావి కర్తవ్య మేమని ♦ ప్రశ్న సేయఁ
జెడుగుసేసి తప్పికొనఁగఁ ♦ గడఁగినారు,తప్పి బ్రతుకుట గలడె కృ♦తఘ్నులకును. ౪౫౦

ఉ॥ సేనలఁ గూర్చుకొంచుఁ దను ♦ చేరఁగ రండని మీకు జానకీ
జాని వచించు నాగడువు ♦ జూర్చిన నాయువు జాఱు సంచు ము
న్నే నయమారఁ బల్వితి బ ♦ యిం దగినట్టులె విస్మరించుచున్
గాని పథంబుఁ ద్రొక్కితిరి ♦ కాఁగల దేమిఁకఁ గీడు తక్కఁగన్. ౪౫౧

ఉ॥ వాలి కడింది యాయువు న ♦ వారణరీతి జముఁడు కైకొనన్
గోల నొకండు తాఁబఱపి ♦ కోరిన రాజ్య విభూతి నిచ్చు నా
భీలగుణుండు రాఘవుఁ డు ♦ పేక్ష యొనర్పఁగఁ దగ్గవాఁడఁటే!
మేలును విస్మరించుటలు ♦ మీకె తగుం బలు మాట లేటికిన్? ౪౫౨

చ॥ తన సహధర్మచారిణి ను ♦ దారుఁడు రాముఁడు పాసి కానలన్
ఘనతర చింతఁగుంది తన ♦ కాయముపై విసుగొందుచుండ మీ
రనువుగ భార్యలం గలిసి ♦ యాదట వోవని భోగసంపదల్
గొని పరిమత్తతన్ వికృత ♦ ఘూర్ణ మనస్కుల ర్హతి రేమనన్. ౪౫౩

ఉ॥ తప్పితి రాడి మిక్కిలి కృ ♦ తఘ్నులరై తిరి పాప ప్రంజముల్
గుప్పునఁ జుట్టి బుద్ధులును ♦ కూడని త్రోవలఁ బట్టుఁ జేయఁగా
నిప్పు డొకండు గల్గునె? మ ♦ హీంద్రులతో ననిసేయ నెంచుచోఁ
దప్పక చచ్చువారలని ♦ తార కటూక్తుల మందలింపఁగన్. ౪౫౪

ఉ॥ కోతులు పాఱి గుంప్రగొని ♦ కోట కవాటము మూసి ప్రస్తర
వ్రాతము వృక్షజాలముఁ గ ♦ వాట బలంబుగఁ బేర్చి మించి తా
నీతలి కేగుదెంచిన స ♦ హింపక మర్దనసేయ వృక్ష సం
జాతము గుండ్లు గుట్టలు న ♦ సంబునఁ దాలిచి పొంచి నిల్వఁగన్. ౪౫౫

ఉ॥ వానరు లాకవాటమును ♦ బంధనసేయుటగాంచి లక్ష్మణుం
డీనియతుల్ స్వరక్షణ వ ♦ హించుటకా? యని కోప సంచల
న్మానసుఁడై యలంతిగను ♦ నవ్వ యలక్ష్యము చేసి లక్ష్మికిం
జానకమైన పూత పద ♦ తామరసంబునఁ ద్రోవఁ దాఁపఁగన్. ౪౫౬

ఉ॥ అంతటఁ గోట వాకిలియు ♦ నానికఁ బేర్చిన తూలు ఱప్పులుఁ
సంతనయైన గోడలును ♦ చయ్యన గూలెఁ బ్లవంగరాజి దా
వంతపడంగ లక్ష్మణుని ♦ పావన పాదము సోఁకి ఘోర దు
ర్దాంత పురాఘ పుంజములు ♦ తాటి సమూలము గూలుకై వడిఁ. ౪౫౩

చ॥ బలమగు కోట వాకిలియుఁ ♦ బ్రహస్తర కుడ్యము లయ్యలంగముల్
సులభముగా రుటంబు చెడి ♦ క్షోభముఁ గూర్చుచు దిక్కుదిక్కులఁ
మలయఁగఁ గాంచి వానర స ♦ మూజసు భీతిని తల్లడిల్లుచుఁ
దొలఁగి చనెఁ సరాలు మని ♦ దూరముగాఁ దమ జీవరక్షకై. ౪౫౪

చ॥ మెఱపును మబ్బు లేక తల ♦ మీఱిన హ్రాదినివోలె లక్ష్మణ
స్ఫురదురు పాదతాడనము ♦ సోఁక నలంగిన కోటగోడ లో
త్తోరవుగఁ గూలఁ గ్రిందఁగల ♦ యోఘుల తోమ్ములు మస్తకంబులుఁ
బరిపరియై యడంగఁ గని ♦ పాఱిరి తక్కినవారు భీతియై. ౪౫౫

చ॥ తేలుపఁ గడింది యైన పెను ♦ దెప్పరమందిన వానరావళుల్
కలఁగి కకావికం బఱచి ♦ కాతియఁ గేకలువెట్టఁ బట్టముఁ
జెలువుగ మందరాచలము ♦ చిల్కిన యత్తతి నార్భటించుచుఁ
జలచరరాశితోఁ గలఁగు ♦ సాగరముంబలె బిట్టు ఘూర్ణిలెఁ. ౪౫౬

ఉ॥ ఈగతివానరుల్ కలఁగి ♦ యిచ్చ తెఱుంగునఁ బాఱి తత్పురిఁ
నీఁగి సమీప పర్వత వ ♦ నీకుహరాంతర భూములఁ వడిఁ
డాఁగఁబురంబు దట్టముగ ♦ డంబుగఁ బుంపిన భంబు బృందముఁ
నీఁగు నభంబు నా పొగసు ♦ నీఁగి బిసోరన నుండె నత్తఱిఁ. ౪౫౭

ఉ॥ అంతట రాము నానతియె ♦ యాకృతి గొన్న విధాన నూర్మిళా
కాంతుఁడు రాజవీథిఁ ది ♦ గాలుఁగ జొచ్చుట చూచి తారతో
మంతన మాడుచున్న కపి ♦ మంత్రులదే యదె వచ్చె వచ్చె వీ
థ్యంతరముం భజించె నీక ♦ నయ్యెడి దేమని కేక వెట్టఁగఁ. ౪౫౮

ఉ॥ అయ్యెడ నంజనేతనయుఁ ♦ డంగద మాతను గాంచి తల్లి! యీ
యయ్య మనంబు సూనమున ♦ కన్నను కోమలమౌను గాన వెఁ
దియ్యక నీవ యేగి యరు ♦ దెంచెదు వాకిట నిల్డగింపుమా
యియ్యెడ చేయఁదగ్గ పని ♦ యివ్వలికిం గనుపించి చూడఁడుఁ. ౪౫౯

చ॥ అనవుడుఁ దార యిట్లనుఁ ♦ నంతటి భీతి యదేల? యేనె యీ
తనిఁ గని మాటలాడి బెడి ♦ దంబగు కోప మడఁగఁజేసెదన్

జనుఁడన వారు దవ్వులకు ♦ జ్రుమ్మున నేగిరి పుష్పవేణులౌ
వనితలు చుట్టిరా నరిగె ♦ వారక తార యుదార ధీరతన్. ౪౬౮

చ॥ మదగజ సన్నిభుండయిన ♦ మాన్యుఁడు లక్ష్మణుఁడంతఁ గీశ రా
ట్పదవిని చొచ్చి యంతిపురి ♦ బంగరు వాకిలిఁ జేరఁ బోవ ష
ట్పదముల లాగు నై జమగు ♦ బంధుర వాసన గల్గుపెన్నెఱుల్
పొదలు వరాంగనా మణి ప్ర ♦ ఫుల్ల జలేజ దళాక్షి తారయున్. ౪౬౯

ఉ॥ కాంచిన వారి దిట్టముగఁ ♦ గట్టఁగఁ జాలిన దేహకాంతియుం
బ్రాంచిత చంద్రికా నిభ ద ♦ రస్మితమున్ మఱి కల్గు లేఁతనం
గాంచిన కౌను లేఁగొమరు ♦ గన్న చనుల్ గరువంపు నెన్నడల్
మించిన కన్యకల్ బలసి ♦ మేవడి రాఁ జనె వాలి దారయున్. ౪౭౦

సీ॥ మేనఁదాల్చిన మేటి ♦ మిసిమిపాఁతెడు నగల్, విల్లు నమ్ముల వలె ♦ వెలుఁగుచుండ
కాలియఁదియలును ♦ కౌను మేఖలలును, జేజే నినాదముల్ ♦ సేయుచుండ
పలుపలు తెఱఁగుల ♦ వంగిన ముంగురు, లరిది మొక్కొంబుల ♦ ట్లందగింప
గజ్జెల రవములు ♦ ఘన భేరి ప్రణోతగఁ, బిఱుఁదులు మెఱవడి ♦ యరదములుగ
తే॥ బొమలువిండ్లుగఁగన్నుల ♦ మ్ములుగనమరి, యౌవతంబను సైన్యము ♦ య్యనఘునలమఁ,
గిసుక వదలి మోమును వంచు ♦ కొనుటెకాక, వారిఁ దేఱిచూడఁగనర ♦ వాయిగొనియె.

చ॥ మొగమును వాంచి కార్ముకము ♦ భూస్థలి నూని సుమిత్రసూతి యా
తగవున నత్తగార్ల పెను ♦ దండున నిల్చిన క్రొత్త యల్లుఁడ
పగిదిని కొంకునొంది నిలు ♦ వం బరిశుద్ధ మయాత్మ తార కో
డిగములు లేని సిగ్గును గ ♦ డించుచు లక్ష్మణుఁ గాంచి యిట్లనున్. ౪౭౫

ఉ॥ వీరకుమార! నిష్ఠమెయి ♦ వేయి సమల్ తప మాచరించిన
మీరలు మమ్ముబోఁటి గృహ ♦ మేధుల యిండ్లకు వత్తురేమి? మీ
శ్రీరమణీయ పాద సర ♦ సీరుహముల్ వహియించి మాగృహం
బారఁ బవిత్రమయ్యెఁ బురు ♦ షార్థము లెల్ల లభించె మాకిటన్. ౪౭౯

ఉ॥ సీమహితోగ్రమూర్తిఁ గని ♦ నిల్వక కోఁతులు భీతిచేత ది
క్కొమొగమయ్యె నీకడఁక ♦ కారణ మారయలేము తెల్పవే
రామపదాంబుజంబు లను ♦ రక్తి సతంబు భజించు సీవ యా
స్వామిని యొంటిమై విడిచి ♦ వచ్చితివేల? కుమారసత్తమా! ౪౮౦

శా॥ సంగీతంబునకంకె నింపయిన వా ♦ చాస్ఫూర్తిచేఁ దార స
ర్వాంగీణ ప్రశమంబు గూర్చు పగిదిన్ ♦ వాంఛింప సామిత్రి సా

రంగాంకుండు దినంబునఁ బికలుఁడౌ ♦ రాణఁ వెలుంగారు తా
రంగాంచంగ వెసఁ సుమిత్ర మదికిఁ ♦ రా నొందెఁ బెందుఃఖముఁ.౫౭౧

ఉ॥ మంగళసూత్రమూడ్చి కుసు ♦ మంబులఁ దాల్పక రత్నభూషిత
స్వాంగము వెల్తినొందఁ గల ♦ పంబు లలందుట మాని యున్న తా
రాంగన వాలకంబు గని ♦ యత్తఱిఁ దల్లుల యిట్టి దుస్థితుల్
చంగునఁ జిత్తముం దగుల ♦ జాలిని కన్నుల నించె నశ్రువుల్. ౫౭౨

చ॥ ఇటువలెఁ దల్లు లిద్ధఱును ♦ హీనదశఁ భజియించియుందు ర
క్కట! యని జాలిఁదూలి కలఁ ♦ కం గొని యేమియుఁ దోఁచకుండి సం
కటపడి ప్రశ్నసేయ నోడి ♦ కంబున నుత్తర మీయకుంట యొ
క్కటఁ దగుధర్మ సంగతము ♦ గాదని తారను గాంచి యిట్లనున్. ౫౭౩

చ॥ రవిజుఁడు మన్ను తాను దన ♦ రాణువతో ధరణీతనూజ నీ
భువి సకలంబు రోసి సతి ♦ పోబడి తెల్పెద నంచుఁజెప్పి తా
నవలను రాని కారణము ♦ నారసి రమ్మని పంపు జానకీ
ధవుని యనుజ్ఞ వచ్చితిని ♦ దాని నిజస్థితి దెల్పుమా యనన్. ౫౭౪

తార లక్ష్మణుని సమాధానపఱచుట.

ఉ॥ పిన్నలు తప్పానర్చు తఱిఁ ♦ బెద్దలు సైరణ సేయుటొప్పు మీ
కన్నను మిన్న లేరు కని ♦ కావ? దినేంద్రసుతుండు దూతలం
బన్నుగ వేఱువేఱుగను ♦ పంపె భువింగల యెల్ల సేనలఁ
గన్ననఁ దేర వారలకుఁ ♦ గాచెను గాక కడంక మానెనే? ౫౭౫

ఉ॥ కోఁతుల గుంపుఁ దెచ్చుటకుఁ ♦ గోట్లకొలందిగ దూతలేగి రా
దూతలు రాఁగలట్టి తటి ♦ దూరములేదు భవత్పదాంబుజ
ధ్యాతలఁ గాచు కార్యమునఁ ♦ దల్లిని బోలిన మీరు పూర్ణ వి
ఖ్యాత యశుల్ సహింపఁదగు ♦ నట్లు సహించుఁ గొప్ప ధర్మమా. ౫౭౬

ఉ॥ తప్పులు సేయకుండు నెడ ♦ దండన కర్హులు గల్గ రీభువిఁ
దప్పులు లేనివారి యెదఁ ♦ దన్నుటకంటెను తప్పసైఁచుటల్
గొప్ప యటంద్రు మిత్రులకుఁ ♦ గోరినవెల్ల నొసంగి వానిచేఁ
దప్పిక యించుకైనఁ దమ ♦ తప్పెగదా యని సైఁపఁగాఁదగున్. ౫౭౭

ఉ॥ సత్యమనస్కులై యరిని - చంపి సుఖాస్పదమైన రాజ్యమున్
నిత్యముగా నొసంగితిరి - నీరజనేత్రకు మీరుపోరుచోఁ
బ్రత్యయమొప్ప మీకునయి - ప్రాణము లీయరయేని యట్టి స్థా
నత్యము నేతిబీఱియగుఁ - గాక నిజంబగు సౌహృదంబొకో? ౫౭౮

ఉ॥ ఇమ్మగుమేలు మీావలన - నిచ్చ గడించినవాఁడె మిమ్మల
ట్యమ్మొనరించునేని యధ - మాధముఁడై చెడు నంతెకాక లో
కమ్మున నెద్దడిం గుడిచి - కష్టము లొంది పరమ్మునంము ని
త్యమ్మగు సౌఖ్యసంపదలఁ ♦ దన్నికొనుం దనకాలఁ దానుగఁ. ౪౭౯

ఉ॥ మేటి కపీంద్రుఁ గూల్చినది ♦ మీశర మొక్కఁడె కాదె? నేఁడు దై
త్యాటవులం దహింపఁగ స ♦ హాయుఁడొకం డదియేల మీకు? మీ
బోటిని దాఁచియున్న నెల ♦ వుం దెలుపంగలరే యనన్య మీ
పాటియొనర్ప నర్హులుభ ♦ వత్పరిచారకు లివ్వనాటకుల్. ౪౮౦

మ॥ అని యింద్రాత్మజుదార తార యను వా ♦ క్యక్రమేణి నాలించుచో
ననుకంపామతి లక్ష్మణుం డపుడు వ్రీ ♦ డాయత్తచిత్తుండుగాఁ
గసలుఁ మానెనకాఁ దలంచి ప్రతిభా ♦ గణ్యుండు సామీరి క్ర
న్నన నేతెంచి సుమిత్రసూతి పద కం ♦ జాతంబులఁ బ్రాలఁగఁ ౪౮౩

ఉ॥ కోపముగల్గినం గృపను ♦ గూర్చెదు లక్ష్మణుఁ డాంజనేయు సం
తాపముగాంచి యూఅడిలి ♦ తత్త్వగుణాంచిత నీవు సైతమున్
బ్రాపు నొసంగు మమ్మ్మ మఱి ♦ వందగునే?యన వాక్యకోవిదుం
డౌ పవనాత్మజుండు నిను ♦ మా యని తెల్పఁదొడఁగె నివ్విధిఁ. ౪౮౭

ఉ॥ ఓపిన పెద్దలఁ జనకు ♦ నొజ్జను తల్లిని స్త్రీల గోవులఁ
బాపలఁ జంపువారి ఘన ♦ పాపచయంబును పాచితంబుచేఁ
బాపఁగవచ్చుఁ గాని యొక ♦ పట్టున మేలును విస్మరించు నా
పాపుల పాపముల్ తొలఁగఁ ♦ బాచిత మొండు ధరిత్రిఁ గల్గునే? ౪౮౩

ఉ॥ మీాకుఁ బ్లవంగరాజునకు ♦ మేలగు మైత్రి సతంబుగాఁగ నే
నేకథ నాఁడు కూరిచితి ♦ నిప్పుడు నెయ్యము శీర్ణమైనచో
నేకడఁ దప్పి యేఁగఁగల ♦ మేనును వానరనాథుఁ డంతియే
కాక భవత్సహాయత్వమునఁ♦గల్మష మందుట కొడె మా మతుల్? ౪౮౮

మ॥ తొలి జన్మంబున నీభవంబుననుు సం ♦ తోషంబునం జేయు ప్రా
జ్ఞులసేవల్ వ్రత దాన ధర్మములు సం ♦ శోభిల్ల మీాకూపమై
చెలఁగెఁ గాకని నమ్మియుండుఁ ద్రిజగ ♦ త్సేవ్యుల్ కృపంజూడుఁడీ
తలి దండించిన బిడ్డ తల్లి పద ప ♦ ద్మంబుల్ వడిం బుట్టదే? ౪౮౪

మ॥ కపిరాజేంద్రుఁడు మిమ్ముగూర్చి మఱువం ♦ గాలేదు జంఘాలుర
గపి సంఘంబులఁ దేరఁగాఁ బనిచి రా ♦ కం జూచుచున్నాఁడు త

తక్కపులేఁజేరఁగఁ బామసంబు గలిగెం ♦ గాకర్మము ల్గల్లునే?
కపియైనం దగవుం ద్యజింప నరకా ♦ క్రాంతుండు గాకుండునే? ౪౫౬

చ॥ తనకడ మేలువొందని యు ♦ దారుఁడు మేల్గొనరింప వానికై
తన కొదవంగనొతటిని ♦ తప్పక యాతని శత్రువర్గమున్
జెనసి యెదిర్చి గెల్చుటయొ ♦ చేష్టడి కయ్యముగఁము చచ్చుటో
తన గడియింపఁగాఁ దగిన ♦ ధర్మము వేఱొకచేత యుక్తమే? ౪౫౭

ఉ॥ నీవిఁక నిందు నిల్చుటయు ♦ సీతిపథంబును గాము శత్రులీ
త్రోవ యెఱింగిరేని మన ♦ తోయము ద్రెంపఁగఁ బూనకుండురే?
నీన యనుగ్రహించిన వ ♦ నేచర రాజ్యరమన్ సహోదరున్
లోవరి కేగుదెంచి యవ ♦ లోక మెనర్తువు గాక రమ్మనన్. ౪౫౮

చ॥ హనుమని మాటలన్ వినిన ♦ యార్యుఁడు కోపము వీడి రాముచేఁ
దనియ లభించు భోగములఁ ♦ దత్పరతన్ భజియించి మత్తుఁడై
మనమున మిత్రకార్యమును ♦ మానిన యాతఁడు కాఁడు కావునన్
వనచర రాజు చూడఁదగు ♦ వాఁడని చింతనసేసి యిట్లనున్. ౪౫౯

క॥ పలుకంగలదే? పవనజ!, పలుకఁగ నగునేమి? యన్న ♦ పరితాపంబున్
దిలకింపఁ గలిగెనేనియు, శిలయైనం గరఁగుఁ గడుపు ♦ చెఱువగుఁగాదే? ౪౬౦

శా॥ క్రూరాత్ముండు ధరాత్మజం జెఱగొనం ♦ గోపంబు మానాగ్నియున్
శ్రీరాము దహియించుటల్ గనిన నా ♦ చిత్తంబు సోద్రేకమై
ఘోర క్రూరతఁ గొంది కొంది నఱికం ♦ గోరుం జఘన్యావలిన్
క్రూరత్వంబు నపాఖ్యయుం దలఁపఁజూ! కోపాతిరేకంబునన్

శా॥ నాకోపంబును నేనె యార్చుకొని ప్రా ♦ ణంబుల్ బిగంబట్టి సీ
తాకాంతున్ దగ నూఱడించుటకె నీ ♦ తంబయ్యె నాకాలమా
మాకోపంబు లడంగకున్న జగముల్ ♦ మాఁడున్ సురత్ చత్తు రం
తేకాకుండఁగ ధర్మమాఱు;విధిచె ♦ ద్దిం దాఁట శక్యంబొకో? ౪౬౨

ఉ॥ పోలఁగ నిన్ను చూచి రఘు ♦ ముఖ్యుఁడు దెప్పరమందువేళ నీ
మూలముగా శుభంబులను ♦ పొందఁగఁజేయున యంచుఁ గీశభూ
పాలుని నన్నువోఁగొని ♦ బ్రోఁతిని చూచుచు నిన్ని నాళ్లు ప్రా
ణాలను నిల్పెఁగాక తన ♦ నాతిని రోయఁగలేఁడె యమ్మిలన్?

శా॥ ఆకాశంబననేల?భూ జలధి శై ♦ లాంతర్గుహాసీమలన్
లోకాలోకములం దజాండమున నా ♦ లోకించి భూపుత్రి హృ

దైవ్యకల్యంబు దొలంచి తెచ్చుటకు భా ♦ స్వద్వ్యంశ్య కోదండమే
వీఁకఁజాలఁదేఁగాని మీపలుకు ని ♦ ర్వీర్యంబు గానొప్పునే? ౪౯

శా॥ ఈపాలారుపు కాలయాపనమెకా - దెన్నంగ దైత్యాలికిం
బ్రోపుం గూర్చితి రాది తేయుల హిత - మ్మ్మం దూల్చి పారాశరి
వ్యాపారంబులఁ గూల్చి పాపముల నో - ప్పంగూర్చి లో నెన్నఁడుం
గోపంబూనని రామచంద్రు మదికిం - గ్రోధంబు గల్గింతురే? ౪౭

మ॥ అని సౌమిత్రి వచింప వాయుసుతుఁ డా - ర్యా! మించు కార్యమ్ములన్
మనమందుంపకుమయ్య మేము చలుపన్ - మైకొన్న కార్యంబు వీ
డినచోఁ బ్రాణమె వీడువార మిది పా - టింపంగ ధర్మంబె యౌ
మిన్నసాక్ష్యంబగు భానుసూనుఁ గన ర - మ్మా!ప్రేమ దైవాఅఁగన్ ౪౬

ఉ॥ నావుడు లక్ష్మణుం డనిల ♦ నందనుఁ గాంచి వచించు మారుతీ!
నీవనినట్లె పూర్వమును ♦ నెక్కొనఁజేసితి మా ప్రయత్నముల్
దావకబోధనం బెపుడుఁ ♦ దప్పము పోదము కీశరాణ్మనో
భావము గాంతమంచు ♦ వడిఁ బావని వెంబడి నేగె లోనికిన్. ౪౭

సీ॥ శరములవంటి వీ ♦ క్షణములు చెంగలు, వలవంటి సారెన ♦ వదనములును
వింటికోపులఁబోలి ♦ వెలుగొందు బొమలు మ, యూరంబువంటి యెు ♦ య్యారములును
అంచకై వడి మంద ♦ యానంబు ముత్తియ, ములవంటి యెుప్పైన ♦ పలు వరుసయుఁ
గోమల భుజములు ♦ కోయిల కంఠముల్, బంగరు గిండ్లనఁ ♦ బరఁగు చన్నులు

తే॥ చంచలా లత యనఁదగు ♦ సన్న కౌను, లలరు సంపెగవంటి నా ♦ సలును కారు
మొగులు నాఁదగు కచభార ♦ ములును వెలయు, చెలులతోఁదార శుద్ధాంత ♦ సీమకరిగె.

ఉ॥ అత్తటి వాలిసూనుఁడు న ♦ యంబున మంత్రులతోడ వచ్చి యా
నత్తము పాదపద్మములఁ ♦ జాఁగిలి మ్రొక్కఁగ లక్ష్మణుండు వీ
రోత్తమ!నీవు మున్నరిగి ♦ యోజను దెల్పుమ యన్న నాతఁడున్
జిత్తము భాగ్యమంచు వడిఁ ♦ జేరఁగఁ బోయెను పిన్నతండిరిన్. ౯౯

ఉ॥ అంగదుఁ డేగి యంతిపురి ♦ నర్కజు పాదముఁ బొత్తి నిద్దుర
దొంగలపాలుసేసి వడి ♦ దోర్బల యుక్తుఁడు లక్ష్మణుండు లో
నంగద మున్మరింపఁ జల ♦ మంబుధికంటెను దొడ్డగాఁగ నీ
ముంగలి వాకిట న్నిలిచె ♦ మ్రొక్కెద వైళ్ళమ లేచి రమ్మనన్ ౧౦౦

ఉ॥ మత్తుఁడ దెప్పిటిల్లని సు ♦ మాళము నొందిన భానుజుండు పై
మత్త సుకాశినీమణు ల ♦ మాంతముగా నొనరించు కేకల్న

జిత్తము దేటి రాఘవుల ♦ నేగి దలంపమ యట్లులుండ రే
కెత్తిన కిన్క-తోడ నతఁ ♦ డేమి కతంబున వచ్చెఁ దెల్పుమా. ౬౦౧

చ॥ అనవుడు నంగదుం డనున ♦ యమ్మున నిట్లనుఁ దొల్లి బాసచే
సిన గడుపుం గతించె రఘు ♦ శేఖరు సన్నిధి కేగలేదు మే
లును తలఁపంగ లేదు సుఖ ♦ లోలత సత్యము నెంచలేదు ల
క్ష్మణునకుఁ గిన్క-పుట్టె హాను ♦ మంతుని సాంత్వము ప్రోచె నెల్లరక్. ౬౦౨

తే॥ లక్ష్మణుఁడు వచ్చు వేగబ ♦ లంబు గాంచి, కోట వాకిలి బిగియించి ♦ కోఁతిమూఁక
తూలు అప్పలు వేర్చిక ♦ రములఁ బూని, నిలిచి యతని కోపాగ్నిని ♦ నిగుడఁజేయ. ౬౦౩

తే॥ వారిచేష్టలఁ గని యల్లి ♦ పాదమునఁ గ, వాటమిందన్న నదియును ♦ ప్రహరితోడఁ
జేర్చు తూలుఅప్పలతోడఁ ♦ బిండిపిండి, యగుచుఁగూలి చెదరిపోయె ♦ నన్ని దెసల ౬౦౪

తే॥ దానిఁ గాంచిన వానర ♦ సేనలగతి, యేమియయ్యె నెచ్చటికేగి ♦ యిటుముకొనియెఁ
దెలుపనేటికి? మాతల్లి ♦ తెలిసి చెలుల, తోడ సౌమిత్రి వచ్చెడు ♦ త్రోవ నిలిచె. ౬౦౫

ఉ॥ దారికి నడ్డమైన వని ♦ తాజసతా పరివీక్ష సేయఁగా
నేరక లోనఁద్రోచికొని ♦ నెట్టు చిరాకున మానమూఁగాఁ
దార మృదూక్తి మావలనఁ ♦ దప్పెది వర్తలె? రామువీడి యీ
తీరున రాఁగతంబు గల ♦ దే? యన నాతఁడు విన్చె సర్వముక్ ౬౦౬

ఉ॥ వచ్చినకార్యముం దెలుప ♦ వారక తారయు సూర్యసూతి తా
నిచ్చట నూరకుండఁడు మ ♦ హింగల వానరసేనఁ దేరఁగా
నచ్చుగ దూతలక్ దెసల ♦ కంపెను వారల రాకవేచినాఁ
డొచ్చెము లేదటంచుఁ దన ♦ యోపిన యంతకు మాన్చెఁ గోపముక్. ౬౦౭

చ॥ తగ విని సూర్యసూనుఁ డను ♦ దాశరథుల్ కనలూనిరేని యీ
జగముల నేరెదుర్కొనఁగఁ ♦ జాలినవారలు? లక్ష్మణుండు కో
పగతిని తీవ్ర వేగమున ♦ వచ్చుచునుండఁగ నాకుఁ దెల్పకీ
పగిది యొనర్చుటేల? యన ♦ వాలితనూజుఁడు తండ్రి కిట్లనున్ ౬౦౮

ఉ॥ ఆతఁడు వచ్చుతీరరసి ♦ యప్పుడె తెల్పితిఁగాని నీవు నీ
చేతములోన లేవు మఱి ♦ చేసెడి దేమని వాయుసూతియే
యీతతిఁ ద్రోవ దెల్పునని ♦ యేగితి నిప్పుడు మీరు లక్ష్మణుక్
బ్రాఁతిగఁ జూడనేగుటయె ♦ భావ్యము చెచ్చెర లెండు నావుడున్. ౬౦౯

సుగ్రీవుఁడు సురాపానమును దూషించుట

ఉ॥ శ్రీవరుతోడ బాధమగు ♦ చెల్మి వహించు కపీంద్రుఁ డిట్లనున్
భావసమూహ్యచే మహిత ♦ భాగ్యము నావలెఁ బొందరివ్వరున్

నావలన నవంతల స ♦ ణంచుకొనం దలపోయు-చో సురం
ద్రావి పమస్తమున మఱచి ♦ తప్పితి నాతనిఁ జూడ సిగ్గగున్. ౬౧౦

ఉ॥ కల్లును త్రాపు వైపొకఁడు ♦ గాక మఱొక్కటిలేదు; దీనిచే
దల్లిఁ గళత్రమున్ దెలియు ♦ తద్ జ్ఞతయే నశియించు నన్న-చోఁ
గొల్లగఁ గోటిధర్మములు ♦ గూరిన నేమగు? మాయ పైకొనన్
దల్లడమంది దానిపయిఁ ♦ దార్చితి హాలను వెట్టిపోలికన్

శా॥ మాయాబద్ధులుగాక కర్మముల స ♦ మ్మార్జించు నాత్మల్లే
మాయందాఁటి విముక్తి నొందుదురు; పై ♦ మల్లాడు కీటంబులం
బాయంద్రోచి సురన్ భజించు జనముల్ ♦ జ్వాలాకరాళాగ్నిలో
నేయిం బోయుచు నార్వఁగాఁ గడఁగు చి ♦ న్నెం బొల్చువారే చుమీ?

మ॥ తను దాఁ గాంచిన జన్మదుఃఖములు ని ♦ ర్ధామంబులై తూలెడిన్
దను దాఁ గాంచక రోగదుఃఖముల స ♦ మ్మంబైన దేహంబు నీ
మనుజుం డొందెడు నొందియొందిపిదపన్ ♦ మైరేయ పానంబుచే
జనుఁ డంధుండయి నూతిఁ బడెడిఁ ద ♦ త్సాంగత్యముల్ కూడునే?౬౧౩

సీ॥ శరణాగతార్తిర ♦ క్షణధురీణులు తత్త్వ, నిష్ణాతు లింద్రియ ♦ నిగ్రహులును
సుఖదుఃఖసమచిత్త ♦ శుద్ధిగలారు గా, కోరులను వంచించి ♦ సురను ద్రావి
మత్తునఁ బడరాని ♦ మల్లాటపడి దూఱు, గనువార లొంమస ♦ ద్గతియుఁగలదె?
వంచన చౌర్య మ ♦ బద్ధోక్తి యున్మాద, మజ్ఞాన మవలేప ♦ మసినయంబు

తే॥ ప్రాక్తనాన్వయాచారగ ♦ ర్వ్యాణము శరణు, చొచ్చువారిఁ జేపేడుట ♦ చుట్టిచెఱచు;
విసము త్రాగువారిని చంపి ♦ విమచుఁగాని, కల్లువలె నవ్వలను నర ♦ కంబునీదు.౬౧౪

ఉ॥ మిత్రమహోపకారము న ♦ మిత్రులుకూర్చు మహోపకారముల్
నేత్రముతోడఁ జూచినది ♦ నేర్చిన విద్యయు వృద్ధవాక్యముల్
పాత్రతనిచ్చుమార్గమును ♦ బన్నము వచ్చుధంబు చక్కనీ
మాత్రమెటింగెనేని జన ♦ మాన్యత నొందుట యబ్బురంబొకో? ౬౧౫

మ॥ మదిరాపాయికిఁ గీడెవచ్చునని న ♦ మ్మంబలుక సద్వాక్య మ
య్యది నాచే ననుభుక్తమయ్యె నిక వా ♦ చాఫల్యఫలంబుండునే?
తుదకీయాపద మారుతాత్మజుసిచేఁ ♦ ద్రోవంబడం దప్పి యీ
బ్రతుకుం గంటిని గాక లక్ష్మణునికో ♦ ప జ్వాలలన్ మాఁడనే? ౬౧౬

మ॥ సుర సేవింపఁగఁ గల్గు దోషములు న ♦ స్రుక్కించె నిక్కంబుగా
సుర చేఁదాఁకు టటుండఁ జింతనమె తే ♦ చ్చుం బ్రాణగొడ్డంబిఁకన్

సురఁజిత్తంబున నెంతునేనియు ♦ రఘు క్ష్మోణీశు పాదాబ్జముల్
తోఁఁగం ద్రోచి నలుఁచుఁగాక పయి నెం ♦ చుంగాని చందంబునన్. ౬౬౭

మ॥ అని సుగ్రీవుఁడు తెల్విదెచ్చుకొని తా ♦ నత్యంత మోదంబుతో
నినవంశీయుని స్వాగతంబుకయి యా ♦ యిత్తంబుచేయించుచున్
దనయా!మున్నుగ నేగుమంచుఁ బొలుపొం ♦ దం బంపి చుట్టాలతో
వనితాజాతముతోడ వచ్చి భవన ♦ ద్వారంబున న్నిల్వఁగన్. ౬౬౮

సీ॥ అయ్యెడశ్రీచంద ♦ నాగురు మృగనాభి, కాదులు వికచ ల ♦ తాంతదామ
ములును మంగళకుంభ♦ములును దీపశ్రేణు,లును ముత్తె ముల సరు♦లును ధ్వజములు
పీలికుచ్చులు శంఖ ♦ భేరీరవంబులు, వీథులయండెల్ల ♦ వెలసినిండె
శుద్ధ స్ఫటిక శిలా ♦ సుందర కుడ్య భా, గములను నవరత్న ♦ ఖచితములగు

తే॥ స్తంభములయందు లక్ష్మణ♦స్వామి ప్రతిష, లింపఁజూచువారలకు భా♦వింప శత స
హస్ర కార్ముక ధరులట ♦కలవి మీఁటి, వచ్చి రను సంది యము దోఁపఁ♦బ్రజ్వలించె. ౬౬౯

ఉ॥ వాలిసుతుండు రాఁ గనిన ♦ పార్థివపుత్రుఁడు వానరేంద్రుఁ డెం
దేలలి నున్నవాఁడసిన ♦ నిద్ధపరాక్రమ!తొల్లి బామునన్
జాలఁగఁ బున్నెముల్ సలుపు ♦ సారి భవచ్ఛుభదాగమంబుకై
పోలఁగ వేచుచున్ మొగిలు ♦ ముద్దిడు నా మొగసాల నుండెనా. ౬౭౦

ఉ॥ మేలి కడానిసామ్మ్రులను ♦ మించుగఁ దాల్చి రహించు వానర
స్త్రీలు కలాపముల్ విరులు ♦ తీరుగఁ జల్లుచు వెల్లచామరాల్
లీలగ వైవఁగా విధుని ♦ లీల వెలింగెడి యెల్లసిడఁ గీ
శాలి భజింప భానుసుతుఁ ♦ డాదట లక్ష్మణుఁ గాంచె నమ్రతన్. ౬౭౧

సీ॥ బింబాధరలు రఘు ♦ వీరుని సేవింప, నర్ఘ్యములను గొని ♦ యరుగుదేర
భేరీ పటహ ఝుల్ల ♦ రీ రావళుల మేఘ, నిస్వానబులలీల ♦ నెరవుకొనఁగ
సంగీతవాద్యముల్ ♦ సకలదిక్కులనిండ, వేలుపుల్గని చాల ♦ విభ్రమింప
యూవతంబు నమమ ♦ నలరారు కపిరాజు, రిక్కలలోఁ జంద్రు ♦ రీతి వెలుఁగు

తే॥ శ్రీయుతుఁడు సుందరుండు సు♦గ్రీవుఁ డుదిత,భాను సగిది రాజిల్లుచు♦భక్తి వినయ
సంభ్రమంబులు ముసుకొని♦సందడింప,నియతి రామావరజుని స♦న్నిధిని నిలిచె

ఉ॥ వానరనాయకుం డెపుడు ♦ వైభవ లీలల నట్లు గన్పడన్
మానితమూర్తి లక్ష్మణుఁడు ♦ మానసమం దుదయించు కోపమున్
మానుగ ధర్మసూక్ష్మమును ♦ మన్ననసేయు మహాత్ముఁడౌటఁ దా
మానిచె నుత్తరక్షణమె; ♦ మాన్యుల కీక్క నిమేషమేకదా? ౬౭౩

కం॥ ఇరువురు తమ భుజముల నొ, క్కొరు నొక్కరు కౌఁగిలించి ♦ కొని గాటముగాఁ
దరుణులు కపులును తమతో, నరుదేరఁగ బసిఁడిమేడ ♦ కరిగిరి బ్రౌఁతిన్. ౬౨౪

చం॥ ప్లవగకులాధిపుం డచట ♦ వై చిన సింగపు గద్దెఁ జూపి మా
నవవర! కూరుచుండు మన ♦ నవ్వుచు నాతఁడు నాదువేల్పు రా
ఘవుఁడు వనంబునందు కడు ♦ కర్కశ భూమి వసించుచుండ నే
పవిదిఁ బసిండి గద్దెపయి ♦ భాసిలువాఁడను నీవ తెల్పుమా! ౬౨౫

ఉ॥ కైకనరంబునన్ మణివి ♦ కాసి కిరీటము వీడి కానలన్
నాకనుదోయి మాఁడఁగ దృ ♦ ణప్రసరంబగు సెజ్జ రాఘవుం
డాకరణిన్ దపింప నక ♦ టా! విరులొల్కిన పైఁడి గద్దెపై
నేకరణిన్ వసింతు నది ♦ యించునె నామదికిన్ సుహృత్తమా! ౬౨౬

తే॥ అనుచు సౌమిత్రి వచియింప♦నర్కసుతుఁడు,కనుల జలజలమనియశ్రు♦ కణములురల
నేమియును పల్కలేఁడయ్యె ♦ రామవిభుని,తమ్ముఁడును కదలక యట్లె ♦ ధరణినిలిచె.

తే॥ బాలురును వృద్ధులును స్త్రీలు ♦ బావురుమని, కొంద ఱేడ్చిరి కొందఱు ♦ కుందినారు
కొందఱేమియుఁ బలుకక ♦ క్రుంగిలోన, నొగిలి సోలి మహార్తుల ♦ పగిదినుండ్రి. ౬౨౮

ఉ॥ అంతట వానరేంద్రుఁడు మ ♦ హాత్మ్నని లక్ష్మణుఁగాంచి తండ్రి! యీ
చింత నడంచి స్నానవిధి ♦ చేసి రసోచిత మైన యూరె మె
క్కింత భుజింప మేము కృత ♦ కృత్యుల మీదుము మీ గృహంబు సీ
మాంత పవిత్రతం జెనయు ♦ నన్న నరేంద్రుని తమ్ముఁ డిట్లనున్. ౬౨౯

ఉ॥ నిందయు దుఃఖముఁ గడుపు ♦ నిండుగ నుండఁ గృశించి జీవముల్
కందఁగనున్న మాకు నెది ♦ గారము నింపును గూర్చు? నాఁకటిన్
గుందినయేని దుఃఖములు ♦ గూరినవేళ సుధారసంబయే
నొందఁగ నింపితంబగునె? ♦ యోచన సేయుము వానరేశ్వరా! ౬౩౦

ఉ॥ తామరసాయతాక్షు సహ ♦ ధర్మిణి యెచ్చటనుండెఁ జూపినన్
బ్రేమిన యూరటంబనెడి ♦ పావకు నాతిపి మమ్ము స్వర్నదిన్
బ్రేమను ముంచినాఁడవును ♦ వీడక దుగ్ధపయోధిఁ బుట్టు దే
వామృత మిచ్చినాఁడవును ♦ ప్రాణము లిచ్చిన వాఁడవుం జుమీ! ౬౩౧

ఉ॥ ఆకులు డుంపలున్ ఫలము ♦ లాయస మెక్కి మిగుల్చువానినే
కైకొనువాఁడ వేఁజొకటి ♦ గ్రాహ్యముకా దటుమీఁతి కోరుచో
శ్రీకరమూర్తి కర్పణము ♦ సేయమి శ్వానము ముట్టు నెంగిలే
నాకగు నిశ్చయంబుగను ♦ నమ్ముము ముట్టను వానరేశ్వరా! ౬౩౨

చ॥ మఱియొకమాట యేను క్షణ ♦ మాత్రములోఁ జని కాయలాకులన్
ద్వరపడి తెచ్చి యిచ్చిన భ ♦ వత్సుహృదుండు భుజించుఁ గావునన్
నెఱవడి నేగఁగావలయు ♦ నీకును నిల్పుట పాడిగాదు నె
య్యరి గొదఁదీర్ప నీకును స ♦ మర్థ్వమె కాదొకొ? వానరేశ్వరా! ౬౩౩

చ॥ అన విని భానుసూతి జన ♦ కాత్మజనాథుఁ దలంచి లక్ష్మణుం
గని మనువంశవర్ధనుఁడు ♦ కష్టము లొందఁగ సంతసంబుతో
మనుట యనం బ్లవంగులకు ♦ మాత్రమె చెల్లునెయంచు నిశ్వసిం
చెను వడిలేచె భోగములఁ ♦ జీదఱ నొందెను రాల్చె నశ్రువుల్. ౬౩౪

తే॥ అలఁతనొందిన మదితోడ నర్కసుతుఁడు, నీరజాక్షునికడకుఁ బో ♦ నిశ్చయించి
నిత్యసుఖములనెల్లఁ బ♦రిత్యజించి, నెనరు వహియించి మఱి యాంజ♦నేయుఁగాంచి.

తే॥ నిఖిల శాస్త్రార్థ కోవిద! నీవు దూత, లేగుదెంచెదు నందాఁక ♦ నిఁదెయుండి
రాణువలఁ గూర్చుకొని రమ్ము ♦ రాముకడకు, ననుచు లక్ష్మణుతో వడి ♦ నరుగుదేర

ఉ॥ నిండుమనంబుతో నట వ ♦ నేచరనాథుఁడు నిష్కలంకు శై
దండ ఘటించి యంగదుఁడు ♦ దాపునరాఁ దనముందుఁక ముందు చ
న్పుండఁగఁ గామినీజనుల ♦ యుల్లములెల్లను వెంబడింపఁ గో
దండము కేలఁదాల్చిన యు ♦ దారుని సన్నిధిఁ జేరఁగాఁ జనెన్. ౬౩౫

ఉ॥ తొమ్మిదివేలకోట్ల కపి ♦ తోయము వెన్కయు ముందు క్రేవ లం
దమ్ముగఁ జుట్టిరా హితులు ♦ దగ్గఱి బంధులు డాసిరాఁగ ర
త్నమ్ముల సొమ్ము లెండలను ♦ తన్పగు వెన్నెలలన్ దటిత్తులన్
జిమ్ముచునుండ భానుఁజుడు ♦ చేరఁగఁబోవుచునుండె రాఘవున్. ౬౩౬

ఆ॥ ధ్వజము లతిశయించె ♦ వాద్యధ్వనులు చెల, రేఁగెఁ జిందములును ♦ మ్రోఁగె నగల
జిగులు మెఱుఁగు గముల ♦ పగిదిని నెగడారె, ధూళి యెగసి మిన్ను ♦ తొడరికప్పె.

తే॥ బంగరును వెండిము త్తెముల్ ♦ స్ఫటికములును, మణులు వలువలుకూర్చియ♦ మర్పఁబడిన
పల్లకులు దట్టమై కాన ♦ వచ్చె నెల్ల, గొడుగులు మనోహరంబుగఁ ♦ గూడివచ్చె.

తే॥ లక్ష్మణుని మృదుపదము లి ♦ లాతలమున, నానుచుండుటచే నర్క ♦ సూనుఁడంద
మైన వీరఘంటలు మ్రోఁగ ♦ నతనివెంట, భూరథమున శిబిక వెంటఁ ♦ బోవుచుండె.

ఉ॥ వీరగుణోత్తరుండు రణ ♦ భీకరుఁ డార్యుఁడు లక్ష్మణుండు పం
కేరుహమిత్ర సూనుఁడును ♦ క్రేవల వచ్చెదు ముందుఁక వెన్కకుం
దూఱఁగ రామదర్శన కు ♦ తూహల మయ్యాది ముందువోవఁగా
శ్రీరఘువీరసింహుఁడు వ ♦ సించు గిరీంద్రముఁ జేరి రయ్యెడన్. ౬౪౨

ఉ॥ అందఱిచేతఁ గోరఁబడు ♦ నట్టి మహోత్కట భోగభాగ్య రా
జ్యేందిర మీఁది భ్రాంతిఁ ద్యజి ♦ యించి రమేశు పదద్వయంబు ని
ష్పంద మనంబుతోఁ గొలువ ♦ వచ్చిన భక్తుఁడు భానసూతి ము
న్నొందఁ భజింపవచ్చు సన ♦ యుక్త భరతుం దలపించె నత్తఱిన్. ౬౮౩

ఉ॥ ఎప్పుడుఁ దోడునీడవలె ♦ నిమ్మొగనుండెడు లక్ష్మణుండు త
న్నప్పుడు పాసిపోవ వల ♦ యాంతమునన్ భువనంబు లాఱఁగాఁ
దప్పక యొంటినిల్చు పర ♦ త్త్వముకైవడి నున్న రాఘవున్
జప్పునఁ గాంచి నేలఁబడి ♦ సాగిలి మ్రొక్కును భక్తిపెంపునన్. ౬౮౪

శా॥ సుగ్రీవుండు నమస్కరింపఁ గని ర ♦ క్షోవైరి ప్రేమంబుచే
వ్యగ్రుండై యురమందు లక్ష్మయును నొ ♦ వ్వక దీర్ఘ బాహార్గళిన్
బ్రగ్రీవంబున కర్యమాత్మజుని శీ ♦ ర్షంబాన గాఢానురా
గగ్రైవేయకమో యనంగ నలమెన్ ♦ గారుణ్య భానంబునన్. ౬౮౫

శా॥ కూర్చుండన్ సెలవిచ్చి ప్రేమమునఁ గా ♦ కుత్థ్సుండు బ్రహ్మాండమం
దర్చాహుఁడు కాంచి నీప్రభుత సాం ♦ పారంగ నిర్విఘ్నమై
పేర్చుంగాదె? జనంబులెల్లరును ని ♦ ర్భీతిన్ సుఖంబుండిరే?
చర్చింపన్ జలదంబుఁబోలెఁ గపిరా ♦ జ్యం బెల్ల రక్షించెదే? ౬౮౬

మ॥ అని సంప్రశ్నము సేయు రామునకుఁ గీ ♦ శాధ్యక్షుఁ డోదేవ! నీ
యనుకంపార్ద్ర కటాక్ష దృష్టిగల మా ♦ కబ్బంబె సౌఖ్యాలికిన్?
ఘన తామిస్ర చయంబు లెన్నియయినన్ ♦ గంజాప్తు సాన్నిధ్యమం
దున నిల్వంగలవే? భవాబ్ధి తరణ ♦ ద్రోణీ! దయాంభోనిధీ! ౬౮౭

తే॥ నీయకారణ సత్కృపా ♦ నియత సంప, దంధతను మీఁతితిని భవ ♦ దాజ్ఞనేను
నై జమైన కాపేయంబు ♦ నన మహాత్మ!, బుద్ధివచ్చె మన్నింపవే ♦ పూతచరిత! ౬౮౮

మ॥ కకుబంబంబుల దాఁక నీజగములన్ ♦ గాలించి యెందున్న జా
నకి నేపారఁగఁ దెచ్చియిచ్చు బలన ♦ న్నాహంబు నేఁ గల్గియున్
వికలాత్మన్ మఱి నీవు దుఃఖపడఁగా ♦ విస్తార భోగమ్ములం
దకటా! మగ్నుఁడనై పరాకునను కా ♦ లాతీతముం జేసెతిన్. ౬౮౯

తే॥ నా స్వభావంబు నానీతి ♦ నాతలంపు, లిట్టివయ్య సిగ్గయ్యెడి ♦ నెదుటనిలువ
నింక ననుగూర్చి పలుమాట ♦ లేల రామ, భద్ర! రణవీర! విలసత్కృ ♦ పా సముద్ర!

మ॥ కమలావతకుఁడు రాఘవుండనుఁ బ్లవం ♦ గ గ్రామణీ! వర్ష్మకా
లము వేచన్న మ వత్సలత్వమున నా ♦ లాపించు నీవాక్యముల్

ప్రమదారత్నము రోయుకార్యమును సం ♦ భావించుటంజేసి య
ల్పనులై తోఁపవు న్యూనతంబెలుపనే ♦ లా ప్రేమ నిండారఁగన్. ౬౫౧

మ॥ భరతుం బోలిన భక్తియుక్తుఁడవు త్ర ♦ వ్యంబోకు మీ చన్నయ
న్నెరసుల్ మూఁడవకన్ను డాఁచిన మృడా ♦ నీభర్త సర్వజ్ఞుఁడ
ప్పరమోదారుఁడు మారుతాత్మజుఁడు నీ ♦ పజ్జం బ్రకాశింపఁ డ
చ్చెరువయ్యెం గతమేమి యున్నఁ బ్లనగ ♦ శ్లేష్ముండు తా నిట్లనున్. ౬౫౨

ఉ॥ దూతలు కోఁతి మూఁకలను ♦ తోడ్కొని రాఁజనియున్నవారు వా
రీతటిదాఁక రారు గడు ♦ వింకను జేపటిదాఁక నుండె ని
ర్ణీతిని వచ్చిచేఁ రన వ ♦ నేచరవర్గముఁ దోడితే మరు
త్సూనుని నిల్పివచ్చితిని ♦ తొందరవచ్చును నేఁటిరేపటన్. ౬౫౩

తే॥ వెంటవచ్చెను తొమ్మిది♦వేల కోట్లు, రావలయు సైన్యములును ని ♦ ర్ణయము చెడక
రాఁగలవు రేపెవచ్చుత ♦ ర్వాత మిగత, కార్యమును నిశ్చయింత మ♦క్కఁ అగననుడు.

చ॥ తలఁచినకార్యముఁ బలయు ♦ తంబుగఁ జక్కఁ యొనర్చు టన్నచోఁ
జులుకన గాక దొడ్డగునె ♦ సూర్యకుమారక నీకు? శ్లాఘ్యమీ
యలఘు విసీత భావమది ♦ యందఱ కబ్బునె? నేఁడుపోయి రే
పెలమిని రమ్మటంచు సెల ♦ నిచ్చి ప్రియంబునఁబంపె భానుజున్. ౬౫౪

ఉ॥ వాలితనూజుఁ గాంచిప్రియ ♦ వాక్యములాడి కుమార నేఁడు నీ
ప్రోలికి నేగి తండిరికిఁ ♦ బూర్తిగఁ దోడ్పడుమంచుఁ బంపి శ్రీ
లోలుఁడు తమ్ముతోడఁ దన ♦ లోపలి జాఱకి తోడఁ దన్నిశా
కాలము ద్రోచివైచెఁ గడఁ ♦ కన్; భుగ్నిల్చినఁ గాల మాఁగునే? ౬౫౫

ఉ॥ రాతిరి కీర్తికాముఁడగు ♦ రాముఁడు తమ్ముని గాంచి నాయనా!
కోఁతులతోని నెట్లుగనుఁ ♦ గొంటివి! తత్కథలేమికూరిమే? నా
కాతతరీతిఁ జెల్లుమన ♦ నాతఁడు జెల్లుచునుండె నన్నయున్
బ్రీతిని విన్చునుండెఁ జనె ♦ రేయియుఁ బ్రొద్దును వచ్చెఁ గ్రమ్మఱన్. ౬౫౬

కపిసేనా సందర్శన పటలము. (౪౦)

ఉ॥ సూర్యుఁడు పూర్వదిక్తటిని ♦ శోభిలు మున్నుగ లేచి సూర్యవం
శార్యుడు నిత్యకృత్యముల ♦ నాదరమొప్పఁగఁ దీర్చె; ధాత్రి యా
ధుర్యత నోర్వదన్ దిగులు ♦ దోఁపఁగ వానరసేన నైజమా
చర్యలు సేయుచున్ జనక ♦ జాపతిఁ జేరఁగవచ్చె నత్తఱిన్. ౬౫౭

తే॥ శతసహస్ర నాగబలులు ♦ సైన్యపతులు, వేవురొగి వెంటరాఁబది ♦ వేలకోట్లు
చిఱుదము బోలుం నచ్చంపు ♦ చందమొప్పు, సేనతో శతబలి వచ్చి ♦ చేరెనటకు.

తే॥ మధువు నెక్కువ గ్రోలియు ♦ మత్తుగొనక, మేరువును గూడఁ బెకలింప ♦మీఱుమేటి
శిక్షణులు వానరులు పది ♦ లక్షకోట్లు, వెంబడింప సుషేణుండు ♦ వేగవచ్చె. ౬౬౦

తే॥ సరసవాక్య రుమాదేవి ♦ జనకుఁడైన, తారుఁడు పయోధి క్షణములో♦దమ్మునేయఁ
జాలు నలువది యెనిమిది ♦ వేలకోట్లు, కపిచయంబుతో రవిసూతి ♦ కడకువచ్చె. ౬౬౧

తే॥ దివిని భువిని శాశ్వతకీర్తి ♦ నివుడఁజేయు, హనుమతండ్రి కేసరియను ♦ నగచరుండు
కోఁతు లేఁబది లక్షుల ♦ కోట్లు గొలువ, వెలసి దినరాజసూనుని ♦ గొలువవచ్చె. ౬౬౨

తే॥ అలుక గొలుప భాస్కరునేని ♦ నలఁచివైచు, క్రోధమునవసుంధరనేని♦గ్రొచ్చిత్రోచు
కొండమ్రుచ్చులు నలువేల ♦ కోట్లు బలయ, నక్షయబలుండు వచ్చె గ♦వాక్షుఁడటకు

ఉ॥ ఆది వరాహమూర్తి బల ♦ మందిన వారలు రోమరాజి శై
లాదులఁగట్టి యీడ్వఁగల ♦ యట్టి యెలుంగులు రెండువేల కో
ట్లాదటఁ గొల్వ వానర వ ♦ రాధిపుఁ జేరఁగ వచ్చె జాంబవ
త్సోదరుఁ డాజిభీకరుఁడు ♦ ధూమ్రుఁడు మిక్కిలి కౌతుకంబునన్. ౬౬౩

తే॥ పిడుగు హాలాహలముఁ బోలు♦భీకరుండు, పనసుఁడనువాఁడునడగొండ♦యనఁగవచ్చె
వినుత బలయుతుల్ పండ్రెండు♦వేలకోట్లు, కేశవరు లోలిఁ గొల్వసు♦గ్రీవుకడకు. ౬౬౪

తే॥ అగ్నికొడుకు నీలుండను ♦ నగచరుండు, కంధి కంధర సన్నిభ ♦ కంఠ రవుఁడు
యమసమానుఁ లేఁబదికోట్ల ♦ యుగచరాలిఁ, దోడుకొనివచ్చె రవిసుతు♦తోయమలర

తే॥ గురుభుజుండు విశాల వ ♦ క్షుండునైన, దధిముఖుఁడు స్థిరకార్యు లు ♦ దగ్రమూర్త
లుగ్రులైన|ముప్పదికోట్ల ♦ యువక వనచ, రావళులతోడ వచ్చి సు ♦ గ్రీవుఁ గలిసె.

తే॥ తాము వసియింప వేఱొక ♦ ధాత్రియున్నఁ, జాలదననొప్పు ముప్పది ♦ వేలకోట్లు
సింహభీకరులగు కపి ♦ సేనతోడ, వచ్చి దిగియెను విఖ్యాత♦ బలుఁడు గజుఁడు. ౬౬౬

తే॥ అంబుధి తరంగములఁబోలె ♦ నంటియంటి, వచ్చు, వేయు నేఁబదికోట్లు♦భల్లుకేంద్ర
వితతితో బ్రహ్మపుత్త్రుఁడు ♦ వీరవృద్ధు, జాంబవంతుఁ డేతెంచె ను ♦ త్సాహమడర.

తే॥ అజుని యాజ్ఞచే దనుజుల ♦ యాయువడఁప, వచ్చెననఁ బడిలక్షల♦పంక్తులిరువ
ైన సేనలతో సాటి♦లేని కడిమి, నొప్పు దుర్ముఖ ప్లవఁగ వ♦ర్యుండువచ్చె

తే॥ అశ్వినీదేవతల యంశ ♦ మందు పుట్టు, విక్రమోన్నతుల్ మైందుండు♦ద్వివిదుఁడనెడి
ప్లవగు లొక లక్ష కోటి బ♦లంబు తోడ;ధూళి మిన్ను గప్పఁగ వచ్చి♦దూఁకినారు

తే॥ మల్లయుద్ధకోవిదుఁడు స♦న్నహితగుణుఁడుఁ,విజయశీలి కోటికిఁ గోటి♦వెలయుదళము
వెంటరా గోముఖుండను ♦వీరవరుఁడు, భుజయుగము పొంగ రవిపుత్త్రి♦ పొంతఁ జేరె

తే॥ గాలియన గాలిపట మనఁ♦గ్రాలి యలల,తోడి కడలినా♦నుప్పొంగి ♦తొమ్మిదియగు
కోట్ల రాణువతో వచ్చెఁ♦గుముదుఁ డటకు, విజయమే రూపమందిన♦ విధముఁదోఁప

తే॥ ప్రళయకాలమందేని న ♦ శ్వరములేని, ప్రోడ పద్మముఖుం డేడు ♦ నేడువేల
కోట్లసంఖ్య యెప్పారెడు ♦ కోఁతిమూఁక, తోడవచ్చె భూతలమెల్ల ♦ ధూళిగ్రమ్మ.

తే॥ విలయమున జగములు చెడ ♦ వీఁకచెడని, కులమహీధ్రములన లావు ♦ కొమరువెరవు
గలుగు తోంబదికోట్ల సం - ఖ్యకుమతించు, దళముతో ఋషభుఁడు రవి♦తనయుఁజేరె

తే॥ కడలికంటె విస్తరమైన ♦ కట్టికోఁతి, మూఁకలను లెక్కకందని ♦ మొత్తములను
పిలిచికొని దీర్ఘసాదుండు ♦ వినత శరభు, లొక్కరొక్కరుగా వచ్చి ♦ రుల్లసిల్లి. ౬౭౬

తే॥ రవికిఁగూడ భీతిల్లని ♦ పవనసుతుఁడు, డెసలుచిన్నవియన నొప్పి ♦ ముసుకవిసి
యున్న యైదె దువేల కోట్లొలయు బలము, లొప్పనడతెంచె ధాత్రియు♦నొడ్డగిలఁగ.

తే॥ వేలుపులకును లెక్కింప ♦ వీలుకామి, యముఁడు కాంచి దిగ్భ్రమమొంద♦నరిదియైన
లక్షకోట్ల యెన్నికగల ♦ పటుబలము, లొలయ విశ్వకర్మసుతుఁడు ♦ నలుఁడు వచ్చె

తే॥ రాము నమ్మలపొదలోని ♦ ప్రదర సంఖ్య, తోడఁ బోల్పంగఁదగినది♦ తొడరి తెచ్చు
శంఖ కుంభుల విస్తార ♦ సైన్యచయము, లోకులకు లెక్కవెట్టంగ ♦ లోనుగాదు

సీ॥ ఇట్లుకూడిన వాన ♦ రేశ్వరసైన్యంబు, మునుఁగంగ జాలదు ♦ వనధిజలము
త్రొక్కిన దిక్కు మే ♦ రువును ధరాస్థలి, యొడ్డగెడవుగాఁగ ♦ నోరగిల్లుఁ
జరియింపఁ దొడఁగిన ♦ జగమందు నువ్వగింజ,నిడుటకేని యెడమ్మ్ము ♦ నెనయకుండుఁ
గినిసిన రవియును ♦ కీలియుఁ గాలి బొ, గ్గగుదురు భుజియింప ♦ నండచయము

తే॥ పిడికెఁడేసియేనియు నాఁటి ♦ యిడఁగరాదు, వెరసి లెక్కింప డెబ్బది ♦ వేల బ్రహ్మ
లంగవించియు వ్యర్థప్ర ♦ యత్నమగును, కెరలిచూచి చిచ్చుఅకంటి ♦ గెలువఁజాలు.

తే॥ విఱువఁదలఁచిన మేరువు ♦ విఱువఁగలదు, పొడువఁదలచిన మింటిని♦పొడువఁగలదు
పట్టఁదలఁచిన యమునైన ♦ బట్టఁగలదు, త్రావఁదలఁచిన జలధులఁ ♦ ద్రావఁగలదు.

తే॥ కడలదాఁటి యవ్వల దూఁకఁ ♦ గడఁగువారు, విభునిపనికిఁ బ్రాణములేని♦విడుచువార
లఱువదేడుకోటుల పది కాధిపతులు, గొప్పసేనతో సుగ్రీవుఁ ♦ గూడినారు. ౬౭౯

తే॥ వనధికంటె విస్తృతిని మిం ♦ చిన దళమ్ము,లెలమి నలమఁగ దళపతు♦లెల్లవచ్చి
సప్తహరిదశ్వసుతుపాద ♦ జలజములకు, సరగ నెఱఁగి క్రొవ్వీరులను ♦ చల్లినారు.

తే॥ ఇట్లు వచ్చిసేనలు నిండ ♦ నినసుతుండు, దాశరథికడ కరుదెంచి ♦ త్వరితగతిని
అఘవిదార! తలంచుచు ♦ న్నంతలోన, దడము లేతెంచెఁ జిత్తగిం ♦ పుఁడి యటన్న.

ఉ ॥మోహనమూర్తి కాంచి పరి ♦ మోద భరంబున మోమెలర్ప వై
దేహిని యప్పుడే కనిన - తీరున సంగద వీడి సైన్య సం
దోహమునెల్లఁ గాంచెడు కు ♦ తూహలమంది నగేంద్ర శీర్ష మా
రోహణసేసె; భానుజుఁడు ♦ కోఁతులమూఁకను చేరి యవ్వల. ౬౮౫

తే॥ పదియునై దుయోజనముల ♦ పరపుగలిగి, యిచటినుండి దక్షిణమున♦ కేగుఁడనుచు
నాజ్ఞయిడి సైన్యములకుఁ సై♦న్యాధిపతులఁ,బిలుచుకొని వచ్చె శ్రీరాము♦విభునికడకు

తే॥ వచ్చి సేనలఁ జూపుచుఁ ♦ బార్థివేంద్రు, కడన యుండఁ బాలకడలి ♦ కడలతోడఁ
దెరలి ప్రవహించుచందానఁ దివిరి సేన, బహుళ కోలాహలంబుతో ♦ బయలువెడలె.

ఆ॥ అష్టదిశలు భూమి ♦ యనిమిషలోకంబు, వనధిచయము మఱుఁగు ♦ పడఁగ సైన్య
ఘట్టనలను దుమ్ము ♦కడు రేఁగ బ్రహ్మాండ,ఘటమునెలసె మట్టి♦కడవయనఁగ. ౬౮

చ॥ మొనలకు గొప్ప వారినిధిఁ ♦ బోల్తము యన్న సముద్ర విస్తృతిం
గనిన జనంబులుం గలరు ♦ గావునఁ బోలిక కేదియుండు? నా
యినకులు లట్లులే దినము ♦ లిర్వది చూచియుఁ జక్రమధ్యముఁ
గనరనఁ బూర్తిగాఁ దెలియఁ ♦ గాంచుసమర్థులు గల్గనేర్తురే?

చ॥ జయమునఁ బ్రౌఢియంబునఁ బ్ర ♦ శస్తబలంబున సాటిలేని శ్రీ
దయితుఁడు కన్నులఁ మదిని ♦ తర్కవిధంబున నింగితజ్ఞతఁ
బయిపయిఁ గాంచి కాంచి మఱి ♦ పట్టుగ నూహ మొనర్చి సైన్యసం
చయములఁ గూర్చిప్రేమ నను ♦ జన్మనిగాంచి వచించె నివ్విధిఁ. ౬౯

మ॥ మనబుద్ధింగొని చూచినారము చమూ ♦ మధ్యంబు నీకై వడిం
జన సంపూర్తిగఁ గాంచు నోపికయు నెం ♦ చఁ లేద యంభోనిధిఁ
గనినట్లందురెకాని యెవ్వరు తదా ♦ కారంబు పూర్ణంబుగా
గనినారో యని సంశయంబు గలుగుఁ ♦ గాకుత్థ చూడామణీ! ౭౦

మ॥ ప్రమితిఁ సర్వజగన్నియామకుని స ♦ ర్వవ్యాప్త దేహంబుఁ, బం
చ మహాభూతములఁ దిశాంతముల, సూ ♦ క్ష్మజ్ఞానముఁ బల్కులఁ,
భ్రమలంగొల్పు మతప్రవక్త ల యఁభి ♦ ప్రాయంబులఁ, గీశసై
న్యములఁ, సాంతముగాఁ గనుంగొనిన పు ♦ ణ్యాత్ములఁ కనఁ వత్తురే?

శా॥ ఈసైన్యంబుల నిందయుండి రహిమై ♦ నీక్షింప యత్నించు-చో
గాసింబొందుట కాలముం జనుటయుం ♦ గాకొండు గానేర్చునే?
యా సుగ్రీవునితోడఁ బ్రచ్ఛఁగఁ గా ♦ ర్యాలోచనల్ చేసి నీ
తా సౌగంధికగంధి నారసెడు చేఁ ♦ ♦ తెల్ చూడ మేలౌఁగదా! ౭౩

చ॥ అన నిని లక్ష్మణుండను మ ♦ హాశయ యీకసిసేన యెందు నే
ఘనమగు కార్యమైన ఋణ ♦ కాలములో నవలీల నేర్పుమై
నొనరుపఁజాలు; జానకి న ♦ యోనిజ రోయుట దొడ్డకార్యమే?
పనిగొని ధర్మమే గెలిచెఁ ♦ బాపములెల్ల నణించె రాఘవా! ౭౪

చ॥ నలినభవుండు గొప్పజత ♦ నఁబుసఁ జేసిన సృష్టియందు జీ
వుల గములన్నియుఁ జలధి ♦ భూధర సన్నిభమై చెలంగు నీ
బలిముఖ సైన్యసంతతులఁ ♦ బట్టుగ లెక్కిడఁ బూని యుంచు నా
సలుగలు గాఁగఁ దోఁచె ముని ♦ సన్నుత నిర్మల సద్గుణాకరా! ౬౯

శా॥ ఆలస్యం బిఁకనేల మైథిలిని యో ♦ గ్యప్రౌఢి రోయంగఁ గీ
శాలిఁ దీక్షతి కంపుఁ తగిన కా ♦ ర్యంబంచు వాక్రువ్వఁగా
శ్రీలక్ష్మీ హృదయేశుఁ డాప్తవరు సు ♦ గ్రీవుం బ్రబోధించుచుఁ
గాలాతీతములేని పద్ధతిని ప ♦ ల్కంబూనె మోదాత్ముఁడై. ౬౬

౧౦ అన్వేషణ ప్రేషణ పటలము. (౭౪)

మ॥ జనతా నైజ మహాభిమానము మన ♦ స్తాపంబు ననోన్య భ
ర్జన విద్వేషము లేమిలేక విపులో ♦ త్సాహంబుతో నొప్పు నీ
మన సైన్యంబుల లెక్కవెట్టఁ దలఁపఁ ♦ మాసం బొకండున్నె ధా
త్రిని? మోదంబునఁ దెల్పువాఁ డయనుఁడు సు♦గ్రీవ ప్రభుం డిట్లనున్. ౬౭౭

సీ॥ ఎనిమి దక్షౌహిణు ♦ లేకంబు నాఁబడు, నెనిమి దేకములైన ♦ నేకకోటి
కోటు లొకెన్మిది ♦ గూడి శంఖంబగు, నవి యెనిమిది కుము ♦ దాఖ్య నొప్పుఁ
గుముదంబు లెనిమిది ♦ యమరఁ బద్మంబగుఁ, బద్మంబు లెనిమిది ♦ పరఁగు నాడి
నాడు లెన్మిది చేరి ♦ నఁ సముద్రంబగు, సంద్రంబు లెనిమిదై ♦ చనును వెల్వ

తే॥ అట్టి * వెల్వలు డెబ్బది ♦ యమరు సేన, యిందు సేనాను లఱువది ♦ యేఁడుకోట్లు
వీరలకు నెల్ల మొనగాఁడు ♦ క్రూర కాలు, నై న నలఁపఁజాలిన నీలుఁ ♦ డనెఁడివాఁడు.

తే॥ అనిన రవిసుతుఁ బ్రేమమ్మెఁ ♦ గని నృపాలుఁ, డింక వ్యర్థ ప్రసంగంబు ♦ లేల మనకు
సక్రమముగాఁగఁ గర్తవ్య ♦ సరణి చూడ, నగుఁగదా యన్న సుగ్రీవుఁ♦ డనుమఁగాంచి

క॥ జనకునివలె జనపు బలం, బును గలిగిన సీవు కార్య ♦ మున మునుకొనకే
యనువున నితరుల బలమును, గను వేడుక నుంట తగునె ♦ కరువలిపట్టీ! ౭౦

ఆ॥ ఈవ బయలు దేఁటి ♦ యిలయెల్ల గాలించి, భోగ భూమి వెదకి ♦ భోగిలోక
మరసి తరణి కులజు ♦ తరుణి యునికిఁ గాంచి, తెలిఁతోడ బలముఁ దెలుపఁ దగవె? ౭౧

చ॥ దనుజుని పట్టనం బిటకు ♦ దక్షిణ దిక్కున నుండుఁ గావునఁ
ఘన జవ మొప్పఁగా నరిగి ♦ కర్బురవర్యుల గెల్చి శ్రేయమునఁ
జనక కుమారికిఁ ధరణి ♦ జాఁతికిఁ మఱి మాకుఁ గూర్చి కీ
ర్తిని వహియింపఁగాఁ దగిన ♦ తేఁకువ నీక యెసంగు మారుతీ! ౭౨

* 366917713200 ఒక వెల్లువ; 256842 39374400 డబ్బ వెల్లువలసంఖ్య.

అ॥ వాలిసుతుఁడు జాంబ ♦ వంతుఁడు తక్కిన, బలము రెండు వెల్లు ♦ వలును మీకుఁ
దోడుగాఁగ వచ్చుఁ ♦ దోయజాక్షిని రోసి, త్వరగ రండు చ్చేమ ♦ వార్తతోడ.

తే॥ వరుణ దిశకు ఋషభుఁ డేగి♦యరయువాఁడు, నితుఁ డింద్రుని దిక్కున♦ వెదకువాఁడు
ధనదు దెస శతబలి రోయ ♦ మొనయువాఁడు, రెండు రెండేసి వెల్వల ♦దండుతోడ.

తే॥ శ్రమమునకు నోర్చి పలు ప్రదే♦శములఁ జొచ్చి, రాము దేవి నన్వేషించి♦ రావలయును
గడువు నెల గల్గు నంతలోఁ ♦ గడఁకతోడ, వచ్చి తెలుపుఁడు మీర ల ♦వ్వార లెల్ల.

తే॥ * దక్షిణంబున కేగ య ♦ త్నంబుసేయు, వారిఁగని వెండి మీరలు ♦ భవ్యమైన
విష్ణు విశ్వారూపంబున ♦ వెలయుచున్న, వింజమును దొ ల్తఁ గాంచుఁడీ ♦ వేడ్కతోడ

తే॥ వింధ్యగిరియందు దేవిని ♦ వెదకిచూచి, యవల వేల్పు డిగ్గియ యన ♦ నలరి షట్ప
దముల ఝుంకృతిచే శ్రవ ♦ ణముల కింపు, గూర్చు నర్మదఁ జేరుఁడు ♦ కూర్మిమీరు.

తే॥ అమరకాంతలు డోలిక ♦ లందు తూఁగి, సేయు గానామృతము గ్రోలి ♦ చేష్ట లుడిగి
యలరి తూలి నిద్రించెడి ♦ యశునపట్టి, కూటముల కిరవగు హేమ ♦ కూటము గని.

తే॥ అచటఁ గలుగు పూఁబొదరిండ్ల ♦ నరసి కడచి, యుత్తర పినాకినీ నది ♦ ను త్తరించి
సుందరంబులై యలరారు ♦ చోటులెల్ల, నెమకి యవ్వలఁ జనుఁడు ని ♦ ర్నిద్రులగుచు.

తే॥ తావి యగురు వృక్షములు చం ♦ దన వనంబు, లేపు మీఁతి భాసిలు విద♦ర్భాపురంబు
నరసి నానా పురంబుల ♦ నధిగమించి, దండకాటవిఁ జేరుఁడు ♦ త్వరితగతిని. ౭౧౦

తే॥ పిదపఁ గమలాకరములచే ♦ వృక్ష సాంద్ర, మగు తలంబులచే రమ్య♦మై యగస్త్య
మౌని వసియించు పుణ్యాశ్ర ♦ మంబు గనుఁడు, పావనస్థలుల్ దర్శింపఁ♦ బోప మీఁగు

తే॥ ప్రసవజాల సంభృతమైన ♦ వన ముదారు, సంపదంబోలె స్థిర విభా ♦ సంబు నొందుఁ
బూవుఁబోఁడ్ల తీయని మోవిఁ♦బోలు ఫలము, లెల్ల ఋతువులలో ఫలి♦యించుచుండ

తే॥ అచటివారలు కనుఁగొప్ప ♦ లార్వకుండ్రు, గాఢనిద్ర సేయరు మోద ♦ కర సుఖంబు
లచట సుస్థిరమై యుండు ♦ నర్కుఁడేని, చొరఁగలేఁడు తగ్గనివగు ♦ ఝురములుండు.

తే॥ దాని దాఁట నిశాకరు ♦ దాఁకి యెరయు, నదియు భానుండు విశ్రాంతి ♦నను భవించు
పట్టునాఁ దోఁచునదియు నౌ♦పాండుశైల, మొండు కస్పట్టు నచటికిఁ♦బొండుమీరు.

సీ॥ సతతంబు జీవన ♦ సంధాత్రియై ప్రవ, హించుచుండుటచే ర♦హించుననియుఁ
గనక రేణువుల ము ♦ క్తాఫలంబుల రత్న, సంచయముల దొర ♦ లించుకొనుచు
గొల్లల కవ్వముల్ ♦ కొల్లలాడుచు ఘన, ద్రుమ నికరంబులఁ ♦ ద్రోచికొనుచు
జీవజాలముల నీ ♦ డ్చికొనుచు మునిఁగిన, వారి పాపము నోట ♦ వై చికొనుచు

---

* ఇట నుండి గల పద్యములలోని వింధ్య నర్మద దండక అగస్త్యాశ్రమము గోదావరి యనునవి కిష్కింధకు త్తరమునన్నవనుని. వింధ్యమును మధ్యప్రదేశము గా నుంచుకొని నాలుగుదిక్కులకు కపులను పంపెనని వ్యాఖ్యకారులు వ్రాసియున్నారు. అట్లు చూచినను తక్కినవియు స్థలక్రమ విరుద్ధములై యున్నవి.

తే॥ వచ్చు పావన నది యొండు♦వఱలుచుండు, ధర్మమార్గంబుకరణి నౌ ♦ దార్యమట్లు
పరఁగు గోదావరిం దాఁట♦శరవణాఖ్య,నమరు నదియుండు షణ్ముఖుఁ♦డందు నిలుచు

సీ॥ ఆవలఁ బోవ భి ♦ ల్లాంగనల్ మంచెల, పై నుండి పఱులఁ ♦ బొఱిఁదోల
సుడియంగ నొడిసెల ♦ సూర్యకాంతంబులఁ, జుట్టి వై వఁగ నెండ ♦ మిట్టికాచు
కొఱ్ఱచేల్గల కొండ ♦ కోనలఁ గాంతురు, కడచి చనఁగఁ జంద్ర ♦ కాంతగిరియుఁ
గనవచ్చు నదియును ♦ కడచనఁ బెక్కు-వి, శాల ప్రదేశముల్ ♦ సారుమీఱు

తే॥ నవల నాదిశేషుండు ఖ ♦ గాధిపతికి, నలికి డాఁగిన కొంకణ ♦ మను నిలాతిఁ
బొందవచ్చు నవ్వలను కు ♦ ళిందపురము, చేరఁగలరు మీరలు దాని♦మీఱి చనుఁడు.

సీ॥ హారుఁడు ఘనుండని ♦ హరియె ఘనుండని, వాదించు మూఢులు ♦ పడయలేని
సద్గతి కై వడిఁ ♦ జనరానిదియు సుర, నది పరిసరమునఁ ♦ బొదలునదియు
నభ్రంకషంబయి ♦ శుభ్రాంశుఁ డుగ్రాంశు, డను దీపకళికలఁ ♦ డనరు నదియుఁ
బ్రణతుల కభిమతా ♦ ర్థము లొసంగునదియు, నగు నరుంధతి గిరి ♦ మొగిని గనుఁడు

తే॥ కాంచిమొక్కఁడుదానిని♦గాంచి నదులు,గిరులు కొన్ని దాటిన ఖగ♦వరుఁడు సుధను
సర్పముల కిచ్చి తల్లిదా ♦ స్యంబు దీర్చు, తలము మరకతగిరి దానిఁ♦గలయఁగనుఁడు

సీ॥ ఉత్తర భాషయా ♦ నురు సంస్కృతమునకు, దక్షిణ భాషయా ♦ ద్రావిడమున
కెల్లగాఁ గలదియు ♦ నెల్ల వేదాంతముల్, వివరించు తత్త్వంబు ♦ నెలయునదియు
మేటి ధర్మములకు ♦ మేరయా నదియు న, సామాన్యమగుట యు ♦ శశ్వరీర
మట్లు ప్రకాశించు ♦ నది మహర్షులకు మ, హత్త్వములకు స్థాన ♦ మైన నగము

తే॥ వేంకటాచల మనుపేర♦వెలయుచుండు, దొందములఁ ద్రోచి సమ సుఖ♦ముఖులై న
తత్త్వవేత్తలు జ్ఞానాగ్ని - దగ్ధకర్మ, లైన తపసు లా శైలంబు - నందుగలరు. 2౧౮

సీ॥ సర్వపాపఘ్నములు ♦ స్నాన తీర్థంబులు, మౌని ప్రశాంతాశ్ర - మ స్థలములు
రత్న పుంజములతో - రాజిల్లు చటియలు, వేల్పుబోటుల గాన ♦ శ్రుతము వినుచు
సారంగ పోతముల్ - శార్దూల శాబముల్, ద్వేషంబు మాని ని - ద్రించు చోట్లు
కాంచువారలకు నాఁ♦కలియుఁ గన్పింపదు, విసుగు పుట్టదు మోహ ♦ మెసఁగుచుండు

తే॥ గిరిని దర్శింపఁ గల్మష ♦ గిరు లడంగు, డాసినఁ ముక్తి తప్పక ♦ డక్కు-చుంట
మనకుఁ గార్యభంగంబగుఁ♦గనుక సచట, దూరమున నుండి ప్రణుతించి♦పోలఁగుఁడీరు

సీ॥ విమల ప్రభావ ని ♦ వేశ మయ్యది గాన, రావణుం డచటికి ♦ రాముఁ డేఁగి
గొనిపోవఁ డవలికిఁ ♦ జని తొండమండల, మునఁగాంచి విఖ్యాతి ♦ నెనసి స్వచ్ఛ
శీతలవారిచేఁ ♦ జెన్నారి సజ్జన, చిత్తంబువోలె ను ♦ దాత్త మగుచుఁ
బ్రవహించు కావేరి ♦ వఱలు చోళుల దేశ, మును దాఁటి యవ్వల ♦ మునుల వసతు

తే॥ లగు ప్రదేశబులం గాంచుఁ ♦ డలఁత లేక, యలసు లెన్నండు సఫలత ♦ నందలేరు
కడచి ద్రవిడభాషను వేరు ♦ గాంచిరట్టి, పాండ్యదేశంబునకుఁ బొండు ♦ ప్లవగులార!

మ॥ మలయాద్రిం గల యా యగస్త్యమునిని ♦ ర్మాణించు భాషాస్ఫుర
త్కలనా ద్రావిడ సంఘముం గనినఁ ద ♦ ద్భాషా సుధా మాధురీ
కల నాదం బది క్రమ్మఁజెల్లుటకు నాఁ ♦ కం గూర్చుం గాఁబట్టి మీ
రల శైలంబున కర్థి మ్రొక్కి చనుఁడీ ♦ యంభోనిధిం దాఁటఁగన్. ౭౨౧

సీతా సౌందర్య వర్ణనము.

సీ॥ దారిలోఁ బ్రకృతి సౌం ♦ దర్య పూర్ణంబగు, దరులతో విలసిల్లు ♦ తామ్రపర్ణి
ద్వీరద పోతంబులు ♦ విచ్చలనిడిఁ జరి, యించు సానువుల మ ♦ హేంద్రనగము
కలవు వానిని గాంచి ♦ కడచి యవ్వలఁ జూచి, నెలలోన మరలి రా ♦ వలయు ననుచు
సుగ్రీవుఁ డాజ్ఞ యి ♦ చ్చుట గాంచి రాఘవ, ప్రవరుండు కపివీరుఁ ♦ బవనసూను
తే॥ నతఁయ కటాక్ష వీక్షణ ♦ మాస్పి యరసి, యతనిచేఁ గార్యసిద్ధి యా ♦ నని గ్రహించి
యేకతమునకుఁగొనిపోయి ♦ యెలమితోడఁ, గొన్ని యంగమచ్చముల వా ♦ క్రువ్వఁదొడఁగె

సీతా సౌందర్య వర్ణనము.

శా॥ శ్రీరాంభోనిధిఁ బుట్టు విద్రుమ లతా ♦ చ్ఛేదంబులం దెచ్చి సాం
ద్రార్క లత్తుక పూసి చంద్ర దశకం ♦ బాపైనఁ బొందింప నే
తీరా నవ్వ్యధిఁ గాలి వ్రేళ్లమరు ధా ♦ త్రీపుత్రికిం గావునన్
నీరేజాతులు సాటిగావు వినుమా ♦ నిక్కంబుగా మారుతీ! ౭౨౩

మ॥ మెఱుఁగుంబోఁడుల నింపు సొంపెసఁగు న ♦ మ్మ్రోఁగాళ్లకున్ సత్కవుల్
తెఱఁ గొప్పం గమఠంబులన్ సదృశరీ ♦ తిం బోల్చి వర్ణింతు చ
క్కెరకంబున్ మధురంబులౌ పలుకులం ♦ గీలించు చంద్రాస్య కా
యలఁపౌ సామ్యము దెల్పు టజ్ఞత యగున్ ♦ న్యూనోపమం బాటచేన్.

మ॥ విలిఖింపంగ నశక్యమై తనరు పూ ♦ విల్కాని చేయమ్మ లీ
లల నొప్పారెడి సీత జంఘలకుఁ బో ♦ లం జూచి విద్వాంసు లా
కలనం దెల్పెడి శాలిగర్భము నిషం ♦ గంబున్ మహాగ్రాహ్యమున్
దెలుపం గల్గెడు మోదమేది? త్రిజగ ♦ ద్విఖ్యాత వీరోత్తమా! ౭౨౫

తే॥ కలికి పాబగు పీరోమోరు ♦ వులకుఁగవులు, సహజముగఁ దెల్పు కదళికా ♦ స్తంభములను
తొలుతనె జయించె నన వేఱు ♦ తొడరి తెలుప, నుపమ లేదయ్యె జగమున ♦ నూహసేయ
తే॥ కంచుకము దాల్చు చక్రవా ♦ కముల సారు, పసిఁడిగిండ్ల మెఱుంగును- పరఁగఁగల్గు
కుచభరంబుస నసియాడి ♦ కునియు కౌను, కలదు లేదను తత్త్వంబు ♦ కరణి నొప్పు.

ఉ॥ సౌష్ఠవజాలమున్ జగతి ♦ సాదసచేసి గడించి బ్రహ్మయున్
నిష్ఠను మెచ్చులాఁడులను ♦ నేర్పున సృష్టి యొనర్చుచుండె బిం

బోష్టి తను ప్రకాశమున ♦ నొప్పుగఁ గానఁగరాదు కౌను నే
సుష్ఠుగ నంటియే కలుగు ♦ చొప్పు గ్రహింతు నిజంబు పాననీ! ౭౨

మ॥ వటపత్త్రంబును వెండిపల్లియరమ్ము ♦ వర్ణాటుఁ డంకించి వ్రా
యుటకుం గూర్చు పటంబు సద్ధము కవి ♦ ప్రోక్తంబులై యుండు ని
చ్చోటి నవ్వానిని పోల్చి పల్క నుపమా ♦ స్తోత్రంబులౌ మైథిలీ
పటు భవోదర పద్ధతిం గసిన-చోఁ ♦ బ్రజ్ఞాధనీ! పావనీ! ౭౩

శా॥ నంద్యావర్తపు మధ్యరంధ్ర మది గాం ♦ చక్ సౌరుగా నుండినక్
నింద్యంబౌ నుపమానమా గుణవతీ ♦ నిమ్న స్ఫుర న్నాభికిక్
సంద్యోతంబగు దోయ నదీ విమల వా ♦ స్సంఘాత జావర్త మా
నంద్య ప్రక్రియఁ గాంచినాఁడ నది యె ♦ న్నక్ వచ్చుఁ దత్సామ్యముక్.

తే॥ తరుణి నూఁగారు నాప్రాణ♦ధార యనియె,తలఁపు మది కౌనులత యెగు-దలకుఁ బ్రాఁకి
యలమ నొఱగనీకుంచు మా♦ తాకుఁబోలు,ననుచుఁ దెలుపంగఁదగునాశు♦గాత్మజాత!

చ॥ దళముల రాపిడిం దనువు ♦ దద్దురు వోవున యన్న శంకతో
జలజము నుండి వెల్వడిన ♦ సాగరకన్యకకుక్ వళిత్రయం
బిలఁ గల ముద్దరాంద్ర ససి ♦ నింపును సొంపు హరించు కీర్తిక్
సులలిత రీతి వ్రాయు జయ ♦ సూచక రేఖలొ నాఁగఁ బొల్చెడిక్. ౭౩-౨

చ॥ కనకపుగిండ్లు పోల్పడవు ♦ కందుకముల్ సరిరావు చక్రవా
కిని జత పొందియుండదు చి ♦ గిర్చిన పూవుల కుచ్చ లారహిం
గొన వెడనీరు కాయలును ♦ కూడవు పో చదరంగకాయలుం
బొనరవు కల్క-చన్నులకుఁ ♦ బోలిక కన్పడదయ్యె నింతకుక్. ౭౩

ఉ॥ లేవెము రిక్తుదండములు ♦ లేమ భుజంబుల సాటి యెంచి నే
నావిలచి త్తతక్ గనుల ♦ నశ్రులు రాల్చుచు నుండుఁ గాని యా
దేవి భుజంబు సాటియగు ♦ తీరు గనుంగొన నేరనైతి వా
పోవక యుక్కు-గుండియను ♦ పొందినఁ గాదె వచింప నిమ్మగుక్. ౭౪

తే॥ అతివ ముంజేతికిని సామ్య ♦ మరయ లేదు, దిరిసెనయును కాఠిన్యమై ♦ పరఁగు మకర
వీణియయు సరికాదికఁ♦బృథివియందు, సౌష్ఠవము మించి యొకఁడున్నె ♦సౌష్ఠవంబు

తే॥ ఎట్టకంకేలి చివుళ్ళుల ♦ నెన్న నేల?, కల్ప కిసలయములు నవ్య-కమలజములు
నందెలు ధ్వనింప నందమా ♦ నడుగు జతకె, సాటిరావనఁ గేలకుఁ ♦ జాటఁదగునె?.

చ॥ చిలుకల ముక్కులుక్ జెలువ ♦ సీత నఖద్యుతిఁ బోలలేవ యం
చలికులవేణు లాలిగొన - నమ్మఖవైరము నూని కిన్కమైఁ

జిలుకలు నేఁటికిఁ విడక - స్త్రీల ముఖంబులె యంచు దొండలం
దొలుచుచుఁ దృప్తినొందుననఁ - దూకొని సామ్యమికెందు దెత్తునో? ౨౩౭

చ॥ కర చరణంబులం దనియఁ - గాంచెడుచో మదిఁ దట్టుచుండుఁ దా
మరసము లట్టులే చెలువ - మంగళ కంఠము గాంచువేళ నే
చ్చరముగఁ బోఁక వృక్షమును - శంఖము జ్ఞప్తికి వచ్చుచుండు నా
సరసిజనేత్ర యందమును - సాటి గనుంగొని నిశ్చయింపుమా. ౨౩౮

తే॥ వెలఁది నోటికిఁ బగడంబు - బింబ ఫలము, నెఱ్ఱగలువ బూరుగుపువ్వు - నింద్రగోప
మును పలాశసుమంబుఁ దె-ల్లని వెయగుట,నుపమకాలేవు తననో రె-యుపమయగును

తే॥ ఎఱ్ఱ యమృత మెఱ్ఱని తేనె.యిలను లేవు,తలఁచు మాత్రాన నవ్వి మో -దంబు నిడవు
తెఱువ యధరంబునకు సాటి - ధరణి లేద, యేది చెప్పిన గౌరవ- హీనము చుమి. ౨౩౯

ఉ॥ జానకి దంతపాళికిని - జాజులు ముత్తెసరుల్ స్ఫుటంబులై
జానగు నెమ్మి యోఁకల పి - సాళి బుడంబులు సాటి యన్నచోఁ
దేనియతోడ వారిధి మ - థించి గ్రహించిన వెన్నతోడ నా
మానిని వాక్యజాలము స ♦ మానము చేసి వచించుటేయగున్. ౨౪౦

ఉ॥ ఊసరవెల్లియున్ దిల సు ♦ మోన్నతియున్ మఱి నీరు గుబ్బియున్
నాసికతో సమాన మన ♦ నాణెముగా జిగి లేదు వానికిన్
వాసవు చిత్రకారుఁడును - వ్రాయఁగలేఁడటు గాన జానకీ
నాసను గాంచియే ననుపు ♦ నౌరు నెఱుంగ నగున్ మరుత్సుతా! ౨౪౧

ఉ॥ వంగిన వంగ చిక్కు-డును ♦ వ్రాలనుశ్రీయును ముంతమూమిడిన్
పొంగుచుఁ జాటి బాలకులు ♦ పోలికగాఁ గొనువారు పండితో
త్తుంగులు పల్క వెఱ్ఱులని ♦ త్రోవఁగవచ్చును కుండలంబులే
యంగన వీనులై జనన ♦ మందెఁ బురాత్త తపః ఫలంబుచే. ౨౪౨

ఉ॥ శ్రీపతివోలె నల్లనయి - క్షీరపయోనిధిఁ బోలెఁదెల్లనై
యేపగు వాలు వాఁడిమి జ ♦ యించిన కన్నుల మేల్గభీరిమన్
దేపకుఁ దేప గాఁగ వెయి ♦ తేపలు చూచినఁ దృప్తి లేదు నీ
చోపమమా సముద్రమితి ♦ యూహకు నందదు పోల్చి తెల్పఁగన్. ౨౪౩

ఉ॥ సామ్య మొకింత యుండినను ♦ చాటి వచింపఁగవచ్చు సాజమై
రమ్యములైన పోలికల ♦ రాణ రహింపదు పూవు టమ్మలన్
గామ్యముగా రహిందొడుగు ♦ కాముని చాపము రెండుకొమ్మలున్
సమ్య గుదారతం గొనవు ♦ జానకి బొమ్మల పోల్కిఁ దెల్పఁగన్. ౨౪౪

చ॥ చెలువము గల్గు తామరల - సిగ్గిలఁజేయు పదంబులొప్పు నా
చెలువ లలాట లావణీక - సీను ద్వితీయవిధుండు కాంచి సి
గ్గిలి నెఱ పున్నమందునను - గీడ్పడి యెల్లదినంబు లెచ్చు త
గ్గులు గొనఁడేని వానినొక - కోపునఁ బోల్పఁగవచ్చు మారుతీ! ౨౮౬

ఉ॥ వారక కానఁజేరు పిద - పఁ వనజాక్షికి దువ్వి వేరలం
కారము సేయుచుండు చెలి - కత్తెలు లేరుగదా? యటుండ నా
వారిజనేత్ర నై జమగు - వక్రత నొందిన ముంగురుల్ మనో
హారిత నొప్పు; నీలమణి - యందము నొల్లవు సాటిగాఁ గొనఁ. ౨౮౭

ఆ॥ వానమబ్బుచిగురు - వంగిన విండ్లు ము, నై ఱన వస్తువుల ని - శాధిపతిని
గూర్చి బ్రహ్మచేసెఁ - గొమ్మ నెమోమ్ము నీ, వచటఁ గాంచు నప్పు - డరయఁగలవు

ఉ॥ సన్నని వస్తుజాలమును - సాంద్రముగా నొనరించినట్లు మ
బ్బు న్నెఱిఁగట్టి తావియును - పొందఁగ ధూపముఁవెట్టి క్రమ్మఱిఁ
జెన్నుగఁ గప్పునీట జిగి - చేసి రుటంబుగ మోపు గట్టి సం
పన్నత వ్రేల వైచిన క్ర - మంబున నొప్పుఁ గురుల్ వెలందికిఁ. ౨౮౮

చ॥ కమలము ముండ్లు గల్గినది - కంజవిరోధికి మచ్చయుండు నీ
క్రమమునఁ జూడఁ జూడఁగ జ - గమ్మున మేలగు వస్తుకోటి యం
కము నొకటేని పొందినవి - కాని విదేహతనూజ యెట్టిలో
పము వహియింపకుండునది - పావని! కాంచియె నిశ్చయింపుమా. ౨౮౯

ఉ॥ అద్రిజలోనుగాఁ గలుగు ♦ నంగన జాతికి నుండఁదగ్గ సా
ముద్రిక లక్షణంబు లవి ♦ పూర్తిగ లక్ష్మికి నుండఁబోవు త
ద్భద్ర గుణంబులెల్లఁ బరి ♦ పక్వ దశన్ గడియించి చెండె నా
భద్ర గజేంద్రయాన నవి ♦ పావని! సీకట నానవాళ్లగున్. ౨౯౦

ఉ॥ పిల్లనగ్రోవి కోకిలము ♦ వీణియ ధ్వరము గోరువంక నా
నెల్లెడఁ గ్రమవాక్కులకు ♦ నేర్పడఁ బోలిక గూర్చు వస్తువుల్
కొలఁగఁజేసి యానలువ ♦ కోమలి వాక్కులఁ గూర్చెఁ; బోలికన్
జెల్లరె! యింతదాఁక మఱి♦చేయఁడు చేయునొ యేమొ మీఁదటన్?౨౯౧

మ॥ పరఁగన్ జానకి క్రమవాక్కులకు నౌ ♦ పమ్యంబు లార్జించుచో
దొరకుం దేనియ పాలు మున్నగునవా ♦ త్రోవన్ నిచారింప దే
వరలాహారము గల్గుఁగాని యవి జి ♦ హ్వేంద్రస్తి గావించు నా
హరవౌ వాక్కులఁబోలె నించునొకొ స♦ర్వాంగీణ సౌహిత్యముల్.౨౯౩

సీ॥ సారసాకరముల ♦ సంచరించుటయండె, యులవాటుపడిన రా ♦ యంచగములు.
నోరైన జేజవ్వ ♦ నంబున విలసిల్లి, వనములఁ దిరుగు హా ♦ స్తినిచయమ్ము
తీరైన నడకలఁ ♦ దీరినవని సీత, నెమ్మి నడకఁ బోల్ప ♦ సమ్మతింప
ధారావిశుద్ధిచే, ♦ సొరుగాఁ జదువంగ, విన నింపుగూర్చు క ♦ విత్వమల్లు

తే॥ పండితవరేణ్యులు రచించు♦పద్యగతులఁ,బోలియెయ్యారమును సొంపు♦పొంపుగలిగి
యుల్లసిల్లును జానకీ ♦ యువతి నడలు, పరమ పావన చారిత్ర! ♦ పవనపుత్త్రి! ౭౫౮

సీ॥ మావి చిగుళ్లు ని ♦ మ్మళముగ నెల్లప్పు, డొక్కటే తీరున ♦ నుండలేవు
బంగారు వెతఁజెంది ♦ వన్నియ చెడిపోవు, రత్నకాంతులు మగ్గి ♦ రాపునొందు
సౌదామినియు బిని ♦ శ్చలత నుండఁగ జంకి, మొగుళ్ళుల డాఁగురు ♦ మూఁతలాడు
వనజముల్ వెనుకంజ ♦ వై చి నీటను డాఁగు, సీత మైచాయకు ♦ స్థిరముగాఁగ

తే॥ నొక్కటేనియు నుపమాన ♦ మొత్తిపలుకఁ, దగినయది లేదు తెలుపంగఁ ♦ దలఁపుగొన్నఁ
దన శరీర వర్ణమె చుమీ ♦ తనకు సాటి, యనఁగవచ్చు జగద్ధ్యేయ! యూంబనేయ! ౭౫౯

శా॥ ఈ లోకంబున జానకిం దొరయు స్త్రీ ♦ లే లేరు లేరంచు నీ
వాలోచించి దృఢాత్మకుండవయి స ♦ మ్యగ్రీతి నన్వేషణా
లోలత్వంబున నేగి ధాత్రిసుత నా ♦ లోకించి యా చాయగా
నీలో నమ్మిక దోఁచుచోఁ గదిసి మ ♦ న్నింపంగ మాటాడుమీ. ౭౬౦

చ॥ జనకుని యాగముం గనెడి ♦ చక్కటిఁ గౌశిక్షుతోడ వచ్చు నాఁ
డనువుగ మేడమీఁద నడ ♦ యాడుచు నుండిన యామెఁ గాంచి నే
మనమున నారటంపడితి ♦ మానిని మిన్నయు వన్నుగాంచి కం
తుని పరి కోర్వలేక నిసి ♦ దూపిలు చుండెను దానిఁ దెల్పుమా. ౭౬౨

మ॥ భవకోదండ విఖండన క్రియను ని ♦ ర్వర్తించు టాలించి యా
నవ కందర్పుఁడె యానొ కాఁడొ యనుమా ♦ నంబయ్యెఁ గాకున్న నూఁ
కువ జీవంబుల వీడనుఁటి నని నా ♦ కుండెల్పెఁ ♦ దర్వాతఁ దేఁ
కువ నీవార్తను నమ్మకంబొదవ వా ♦ క్రువ్వందగుఁ మారుతీ! ౭౬౪

మ॥ ఘన మత్త ద్విప కుంభయుగ్మము క్రియ ♦ గర్వంబుతో నొప్పు స్వ
స్తన దుర్గంబుల మోవలేక యసవై ♦ జవ్వాది మధ్యంబుతో
జనకాస్థానముఁ జేరవచ్చు తరుణిక్ ♦ సౌదామినీ వల్లిక
గను విన్నాణము గూడ నాయమకు వే ♦ డ్కం దెల్పుమా మారుతీ! ౭౬౬

ఉ॥ కాసకు నేగుదెంచు తఱిఁ ♦ గాంతయు వెల్వడ నింతదాఁక స
న్మానముతోడ నాకుఁ బరి ♦ ణామ సుఖంబులఁ గూర్చుచుంటి వీ

పై నధికార్తి గూర్చఁ జల ♦ పట్టితివా? యన నాథుఁబంబులన్
మానుగఁ గూర్చుకొంచు వ్యస ♦ నమ్మున నుపూనుట జ్ఞప్తిసేయుమా. ౭౯౦

ఉ॥ రాజ్యరమం ద్యజించుచు న ♦ రణ్యము చేరఁగనున్న నాథ! నీ
ప్రాజ్య సుఖంబు లన్నిటికి ♦ భంగము నేఁ గలిగింతునేమొ? నన్
ద్యాజ్యమునేయ సర్వము సు ♦ ఖాస్పదమై చనునేమొ? యంచు సా
యుజ్యముకై తలంకి నెగు ♦ లొందిన చందము దెల్పు మారుతీ! ౭౯౧

చ॥ పురమును వీడి కానలకుఁ ♦ బోయెడివేళ సుధాంశు మండలం
బొరసెడు కోట వాకిలికి ♦ నొప్పుగ వచ్చెడు మున్నె పాదముల్
విరఁగవోవ నిల్చి 'యట ♦ వీస్థలి యెంతగ దవ్వొ' యన్న భూ
వర తనుజాతకిద్ది విసు ♦ వాసము పుట్టఁగఁ బల్కు మారుతీ! ౭౯౨

మ॥ అని యీరీతిగ నానవాళ్లు గల వా ♦ క్యంబుల్ నిరూపించి పా
వనికిన్ ముద్రిక నిచ్చి కార్య మెదియుం ♦ బ్రత్యూహము ల్లేక ప్ర
మ్నాన గావించి ప్రమోదదాయివయి ర ♦ మ్మా యంచుఁ బల్కన్ మరు
త్తనయుం డాదట మ్రొక్కి రామ కరుణా ♦ దర్పోద్ధతిన్ వెళ్లెడిన్. ౭౯౩

మ॥ పర దేహ క్షితి వాహినీ హలమునన్ ♦ భంగించి భాస్వద్యశ
స్కర సస్యంబులఁ బంటవెట్టుటకు ను ♦ త్సాహంబుతో నంగదా
ద్యరి దుర్వారులు కీశరాడ్వరుని స ♦ ప్తాశ్వాన్వయాబ్ధిపపా
కరులన్ వీడ్కొని మ్రొక్కి వెళ్లెడిరి వ్య ♦ గ్రస్ఫూర్తిఁ గుప్పించుచున్.

౧౧ బిలనిర్గమన పటలము. (౨౪)

తే॥ తరణిసుతుని యాదేశ మాఁ దలను దాల్చి, యంగదాదులు వెడలు న♦నంతరంబు
తక్కు దిశలకు వినతాది ♦ తెరుచరులును, పరవు నుత్సాహగరిమతోఁ ♦ బయనమైరి.

తే॥ తక్కుదిశల కేగినవారిఁ ♦ దడవనేల?, పట్టుదలతోడ దక్షిణా ♦ పథముఁ జేరు
నంగదాదులు చనిచని ♦ యవనిజాత, వెదకు తమితోడఁ జేరిరి ♦ వింధ్యగిరిని. ౭౯౪

ఉ॥ * చెందిరవన్నెతో మణుల ♦ చెన్నగు కాంతులతోడ సాంద్రమై
సందియ వన్నియం జిలుకు ♦ చక్కని యంబరమట్లు వెల్గుచున్
జందురు నిర్ఝరంబులను ♦ సర్పచయంబులఁ బొందియుంటచే
నిందు ధరాగ్రచూడమను ♦ నేదైఖ నొప్పిన వింధ్యఁ జేరుచున్. ౭౯౫

చ॥ గిరి కుహరంబులున్ మణి వి ♦ కీర్ణ విభాసిత సానుదేశముల్
గురు శిఖరంబులున్ వెదకెఁ ♦ గోఁతుల మూఁకలు పెక్కు నాళ్లకే

---

*. పూర్వోపేటలములోని పలువిధభగ్నవముతే యిటనుండి కలవు.

నరయఁగరాని యా కుధర ♦ మంతయు నొక్క దినంబులోననే
పరవుచు నెంచు చూచినను ♦ వానర సేనయె తోఁచునట్లుగా. ౨౬౮

చ॥ పుడమికిఁ జేలయా నుదధి ♦ పొంకము నొందిన కేశరాజి యా
పుడమికుమారి మించులను ♦ భూషలఁ దాల్చిన కారుమబ్బు నా
నడరు కురుల్ ప్రకాశిలు వ ♦ రాంగిని రాముని రాణి రోయుచున్
విడువక వేసటం గొనక ♦ వింధ్య గిరీంద్రముఁ జుట్టి రత్తఱిన్. ౨౬౯

ఉ॥ కొందలు వ్యోమమండెగసి ♦ కొందలు డిగ్గుచుఁ గొంద తెక్కుచున్
గొందలు కుంజముల్ గుహలు ♦ కొందలు శుద్ధ జలాశయంబులన్
గొందలు నిర్ఝరీ దరులఁ ♦ గోరిక రోసిరి చూడకుండు తా
వంపునఁ గల్గునేని యది ♦ యంబుజ సంభవు సృష్టి కానిదే. ౨౭౦

చ॥ పృథివికి మేల్మిఁగూర్చి ఫల ♦ విస్తృతిచేఁ బొగడొందు దక్షిణా
పథమున మైథిలి వెదకు ♦ వానర వీరులు, కారు మబ్బులున్
బ్రథితిముగా లులాయములు ♦ భాసిల గుర్తెఱుఁగంగరాని య
ద్వీధమున నొప్పు నర్మదను ♦ వేగమ డాసిరి ప్రీత చిత్తులై. ౨౭౧

కం॥ అంచలు గ్రీడించెడి ప, ట్లంచితముగ దేవకాంత ♦ లాడెడు చోట్లున్
గాంచిరి మధువానిన యళి, సంచయములు రొదలు సేయు ♦ సముచిత తలముల్.

సీ॥ ధరణిజాన్వేషణ ♦ తత్పరులగు కపుల్, నల్ల సైకతమును ♦ నేరు కురులు
నీలాలకములను ♦ రోలంబ సంతతుల్, ముసరిన ముఖ తామ ♦ రసచయములఁ
దరఁగలు త్రోవఁగా ♦ దరుల సరులుగాఁగఁ, గొదరు ముత్తెములను ♦ రదనములను
హంసయానంబుల ♦ హరిణ నేత్రంబులఁ, గనిన వారలె కాని ♦ కలికిమిన్న

తే॥ గాత్రమును పూర్ణముగ నెంపుఁ గానరై రి, తనలి మదకరులును కరే ♦ ణువులు గలిసి
మదము తోడఁ గ్రీడించు నర్మదను దాఁటి, యవలికిం బోయి రెల్లెడ ♦ నరయు నాస.

ఉ॥ రత్న మయూఖరాజి జిగి ♦ రాజిలు శృంగములందు పుట్టుచున్
బ్రత్న పథంబులన్ వలులు ♦ పావనులంబలెఁ బొంకు నిర్ఝరుల్
నూత్న రుచుల్ తొలంకు సుమ ♦ నో వర క్షేటము హేమకూటమున్
యత్నముతోడఁ గీశులు ధ ♦ రాత్మజ రోయఁగఁ జేరి రాదటన్. ౨౭౨

తే॥ పరిసరంబుల యంపున్న ♦ తరులు గిరులు, తెక్కు వస్తు జాలంబులు ♦ తమ నిసర్గ
వర్ణముల పీడి యా పరంజి ♦ పగిది వెలుఁగు, చుండుఁ గాన స్వర్గంబుతో ♦ నొప్పుమీఱు

తే॥ అచట వసియించు మృగపక్షి ♦ నిచయములకు, నందుగల హేమరజముపై ♦ నంటికొనఁగ
మేలుమంపలి వస్తువుల్ ♦ మెఱయు లీలఁ, గాంచనమయంబులై ప్రభా ♦ కరములయ్యె.

కం॥ బంగారు రేణువులతో, రంగారు జలంబు పద్మ ♦ రాగ మణులతో
డం కూడి పాఅ నగ్నిఁ గ, రంగిన బంగరువువోలె ♦ రాజిలు గిరియుక్ 222

తే॥ క్రమ విద్యాధరాంగనా ♦ గానరవము, నిర్జరీ నటచ్చరణ స♦ న్నిధతరవము
ఘింకృతులు గర్జనములు ప్ర ♦ కీర్ణమగుచు, హేమకూటంబు గౌరవ ♦హృద్యమయ్యె

తే॥ దనుజు వాసస్థలం బిందు ♦ తనరు ననుచు, ధరజ గన్పడునంచు మో ♦ దమున నుబ్బి
కొంద రాడిరి నెగసిరి ♦ కొంద అసుర పైని కోపాసఁ గనులెర్ర ♦ పఱచినారు. 223

తే॥ ఈమహీధరమున గోల ♦ నేణనేత్రఁ, డెలియఁగలము రామని చింత ♦ దీర్పగలము
పొదఁ డనుచు నుల్ల ముప్పొంగ ♦ వెదకఁగోరి, గిరివరం బధిరోహించి♦ శేవరులు.224

తే॥ జరగు చుండఁగఁ గనికరి ♦ శరభ సింహ, భల్ల శార్దూల నికరముల్ ♦భయము నెంది
పొదలఁ దూఱుచు నుండఁగఁ ♦ బూవుఁబోఁడి, వెదకి కానఁగ నేరక ♦ నిసువు పుట్ట.

ఉ॥ అంబర చుంబితం బయిన ♦ యగ్గిరి యంతట రోసి క్రూర స
త్త్వంబుల కాకరంబయిన ♦ పర్వత మియ్యది డైత్యనాథు వా
సం బిట లేదటంచుఁ గపి ♦ సత్తము లయ్యెడనుండి క్రిందికిం
బంబిన చండ వేగమున ♦ వచ్చిరి క్రమ్మఱి దేవిఁగానఁగ. 225

తే॥ అంత నంగదాదులు సైన్య ♦సంతతిఁగని, మీరు పడమటి తీరంపు ♦ మేదినీ ధ
రముల వెదకి మహేంద్ర పర్వతమునందు, మమ్ము గలిసి కొనుండని ♦ నెమ్మి నంపి.

ఉ॥ పావని జాంబవంతుఁడును ♦ వాలిసుత ప్రభృతుల్ జిగీషువుల్
ధీవరు లొక్కఁ జుఁ దొలి ♦ దిక్కుగఁ బాయ వహించి పోవుచుఁ
ద్రోవను వారి శూన్యమయి ♦ దుస్తరమై హరిదశ్వుఁడేయుం
బోవఁగ జంకు కొంకు గొను ♦ పోట యెడారిని గాంచి రొక్కఁడఁ 226

చ॥ మృగములు లేవు పక్షులును ♦ వృక్ష లతాములు లేవు రాలు నీ
ఱుగఁ బయికేగుచుండు న ట ♦ రోసిన వెల్వలినుండి వచ్చునే
తెగ యగు వస్తువెనఁ బడి ♦ త్రెళ్లి పదంపడి బూది యూచు నా
శుగమునఁ జేరి పైకెగయు ♦ సూక్ష్మ రజంబగు; వేఱు లేదటఁ 227

చ॥ తెలియక యేగినట్టి కపి ♦ ధీరుల యింద్రియ రాజి నొగ్గిఁ
డెలివియు నామమాత్ర మగు ♦ దేరఁగ గాత్రము లుక్కఁ దూపిలఁ
బొలుపతి తప్తకుంభమున ♦ బ్రుంగి తపించెడు పాపులంబలెఁ
వెలవెల పోయి తాపమున ♦ వెక్కసపాటు వహించి రయ్యెడఁ. 228

ఉ॥ నాల్కలు వెళ్లఁబెట్టి చర ♦ ణంబులు బొబ్బలు వోవ శ్రుక్కుచుఁ
బల్కఁగ లేక కాలిడఁగ ♦ బాధల నొందుచుఁ దూలి సోలుచుఁ

నిలక్కడ దప్పి బాణలిని ♦ నివ్వరి పేలల మాడ్కి మాఁడుచుఁ
బెలుక్కొ జీవితాశలను ♦ వీడిరి తప్పెడు త్రోవ లేమిచేఁ. ౭౮౭

ఉ॥ ఆశ్రయమంద నీడ యిసు ♦ మంతయు లే దసువుఁ తొఅంగుటే
ప్రశ్రయమందఁగాఁ దగిన ♦ పద్ధతి యంచుఁ దసించి తీపిచే
నేశ్రమ మందియైన వెలి ♦ కేగఁ దలంచి కడంక నేయఁగా
నాశ్రమరీతిఁ గన్పడె గు ♦ హాముఖ మొక్కటి యంత వారికిఁ. ౭౮౮

చ॥ ఎడరునఁ గల్గు నీయెడరు ♦ నేక్రియ దాఁటఁగ జాలు వారమో
పుడమికుమారి నేపగిదిఁ ♦ బోయి కనుంగొను వారమో కటా
యెడవు నెఱిట్టులో కడచి ♦ యేగి గుహా ముఖమందు వొచ్చిన
బడలిక వోవు భూసుతను ♦ బాలిశుఁ డచ్చట దాఁచెనేమొకో? ౭౮౯

చ॥ అని పలువంతలం బడుచు ♦ నా కపిముఖ్యులు తమ్ము భాస్కరుం
డనువుగఁ బట్టి దప్పికయు ♦ నాఁకలి దీఱఁగ ప్రొంగు నన్న భీ
తిని గొని సేమమందు పగి ♦ దిం గని చీఁకటి గుంపు లిచ్చటఁ
దనుకఁగ డాఁగె నన్న క్రియఁ ♦ దారు గుహాంగని చొచ్చి రత్తఱిఁ. ౭౯౦

ఉ॥ పోయిరి కొంతదవ్వు మఱి ♦ పోవఁగలే కడుఁగైనఁ బెట్టఁగాఁ
బోయిన మార్గముఁ మఱియుఁ ♦ బోవఁగ మార్గము తోఁపలేదు వ్రేఁ
గై యిరవొంది వేరి విల ♦ యంబు గడింపని చిమ్మచీఁకటిఁ
దాయము నొంది యొండొరుల ♦ దాయఁగఁ జూడఁగలేక యూర్చుచుఁ.

శా॥ కర్తవ్యంబును విస్మరించి తత దిం ♦ గ్రాభ్రాంతాత్ములై భీతిమై
నార్తత్రాణపరాయణాత్మక! జగ ♦ త్ప్రాణప్రియా! కావవే
మూర్తంబై తగు కాళరాత్రి పగిదిఁ ♦ బ్రొగ్గించి బాధించు నీ
యార్తిఁ మాన్పఁగ నీవ దిక్కని కపుల్ ♦ ప్రార్థింపఁగా నాతఁడున్. ౭౯౯

శా॥ మీకుఁ జీవము లిచ్చెదఁ దిటవుమై ♦ మీరెల్లరుం గూడి నా
తోఁకం గట్టిగఁ బట్టికొంచు వెనుకఁ ♦ దోయంబుగా గండు శో
కాకంపంబులు మానుఁడం చతఁడు హ ♦ స్తాంభోజముల్ చాఁచి ఘో
రాకారాంధక మార్గముం దడవె సం ♦ ప్రార్థించి సీతాపతిఁ. ౭౯౩

తే॥ ఆశుగ సుతుండు దొడ్డ దే ♦ హంబుతోడ, మెఱుపుఁబోలిన పోగుల ♦ మిసిమి తనకుఁ
ద్రోవఁ జూపుచుఁ జీఁకటిఁ ♦ దొలఁగజేయ, వేగ నడచెను ప్లవగులు ♦ వెంబడింప. ౭౯౪

కపులు స్వయంప్రభ మేడను కాంచుట.

చ॥ కపులు విలంబులో నడచి ♦ కాంతి జగత్త్రయి కిచ్చుచుండు నా
తపనుఁడె నిల్చి పాలవ వి ♦ ధమ్ము నొనర్చు పురంబొ? స్వర్గముం

ద్రపగొను చందమొంది జిగి ♦ రాజిలు లచ్చి మొగంబొ? నా నసం
తపనము గూర్చు పట్టణము ♦ దాపునఁ గాంచిరి మోదితాత్ములై. 247

ఉ॥ కల్ప కుజంబులం జెనయు ♦ కాంచన వృక్షములుఁ మనోహరా
నల్ప జలాశయంబులు మ ♦ హా రజత స్ఫుట గోపురంబులుఁ
వేల్పులు విస్మయంబుగొను ♦ వేశ్మములుఁ దనరారఁ గ్రవ్య భు
క్శిల్పి మయుండు స్వేచ్ఛగొని ♦ చేసిన యప్పుర మెన్న శక్యమే? 248

తే. ఇంద్రు నమరావతియు దాని♦కీడు గాదు, సూర్య చంద్రుల కాంతులు♦చొరకయున్న
సౌధ శిఖర ఖచిత మణి ♦ జాలకాంతి, చీఁకటులఁ దోలుచుండు ని ♦ శ్లేషముగను.

చ॥ తగ భువి సంస్తుతించు బహు ♦ దాన విహర్తల భూమి భర్తలం
బొగడిన సత్క-వీంద్రుల స ♦ మున్నత గేహములందు పచ్చపొ
న్నగలును కీలు మంచములు ♦ నాణెపు వస్త్రములుఁ సుగంధముల్
జిగిబిగి నుండు పోల్కి విల ♦ సిల్లెను తత్పుర వైభవ క్రియల్. 249

చ॥ పసగొన గల్లుగల్లను ర ♦ వంబుల నించెడు గజ్జె లందియల్
మిసిమిగలటి పాదముల ♦ మించి చరించు వరాంగనామణుల్
రసికత గల్గు పూరుషులు ♦ రాశిలకుండుటచేత నప్పురం
బసువులు లేక ముద్దయిన ♦ హాటకపు త్రిక నాఁగ భాసిలెఁ. 250

చ॥ అమృతముకంటె నింపయిన ♦ యన్నము ద్రావిడ భాషఁబోలు రు
చ్యములగు తేనెలుఁ సురయు ♦ స్వాదుఫలంబులు తావి నించుచుఁ
దుమదుమ లాడు జిహ్వాలకుఁ ♦ ద్రుప్పును డుల్చు విధాన మొప్పుచుఁ
శ్రమగొని వచ్చు వారలకు ♦ స్వాగత మిచ్చుచు నుండె నయ్యెడఁ. 200

మ॥ హనుమజ్జాంబవ దంగదాదులు ముదా ♦ యత్తాత్ములై యీపురిఁ
మన శత్రుండగు రావణాసురుని స ♦ ద్మగబుండఁగా నోపు సీ
తను కాంచంగలమంచుఁ గౌతుకము తోఁ ♦ దద్ద్వార సీమఁ సుఖం
బునఁ జొత్తెంచిరి వీథులం దిరిగి రా ♦ మోదంబు క్రుంగంబడఁ. 201

తే॥ నరులు సురలును లేరు దా♦నవులు లేరు, ప్రాణులును లేవు రూప చి♦త్రములు లేవు
మఱియు యాథార్థ్య వస్తువు ♦ తెఱఁగు లేదు, వట్టిపురమునఁ దిరుగాడె ♦ వానరాలి.

సీ॥ నడబావు లుండెను ♦ నలినాకరములుండెఁ, దావులు వెదజల్లు ♦ తావు లుండె
నుత్పలాక్షుల మంజు ♦ లోక్తులఁ దెలిపెడి, శుక పిక శారికా ♦ నికరముండెఁ
గలహంసలుండెఁ ద ♦ త్కలిత సుఖంబుల, ననుభవింపంగఁ దొ ♦ య్యలులు లేరు
వానరు లాపుర ♦ వైఖరి యంతయు, నరసి మాయాదృశ్య-మనుచుఁ దలఁచి

ఆ॥ భోగి భూమి యనుచు ♦ బుద్ధి నూహించుచు, నగును కాదటంచు ♦ నరగలి గొని
తుదకు నిద్ది శుద్ధ ♦ పదము స్వర్గంబని, నిశ్చయించి మటియు ♦ నిలక లేక ౮౦౩

సీ॥ స్వర్గలోకమె యైనఁ ♦ జావు గలుగలేదు, జన్నముల్ సద్విధి ♦ జరుపలేదు
రణరంగమున సన్న ♦ రణమొందఁగాలేదు, జరిగిన విషయముల్ ♦ మఱవలేదు
సందేహమును నిమి ♦ షత్వంబు నున్నది, స్వేదంబు నున్నది ♦ చిత్రమయ్యె
నని తెచ్చి వడఁగ ఋ ♦ ష్యాఁ డిట్లను రాము, డేవిఁ దెచ్చిన దొంగ ♦ పావి కపటి

తే॥ మనలఁ దగిలింప నుంచిన ♦ మాయ గుహయె, గాక వేఱొదీ? మన పాప ♦ కర్మ వశతఁ
జిక్కితిమి తప్పికొని పోవు♦చెన్ను లేదు, చావు దప్ప దనుచు నోరు♦చప్పరించె. ౮౦౪

సీ॥ పావని యది విని ♦ భల్లుకేంద్రుని గని, మరలి వెల్వడుట దు ♦ స్తరముగాఁగఁ
దోఁచిన సగర పు ♦ త్త్రులఁబోలె ధాత్రిని, త్రవ్వి బిలముచేసి ♦ తలఁగి పోద
మటు గాదయేని యీ♦పటుమాయ లొనరించు, దనుజుల క్రమందించి ♦ తలఁగి పోద
మంతరిక్షంబున ♦ నన నదిమేలని, యంగదాదులు పొంగి ♦ యంగవింపఁ

తే॥ బట్టణంబు లోసలి యెల్ల ♦ భాగములును, వనచరులు పరీక్షించుచుఁ ♦ జనుచునుండ
వినుత తపమె స్త్రీరూపంబు ♦ గొనియెననఁగ,నొప్పుజటిలస్వయంప్రభ ♦ నొకటఁగనిరి.

సీ॥ తరుణి వల్కలములఁ ♦ దాల్చి చక్రంబుల, పగిది బంగరు గిండ్ల ♦ భాతి నమరు
పాలిండ్లపైఁ బైఁట ♦ వన్నె తొఱఁగి ధూళి, పటలి గప్పఁగ నొప్పు ♦ వాసియుండ
రక్తాంచలంబులై ♦ రాజిల్లు నేత్ర దృ, ష్టులు నాసికాగ్రంబుఁ ♦ జూచుచుండఁ
బద్మాసనంబున ♦ భాసిల్లి శ్వాసంబు, నణఁచి మధ్యం బెగ ♦ యంగ నిలిపి

తే॥ కేలుదమ్ములఁ దొడలపైఁ ♦ గీలుకొలిపి, శత్రు షట్కంబుఁ గూల్చియ♦ట్లమలగెల్చి
సాంద్ర దీర్ఘ కోమల శిరో♦జములు జడలు, కట్టి త్రవేల నిశ్చల రీతిఁ♦గ్రాలుచుండె. ౮౦౫

మ॥ కపు లామెం గని భక్తి భావన నమ ♦ స్కారంబు గావించి మేల్
తపముం బూనిన యీమెయే నిజము సీ ♦ తాదేవి యంచబ్బి మో
ద పరీతాత్మకులై సమీరసుతు చెం ♦ తన్నిల్చి వీక్షించి యీ
యపయే జానకి యీనొకో తెలుపవే ♦ యన్నంత నాతం డనున్. ౮౦౬

ఉ॥ జానకి యంగ చిహ్నముల ♦ జానుగ రాముఁడు తెల్పె వాన నొం
డేనియు నీమెయందు రహి ♦ యింపవు పెక్కు లిఁకేల? యెమ్మెలం
బూనుచు దండ ముత్తెములు ♦ పోహణ చేసిన దండతో సమం
బేని విదేహరాట్సుతకు ♦ నీయమ సాటి యనంగఁ బోల్పడున్. ౮౦౭

చ॥ అని వచియించుచుండఁగ స్వ ♦ యంప్రభ యోగ సమాధినుండి మే
ల్కని యెదురం గలట్టి కపి ♦ కాంతులఁ గిన్క వహించి చూచి కాం

చన మయ పట్టనంబునకుఁ ♦ జక్కఁగ వచ్చిన మీర లెవ్వరె
ప్పనికయి యిందు వచ్చితిరి ♦ పల్కుఁడి యన్న వచించి రివ్విధిఁ. ౪౦౯

ఉ॥ రావణుఁడఁ దురాత్మకుఁడు ♦ రాముసతిఁ హరియించె మాయచే
దేవిని రోయఁబంపె జగ ♦ తీధవ్రఁ డాతని దూత లేము ధ
ర్మావన దక్షు నాజ్ఞగొని ♦ యద్రులు కానలు పట్టనంబులుఁ
భూ వివరంబులు న్నెమకఁ ♦ బోయెదు వారము సత్తపస్వినీ! ౪౧౦

తే॥ అనుడు నామెయు లేచిప్రి♦యంబుమీఱఁ,గాంచి మీరాకశుభమగుఁ♦గాక యనుచుఁ
గనులనుండి ముదశ్రువుల్ ♦గాఱుచుండ, నక్క యుత్కంఠ జనియింప♦నుత్సహించి

క॥ పలుకుఁడి రాఘవుఁ డెచ్చటఁ, గలఁడని ప్రశ్నించునంత ♦ గాడుపుకొడుకా
జలజాక్షికి రాముని కత, డెలిపె సమస్తంబు మిగులఁ ♦ దేటపడంగఁ. ౪౧౨

తే॥ విని స్వయంప్రభ నాతప ♦ మినకులేశు, చరిత వినుటచే ఫలియించె ♦ శాప మీఁగె
ననుచు స్నాన పానముల మృ♦ష్టాన్నములను,తనియ నిడె మృదునాకు♦లవనచరులకు.

తే॥ అంత మారుతి యామెకు ♦ నర్థ్రమొక్కి, నీదు పేరేది? యీ పురి ♦ నేత యెవఁడు?
తపము సేయఁ గారణమేమి? తల్లి! తెలుపు, మనుడు నయ్యమ యిట్లను♦హనుమఁగాంచి

ఉ॥ ఏణ ముఖుండు దొడ్డ దను ♦ జేంద్రుల శిల్పి మయుండు గేహ ని
ర్మాణ విశారదుండు జల ♦ మారుత భోజనుఁడై తపించి సం
త్రాణ పరాయణుం డయిన ♦ బ్రహ్మ వరంబున నీ పురంబు గీ
ర్వాణులు మెచ్చఁగాఁ గొని ప్ర ♦ వాసము మాని వసించె నియ్యెడఁ. ౪౧౩

ఉ॥ దానవుఁ డంత హేమ యను ♦ దాని సురాంగనఁ బొందఁ గోరి నే
దానికిఁ బ్రాణమిత్ర నగు ♦ దానను కావున నన్ను మిక్కి-లిఁ
దీనత వేఁడ నాయమను ♦ దేవజగంబుననుండి తెచ్చి యీ
మానిత కందరాన గుణ ♦ మానితుఁ జేర్చితిఁబేర్మిఁ గూర్చితిఁ. ౪౧౪

ఉ॥ కూరిచినంత హేమఁ గవ ♦ గూడి సురారుల శిల్పి ప్రేమ దై
వాఱు జలాశయంబులను ♦ పర్వత కందర సీమలఁ మనో
హారి హిరణ్మయంబులగు ♦ హర్మ్య తలంబులఁ జూలకాల మి
చ్చారతిఁ దేలుచుండఁ జెలి ♦ సంగడి పాయక యింద నిల్చితిఁ. ౪౧౫

చ॥ నిలిచిన యంత దేవగణ ♦ నేత యొకానొకనాఁడు నాదు నె
చ్చెలి వసియించు చోఁటిఁగి ♦ చింతఱుతో నరుదెంచి యంతటఁ
బలియుని దైత్యకారువును ♦ వజ్రముతోఁ దెగటార్చి హేమపైఁ
దలఁగొన సీవొనర్చినది ♦ తప్పని కోపము చేసె మారుతీ! ౪౧౬

ఉ॥ కోపముచేసి హేమంగని ♦ కూడని యీపని యెట్లు కూరెనో
దాపక తెల్పుమన్న నను ♦ దమ్ముల సంజ్ఞను విద్రుమోష్ఠి నన్
జూపుచు దీనిచే నయిన ♦ చొప్పని చెప్పిన నన్ను గాంచి యీ
గోపతి యింద యెంటిమెయి ♦ గొందలమందగ జేసె నానతిన్. ౮౯

ఉ॥ ఆనతిసేయ నాతని ప ♦ దాంబుజ యుగ్మము మీద వ్రాలి నా
పై ననుకంప యుంచి చెపు ♦ బంధ విముక్తి యనుగ్రహింపవే
నా నతఁ డక్కసున్ విడిచి ♦ నాతిరొ! రాముని యాజ్ఞ వానరుల్
జానకి రోయు రాఁ దొడరు ♦ సద్గతియంచు వచించె నాయనా! ౮౦

చ॥ ఇచట భుజింపఁగా ఫలము ♦ లిచ్చు కొలందిని గల్గుఁ బూయఁగాఁ
బ్రచుర పరీమళంబులగు ♦ బంధుర గంధ కలాప మబ్బుఁ బు
ష్పచయను భూషణంబులును ♦ వన్నియ వల్వ లనెన్నియున్న రో
యుచు భవ దాగమంబు పొలు♦పొందఁగఁ గోరి తపించుచుండితిన్. ౮౧

చ॥ అధిక విశాలమైనది గు ♦ హాంతర మంబర వీథి కేగుటే
విధమెయొఱుంగలేను దయ ♦ వేఁడెద మీర లనుగ్రహించినన్
బథము లభించు నేఁడనఁగ్ర ♦ భంజన సూనుఁడు లేమఁ గాంచి నే
ర్భథిత హితంబు చేసెద న ♦ పార గుణాలయ! చూచుచుండుమా! ౮౨

చ॥ అనవుడు నంధతామసము ♦ నందు మునింగి మనుంగ నున్న మ
మ్మనువున నీబిలంబున ద ♦ యామతిఁ గాచితి వట్ల యిప్పుడున్
వనితను మమ్మఁ గావ నొక ♦ పద్ధతి చూడుమ యంచు వానరుల్
పనివడి వేఁడ మారుతి య ♦ పార కృపారసమూర్తి యంతటన్. ౮౩

చ॥ భయపడనేల యంచు మృగ ♦ వల్లభుఁబోలెఁ బరాక్రమించి య
మ్మయ ఘనమండలంబు నడు ♦ మానము బెట్టవియంగ వర్ధిలన్
మయిమయి కందరంబు పయి ♦ మాడుగు ఫట్టని ప్రేలి దిక్కటుల్
పయికొని నిండ గ్రావముల ♦ బ్రద్దలు వోయెను తివ్వ తివ్వునన్. ౮౪

చ॥ వడిగొనఁ జాఁచు కేలు నిజ ♦ వక్త్ర గుహా నిశితోగ్ర దంష్ట్రలన్
వడువునఁ గ్రాలఁ బైకి వెలు ♦ వడ్డ మరుత్సుతుఁ డప్పు డొప్పె ముం
పుడమి సముద్ధరించు తఱిఁ ♦ బూర్చిన మూది వరాహమూర్తి కై
వడిఁ గనుఁగొన్న చిత్తములు ♦ భ్రాంతియు నబ్బము ఱిచ్చ వెందఁగన్.

మ॥ అరవిందాసనసృష్టియం దమరు ర ♦ వ్యాది గ్రహాధిష్ఠిత
స్ఫుర దాకాశ శిరోగ్రముం బొడిచి నం ♦ కోభిల్లు సామీరి, యు

ర్వార పాదత్రయి వేఁడి యంత జగదా ♦ క్రాంతంబుగాఁ బెంచు శ్రీ
హరి పాదాంబుజముం బలెఁ వెలిఁగె న ♦ త్యాశ్చర్య సంధాయియై.

తే॥ ఇట్లు బిలము భంజించి పై ♦ కెగసి దానిఁ, బడమటి సముద్రమునఁ బాఱి♦వై చిత్రప్రళయ
జలద నినదంబు పగిది గ♦ర్జనము చేసె, సమర నిచయంబు భయ విస్మ♦యంబు గొంద

చ॥ బిల నగరంబు పశ్చిమ కృ - పీటనిధిం బడి యుండు నేఁటికిఁ
బిలమను పేరి దీవియయి; వేడ్క స్వయంప్రభ కీశవర్యులఁ
బిలమునఁనుఁడి భూస్థలికి - వెల్వడఁ గల్గిరి; హేమ యున్న వే
ల్పుల నగరంబు చేరఁ దల - పోసి వరాంగన కాంచి మాకుతిఁ. ౮౩౮

తే॥ గురు గుణంబులఁ బెక్కు-భం♦గులను మధుర, వాక్కుల నుతించి మేరుసా♦వర్ణి పుత్రి
యగు స్వయంప్రభ మేలు మీ♦కగుతమనుచుఁ, బలికి దేవలోకమునకుఁ♦బయనమయ్యె

తే॥ వీరులగు కపుల్ హనుమంతు♦వివిధగతులఁ, బొగడుచుం బాదచారుల♦పోయిపోయి
యమల జలపూర్ణమైన ప ♦ ద్మాకరంబు, నరసి చేరంగ భానుఁ డ ♦ స్తాద్రిఁ జేరె. ౮౩౦

౧౨ మార్గాన్వేషణ పటలము. (౫౫)

తే॥ చేరి వానర పుంగవుల్ ♦ చేర లొడిసి, జలములం ద్రావి తటములఁ ♦ గలుగు తేనె
పండ్లు మెసవి విశ్రాంతి కై ♦ పండి నిదుర, సేయు నచటికి వచ్చె డై ♦ తేయుఁ డొకఁడు.

తే॥ పొడవునం బర్వతంబు రూ ♦ పునఁ బయోధి, హింసలను సమవర్తి యు ♦ నీడుకారు
క్రౌర్యములకుఁ గాణాచి రా ♦ క్షసుఁడు చండ, కోపుఁడై కాలకూటంబు ♦ కోపుగలిగి

తే॥ వారివాహములను వాని ♦ బాహుయుగ్మ, మెరయుకతమునజాఱుతుం ♦ పురులుమేన
ధారగాఁ గాఱు నుదక పా ♦ తంబుతోడఁ, జెలఁగు నడగొండయన వచ్చెఁ♦బొలసుదిండి

ఆ॥ వేల్పులకును మొదటి ♦ వేల్పులకును గెల్వ, రానివాఁడు దురభి ♦ మాని యెదురు
వారు లేమి మత్త ♦ వారణ లీలను, తిరుగుచుండు వాఁడు♦ దిమ్మరీఁడు. ౮౩౪

తే॥ పుష్కల సుతుండు ధూమ్రుండు ♦ పూర్ణ గర్వి, ధర్మచింతనపరులు ప ♦ థ్రశ్రమంబు
వలన నిద్రించు వారలౌ ♦ వారరాలిఁ, గాంచి విధివశమున వారి♦కడకు వచ్చె. ౮౩౫

తే॥ ఈ తటాకంబు నాదని ♦ యెఱిఁగియుండి, వచ్చి నిర్భీతి నిట్లున్న ♦ వారలెవరు?
చావఁదలఁచిరేయని యుగ్ర♦చంచలుఁడయి, గాఢముష్టినంగదుని వ♦క్షంబుఁబొడిచె.

తే॥ అంగదుఁడు నిద్రమేల్కని♦ యసురఁగాంచి, పం క్తీముఖుఁడని శంకించి♦పట్టి యీడ్చి
మూఁకు దెబ్బ యొకండీయ ♦ మడిసె వాఁడు, విలవిలం దన్నికొని నాల్క♦నెడలఁ బెట్టి

తే॥ వజ్రహతిఁ గూలు పెనుగొండ ♦ పగిది నసుర, చావుకేకతో మేదిని ♦ సంచలింపఁ
బడఁగ నిద్రలో నుండిన ♦ ప్లవగులెల్ల, లేచి పొలసుదిండి శవంబుఁ♦జూచినారు. ౮౩౬

కll మారుతి తారాసుతుఁ గని, యీరక్కసుఁ డెవ్వఁ డిచటి ♦ కేలా వచ్చెఁ.
బోరం గారణ మేమన, నారఁగ నేనెఱుఁగ ననుచు ♦ నంగదుఁ డనియెఁ. ౮౩౯

చll అది విని జాంబవంతుఁడు మ ♦ హాబల నందనుఁ గాంచి యిట్లనున్
మదయుతుఁడైన వీఁడు బలు ♦ మానిసిదిండి దురాత్మఁ డీ జలా
స్పదమునఁ గాచియుండి యిట ♦ వచ్చిన ప్రాణులఁబట్టి మ్రింగుచున్
గొద వదలించుకోఁ దొడఁగు ♦ క్రూరుఁడు ధూమ్రముఁడు నాఁగ నందఱున్. ౮౪౦

చll ఇతనిని పోలు రక్కసు లి ♦ కెందఱు గల్గుదురో? దురాత్మకుల్
మతకరులాట నేమఱిన ♦ మాఁడ్తురు మేల్కనియుంట భావ్యమా
వితమని ముచ్చటాడుచును ♦ వేడుక నుండఁగఁ దొల్లెసం ద్విషాం
పతి యుదయించె రాఘవుని ♦ పత్నిని రోయఁగఁ బోయి రాకపుల్. ౮౪౧

ఉll ఉన్నత సైకతస్థల ప ♦ యోధరముల్ వికచాంబుజాస్యముల్
తిన్ననియుత్పలాక్షములు ♦ తేటగు మాక్తిక దంతపాళి యా
పెన్నది కుంటఁ బెన్ననది ♦ బిత్తరి నాఁ గనుపట్ట రాము నా
పెన్నది తీరమందు కపి ♦ వీరులు రోయుచుఁ జేరి రిమ్ములన్. ౮౪౨

ఉll దేవులలో మయూరములు ♦ రెచ్చి నటించుచునుండు చోటులన్
దీవులలోఁ బరీమళము ♦ తేనెయుఁ జిందు వనంబులుండు నా
రావులలో వినిర్మల త ♦ టాకములన్ స్ఫటిక స్థలంబులన్
దేవులలో వినూత్నమణి ♦ దీపిక రోసిరి వానరోత్తముల్. ౮౪౩

చll లలిత సమీర పోతకము ♦ లం జనియింపఁగఁ జేయు నంచ డో
లలఁ బొలుపారు నిర్మల జ ♦ లంబుల మజ్జన మాచరింపఁగాఁ
దొలఁగని జన్మ దుఃఖములఁ ♦ దోర్చి సుఖంబులఁ గూర్చు పెన్నన
బ్బలిముఖు లొయ్యనం గడచి ♦ వచ్చిరి దక్షిణ తీర భూమికిన్. ౮౪౪

ఆll నదులు గిరులు ఝురులు♦పొదలును దరులును,దెరువులును మఱువులు ♦ నరసికడచి
ముగితి కేగునట్టి ♦ పురుషులకరణి ద, ♦ శార్ణ దేశమునకు ♦ జరిగినారు. ౮౪౫

తేll చంపక ద్రుమములచేఁ బ్ర ♦ శస్తి గాంచి, వివిధ ఫలవృక్షములచేత ♦ వినుతిగన్న
యా దశార్ణ దేశంబెల్ల ♦ నరసి శుక్రుఁ, డుదితుఁడైన విదర్భకుఁ ♦ గదలినారు౪౬

తేll పల్లెపల్లె యూరూరును ♦ ప్లవగవరులు, వఱుమున జన్నిదంబులు ♦ వఱలుచుండ
నేల దర్భలఁ గొని ముని ♦ వాలకమ్మున, లూని వెదకిరి రాఘువ ♦ ధ్యానమొప్ప. ౮౪౭

తేll శాలి పండు విదర్భ దే ♦ శమును దాటి, యాత్మరూప జిజ్ఞాసా మ ♦ హోత్సాహులైన
తపసి వరులు మిక్కిలి యున్న ♦ దండకాఖ్య, వనమునం బ్రవేశించెను♦ వనచరాలి.౮౪౮

తే॥ బయలి యింద్రియ జ్ఞానంబు ♦ పరవుచున్న, నంతరింద్రియ శక్తుల ♦ నణఁచుకొన్న
ఋషులు గల దండకాటవి - యెల్ల వెదకి, ముండకాటవి చేరిరి - ముదిత వెదక.౮౯౯

ఉ॥ అందలి సారసాకరము - లందమరాంగన లెల్ల నిత్యముఁ
జందన లేపముల్ తొలఁగ - స్నానముచేయుటచే జలంబులుఁ
గందము నొంద మీలు తమ - కంపును వీడుటఁబట్టి పక్షులుఁ
జెందవు వానిఁ గైకొని భు - జించెడు కోరిక మానసంబులఁ. ౮౫౦

చ॥ హితముగఁ గోడెకాండ్రురకు - నింపును గూర్పఁగ నెంచి కిన్నరీ
వితతులు వీణమీటుచును - వేడుకఁబాడ వియోగినీ సతుల్
పతులఁ దలంచి కుంది మది - వాడఁగ నశ్రులు రాల్పఁ దజ్జలం
బతితరమై మతంగజము - లాడు మడుంగులు గల్గు తావులుఁ. ౮౫౧

చ॥ కలువలఁబోలు మోములు పి - కంబుల గేరు మనోజ్ఞ కంఠముల్
చిలుక వజీరు తూపులనఁ - జెల్లిన చూపులు మారు చాపముఁ
గెలిచిన భ్రూలతల్ మధుర - గీతములుం గల సుందరాంగనల్
చెలువుగఁ బోఁక భ్రమాఁకులకుఁ - జేర్చిన డోలల నూఁగు తావులుఁ. ౮౫౨

తే॥ అరసి *పంచ సంస్కరణా ర్హ-మైన దీర్ఘ, కుంతలంబు లొప్పారు కా - కుత్థున్న దేవిఁ
గనఁగలేక యమ్మ్మండక - వనము గడచి, పాండుగిరికి వేగమ చేరెఁ .. బ్లవగచయము.

తే॥ అల త్రివిక్రమపాదాబ్జ ♦ మందునుండి, గంగ యందేదుముకుచున్న ♦ కరణిఁ దోఁప
వెలయు నగ్గిరిగగనచుం ♦ బిత మహోన్న, తంపు శిఖరంబుఁ జేరెను♦తరుచరాళి.౮౫౪

తే॥ చంద్రచంద్రికలను గేలి సలుపునట్టి, ప్రబల కాంతులతో నొప్పు ♦ పాండుశిఖరి
పంక్తికంఠుని త్రొక్కిన ♦ పరమశివుని, పర్వతమువోలెఁ దెల్లనై ♦ పరిఢవిల్లెఁ. ౮౫౫

తే॥ అమృతవాణి సరోజాక్షి♦యనఘు దేవి, నెచ్చెలిచటఁ జూడఁగ సంశ♦యించువారొ
యచ్చటచ్చట గాలించి♦యరసి కానఁ, జాల కగ్గిరీంద్రము వీడి♦చనిరి కపులు. ౮౫౬

తే॥ భువనకంటకుఁడైన దా ♦ నవవిభుండు, జానకిం గొనిపోవుచో ♦ జాతిపడిన
పుష్పహారమో యననొప్పి♦పొలుపు మీఱు, గౌతమీనదిఁ గీశులు♦కాంచినారు.౮౫౭

చ॥ పొలుపగు వీచికాచయము - ముత్తెమువంటి విశుద్ధ నీరముం
గలిగిన గౌతమీనది ర - కంబుగ జన్నపుసాల దున్ను నాఁ
గలి మొనఁ జిక్కి వెల్వడిన - కన్యను రక్కసిమ్రుచ్చిలింపఁగా
నలఁగిన భూమిదేవి నయ - నాశ్రుల ధారయొ నాఁగ రాజిలెఁ ౮౫౮

---

* కొండెవేయుట, చొళ్లెము పెట్టుట, కీలుగంటు వేయుట, కొప్పువెట్టుట, క్షౌలుజడ అనునవి స్త్రీకోపంచ సంస్కరణములు.

ఉ॥ కాంచన రత్న జాలములు - కన్నులు పండువుగాఁగ వీచికా
సంచయ మూడ్చితేరఁ బెలు - చ గమకంబుల వచ్చు గౌతమిన్
గొంచక చూడనొప్పె ధరఁ - గొల్చెడు దారమె గృధ్రరాజు రా
త్రించర రాజుతోఁ బెనఁగి - త్రైంచిన మా క్తికహారమో యనన్. ౮౫౯

శా॥ న్యాయాన్యాయవిచక్షణుల్ ప్లవగు లా ♦ నందించి గోదావరీ
తోయంబుల్ దగఁ ద్రావి తత్పరిసరో ♦ త్తుంగ ప్రదేశంబులన్
దోయం బొప్పఁగ జానకిన్ వెదకి యేఁ ♦ దుంగానఁగాలేక మా
ర్గాయాసంబును లేక స్వర్ణనది డా ♦ యఁబోయి రుగ్ర త్వరన్. ౮౬౦

చ॥ పసుపును నల్పు వన్నెగల ♦ బంభరముల్ బకముల్ మరాళముల్
ససి నడయాడు క్షేత్రములు ♦ చల్లని తావులు నీటిపట్టులున్
విసవిస నేగి చూచి మఱి ♦ వేడ్కఁ దరించుచు నారికేల వృ
క్ష సమితి నిండు ధాత్రి తిల ♦ కంబు కుళిందము దాఁటి యంతటన్. ౮౬౧

ఉ॥ కొంకణదేశమున్ గడచి ♦ కోరికఁ బశ్చిమవార్ధి చేరువన్
వంకలు డొంకలున్ వెదకి ♦ వారక యంబరమంటి యేగి యే
ణాంకుని త్రోవ నడ్డు శిఖ ♦ రాగ్రము లొప్పఁగ దేవపూజ్యమై
క్రుంకుడుగట్టు నాఁ జను న ♦ రుంధతి శైలము జేరి రవ్వలన్. ౮౬౨

ఉ॥ అచ్చటఁ గాంచి యందమున ♦ కందము గూర్చెడు సీత లేమికిన్
నొచ్చి తరించి భిల్ల తరు ♦ ణుల్ తమ తేనియ నిచ్చి గొల్లతల్
తెచ్చిన చల్ల మార్చికొను ♦ తేటగు పచ్చల కొండ సానువుల్
చొచ్చి ధరాత్మజన్ వెదకి ♦ చూచిరి మళ్లిరి వేంకటాద్రికిన్. ౮౬౩

శా॥ జ్ఞానుల్ మౌనులు బాసవాలులు మరు ♦ న్నారీమణుల్ సాధు ల
జ్ఞానుల్ పాపులు సర్వమానవులు త ♦ చ్చె ల్చలేశు నారాయణున్
జ్ఞానాతీతుని గొల్చువారు విలస ♦ చ్చారిత్రులై వేడ్క న
జ్ఞానం బూడ్చెడు పుణ్యతీర్థములలో ♦ స్నానంబు గావించుచున్. ౮౬౪

శా॥ కామాదుల్ తెగఁగోసి యింద్రియకృతుల్ ♦ ఖండించి నిందాస్తుతుల్
సామాన్యంబుగఁ జేసి కాంతల కటా ♦ క్షప్రక్రియల్ రోసి యు
ద్దామంబైన తపంబుసేసి మునిసం ♦ తానంబు గోవింద రా
మ్ణామధ్యాన పరాయణుల్ సతత మా ♦ నందించు నాకొండపై. ౮౬౫

శా॥ కేల లీల సుదర్శనాదికములన్ ♦ గీలించి భక్తాలికై
నీలాంభోద శరీరుఁడై వెలయు త ♦ న్ని త్యాంఘ్రి కంజాతముల్

పోలం దాల్చిన యగ్గిరిం గల మృగం ♦ బుల్ చెందు మోఁకుంబనఁ
శ్రీలక్ష్మీశు పదంబు చేరు టరుదే ♦ సేవించు పుణ్యాత్మకుల్? 1-66

ఉ॥ ఆగిరిరాజముం దటిసి ♦ యంగదముఖ్యులు చుట్టి వచ్చుచుఁ
యోగసమాధినుండి విని ♦ యోజిత మాధవ పాదచిత్తులై
ప్రాగఘభారముల్ తొఱఁగఁ ♦ బావనులైన తపోధనాఢ్యులఁ
బొగుడఁగఁ గాంచి తచ్చరణ ♦ వారిజముల్ తలసోఁక మ్రొక్కుచుఁ. 1-62

తే॥ కుటిల కుంతల యైన కా ♦ కుత్సు దేఁ, నెందుఁ గనక ద్రాఁకిడమున ♦ కెల్లయైన
వేంకటాద్రి వదలి విప్ర ♦ వేషములను, వెలలినారలు తొండ మం ♦ డలము చేర.

తే॥ దేశమంతయు నటవీ ప్ర ♦ దేశమగుట, వ్రేల యిండ్ల ముంగిటఁ బంట♦చేలు పొసఁగు
నీర పూర్ణ తటాక కే ♦ దార వనము, లచ్చటచ్చట మిక్కిలి ♦యలరుచుండు 1-63

మ॥ పొలముల్ దున్నెడి కర్షకుల్ వృషములఁ ♦ బోఁ గోలతోఁ గొట్టఁగాఁ
గలఁగం బాటిన హంసముల్ పనస వృ ♦ క్షంబుల్ తెగంబండి భే
దిలి యందుండి స్రవించు ద్రవ్యములు ప్రో ♦ దింగూర్వఁ బెంపారు పై
రుల దొమ్మ్యాడుగఁ ద్రొక్కుచుండు నవి యూ ♦ రూథంబుగా నచ్చటఁ.

తే॥ తరుణుల విశాల సుషిమ నే♦త్రములఁ బోలు,నుత్పలము లటనోభిల్లు♦చుండుఁ;జెలుల
యూరువులవంటి కదళీ త ♦ రూత్కరముల, నిద్ర సేయును పరభృత♦నీడజములు.

ఉ॥ వీథుల మ్రోఁగుచుండు బహు ♦ విశ్రుత వాద్య విరావ మేదురో
ద్బోధము నిత్యముఁ బినుటఁ ♦ దోయద గర్జనమంచుఁ గేకులు
తేనెధము నొంద వంచలును ♦ ధింధిమి నాదము విన్నఁ బాఱవ్రఁ
బాధ భ్రమంబు గల్గునొకో ♦ వాడుక యూనెడఁ బ్రాణికోటికిఁ? 1-23

శా॥ శృంగారించిన తేరులం జెనయు తేఁ ♦ జెట్లందు పూఁబాళలఁ
రంగారంగని గండు చేఁపలు బక ♦ వ్రాతంబుగా నెంచి భీ
తిం గాంచుం దొవ మొగ్గలం గని మహా ♦ ర్కి భేక సంఘాతముల్
మ్రింగఁ వచ్చిన జెట్లపోతులని ని ♦ ర్వేదించుఁ బెల్లార్చుచుఁ. 1-23

కం॥ పీతలను పట్టుకొను కడ, జాతి చెలులు ముత్తెముల ప ♦ సం గని బక సం
ఘాతాండములని పగులఁగ, వైతురు తాఁబేటి చిప్ప ♦ పై నజ్ఞతచే. 1-25

కం॥ లేత వయసు గల కోఁతుల, చేతులఁ గల పనస తొనలఁ ♦జిట్టేఁగలు పైఁ
దోతెంచి మసరుఁ బుష్ప, వ్రాతమునకు మసరు బంభ ♦ రవ్రవముక్రియఁ. 1-24

చ॥ ధనికులతో గృహస్థులగు ♦ ద్రావిడపండితపాళితోడ ని
ర్ధనులకుఁ గామితార్థముల ♦ దండిగ నిచ్చు వదాన్యరాజితోఁ

గొనకొని దుష్టనిగ్రహము ♦ గోరిక సేయు నృపాలితోడ డీ
కొని పులుమేయఁగాఁ దొడఁగెఁ ♦ గోరిన దిచ్చెడి యూవు వెల్లనై. ౮౭౬

ఉ॥ మీఱిన వైభవంబు లుప ♦ మింపఁగరాని విలాతి యందు పం
కేరుహవాసినిఁ వెదకి ♦ కీశులు దాఁటి గమించి గొప్ప కా
వేరి పరంగు చోళ పృథి ♦ వీస్థలిఁజొచ్చి వనంబు లొత్తుగాఁ
బైరులు గల్గి తూఱు నెడ ♦ పాఱని భూములఁ జేరి గడ్డుగన్. ౮౭౭

ఉ॥ వంకర టింకరై పెరిఁగి ♦ వ్రాలిన వ్రూఁకులనుండి రాలు తే
డెంకలు కాళ్లకుం దగుల ♦ డెందము తల్లడమంద డుల్లుచున్
వంకలు పాఱు తేనియల ♦ పల్లములంబడి లేచి తుడ్చుకొం
చంకిలి సంకటం పడుచు ♦ నాఁగక యేగిరి యూఁకి జోకచేన్. ౮౭౮

మ॥ శ్రుతిగూర్వఁ బొనరించు నాదుక్రియ హే ♦ చ్చుందగ్గుగా వ్రేఁగ ని
ద్రుతతుల్ నించిన గానుఁగుల్ విడుచు నిం ♦ చుఁబాలు నిండారి నం
గతమై యుండఁగఁ గాఁచి యూపెనములం ♦ గాంక్షించి యుల్లంకు ల
ద్భుతరీతిం జొరఁబాఱి చేఁపలట నెం ♦ దున్న లేమి వే క్రమ్మఱున్. ౮౭౯

చ॥ వికసిత పుష్ప గుచ్ఛములఁ ♦ బెల్లుగ వ్రాలిన షట్పదాళిచేఁ
బ్రకటిత గాన మాధురి వి ♦ రాజిలు తోఁటలయందు తేనియల్
చికిచికి కాటి వెల్లువయి ♦ శీఘ్రగతిం జనుచుండఁ గీశ శా
బకములు గాంచి యేఁ బ్రయను ♦ భ్రాంతి డిగంబడకుండు శాఖలన్ ౮౮౦

ఉ॥ కేతకి పూల దుమ్మచటి ♦ కేళివనంబులఁ బండి వ్రేలు నా
చూత ఫలంబులం దవులఁ ♦ జొప్పడుఁ బూవుల తావి పండ్లకున్
రీతిగఁ గేదరంబులను ♦ రేగటి పంకములందు కల్వ పూ
లాతతమాటఁ బంకిలము ♦ నందలి వ్రీహులుఁ బొందు గందమున్. ౮౮౧

ఉ॥ స్రుక్కక వానరుల్ వెదకి ♦ చోళుల దేశము దేవిఁ గానమిన్
మిక్కిలి కుంది ధర్మపథి ♦ మేటి గృహస్థులు కల్గు చేరలోఁ
దక్కక చూచి యింపయిన ♦ ద్రావిడభాషకుఁ డెంకి యంచుఁ బే
రెక్కిన పాండ్యదేశమున ♦ కేగిరి వేగ దిటంపుఁ బూన్కిమై ౮౮౨

చ॥ సకలజగంబులన్ విమల ♦ సన్నుతిగాంచిన గద్య పద్య నా
టకముల ఖ్యాతి నొందు ద్రవి ♦ డ ప్రకటామృతమున్ జనాలి కి
చ్చకముగ నిచ్చి గౌరవ వి ♦ శాలత నొందిన పాండ్య దేశమున్
లుకలుకలాడు నవ్విబుధ ♦ లోకము పోలు నవంగఁ జెల్లునే? ౮౮౩

మ॥ ఋజు మార్గ ప్రవణుల్ కపీంద్రులు మహో ♦ త్కృష్ట ప్రభా పుణ్య పాం
డ్యజగంబందు మెలంకువం దిరిగి సీ ♦ తాన్వేషణ స్ఫూర్తిచే
భుజముల్ పాదములుల్ జలించుచును నొ ♦ ప్పులొ్వంద నిర్విణ్ణులై
నిజ జీవంబులు వీడువారివలె గ్లా ♦ నిం బొంది రప్పట్టునన్. ౮౮౪

ఉ॥ దక్షిణ వార్ధి తోయ కణ ♦ తర్పిత శీతల వాత పోతముల్
శిక్షణమొందినటి వహ్ని ♦ జెంది సతంబును వీచుచుండు పాం
డ్య క్షితి దాటి క్లేశులు క ♦ డంకను చేరి మహేంద్రశైలముల్
లక్షణ లక్షితాంగి మహి ♦ శ్రామణి రోసిరి యెల్లచోటులన్. ౮౮౫

౧౩ సంపాతి పటలము. (౬౬)

ఉ॥ కాంచిరి వానరుల్ కడంక ♦ గర్జన సేయుచు నింగిదాంక ని
క్కించిన దీర్ఘ వీచులను ♦ కేలను చాంచి కురంగనేత్ర ఫూ
తాంచితగాత్ర జానకి ధ ♦ రాత్మజ యున్నది లంకయందు వీ
క్షించగ రండు రండనుచుఁ ♦ జేరెడి కైవడి నొప్పు నంబుధిన్. ౮౮౬

తే॥ కలిసికొనఁ బల్కి పంసిన ♦ కపిచయంబు, లన్ని దెసలను వెదకుచు ♦ నవనిజాతఁ
గాంచనేరక వచ్చి యా ♦ గ్రానమందు, కడకు సంగదాదులతోడఁ ♦ గలిసికొనియె.

తే॥ కలిసికొని యందఱుఁగూడి ♦ కమలనేత్రఁ, గుటిలకుంతల నెందుఁ గ ♦ న్గొనఁగలేమిఁ
గర్జమియ్యది యని మదిఁ ♦ గాంచలేమి, దూపటిల్లుచు నాల్కలు ♦ తొట్రుపడఁగ.

తే॥ జేఁడొసంగిన గడువు మీ ♦ టినది కాని, కార్యమో వట్టిదయ్యె రా ♦ ఘవుఁడు విన్న
నసువులను వీడు; మనచేత ♦ నగునదేది?, చెడితి మెల్లవిధంబులఁ ♦ జిట్టచివర. ౮౮౮

తే॥ పొనఁగ నిండె తపింతమా? విసముమ్రింగి, చత్తమా? యేదియుచితంబు?చావెమేలు;
పోయి చచ్చుటకంటె నీ ♦ భూధరమున, నిలుగుటేయుఱవని వారు ♦ తలఁచుచుండ.

తే॥ అపుడు యువక పంచాస్యమా ♦ నంగదుండు, గిరులు వరుసలై యమరిన♦కరణినున్న
వనచరులఁగని తనకుఁ దోఁ ♦ చిన విధంబు, నిట్లు వాక్రుచ్చెఁ జింతాకు♦ లేకుణుఁడయి

మ॥ దివియుఁ భూమియు నెల్లెడఁ వెదకి నీ ♦ దేవిఁ సమీక్షించి వా
చవు లూరంగ వచింతుమ య్యవనిజా ♦ సందేశము న్నీకు రా
ఘవ! యంచుం గడు జాణలంబలె నన ♦ ర్ఘ్య ప్రజ్ఞలం బల్కి యా
పవిదిం జేయఁగలేక మాటపడఁగం ♦ బొలై తి మిప్పట్టునన్. ౮౮౯

ఉ॥ చేసెద మన్న కార్యమును ♦ చేసి ముగింపము మేరమీఱు ము
న్నే సతి గానరాదనుచు ♦ నేగి వచింపము ఫూనియే నసం

తాసుతఁ గానవచ్చు ననుఁ ♦ ధైర్యము లేదు మరించుటే యిఁకన్
మోసము లేనిత్రోవ యగుఁ ♦ బోవుట సిగ్గిలు నెన్న యుక్తమే? కర్ణ3

మ॥ గడువ్రఁ మీఱుఁగఁ గార్యమున్ సమకుఱుం ♦ గైకోక కిష్కింధ కూ
అడగా నేగినఁ దండ్రికోపపడు శ్రీ ♦ రాముఁండు చింతాంబుధిం
బడు నాఘోరము గాంచఁజాల నగుటన్ ♦ బ్రాణంబులన్ వీడెదన్
గడు ధర్మజ్ఞులు మీరు నిశ్చయముతోఁ ♦ గర్తవ్యముం దెల్పుఁడీ. కర్ణ2

చ॥ అన విని జాంబవంతుఁ డిటు ♦ లాడుఁ బ్రభుండవు నీవు సన్న త్రో
వన చనువార మీవు కడ ♦ వం గని యిచ్చట నేడ్చుచుందుమే?
మనమున దార్ఢ్యమూని యను ♦ మానము మాని వినాశవార్త నీ
జనకునకున్ వచింపఁ జనఁ ♦ జాలుదుమే? పలుమాట లేటికిన్? కర్ణ1

తే॥ వినుత విక్రమ! యువరాజ! వెనుక కేగి, తెలుపఁగా నేమిగలదు చిం ♦ తింపు మయ్యా
యేము చావంగఁ దగుఁ గాని ♦ యింగితజ్ఞ!, నీవు చావంగఁ దగవు మ♦న్నింపఁదగుదు

చ॥ అదివిని జాంబవంతుని త ♦ దన్యులఁ గాంచి వచించు నిట్టు లం
గదుఁడు మహాత్ములార! దరి ♦ గానక మీరు విపన్మహాంబుధిన్
బ్రిదిలి మునుంగఁ చుండ నొక ♦ వీరునికై వడి నేను మాత్రమే
మదిమది నేగినన్ జనము ♦ మన్ననసేయునె? యద్ది యుక్తమే? కర్ణ2

తే॥ పెద్ద లేమందురో యను ♦ భీతిలేక, వెంట వచ్చిన మిత్రులు ♦ మంటఁ గలియ
వీఁడు చావక యిటు వచ్చి ♦ నాఁడొ! యనెడి, లోకనిందకై యరిగెద ♦నాకమునకు

సీ॥ మనమిందఱము నిందు ♦ మరణింతుమేని నా, తలిదండ్రు లెఱిఁగినఁ ♦ బొలియువారు
అదివిని రాఘవుఁ ♦ డతని తమ్ముండు త్రై, య్యుదురు తద్వార్త య♦యోధ్యఁ బ్రాఁక
భరతాదులును తమ ♦ ప్రాణముల్ విడుతురు, వారి తల్లులు నెండి ♦ పౌరవరులు
చచ్చెదువా రిది ♦ సత్యంబు సత్యంబు, చెడితిఁ జెడితిఁ జెడఁ ♦ బొడమినాఁడ

ఆ॥ పుట్టి నిల్లు తాను ♦ మెట్టిన యిల్లును, వెలుఁగఁ జేసిపట్టి ♦ విమల చరిత
లోకమాత సీత ♦ కాకుత్థ్సు కులపత్ని, కానరాకయున్న ♦ కారణమున. కర్ణ1

తే॥ అంగదుం డోర్వలే కిట్టు ♦ లాడునంత, నిప్పు కమపుసఁ బుట్టిన ♦ చొప్పుగాఁగ
నెల్ల వారల యుల్లములో ♦ తల్లడిల్లె, ఋక్షనాథుఁ డంగదుఁ గని ♦ యిట్టులనియె

ఉ॥ ఏవగ నెంచిచూడ మఱి ♦ యీవును నీజనకుండు రాజు సు
గ్రీవుఁడు దక్కఁ గీశకుల ♦ కీర్తిని నిల్పెడు వాఁడు లేఁడటుల్
గావున నీవు నీలుగుట ♦ గాఁదగదంచు వచించినాఁడ నా
శ్రీవరు చావుఁ గూర్చి యిటఁ ♦ జింతన సేయుటయే యుక్తమే? కర్ణ1

ఉ॥ ప్రాణముతోడఁ బోవఁదగు ♦ వాఁడవు నీవొకరుండవే చుమీ
యేణవిలోచనఁ వెదకి ♦ యేడ్తెఱ వానరవర్యులెల్ల ని
స్త్రీణ భజించి క్రమ్మఱిలఁ ♦ జాలక చచ్చిర యంచు నాజగ
త్త్రాణసకుం గపీంద్రునకు ♦ రాణ వచింపుము మాకు మాఱుగఁ. ౯౦౨

చ॥ అనవుడు నాంజనేయుఁడను ♦ నర్యమ శీఘ్రగులార! లోకమం
దున నొక భాగమేని వగ ♦ తోఁ బరికింపఁగ లేదు రాముదే
విని; మఱియింతలో గమన ♦ వేగము మాలినవారిమాడ్కిఁ ద్రి
ద్ధను విడువారి పోల్కిఁని వి ♦ తాకును వేసట నొందఁ జెల్లునే? ౯౦౩

శా॥ పాతాళంబున నూర్ధ్వలోకములలో ♦ స్వర్ణాద్రిపైఁ బద్మసం
జాతాండ వ్రజమందు నిబ్బరపు దీ ♦ ర్ఘుంబూని వీక్షించుచుఁ
సీతాదేవని కాంతుమేని మఱి యీ ♦ క్షేపింతురే? తప్పుగాఁ
జేతంబందు దలంతురే? యెడయఁడుఁ ♦ శ్రీరామ సౌమిత్రులుఁ. ౯౦౪

ఉ॥ కావున జానకిఁ వెదకు ♦ కర్జమె న్యాయము లోకమెల్లెడఁ
దీవరమంది రోయుదము ♦ తేఁకువ నంతటఁ గానమేని యీ
ధీవరుఁడౌ జటాయువు గ ♦ తించిన డారిని పోద మిప్పుడీ
త్రోనఁ జరింతుమేని యప ♦ దూఱు గడింతుము మూర్ఖ పద్ధతిఁ. ౯౦౫

ఉ॥ నీతుల నిట్లు మారుతి గ ♦ ణించి వచింపఁగ గృధ్రరాజు సం
పాతి, యనుంగుఁదమ్ముఁడు న ♦ పార కృపాళుఁడు నిత్య విక్రమో
పేతుఁడు నీతిమంతుఁడు ని ♦ వేకి జటాయువుచావు వింటచేఁ
జేతము తల్లడిల్ల వడిఁ ♦ జేరెఁ గపీశ్వరు లున్న చోటికిఁ. ౯౦౬

సీ॥ ఆయతకీర్తి జ ♦ టాయు వెటులఁ గూలె, నని కొట్టుకొను గుండె ♦ యొనరువాఁడు
గడగడ వడఁకు మే ♦ న్గలవాఁడు పవి భిన్న, పటుమా శై లంబు ♦ పగిదివాఁడు
తమ్ముని చంపిన ♦ తత బలుఁ డెనఁడని, కన్నుల బాష్పముల్ ♦ గార్చువాఁడు
భూమిపై గర్జించు ♦ భూరి మేఘముమాడ్కి, వేదనచేఁ బల ♦ వించువాఁడు

తే॥ గుల్మతరు లతాదులు మిట్ట♦గుట్టలెల్ల, నమము లగునట్లు త్రొక్కుచు♦జరగువాఁడు
వాయుదేవుండు బలముతో ♦ వై వ దొరలు, వెండికొండ విధంబున ♦ వెలయువాఁడు

తే॥ వచ్చి చేరఁగ బ్లవగులు ♦ భయమునొంది, పరుగులిడరి కకాఁకిఁ ♦ బవనసూనుఁ
డుగ్రుఁడై నిల్చి పటీ రూ♦పొంది వచ్చు, మాయలాఁడవు నిలుమని♦మాఱుకొనియె.

ఉ॥ మార్కొని నిష్కలంకుఁడును ♦ మాన్యుఁడు దుఃఖితుఁ డార్తిఁ దమ్మునే
పేర్కొనువాఁడు కన్నులను ♦ వృష్టిగ నశ్రులు రాల్చునాతఁడే

కోర్కియు లేనివాఁడగుటఁ ♦ గొంచక యింగితవేది తత్త్వమ
త్యర్కుఁడు వాయుసూతి ముఖ ♦ మందలి చిన్నె లెటేంగె బొగుగ౯.౯౦౯

తే॥ ఎటేఁగి యాతఁడు డాయంగ ♦ నెదుర నిలిచి, వాయి తెఱవక మున్నె సం♦పాతి నాయ
నుంగుఁదమ్ము జటాయువు♦నొంచి కూల్చు,శూరుఁ డెవఁడనియడిగె సా♦మోరిఁగాంచి

తే॥ అంత మారుతినీదు వృ ♦ త్తాంత మిపుడు, నిజము దాఁపక తెల్పుదే-నియును పిదప
జరిగిన యుదంతమెల్ల ని - శ్చయముగాఁగఁ, దెలుపఁగలనన సంపాతి - పలికె నిట్లు

ఆ॥ నాకు వెనుకఁ బుట్టి - నాకన్న ముందుగా, మరణమొంది యశము - ధరణి నిలుపు
నాజటాయువునకు - నన్ను ను భ్రాతృ వి, రహితవృత్తి నిట్లు - బ్రదికినాఁడ. ౯౧౩

తే॥ అనిన సంపాతి పల్కుల - నాలకించి, యడలి యో పక్షిరాజ! ద - శాస్యుతోడ
నాల మొనరించి యతని చం - ద్రాయుధమునఁ, గాలగతి నొందెనని పల్కె - గాలిపట్టి

తే॥ విన్న సంపాతి వ్రజ ని - ర్భిన్న కుధర, భ్రాతి భువిఁబడి వేఁడి ని - శ్వాసములను
వదలి ప్రాణముల్ తత్తఱ-పాటు సెంద, హనుమ పల్కు లల్లె పల్కె - యడలిబడలె

మ॥ అనుఁగా! భానుఁడు కాల్పఁ బక్షములు పా - డై పోవ నిచ్ఛానువృ
త్తినిఁ కెందుం జనలేక దుర్భర మహా - ర్తిం బొంది చాకుండఁగా
నినుచే సుంతయు నొవ్వి చెందవును నీ - వేముందుగాఁ బోవు టెం
దసువౌ ధర్మము? చిత్రమయ్యె నిది మా - యాలోకమంచెంచెదన్. ౯౧౪

మ॥ సరసీజాసనుఁ డల్లెయుండ భువియున్ - స్వర్గంబు నిల్పొందఁగా
వర ధర్మంబును నిల్చియుండ దివిఁ గ - ల్పంబట్టులే యుండ నం
బర వాయు జ్వలనాంబు మేదినులు స - ర్వంబల్లె యుండంగ సో
దర! నీవొక్కఁడ వెట్లు కూలితివో? చి - త్రంబయ్యె నాకియ్యెడన్. ౯౧౬

ఉ॥ రంభ కనూరుచేఁ బొడమి - రాగము మీఱఁగ నిన్నినాళ్లు సం
రంభముతోఁ జరించితిమి - క్రందగు లోకములెల్ల వెండిఁ బ్రా
రంభము దోఁచె నిర్వురకుఁ ♦ బ్రాయిడియైన వియోగ మిప్పుడా
రంభయె తల్లిప్రేమగొని ♦ రమ్మన నేగితె నన్ను వీడుచున్. ౯౧౭

ఉ॥ వీరవరాగ్రణీ! గరుడ ♦ వేగ! దశాస్యుఁడు మూఁడులోకముల్
వారక గెల్చుఁగా కడలి ♦ పాఱక నిల్చెనె? నిల్చి ధీరుఁడై
పోరెనె? పోరుఁగాక! పొరి ♦ పుచ్చుఁగఁ జాలెనె? చిత్రమయ్యె నా
గారిని పాము మార్కొని జ ♦ యంబు గడించెను ధాత్రి నేటికిన్. ౯౧౮

తే॥ అనుచు సంపాతి పలవించి ♦ యవశుఁడై నఁ, దలరి మారుతి సమయోచి ♦ తంబులైన
పలుకులాడి యోదార్చ నా♦పక్షివిభుఁడు,మరల నిట్లనియె మరుత్కు♦మారుఁగాంచి.

ఆ॥ క్రౌర్యశీలి బహుళ ♦ కపటి దశాస్యుతోఁ, బోరఁగా జటాయు ♦ వునకు నేమి
హేతువొనరెఁ దెల్ప ♦ వే మహాత్మక! యన, వాయుపుత్రుఁ డిట్లు పలుకఁదొడఁగె.

శా॥ మారామప్రభు ధర్మపత్ని మిథిలా ♦ క్ష్మానాథు సత్పుత్రి సీ
తా రామామణి దుష్టరక్షకుఁడు దై ♦ త్యస్వామి కావించు మా
యారంభంబునఁ జిక్కి నాథు నెడఁబా ♦ యుం గల్గె నవ్వేళ లం
కారాజన్యుఁడు ముచ్చిలించికొని యే ♦ గంబూనె భూమీసుత. ౯౨౧

శా॥ ధర్మాత్ముండగు నీదు తమ్ముఁడట దై ♦ త్య క్రౌర్యముం గాంచి దు
ష్కర్మ స్నేహితులఁ దేర్పఁ జూచి యెటులుం ♦ గాకున్కిఁ గోపంబునఁ
మర్మం బంట నఖాలి దూఁటి దనుజు ♦ మారొక్కించు ధాత్రీసుతా
నిర్మక్తిం దలపోసి సంగరము వూ ♦ నెం బల్మి లంకేశుతోఁ. ౯౨౨

ఉత్సాహ॥ వూని వాని యరదముఁ బూడి ♦ పొడిగఁ జేసి చేతులుఁ
మేను వాఁడిగోళ్లఁ జీల్చి ♦ మిగిలి దిటవు గ్రుంచఁగా
దానవుండు శంభుఁ డీయఁ ♦ దాల్చిన కరవాలుచే
నూని నీదు తమ్ము నుసుఱు ♦ లూడ్చి పోయె నావుడుఁ. ౯౨౩

ఉ॥ తమ్ముని చావుకై మిగులఁ ♦ దాపము నొందితిఁగాని రామ కా
ర్యమ్మున నశ్వరంబయిన ♦ ప్రాణములం ద్యజియించి నిత్యమౌ
కీర్తి గడించె నంచు మది ♦ సంతసమందెద నట్టిజన్మమే
యిమ్మగ సార్థకం బయిన ♦ దెన్న మహీస్థలి భక్తసత్తమా! ౯౨౪

ఉ॥ రామునిదేవిఁ గావ సమ ♦ రం బొనరించి రణంబునందఁ వూ
స్వామినికై ప్రియంబుమెయిఁ ♦ ప్రాణము లర్పణ చేసినట్టి గా
రా మనుజుండు నిక్కము స్థి ♦ రంబగు నిర్మల కీర్తి దేహుఁడై
భూమిని గల్గువాఁ డనఁగఁ ♦ బోలు మఱొక్కటి చెప్ప నొప్పునే? ౯౨౫

ఉ॥ శ్రీరఘువీరు నెయ్య మొన ♦ రించిన తమ్ముఁడు రామసేవకై
జాఱిచి జీవముల్ విమల ♦ శాశ్వతకీర్తి గడించె దానిచేఁ
గూరిన నష్టమేది? మఱి ♦ కోరికఁ బొందఁగదగ్గ యర్థముఁ
గౌరవ మున్నె? సంతసము ♦ గాంచఁగ నింతకు మించి కల్గునే? ౯౨౬

చ॥ అని వినుతించి నిర్మల జ ♦ లాశయ మందున మజ్జనాదికం
బొనరిచి వెండివచ్చి ప్లవ ♦ గోత్తములార! వడిఁ ధరాత్మజా
తను వెదకంగ వచ్చితిరి ♦ తమ్ముని వార్తను దెల్పి నన్నుపా
వనునిగఁ జేసినార లొక ♦ వంతను గూర్చిన వారె మీరలుఁ? ౯౨౭

చ॥ మృదు మధురోక్తుల న్నిజము ♦ మేకొని పల్కెడు వీరులార! యొ
ప్పిదముగ నేకకంఠులయి ♦ పేమను తారక మంత్ర రాజమున్
బదరక యుచ్చరింపుఁ డటు ♦ పావన నామము విన్న నాకు మే
లాదవును రాము సత్కరుణ ♦ నొప్పును కాలిన పట్టి యుగ్మమున్. ౨౮

మ॥ అని సంపాతి రహించి వేఁడుకొనఁ బ్రీ ♦ త్యక్షంబుగాఁ జూచు వే
డ్కను శ్రీరాముని దివ్యనామము తదే ♦ కస్వాంతులై భక్తిభా
వనతోఁ గీశులు పాడుచుండఁగనె త ♦ త్పక్షంబు లందంబుగా
దనరెన్ విస్మయమంది రెల్లరును త ♦ ద్ధామ ప్రభావంబునై. ౨౯

చ॥ సురుచిర దేహకాంతి గల ♦ సూనృత భాషుఁడు గృధ్రరాజు, శ్రీ
వరుని కృపా కటాక్షము న ♦ పారముగాఁ గొని తెక్కలొప్పఁ దీ
వరమగు వహ్నిఁ బ్రక్కుకర ♦ వాల మొఱంగొనుపోల్కిఁ బక్షకాం
తర గత దీర్ఘ దేహుఁడయి ♦ తద్ద వెలింగెఁ బ్లవంగులుబ్బఁగన్ ౩౦

ఉ॥ తెక్కలులేని యండజము ♦ తెక్కలు గొన్నవిధంబు గాంచఁగా
నక్కజమంది సందియము ♦ సంది భయంబును బొందె రాఘవుల్
నిక్కపు భక్తిచేఁ గొలువ ♦ నేర్చిన వారికిఁ గల్గు లాభమున్
జక్కని కన్నులారఁగని ♦ సల్పిరి పాడుచు మోద నృత్యమున్. ౩౧

క॥ శ్రీరామ నామ మహిమము, నారూఢిగఁ దెలిపినట్టి ♦ యండజ రాజున్
గారవమున బ్రొక్కి యతని, చారిత్రము దెలుప వేఁడ ♦ సంతుష్టుఁడై ౩౨

క॥ పలుకు నిటు మిత్రులారా!, యిలఁ జీఁకటిగొంగ రథము ♦ నేడ్తెఱ నడపం
గల యరుణుని సుతులము బ్ర, ద్దల కులమున కేలికలము ♦ తరుణ వయసునన్. ౩౩

క॥ సురపురిని చూచు వేడుక, నిరుప్రరమును నెగసి యెగసి - యేగుచునుండన్
ఖరకరుని చేరువకుఁ జను, తరుణంబున నతఁడు కాంచి - తద్దయుఁ గినిసెన్ ౩౪

శా॥ నాకన్నం గడు నూర్ధ్వమం దరుగుటన్ - నాతమ్ముఁడల్లాడి య
న్నా! కాపాడుమ యన్న నేను తనక - న్నం బైకి వే పోయి యా
కాఁకం దాఁకఁగనీక కాచితిని తె - క్కల్విప్పి, నామేనికిన్
సోఁకెన్ వేడిమి తెక్కలుం గమరెనీ - క్షోణీస్థలిం గూలితిన్. ౩౫

మ॥ పుడమిం గూలిన నన్నుగాంచి రవియుం - బూర్ణానుకంపామతిన్
బెడఁబాయంగల రాముధర్మసతి న - న్వేషింపఁగా వానరుల్
కడఁకన్ వచ్చుచు నిన్నుగాంచి యెలమిం - గాకుత్థ్స సంకీర్తనల్
నోఁపువ్ర తెక్కలు వచ్చుఁగాకని విప - నోష్మంబు వాక్రువ్వఁగన్. ౩౬

శా॥ నా పక్షంబులు భస్మమౌ కతన సం ♦ తాపించి నిట్టూర్పుతో
నీ పృథ్వీధరమందు గూలి మరణం ♦ బే మేలుగా నెంచుచో
శాపానుగ్రహశక్తుఁ డార్తజన ర ♦ క్షన్ లోక సారంగుఁ డా
నాపూనిక్ వదలించి యూఱడిల వి ♦ న్నాణంబుగాఁ బల్కుచున్. ౯32

చ॥ చదువని మూఢులంబలెనె ♦ స్వాంతమునందున నుత్సహించి స్వ:
పదమున కేగనెంచి యిటు ♦ భంగము నొందుట నీదు తప్పుకా
కిది మఱియొక్కటే? యినకు ♦ లేశుని దూతలు వచ్చునంతకుఁ
బదరక యుండు మాత్మవధ ♦ పాతక హేతువు శీలధర్మమే? ౯3౮

శా॥ గర్వ మడెట్టివారికిని ♦ కాని గుణంబది కల్గియేచుమీ
సర్వముఁగోలుపోయితివి ♦ సత్యము వానరరాజి పూనిక్ మై
నుర్వర కన్యకై ప్రభు ని ♦ యుక్తిని వచ్చును మేలుగల్గు నీ
కోర్వని యిట్టితీరు తగు ♦ నో? యని యమ్మని మందలింపఁగన్. ౯3౯

చ॥ తుదకిటు జీవముల్ నిలిపి ♦ దుఃఖము లోర్చుచునుంటి నామహా
పదగని దిక్కుదోఁపక య ♦ పార మనోవ్యథ నొందు తమ్ముఁ డ
య్యదనున నాయనుజ్ఞ విన ♦ యంబున మీఱఁగలేక గృధ్రరా
ట్పదమును పొందె మాచరిత ♦ పావనులార! గ్రహించినారలే? ౯౪౦

ఉ॥ మీరలు వచ్చినారలును ♦ మేలిమి తెక్కలు వచ్చె నాకు మీ
చేరహి నొందితిం బుడమి ♦ శ్రీరఘురాముని సేవసేత మీ
కారయ నెట్లు ధర్మమగు ♦ నట్లులె నాకును ధర్మమౌట నే
నారసినంతవట్టు తెలి ♦ యం దెలుపంగలవాఁడ నమ్మఁడీ. ౯౪౧

ఉ॥ దేవిని దొంగిలించికొని ♦ దిట్టరి నీచుఁడు పాపి క్రూరుఁడీ
త్రోవనె యేగఁ గాంచితిని ♦ దుష్టుఁడు లంకను చేరినాఁడు తాఁ
గావలినుంచినాఁడు జన ♦ కప్రభు నందిని యందయున్న దీ
రే వగనై న నబ్ధిఁ దరి ♦ యింపుఁడు కాంచుఁడు రామగేహినిన్ ౯౪౨

చ॥ ఏగుట కెట్లు శక్యమగు - నిచ్చటి కున్నది నూఱు యోజనాల్
సాగరవేష్టితం బయిన - లంక యముండును చూడ్క నిల్పఁగా
నీగును బెగ్గడిల్లి దను - జేంద్రుని కోప దవాగ్ని పావకున్
జాఁగఱలాడఁజేయు ననఁ - జాలుదురే యెవరేని చేరఁగన్? ౯౪౩

చ॥ నలువయు శంకరుండును చ - నంగ నశక్య మనంగనేల? క
ర్వాలియును కాలుఁడున్ జొరఁగ - రాదు చరాచరకోటి లోపలన్

వేలుపలనున్న వెన్నుఁడు ప్ర - వేశ మొనర్పఁగలేఁడు మీరలీ
పొలుపు నెఱింగి పెల్లు దల - పోసి చనుండు మెలంకువం దగన్. ౯౪౪

ఉ॥ ఇందఱుఁ జేరి పోదమని - యెంచుట గూడని కార్యమీను మీ
యందు సమర్థుఁడై మెలపు - నందిన యొక్కరుఁ డేగి డాఁగి యం
దందు చరించి రాముసతి - నారసి తెల్పుఁడు తన్ని దేశ మ
ట్లొందిక గానిచో మరలి - యోపికఁ దెల్పుఁడు నా వచస్సులన్. ౯౪౫

మ॥ పరిపాలించెడు వారు లేమిని ప్రభు - భ్రంశంబుచేఁ బాడి వీ
సరసోవం జెడు గృధ్ర సంఘములు ర - క్షోసూక్తి కేఁ బోవుఁటే
యురవౌ మీరలు రెంట నొక్కటి తగన్ - యోచించి చేయుండు సు
స్థిరకీర్తిన్ వహియింపుఁ డంచుఁ జనియెన్ - దీవించి సంపాతి తాన్. ౯౪౬

౧౪. మహేంద్ర శైల పటలము (౨౯)

ఉ॥ తప్పులు పల్కనే యతఁడు ♦ తద్జ్ఞుఁడు గ్రద్దలజోఁడు తెల్పు నా
చొప్పునఁ బోవ జానకిని ♦ చూఁడగవచ్చును రెంట నొక్కటిన్
దప్పక చేయఁగా వలయు ♦ దాఁటుటయా జలరాశి? రాముతో
నిప్పని దెల్పుటా? యుచిత ♦ మెయ్యది యేర్పడ సిచ్చయింపుఁడీ. ౯౪౭

మ॥ త్రిజగన్మోహనుఁడైన రాఘవుని సు ♦ గ్రీవున్ వెసంజేరి భూ
మిజ వృత్తాంత మెఱింగినంత తెలుపన్ ♦ మేలొందుఁ గర్తవ్య మ
క్కజమౌ తేవఁ బయోధి దాఁటి యచటన్ ♦ శ్రీమత్పుత్రి నీక్షించి నీ
రజ పత్రేక్షణ తెల్పు వాక్యముల నా ♦ రం దెల్పు టుత్కృష్టమౌ. ౯౪౮

సీ॥ గడువు కడవఁజావఁ ♦ గడఁగినారము సిగ్గు, చెడఁ గ్రమ్మఁటిల సాహ ♦ సించి నార
మివి రెండు తోలఁగు వ♦డువు విన్న వారము, సంపాతివలస ని♦శ్శంకముగను
కడలిని దాఁటి లం♦కకునేగి జానకిఁ, బొడగాంచి రాఁగల ♦ పుణ్యఁ డెవఁడు?
మా ప్రాణ మాన సం♦రక్షణ భారంబు, నతనిపై నుంచితి ♦ మనిరి కొంద
తే॥ ఱ సమశూరులు నీలాదు ♦ లంబురాశి, దాఁటు శక్తి లేదనిరి ♦ సంద్రంబు దాఁటఁ
గలను వెదకుదు మరలి రాఁ♦గలనొ లేనొ?, యనుచు శంకింతు ననియెఁ దా♦రాత్మజుండు

చ॥ నలువ కుమారుఁ డిట్టులను - నాయనలార! త్రివిక్రముఁడు భూ
స్థలి నొక కాలితోఁ గొలువఁ - దక్కొనుచో జయభేరి వ్రేసి ది
క్కులను ప్రదక్షిణించు తఱిఁ - గ్రుచ్చుకొనెం గనకాద్రి కొమ్మ్ము నా
బలము చెడెన్ బదం బిలుకు - పట్టును నొచ్చుచునుండు నిప్పుడున్ ౯౫౦

ఉ॥ కావున నబ్ధి జంగఁగొని - కావలికోటను దాఁటి లంకలోఁ
జేవను చొచ్చి రాక్షసులు - చేష్పడు చేఁతలు చేసి జానకిన్

దేవిని గాంచి వచ్చుట కు - దీర్ఘ బలంబు జవంబు లేదు నే
నేవిధిఁ బోవనేర్తు నని - యిమ్ముగ నంగదుఁ గాంచి యిట్లనున్. ౯౫౧

ఉ॥ రాజవు నీవు కానఁ జన - రాడిఁక నెవ్వరి వేఁడువారమీ
యోజఁ దలంచుచుండుటయు - నొప్పదు తొల్ల దినేశసూతికిన్
రాజిత కీర్తిశాలి యగు - రాముని చెల్మి ఘటించి యున్న యు
త్తేజిత మూర్తి యుండఁ దెక - తేరకుఁ జింత వహింపనేటికిన్? ౯౫౨

ఉ॥ నెయ్యము గూర్చినాఁడు రఘు - నేతృ పదంబులఁ గొల్చినాఁడు తాఁ
దియ్యము మీఱ నుంగరముఁ - దెచ్చినవాఁడు యశంబు గూర్చు వాఁ
డెయ్యెడనేని హెచ్చరిక - నే డ్తొఱఁ గార్య మెనర్చునాఁడు జో
డియ్యల లేనివాఁడు కలఁ - డియ్యెడ మారుతి చింతయేటికిన్? ౯౫౩

సీ॥ పవననందన! నీవు- పరమేష్ఠిపొందని, చిర జీవితమ్మును - చెందియుంటి
సకల శాస్త్రంబులు - శ్రద్ధమెఁ బఠియించి, యంచితార్థమ్ము గ్ర - హించియుంటి
వివరింప వలసిన - విషయమ్ము లనువొందఁ, దెలుపు వక్తృత్వానఁ - దేటియుంటి
కర్తవ్యములఁ బూర్తి - గావించు సుస్థిర, సంకల్పుఁ డంచుఁ బ్ర - శస్తిగంటి
తే॥ జముఁడు శంకించునంతటి - శక్తిగంటి, బుద్ధి నపర విధాత యఁ - బొలుపుగంటి
రణమునందు రుద్రుఁడె యను - గణుతిగంటి, మేమెఱుంగమె నిన్ను స.మీరతనయ!

చ॥ అనిలమునందుగాని మఱి - యంబుధులందునఁగాని యుగ్రమౌ
ననలమునందుగాని మృతి - నందవు దివ్యశరాళు లేవియున్
జెనకి వధింపఁజాలవు వి - శిష్ట గుణుండవు నీకు నీన కా
కెన మఱి లేరు దాఁట రహి - యించిన నండము దాఁటఁజాలెదున్. ౯౫౫

చ॥ సులువుగ మంచి చెడ్డలను - శోధన చేసి వచింపనేర్తు వి
య్యాల నసహాయ శూరుఁడవు - నే డ్తొఱ శత్రుల గెల్వనేర్తు వ
గ్గలికను లంక కేగి మఱి - క్రమ్మఱనేర్తు మరంబునందు దో
ర్బలము నశింపకుండెడు స్వ - భావము గల్గినవాఁడ వయ్యెకే!. ౯౫౬

ఉ॥ మేరువ్రకంటె దొడ్డదగు - మేను ధరింతువు కార్య మేర్పడ
వారిధరంబునుండి పడు - వర్షకణంబులలోనఁ బిన్న యా
కారము నూని తూఱుదువు - గ్రక్కున లీలగ నెత్తనేర్తు నీ
ధారణి నర్యముం గదిసి - తాఁకఁగ నోపుదు చిన్ని చేతుల. ౯౫౭

మ॥ మఱియుం బెక్కు- వరంబులందియును సం - భావింతు శీలంబ యే
ర్పడి బాగోగు లెఱింగి యేర్పఱుతు పృ - థ్వీపాల ధర్మంబుల

హరిచే నేర్చి దినేంద్రవంశజునిచే - నవ్వాలిఁ జంపింపవే
పురుహూతాశని బాల్య రోమమొకఁడే - బోఁగొట్ట మున్నొప్పెనే? ౬౫౮

మ॥ రణరంగమ్మునఁ దాఁకునేనియు జగ - ద్రావ్రాతమ్ము లొక్కుమ్మడిఁ
దృణకల్పమ్ముగఁ జూచువాఁడ వొరు లూ - హింపంగరానట్టి భీ
షణ నిస్తుల్య బలుండ వర్కుని రథ - స్ఫారోగ్ర వేగంబుతోఁ
గణఁకం బోవుచు నేర్చినాఁడవుకదా - గాంక్షించి సద్విద్యలఁ ౬౫౯

ఉ॥ నీతిపథంబునఁ దిటగ - నిల్చినవాఁడవు సత్యశీలివిఁ
నాతిసుఖంబు చిత్తమున - నాటని ధీర జితేంద్రియుండవుఁ
ఖ్యాతిగ వేదముల్ చదివి - యందలి మర్మ మెఱింగినాఁడవుఁ
ధాతవు కాఁగలాఁడవని - ధారణిఁ బేరు వహించినాఁడవుఁ. ౬౬౦

శా॥ సీతాన్వేషణ కీవ యర్హుఁడని రా ♦ జీవాక్షు సుగ్రీవులే
ప్రీతిం బ్రేరణసేయ మేలనుచు నూ - రీకారముం దెల్పుటల్
చేతంబందున నుంచినాఁడ వది నీ - చేఁ దీరు నిక్కంబు నీ
చేతల్ ధాత్రిని సుస్థిరంబు లయి భా - సిల్లుఁ మరు న్నందనా! ౬౬౧

ఉ॥ కాలముకానిచో నణఁగి ♦ కాలము వచ్చుఁగ నేర్తువయ్య! పే
రాలము కూరెనేని కడు - నాగ్రహ మందిన సింగముంబలెఁ
వాలుదు వెల్ల కార్యములఁ - బట్టి సమగ్రముగా నొనర్తు వి
ఘ్నాలి నెదిర్చి త్రోచుచు మ - హా ఫలసిద్ధిని గాంచు టబ్రమే? ౬౬౨

మ॥ అమరేంద్రాదులకైన నాదరణమై - యాదర్శమై యొప్పు శీ
లముచే సుష్ఠుమచేతఁ గామిత విధుల్ - సాధించు ధీశక్తిచే
విమలాత్మ్మయక! నీకుఁ గానిపనులీ - పృథ్వీస్థలిం గల్గునే?
యమరం దెల్పుఁగఁదగ్గ దొండుగలదే - యర్థంబు? వాతాత్మజా! ౬౬౩

శా॥ నీవే వారిధి దాఁటి మైథిలిని స - న్నీతిం బరీక్షించి దే
వీ వృత్తాంతము దెల్పుఁగాఁగల మహా - వీరుండవై యుంటి మా
జీవంబుల్ భవదీయ హస్తగతమై - చెల్వారు మాకింక నే
త్రోవం జూపెదొ యంచు విశ్వసృజు పు - త్త్రుం డర్థి వాక్రువ్వుఁగన్. ౬౬౪

తే॥ అవనత ముఖాబ్జమం దొక్క-యంబుజంబు, మొలచుపోలికన్వి కే-ల్మ్రొగిచిహానుమ
వానరావలి యుల్లముల్ - పల్లవింప, దెలిపె నీరీతిఁ దనమది - తేటపడఁగ. ౬౬౫

మ॥ త్రుటిలో స ప్త సముద్రముల్ కడచి యు - ద్యోగించి లోకంబులన్
జటుల స్ఫీతినడంచి గెల్చు చతురుల్ - చర్చింప మీరిట్లు వి

స్ఫుట భావంబున నాజ్ఞ యిచ్చుటలు మ - త్పూర్వార్జితంబైన య
ప్పటు భాగ్యంబుగ నెంచెదన్ దృఢమతిన్ - భావింప నల్పజ్ఞుఁడన్. ౯౬౬

శా॥ లంకాపట్టణ మడ్డుతోఁ బెటికి ల్లీ - లందెత్తునా? దైత్యులన్
బింకంబుల్ చెడఁగూల్చి రాఘవుని దే - విం దెత్తునా? వాలుతో
లంకాధీశుని గట్టి యీడ్చికొని పో - లవత్తునా? యేది మీ
పొంకంబైన మనోరథంబు వడిఁ దె - ల్పుం డిప్డె కావించెదన్. ౯౬౭

శా॥ వెన్నుం డేపున నొక్క పాదఘనుఁ బృ - థ్విం గొల్చు చందంబునన్
గ్రన్నం గొల్చెద నీసముద్రమును ర - ఘ్వీశ్వరునికిం దోడుగా
నెన్నన్ వేల్పులు వచ్చినన్ వలఁచి మీ - యిష్టంబు గావింతు ని
ష్ఠిన్నత్వంబున నుండుఁడీ సమద సం - శిష్టాత్ములై వానరుల్! ౯౬౮

శా॥ భూభాగంబును ముంచఁగాఁ దొడరి యం - భోధుల్ విజృంభించినన్
భూభాగంబె పటాలునం బగిలి పై - వ్యోమంబుతోఁ గూడినన్
శ్రీ భూనాయకు నాజ్ఞ పట్టిములుగాఁ - జెన్నార సేవాబల
శ్రీ భాసిల్లఁ దరింతుఁ దార్క్ష్యనిక్రియన్ - గ్రీడావిధిన్ వారిధిన్. ౯౬౯

మ॥ త్వరగా నుత్తరు విండు క్రమ్మఱిలు నం - దాఁకన్ సుఖంబుండుఁడీ
ధరణీపుత్త్రికఁ గాంచి వచ్చెదను వ్య - ర్థప్రక్రియన్ రానటం
చుఱిదిన్ మారుతి యెక్కఁ డిచ్చిఖర ము - ద్యోగంబునన్ లేచి వా
నరు లాశీస్సులు సేయ వేల్పులు ప్రసూ -న వ్రాతముల్ సల్లఁగన్. ౯౭౦

మ॥ జలధిం దాఁటఁ గుతూహలుం డయిన యా - సామీరి దైవాఱి స్వ
స్థ్యలమున్ గొల్వఁగ నెత్తినట్టి హరి పా - దంబట్లు తద్గాత్రమున్
గలయం బెంచెను శ్రీపదుండను సమా - ఖ్యా స్ఫూర్తి సార్థంబుగా
నల శ్రీపాదమె సాటియా ననుచు బ్ర - హ్మాదుల్ ప్రశంసింపఁగన్


మ॥ రణ తేజోధిక విక్రమంబు దిశలం ♦ భ్రాజిల్లుచున్న ట్లవా
రణ తేజోధిక విక్రమంబు దిశల ♦ రాజిల్ల నాకాశ చా
రణ తేజోధికుఁ డస్తమించు మునుపే ♦ రక్షోగణాధీశ రా
వణ తేజోధిక పట్టణంబు వడిఁ బో ♦ వంగ సముద్యుక్తుఁడై. ౯౭౨

శా॥ పంచాస్యంబు లనేకపంబులును కం ♦ పం బొందఁ బంచాస్యు నం
శాంచత్పుణ్యుని భారమోర్వక గిరీం ♦ ద్రాగ్రంబు క్రుంగార ని
షుఁంచదాలము మేనఁ జుట్టికొని య ♦ చ్చో నాది కూర్మంబుపై
సంచై నిల్చిన మందరంబుకరణిఁ ♦ సామీరి విభ్రాజిలెఁ. ౯23

శా॥ శంపా యుక పయోదముల్ చరణ శిం ♦ జా నాదముల్ సేయ వ
ర్ణింపఁ లేక నిలింపు లాతనువు ని ♦ ర్ణిద్రాత్ములై కాంచ గో
ళంపుం గంబము క్రింది తాయి యన శై ♦ లం బొప్పఁగా నందుపైఁ
జాంపేయాద్రి విధమ్మున న్నిలిచె నా ♦ సామీరి గంభీరుఁడై. ౯2౪

కిష్కింధా కాండము సంపూర్ణము.

శ్రీ రామచంద్రార్పణ మస్తు.



శ్రీ వేదవ్యాస ముద్రాక్షరశాల, చిత్తూరు. 14_7_50. కా. 1000.

GSMB01A350

£0.60

	మవసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	GSMB01B350
పుస్తకం పేరు	శ్రీరాయి నేపథ్యాయిణము
తారీఖు	9/08/24
ముందు అట్ట	Yes
వెనుక అట్ట	Yes
మొత్తం పేజీలు	547
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	CF, B, 8B, 507
లేవి పేజీలు	NO
తయారు చేసివది	G. Sangeetha
పేజీలు విడదీసివది	Rohith
స్కాన్ చేసివది	Thasin
పరీక్ష చేసివది	KASIMBI
పేజీలు పరిచూసివది	
బైండింగు చేసివది	
ప్యాకింగు చేసివది	
స్కాన్ చెయ్యవివి	
తప్పులు	NO
పరిస్థితి	Good